
దేవిదేవతలు

వేంకటాచల మహత్యము-నిత్య పారాయణ గ్రంథము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014


శ్రీ వేంకటాచల మాహాత్మ్యము

మొదటి భాగము

నిత్యపారాయణ గ్రంథము

వద్దిపర్తి రాజారావు "శ్రీవత్స"

ఉభయ భాషాప్రవీణ



సమర్పణ

శ్రీ వేంకటగిరి పతికిన్
శ్రీ విభునకు, దేవతావరిష్ఠనకును, వి
ద్యా వైభవ సందాతకు
గోవిప్రసురార్త రక్షకునకున్ హరికిన్॥

ఆద్యంతరహితునకు, స
ద్విద్యా ఫలదునకు సర్వ విభునకు, గంగా
నద్యంబు సృష్టికర్తకు
సద్యో మోక్షానుదాత్ర శక్తియుతునకున్

నేను సమర్పించెద, వి
జ్ఞానరసమ్మైన శేషశైలపతికథన్
వాని చరణంబులకు, బ్ర
హ్మానంద మ్మనుభవింతు నాత్మనికపయిన్

శ్రీమతే నారాయణాయనమ: !

అనేక మంగళాశాసనములు

కన్న శిశువుల క్షేమం కోసం పలురకాల పాట్లు పడే తల్లిదండ్రులవలె, ఈ లోకంలోని బద్ధజీవులు క్షేమం కోరి సర్వజగన్నాధుడగు శ్రీయఃపతి ఎన్ని శ్రమలు పడుతాడో మన వైదిక వాఙ్మయం వివరిస్తోంది. మన ఇతిహాస పురాణాలా విషయాలను మరింత స్పష్టంగ మనకు చూపాయి.

ప్రతి పురాణంలోనూ మానవజాతి యొక్క చరిత్రను ఒక్కొక్క కోణంలోంచి చూపిస్తాడు పురాణకర్త బాదరాయణ వేదవ్యాస భగవానుడు.

ఈ మానవ సమాజ నిర్మాతలైన పురాణ పురుషుల చరిత్రలను మనకు చూపుతూ, వారిలో ఆస్తికులై భగవద్భక్తి పరులైన మహానుభావుల కథలను తెలుపు సందర్భాలలో వారు పర్యటించిన పుణ్యక్షేత్రాలు, అక్కడ వారు సేవించిన దివ్య దేవాలయాలు అక్కడి విశేషాలు గూడ తెలుపుతూ రాబోయే తరాలవారికి ఆనాటి భౌగోళిక పరిస్థితులనూ తెలిపారు. అసలు ఆలయ నిర్మాణం, ఆరాధనా సంప్రదాయము, సుమారు రెండువేల సంవత్సరములకు ఇటు అటులోనే ప్రారంభమైంది తప్ప అంతకుముందు లేదనేది ఆధునిక పరిశోధకులందివాదన. దానిని బట్టే చాల రాజ్యాంగ విధానాలు గూడ రూపుదిద్దుకొన్నాయి. న్యాయస్థానాలలో వ్యవస్థ చెల్లుబాటవుతోంది.

ఆవాదనకు విరుద్ధంగా కొన్ని వేల నంవత్సరాలకు ముందే ఆలయాలనేకమున్నాయని, అవి సుప్రసిద్ధమైన వ్యవస్థను కలిగి ఉన్నవిగూడాననే వాస్తవాన్ని పురాణ గ్రంధాలు చూపిస్తాయి.

పరిశోధకుల కందని కాలానికే చెందిన పురాణాలలో అనేక దేవాలయాల ప్రస్తావనా, అవి ఆనాటికంటే వెనుక ఎన్నో వేల ఏండ్లుగనే ప్రసిద్ధి చెందిన క్షేత్రాలుగ భక్తుల కోరికలు తీర్చే ఫలసిద్ధినిచ్చే దివ్య దేశాలుగ అనేకుల ఆరాధనలందుకోవడం మనకు పురాణ వాఙ్మయంలో కనిపిస్తుంది.

అలా ప్రసిద్ధిగాంచిన ఆలయాలలో విశేషముగ కీర్తించబడినది, సుమారుగ పన్నెండు పురాణాలకు పైగా ప్రస్తావించిన దివ్యప్రభావంకల క్షేత్రం శ్రీ వేంకటాచల క్షేత్రం. 'కట' ములంటే అనుభవిస్తేతప్ప తీరని ఋణాలవంటి

ప్రబల కర్మరాశి. దాన్ని 'వేం' కాల్చివేయును. ఎవ్వరూ తొలగించ జాలని కర్మలన్నింటినీ తొలగించుటలో సాటిలేనివాడు 'వేంకటేశుడు' అతడే 'వేంకటేశ్వరుడు'. అతని సాన్నిధ్యముచే ఆ కొండ 'వేంకటాచల' మైనది. అదీ అలాంటి శక్తి కలదే. దాని సంబంధం కల ప్రక్క కొండలూ అలాంటివే నంటారు ఆళ్వార్లు. ఇరువురు బిడ్డల నొకేసారి కన్నతల్లి ఇరువైపులా స్తన్యపానము ఒకేసారిగావించునట్లు, పైలోకాల వారికే అందుతూ, ఈ లోకవాసులకి దూరంకానట్టు ఏడు కొండలపై నిలచి ఉన్నాడు రక్షకుడై అంటారు శ్రీనమ్మళ్వారు.

ఆ స్వామి మాహాత్మ్యమును గ్రాంధికమైన తెలుగులోనికి అనువదించిన **శ్రీమాన్ వద్దిపర్తి రాజారావు గారు** ధన్యులు. ఇప్పటి వారికీ భాష సులభగ్రాహ్యముకాక పోయినా వారియందుండే పితృగౌరవముతో వారి సంతాన మీ గ్రంధముద్రణకు పూనుకోవడం నిజంగా శ్లాఘనీయం.

మూలాన్ని చాలావరకు యథాతధంగా తెనిగించిన వీరి ఈ గ్రంధము రాబోవు కాలంలోని వారికొక మంచి విషయగ్రహణతో బాటు భాషాభ్యసన గ్రంథంగా గూడ ఉపయోగపడుతుందనడంలో సంశయంలేదు. జిజ్ఞాసువు లందరికీ ఇదిజీవాతువై వెలుగొందుగాక !

జై శ్రీమన్నారాయణ

వేద విశ్వవిద్యాలయం
సీతానగరం - 522 501

19/3/18

(శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జియ్యర్ స్వామి)

నిత్యపారాయణ గ్రంథము

శ్రీ వద్దిపర్తి రాజారావుగారు స్వాతంత్ర్య సమరయోధులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగు పండితులు. శ్రీ వేంకటాచల మాహాత్మ్యాన్ని వచనప్రబంధంగా గద్యకావ్యంగా తెలుగు పాఠకులకు అందిస్తున్నారు. శ్రీనివాసుడి కథ జగత్ప్రసిద్ధం. దీనికి పురాణాల మూలాలు వెదికి వేసారడంకన్నా యథాతథంగా పారాయణ చేసి తరించడం మిన్న. ఇంతకాలంగా ఆంధ్రపాఠకలోకం అదేచేస్తోంది.

ఏడుకొండలవాడు ఎవడు ? అమ్మవారా ? అయ్యగారా ? అక్కడ జరిగే పూజావిధానం ఏమిటి ? ఇలాంటి అతితెలివి ప్రశ్నలు వృథా. వీరు ఏమైనా భగవత్స్వరూపమే. అతడు ఆద్యంత రహితుడు. అనాది. అప్రమేయుడు. మూలప్రకృతి. త్రిగుణ - త్రిలింగాతీతుడు. ఈ అవగాహన ఉంటేచాలు. భక్తి అదే కుదురుకుంటుంది.

కలియుగ వైకుంఠం తిరుమల. సకల తీర్థాలూ సకల దేవతలూ సకల క్షేత్రాలూ అక్కడే ఉన్నాయి. సాక్షాత్తూ బ్రహ్మదేవుడు స్వామివారికి ఉత్సవాలు జరిపించాడు. ఇప్పటికీ జరిపిస్తున్నాడు. అందుకే అవి బ్రహ్మోత్సవాలు. వాటి వైభవం తిలకించే తీరాలి. అసలు అక్కడ నిత్యమూ ఏదో ఒక ఉత్సవమే. నిత్యకల్యాణం పచ్చతోరణం అనేమాట అక్కడే చెల్లుతుంది. అక్కడి నుండి విలుబుత్తూరి అనుబంధం. శ్రీ రంగంతో సంబంధం. దక్షిణాపథాన్ని సమైక్యంగా సంధానించే దైవతం శ్రీనివాసుడు.

జౌత్తరాహులకు బాలాజీ. వ్యాపారులకూ, పారిశ్రామికులకూ రాజకీయులకూ వడ్డీ కాసులవాడు. ధన రూపంలో మన పాపాలను తర్జుమా చేసి ప్రక్షాళన గావించే పరాత్పరుడు. ఎంత మానసిక సంతృప్తి. ఎంత మనశ్శాంతి. ఈ విధానమే లేకపోతే మనిషి పాపాగ్ని దగ్ధుడైపోడూ !

సదరు వేంకటాచల మహాత్మ్యాన్ని సరళ సుందరమైన వచనంలో అందించిన శ్రీ రాజారావుగారికి భక్తలోకం ఋణపడుతోంది. వస్తువుని బట్టి భాష ఉండాలి అన్నారు. శైలిమారాలి అన్నారు. ఇది భక్తి బంధురమైన స్థలపురాణం. కనకభాషకూడా అలాగే ఉండాలి. గ్రాంథిక శైలిలో సాగాలి. అదే చేసారు ఈ చరయిత. అయితే బరువైన ప్రబంధ గద్యలుగా నడిపించకుండా ఉదాత్తగంభీరంగా నడిపించారు. వీరి ఔచిత్యదృష్టికి ధన్యవాదాలు.

స్తుతులూ స్తోత్రాలూ వచ్చినచోట ఛందోమయవాణిని ఉపాసించారు.

భక్తులు కంఠస్థం చేసి పారాయణ చేసుకోడానికి ఛందస్సు బహుధా ఉపకరిస్తుందన్న రహస్యం వీరికి తెలిసింది. అనుభవజ్ఞులూ, జీవితంలో పండినవారూ కదా !

ఇటీవల వచన రచనలకు భక్తులు దీక్షగా పారాయణలు చేస్తుండటం గమనిస్తున్నాం. అలా పారాయణ చేసి ముక్తి పొందడానికే పుణ్యఫలాలు అనుభవించడానికే ఈ గ్రంధం ఉపకరిస్తుంది. భక్తులు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందుమరు గాక అని ఆకాంక్షిస్తున్నాను. సెలవు

భవదీయుడు

(ఆచార్య బేతవోలు రామబ్రహ్మం)

12-3-98

స్థిత ప్రజ్ఞుడు

"అన్నయ్య వేంకటాచల మాహాత్మ్యము పుస్తకం అచ్చు విషయములో చేయు ప్రయత్నము ఆనందాన్ని ఇచ్చింది. తన జీవితం విద్యాభ్యాసం మొదలు చివరి వరకు న్యశక్తే మీద, స్వాధ్యయనం మీద పైకి వచ్చింది. గాంధీజీ స్వాతంత్రోద్యమము ఆనాటి యువకులలో దేశభక్తితో బాటు సత్ప్రవర్తనా దృష్టిని కూడా ప్రసాదించింది. ఆత్మ పరిశోధనకై గాంధీజీ ఎన్ని ప్రయోగాలు చేసారో అన్నీ జీవితములో ఆచరించి సఫలీకృతుడైనాడు. స్థిత ప్రజ్ఞుడు.

ఈ 95 సంవత్సరముల వయస్సులో గూడా ఆధ్యాత్మిక గ్రంధ పఠనను మానలేదు. యిక్కడే భగవంతుని సాన్నిధ్య సుఖాన్ని పొందుతూ పరిపూర్ణ జీవితాన్ని అనుభవిస్తున్న ధన్యజీవి.

ఇట్లు,

సోదరి

పాలకోడేటి రమణాదేవి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ వాగ్దేవ్యై నమః

ముముక్షుజనపదము

1979 వ సంవత్సరం హైదరాబాద్‌లో మా పెదనాన్నగారు శ్రీ రాజారావు గారు, నేనూ వారింటి ముందు మామిడి చెట్టు క్రింద కూర్చుని మాట్లాడు కుంటున్నాము. నేనా 13, 14 సం॥ల బాలుడను. అయినా నేనంటే ఆయనకున్న అపారప్రేమతో ఒక రహస్యం విప్పి చెప్పారు. ఆ నమయంలో వారు వ్రాస్తున్న శ్రీ వేంకటాచల మాహాత్మ్యము చంపూకావ్యమును గురించినది.

వారు 1940 వ సంవత్సరం ఆగష్టులో తిరుపతి వేంకటేశ్వర దర్శనమునకు వెళ్ళారు. ఆ రోజులలో మెట్లెక్కి కేవలం కాలినడకనే పైకి వెళ్ళవలసి ఉండేది. భక్తులు 10, 12 మంది కంటే స్వామి దర్శనమునకు రాలేదట ఆరోజు. పరమ ప్రశాంత వాతావరణంలో స్వామిని సందర్శించిన శ్రీ రాజారావు గారికి ఇక శేషజీవితం శేషాచలేశుని సన్నిధానంలో గడపాలనిపించిందట. మూడురోజులు అక్కడే ఉండిపోయారు. అప్పుడే స్వామి జీవిత చరిత్ర వ్రాయాలనే సంకల్పం కలిగింది. మూడవ రోజు రాత్రి కలలో స్వామి ప్రత్యక్షమై, సంసార బాధ్యతలను విడువరాదని, విధినిర్వహిస్తూ తన సేవ చేయమని ఆదేశించారట. ఆ మరునాడే తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. ఆనాటి నుండి శ్రీ వేంకటేశ్వర చరిత్ర ఏ యే పురాణాలలో ఉన్నాయో అవన్నీ పఠించి పరిశోధించటం సాగించారు. ప్రధానంగా వరాహపురాణం వారికాధారమైనది.

సహజ పాండిత్యం దానికి తోడు ఉభయభాషా ప్రవీణ విద్వాత్త అన్నిటినీ మించి శ్రీమద్భగవద్గీత వారికి జిహ్వాగ్రస్థితము. రాత్రులు నిద్రలో కూడా గీతాశ్లోకాలు పఠించడం నేనెరుగుదును. సరే, వీటికి తోడు వద్దిపర్తి వంశంలో కవిత్వం చెప్పని వారెవరూ ఉండరని ఆరోజులలో ప్రసిద్ధి. మానాన్నగారు శ్రీ చలపతిరావు గారు కవిపండితులు. సరే, అంతో ఇంతో నాకు కవిత్వ వాసన ఉందన్నది జగద్విదితమే. శ్రీ రాజారావు గారి సోదరీమణులు, సోదరులు సంతానం అంతా విద్వాంసులే.

అన్నీ తోడయ్యాయి. 1976 లో ప్రారంభమయినది శ్రీ వేంకటాచల మాహాత్మ్యము. 1983 నాటికి పూర్తయినది. గద్య పద్యాలలో హృద్యమైన పద్యరచన సాగింది. కాని కాలమహిమ. ఈ నాటికి వెలుగును చూస్తోందీపాత్తం.

క॥ తెనిగించితి నెపుడో, దీ
నిని, ముద్రణ చేయలేక నేనీ పాత్తం
బును మూలఁ బెట్టియుంచితి
కనుగొనెనిది నేఁటి వార్ధకమ్మున వెలుఁగున్ ॥

అని వారు హృదయాన్ని బయట పెడితే నహృదయుల హృదయాలు ఘోషించకమానవు.

ఈ మహోత్కృష్ట రచనము సంస్కారులకు చిత్త శ్రవణానందము, ముముక్షు జనపదము, హరిస్తవము. ఆదికవి నుండి ఆదిభట్ల వరకు తెలుగులో వచ్చిన సమస్త సాహిత్యాన్ని ఆపోశన పట్టిన శ్రీ రాజారావు గారి వచన రచనా చమత్కృతి పండితులకు హర్షోత్కర్షమును కలిగించక మానదు. ఈ కవి నిస్వార్థభక్తుడు.

భక్తియందు లేదు స్వార్థంబునకుఁ దావు
స్వార్థముడుగు సేవ భక్తియె యగు
వేష భాషలందు వెల్లడించుట కాదు
నీతి చేతలందు నియతిఁ జూపు.

పుట 86

నిస్వార్థసేవ కూడా భక్తియే అనుట వీరివేదాంత రసజ్ఞతకు నిదర్శనము. వీరి వచన రచనలో సహజ పాండితీప్రసన్నుని పోకడలు స్ఫుటంగా కనిపిస్తాయి. బ్రహ్మోదులు శేషశైలేంద్రుని దర్శింపబోవు సందర్భములో శేషాచల వర్ణన అత్యంత సహజసుందరమై సాగింది. ఇందు కొన్ని స్తోత్రాలు మహామహిమాన్వితాలు. వ్యూహలక్ష్మీ మంత్రము అష్ట ఐశ్వర్యములు ఇచ్చునని శాస్త్రము. అట్లే 82వ పుటలో శ్రీ వేంకటేశ్వరాష్టోత్తర శతనామావళి స్వామి నిత్యపూజకు ఎంతో ఉపయోగకరము. ఇందు వేంకటాచల మందలి సకలతీర్థాల వర్ణనలు, మాహాత్మ్యములు ఉన్నాయి. ఒక్కముక్కలో ఇది శ్రీ వేంకటేశ్వర సర్వస్వము.

ఇక పద ప్రయోగాలు అత్యాశ్చర్యాలు. రచనలో ధారాశుద్ధి అడుగడుగునా గోచరిస్తుంది. భక్తిభరిత చిత్తము ప్రతి స్తోత్రములో తొంగిచూస్తుంది. చెప్పిన విషయాలు ఆచరించాలనే తపన కనిపిస్తుంది వీరి రచనలో. వీరొకప్పుడు ఒక పద్యంలో ఇలా అన్నారు

" చిలుక పలుకులుపన్యాసములును కాదు
జ్ఞానమాచరణంబునఁ బూనునదియు "

అదినిజము. ఆచరించి తరించిన మహాభక్తులు, జ్ఞానులు శ్రీ రాజారావు గారి ఈ రచన ఆంధ్రీపురంధ్ర్యుల్లాసకారణ మనుటలో అత్యుక్తిలేదు.

వద్దిపర్తి పద్మాకర్
శతావధాని
ఆంధ్రోపన్యాసకులు
సి.ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు

ఓం శ్రీ విఘ్నేశ్వరాయనమః ఓం శ్రీ వేంకటేశ్వరాయ నమః

శ్రీ వేంకటాచలమాహాత్మ్యము - శ్రీ రాజారావు గారు

శ్రీ వద్దిపర్తి రాజారావుగారు తూర్పుగోదావరి జిల్లా వడ్లమూరు గ్రామము నందు శ్రీ భాస్కరరావు, బాపనమ్మ దంపతులకు క్రీ.శ. 1903 వ సంఁలో జన్మించిరి. విద్యాభ్యాసము పెద్దాపురము - కాకినాడలలో జరిగినది. స్వాతంత్ర్యసమరయోధులు. గాంధీగారి పిలుపునందుకొని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని నిజాయితీ, క్రమశిక్షణలే, తమ ఆయుధాలుగా పని చేసిన కార్యకర్త. జైలుకు వెళ్ళి శిక్షననుభవించిరి. మహాత్మా గాంధీగారు ప్రకటించిన నిర్మాణ కార్యక్రమ ప్రధాన అంశములైన ఖాదీ, హిందీ ప్రచారము, స్త్రీ జనోద్ధారణ హరిజన సేవలకే తన జీవితమంతా వెచ్చించిరి. పరిపూర్ణ గాంధేయులు. శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మగారితో కలిసి రాజమహేంద్రవరమున స్త్రీ ననాతన విద్యాలయము స్థాపించి, ఉచిత స్త్రీ విద్యా బోధన చేసిరి. పరమసాధ్వి. దయామయి అయిన భార్య సత్యవతీ దేవితో వారి గృహస్థాశ్రమజీవితము వారి ఆదర్శములకు అనుగుణముగా సాగినది.

ఉభయభాషా ప్రవీణ అయిన వీరిని అప్పటి ప్రముఖ నాయకులు జిల్లా బోర్డు అధ్యక్షులు అయిన మల్లెపూడి పల్లంరాజుగారు, తెలుగు భాషాధ్యాపకులుగా మలికిపురమున నియమించిరి. 1968 సంఁన తూర్పుగోదావరి జిల్లా మామిడి కుదురు గ్రామమున ఉద్యోగ విరమణ చేసిరి.

వీరి రచనలలో శ్రీ ధారమల్లేశ్వరలింగశతకము, శ్రీ రాఘవేశ్వర శతకము. శ్రీరామ శతకము, ఆత్మ ప్రబోధము అచ్చయి వెలుగులోనికి వచ్చినవి. ఇవి వీరి సాహితీ సేవలోని మచ్చుతునకలు. అచ్చుకాని రచనలు, గీతా మకరందము, బ్రంహ్మాండ పురాణము వంటివి యింకనూ గలవు.

సీ॥ పూజింపనిన్ను నీపూవులాపూవులం
చట్టిట్టు పర్వులు పెట్టనేల
తీయతీయని బత్తి తేనియలొలికెడి
పసగుల్కు కల్కు హృత్పద్మముండ
అభిషేకమునకును నమృతంబు లంబువు
లంచును దేరగాగించయేల
ఆనంద బాష్పపూరామృతధారలు
భావంబుపూరముల్ పరిఢవిల్ల

తే॥ ఆలయంబునకని పోవునాసలేల
దేహమే యాలయంబయి తిరముగాగ
మనమునను నిల్పియర్చింతు ననవరతము
ఈశ భవనాశధారమల్లేశ లింగ.

ధార మల్లేశ్వర శతకము

ఉ॥ నమ్మితి నిన్నె నెమ్మనమునన్మతి యన్యులనమ్మలేదువే
గమ్మున నార్తి బాపి ననుగావుము దీనుడ ! నార్త రక్షకా !
యిమ్మెయి నీవెవీడ ననుు నెవ్వడు ప్రోచెడివాడు కల్ల ! రా
రమ్మురయమ్మునం గరుణ రక్షణ సేయుము రాఘవేశ్వరా !

దేవునందే యాసక్తులై యనన్యమైన భక్తియోగమున ధ్యానించుచు ఉపాసించుచు భగవంతునందే భారముంచి ఫలమును గోరక పవిత్రముగా శ్రద్ధా భక్తులతో కర్తవ్య కర్మల జీవితము గడపిన ధన్యులాయన.

ఇక దివ్యము అప్రాకృతము అగు ఆవేంకటాద్రి, అందలి వేంకటాచలపతి,. శ్రీనివాసుడు, కలియుగము నందలి పాపకర్మలచే జుట్టుముట్టబడి, తెన్ను గానక యున్న మానవులకు ఏకైక శరణము. వారి మాహాత్మ్యమును తెలుగున, వచన రూపమున అందించి సామాన్య మానవులను నహితము భగవంతుని కృపాపాత్రులను చేయవలెనని వీరి అభిమతము.

తే॥గీ దేవభాషను గలయట్టి తావకీన
మహిమలన్నియు చదివి సంబరము పడితి ।
తెలుగుననను దీని వ్రాసినన్ తెలుగు వారి
కందజేసిన నెంతో మేలగునుగాదె ॥

అను పద్దెము వారి ఈ గ్రంధ రచనాభిలాషను వ్యక్త పరచుచున్నది.

శ్రీ వేంకటాచలమహాత్మ్యమును, చదివిన, విన్న వినిపించిన ఎల్లరును ఆయురారోగ్య ఐశ్వర్యములు బడసి కైవల్యమును పొందుదురన్నది బ్రహ్మవాక్కు. అట్టిది శ్రీ వేంకటాచలమాహాత్మ్యమును వ్రాసిన వీరు భక్తర్షి.

అశ్వరాజమగు నుచ్చైశ్రవము, గజశిరోరత్నమగు నైరావతము, అనంతుడగు నాగరాజు, వేదస్వరూపుండగు గరుడుండు వాహనములుగా జగన్మాత లక్ష్మి నంకము నిడికొని అమూల్య వస్త్ర రత్నాభరణాద్యలంకృతుడై భక్తజనుల గంధర్వాదిదేవతల తరింపజేయుచు తిరుమలను వీధి వీధుల నూరేగు బ్రహ్మోత్సవములవర్ణన కన్నులకుగట్టు నట్లు వర్ణించిరి.

తిరుమలను బృందావనమును బెంచియు, ఫల పుష్పవాటికలనాటియు, వాని ఫల, పత్రపుష్పములచే నన్ను బూజించియు, మాలలు కట్టియు, మృష్టాన్నంబుల నైవేద్యంబులనర్పించియు, భక్తుల కన్నాదానము, జలపానము వస్త్రదానమొసంగి, దీనజనుల క్షుత్పిపాసలు తీర్చిన భక్తులు పునర్జన్మలేక బ్రహ్మేంద్రాది దివ్యలోకములను పొందుదురని సాక్షాత్ శ్రీనివాసభగవానుని మాట. ఈ విధముగా కవి తిరుమలను అన్న, వస్త్ర దానముల - ఉద్యానవన పెంపకముల ప్రాశస్త్యమును చాటియున్నారు.

వాయువొనర్చిన విష్ణుస్తవము. మహాద్భుతము. బ్రహ్మకృతభగవస్తుతి. శంభుడొనరించిన భగవత్సార్ధన. మహర్షికృత భగవంతుని స్తుతి. సమస్త దేవతల సంస్తుతులు. శ్రీ మహావిష్ణుని విశ్వరూప దర్శనము. ఈ మాహాత్మ్యమునకు మకుటాయమానములు.

కలియుగమున భక్తి తత్పరులగు మానవులు స్వామి పుష్కరిణిని స్నానమొనరించి, దివ్యవిమాన సంస్థితు ఆదిదేవు, గోవిందు స్తుతించువారు, శ్రీ వేంకటాచలమునకు మ్రొక్కువారు, భగవానుడు ఆ కొండనెల్లదానై, గుహల కందరముల, ప్రవాహముల, సానువుల వివిధ రూపములదానై వశించును. కావున ఆ దివ్య మహావేంకటాచలమున నెచ్చటనేని కూరుచుండి భక్తి తత్పరులై జనార్ధను నర్చించు వారు దర్శించుకొనువారు భగవంతుని సాన్నిధ్యము పొందుదురని అగస్త్యముని వరుని ద్వారా కవి కలియుగ మానవుల కందించిన మోక్షసాధనము "శ్రీ వేంకటాచల మాహాత్మ్యము."

శ్రీ వరాహదేవమంత్రారాధనమున "ఓం నమః శ్రీ వరాహాయ ధరణ్యుద్ధరణాయ స్వాహా" ఈ మంత్ర రాజమును ధరణీ తరుణీ మణికి చెప్పటద్వారా అల్పులమగు మనకు మ్రోక్షసాధనమగు ఈ మంత్రమాహాత్మ్యమును చెప్పిరి. శ్రీహరి ప్రాదుర్భ వించిన కుంభమాసమున పూర్ణిమ తిథిని పొనర్చిన కుమారధారికా సాన్నము ఉత్తమ ఫలమునిచ్చునని, పదునేడు పుణ్యతీర్థములయు, నూట ఎన్మిది దివ్యతీర్థములయు మాహాత్మ్యములు వివరించి ఇంకనూ ఎన్నెన్నియో, వేంకటాచలమునగల పావన తీర్థంబుల వర్ణింప నేరికిని వశంబుకాదని దేవుక్పప, చేతనయినంతగ వివరించుచుంటినన్ తన నమ్రభక్తిని ప్రకటించుకొనినారు.

దేవతల ద్వారా లక్ష్మీ మాతృస్తుతి, త్రిదశ వరకృత స్రోత్రంబును మన కందించిరి. భీముడను కుమ్మర భక్తుని చరిత్ర ద్వారా పవిత్ర, నిర్మల, వినమ్ర భక్తిచే నెట్టివాడైన ఎవ్వడయిన నన్ను వశమొనర్చుకొనునని దేవుని వాక్యము భక్తహంకారులకు జ్ఞాన ప్రదాయిని. శ్రీ వేంకటేశ్వర అష్టోత్తర శతనామావళి వీరు నిత్యపూజకందించిన కుసుమము. కర్మ యోగమును పరమాత్మ

వివస్వంతునకు, వివస్వంతుడు మనువునకు, మనువిక్ష్వాకునకు, ఆయోగమునే శ్రీ కృష్ణుడు పార్థునకు, వ్యాస భగవానుడు మానవులెల్లరకు ప్రసాదించిరి. సులభశైలిని ఈ కర్మ యోగమును తెలుగు వచనమున ప్రసాదించిన వీరు ధన్యులు

భక్తి యందు లేదు స్వార్థంబు నకుఁదావు
స్వార్థముడుగుసేవ భక్తి యెయగు
వేష భాషలందు వెల్లడించుట కాదు
నీతి చేత లందు నియతిచూపు

ఇది వారి వ్యక్తి గత అభిప్రాయము. వ్యక్తిత్వమునకు మచ్చుతునక.

దేవగణములేకమై "పుండరీక నయన దండముల్ దండముల్" అని వేనోళ్ల ప్రార్థింప ఆ స్వామి పుష్కరిణీ పశ్చిమ తటమ్మున మహాతేజంబున గన్నులకు హర్షోత్పాదకంబగు దివ్యమూర్తి మహద్విమానము, ఆలయముతోచెను. కల్పాదిని, కృతయుగమున జంబూద్వీపమున భరతవర్షమున గంగానదికి దక్షిణదిశను రెండువందల యోజనముల దూరమున దూరుపుసంద్రమునకుం బడమటి దెస నైదు యోజనముల దూరమున నారాయణాద్రి యందు స్వామి పుష్కరిణీ పశ్చిమ తటమ్మునందున బాద్రపద శుద్ధ ఏకాదశీ తిథిని శ్రవణ నక్షత్రయుక్త సిద్ధి యోగమున సోమవారమున లోక రక్షకుడు శ్రీనివాసుడు యవతరించి యనుగ్రహించి, కలియుగమున మానవకోటి యిడుములు బాపుటకై పద్మావతీ అమ్మవారితో స్థిరనివాసమేర్పరచుకొనెను. ఈ విషయము తెలుగు జాతికి భారతావనికి గర్వకారణము.

కృష్ణవేణి నదికి దక్షిణంపుదెసను ముప్పదిరెండు యోజనముల దూరమునగల సువర్ణముఖినదీ తీరమున శ్రీనివాసునిచే నొనరింపబడిన పద్మసరోవర ప్రశస్తి ప్రశస్తము.

ధరణీమాతకు పద్మావతీదేవి వైష్ణవ లక్షణములు. భక్తవరు లక్షణములు వివరించినది. ఆసందర్భములో కవి "ఒడలెల్లంగాల్చికొనినంత మాత్రాన గాడు వైష్ణవ భక్తుడు, హృదయ మాదేవునకు సర్వార్పిత మొనర్చినవాడు గావలెను. అట్టివానికి జాతిమత కులభేధములులేవు. ఎల్లరం దనయందును, నెల్లరందున దన్నుంగాంచుచు, నర్వమున విష్ణుంగాంచుచు అంతయు విష్ణుమయమని యెరింగి వర్తింపవలయును. అట్టివానికే యీ చక్రాద్యంకితము లెంతయు మేలుగూర్చును" అని యదార్థవాదియై తన భక్త హృదయమును స్పష్టపరచికొనినారు.

శ్రీనివాస పద్మావతుల ప్రధమ సమావేశవేళ "మదనుఁడే యేమో ? కాదు కాదు. ఆ యనంగున కింతయందమా ? అనుచు శ్రీనివాసుని దివ్య సౌదర్యమును వర్ణించిన తీరు. శ్రీనివాసుడు మనకు ప్రత్యక్షమయినట్లే ! ఇది మొదలు శ్రీనివాస కల్యాణము - పెండ్లి వారి తిరుగు పయనము వరకు ఆ పుణ్యగాధ చదివి తరించ వలసినదే గాని వర్ణింప సాధ్యము గాదు. నిర్లిప్తుడై త్రికరణముల భక్తిని పవిత్రుఁడై యా వేంకటేశ్వర దేవుని కళ్యాణోత్సవము జరిపించు నాపుణ్యుని పున్నెమే పున్నెము. అట్టి భక్తుడు దేవుని సాయుజ్యమును పొందును.

ఆత్మ సంయమయోగమున కర్తవ్య కర్మల వీడి కాషాయములు కట్టి సోమరియై దేశద్రిమ్మరి యగు వాడు కాదు సన్యాసి. ఇతరుల కర్మఫలమును గుడుచువాడు యోగియునుగాడు. కర్తవ్య కర్మల ఫలాపేక్ష మాని నిర్వర్తించు వాడే సన్యాసి. అని వివరించిన తీరు వీరి గృహస్థుననే సన్యాసతత్వమును ఆచరించెడి వ్యక్తిత్వమును స్పష్టపరచుచున్నది.

పితామహుడు బమ్మదేవర లోకాభ్యుదయము, మంగళమ్ము, మదినెంచి ఆ వేంకటేశ దేవుననుమతిని, ధ్వజారోహణమాదిగ, పురుషోత్తముని పవిత్రావభృతస్నానము, పుష్పయాగమహోత్సవముల వరకు కన్నులకు గట్టినట్లు వివరించిన కవిబ్రహ్మ రాజారావుగారు ధన్యులు.

పరమేశ్వరునిచే పార్వతీ మాతకు ఉపదేశింపబడిన "ఓమ్" ప్రణవమునుంచి పిదప నమః జేర్చి శ్రీ సహిత వేంకటేశ శబ్దము "ఓం నమః శ్రీ వేంకటేశాయ" కలియుగమున పాపకూపమున బడియున్న మానవులందరికి మోక్షమంత్రము.

తీర్థ యాత్రా వైభవమున - పాపమన నేమందురా ? ఇతరులు తనకు ఏమి చేయఁగోరునో తానును అన్యుల కదియే చేయనగును. అన్యులేది చేసినఁదనకు బాధకలుగునో అది అన్యులకుదాను చేయరాదు. అట్టు కాదని చేయుట మహాపాపము" అనియీ వివరణ రచయిత సాత్వికస్వభావమును వారి జీవన విధానమును తెలియజేయుచున్నది.

శేషశైలము, గరుడాచలము, తీర్థగము, చింతామణిగిరి జ్ఞానక్షేధరము, నరశింహాద్రి, వరాహాద్రి, నీలగిరి, వేంకటాద్రి శ్రీనివాసగిరి, ఇంకనూ అనేక తిరుమలనామముల పాశస్త్యమును వర్ణించిన వీరు ధన్యులు. అట్లే స్వామి పుష్కరిణి కుమారధార కపిలతీర్థములాదిగ పదునేడు తీర్థములయు, చక్ర కపిల ప్రతతీర్థములాదిగ నూట ఎనిమిది తీర్థములయు యింకను మరెన్నియో

మాహాత్మ్యములువర్ణించిన వీరు శ్రీ వేంకటేశ్వరుని కృపాపాత్రులు. వారు జీవితమును శ్రీ వేంకటేశుని కంకితమొనర్చు కొన్న ధన్యజీవులు. శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును ఆసాంతము చదివిన ఎవ్వరికేని శ్రీ రాజారావుగారు, సూతముని వరుడు, శుకమహర్షి వాల్మీకాదుల అంశను జన్మించిన మహానుభావులు కాదుగదా! అని అనిపించకమానదు. అట్టి వీరికి కుమార్తెగా జన్మించుట నాపూర్వజన్మ పుణ్యఫలము.

శ్రీ వేంకటేశుని చరణదాసిని

ద్యుమణీ భవాని

డాంక్టర్) వేంకటేశాయనమః

కృతజ్ఞతలు

నా యీ గ్రంథమును ఆంధ్ర విశ్వవిద్యాలయ వారి సహాయముతో ముద్రించుటకు అనుమతి ప్రసాదించిన ఉపకులపతి గారికి, పరీక్షా నియామక అధికారి గారికి, ఆచార్యులకు నా కృతజ్ఞతలు.

ఈ గ్రంథము రచించుటకు అవసరమైన గ్రంథములను, వివరములను అందించిన మిత్రులకు, ముఖ్యముగా ప్రతి విషయమునందు నాకు ప్రోత్సాహమును, ఉత్సాహమును కలిగించిన నా ఆత్మీయ మిత్రులు శ్రీ కస్తూరి రామకృష్ణ గారికి నా కృతజ్ఞతలు.

ఈ గ్రంథమును ముద్రించుటలో తమ తమ అమూల్య అభిప్రాయములను వెల్లడించిన పండిత పామరులకు, కొన్ని కారణాంతరములచే ఈ గ్రంథమును ముద్రించుటలో ఆలస్యము కలిగినందులకు, ఓర్పుతో సహకరించిన ముద్రాపకులకు, ప్రచురణకర్తలకు నా కృతజ్ఞతలు.

ఇట్లు

కస్తూరి రామకృష్ణ తేది. 2/2/1998

ధన్య జన్మ

1. కాలనాళికలైన కర్ణకుండలములు
కంఠసీమను వింత కాంతులీన
వైభవోన్నతమైన వజ్రకోటీరమ్ము
మేఘమండలమందు మెరుపుగాగ

చీకటి ముద్దపై చిగురు కస్తురి రేఖ
కారుచీకటిలోన కాంతి గాగ
జయవిజయుల బోలు శంఖచక్రమ్ములు
కారుణ్యలోకాల కాపుగాయ

అన్నమాచార్యపదములే అన్నములుగ
భక్తజనపాళి చూపులే వస్త్రములుగ
తిరుపతిని నిండుకొలువున్న తీర్థమూర్తి
ఏడుకొండలవాడు మిమ్మేలు గాక!

2. కొడుకు శతావధానిని, కూతురు కావ్యరసైక దీక్షతో
బడిబడిగాగ కూర్చుకొని ఓపికతో తమ గ్రంథరాజముల్
నుడినుడి పొల్లుపోక సుమనోహర రీతుల నచ్చువైచె; నొ
క్కడవ యదృష్టవంతుడవు, కాంచితి సంతతి రత్నసంతతిన్

3. వేంకటగిరి మాహాత్మ్యము
సంకట హరణమ్ము భువిని స్వర్గద్వారం
అంకితముగ రచియింపగ
నింకునె పుణ్యాబ్ధి మీకు నేజన్మమునన్

4. శివ కేశవ శతకమ్ములు
వ్యవధానము లేక భక్తి వ్రాయుట చేతన్
భవసర్వమ్ములు మీకిక
నవభూషలు, శయ్యలొను నయభయములతో

డా॥ గరికిపాటి నరసింహారావు
మహాసహస్రావధాని

విషయసూచిక

		పేజీ సంఖ్య
	ప్రథమాధ్యాయము	
1.	శ్రీ వేంకటాచల మాహాత్మ్యము - ప్రార్థన	1
2.	నైమిశారణ్యము - మునుల జన్మము	3
3.	జలప్రళయ వృత్తాంతము	4
4.	వైకుంఠమునుండి భగవంతుని క్రీడాచలము భూమికి గొనివచ్చుట	6
5.	దేవాదికృత శ్వేతవరాహ ప్రార్థన	8
6.	స్వామిపుష్కరిణీ మాహాత్మ్యము	9
7.	శ్రీ క్రీడాద్రిస్థిత శ్రీవరాహదేవుని దివ్య వైభవము	12
8.	వేంకటాద్రికిం గల వేఱు వేఱు నామములు	14
9.	వేంకటగిరీశుడు యజ్ఞవాటికం జేరి మునుల ననుగ్రహించుట	15
10.	కుమారధారాస్నానంబున వృద్ధుండు యువకుడగుట	17
11.	అగస్త్యమునివరుడు చెప్పిన పుణ్యకథ	19
12.	కుమారధారికా వైభవగాథ	20
13.	కుమారుడు కార్తికేయుడు - కుమారధార	23
	ద్వితీయాధ్యాయము	
14.	శంఖభూపాలుడు మరల రాజ్యమును బొందుట	31
15.	వ్యూహలక్ష్మీ మాహాత్మ్యము - తన్మంత్రము	36
16.	పదునేడు పుణ్యతీర్థముల కథనము	38
17.	ఫల్గుణీతీర్థ మాహాత్మ్యము	41
18.	బాబాలీతీర్థ మాహాత్మ్యము	41
19.	సనకసనందన తీర్థ మాహాత్మ్యము	42
20.	కాయరసాయన తీర్థ మాహాత్మ్యము	43
21.	కమలాతటాక మాహాత్మ్యము	46
22.	దేవతలొనరించిన లక్ష్మీమాతృస్తుతి	47
23.	అప్తితీర్థ మాహాత్మ్యము	49
24	భీముడను కమ్మరభక్తుని చరిత	55
25.	నూటయొమ్మిది దివ్యతీర్థములు	60

తృతీయాధ్యాయము

26.	భూమింగల గిరివరములు - వానిమహిమ	64
27.	శ్రీ వరాహమంత్రారాధన - విధి	67
28.	కలియుగమున వేంకటాద్రీశుని లీలలు	70
29.	ఆర్యమహిమ - పురుషార్థ ప్రాప్తి	73
30.	కర్మయోగము	74
31.	శ్రీ వేంకటేశ్వరాష్టోత్తర శతనామావళి	81
32.	శ్రీ వేంకటాద్రికి మునుల గమనము	87
33.	మహర్షులు దేవు స్తుతించుట	88
34.	మునులు రౌమహర్షణు ప్రస్తుతించుట	91

చతుర్థాధ్యాయము

35.	రాక్షసబాధలు పడలేక దేవాదులు శ్రీహరినివేడ వైకుంఠమునకుం బోవుట	92
36.	బ్రహ్మాదులు శేషశైలమున వేంకటేశుం దర్శింప నేగుట	95
37.	రామాయణగాథ దశరథ చరితము	97
38.	దశరథునకు దేవు దర్శనభాగ్యము	99
39.	అగస్త్యాదులు దేవుం బ్రస్తుతించుట	102
40.	విధాత శ్రీనివాసుం బ్రార్థించుట	106
41.	బ్రహ్మకోరినంత దేవుండు కొండనుండ వరమిచ్చుట	109
42.	రాక్షస సంహారణార్థము సుదర్శనచక్రముం బంపుట	110
43.	మహోత్సవ వైభవము	113
44.	పుష్పోద్యాన నిర్మాణాది దైవకైంకర్యముల ఫలము	116
45.	క్రమావయజ్ఞ వివరణ	119

పంచమాధ్యాయము

46.	సుదర్శన పరాక్రమ వర్ణనము	120
47.	సుదర్శను తూరుపుదెస రణవిక్రమము	121
48.	ఆగ్నేయ దిశను సుదర్శనచే నసురవధ	122
49.	జనకవృషవరుడు జావకింగనుట	125
50.	శివధనుస్సు కథ	125
51.	జనకవృష చరితాసము - శతానందుడు చెప్పిన పురాణేతిహాసము	127
52.	శంకర భగవానుడు కుమారునకు జెప్పిన వృషశైలగాథ	131

53.	సుదర్శన చక్రాంశోద్భవ కాలచక్ర చరితము	134
54.	చక్రతీర్థ చరితము	136
55.	ఇంద్రుడు సహస్రాక్షుండగుట	137
56.	విష్వక్సేన వృత్తాంతము	139

షష్ఠాధ్యాయము

57.	చక్రాది తీర్థముల మాహాత్మ్యము	141
58.	కపిలతీర్థము-కపిలలింగము-కపిలేశ్వరము	141
59.	శేషశైల వృత్తాంతము	143
60.	వాయుదేవుండు తపంబొనరించుట	147
61.	వాయువొనర్చిన విష్ణుస్తవము	148
62.	వాయువునకు భగవంతుని వరదానము	153
63.	శివుడు వృషశైలమునకు బోవుటకుముందు జరిగినగాథ	154
64.	వృషభాచల చరితము - వృషభాచల నామప్రాప్తి	155
65.	త్రేతను అంజనాద్రియను పేరుగల్గుట	157
66.	అగస్త్యమునివరు రాక - తపమాచరించుట	159
67.	మాధవుడు వేంకటాద్రిని జేరుట - పాపవిముక్తి	160
68.	పరమేష్ఠిరాక - మాధవుభావిం జెప్పుట	161
69.	అగస్త్యాదులు పరదైవమును నారాయణాదేవు నన్వేషించుట	162
70.	మునులకు నారాయాణాద్రిని దివ్యమూర్తి దర్శనము	163
71.	అగస్త్యాదులు సనత్కుమారాదుల్ం గాంచుట	166
72.	అగస్త్యాదు లింద్రుంగాంచుట	168
73.	మునులకు శంకరభగవానుని దర్శనము	170
74.	మునులు విష్వక్సేనుంగనుట	173

సప్తమాధ్యాయము

75.	శంఖనరపాలుని చరిత్ర	179
76.	ఉపరిచరవసువు చరిత్రము	181
77.	వస్యాదులు నగస్త్యాదులు కలియుట	185
78.	పరమాత్మ సందర్శనము - దివ్యమూర్తి వర్ణనము	188
79.	దేవుం దర్శింప - బ్రహ్మాదులు వచ్చుట	191
80.	బ్రహ్మాకృత భగవస్తుతి	192

81. సర్వబ్రహ్మండము శంభుండొనర్చిన భగవంతుని సంస్తుతి 193
82. మహర్షికృత భగవానుని స్తుతి 194
83. పత్తర్ష్యాదికృత పరమాత్మ స్తుతి 195
84. సనకాది పరమయోగులొనర్చిన భగవత్స్తుతి 196
85. ఇంద్రాది దిక్పాలకు లొనరించిన భగవంతుని స్తుతి 197
86. శ్వేతద్వీపవాసులు పిద్దులు పొనర్చిన దేవదేవుని సంస్తుతి 198
87. విశ్వరూప దర్శనము 198
88. బ్రహ్మదేవుని విజ్ఞప్తి 200

అష్టమాధ్యాయము

89. భవిష్యత్తున కలియుగమున వేంకటాద్రిని భగవద్దివ్య విమానమహిమ 203
90. స్వామిపుష్కరిణీ దరినిజేయు దానాదుల మహిమ 205
91. మార్కండేయుడు ముల్లోకములంగల తీర్థముల మునుకలిడిన పుణ్యనలమొందుట 207
92. శ్రీవేంకటాద్రి మాహాత్మ్యము - మార్కండేయుని తీర్థాభిలాష 210
93. మార్కండేయునకు గరుడుండు వేంకటాచలమహాత్మ్యమును చెప్పుట 212
94. సుద్దుడు మార్కండేయుం గలసి వేంకటాచలమున కేగుట 213
95. మార్కండేయునకు శుద్దునకు దేవుచే వరప్రాప్తి 215
96. మార్కండేయ మునివరునితో శుద్దముని చెప్పిన తనచరితము 216
97. శుద్దుడు మార్కండేయుడు అగస్త్యాశ్రమమునకు బోవుట 217
98. అగస్త్యవర్ణిత వేంకటాచల మాహాత్మ్యము 218



ఓం శ్రీ వేంకటేశాయ నమః

౮. శ్రీపతి పాదపద్మములు, చేరిన భక్తుల కండదండలై
పాపపుఁజీకటుల్దరుము భాస్కర బింబము లర్థి లోకమున్
బాపి భయంబు, కోర్కులిడి పాలన చేసెడి కల్పకంబులు
ద్దీపిత తేజ పుంజములు దివ్యము లాత్మను బట్టి కొల్చెదన్.

౨. తే॥ అంతకును నాది కారణంబైనవాని
వేలుపులకును వేలుపై వెలయువాని
నాది మధ్యాంతములు లేక యలరు వాని
హరిని దత్ప్రియ లక్ష్మిని నంజలింతు॥

౩. తే॥ తనువు లేకంబుగా నాది దంపతులయి
తల్లిదండ్రులుగా జగాల్దయను బ్రోచు
పార్వతీ పరమేశుల భావమునను
హత్తు బత్తిని సతతంబు నర్థిఁగొల్తు.

౪. తే॥ విద్దెలకునెల్ల మొదలింటి వేల్పులైన
పలుకువెలఁదిని బమ్మను బత్తిఁగొలుతు
విద్దెబుద్దులు సౌఖ్యము ల్వితతముగను
గరుణ మాకిచ్చి ప్రోవఁగాఁగలరటంచు.

౫. తే॥ విష్ణునాథుని నేవేళ వేడికొలుతుఁ
గడక నిచ్చలు మాపూనుకార్యములను
విఘ్నములు సేరనీక నిర్విఘ్నముగను
జేసి మమ్మేలఁగల్గు జేజే యటంచు.

౬. కం॥ శ్రీశుని శేషధరాధర
వాసుని సతతమ్ముఁ జిత్తపథమున మెలగన్
దోసంబులు తొలఁగించి వి,
కాసంబును, శాంతి, నొసఁగఁగడఁగితలంతున్

౭. కం॥ కొలుతును భక్తిని యుక్తిని
నలివేల్మంగ న్మదంబ, ననవరతంబున్
దలఁగని జాలినిగని వ
త్సలతనుమము విడక ప్రోచి తనరెడిననుచున్.

౮. కం॥ అలిమేల్మంగా సతితో
మొలకెత్తిన జాలిచూపు పొలుచు కనులతో
నిలువేలుపు వేంకటపతి
మెలపున వే వచ్చి, ప్రోచి, మేలిడు మనకున్.

౯. ఆ॥ మమ్ముగన్నతల్లి మాయలమేల్మంగ
కన్నతండ్రి వడ్డికాసులయ్య
చెట్టపట్టి వచ్చి చేదుక మముఁబ్రోవఁ
గలరు దర్శనమ్ము గరుణ నిచ్చి॥

నైమిశారణ్యము - మునుల జన్నము
సూతాగమనము - కథాకథనము.
ప్రథమాధ్యాయము.

ఆది నైమిశారణ్యము. కడుంగడు సుందరము. ఆది యెల్లబుతువుల నెల్లవేళల నొక్కరీతిని పుష్పఫలాన్వితమై కనుల పిండొనర్చుచు, నొడలికి నెడఁదకు నానంద మొనగూర్చు చుండును. ఎల్ల విధముల ననుకూలమై యొప్పుదాని యెప్పు కనుంగొని శౌనకాది మహాములనులటకుం జేరి దీర్ఘ సత్రయాగముం జేయఁ దొరకొనిరి. దినములు వారములు నెలలు కడచిపోవుచుండెను. అటుంగల మునులును జన్నమును జూచు వేడుక రోమహర్షణకుమారుండు, మునితల్లజుండు, సూతభగవానుఁడచటి కేతెంచెను. వచ్చిన ఋషివరుని సంపూజించి మునులా తపోనిధానునిచే నెన్నెన్నియో పురాణేతిహాసంబులు వినుచు నొక్కదినమున నిట్లడిగిరి.

నాలుగు వేదంబుల కడలుగాంచిన, ధర్మంబుల నెల్ల నెఱింగిన యోకృపానిధానా! సూతభగవానుడా ! విష్ణుక్షేత్రంబులందెల్ల శ్రేష్ఠమై, స్వయంవ్యక్తమై, భగవానుండగు విష్ణుదేవున కతి ప్రేమపాత్రమై, యెల్లసిద్ధుల నొడఁగూర్చునదై, బత్తిహత్తినియెడందలతో నట నివసించు వారికెల్లఁ గనులవిందుగ నాగోవిందుని దరిసెనముంగలిగించునదై యెప్పు దివ్యక్షేత్రము నొక్కటిని వీనులవిందగు దానికతలను మాకెల్లరకు వినిపింపం గోరెదము. అయ్యవి వినిన పిమ్మట మఱి వినుటకేమియు నుండదు కదా.

వారల పలుకుల నాలించిన యా సూతముని వరుండొకింత తడవు తలంపున నుండి, తపోధనులును, ధ్యానమగ్నులును, సమాధి స్థితులునునగు నామునివరులంగాంచి యిట్లనియె. ఓహో మునివరులారా! అపూర్వమైన యానందజనకమగు నంశమునడిగినారు. దానిని మీకు వినిపింప నాకును మనస్సువ్విళ్లూరుచున్నది. దత్తచిత్తులుకండు, సావధానులై యాలకింపుడు. భగవంతుడగు శ్రీహరి యొక్క పలువిధములగు వినోద క్రీడలతోఁ గూడి చెన్నొందు శేషాచలము, దానినంటి యెప్పు వరాహకల్ప వృత్తాంతముంజెప్పెద. అది పలువిధములగు వినోదరసములఁ బరిప్లావితమై సర్వసిద్ధిదమును సర్వైశ్వర్యకరమునై యెప్పును; సర్వమంగళకరమును, పవిత్రమునై యాయుష్యముం గలిగించును. అట్లని నేను వేరుగఁ జెప్పుట యెందులకు.

పూర్వకాలంబున సంద్రంబు లేడును నొక్కటై, మున్నీరు పెన్నీరయ్యెను. అందున భూమి మునిగి యుండెను. వేలకొలఁదిగ యుగములా భూమియట్లేజలతలమున నణఁగిమణఁగి యుండెను. అత్తరి, గల్పాదిని విష్ణుభగవానుఁడు వటపత్రశాయియై,

యద్భుతమ్ముగ నానీటిమీదఁ దేలియాడుచుండెను. సర్వశక్తిసంపన్నుండగు నాభగవానుండు నారాయణుఁడాలోచించి, ఆలోచించి తొల్లిటియట్ల జగత్తునంతను మఱల సృష్టియొనరింపను, నెప్పటియట్లమనుపను సంకల్పించెను. సర్వమునకును ధాతయు, సర్వశ్రేష్ఠుండును, సర్వాత్ముండును, సర్వజగత్స్వరూపుండును, సర్వేశ్వరుండునగు నా మహాత్ముఁడు తరుణాంబుజాక్షుఁడు, దామోదరుఁడు, సంకల్పముతోనన యెల్లవిధముల సృష్టినొనర్ప జతనము పొనరించెను.

ఇట్లనుచున్న మహాత్ముని ముని సంఘసేవ్యుని సూతుని విని మునులెల్లరప్పుడు విస్మయానందముల విరిసిన మనఃపద్మములు కలవారై, వేదవిదుండును, శ్రేష్ఠుండును, మునిగణ సంసేవ్యుండును నగు నాసూతమునితో నిట్లనిరి. కడచిన కడచుచున్న కాఁగల యెల్లవానిఁగూర్చిన మేటి యెరుకచే విరిసిన యెడందమ్మిచే నొప్పునోరౌమహర్షణీ! పిమ్మట నారమాపతి భగవానుఁడేమి యొనర్చెనోగదా! ప్రళయమననేమి? అదియెప్పుడు ఎట్లయ్యెను? అంతజల మెచ్చటినుండి వచ్చెను? అప్పుడీ భూమి యేమాయెను? ఎచ్చటకుంబోయెను? ఉన్నతోన్నతములగు గిరులేమైపోయెను? ఓ భగవంతుఁడా! యంతయు వివరించి చెప్పుమా, మాకెంతయు వినఁగోరికయగుచున్నది. ఇట్లడుగుచున్న యా మునిపుంగవులంగని సూతముని వరుండిట్లని పలుకసాగెను.

జల ప్రళయ వృత్తాంతము

ఓ మునివరులారా! సంగ్రహముగ నాచెప్పు జలాగమన వృత్తాంతము నాలకింపుడు. ఇది యెంతయు వింతయగు వృత్తాంతము. మన మానవులకు నాలుగు యుగములు కలవుగదా! అందునకలియుగము (4,32,000) నాలుగు లక్షల ముప్పది రెండువేల సంవత్సరములు ప్రమాణముకలది. దానికి రెట్టింపు అన (8,64,000) ఎనిమిది లక్షల అరువది నాలుగువేల వత్సరముల ప్రమాణము కలది ద్వాపరయుగము. అట్లే ఆ కలియుగమువకు మూడురెట్లు అన (12,96,000) పన్నెండ్రు లక్షల తొంబది ఆరువేల వత్సరములు ప్రమాణము కలది త్రేతాయుగము. ఇక కృతయుగమన్ననో యా కలియుగమునకు నాలుగు రెట్లు అన (17,28,000) పదునేడు లక్షల ఇరువది ఎనిమిదివేల వత్సరములు ప్రమాణము కలది. ఇట్లు ఈ కృత, త్రేతా, ద్వాపర, కలియుగములు నాలుగును కలిసి యొక మహా యుగమునాఁబడును. ఇట్టివి వేయి మహాయుగములు బ్రహ్మకు నొకపవలగును. అట్లేమఱియు వేయిమహాయుగములు రాతిరి కాగలదు. బ్రహ్మతన పగలున మేలుకొని కార్యతత్పరుడై సృష్టికార్యములను గొనసాగించును. పగలు కడచినంత నాతడు తనరేయిని నిదురకుంబోవును. దినాంతమై రేయి కాబోవునాకాలమునసే మహా ప్రళయముకాగలదు.

ఆ నలువకుఁ బలవంతమగు నమయమునకు, భగవంతుండును, త్రిమూర్త్యాత్మకుండును నగు నాసూర్యదేవుఁడు రుద్రమూర్తియై తన వేయి కిరణములతో వెలుగుచూ మహాఘోరమగు నగ్నిని గురియుచు నెండట నిండుగఁగాయును. ఇట్లు యెడతెగని యగ్నుల జిమ్మునెండలతో నెన్నియో వత్సరములఁ దనుక వానచినుకనునదియే లేకయుండును. అప్పుడు భూలోకవాసులగు, తపోధనులు, యోగధనులు మునివరులు నెల్లరు జన లోకమునకుంబోయి చేరినవారై బ్రహ్మకు రాతిరియగు నాకాలమంతయు నటనే వెళ్లఁబుత్తురు. అప్పుడా కాలాగ్నిచే భూమియందలి అడవులు, పర్వతములు నన్నియు దగ్ధములైపోవును. ఇట్లంతయు బూడిదయు బుగ్గియుఁ కాగా సర్వాత్మకమగు మహావాయువనేక సంవత్సరముల దనుక యెడతెగక వీచుచునేయుండును. అటుపిమ్మట మహాకాయములును, మహా బలవంతములునునగు మేఘములు అంతట నలుముకొని, జలములతో బరువెక్కి మూసలధారలుగా యేండ్లకొలదిగ నిటరాత్రిం దినములు కురియుచునే యుండును. ఇట్లా స్వయంభువునకుం దివసావసానమున ఘోరమగు జలప్రళయము జరిగిపోయెను. దాన భూమియెంతయు మునిగి యధఃగామిని కాగా సప్తసముద్రము లొండొంటిం గలిసి యేకమై యొకేయొక మహావారాసియయ్యెను. ఇట్టులుకాలము కడచికడచి వేల్పులపెద్దకు నాలుగువేల యుగముల పరిమాణము గల యారేయియుం గడిచిపోయెను. రేయి కడచని పవలు కానుండెను. అత్తరి మున్నీటిపై మట్టియాకున వేడుకగా పసిపాపఁడట్టులు పరుండి వినోదించుచున్న యా విష్ణుదేవుఁడు, సృష్టిస్థితి సంహారకారకుండగు నాగోవిందుఁడు జలమధ్యముననుండి, భూమినుద్ధరించుపనికి, గిరీశ, వాగీశులకుంగూడ అలవికానిదానికిఁ బూనుకొనెను. దానికై అప్పుడే మంగళంబునూ, సర్వ యజ్ఞమయంబునునగు శ్వేత వరాహరూపమును బూనెను. పిమ్మట మహా రౌద్రమూర్తియై యప్పుడ మహాజలమధ్యంబునఁ బ్రవేశించి చలంబున బలంబున నల్లకల్లోలంబొనర్చి పాతాళ రసాతలముల వరకుంబోయి పోయి యంతట వెదకి వెదకి భూమిం గనుంగొనెను.

అటఁబాతాళంబున ఘోర రాక్షసుఁడు హిరణ్యాక్షుఁడనువాఁడు మహాకాయుఁడు ఆ దేవదేవునకెదురయ్యెను. అంతట వారి కట నభూతపూర్వంబగు, ఘోరంబగు మల్లయుద్ధము తుములమై బాహాబాహి ముష్టాముష్టిం ప్రవర్తిల్లెను. అంత మిక్కిలి కోపోద్దీప్తుడై మహా వరాహమూర్తి తన దంష్ట్రాగ్రంబున హిరణ్యాక్షు ఘోర రాక్షసుఁజీల్చిచెండాడెను. ఆ శ్వేత వరాహమూర్తియు నెల్లప్రత్వములకు సమాశ్రయమైన, పాతాళగామియైన ఆభూమిని తన దంష్ట్రాగ్రమున యెత్తిపట్టి తొందరగ ఆ జలంబులెల్ల విక్షుబ్ధములగుచుండ శేషనాగుని పడగలపై బాదముంచి లేచి పర్వతమట్లు నిలిచి యుండెను. ఆ దివ్యమూర్తిని కనుగొన్న బ్రహ్మాది దేవతలును, మునులును పిద్దులును

బరమర్షులును, వేదమంత్రంబుల శ్రేష్ఠమ్ములగు స్తోత్రముల నాయాదిదేవుని వినుతింపసాగిరి.

హే దేవా! మహాపోత్రీ నీకుజయము. హిరణ్యాక్ష మహారాక్షస విదారణవిచక్షణా, అచ్యుతా! జయము జయము. నీవు ఆది మధ్యాంతములు లేనివాడవు. నీకంటె వేరొకడు ఘనుడులేడు. సృష్టినొనరించుతరి నీవు బ్రహ్మవై అంతయు సృష్టించుచుందువు. ఈ జగత్తునంతను నీవ విష్ణుదేవుడవై కాపాడుచుందువు. కల్పాంతమున కాలాగ్నివై రుద్రరూపంబువ అంతను సంహారమొనరించుచుందువు. నీవదేవదేవుండవు, సర్వాంతర్యామివి, భగవంతుండవు, సర్వకర్తవు. నీ పరబ్రహ్మస్వరూపంబును దేవతలమగు మేమును యెరుంగజాలము. ఓకేశవా! అనంతా! ఆదిదేవా! యెల్లప్రాణుల నివాసార్థము భూమిని నుద్ధరింపుము. దీని నెప్పటియెట్లయుంపుము, అనుగ్రహింపుము, అని దేవాదులు అనేక ప్రార్థనలు జరిపిరి.

అటు పిమ్మట డెందమ్ములఁబొందించి తన్నాలకించుచున్న యాశౌనకాది మహామునులతో యా సూతుండిట్లని చెప్పదొడంగెను. ఓ మునితల్లజులారా! సర్వయజ్ఞమయుండగు శ్రీహరి యాభూమిని యెప్పటియెట్ల నెలవుకొలిపి యేడు సముద్రములను, నేడు పర్వతములను, నేడు ద్వీపములనుగా విభజించి పరమేష్ఠిని బిలిచి యెప్పటి యెట్ల జగత్తునంతను మరల సృష్టినొనర్పుమా యనిపలికెను. దేవదేవుని యనుమతింగొన్న యాతమ్మిచూలియు, గ్రహతారకల చలనము లెప్పటియట్ల సాగగఁజూచి మాతన సృష్టికిల దొరకొనెను.

ఆ పరమేష్ఠి ఆనంతునిఆన సృష్టి వికాసమును, మానవ వికాసమును, నెంతయుఁగావించెను. నదీనదములు, వనపర్వతములు, పల్లెలు, పత్తనములు, అన్నియు అందముగ విలసిల్లెను. జలచరములు, భూచరములు, పిపీలికాది బ్రహ్మ పర్యంతము, సృష్టియంతయు నెంతయు సర్వాంగసుందరముగ నొనరించెను.

వైకుంఠంబునుండి భగవంతుని క్రీడాచలము భూమికి గొనివచ్చుట

ఆంతట శ్వేత వరాహరూపమును దాల్చియున్న యాలోకనాయకుఁడు రమాధవుండు లోకమునను గ్రహించు కోరిక కలవాఁడయి, ఈభూమి యందతాను నెలకొనఁదలంపు కలవాఁడాయెను. దానికై యాగోవిందుండును మనంబున దివ్యస్థలంబును నిశ్చయించి గరుడుపిం బంపి యద్భుతమగు గిరివరముం దెప్పింపం బూనెను. అటుఁజూచి "మహాసత్వ సంపన్నుండవగు నోవైనతేయా! వేగముగఁబోయిన వాఁడవై వైకుంఠధామమందలి

క్రీడాచలము నిటకుం గొనిరమ్ము. దానితో బాటుగ విష్వక్సేనాదులతో నెల్ల పారిషదులను గొనిరమ్ము" అనియెను. అదివిన్న యాగరుడుండు నప్పుడయాకసంబున కెగిరిపోయెను.

నగరాజంబగు నా క్రీడాచలముందేర నట్లా నాగాంతకుండేగిన పిదప నాశ్రీహరి వరాహ రూపంబున నెప్పటియట్ల తాఁగుదురుపఱచిన యాభూమిపై నడుగులిడికొనుచు నడిచినడిచి గోమతీనదీ తీరభూమికి వచ్చెను. దానికిం దక్షిణముగ నరువది యోజనముల దూరమున తూరుపు నీరధికిం బడమరదెస నైదుయోజనముల దవ్వున రుక్మానది (స్వర్ణముఖి) కుత్తరమునఁ బుణ్యాత్ములగు జనులచేనిండిన పవిత్రమగు తలమునకుంబోయి యట వినతాకుమారు రాకకై యెదురుచూడసాగెను. ఆఖగపతియు వియత్పథంబున పోయి పరంధాముని పురవరంబును జేరెను. పుణ్యనిలయమును, బురుషోత్తముని క్రీడాచలమును గనుగొనెను. అయ్యది యప్రాకృతము నమేయమునై యెల్ల రతనములకు, నిలయమై, యుపనిషత్పంచక స్వరూపమై స్వర్ణమణిమయములగు నున్నత శిఖరమ్ములతో, నాగపున్నాగ చంపకాశోక తాలహింతాల కల్పకానేక వృక్షసంశోభితంబును, శుకపిక శారికా మయూర కలహంస కపోతాదిపక్షికుల సంభ్రమంబును నైయొప్పుకులుకు. అద్ది సురభిళ మల్లికా మాలతీ సంధ్యావర్తాది లతాలంకృతంబును, భ్రమరగీతా మనోహరంబును, కమ్మతావుల గుమ్మరించు రంగురంగుల, నందాల గిలకరించు పూలజల్లులకిల్లును నగు సింహశార్దూల తుంగమాతంగ కురంగ

కారండవ వానర వరాహాది జంతుసంతాన సంకులంబునయి, తీయతీయని పాటల నుల్లములఁబల్లవింపంజేయు కిన్నరీ కిన్నర జనానేక రమ్యంబును కలకలధ్వనులఁ గులుకునుఱుకులఁబారుచు డెందంబుల కానందంబుఁ గూరుచు తేటనీటి సెలయేళ్ల వెల్లువలచేఁ బుష్కరిణ్యాది ద్వివ్య తీర్థంబులచే నుల్లసితంబును, బలుతెఱంగుల ముక్తజనంబులచేఁ గోరికలు తీర సేవింపఁబడునదియు నాదిదేవుండగు నా పుండరీకాక్షుని లీలావిహారమ్ములనొప్పు నారాయణగిరి నాఁబడు నాక్రీడాద్రి (ముప్పది యోజనమ్ముల పొడవును, మూఁడు యోజనమ్ముల వెడల్పునుగలదై) యాదిశేషువునుంబోలు నాకారముకలదియై యెల్లదేహధారుల భవమునెల్ల శోషింపంజేయుచు మోక్షదాయకమైయొప్పును. అట్టి దివ్యాకారముంగల శైలరాజముంగని యావైనతేయుండు దానిభుజంబుల నిడికొని, పొంగుబంగరుకాంతుల వెలుంగుచు, భగవత్పరివారము నెల్లరంగూడ కొండమూపున నిడికొనిమహావేగంబున నెగిరివచ్చెను. ఆ వేగంబున నాకశంబున మహావాయువు నిండివీచెను. విష్ణువాహనమగు తారుక్ష్యుడు తేజోరూపంబున నెక్కలల్లలాడించుచు భూమికిం దిగుచుండ కోటిసూర్యప్రభలు వెలుగొందెను. మహావేగంబున నపారతేజంబున దిగివచ్చి నాగరుటామాంతునిగని లోకేశ్వరుండు శ్రీహరి వానితో నాకొండనట నుంపుమని చూపివలికెను. అంతట నావిష్ణురథుండును, దాని

నాప్రభునానతి నటనే స్థాపించెను. అటుపిమ్మట నాశ్వేతవరాహమూర్తి యాపుణ్య గిరినెక్కి స్వామిపుష్కరిణీ తీరంబున పుణ్యకాననమునఁ గోటిసూర్య ప్రభల వెలుగొందు పవిత్ర దివ్యనిమానంబున నవరత్న ఖచితగోపు రంబుల శోభించు దానియందు రత్నస్తంభ సమేతమగు, నయనానందదాయకమై పలుకనేని శక్యముకాని మహామణి మంటపంబు నధిరోహించెను. ఆపరాత్పరుఁడు, దేవదేవుఁడు, శ్రీనివాసుఁడు పద్మాక్షుఁడు, శంఖచక్ర గదాధారి యామధ్యే విమానంబున నెంతేనియు విరాజిల్లెను.

దేవాదికృత శ్వేత వరాహప్రార్థన

అంత నచ్చటకు దేవతలెల్లరును, గంధర్వ యక్షరాక్షసులును, సిద్ధసాధ్యులును, సప్తర్షులాదిగా నెల్లమునులును, తుష్టులును, సురజ్యేష్ఠుండగు బ్రహ్మదేవుండును, పార్వతీ ప్రియుండగు శంకరభగవానుండును, నింద్రాది లోకపాలురును నాయాదిదేవు ఁగేశవు, వాసుదేవు, హృషీకేశుంగొలువ వచ్చి యిట్లుగా సన్నుతులును నొనరింపసాగిరి.

లోకనాయకా లక్ష్మీ మనోనాయకా! నీకు జయమగుగాక. భూమిధరునకు, విష్ణునకు నీకు జయము, జయము. త్రిమూర్త్యాత్మునకు నీకు విజయము. పెనుకోరల వెఱపుంగొలుపు మొగముతో, బొమముడితో నెట్టిగజూచు చూపులతో మిక్కిలి మగ్రంబగువీరూపము చూవరులకెంతయు, భయముంగొల్పునదైయున్నది. మిణుగురులంజిమ్ము శిప్రమ్ములతో నొప్పుననేకానేక భుజమ్ములిరువైపుల వెలయు వీరూపముంగని వంతన మునులును, దేవతలును వెఱపుంగదురు చిత్తములతో వగపున మునుగుచున్నారు. లోకులనెల్ల ననుగ్రహింపనే యిచ్చట నీపర్వతంబున నెలకొనవలసినదిగ వేడుకొనుమమ్మనుగ్రహించి నీవిట వెలసితివి. కాని నీరూపమిది కడుంగడు నద్భుతమును భయంకరమునై యున్నది. దీనింగన్నంత ధీరులగు మానవులును వెఱపుగదుఱఁ గలత వందిన డెందంబులఁగుందెదరు. నీవన్ననో యీభూమిని దేవతలయు మనుజులయు మనికికిసైయే నీటి యడుంగుననుండి పైకెత్తి పట్టితివి; మమ్ముల నెల్లననుగ్రహింపనే యిట నిరవుకొంటివి. కావున నోదేవదేవ! దేవమానవుల రక్షణ కొఱకు నెల్లరశ్రేయంబును మదినెంచి, సౌమ్యరూపముందాల్పుము. హేప్రభో! ధ్యాన యోగమునందు శక్తులును, గర్మాచరణము నందు సమర్థులునగు మనుజులకును, ధర్మాను వర్తులగు భక్తులకును వరదుడవై మనోహర రూపమున దర్శనమిమ్ము. దానికై యోదేవదేవా! నీవిచ్చటనే యెల్లవేళల వసింపుము. అని వారందఱుఁ బలుతెఱంగుల వేడుకొనుచుండ వారివేడికోలుల కాదేవుండు మిగులఁబ్రసన్నాత్ముఁడాయెను. అప్పుడె చతుర్భుజుండును, బుండరీకాక్షుండుమునైభూదేవీ సహితుండై సౌమ్యరూపమున నచటనిలిచెను. శరత్కాలేందు మందరవదనుండుమ పర్వాభరణభూషిత భాసురాంగుండునునగు నాశ్రీనివాసుఁడు

సురమునివరుల నెల్లరంజేరఁ బిలిచి యల్లనవారలతో నిట్లనెను.

ఓ సురమునివరులారా! వేంకటాద్రియననొప్పు నీనగరాజము వైకుంఠమునకన్న మిన్న. భూదేవితో నేనిచ్చట నివసింపంగలవాఁడను. హృదయములు పవిత్రములుగ భక్త్యుక్తులై ప్రార్థించిన మానవులకెల్లఁ గోరికలు దీర్చి తనియింపంజేయుదును అని బ్రహ్మేంద్రాది విబుధవరులకు ఋషిమునులకు నెల్లరకుంజెప్పి, వారి వారికిందగునట్లుగ నాజ్ఞలనిచ్చి యా హృషీకేశుండు గోవిందుండంతట నచ్చటనే యంతర్ధానుండాయెను. వేల్పులెల్లరును, మునులందఱును నంత ఁదమతమ యిరవులకుం దఱలిపోయిరి.

అది యాలించిన శౌనకాది మునివరులు సూతమునితల్లజాంగని యిట్లని యడుఁగసాగిరి. ఓతపోధనా! ఇంతకు మున్ను ప్రసంగవసంబున నామలవిమల తలమ్మున గల ఆస్వామి పుష్కరిణి యెట్టిది ? ఆశైలరాజమ్మున నాపుష్కరిణీ మహాత్మ్యంబెట్టిది? అది యంతయుఁదేటతెల్లంబుగ వివరింపఁ గోరెదము అన సూతమునివరుండు వారికిట్లని పలుకందొడంగెను.

స్వామి పుష్కరిణీ మాహాత్మ్యము

ఓ తపోధనులారా! మీరడుగునదెంతయు మేలు. దానికై నేఁజెప్పఁబోవుదాని నించుక మనసుంచి యాలకింపుడు. పవిత్రమును బుణ్యప్రదమునగు నావేంకట నగోత్తమమునందు నెన్నెన్నియో పావన పుణ్యతీర్థంబులలరారుచున్నవి. దానియొడ్డులు పరిసరములు నానాపాదపమండితములు, నత్యంత మనోహరములు. వాని యన్నింటిఁగాదని దేవుండు స్వామిపుష్కరిణీ తీరముననే యేలనెలకొనియెనని కాదా మీసందియము. ఆలింపుడు.

తొల్లి సరస్వతీదేవి తీర్థంబులం దెల్ల నుత్కృష్టమైయొప్ప వలయునను కోరికనంది బ్రహ్మావర్తమున సరస్వతియను పేర నదిగాఁబ్రవహింపసాగెను. అత్తరిఁ బులస్త్య భగవానుఁడానదీ తీరమున తపంబొనరింపంబోయెను. వచ్చిన యా పులస్త్యునెడఁ బుత్రభావమును బూనిన సరస్వతి వాని కంతగ సేవాసత్కారమ్ములం నందింపకపోయెను.

దానికింగినిసిన యాముని తల్లజాండిట్లనియెను. ఓ సరస్వతీ! నదీమతల్లివి కాగోరివచ్చిన నీకోరిక నన్న నాదరించుటంజేసి వమ్మగుంగావుత, గుణములచే వీకు సాటియైన దయ్యును, విష్ణుపాదోద్భవ యగుట నతిపావనియై ప్రభావముంబొందిన దివిజగంగ నేలకుందిగివచ్చి పవిత్రగంగయన వీకుమించినపేరంది, తీర్థంబులందెల్లఁ బావనియై యెసఁగఁగలదనెను. అట్లు తనకకారణమ్ముగఁ దపోగర్వమ్మున నొడలు మఱచి శాపంబొసంగిన యాముని కలిగి యానదీమతల్లియు నిట్లనియెను. ఓయీ!

యకారణకోపి! నాయందలి మాతృభావమునైనఁ దలంపవైతివే. తన కోపమతన శత్రువమమడి నిక్కము. కోపముంబొందిన వివేకమెల్ల నశించునుగదా. కానిమ్ము; దానికింపలము నీవందఁదగినదియ. రక్కసునట్ల వర్తించితివి కావున నీవంశంబున విష్ణద్వేషులు, రాక్షసులు జన్మింతురు, పొమ్ము అనియెను. దానికామునియుఁ దనతొందరపాటు నెఱింగి, యెంతయుఁ బరితాపమునొందఁగని యాయమ్మ కరుణించి మఱల నిట్లనియెను. వాయనా! చింతింపకుము. నేనును తొందరపడిన దానినైతిని. చెయిజారిపోయిన పిమ్మట చేయునదేమున్నది. కాని నాదొక్కమాట. కలతనొందకుము. కడపటి కుమారుఁడుగా విభీషణనామకుడు భగవద్భక్తుఁడు సద్విష్ణవుఁడు దయింపంగలఁడు; కల్పాంతము దనుక చిరంజీవియై యశము నందంగలండు. అనియనుగ్రహించెను. మునియును దృప్తినొందెను. దేవియుఁ బరదైవతముంగూర్చి తపంబొనరింపసాగెను. పెక్కులు వత్సరములు కడచిపోయెను. దానికి మిగుల సంతసమంది దేవదేవుండా యమకుఁ బ్రత్యక్షంబై నీకోరికయేమన నాయమయు ఓదేవా! బ్రాహ్మణవరుచే నావాంఛితము విఫలమైనది. ఉత్తమోత్తమ తీర్థంబుగానుండు భాగ్యము నాకుంగలిగింప వేయని కోరెను. అంత నాదేవుండామె ననుగ్రహించి యిట్లనియెను. ఓసరస్వతీ! వంతనందకుము. ఆముని విమ్మనిట నిలను మేటి నదివికాకుండనే శపించెను. కాని వేరుకాదు. నీవట వైకుంఠమున మాకుఁగ్రీడాసరోవరముగ వెలుగొందుదువు.

ఆపిమ్మటఁ దరితోడనె విటకు భూమికి శేషగిరికింబొమ్మ. నేనును వటువివసింపంగోరి వచ్చుచుంటిని. ఆభూధరమున దక్షిణభాగమున నున్నతశిఖరమున స్వామిపుష్కరిణి యనుపేర ముఖమున నెలవుకొనియుండుము. ముల్లోకముల మూడున్నరకోట్లు పుణ్యతీర్థంబులు కలవు. అవియుం, దమ్మునమ్మి ముగ్గినవారి పాపమ్మ లెల్లంగ్రహించి వారింబావనుల నొనరించి తమ్ముఁజేరిన పాపములనుండి విముక్తింబొందింప వమ్మంగోరుచున్నవి. ఓశుభాంగీ! అట వేంకటగిరిని వెలసిన నీయందలిస్నానముచే వానికెల్లం, బావవిముక్తి కలుగననుగ్రహించుచున్నాను. ధనుర్మాసంబున శుక్లపక్షమున ద్వాదశీతిథివి వరుణోదయవేళ నవియెల్లవచ్చి నీయందుమునుకలిడి పావనతనందును. వావిపాపమ్మ లెల్లఁగడిగివేయఁబడును. ఆవేళను నీయందు స్నానమొనర్చిన నరుడును ముక్తినవశ్యము నొందును. అట నా యునికిని, నా దర్శనస్పర్శన భాగ్యముల నీవు నిత్యపావనివై యేపాపములంటక యలరారెదవు. నేనును నట నీతీర ప్రాంతముననే మస్థిరముగ వావాసము పావరించికొని దివ్యవిమానమున నుందును. ఇంతియకాక ద్వాపరమ్మున వకుళమాలిక మాతృభావమ్మునవాకుం భోజ నాదులంగూర్చుఁ దనియించుట వెంతయు బ్రసన్నుఁడనైతిని. ఆయమయట నాపరిసరభూమి కధిదేవతయై మాయనుగ్రహమ్మున నొప్పుచున్నయది. ఆతల్లి యవ్యాజ ప్రేమయు, పవిత్రతయు,

సేవాపుణ్యఫలమును నామెసంగతి నీకునునంటిపావనతం జేకూర్చును. ఆనియను గ్రహించెను. ఇట్లాదేవుననుగ్రహముచే, సాన్నిధ్యముచే నాస్వామిపుష్కరిణి, తీర్థములకెల్ల స్వామియై పావనంబుల కెల్లఁ బావనతం గూర్చునదై యొప్పుచున్నయది.

స్వామి పుష్కరిణి దర్శన స్పర్శనములనే పాపముల నెల్లఁగడిగి వేయఁగల వరమపావని. వైకుంఠముననది యాపుండరీకాక్షునకుఁ గ్రీడానరన్సుగనుండి ముదముంగూర్చునది. శ్రీదేవీ, భూదేవులకు వేడుకంగూర్చి ప్రేమపాత్రమైనది. అదియెంతయు మనోహరమును, సుగంధితమునై, యప్రాకృతమైనది. గంగాది పవిత్రతీర్థంబులకెల్ల మూలమై, జన్మస్థానమై, శుభోదకమై యొప్పునదా వైకుంఠుని క్రీడావాపియే. కావుననేయది యటనుండి యాలోక నాయకునకుఁ గ్రీడార్థమిటకు వైనతేయునిచేఁ గొనిరాబడి యిట నెలకొల్పఁబడినది. పవిత్ర స్వచ్ఛజలంబుల నొప్పు నాస్వామి పుష్కరిణి విరజానదియుంబోలె మేర మీఱినఘోరపాపములంగూడ సర్వనాశమొనర్పఁ గలదియే. పవిత్రమానసమున తనయందు మునుకలిడినంత మాత్రమున వారికి నైహికార్థంబునెల్ల నెల్లవేళల నవిరళంబుగ నొపసంగంగలదు. దర్శన స్పర్శనలచేతనే యెల్ల సిద్ధుల వొడఁగూర్చునది యన్నచో స్నానమొనర్చు వారికెల్ల యభీష్టములు చేకూర్పంగలదని యేఱుగఁ జెప్పనేల? ఆ దివ్యతీర్థమున నెవ్వరేని నొక్క పరిస్నాన మొనరించిన మాత్రముననే వేలమారులు గంగాది పవిత్రతీర్థముల స్నానమొనరించిన పున్నెము నందఁగలరు. కావుననే దాని మహాత్మ్యమిట్టిదని పలుకుటకు దేవతలును జాలరు. తత్తీర ప్రాంతముల వసించు మానవులు దేవతలకంటెను భాగ్యశాలురు. గత జన్మములనవిరళామిత సత్కార్యములొనరించిన పుణ్యాత్ములైన వారికేయట స్వామి పుష్కరిణిని మునుగు భాగ్యములభించును.

స్వామిపుష్కరిణీ తీర్థస్నానమును, నద్గురుపాదసేవయు, నేకాదశీ వ్రతాచరణంబును నీమూఁడును దుర్లభంబులు. అందు పుష్కరిణీ స్నానమత్యంత దుర్లభంబు. అట్లే మానవజన్మము దుర్లభము. అందునఁ బవిత్రజీవితము మఱియు దుర్లభము. పవిత్రమగు హృదయముతో స్వామి పుష్కరిణీ తీర్థ స్నానము దుర్లభాతి దుర్లభము. దుర్లభంబులనెల్ల దుర్లభమగు స్వామి పుష్కరిణీ మహత్తును వర్ణింప నా వేయిపడగలవాడును సమర్థుండుకాడు. నేననినెంతవాడను. అట శక్తిననుసరించి తనకున్న కొలఁదిగ యథావిధిని దానధర్మము లొనరింపవలయును. సాలగ్రామములు, గోదనధాన్యాదులు, దధ్యన్నాదులు, భూగృహాదులు దానములొసంగిన వారికి బ్రహ్మలోకప్రాప్తి యగును. పితృదేవతల నుద్దేశించి శ్రాద్ధాదులొసంగవలెను. దాన పితృదేవతలును తరింతురు. ఇంతకు తాను పవిత్రమానసుడు కావలెను. భావిని మఱలనెట్టి చెడ్డవర్తనలకు, బాపములకు పూనుకొనరాదు. సూర్యోదయమాదిగ, నారుగడియల ప్రొద్దెక్కు వరకు

నాతీర్థమువ వెల్ల తీర్థములు సమావేశమైయుండును. కావున నావేళను నందలి స్నానమనంత పుణ్యము నొసంగి తరింపంజేయును. స్వామి పుష్కరిణీ స్నానము మహాపాపముల నెల్లఁదొలచివేయు వనుటకు తారకాసురాంతకుడు కుమారస్వామియే నిదర్శనము. ముమక మాత్రముననే తారకాసురహత్యాదోషము తొలఁగి యాతఁడు పవిత్రుఁడాయెను గదా. లోకహితార్థముకాని యెఱుఁగక కానిచేసిన పాపమునకు ననుతాపంబంది ప్రాయశ్చిత్తముం జేసికొనఁ గోరువారికిఁ బవిత్రమును బుణ్యప్రదమును కామ్యప్రదాయినియు నగు నీస్వామిపుష్కరిణీ తీర్థస్నానమే సులభోపాయము. ఎటిఁగి యెటింగిచేయు నికృష్టజీవుల పాపములకు నిష్కృతి యేమియునుండదు. ఎన్నటికేని తమచేసిన పాపములకుం బరితప్తులైమటియట్టి వానిఁజేయక నిల్చువారు పవిత్రుల కాఁగలరు.

విశేషించి వేంకటాద్రి దర్శన సంప్రాప్తియే నిత్యనైమిత్తిక కర్మయుఁగాఁగలదు. 'విష్ణోः కర్మాణి పశ్యత' దేవుని కర్మల నాచరణల చూతురుగాక, యాచరించుదురు గాక యనునది సనాతన శ్రుతియైయున్నది. కావున నెల్ల నైమిత్తిక కర్మల నాస్వామిపుష్కరిణీ తీర్థంబువనే చేయునది. తత్తీరంబున నంగవైకల్యాది దోషంబులు పట్టవు. ఇంద్రాది దేవతల కోర్కులు కూడ నిచ్చటనెఱవేరుట ప్రత్యక్షగోచరము. పెక్కుమాటలేల? సాంగ కర్మలఁజేయజాలని మానవులకు, స్త్రీలకుఁ బురుషులకు నెల్లజాతులవారికిఁ బాపులకు నెల్లరకు వేంకటాచలమే మోక్షదాయిని. ఇంతకు మించి వేరుగతిలేదు. లేదు. ఇదినిక్కము, నిక్కము. ఇందు సందియమే మాత్రమునులేదు. కావి పశ్చాత్తాపము పొందిమఱల నెట్టి పాపకార్యములకుం గడంగక పవిత్ర హృదయులు కావలెను.

శ్రీ క్రీడాద్రి స్థిత శ్రీ వరాహ దేవుని దివ్య వైభవము

పరంబులును నపౌరుషేయంబులునగు వేదాదులును, నపరంబులగు స్మృతి పురాణేతి హాసాదులును నెఱింగిన, సర్వభూతహితమ్ము నెఱింగి చేయు, సర్వంజ్ఞుండవగునో మహాభాగా ! సూతమని శ్రేష్ఠా ! మేము కోరియడుఁగఁబోవు దీనికిఁదామక్కటికంబూని తగు రీతిని వివరించి చెప్పెదరు గాత.

వరాహావతారముందాల్చిన యాభగవానుఁడు భూమినుద్ధరించిన పిమ్మటఁగరుణాళుఁడై యెప్పటికిని నాశేషశైలరాజముననే నివసించెనా ? అటు కాక కాలాంతరమునఁగాని మఱెప్పుడు గాని మఱెందేని పోయి నివసించెనా ? అట్లు పోయి వసించిన, నట నేమేమి లీలలు వెలయించెను ? ఎవరెవరి నెట్లుద్ధరించి కరుణించెనో గదా; అవి యడిగిన యా మహామునులకు నా సూతముని వరుండిట్లనియెను. ఓ ముని పత్తములారా ! మీయడిగిన యర్థంబెల్లనేవివరించి చెప్పఁగలను. మీరును సావధాన చిత్తులైయాలింపుడు.

ఆది నారాయణుఁడు శ్వేత వరాహరూపమున భూమి నుద్ధరించి యెప్పటి యట్ల యిరవొందఁజేసినయపుడే తాను గరుడు నియోగించి పంచిచే, తన క్రీడాద్రివి వైకుంఠంబునందుండి యటకుందెప్పించెను. లీలారస సముద్రుండగు నా ప్రభువు రమాదేవి తోడుగ నటఁగొండనెత్తమ్ముల నదీ తీరమ్ముల నిర్ఝర ప్రాంతములఁగొన్ని సమయంబుల నదృశ్యంబుగ గొన్ని కాలంబులఁ బ్రకాశంబుగ ప్రత్యక్షంబుగ విచ్చా విహారంబులం జరుపుచునుండెను. కల్పాది నుండియు నంతముదనుక యిట్లా త్రివిక్రముడట క్రీడానగంబున విరాజిల్లంగలండని యా పరమేష్ఠియ వచించెను. అట్లుండిన వేదేవాది దేవుఁడప్పుడు పుణ్యమూర్తులకు దర్శనంబులనిచ్చు చుండువాడు. ఇత్తెఱంగున నాయచ్యుతుండు కల్ప కల్పంబున ధరాతలంబును శ్వేత వరాహ రూపమున నుద్ధరించి సుస్థిరంబు సేయుచుండు, కావున నాయాకాలములు శ్వేత వరాహ కల్పంబులను పేర నొప్పుచుండును.

ఎపుడెపుడు సాధు సజ్జనులకు బాధయు, ధర్మమునకు నాశమును గలుగునో; యెప్పుడు దుష్టులు నధర్మవర్తనులుఁబ్రబలులై యధర్మము బలవంతమగునో యపుడపుడెల్ల నచ్చటచ్చట నాకా నుగుణముగ, దేశ పాత్రానుసారముగఁదనకుఁదానై మానవుఁడుగనో, వేలుపుగనో, మఱేరూపుననో పొడ చూపి యాది మహావిష్ణువు చెడుగులనెల్ల నాశమొనర్చుచుండును. అధర్మమునంత నణఁచి, ధర్మమునుద్ధరించును. దుష్టులను దండించి నాశమొనరించి, సాధుజనులను, వేదధర్మములను బోషించును. అందందుఁ దనకుఁదాన యెల్ల ప్రాణుల హితమును గోరి ప్రత్యక్ష రూపమున వెలసి నివసించుచుండును. ఇంకను నాపరంధాముఁడెల్ల వేళల దర్శనంబిచ్చి జనములఁబ్రోవగా జగములతల్లి రమామతల్లింగూడి యా శేషశైల రాజమున విహరించుచుండును. నిత్య ముక్తులతోఁ గామరూపులగు దేవవరులతో కూడిన వాడై ఎల్లప్పుడు వైకుంఠమనుపేరనొప్పు నానగరాజమందు విహరించుచుఁగాపురంబుండును. నిజము భక్తజనులకా వైకుంఠాచలము స్వర్గమునకంటెను, సూర్యలోకమునకంటెను, దమతమ ఇండ్లు వాకిండ్లకంటెను, ప్రియతమమై యొప్పు. ఆ పర్వత రాజమా భగవంతునకును పుణ్య పవిత్ర కాననములతో హృదయమును జూఱగొన్నదై యొప్పియుండును.

అందుఁజేరి దానింభక్తి గొలిచిన వారి కందు మంత్రసిద్ధియు తపస్సిద్ధియు యజ్ఞసిద్ధియు కలుగగలదు. ఇది యది యననేలఁగోరిన మంచి కోరికలెల్ల సిద్ధింగాంచగలవు. అందు జేరిన భక్తజనుల, సజ్జనుల సత్కర్మంబులకు వేనికిని నెన్నటికివి విమాత్రమును విఘ్నములు పొరయఁజాలవు. ఆ గిరివరమునందొవర్చిన యే పత్కర్మగాని, తపస్సు గాని యల్పమైనను ఘనముగ సిద్ధించి యెప్పగు ఫలమును జేకూర్ప గలదు. ఎల్ల పుణ్య తీర్థంబులును, నెల్ల పున్నెంబులును, అందనవరతముఁగూడి యుండును. భక్తి శ్రద్ధల

దావి యెల్ల కాలమును సేవించువాఁడు జ్ఞానార్థియైన జ్ఞానమును ద్రవ్యార్థియైన అమితమగు ద్రవ్యమును, ఇది యది యనేలఁగోరినదావి నెల్లంబొందఁగలడు. పుత్రులంగోరు వారు పుత్రులను, బ్రహ్మానందముం బొందఁగోరు వారు బ్రహ్మానందమును పొంది తరింతురు. ఇట మానవులేమేమి కోరిక నవియెల్లఁబొందఁగలరు. పవిత్ర మానసమ్మున ననన్య భక్తితో యెవ్వరేమి కోరినమువారి పాలికది కోరికలు కురియు చింతామణియేయని యెరుంగునది.

వేంకటాద్రికింగల వేఱు వేఱు నామములు

ఓ ముని తల్లజులారా ! భగవంతునకనంత నామములట్ల యా గిరివరమునకును పలు పేరులొప్పును. యవి కొన్ని చెప్పెదనాలకింపుడు. జ్ఞానప్రదాయిని యగుటనది **జ్ఞానాద్రి** యవియు, సకల తీర్థరాజంబులతో గూడి యున్నదగుట **తీర్థాచలము** యనియు, నవంత మహిమల గడలేని యందముల రమణీయ పుష్కరమ్ముల కిమ్మగుటచే **బుష్కరాద్రి** యవియు పలునామమ్ముల దత్వ దర్శులగు మహాపురుషులచే పిలువబడుచున్నది. ధర్మ దేవతయు నిటఁదన ధర్మాత్వాభి వృద్ధికై తపంబొనరించి పెంపొందుచున్నది యగుట వేద పారగులగు మునులు దానిని **వృషాద్రి** యని పిలుతురు. బంగరుఁబోలు రంగును కాంతియుఁగలదగుటంజేసి **కనకాద్రి** యనియుం బిలుతురు. ఒకప్పుడు నారాయణుడమ పద్మాహ్మణుడు నిట మురారింగూర్చి నియమ వ్రతమునఁ పెద్దయుఁదపంబొనరించి పరమాత్మునఁబ్రపన్న నొనరించుకొని పరాత్పరుచేఁదన పేర నావగంబు పిలువంబడువట్లుగా వరమునొందెను. ఆది కారణంబుగ అప్పటి నుండి యా మల యాతని పేర **నారాయణాద్రి** యనియుఁబరఁగుచుండెను. అయ్యది వైకుంఠమున నుండి కొనిరాఁబడిన దగుట **వైకుంఠాచలము** అనబడుచున్నది. ఘోర రాక్షసు హిరణ్యకశిపు నాశమొందింపను, భక్తు ప్రహ్లాదు వనుగ్రహించి కాపాడను నిందే నారసింహ రూపమున భగవానుడు వెలయుటచే నప్పటినుండియు వరసింహాశైలము యనియుఁగొనియాడఁ బడుచున్నది. ఈ పుణ్య భూధరమందుననే యంజనాదేవి తపంబొనరించి హనుమంతుని కుమారుని బడసినదగుట దేవతలెల్లరు నటనుఁజేరి దేవకార్య దురంధరుఁడు విబుధ పాహాయ్య కారకుడు అంజనీ పుత్రుఁడట బుట్టుటచే నా యచలమును **అంజనాద్రి** యని యాదరంబునఁబలుకపాగిరి. వరాహక్షేత్రంబగుట నది **వరాహాద్రి** యనియుఁబేర్కొనఁబడుచున్నది. వీరాధి వీరుండును వానర శ్రేష్ఠుండును నగు నీలునకియ్యది నిచ్చలు నివాసంబై తనరుట **నీలగిరి** యను పేరున దీనిని బిలుచుచుందురు. వేం కారము అమృతబీజము, కట పదమునకైశ్వర్యమని యర్థము. అమృతైశ్వర్యములకైయది మూలకందమగుటనది **వేంకటాద్రి** యనియుఁ బ్రకాశితమగుచున్నది. అందు దేవాది దేవుడు శ్రీనివాసుఁడు విరాజిల్లుటంజేసి యాకొండను విబుధవరులు శ్రీనివాసగిరి యని యుద్ఘోషింతురు. భగవంతునకు క్రీడాస్థానంబై యానందకందమగుట **ఆనందాచలము**

యని వైకుంఠపురవాసులు దానింబిలుచుచుందురు. శ్రీ స్థానంబై యెల్ల సంపదలనొసంగున దగుటను శోభామయంబై శబ్ద శక్తి నలరారుటను నెల్ల గుణ రూపంబులంగూడి యుంటను శ్రీశైలము అను నభిఖ్యను నీకు ధరరాజ మలరారుచుండును. కల్ప భేదంబులచే నిట్లది యెన్నెన్నియో యుక్తనామంబులఁ బొంది పిలువంబడుచున్నది. ఆ భగవంతునం దెట్టి కళ్యాణ గుణ గణములు దనరారుచుండెనందురో యా కళ్యాణ గుణంబులన్నియు నీ భూధర రాజంబునను రాజిల్లుచూ బ్రహ్మపావనమై యొప్పును. ఈ శ్రీ వేంకటశైల రాజముయొక్క గుణగణమ్ములను, మహత్తును, వర్ణించి చెప్ప నాలుగు మోముల వేల్పు పెద్దయు, ఆరుమొగంబుల కుమారుండును, వేయితలల నిరువేలనాల్కుల చిలువతేఁడును, బలుకు దేవతయుంగూడఁజాలరన నితరులంగూర్చి జెప్పుట యెందులకు. ఇట్లు సూతమునివరుండు చెప్పినదంతయు మనసార నాలకించిన మునివరులెంతయు సంతోషచిత్తులైరి. కాని మఱి మఱి యాది దేవు కథామృతముఁగ్రోలఁ గోరికపడుచున్న వారి కోర్కికిఁ దనివియే లేదయ్యెను.

వేంకట గిరీశుఁడు యజ్ఞవాటికంజేరి మునుల ననుగ్రహించుట.

రోమహర్షణ ముని వరుండాముని తల్లజూలంగాంచి యిట్లనియెను. ఓ పూజ్యులారా! ఆకొండ నెత్తమ్ముల నావేంకట విభుండేమేమి పొనర్చెనదియంతయుఁదేట తెల్లముగఁ దెలియఁ జెప్పఁ దమిమీఱి, మీరు నాకు ముదలయిడుచున్నారు. నేనును ధన్యుండను. కొంత కొంత నాయోపినంత తెలియఁ బఱిచెదను. నాలింపుడు. మాయలకన్నింటికిని మూలకందంబును, సర్వశక్తి వంతుండును, సమర్థుండును, లీలా వినోదుండును నగు నాభగవంతుని లీలలు, వింతచేతలు, గలయట్లుగఁ బరిపూర్ణముగ వర్ణించి చెప్పుట కెవ్వండు సమర్థుండగును ? ఒకప్పుడామాయలాడు, రమానాథుఁడు దేవితోఁగూడి విలాసవేషంబున నాకుధరంబున నుత్తర భాగంబున లీలా విహారంబు లొనరించుచుండెను.

ఆకాలమున నాపర్వతరాజ మహాత్మ్యంబును నాలించినవారై, తత్వదర్శనులును, మహాభాగులునగు కొందఱు తపోధనులట నాకొండ నెత్తమ్మునఁజేరి తమిమీఱినిట్లని తలపోసిరి. ఈయది యెంతయుఁబవిత్రము, పున్నెముల ప్రోవు, ఫల పుష్పభరితములగు వృక్షలతాదులచే నలరారుచున్నది. ఇందుఁ గంద మూలాదులును సమృద్ధంబుగఁ గలవు. ఈయది యజ్ఞయాగాను కూలంబులగు పలుతెఱఁగుల చెట్లు చేమలచే నొప్పారుచు గలగలపాఱు సెలయేళ్ల మొత్తమ్ములతోఁ జిత్తాకర్షకంబై యున్న యది. పెక్కుఱు మునులకు నెలవులైన భూజంబులతో నలరారుచు నెట్టి యిక్కట్టులు పొరయనిదై, నిర్బాధకమైన, కన్నుల విందగుచు డెందమునకానందము నిచ్చునదైయున్నది. ఇది

మవకెల్ల కాలము నివపించియుండననువై యున్నది. అని మనమ్ముల నిశ్చయించిన వారై యటనవారు కౌతుకమ్మున నెలవుకొని యథాశాస్త్రముల విష్ణుదేవునుద్దేశించి యొక మహాయజ్ఞముం బొనరింపఁ దలకొని కొనసాగింపసాగిరి.

మాయా నటుండగు నాజగన్నాటక సూత్రధారుండును గలుముల జవరాలిని గెలకుల నుంచికొని యా మునులొనరించు జన్నంపు మంటపమును దరియఁబోయెను. అందాల యద్దకంబుల ముద్దులుగుల్కు బంగరురంగులీను, వలిపంబుంగట్టి, వలె వాటు వేసి చూడనొప్పియుండెను. తలపాగవెట్టి పుక్కిటఁదావులజిమ్మ పచ్చకప్పురపు విడెమిడికొని చిఱునగవులు చిలుకుచు నెడమచేత బంగరుపిడి చురికం బట్టికొని కస్తురిగంధంబుల యొడలిపూతల తావులు నలుకెలకుల నలుముచు గుబాలించుచుండ, విశాల పుండరీకాక్షుండును,గంబుగ్రీవుండును, మహాభుజుండును, జగన్మోహనా కారుండును, దనువొందిన పాక్షాన్మదనునట్టిడును, హేమయజ్ఞోప వీతధారుండునునై యా మనోహర కోమలాంగుండు మత్తే భగమనంబున నాయజ్ఞ సదనంబున నా మహాత్ముల మధ్యను బ్రవేశించెను. అట్లు తరుణీ ద్వితీయుండై తమ నడుమను జేరిన యా మనోహరగాత్రుని, కనులకింపగు వేషంబుబూని లీలాంబుజంబును గరాంబుజంబునఁబట్టి, పుటమిడిన బంగరు కాంతిని బురుడించు, పద్మకేసర రజముతోఁ బదియారు వన్నెబంగరు వన్నెతో, జెలిమి చేయు నొడలి యొడికమ్మితో, శరత్పూర్ణేందు వదనయు, గుటిలాలకయు, నాకర్ణాంతనేత్రయుగళయు, ఁదాంబూలరంజిత వదనయునై హిమకర ధీధితులంగూడ వెనుకఁబెట్టు చల్లని కాంతితో నభూత పూర్వ సౌందర్యంబున నొప్పునాయన్నుల మిన్నను గాంచి యామునుల్లెరును విన్మయోత్పుల్ల మానసులయి యీభూమండలం బెల్లనేకచత్రంబుగఁ భావింపఁదగిన రాజకుమారుని వలెనున్న యీతఁడెవ్వఁడో కదా ! మూర్తీభవించిన సౌందర్య దేవతయాయన సాక్షాల్లక్ష్మీ దేవియుం బలెనున్న యీయమ యెవ్వరోకదా ! అని తలపోయుచు నిట్లడుగందొడంగిరి. మువ్వదిరెండగు సల్లక్షణములంగూడి సాక్షాత్తు రెండవ రామునివలె నున్న యోపురుషోత్తమా ! నీవిటకెట నుండి యెందులకేతెంచినాడవు ? నీవెందుల వాడవు ? ఎచ్చటి వారలు ? రాజచంద్రమా ! నీ తలిదండ్రులెవరో ? రాజ్యమేదియో వివరింపుమా ! యనినవారికి భగవానుండిట్లు పలికెను.

మునిసత్తములారా ! నేనేమియు రాజునుగాను, విప్రుండనుగాను, నాకొకజాతియే లేదు. నాకేరును దలిదండ్రులనువారేలేరు. నేనుండుటకొకటెంకియు లేదు. ఇందునందు నవక యెల్లెడనేనుందును. నేసర్వసముండను. సర్వభక్షుండను. ఎల్లతావులకు నడ్డు లేకపోఁగలవాడను. ఈ యా రూపంబననేల నన్ని రూపంబులఁ బొందఁగలవాఁడను.

దగు నుత్తరంబిండు. ఈయౌదంబరీ స్తంభంబంతయువ్యాఘ్ర చర్మంబునఁ గప్పబడియున్నయది. మఱిమీరు దానితాకితాకియేమి గానము చేయుచున్నవారు? అదియేమి? అని ప్రశ్నించుటయేకాక యింకనునట జన్నంబునఁ జరుగుచున్న లోపంబుల నెల్లనెత్తిచూపి వానింబ్రశ్నించెను. అంతట మునులెల్లరును జేరి వారినెల్ల విధములఁ తగురీతి నాదరించి పూజించిరి. పిదప వారు హోమకాలము దాటిపోవుచున్నదని యెఱింగినవారై త్వరపడి యందఱు నా నవనాగ్నియందుఁ బవిత్ర గంధంబగు వపాహోమమును శాస్త్రోక్త విధానంబున బాగుగ వ్రేల్చి హోమకార్యంబుల సర్వసంపన్నం బొనర్చిరి. అంత యజ్ఞపురుషుండగు నాభగవానుఁడును, శంఖచక్రగదాధారియు, శ్రీవత్సలాంఛనుండును, నిత్యశ్రీయుతుండును, సర్వాభరణ భూషితుండునునై తొందరతొందరగఁ బోయి కోటి సూర్యసమప్రభల వెలుంగువాఁడై యావ్రేల్చిన వపనురెండుచేతులుసాచి గ్రహించెను. ఆదివ్యతేజస్సుచేఁ గొన్నిక్షణముల వరకు నామునులెల్లరు కన్నులు మిఱుమిట్లు కొనఁగా బొమ్మలవలె మాటలుడిగి యుండిపోయిరి. తరువాతఁ గొంతవడికిఁ దేరుకొన్నవారై యా మునులందఱును సాక్షాత్తుగ భగవంతుఁడె వచ్చి తమ్మనుగ్రహించెనని యెంతయుఁ దనిసిరి. తమజీవితమే సుజీవితము, తమయదృష్టము పాటిలేనిది; యనుకొనుచు మిక్కిలియుత్సాహానందములతో మిగిలిన క్రతుకార్యంబులను నేమియుఁగొఱవడనీక పూర్తిచేసిరి.

కుమార ధారాస్నానంబున వృద్ధుండు యువకుఁడగుట

తపోధనులారా! మున్నొకపుడు వేంకటనాథుఁడు, మనోహరకోమలాంగుండును, విశాల వక్షుండును నైనకుమారాకారంబున నాపర్వతమూర్ధంబున వినోద విహారంబులఁ జరుపుచుండెను. అందొకయెడ నాతనికి గుంటలువడిన కనులతో, ముడతలువడి బక్కచిక్కిన యొడలితో, గ్రుంగి వంగిన నడుముతో, నడువలేక నడువలేక నడుచుచు నాకలిదప్పుల నలమటించునొక ముసలిపాఱుఁడు కాననాయెను. ఆతఁడు దారి తెన్నుతెలియక, యెటకుంబోవుటకుఁ గాళ్లురాక, యటనడవినొక రాతిబండపై యట్టె చతికిలంబడి, నోరెండి, గొంతుకారి, పెదవులు తడఁబడుచుండ మాటిమాటికి నిట్లు వాపోవపాగెను. నాయనా! కౌండిన్యా! నూరేండ్లు నిండిన ముసలివగ్గును నన్నునిట నొంటరిగ విడిచి యెందుఁబోయితివయా?" ఇట్లు వాపోవుచున్న వాని వినుచున్న కుమారరూపుండా ముసలిందరిసి, అయ్యా! ఎవరికొరకెందులకిట్లు నీవువగచుచున్నావు? మావవుఁడే కానరాని యీయడవిలోఁ గౌండిన్యుండెక్కడనున్నాడు? అనియడిగిన నాతని విన్నవృద్ధు, "అయ్యో, అయ్యో! నేనెంతయుఁ జచ్చినవాఁడనైతిని. మాయాశ్రమము కడుంగడు దవ్వులనున్నది. నేనచ్చటికిం జేరఁగలుగుటయెట్లు? ఓయి! దేవుఁడా! స్వయముగఁ బోయి

కాలకృత్యములుకూడఁ దీర్చికొనఁ జాలని నన్ను బంధుమిత్రులందఱికి దూరుఁడనైన పనికిమాలిన దుర్బలు నీలోకమున నేలనుంచితివయా? స్వామీ! అనివిలపించెను. అతని యావగపును విన్న యాయకారణ కరుణార్ద్ర హృదయుండగు కుమారుండు మోమునఁ జిరునగవు తొలుకొడమెల్లననిట్లనియెను. ఓద్విజవరా! నిజముగ మీరు బతుకునందిచ్చలేవి వారుగనే యట్లుంటిరా? లేక యేదోవిసువుననంటిరా! నిజమే, పాపము! ముసలితనంపు ముమ్మరమున నొడలెల్ల నొడిలిపోయి ముడుతలువడి వ్రేలుచున్నది. తలవెండ్రుకలా ముగ్గుబుట్టవలె నెఱసిపోయెను. కనుబొమలుసాగి, ముందునకు సాగియున్నవి. కన్నులా కవరావుగదా; విసువుకాకమఱేమి; మీభావమేమి యోచెప్పుడు. ఏదోవిసుగందియంటివి గాని యింకను బదికాలముల పాటు బ్రతుకవలెనని యున్నదందురా? అనియెను. అదివిన్న యాముసలి బాపనయ్య నాయనా నాకుబ్రతుకునందేమియు మమకారము పట్టియుండలేదు. కానియేమిచెప్పను? ఇంతవరకు జ్యోతిష్టోమాది నిత్యకర్మలేమియు నొవరించియించుకయు దేవఋణమ్మునుండి విముక్తుండను గాఁజాలకపోతిని. దీవ దుఃఖితులకండగా మానవసేవయే మాధవసేవయని యెఱింగి ప్రజాసేవ యొనర్చి యించుకయు బ్రజాఋణంబును నీగనైతిని. దీనికంతయు నాశారీరి కార్డిక దుర్బలతయే కారణము. ఇట్టి ఋణములతో నేను మేను విడిచిన నాకుత్తరగతులేమియోగదా! అనవదేవంత. ఇంతకుమించి వేరుచింత నాకావంతయులేదు. నేనునీకు నిక్కమ వచించుచున్నవాఁడవని పలికెను. అదివిన్న యాకుమారుఁడా జన్నిగట్టునకుఁ జేయూతనిచ్చి నావెంటరండనెను. అప్పుడాపుడమి వేల్పును నాతనిచేయి పట్టుకొని మెలమెల్లన నడిపించుచు ముందువకుపాగెను. వారిద్దరు కొంతదవ్వరిగిరి యెదుటఁ దియ్యని తేటనీటితోఁ గమ్మలవిందగుచున్న దాని గలగలపీనుల విందుగ, నులివులొనరించుచుఁ గదలిపోవుచున్న దానిఁ బరమ పవిత్రంబగు సెలయేటి నొకదానిం గాంచిరి. అదికన్న కుమారుండా భూసుర వృద్ధుతో "అయ్యా యియ్యేట మునుకలిడి రండు. పిమ్మట మీయాశ్రమమునకుం బోవుదుము. అని నదీజలంబులకడకుం జేర్చినిలిచెను. అంతనా ముదుకయాయేటి పీటఁగ్రుంకులిడి, లేచి విలిచినంత యెంత వింత మున్నెన్నఁడు, గన్నదియు విన్నదియుం గాదు. ఒక్కమారుగ వాతఁడు సుకుమార, సుందర నవయువకుఁడుగ నయ్యెను. తన దేహస్థి తింజూచికొని యాద్విజుఁడు తనకండ్లనే తాను నమ్మఁజాలకపోయెను. నిజమో కలయో తెలియలేకుండెను. ఎదుటఁ జూడఁగ నింతకు మున్నున్న యాకుమారుఁడును గావఁలేదు. ఆహా! అచ్చట వా దివ్యమూర్తియెవ్వరు? వేయిముఖముల వేలకన్నుల, వేలబాహువులతో విశ్వాత్ముండగు దివ్యమూర్తి, కన్నులయెదుటఁ దోచుచుండెనే అనుకొనెను. అంతట వాకసమున వింతంగూరిన వేలుపులు గుములుగఁ దోఁచిరి, జయజయధ్వానంబుల రోదసివిండించిరి. దేవదుందుభులు మొఱయుచుండ వేలుపుఁ జెట్టులు విరుల వానలు

కురియసాగెను. ముదిత మానసులగు నా త్రిదశులాదేవ సంతుష్టుంజేయ దివ్యస్తోత్రంబుల పాటంబులొనరించిరి. అంత విశ్వాత్ముండును విశ్వరూపుండునునగు నాదేవదేవుండు బ్రాహ్మణుంగాంచి విప్రసత్తమా! నీకుఁ జాలివంత ధనధాన్యంబుల నిచ్చితిని. యోగ్యములగు కర్మలనెల్ల ననుష్ఠించి పూర్తిచేసికొనుము. అని పలుకుచు నంతర్ధానుం డాయెను. ఆటుపిమ్మట నటుఁ జేరిన దేవతలెల్లరు మొత్తంబుగ నిట్లనిరి. ఈ పవిత్ర నదీమతల్లిని స్నానములొనరించి యీ మూడుకాళ్లముదుసలియుఁ గుమారుం గనయ్యెను గదా! కావున నీపవిత్రధార కుమారధారయను పేర లోకమ్మునఁ బ్రసిద్ధిని బొందఁగలయది. ఇంద్రియంబుల వశంబున నుంచికొని మూఁడుమాసములు విడువక మూడువేళల నిందున మునుకలిడు ధన్యుఁడు వయసుమీఱిన వాఁడయ్యును బడుచువాఁడగును. బక్కచిక్కిన బడుగుకూడ వజ్రకాయుఁడగును. అంతియకాదు పాపములెల్లఁ గడిగివేయఁబడి విముక్తుఁడై పరమపదమ్మును, విష్ణులోకమ్మును బొందును. ఇట్లు పలికినవారై దివౌకసు లెల్లరును భగవంతుని కరుణావిశేషమ్మున కెంతయు నెడందలు విస్మయోత్ఫుల్లములు కాగా దేవుంబ్రస్తుతించుచుఁ దమలోకమ్మునకుం జనిరి.

అగస్త్యముని వరుఁడు చెప్పిన పుణ్యకథ

సూతమునివరుఁడు శౌనకాదులంగాంచి మఱియునిట్టులనియెను. మునివరులారా తొల్లి అగస్త్యమునివరుండు తవయాశ్రమమునకుంజేరిన మార్కండేయాది మహామహులతో నీశ్రీవేంకటాద్రి మాహాత్మ్యముం గూర్చియిట్లు చెప్పసాగెను.

ఓ మహనీయులారా! అన్నివిధముల వెంకటాద్రియెల్ల లోకములఁగడుఁ బ్రసిద్ధము. అచట నవేకానేకములు పుణ్యతీర్థములు కలవు. వానినన్నిటిని వివరించి చెప్పనావశముకాదు. ఆయన్ని తీర్థములకును, కాదుకాదు ఎల్లలోకములంగల పుణ్యతీర్థములకును స్వామియై స్వామి పుష్కరిణి విరాజిల్లుచున్నది. ప్రతివత్సరమునను అందున స్నానమొనరింపఁ బృథ్వీతలంబుల నెల్లయెడలగల పుణ్యతీర్థములును ధనుర్మాసమున శుక్లపక్షమున ద్వాదశిదినమున నరుణోదయకాలమున నటకువచ్చిచేరును; స్వామితీర్థమున మునకలిడి తాము పావనములగును. కావున నాసమయమున నందున మునకలిడువారు నిష్పాపులై వున్నెమునొందుదురు. కావుననే పృథ్వీతలంబున నెల్లయెడల మండియనేకులట స్వామిపుష్కరిణివి మునకలిడ వత్తురు.

సర్వలోకపితామహుడు బ్రహ్మదేవుడు భాద్రపదమున శ్రీవేంకటేశ భగవానునకు ధ్వజారోహణ మహోత్సవమును సునంపన్న మొనర్చెను. అత్తరి ప్రతివర్షమునా ధ్వజారోహణోత్సవ మట్టులె సుసంపన్నము అగుచుండ నత్తరిదేవుపేవలొనరింప నేటేట

అంగ, వంగ, కళింగకాశీ, కోపల, కర్ణాటక, ఘూర్జర, చోళ, కేరళ పాండ్యాది యెల్లదేశముల వశించు మానవులును దమతమ కుటుంబములతో నటకు నేతెంతురు. ప్రతి పంవత్సరమున ఋషిమునులు, పిద్దలు, యోగులు, దేవతలు నటకువత్తురు, దేవునర్చించి తవియుదురు. భాద్రవదమావమున శ్రీవేంకటేశ మహోత్సవమునం బాల్గొని; దేవుసేవలొనరించు వారెల్లరుమ వర్వపావవిముక్తులగుదురు. వవిత్రులై యుత్తమోత్తములగుదురు.

ధన్యతములారా! పూజ్యవరులారా! నేనింకను మటికొన్ని వుణ్యతీర్థముల పావనకథల, వైభవముల వర్ణించిచెప్పెదను. అవ్వావి చరితలు విన్నమాత్రన పవిత్రఫలము లొనగూడును. అవి మీరెల్లరు పావధానులైయాలింపుడు. స్వామితీర్థమున కుత్తరమున పాపనాశన"మనెల్ల పాపములవశింప జేయఁగల మహత్తరమగు పుణ్యతీర్థము కలదు. ఆద్దానికి వాయవ్య దిగ్భాగమున పరమోత్తమము కుమారతీర్థము కలదు; అద్దికుమారధారిక యనియులోకమున బ్రపిద్ధమైయున్నది. దావియద్భుత మాహాత్మ్యము నింకను వచించుచున్నాము. మీరలాలింపుడు.

కుమారధారికా వైభవగాథ

ప్రాచీవకాలమున దరిద్రతచే గడుంగడు పీడితుఁడగుచు నొకవృద్ధుడు తనకుటుంబపాలన పోషణము నొనరింపవింతయు శక్తిచాలక రేబవళ్లు విలపింపసాగెను. కటకటా ఈలోకమునవేని, యాలోకమునవేని సుఖమును బొంద ధనముకావలయును. "ధనమూలమిదంజగత్" అన్నారుకదా. పూర్వజన్మమున నాయొనర్చినయేపాపమునవో నాకాధనమింతయు లేకపోయెను. పరలోకమువమేలు, సుఖముకావలయునన్న నిట దానాది ధర్మకార్యము లొనరింపవలయుమ. అవ్వి, ధనమున్ననే సంపన్నములగును. ముపలితనముచే దౌర్బల్యముచే వేవవ్వి యేమియు పానరింపఁ జాలకున్నాడను. అన్నిట వశక్తుడ, నాయీ జన్మమువ్యర్థము. ఈవైవేవిక చేయఁగలిగినదేమున్నది? ఇట్టులెంతయు వ్యథవంది చింతించుచు నాలుబిడ్డలవీడియటకా సువర్ణముఖరీనదీ తటమ్మునకు వచ్చిచేరెను. మేపీశేషాద్రిశిఖరమ్మునకెక్కియటమండి క్రిందికింబడి ప్రాణములు విడుతును; అవివిశ్చయించి యాయున్నతశిఖరమ్మున మండి పడిచచ్చుట కాతఁడాయున్నత పర్వత శిఖరాగ్రమునకెక్కి చేరి బిగ్గరగ విట్టులరచి పలికెను. ఓ బ్రహ్మ విష్ణుమహేశులారా! సూర్యచంద్రులారా! అశ్వినీకుమారులారా! ఎల్లభూతమ్ములారా! అత్యంత దుఃఖితుఁడనగు నాయీవచనమ్ములాలకింపుడు దరిద్రతచే, వృద్ధతచే నాయీజన్మ వ్యర్థమైపోయెను. నేవశ్యమిటమండి క్రిందికింబడుదుమ; పడిమడియుదును. ఇదియ నానిశ్చయము.

ఇండేమియు పందియములేదు. ఇట్టులరచుచున్న వా మావవు, వాపర్వత తలమువకే వచ్చి రాకుమార రూపమున దిరుగాడుచున్న మృగయారసికుడు శ్రీవేంకటేశ భగవానుఁడు వివి కవి దరిపి చేయెత్తి యిట్టులవియెను. ఓయీవరోత్తమా! చాలుచాలుచేయకు మిట్టిపాపముచేయఁబోకుమాత్మహత్య మహాపాతకము. మావవులు భృగుపాత మొవర్చుట, గోతంబడిచచ్చుట యేమియు మంచిదికాదు. శాస్త్రములద్దియొప్పవు. ఇట్టిబలవంతపు చావుచే పిశాచమవై కడు దుఃఖమందుదువు. కావువవట్టి చెడుగుమ తొందరవడిచేయకుము. వీహితముం గోరియేనేవిది చెప్పుచున్నాము. వీవుదిగిరమ్ముచాచెప్పువది వినుము. అవ్వయాదేవు వాలించి, యటుచూచి రాజవేము, యువకుంగని యాతండాపావవ పర్వతశిఖరమున నుండి దిగివచ్చి యిట్టులవియెను. ఓరాజవుత్రా! మీరువమ్ము వాయాలుబిడ్డల రక్షింవుడు, రక్షింవుడు; మా దారిద్ర్యముంబావుడు; మమ్ముద్ధరింవుడు. ఇట్టులాతడవ్నుంత భగవానుఁడు మాధవుండిట్టులవియెను. వే మీకంతయు వొసంగెదము. వీవు వాచేయివట్టుకొవి వామెమవెనుక వడిచిరమ్ము. అవివంత వాముపలివగ్గు ఆయువకు చేయింబట్టికొవి వావివెంట మెలమెల్లవడిచెను. శ్రీమావ్ వేంకటవాయకుడు, భగవానుఁడాతవి వట్టిపట్టివడుపుచుఁ బావవాశవి కుత్తరమువంగల యాతీర్థమువకుం గొనివచ్చి యత్యంత దుఃఖితుఁడగు నావ్యక్తింగవి యిట్టులవియెను. ఓ మావవోత్తమా! దుఃఖముంబాపికొన, శాంతింబొంద మీరిందువ స్నావమొవరింపుము. దావ మీమనోవ్యధ, పరితాప మంతయుం దీరును. ఆవి యాదేవుఁడవివంత వాతఁడాతీర్థమువం దిగి తావమాడి బయటకువచ్చెను. అతడుతమ్నుంగమంగొవి తావెయబ్బురమందెను. తాను ముపలిగాడు వవయవ్వమఁడు. ఇదియేమేవి వట్టవగలు, మేలుకొవి యుండవేవచ్చిన వింతకులయా? అమకొమచు ఒడ్డువకెక్కినలువైపులం గలయుంజూచెను. ఆతవికెచ్చట వాజవ్వమఁడు కావరామికడుంగడు దుఃఖితుఁడాయెను. ఓవాయివ్వదైవమా! వన్నిట్టులు విడిచి యెందులకెచ్చటికింబోతివి? అవిగొంతెత్తి పలుకుచు కనులవీరు కార్చుచు దుఃఖితుఁడై నిలిచెను. ఆంతవ్మంతర్భితుండైవ దేవుండాకాశమునమండి యిట్లు పలికెను. అగునగువేను వీప్సావివి వేంకటేశుండవై. ఇందువవేమియు పందియములేదు. ఓయీ మమజవరా! ఈతీర్థస్నావముచే, వవే, వీకిట్టులు కుమారత్వము వొవంగితివి. ఇందుచే వీకైశ్వర్యప్రాప్తియువైవదియ. ఇప్పుడె వీవిటమండి వీదేశమున, కింటికింబొమ్ము. భార్యా పుత్రులం జేరికొమము. పెండ్లామును వీడుట వేదించుట, అవాదరించుట, విందములని విబుధులు పలుకుదురు. పద్వర్తమడవు కమ్ము. నీకు శరీరమువెంతయు శక్తిచేకూరివది. శారీరక ధర్మములు బాగుగవొవరింపుము. వేవెల్లరంగలను; గావున వేరివివేదింపకుము వమమావింపకుము. ఎవరినమమావించి బాధించిన వన్నమమావించి బాధించుటయె. అట్లొనరించిన మహాపాప మనుభవింతురు.

కలిమించొందివవీవు లేవివారికి, వశక్తులకు దానములొనరింపుము. గురువుల పెద్దల బంధుమిత్రుల, బరిశోష్టులనొనరింపుము. జాతికులమత భేదములెంచకుము. ఆకలిగొన్న వారికి నతిథ్యభ్యాగతులకుం, గుడువంబెట్టుము. వీవుమ గడుపాఱగుడిచి కులుకుము. ఆనిషిద్ధ కర్మంబులను, అనిషిద్ధభోగములను విడుచునాతడు, ఆనిషిద్ధ కర్మ లొనరించువాఁడు, నిషిద్ధ భోగములం గుడుచు వాడు వశుపమానుఁడు కాదు కాదు పశువు కంటెనహీనుడు. మహాపాపి, రౌరవాదిఘోరవరకములను పొందఁగలడు. పత్కార్యములొనరింపుము. వీవొనరించిన పత్కార్యములి భగవాను వేంకటాధీశుఁ బ్రసన్నులొనరింపవే చేయుము. వీచేయు పవిత్రకార్యములు భగవంతునివి; భగవంతుని కొఱకె, ఫలమునాశింపక శ్రద్ధాశక్తులతో, బవిత్రముగ నొనరింపుము. ఇట్టులాకాశమున మండి భగవద్వాక్యము వినవాయెను. ఇంతలో దేవతలటకు వచ్చిచేరియిట్లనిరి. ఆహాహా! ఏమియీ తీర్థమహిమ! ఇదిచెప్పనలవికాదు; పలుకులకందవిది. కమచుఁగనుచుండగనే ముక్కాలి మువలి విది నవయౌవనమునొనరించివది; కటికిదరిద్రువిఁ గలవానిగ నొవర్చినది. దీనిచే వీతఁడువ్వెత్తుగ, గుమారతనంబియుండుట విదిలోకమువఁగుమారధారిక యను పేరునం బ్రసిద్ధము కాఁగలదు. ఈకుమారతీర్థమ్మున పవిత్రమనమున స్నానంబొనరించు నాతఁడు పాపము లెల్లఁ బాపిపవమండై పుణ్యజీవియై నిత్యసుఖియగును.

ఇట్టులమను నాయమరవరులెల్లరు త్రిదివమువకుంజనిరి. ఇటనావేరవరుండుమ, ఆటమండి తన వ్యతీశమువకు, వ్యగ్రామమువకు, మహదానందమువంబోయి విజగ్రహామం కోరి పెండ్లామును బిడ్డలను గలిపికొనెను. ఆట్లటజేరిన యాతఁడంతంతలోన మహదైశ్వర్యవంతుఁడాయెను. ఆతఁడు నాలుబిడ్డలు మహదుత్సాహమున నెన్నెన్నియో ధర్మకార్యములు చేసిరి; చేయుచు శ్రీవేంకటేశ భగవానుడు ప్రసన్నుండగు గాతా మమచ్ఛ బలుకుచు మనంబున నెంతయు భక్తింజరించుచు నిటప్రత్యక్షఫలమున బొందుచు నంతమున శ్రీవిష్ణులోకమున బొంది తరించిరి. అనిచెప్పుచు నగస్త్యుఁడు వారితో భగవంతుఁడు శ్రీనివాసదేవుఁడే యొకమారు దీనిని గుమారదారికయని ప్రశంసించెనన్న విన్నవారు శ్రీహరి విష్ణుభగవానుఁడు దానినెప్పుడేల నట్టులపలికెను? ఆమహాద్వివయమును మాకువీనులవిందుగ విస్తరించి వివరింపరే యన్నవారికాచరిత మిట్టులగన్న మహాముని వరుండు చెప్పెనవి మాతుడు శౌనకాదులకు నిట్టులాకత చెప్పెను.

ఓం శ్రీమన్నారాయణాయ శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ వైఖానస మునిశ్రేష్ఠ పూజితాయ వేంకటేశాయ నమః

కుమారుడు కార్తికేయుడు - కుమారధార

దక్షప్రజాపతికిఁ దొలుతొల్త సతియను కుమరితకలిగెను. ఆపిమ్మట మఱొకబది మంది కుమార్తెలుకలిగిరి. అందునఁ బెద్దకుమరితను సతీదేవినాతఁడు శంకరునకిచ్చి పెండ్లిచేసెను. పిమ్మటఁ బదమూవురఁ గశ్యప ప్రజాపతికిచ్చి పెండ్లిచేసెను. వారివలనఁ యాపృష్టియంతయు విస్తరించెనని యెఱుంగునది. పిమ్మటఁ బదుగురిని ధర్మదేవతకును, విరువదేడ్గురమ జంద్రునకును నిచ్చి వివాహమొనర్చెను. వింతయేమన నల్లుఁడగు శంకరువందు మామకు దక్షునకు నొకవిధమగు నయిష్టముకలిగెను. అందుచేనాతఁడు శంకరునివీడి, యెల్లర దేవతల మునుల మిత్రుల నాహ్వానించి మహాయజ్ఞమొండు చేయసాగెను. తండ్రి జన్నమొనరించుచుంట యెఱిఁగి యెట్లెట్లో పతిదేవుననుమతిఁగొని పతియందునకేగెను. కాని వచ్చిన కుమరిత నాతఁడేమియు నాదరింపని వాడాయెను. ఱటనామె తండ్రి దక్షుఁడు పతిని శంభునినవమానించుట గాంచి యామెయెంతయు పరితాపమంది యటనాయజ్ఞశాలను యోగాగ్నిని శరీరమును దగ్ధమొనరించికొని మృతినొందెను. ఈశ్వరుఁడది యెఱింగి కోపమున తనవెండ్రుక నొకదానిబీకి నేలంగొట్ట నందుండి వీరభద్రుడు మహావీరుడు జన్మించెను. అతనిపరివారంబుతో నీశ్వరుడు దక్షుని దండింపబంపెను. ఆతడువచ్చి దక్షుంజంపి వానితల హోమాగ్నింబడవైచి జన్నముం భగ్నమొవర్చి తిరిగివచ్చెను. దక్షుందగురీతిం దండించియుఁ దానా సతినిగాక వేరొండుభార్య వొల్లనవి యోగియై హిమవంతమునఁ దపమొనరింపసాగెను. ఱట నాసతియు హిమవంతునకుం బుత్రికయైజన్మించి గారాబమునఁ బెఱుఁగుచుండెను. ఆమె ఉమయని, కాత్యాయని, హైమవతియనియు పిలువబడుచుండెను. తనవాసమును హిమాద్రిని వెలవుగఁజేసికొని తపమొనరించుచున్న మహేశునకు నుచిత సేవలొనరింప హిమవంతుఁడు నియోగింప గౌరి దినదినము యాతని యాశ్రమమునకుంబోయి తగుమఱ్ఱ్యలొనరించి మచ్చుచుండెను.

ఆక్కాలమున దారకుండను నొక్కరక్కసుఁడు బ్రహ్మనుగూర్చి ఘోరతపమొనరించి మెప్పించి చంద్రశేఖరునీశాను తనయుచేఁగాక తనకు మఱెవ్వరిచేతను మృతికలుగ కుండునట్లు వరముపొందెను. పెండ్లాడనని దీక్షంగొన్న శంకరునకుం బిడ్డలు కలుగరనియు, దనకు మరణములేదనియు నెంచినవాఁడు కడుంగడు దుండగీడై పెచ్చుపెఱిఁగి లోకములఁ హింసింపసాగెను. శంకరునకుం బుత్రుఁడు కలుగవలెనన్నఁ బార్వతియే వానికిందగు పతియనియెంచి కాత్యాయనియందున శివునకుం బ్రేమముదయింపఁ జేయ నింద్రుఁడు ప్రేరేపమదనుఁడు వచ్చి గిరీశుబ్రేమ బాణమ్ములఁ బూవుటమ్ములంగొట్టి శర్వునవంబును గలంచెను. దావికలిగి రుద్రుఁడా కాముని దనమూడవకంటి యగ్గిమంటల బుగ్గియొనర్చెను.

అంతమదమ విల్లాలు రతీదేవి యెంతయు విలపించి భక్తిని మహేశ్వరునర్చించి ప్రపమ్మో జేసికొని పతిభిక్షం బెట్టుమని ప్రార్థింప నాదేవుండామెం గరుణించి, కవికరమూని యామెపతి యవంగుండయ్యు లోకమ్ములకుం బ్రేమదేవత కాఁగలఁడనియు వామెకు మాత్రము పాంగుండై మోదముం గూర్చుననియు వరంబొనంగెను. అంతం బ్రహ్మేంద్రాదులు కోరినంత, నట నీశ్వరునేపతిగాఁ గోరి తపమ్ము నొనర్చుచున్న పార్వతి వమఁగ్రహించి యాశుండు గౌరింబెండ్లాడెను. వారికిం గలిగిన వాఁడు కుమరుఁడు. ఆతండు పెరిఁగి పెద్దయై దేవసేనానియై పోయి తారకునెదిర్చి ఘోరరణమ్మున వానింబరీ విజేతయాయెను. అదేమియబ్బురమ్మో! వానింజంపిన దాదిగఁ బెద్దదగు హత్యాదోషము మహాపాపము వానింబట్టి పీడింపం దొడంగెను.

తారకాంతకుఁడు కార్తికేయుఁడెంతయు దుఃఖితుండై తనతండ్రిని శంకరుని సమీపించి యిట్టులనియెను. ఓ పితృదేవా! ప్రభూ! సాంబశివా! నాదుఃఖగాధ నాలింపుడు. దేవతల కుపకారముగాఁ దారకాసురుఁడు వధింపంబడెను. వానింజంపిన యాపాపము, హత్యాదోషము వెంటాడి వన్నెంతయుఁ బట్టిపీడించుచున్నది. కావున నోదేవా! తత్పాపవిమృత్తికి, నేదేవి ప్రాయశ్చిత్తము నాకుంజెప్పుడు. కరుణింపుడు. అనుచుఁ దనయెదుట దీనముగ నిలిచియున్న కుమరునాలించి సర్వజ్ఞుండు శ్రీశంకరుఁడు నిజుధమితకారివి కుమారువిగాంచి యిట్టులనియెను. ఓయీ పుత్రవరా! మానవుఁ డొక్కమారు మనసుంచి భక్తిన్నారాయణ నామస్మరణ మొనరించిన కల్పశతత్రయము గంగాది సర్వపుణ్యతీర్థముల స్నానమొనరించిన వాఁడగును, తత్పుణ్య ఫలంబుమ బొందును. అనియాదేవుండు మఱియు నిట్టులనియెను ఇదోనేను నీకొక పరమరహస్యము, పరమోత్తమ ప్రాయశ్చిత్తము వచించుచున్నాడ దాని మనమున బాగుగనెంచి యుంచికొని యాచరింపుము. సువర్ణముఖరీ నదీతీరమున లక్ష్మీపతినివాస భూమి సర్వలోక ప్రశిద్దము వేంకటాద్రికలదు. అందెన్నెన్నియో పవిత్రతీర్థములు కలవు. అందువఁ గొన్నినీకు నేఁజెప్పెద వాలింపుము. చక్రతీర్థము, స్వామితీర్థము, మత్స్యతీర్థము, పాండవతీర్థము, నాగతీర్థము, బిల్వతీర్థము, జాబాలితీర్థము, ఆకాశగంగాతీర్థము, పాపనాశనతీర్థము, తుంబురతీర్థము, వామనతీర్థము, కుమారతీర్థము, మొదలగునవి; యివ్వియెల్లఁ బవిత్రతీర్థములె. వేంకటాద్రింగల యీపావనతీర్థముల నెవ్వాడు సర్వదాకీర్తించుచుండు నాతండును దన యనేక జన్మముల పాపములు విశించిపోగాఁ బవిత్రుండగును. ఇందునవేమియు సందియములేదు.

అందు స్వామి పుష్కరిణీ తీర్థతీరభూమివి పరాత్పరుఁడు, శ్రీనివాస భగవానుఁడు, సర్వలోకపాతకాముఁడై నిత్యనివాస మొనరించుచున్నవాఁడు. అచ్చట నిర్మలమతి భక్తియుక్తి నెవ్వాడు ప్రణవయుక్తముగ "ఓం శ్రీ వేంకటేశాయ నమః" అను అష్టాక్షరీమంత్రమును

స్మరించుచుండునో యవ్వానివి విష్ణువు ప్రసన్నుండై ప్రోచును. కుమారవిభూ వచ్చటికిండో విష్ణుభగవానునకుం భక్తివి నమస్కరించి స్నానమ్ములాడ కుమార తీర్థమునకుంబొమ్ము. అట్టి విజితేంద్రియుండవై యా శ్రేష్ఠతీర్థంబున మువ్వేళల స్నానమ్ములొనరించి, ప్రణవముతోడి యీ యష్టాక్షరీ మంత్రమును జపింపుము. తపమొనరింపుము. ఓం నమః శ్రీ వేంకటేశాయ.

పితృవాక్యము వాలించి దేవసేనాపతి కార్తికేయుఁడు షణ్ముఖుఁడు పయనమైపోయి శ్రీ వేంకటాద్రింజేరి, చక్రతీర్థమున మునుకలిడి స్వామి పుష్కరిణికి వెళ్లిచేరెను. స్వామిపుష్కరిణివిస్నానమొనరించి శరజన్ముఁడు కార్తికేయుఁడు శ్రీవేంకటేశభగవానువకుం బ్రదక్షిణంబులు, ప్రణామంబులు పొనరించి ఓ మాధవా! బ్రహ్మరుద్రేంద్రాది దేవవంద్యా! మీకివే నమస్కృతులొనరించుచున్నవాఁడను, భజించుచున్నవాఁడను. రమాధవా! మాధవా! మాకగువనిష్టంబులెల్ల వినష్టమొనరించి యిష్టసిద్ధి పొనరింపుము. ఇట్టులాదేవునెంతయు మ్రొక్కి ప్రార్థనలొనరించి యటనుండి, పాపనాశనం జేరి యందున భక్తిశ్రద్ధలు తావంబులాడి పావనుఁడై లేచెను. అచ్చటనుండి వాయువ్యదిశగపోయి యటనొక దివ్యధారికను దరిసెను. అద్ది పర్వతోపరి స్థలంబుననుండి, ధారారూపమునం బర్వతము మ్రొక్క యత్యంత గంభీర గహ్వారమ్మునం బడుచునుండెను. చూతమందార పనసకుట జార్జువాది మహావృక్షములు, శాఖోపశాఖా పుష్పఫలపల్లవ సమృద్ధమ్ములు సుందరలతా పరివృతమ్ములటఁ గన్నులపండు వొనరించుచుండ శరభశార్దూల సింహగజ హరిణాది జంతుసమారోహంబై, నియతాహారులు, తపోనిష్ఠలు నగు తాపసులచే నిండియున్న యాతావున నాతీర్థమున గజాననావరజుఁడు కృతస్నానుఁడై దేవఋషితర్పణంబులొనరించి శుద్ధమనసంబులుదాల్చి యత వాక్కాయమానసుఁడై ప్రాఙ్ముఖమ్ముగ సుఖాసీనుఁడై లక్ష్మీ భూదేవీసహితు, భూషణోత్తమభూషితు, స్మేరాననాంబుజు, పీతాంబరధరు, వధోక్షజు, శ్రీవేంకటాధీశుని మహాదేవోక్తమంత్రమ్మును దివారాత్రమ్ములు, జపమొనరించుచు పలాహారియు, జలాహారియు, నిరాహారియునై యట్టి వసించెను.

నీలకంఠుని శంకర భగవానుని పుత్రరత్నము శుభమూర్తి షణ్ముఖుఁడట్లు తవంబొనరించుచుండ కుంభమాసమున మాఘపూర్ణిమను, మహానక్షత్ర సమయమున, సోమవారమున, మధ్యాహ్నకాలమున, నాతనియెదుట శ్రీ వేంకటేశ భగవానుఁడు పరిగ నాతఁడే రూపమున తలంచుచుండెనోయదే రూపమునఁ బ్రత్యక్షమాయెను. అట్లుతోచి భోకుమార! భోకుమార! యని గంభీరస్వరంబునం బలికెను. ఆదివిన్నకుమారుఁడట్లె కన్నులుతెఱచి, యెదుటఁ జూచెను. ఎదుట శేతుల శంఖచక్రములు ధరించి, శుభఫలమును సూచించుచు నెడమచేతిని జంఘమునుంచి, మఱియొకచేత, ప్రణతార్తిహారములు చరణములు చూపుచు, సుందరస్వరూపలు, అశేషసుందర భూషణ భూషితలు, అత్యంత ప్రసన్నముఖ కమలలునగు లక్ష్మీ భూమాతలచే సంసేవితుఁడైయున్న ప్రపన్న హృదయు

భగవంతువిగాంచెను. చూచినంతన లేచి ముమ్మారు ప్రదక్షిణలొనరించి, యనన్య మనస్కుఁడై మాటిమాటికి సాష్టాంగ ప్రణామమ్ములాచరించుచు, చేతులు జోడించి యెదుట నిలిచి యిట్లు స్తోత్రపాఠమొనరింపసాగెను. ఓదేవా! జగన్నాధా! లక్ష్మీపతీ! జయము, జయము. భూమాతామనోహరా! ఓలోకేశా! మీకుం జయముగుఁగాత, ఓపర్వేశా! మాదోషంబులు సర్వపాపంబులు నాశమొనరించు నో దేవదేవా! పరమపురుషా! మీకివే నమస్కృతులు.అంతనెల్ల వాద్యములు మ్రోగసాగెను. శంఖధ్వనులాయెను. చేతులవీణలుగొని దేవుంగీర్తించుచుఁ దుంబురనారదాదు లేతెంచిరి. భగవంతుఁడు కార్తికేయువకుం దరిఁజేరి దర్శనంబీవచ్చెనని తెలిసి తనవారందటితో బ్రహ్మయునటకుం జేరెను. పుత్రానురాగంబు ముప్పిరికొన విష్ణురాజును, ప్రమదగణమ్ముల వెంటనిడికొని, దేవేరి, యుమారాణితో శంకరుఁడును నటకు నందీశ్వరునెక్కి హుటాహుటి వచ్చిచేరెను. ఇంద్రాదిలోకపాలురు, అశేషామృతాంధసులు, వైఖానసులు, వాలఖిల్యులు, ఋషులు, తపోధనులు, గంధర్వకిన్నరాప్సరసలు, విద్యాధరులాదిగ నెల్లరు దేవయోనులు నటకు వచ్చిచేరిరి. వచ్చిన వారెల్లరును శంఖచక్రగదాధారిని, వనమాలా శోభితు, శేషనాగశయను, గరుడవాహనారూఢు, విష్వక్సేనాది పార్షదులచే నిత్యసేవితు ననేక విధముల సంస్తుతులొనరించిరి. ఓ వేంకటాచలనాథా! విష్ణుదేవా! మునిజనసేవితా! శేషాచలనివాసీ! సకలజనహితాభిలాష నవతరించిన దేవా జయము జయము, భక్తజనాభిరామా! అమరజనాభివందితా! సంరక్షకా, పాహిపాహి యనుచు స్తుతించుచు ప్రణమిల్లి దేవు శ్రీవేంకటేశ్వరుం గమలారంగాంచుచు నిలిచిరి. అంతలోనె మఱిల శ్రీ భూమిసహితా! చతుర్బాహా! కిరీటీ, రక్షింపుము, రక్షింపుము అనుచు ప్రహ్లాద శుకదేవ సంతానములచే ఛత్రచామరధారులచే నిత్యసంసేవితు, పరమప్రసన్నచేతసు, భగవాను శ్రీవేంకటాధీశు నెద నిలిపి తన్మయత మాటిమాటికి మ్రొక్కుచు నిలిచియుండిరి. అప్పుడెల్లరు నాలింప శ్రీమహాదేవమామడు, కార్తికేయుఁడిట్టులు పలికెను.

ఆమెఁ వేంకటాద్రివాస! విష్ణుదేవా! హరీ
మార్యచంద్రనేత్ర! సుజనపాల!
బ్రహ్మశంకరాది వందిత! నారాయ
ణాద్రివాస, శ్రీశ యంజలింతు ॥

ఆమెఁ పర్వలోకవాస! పర్వేశ! భక్తజ
వార్తి హరుఁడ ! మాధవా! మురారి
దమజీవనదవాగ్ని ! దామోదరా! జిష్ణు!
వందనంబుల భవ ! ప్రణతపాల!

ఆ॥వె॥ అఖిలలోకపూజ్య! అఖిలాంతరాత్ముండ!
అఖిల జీవకర్త! అఖిలభర్త
పరమపురుష! వరద! ప్రణతార్తి హర! దేవ
గొనుమ వందనములు, గనుమ ప్రేమ॥

ఓయనంతశక్తీ దేవాధి దేవతాపతీ! ఉత్తమకౌస్తుభధారీ! విశ్వత్రాణపరాయణు వేంకటేశు నిన్నునెంతయు భాగ్యవంతులె (అదృష్టవంతులె) కాంచఁగలరు. ఆహాహా! ఏమినాభాగ్యము! ఇరుకెలంకుల నిలిచిన ప్రేమ దయామూర్తులు లక్ష్మీభూమాతలచే సేవింపఁబడుచున్న నిత్యబంధుని, కృపాసింధుని, నిన్ననేనిప్పుడు కనులారంగాంచఁ గలిగితిని. ఇట్టులు పలికి పార్వతీపుత్రుఁడు కార్తికేయుఁడు షణ్ముఖుఁడు ప్రేమావేశమున మేఘగంభీరవాక్కుల నారుముఖమ్ముల నాదేవదేవుంగని యిట్టులనియెను. ఓదేవా! కృపాసింధూ! వేంకటేశా! మిమ్మంగాంచఁగన్న నాయీకన్నులు ధన్యములు, కృతార్థములైనవి. ఓ కరుణామయా! అట్టులేనాశ్రవణమ్ములను గూడ వాగమృతముంగురిసి శ్రీసూక్తామృత సేచనమ్మునఁ గృతార్థములొనరింపుడు. అనియిట్లు శంకరకుమారుఁడు కుమారుడు పలికినంత స్మేరముఖాంబుజుఁడు శ్రీహరిమహాదేవుని శివునిగాంచి యెల్లరువిన నిట్టులనియెను. ఓ శంభూ! ఇట్టిసుపుత్రుంగన్న నీవెంతయు ధన్యుఁడవు. పెక్కుజన్మంబుల తపస్సు కృతముల యొక్కఫలము చేతనే సత్పుత్రులు కలుగుదురు. అట్లే పెక్కుపుట్టువులం బొనర్చిన పాపములచేతనే దుష్టులు పుత్రులు పుట్టుదురు. ఇట్టులని యా కరుణానిధి యటుతిరిగి శూలపాణి శంకరు పుత్రుంగని యిట్టులనియెను. ఓకుమారా! ధన్యుఁడవు. కృతకృత్యుఁడవు. ఇప్పుడె ఏదేనివరమును గోరికొనుము. నీవొనర్చిన తపస్సుచే, స్తోత్రములచే నాకెంతయు ముదమాయెను. ప్రామాణికులం దెల్లపరమోత్తముఁడవు, తండ్రిపలుకులు ప్రమాణములుగఁగొని పండ్రెండేండ్లు ఘోరనిశ్చల తపమ్మొనరించి, శాంతుండవైతివి. సుఖివికమ్మ అనవిని, ఓ భగవంతా! వేంకటేశా! ఇంకనాకుం గోరవలసినదేమున్నది? ఈపై నాకర్తవ్యమేమి? నేడునేను మీసేవాభాగ్యమును బొందఁగంటివి. ఎల్లలోకమ్ములు నెల్లపుడు మీపాదసేవా భాగ్యము నే కోరి ప్రార్థించుచుందుము. ఓ దేవ! శ్రీహరి! ఈ పర్వతమహిమ మత్యంతోత్తమము. ధన్యము. ఓ శ్రీనివాస, దయామయా! దురితక్షయ, తారకా! తారకవధచే నాకంటిన యామహాపాప మెల్ల నిప్పుడు తొలఁగి నశించినది. కరుణాసాగరా కైమోడ్పులు కైమోడ్పులు. అని కుమరుడు వందనంబులిడినిలిచెనంత భగవానుఁడిట్టులనియెను. ఓమహామతీ! బుద్ధిమంతుఁడా! నామ మంత్రముం జపించుచు సుఖివికమ్మ. ఎంతయవివేకియేనియు నీపర్వతము నధిరోహింపంగోరిక గొన్న వాని పాపములన్నియు నశించును. భక్తిసంపన్ను నీవంటి వానింగూర్చి చెప్పునదేమి? ఇకనీస్వామి పుష్కరిణిని స్నానమొనర్చినఁ గోట్లు పాపములు నశించును. మఱియు నోదేవతలారా!

మీరల్ల రాలింపుడు. ఓక్కండా! కార్తికేయా! నాపలుకాలింపుము. ఇంతటినుండి యీధార్ధ వీపేరున కుమారధారికయని పిలువంబడును. స్త్రీలుగాని పురుషులుగాని ఎవ్వరేని యిందున స్నానమొనర్చిన వారియెల్ల పాపములును మొదలంట నశించిపోవును. వారు పాపములగుదురు. సత్యము, సత్యము, నేపలుకువదెంతయు యధార్థము.

మాఘమాసమున నుత్తమపూర్ణిమను మఘానక్షత్రయుక్తమగు తఱిగాని, ఆట్టుగానిచో, మఱియెప్పుడు గాని యీ కుమారధారికాతీర్థమున భక్తియుక్తిని స్నానమొనరించువారు బ్రహ్మవిష్ణు మహేశులాదిగ దేవతలకును బూజ్యులగుదురు. ఎవ్వారలు వేనావిర్భవించిన యీపుణ్యతిథి నిందు స్నానమొనరింతురో వారి పుణ్యమిట్టిదని శేషుగుడు కూడ జెప్పజాలడు. ప్రతిసంవత్సర మీదినమున నెల్లరు నిటనిందు స్నానమొనరింప వలయును. కుమారధారా స్నాన మెల్ల పాపముల నాశమొనరించునదని వెలుదమ్ము లెల్లరు వలుమారులు వేనోళ్ల ప్రశంసించిరి, పొగడి చెప్పుచుండిరి.

ఈతీర్థమున నణు మాత్రము సువర్ణదాన మొనరించినను వది మేరు వట్టులు మహాపుణ్యఫలమొసగును. అటవాయందున, నవన్యభక్తిని, వస్త్రదానము, గోదానము, భూదానము నొనరించు వారి యిండ్ల లక్ష్మి పదా సుస్థిర నివాస మొనరించును. ఈ తీర్థమున నొక్కదినమున నేని యన్నదానంబొనర్చు వారు వేల బ్రాహ్మణులకు, దీనజనులకు నన్నదాన మొనర్చిన పుణ్యఫలమును బొందుదురు. ఇచ్చటికి వచ్చు మార్గమున, శీతల జలపూర్ణము చలివేంద్ర ముంచి చల్లని నీరము త్రాగనిచ్చువాని, వాని పంతతుల వెల్ల నేకవికరించి రక్షింతును. ఇట బ్రాహ్మణులకుఁదమలపాకులు, చందనము, నేమేని నిచ్చు వారి పది పూర్వతరములవారు, పది తరువాతి తరములవారు పాపవిముక్తులై తరింతురు.

కుంభమాపే, పూర్ణమాప్యాం !! ప్రాదుర్భావ దినే హరేః !!
కుమార ధారి కాస్నానం !! కులకోటివముద్ధరేత్ !!

శ్రీ హరిప్రాదుర్భవించిన కుంభమాసమున పూర్ణిమ తిథిని పొనర్చిన కుమారధారికా స్నానము కోటికులముల సముద్ధరించును. ఈ మంత్రమును జపించుచు నీ కుమారధారికను స్నానమునొనరించు వారుత్తమ ఫల లాభమును బొందఁగలరు. ప్రతి వర్షంబునను కుంభమాపమున మఘానక్షత్రయుక్త పౌర్ణమాసిని ఎల్లదేవతలు, నీ కుమారధారికను స్నానమొనరింపవత్తురు. పితృదేవతలును నిందు మునుగవత్తురు. కావున వెల్లమానవులా పుణ్యదినమున నిటకువచ్చి స్నానము లొనరింతురుగాక. పుణ్యదేశంబులం దెల్ల, పుణ్యక్షేత్రంబులందెల్ల వెంకటాద్రి కడునుత్తమము. అందునఁ దీర్థంబులందెల్ల స్వామి పుష్కరిణి పరమ శ్రేష్ఠము. అందునను నాయావిర్భవించిన యీ పుణ్యదినమున కుమారధారిక కడుంగడు శ్రేష్ఠతమము, పుణ్యతమము. ఓ శంకరకుమారా

నీవిట కల్పపర్యంతము నుండి భక్తియుక్తిని నన్నుం బూజించుచు నిచ్చటఁ దపం బోనరించుచు నుండుము.

ఎల్ల దేవతలు మునులు, ఋషులు నీతీర్థంబుల మహిమల నెఱింగియే ప్రతి సంవత్సరమిట స్నానములొనరింపను, నన్నుందర్శింపను, నాయుద్భవదినమున సావధానులై వచ్చు చుందురు. కావుననే యోశంభుకుమారా! నీవిట నీపర్వతమున సుఖనివాస మొనరింపుము. ఇటకు వచ్చిన యా భక్తజనులఁదనియింపుము తనియుము. ఇట్టులని భగవానుఁడాతని తను వెల్ల తన కరపద్మములంబట్టి నిమిరెను.

ఆటుపిమ్మట నచ్చటి యెల్లదేవతలు, ఋషిముని వరులు, గంధర్వ విద్యాధర యక్షకిన్నరులు నాదిగ నందఱును గడుంగడు నాశ్చర్యమాశ్చర్యమనుచు భగవంతు దివ్యనామ సంకీర్తనంబుల వేనోళ్లఁబొనరించుచుఁ గుమారధారికామాహాత్మ్యము నత్యంతము ప్రశంసించుచుఁబరమానంద కందళిత హృదయులయి తమతమ నివాసములకు మఱలిపోయిరి. ఈశ్వరతనయుడు కార్తికేయుడును, అచ్చటనే శ్రీ వేంకటాద్రినాయకుంభజించుచు నాకుమారధారి కాతీర్థంబుననే చిరకాలముగ వాసమొనరించుచుండెను. ప్రతి సంవత్సరమా మహాతీర్థమున తానమ్ములు దానమ్ములు నొనరింప దానమ్ములాడ సిద్ధులు గంధర్వులు, దేవదానవులు, ఋషిగణములు, మఱియు పృథ్వీతలమందలి యనేకానేకులు మానవులు వచ్చి మునుకలిడి మురియుదురు, పావనులైతనియుదురు. ఆహాహా! ఏమి శ్రీ వేంకటగిరి వైభవము, ధన్యతమము అనుచు సువర్ణముఖరీనదీతీరమున లోపాముద్రాపతి యగస్త్యుండిట్టులు పలుకుచు మఱియు నచ్చటిముని సమూహముంగాంచి యిట్టులనియెను. ఓమహానుభావులారా! అయిదారు దినములలో నామంగళమయము మాఘపూర్ణిమ రానున్నది. ఓమునివరులారా! ధన్యతములారా! నాటికెల్లరము నచటికి శ్రీ వేంకట శైలమునకుంబోవుదము. స్వామి సరోవరమున మునిగి శ్రీ వేంకటేశుందేవదేవుందర్శించి ప్రార్థనలు పొనరించి యటకుత్తరమునగల పావనాశనతీర్థమున స్నానమ్ము లొనరించి యటనుండి కుమారధారికకుం జేరనగును. అటనెల్లరుందమతమ పాపములంబాపిశుద్ధులయి యైశ్వర్యయుతులగుటకు, నందున పావనమనమ్మున, నిశ్చలమతి స్నానములు పొనరింతురు గాక! అనియె నంత నచ్చటివారెల్లరు నగస్త్యముని వరుతోగూడి కదలిపోయి వృషభాచలము నధిరోహించి స్వామి పుష్కరిణిందరిసి యందునఁబావన స్నానంబు లొనరించి స్వామిని వేంకటేశుందర్శించి ప్రార్థించి మాఘపూర్ణిమను పుణ్యతిథిని పాపనాశనిని మునిగి పావనులై తదుపరి పవిత్రకుమారధారికనుజేరి స్నానము లొనరింపం బోయిరి. ఆవచ్చిన వారి నెల్లంగాంచిన కుమారుఁడు కార్తికేయుఁడెంతయు ముదిత మానసుఁడై

మరల సత్కరించెను. అందఱును గూడి పోయి కుమారధారికను పావనస్నానములను నిర్మల మతినొనరించి ప్రముదితులైరి. శ్రీ భగవదర్పణంబుగ నెందరెందరో యెన్నేని దానంబు లొవరించిరి. వారెల్లరును తానంబులాడిన పిదప నెంతయు సంతసమొందిన వారైరి. కుమారుఁడును నందున స్నానమొనరించెను. విష్ణునామ యుతముగ శ్రీసూక్తము, భూసూక్తము మంత్రముల బాగుగపఠించి ప్రసన్నచిత్తుఁడై యొడ్డున కెక్కి " ఓం నమో బ్రాహ్మణదేవాయ, ఓం నమో గోబ్రాహ్మణ హితాయచ జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమోనమః" అనుచు దేవునకు నమస్కరించెను. బ్రాహ్మణులను దేవులుగ నెంచు దేవదేవునకు నమస్కారము. గోబ్రాహ్మణ హితకరునకు నమస్కారము. లోక హితకారునకు శ్రీ కృష్ణునకు గోవిందునకు నమస్కారము. అనుచు దేవునకు నమస్కృతు లొనరించెను.

అంతట శంఖచక్రగదాధారి, వరదుఁడు వేంకటనగాధీశుడు, విష్ణుదేవుడు వారి కెదుటుందోచి దర్శనమిచ్చెను. రమాదేవీభూదేవులం గూడి యెదుటందోచిన దేవుని శ్రీ హరిని కాంచిన వారెల్లరు నాదేవునకు భక్తివినమ్రులై నమస్కృతు లొనరించిరి.

లక్ష్మీమహీపతీతా ! వేంకటేశా ! నమస్కృతులు. కృష్ణాజగత్రయేశా, కృపాసింధూ, వందనశతమ్ములు. అవాధువన్నేలు, మనాధనాధ: అబ్జనాభ యబ్జనేత్రయబ్జపాద నీకివె యభివందనములు. అనుచుం దన్నుంగని నమస్కృతు లొనరించుచున్నవారిం గాంచి ప్రసన్నవదనుండై దయామతిని భగవానుడు శ్రీహరి మేఘగంభీర ధ్వానంబులం గ్రిందు పరచు గంభీరవాక్కుల నిట్టులవియెను.

వాయందువ ప్రేమ భావంబున నిట విధి విధానమున నొనర్చిన స్నానమ్ములు మీకెల్ల పాపములు హరించి సంపూర్ణానందము నొసంగును. ఇద్దానిచే మీకు సర్వ తీర్థస్నాన పుణ్యఫలము నొసంగంబడెను. నాచే మీకెంతయు శ్రేయస్సు చేకూర్పంబడెను. అరుగుడు బంధుమిత్రుల భార్యాపుత్రుల నెల్లరంగూడి సదాచారమ్మున వర్తించుచు సుఖింపుడు. సుఖింపుడనుచు నాదేవుఁడంతర్హితుఁడాయెను. ఇట్టులు భగవానుడు పల్కియంతర్హితుడైనంత నెల్లరుం దమతమ తావులకేగి బంధుమిత్రులంగూడి సుఖముండి స్నానదానములు జపతపములు చేయుచు ఓం శ్రీ వేంకటేశాయనమ: అని జపించుచు నిర్మలమతింజరించుచు నిహమున సుఖభోగములంది పరలోకమునఁ బరమసుఖమునొందిరి.

ఓం శ్రీ బలభద్రాయ శ్రీ వేంకటేశాయ నమ:

ఓం శ్రీ వరాహాచల నాధాయ వేంకటేశాయ నమ:

ద్వితీయాధ్యాయము

శంఖణభూపాలుడు మరల రాజ్యమును బొందుట

శౌనకాది మహామునులంగాంచి సూతుండగు రౌమహర్షణి మహర్షి మఱియు యిట్లని చెప్పఁదొడంగెను. ఓమునిసత్తములారా! తొల్లివాల్మీకి మహాముని వరుండు నుడువఁ గా విన్నయర్థమును మీకుంజెప్పుచున్నాఁడ దత్తచిత్తులై యాలకింపుఁడు. తొల్లి సాంకాశ్యదేశంబునఁ జంద్రవంశీయుఁడగు శంఖణుండను నరపాలుండు వంశానుగతంబుగఁ దనకు సంప్రాప్తంబైన పెక్కుసామంతరాజ్యములతోఁ గూడి విశాలంబయిన యొకమహారాజ్యమునకు నేలికయైయుండెను. కాలము మాఱుటను, బూర్వకృతఫలముగా నాతని సామంతులె యొకట్టై యాతనిపై నెదురుతిరిగి, రాజ్యం బపహరించిరి. దురదృష్టవంతుండగు నాతడు భార్యతో, భక్త్యనుయాయులగు సచివులతో రాజ్యమునుండి వెడలి, దుఃఖమున దురపిల్లుచు దక్షిణదిశగఁ బోయిపోయి శ్రీరామసేతువును దర్శించెను.

అచట మహోదధిని స్నానంబులాచరించి, దర్భశయను శ్రీరామచంద్రు దర్శించి యటనుండి వెనుతిరిగి బయలువెడలి మెలమెల్లనఁబోయి సువర్ణముఖరీనదిని దరిసి యందు, దానంబులాడి, దానియుత్తరతీరంబునఁ గల పద్మసరోవరమును జేరి స్నానంబులొనరించి విధివిహితములగు పూజాదికృత్యములనెల్ల నెఱవేర్చికొని వగపునం గుందివందియిట్లని చింతింపందొడంగెను. అయ్యో! దైవమా! రాజ్యమా యపహృత మాయెను; వనవాసము సంప్రాప్తమయ్యెను. అధికారము తొలగి శత్రువులచే నవమానితుఁడనై పరతంత్రుఁడనై పొందునీదుఃఖమున కంటె మరణమే యెంతయు మేలుకదా. ఓ భగవంతుడా! నన్నెందులకుఁ బుట్టించితివయా? ఈ కష్టజీవితముం గడపుటచే నాకొలుకునదేమి? అయ్యయ్యో! ఎక్కడికి బోఁగలము? ఏమిగతి? అని యిట్లుదురపిల్లుచునే యాతఁడు నిద్దురం బడెను. నిద్దురను మునిగియున్న యాతని నొక యశరీరవాణి యిట్లని వినినై మేలుకొలిపినట్లాయెను.

ఓ మహాబాహూ! ధైర్యమవలంబింపుము. బుద్ధిమంతుఁడవు. ఇట్లు విచారింపం దగునే? ఇచటినుండి యుత్తరదిక్కుగ నొకక్రోశమాత్రదూరంబున వేంకటా చలంబను పేరంబరగు నొక శైలరాజము కలదు. అయ్యది యీభూమండలంబున నాపన్నులపాలిటి కామధేనువు; దుఃఖపీడితుల యెడఁ గల్ప వృక్షమెయగు వంతం గుందువారి చింతలఁ బాపనది చింతామణియె. అందేవాసంబుగ పాక్షాత్కమలాపతి, భక్తవరదుండును, నిష్కారణ కరుణాకరుండునునై యెల్లవేళల నిలచియుండు. అచ్చటన విరిసిన తమ్మిపూల నయనానందం బొనరించు స్వామిపుష్కరిణి యనుపేరంబరగుచు నొక తామరకొలను దనరారును. శుభస్వరూపిణియగు దాని పడమటియెడ్డున శ్రీమంతంబై ఘనమగు

వాల్మీకము పాలిచియుండును. లెమ్ము, పొమ్ము! నీవటఁ గుటీరంబును నిర్మించికొని నివపింపుము. ఆచ్చటనెయుండి మూడువేళల నాపుష్కరిణిని మునుకలిడుచు ఆయద్రిరాజమున విరాజిల్లిన శ్రీ వేంకటేశుని పవిత్రమనంబునఁ దలపోయుచుఁ జతుర్భుజుండును శంఖచక్ర గదాధరుండుననగు నాదేవునిఁ బూజలఁదనియింపుము. శ్రద్ధాభక్తియుక్తుఁడవై యాఱుమాసంబులందుండి యాదేవుని విడువక యారాధించిన నీవుమఱల నీరాజ్యముం దప్పక పొందఁగలవు. ఈదివ్య వాక్కుల నాలించిన యాతఁడప్పుడే మేలుకొని నిర్గతశోకుఁడై ప్రసన్నహృదయుండాయెను. అప్పుడె తనవారితో బయలుదేరి పుణ్యంబును బరమపావనంబును నగు నాకొండకుం బోయి పైకెక్కిన వాడాయెను. అన్నగముం గనినంత నెల్లరకును మనంబులు దుఃఖమలినంబు తొలంగి ప్రసన్నంబు లాయెను. ఎడందలు పావనంబులాయెను. కొండయెక్కి నంతన దండిగ సుఖమబ్బినట్లుగ నాయెను. దావియందమే మనందగును? సంపెగలు, పలుతెఱఁగుల మామిళ్లు, నుసిరికలు, నశోకపున్నాగములు, తాలహింతాలములు, చందనాగరులు, తిలకకోవిదారపేచు మందమందార పత్తపర్ణకేతకీకర వీరములు మొదలగు వృక్షములచేతను, జాజి, సన్నజాజి, విరజాజి, మల్లెమొల్ల, మరువకములాదిగ పూలతీవెలచేతను నొప్పి ఫలపుష్పభరితంబులై కన్నులవిందుగ మండెను. చెంగుచెంగునఁ గ్రేళ్లుఱుకు లేళ్లు, తావులంజిమ్మిక మ్తారీమృగమ్ములు, అందాలచమరీ మృగాలు, మొదలగు నందచందముల నానందములు జిలకరించు జంతుసంతతులచేతను సంతసము కొలుపుచుండెను. శుకపిక శారికాది శకుంతసంతానంబుల కలకలారావంబులు, మయూరనృత్యంబులు నత్యంత ముదమ్మును గూర్చుచుండెను. ఆట్టిమనోహరంబగు నాకొండ నెత్తమ్మి, నధిరోహించి యాశంఖచూడ వరేంద్రుఁడు తావిన్న, యెటిఁగినగుఱుతులం జూచికొనుచు, వెదకుచుంబోయి యెదుటనొకయెడ నిర్మల స్ఫటికోపమ జలంబులనిండిన సరోవరంబును స్వామిపుష్కరిణిని గమంగొనెమ. దావివలుకెలంకుల పుష్పఫలభరితంబులగు వృక్షంబులయు, దావులంజిమ్మిచు, దేనెలుకురియు పుష్పకోరకముల పాలుపునఁ జెలువొందులతా వితానములయు, నవంబులు బలిసియుండ వికసించిన రక్తరాజీవములు, పుండరీకమ్ములు, ఇందీవరములు, నొప్పుచుండెను. కలువమొగ్గలు నిగ్గులు తీరుచుండెను. దానింగాంచిన రాజుడెందంబున నమందానందంబు గ్రందుకొనఁగా నాయెడనె తనకుటీరమ్ము నిర్మించికొని నివాసంబు పొవరింపపాగెమ. వ్రతనియమంబును పూని మూడువేళలఁ బుష్కరిణిని స్నానంబు లొనర్చుచు శ్రీవేంకటేశు నారాధించుచు నియతాహారనియమంబుల దినంబులు వెళ్లబుచ్చుచుండెను.

మానంబులారుము గడచినంత నొకదినంబున రాజు పుష్కరిణిని జేరఁబోయినంత వెదుట సరోవర మధ్యంబున నొక దివ్య విమానంబు కన్నుల విందొనర్చెను. అత్యంత అద్భుతాకారంబును నవేకసూర్య సదృశకాంతుల దిశలు వెలిగించునదియునై యొప్పుచున్న, దావియందు వావాభూషణ భూషితుండును, శంఖచక్రగదాధరుండును నగు దేవదేవుఁడు

శ్రీనివాసుఁడు శ్రీభూసహితుండై విరాజిల్లుచుండెను. అంత నచ్చటకు బ్రహ్మాదిదేవత లెల్లరును, సప్తర్షులును, అష్టవసువులును అష్టదిక్పతులును, సిద్ధసాధ్య విద్యాధరులును, ఏకాదశ రుద్రులును వీరువారనేల దేవాదులెల్లరటఁ జేరి యానందంబున, దేలి యాడుచుఁ బరమోదారంబులగు వేదమంత్రంబుల, శ్రావ్యగీతంబుల, నాదేవుని స్తుతి యొనరింపసాగిరి. కిన్నర గంధర్వులు పాడుచుండ నచ్చరమచ్చెకంటులాడసాగిరి. ఆకసంబున భేరీమురజ మృదంగాది వాద్యంబులు మ్రోగసాగెను. రాజాను నొడలు మఱచి, మనసేదియోకాగాఁ దొందరతొందరగ ముందునకడుగులు తడఁబడఁబోయి నిలిచి యాకరుణామయు వరదుఁ బరమేశు వేంకట గిరీశు, ప్రణతులఁ బ్రస్తుతులఁ బ్రసన్ననొనరించి యిట్లునుతించెను.

ఆఁవె॥- అంతకాదినుంటి వలరెదవంతతో
నంతచెడినపిదప నలరఁగలవు
నప్రమేయు విన్న నాది మధ్యాంతముల్
లేనివానిఁ దలఁతుఁబూని కొలుతు॥

ఆఁవె॥- దేవవరులు మునులు తెలిసి నిన్నొగడంగ
జాల; రెంతవాఁడ సంస్తుతులను
ప్రస్తుతులను నిన్నుఁ బరమేశుఁదనియింపఁ;
గరము నూతనిచ్చి కావుమయ్య

అమృతవల్లి॥-

దేవదేవాలోకవాథా, దీనరక్షణ తత్పరా
కావవేమము వేడెదము నేవేళ దీనదయానిధీ
నీవెదిక్కుగ నమ్మియుంటిమి నెమ్మనమున రమాధవా
ప్రోవకున్నను దిక్కుకలదే పుండరీకదళేక్షణా -

సుగంధివృత్తము॥-

శ్రీనివాస వేంకటేశ శ్రీసతీమనోహరా
దీనరక్ష దివ్యరూప! తీర్థపాద! ప్రోవుమా
కావవేగజేంద్రునాఁడు కామితార్థదాయకా
భావమిచ్చి కొల్తు నెంచి పట్టుకొమ్ము దేవరా

ఆభిమానివి వృత్తము:-

వేంకటశైల నివాస రమేశ ప్ర
పీడిత భక్తజనావనరక్షా॥
పంకటముల్దొలగించి కృపామతి
పాకవిపీద పద్మయుగంబే॥
బింకము మాఱుగ నమ్మి భజించెద
వేడెదఁబాడెదఁ గూరిమితోడన్॥
పంకజనాభ హరే! చెయినూతగఁ
బాలనపేయవె పాలితదేవా॥

దేవదేవా! జగద్రక్షణ తత్పరా జగన్నాథా! వంశక్రమాను గతమ్ముగ నాకుం బ్రాప్తంబైన రాజ్యాధికారంబు వరరాజులచే నపహృతంబైనది. అభాగ్యుడనై నేమ రాజ్యభ్రష్టుండనై పలుక్లేశంతబులకు లోనై తిరుగుచున్నాఁడను. నాయందుఁ గనికరమూమము. రక్షింపుము. నియమంబులఁబూని వ్రతంబు లాచరించుటయెఱుంగము; జపతపముల క్రమము తెలియము. కాని యో దేవదేవ! కేశవ! ఏ భాగ్యవశంబుననో నిన్నుఁ గండ్లారఁగాంచు భాగ్యము చేకూరినది. అదియంతయు నీయక్కటికమ్మె. నిక్కము నిక్కము. అని మఱిపిమ్మట భక్త్యానందముల పెల్లు వెల్లువ నెడందంబొంగి గొంతు పారలి కన్నుల వీరువిండ వోటమాటరాక విలిచెను. అంతట నాతనింగాంచి జాలి గొన్నవాఁడై ప్రేమవాక్కుల నావేంకట నగేశుండిట్లని పలికెను.

ఓ రాజా! దుఃఖింపకుము. నాచే నొసంగఁబడిన దివ్యరాజ్యపదము నీకు మున్నే ప్రాప్తమైనది. స్వామి పుష్కరిణీ జలంబులందున నీవుంచిన భక్తి శ్రద్ధల ఫలంబుగ నీవు ప్రకృత రాజ్యంబును, స్వామిత్వంబును బొందఁగలవు. వారు నెఱవేర్చు వ్రత నియమాము పారంబుగ వారికా స్వాధికారంబు చేకూరఁగలదు. ఇందేమియు సందియము లేదు. నెనకటి జీవితంబెట్టిదైన నిటఁజేరిన పిమ్మటనైన నెనుకటి కాని జీవితమున కనుతాపమంది మమము నిర్మలము చేపికొని వడతను దిద్దుకొనని వాని బ్రతుకు వ్యర్థమేయగును. చరిత్ర పవిత్రమైన వారికిఁ బరాధీనత యనునదుండనే యుండదు. నీవును నీరాజ్యమునకుం బొమ్ము. ఆకంటకంబగు రాజ్యంబునుంబొంది, పారిపాలించికొనుము. ఇట్లు బ్రహ్మాది దేవతలెల్లరు వినుచుండంబలికి యాస్వామియంతర్హితుండాయెను.

స్వామి పుష్కరిణి యనువామ మాతీర్థంబునకే యొప్పియుండెను. ఎల్లతీర్థంబుల దివ్యశక్తులు వింది మిడియుండెను. ఎల్లతీర్థంబులకునిది స్వామినియగుటయు స్వామి పుష్కరిణి యగునవి మున్ను భగవంతుండె వచియించెను. ఆహా! యీ పుణ్యతీర్థ

మాహాత్మ్యంబును నేమనిచెప్పంగలము? దీనిం దర్శించిన మాత్రాన వారి వారి పాపములెల్ల నాశమగుంగద. ఇక స్నానమొనర్చిన వారింగూర్చి వేరే చెప్పనేల? మఱియీ తీర్థతీరంబునెయిల్లు కట్టుకొని నివసింపఁగలిగిన వారి భాగ్యమే మహాభాగ్యము, వారే ధన్యులు అనికొనుచు దేవతలెల్లరు నానంద వికసిత హృదయులై వెడలిపోయిరి. ఆ మహారాజు శంఖణుండును, ఆ పవిత్ర తీర్థంబును, విడువలేక విడువలేక, దేవుదర్శనము దలంచికొనుచు నెట్లెట్లో నిజకాంతతో, నమాత్యులతో దేవదేవునవ్యాజ కరుణమనంబునఁ దలఁచి తలఁచి మురియుచు నటనుండి కదలి పర్వత రాజమును దిగి తనదేశమును గూరిచి మెలమెల్లఁ జనియెను.

అట రాజ్యంబు నపహరించిన వైరిరాజు లెల్లరెవరికి వారె యా రాజ్యాధికారమునఁ గాజేయవలెనని కుటిలతనుబూని, యీరాజ్యమంతయు నాబల పరాక్రమములచేతనే పంప్రాప్తమయ్యె, నిది నాకే చెందునని పలుకపాగిరి. నాది నాదియని తమలోఁదాము కలహించి నశించుచుంటయే కాదు, దేశ ప్రజలకును నాశముం గలిగించుచుండిరి. కడకు వారును గలహంబున నేమియుందేల్చికొనఁజాలక విసిగివేసారి, తమలో నొకవిం బ్రభువిగాఁ జేసికొను నేరుపునోరుపు లేక కడకు "ఇది మనయందెవ్వనిదియుంగాదు. ఇది యెవ్వనిదో వానికేచెందుట యెంతయు మేలగును." అని తలపోసి శంఖణభూవరు వెదకితెండని నలువైపులకును దూతలనంపిరి. వారును బోయిపోయి వెదుకపాగిరి. నందొక తెగవారు గోదావరీతీరంబున రాజాంగనుంగొని సంతసంబున ఓరాజా! నమస్కృతులు. దయ చేయుఁడు. మీరాజ్యమును మీకెయిపంగ వారెల్లరును పంపిద్దులై యున్నవారలు. అని పలికిరి. అది వినిన రాజును దేవుని వాక్కులందలంచి కొనుచుఁ దనరాజ్యమునకుం బోయిచేరెను. అట రాజులెల్లరది తెలిసి శంఖణు నెదుర్కొలిచ్చికొనిపోయి రాజ్య పింహాసనంబుననుంచి యభిషేకించి తొంటియట్ల పామంతులై సేవించుచుండిరి. శంఖణనరపాలుండును బోయిన రాజ్యమును వేంకటేశ్వరాను గ్రహంబునమఱలంబొంది విక్కంటకముగఁ బ్రజాను కూలంబుగఁ బాలించుచు దేవునను గ్రహంబును దలంచి కొనుచు హత్తిన బత్తిని సుఖంబుండెను. ఇట్లని మునివరులారా! వింటిరికదా, తీర్థరాజ మాహాత్మ్య మెట్టిదో? యని మాతముని వరుండు మరియు నిట్లు చెప్పదొడంగెను.

ఓం శ్రీ ముకుందాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ అనంతాయ శ్రీ వేంకటేశాయ నమః

వ్యూహలక్ష్మీ మాహాత్మ్యము, తన్మంత్రము

ఉ॥ తల్లివమప్త లోకులకు దైవతమూర్తి దయాప్రపూర్ణ, చం
చల్లవితాక్షి, పద్మిమల చంద్రనిభానన పద్మషండ మ
ధ్యల్లల డోలికా విహరణోద్ధత లాలస మానపాబ్జ, సం
పల్లలితాంగి శార్ఙధర వక్షవిహారిణి, గొల్తునిచ్చలున్

వాయనా! కనుల వక్కటికమలలు వేయుచుండ నిండుచందురుం బోలిన మోము గలిగిన యానల్లనయ్య యిల్లాలు లోకముల కెల్లం దల్లి. యాకలుముల జవరాలు; మహాలక్ష్మి ప్రారబ్ధకర్మల పట్టుకూడ చెఱచి పాపంబుల హరింపంగల పావనురాలు, కోరివ కోర్కులెల్లఁ దీర వెల్లపంపదలు కొల్లలుగ నిచ్చి యనుగ్రహించు పాల్కడలి పట్టి యా మంగళదేవతయె జయ, కీర్తి, లక్ష్మి యనుపేరుల విలసిల్లుచుండును. అందున వ్యూహలక్ష్మి యనవొప్పు వాతల్లి యెంతయు ముద్దరాలు కరుణామయి. ఆయమ్మయె, యవాయావమ్మున, నమగ్రహించి, పావంబులెల్ల హరించి, యైశ్వర్యంబుతెల్ల దయవొసంగఁగలది. ఆయంబమ వశంబు చేపికొని యవాయాపంబున ననుగ్రహంబుం పొందఁగల మంత్రంబిదిగొనుము. వినుము.

ఓమ్ శ్రీ, ఓం నమఃి, పరమలక్ష్మి, విష్ణ వక్షస్థితాయై, శమాయై
ఆశ్రితతారకాయై, నమఃి వహ్నిజాయైనమఃి।

ఈ మంత్ర రాజమెల్ల కోర్కుల నొసంగు వేల్పుజెట్టే, యనియెఱుంగుము. పద్మావవప్రియయు, ద్విభుజయు, వెన్ను పెన్నురమున నెన్నడును నిల్లుకట్టుకొని యున్నయమ్మవిన్నయువగు వాకలుముల జవరాలిని వ్యూహలక్ష్మిని శరణొందుము. ఎల్లవేళల డెందమ్మున వాయమ్మనె నిల్పుము. మఱియెడందను చెడ్డతలంపుల జేర నీయకుము. తులువ పమలకుం దొరకొనకుము. త్రికరణంబులఁ బవిత్రుండవై ప్రవర్తింపుము. లేకున్న మఱియుం బెడిసి కొట్టునుసుమా. యని ఆత్మారామునకు యామంత్రమిచ్చి యామువివరుండు కనుమొఱంగెను; మఱికానరాలేదు.

ఆత్మారాముఁడు వెఱపుగదుర, వింతనందినమనమ్మున సంతోషమ్మును బొందియుఁ దవచేతనైన, తొలివుట్టువునందైన పాపంబులకునై యెంతయు, దుఃఖమ్మునొంది యనుతాపమ్మున దురపిల్లి తనచే నీజన్మమున మఱలనట్టి పాపంబేదియు జరుగకుండ నమగ్రహింపుమనియుఁ దిన్ననితెమ్మనఁ బట్టిపోవనెడందకుఁ గడిందిబలము నిమ్మని యఁ దేవదేవుఁ వేంకటేశు బ్రార్థించుచు మంత్రానుష్ఠానంబునకుం దగినతావును జూచికొన వటనుండి వెడలిపోవుచు నిట్లని చింతింపందొడంగెను. నేనెట్టి పాపినైనను

తొలిజన్మమున నేదోకొంత పున్నెపుకార్యము నాచేనయ్యెనుగాబోలు. దానికి ఫలముగనేకదా యీ మహా పురుషుని దివ్యదర్శనంబు చేకూరెను. ఆ మహాభాగుఁడకారణమగు నక్కటికను నన్నుగ్రహించెను. నేటితో దుఃఖంపు కాళరాత్రికడచెను. శుభోదయముతోచుచున్నది. ఇట్లనుకొనుచుఁ బర్వతంబెక్కి పోయిపోయి, యందందుఱాలనడుమల నుండి జలజలపాఱు సెలయేళ్లంగాంచుచు నొకచోఁదొలి పున్నెంపు ఫలముగా స్వామి పుష్కరిణిని గమగోనెను. దానింజూచినంత నాతం " డిది నన్నుద్ధరింప నాకాశంబున నుండి దిగివచ్చిన మందాకినియ. ఇది నాపాపంబులనెకాదెల్లర పాపంబుల నాశంబొనర్పంగల పుణ్యఖని. నిజముగనిది పాపనాశనియు, బుణ్యప్రదాయినియు నగు విరజానదియేయగును. అవితలంచి అద్దియె తనకునికిగాఁ దగినదని తలంచి, యందయుండి, మంత్రంబును, విధియుక్తముగ జపించుచు వ్యూహలక్ష్మిని, నారాధింప నిశ్చయించెను. అందే నిలిచి, యాశ్రమముం పొనర్చికొని యాతఁడు భక్తిశ్రద్ధలు ముప్పిరిగొన నియమమునఁ దగురీతిని, నియత నిర్మలమనమ్మున స్నానమొనరించి లేచినంతన యేదియో గొప్ప బరువు దిగిపోయినట్టుల యొడలెల్లఁదేలికాయెను. అచ్చటనె యాసనబద్దుండై విధియుక్తముగ మంత్రమున దేవి నారాధించి నిలిచి యా పవిత్రవనముమ వలువైపులఁ దేటిపాఱఁ జూచెను. అందొకచో నాతనికి దేవనిర్మితంబుగఁ దోచుచు నొకదేవాలయము కావనాయెను. ఆయ్యది పిద్దసంపేవ్యంబై యొప్పియుండెను. మనోహరంబులగు పెక్కుగోపురంబులు, మండపంబులు వలరారుచుండెను. అవియెల్ల మేలిమి బంగారమున వినిర్మితములై, నవరత్నములు పొదిగి, కనులకు మిఱుమిట్లు కొలుపుచుండెను. నృత్య వాద్యంబుల డెందంబుల కమందానందంబు గూర్చుచు సురముని పంఘసంసేవితంబై గంధర్వ వగరంబును మించి కన్నుల విందొనరించుచుండెను. ఈ నిర్జనారణ్యంబున వీదివ్యదేవాలయంబేమి? అని నిబ్బరమగు నబ్బురంబునఁ గమంగొనుచు నాతఁడు తనివిసనక దరియంబోయి చూచుకోరికనటుపాగెను. ఆహా! అదియేమి! ఏమిభాగ్యము! వికసిత పుండరీకనయనుండును, శంఖచక్రధరుండును, నవరత్నఖచిత సువర్ణకిరీట మండితమస్తకుండును, సర్వాభరణ భూషిత సుందరశరీరుండును, బీతాంబరుండును వగు శ్రీ వేంకటేశుండు నెదుట నభయహస్తంబునెత్తి పట్టి వరదానంబుల నొసంగనో యనఁ గుండలాభా నంశోభిత వదనంబును గొంచెముగవంచి తన్నేచూచుచు దర్శనంబిచ్చెను. కోటి కందర్ప లావణ్యుండగు నా ప్రభువు చెంగట భూదేవి విరాజిల్లు చుండెను. వెడంద యెడందను పిరి, కలుముల జవరాలువలరారుచుండెను. అంతనాత్మారాముండును నొడలు మఱచియిట్లనెను.

ఓ దేవదేవా! నిన్నాశంకర భగవానుండును, బితామహుండునుం గూడ తెలిపియెన్నం జాలరు. ఎల్లరకుం నీవపరంధాముండవు, నీవ పరమాత్మవు, పరమగతివి, ఈ లోకంబు లెల్లను బుట్టింపను, బెంపను, గిట్టింపను నీవకర్తవు. నీవ మహేశ్వరుండవు" అని ప్రణమిల్లి

లేచి, ప్రభూ! వీవయంతయు నెఱుంగుదువు; నీయెదుట నేనేమికోరుదును? ఏమని విన్నం బ్రార్థింతును? నేఁజేయఁ గలిగినది మనసుంచి నమస్కారమ్ము మాత్రమే. అవి గొంతు తొట్రువడుచుండఁ గన్నుల నానందాశ్రులు తొరంగనట్టే యాదేవుని తెప్పలార్పక చూచుచు నిలిచి - దేవదేవా! జగత్పతీ! దీనరక్షకా శరణు శరణు రక్షింపుము. మనసును ప్రశాంతముగను, సుస్థిరముగ నొనర్పుము. చంచలేంద్రియమ్ముల చంచలతమాన్పుము నదుపుననుండగ ననుగ్రహింపుము. నామనంబెప్పుడును నీయంద నిశ్చలముగనుండ, సదాచరణుడనుగ ననుగ్రహింపుము. అనియట్టి యంజలించి నిలిచెను.

సర్వజ్ఞుండును, నకారణకరుణామయుండును బరాత్పరుండును, నగు శ్రీనివాసుండు వాని మొగ్గ్యంబును నెఱింగి వత్సా! వెఱపును విడువుము. విచారింపకుము. తొల్లివీవలనైన యపరాధంబు లెల్ల క్షమింపంబడియెను. వ్యూహలక్ష్మి నారాధించి నీవు విజముగ నలభ్యంబగు లాభంబును బొందఁగాంచితివి. నీకెడదెగని శుభంబులొడఁ గూడఁగలవు. అవంతైశ్వర్యంబు, నమూల్యంబగు నారోగ్యము నీకు సులభ్యంబగును, దీర్ఘాయువు విలక్షణ జ్ఞానము నీకగును సజ్జనుఁడవై చిరకాలంబీ మహద్భోగంబుల నమభవింపుము. ధర్మ జీవివైభావికిఁ జక్కని బాటవేసికొనుము; పరమపదమందఁగనుము. ఆవిపలుకుచున్న యాదేవునకాతఁడు దండంబువలె నేలంబడి దండములొనరించి లేచి చూచునంత నాదేవుం డంతర్ధాతుండాయెను. మఱికానరాలేదు. అంతనాతఁడిది కలయా, నిక్కమా! మాయయా! మతిభ్రమయా! వీమియో యెఱుంగఁ జాలకున్నాను. అనుకొనుచు దేవునమ గ్రహమువ వంతయు నిక్కమెయగునని నమ్మి యాపర్వతరాజమును డిగ్గి తత్సమీపంబువె నివాసంబుండి, చిరకాల మానవ్రతుఁడెడంద దేవునిలిపికొని ధర్మాను వర్తియగుచు సుఖభోగంబులంబొంది కడపటఁబరమపదముం బొందెను. అనితొల్లి వాల్మీకి మహర్షి వలనవిదియంతయుం జెప్పఁబడెనని సూతుండనెను.

పదువేడు పుణ్యతీర్థంబుల కథనము

వరవాద్రి కథనిమ మానవులకు నమృతపానమే యగును. కావుననే యావైకుంఠాద్రి చరితము మాటిమాటికి వాలకించుటకుఁగోరిక లూరుచుండును. కథాసందర్భమున వింతకుమున్న మీరు కనకాచలమునఁ బదునేడు పుణ్య తీర్థములున్నవని వచించియున్నారు. కావున నోసూతమునివరా! పున్నెములఁ బెంపొందింపఁగల యాపదునేడు పవిత్ర పుణ్యతీర్థంబులయు మాహాత్మ్యం బెట్టిదో మాకుంబూర్తిగ వివరింపఁగలరని కోరుచున్నామమచున్న శౌనకాదులకు సూతుండాదరమ్మునఁ జేరఁబిలిచి యిట్లనెను.

అయ్యలారా! ఈ పుణ్యతీర్థంబుల మాహాత్మ్యంబు సర్వమును బూర్తిగ వివరింప వేరికిని వశమగువదికాదు. ఏదో కొంతకొంత తెలిసినంతవరకుఁ జెప్పంగలంతవరకు

నేవివరింతును. మీరును మనసుంచి యాలకింపుఁడు. ఇంతకుమున్ను మీకుఁ గొంతకొంత 1 స్వామిపుష్కరిణివి గూర్చియుఁ 2.గుమారతీర్థంబును గూర్చియు వచియింపం బడియెఁగదా. ఉన్నవానింగూర్చి నావివరించునదాలింపుడు. ఈ బంగారు కొండ పాదునందు మొదటితావున నొకప్పుడు భూమిం బగుల్చుకొని పరమపావవమగు నీశ్వరలింగమొండు వెలికివచ్చెను. శివకేశవులకుం భేదములేదని, దేవునారాధించి, పొందుటకుఁ బవిత్ర హృదయము, సదాచారము మాత్రమే ప్రధానమని బోధింపనే యుద్భవించిన యాశివలింగమును నెల్లదేవతలటఁ బ్రతిష్టించి పూజలఁ బ్రార్థనలఁ దనియించి వెడలిరి. దానికి ముందెయిలను బగిలించి పవిత్ర జలములూరి నిర్మలంబులై యట తీర్థరాజంబుగఁ దిరమయ్యెను. అయ్యది తొల్లిపాతాలమునఁజిరకాలము కపిల మహాముని యట పాతాలమున నున్న యాపుణ్య తీర్థమును, దివ్యలింగమును సేవించి యనంతమగు మహత్తునంది మహర్షియగుటంజేసి యా లింగమువకుఁ గపిలలింగమనియు, నాతీర్థమువకు, 3.గపిలతీర్థమనియు, ప్రసిద్ధనామంబులు కలిగెను. అయ్యవియే పాతాళమున నుండి యవని నగలించి మానవుల నుద్ధరింపవిటవచ్చి వెలసియున్నవి. ఇచ్చటను వానికా పేరులే యొప్పియుండెను.

అటనుండి కొండమీదికిఁ గొంతదూరము పోయినంత 4. శక్రతీర్థము కాననగును. తొల్లియహల్యా గౌతములవంచించి, యహల్యా సంగమమువకుద్యమించిన శక్రుండు తత్పాప ఫలితంబుగ నందిన ఘోరశాపమ్మునఁ బరితపించి, యాగౌతమువనుగ్రహమున నేయట నాదివ్యశైలమును జేరియాతీర్థమున ముమకలిడి శాపవిముక్తిని పొందెను. కావుననే యది శక్రతీర్థంబని పిలువఁబడుచుండెను. శక్రుడు అనువదియు, వింద్రునికిం గలయొక నామమే.

అటనుండి కొంతముందునకు నడిచిన 5.విష్వక్సేనతీర్థము, పుణ్యవివర్థనము కావనగును. అచ్చటనెవరుణ కుమారుండు విష్వక్సేనుండు దుస్తరంబగు తపంబొనరించి, దుర్లభంబగు సారూప్యంబును, నావైకుంఠుని సేవాధివత్యంబును బొంది ప్రమోదమునొందెను. కావుననే యది విష్వక్సేన తీర్థంబునాఁ బరగెను.

ఆమోఁదమొక్కడఁ గ్రమమున నైదుతీర్థంబులు, గలవు. ఆది దేవుండగు వైకుంఠుని పర్వమర్థంబులు, పర్వపాపహరంబులునగు నాయుధమ్ములయిదును, 6.పాంచ జన్యంబనఁబడు శంఖంబును, 7.సుదర్శన చక్రమును, 8.కౌమోదకినాఁబడు గదయును, 9.నందక ఖడ్గంబును, 10.శార్జమ్మునాఁబరగు చావమ్మును నావొప్పునీయైదు నాయుధంబుల వలననుద్భవిల్లి, దర్శన స్పర్శన పవిత్రకరములగు జలంబులనండి సేవించిన జనులకు శరణంబై రక్షింపఁగలవు. కావుననేయవి పంచాయుధ తీర్థమ్ములన నొప్పెను.

11. అటమండి కొంతదూరము ముందునకు పాగిపోయిన వగ్నికుండము కావనగును. దావం దావంబులాడివవారి పాపములన్నియు వగ్నింబడిన శలభంబులట్ల దగ్ధములగును.

12. దానికింగొంత దవ్వుముందువకుం బోయిన హత్యాదోషంబులను గూడ నాశం బొవర్చి. పున్నెమ్ముంజేకూర్పంగల బ్రహ్మతీర్థంబును దర్శింపనగును.

13. దావిందాటిమోదుగఁ గొద్ది యెడఁగఁబోఁగలిగిన ఋషితీర్థంబనియు, సప్తర్షితీర్థం బనియుఁ బిలువంబడు పవిత్రతీర్థంబు కావనగును. ఒకప్పుడట నెలవుగ నిలిచి యేడ్వురు ముమలు వాతీర్థంబున ముమకలిడి తపమొనర్చి వెన్ను ననుగ్రహముం బొంది పెంపొందిరి.

ధార్తరాష్ట్రులు దుష్టులై మాయాద్యూతంబున వంచించి పాండవుల నడవులకు వెడల వడచిరి. ఎఱుఁగరాని వింత చేష్టలవాఁడగు వావల్లవయ్య బోధింప నాపాండుపుత్రులు యుధిష్ఠిరాదులు పవిత్రనగోత్తమంబును వేంకటాచలమును సేవింపవచ్చిరి. వారా పర్వత రాజంబున క్షేత్రపాలురచే సురక్షితంబై పవిత్రమై యొప్పునొక్క తీర్థంబుదరివి వివాపంబుండి స్నానపానాదులంద తీర్చికొనుచు ధర్మానురక్తులై యొకవత్సరంబు దమకకాలంబు వెళ్లఁబుచ్చిరి. ఆప్పుడొక నాటి రాతిరి ధర్మరాజునకొక యుత్తమ స్వప్నం బాయెను. ఆకలవొక దివ్యపురుషుండు తోచియాతనింగాంచి యిట్లనియెను. మీరిట వీపవిత్రతీర్థంబును వియమిత ధర్మచిత్తులై యొకవత్సరము సేవించినవారైతిరి. కావున మీజన్మ జన్మంబుల పాపంబులెల్ల నాశంబై మీరు పవిత్రులైతిరి. ఆపుణ్యఫలంబుగ రాబోవు యుద్ధంబున మీరు విజయులు కాగలరు. క్రమాగతంబగు రాజ్యంబు మీకుంజేకూరఁగలదు. అదివిన్న రాజట్టలేచెను. .అట్లనెవారు తరువాత రణమున విజయులై రాజ్యమును బొంది సుఖించిరిగదా. ఆది మొదలుగ నాతీర్థరాజము 14. పాండవతీర్థంబనఁ బ్రపిద్ధమాయెను.

ఆట స్వామి పుష్కరిణీ తీర్థమువకుఁ దూర్పుభాగమునఁ జింతామణి గిరివర గవ్వారమున 15. బరాహారము, 16.వలిప్నము, 17.రపాయనము, ననుమూఁడు పవిత్ర పుణ్యతీర్థములు గలవు. ఆవి మాయాతిరోహితములు, కావున వానింగనుంగొనుట చాలా కష్టము. ఎంతటి తలగలవారమనుకొను వారును నావింత తీర్థములఁదెలియఁజాలరు. ఇవి యెల్లదశాధిక ఫలంబులంజేకూర్పం గలవు. వాని మాహాత్మ్యంబు పూర్తిగ వివరింప వావల్లవగునదికాదు. ఆకవకా చలమున నెన్మిదిలోహనులు గలవు. అయ్యవి పుణ్యాత్ములకు మాత్రమే యుగభేదంబుల గనవచ్చుచుండును. ఆ పవిత్రకుధర రాజమున

నింకను నెన్నెన్నియో పావన తీర్థంబులు విరాజిల్లును. వాని నన్నిటింబేర్కొన, వాని మహత్తునునెన్ననేరికిని వశముకాదు. అందునఁగొన్ని కొన్నినేఁ జెప్పెద నాలింపుడు. అందున కృష్ణతీర్థంబొండు విరాజిల్లును. మకరమాసమున రవివాసరమునఁ బుణ్య నక్షత్రయుక్త పౌర్ణమాసిని, ఇంకను బుణ్యతిథుల నాకృష్ణతీర్థమున స్నానమొనరించు వారి పాపములెల్ల నశించవారి పవిత్రవాంఛలెల్లఁదీరును.

ఫల్గునీ తీర్థ మాహాత్మ్యము

ఆనగోత్తమంబున నీశాన్యదిశా భాగంబున ఫల్గునీ తీర్థమొప్పును. ఒకప్పుడా తీర్థతీరంబున సనకాదియోగివరులు సప్తర్షులును తానంబులాడి తపంబులొనరించి తరియించిరి. ఆతీర్థ తటమ్మ్మనని ప్రాచీన కాలమున నరుంధతీదేవి నియమమున, భక్తిశ్రద్ధల స్నానంబులొనరించుచు తపంబుపొనరించెను. ఆ యమతపమునకు నెంతయు, బ్రసన్నురాలై మంగళదేవత శ్రీదేవి ఫాల్గున శుద్ధ పౌర్ణమిని బ్రత్యక్షంబై యనుగ్రహించెను. కోరినవరములిచ్చి తనియించెను. తనకాతల్లి ఫాల్గుణమున నాతీర్థము కడఁబ్రత్యక్షంబగుట నాతీర్థమునకు ఫల్గునీతీర్థమను పేరుకావలయునని యరుంధతి కోరుటనాపె కోరికమేర, కదిమొదలుగ నది ఫల్గునీతీర్థమన నొప్పెను. ఫాల్గున మాసంబునఁ బూర్వఫల్గునీ నక్షత్రయుక్త పూర్ణిమయందు నాఫల్గునీ తీర్థమున భక్తి విశ్వాసములతోఁ బవిత్ర హృదయముతో స్నానమొనరించు వారి యందెంతయుఁ బ్రసన్న చిత్తమునఁ దనివితో వారి కోర్కులనెల్లఁ దీర్చుచు, వారియిండ్ల నెలకొనియుందునని వరంబిచ్చి యాలోకమాతరమాదేవి యరుంధతీదేవి ననుగ్రహించి యంతర్ధానమాయెను. నాడు మొదలుగ మునివరులా తీర్థరాజము తీరముననే యాశ్రమముల నెలకొల్పుకొని నివసింపసాగిరి. ఆసిరి వలన భగవానుఁడు లక్ష్మీపతియునట నివసించును. మనమును నాదేవదేవుని వేంకటేశుని సేవలంజేయుచు నందే నివసింతము అనిపెక్కురు దేవతలుకూడి యాలోచించిరి. వారాస్వామి తీర్థమునకుత్తరమునఁ దీరమునకుం గొద్దిదూరమున తమతమ యాశ్రమముల నెలకొల్పుకొని యందు సుఖముగ నివసింపసాగిరి.

జాబాలి తీర్థమాహాత్మ్యము

ఆఫల్గునీ తీర్థంబున కుత్తర దిశనొక తటాకమొప్పుచుండెను. దాని పశ్చిమ తటమ్మున జాబాలిముని వరుండు తనశిష్యగణములతో నాశ్రమమొనరించికొని సుఖానందములతో నివసించుచుఁ దపశ్చర్యలఁగాలము వెళ్లఁబుచ్చుచుండెను. అది కారణంబుగ నది జాబాలితీర్థంబనఁ బరగెను. మఱియుఁ బెక్కురన్య మహర్షులును నా

సమీపమ్ములనాగిరివరమున నాశ్రమముల వసించుచు నాదేవదేవుదినదివంబు వారాధించి తనియుచుండిరి. మఱియు నెందరోమునివరులా నగరాజమునకు దాద్యా వసించుచు దినదినము వచ్చి గోవిందునర్చించి, మఱల రాగలమని తలంచి మనపచ్చ యుంచిపోవుచుండిరి. మహామభావుఁడు మహాముని యగస్త్యభగవానుఁడట నాశైలతటమ మత్తమపుష్పోద్యానమును నాటి పెంచి యనవరతమందలి వివిధసుగంధిత కుసుమములన నావుండరీకాక్షునర్చించుచుఁ జిరకాలముగ శిష్య సంఘములతో వసించి సంతో పీయూషముం ద్రావితనియుచుండెను.

పురుషోత్తముఁడు శ్రీ వేంకటేశుఁడు శ్రీ భూదేవులతోఁగూడి కృతత్రేతాద్వాపరమూ మూడు యుగముల నింద్రాదులచేతను, రాజుల, మహారాజులచేతను, భక్తజనంబులచేతను పాద్యపజ్జములచేతను, సుసంపన్నములు చేయఁబడిన పలువిధములగు నిత్యోత్సవములచే బూజింపఁబడుచు వారలకు, నర్థిజములకు, వభీష్టములొసఁగి తనియించుచు సమ్మోదితుల వొవరించుచుండెను. ఇఁక కలియుగంబున నో భగవానుఁడు వేంకటాచలమున మెఱుపు తీగెయట్లు, మెఱయుచు, భక్తులఁగోర్కులిచ్చి తనియించుచుఁ బ్రత్యక్షదైవమై యలరారుచుండెను. అనియా మాతముని వరుండు చెప్పియింకను దనియక వినిపిం మత్సాహవడసాగెను. మునులును స్వామిలీలల నింకనింక నాలింపనుత్కం వందియుండిరి.

పవక పవందవ తీర్థమాహాత్మ్యము

యోగాభ్యాసముచే మానవుఁడు వజ్రకాయుడగును. మఱియుఁగాల మృత్యువును గూడ విర్జించి యాచంద్రతారకముగ జీవించియుండును. ఆయోగమున భగవంతు వెడందను మస్థిరముగఁ బట్టి ధ్యానయోగ మందఁగలుగును. దాన పరమపదమొందును. అగుమగు పత్కార్యాచరణములకు విఘ్నములు మెండు. ఇట విట్టి యోగమునకు విఘ్నభయములొదవినచో వేంకటాద్రి మల్లసిల్ల సనకసనందన సరోవరమున స్నానము లొవరించుచు యోగాభ్యాసమునకు దొరకొనిన నిర్విఘ్నమై యోగము సిద్ధినందును. వేంకట వగరాజమునఁ బాపనాశక పుణ్యతీర్థమునకుత్తరమున నర్ధక్రోశ దూరమున నురపెద్దమువి, పంపేవితమగు పవకసనందన తీర్థరాజమురాజిల్లుచున్నది. అది మిక్కిలి గోప్యమై సులభగోచరముకాక యుండును. మార్గ శీర్షమాసమున శుక్లపక్షమున ద్వాదశివి వరుణోదయము వేళ దృఢ సంకల్ప చిత్తుఁడై స్వామి పుష్కరిణీ తీర్థమున స్నాన మాచరింపవలెను. మఱునాఁడు త్రయోదశి మొదలుగఁ బ్రతిదినము నాసనకసనందన తీర్థమున స్నానమాచరించుచుండవలెను. అటుఁ దానమాడి పవిత్రుఁడై దినదినమును

శ్రీమద్వేంకట నగాధినాథుని భగవంతుని శ్రీమదష్టాక్షరీ మంత్రమును ప్రణవయుక్తముగఁ బదివేల మాఱులు జపించుచుండవలెను. అటుపిమ్మట యోగాభ్యాసము వొనరించిన నిర్విఘ్నముగ పంపిద్దినందును.

ఓం శ్రీ వేంకటేశాయ నమః
ఓం నమః శ్రీ వేంకటేశాయ

కాయరసాయన తీర్థ మాహాత్మ్యము

ఆ సనకసనందన పుణ్యతీర్థమునకు దగ్గరగా గుహ్యాతి గుహ్యమై కాయరసాయన తీర్థమలరారుచున్నది. తజ్జలములఁ ద్రాగినంత మాత్రమున, తక్షణమున, శరీరము పవిత్రమగును. కావలయునన్నఁ బరీక్షార్థమొక పండుటాకు నాజలముల జారవిడిచి చూచునది. అప్పటికప్పుడె యది శ్యామలమై, సుందరమై యొప్పును. వనకాదులచే నాతీర్థము పాషాణపిహితమై యున్నది. మహాత్ములగు పుణ్యమతులకది కావచ్చును. ఏవిధముచేనైనను దానింగాంచి సేవించియె బుద్ధిమంతుఁడు దేహమును సుద్ధ మొనర్చికొని యెల్లపుడు నావేంకటేశునికిఁ గైంకర్యముంజేయు చుండవలెను. శేషరూపియగు భగవంతుని సేవయే మానవజీవితమునకుఁ బరమావధి. మానవసేవయే మాధవసేవ; భగవదారాధన, అదియెటిఁగి యాచరించిన వాఁడె మానవుఁడు పేవావిహీనుఁడగు మానవుఁడు స్వామిద్రోహి, భగవద్రోహియగును. ఇందున తిలమాత్రమేని సందియములేదు. కావున బుధుఁడగువాఁడు నిత్యనైమిత్తిక కర్మలను దైవార్పితముగఁ బవిత్రముగఁ దప్పకచేయవలెను. అదియే భగవంతుఁడు తనపూజగ గ్రహించియమగ్రహించును. శాస్త్ర విరుద్ధములును, నిందితములును గాని పవిత్ర కర్తవ్యముల సేవాకర్మల నితరములను జేయుచుండఁదగును. శరీరధారణము, భోగభాగ్యములు, జ్ఞానవిజ్ఞానములు, బల పామర్థ్యములు, క్షేత్రగృహారామములు, ధన ధాన్యములు మొదలగు వానినింకను జేకూర్చుకొనుటకై యెన్నెన్ని సాధనసంపత్తులు కలవో వానినెల్ల మానవుఁడు వినశ్వరములని యెటిఁగి, యెంచి, భగవదర్పితము గావించి బుద్ధిమంతుఁడుగ జీవితముఁ బవిత్రముగఁ గొనసాగింపవలెను.

షట్తీర్థ మాహాత్మ్యము

కుమారధారికా మాహాత్మ్యము:- ఇది వరాహ దేవుడు భూమాతకుంజెప్పెను. ఓదేవీ! ఆయారుపుణ్యతీర్థముల దగు కాలముల స్నానాదికము లొనర్చు దానిఫలమును, బాపవినాశమును జెప్పెదఁ జెవి యొగ్గినుము. ఈ పర్వత రాజమునఁ గలలోకపావని

కుమారధారికా పవిత్ర తీర్థ తీరమువఁ బర్వతరాజకుమారీకుమారుఁడు అగ్నిసూనుఁడు కార్తికేయుఁడు విజపత్నివి దేవసేనంగూడి యుండి, నిరంతరంబు, తానంబులఁ దనియుచు శ్రీనివాస సమర్చనములు సేవరించుచు ముదమందుచుండును. దాననయది కుమారధార యనవొప్పారుచుండును. దానవున్నెంపు వీరముల మీనమాసమున, అనఁగుంభరాశిని రవియున్న తరిని రవివాసరములందును, పరమ పవిత్రమగు మహపూర్ణిమయందున, మహానక్షత్రయుక్త దినమున మధ్యాహ్నకాలమునను స్నానము లొనర్చునతనికిం గలుగు ఫలమమోఘము, నవంతము. ఓ జగద్ధాత్రీ! వినుము. గంగాది పవిత్ర తీర్థములందెల్ల నియమ పూర్వకముగఁ బండ్రెండు వత్సరముల విరళముగ స్నానాదులొనరించి నియమ నిష్ఠలమండు వాని కెట్టిఫలముచేకూరునో యదియెల్ల నీపవిత్ర తీర్థమున నాయా పుణ్యకాలముల నిర్మలమవమున నొక్కపరిమునిగి శ్రీహరిందలంచి మ్రొక్కినంతన పొందుము: రాజ సూయయజ్ఞ ఫలమువొందును. వంశాభివృద్ధియగును; ఆజన్మమునసే మోక్షప్రాప్తియగును. అట యథాశక్తివర్చించి సదక్షిణముగ నన్నదానంబొనరించు వానికి నంతకుమిన్నగ పుణ్యఫలమబ్బును.

తుంబుతీర్థ మాహాత్మ్యము:- ఓధరారామా! మీనమాసమున అన మీనరాసిని రవి యున్నతరిని పున్నమి తిథిని, ఉత్తరఫల్గునీ నక్షత్రయుక్త చతుర్థకాలమున అన అపరాహ్నమునను, ఆగిరి రాజమునంగల తుంబుతీర్థమున నభిస్నాతులగువారికి, బునర్గర్భ వాసముండదు: అన మఱిజన్మముండదు. ముక్తింబొంది తరింతురు. ఆకాలమునసెల్ల తీర్థములు వచ్చి యాతుంబుతీర్థమువం జేరునుసుమా.

ఆకాశగంగా మాహాత్మ్యము:- సూర్యభగవానుఁడు మేషరాశి నలరుచుండి యన మేషమాసమున చిత్తా నక్షత్రమున నొప్పు పుణ్యకాలమున, పౌర్ణమాసిని, ప్రాతఃకాలమునసెల్ల తీర్థములు వచ్చి యాకాశగంగంజేరును. ఆయావేళల నాకాశగంగా నరిత్తున స్నానముసేవరించు వాతనికి మోక్షము కరతలామలకమేయగును. అట సువర్ణాది దానములాచరితములయి యవంతఫలమొసఁగును.

పాండవతీర్థము : ఓ రత్నగర్భా! సూర్యుఁడు వృషభరాశినున్న తఱిని వైశాఖమాసమున, భౌమమన్వితకృష్ణపక్షమునసేని, శుక్లపక్షమునసేని, ద్వాదశి తిథియందున, ఆదివారమున, సంగమకాలమున, వాతీర్థమునసెల్ల పావనతీర్థములు వచ్చిచేరును. కావున నాయావేళల వాపాండవతీర్థమున మునుకలిడు వావ్యక్తియీలోకమున నెన్నడుమ దుఃఖమందఁడు పరలోకమునను వనంతసుఖానంద లాభములొందును. గోదానాదులొసరించు వారికి జనమరణ బంధములు పాసి ముక్తిచేఁబడును.

పాపనాశతీర్థమాహాత్మ్యము:- ఓ మహాభాగా! ఏతద్భూధరేంద్ర శిఖరస్థ పావన పాపనాశన తీర్థరాజమున పుష్యమాసమునందు, శుక్లపక్షమునను బహుళపక్షమునను, పుష్యమితోఁగాని హస్తా నక్షత్రముతోఁ గాని కూడియున్న ఆదివారమునను, సప్తమి తిథిని, ఆశ్వయుజ మాసమున శుక్లపక్షమున భానువాసరమునను, ఉత్తరాషాఢ యుక్తసప్తమిని, ఉత్తరాభాద్ర తోడి ద్వాదశిని నియమమున స్నానము పొనరించు నాపుణ్యజీవికోటి జన్మలపాపములను బాసి పవిత్రుఁడై ముక్తుఁడు కాఁగలఁడు. అట విధిపూర్వకముగ స్నానములొనరించు శాలగ్రామ శిలాదానమొనరించిన వారి కాజన్మముననేకాదనేక జన్మలం జేసిన పాపములును హరించి ముక్తి సంప్రాప్తమగును.

దైవతీర్థ మాహాత్మ్యము:- ఓ దేవీ! ఆలింపుము. అనంతమను నాయద్రిరాజమున మదీయమగు దివ్యాలయమునకు వాయువ్య దిశనున్నత శిఖర గహ్వారమున రహస్యాతి రహస్యమగు దైవతీర్థమన నొప్పు సుందర తమ తటాకమొండొప్పుచుండును. అందున మునుకలిడఁదగు పున్నెపువేళల నుడువుచున్నాఁడ నాలింపుము - పుష్యమి కడచిపోయిన గురువారముననో, శ్రవణానక్షత్రయుక్త సోమవారముననో, స్నానములొనరించు వారికిం గలుగు ఫలమనంతము. అది వివరముగఁ జెప్పుచున్నాఁడను. మనముంచి యాలింపుము. తెలిసియో తెలియకయో యేరీతిగఁజేసినవైనను నెల్లపాపములు నీ పవిత్ర దైవతీర్థమున స్నానమాచరించినంత సమసిపోవును, పున్నెము పెంపుగాంచును. ఆపుణ్యతీర్థమున స్నానమాచరించినంతనె దీర్ఘాయువును, నైశ్వర్యోన్నతియుఁ బుత్రపౌత్రాభివృద్ధియు, బంధుమిత్ర సమృద్ధియు నొందును, కడపట స్వర్గలోకమును బొంది చంద్రలోకమున సమున్నతినందును. అచటఁ బవిత్రదినమున నన్నదానమొనర్చువాడు. అఖండాన్న దాతయగు వాని పుణ్యఫలమును బొందఁగమను. ఓ వసుమతీ నీకునేనతి గుహ్యాతను విషయముల నెఱుంగంజెప్పితినిసుమా. అన్న విన్నయాపద్వీలలనామణి యెంతయుఁ బ్రున్న మనంబున నాభూవరాహమూర్తిం దీయతీయని పలుకుల విట్లని ప్రస్తుతించెను.

హే వరాహవదనా! దేవాధిదేవా! అచ్యుతా! అనంతా, భగవంతా! క్షీరసాగర సదృశ శరీరాభా! వజ్రశృంగా! మహాభుజా! ప్రభువరా! మీకివే వందనములు. ఓదివ్య స్వరూపా! విష్ణుదేవా! మహాసముద్రాగాధ జలముల మునిఁగి పడియున్న నన్నుఁ గల్పాదిని నుద్ధరించి పాలించితిరి. మీయనుగ్రహముననే, వేవేల బాహువుల నుద్ధరింపబడినే నీజగతీతలమును బట్టియున్నాను. భారముంబూని భరించుచున్నాను. నానావిధ దివ్యాభూషణ భూషితా, యజ్ఞసూత్రవిరాజితా! అరుణారుణాంబరధరా! రత్నరంజితగాత్రా! ఉద్యద్భాను ప్రతీకాశ పాదపద్మా! నమోవాకములు. బాలచంద్రవంకనుబోలు, సుతీక్షణమై ప్రకాశ వంతమగు దంష్ట్రాగ్రముల నొప్పునోసామీ కైమోడ్పులు! దివ్యచందన పరిలిప్తాంగా, మహాంగా

తప్తకాంచన కుండలమండితా, మహాబల పరాక్రమా! ఇంద్రనీలమణిజటిత సుశోభిత సువర్ణ మయాంగ దాలంకృతాంగా, వజ్రదంష్ట్రాగ్ర వినిర్భిన్న మహాబల విపక్ష హిరణ్యాక్షా! మహాదక్షా, నీకివే వేవేలుదండ ప్రణామములు. వికసిత విశాల పుండరీకనయనా! ఆతామ్రాక్షా, పామస్వనమనోహరా, వేదాంత భూషణా, వేదాంత వేద్యా సర్వాత్మా, సర్వేశ్వరా, విచిత్ర విక్రమవిరాజితా, వందనములు. హరిహిరణ్య గర్భాదివందితా, ఆదిదేవా, సర్వవిద్యా మయాకారా, సర్వజ్ఞా, సర్వభూతహితవ్రతా, శబ్దాతీతా! నమస్కృతులు. ఆనంద విగ్రహా; అనంతా, కాలకాలా, కమనీయాకారా, ప్రణతులు; వేవేలువినతులు. అనిప్రస్తుతులు పొనరించుచు నాభూమాతయూ దేవదేవు పాదపద్మముల కొఱగి దండ ప్రణామము లొనరింపసాగెను. వరాహ దేవుండామెను నిజకేరంబులఁ బట్టి యెత్తి, హృదయమునకు హత్తుకొనెను. మూర్దమాఘ్రాణించి వామాంకమున నుపవసింపఁజేసెను. అంతలోనన సంకల్ప మాత్రమునఁ దన్నుంజేరిన గరుటామంతుమూపున ధరణీ తరుణీ ద్వితీయుండై యధిరోహించి, నారదాది మునివరులు దేవవరులు సంకీర్తనము లొనరించుచుండ వృషభాచలముంగూర్చి పోయెను. అటలోకపూజితమగు స్వామి పుష్కరిణీ పశ్చిమతీరమున నిల్చి బ్రహ్మాతుల్యులగు మహాత్ములచే మునివరులచే, వైఖానసులచే నిరతంబుఁ బూజింపంబడుచునుండెను.

కమలాతటాక మాహాత్మ్యము

తొల్లితొండ మానుఁడను రాకుమారుడు లక్ష్మీమాతను, కమలాలయ నారాధించి యెన్నియేని వరములందెను. అట్లుదేవినుండి వరములంది ముందునకు సాగిపోయి కమలాతటాకము దరి శుకమున్యాశ్రమమును జేరి యాతపోధనునకు నమస్కరించి పూజించివిలిచెను. మునియుఁబ్రసన్న చిత్తుఁడై యుంటగ్రహించిన, యారాజాకమలా నామకతటాకము యొక్క మాహాత్మ్యము దనకు వివరముగఁజెప్పుండని వారింగోరెను. దాని కామునివరుండిట్లని చెప్పందొడంగెను.

తొల్లి దూర్వాసుఁడు కోపమ్మున శాపంబీయగా నాతపోధను భక్తుంగించపఱుచుట కిచ్చగింపక యాకలుములజవరాలు, కేశవునిల్లాలు పతిదేవునితో వెన్నునితో వైకుంఠమును వీడివచ్చి బంగరుతామర పూలనొప్పు వీకొలనుంజేరినిలిచి యిటఁ బెక్కువర్షంబులు తవంబొవరించుచు నుండిపోయెను. అట నింద్రాదులు వేల్పులు వైకుంఠమునఁ జిరకాలముగఁ బద్మాలయయు, బద్మాక్షుఁడును లేకుంటకుఁ జింతించి, యన్వేషించి, యిటఁ గమలాక్షుతోఁ గూడియున్న లోకమాతను గమలాలయను గాంచి యానందోత్పుల్లనేత్రులై యాదేవీ దేవులకు లోకపితలకు నమస్కరించి నిలిచిరి. మఱియు వారప్పుడు హరిప్రియను గమలను కలుములతల్లిని యిట్లని స్తుతులొనరించిరి.

దేవతలొనరించిన లక్ష్మీమాతృస్తుతి

ఉ॥ శ్రీలలనా శిరోమణికిఁ జెల్వగుతమ్మివసించు నమ్మకున్
మేలిమి బంగరున్దెగడు మేనిహొరంగుల మించు లచ్చికిన్
జాలికనుంగవంగనుచుఁ జక్కగ బత్తులఁ బ్రోచుతల్లికే
వేళను భక్తి మీఱగను వేడి, పొనర్తము వందనమ్ములన్

కం॥ కమలాలయకును మ్రొ క్కులు
కమలాక్షికిఁగై మొగుపులు కమలకు వినతుల్
కమలాననకును జేజే
ల్గమలాంఘ్రికి వందనములు కడలి తనయకున్

చ॥ కలుములతోయజాక్షికిని, గంజదళాక్షుని డెందమిల్లుగా
నిలిచిన, లోకముల్గరుణ నిచ్చలు నేలెడి, తమ్మియింటితొ
య్యలికిని, జాలిచూపుల మహామతికి న్సిరికమ్మయమ్మకం
జలిఘటియించి మ్రొక్కెదము జాబిలి యక్కకులోక మాతకున్

మానిని:- దండము లక్ష్మికిఁ దామరసాక్షికి
దండము విష్ణుతలోదరికిన్
దండముకల్మల తన్వికి, భక్తులఁ
దన్పు దయామతి కిందిరకున్
దండము పద్మకు, దండముశ్రీకిని
దండము మంగళ దేవతకున్,
దండములోకము తల్లికి, దర్పకు
తల్లికి మాకు రమామణికిన్

రమణకవృత్తము: నలువ జననికిని నలినసదనకును
నగధర సతికిని నతులు సదా
జలనిధి తనయకు జలజనయనకును
సరసిజ ముఖికిని శతవినతుల్
కలుముల పడతికిఁగనికరమున మముఁ
గనిమనుచు సిరికిఁ గయిమొగుపుల్
అలరుల విలుతున కలరెడి జననికి
నవవరతము నివె యభి వినతుల్ -

కం॥ హరియురమున శ్రీవత్సము
దరిఁజింతామణికిఁ బిరుదఁ దనరెడి యమ్మా
కరివరదువి కనకాంగీ!
వెరవున మమ్మేలు మమ్మ విదితశరణ్యా

పీ॥ దండమొక్కటి నీకు దైత్యారిదయితరో
దండమురెండు వేదండ గమన
మూఁడు దండములు కల్మిలనిచ్చు నమ్మరో
దండముల్నాల్గు పద్మాలయస్థ
అయిదు దండంబులో యమరేంద్ర పూజిత
పదియు దండంబులు పద్మనయన
దండముల్పది పదుల్తరళాయ తేక్షణ
వేయిదండంబులు ప్రేమ హృదయ

తే॥ లక్షదండముల్కరుణా కటాక్ష వీక్ష
ఎన్నియెన్నియొ దండములివిగొ తల్లి
పుండరీకాక్షు కైదండపూనివచ్చి
కనికరమ్మున మమ్మేలు కమలనయన.

కం॥ పద్మానన, పద్మాసన
పద్మనయన పద్మహస్త పద్మాంప్రియునౌ
పద్మావసమగన్నమ్మను
బద్మనయను పతిఁగొలుతుము పద్మనుసతమున్

తే॥ మంగళంబబ్ధి కన్యకు మాకు శ్రీకి
మంగళము వెన్న వన్ననకుంగమలకు
మంగళములోక జననికి, మంగళమ్ము
పద్మకుందల్లి తల్లికి భార్గవికిని

ఇట్లు విబుధ వరులెల్లరును బరిపరివిధములఁ బ్రార్థించుచుండఁ బ్రసన్నురాలై భార్గవిక్షీరపాగర కన్యక వారికి వైకుంఠునితోఁ గూడివచ్చి దర్శనంబిచ్చి యిట్లనియెను.

ఓ సుమనసులారా! దివౌకసులారా! ధర్మశూన్యుల, సత్యదూరుల, సురవైరుల రాక్షసుల నెల్లర సంహరించి విజయులై మీరు మీమీనెలవులకు నేగుదురుగాత. స్థానహీనులు స్థానభ్రష్టులునగు మానవులెవ్వరీ త్రిదశవరకృత స్తోత్రంబున నన్నుం గీర్తింతురో వారును వారి వారి వదవుల స్థానంబులు నొందుదురు. భూమింగల

మానవులుగాని స్వర్గవాసులు త్రిదశులుగాని యీగీర్వాణకృత స్తోత్రంబుతో, నఖండ బిల్వపత్రములతో నన్నేరు పూజింతురో వారు ధర్మార్థకామములఁ బూర్ణులైతుదను మోక్షముంబొందుదురు. ఈతామర కొలకును, కమలా తటాకమును, జేరి యేరువేల్పులుగాని నరులుగాని యెవ్వరుగాని స్నానములొనరింతురో, యీ స్తోత్రముచే విష్ణువల్లభను నన్నుంబూజింతురో వారు సిరిసంపదలనంది దీర్ఘాయువులై, మేటి విద్యావినయ సంపన్నులై, విరాజిల్లుదురు. తేజోవంతులై, పుత్రపౌత్రాభివృద్ధిని, వంశోన్నతిని బొంది సుఖింతురు. ఇట్లా మాత పెక్కువిధంబుల వరంబులొసఁగి విష్ణు భగవానునితో గరుడా రూఢయై వైకుంఠమునకుంబయనమై పోయిచేరెను. ఇట్లనిశుకుండు మఱియు నిట్లనియెను. ఓరాకుమారా! ఈ పద్మసరోవరముం గీర్తించిన స్నానమొనరించిన రాజులకును నధికైశ్వర్యంబు లొనగూడును. నీవునునిందున స్నానమొనరించి పొమ్మన నాతఁడందున మున్కలిడి పవిత్రుఁడై మునివరునకు నమస్కరించి సెలవుతీసికొని నిజతురఁగమధిరోహించి, తనపురమునకు వెడలిపోయెను. తొండమానుఁడును రాజై ప్రజామంజికముగఁ బరిపాలన సాగించుచుండెను.

అప్తితీర్థ మాహాత్మ్యము

ఇట్లా తొండమానుడు రాజ్యపాలనము సాగించుచుండ నొక సంవత్సరమునఁ గార్తీక మాసమున వసిష్ఠ గోత్రోద్భవుడగు వీరశర్మయను నొకవిప్రవరుఁడు మృతినొందిన తవ పితృదేవుని యస్తులం, గొనిపోయి గంగంగలిపి పుణ్యతీర్థంబుల స్నానంబులొనరించిరాఁ గోరిక కలవాడై రాఘవుఁడను నొకపుత్రుని, లక్ష్మియనుపేర నొప్పు గర్భవతిని, తనభార్యను, పతివ్రతను తనవెంటఁగొని పయనమాయెను. పోవుచుఁ బోవుచు నిండుచూలాలగు దనభార్య నడిచి పయనము చేయలేకుండుటంగాంచి యెంతయుఁ జింతించెను మార్గవశంబున, దైవయోగమున జాతుర్వర్ణ్య జనాకీర్ణంబగు తొండమాను నగరంబును చేరెను. తొండమాను కీర్తినత డంతంత వినియుంట నాపట్టణమున నొకయెడ విడిసి భార్యను బుత్రుని నటనుంచి తానొక్కరుడుఁ రాజదర్శనమునకు నేతెంచెను. ద్వారపాలురచే నాతనియాగమనము విన్నరాజు వానిలోనికిం బిలిపించి సింహాసనమునకుం జెంగట నొక యాపవమున వేదవేద్యులగు విప్రజన మధ్యంబున, బండితజనాకీర్ణంబగు నాసభా మధ్యమున గూర్చుండఁజేసి, ఓ ద్విజోత్తమా! మీరాకకుంగారణమేమి? మీకైనేనేమి యివర్పంగలను? సాదరమున జెప్పుండనెను. అదివిన్న యావిప్రోత్తము డెంతయు ముదమంది రాజును నాశీర్వాదములతో విశేషస్తుతులొనరించి యిట్లనియెను. ఓ నృపవరా! వలుదెసల నెల్లజనములు కీర్తింపనీకీర్తి నాలించినేనిట నీకడకు వచ్చితిని. ఓ నృపవరా! మాజనకులు కాలసంప్రాప్తినందిరి. వారి యస్తినిచయము కొనిపోయి గంగా నిమజ్జనం

బొనరింప గృతనిశ్చయుఁడనై కాశికిం బయలుదేరితిని. నాభార్య గర్భవతి. పుత్రుండు పంచాబ్దంబులవాఁడు. అంతదనుక నడచినానిసమర్థులు కాకయున్నవారు. నానుమే దిరిగివచ్చువంత దనుకవారినిట మీకడనుంచి పోనెంచితిని. ప్రజానుదిక్కా, ఓ బ్రాహ్మణ జవప్రియా! వారిందండ్రివలె రక్షింపనర్హుండవు. ఆమెనెటులును నీవుదు నాతో తీసుకొని పోఁజాలను. నామె దండ్రి వలె రక్షింపనర్హుండవు. పతివ్రతలగు స్త్రీలకుఁ బతిగృహమువలె యుండవలయును. అటుకాని నాడు నామయింటనో, మేన మామఁగుంటనో యుండనగును. అటుకానిచోబిత్పగృహమున, రక్షణమున నుండఁదగుఁ, గాదెందును ఆవకాశము లేనినాడు ప్రజాపతియగుట రాజగృహమునఁ బరిక్షణముఁ నుండఁదగును వనితలకు నల్గురు తండ్రులుగానెన్నఁదగినవారనుట సువిదితముగా. వారిని రక్షింపు భారము మీయదియ. తీర్థయాత్రలఁబూర్తి చేసికొని గంగాస్నాన మాచరించి యిప్పు డిమజ్జనంబొనరించి తిరిగి వచ్చి యామెను గొనిపోదును. అంతనరకు నామెనిట సద్బ్రహ్మణ నుంచికాపాడునది. పుణ్యశాలినియుఁ బవిత్రశీలయు బతివ్రతయునగు నామెయు నిటశాంతముగఁ గాలమువెళ్లఁబుచ్చఁగలదు. అన నారాజు నల్లడుని యాజన్నిగట్టునెంతయు నాదరించి వాని పయనమునకుం జాల దనమిచ్చిపోయిరమ్మనెను.

ఆ వీరశర్మయు భార్యాపుత్రులకడకుం బోయి వారిం, రాజనగరంబునఁ జేర్చి తాము కాశికింబోయి పుణ్యభాగీరథిని మునుకలిడివత్తుననియు నంతదనుక వారినట రాజాశ్రయమున నుండుడనియుఁ బలికెను. దానికా వనితా రత్నము కన్నులనీరు గ్రుక్కుచు స్వామీ గంగము స్నానమాడి విశ్వేశ్వరదేవు నర్చించి తొందరగ రావలయునని పదముల వ్రాలెను. భూసురుఁడును పత్నినిపట్టియెత్తి యిట్లనె. తొందరగనె తిరిగివత్తును విచారింపకుము, పుత్రుని బెంగగొనకుండఁజూచికొనుము; అనియోదార్చుచు నేడ్చుకొడుకుంగౌగిటంజేర్చి యూరార్చి వారు తనపోవువైపునకే బాష్ప సందిగ్ధలో చమలగుచుఁగమచుండ వెట్టెట్టోవారి విడిచి ముందునకుంగాళ్లు పాగకయె సాగిపోయెను. పతివెడలిన పిమ్మట బ్రాహ్మణపత్నియు గనులనీరు తుడిచికొని కన్న కుమరు కన్నులందుడుచుచు రాజపత్నికడకుం బోయెను. ఆ పిమ్మటనంతిపురిం జేరినరాజు పాటుతంగాంచి లోకమున మానవులు పలుతెఱఁగులవారు. ఈ బ్రాహ్మణకాంతను యత్నమునంగాపాడి యాజన్నిగట్టువకుం జేర్చుటయే మనధర్మము, అనిపలుతెరంగుల యోచించి యామాతా సుతుల యునికికిం బ్రత్యేకముగ నొక సుందరభవనము నెల్ల మతులతో నిర్మించి యందుండ నియోగించెను. వారి కారెన్మిది మాసముల దనుక కావలసిన ధాన్యములు, పప్పులు మొదలగు నెల్ల సంభారములు, పాయిమోదికి,బొయి క్రిందికిఁగట్టను బెట్టను వలయు సామగ్రి యంతయు, నిదికొఱతయునునది లేకుండగ, విడికావలయువని యడుగ వసరము లేకుండగవన్నియు నాయింట సర్వసమృద్ధిగ నుండఁజేసెను. అటు రాజాజ్ఞచే బోతుటీగకేని బోవీలు లేకుండెను.

బొనరింప గృతనిశ్చయుఁడనై కాశికిం బయలుదేరితిని. నాభార్య గర్భవతి. పుత్రుండు పంచాబ్దంబులవాఁడు. అంతదనుక నడచిరానిసమర్థులు కాకయున్నవారు. నానుమే దిరిగివచ్చువంత దనుకవారినిట మీకడనుంచి పోనెంచితిని. ప్రజానురక్తా, ఓ బ్రాహ్మణ జనప్రియా! వారిందండ్రివలె రక్షింపనర్హుండవు. ఆమెనెటులును నిప్పుడు నాతో తీసుకొని పోఁజాలను. నామె దండ్రి వలె రక్షింపనర్హుండవు. పతివ్రతలగు స్త్రీలకుఁ బతిగృహమువలె యుండవలయును. అటుకాని వాడు నామయింటనో, మేనమామయింటనో యుండనగును. అటుకానిచోఁబిత్రృగృహమున, రక్షణమున నుండఁదగుఁ, దానెందును అవకాశము లేనినాడు ప్రజాపతియగుట రాజగృహమున రక్షణమున నుండఁదగును వనితలకు నల్గురు తండ్రులుగానెన్నఁదగినవారనుట సువిదితముగా. వారిని రక్షించు భారము మీయదియ. తీర్థయాత్రలఁజూచి చేసికొని గంగాస్నాన మాచరించి యిప్పు డిమజ్జనంబొనరించి తిరిగి వచ్చి యామెను గొనిపోదును. అంతనరకు నామెనిట సద్బ్రహ్మణునం నుంచికాపాడునది. పుణ్యశాలినియుఁ బవిత్రశీలయుఁ బతివ్రతయునగు నామెయు నిటశాంతముగఁ గాలమువెళ్లఁబుచ్చుఁగలదు. అన నారాజు వల్లెయని యాజన్నిగట్టునెంతయు నాదరించి వాని పయనమునకుం జాల ధనమిచ్చిపోయిరమ్మనెను.

ఆ వీరశర్మయు భార్యాపుత్రులకడకుం బోయి వారిం రాజనగరంబునఁ జేర్చి తాము కాశికింబోయి పుణ్యభాగీరథిని మునుకలిడివత్తుననియు నంతదనుక వారినట రాజాశ్రయమున నుండుడనియుఁ బలికెను. దానికా వనితా రత్నము కన్నులనీరు గ్రుక్కుచు స్వామీ గంగమ స్నానమాడి విశ్వేశ్వరదేవు నర్చించి తొందరగ రావలయునని పదముల వ్రాలెను. భూసురుఁడును పత్నినిపట్టియెత్తి యిట్లనె. తొందరగనె తిరిగివత్తును విచారింపకుము, పుత్రుని బెంగగొనకుండఁజూచికొనుము; అనియోదార్చుచు నేడ్చుకొడుకుంగౌగిటంజేర్చి యూరార్చి వారు తనపోవువైపునకే బాష్ప సందిగ్ధలో చములగుచుఁగమచుండ నెట్టెట్టోవారి విడిచి ముందునకుంగాళ్లు పాగకయె సాగిపోయెను. పతివెడలిన పిమ్మట బ్రాహ్మణపత్నియు గనులనీరు తుడిచికొని కన్న కుమరు కన్నులందుడుచుచు రాజపత్నికడకుం బోయెను. ఆ పిమ్మటనంతిపురిం జేరినరాజు పాటుతంగాంచి లోకమున మానవులు పలుతెఱఁగులవారు. ఈ బ్రాహ్మణకాంతను యత్నమునంగాపాడి యాజన్నిగట్టునకుం జేర్చుటయే మనధర్మము, అనిపలుతెరంగుల యోచించి యామాతా సుతుల యునికికిం బ్రత్యేకముగ నొక సుందరభవనము నెల్ల మతులతో నిర్మించి యందుండ నియోగించెను. వారి కారెన్మిది మాసముల దనుక కావలసిన ధాన్యములు, పప్పులు మొదలగు నెల్ల సంభారములు, పాయిమోదికి, బొయి క్రిందికిఁగట్టము బెట్టము వలయు సామగ్రి యంతయు, నిదికొఱతయనునది లేకుండగ, నిదికావలయువని యడుగ నవసరము లేకుండగనన్నియు నాయింట సర్వసమృద్ధిగ నుండఁజేసెను. అటు రాజాజ్ఞచే బోతుటీగకేని బోపీలు లేకుండెను.

వాఁబావవయ్యను గూరుచుండఁ బెట్టి, యిట్లని పలుకసాగెను. ఓ ధరణీసురవరా! తొందర పడకుము; మనసును జిక్కఁబట్టుకొనుము. పుత్రునకై పొగులకుము; భయముడుగుము. వీవనితారత్నము క్షేమముగఁ బుత్రికంబ్రసవించినది; కుమారీ కుమారులతో సుఖమున్నది. ధరామరవరా! యిటు విమము. గడచిన శుక్రవారము నుండి శేషశైలవాసునకు వేంకటేశునకు నభిషేకములు జరుగుచుండెను. ఆ పుణ్యకార్యములను గాంచ నిచటి మాయెడంగల పుణ్యాంగనలెల్లను వెడలినారు. వారలతో నీపత్నియు నాపున్నెముంగనఁ బుత్రీపుత్రులతో వేంకటగిరికిం బోయియున్నది. నేడో, రేపటెల్లటనో నీయంతికమునకు వారు రాగలారు. ఆనుచు నాతవి మారటఁబెట్టి యేకాంతమున రాజు పుత్రకుంగని యిట్లనియెను నాయనా! తొందరపడకుము. ధృడమతి నా బ్రాహ్మణి గృహమ్మునకుం బొమ్ము. ఆ బ్రాహ్మణిం గమంగొనుము. ఆయమను సంతానముతో వేగమ యిటకుం దోడ్కొనిరమ్ము; పొమ్ము, తడయకుమనెను. జనకు నాజ్ఞఁజొప్పున నాతఁడును వేవేగము నాగీమునకు వచ్చిలోనంజొచ్చి యెందును వారింగానక యొకయెడ వారి యష్టిపంజరములంగని యట్టె నిర్విణ్ణుఁడాయెను.

ఆ బ్రాహ్మణి యాయింట మన్నంతదనుక తిని కాలము వెళ్లఁబుచ్చెను. పంచారములన్నియు సమాప్తముగా దినఁదిండిలేక మలమలమాడెను. అభిమానవతియు, శీలవతియువగు నామె తవయున్న యింటిగడప దాటి బయటీకిఁబోలేదు. కడకామె పుత్రుడు మలమలమాడి మృతినొంద నాతనింగాంచుచు నామెయు ప్రాణములు విడిచెను. వారియష్టిపంజరములం గాంచిన రాకుమారునకు పైప్రాణములు పైనసే పోయినట్టాయెను. ఆయ్యో; యీ విప్రకుటుంబాంతముతో మావంశాంతముగూడ వేమో;యనుచుఁ బరిపరి తెఱంగులఁ బరితపించుచు నా రాకుమారుఁడు వేవేగ నయ్య కడకువచ్చి యేకాంతమున నిట్లనియెను. నాయనా! యేమనిచెప్పను? నేటితో మన వంశవాళము తెగిపడినదగును. అన్నపానములు లేక యీపాఱుత బిడ్డలతోఁ జనిపోయినది. యెముకల గూడులె యటఁ బడియున్నవి. అన్నీ విన్నరాజు వెతకుఁబరిమితియే లేదయ్యెను. అయినను దేకువగొని యాబ్రాహ్మణునకపుడ తిండికి స్వయంపాకమునకు బియ్యము పప్పులు మొదలగునవి ఇచ్చి కుశలమగునొక యింటికిం బంపి తానటనుండి వడివడి బిలమార్గమున లక్ష్మీపతిం దీనశరణ్య శరణంబు నొంద శేషాచలమునకుం బుత్రునితో బోయెను. పోయిన యాయిర్వురను నాదేవుందర్శించి యడుగు దమ్ములంబడి కన్నీరు మున్నీరుగఁ గార్చుచుండం గాంచిన దేవుం డిట్లనియెను. రాజా! యిట్టియకాలమున నింత తొందరగ నిటకువచ్చిన పనియేమి? ఇప్పుడు మీపరితాపమునకుం గతమేమి? ఎంతయుదీరులు, ధృడమతులు, వీరులు, మీరిట్టులు వికలతనొందఁదగునా? యను వాదేవుమాబలేమియుం జెవిఁబడక నోటమాటరాక నిలిచియున్న నృపతింగని వానిడెంద మందలి కుందు వెతింగి పర్వాత్ముండిట్టులనియెను.

వాచావవయ్యను గూరుచుండఁ బెట్టి, యిట్లని పలుకపాగెను. ఓ ధరణీసురవరా! తొందర పడకుము; మనసును జిక్కపట్టుకొనుము. పుత్రునకై పాగులకుము; భయముడుగుము. వీవనితారత్నము క్షేమముగఁ బుత్రికంబ్రసవించినది; కుమారీ కుమారులతో సుఖమున్నది. ధరామరవరా! యిటు వినుము. గడచిన శుక్రవారము నుండి శేషశైలవాసునకు వేంకటేశునకు నభిషేకములు జరుగుచుండెను. ఆ పుణ్యకార్యములను గాంచ నిచటి మాయెడంగల పుణ్యాంగనలెల్లను వెడలినారు. వారలతో నీపత్నియు నాపున్నెముంగనఁ బుత్రీపుత్రులతో వేంకటగిరికిం బోయియున్నది. నేడో, రేపటెల్లటనో నీయంతికమునకు వారు రాగలారు. ఆనుచు నాతవి మారటఁబెట్టి యేకాంతమున రాజు పుత్రకుంగని యిట్లనియెను నాయనా! తొందరపడకుము. దృఢమతి నా బ్రాహ్మణి గృహమ్మునకుం బొమ్ము. ఆ బ్రాహ్మణిం గమంగొనుము. ఆయమను సంతానముతో వేగమ యిటకుం దోడ్కొనిరమ్ము; పొమ్ము, తడయకుమనెను. జనకు నాజ్ఞచొప్పున నాతఁడును వేవేగము నాగీమునకు వచ్చిలోనంజొచ్చి యెందును వారింగావక యొకయెడ వారి యస్థిపంజరములంగని యట్టె నిర్విణ్ణుఁడాయెను.

ఆ బ్రాహ్మణి యాయింట మన్నంతదనుక తిని కాలము వెళ్లఁబుచ్చెను. పంచారములన్నియు సమాప్తముగా దినఁదిండిలేక మలమలమాడెను. అభిమానవతియు, శీలవతియువగు వామె తవయున్న యింటిగడప దాటి బయటీకిఁబోలేదు. కడకామె పుత్రుడు మలమలమాడి మృతినొంద నాతనింగాంచుచు నామెయు ప్రాణములు విడిచెను. వారియస్థిపంజరములం గాంచిన రాకుమారునకు పైప్రాణములు పైననే పోయివట్టాయెను. ఆయ్యో; యీ విప్రకుటుంబాంతముతో మావంశాంతముగూడ వేమో;యనుచుఁ బరిపరి తెఱంగులఁ బరితపించుచు నా రాకుమారుఁడు వేవేగ నయ్య కడకువచ్చి యేకాంతమున నిట్లనియెను. నాయనా! యేమనిచెప్పను? నేటితో మన వంశవాళము తెగిపడివదగును. అన్నపానములు లేక యాపాఱుత బిడ్డలతోఁ జనిపోయినది. యెముకల గూడులె యటఁ బడియున్నవి. అన్నీ విన్నరాజు వెతకుఁబరిమితియే లేదయ్యెను. అయివను దేకువగొని యాబ్రాహ్మణునకపుడ తిండికి స్వయంపాకమునకు బియ్యము పప్పులు మొదలగునవి ఇచ్చి కుశలమగునొక యింటికిం బంపి తానటనుండి వడివడి బిలమార్గమున లక్ష్మీపతిం దీనశరణ్య శరణంబు నొంద శేషాచలమునకుం బుత్రునితో బోయెను. పోయిన యాయిర్వురను నాదేవుందర్శించి యడుగు దమ్ములంబడి కన్నీరు మున్నీరుగఁ గార్చుచుండం గాంచిన దేవుం డిట్లనియెను. రాజా! యిట్టియకాలమున నింత తొందరగ నిటకువచ్చిన వనియేమి? ఇప్పుడు మీపరితాపమునకుం గతమేమి? ఎంతయుదీరులు, దృఢమతులు, వీరులు, మీరిట్టులు వికలతనొందఁదగునా? యను వాదేవుమాఁబలేమియుం జెవిఁబడక నోటమాటరాక నిలిచియున్న నృపతింగని వానిడెంద మందలి కుందు వెటింగి సర్వాత్ముండిట్టులనియెను.

బ్రాణములతో, రక్తమాంసములు చర్మములు కల్గి సుందర సురమ్య శరీరములతో వాఁ
మువ్వురు నొప్పిరి. ఆదియంతయుఁ బైనుండి కనువింతఁగఁ గనుగొనుచున్న బ్రహ్మా
రుద్రేంద్రాది దేవతలు దాని ప్రభావమున కెంతయు నబ్బురమంది జయజయకారము
వాసెలయేటిలో, బూలవానలు గురియించి యస్థులగూడులకును తన్నిమజ్జనము
రక్తమాంసములు ప్రాణములు కల్గిని రూపము లొప్పుటచే దాని నస్థితీర్థంబని ముక్త
కంఠములఁ బ్రశంసించిరి. ఆదియ దానికిం బేరాయెను. మహాపాపుల నరకమున బ్రుగ్గ
వారి యెమ్ముల గూడులును గొనివచ్చి యీ పుష్కరిణి నీజలముల ముంచి యెత్తిన వారి
పాపపుంజములన్నియుఁ దొలఁగి నశించి వారు స్వర్గమున కుంబోయి చిరముగ సుఖింతురని
వారుగ్గడించిరి. సప్రాణయైన యీ భూసురకాంతయెంతయు వింతను మునిగిన చిత్తంబున
బిడ్డలంగూడి నారాణులతోఁగూడి యందున మోదమ్మున మునుకలిడి వెలుపలికి
వచ్చెను. రాణులతో వారిసఖులతో గూడియామెయు దేవదర్శనము పానర్చి సమ్మోద
మందెను. రమాధవుండా రాజవరుంగాంచి యిట్లనియెను. ఈ విప్రవరుడు కడు
వియతాత్ముఁడు, మదీయ భక్తవరుడు. ఇతనియట్టివాఁడొరుఁడులేఁడు. ఈతడు
జన్మాంతరమున మూడు వేదముల వివరించి ప్రవర్తిల్లఁ జేయఁగలఁడు. ఆ పిమ్మట
వీతఁడు మదీయ సాయుజ్యముం బొందఁగలడు.

ఇట్లని భగవానుడు మఱియు నిట్లనియెను. పృథ్వీపతీ! భక్తికి విలువయేమని,
యెంతయని కట్టవచ్చును. దానికెంతయైన నీయనే, నాకోరిక. నీభక్తి నీసోదరునను రక్తికి
మవక్కతికి నేనువశుఁడను. ఇంతవరకును నేను భక్తులకుం బ్రత్యక్షమునందోఁచి ముఖాముఖి
మాటలాడితిని. కాని యింతనుండి నాసంకల్పము మాఱినది. ఈ కలికాలమున
వ్యాజా, ప్రమాద సుస్థిర భక్తి సంపన్నులగు నేకొందఱి తోడనోకాక, యే ప్రత్యక్షము
వందోచిమాటలాడను. అవసరమైనఁ బరోక్షముగనే ప్రసంగింతును. ఓ ధరాతలపతీ! నీవు
వీపురమువకుంబొమ్ము; విఘ్నంటకముగఁ బ్రజానుకూలముగ పాలనముం పొనరింపుము.
ప్రజలమ బిడ్డలుగావెంచి, యీ ప్రజలందుననే దేవుని నన్నుంగనుగొనుము.
వారికేయిడుములు కలుగనీయక, కలిగిన యిడుములువాపి వారికిం దండ్రివై, ధర్మమూర్తివై
పరిపాలన సాగింపుము. అదియెపాలకుఁడగుటకు ఫలము. ప్రజానురంజకుఁడు కాని
పాలకుఁడిహపరముల రెంట వీచాతినీచుఁడై నశించును. అనియారాజ, పుత్రుల వీడుకొల్పి
తాను వంతర్ధానమాయెను. ఇట్లు త్రివిక్రముచేఁ జెప్పంబడి రాజు పుత్రునితో రాణులతో
బ్రాహ్మణ కుటుంబమును వెంట విడికొని నిజపురమునకుం జేరెను. అట్లు వచ్చి యీ
విప్రవీరశర్మంగాంచి వాని భార్యను బిడ్డల నర్పించి యిట్లనియెను. ఓధరామరా! ధన్యుఁడను.
దైవయోగమున బుత్రీపుత్రకులతో మీభార్య మీకుందక్కినది. వీరింబరిగ్రహింపుడు.
అని జరిగిన యుదంతమంతయుం జెప్పి విని యాజన్నిగట్టును తబ్బిబ్బును నబ్బురమును

బ్రాణములతో, రక్తమాంసములు చర్మములు కల్గి సుందర సురమ్య శరీరములతో వా మువ్వురు నొప్పిరి. అదియంతయుఁ బైనుండి కనువింతఁగఁ గనుగొనుచున్న బ్రహ్మ రుద్రేంద్రాది దేవతలు దాని ప్రభావమున కెంతయు నబ్బురమంది జయజయకారము వాపెలయేటిలో, బూలవానలు గురియించి యస్థులగూడులకును తన్నిమజ్జనము రక్తమాంసములు ప్రాణములు కల్గిని భూపము లొప్పుటచే దాని నస్థితీర్థంబని ముక్త కంఠములఁ బ్రశంసించిరి. అదియ దానికిం బేరాయెను. మహాపాపుల నరకమున బ్రుగ్గ వారి యెమ్ముల గూడులును గొనివచ్చి యీ పుష్కరిణి నీజలముల ముంచి యెత్తిన వారి పాపపుంజములన్నియుఁ దొలఁగి నశించి వారు స్వర్గమున కుంబోయి చిరముగ సుఖింతురని వారుగ్గడించిరి. సప్రాణయైన యా భూసురకాంతయెంతయు వింతను మునిగిన చిత్తంబున బిడ్డలంగూడి నారాణులతోఁగూడి యందున మోదమ్మున మునుకలిడి వెలుపలికి వచ్చెను. రాణులతో వారిసఖులతో గూడియామెయు దేవదర్శనము పొనర్చి సమ్మోద మందెను. రమాధవుండా రాజవరుంగాంచి యిట్లనియెను. ఈ విప్రవరుడు కడు వియతాత్ముఁడు, మదీయ భక్తవరుడు. ఇతనియట్టివాఁడొరుఁడులేఁడు. ఈతడు జన్మాంతరమున మూడు వేదముల వివరించి ప్రవర్తిల్లఁ జేయఁగలఁడు. ఆ పిమ్మట నీతఁడు మదీయ పాయుజ్యముం బొందఁగలడు.

ఇట్లని భగవానుడు మఱియు నిట్లనియెను. పృథ్వీపతీ! భక్తికి విలువయేమని, యెంతయవి కట్టవచ్చును. దానికెంతయైన నీయనే, నాకోరిక. నీభక్తి నీసోదరునను రక్తికి మవక్తికి నేనువశుఁడను. ఇంతవరకును నేను భక్తులకుం బ్రత్యక్షమునందోఁచి ముఖాముఖి మాటలాడితిని. కాని యింతనుండి నాసంకల్పము మాఱినది. ఈ కలికాలమున వ్యాజా, ప్రమాద సుస్థిర భక్తి సంపన్నులగు నేకొందఱి తోడనోకాక, యే ప్రత్యక్షము వందోచిమాటలాడము. అవసరమైనఁ బరోక్షముగనే ప్రసంగింతును. ఓ ధరాతలపతీ! నీవు వీవురమువకుంబొమ్ము; విష్కంటకముగఁ బ్రజానుకూలముగ పాలనముం పొనరింపుము. ప్రజలను బిడ్డలుగావెంచి, యా ప్రజలందుననే దేవుని నన్నుంగనుగొనుము. వారికేయిడుములు కలుగవీయక, కలిగిన యిడుములువాపి వారికిం దండ్రివై, ధర్మమూర్తివై పరిపాలన సాగింపుము. అదియెపాలకుఁడగుటకు ఫలము. ప్రజానురంజకుఁడు కాని పాలకుఁడిపాపరముల రెంట వీచాతివీచుఁడై నశించును. అనియారాజ, పుత్రుల వీడుకొని తాము వంతర్ధానమాయెను. ఇట్లు త్రివిక్రముచేఁ జెప్పంబడి రాజు పుత్రునితో రాణులతో బ్రాహ్మణ కుటుంబమును వెంట విడికొని నిజపురమునకుం జేరెను. అట్లు వచ్చి యా విప్రవీరశర్మంగాచి వాని భార్యను బిడ్డల నర్పించి యిట్లనియెను. ఓధరామరా! ధన్యుఁడను. దైవయోగమునఁ బుత్రీపుత్రకులతో మీభార్య మీకుందక్కినది. వీరింబరిగ్రహింపుడు. అని జరిగిన యుదంతమంతయుం జెప్పి విని యాజవ్నిగట్టుము తబ్బిబ్బును నబ్బురమును

ప్రతిదినమట కుంబోయి, యాతని, నాతని యర్థాంగినిఁ గాంచి ప్రసన్నత నందుచుండును. అహంకారమంటని యాతని మట్టిపూలె నాకెంతయు ముదమునొసంగును. రాజా! విరాగులు విగతాహంకారులునగు భక్తులు పలుతెఱంగుల వారు నాకెంతయుఁగూర్చు వారలుగలరు. పవిత్ర, వినిర్మల, వివమ్ర భక్తిచేనెట్టివాఁడైన నెవ్వడైన నన్ను వశమొనర్చుకొనఁ గలండని యెఱుంగుము. అట్టి భక్తుని వెనుక కోడివెనుకంబోవు గోవునట్లనే పోదును. అనుదేవుని వ్యోమతల వాక్కులను వినినరాజు తనయహంకృతికి మిగుల లజ్జించి వినమ్రమస్తకుఁడై మాటిమాటికి దేవునకు నమస్కరించుచు దనరాజ ప్రసాదమును వీడి దిగికాలివడకవ దేవుఁడు తెలిపిన తెన్మున నాకులాలుఁడున్న యెడకుం బయనమాయెను. అతురతతో కాలినడకను బోవుచు కుర్వగ్రామముంజేరి యాపరిసరముల భీముండెచ్చట? ఆధన్యజీవికులాలుండెందుండును? వానియిల్లెచ్చట? అని యడుగుచుండ రాజాంగని యందున్న వారలాకుమ్మరి భక్తినెంతయు వినుతించుచు నాతఁడున్న తావుంజూపి. ఆతొండమాన భూపాలుఁడును వారుచూపిన తెన్మున భీమునింటికింబోయెను. ఆ యింటికి వెలుపలవె విలిచి యాభూపతి యాగృహపవిత్రతకు నెంతయు ముగ్ధుండై యెంతయుమతించెను; తన్మయుఁడై యాయింటి గుమ్మము కడవట్టి మైమఱచిపడిపోయెను. ఆదికన్న వారిడు పిలుపులు విని లోనున్న భీముఁడు తొందరఁ బయటకు వచ్చి, మూర్ఛను మునింగియున్న రాజాంగాంచెను. కాంచి మిగులబెగడందుచు నయ్యయో! ఎంతకష్టమాయెను? ఈ మహా ప్రభువరుండిట కేలవచ్చెను? వచ్చిన యాతఁడిటవిట్లుపడుటయేమి? ఇందునాదోషమేమున్నదో! హా! దైవమా! అగుగాక తలఁచిన నీమహారాజా యమునట్లనమ్మఁ గఠినముగ దండింపఁగలఁడు గదా? ఇట్లుపడుటయేమి? ఓదేవదేవా! రక్షింపుము రక్షింపుము. వీకు నివేదనములర్పింప నూరుకడవల నిత్తును. ఈరాజవరుండానతిచ్చిన వన్నియు నిప్పుడె సమర్పింతును. అనియాతఁడనుచు మండ నంతవరాజా వ్మతివంది మూర్ఛందేరి లేచి యాతురతను ఏడీ యా భీముఁడెక్కడ? ఆశ్రీహరిభక్తవరుఁడు కులాలుండెక్కడ? శ్రీకృష్ణభక్తుని యాతని పాదపద్మములకేవిధే యొరగెదను. అనిరాజమచుండ భీముఁడు వినమ్రుఁడై రాజానకు నమస్కరించి చెంగట నిలిచెను. అంతట రాజాకులాలు భీముంగాంచి భక్తవరా! నీవుదేవు నేవిధిఁ బూజించు చుందువు? అదియెల్లనాకుం జెప్పవే యని యడిగెను. అదివిన్న కులాలుఁడు రాజాతో నిట్లనెను. ఓ భూపాలచంద్రమా! పూజలు పునస్కారములు పున్నెములు నాకేమి తెలియును? కుండలానుకొనువాఁడను. ఎల్లపుడు మనసున నాదేవునేయుంచికొని తలుచుకొను చుందును. వలువురు కాదనుతెన్మను మానినడుచుకొందును. ఎటిఁగి యెవరికిని బాధ కలిగింపఁదొరకొనను. ఇంతయు నాదేవుని దయవలననే నాజీవితమిట్లు సాగుచున్నది. ఇదియంతయు వాదేవునమ్రహమే యని పలుకుచుండగనే భక్తవత్సలుఁడు భగవానుఁడు శ్రీనారియప్పుడ మహాత్ముఁడగు నాకులాలు వెదుటఁదోచెను. ఎదుటం దోచిన జగద్రక్షకు

ప్రతిదినమట కుంబోయి, యాతని, నాతని యర్థాంగినిఁ గాంచి ప్రసన్నత నందుచుండును. అహంకారమంటని యాతని మట్టిపూలె నాకెంతయు ముదమునొసంగును. రాజా! విరాగులు విగతాహంకారులునగు భక్తులు పలుతెఱంగుల వారు నాకెంతయుఁగూర్చ్చు వారలుగలరు. పవిత్ర, వినిర్మల, వినమ్ర భక్తిచేనెట్టివాఁడైన నెవ్వడైన నన్ను వశమొనర్చుకొనఁ గలండని యెఱుంగుము. అట్టి భక్తుని వెనుక కోడివెనుకంబోవు గోవునట్లనే పోదును. అనుదేవుని వ్యోమతల వాక్కులను వినినరాజు తనయహంకృతికి మిగుల లజ్జించి వినమ్రమస్తకుఁడై మాటిమాటికి దేవునకు నమస్కరించుచు దనరాజ ప్రసాదమును వీడి దిగికాలివడకవ దేవుఁడు తెలిపిన తెన్మున నాకులాలుఁడున్న యెడకుం బయనమాయెను. అతురతతో కాలినడకను బోవుచు కుర్వగ్రామముంజేరి యాపరిసరముల భీముండెచ్చట? ఆధన్యజీవికులాలుండెందుండును? వానియిల్లెచ్చట? అని యడుగుచుండ రాజాంగని యందున్న వారలాకుమ్మరి భక్తినెంతయు వినుతించుచు నాతఁడున్న తావుంజూపి. ఆతొండమాన భూపాలుఁడును వారుచూపిన తెన్మున భీమునింటికింబోయెను. ఆ యింటికి వెలుపలవె విలిచి యాభూపతి యాగృహపవిత్రతకు వెంతయు ముగ్ధుండై యెంతయుమతించెను; తన్మయుఁడై యాయిరుటి గుమ్మము కడవట్టి మైమఱచిపడిపోయెను. ఆదికన్న వారిడు పిలుపులు విని లోనున్న భీముఁడు తొందరఁ బయటకు వచ్చి, మూర్ఛను మునింగియున్న రాజాంగాంచెను. కాంచి మిగులబెగడందుచు నయ్యయో! ఎంతకష్టమాయెను? ఈ మహా ప్రభువరుండిట కేలవచ్చెను? వచ్చిన యాతఁడిటనిట్లువడుటయేమి? ఇందునాదోషమేమున్నదో! హా! దైవమా! అగుగాక తలఁచిన వీమహారాజా యమునట్లనమ్మఁ గఱినముగ దండింపఁగలఁడు గదా? ఇట్లుపడుటయేమి? ఓదేవదేవా! రక్షింపుము రక్షింపుము. వీకు నివేదనములర్పింప నూరుకడవల నిత్తును. ఈరాజవరుండానతిచ్చిన వన్నియు నిప్పుడె సమర్పింతును. అనియాతఁడనుచు మండ నంతవరాజా స్మృతివంది మూర్ఛందేరి లేచి యాతురతను ఏడీ యా భీముఁడెక్కడ? ఆశ్రీహరిభక్తవరుఁడు కులాలుండెక్కడ? శ్రీకృష్ణభక్తుని యాతని పాదపద్మములకేనిదే యిరగెదను. అనిరాజనుచుండ భీముఁడు వినమ్రుఁడై రాజానకు నమస్కరించి చెంగట నిలిచెను. అంతట రాజాకులాలు భీముంగాంచి భక్తవరా! నీవుదేవు నేవిధిఁ బూజించు చుందువు? అదియెల్లవాకుం జెప్పవే యని యడిగెను. అదివిన్న కులాలుఁడు రాజాతో నిట్లనెను. ఓ భూపాలచంద్రమా! పూజలు పునస్కారములు పున్నెములు నాకేమి తెలియును? కుండలామకొనువాఁడను. ఎల్లపుడు మనసున నాదేవునేయుంచికొని తలుచుకొను చుందును. వలువురు కాదనుతెన్నును మానినడుచుకొందును. ఎటిఁగి యెవరికిని బాధ కలిగింపఁదొరకొనను. అంతయు నాదేవుని దయవలననే నాజీవితమిట్లు సాగుచున్నది. ఇదియంతయు నాదేవునను గ్రహమే యని పలుకుచుండగనే భక్తవత్సలుఁడు భగవానుఁడు శ్రీనారియప్పుడ మహాత్ముఁడగు వాకులాలు నెదుటఁదోచెను. ఎదుటం దోచిన జగద్రక్షకు

వేదాలు మాకెట్లులెఱుక? ఏదారివి మిమ్మ(బూజించి ప్రార్థింతుము మాపాలియమ్మ
యయ్యలారా! మమ్మెటులను గనికరించి వచ్చినారు. వండిపిద్దముగమన్నది
మాపెట్టుపీయన్న ముందవివిగ(దివి మమ్మనుగ్రహింపుడు. కాదవకుడు. ఆదిడ
మాకువదివేలు. మేమేపాటువారము. ఇదియంతయు మీయనుగ్రహమ్ము; మీయిచ్చిన
మీకైవండ(బడినది. ఆదిగోపతిదేవు(డు మీయొప్పులకై యువ్విళ్ళూరుచు వెట్టుడ
చూచుచున్నవాఁడో. మాపెట్టినకుడుపుకుడువు(డు. ఆదియమాకానందము. అనుచు
బలుతెఱంగులనేమేమియో పలికివేడుకొనుచుండ నాభక్తురాలికి(దమాలినికిం బ్రమ్మండై
వెన్నలదొంగ లచ్చిమోముంగవి చిన్నగనవ్వెను. ఆమెయు(జిటువవ్వ వేయాపాపి
యుత్తరమొవంగెను. అంతనాయనంతుఁడు జగన్నియంత నాకుమ్మరి పదుచుతో
నిట్లనియెను. బిడ్డా! భక్తిని మీరుపెట్టు నాయన్నమును మేమెంతయు(బ్రేమమ్మునుఁ
గ్రహింతుము. ఆదియట్టిదిట్టిది యనవేల? భక్తిరసమున బొదిగిన యదిమాకు నిగుఁ
కమ్మగ రుచివంతముగనగును.అనుచు నాపాత్సల్య సముద్రుఁడు శ్రీనివాసుఁడప్పుడ
యాకులాల దంపతులిడిన భోజనమును వారియింటనెంతయుం బ్రీతిని వాత్సల్య
శ్రీదేవితోఁగూడ నారగించెను. ఈ వినోదముం గనుచున్న శివ విరించ్యాదు లుత్సా
హమమ్మురి వాజగత్కర్తమ జగత్కళ్యాణమూర్తి ననేక విధములఁ గీర్తింపసాగిరి. దివిజులు
దివ్యదుందుభులు మ్రోగించిరి. కల్పద్రుమములు వూలజల్లులుగ(గురిపెను.
ఆసమయమున నొక యుత్తను విమానమటకువచ్చెను. ఆవచ్చిన విమానముఁ
గాంచిదేవుఁడా భీమునకు దివ్యకిరీటము, శంఖ చక్రములు, పీతాంబరము, దివ్య
మాలాలంకారములు విచ్చెను. లక్ష్మీమాతయు దివ్య మాల్యాంబరాభరణము
లావిశ్వారత్నమువకుఁ దమాలినికిచ్చెను. ఆ కులాల దంపతులును దివ్యాభరణాంబర
భూషితులై దేవీదేవులకు మ్రొక్కుచు, రాజాను గృతజ్ఞతంగనుచుఁ బరాత్పరునుఁ
మతందున వానిమానమువెక్కి విష్ణులోకమునకుంబోయిరి. ఆదియంతయుం గాంచి
తొండమానుఁడు వారలగతికెంతయు నానందమును నబ్బురమునొందియుఁ
దనగతికెంతయుం జావతముఖుఁడై దేవుంగాంచి యిట్లుపలికెను. ఓ దేవా యిది
యేమి యున్యాయము. నారాజ్యమునఁ గల్గునొక వాల్గవ జాతివానికిఁ గష్టజీవికి నొడలితో
పాయుజ్యమొవంగితివే. విన్నే నమ్మిభక్తి ప్రవత్తినున్న వన్నిట్టులుపేక్షించితివి. వేసేవ
పాపమేమి? అనుచుండ దేవుండు కనికరమున నిట్లనియెను. ఓరాజా దుఃఖింపకుము.
నాకొకఁడు మిత్రుడు నొకడు శత్రుఁడు లేఁడని తెలిసికొనుము. ఎవఁడుకాని తనచేతకుఁ
దగిన వలముంబొందును. మంచికి మంచియేవలము. అట్లేచెడ్డకుం జెడ్డవలమె
పంప్రాప్తమగును. నాటివ నేమిత్తు మొలకెత్తి చెట్టై చేదగుమేపకాయలె కాయును, తీయని
మామిడిపండ్లను గాయదుకదా! విజమె పీవెంతయు భక్తుఁడవు. పవిత్రవర్తనుఁడవు.
కానిఁడివెడు మంచిపాల నొకింత పులుపుచేతి విఱిచి చెఱుచువట్లు నీగర్వమె నీయభ్యుదయ

వేదాలు మాకెట్లులెఱుక? ఏదారివి మిమ్ము బూజించి ప్రార్థింతుము మాపాలియన్న
యయ్యలారా! మమ్మెటులను గనికరించి వచ్చినారు. వండిసిద్ధముగమన్నది
మాపెట్టుపీయన్న ముందవివిగఁదివి మమ్మనుగ్రహింపుడు. కాదవకుడు. అదిడు
మాకువదివేలు. మేమేపాటువారము. ఇదియంతయు మీయనుగ్రహమ్ము; మీయిచ్చిన
మీకైవండఁబడినది. ఆదిగోపాతిదేవుఁడు మీయొప్పులకై యువ్విళ్లూరుచు వెట్టుల
చూచుచున్నవాఁడో. మాపెట్టినకుడుపుకుడువుఁడు. అదియమాకావందము. అనుచు
బలుతెఱంగులనేమేమియో పలికివేడుకొనుచుండ నాభక్తురాలికిఁ దమాలినికిం బ్రమ్మఁడై
వెన్నలదొంగ లచ్చిమోముంగవి చిన్నగనవ్వెను. ఆమెయుఁ జిఱునవ్వు వవేయౌవాఁ
యుత్తరమొవంగెను. అంతనాయనంతుఁడు జగన్నియంత నాకుమ్మరి పదుచుతో
నిట్లనియెను. బిడ్డా! భక్తిని మీరుపెట్టు నాయన్నమును మేమెంతయుఁ బ్రేమమ్మునఁ
గ్రహింతుము. అదియట్టిదిట్టిది యనవేల? భక్తిరసమున బొదిగిన యదిమాకు మిగుల
కమ్మగ రుచివంతముగనగును.అనుచు నాతాత్పల్య పముద్రుఁడు శ్రీనివాసుఁడప్పుడ
యాకులాల దంపతులిడిన భోజనమును వారియింటనెంతయుం బ్రీతిని వాపక్షి
శ్రీదేవితోఁగూడ నారగించెను. ఈ వినోదముం గనుచున్న శివ విరించ్యాదు లుత్సా
హమమ్మురి వాజగత్కర్తమ జగత్కళ్యాణమూర్తి వనేక విధములఁ గీర్తింపసాగిరి. దివిజులు
దివ్యదుందుభులు మ్రోగించిరి. కల్పద్రుమములు వూలజల్లులుగఁ గురిపెను.
ఆపమయమున నొక యుత్తమ విమానమటకువచ్చెను. ఆవచ్చిన విమానముఁ
గాంచిదేవుఁడా భీమునకు దివ్యకిరీటము, శంఖ చక్రములు, పీతాంబరము, దివ్య
మాలాలంకారములు విచ్చెను. లక్ష్మీమాతయు దివ్య మాల్యాంబరాభరణము
లావిశ్వారత్నమునకుఁ దమాలివికిచ్చెను. ఆ కులాల దంపతులుమ దివ్యాభరణాంబ
భూషితులై దేవీదేవులకు మ్రొక్కుచు, రాజాను గృతజ్ఞతంగమచుఁ బరాత్పరుమ
మతంబున వావిమానమువెక్కి విష్ణులోకమునకుంబోయిరి. అదియంతయుం గాంచి
తొండమానుఁడు వారలగతికెంతయు నానందమును నబ్బురమునొందియుఁ
దనగతికెంతయుల జావతముఖుఁడై దేవుంగాంచి యిట్లుపలికెను. ఓ దేవా యిది
యేమి యున్యాయము. వారాజ్యమునఁ గల్గునొక వాల్గవ జాతివానికిఁ గష్టజీవికి నొడలితో
పాయుజ్యమొనంగితివే. విన్నే నమ్మిభక్తి ప్రవత్తిమున్న వన్నిట్టులు పేక్షించితివి. వేమేమి
పాపమేమి? అనుచుండ దేవుండు కనికరమున నిట్లనియెను. ఓరాజా దుఃఖింపకుము.
నాకొకఁడు మిత్రుడు నొకడు శత్రుఁడు లేఁడని తెలిసికొనుము. ఎవఁడుకావి తనచేతకుఁ
దగిన వలమునొందును. మంచికి మంచియేవలము. అట్లేచెడ్డకుం జెడ్డవలమె
పంప్రాప్తమగును. వాటివ మేమిత్తు మొలకెత్తి చెట్టై చేదగువేపకాయలె కాయును, తీయని
మామిడిపండ్లను గాయదుకదా! విజమె వీవెంతయు భక్తుఁడవు. పవిత్రవర్తనుఁడవు.
కానికడివెడు మంచిపాల నొకింత పులుపుచేతి నిటిచి చెఱుచువట్లు వీగర్వమె వీయభ్యుదయ

సురమువి పూజితుడు భగవానుడు శ్రీహరి సర్వజనారాధితుఁడు శ్రీనివాసుఁడు నీలోకమున నిట్టివెన్నెన్నియో వింతచరితల బత్తులందనియించుచు, సాధుసజ్జనుల మనోరథము లందీర్చుచు నీకలియుగమునఁ బ్రత్యక్ష దైవమై యావేంకటనగంబున నేడుకొండలవాడు, నిలిచి యెల్లరకును సుగమ్యుఁడై వెలసియుండెను. ఆ దేవుంబొందు కోరిక యేని పవిత్రవినమ్ర, జీవితముంగడపందగును. ఎల్లరందున దేవుని దేవునందెల్లర దన్నుంగనుచు, నాదేవునెడ నుడుగని భక్తినుంచి కామక్రోధముల మదమత్సరములు విడిచి సర్వసమభావమున నొప్పనగును.

మాటయెనిమిది దివ్య తీర్థములు

ఓ భగవామఁడా! భక్తివైరాగ్యముల నొసంగునా నాటయెన్మిది దివ్యతీర్థములేవియో పేర్కొనుండన్న శౌనకాదులకు రౌమహర్షణి యిట్టులనియెను. అగునగు నాదివ్యతీర్థముల పవిత్రనామములు దినదినము పేర్కొనియు, వినియుఁజదివియు వినుచు వారల పాపములెల్లందొలంగి, పున్నెములొదవి ముక్తిచే కూరునన వానియందెప్పుడును స్నానంబు లొనరించుచువట పత్కర్మల నిరతము నొనరించు నాపవిత్ర హృదయుల భాగ్యముంగూర్చి వేరెచెప్పుటెందులకు? అనుచు మఱియు నిట్టులు చెప్పసాగెను.

దేవునకుఁ బూర్వదిశనాగ్నేయ దిగ్భాగమున చక్రరాజాధిష్ఠితమగు పరమ ప్రశిద్ధమగు, చక్రతీర్థము కలదు. దావికిఁబైన మిగుల మనోహరమగు వజ్రతీర్థము తనరారును. ఆమోద వింద్రువియుఁ బావములహరించిన యుత్తమమగు విష్వక్సేన తీర్థమొప్పును. ఆ తరువాతఁ బంచాయుధతీర్థమును హలాయుధ తీర్థమును దానికీశానమున మనోహరములగు వారపింహకాశ్యప తీర్థములును నామోఁద మన్మధ బ్రహ్మాగ్ని గౌతమ తీర్థంబులును దవరారును. పిమ్మట దైవ దైవల విశ్వామిత్ర భార్గ వాష్టావక్ర తీర్థములును వాపైవాగ్నేయదిశమ దురారోహణ తీర్థము నొప్పియుండెను. వానికీశానమునఁ బిశాచముల వొదిల్చి తరుమఁగల భైరవతీర్థ మలరారును. పిమ్మటనుదర రోగములను గుదుర్చు మేహతీర్థమును, దానికఁ బశ్చిమమున క్షేత్రపాల శిలాతీర్థము పాండవతీర్థము నటమోఁదఁ బుణ్యాభరితము వాయుసేవితమువగు వాయుతీర్థము నొప్పియున్నవి. ఆపైనున్న దస్తీర్థము. అది మహాపుణ్యప్రదము. అందునమృతుల యస్తులు పైనవారు దివ్యదేహముల నొంది వరమపదప్రాప్తులు కాఁగలరు. అటుపిమ్మట స్నానమొనరించిన మాత్రన దీర్ఘాయుష్మంగలిగించు మార్కండేయ తీర్థమును జాబాలితీర్థము, వాలఖిల్యతీర్థమును వాపైనెల్ల జ్వరాది రోగములఁబాపు జ్వరహారి తీర్థముం గలవు. ఆదరిన విషహారి తీర్థమొప్పును. దావఁదానములాడినఁ దక్షకసందమ్ములగు వారి యొడలివిషమును దిగి నిర్విషులై

సురమువి పూజితుడు భగవానుడు శ్రీహరి సర్వజనారాధితుఁడు శ్రీనివాసుఁడు నీలోకమున నిట్టివెన్నెన్నియో వింతచరితల బత్తులందనియించుచు, సాధుసజ్జనుల మనోరథము లందీర్చుచు నీకలియుగమునఁ బ్రత్యక్ష దైవమై యావేంకటనగంబున నేడుకొండలవాడు, నిలిచి యెల్లరకును సుగమ్యుఁడై వెలసియుండెను. ఆ దేవుంబొందు కోరిక యేని పవిత్రవినమ్ర, జీవితముంగడపందగును. ఎల్లరందున దేవుని దేవునందెల్లర దన్నుంగనుచు, నాదేవునెడ నుడుగని భక్తినుంచి కామక్రోధముల మదమత్సరములు విడిచి సర్వసమభావమున నొప్పనగును.

మాటయెనిమిది దివ్య తీర్థములు

ఓ భగవానుఁడా! భక్తివైరాగ్యముల నొసంగునా నూటయెన్మిది దివ్యతీర్థములేవియో పేర్కొమండన్న శౌనకాదులకు రౌమహర్షణి యిట్టులనియెను. అగునగు నాదివ్యతీర్థముల పవిత్రనామములు దినదినము పేర్కొనియు, వినియుఁజదివియు వినుచు వారల పాపములెల్లందొలంగి, పున్నెములొదవి ముక్తిచే కూరునన వానియందెప్పుడును స్నానంబు లొనరించుచువట పత్కర్మల నిరతము నొనరించు నాపవిత్ర హృదయుల భాగ్యముంగూర్చి వేరెచెప్పుటెందులకు? ఆమచు మఱియు నిట్టులు చెప్పసాగెను.

దేవునకుఁ బూర్వదిశనాగ్నేయ దిగ్భాగమున చక్రరాజాధిష్ఠితమగు పరమ ప్రశిద్ధమగు, చక్రతీర్థము కలదు. దావికిఁబైన మిగుల మనోహరమగు వజ్రతీర్థము తనరారును. ఆమీద వింధ్రునియుఁ బాపములహరించిన యుత్తమమగు విష్వక్సేన తీర్థమొప్పును. ఆ తరువాతఁ బంచాయుధతీర్థమును హలాయుధ తీర్థమును దానికీశానమున మనోహరములగు వారపింహకాశ్యప తీర్థములును నామీఁద మన్మధ బ్రహ్మాగ్ని గౌతమ తీర్థంబులును దవరారును. పిమ్మట దైవ దైవల విశ్వామిత్ర భార్గ వాష్టావక్ర తీర్థములును వాపైవాగ్నేయదిశమ దుర్వారోహణ తీర్థము నొప్పియుండెను. వానికీశానమునఁ బిశాచముల నొదిల్చి తరుమఁగల భైరవతీర్థ మలరారును. పిమ్మటనుదర రోగములను గుదుర్చు మేహతీర్థమును, దానికిఁ బశ్చిమమున క్షేత్రపాల శిలాతీర్థము పాండవతీర్థము నటమీఁదఁ బుణ్యాభరితము వాయుసేవితమువగు వాయుతీర్థము నొప్పియున్నవి. ఆపైనున్న దస్రతీర్థము. అది మహాపుణ్యప్రదము. అందునమృతుల యస్తులు వైచినవారు దివ్యదేహముల నొంది వరమపదప్రాప్తులు కాఁగలరు. అటుపిమ్మట స్నానమొనరించిన మాత్రన దీర్ఘాయుష్మంగలిగించు మార్కండేయ తీర్థమును జాబాలితీర్థము, వాలఖిల్యతీర్థమును వాపైనెల్లజ్వరాది రోగములఁబాపు జ్వరహరి తీర్థముం గలవు. ఆదరిన విషహరి తీర్థమొప్పును. దావఁదానములాడినఁ దక్షకసందమ్మలగు వారి యొడలివిషమును దిగి నిర్విషులై

నొనంగునవై కాశ్యపాశ్రమమాదిగ నర్థయోజనము మేరవరకుంగల యాతావు కొండనెత్తమ్మునఁ గుమారధారికకుం బశ్చిమంబునఁ గలవు.

ముల్లోకములందునను ముప్పదికోట్లయేబది లక్షల పుణ్యతీర్థంబులు గలవు. అందెల్లఁ బ్రకృతి జన్యములయి సహజ పావనములగు తీర్థమ్ములీ శ్రీనివాసశైలరాజమ్మున కలవు. ఓమునిసత్తములారా! భూప్రదక్షణ మాచరింపఁగోరిక కల మానవుఁడు సర్వతీర్థమయంబును సకల పుణ్యక్షేత్ర సంయుతంబునునగు నీపవిత్ర వేంకటాచలమును బ్రదక్షణంబుగఁ జుట్టి వచ్చిన భూమియందలి యెల్లపుణ్యక్షేత్రంబులు సేవించిన బొందఁగలుగు ఫలంబును బొందఁగలఁడు. తొల్లిద్వాపరయుగంబున హలాయుఁడుఁడగు బలరాముఁడు వేంకటాచల శృంగాగ్రమును గాంచినంత మాత్రమున నె సంపూర్ణముగా తీర్థయాత్రాఫలమును బొందెనని వినబడుచున్నది.

ఎదహత్తినబత్తి నెవ్వఁడీ సిరిమలననెక్కి తీర్థంబుల నోలలాడునో శ్రీనివాసుఁ గొలుచునో, వాఁడుకుంటివాఁడయ్యుఁ బాదములఁబొంది బాగుగనడువఁ గలవాఁడగును. గ్రుడ్డివాడయ్యెనేని పద్మపత్ర విశాలాక్షుండై బాగుగఁ జూడఁజాలును. మూగయైన వాచస్పతి యట్లమాటలాడఁగలుగును. చెవిటివాఁడును దూరశబ్దంబులును బాగుగ వినఁగలుగును. గొడ్రాలుమ వలపిన సంతానమును బొందఁగల్గును. ధనహీనుఁడు ధనవంతుడగును. ఇదియంతయు నాపర్వతమందు, నాపర్వతేశు నందు భక్తిశ్రద్ధలుంచిన మాత్రన, యెడఁద కడిగికొని వడయాడిన మాత్రన, నొడఁగూడఁ గలదు. ఇందున సందియమేమియులేదు.

ఈ శ్రీవేంకటాచలమును సంపూర్ణముగఁ దత్వతః యెఱుంగం గలిగిన వానికెవ్వనికింగాని యీశ్రీనివాసాచలమొకప్పుడు కనకాద్రిగ మఱియొకప్పుడు జ్ఞాన రూపమున, రత్నమయా కారమున, వేరొకప్పుడు భూషోజ్వలమై సాక్షాత్ శ్రీనివాసువి వలవే ప్రకాశించుచుమండును. ఈ యదియే కాలభేదంబున, వ్యక్తిభేదంబున నొక్కనికి సామాన్యశైలమట్లులవే తోచుచుండెను. ఇట్టి యీభూధరరాజము యొక్కపుణ్యమును మాహాత్మ్యమును వెవ్వండెఱుంగ నోపును? ఇఁకనేనన్ననో, చూచినది, విన్నది, గ్రహించినది కొంతకొంతగ మీకు వచింపఁ గలిగినాఁడను. విన్నదియు, గన్నదియుఁ బూర్తిగవివరింప వే యసమర్థుడనే? అమచున్న నాతని విని యీమునులిట్లనిరి.

ఓ ఋషివరా! ఈ తీర్థములమునకలిడినఁ బాపములు తొలఁగును. అదినిక్కము కాని మఱిమఱి పాపములొనరించుచు మఱిల మఱిల మునుగుచుఁబోయిన వారిపాపములు తొలంగుచునే పోవునందురు? అట్లయిన వారి పాపములు మితిమీఱి ప్రపంచమువే వరకుపమొనరింపవా? ఇకపోదు సజ్జనులకును దుర్బలులకును బ్రతుకులే లేకపోవుమగదా? అన్నివిని రౌమహర్షణి మోమువఁ జిఱునవ్వొలయ వారలకిట్లనె. పూజ్యమని

నొసంగునవై కాశ్యపాశ్రమమాదిగ నర్థయోజనము మేరవరకుంగల యాతావ్య కొండనెత్తమ్మునఁ గుమారధారికకుం బశ్చిమంబునఁ గలవు.

ముల్లోకములందునను ముప్పదికోట్లయేబది లక్షల పుణ్యతీర్థంబులు గలవ్య. అందెల్లఁ బ్రకృతి జన్యములయి సహజ పావనములగు తీర్థమ్ములీ శ్రీనివాసశైలరాజమ్మున కలవు. ఓమునిసత్తములారా! భూప్రదక్షణ మాచరింపఁగోరిక కల మానవుఁడు సర్వతీర్థమయంబును సకల పుణ్యక్షేత్ర సంయుతంబునునగు నీపవిత్ర వేంకటాచలమును బ్రదక్షణంబుగఁ జుట్టి వచ్చిన భూమియందలి యెల్లపుణ్యక్షేత్రంబులు సేవించిన బొందఁగలుగు ఫలంబును బొందఁగలఁడు. తొల్లిద్వాపరయుగంబున హలాయుఁడుఁడగు బలరాముఁడు వేంకటాచల శృంగాగ్రమును గాంచినంత మాత్రమున నె సంపూర్ణముగా తీర్థయాత్రాఫలమును బొందెనని వినబడుచున్నది.

ఎదహత్తినబత్తి నెవ్వఁడీ సిరిమలననెక్కి తీర్థంబుల నోలలాడునో శ్రీనివాసుఁ గొలుచునో, వాఁడుకుంటివాఁడయ్యుఁ బాదములఁబొంది బాగుగనడువఁ గలవాఁడగును. గ్రుడ్డివాడయ్యేనేని పద్మపత్ర విశాలాక్షుండై బాగుగఁ జూడఁజాలును. మూగయైన వాచస్పతి యట్లుమాటలాడఁగలుగును. చెవిటివాఁడును దూరశబ్దంబులును బాగుగ వినఁగలుగును. గొడ్రాలుమ వలపిన సంతానమును బొందఁగల్గును. ధనహీనుఁడు ధనవంతుడగును. ఇదియంతయు నాపర్వతమందు, నాపర్వతేశు నందు భక్తిశ్రద్ధలుంచిన మాత్రన, యెడఁద కడిగికొని వడయాడిన మాత్రన, నొడఁగూడఁ గలదు. ఇందున సందియమేమియులేదు.

ఈ శ్రీవేంకటాచలమును సంపూర్ణముగఁ దత్వతః యెఱుంగం గలిగిన వానికెవ్వనికింగాని యీశ్రీనివాసాచలమొకప్పుడు కనకాద్రిగ మఱియొకప్పుడు జ్ఞాన రూపమున, రత్నమయా కారమున, వేరొకప్పుడు భూషణోజ్వలమై సాక్షాత్ శ్రీనివాసువి వలెవే ప్రకాశించుచుమండును. ఈ యదియే కాలభేదంబున, వ్యక్తిభేదంబున నొక్కనికి సామాన్యశైలమట్లులవే తోచుచుండెను. ఇట్టి యీభూధరరాజము యొక్కపుణ్యమును మాహాత్మ్యమును వెవ్వండెఱుంగ నోపును? ఇకనేనన్ననో, చూచినది, విన్నది, గ్రహించినది కొంతకొంతగ మీకు వచింపఁ గలిగినాఁడను. విన్నదియు, గన్నదియుఁ బూర్తిగవివరింప వే వమర్థుడవే? అమచువ్న నాతని విని యామునులిట్లనిరి.

ఓ ఋషివరా! ఈ తీర్థములమునకలిడినఁ బాపములు తొలఁగును. అదినిక్కము కాని మఱిమఱి పాపములొనరించుచు మఱుల మఱుల మునుగుచుఁబోయిన వారిపాపములు తొలంగుచునే పోవునందురు? అట్లయిన వారి పాపములు మితిమీటి ప్రపంచమువే వరకుపాపమొనరింపవా? ఇకపాదు సజ్జనులకును దుర్బలులకును బ్రతుకులే లేకపోవుమగదా? అన్నవిని రౌమహర్షణి మోమువఁ జిఱునవ్వొలయ వారలకిట్లనె. పూజ్యమని

తృతీయాధ్యాయము

భూమింగల గిరివరములు - వాని మహిమ

భూమింగల గిరివరములను వాని మాహాత్మ్యమును వినగోరి శౌనకాదులడుగ సర్వజ్ఞుఁడును బురాణార్థవిశారదుడును, మహాభాగుఁడునగు రౌహర్షణుడు సూతమహాముని యిట్లని చెప్పందొడంగెను. ఓ మునివరులారా! తొల్లిగంగా తటమున నొకప్పుడు మేమునిట్లే ప్రశ్నింప ఋషిశ్రేష్ఠుఁడు పరమోత్తమగురుఁడు వ్యాసమునీంద్రుఁడిచ్చిన యుత్తరమునే మీకునేఁజెప్పఁబోవుచున్నాను. ఆలకింపుడు.

ప్రాచీనకాలమున దేవయుగమున నొకప్పుడు మునిసత్తముఁడు నారదుఁడు నానారత్న సుశోభితమగు సుమేరు శిఖరోపరి భాగమునకుం బోయి తన్మధ్యమున వత్యంతము తేజఃపూర్ణమగు పురోధసుని దివ్య విమానముంగాంచెను. దానికుత్తర భాగమున నాలుగు చతురపుయోజనముల తలమున వ్యాపించి యోజనోన్నతమగు నశ్వత్థవృక్షమొండుకలదు. ఆ వృక్షమూలమున నానారత్నజటితములగు పద్మరాగ వివిర్మితములగు వేలకొలఁది స్తంభములచే సంశోభితమై వైడూర్య ముక్తామణులచే సమలంకృతమును, నవరత్న సమాకీర్ణము స్వస్తికమాలలచే నలంకృతమునగు దివ్యతోరణములచే శోభితమగు, హృదయంగములగు, మృగపక్షులచే నాకీర్ణమగు, పుష్యరాగమణి విర్మిత కవాటములను, వజ్రనిర్మిత ద్వారబంధములను, నొప్పు ద్వారములు కలిగి, వీడంతస్థులు గల్గి ప్రకాశించు దివ్యమంటపమును గని యందునఁ బ్రవేశించి తొలుదొల్త ముక్తాఫలమయ వితానమును, తన్మధ్యమున వైడూర్యోద్భాసితోన్నత వేదికను, గనినారద మువితద్వేదిక నధిరోహించెను.

తద్వేదికా మధ్యమున నెన్మిది పాదములనొప్పు ముత్తెముల సరముల నలంకృతమై యున్నతోన్నతమగు కాంతులనీను సింహాసన మొండాతనికిం గాననాయెను. ఆ సింహపీఠికా మధ్యమున పహ్రప్రదళ సుశోభితమును, సహస్ర చంద్రాభమును గర్ణికాకేసరోజ్వలమునగు వందాల పొందమ్మి దృగ్గోచరమాయెను. తన్మధ్యమునఁ బూర్ణచంద్రోజ్వల మూర్తి; కైలాస పర్వతోపముఁడు, సుందరపురుషాకారుఁడునగు పురుషోత్తముఁడు వరాహమూర్తి యాపీఠుఁడై యుండెను. ఆదేవుఁడు నలుభుజంబుల, నభయదాయకములు శంఖచక్రములు కౌమోదకీ నందకములు పట్టియుండెను. పీతాంబరధారియై వికసిత విశాల పుండరీకనయనంబుల సుందర వదనారవిందమున నయనాభిరాముఁడై యుండెను. పామధ్వని సమాయుక్తుని యజ్ఞమూర్తిని స్రువసమాన నాసికాశోభితుని నలలనందగించు పాలపండ్రమట్టుల వొప్పుతమవు గలిగి అందమగు కిరీటమున నొప్పువాని, శ్రీవత్సలాంచన

తృతీయాధ్యాయము

భూమింగల గిరివరములు - వాని మహిమ

భూమింగల గిరివరములను వాని మాహాత్మ్యమును వినగోరి శౌనకాదులడుగ సర్వజ్ఞుఁడును బురాణార్థవిశారదుడును, మహాభాగుఁడునగు రౌహర్షణుడు సూతమహాముని యిట్లని చెప్పందొడంగెను. ఓ మునివరులారా! తొల్లిగంగా తటమున నొకప్పుడు మేమునిట్లే ప్రశ్నింప ఋషిశ్రేష్ఠుఁడు పరమోత్తమగురుఁడు వ్యాసమునీంద్రుఁడిచ్చిన యుత్తరమునే మీకునేఁజెప్పఁబోవుచున్నాను. ఆలకింపుడు.

ప్రాచీనకాలమున దేవయుగమున నొకప్పుడు మునిసత్తముఁడు నారదుఁడు నానారత్న సుశోభితమగు సుమేరు శిఖరోపరి భాగమునకుం బోయి తన్మధ్యమున వత్యంతము తేజఃపూర్ణమగు పురోధసుని దివ్య విమానముంగాంచెను. దానికుత్తర భాగమున నాలుగు చతురపుయోజనముల తలమున వ్యాపించి యోజనోన్నతమగు నశ్వత్థవృక్షమొండుకలదు. ఆ వృక్షమూలమున నానారత్నజటితములగు పద్మరాగ వినిర్మితములగు వేలకొలఁది స్తంభములచే సంశోభితమై వైడూర్య ముక్తామణులచే సమలంకృతమును, నవరత్న సమాకీర్ణము స్వస్తికమాలలచే నలంకృతమునగు దివ్యతోరణములచే శోభితమగు, హృదయంగములగు, మృగపక్షులచే నాకీర్ణమగు, పుష్యరాగమణి నిర్మిత కవాటములను, వజ్రనిర్మిత ద్వారబంధములను, నొప్పు ద్వారములు కలిగి, వీడంతస్థులు గల్గి ప్రకాశించు దివ్యమంటపమును గని యందునఁ బ్రవేశించి తొలుదొల్త ముక్తాఫలమయ వితానమును, తన్మధ్యమున వైడూర్యోద్భాసితోన్నత వేదికను, గనినారద మువితద్వేదిక నధిరోహించెను.

తద్వేదికా మధ్యమున నెన్మిది పాదములనొప్పు ముత్తెముల సరముల నలంకృతమై యున్నతోన్నతమగు కాంతులనీను సింహాసన మొండాతనికిం గాననాయెను. ఆ సింహపీఠికా మధ్యమున సహస్రదళ సుశోభితమును, సహస్ర చంద్రాభమును గర్ణికాకేసరోజ్వలమునగు వందాల పొందమ్మి దృగ్గోచరమాయెను. తన్మధ్యమునఁ బూర్ణచంద్రోజ్వల మూర్తి; కైలాస పర్వతోపముఁడు, సుందరపురుషాకారుఁడునగు పురుషోత్తముఁడు వరాహమూర్తి యాపీఁఠై యుండెను. ఆదేవుఁడు వలుభుజంబుల, నభయదాయకములు శంఖచక్రములు కౌమోదకీ నందకములు పట్టియుండెను. పీతాంబరధారియై వికసిత విశాల పుండరీకనయనంబుల సుందర వదనారవిందమున నయనాభిరాముఁడై యుండెను. పామధ్వని సమాయుక్తుని యజ్ఞమూర్తిని స్రువసమాన నాసికాశోభితుని నలలనందగించు పాలపండ్రమట్టుల నొప్పుతమవు గలిగి అందమగు కిరీటమున నొప్పువాని, శ్రీవత్సలాంచన

హస్తిశైలము, గృధ్రాద్రి, ఘటికాచలము నుత్తమములు. అవ్వియాక్షీర నదీసమీపమున వొప్పియున్నవి. ఆ హస్తిశైలమున కుత్తరమున నైదుయోజనముల దూరమున సువర్ణముఖరియను నొకనదీమతల్లి కలదు. దానికుత్తర తీరమునఁ దటాకంబొండు కమలాఖ్యనొప్పును. ఆ తటాకతీరమున శుకముని వరవరదుఁడు, భక్తజనార్తిహరుఁడు శ్రీహరి, కృష్ణభగవానుఁడు బలభద్రునితోఁ గూడి వైఖానసాది మునిగణ నిత్యసంసేవితుఁడై విరాజిల్లుచుండును. ఆకమలా సరోవరమున కుత్తరమునఁ గల వనరాజమున రెండున్నఁ కోసలదూరమున హరిచందనాది తరుసంశోభితమగు వేంకటాచలమున వాసు దేవాలయము దనరారుచుండును. ఆనగోత్తమము సప్తయోజన విస్తీర్ణంబును యో నోన్నతంబుననై యలరారును.

అది స్వర్ణమయ శిఖరములతో, రత్నమయసానువులతోఁ దనరుచుఁ దివి నిరతులగు నింద్రాదిదేవతలకు, వసిష్ఠాది మునివరులకు సిద్ధసాధ్యమరుద్గణంబులకు దైత్యదానవజనములకు, రంభాద్యప్సరసలకుఁ గిన్నరకింపురుష గంధర్వాదులకు గరుడులకు, నాగులకు నిత్యావాసమై యొప్పుచుండును. ఓమాధవీ! వసుంధరే! ఎల్లవిధము నొప్పారు నాపర్వతరాజమునఁ బుణ్యసలిలపూరమ్ములు, పవిత్రంబులు, దివ్యదర్శనంబు వగుపెక్కులు నదులు, పుష్కరిణులు, విరాజితములైయుండును. అందు సువిరాజితములగు తీర్థముల, నుత్తమములగు వాని వివరించెదనాలింపుము. అవేవందువా! చక్రతీర్థము, దైవతీర్థము, ఆకాశగంగ, కుమారధారిక, పాపనాశనము, పాండవతీర్థము స్వామిపుష్కరిణి యివ్వియేఁడును నారాయణగిరింగలవిగ యెంతయు నుత్తమము ఉత్తమోత్తమమగు నాస్వామి పుష్కరిణికి పశ్చిమతీరముననే కదా మనము వసించుచున్నది అద్దాని దక్షిణతీరంబుననే జగన్నాదుఁడు శ్రీనివాసుఁడలరారుచున్నవాఁడు. అయ్యా గంగాది పవిత్రతీర్థములకెల్ల సమానము. ముల్లోకమ్ములంగల పవిత్రనదీనదములకు పరోవరములకు తటాకములకు నెల్లతీర్థములకు నదిస్వామిత్వముం బొందియుండి స్వామిపుష్కరిణి యవనొప్పుచున్నది. అసంఖ్యాకములగు పుణ్యతీర్థంబులెల్లఁ బరమపుణ్య పవిత్ర స్వామిపుష్కరిణిని సేవింపవచ్చి యంద తనరారుచున్నవి. ఆభూధరోత్తమమును దెవ్వెన్నియో పవిత్రతీర్థములలరారును. అందున ముఖ్యతమములు షట్తీర్థంబులు అవ్వితమయందువ తావములాడిన యంతనమటిగర్భవాస భయమును బోఁదోలుఁ ఓ వసుందరే! తొలుతనారాయణగిరి మాహాత్మ్యమును వచింతునాలింపుము. దేవవరులు ఋషితల్లజాలు, పండితవర్యులు, సనకాదియోగివర్యులు నెల్లరును బరమాత్ముఁడు వివాసము వాపర్వతరాజమున గృతయుగంబున నారాయణాద్రి యనియు, ద్వాపరమున సింహాశైలమనియు, గలియుగమున వేంకటాచలమనియు, బ్రస్తుతులనందించి,

హస్తిశైలము, గృధ్రాద్రి, ఘటికాచలము నుత్తమములు. అవ్వియాక్షీర నదీసమీపమున వొప్పియున్నవి. ఆ హస్తిశైలమున కుత్తరమున నైదుయోజనముల దూరమున సువర్ణముఖరియను నొకనదీమతల్లి కలదు. దానికుత్తర తీరమునఁ దటాకంబొండు కమలాఖ్యనొప్పును. ఆ తటాకతీరమున శుకముని వరవరదుఁడు, భక్తజనార్తిహరుఁడు శ్రీహరి, కృష్ణభగవానుఁడు బలభద్రునితోఁ గూడి వైఖానసాది మునిగణ నిత్యసంసేవితుఁడై విరాజిల్లుచుండును. ఆకమలా సరోవరమున కుత్తరమునఁ గల వనరాజమున రెండున్నా కోసలదూరమున హరిచందనాది తరుసంశోభితమగు వేంకటాచలమున వాఁ దేవాలయము దనరారుచుండును. ఆనగోత్తమము సప్తయోజన విస్తీర్ణంబును యో నోన్నతంబునునై యలరారును.

ఆది స్వర్ణమయ శిఖరములతో, రత్నమయసానువులతోఁ దనరుచుఁ ది నిరతులగు నింద్రాదిదేవతలకు, వసిష్ఠాది మునివరులకు సిద్ధసాధ్యమరుద్గణంబులకు దైత్యదానవజనములకు, రంభాద్యప్సరసలకుఁ గిన్నరకింపురుష గంధర్వాదులకు గరుడులకు, నాగులకు నిత్యావాసమై యొప్పుచుండును. ఓమాధవీ! వసుంధరే! ఎల్లవిధము నొప్పారు నాపర్వతరాజమునఁ బుణ్యసలిలపూరమ్ములు, పవిత్రంబులు, దివ్యదర్శనంబుల వగుపెక్కులు నదులు, పుష్కరిణులు, విరాజితములైయుండును. అందు సువిరాజితములగు తీర్థముల, నుత్తమములగు వాని వివరించెదనాలింపుము. అవేవందువా! చక్రతీర్థము, దైవతీర్థము, ఆకాశగంగ, కుమారధారిక, పాపనాశనము, పాండవతీర్థము స్వామిపుష్కరిణి యివ్వియేఁడును నారాయణగిరింగలవిగ యెంతయు నుత్తమము ఉత్తమోత్తమమగు నాస్వామి పుష్కరిణికి పశ్చిమతీరముననే కదా మనము వసించుచున్నది అద్దాని దక్షిణతీరంబుననే జగన్నాదుఁడు శ్రీనివాసుఁడలరారుచున్నవాఁడు. అయ్యా గంగాది పవిత్రతీర్థములకెల్ల సమానము. ముల్లోకమ్ములంగల పవిత్రనదీనదములకు సరోవరములకు తటాకములకు నెల్లతీర్థములకు నదిస్వామిత్వముం బొందియుఁ స్వామిపుష్కరిణి యవనొప్పుచున్నది. అసంఖ్యాకములగు పుణ్యతీర్థంబులెల్లఁ బరమపుణ్య పవిత్ర స్వామిపుష్కరిణిని సేవింపవచ్చి యంద తనరారుచున్నవి. ఆభూధరోత్తమమున దెన్నిన్నియో పవిత్రతీర్థములలరారును. అందున ముఖ్యతమములు షట్తీర్థంబులు అవ్వితమయందున తావములాడిన యంతనమఱిగర్భవాస భయమును బోఁదోలుఁ ఓ మందరే! తొలుతనారాయణగిరి మాహాత్మ్యమును వచింతునాలింపుము. దేవవరులు ఋషీశ్వరుల్లజాలు, పండితవర్యులు, సనకాదియోగివర్యులు నెల్లరును బరమాత్మునివా నివాసమగు వాపర్వతరాజమున గృతయుగంబున నారాయణాద్రి యనియు, ద్వాపరమున సింహాశైలమనియు, గలియుగమున వేంకటాచలమనియు, బ్రస్తుతులనందించిరి

యిట్లవియడిగెను. ఓదేవదేవా! నీవేమంత్రముచే నారాధితుఁడవై ప్రసన్నుఁడవగుదువు? వీకిష్టమగు మంత్రరాజమదియేది? ఏమంత్రజపముచే భక్తునకు, నియతారాధకునకు వెల్లపుడు నెల్లసంపదలు, పుత్రపౌత్రాభివృద్ధికలుగును? కోరినకోర్కులుతీరి కడపటవీ పరమపదము చేకూరఁగలదు? ఓమాధవా! వరాహదేవా! నాయందునఁ బ్రసన్నుండవై యదియెల్లవచియింపుము. ఇట్లవియడుగఁబడిన దేవుఁడు ప్రసన్నుఁడై చిఱునగవువ భూమాతతో విట్లవియెను. ఓదేవీ! వినుము. పరమగోప్యమును, వెనువెంటనే యెల్లసంపదలు, ధవధాన్యములు, భూకాంచనములు, పుత్రాదులునొసంగునదియు, గానియెల్లరకు వెల్లడింపరావిదియు, వియతాత్ములకుఁ బరమభక్తులకు మాత్రమే చెప్పఁదగినదియునగు మంత్రరాజమును జెప్పుచున్నాడను మనసుంచి యాలింపుము -

ఓమ్‌నమః శ్రీవరాహాయ. ధరణ్యుద్ధరణాయ స్వాహా.

స్వాహాయుక్తమగు వీమంత్రరాజమునకు, వంకర్షణుడు ఋషి. భూవరాహమూర్తియే దేవత; వంక్తిశ్ఛందము; శ్రీబీజము -

ఈమంత్రరాజమును పద్గురుమండిపొంది, మోక్షకాములగు వారు నియమమువ, నిశ్చల నిర్మల హృదయమున, నాలుగులక్షలు జపింపఁదగును. మధుఘృత సమన్వితముగ పాయసాన్నము హోమముచేయవలెను. ఈమంత్రరాజమో వసుంధరారమణీ! యెల్లపిద్దులనొసంగునదియేమమా.

ఓమునివరులారా! ఇకనాచెప్పునది వినుడు. మనసును బవిత్రముంజేయు ధ్యానక్రమమును జెప్పుచున్నాము. ముద్దపటికమట్టులు స్వచ్ఛశరీరకాంతి గలవాని, రక్తవర్ణాభశోభితాక్షు వరాహవదనుని సౌమ్యుని జతుర్భుజుని, కిరీటధారిని, శ్రీవత్సాంకితుని, శంఖచక్రధరుని అభయహస్తుని, పుడమివడతిచే నొప్పునెడమతొడగలవాని రక్తపీతాంబరధరుని, రక్తాభరణ భూషితుని శ్రీకూర్మరాజు వెన్ననునున్న యాదిశేషమూర్ధమున వలరుచున్న యాయాదిదేవుని మూర్తివెడఁదమంచి తలంచుచుఁ బైనఁజెప్పిన మంత్రరాజము, నేమానవుఁడు దివదినము మానక నియమమున నూటయెనిమిది మారులు జపమొనర్చునో యాతనికోరికెల్లనుదీరును; కడపట వాతడవశ్యము మోక్షగామియగును. ఇదియంతయుఁ బృథ్వీమాతకాదేవుఁడు వచించినదియ గురుననుగ్రహమున నిదినేనెఱిఁగి మీకు వచించినాడను. ఇంకమ వేమివినఁగోరెదరో చెప్పుడని వారియడిగిన మీదటఁదరువాతి కథయిట్లపి చెప్పందొడంగెను. ఓమునివరులారా! ఆధరణీమాత వరాహదేవుంగాంచి, యాదేవ! లోలుతవీమంత్రము వెవరమ్మించిరి? వారేమిఫలితములంగాంచిరి? అనఁ బ్రభుండిట్లని చెప్పందొడఁగెను.

ఓదేవీ! పూర్వకాలమునఁగృతయుగమున ధర్ముఁడను నొకమహామనువు బ్రహ్మచే నీమంత్రవరముం బొంది యీగిరివరమున జపమొనరించెను. తత్ఫలితముగ వన్నుందర్శించి వరములఁబొంది చిరకాలము మను పదవినుండి కడపట మదీయ సాయుజ్యముం బొంది తరించెను. ఒకప్పుడింద్రుఁడు దూర్వాసుశాపమున స్వర్గభ్రష్టుఁడు, నర్ధైశ్వర్య భ్రష్టుఁడునై యీమంత్రరాజముచేత నీశైలమున నన్నారాధించి తిరిగి తనయింద్రపదవినంది త్రివిష్టపమున సుఖోపవిష్టుఁడాయెను. భూనివాసులెందఱెందఱో మువివరులును నీమంత్రజపమునఁ బరాగతినొందియున్నారు. తొల్లికశ్యపముని వలన నీమంత్రమును బొంది శ్వేతద్వీపమునకుంబోయి యటజపమొనరించి పన్నగా ధీశుఁడనంతుఁడు ధరణీధరుఁడు కాగలిగెను. కావున భూమ్యాదులనేమి కోరినను మానవులీమంత్రజపము నియమనిష్టల పవిత్రమానసమున నొనరించి పొందఁగలరు. అననిది యంతయువిన్న పుడమిపాలతి మిగుల సంతుష్టాంతరంగ యయ్యెనన మునులు సూతునిగాంచి, వేంకటాచలమునకు, జగత్పతిదేవదేవుఁడు శ్రీనివాసభగవానుఁడు భూమిదేవితోఁగూడి యెప్పుడు వేంచేసెను? కల్పాంతము వరకాదేవుఁడట నెట్లెట్లు వర్తించుచుండెను? తమరిదియంతయు వివరింపుఁడన నామునివరుడిట్లనెను.

ప్రాతకాలపునాటికతలు, పవిత్రములు చెప్పుచున్నాఁడనాలింపుడు. వైవస్వత మన్వంతరమునఁ గృతయుగమున నొకప్పుడు వాయుదేవుడు స్వామిపుష్కరిణీ తటముననుండి ఘోరతపమాచరింపఁ దొడంగెను. ఆతనియామేటి తపమునకు శ్రీభూసహితుండై శ్రీనివాసభగవానుఁడటకుఁ బుష్కరిణీతీరంబునకుంబోయి యావాయు దేవునకనుగ్రహించి యతనికి సంతసముఁ గొల్పనటనే దక్షిణతటమున నందనామక విమానమున నుండసాగెను. అటగార్తికేయుండును జేరి దేవు నారాధింపసాగెను. అట్లాయాది మధ్యాంతరహితుఁడాదిదేవుఁడు దేవదేవుఁడనిలదేవుచేఁ, గార్తికేయుచే నారాధితుం డగుచువటనా పార్వతీయ విమానమున నదృశ్యరూపముననుండసాగెను. ఇట్లుకతిపయ వత్సరములు కడచినంతఁ దొలుదొల్తనట నగస్త్యమహర్షిచేరి పండ్రెండేండ్లెడ తెగక భక్తిశ్రద్ధల సుదృఢవ్రతనియమముల కఠినతపశ్చర్యల నాదేవునారాధించెను. అంతఁ బ్రసన్నుండై తోచినదేవు నామునివరు డనుకంపనెల్లరకు దృశ్యమానుఁడుగఁ బ్రసన్నుఁడుగఁ బ్రజల, దీనజనుల ననుగ్రహింపఁగోరెను. దానికా దేవుఁడట్లనయగుగాక యెడఁ దలవన్నించికొనిన సద్వర్తనులగు వారలకెల్లరకే నిటనుండి ప్రసన్నతం దోచుచుందును. కావి యీవిమానము మాత్రమెల్లరకు దృశ్యమానము కాఁబోదనుచు నేనవశ్యమిందుఁ గల్పాంతముదనుకనుండి మానవులకు సహృదయులకు దృశ్యమానుఁడ నగుచునుందును. ఇందువ నందియములేదవి పలికెను. అదివిని యానందోత్ఫుల్ల హృదయుఁడై మునితనిపెను. దేవుఁడదృశ్యుడాయెను. ఆవాటినుండి యటనాదేవుఁడు స్కంద

వాయువులచేఁ జింతనీయుండగుచు, వారాధితుండగుచు మునివరులచే పూజితుఁడగుచు వావిమానమునందు యారాధితుండై మానవులకుం బ్రసన్నుఁడై తోచుచు ననుగ్రహించు చుండెను.

కలియుగమున వేంకటాద్రీశుని లీలలు

ఆశౌనకాది మహాములు సూతముని వరుంగాంచియిట్లనిరి. ఓమునివ ప్రతికలియుగమువను శ్రీవేంకటాధీశుఁడెట్లుండును? ఎట్లువర్తించును? ఆప్రభుని పూజలెట్టులెవ్వరిచే జరుగును? వారి నాదేవుఁడెట్లనుగ్రహించి వరంబులొసంగును? ఈ విషయములెల్ల మాకు వివిచివీనులవిందొనర్పుడు. అనువారికా సూతతపోధనుఁడిట్లని చెప్పందొడంగెను.

మునితల్లజులారా! కలియుగమున సంధికాలమువరకును భగవంతునిప్రవృత్తియిట్లే ప్రవర్తిలంగలదు. కాని యటుపిమ్మటను నాదేవుని యునికియట్లేయుండును. కాని మొవదారణమున నొప్పియుండును. మాంసచక్షువులగు నామానవులకుఁగేవలము వర్చావతారముగదే, విగ్రహామటులనే యాదేవుఁడు తోచుచుండును. వైకుంఠపురమున మండి వచ్చిన యాదివ్య విమావమంతర్హితమై వైకుంఠమునకుంబోవును. ఆయా కలియుగములఁ బుణ్యశీలురు మానవులాదేవతా మూర్తికి క్షేత్రసమ్మతముగ విమానమొండు విర్మింపంజేయుదురు. అప్పుడప్పుడు బ్రాహ్మణులును మటియితరులును భ్రాంతులై భగవంతుని వేంకటవగాధివాధుని రాతిబొమ్మయనిపలుకుచు నవమానముగ నుడువుదురు.

కలియుగమున మానవులకు దైవము మఱవువఁబడును. ధనమువే దైవమనియెంతురు. ధనకామములకులోనై యెన్నేనియకృత్యములకుఁ గడంగుదురు. పఙ్క్తులట్లనైకి వేషభాషలదోచుచు దుశ్చింతల, దుశ్చేష్టలవర్తింతురు. ఆట్టివారికిఁ తరుణోపాయమేమి? కరుణామయుఁడగు భగవానుఁడు వారలమద్దరించుట యెట్లాయని యనవరతము చింతించుచునేయుండును. వారిదుశ్చేష్టితములఁ జూచుచుండియుఁ జూడవట్లుండును. భగవంతునకు కమమఱగితిమనుకొనరాదు. ప్రత్యక్షముగఁదోచి పంభాషింపఁబడుట తప్ప విగ్రహానుగ్రహము లధికముగఁ గలిగియుండును. కోరికొలిచి వారికి వరముల మితముగ నొసంగుచుండును. మనసుమార్చికొని విర్మలచిత్తమున దైవమూర్తిని దర్శించిన మాత్రమే, ప్రపన్నుఁడై పాపములహరించును. భక్తిలేని పూజాత్రిచేటమట్లుగ మనమంచి పెద్దపెద్దపూజలకంటె హృదయపూర్వకముగ నర్పించు చిన్నపూజయు మహాత్ములము నొసంగును. భక్తిశ్రద్ధలతోడి పత్రపుష్ప ఫలతోయములయుఁ బూజను దేవుఁడు ప్రేమమ గ్రహించును. ఒక్కొక తటిదాభక్తులకుఁ బ్రత్యక్షమైతోచును.

ఒక్కొకతటి కావరాకయునుండును. లక్ష్మీసమేతుఁడై యాదేవుఁడు కలినివిచిత్రలీలలు ప్రకాశింపఁజేయుచునట విహరించుచుండును.

కొద్దియాచరణముననె, కొద్దిదానమునను, యించుకపూజచేతనే, స్మరణము మాత్రమునను యాశ్రీహరిప్రసన్నుఁడగును. ఆశ్రీపతి కేశవదేవుఁడు కాంచునది కొద్దియా, గొప్పయాయనునదికాదు. అందున డెందమెంతయనునదియు పవిత్రమానసముతో వేంకటాద్రిఁగూర్చి పయనించిన మాత్రన యాదేవుఁడను గ్రహించి వారికోర్కెలాతీర్చును. ఆప్రాకృతుఁడయ్యును బ్రాకృతునట్టులఁదోచుచు జనుల సమ్మోహితుల నొనర్చుచు వారిచ్చుభోగములను భోగించి పరితృప్తిఁబొంది యనుగ్రహించును.

మానవుల వలన నాదేవునకుఁ బలుతెఱఁగుల ననేకములుత్సవములు జరుపఁబడుచుండును. ఆయుత్సవములఁ బాల్గొనియానందింప నమరులును నాకలియుగమునఁ బలుతెఱగుల వచ్చి మానవులతోఁగనుమరగియే కలసిమెలసి యుందురు. స్వామి పుష్కరిణిని స్నానములొనర్చి దేవునర్చించి నైవేద్యములొసంగి తనియుదురు. వారు మానవులకుఁ గానరాకయు వారలర్పించు నైవేద్యములను సాదరమున స్వయముగ గ్రహించి తృప్తినంది తనియింతురు. ఆవిబుధులాదేవుని విమానముం దర్శించి పూజలొనరించి తామును మానవులుగ నుండి యాపరాత్పరుని సన్నిధింబొందఁ గోరుదురు. భగవంతుడును వారిననుగ్రహించి కోర్కెలుదీర్చును.

ఆదరమున గురుజనుల సేవలొనరించుచు భక్తియుక్తులగు వారియందు భగవంతుఁడు ప్రసన్నుఁడగును. వారొనర్చు స్వల్పధర్మమునను పరితృప్తినంది పత్నీసుతానమును, ననుకూల దాంపత్యమును పరివారమును క్షేత్రారామముల నొసంగును. దుర్లభములగు దీర్ఘాయువు నారోగ్యభాగ్యములు, సంపదలు నొసంగును. రాజ్యాది విభూతులు సేకూర్చును. స్వర్గలోకాదిప్రాప్తియుం జేకూర్చును.

ఆహా ! ఏమావేంకటాద్రిని విష్ణుచరిత్ర మెంతచిత్రము! చిత్రమువిచిత్రమునని పొగడుచుం బ్రహ్మాదిదేవతలును నబ్బురమునఁ బల్కుచు విమానములం బోవుచుందురు. ఆవింతచరితలు దాని యబ్బురపు కతలెన్నెన్నియో! కొన్నికొన్ని మీకుఁగీర్తించి చెప్పితిని. మునివరులారా! కలియుగమే తెంచినంత నావేంకటాద్రి యీధరాతలమున నెంతయో ఖ్యాతి వందియుండును. అటనా రమాపతి యత్యంతము సన్నికటుఁడైయుండును. స్త్రీలు, పురుషులు, పండితులు, పామరులు, పవిత్రులు, పాపులు, కలవారు, లేనివారు, మ్లేచ్ఛులు, పంకరులు శ్వపాకులు, కిరాతులు, చిన్నలు, పెద్దలు, నింకను నధమజీవితము గడపువారును మిగులభక్తి తాత్పర్యములు కలిగినవారై, మానసములు మార్చికొని,

తమప్రవర్తనలు దిద్దికొని, పవిత్రులై తరింతురు. హృదయ పూర్వకమగు భక్తిని జూపువారినెల్ల గతమున వారెట్టివారైన నెవ్వరైన వారియెడరమాపతి ప్రసన్నుడై యపుడెవారికి నభీప్సితములనొసంగి సంతృప్తిం గలిగించును. ఆ భగవానుఁడు శ్రీనివాసుఁడా భక్తుల నడుమన యెల్లపుడు నప్రత్యక్షమునఁ జేరియుండును. ఆదేవదేవుడు భక్తజనవసుఁడు, నాధీనుడు భక్తిచేఁగొనఁబడినవాఁడునుగదా.

ఆర్యులు, ననార్యులు, మ్లేచ్ఛులు, దస్యులు, నంగవంగకళింగాంధ్రవాసులు, గౌడమాలవ కర్ణాటకోసల దేశీయులు, చోళపాండ్యాది నానాదేశవాసులు, ద్వీప ద్వీపాంతరులుం గోట్లకొలఁదిగ, మహద్భక్తి సంయుక్తులై శ్రీవేంకటేశ్వర మహోత్సవములను బోయిచేరి తన్మయులై మాధవుసేవించి కోరినకోర్కులు దీర నానందాన్వితులగుచుందురు. బంగారుపానువుల నొప్పిన యావేంకటాద్రి దివ్యము, నప్రాకృతమునయ్యఁ గలియుగమున సామాన్య పర్వతమట్ల యీభూమినొప్పియుండును. సర్వాత్మకుఁడును బరమాత్మయును, రమాధినాథుఁడునగు నావేంకట శైలాధీశునందున, నన్యమతాను యాయులకును నమితమగు భక్తిశ్రద్ధలు కలిగించుచుండును. ఇత్తెఱంగున మానవులు పరాభక్తిసమాచరితులై పావనులై యొప్పుదురు. కొందఱు తమ యనన్యావ్యాజభక్తి యుక్తులంగొలిచి యాదేవేశు కేశవువెడ నమరక్తులై తరింతురు. మఱికొందఱు ఫలార్థులై సాదరమున, భక్తినిగొల్చి యిచ్ఛాప్రాప్తింబొందిన వారింగాంచి యనురక్తినంది శ్రీనివాసు సేవించి కోర్కులు తీర్చి కొందురు. ఇట్లైహిక, పారలౌకిక ఫలంబులనొంద నాదేవుని భక్తిని గొల్చి, సఫలులై నానావిధములగు వరదానముల నందుదురు. మునులును, దేవతలును ముక్తకంఠమున వాదేవు విట్లని వినుతించుచుఁ బలుకుచుందురు. ఆహా! వైకుంఠవాసియగు నాదిదేవుఁడు శ్రీహరి శ్రీనివాసుఁడు కలియుగమున వీపర్వతరాజమున విహరించుట, వింతలవింతగదా. కావువే కలియుగము సర్వోత్కృష్టము. ఆదేవునందు భక్తిశ్రద్ధలనుంచు నామానవులు, స్త్రీలు పురుషులు నాబాలగోపాలము ధన్యులు, విశేషించిచెప్పునదేమన, వేంకటేశారాధనమే, సేవాపక్తియే, సాధుసజ్జనుల కాభూషణము, కలియుగమునందలి, పాపకర్మలచేఁ బుట్టుముట్టఁబడి తెమ్మకావకయున్న మానవుల కీభూమిని శ్రీవేంకటగిరిపతి తప్ప వేరుశరణములేదు. ఈధరాతలమున నాసిరిమలపతికి సమానుఁడు దేవుఁడు వేరొకడులేడూ లేడూ లేడు. ఆతఁడే దేవుఁడు. స్వామిపుష్కరిణికిఁ దుల్యమగు తీర్థమును గనరాదు గవరాదు.

చిత్రములఁ జిత్రము మటియొకటి. ద్రవ్యార్జనమునందే తత్పరులగు మానవులకా ద్రవ్యమువఁ గోర్కివడలింప దివ్యలీలల వినోదించును. నీగడనయందలి యింతయో యంతయో ధనమును వాకు భక్తిశ్రద్ధలతో నిమ్మ అప్పుడేనేను నీకోర్కులం దీర్తును.

ద్రవ్యమందలి యాకాంక్షను నాకైవీడుము. నీకగు కోర్కలు నేదీర్తుననును. ఇట్లాదేవుఁడు కలియుగమున నిత్యమును ద్రవ్యోపార్జనా సక్తిసంసక్తునట్లుతోచుచు నెల్లమానవులతో వినోదించును. కలియుగమందలి యాతని దివ్యలీలలును, మంగళమయ వినోద చరిత్రమును లేశమునేని వర్ణింపఁ గల్ప శతములకును వశముకాదు.

ఆచార్యమహిమ - పురుషార్థప్రాప్తి

సర్వశాస్త్రార్థపారగా! వేదవేదాంతపారంగతా! సూతభగవానుఁడా! గురువరా శ్రయమున మునిజుఁడు పరాగతిని బొందునంటిరిగదా. ఆగురుగౌరవము, ధన్యమగు వైష్ణవధర్మ ప్రాశస్త్యము, మాకుసవిస్తరముగాఁ దెలియఁ జెప్పుండని శౌనకాదులడుగ నాసూతముని వరుండిట్లనియె. ఓ మునిసత్తములారా! మనసుంచియాలింపుడు. ఆదివరాహమూర్తి రసాతలమునుండి, భూమినుద్ధరించిన పిమ్మట వేంకటనగరాజమున నెలవుకొనియెంగదా. అత్తరి ధరణీమాతచే నడుగంబడి శ్వేతవరాహమూర్తి హృదయంగమములగు వైష్ణవ ధర్మములు ద్భోధించెను. అవియెల్ల వ్యాసముని సత్తముని ప్రసాదమున నేనెఱుంగంగాంచితిని. ఓ తపోధనులారా! గోప్యాతిగోప్యములగు నాధర్మములన్నియు మీకునే సంగ్రహించి చెప్పెదను. శ్రద్ధతోనాకర్ణింపుడు. ఆవైష్ణవధర్మము లందలి చలింపని విశ్వాసమే పరమగతి విశ్వాసానుసారిణియగు నాచరణము ఆచరణాను సారియగు విశ్వాసము అదియెంతయున్న నంతంత సిద్ధియుఁ జేకూరును. కేవల బోధలుగాదు, తాను అట్టిపవిత్రాచరణ కలవాడై బోధించునాతడే గురుడు భగవత్స్వరూపుడు పరమధర్మమును, బరాగతిని, నిస్వార్థబుద్ధి నుద్బోధించు నాతఁడే పరమగురుఁడు. అట్టిగురుసత్తముఁడే పరమధర్మము, పరాగతి. ధర్మప్రవృత్తిని గల్గించి యాత్మోద్బోధన మొనరించి యాగురువరుండంతలోనన పాపములన్నియు నాశమొనరించును. కావున నెల్ల విధముల యత్నించి పరమగురుఁ దెలిసి యాశ్రయించునది. నిండువిశ్వాసముంచి తరించునది. యాతని పవిత్రబోధలవిని యాచరించి తరించునది. నీపాపములు నీగురుఁడు, వాగురునిపాపములాతని గురుఁడు, నాతనిపాపము లాతనిగురుఁడు నిట్లు పరంపరా గతముగఁ బాపములు హరించుచుందురు. గురులకెల్ల గురుఁడు పరాత్పరుఁడెల్లరి పాపములు హరించును. ఆజగద్గురునందు నిండు విశ్వాసముంచి యాప్రభునాజ్ఞలు తూచా తప్పక పాలించుటయే యుత్తమమార్గము, తరుణోపాయము. దయామయుఁడగు శ్రీవిష్ణుభగవానుఁడే సద్గురురూపమున శాస్త్రహస్తములు సాచి సంసారసాగరమగ్నులగు జనులనుద్ధరించును. భగవంతునందియిచ్చు నాచేయూత నందికొను మానవుఁడే ధన్యతముఁడు. న్యాయమామూల మెఱిఁగి ధర్మాధర్మ వివేకముంచి, శాస్త్రార్థములనెల్ల,

దెలిపి, తపోనిష్ఠుఁడు వేదనిష్ఠుఁడునై, తపోనిరతుఁడు, స్వాధ్యాయ నిరతుఁడునై, యహంకారమమకారములకు దూరుఁడై, మత్సరహీనుఁడై, శాంతిదాంతులఁ బరోపకారమే పరమ ప్రయోజనముగఁ గలుగునాతఁడే నిజమగు గురుఁడు; సర్వజనసంపూజ్యుఁడు. అట్టిగురునాశ్రయించియెల్లరకుఁ దరింపనగును. సంసారదావాగ్నిని బరితప్తులై భీతమనస్కులగువారు సర్వేంద్రియములను, వశమున నుంచికొని, పవిత్రులై, బుద్ధినొంది, సంసారమునందుఁ దగులముమాని, ప్రేమతో మనమునఁ బ్రాణిమాత్రుల విరోధమువీడి పూర్ణవిశ్వాసమున, భక్తియుక్తులై గురుని సమాశ్రయింపవలెను. ఆయాచార్యుని శ్రీపాదపద్మములందే భారమంతయు నుంపవలెను. ఆశ్రీహరిని మనంబున నుంచి దృఢమతిఁ జెడుగులయెడఁ బోక, నిత్యనైమిత్తికముల శక్తికొలఁదిగ నాచరించునది. పరధర్మాచరణానురక్తిమాని స్వధర్మతత్పరత నొప్పి యన్యమంత్రముల యన్యసాధనల పొంతఁబోక నిశ్చింతులై మోక్షమునందే మనసంతయు లగ్నమొనర్చి, దానికైయే తపించుచు శ్రీహరియందుననే భారమంతయునిడి మంచిగ వర్తింపవలయును. శ్రీగురుచరణ పరోజముల విశ్వాసము, భారమునుంపవలెను. గురువులకెల్ల గురువు భగవాముడు శ్రీహరి ఆగురునియొక్క ఓం వమోనారాయణాయ. ఓం, వమః శ్రీవేంకటేశాయ. అమ అష్టాక్షరీమంత్రము కంటెమంత్రములేదు. శ్రీమన్నారాయణుఁడు గాక వేరుదైవములేడు. కర్మయోగమునకు మించినయోగములేదు. అనిశ్రుతిస్మృతులెల్ల వచించుచున్నవి. ఇదియెటింగి యాచరణమున నుంచినడుచుకొను వానికీ దేహాంతముననే పరమపదము చేకూరఁగలదు. అన్న మునులాకర్మయోగమెట్టిదో దానిఫలమేమియో యెఱుఁగఁ జెప్పుండవ సూతుండిట్లనియె.

కర్మయోగము

ఓమునిప్రకాండులారా! దయామయుఁడు భగవానుఁడు దీని వచించెను. అద్దిదెలిసి గురువరుండు వాకుంజెప్పెను. నాయోపినకొలందిగ నది నేనిపుడు చెప్పెదను.

జీవితసంగ్రామమును నరుఁడు కొనసాగింపనేవలయును. కర్తవ్యకర్మను జేయనేవలయును. కాని యాకర్మనుజేసియు దానిచే బంధితుఁడు కాకుండుటకును, బంధచ్యుతుఁడై పరమపదముం బడయుటకును, భగవంతుడుపాయమును నాచరణయోగ్యమును జెప్పెను. అదియే కర్మయోగము. ఈయోగమునెంతయాచరించిన, వందెంతముందువకేగిన వంతయుమేలే. దానికి భంగమునులేదు, వ్యతిరేకమునులేదు. చేపిన కొద్దియైనను మహద్భయమునే తొలఁగించి రక్షించునని, మహత్ఫలము నొసంగునని దృఢముగ వభయమొయఁబడినది. త్రైగుణ్యవిషయములగు వేదకర్మలు కామ్యములై

కర్తను బందితుని జేయునవి యేయయ్యును, గుణాతీతుఁడై కర్తృతాహంకృతిని ఫలవాంఛను విడిచి చేయువాని కవియే బంధమోక్షముంగూర్చును, బరముంజేకూర్చును. అవ్వికర్తవ్యములు వానిని గర్తవ్యములుగనే చేయవలయును. కర్మనువిడిచి పోమరియగుటకంటెఁ గర్మాచరణ మెంతయుమేలు. కర్మచేయకున్న శరీరయంత్రమే పాగదుకదా. అట్టిచోఁగర్మవీడితినను వృధా హంకృతియేల?

ఇకఁజెప్పునదేమనఁ గర్మలనుగాదు విడువవలసినది; ఆకర్మఫలవాంఛను, కర్తృతాహంకారమును సిద్ధించినను గార్యము సిద్ధింపకున్నను సమభావమున స్థిరమతి నుంటయే యోగము. కష్టము సుఖమున కర్తవ్యకర్మను యోగయుక్తుఁడై చేయవలయును. కర్మఫలత్యాగము కర్మయోగమున నుత్కృష్టవిషయము కోరుటలేదని ఫలము కలుగకపోదు. ఫలత్యాగికిఁగోరకయెయుత్కృష్ట ఫలము పెక్కుమడుగులు చేపడును. చేపడకున్నను గర్తవ్యమును గర్తవ్యముగనే చేయవలెను. అదియేయోగము. కోర్కెను వీడి బుద్ధియోగమునఁజేయు కర్మలెంతయు శ్రేష్ఠములు. ఫలవాంఛతోఁ జేయుకర్మలు హీనములు. కర్మ భగవంతుని దిగ, ఫలమును భగవంతుని దిగనెంచి మమకార అహంకారముల వీడి కర్తవ్యము పవిత్రముగ దృఢమతి నొనరించుటయే యోగము. అదియే కర్మచేయునేర్పు అట్టియోగబుద్ధినిచేయు కర్మ కర్తను బంధితుని చేయఁజాలదు. అట్టిసమబుద్ధియగు కర్తకుఁ బుణ్యపాపములంట నేరవు. అతఁడు బంధవిముక్తుఁడైయే దుఃఖమును నుపద్రవమును లేనియవ్యయమగు పరమపదమును బొందఁగాంచును.

పరమార్థము నెఱిఁగి న్యాసవిద్యాతత్పరుఁడై ధ్యాననిష్ఠను మితాహార నిద్రలఁబూని వైరాగ్యము నాశ్రయింపవలెను. అహంకార రహితుఁడై మనోవాక్కాయములు వశమున మంచికొని యనగాఁ ద్రికరణశుద్ధిగఁ గర్మలదృఢమతి నాచరించుచు సర్వేంద్రియముల నిగ్రహించి సంయమియై యేకాంతస్థానము నొంది శాంతచిత్తమున నుండి, బలదర్పములు, కామక్రోధములు లేనివాఁడై, యహంకార మమకారములు పొందక సంగరహితుఁడగువాఁడే బ్రహ్మధ్యానమును బొందును. తత్ప్రభావమున బ్రహ్మభావము నొందుటకును నధికారియగును. బ్రహ్మభావమునొందినవాఁడు ప్రసన్నచిత్తుఁడగును. ప్రసన్నచిత్తునకు వాంఛాశోకమోహములంటవు. సర్వభూతసముఁడు కాగావానికిఁ బరమోన్నత హరిభక్తియుం గలుగును. అట్టిభక్తి తత్పరతచే నాతఁడు పరమాత్ము శ్రీహరిని గేశవు నెఱుంగఁగలుగును. భగవత్తత్వముందెలిసి యాత డటుపిమ్మట, నిర్మలబుద్ధి సంపన్నుఁడగును. నిర్మలబుద్ధి వొందినవానికి నిర్మలభక్తియుఁ దానభగవత్ప్రాప్తియు గలుగును. భగత్ప్రాప్తి కలిగినివానికి విష్ణుసాయుజ్యము ముక్తిభాగ్యము నొదవును. న్యాసవిద్యానిష్ఠితులగు మానవులు కర్మత్యాగముం జేయుదుమందురు. కాని నిజమునకా కర్మల పూర్తిత్యాగమనునది

యగునదికాదు. ఆదియసంభవమేయగును. నియతనిత్యకర్మల విడనాడుట కడుంగడు మోహమూలకము. ఎవ్వడును గర్మను విడిచినంతమాత్రమున నిష్కర్మతనొందఁడు. కర్తవ్యకర్మను జేయమానినంతనె జ్ఞానసిద్ధియు నొందఁడు. ఏవ్యక్తియు నేకర్మముఁ జేయక యొక్కక్షణమేనియు నుంట యసంభవము. మనుజులచే నెల్లవేళల ననుక్షణ మేదేనొక కర్మయాచరింపఁబడుచునే యుండును. వివశులు ప్రకృతివశులునగు వారిచే, మానవులచే గర్మయనారతము చేయఁబడుచునే యుండును. కాని పరమార్థమునెఱిగి చేయువాని, యోగివరుని కర్మ, యాత్మ వికాసము కలిగించును. వాంఛలఁగొట్టుమిట్టాడు వానికర్మ యాత్మను స్థిరముగ బంధించును.

కర్మత్యాగమమనది విడంబవమేయగును. తిండితింటయు, నిదురించుటయుఁ, గర్మలేయగును. తిండికై సేద్యమెంతకర్మయో, ఆతిండికై బిచ్చమెత్తుటయునంతయే కర్మ. పైగా వితరుని కర్మఫలమును, తానన్యాయముగ గొనియనుభవించుట మహాదోషము. బిచ్చమెత్తుటయుఁగర్మమే. అదికాక కర్మసన్యాసమే ముక్తియన్న బిచ్చమిడు వానింగూడ, కర్మమవీడు మనవలెమగదా వాడును గర్మను వీడిన తనకు బిచ్చమేది. తనముక్తికై వేరొకవిచే కర్మచేయించి వాని విముక్తి హీనునిం జేయవలెనా? ఇదియెక్కడి ధర్మము? సన్యాస మమనదివట్టి దబ్బర. పొట్టకై చెట్టునఁగల కాయఁ గోయుటయుఁ, గ్రిందఁబడిన ఫలమేరుటయుఁ, గర్మలేయగును. కావునఁగర్మల విడనాడిన మానవునకు దేహధారణమే కష్టమగును. బ్రతుకే యసంభవము. కావుననే సేవాత్యాగాది నియతకర్మలు పేయవే వలయును. వాని కర్తృత్వభావమును నహంకారమును, ఫలవాంఛను మమకారమును వీడవలయును. ఆకర్మభగవానునిదే యని పవిత్ర కర్తవ్యబుద్ధిని నిస్సంగతనొనర్పవలెను. త్యాగమొనర్చువది కర్మనుగాదు; కర్మఫలత్యాగ మొనర్పవలెను. ఫలమున కాశింపరాదు. ఫలకాంక్షలేవియెడ పాపమునకందు స్థానములేదు. మనసుచెడుగునకుం జారదు. దేవునిదవియు, గర్తవ్యమనియు, నెఱుంగుట నాచరణమునఁ గొఱంత గోరంతయురాదు. శ్రద్ధాపక్తులు తక్కువకావు. చెడుగునకు, బాపాచరణమునకు నందునఁ జోటేలేదు. కావున నదిపమ్యగాచరితమగును. అట్టి సమ్యగాచరిత పవిత్ర కర్తవ్యకర్మలే యజ్ఞములగును. వావివే తాను పూజగగ్రహింతువని భగవంతుడు చెప్పియున్నాఁడు.

కర్మేంద్రియములను బలవంతమున నణఁచి పట్టియుంచి మనసునందెల్ల వేళల వింద్రియార్థముల, భోగములఁ దలపోయుచు నుండునాతఁడు వట్టిదాంభికుడు, మూఢుఁడు. కావున వింద్రియములను మనమునకు వశముగనొనర్చుకొని మనసును నాత్మవశముగ స్థిరముగ నొనర్చుకొని విగ్రహమునఁ గర్మఫలమున కాశగొనక కర్తవ్యములను జేయుచు యోగబుద్ధిని గర్మేంద్రియములచేఁ బనిగొనువాతఁడే శ్రేష్ఠుఁడు. యోగి.

ఇక చెప్పునదేమన స్వార్థమును వీడి, ఫలాసక్తిని మానిచేయుకర్మ యజ్ఞకర్మ. అట్టియజ్ఞ కర్మవలన బంధములు కలుగవు. స్వార్థప్రేరితములగు నితరకర్మలు మనుజుని బంధించును. కావున ముక్తసంగుఁడై ఫలాసక్తిమాని భగవంతుని కొఱకై బాగుగ కర్మనాచరింపవలెను. ఆఫలము భగవంతునకే సమర్పితము కావలెను. కర్మతోడనే మావవుడు పుట్టెను. కావుననే మనుజులు కర్మజేయక యుండరాదు. ఉండలేరు. కర్మహీనుడగువానికిఁ బాపము చుట్టుకొనును. ముమ్మాటికి నిక్కము.

భగవంతుఁడే "నాకుఁ జేయవలసినదియులేదు, కోరఁదగినదియులేదు, పొందరానిదియులేదు. కాని నేను లోకహితార్థము కర్మలను జేయుచున్నాఁడను. కాని వన్నాకర్మలంటవు. నాకాకర్మల ఫలమందునఁ గోరికియే లేదుగద" అనిపలికియున్నాడు. భగవంతుఁడే యట్లుచేయుచున్నాడనఁ గర్మాచరణ మెంతయుక్తమో యెఱింగి యాచరించి తరించవలెఁగదా. పవిత్రమగు యోగయుక్తమగు కర్మచే చిత్తశుద్ధి చేకూరును. యోగయుక్తమగు పవిత్రకర్మయే చిత్తశుద్ధికి సాధనము. ఇది నిక్కము. స్వార్థవాసనలేనిదయ, దానము, నెల్లమానవులఁ బ్రాణులఁగల పరమాత్మ నెఱింగి నిష్కామమునఁ జేయుసేవయు వాదిగఁగల కర్మలన్నియు యజ్ఞములె. కర్మమునకు, యోగమునకు జ్ఞానముచేతనే పూర్ణతసిద్ధించును. అట్లే జ్ఞానమునకును గర్మయోగమువలననే పూర్ణత చేకూరును. అవ్వియన్యోన్యపూరకములే కాని వ్యతిరేకములుకావు. పవిత్రయజ్ఞాచరణ మెల్లయ భావములఁదీర్చు కామధేనువు. కావున యహంకారములేని త్యాగయుక్తమగు కర్తవ్యాచరణమే, యజ్ఞాచరణమే పరమధర్మము; పరమగతి. కోరికలతోడి కర్మఫలము పరిమితమేయగును. కర్తృతాహంకృతి మానిచేయు కర్తవ్య కృతిని ఫలమును నాదనుటకు గోర్కికిం, దావులేదు. చేయునది చేయించునది యాతఁడే కావున దానిఫలమును వాపరాత్పరునిదే. కావున కర్మఫలమును నాతనికే వీడుచు గర్తవ్యకర్మల నిరంతరముగ నాచరించునది. నిస్సంగుఁడై ఫలాపేక్షవీడి చేసిన యజ్ఞములచే శ్రీహరి పరంధాముఁడు ప్రసన్నుఁడై యెల్లయభీష్టములుం దీర్చును. అట్టియజ్ఞ కర్మలిహమునఁ బరమున వాని బంధించునవి కావు బంధింపఁజాలవు; ముక్తునొనర్చి సాయుజ్యమునకుం గొనిపోవును. ఇకను జాలునని తృప్తినొంది కర్తవ్యముల నిజకర్మల వీడరాదు. ఆ యజ్ఞకర్మల వాసక్తికొనక చేయుచునే యుండవలయును. వానివీడిన వాడు దొంగయేయగును. కర్మవిరహితుని, కర్మచేయకయే తినువాని, తింటయుఁ దిరుగుటయు దొంగతనమే యగును. ఆవికర్మలు కావా? వానినేల చేయవలెను? ఇతరుని కర్మఫలమును దాము గుడుచుచున్నాడుకదా! కావునవాఁడే మహాచోరుఁడు. కావున ప్రతియొక్కరుఁడును స్వధర్మము నాచరింపనేవలయును. అట్టి ధర్మాచరణమే భగవదాజ్ఞా పాలనమే, సత్యము,

పర్వసమత, పవిత్రప్రేమ, దయ, సేవ, సదాచరణము నాదిగ నాచరణనుంచి యాతని యాజ్ఞల పాలించుటయే మానవకర్తవ్యము.

ఉత్తముండేదిచేసిన నదియెచేయఁదగిన కార్యముగ జనులెంతురు. వారాతనిని ప్రమాణముగ నాదర్శముగ గ్రహింతురు. కావున యోగి తనకు నవసరము లేకపోయినను, సామాన్య నట్లకర్మల, పవిత్రకర్తవ్య కర్మల యోగయుక్తిని జేయనేవలయును. లేకున్న నెల్లజనులును నకర్మణ్యులగుదురు. వారిని భ్రష్టులుగఁజేసినవాడు తానేయగును. కావున నెంతటి వాఁడయ్యును గర్మను. విధ్యుక్తమును, గర్తవ్యమును మానకచేయవలయును. ఇటఁబరిణితునియు, నపరిణితునియుఁ గర్మాచరణమున మనఃప్రవృత్తియే భేదము; స్థూలదృష్టికి భేదమేకానరాదు. కావుననే లోకసంగ్రహార్థమైయే కర్మను దాము జేయుచున్నానని శ్రీకృష్ణ భగవానుఁడు పలికెను. యోగయుక్తుఁడు తానొకపవిత్ర కర్మమును బొంది తోడివారల, తనతరువాతి వారల నాదర్శవంతులుగఁ జేసి యుద్ధరింపవలెను. ఇదియేకర్తవ్యము. కర్మయోగము.

యోగిజనులహంకార మమకారములంటని మనసునఁ గర్తవ్యము నొనరింతురు; అందునాత్మవర్తించుట లేదనియెఱుంగుదురు. భగవంతుఁడు శ్రీకృష్ణపరమాత్మ మాటిమాటికి వొక్కి చెప్పినది. ఆశామమకారములను, నహంకారమును వీడి యాధ్యాత్మ చింతను, యోగబుద్ధిని వెల్ల కర్తవ్యకర్మలను, ఆచరించుచు కర్మఫలమును భగవంతునకే యర్పించి విచారమును మాని జీవితసంగ్రామమును విజయవంతముగఁ గొనసాగింప వలెను. ఇదియే దేవదేవుని మతము, నభిమతము. దీనినెవ్వరు శ్రద్ధావంతులై, యసూయ రహితులై, యమపరింతురో వారలాకర్మబంధములంబాసి ముక్తులగుదురు. కర్మఫలమును కేవలముకాదని విడుచుట కంటె దానిపరమేశ్వరునకే, పరంధామునకై, విడుచుటలో మహాద్వేషము కలదు. ద్వేషబుద్ధిని మూర్ఖులై భగవంతుఁడు స్వయముగఁ జూపిన యాదివ్యమగు మార్గమునుబట్టి నడువనివారిని, కర్తవ్యపరుల నిందించువారిని, నెల్లవిధములఁ బతితులుగా, భ్రష్టులైనశించువారినిగా, శుభవిదూరులుగా నెఱుంగవగును.

జ్ఞానులకు రాగద్వేషములు ప్రబలశత్రువులు అవ్వి జ్ఞానము నణఁచివేయఁజూచును. వానికిందావు లింద్రియములును, వింద్రియార్థములును. కావున యోగిగానుండు వాఁడింద్రియముల, వింద్రియార్థముల వశమున నుంచికొని, రాగద్వేషములను దరిమి, దరిజేరనీయఁడు. వానివెంటింగి తొలగించును. వానిందొలఁగించుటకుఁ బ్రధానసహకారము సహజస్వధర్మాచరణమే. పరధర్మమువందాశఁగొని పరుగులిడు వానికి నాత్మనిగ్రహము, సమబుద్ధి, కలుగుటయు, మమకారాహంకారములు మాయుటయుఁ గలలోని వార్తలే. ఎట్టిదైనను స్వధర్మమే యన్నివిధములఁ బరధర్మమునకంటె నెంతయుమేలు.

వరధర్మమెంత ఘనముగ, సుగమముగ, దోచినను స్వధర్మమే మేలు. స్వధర్మమున మరణమేయైనను మేలేయగును. స్వధర్మమే సుఖావహము. పరధర్మము భయావహము. స్వధర్మాచరణమున వాంఛా మమకారములంటక యుండనగును. పరధర్మాచరణమున వాంఛామమకారములంటును. కావుననే భయావహము. కోరిక (కామము) రజోగుణోద్భవము. ఆకామమె క్రోధముగఁ బరిణమించును. కావున జ్ఞానులకుఁ ప్రబల శత్రువగు కామమగ్నివంటిది. అద్దియెవ్వరిని జేరిన వారినే కాల్చినాశముచేయును. ఆకామమునకుఁ బట్టుకొమ్మ లింద్రియములును, మనసును. కావున యోగి తొలుదొల్త నింద్రియముల నధీనమున నుంచుకొనవలయును. ఆమీఁదట జ్ఞానవిజ్ఞానముల వశింపఁజేసెడి పాపస్వరూపమగు కామమును దృఢనిశ్చయంబునఁ బాఱఁదోలవలయును. ఇంద్రియములు బలవంతములు. ఇంద్రియములకంటెను మనసు శ్రేష్ఠమును, బలవంతమును. ఆమనసునకంటెను బుద్ధియును, నాబుద్ధికంటెను నాత్మయును శ్రేష్ఠములు; బలవంతములగును. అట్టి సర్వోత్తమమును, బలవంతమునునగు నాత్మనెఱింగి, యాత్మవశమగు బుద్ధిచే మనసునునదుపున వశమున నుంచికొని దుర్జయమగు కామమను బరమశత్రువును జయింపవలయును, దరుమవలయును. ఇంద్రియముల నదుపున వశమున నుంచవలెను. యోగియగు వానికియ్యదియ తొలితొల్తటికార్యము. అట్టులెఱిఁగి కార్యాచరణమొనర్చి కడచిగట్టెక్కిన వాఁడె యోగివరుడు, యుక్తతముఁడు.

పరమాత్మ తానీయోగమును దొలుదొల్త వివస్వంతునకుం జెప్పెను. వివస్వంతుండు మనువునకును, మనువిక్ష్వాకునకును బోధించిరి. అట్లు పరంపరగ రాజర్షులందు వచ్చుచునేయుండి, కాలగర్భమున మాటువడెను. ఆయోగమునే శ్రీకృష్ణపరమాత్మ ప్రాణప్రియుండవి భక్తుండని పార్థునకుంజెప్పెను. దానినెఱింగి వ్యాసభగవానుఁడు కనికరించి యావక్తులగు దీనులగు మానవులకు నెల్లరకందింపగోరెను. ఆగురువరు ప్రసాదితమే, ఇదిమీకు నేఁజెప్పితిని.

ఆనాఁడు భగవంతునెఱింగి యాతఁడంది యిచ్చిన యోగమవలంభించి పాలకు లిక్ష్వాకాదులు రాజయోగులై, కర్మపరులై, ప్రజలందునం బరమేశ్వరుంగాంచుచుఁ బరమేశ్వరకార్యముగ పరిపాలన సాగించి ప్రజలను సుఖపెట్టితాము తరించిరి. సూర్యభగవానుఁడన కేవలమునొక గ్రహమనుకొనరాదు. ఆగ్రహాధిపతియే సూర్యుడు. ఆతని నియుక్తినే యాగ్రహమునడచుచున్నది. యాతఁడేతదాచరణకర్త, కారకుఁడు. నిత్యకర్మశీలుఁడు, కర్మయోగి, సూర్యభగవానుఁడు. ఆతఁడు కర్మచేయుచున్నదే యెఱుఁగఁడు. ఆకర్మసహజముగనే యాతనిచే జరిగిపోవుచున్నది. కావుననే యాతఁడు

కర్మచేయుచునే చేసినవాఁడుకాఁడు. ఆతని యుదయముతోనే లోకము కర్మ ప్రవృత్తి మగుచున్నది. లోకమున ననంతమగు కర్మజరిగిపోవుచున్నది. ఇదియంతయు నాతని ప్రేరణము. కావునే యాతఁడేమియుఁ జేయకయేయంతయుఁ జేసినవాఁడగుచున్నాఁడు. అనంతకర్మ నాచరించుచున్నవాఁడగుచున్నాఁడు. ఇట్లుగ సూర్యునట్లు అవిచ్ఛిన్న కర్మపరుఁడగు వాఁడేయోగి, కర్మయోగి; తరించువాడు.

మమకారాహంకారములకు దూరుఁడై భగవద్భక్తుఁ డెల్ల ప్రాణుల, దీనమానవులఁ గల భగవంతు గుర్తించి, యెవ్వరిని హింసింపక వారివలన నేమియుఁ బ్రతిఫలమును వాంఛింపక వారిసేవలఁజేయును. అదియే భగవత్సేవ. మానవారాధనయే మాధవారాధనము. ఆభక్తుఁడే మానవమాత్రారాధకుఁడే భూతదయాపరుఁడే యోగవిత్తముఁడు. ఆతఁడు నిత్యతృప్తుఁడై, సుఖదుఃఖములను, మానావమానములను, హానిలాభములను, శీతోష్ణములను, జయపరాజయములను, సమముగనెంచి యెందుననురాగ ద్వేషములు మాని, అవ్వానిమనమున నంటనీక, సర్వవ్యాపియగు నాపరాత్పరుఁదనయందునను ఎల్లడనెల్లర నెల్లయెడదనును, దనయందున నెల్లరను గనుంగొని డెందమున నాసర్వాత్మను నిరంతరము విల్పిధ్యానించుచుఁదనియును. ఆతడెయోగి, భక్తుఁడు.

ఆయాకాలములందు స్వాధ్యాయమును, యోగమును నాచరింపనేవలయును, మానరాదు. నిత్యనైమిత్తిక కర్మలశక్తికొలందిగ యోగయుక్తిని సమాచరింపనేవలయును.

వేంకటాచలమునను, ఇతరదేవాలయ ప్రాంతములను బృందావనముల నాటి పెంచి తులసిమాలల దేవునారాధించుట, ఆలయములఁ దత్పరిసరములనూడ్చియు, వలికిశుభ్రపఱచియు, ముగ్గులిడుటయు, దేవునుత్సవములఁ జరిపించుటయు, వందువఁబాల్గొనుటయు, దేవునకు నివేదించి జలాన్నఫల పుష్పములు వస్త్రాభూషణములు, దేవునకర్పించి తత్ప్రసాదమంది, ప్రాణిమాత్రముల దీనజనముల విద్వేషరహితుఁడై యారాధించి యన్నపానములిడి, సంతృప్తులం జేయుటయు, దేవునారాధించుటయేయగును; దైవాజ్ఞాపాలనమేయగును. దైవప్రసాదమును దీనజనులకిడి వారియందలి దేవుందని యింపంజేసి పిదప వాప్రసాదశేషమును దానుదిని శరీరపోషణము నొనర్చికొనదగును. అట్టిపురుషుఁడు పరాగతిని బొందితరించును.

కావునబుధుఁడగువాఁడు నిత్యనైమిత్తిక కర్మలను దైవార్పితముగఁ దప్పక చేయవలెను. మఱియు శాస్త్రవిరుద్ధములును నిందితములును గాని పవిత్రసేవాకర్మల నితరముఁ జేయుచుండవలెను. శరీరధారణము, భోగభాగ్యములు జ్ఞానవిజ్ఞానములు, బలసామర్థ్యములు క్షేత్రగృహారామములు, ధనధాన్యములు మొదలగునింకను దాను

చేకూర్చుకొనిన యెన్నెన్నిసాధన సంపత్తులు కలవో వానినెల్ల మానవుఁడు వినశ్వరములని యెంచి యెఱిఁగి, భగవదర్పితము గావించి, ప్రాణిసేవ మానవసేవల పానరించుచు బుద్ధిమంతుఁడు జీవితముం బవిత్రముగఁ గొనసాగింపవలెను. పాపాత్ముఁడు తప్పక నరకమునఁ గూలియాతనలంబడును; నీచాతినీచములగు జన్మలనంది పరితపించును. సుకృతాత్ముఁడవశ్యము సుఖములనందును. యోగయుక్తుఁడు సుఖదుఃఖములకుఁ బుణ్యపాపములకు నతీతమగు పరమపదమును బొంది తరించును. ఇదియెఱిఁగి బుద్ధిమంతుఁడు యోగియై నెమ్మనమున వేంకటాద్రీశుని సతతము సంస్మరించు చుండవలయును. గురుశుశ్రూషారతుఁడై సదాధర్మశాస్త్రము లెఱింగి యాచరింపవలెను. గృహస్థుఁడై యుండినచో జితేంద్రియుఁడై నిజభార్యానురక్తుఁడై చరించుచు నతిథ్యభ్యాగతుల నాదరించుచు సాధుసజ్జనుల సేవించుచు వారల నాత్మహితము నడిగి గ్రహించి సత్కృతుల నాదరింపవలెను. వేదార్థముల, వేదాంతార్థముల విచారించి యభ్యసింపవలెను. మిక్కిలిగఁజెప్పుట యెందులకు విధివిహితములగు కర్తవ్యములనెన్నడును విడువరాదు. నిషిద్ధకర్మలనెన్నడును నాచరింపరాదు. ఇదియే కర్మసంగ్రహము. తత్వసారము.

శ్రీ వేంకటేశ్వరాష్టోత్తర శతనామావళి

ఆపవిత్రనైమిషారణ్యమున దీర్ఘసత్రయాగకాలమున శౌనకాది మహామునులు సూతముని వరుంగాంచి యిట్లనిరి. ఓ సర్వార్థతత్వజ్ఞా సర్వవేదార్థపారగా, రౌమహర్షణి మునితల్లజా, ఎట్టిపూజలచే, నేవిధినారాధించిన శేషశైలవాసి వేంకటవల్లభుడు తొందరగ నప్పటికప్పుడె ప్రసన్నుఁడై కోరినకోర్కులెల్లఁదీర్పగలఁడు? ఇట్లడుగఁబడిన సూతముని వరుఁడు కొంతతడవాలోచించి, మునితిలకులతో నిట్లనెను.

ఓమునితల్లజులారా! మీరందఱు ధ్యానముంచి యాలింపుడు. భగవంతున కత్యంత ప్రియమును నత్యంతగోప్యమును నగునొకవృత్తము గలదు.

పూర్వకాలమున కపిలమునివరునిచే నడుగఁబడిన శేషభగవానుఁడీ మహత్సంపన్న మగు, దేవదేవునకమిత ప్రీతికారకమగు, పవిత్రమును, బుణ్యప్రదమును బాపనాశనమునగు శ్రీనివాసభగవంతుని యష్టోత్తర శతనామావళిని వినిపించెను. తొల్లి నలువ పర్ణదీ సంభవముల బంగరుతమ్మిపూలం గొనివచ్చి వానితో నీనూటయెన్మిది దివ్యనామములతో నాదిదేవునర్చించి తనయిష్టావాప్తినందెను. సర్వలోక పితామహుఁ డొనర్చిన గతినే యెవ్వరేనిపూజించి తరింతురు. ఇదోయాలింపుడు. ఆశేషశైలాధీశుని వేంకటేశ భగవానుని మనసును సంతుష్టినొందించునట్టి, మానవులకు నాయురారోగ్యములు, ధనధాన్యములు, సుఖసంపదలు నొసఁగునట్టి, మహదైశ్వర్యకరమగు, విశేషించి జ్ఞానప్రదమగు అష్టోత్తర

శతనామముల వచియించెదము. మునివరపూజితములగు నాదివ్యనామములతో నిండు పవిత్రమానసమును భగవంతునందుననె యుంచి యాదిదేవుదివ్యపాదముల వర్చించు టెంతయునొప్పును.

ఈయష్టోత్తరశతనామములకు ఋషిప్రజాపతి బ్రహ్మయ, అనుష్టుప్ఛందము, వేంకటేశుఁడు, శ్రీనివాసుడేదేవత, వానిబీజము నీలగోక్షీరసంభూతముగా విబుధవరులు వచించిరి. శ్రీనివాసులే వీనికిశక్తి, వేంకటాధిపుడె వానికి హృదయము. వానివినియోగము అభీష్టసిద్ధ్యర్థముగ వచింపఁబడినది.

ఓం శ్రీ వేంకటేశాయనమఃl	ఓం నమో వేంకటేశాయ
ఓం శేషాద్రినిలయాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ వృషభృగ్గోచరాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీవిష్ణవే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం ఓం శ్రీసదంజనాగిరీశాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీమేరుపుత్ర గిరీశాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ వృషాద్రిపతయే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీసరః స్వామితటీజుషే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీవజ్ర దృగ్విషయాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీకుమారాకల్ప సేవ్యాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ సువర్చలాసుతన్యస్త నైనాపత్య భరాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీరామాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీపద్మనాభాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ వాయుస్తుతాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీత్యక్త వైకుంఠలోకాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీగిరికుంజ విహారిణే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీహరిచందన గోత్రేంద్రస్వామినే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ శంఖరాజన్య నేత్రాబ్జవిషయాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీమహాపరి చరత్రాత్రే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీకృష్ణాయ	శ్రీవేంకటేశాయ నమః
ఓం శ్రీ అబ్జికన్యా పరిష్వక్త వక్షసే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ భక్తజీవానురక్త హృదయాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ సనకాది మహాయోగిపూజితాయ	శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ దేవజిత్ప్రముఖానంత దైత్యసంఘ ప్రణాశినే	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ శ్వేతద్వీప వసన్ముక్త పూజితాంఘ్రి యుగాయ	శ్రీవేంకటేశాయ నమః
ఓం శ్రీ శేషపర్వతరూపత్వ ప్రకాశనపరాయ	శ్రీ వేంకటేశాయ నమః
ఓం శ్రీ సానుస్థాపిత తార్క్ష్యాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ తార్క్ష్యాచల నివాసినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మాయాగూఢ విమానాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ గరుడస్కంధవాసినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అనంతశిరసే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అనంతాక్షాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అనంతచరణాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీశైలనిలయాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ దామోదరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ నీలమేఘనిభాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ బ్రహ్మాదిదేవదుర్దర్శ విశ్వరూపాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వైకుంఠాగత సద్దేమ విమానాంతర్గతాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అగస్త్యాభ్యర్థితా శేషజినదృగ్గోచరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వేంకటగిరీశాయ వాసుదేవాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ హరయే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీతీర్థపంచకవాసినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీవామదేవప్రియాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ జనకేష్టప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మార్కండేయ మహాతీర్థజాతపుణ్యప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వాక్పతిబ్రహ్మదాత్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ చంద్రలావణ్యదాయినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ నారాయణనగేశాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ బ్రహ్మాక్లుప్తోత్సవాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ శంఖచక్రవరావత్రమలసత్కరతలాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీద్రవ్యగ మదాసక్త విగ్రహాయ	శ్రీ వేంకటేశాయనమః

ఓం శ్రీకేశవాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీనిత్యయౌవన మూర్తయే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ ఆర్థితార్థప్రదాత్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ విశ్వతీర్థాఘహారిణే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ తీర్థస్వామిసరస్నాత జనాభీష్టప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ కుమారధారికావాస స్కందాభీష్టప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ జానుదఘ్న సముద్భూతపోత్రిణే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీకూర్మమూర్తయే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీకిన్నర ద్వంద్వశాపాంత ప్రదాత్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ విభవే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వైఖానసముని శ్రేష్ఠపూజితాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ సింహాచలనివాసాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీమన్నారాయణాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ పద్భక్తనీలకంఠార్చ్యనృసింహాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ కుముదాక్షగణశ్రేష్ఠసేనాపత్యప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ దుర్మేధఃప్రాణహర్త్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీధరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీక్షత్రియాంతకరామాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీమత్స్యరూపాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ పాండవారిప్రహర్త్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీకరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ ఉపత్యకాప్రదేశస్థ శంకరధ్యాతమూర్తయే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీరుక్మాబ్జవరపీకూల లక్ష్మీకృత తపస్వినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీలవల్లక్ష్మీ కరాంభోజదత్తకల్హారకస్రజే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీశాలగ్రామనివాసాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీశుకదృగ్గోచరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీవారాయణార్థితాశేషజీవదృగ్విషయాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మృగయారసికాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వృషభాసురహారణే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అంజనాగోత్రవతయే	శ్రీ వేంకటేశాయనమః

ఓం శ్రీ వృషభాచలవాసినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ ఆనందామృతదాత్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మాధవీయాఘహారిణే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ ప్రియంగుప్రియభక్తాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ శ్వేతకోలమరాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ నీలదేమపయోధరూపేక దేహోద్భవాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ శంకరప్రియమిత్రాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీచోళపుత్రాప్రియాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మధుర్మణే సుచైతన్యప్రదాత్రే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీమధుసూతవే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ కృష్ణాఖ్యా విప్రవేదాంతదేశికత్వప్రదాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ మాపామలనాథాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ బలభద్రాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ త్రివిక్రమాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీమహతే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీహృషీకేశాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ అచ్యుతాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ నీలాద్రినిలయాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ క్షీరాబ్ధినాథాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ వైకుంఠాచలవాసినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ ముకుందాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ జవంతాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ విరించాభ్యర్చితానీతసౌమ్యరూపాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ సువర్ణముఖరీస్నాతమనుజాభీష్టప్రదాయినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ పాపాయుధ జగత్తీర్థసమస్త ఫలదాయినే	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ గోవిందాయ	శ్రీ వేంకటేశాయనమః
ఓం శ్రీ శ్రీనివాసాయ	శ్రీ వేంకటేశాయనమః

ఈ శ్రీ వేంకటేశ్వరాష్టోత్తర శతనామమునుండును ఎవరు భక్తిశ్రద్ధలతో పఠింతురో, వినురో వారియందు శ్రీ వేంకటేశభగవానుండమ్మును ప్రసన్నుండగును. సిద్ధియగును. శుభమయమంగళప్రదమునవాడకయీఅష్టోత్తరశతనామములొడమునపాఠక

చేయవలెను. వేంకటాద్రీశు పరాత్పరు నీఅష్టోత్తర శతనామములతో నిత్యము పూజిం భక్తిశ్రద్ధలఁ జరుపువారు ముక్తిఫల మవశ్యముపొందుదురు. ఈ యష్టోత్తర శతనామస్తోత్రము గోప్యముగ నుంపఁదగినది. భక్తిశ్రద్ధలు కలవారికే తెలుపఁదగును; మనసులగ్నముచేసి పఠింపఁదగును. హృదయమున దేవునుంపక యొనర్చు పఠనపాఠనములు, ప్రార్థనములు వ్యర్థము. ఈ నామస్తోత్రమునే శేషమూర్తి కపిల మునిసత్తమున కుపదేశించెను. ఆకపిలమునివరుఁడు కరుణను నాకుందెలిపెను. భగవంతునకుం బ్రీతికారకమగు నీస్తోత్రమిపుడు నేను మీకెల్లరకును దెలియఁజెప్పితిని.

ఆ॥ భక్తియందులేదు స్వార్థంబునకుఁదావు.
స్వార్థముడుగు సేవ భక్తియెయగు
వేషభాషలందు వెల్లడించుట కాదు
వీతిచేతలందు నియతిఁజూపు.

ఓ ఋషిమునివరులారా! ఇంకను మీరేమి వినఁగోరెదరు? వచింపుడు నాతెలిసినంతవరకు నేమియుఁగొఱంతనుంపక చెప్పుదును. సందియమునకు నెడలేదని రోమహర్షణియన శౌనకాదులిట్లనిరి.

ఓ భగవద్భక్తిపయః పారావారరాకామృతకరా! నీవచింపఁబడిన శ్రీ వేంకటేశ మహాత్మ్యంబు మహాద్భుతంబు ప్రభుని యాసాటిలేని చరితయెంతయు నుదారము రహస్యభూతమగు ప్రభునామావళి, సుకృత కథామృతము వీనులవిందుగఁ గ్రోలితిమి. పరాత్పరుని దివ్యరూప సందర్శనోత్కంఠనను మానేత్రములు తహతహలాడుచున్నవి. ఇప్పుడపోయి యాదేవుని దర్శించి పూజింపఁగోరికగమన్నది. స్వామిపుష్కరిణిని తామురోడ మనములువ్విళ్ళూరుచున్నవి. కావున శ్రీ వేంకటేశు పేవలకు, బోవమాకమతివీయఁ గోరెదమన రోమహర్షణముని యిట్లనెను. అయ్యలారా మునిసత్తములారా! మీరెఱుఁగని దేమున్నది. ఇటమీరిపుడుపావరించుచున్న పత్రయాగమును పరిసమాప్తిచేయుడు కర్తవ్యాచరణమదేవు నభీష్టము. ఆమీద మీరుపయనమై మెలమెల్లన వేంకటాచలమును జేరుఁడు. ఆపవిత్ర పుణ్యభూధరమును బ్రదక్షిణించి, పరిపరములఁ దీర్థముల స్నానము లొనరించి యందలిదేవతల నారాధింపుఁడు. శుకపికశారికాది శకుంతపంతావ కల కూజితముల మనోహరమగు వారత్నపానువు నద్రిరాజ మధిరోహించి పద్మవన రంజితము స్వామి పుష్కరిణిని బ్రదక్షిణములతో స్నానమొనరింపుఁడు. దర్శనమాత్రముననే పాపముల నెల్లఁగడిగినైను, హృదయానందదాయకమై రోమాంచములఁ గలిగించు దివ్యవిమానమును గాంచి ప్రదక్షిణపూర్వకముగనందుఁ బ్రవేశించి భూవరాహమూర్తికి భక్తిని ప్రణమిల్లి పోయి యానందమున శ్రీవద్మావతీ శ్రీదేవులతోఁ గూడియున్న శంఖచక్రగదాధారియగు

బుండరీకాక్షుఁడును దరంగిత దయాసముద్రుఁడునగు శ్రీవేంకటేశుని గనులార వర్శించి శిరసాభివందనమొనరింపుడు. మనసారఁ బ్రార్థనములొనర్చి యష్టోత్తర శతనామావళితోఁ బద్మరాజితోఁ బూజించి తనియుఁడు. దుర్లభాభీష్టములఁ బడసి ప్రమోదమునఁ గృతకృత్యులై మఱిలుఁడు అనుచున్న సూతముని నాలించి తదనుమతి వాయుగముం గొన్ని దినంబులలో పూర్తిగావింపఁబూనిరి. పిమ్మట నానందకందళిత హృదయములనట నుండి పయనమును సాగించిరి.

శ్రీ వేంకటాద్రికి మునుల పయనము, వారటఁ జేరుట

మహర్షులు, భరద్వాజ కౌశికులు, క్రతుకశ్యప జాబాలులు, శౌనక పులహపులస్త్య గౌతమాంగిరసులు, దక్షదేవల, శతానందులు, కణ్వకౌత్సమృకండ మైత్రేయ దేవదర్శనులు మొదలుగ నెందఱెందఱో తపోధనులు, మహర్షివరులు బయల్వెడలి కలిసిపోయిరి. పోవుచువారు తన్మయత నందరేక కంఠమున నుచ్చైస్వరమున గోవింద, గోవిందా, వేంకటగిరివాసా శ్రీనివాసా, దేవదేవా! యని మాటిమాటికిఁ బలుకుచు పాగిపోవుచుండిరి. వారు భాగీరథిని స్నానమాడి, తరించి గౌతమింగాంచి, మ్రొక్కి మునుకలిడి, పోయి కృష్ణవేణిని స్నానమొనరించి తనిసిరి. అటులు పోవుచు నాతపోధనులందందు నెదురైన పున్నెంపుటేఱుల దీర్ఘంబులాడి ప్రమోదమునందిరి. తప్తజాంబూనదమయమును, పవిత్రానేక పుణ్యతీర్థయుతంబును, సర్వసిద్ధసంసేవితంబును, మదమంజుల మయూరకేకాప్లవ మనోహరంబును, దివ్యనిర్ఝర సమన్వితంబును, పుష్పఫలపూర్ణమనోహర దివ్యద్రుమ సంశోభితమును నగు వేంకటాద్రిని జేరి దాని ప్రదక్షిణమొనర్చి యధిరోహించి యేమియుఁ గొఱవడకుండఁ బూజాకార్యములెల్లఁ గ్రమమున నెఱవేర్చి వేంకటేశుం జేరి పరమపావన కైంకర్యపూజలఁ బొనరింపఁ బూనిరి.

శేషగిరిని జేరిన యామునులు నియమమున మంత్రములంబఠించుచు, పెలయేళ్లను సరోవరముల స్నానములాచరించుచు, మున్నతశిఖర రమ్యముల మణిమయ పర్వతముల గమంగొనుచు, శ్రోత్రపేయములగు పక్షుల కలకలారావముల నాకర్ణించుచు సామగానములుచేయుచు, సంస్తుతులొనరించుచు, సంభ్రమోత్సాహము లతిశయింప నృత్యములొనర్చుచు గోవిందాది హరినామములు బొబ్బలిడుచు బడుచులేచుచు వేలంబొర్లాడుచు వాతపోధనులు భక్తిపారవశ్యమున నానందమున నొడలుమఱచి పవిత్ర పర్వతరాజమువకుఁ గ్రమమునఁ బ్రదిక్షణమొనరించుచుం జేరి కపిలతీర్థమున స్నానమొనరించి శివగిరింగాంచి మ్రొక్కిరి. సిద్ధగంధర్వామర సంసేవితంబుమఁ మేరు శైలాభమునగు వాతిరుమల నధిరోహించి, యత్యద్భుతంబును, రత్నసానువుల హేమాద్రి కధికంబును, నభూతపూర్వము నగు వేంకట భూధరరాజమిదే యనుకొనుచుంబోయి,

మహోహారాతి మహోహాలమును, దివ్యాతిదివ్యమును, బరమోత్తమమునగు దేవిమామణి గనుంగొనిరి. స్వామితీర్థమువఁ దీర్థములాడి వరాహదేవు దర్శించి నర్చించి కోటికుంభ లావణ్య, కిరీటముకుటోజ్వలు, రమాకాంతామణి సంశోభిత విశాలవక్షు, ముక్తావా విరాజితుఁ జతుర్భుజు శంఖచక్రగదాధరు, నీలమేఘాభశ్యాముల దేవు, పీతాంబరధ శ్రీనీలా పద్మావతీ సహితు దేవదేవువిష్ణుని పద్మార్చిత పదాబ్జుని భగవంతుని శ్రీవరా గుండ్లింతలుగఁ జూచి, హర్షోత్ఫుల్లనయనులై పడిపడిదండములు పెట్టిరి. వేదసమ్మతమూర మంత్రములతో, స్తోత్రములతో నాదేవునెంతయు వినుతించియుఁ దనివినంద జాలకుండిరి.

మహర్షులు దేవు స్తుతించుట

ఆనంతధూరజుఁ కణముల లెక్కింపఁ గలవాఁడెవ్వఁడో యాతఁడే ఓభగవాన్, శ్రీవారి, నీగుణముల లీలల లెక్కింపంగలఁడు. భూమండలమంతయు భూతభోంతరములు మూఁడడుగుల వాక్రమించిన, ధర్మసంస్థాపన మొనర్చిన త్రివిక్రమునకు వందనములు. ఈ భూమివంతము దన పదియంగుళముల ప్రమాణముననే వ్యాపించియున్నవానికి, భూతభవిష్యద్వర్తమాన కాలములందంత వ్యాపించి యున్నవానికి విష్ణునకు నమోవాకములు. ఎవ్వనియేక పాదమున నీవిశ్వమంతయును బాదద్వయమున వ్యోమమంతయును నిండఁగి మణఁగి యుండెనో వానికి నాదిదేవునకు నమస్కరింతుము. ఋగ్యజుస్సామము లెవ్వనివలనఁ గలిగెనో, యావేదమయమును గోవిందునకుఁ గనువిందునకు వందనములు. ఎవనిమండి తురగాది జంతుసంతతులు, జడాజడములు కలిగెనో, ఎవనిముఖమున మండి విప్రులు భుజులు, బాహువులమండి క్షత్రియులును, ఊరువులనుండివైశ్యులను, పదద్వయముల మండి శూద్రులును బుట్టిరోయాజగత్కారణునకు హృషీకేశునకు నమోవాకములు. ఎవ్వాని నాభికమలమున చతుర్ముఖుడు బ్రహ్మయు ముఖమున వహ్నియున వింద్రుఁడు, నేత్రముల సూర్యచంద్రులు జన్మించిరో యాపుణ్యకర్తకుఁ బ్రజావతికిఁ బుండరీకాక్షునకు నమస్కృతులు. మానవులు నీగుణములపారముంగాంచలేక దూరమునవే యుండిపోవుచున్నారు. మానవులేమి, వేదములే నీగుణములపారముంగాఁ జాలక వలుకఁజాలక తొలఁగుచున్నవి. ఇట్లని శ్రావ్యములును మనోహారములును వేద స్తోత్రములచే వనేక విధముల స్తుతించి మనికపీత సుందరరాజీవములు గొనివచ్చి వేదములు మునిపత్తములు చెప్పిన తెఱంగునఁ దొట్రుపాటునందక నామావళిఁ శ్రీవేంకటేశుర్చించిరి.

కం॥ శ్రీవేంకటగిరివాసా!
దేవేశా! శ్రీనివాస! దీనార్తి హరా!
సేవించెదఁ గీర్తించెద
భావించెద నెడఁద విడని భక్తినియుక్తిన్

మగంధిఁ-

కొన్నవడ్డికాసులెల్ల కోటిరెట్లు లెక్కగా
నెన్ని, మించికామితార్థమిత్తు భక్తకోటి కా
పన్నరక్షకుండ వీవ; పాలితామరాధిపా!
నిన్ను వడ్డికాసులయ్య నిచ్చలున్ భజించెదన్

పంచచామరము

ధరాధరంబులేడు దాటిదంటవైవసించుచున్
పరాకులేక, మామొఱల్గుబాలువం జెవింబడన్
బరాబరి న్బరుంగువెట్టి వచ్చి యందుకొందువో
వరాలతండ్రి యేడుకొండలయ్య వందనాలివే

చ॥ ఇడుములు వాపుకర్తలు మఱెవ్వరులేరని నమ్మియెవ్వరేన్
ముడుపులుకట్టి భక్తిఁగడు మ్రొక్కులు మ్రొక్కిన వారి కోరికల్
కడవడవీక కూర్తువటకామిత పత్ఫలదాత వేంకటే
శుఁడ కనకాద్రి వాసమముఁజూడుము కన్నులనొప్పు ప్రేమతోన్

తే॥ వేంకటేశుండె దేవుండు వేరొకండు
లేడు లేడందు, ఱేడుల ఱేడతండు
అతని శేషాద్రివాసున నారతంబు
భక్తిమనపారఁ గొల్తును బ్రస్తుతింతు.

కం॥ ఎవరేరూపునఁ గొలిచిన
వెవరేపేరునను బిలిచి యెంచిన భక్తిన్
అవియెల్లనుగైకొని కృప
దివిచి దరికి వేలెడు ప్రభు! దేవరమ్రొక్కుల్

తే॥ పతులమోమున నెడదందుసగము మేన
దాల్చిజగములఁ బుట్టించి, దయను బెంచి
కాలముంబొందఁ జేసెడి ఘనులు మువురు
మూర్తులకు మూలమూర్తికి మ్రొక్కుదెపుడు.

సీ॥ తారలేమణులుగాఁ దగఁగూర్చి తీర్చిన
యవరంజి బొమిడికయులరఁదలను.
రేబవళ్లను జేయు రేరాజు దినరాజు
కనుదమ్ములను, మొగమ్మున నవలము
భుజముల వేల్పులు పొలుపొందుచుండంగఁ
బెన్నురంబునలచ్చి చెన్నుమీఱి
బొడ్డుతమ్మివి బమ్మ బొజ్జనులోకాలు
బడముల బడములు తొడలనొప్ప

గీ॥ పాదపద్మంబె వ్యోమమై పరిఢవిల్ల
రోదసీమండలమున వీరూపమొప్ప
నీవకాకొండు లేదంట నిజముకాదె
దేవదేవ నమస్కృతుల్దీనశరణ.

వ॥ దేవదేవా! జగత్పితా! దీనరక్షకా శరణు శరణు; రక్షింపుము; మమ్మును శాంతము సుస్థిరము నొవర్పుము; చంచలేంద్రియమ్ముల వదుపుమండ నమగ్రహింపుము. నామనంబెప్పుడు నీయందె నిశ్చలముగ మండ వదాచరణుడమగ నమగ్రహింపుము. ద్వంద్వాతీతబుద్ధి పర్వసమభావము నొపంగుము.

ఓం శ్రీ వేంకటేశాయ నమః ఓం నమః శ్రీ వేంకటేశాయ,
ఓం నమో భగవతే వేంకటేశాయ.

అంతట జగద్ధాత శ్రీ వేంకటాధి నాథుడు ప్రపన్నుఁడై వారికిట్లనియెను. ఓ తపోధనులారా! మీయునికికిఁ జేతకు, భక్తిశ్రద్ధలకు వేనెంతయుఁ బ్రీతుఁడనైతిని. ఓ బుధవత్తములారా! శ్రీ వేంకటాచల మాహాత్మ్యశ్రవణము వలవనే మీకుమేము చిరకాలతపశ్చర్యవలనఁ గలుగువలము నొపంగుచున్నాను. మునివరులారా! మీకు వలయువభీష్టము లెల్లనొసఁగితివి. కడుంగడు దూరమున మున్నవారైనను నీవేంకటాచల మాహాత్మ్యమును, విశేషించి కన్యామాసమున శ్రద్ధాభక్తులతో వినువారికిని,

విమపించువారికిని, జదువువారికిని, జదివించువారికిని నేను సులభుఁడను; వారికి ధనధాన్యములును, భూగృహములును పుత్రపౌత్రులు మొదలుగ నభీష్టములెల్ల నొసంగుదును. దేహాంతమున వారికి మదీయపుణ్యధామమునే యొసంగెదను.

ఈరీతిని వరములుపొందియు నాతపోధనులైదు వత్సరములాదేవు చెంగటన భూవిత్రవర్యతరాజముననే యుండిపోయిరి. అచటి పుణ్యతీర్థములందెల్ల స్నానములాచరించుచు నందందలి వింతలనేకములు గనుగొనుచు మాధవుఁదృప్తిగ నారాధించి మఱలి తమతమ తపోనిలయమునకు నెల్లరు వచ్చిచేరిరి.

మునులు రౌమహర్షణి ప్రస్తుతించుట.

ఆమునులెల్లరుమ మఱలి మునిసంఘసేవితమగు నైమిశారణ్యమును జేరితిరిగి సూతమునివి దరిపీయిట్లని ప్రస్తుతించిరి. ఓహో మునివరా! నీసామర్థ్యమేమి? ఎంతయుధన్యము. నీవిజ్ఞానమును నెంతయు ధన్యము. తమరు వేంకటాద్రినివాసుని భగవాను శ్రీనివాసుని రూపౌదార్యములును గిరిస్వరూపమునెట్లెట్లు వచించిరోయన్ని విధములవట్లే యలరారుచుండెను. ఆయద్రివైభవమును, దేవునిదివ్యప్రభావమును గాంచియావందించుటకు మాయీనేత్రములు, హృదయములు పాలవు. వచించుటకు వాక్కులు పరిపోవు. ఓతపోధనా! మీయనుగ్రహ ప్రసాదములచే మేమెల్లరమెంతయు ధన్యులమైతిమి; కృతార్థులమైతిమి. ఓరౌమహర్షణీ! మీరావేంకటేశుని, ఆపర్వతరాజము యొక్కయెల్లవిధముల నొప్పునంస్థితిని గనులారఁగఁ గాంచినారలా? మనసార నాలించినారలా? అనియడుగు వారినెంతయు నాకర్ణించి సూతముని వరుండిట్లనియెను.

ఓతాపసవరులారా! వ్యాసమునివరునమ్రగ్రహమున వేవెఱిఁగినయంత వఱకును, మీకుందెలుపఁగలిగితిని. నిజమునకు వేంకటాచల మాహాత్మ్యమును శతకోటి కల్పముల కేనియు, వేలకొలదిగ శేషనాగులకైనను నించుకేనియుఁ దెలియుటకును, దెలియఁ జెప్పుటకును వర్ణించుటకును, వశముగాదు. పరమపవిత్రమును, పుణ్యప్రదమును, నాయుర్వర్ధకమునవగు నామాహాత్మ్యముత్త మోత్తమము వెవ్వరు భక్తిభావమునఁ బఠింతురో, విందురో వ్రాయుదురో వారెల్లకోర్కులఁబడసి శుభములు పొందుదురు. వారెదమ్యలు, తరింతురు.

ఓం శ్రీ శాలగ్రామ నివాసాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ శుకదృగ్గోచరాయ శ్రీ వేంకటేశాయ నమః

వేంకటాచల మాహాత్మ్యము

చతుర్థాధ్యాయము

రాక్షసబాధలు పడలేక దేవాదులు శ్రీహరిని వేడ వైకుంఠమువకుంబోవుట

నైమిశారణ్యమున దీర్ఘసత్రయాగమును గొనసాగించు శౌనకాది మహాములు సూతమునివర్యునిం గాంచి యిట్లనిరి. లోకవిశ్రుతకీర్తీ! లోకరహస్యముల నెల్ల నెఱిం బాగుగఁ దెలియఁజెప్పనేర్చిన యో సూతమహర్షీ! మాయడుగువర్థంబును గనికర మూని వివరముగ జెప్పుదగుదుము. ఈ కాలమువ వేంకటాద్రిని వెలసియుండి భక్తజనులకుఁ బ్రత్యక్ష గోచరుండగుమఁ గోరివకోర్కుల దీర్చునాదేవదేవుండు తనయాదివ్య స్వరూపమును వింతకుమున్నే పుణ్యశీలురకుఁ జూపి యనుగ్రహించెనోకదా! చిత్తమును జిగురింపఁజేయు శ్రీనివాపదేవుని యాకథను వీనులవిందుగ వినఁగోరెదము. అనుమునులకుసూతముని వరుండిట్లని చెప్పసాగెను. పూజ్యులారా! పరమాద్భుతంబును, బరమపుణ్యప్రదంబునునై శ్రీ వేంకటేశ్వర చరితంబును జెప్పెదను, మనసుంచి యాలింపుఁడు. శ్రీనివాస భగవాముఁడు, వేంకటాద్రీశుఁడు తొలుతొల్తఁదన యా దివ్యదర్శనమును బ్రహ్మకొసంగెను. పిమ్మట నాదేవుఁడు పెక్కురకుం దన దర్శన భాగ్యంబిచ్చి యనుగ్రహించి తనియించెను. ఆయ్యది యాదినుండి యంతముదనక వివరింతును సావధానత వందురుగాత.

ఒకప్పుడు దైత్యదానవ మూకలు, గుములుగట్టి మానవుల, మునుల, యోగుల దేవతలఁగడుంగడుగ నిడుములు పెట్టసాగిరి. వారు పెట్టుపాటులు పడలేక కశ్యపుడు, గౌతముఁడు, జాబాలీ, యగస్త్యుఁడు, వామదేవుఁడు, శతానందుఁడు మొదలుగ మునివరులు సనకాదియోగులు, నింద్రాది దేవతలు నొకటిగాఁజేరి, విష్ణుభగవానునకుం దమగోడును విమపింపమకట్టి, వారిని వెదకికొనుచుఁ బాలసంద్రపుటుత్తరపుం దరింజేరి యెలుంగులెత్తి స్తోత్రంబుల వినుతింపసాగిరి.

క్షీరపాగరశయనా! కారణకారణా! జడాజడములనన్నిట, సర్వాంతర్యామివై యొప్పు ప్రకృతి కతీతుఁడవగు వో పరమపురుషా! సృష్టికాదినీవకలవు. నీవుకాక మఱేదియులేదు. చరాచరరూపమగు నీజగత్తునంతను బుట్టించునది నీవ. ఈ జగత్తంతయు నీరూపమె. అట్టినీకివే వమస్కృతులు. ఈ జగత్తునంతను రక్షించువాఁడవై పాలకడలిని వేయివడగలవానిం బామ్పుగఁ జేసికొని చల్లనితల్లి కడలి కూతురు లచ్చి చెంతనుండ విశ్రాంతుఁడవై పరుండియుండి జగద్రక్షణమున నేమఱుపాటులేక యుండునీకివే

వేలునమోవాకములు. ఓమధుసూదనా! ధర్మరక్షణ దక్షా! నీవు మాయెడనేల నుపేక్ష వందియుంటివి? ఇటు ప్రసన్నుండవుకమ్మ. నీ ప్రేమదృక్కుల నిటు ద్రిప్పుము. ఓ కరుణాసాగరా! వరదా! భక్తపాలకా! అశరణశరణ్యా! అనిచిత్తంబులు హత్తించి ఏమేమియో సన్నుతులును, సన్నతులును గావింపసాగిరి. అంతలోనన యచ్చటన యాకాశంబున శంఖచక్రగదాధారియై చతుర్భుజుండగు పరమేశ్వర పార్షదుండొక్కండుదోఁచి యాదేవమునులం జూచి సంబోధించి యిట్లనిపలికెను. ఓమహానుభావులారా! మీరిచ్చటికేల దయచేసితిరి. ఎఱుఁగనలవిగాని వింతచేతల నొప్పు నామాయలాడు రమాధవుడు భగవానుఁడిప్పుడిచ్చట లేడు. భూమండలము నేదేని పావన పర్వతంబున నొక్కెడ వసించుచున్నవాఁడు. అదియెటింగి మీరటకుంబోయిన నెంతయు మేలగునని, యటనుండి వెడలిపోయెను. అదివిన్న వారెల్లరు వెనుదిరిగిపోవుచుఁ దమలోఁదామిట్లని యోచింపసాగిరి. కమలాపతి పురుషోత్తముఁడు క్షీరసాగర నివాసము మాని పృథివికింబోయి యేలనుండెనో? మనమిప్పుడాదేవు దర్శింపఁబుడమి నెక్కడికిఁ బోవువారము? వైకుంఠమునకుం బోదము. అట నావేలుపు దొరకకుండడు. అనియోచించుకొనుచుఁ గొంతదవ్వేగుసరికి స్ఫటికమట్లు వెలుగులీనుచు మాహతీవీణను వాయించికొనుచు కర్పూరధూళి ధూసరితమట్టులొప్పు నొడలితో నారుదుఁడా వైకుంఠమునుండియే తిరిగివచ్చుచు నెదురాయెను. ఎదురైన నారదమునీంద్రునిం గనుగొని వారెల్లరిట్లని పలుకరించిరి. ఓమునివర్యా! పుణ్యమూర్తీ! మీరు ముల్లోకముల విషయముల నెఱింగినవాఁరలు. ఏలోకమునను మీరేగరాని మీయెఱుంగని తావేలేదుకదా. కావున దయయుంచి యిందిరానాథుఁడిప్పుడెందున్న వాఁడో మాకెఱుంగంజెప్పుడు. ఓదేవర్షీ! అటభూ మండలమున నెక్కుడు మాయావులు దుష్టులునగునసురులు మొత్తంబులై తిరిగుచు మునుల, యోగులఁ, దపస్వుల, మానవులఁగడింది యిడుమలఁ బెట్టుచుఁ దిరుగుచునున్నవారు. అందునను శ్రీశైలప్రాంతమున వారిబెడంద మటియు మిక్కుటముగ నున్నది. వారికిందోడు బలగర్వితుఁడగు రావణుఁడు రాక్షసమూకలతో వచ్చియెల్లర నిష్ఠుర కష్టంబులఁ బాల్పరచుచుండెను. వారిని నిగ్రహించి ప్రజల కడగండ్లఁ బాప భగవంతుఁడు విష్ణుండొక్కరుఁడె సమర్థుండు. మేమెల్లర మాతనిరణమ్మ్ము వేడఁ బోవుచున్నారము. ఆదేవుఁడివుడెందున్నవాఁడోకదా? అనవిని వారికెల్లరకు నభివందనము లొనరించుచు నారదమౌనీంద్రుండిట్లని పలికెను. ఓమహామభావులారా! వేవివుఁడా పరంధాముని బరమానందకరుని దివ్యకళ్యాణ స్వరూపుని వారాయణుని పందర్శింపఁ బరమధామమగు వైకుంఠమునకుం బోయియుంటిని. అటనొక దివ్యపురుముఁడు నాకుంగనపడి "భగవంతుండిట వైకుంఠంబునలేడు.భూతలమున నొకచోనొకకొండపై రమాదేవితో వినోదంబుల నానందమున విహరించుచున్నవాఁడు"అనిచెప్పెను. అదివిన్న

నేనును మఱలివచ్చుచు మిమ్ములనిటఁ గలిసికొంటిని. మనమందఱి మిపుడు కల్పి బ్రహ్మలోకమునకుం బోదుము. ఆపితామహుండు బమ్మదేవుండు సర్వమెఱుంగును; గర్తవ్యమును దెలుపఁగలఁడు. అన దానికెల్లరును నౌనౌనని యాకలహభోజుని ముందిడికొని సత్యలోకంబునకు విరించిని దర్శింపనేగిరి. తేజోధికులగు వారెల్లరపుడె బ్రహ్మలోకమున జేరి, చతుర్ముఖుండును జతుర్భుజుండును, నుజ్వలాగ్నింబోలెఁ బ్రకాశించువాఁడును, మూర్తీభవించిన వేదాది శాస్త్రంబులై యున్నవాఁడును, గాయత్రీ, సావిత్రీ సరస్వతులచే సేవింపఁబడుచున్నవాఁడును, దిక్పాలసేవితుండునునై, యున్నతోన్నత పీఠంబున విరాజిల్లుచున్న విధాతనుగాంచిరి. ఆదేవునిసిద్ధ, నాగ, కిన్నరగంధర్వులు చేరి సేవించు చుండిరి. ఆపరమేష్ఠిం గదిసి నమ్రులై నమస్కరించి యాదేవమునిం యోగిగణంబులు లోకేశు నిర్దేశంబున నాసనంబుల నధిష్ఠించిరి. ఆదరసత్కారములయిన పిమ్మటఁ గుశలంబులడుగ వారెల్లరాతనికిఁ దమయప్పటి యిడుమలు,ఁదమరాకకుఁ గారణము విట్లనిక్రమముగ నెఱిఁగించిరి.

ఓ ప్రభూ దేవదేవా! తమ యనుగ్రహమున మాకింతదనుక నే కష్టంబులు లేక సుఖమ్ముగఁ గడచిపోయెను. అన్నివిధముల మాకు మేలే యగుచుండెను. కానియేమి చెప్పుము. ఇప్పుడు రావణుని దౌష్ట్యము పట్టుతప్పినది. వాఁడు పెట్టుబాధలకొకమితియే లేదు. వానికిందోడై ప్రుక్కడి రక్కసులు శ్రీశైలప్రాంతమ్ములఁ జెలరేగి కర్మానుష్ఠాన పరులను, దపస్వులను, దీనమానవులనుబెట్టు నిక్కటులు బెట్టిదములు. వానిందట్టు కొమటయే యచటివారికి వెక్కసమైయుండెను. అగునగు నాతపోధనులెంతకైనను సమర్థులే కావి వారు రక్కసులకు మారుగఁ దాముగ నేమేనిచేసిన నింతవరకు మునివృత్తివి దాముపొందిన తపఃఫలితమంతయు వ్యర్థముగ వ్యయమగుననియుఁ, దపోవృత్తికే భంగమగువనియు వెనుదీయుచుండిరి. కావుననే యింతవరకు వారుపెట్టుబాధలు కలిగించు నుపద్రవములు నోర్చుచు వచ్చిరి. మేమెల్లరమునునోర్చితిమి. కాని యిప్పుడు రావణుఁడు లోకవిద్రావణుఁడై యెనరించు చెడుగులు, పెట్టుకడగండ్లే మాత్రమును వింతయుహోర్వనలవి కాకపోగా నామాయలమారుల మాయలెల్ల మాయించు మేటిమాయకాఁడా. గోవిందుఁడొక్కడే, యాఖిలుల దుర్మార్గచేష్టల నణగించి వారిందునిమి లోకములకు మేలుచేయంగలవాఁడని యాదేవు శరణముంగోర వెడలితిమి. కావి యాపరమాత్మువాదిదేవు నూర్ధ్వలోకంబులనెందును మేముకనఁజాలక నిరాశులమైతిమి. ఓదేవ! ఇక నీవ మాకుంగతి మమ్మెల్లర నీయుత్కటభయంబున నుండి తప్పింపుము. అని పలువిధముల దీనులై ప్రార్థించుచున్న యాదేవర్షి వర్యులఁ గాంచి యాతమ్మిచూలి పలుమొగంబుల వేలుపుకొండొక తడవు చింతించి వారినెల్ల సంబోధించి యిట్లుపలికెను.

సాధుసజ్జనులారా! మహానుభావులారా! ప్రాచీనకాలంబున నీరావణుండు ఘోరంబును గడు నుగ్రంబును నగు తపస్సునొనరించి దేవదానవులందెవ్వరిచేతను తనకు మరణంబు లేకుండునట్లు వరంబును గోరిపొందెను. కానిదైవయోగంబున మానవులచేఁ దనకు వధ కలుగ రాదనియాతఁడు కోరియుండలేదు. కావున దీనికుపాయమునేఁజెప్పున దేమన మనమెల్లరముంబోయి యానారాయణునాశ్రయింతము. ఆతఁడే మనకుంగతి. ఆతఁడే దీనికిందగు మార్గమునాలోచించి మనల నుద్ధరింపగలవాఁడు. అతడిప్పుడు పృథ్వీతలముననే వేంకటగిరియందున్నవాడు. ఇప్పుడెపోయి మనమాశ్రీహరి నసురుల నెల్లఁదునుమాడఁ బ్రార్థింవందగు. నేనును మీతోడన వచ్చుచున్నవాఁడను. మీరందఱిపుడె కదలిరండు. కానియాదేవుదర్శన మింతంతలఁ దొందరగనగునదికాదు. కాననటకుం బోయి ఆతనికై బాగుగ నన్వేషింపవలయును. మీరెల్లరు నట ముఖ్యముగ నేఱులు, కోడులు, కొండలు చరియలు లోయలు , గుహలు, చెట్టులు పుట్టలు ననక వెదుకవలెను. ఆదేవుడటఁదనకు మిక్కిలియుఁ బ్రియమైన యావేంకటాచలమునఁ జిలుకయో కోకిలయో యేవింతపిట్టయో లేడియో హరియో కరియో యేజంతువోయై యేవింతరూపమో పొంది వినోదంబున నంచరించుచు జ్ఞానిజనులచే సేవింపఁబడుచుఁ బద్మాలయతోఁగూడి క్రీడలు జరుపుచుండును. ఆ నగోత్తమమునకుఁ బ్రదక్షిణములొనరించుట యాదేవునకెంతయుం బ్రియము. కావున మనము ప్రదక్షిణంబులు చేయుచునే యటఁ బర్వతంబున వైకుంఠుని వెదుకవలయును.

బ్రహ్మాదులు శేషశైలమున వేంకటేశుం దర్శింపవేగుట

ఇట్లని బయల్వెడలిన యాసురజ్యేష్ఠునితో మునులు, ఋషులు, యోగులు, దేవతలు, మహాత్ములు నెల్లరు నాబ్రహ్మలోకమునుండి కదలిచని యాశేషశైలముంజేరి కనులపండువుగఁ గాంచిరి. ఆటనానావిధ వృక్షలతాలలితంబును, వివిధ మృగపంతావ పంచార హృదయంగమంబును బలుజాతుల ఖగకుల కలకలంబునునైన యావేంకటా చలము వైకుంఠమేయై వారలకుందోచెను. అందాకపముతో మంతనము లాడుచున్నవా యమనట్లున్న రావి, జువ్వి, మట్టిమొదలగు మహావృక్షములు, వండ్లబరువునఁ గొమ్మలునేలను ముద్దిడుచున్న తీయమామిళ్లు, జీడిమామిళ్లు, నేరేడులు, మారేడులు, పనసలు, వెలగలు, రేగులు, రేలచెట్లు, నిమ్మ, నారింజ, బత్తాయి, కిచ్చిలిపండ్ల చెట్లు, చింత, పాల, యుసిరిక, చెట్టులు, మాధీఫలవృక్షములు, మద్ది, గార, కడిమి, లొద్దుగ, దిరిపిన, తాంద్రకరక, దేవదారు,వేప, జమ్మి,టేకు,చంద్ర,తుమ్మి, చీకటిచెట్లు, ఈత,తాడి, కొబ్బరి ఖర్జూర, యిప్ప,పొన్న, సురపొన్నలు, గన్నేరు, పొగడ, తిలక, మల్లికా గిరిమల్లి,కాళోక, మరువకములు, మొల్లమంకెన, సంపంగిలును, నందివర్ధనములును గురువింద, జాజి,

పారుజాత, మామ్రాతము, వావిలియును, అత్తి, కాంచన, యేడాకులరటి, యరటి, ద్రాక్ష కలిగొట్టు, తుమికి, గోరంట, యెట్టికాంచనము, గుగ్గిలపు చెట్లుంగలవు. ఇవియు నననేల నింకను నెన్నెన్నియో జాతులు తరులతావితానములు, ఫలపుష్పభరితములు పంశోభించుచుండెను. తుమ్మెదల ఝుంకారమ్ములఁ దేనెలసోనల నానందదాయకమై యదియెల్ల ఋతువుల నెల్లవేళలఁ జిగుళ్ళ, మొగ్గలఁబూవులఁబండ్ల నిండి కన్నులపండువు చేయుచుండెను. మదమత్తగజగవయ ఖడ్గమ్ములు మనుబోతులు, సింహ, శరభ శార్దూలములు, చెంగుచెంగున దుముకులాడు లేళ్లు, చెట్లకొమ్మలుపట్టి యుయ్యాలలూగుచు బండ్లగిలించుచు నీకొమ్మవిడిచి యాకొమ్మకు నదియూగించి వేరొకదానికిం దుమికిపోవు కోతులు, నొడలెల్ల నల్లనిబొచ్చుతో, ముట్టితెలుపుతో బోకురుబోకురుమను నెలుగుగొడ్డులు, మరుకులం, దుముకుల నందగించు కుందేళ్లు నింకను వనికందమిచ్చు పలుతెగల మెకముల మందలతో నావనములు మనముల నలరించుచుండెను. శుకపికశారికా పారావత హంసకారండవాది పక్షికుల కలకల శ్రావ్యనినద వినోదంబై; మయూరాదుల వృత్యసంభరిత మా నగరాజము రాలనడుమ నుండిపైకి లేచి, చిమ్మనక్రోవు లట్లాకసమున కెగురు నీటిబుగ్గలు, జలజలవంకర నడకల ముందునకు పాగు పెలయేళ్లు, పౌరు మము మలివులతోఁ బైమండి క్రిందిరాలమగ్గుచేయుచు నుఱుకుజలపాతములు నటనొప్పు చుండెను. ఆకొండ నెత్తమ్ములు, చరియలు, లోయలు, నెందుబోయిన వినోదంబులు, ప్రమోదంబులు గూర్చునవై యలరారుచుండెను. అమ్మలంగాంచినం తన వారెల్లరును దమదుఃఖముల మఱచిమైమఱపున వచ్చినపనియే మఱచినవారైరి. బమ్మదేవరయుఁ గొంతవడికిఁదేఱికొని వారలనెల్లర పెచ్చరికలఁ దెలివికిం దెచ్చెను. ఆకొండంగాంచిన వారికానైకుంఠవి కాంచినట్టులె యాయెను.

వారు మెలమెల్లన నొకశిఖరము నుండి యొకశిఖరమునకు, నొకయడివినుండి వేరొకయడివికి నరుగుచు నొక్కొకయేటం దావములాడుచు, జలపాతముల విలిచి కులుకుచుఁ బుష్కరిణుల మునుకలిడుచుఁ బోయిపోయి, యొకపవిత్ర స్థానంబున విలిచి భగవంతుని వినమ్రులై పత్రపుష్పములఁ బూజించి యమృతతుల్యంబులగు ఫలంబుల నైవేద్యంబుల వర్పించిరి. కాని వారికెందును నొకగుడి కాని గోపురముకాని కానరాలేదు; దేవునిదర్శనముమగాలేదు. కానియొకచోట వారికి యోగనిష్ఠలమున్న కొందఱు మునులు కానవచ్చిరి. అదియే మహాభాగ్యమని వారిని కనువింతగఁ జూచుచుండ వారికన్నుల నొకగంధర్వుఁడు కృష్ణాజినాపీమఁడై కననయ్యెను. వానికిఱుమైపుల నొకయందాల యిట్టియు పాగములపిట్టయునుండెను. ఆదివ్యపురుషుండె భగవంతుండని తలపోసి యద్భుతానందముల నిండినడెందములతో వారొప్పిరి. వింతవింత దృశ్యములంగాంచుచు లోకోత్తర సౌందర్యమున నొప్పుదేనినిగన్న నదియెల్ల భగవంతుని దివ్యరూపమేయని

తలఁచితమ్మయులగుచు నారాయణుదర్శింప నుత్కంఠయినుమిడి, ముమ్మడియగుచుండ వాకొండయుందంతటఁ గ్రుమ్మరుచుఁ బోయిపోయి యొకానొకచో నతిమనోహరంబును, పావనంబును, నగుస్వామి పుష్కరిణీతటమ్మునఁ గూరుచుండి తపమ్మును సాగింపసాగిరి.

రామాయణగాధ - దశరథ చరితము

ఆదివమ్మునఁ గడుంగడు ధర్మమూర్తియు గీర్తిధనుఁడునునగు దశరథభూరమణు డయోధ్యరాజధానిగ భూమండలమునెల్ల న్యాయ్యంబుగఁ బరిపాలించుచుండెను. ఆ మహాశయుని పాలనమునఁ బ్రజలెల్ల ధర్మముందప్పకయుండిరి. అన్యోన్య ప్రేమల చేమంతయు నొకేకుటుంబముగ నొప్పుచుండెను. వర్ణాశ్రమ ధర్మములు క్రమముగ వడుచుచుండెమ. కాని యాధరాకాంతుఁడు సంతానము లేక సంతాపమందుచుండెను. వ్యామోముల నిండు వెన్నెలంగురియు చిన్నిబిడ్డలంజూచి యానందించు భాగ్యము లేదయ్యెవేయని వగచి వగచి కులగురువును సమయజ్ఞుని దేజోధికుని, వసిష్ఠముని కరుంగమంగొని యాధీరవరుం డంజలించి తనయెదఁగల సంతాపమెఱింగించుచు పిట్లనెమ. ఓదయానిధీ! మీరో యినవంశమునకుం కులగురువులు. ఎంతకాలము మండియో నిరీక్షించుచుండియు వంశరక్షకుఁడగు నొక్కచిఱుతంగానక తీరని యాశలదురపెల్లుచుంటిని. నేనేమి పాపిని? ఏ మహాపాపములొనర్చితిని? ఆపాపములకు విమ్మతియేమి? వంశాంకురము పుట్టునుపాయమేమి? యని మాటిమాటికిఁ గడునాతురత వడుగుచుండ భగవంతుండగు నాబ్రహ్మర్షివర్యుఁడును నొకింత తడవాలోచించి ప్రవన్నచిత్తంబువ నిట్లనియెను. ఓపుణ్యశ్లోకా! నీవలనఁ బాపంబెట్లు కలుగును? ఐనను బుత్రప్రాప్తి విరోధకంబగు దుష్కృతంబొండు నీయెడఁ గానవచ్చుచున్నది. ఆపావవిమ్మృతికిని, ముద్దులబిడ్డ మొగముగాంచము, నామంగళదేవతా మనోహరుని వేంకటాధీశుని శ్రీనివాసుని సేవింపుము. అనినంతనాతేఁడు గురువరు గనుంగొని, యోమహాభాగా ఆపాల్కడలి పట్టింజేపట్టిన యా యయ్య యిపుడెందున్నవాఁడు? ఆద్దైవము దర్శనము నాకెట్లు కలుగఁగలదు? అనినంత వసిష్ఠుండిట్లనెను.

రాజేంద్రా నాచెప్పునదాలింపుము. పుణ్యభాగీరథికి దక్షిణంబున రెండువందల యోజనంబులదూరంబున, సువర్ణముఖరీ నదికుత్తరంబున నొక కోశంబున వేంకటశైలంబు విరాజిల్లు. అందుఁ బుణ్యతోయంబులఁ బొలుపొందు వాగులు మడుగులు, నీటిబుడగలు జలపాతంబులు నెన్నియోకలవు. అప్రాకృతంబగు నాదివ్యశైలస్వరూపంబు నెఱుంగ మానవులెవ్వరుంజాలరు. ఆవేంకటాచలము వైకుంఠునకు నాదినారాయణునకు వాకువనకంటెను, మార్యలోకముకంటెను, వైకుంఠమునకంటెను బ్రియతమంబై

యుండును. ఆశ్రీనివాసుండిందిరా సహితుండై యందెల్లవేళల వినోదించుచుండును. ఆశ్రీహరిని దర్శింపఁగోరి మునులు యోగులు, దేవతలునందఱునటఁ జేరి సంతతము దుంబులు పేయుచుందురు. ఆభగవానుఁడు స్వయంభువు బ్రహ్మయు లోకమ నుగ్రహింపంగోరి యాపర్వతరాజమందుననే మహాతపం బాచరించుచున్నవాడు. కేవ్వుడు తప్పకాచతురాననునకుఁ దనదివ్య దర్శనంబీయఁగలఁడు. ఆయవసరంబున నారమాధ్యు డందున్న వారలనెల్లరఁ దనదివ్యదర్శనంబిచ్చి యనుగ్రహింపంగలండు. ఆ మహాదారుండును ననుపమ దయామయుండును నగు నాదామోదరుండు గోవిందుండు నీమనోభీష్టమును దీర్పంగలండు. ఇందేమియు సందియములేదు. అనెను.

వసిష్ఠముని వరుండిట్లు పలికినంతన సద్గుణ సంపన్నుఁడు వంక్తిరథ ధరణిపాలుఁడానందోత్పుల్ల హృదయాబ్జుండై ముఖమింతకాగా గురువరునితోఁ గూడి వేంకటనగముంగూర్చి పోఁబయనమాయెను. జాహ్నవీనదీమతల్లి నుత్తరించి, పవిత్రగోదావీ స్నానంబాచరించి, యద్దరికింజేరి, కృష్ణవేణీనదిని, భవనాశినీ తరింగిణిని దానంబులాడి, తుంగభద్రను, బంపానదిని మునుకలిడి ముందునకుపాగి, సువర్ణముఖరీనదిని స్నానంబు లొనరించి పోయి మనోహరవృక్షలతా గుల్మంబుల నందనోద్యానంబును, క్షేత్రరధంబును వధిగమించిన యందంబుల నందగించు వనంబులనొప్పు మహామేరువుం బలె నయనా నందమును గూర్చుదాని, నంజనాద్రి నాజనపాలుండు సందర్శించి హ్రదంబుల, జల పాతంబులఁ బుష్కరిణుల మునిగిమునిగి నిర్మల తనుండును బవిత్రాత్ముండును వయియమృతపానంబు సేసినవాని యట్ల సంతృప్తుండాయెను. పుత్రముఖ సందర్శ నాలసుండై యానందోత్పుల్లముఖనయనుండాయెను.

వీరాసన, పద్మాసన, శీర్షాసన, సర్వాంగాసన, భద్రాసన, స్వస్తికాసన, సిద్ధాసనాది వివిధాసనంబుల నుపవిష్టులయ్యు, నొంటికాలిపై, బొటనవ్రేలిపై నిలిచియు, వాయుభక్షులు, పర్ణభక్షులు, ఫలమూలభక్షులునై, సూర్యోన్ముఖులు, పంచాగ్నిమధ్యస్థితులు, జలమధ్య స్థితులునై కుంభకపూరక రేచకాదులఁ బ్రాణాయామమున నుండియుఁ బెక్కువిధంబుల ఘోరతపంబులాచరించుచున్న వారిని వ్యాఘ్రమృగ చర్మములు, వల్కలములు, దాల్చిన వారిఁ గాషాయాంబరధరులైనవారి, జలతర్పణంబులఁ బూవుల, ఫలపత్రముల, నక్షతాదుల వంబుజాక్షుఁ బూజించుచున్నవారి, హృదయమున హృషీకేశు నారాధించువారి, వివిధహోమముల నగ్నులవ్రేల్చువారి నారాజవల్లభుఁడు వసిష్టమునివరుతోఁ బోయి కాంచెను.

కొందఱు సౌమ్యరూపుదామోదరుని, గొందఱు సూర్యస్థనారాయణుని, గొందఱు జలమధ్యశాయి జగన్నాథుని, గొందఱు త్రివిక్రముని, గొందఱుగ్రస్వరూపు నారసింహుని

ర్చించుచుండిరి. కొందఱు తపోధనులు నృసింహానుష్టభమును, గొందఱు ప్రణవయుత తారకబ్రహ్మమంత్రమును, గొందఱు భుక్తిముక్తి ప్రదాతయగు గోపాలబీజమును జపించుచుండిరి. కొందఱు వరాహమంత్రంబును, గొందఱు ఓమ్ నమో భగవతే వాసుదేవాయ, వాద్వాదశాక్షరిని, మఱికొందఱష్టాక్షరిని, ఓమ్ నమోవారాయణాయ, ఓం నమో వేంకటేశాయ యనియు భక్తియుక్తిని జనించుచుండిరి. జ్ఞానధనులు కొందఱు మునివరులు ద్వాదశన్యాస మొనర్చుచు నీలమేఘశ్యాముఁ బీతాంబరుఁ జతుర్భుజు, భూమిపతిని ధ్యానించుచుండిరి. తేజస్వులగు వారు మంత్రసిద్ధికై యేకాగ్రచిత్తులై యవిరళజపతప ధ్యానములు సాగించుచుండిరి. వారికి మధ్యఁ గమలాసన స్థితుండును, జతుర్భుజుఁడును, దేజోయుతుండును, నగుపితామహుని, స్ఫటికాక్షమాలంబూని వామాగ్రమున దృష్టులు నిల్పి మనమ్మున శ్రీపతిని సుస్థితునొనర్చి వ్యాఘ్రచర్మంబున సమాసీనుఁడైనవాని, నిర్వాతస్థలంబున దీపమట్టులు నిశ్చలుఁడైనవానిఁ జతురాననుఁ గాంచెను. అటఁగల మునులకు, ఋషులకు, యోగులకు, సిద్ధులకు, దేవతలకుఁ బ్రగురీతుల నమస్కరించి విస్మయానందములఁ గన్నులింతలుగ నా దశరథజనపాలుఁడు గమచుఁ గూరుచుండెను.

దశరథునకు దేవుదర్శన భాగ్యము

అదియెల్లంగాంచిన తేజోనిధియగు నావసిష్ఠమునివరుండు దశరథ మహారాజుం గాంచి యిట్లుపలికెను. ఓభూపాలవరా! ఇటఁ బరమేష్ఠిమునివరులను గూడి యుగ్రముగఁ బరమతపంబు నొనరించుచున్నవాఁడు. విష్ణుభగవానుఁడు శ్రీఘ్రంబున యిటకుం దయ చేయఁగలఁడు; ప్రజాపతికిందర్శన మీయగలఁడు. కావున నీవును నీపుష్కరిణీ పావన జలంబుల స్నానంబాచరించి పరిపూతుఁడవై యిచ్చటన యుండి భగవంతు నారాధింపుము. అవనివి రాజవరుఁడు మునివర్యా! దయయుంచి తగుమంత్రమును నుపదేశింపుఁడు అవ నాఋషితల్లజుఁడు పరమోత్తమమగు నష్టాక్షరీ మంత్రము నుద్బోధించెను. వెంకటేశునందు భక్తియు నాసక్తియుఁ గలిగిన యాధరణిపాలుఁడు మంత్రయుక్తముగ, విధివిహితముగ స్వామిపుష్కరిణిని మునుకలిడుచు నాతలమునవె సమభూమివి ధ్యానయుక్తుఁడై సంకల్పయుక్తముగ నామంత్రరాజమును విలిఖించి, శ్రీనివాసుండును, జగత్పతియునగు నావిష్ణుని పూజలఁజరుపుచు నామంత్రము నెదుటనె జపము నొనరించుచుండెను. వసిష్ఠమునివరుండును, వచటనే కుశాస్తరణము వఱిచికొని యందుపవసించి దేవదేవు నర్చింపసాగెను. ఇంతలోనేదియో మహాశబ్దము కలిగెను. ఆదేమో యవి యచటంగల మునితల్లజులెల్లరుఁ గలకలపాటంది యిటువటుచూచుచు వివసాగిరి. అంతట వారికి దుర్నిరీక్ష్యమగు మహాతేజ పుంజము దృగ్గోచరమాయెను.

ఆయచలరాజమంతయు, విద్యున్మయమా యనఁదోచెను. జ్యోతిర్గణములెల్ల నేకమైయట మదయించినట్లు కోటిసూర్యులు మగణితపూర్ణచంద్రమండలములు నొక్కమారుగఁగడి యుదయించినట్లుగవాయెను. ఆకస్మికముగ నాకాంతిరాశి యెచ్చటిమండి వచ్చెనో యెఱుఁగరాక యాదేవమునివరులెల్లఁ గనులు మిఱుమిట్లుకాగా మూయుచుఁదెఱుచుచు భయ విహ్వలులై యొక్కెడఁజేరి మిగులభక్తిశ్రద్ధలఁ బలుమంత్రంబులు పఠింపసాగిరి.

ఆవింత తేజమ్మున లోకంబంతయుఁ బ్రదీప్తమాయెను. ఆవెలుగునడుమ వెలుగులకెల్ల వెలుఁగైవెలుగొందుచున్న మహాద్భుతమగు దివ్యదేవాయ తనమొండు కానవచ్చెను. అందెన్నియో గోపురములు, చుట్టుప్రాకారములు వెలుగొందుచుండెను. ప్రకాశవంతములగు బంగరుతలుపులు విరాజిల్లుచుండెను. నీలమణులు, మరకతమణులు, మాణిక్యములు, నెన్నెన్నియో రతనములు, తోరణములుగఁగట్టి యలంకరింపఁబడెను. పలురంగుల పతాకలు రెపరెపలాడుచు నెగురుచుండెను. శిఖరములఁ గనకకలశలు కలకలలాడుచుండెను. రంగురంగుల ముత్తెపుసరుల జాలరుల నలంకృతములయి, జాతిమల్లి, మల్లికాది కుసుమములచేఁ గూర్పఁబడిన క్రీడామంటపములచేతను, మణిమయ సభామంటపములచేత నొప్పుచుండెను. నలువైపుల ద్వారములకడ, ద్వారపాలురు, రథగజాశ్వాది వాహనంబులు నలరారుచుండెను. నవరత్నమయ స్తంభముల శిల్పసౌందర్యమనల్పమై యుండెను. సుగంధిత ధూపములు, దీపములు, తావులు చిమ్ముచుండెను. శుకపికశారికా పారావతమ్ముల కలకూజితమ్ముల ప్రతిశబ్దములు వీనులవిందు కొలువుచుండెను.

అప్సరాంగనలాడుచుండ, కిన్నరీగంధర్వ గజయానలు పాడుచుండిరి. భేరీమృదంగఘణవమురజాదివాద్యములు శ్రావ్యముగ మ్రోగుచుండెను. నవయౌవన సంపన్నులు సుందరనారీమణులు కరకంకణ కింకిణీరవములు చెలంగఛత్రముం బట్టి చామరవ్యజనమ్ముల వీచుచుండిరి. కర్పూరనీరాజనము లొసంగుచుండిరి.

కడుంగడు నబ్బురంబగు నావిమానముం గాంచి లోకేశుండగు నాకమలాసనుండు పరమానందభరిత హృదయుండును, వికసితముఖారవిందుండునునై వసిష్ఠాగస్త్య వామదేవులను, గణ్వకశ్యప దేవలజాబాలులను, నిజనందను నారదుని, శుకవ్యాస పరాశరులను, గార్గ్యభార్గవ, చ్యవనులను, నింకను గలవారిని, ఋషిమునులను నింద్రాది దేవనత్తములను, సనకాదియోగిపుంగవులను జేరఁబిలిచి యిట్లుపలికెను. ఈకనఁబడు దేవమువి పంసేవితము, లోకాతిసుందరమునగు నద్భుత దివ్యమందిరము పరంధామువి. విష్ణుదేవువి దివ్యసదనము. ఇట్లనుచు నబ్జయోనివిరించి యాగృహంబునఁ బ్రవేశించెను. ఆవెనుకవ యెల్లదేవతలు, తపోధనులు, ఋషిమునులును, యోగివర్యులు నెల్లరువందు ఁబవేశించిరి. రత్నతోరణ భూషితంబులును, దప్తకాంచనమయములునగు కవాటములతో

వొప్పు తొలిప్రాకారమును దాటిగుమ్మముల కడఁ గావలిగనున్న శంఖచక్రగదాధారులనుఁ
బండప్రచండులం గాంచి నమస్కృతులొనరించిరి. అట్లే యొక్కటొక్కటిగ నేడు
ప్రాకారములను, నేడు ద్వారములను, వారెల్లరును దశరథ ధరణిధవునితోఁ గూడి
చాటిపోయి, యతివిశాలమును రమ్యాతిరమ్యమునునగు నంతర్భాగంబున సిద్ధచారణ
పంపేవితుండగు లక్ష్మీమనోహరుని శ్రీహరిని వానందోత్ఫుల్ల హృదయపద్మములతోఁ
గమంగొనిరి. అప్పుడ పూలవానలు గురిసెను. దేవదుందుభులు మొరసెను. మనోహర
మంగళధ్వనులు రోదసినంతనిండెను. దేవగంధర్వులు, ప్రస్తుతులొనరించుచుండ
వచ్చురమచ్చెకంటులాడిరి. వాద్యనాదంబులు, సంగీతధ్వనులు, హృదయంగమములై
యెలపీయుండెను. ఆయానందోత్సాహము లన్నిలోకముల నలుముకొనియెను.
ఱంతవంతవ యెల్లలోకపాలురు, నష్టవసువులు, దేవయక్షగంధర్వసిద్ధులు ఋషి
ముములును గ్రహములు రుద్రులు మొదలుగ సాత్వికగుణసముద్భాసితులగు వారెల్లరు
వాయాదిదేవునచ్యుతుఁ బరమాత్మదర్శించి, తరింపనేతెంచి ప్రజాపతి నజాముందిడుకొని
ఱువీలమాణిక్యదేహు నీలమేఘాభు, శ్యామసుందరుం గనుంగొనిరి.

ఆదేవదేవు వామ పార్శ్వమున నుండి యాశ్రీవత్సలాంఛనునే మాటిమాటికిఁ
దవక్రీఁగంటి చూపులంగనుచున్న, పుటమిడిన పదునారు వన్నెబంగరుకాంతిని, విరిసిన
పంగి విరులరంగును, చాయపసుపు పసిమిని, బరిహపించు నొడలివిగ్గులతోఁ,
దమ్మివూరేకులట్లు లావణ్యమై సుకుమార సుందరంబగు మేనుతో శరదిందు
మండలముతోఁ బుట్టువై యొప్పుమోముగోముతోఁ దేటికూటువవీటుచాటు ముంగురుల
మురువుతోఁ బండువెన్నెలమ వెలిజిమ్మ చిఱునవ్వలొలుకు కులుకుసొంపుతో కనికరంపు
కడలిపొంగుల కనీనికలతో వొప్పుచుఁ గుంకుమరంగు లీమచీరగట్టి, కిరీటహార,
కేయూరాంగద శోభితయై యెడమచేత సుందరసువర్ణ లీలాంబుజమును బట్టి కనకకలశ
పంశోభితలంబ మానదక్షిణకరకమలయై పద్మాసనస్థితయగు పద్మను గన్నులవండువుగ
వెడఁదలఁగ్రందుకొన్న శాంతితోఁ గనుఁగొనిరి. అంతియకాదు; తులసియట్టులఁ దులకించు
వొడలి కాంతితో, సర్వాభరణభూషితయై యుజ్వలజ్యోత్స్నయట్టి మందస్మితంబులు
చిఱుజిమ్మచు మదమత్త చకోరాక్షియగు, పంపుల్లాబ్జానయగు వమపమ శ్యామాంగివి
పువర్ణపద్మాసన స్థితను దక్షిణకరాంబుజమున వీలనీరజ మొవరఁబట్టిన పాటిలేవి
పహాసలను గటాక్షవీక్షణముల లోకేశుపైఁ బఱపుచుఁ గరుణామృతమును గురియించుచు
జనములఁ దనియించుచున్న పద్మావను కమలాలయను రమాదేవింగమగొనిరి.
మేష్ణమునివరుతోఁ గూడి యాదశరథ భూరమణుఁడును నాదేవదేవు శ్రీమాతం గమంగొని
తమువప్పాంగఁ దమ్మదామఱచెను.

లోకనాథుఁడగు నాజగత్పితశిరమున నానారత్న జటితోజ్వల కిరీటము పంశోభిల్ల
యుండెను. విరిదమ్మిఁబురుడించు మోమునఁ జిఱునవ్వుకాంతులు వినఁజిమ్ముచుండె
పంపుల్లాబ్జనయనాపాంగముల దయారసము వెల్లివిరియుచుఁ బాఱుచుండె
కోటేఱుదిగిచినట్లున్న ముక్కుచక్కనైయుండెను. రెండు చెవుల బంగరుమకర కుండల
ల్లలనాడుచుఁ జెక్కిళ్లపై మెఱుపురేఖలు మెఱయించుచుండెను. కంఠమున
గంఠమాల, యురమున శ్రీవత్సముఁ గరమునరుదగు మెఱఁగులీనుచుండెను. కుడి
మిఱుమిట్లు కొలుపువేయిదారల సుదర్శనచక్రంబొకచేతను శరశ్చంద్ర ధవళంబు
పాంచజన్య శంఖంబొకచేతను, బట్టియుండెను. దక్షిణకరంబెత్తి తన్నుఁదేఱి
వారికభయంబొసంగుచు నొకకరంబు కటినిడికొని నిలిచియుండెను. బంగరుచేలముంగీ
చిలుకపచ్చ కండువా వలెవాటుగ వైచికొని, విశాలశాఖా విరాజిత పారిజాత తరుతలము
సహస్రదళయుత కమలకర్ణికపై నొయ్యారంబుగ నిలిచియుండెను. అందచందములచ్చె
మూలకందమగు నాకందర్పు కన్నయ్య సౌందర్యముం గన్నుల కఱవుదీఱఁ
గనియానందింపవలసినదే కాని యిట్టట్టని వర్ణించి చెప్పనెవరికగును? క్షమాకరుణాముద్రి
మహౌదార్యగుణోదారు నాసౌమ్యతేజోమయు నాదిమధ్యాంతరహితుఁ
బురుషోత్తమునచ్యుతు, నవ్యయు, నారాయణు నెదుట వారికెల్లరికేమయ్యెనో
వారికేతెలియదయ్యెను. ఆనందామృతమున మునిగి యుక్కిరిబిక్కిరియై నట్లాయెను
ఎవ్వానింగన ఋషులు మునులు ఘోరతపంబు లాచరించుచుందురో, దేవతలకుఁ
గూడ నెవ్వని నిజరూపంబును గనశక్యము కాదో యాదేవదేవుఁ బరంధాము
దమకన్నులయెదుటఁ గాంచిన వారేమోయై పసిపాపలట్లతేఱిచూచువారు, గంతులిడువాఁడు
పాడువారు, నాడువారు, దరింజేరి చేతులనంటఁ బోవువారు నైయేమిచేయుచుండిరో
వారికే తెలియకయుండిరి. కొంతతడవునకుం దేఱికొని యామహదానందము
వాపుండరీకాక్షు వర్థవంతంబులగు వాక్యముల నిట్లని పాడిపాడి వినుతింపసాగిరి.

అగస్త్యాదులు దేవుం బ్రస్తుతించుట

ఓ యజ్ఞపురుషా! యజ్ఞస్వరూపా! యజ్ఞకర్తా, యజ్ఞపాలకా, యజ్ఞరక్షకా! యజ్ఞభోక్తా,
యజ్ఞఫలదాతా, నీకివేవందనములు. ప్రపంచమున నెల్లజనులు పావరించు
దానాదిపత్కర్మలెన్ని కలవన్నింటిని రక్షించువాఁడవు, ఫలదాతవునీవ నీకైచేయు
కర్మలకేకాదు, ఏదేవతలపేరుననే పత్కర్మచేసినను నన్నియునీకే చెందును. వారెవ్వా
రక్షించువాఁడవు, ఫలదాతవునీవె. అట్టినీకు నో దేవదేవ నమస్కృతులు. నీకైయుద్దేశించి
కర్మ కర్మయేకాదు. నీకై చేయఁబడిన కర్మపూర్తికాకున్నను నీయనుగ్రహమున

సవలమైపూర్ణఫలదంబగును. కర్మశీలురే నీదయకుఁ బాత్రులు. వారొవరించు కర్మలకుఁ బ్రమ్మఁడవై ధర్మార్థకామమోక్షములు నీవ యొసంగెదవు. వేదంబులెక్కుడుగఁ గర్మలనే బోధించుచున్నవి. కర్మణ్యులే నీయనుగ్రహపాత్రులు. కర్మలచేతనె నీవు ప్రసన్నుండ వగుదువు. వేదోక్తంతబులగు నాకర్మలనెల్లఁ బండితులును సక్రమంబుగనెఱవేర్పంజాలరన మాచేతలవెన్నియో లోపములుండును. ఎన్నియో యసంపూర్ణములుగనుండును. తెలిసియో తెలియకయో మాయొనర్చిన కొఱంతలెన్నియో! విడిచినవెన్నియో! ఓయజ్ఞమూర్తీ వానివెల్ల క్షమింపుము. వీకువేవేలు వందనములు.

ఇంద్రాది దేవతలాదేవు నిట్లని వినుతింపదొడంగిరి. ఓవేంకటేశా వందనములు. ఓశేషశైల నివాసా నమస్కృతులు. ఓసింహాచల నివాసా కేశవాయ నీకానేక వందనములు. వాసుదేవా, వామనా! అనవరతమ్మును నమోవాకములు. ఓహృషీకేశా! పర్వేశా! సదయ హృదయా! వందనములు. నీయవ్యాజకరుణ నేమనిపలుకఁగలము? ఎల్లమానవుల యునికిని నమకూలముగ నీయవనిని బాతాళంబుననుండి యెత్తి పట్టితివి. అంతతో మారకుండక యీకొండనుండి దర్శనంబులొసంగి యెల్లరఁ దనియించుచుంటివి. మా దేవతల యెడఁ జాలిగొని యానాఁడు కూర్మంబవై మంథరకుధరంబును సంద్రమున నెత్తిపట్టి పాడమివయమృతమును మోహినీరూపమున దుష్టదానవుల నుండి లాగికొని మాకొసంగితివి. ఓ కరుణామయా! నీకివే మా నమస్కృతులు. నీచేతలెల్ల కరుణామయములు, దీనజనుల మద్దరింపనే, సాధుసజ్జనుల సాకుటకొఱకేగదా. ప్రభో! పరోపకారమే నీప్రవృత్తి. నీ విజ్వరూపంబు నెఱుంగనెవ్వరికగును? ఒక్కొక్క తటివేవేల తలలు, చేతులు, వదములు కలిగి యంతట నీవయైయుందువు. ఒక్కొక్కమారే కమూర్తంబుతోఁ జతుర్భుజుండవై సౌమ్యుండవై కను విందొవర్తువు. మఱియొక యెడ విరుభుజంబుల మాలోనొకండవై తెలియరాకయుందువు. అవునవు నొక్కొకతఱి రూపమే లేక యవాఙ్మానస గోచరుండవుగమందువు. నీయనుగ్రహముననే కడుపరిశ్రమచేతనే జ్ఞానకాంతుల వెన్నెఱుంగనగును. నీవు నిర్వికల్పుఁడవును, నిర్వికారుఁడవును. కొందఱునిను నిర్గుణుఁడవనఁగొందఱు సగుణుఁడవందురు. నినుసత్స్వరూపుఁడవని, చిన్మయుండవని యందురు. దేవా నీవెట్టివాఁడవైనను, దివ్యశరీరముతో, దివ్యాభరణభూషితుఁడవై తోచు నీమంజుల మనోహరరూపమే మేముకోరునది. మాకుంగావలసినది మాకియ్యదియ యుత్తమోత్తమము. హృదయగమ్యుండవగు నో జగద్గురూ వీకివే చేమోడ్పులు.

వవకాది యోగివర్యులాయవంతునవ్యయు విట్లని ప్రార్థింవదొరకొనిరి. ఓవైకుంఠవాసా! శ్రీనివాసా! విష్ణుదేవా! లక్ష్మీమనోహరా! ఈజగత్తునకంతకు నీవయాదికారణుండవు. ఈ జగత్తునందంతట నీవుందువు. ఈ జగత్తెల్ల నీయందిమిడియున్నది. కాని నీవునంగరహితుఁడవు. వీకివే వందవములు.

ఆధారకమలమునను, హృదయకమలమునను, భ్రూమధ్యమునను మస్తకంబునను గల సహస్రదళకమలమున నర్వతోముఖమై పీతవర్ణమగు యవాగ్రభాగంబువలె సూక్ష్మరూపంబున నుండు సుషుమ్నానాడి మధ్యమునఁ గమలతంతువట్ల వ్యాపించి జ్ఞానస్వరూపుండవును, మనోగమ్యుండవును, రూపహీనుండవును, ప్రళయస్వరూపుండవును, సమాధియందు స్వయంప్రకాశుండవునై జ్యోతిస్వరూపుండవగు వీకుకైమోడ్పులు. యోగేశ్వరేశ్వరా! యోగదాతా! యోగులకెల్లఁ బరమాధారా! జగద్గురూ; యోగిజనులకును నగమ్యుండవగు నోనారాయణా నమస్కారములు. కమలదళ మధ్యంబున నిల్చి శంఖచక్రగదాధారివై, పీతాంబరధారివై యొప్పు నో నీలమేఘశ్యామ! వందనశతమ్ములు. వేదంబులకును నందనినీకు నమోవాకములు. సర్వవిధముల నీపదపద్మముల శరణాగతులము; శరణు, శరణు. శరణు అని యిట్లు భగవదనురక్తులెల్లరుఁ బ్రార్థనలుసలిపి నిలుచుండిరి. అంతట దశరథభూపాలుండిట్లు ప్రార్థింపసాగెను.

ఆఁవె॥ వాపవాది సురలు బ్రహ్మయునెవ్వని
దయమగోరి నతము తపమొనర్తు
రెవనిప్రేమగోరు నిందిరారమణీయు
వానికనవరతము వందనములు

ఆఁవె॥ త్రిపురములను గాల్చి త్రిపురాసురులఁగూల్చె
శంకరుండు తాను బింకముగను
వారిఁగాల్చి కూల్చు బాణమీవేగద
వందనములు నీకుఁబరమపురుష

ఆఁవె॥ ఈశ్వరుండు బ్రహ్మయెల్ల దేవతలును
వీదునాజ్ఞ శక్తినెగడుచుండ్రు
కదలదాకుఁ గూడఁ బొదలకనీయాజ్ఞ
వరదవాసుదేవ వందనములు

ఆఁవె॥ లేరు పములు వీకు శ్రీపతి భగవంత
విర్వికల్ప నిత్య విర్వికార
పరమధామ వరద వైకుంఠపురవాస
పరమపోష్యదాత వందనములు

అని ధరణీధవుడు పంక్తిరథుఁడు పరిపరి తెఱఁగుల వేడుచుండ నాయెడకుఁ దపఃపాలిచూపులు పారించి, రాజా! చాలాకాలముగాఁ దపించుచుంటివి. నీవచ్చిన కార్యమేమి?

వీకోరికయేమి? యనిపలికిన కేశవునెదుట ముకుళితహస్తుఁడై నిలిచియా పంక్తిరథ భూమిధవుండిట్లని పలికెను.

ఓస్వామీ పురుషోత్తమా! అచ్యుతా! మీయనుగ్రహంబున నింతదనుక చిరకాలము మహారాజ్యభోగముల ననుభవించితిని. బ్రాహ్మణాదులకును, దీనజనులకును ధనాదులు వాంఛితార్థములు నొసంగి తనియించితిని, సుఖంబు లనుభవించితిని. శత్రువులెల్లరు వాచేఁబరాజితులే. కాని పుత్రముఖ సందర్శనసుఖముగాంచని నాకీ సుఖములన్నియు ముఖములేకాకున్నవి. ఓయచ్యుతా! యనంతానందప్రదాతా! పుత్రహీననునకు లోకములే లేవని బుధజనులు వచించుచుందురు. ఓయవ్యాజ కరుణానిధీ! తేజోవిరాజితుండును. జగద్విఖ్యాత పరాక్రముండును సుగుణగణ పరిపూర్ణుండును నగు పుత్రునొసంగవేడెద. ఆమచుండ నావేంకటాధీశుం డిట్లనియెను. ఓరాజా! పురాజన్మంబున నీవుపానరించిన పాపఫలితమే నీపుత్రప్రాప్తిసుఖంబునకు వడ్డుతగులుచున్నది అనెను. అంతనారాజవరుఁడు పిరమువఁ గరములు గీలించిమఱిమఱి నమస్కృతులు పొనరించుచు "నోదేవా! దివ్యస్వరూపా! సూర్యోదయమయిన పిమ్మటఁ జీకటులెక్కడమండును? మీ పందర్శనమునఁ బాపంబులెల్లఁ బటాపంచలగునని విందును. శ్రుతులును నిదవచించుచున్నవి. గోవిందా! మిమ్ములఁ గన్నులారఁగవఁ గన్ననాకింకను బాపంబులేమి? పావనా! వందనములు. దీనరక్షకా! కైమోడ్పులు. భక్తవరదా! పాలింపుము. అనుచుఁ దమ్మయత మాటరాక దేవునిఁ దేఱి చూచుచునట్లే నిలిచియుండెను. అంతనవ్యాజకరుణా శీలుండగు నాయవ్యయానందమూర్తి శ్రీనివాసుండిట్లనియెను.

ఓరాజా! నీభక్తివిశ్వాసములకు నేనెంతయుఁ దనిపినవాఁడనైతిని. నీకీర్తించిన వాలుగుగీతంబులనెంతయు నానందమయ్యెను. నీకోరినకోరిక లెల్లఁదీరును. నాలుగు గీతంబుల నన్నుంబ్రపన్నచిత్తుం జేసితివి. కావున నీకుఁ బుత్రులును నలువురు కలుగంగలరు. వారు ప్రభావశీలురు, మేటిబలవంతులు, గుణవంతులు, విఖ్యాతయశులు, నన్నుంబోలిన పరాక్రమశీలురు, తేజోవంతులుగనుందురు. ఇక నీవయోధ్యకుం బొమ్ము. ఆట శ్రద్ధాయుక్తుండవై నియమపూర్వకంబుగ యజ్ఞమును బుత్రకామేష్టివి పొనరింపుము. అవివంత రాజాపులకితతనుఁడై యవ్యయానందమున మైమఱపువంది, యప్పుడయా దేవదేవునకుఁ బ్రదక్షిణము లొనరించి మాటిమాటికి దండప్రణామంబులాచరించుచు స్తుతులొనరించెను. పిమ్మట నాగోవిందు శేషశైలవాసు నమమతింగొని బ్రహ్మాది దేవరులకుం భక్తిని నమ్రుఁడై నమస్కృతులు పొనరించి పోయివత్తువని గురువరులు పేష్మలతోఁ గూడి ప్రమోదంబున నయోధ్యకుం బోయి చేరెను.

విధాత శ్రీనివాసుం బ్రార్థించుట

ఓ మహర్షివరులారా! కోసలాధిపతి యయోధ్యకుం బోయిన పిమ్మట పద్మసంభవుడు బ్రహ్మ పెక్కు విధంబుల నావిశ్వంభరు విష్ణుదేవునిట్లని వినుతింపం దొడంగెను.

ప్రభో! నేనేమని వినుతింతును? ఈ సృష్టికెల్లఁ బూర్వంబున నొక్కసద్రూపుండు సత్యనారాయణుండుండెను. తదీయ సంకల్పమున జలంబులు, కలిగింపఁబడెను. అందునారాయణ తేజంబుంచఁబడెను. అదియ మహాంబుధిగనాయెను. ఆ నారాయణుండవు నీవ. తరువాత దేవదేవునీయభిమతముననె నావుట్టువాయెను. తదనంతరమ్మున దేవదేవు నీయనుగ్రహంబున ననుమతంబున, జడాజడంబుల మావవుల పృష్టినాఁదే బ్రవర్తిల్లెను. ఈసర్వంబునకును మూలాధారంబు మూలకాండు మానారాయణ స్వరూపులు మీరలేకదా! నేనకాదు నావంటి బ్రహ్మలు పెక్కుఱు మీచేఁబుట్టింపఁబడి పెక్కు బ్రహ్మాండములు వెలయించి వెలుగొంద చేయుచున్నారు. సూక్ష్మాతి సూక్ష్మాణువుల మండి మహదతి మహత్తువరకును, నీసృష్టికంతకును నెల్లజీవరాసులకును గర్తవీవ, పర్వభూతాత్మండవీవ. నీవయీప్రపంచ స్వరూపుండవని వేదంబులు పలుకుచున్నవి.

ఓదేవదేవా! యీప్రకృతి మహావృక్షమున రెండుపక్షులు జీవుఁడును, బరమాత్మయును జేరికూర్చుండియుండెను. ఆమొదటి పక్షి జీవుఁడు ఎల్లపుడును దనజేసినకర్మఫలంబుల నమభవించుచుఁ బొడముచు మడియుచునుండును. ఆరెండవపక్షి భోగగంధమంటక సూర్యునట్ల ప్రకాశించుచుండును. ఆ పరమాత్మ మీరలేకదా? ఎల్లజీవులనియామకులు, ప్రేరకులు, ననుమోదకులు, మీరసత్యము, ననంతజ్ఞానము, మీస్వరూపము. ఓశ్రీపతీ! ఓభగవానుఁడా! ఈమానవులకుం గలుగు నానందంబదియెంత? దానికి శతగుణంబులుగ, నవంతముగ మీయనుగ్రహమున, మిమ్మొంబొందఁగలిగిన వారలుగదా. అదియేసుఖము; అదియేయానందము. ఓ కమలావతీ! మిమ్మొక వినుతింపంబూని మీయనంత గుణగణ పారావారము వంతమును, లోతును గనఁజాలక యాయెడ, నపంఖ్యములగు వేదములును మూకత్వమునందియున్నవన మీవాని కమలమున మధ్యమైన నేనెంత? మీగుణసముద్రము నెట్లుతరింపంగలను? మిమ్మేమని వేమ్మతియింపవేర్తును? తమ కరుణా కలితప్రపన్న ముఖంబును గాంచి మేమెల్లరమును మీయెదుటనిట్లు కీర్తింపసాహసించితిమి. అక్కటికవూని క్షమింతురుగాక. ఓ దయాసముద్రా! శ్రీకాంతా! మాయెడఁ బ్రసన్నుండవుకమ్ము. పరమానంద స్వరూపా! సుందరోద్వాల ముఖవద్మా! మాయెడల వెల్లవేళల నవ్యాజ కరుణ కలితులవి, మేమెటుంగుదుము. అనుచువింకను బలురీతుల నేమేమియో యాప్రవన్నహృదయు

ప్రకీర్తించుచు నుండెను. వారెల్లరట్లు తన్నువినుతించుచుండ వినుచున్నవాఁడై యీశ్వరమేశ్వరుండు. భగవంతుండు వేంకటాధీశుండు, ఎంతయుఁ బ్రసన్నతతో వారలం గరుణాదృక్కులం గమంగొనుచు నమ్రతధారలంబోలు పలుకుల వీనులవిందుగ మేఘగంభీర స్వనంబున నిట్లని పలికెను. ఓ కమలాసనా! దేవమునివరులారా! భక్తియుతంబులగు మీ మిస్తుతులకు నేనెంతయుఁ బ్రీతమానసుండనైతిని. ఈ తపోధనులతో సురవరులతో ఓ చతుర్ముఖా! నీవచ్చిన కార్యమేమి? అనియడిగినఁ బరమేష్ఠి పితామహుం డరవిందలోచను గోవిందుం గనుంగొని యిట్లునుడువసాగెను. నన్నుగన్నతండ్రీ మీయెఱుంగని దేమున్నది. అయినను మీ యాన నేవచించునది వినుఁడు. పూర్వంబున విప్రవసు కుమారుఁడు రావణుడను రక్కసుఁడు ఘోరమగు తపంబొనర్చి మనుజాలందలి నిర్లక్ష్యముచే వారినివిడిచి, దేవదానవదైత్యులచే రాక్షసులచేఁ దనకు మరణము కలుగకుండునట్లుగ వరంబును బొందెను. వరగర్వంబున వాఁడు కన్నుగానక బలదర్పంబుల విజృంభించి యెల్లలోకంబులఁ దపోధనులనెంతయు బాధించు చుండెను. వానిబలంబున శ్రీశైల సమీపంబునఁ గొందఱు మ్రుక్కడులు దైత్యులెల్లవేళలం బలోద్ధతులై యెల్లమానవుల మహావేగులై పలుతెఱంగులగు నాయుధంబులతో, పలుతెఱంగుల నెన్నెన్నియో హింసలఁబాల్పరచుచున్నారు. ఓదీనరక్షకా! అనాథవాథా! వారు పెట్టుబాధలం బడఁజాలక వైకుంఠధామమువకుఁ బాలపంద్రమునకుఁ బరుగు లిడిపోతిమి. రమాహృదయవల్లభా! అటమిమ్ములఁ గానఁ జాలక, యాతురత నిటకుంబాఱి వచ్చి మిమ్ములం దర్శింపఁగల్గితిమి. ఓరిపుసూదనా! శరణు శరణు! నీపాదములం బట్టుచున్నాము. నీవే మాకుంగతి. జగద్రక్షకా యీదీనులఁ గాపాడమటెవ్వరు గలరు? ఆవైకుంఠధామముం గూడ విడిచి క్రీడావినోదంబుల నాసక్తులై చైత్రరథము కంటెను మిన్నయగు నీవృషవర్యతముం జేరియిటవసించుచు మీరు వేడుకలఁ బుచ్చుచున్నారు. అట మాకు వేరుగతియేమి? ప్రభూ! మీరే వచించునది. ఓవేంకటనాయకా! పాహిపాహి! యమువంతవది వినుచున్న యావిష్ణుభగవానుఁడు దయాసముద్రుడు వారింగాంచి జాలిమెత్తనడిన చిత్తమున నాబ్రహ్మాదులతో నిట్లనెను.

ఓ సురజ్యేష్ఠా! పరమేష్ఠీ! ఓప్రజాపతీ! మీరెల్లరిక నారాయణునకు తదనుచరులగు రక్కసులకు వెఱువంబనిలేదు. నేను మీకండగ మున్నవాఁడను. వేవెల్లవిధంబుల మీకభయంబొసంగుచున్నాడను. తొందరలోనవె వేవాలోక కంటకు దుష్టరావణు నబంధువరివారముగఁ దప్పక దునుమాడంగలను. ఇందేమియు సందియములేదు. ఇట్లని కమలాసను సమాధానమొనర్చి తపోధను నగస్త్యమువి నైపునకు మోముద్రిప్పి యీతపోధనా! అగస్త్యమునిపత్తమా! ఇదేస్వాగతము. మీవచ్చిన కార్యమేమి? పలుకఁదగునవ

వివి యా పవిత్రమూర్తి కుంభసంభవుఁడు విష్ణుభగవానునితో నిట్లుపలుకసాగెను ఓకరుణాసాగరా! వేంకటేశా! చిఱునవ్వులు తొలకరించుచు మనోహరమై యెడందఁ దావమెల్లఁ జిల్లార్చుచు హృదయానందముం గూర్చు మీమోమునమ్మిం దాడు మేమెట్లోర్చున నిలువంగలవారము? ముఖ్యముగ మీపుణ్యదర్శనమె మాప్రధానవాంఛితమ్ము అయినను నేనొకింత మీయెదుట మనవిచేసికొనుచున్నాడను. దయదలకొన వింగోడ

ఈ పితామహుండిప్పుడ మీతో నెల్లరిపడుపాట్లును మనవిచేసికొనియున్నవాడు ఈదేశంబెల్ల మీయధీనము. మీరిచ్చట నధివసించియుండగనే దుష్టులు పెచ్చుపెరిగి యిటఁబ్రజల నానావిధముల నిడుములఁబాల్పఱచుచున్నారు. మీరిట్లుపేక్షించి చూచుచు మిన్నకుంటయేమియో యర్థముకాకున్నది. ఇఁక దడయుటకవకాశము లేదు. మేమెట్టి దుష్టుల, దోపిడిగాండ్ర, శిక్షించి సజ్జనుల రక్షించెదరుగాత. మీయనుగ్రహంబున నీవిషయంబునఁ గలయెల్ల జనంబులు ధనధాన్య సంపన్నులై పుత్రపౌత్రాదులతోఁ బెంపొంది బంధుమిత్రులతో, ధర్మవర్తనులై, ఆయురారోగ్యములు పొంది, కలతలు కలహంబులు లేవివారై తవివితో జీవితంబుల వెళ్లఁబుత్తురుగాక. ఓశ్రీపతీ! ఆనందసంధాతా! ధర్మరక్షకా! మేము మిమ్ములఁ గోరునదిదియ. అనినంత నా రమా కాంతుఁడు పెదవులఁ జిఱువవ్వుతొలకాడవల్లన నిట్లనియెను. అగునగు నేను మీకెల్ల విధంబుల నీవరంబొసంగి, నొసంగుచున్నాఁడను. నాయనుగ్రహంబునఁ బ్రజలీతిబాధలెల్లఁ బాసి పుత్రపౌత్రాభివృద్ధి, నాయురారోగ్యంబుల, ధనధాన్యంబులఁ దనియఁగలరు. దుష్టులను వేమత్వరలోనె తుమమాడంగలవాఁడను. ఆని వచించి యటుమొగంబు త్రిప్పి సనకాదులం గనుంగొని కుశలంబడిగిన నాయోగధనులు ఋషివరులు నాసనాతను పచ్చిదావందుం గాంచి యిట్లనిరి. ఓదామోదరా! ధర్మరక్షకా! ఈయదియెంతయుఁ బుణ్యభూమి. ఇందున దపమాచరించిన శీఘ్రముగ సిద్ధిచేకూరంగలదు. కావి స్వామీ! ఏమిప్రయోజనము? కష్టచరితులు, దుష్టవర్తనులు, కఠినాత్ములు, కలహప్రియులు, స్వార్థులునగు పలుజనులిట బాధలు మితిమీరి పహింపరావివిగ మున్నవి. ఓశేషగిరివాసా! ఈ యెడలంగల దుష్టజనులిచ్చు బాధలు తొందరలోఁ దొలగింపుము. ప్రభూ! మీరు ఆ వైకుంఠపుణ్యధామము విడిచివచ్చి, ఈపర్వతోత్తమంబున వెలకొనియున్నవారు గదా. అయ్యునిట వేరికిం గావరాక యుంటిరి. ఇఁక విచటి మీయనుజీవికిచే నిందలి ప్రాణులకొనఁగూడు మేలేమిగలదు? వరదా! వేంకట నగాధివాసా! పావనహృదయులు, భక్తితత్పరులునగు వారికిటఁ బ్రత్యక్షంబున దర్శనంబిచ్చుచు నెల్లరవమఁగ్రహాయము గోరెదము. ఇయ్యదియే మేమెల్లరముం గోరు హృదయపూర్వకమగు ప్రయోజనము అని వారుకోరుచుండ వాశ్రీపతి వనకాదులంగని ప్రసన్నదృక్కుల నట్లు కాఁగలదని పలికి

వారికిఁ బ్రమోదముం గూర్చి, సురపతి యింద్రుదెసకుం గన్నుమలపి ఓపాకశాసనా! వీవేమందువు? వీవచ్చినపనియేమి? యనినంత నాదేవేంద్రుండా యఖిలేశునకవ్యయునకు చేమోడ్చియిట్లనియెను.

ఓయచ్యుతా! యనంతా! యాదుష్టరావణుచే మేరలేని యిడుమలనందుచు నోరువంజాలక మేమమరుల మందఱము నింటిపట్టెఱుంగక గట్టుల పుట్టలపాలై తిరుగుచున్నారము. మీరు మాకుఁబట్టుకొమ్మని యిటకుం బాఱివచ్చితిమి. అనఁ గోవిందుండా మఘవుతో నిట్లనియెను. ఓపాకశాసనా! మీరెల్లరు నిర్భయులై శాంతంబున నుండుఁడు. ఆఖిలునకు రావణునకు రోజులు దగ్గఱపడినవి. ఇకవాఁడు చచ్చినవాఁడెయని తలంపుఁడు. అచిరకాలంబుననె వానిని దునుమాడంగలను. ఇది నిక్కమని తలంచి ధైర్యమును బొందుఁడు అనెను.

అటుపిమ్మట నాకమలానాథుఁడీశాను వంకమొగంబై సుచిస్మితంబున నోశంకరా! భక్తశంకరా! వీవేమిటికి వచ్చితివి? వచ్చినపని తొందరగ వచింపుము. అనియడిగిన వాగీశుఁడు హృషీకేశునితో నిట్లనియెను. ఓవృషశైలవాసా! శ్రీనివాసా! నీవెక్కడనుందువో యక్కడనే నేమమండఁగోరెదను. ఇదియ నాయేకైకవాంఛ. అనుచున్న యాయభవు పలుకులనాలించి యా నీలమేఘాభుఁడు మేఘగంభీర వాక్కులనిట్లు పలికెను. ఓమృడాభూతేశా! మహేశా! యీశా! నీవననేనన భేదంబుగలదె! నేనీవేంకట భూధరో పరితలంబునఁ గల్పాంతము వరకు నుందును. ఓమహాదేవా! నీవును నిందే యీకుధరమున కీశాన్యభాగంబున నెలకొనియుండునది. అనియాదేశించెను. ఇట్లందఱికిఁ బ్రమోద ధైర్యంబులు గలిగించియా దైత్యారి యట్లేయుండెను.

బ్రహ్మకోరివంత దేవుండుకొండ నుండ వరమిచ్చుట

తదవంతర వృత్తాంతమేమని శౌనకాదులడిగినంత సూతముని వరుండిట్లని పలుకపాగెమ. అయ్యలారా! ఆలకింపుడు. అట్లుతన్నుజేరి, వినతులు, వినుతులు, సేవర్చుచున్న వారినెల్లరఁ దగురీతుల ననుగ్రహించి యాభగవంతుండు శ్రీవిహాసుండు తమ్మిచూలింబిలిచి యిట్లనియెను. ఓవిధాతా! మీరువచ్చి చాలాసేపాయెను. మీరింతవరకింకను వేలనిలిచియున్నారు. మీయభిలాషయేమి? వచింపుడు. తప్పక దానెఱవేర్తును. అవిన యా కమలాపతి పలుకులాలించి ముదంబంది యావేల్పు పెద్దయల్లన నిట్లనిపలికెను. ఓ విశ్వేశా! రమానాథా! తమరు నాయభీష్టముల నెఱవేర్చువారేని వాకోర్కులివియ వీవిమన్నింతురుగాక!

ఓదేవదేవా! మీరీకొండ నెత్తమ్మున విచ్చటనె యీవిధమువనే నిలిచియుండి లోకంబున వెల్లమానవుల హితంబు మనంబున నుంచి సద్గుణశోభితులు, సద్భక్తి

యుతులువగు నెల్లవారికిం దర్శనభాగ్యం బొసంగుచు వారివారి మనోరథంబు లీడేర్చెదరు గాత. ఓనారాయణా! యీకలికాలమ్మున మానవులల్పజీవులు, ఇంద్రియలోలురు, పాట్టయే పర్వస్వమనుకొను నల్పబుద్ధులు, స్వార్థాంధులు వారికి ధర్మాధర్మ వివేకము తక్కువ, కర్తవ్యమునే మఱచి తిరుగువారే. తిన్ననగు తెన్నుంబట్టిపోవుటెఱుఁగరు. వారలు రోగపీడితులు, దుర్బలకాయులును, గామపీడితులునైయుందురు. వారు పశువులట్ల ప్రవర్తించుచుఁ దమహితాహితములనేని యెఱుంగనేరరు. ప్రభూ! మీరే వారినుపేక్షించిన వారెల్ల నరకకూపమునం గూలవలసినవారే. వారికై నరకంబును విస్తృతమొనర్చి యింకను రౌరవాదినరకమ్ములఁ బెంపొనర్పవలసి యుండును. వేలకొలది నరకమ్ముల నూతనమ్ముల సృష్టింపవలసియుండును. అట్లుకాకుండ వారల నుద్ధరింపుడు, సత్పథమున నడుపుడు కరుణార్ద్రహృదయా! వేంకటాధీశా! ఆదీన మానవుల హితమునెంచి యీశైలరాజమును నివాసముగఁ జేసికొనుఁడు. వారలనుద్ధరింపుడు అయ్యదియ నామనోవాంఛితము. ఆ నలు మొగంబులవేలు పిట్లుకోరిన నాలించి యాకరుణానిధానుఁడు కమలాపతి కమలా పమంగనుంగొని యిట్లనియెను. ఓ తమ్మిచూలీ! నీయాకోర్కి సర్వోత్తమము; మిగుల నుదారము. దీన మానవుల యెడనీకుంగల యనుకంపయెంతయు ధన్యమైనది. దానికి నేనెంతయు సంతసించితిని. నీకీ వరదానంబునను గ్రహించుచున్నాను. నీయభిలాష నమవరించి నేనీకొండయందున గరుడుడును, శేషుఁడును, సేవింప విష్వక్సేనాది పరివారముతో నివసింతును. శ్రీభూనీళలతోఁగూడి యెల్ల వేళల దర్శనంబొసంగుచుఁ బ్రత్యక్షరూపంబున నెలవుకొనియుందును.

ఈ పర్వతరాజమ్మునఁ జేరి తపమొనర్చు వారితపస్సును, ఇటఁజేయఁబడు యజ్ఞాది సత్కర్మలును, నెల్లయోగంబులును నతితొందరలో ననుకూలంబుగ పెద్దిబొందును. ఓలోకపితామహా! ఇటఁ గల యీస్వామిపుష్కరిణి యెల్లతీర్థములకు నేలికయైనది. యిందు స్నానమొనర్చినవారి, యెరిగియె యెరుగకయో, చేసిన పాపములు నశించుమగాక.

రాక్షస సంహారార్థము సుదర్శనచక్రముం బంపుట

ఇట్లు హిరణ్యగర్భనాశ్వాసించి లోకంబుల యార్తిందీర్ప నాయుధరాజంబును సుదర్శన చక్రముం జూచి యద్దానితో నిట్లనియెను. వెగ్గలంబగు నగ్గిమంటల వెలిగ్రక్కు, వేయంచుల వెలుగొందు నో సుదర్శనచక్రమా! ఆయుధరాజమా! ధన్యప్రతాపమా! నాయాజ్ఞగావిప్పుడ ముసలముద్గర ఖడ్గతోమరాదుల వెంటనిడికొని పోయి, బలవంతులు పాపులునగు దైత్యదానవులను, సాధుసజ్జనుల, గోబ్రాహ్మణుల హింసించి సిలుగులఁబెట్టు; దేశప్రజలకుం బీడవొర్చి యాతవలం బాల్పఱచు; దుష్టులగు వారి - దేవయక్షరాక్షసుల

వాగుల మానవుల నెవ్వరినైనను నెల్లర దొంగలదోపిడిగాండ్ర, ధనదానుల, వనితామానాపహరుల నెందున్నను బట్టి పల్లార్చుము. వారడవులఁ నద్రిగుహాంతరములఁ బురములఁ బల్లెలనెందున్నను, వెదకివెదకి సంహరింపుము. దేశము నలుమూలల నుపద్రవములణంచి నిష్కంటక మొనర్పుము. ఎల్లపాపుల భస్మమొనరించి, యెల్లప్రాణుల సుఖజీవనమునకుందగు వ్యవస్థ గల్పించిరమ్ము పొమ్ము. అనిముదలయిడినంత నాగుడు మకైదువా పర్వతరాజము నుండి బయలువెడలిపోయి దుర్జేయులగు నాదుష్టులనందఱి నెందున్నను, వారినెవ్వరిం గానివిడువక యందఱిం భస్మమొనరించి దేశమును నిష్కంటక మొనరించి చూచుచు చూచుచునుండఁగనె తిరిగివచ్చెను. వచ్చిప్రభునెదుట నిలిచి హేదేవా! తమ ప్రతాపమ్మున నెల్లరుదైత్యులు, దుష్టజనులు వినష్టముం బొందిరి. అనినివేదించెను. వేయంచులకైదువిత్తెఱఁగునఁ జెప్పిన పనిచేసికొని వచ్చినిలిచిన; నాపచ్చపట్టు బట్టయయ్య; బమ్మదేవరం గాంచి వింటిరిగదా! సుదర్శనకృతము. మఱేమికావలయును? మీయభిలాషయేమి? యెఱింగింపుఁడనియెను.

బ్రహ్మాదులు వేంకటాద్రీశునకు మహోత్సవంబులొనరించుట

శేషశయనుఁడు పలికిన పలుకులకా చతురాననుఁ డానందంబున మనసు తబ్బిబ్బు కాగా, దేవదేవా! ప్రసన్నచేతసా! మఱలమిమ్మేమని యడుగుటకు హృదయము వెనుకాడుచున్నది అనియెను. అదివిన్న కమలాక్షుఁడా కమలాసనుంగనుంగొని యెడందకు మాఱుటఁ గలిగించుచు నిందు వెనుకాడవలసినదేమున్నది? మనసునఁ గల యభీష్టము వెఱిగింపవచ్చును. నేనదితీర్ప సంసిద్ధుఁడనైయున్నాడను. అనియెను. వైకుంఠుండాడిన పలుకులకు డెందంబునఁ బురికొను నుత్సాహముతో సమయజ్ఞుండా యజుడిట్లని వివేదించెను. ఓ మహాప్రభూ! ఇప్పుడీయెడ విన్నారాధించుచు నీకైధ్వజారోహణ మాదిగ మహోత్సవము నొనరింప స్వాంతమ్మున నభిలాషముప్పిరికొనుచున్నది. దానికిమీరును, మాకన్నతల్లి లోకమాతయు నంగీకరింపవలయు ననునదియే మామనోవాంఛితమవి వలికి నిలుచున్న నాయిందిరారమణుఁడు ప్రవన్నముఖంబున వల్లె"యన వాదేవదేవుననుమతినందిన యాపరమేష్ఠి ముదంబంది, మార్కుండు కవ్వారాశివి గాలిడివేళన యెల్లదేవతల, మునుల వైఖానసులం గూడి ధ్వజారోహణంబు పావర్చి మహోత్సవము నొనర్చుటకుం దొరకొనెను.

ఆదివ్యోత్సవమునకుం బిలువఁబడినవారై యెల్లదిక్కులనుండి, విబుధులు, పవిత్రహృదయులు రాజచంద్రులు, బ్రహ్మక్షత్రియ వైశ్యులు, శూద్రులు, పంచములు, వారువీరేమి, ధర్మాత్ములగు నెల్లజాతులవారలు, వల్లెలఁబురముల, గొండల, వనముల

నెందున్నవారును, ఆంధ్రాంగవంగ కళింగకాశ్మీర కేరళగౌడచోళమాళవ పాండ్య కోపలాది యెల్లదేశములవారు కుటుంబములతోఁ బరివారములతో నాబాలగోపాలము ముమ్మరించిన సమ్మదముతో, గుంపులుగుంపులుగ నడుగడుగున గోవింద గోవింద యనుచు నినాదంబులుసేయుచు నుత్సవంబునం బాల్గొనవచ్చుచుండిరి.

ఆమ్మహోత్సవంబున శ్రీనివాసుని శ్రీమహావిష్ణుని దర్శనంబెంతయుఁ బుణ్యప్రదంబు, నానందంబు, ననితలపోయుచు నసంఖ్యులు భక్తవరులు సాధుసజ్జనులు, వచ్చుచుండిరి. వారిని సేవించి తనియించుట దేవుని సేవలఁ దనియించుటేయని, ముక్తిప్రదంబని తలపోయుచు మార్గంబుల నన్నసత్రంబులను, జలివేంద్రలను, జలువ పందిళ్లను నప్పటికప్పుడె, యక్కడికక్కడె కట్టించువారును, దృష్టిగ భోజనంబులిడువారును, గొడుగుల వస్త్రముల, వాహనముల నొడఁగూరిచి యిచ్చువారును, బాదుకల నొసంగువారునునై మానవసేవల శక్తికొలందిగ నొనర్చుచు, దేవునర్చించి వట్ల తనియువారగుచుండిరి. ఆడుచుఁ బాడుచు, సంగీతమ్ములఁ, రాగతాలమ్ములఁ గేరుచు, భగవామని కథలంజెప్పికొనుచుఁ బ్రశ్నించికొనుచు నొండొరులకు సాయంబులు పెవరించుకొమచు నందరేకకంఠంబున మాటిమాటికి నాదేవుగొంతెత్తి పాడుకొమచు మహోత్సాహంబున నాయుత్సవంబునకు వేంకటాద్రికిం బోవు నాజనంబులఁ గన్నులపండువుగఁ జూడనేవలెను.

హిరణ్యగర్భుండప్పుడె శిల్పులందెల్ల మేటియగు దేవశిల్పిని విశ్వకర్మను బిలిచి యుత్సవాగత జనంబున కెల్లరకు సౌకర్యంబుగఁ దగు కట్టడములు నిర్మింపుమనిపంచెను. ఆతండుమ వగరాజమున నలువైపుల, నాలుగుత్తమనగరంబుల నిర్మించెను. విశాలంబులై తిన్నవగు వీధులును, వీధుల కిరువైపుల నెల్లవసతులు గలిగి యందంబులఁ బెంపొందిన మేడలును, మిద్దెలును, సుందరభవనంబులు నిర్మించెను. విశాలమగు విపణివీధులు, మనోహర కళామందిరములు, విరాజిల్లుచుండెను. అందందుఁ బెక్కులన్నశాలలు, విశ్రాంతిగృహములు, చల్లని పానీయశాలలు, వినోదభవనములు, ననుకూలంబులై యందగించెను. అప్పట్టనంబుల నావిశ్వకర్మతన నేర్పెల్లఁ బ్రకటించెనోయననుండెను. విశాలోన్నత భవనంబులు శిల్పసుందరస్తంభంబులు, మనోహర చిత్రవిచిత్రిత విశాలభిత్తికలు నొప్పియుండెను. చంద్రకాంత శిలావేదికలు సూర్యకాంతసుశోభితంబులు కాగా, నవరత్నఖచితంబులై యలరారుచుండెను. తప్తకాంచన వినిర్మిత కవాటంబులు, గవాక్షంబులునై నొప్పెను. అందందు పుష్పఫల సంభరిత సుందరోద్యానంబులతో, వాపీకూపతటాకంబులతో, గంధర్వనగరంబాయన నొప్పు చుండెను. అట పణ్యవీధుల వంగళ్లఁ జిక్కని వస్తువేలేకుండెను. ఆహార వస్తువులు, వినోదసామాగ్రి, నవరత్నములు, పెండి బంగారములు, జూడవింపగు వందమగు వగలు కొల్లలుగ నొప్పుచుండెను. ఆ యా

త్రోవలఁ దెన్నుల నాయాపట్టణవాసులు గ్రామస్థులు నెల్లరును, ధర్మైకజీవులై దేవుదర్శనాగత జనంబుల సేవలనొనర్చుట కొఱకే యటనున్నట్లు తోచుచుండిరి. అడిగి భోజనములు పెట్టువారు, పిలిచి చల్లనిపానీయములఁ ద్రావ నిచ్చు వారు, నాదరించి విశ్రాంతి విడుదుల వొసంగువారు, బలుతెఱఁగుల వస్త్రముల నిచ్చువారలునైయుండిరి. ఆపరమేష్ఠియు వామమహోత్సవకాలంబున, ననేకవిధంబులగు వంటకంబులం జేయించెను. ఱకరకములకూరలు, పలుతెఱఁగుల పచ్చళ్లు, నెన్నఁజాలని పిండివంటలు, పానకమ్ములు, పప్పులు శర్కరతో, నేతితో, ముంచియెత్తినవి. పాలు మీగడలు, పెరుగు వెన్నలు, ననేకభాండములతో నించియున్నవి. పాయసాన్నములు, శర్కరపొంగలి, దధ్యోదనము, మిరియన్నము, గోధుమాన్నము, తీయతీయని, కమ్మకమ్మని రొట్టెలు ఏమని చెప్పునది. ముగ్గిమోదముం గూర్చు పెక్కుతెఱఁగుల ఫలములు నెన్నెన్నియో యాయుత్సవముంజూడ వేతెంచిన భక్తజనంబులఁ దనియింప సమకూర్పఁబడినవి.

మహోత్సవ వైభవము

అశ్వరాజమగు నుచ్చైశ్రవసము, గజశిరోరత్నమగు నైరావతము, అనంతుండగు నాగరాజు, వేదస్వరూపుండగు గరుడుండు వాహనంబులుగా నాయావేళలనుపయోగించుచు, జగన్మాతయగు లక్ష్మినంకమున నిడికొని యమూల్యవస్త్రరత్నాభరణాద్యలంకృతుఁడై దర్శింపవచ్చిన భక్తజనంబులు, గంధర్వాదిదేవతలు, కవి గాయక పాటకులు, వెంటరా, వేదస్తుతులు నుతులు, చెలంగుచుండ ననేక విధములగు, మంగళవాద్యములు మ్రోయుచుండ సుందర నరనారీజన నృత్యగీతము లలరుచుండ, రథగజతురగ శకటంబులతో, జిత్రవిచిత్ర పతాకలతో వరుసలు దీరి, వీధివీధుల నాదేవుండు పలుమారు లూరేగి యెల్లరకనుల పండువ పానరించి యనుగ్రహించెను.

దేవవర్గంబులాదేవు ప్రాతస్స్నాయంబుల ననేకంబులగు ఋచంబులఁ బూజించిరి. పవిత్రులగు యోగివర్యులు బాగుగ హోమంబులు వేల్చిరి. మనోహర పూర్ణకుంభంబులు వనుకూలంబుగ నలంకరింపఁబడినవి. తపస్వులగు వైఖానసులు విధియుక్తముగ దిక్పతులకు బలులర్పించిరి. ఇట్లా నలుమొగంబుల వేలుపెల్లలోకంబుల కుపకారంబుగఁ గల్పించిన యామహోత్సవము సుసంపన్నమాయెను. ఆశ్రీనివాసోత్సవ దినంబులెంతయుఁ బుణ్యదివసమ్ములు, సర్వపాపనాశములువని తలంచి యందు వచ్చిన కలవారలు తమకలుములు కొలందిగ భగవదర్పితంబుగఁ బాత్రులకు నిండ్లు, భూములు, ధనమ్ములు, వస్త్రాస్త్రములు నెన్నియోవిధములగు దానములొనరించి తనియసాగిరి. దారుశిలా నిర్మితములువగు, సర్వాలంకృతంబులు, సౌకర్యవర్థితములువగు భవనంబు లెన్నెన్నియొ

విర్మించి సంపన్నులొనఁగనాయెడ నాదేవుని సన్నిధి నివాసమెంతయు నొప్పుచు యెల్లజాతులవారు నెల్లకులములవారు వచ్చి కాపురములు సేయుచు సోదరులట్లు మెలగసాగిరి. కలుములు కొఱవడినవారును నుత్సాహమునఁ గొఱంతలేనివారై, వచ్చిన యాత్రికులకు, భక్తవరులకు, దైవోత్సవ దర్శనాకాంక్షులకు నాగంతుకులకు శక్తి కొలంది సేవలుచేసి తనియించి తనియుచుండిరి. వలసినయెడలకు, దిన్నని తెన్నులఁ జూపువారు, పెద్దలకుఁ జేయూతయిచ్చి నడుపువారు మార్గాయాసంబులుపాయ, విజనంబులు వీచువారు, పలుకరించి కుశలంబులడుగువారు, వారికివలయు విషయంబుల నడిగినవాని దెలియఁ జెప్పువారు, వారిననుకూలంబులగు తావులకుంగొనిపోయి విడియించువారు, త్రాగ శీతల జలంబులంది యిచ్చువారు, మృష్టాన్నములం గొనితెచ్చియిచ్చువారునై వలసిన వస్తులనెమకి తెచ్చియిచ్చువారునై, యింకనునిట్టి వెన్నెన్నియో యుపచారములవారికి ముదంబుగూరిచి తామును ముదమందుచుండిరి. అదియెల్ల వారికిం దేవునిసేవయేయై తనివిం గూర్చుచుండెను.

ఇట్టులాయుత్సవములు దినదినంబు నొక కొత్తతీరు నలవరించుకొనుచు పాగుచుండ నొకనాడూరేగింపు టుత్సవంబున నున్నతంబులగు పైడిదండంబుల కొనల రంగురంగుల క్రొంబట్టుపతాకలు రెపరెపలాడుచుండ, నెత్తావుల మొత్తంబుల విరజిమ్మునందాల పూలమాలల, రత్నహారంబుల నలంకృతంబై బంగరు జరీబట్టలు జుట్టి, కన్నులకింపొనర్చుచు, సిద్ధగంధర్వాది జనసంసేవితంబగు దివ్యవిమానము బుష్పకంబును దలంపునకుం దెచ్చు మనోహరంబగు దివ్యరథంబును శ్రీభూదేవులతో నెక్కికూర్చుండి యాశ్రీనివాసుండు బ్రహ్మాదిదేవతలు బలిసికొలువ శోభాయమానంబులగు, రాజవీధుల నెల్లనూరేగి తిరిగివచ్చి, దివ్యవితానశోభితమ్మును శతాధిక రత్నజటిత సువర్ణస్తంభ విరాజితంబును నగు నాస్థానమండప మధ్యంబున దివ్యసింహాసనంబున నధిష్ఠించి, పరమపావనుఁడగు స్వయంభువు నాబ్రహ్మను జెంతకు రాబిలిచి మృదుమధురములగు వాక్కులనిట్లనియెను.

ఓ చతురాననా! నీయనన్యభక్తికి నాసక్తిని నీయొనర్చిన యీయుత్సవంబునకు నెంతయు ముదమందితిమి. ఓదేవతలారా! యోగులారా! మునివరులారా! రాజవరులారా! భక్తజనులారా! మనసుంచియాలింపుడు. ప్రతి వత్సరమునందీమాసంబున కన్యారాపి సూర్యుండు చేరునపుడిట నెవ్వరీబ్రహ్మకృతంబగు నీయుత్సవమును జేతురో వారి భూమిని వెల్లకోర్కులనంది యానందించి విరించిలోకంబునుం బొంది సుఖింతురు. ఈయుత్సవముం గూర్చి తలపోసి తలపోసి యిటసేవలం జేయ నెవరుకోరికొడి, యీశేషగిరికిం బయలుదేరుదురో వారావయనంబున ముందునకు సాగించిన

యడుగడుగునకుం బున్నెంబు ఫలంబుగా నా సాయుజ్యముం బొందుదురు. వారికీ లోకంబున, ధనధాన్యంబులు, పాడిపంటలు, పుత్రపౌత్రులు మొదలుగ నెల్లసుఖములు వానికివియే చేకూరఁగలవు. ఇట్టి యీబ్రహ్మకల్పిత బ్రహోత్సవంబుల నన్నునెవరు భక్తియుక్తులై సేవింతురో వారిని దేవపాలకులును సేవించి, వలయుకోరికలిచ్చి యాదరించి తనియింతురు. ఈతావున వచ్చిన యాత్రికులకు, భక్తులకు, దనివిగా, సుఖముగా శీతలజలపాన శాలలను, చల్లని చలివేంద్రలను, మృష్టాన్న భోజనశాలలను నిర్మించి యన్నపానములు కూర్చువారిచే, నిలువనీడనిచ్చు వారిచే నామనస్సు శీతలమై తనియునన్ననిక వారికేమికొదువ? ఈ మహోత్సవకాలమున నన్నదానమెంతయు విశేష ప్రశస్తమైనదియగు. అన్నదాన మొనర్చు నాసుజనులకు నిట నట నేడేడు తరములవరకు నేకొఱంతయు లేకుండగ సుఖసమృద్ధిని గలిగింతును. వారును నాయిచ్చిన భోగభాగ్యముల ననుభవించి, కోరిన కోర్కులెల్లందీర స్వర్గసుఖములం బొంది తుదకు మత్పదమునంది తరింపఁగలరు. గ్రుడ్డి కుంటి మూగ మొదలగు నవయవహీనులకు నన్నముపెట్టి కట్టబట్టలిచ్చి, ధనమిచ్చి, యాదరించువారికి ననాయాసంబున నెల్ల భాగ్యంబులు, నఖిలసౌఖ్యంబులు నాయనుగ్రహంబున నొడఁగూడఁగలవు. ఈతావున మండఁగోరు మానవులకు ధనధాన్యసమృద్ధియుఁ బుత్రపౌత్రాభివృద్ధియుఁ గలిగింతును. కావి వారివారి భక్తిశ్రద్ధల ననుసరించి వారికీ కోర్కులు చేకురుచుండును. ఈకొండయందున విటనపుట్టి పెరిగి చనిపోయినవారికి జ్ఞానైకసాధ్యమగు ముక్తియు సులభప్రాప్తమగును. ఎన్నెన్ని తెఱఁగుల దానంబులు, శాస్త్రములం బేర్కొనంబడి, యనుభవమునందెలియఁ బడుచుండె నవియెల్లనిట నొసంగినవారికి నైహికంబులగు వెల్లకోర్కులు దీర, స్వర్గ సుఖములొసఁగి కడపట మోక్షపదవియును జేకూరుతును. ఇందుపందియ మావంతయు లేదు. ఏ కుల జాతుల వారుగాని యీపర్వత రాజమునకు నలువైపులఁ గ్రామములుగాని పురములుగాని నెలకొలుపు వారలు, పవిత్రహృదయులై యటవసించు వారలు, నిటరాజ భోగములనుభవించి యటన్స్వర్గభోగములంది, తుదిని నాసాయుజ్యమంది ముక్తిపొందుదురు. ఇందు సందియమింతయులేదు. ఇది పుణ్యక్షేత్రమని యెఱిఁగి యిందేకాపురంబుండఁగోరు పాత్రులకు నుండ విండ్లిచ్చి యాదరించు వారెల్ల తీర్థముల సేవించినఫలంబును బొంది తుది నాలోకము నవశ్యముం బొందఁగలరు. ఇందు నివసించువారి కుత్తమవిద్యాదాన మొసంగు పండితులకు ముల్లోకముల యశోలాభము కలుగును. వారును వారివారును వారివారునుం గూడ దానిఫలముం బొంది దేవత్వమువంది చిరకాలము స్వర్గమున సౌఖ్యానందముల నోలలాడుదురు.

పుణ్యోద్యాన నిర్మాణాది దేవకైంకర్యముల ఫలము

సూతముని వరుండు శౌనకాది మునితల్లజులంగాంచి భగవద్వచనంబుల మఱియునిట్లని చెప్పఁదొడఁగెను. విబుధులారా నాచెప్పుదాని మనసుంచి యాలకింపుడు. భగవానుఁడు శ్రీనివాసుఁడు మఱియునిట్లనెను.

ఈ క్షేత్రమున బృందావనమును నందముగఁబెంచియు, వివిధములగు ఫలపుష్పవాటికల నాటియు వానిఫలపుష్పపత్రములచే నన్నుబూజించి తనియింపఁ జేయువారు పూవుపూవునకు ఫలమునకుఁ బత్రమునకు ననేకవేల దివ్యవర్షంబులు స్వర్గసుఖములను భవించి కడపట మత్పదంబును బొంది తరింతురు. ఈ లోకమునఁ గోర్కులన్నియు వారికిఁ గోరకయే సిద్ధించును. ఆ పుణ్యజనుల వంశములీలోకమున విచ్చేదమే లేక సుఖానుభవములనందును, నాకుఁబ్రత్యహమును శ్రద్ధను బవిత్ర వంటకములతో మృష్టాన్నంబుల నెవ్వరు నైవేద్యంబుల నర్పించుచుందురో, వానిచే దీనజనులక్షుత్పిపాసలం దీర్చుదురో; వారికెనవచ్చు పుణ్యాత్ములీ భువిని గలుగఁబోరు. వారు బ్రహ్మేంద్రాది దివ్యలోకంబుల ననంతకాలంబు పొంది సుఖింతురు. ఆ పుణ్యుల దర్శించువారును బాపములు తొలంగి పవిత్రులయి మహిమాన్వితులై సుఖింతురు. వారి భాగ్యభోగ్యములం గూర్చి వేరెవలుకనేల! కడకు వారు జన్మరాహిత్యముం బొంది పరమధామముంజెందుదురు. ఈ భూమండలంబున నెవ్వరు నాకు వజ్రమాణిక్యాది రత్నజటిత సువర్ణభూషణమ్ము లొసంగుదురో యాపుణ్యులు, పరమపుణ్యులు ధార్మికులు పండితులు దీర్ఘాయువులునగు సుపుత్రులంబొంది నాయాశీర్వాదంబున ననంత సంపదలందు తులదూగుదురు. నాపూజల కొఱకెవ్వరు దినదినము భక్తిశ్రద్ధలతోఁ బద్మములను కల్హారములను, జంపకములను, దులసిదళములను మాలలం గట్టుదురో వారలగేహములు లచ్చితోనే నెల్లకాలము వాసముచేయుదును. అట్టిపుణ్యజీవులకుం దోడ్పడు వారికిని నే నమితములగు ధనధాన్య సంపత్తుల నొసంగి సుఖసమృద్ధిం గూర్తును.

ఇచ్చటం జేరిన యోదేవ వరులారా! యోగిపుంగవులారా! మనుజశ్రేష్ఠులారా! మీమీ వదభీష్టముల నెల్ల మీకునేనొసంగువాఁడను. పుత్రపౌత్రాదులును, ధన ధాన్యములును, భోగభాగ్యములును, ఆయురారోగ్యములును, గీర్తిప్రాభవములును నివియు నవియువన వేల వేవికోరిన నన్నియుఁ గొఱలేక యవస్యము మీకుం జేకురంగలవు. ఇందిసుమఁతయు సందియములేదు. ఇంతగఁ బలుకుటెందులకు? ఇందునను నెందునను నావేర నమద్భక్తులకు సజ్జనులకు సద్భావసహకారంబుల నుపకారము లొనర్చువారెంతయు వాకుంబ్రేమపాత్రులు కాగలరు. మానవుఁడే గాని వేలుపుగాని, యక్షరాక్షసాదుల

వెవ్వఁడుగాని, ఎవ్వరికింగాని, ద్రోహమొనరించువాఁడు, కష్టములంగూర్చువాఁడు మహాపాపియగును.

ఎట్టివాఁడైనను, పాపికాని, కపటిగాని, ద్రోహిగాని గతమునకు వగచి, పశ్చాత్తప్తుఁడై భక్తిశ్రద్ధలతో నిటఁజేరి స్వామిపుష్కరిణిని మునిగి నన్నుసేవించువాఁడు పవిత్రుఁడగును సఫలమనోరథుఁడగును. మఱిపాపకార్యముల పొంతకాతఁడు చేరరాదు; చేరనేచేరడు. పాపములం గడ్డకొని పవిత్రుఁడగు నాధన్యుఁడు మఱిల, పాపపంకిలము నెట్లు పులుము కొనగలఁడు? ఔదార్యగుణసముద్రుఁడు, కరుణానిధి యావేంకటాధీశుఁడచటి భక్తులకెల్ల విట్లు వరములొసఁగి తనియించి భేరీమృదంగములు, ఫణవానక గోముఖంబులాదిగా మంగళవాద్యములు మ్రోయుచుండ నింగినుండి పూలజల్లులు గురియుచుండ శ్రీభూదేవులతో గూడి మహాదివ్యరత్న తోరణ యుతంబగు దివ్యవిమానంబును బ్రవేశించెను.

బ్రహ్మాది దేవతలు, మునివరులు, ప్రేమపూర్ణ మనంబులతో నెల్లజనంబులు చేరి జయజయధ్వనులతో, లోకంబులు ప్రతిధ్వనింప సంస్తుతులొనరించిరి. ప్రత్యేకించి యాపితామహుండు ఋషులతో మునులతో, యోగివరులతో, నింకను దపసులతోఁ గూడి శాస్త్రవిధిని శ్రీవేంకటేశుని దివ్యమంగళోత్సవమును సమారోహంబున సుసంపన్న మొనర్చెను.

పిమ్మట నాప్రభుని దేవదేవుని భగవంతుని యుత్సవకార్యంబులొనర్చిన యాబ్రహ్మాది దేవతలును, యోగులును, బ్రాహ్మణులును, క్షత్రియులును వైశ్యశూద్రులును వెల్లమానవులును శ్రవణ నక్షత్రమునఁ బవిత్రమును, బాపనాశనమును, బుణ్యప్రదమును, లోకపూజితమునగు నాస్వామి పుష్కరిణీ జలంబుల నవభృత స్నానమొనరించిరి. స్నానావంతరమునఁ దపోధనుఁడా సనకమహర్షి వర్యుఁడు సర్వజ్ఞుఁడెల్లమని మానవుల నంబోధించి యిట్లనియెను. ఓ మహాపుణ్యభాగులారా! మీరెల్లరు నాచెప్పుదాని ధ్యానముంచి యాలింపుఁడు. యోగబలమునను, ధ్యానబలమునను నేనెఱింగినదాని, నెల్లశాస్త్రముల మననమొనర్చి గ్రహించిన దానింజెప్పుచున్నాడను. చక్రధారి శ్రీనివాస భగవంతుని యీపుణ్యమయ మహోత్సవానంతరమున నవభృత స్నాన మొనర్చువారి జన్మజన్మముల యనంత ఘోరపాపములును నా క్షణముననే నశించిపోవును. పాపములం దొలంగి వారు ముందుముందు పవిత్రజీవితమును సాగింతురుగాక.

తపోధనుఁడగు నా సనకమువివరుం డిట్లుపల్కినంత యాలించి మహాదేవుండును అదియంతయు నిక్కమె యనెను. అప్పు డందలి దేవాదు లెల్లరు స్వామిపుష్కరిణి వెంతయుఁ బొగడి వినుతించిరి. అటుపిమ్మట మంత్రశాస్త్రములగు వేదధ్వనులతో, మంగళవాద్యములతో, నృత్యగీతములతో నానావిధములగు దివ్యసుగంధిత పుష్పరాశులతోఁ

బ్రసూవయజ్ఞము నొనరించి భగవంతుని సంతుష్టుని గావించి కడపట నెల్లదేవవరులతో నరవరులతో విరించియానల్లనయ్యకు వెన్ననకుఁ గైమోడ్పు లొనరించి నిలిచెను.

తమ్మిచూలిచే బాగుగ నడుపఁబడి నెఱవేరిన యాయుత్సవముచే నెంతయుఁ బ్రసన్నుండై యాహృషీకేశుఁడు శ్రీనివాసుఁడిట్లని పలికెను. ఓ తమ్మిచూలీ! నేనిప్పుడెంతయు సంతుష్టుండనైతిని. నాయీసంతృప్తికిం దగునట్లుగానే మీకేమొసంగునది? దానికిందువ దేమియుఁ గానరాకున్నది. సృష్టికార్యదురంధరా! పరమేష్ఠీ! అతిశయించి నేనిచ్చునదేమున్నది? నేనేనీవు నీవేనేనుగద. నేనెవండను? నీవెవండవు? నేనేమొసంగవలయునో! యేమొసంగఁ దగునో, నీవేవచింపుము. ఇట్టులనుచున్న యాజాలి చూపుల వానిగలుములచెలి చెలికానింగాంచి, నలుమొగంబుల వేలుపిట్టులనియెను. ఓస్వామీ! దేవదేవా! ఇది యంతయు మీయనుగ్రహమ్ము! నేనెంతయు ధన్యుండను. ప్రభూ! ప్రపంచకళ్యాణ మొక్కండుదక్క నాకువేరొండు కోరికియేమియులేదు. కావున నోకరుణాసింధో! నామనోభీష్టము నాకర్ణించి సుసంపన్న మొనర్పందగును. ఈనగరాజమ్మున నెల్ల కాలమిట్లే యర్థిజనమ్ముల మనోరథమ్ములఁ దీర్చుచు, దీనజన కల్పకంబుగ దయారసమ్ము చిమ్ముచు, మీరిందున నుండుట యే నాయభీప్సితము. అనిచేతులు మోడ్చి నిలుచున్నంత నా రమాకాంతుఁడు " అదియెల్లయునట్లకాఁగలదు." అనియనుగ్రహించి యందలి వారలనుద్దేశించి యిట్లనియెను. ఓవేల్పు పెద్దా! సంతృప్త హృదయుండవై నీలోకంబునకుం బోయి నీసృష్టికార్యములందుఁ బూర్వమట్ల మనసుంచి కర్తవ్యమును నెఱవేర్పుము. పొమ్ము సుఖముండుము. ఓ మహాదేవా! పినాకపాణీ మీరును మీస్థానంబున కేగి భక్తజనపాలనం బొనరించుచు గిరికన్యకతో నిచ్చా విహారంబుల సఫలమనోరథులు కండు. అగస్త్యమునివరా! మీరును మీశిష్యులతో మీ యాశ్రమమున కరిగి మీమీ నిత్యనైమిత్తిక కర్మల సదానుష్ఠానంబుల సుప్రవృత్తులు కండు. ఓ యోగివరులారా మునితల్లజులారా! మీరును మీమీ పవిత్రాశ్రమములకుం దయజేయుఁడు. మీ మీకర్తవ్యంబులఁ దపస్సాధనల నవిచ్ఛిన్నముగఁ గొనసాగింపుడు. ధ్యానామృత రసపానంబునఁ దనివిచెందుఁడు. అన్యోన్య సహకారంబులఁ దనిసి తనియింపుడు. ఓవేలుపు దొరలారా మీమీనెలవులకు జేజే గములతోఁ బోయి నిశ్చింత నుండుడు. మ్రుక్కడి రక్కసులెల్లరుం జక్కాడఁ బడినవారే. మనుజవరులారా! భక్త తల్లజులారా! మీమీనిలయమ్ములకు శాంతి సుఖానందములతోఁ బొండు. నీతి నియమముల, దయాధర్మముల నెల్లరకాదర్శులై తగుమార్గములం ద్రిప్పి మీరుతరించి వారిందరింపఁ జేయుఁడు. ఇట్లని యా వేంకటేశభగవానుఁ డుత్సవంబునకు వచ్చిన యెల్లరఁ బ్రీతిపూర్వకమ్ముగ వీడ్కొలిచ్చి వారి వారి స్థానంబుల కనిపి తానును నట దివ్యవిమానంబువ శ్రీదేవితో భూదేవితోఁ జేరినిలిచెను.

ప్రసూన యజ్ఞ వివరణ

అంతఁ బ్రసూనయజ్ఞమన నేమని శౌనకాదు లడుఁగ సూతుండిట్లనియెను. ఓ మునివరులారా! ప్రతిగురువారమునఁ బవలు మూడుగంటలకు గతదినంబుల దేవునికిం ధరింపంజేసిన వస్త్రాభరణములను దొలగించి సాయంసమయమునఁ గేవలము పుష్పాభరణములతో నావేంకటగిరీశు నలంకరింతురు. ఈ యలంకరణమునే ప్రసూనయజ్ఞమనియందురు. మఱల శుక్రవారమున మధ్యాహ్నమున నాపుష్పాభరణములఁ దీసివైచి మహాభిషేకమొనరింపఁ బడును. ఆనాఁడు ధరింపఁజేసిన వస్త్రాభరణములు మఱలవచ్చు గురువారము దనుక నుండును. ఆనాటి ప్రసూనయజ్ఞమున నవి తొలగింపఁ బడును. ఆనాడు జరుగు ప్రసూనయజ్ఞ దర్శన మత్యధిక పుణ్యప్రదమై తనరారుచుండును.

అంత శౌనకాది మహామునులు రౌమహర్షణిం గాంచి యిట్లనిరి. ఓ మాతభగవానుఁడా! ఎల్లవేద శాస్త్రతత్వ జ్ఞాన సంపన్నా! నానాపురాణాఖ్యా నిష్ణాతా! వీయనుగ్రహంబున నుత్తమోత్తమంబును బరమాశ్చర్యంబునునగు వేంకటగిరి యాఖ్యానంబును నపార ప్రభావాన్వితంబును బరమ పవిత్రంబును బాపనాశంబును వగుదాని నాలింపంగంటిమి. భగవంతునకును నా యద్రిరాజముపై నమితమగు వెనలేని ప్రీతియొప్పి యుండెనుగదా శ్రీ వేంకటేశుఁడును మహాశ్చర్యకరంబులును దివ్యంబులునగు చరిత్రలచే నొప్పువాఁడు. పరమాద్భుతంబు లాతని చరితలు. అట్టివి జగతీతలమున మఱెచ్చటను గన్నవియు విన్నవియుంగావు. ఆ ప్రభుని వింతకథలు విన్నకొలందియు వీననుత్సాహమేకాని తనివియే లేకున్నది. ఓ తపోధనా! దేవాదులవెల్ల వీడ్కొల్పి రమావతి పిదపనేమేమి యొనర్చెను? అట నుండి వెడలి యాదేవాదులు నేమేమిచేసిరి? అనియడిగినంత నాసూతవరుండా మునివరులంగాంచి యాదరంబున విట్లనెను. ఓ మునితల్లజులారా! దేవదేవుని తరువాతి దివ్యచరిత్రము వాలింపుడు. ఎల్లలోకములకుఁ బితామహుండా బ్రహ్మదేవుఁడు హంసవాహన మధిరోహించి దేవాదు లెల్లరుఁ బలువిధములఁ బ్రస్తుతులొనరించుచుండఁ దనసత్యలోకముం గూర్చి వెంటనే బయలుదేరి వెడలిపోయెను. దివ్య విమానంబు నెక్కి గంధర్వాదులు కీర్తించుచుండ మహాప్రాక్షుండు పురంధరుఁడు పోయి యమరావతిం జేరెను. ప్రమథగణములతో నందికేశునితోఁ బార్వతీపతి మహాదేవుఁడు వేంకటాద్రికిం బ్రదక్షిణంబు వొనరించుచుఁ దవయునికికిం దగిన పవిత్రోత్తమ స్థానంబునకై నెమకుచు నెమకుచు వావేంకట పర్వతమ్మున కాగ్నేయమునఁ బరమమంగళంబును, లోకపావనంబునగు మిత్ర కపేలతీర్థముం గాంచి యదియ తనవాసమువకు రమణీయంబని తలపోసి యందే యుమా రమణితో నెలకొనియుండ నెంచి యప్పటికిఁ దన రజతాచలమువకుం బోయెను.

పంచమాధ్యాయము

సుదర్శన పరాక్రమవర్ణనము

శౌనకాది మునివరులు సూతముని తల్లజుంగాంచి యిట్లనిరి. ఓ మునితల్లజా! భగవంతుని యాజ్ఞచే నాచతుర్భుజుని చక్రాయుధము పోయి దుష్టులగు వారినెల్లం జోరుల, దుండుగుల, పాపిజనంబులఁ నాశమొనరించెనని మీరింతకుమున్ను వచించి యింటిరిగదా. ఆకథయంతయు వివరముగ వినఁ గోరికపడుచున్నారము. అక్కటికపూని యదియంతయుఁ దేటతెల్లముగఁ దెలియంజెప్పుడు.

వారల విన్నయా రౌమహర్షణి వారింగాంచి యిట్లనియెను. ఓ తపోధనులారా! ఆచక్రరాజము యొక్క పరమాద్భుత పరాక్రమ వృత్తాంతమును సంగ్రహముగ వచించుచున్నాడను. మీరెల్లరును సావధానచిత్తులై యాలకింపుడు. ఆ సుదర్శన చక్రము యొక్క యుత్కట పరాక్రమ చరిత్రను వివరముగ వర్ణింపనేరికిని నసంభవము. నేనవనెంత. ఓ చక్రరాజమా ! నీవు పోయి యాదుష్టులనెల్ల నాశమొనరించిరమ్ము అని మహావీరరూపము నొసంగి పొమ్మున, వేంకటనాథుని, వెన్నుని యాన తలఁదాల్చి మహాద్యుతి సంపన్నమగు నా సుదర్శన రాజము గంధర్వగణసేవితమై బయలుదేరి యా పర్వతశిఖరము నుండి దిగి ముందునకు సాగిపోయెను. ఉద్యతసకలాయుధపాణులై మహాయోధవరు లెందఱో వెంటనంటి పోవుచుండిరి. ముసలముద్గర తోమరములఁబట్టి వీరాలాపంబుల విక్రమించువారును, ప్రాసశూలఖడ్గహస్తులై సింహనాదంబులఁ జెంగలించువారుమ, పట్టిస ధనుర్బాణంబులఁ బూనివిజృంభించు వారును నింకమ వెందఱెందఱో మహావీరులు నాదైత్యారి యాయుధరాజమును సుదర్శనరాజమును వెంటవంటిపోయిరి. రథగజతురఁగ పదాతులు వేలాదిగ బలిసికొలిచిపోవుచుండిరి. భేరీ మృదంగ పటహడక్కాది వివిధ జయవ్యంజక యుద్ధవాద్యంబులు దిక్కులు ప్రతిధ్వనింప మ్రోగుచుండెను. ఆ వేయంచుల వాలపుడు వీరరాజపురుష రూపముం దాల్చి పలువిధాయుధ సంశోభిత పహస్రబాహులు కలిగియుండెను. ఆ రాజపుడు శిరమునఁ గిరీటము, నురమున హారములు, కరమునఁ గంకణములు, వెలయనొప్పెను. నవరత్న మండిత కేయూర కటకాంగదాది సకలాభరణ భూషితుండై యొప్పియుండెను. వదనము దంష్ట్రాకరాళము, జ్వలదగ్ని సన్నిభప్రభమునైయుండెను. ఏబదిబాహులఁ బ్రవర్తకాస్త్రములు, వేబది బాహులనివర్తకాస్త్రములు, ధరించి యింకను నున్నకరముల భీకరాయుధములు పూని శత్రుభీకరుఁడై పద్మరాగమణిరంజిత వస్త్రములు ధరించి యనేకానేక తురంగంబులు

పూన్చినరథం బెక్కి తూరుపుదిక్కునకు జయవిజయ ధ్వనులతోఁ బ్రస్థానమొనర్చెను. అప్పుడొద వినయా మహాధ్వనికిఁ బ్రపంచమందలి చరాచరములు భయభీతములై తల్లడిల్లిపోయెను. ఆకాశము పగిలిపోయెనా? పర్వతములు బ్రద్దలాయెనా? యను ననుమాన బాధితులై లోకమున వారెల్లరు హాహాకారములొనర్పసాగిరి.

సుదర్శను తూరుపుదెస రణ విక్రమము

వేంకటాచలమునకుఁ దూరుపుదిక్కున నెన్నెన్నియో పెద్దపెద్దకొండలు కలవు. ఆ పర్వతారణ్యములందుఁ బెక్కురు బలవంతులు మోసగాండ్రు హింసకులునగు దుష్టులు నివసించుచుండిరి. అసురాంశ సంభూతులై జనపదంబులఁ బెక్కురు మిక్కిలి భయంకరులు, వంచకులునై యెల్లపుడు మారణాయుధములు ధరించి యెల్ల ప్రాణులకు హానికలిగించుచుండిరి. వేదకర్మలవీడి తోడివారింగూడ వేదబాహ్యుల నొనర్చు ధనమునే దేవతగ నారాధించుచు ధర్మబాహ్యులై సత్యాహింసలకు దూరులై ప్రవర్తించుచుండిరి. వారికెల్లవిధములఁ దోడ్పడుచు రాక్షసాంశులు నితరజాతులఁ బుట్టిన వారెందతో నిరంకుశులై యుండిరి. వారెల్ల మానవులకు ధన,మాన,ప్రాణ భంగములొనరించుచు నిరంకుశులై, పాలకులను, వీరులను గూడ లక్ష్యపెట్టక, దొంగలు, దోపిడిగాండ్రునై, హంతకులై తిరుగుచుండిరి. ముఖ్యముగ వారు సాధుసజ్జనుల వెదకి వెదకి పీడించి పీల్చికొని తినుచుండిరి. కాటుకకొండల వలె భయంకరోన్నత దేహములతో, వికృతాకారములతో మేఘగర్జనలఁ బోలు నెలుఁగులతో జనులకు వెఱపు గలిగించుచు నాదుష్టరాక్షసు లాదుర్గమ ఘోరారణ్యముల నెలవుకొనియుండిరి. మఱికొందఱు జనపదముల నుండినవారై మోసంపువృత్తుల జనుల వంచించుచు నాళులలకు నెల్లవిధములఁ దోడ్పడుచుండిరి. అడవులనుండి కొండలనుండి జనపదముల నుండి వందలకొలదిగ, వేలకొలఁదిగ దస్యులు వెలువడి గుంపులు గుంపులుగ వచ్చి బయటఁ బల్లెలపై, పత్తనములపైఁ బడి కొల్లగొట్టుచు జనులఁ గ్రూరహింసలఁ బాలు పఱుచుచుండిరి.

ఇట సుదర్శన వీరుని సేనలనుండియుఁ గొందఱు కొందఱు విడివడిపోయి వారలనెదిరించుచుండిరి. అక్కడక్కడ వారికి వీరికి సంకులసమరములు జరుగుచుండెను. అగ్గిని బడు మిడుతలవలె నాదుష్టాసురులు సుదర్శనప్రభుని యుజ్వల సేనాప్రతాపాగ్నులం బడి బూడిదయగుచుండిరి. క్రమక్రమముగ నాదుష్టవనచరులెల్లరు భస్మమైపోయిరి. జనపదములఁ గలిగిన దుష్టులును, దుండగులును రూపుమాసిరి. వారి వారి వంశముల వారగునెల్ల మాయావులును సమూలముగ నశించిరి. ఆ పర్వతారణ్యములు జన పదములునన్నియు నిష్కంటకములాయెను, వశుపక్షులతోఁ బ్రకృతిశోభవంది విరాజిల్లెను.

వేంకటాచలమునుండి పూర్వసముద్రము దనుక మధ్యనుగల కొండలు పిండిచేయఁబడి సపాటుచేయఁబడెను. గ్రామములు, పట్టణములు జనపదములు, నిష్కంటకములై, యెల్లి భయములు, బాధలు, తొలఁగి, సుఖసంపత్తితో నిర్మలానందము నందెను. సాధుసజ్జనులు, మునులు, నెల్లజాతులవారు ముదమున నాప్రభుని సదయుని సంస్తుతించిరి.

అది మొదలుగ నాదేశమున నెల్లప్రజలు సుఖనివాసములు చేయుచుండిరి. ఆసుదర్శన శాసనమునఁ బర్జన్యుఁడు కాలానుకూలముగ సమృద్ధముగ వర్షములు కురియుచుండెను. సశ్యశ్యామలమై భూమి పెక్కురెట్లు ఫలించెను. ఫలవృక్షము లమితముగ ఫలింపసాగెను. గోవులు మహిషములు మధురక్షీరములు కడవలకొలందిగఁ గురియసాగెను. ఎల్లజనులు కృతయుగమునందునట్ల ధర్మవర్తనులై నీరోగులై యాయురారోగ్యముల నొప్పియుండిరి. ఎల్లరును వారివారివృత్తుల సక్రమముగ నాచరించుచుండిరి. వేదవిద్యలు విస్తరించెను. దేశమున దేవబ్రాహ్మణ భక్తి, ప్రజానురక్తి, సేవాసక్తి తిరముకొనెను. క్షాత్రతేజము సంవ్యాప్తమాయెను. వణిగ్జనులు దానధర్మము లొనరించుచు ధర్మచింతనులై వ్యాపారములు సాగించుచుండిరి. కృషకుల కృషిఫలించినది. యోగులు యోగాభ్యాస పరితృప్తులైరి. తపసులు తపోనిరతులైరి. ఇట్లెల్లరు తమతమ ధర్మములఁ దవిలి శాంత జీవితములు నడుపుచుండిరి. దేశమంతయు రాహుముక్తచంద్రునట్లు శోభించుచుండెను. అప్పుడు సుదర్శన ప్రభువు తానొకరమణీ యోన్నత ప్రదేశంబునఁ గొలువుండి ప్రజలనెల్లరఁ జేరి "మీకై నేవింకను నేమిచేయవలసియున్నది? ఉన్నఁజెప్పుడు" అనియడిగెను. అదివిన్న ప్రజలిట్లనిరి. ప్రభూ! ఇంతకుమున్ను మేము దొంగలచేతను, దోపిడిగాండ్రచేతను, మోపగాండ్రచే, దుష్టులగు పాలకులచే నత్యంతము పీడితులమై వెతలందితిమి. ఓ స్వామీ! నేఁడు మీయనుగ్రహమున మాబాధలన్నియుఁ దీరెను. మేమెల్లరముఁ గృతార్థులమైతిమి. ఇట్లనుచున్న వారిని విని సుదర్శన విభుఁడు ఆదేశమునకు, నొకధర్మాత్ముడగు పాలకుని నియమించి యాతని నీతినియమ రక్షకుఁడుగాఁ బ్రజా రంజకుఁడుగా మండుమని, యెల్లర ధర్మమార్గము విడకనడుచుకొనవలసినదవి వియమించెను. సుఖసంపదలతోఁ దులదూగుచుఁ బ్రమోదము నందుచుండునదిగ పెలచ్చి యాదేశము సురక్షితమొనర్చెను.

ఆగ్నేయ దిశమ సుదర్శనచే వసురవధ

శేషాద్రికాగ్నేయదిశయందెందతో రాక్షసాంశోద్భవులు క్షత్రియ వంశజాలు, దుష్టులును, మాయావులునునై సాధుసజ్జనులను బ్రాహ్మణులను నెల్లమావవులను బలువిధముల బాధించుచుండిరి. దానవాంశలఁ బుట్టివర్తకజాతుల వారు కచ్చితమనమున నమితముగ లాభములుగుంజాచు నవసర వస్తువులఁ దిండిగింజలఁ గొట్లకెక్కించి

సామాన్య జనులనాకలి చావుల కగ్గమొనరించుచుండిరి. మాటలను బైకేమేమి వెల్లడించినను విజమునకు వారికిదేవునందు నమ్మకములేదు, పున్నెమునందాసక్తియు లేదు. ప్రజలఁ గల భగవంతుని వారు గుర్తింపరు. ధనమే వారికి దైవము, పావనము. వారెల్లఁ దమకనుకూలముగ దుర్గము లొనరించికొని, తమదుర్వృత్తుల సాగించుచుండిరి. సుదర్శన రాజు సైన్యములతో నేతెంచుట విని యాపాపులు దండులై వివిధశస్త్రాస్త్రములతో వచ్చి యెదిరించిరి. వారికిని వీరికిని దుముల యుద్ధము ఘోరమై జరిగెను. తొండములు తెగిన యేన్గులు, మూపులుతెగిన యొంటెలు, కాళ్లు తునిసిన తురంగములు, తలలువేరైన యోధులునుగలిగి, తునియలైన కాలుసేతులు, చెక్కలైన డొక్కలు, వ్రేలాడుప్రేవులు, పైకివచ్చిన కనుగ్రుడ్లు వెలుపలకు వ్రేలునాలుకలు గలిగి హా హా కారములతో, మూల్గులతో వేదనలతోడి వికటపు టరుపులతో నోడికలు కట్టిన రక్తముతో మాంసఖండములతో వాయుద్ధభూమి భూతప్రేతముల మహానసగృహము వలె నసహ్యమై, భీభత్సమైయుండెను. త్రిపురములఁ గాల్చుతఱి ముక్కంటియట్టుల దుష్టుల దుండగముల విని,కని, కోపోద్రిక్తుడై గడుసుకైదువు జోదు ఒక్కుమ్మడి విజృంభించి సేనలతో నాదుష్టులఁ గసిమసంగసాగెను. ఇప్పుడె సైన్యముగఁ బోయి, నిశ్శేషముగ దుష్టరాజుల, సేనలతో, బరివారముతో నాశముచేయుము. జనపదములకుఁ బురములకుఁ బోయి వంచక వర్తకజాతులఁ బరిమార్పుమని ససైన్యుఁడగు జ్వాలాముఖునకు, సేనానాయకునకు నాజ్ఞ యిడెను.

చక్రరాజముచే నట్లాజ్ఞనందిన యాసేనాపతి మహాబలుఁడు, జ్వాలాముఖుఁడు, పగతురనెదిర్చి ఘోరసమరమొనరించి దుష్టశాత్రవ నివహంబుల భిన్నాభిన్నమొనర్చి చెల్లాచెదరొనర్చెను. వనచరుల, చోరుల, దండులు చావగ మిగిలినవారు భయభీతులై యాయుధములు విడిచి యడవులకుం బాఱిపోయి, కొండలకేగి శిఖరంబుల జేరిదాగిరి. కాని యాయడవులఁ గొండలనెంతవెదకినను నందొక్కడును గానరాలేదు. సుదర్శన సైనికులు ధైర్యసాహసములతో దస్యుమూకలంగనుంగొని పరిమార్పనడవుల, గొండలనెల్లెడల విడివడి వెదుకసాగిరి. వనదుర్గములలోఁ కొండగుహల, కందరములఁ, జెట్లపైఁ బొదలలో నెల్లెడల నంగుళమంగుళముగా వెదకి వెదకి విసిగివేసారిరి. ఎందునను దస్యుమూకల నొక్కనినైనఁ గనుగొనజాలకపోయిరి. వారి జాడలేమియు వీరి కెఱుకరాలేదు. వారందఱు వచ్చి తమ యసఫలతను, దమసేనానితో మనవి చేసికొనిరి. దుర్జయుఁడగు నాసేనాని జ్వాలాముఖుఁ డదియంతయు విని యచ్చెరువంది యిది యాదుష్టుల మాయయని తలంచెను.

అప్పుడ యాతఁడా దేశమందలి జనసమూహముల, సాధుపజ్ఞలఁ బిలిచి వారలఁ దక్షణమె యాతావునీడి వేరొకయెడకేగి యుండఁగోరెను. వారును గుటుంబములతో వేరొండు తావునకుం బోయిరి. జ్వాలాముఖుఁడును భయంకరాగ్నేయాస్త్రము

సమంత్రకముగ దుష్టదానవుల, దస్యులఁ బ్రజాద్రోహుల నెందున్నను వెదకి వెదఁ దహింపసంకల్పించి ప్రయోగించెను. తేజోమయమగు నాదివ్యాస్త్రమెంతయుఁ బ్రజ్వలిత మాయెను. అరదుండి యగ్నికణములు భగభగమండుచు లేచి నలుదెసలు దావరింపసాగెను. ఆతేజమును భరింప రోదసికిని వెక్కసమాయెను. భూతములు తల్లడిల్లి యాక్రోశించెను. అంతలో నామంటలు మాటుమణగి యామాయావులు మాయలంబ్రుంగి యణంగి యున్న తావులందెల్లఁ గొండగుహల, వన, దుర్గముల, వనవదముల, బోయి వ్యాపించి వారలం జుట్టుముట్టి, వారి మాయలమటుమాయ మొనరించి యాయాతావుల నెల్లవారలతోఁ బాటుగ నీఱుగావించెను. వారలమ్మ, వారింజేరియున్న వారలమ, నచ్చటి చెట్టుచేమల, జీవజంతువుల నెల్లమండించి బూడిద చేయసాగెను. అపావులు మేనులు వణఁక మనసు మనసునలేకఁ ఆలుబిడ్డలతోఁ బరివారములతో దామున్నతావులు వీడి మాయలు మఱచి వఱచి ప్రాణములందక్కించుకొన జతనము లొనరించిరి. ఎందుఁ బోయినను వీడక వారి నాయస్త్రజ్వాలలు బూడిద బుగ్గి యొనరించెను. అందఱిం గాల్చి యాయస్త్ర రాజము మఱలివచ్చి యమ్ముల పొదివి జేరియుండెను.

అసుర గణదంబు లెల్ల భస్మమైపోగా నాదేశ మందెల్లెడల మేఘములావరించి నిండువర్షములు కురిసిచల్లఁబడెను. నదీనదములు వాపీకూపతటాకములు జలపూర్ణములాయెను. అందుండిపోయిన జనంబులెల్ల సాధుసజ్జనులు, నెల్లజాతుల వారు వచ్చి వారివారి తావులం జేరిరి. మునులు దపసులు వనములఁ జేరి భద్రముగమండిరి. సేనాపతియుఁ దనపవినెఱవేర్చి వచ్చి మిాప్రతాపము వలన దుష్టులెల్లనశించిరి. అంతయు భద్రము అవనిని సుదర్శనుండు నానందించి యాదేశమునకుం బోయి యెల్ల తావులసాధుసజ్జనుల యునికికిఁ దగునట్టు లొనరించి, పురములు, గ్రామములు, రాజమార్గములు బాగుగ నిర్మించి యదియొక సత్యలోకంబ నఁ జేసెను. అందు ధర్మాధ్యక్షుప్రజాను మోదకునొకని పాలకునిగ నొనర్చి ప్రజలనెల్లర ధర్మము తప్పక పాలించి సుఖులనొనర్పఁ గట్టడఁజేసి, సత్యముం ధర్మమున్వీడక ప్రేమైకజీవులుగఁ గలసి మెలసియుండఁ బ్రజలకెల్ల రకానతిచ్చెను. అటనెల మూఁడువానలు, ననుకూలముగఁ గురియవలపువ్వములతోఁ బాడిపంటలతో జనులెల్లరు సుఖులైయుండిరి. దేశమంతయు నిత్యకళ్యాణముపచ్చతోరణముగ నుండెను.చతుర్భుజుని చక్రాయుధమైన సుదర్శనుడు ఈ ప్రకారము మరియు దక్షిణదిగ్భాగమును, పశ్చిమ దిశను, ఉత్తర భూభాగమును గలజైత్యాలను వారి పంగడి మూకలను దునుమాడి దేశ మకంటక మొనర్చెను.

జనక నృపవరుడు జానకింగనుట

తొల్లి విదేహదేశమును నిమియనురాజు పాలించెను. ఆతనికుమారుఁడు మిథి. అతనికి విదేహుఁడనియుంబేరు. అతనిపేరుననే యావిషయమునకు విదేహ యనియు, వాతనిపట్టణమునకు మిథియనియుఁ బేరులయ్యెను. దానింబరిపాలించు వారు వైదేహులనియు, మైథిలులనియు బిలువబడుచుండిరి. మిథికి నిరువదొకటవ తరమువాఁడు ధ్రువ్సరోముఁడు నాబడు రాజచంద్రుడు. అతనికిం గుమారులిరువురు; జనకుఁడు, కుశధ్వజుడుననువారు. జనకుఁడు రాజై, ప్రజారంజకుఁడై ప్రజలఁ బాలించుచుండెను. ఆతఁడు పరమధార్మికుడు, సత్యనిరతుఁడు; సర్వశాస్త్రార్థవేది; కోపవర్జితుడు, నిర్మముఁడు, నిత్యతృప్తుఁడు, నిరహంకారుఁడు, నాత్మజ్ఞానియునై యుండెను.

ఆతఁడొకపుడు దైవత ప్రీతికై జన్న మొండు పానరింప సంకల్పించి యజ్ఞార్థమై యొకయెడఁ బవిత్రభూమిని నిర్ణయించి దాని తాన సువర్ణమయహలమున దున్నుచుండెను. అంతనొకచోనా నాగేటి కఱ్ఱున వెలువరింపఁబడి, నాగటిచాలుననొక ముద్దులమూటకట్టు పసికందుతోచెను. దానింగన్న యంతన యూరాజా చిన్నారిపాపము బట్టి యెత్తి యొడినిడికొని బిడ్డలులేని వాడగుట నీనిసువు నాబిడ్డయని పలికెను. నాగేటిచాలున నుదయించిన దగుట సీత యని పేరుంచెను. జనకునిబిడ్డయగుట జానకియనియుఁ బిలువం బడుచుండెను. ఆమె నానాటికిం బెద్దయై యాయింట బంగరుబొమ్మయై తిరుగుచుండెను. ఆమెకు బిమ్మట నారాజవరునకు నూర్మిళయను నొకకూతురును వల్వురు కుమరులును జనించిరి. ఆతని సోదరుఁడు కుశధ్వజునకు, మాండవి, శ్రుతకీర్తియను విర్వురుకూతులును ముర్వురుకుమారులుం గలిగిరి.

శివధనుస్సుకథ

ఒకప్పుడు శివునిమామ దక్షుఁడు యజ్ఞంబు నొనరించుచు వల్లనందలిక్రోధమున హారుంబిలువకయుఁ దండ్రియని వచ్చిన శివునర్ధాంగిని, తవతనయను వతి వమానించుటయు కాక మహేశ్వరుని నిందావాక్యముల వమానించెను. దాని కామె క్రోధ దుఃఖములు ముప్పిరి గొన వప్పుడ యాజన్మంపు వాటికవే యోగాగ్నిని తనువుం బాసెను. అదివిన్న భూతేశుఁడు ప్రమథులతో వచ్చి యజ్ఞభంగమొనర్చి యందువచ్చిన దేవతలఁ దనచేతి ధనువున బాగుగమర్దించెను. వారును దేవునవేక విధములఁ బ్రార్థించిరి. దావికాదేవుఁడు వారియెడఁ గడుఁ బ్రసన్నుఁడై యాధనువును వారికిచ్చి వెడలిపోయెను. వారును నాధనువును ధర్మాత్ముండును, సజ్జనుండునగు, మిథి కైదవ తరమువాఁడగు

దేవరాతునకిచ్చిరి. నాటినుండియు నాతని వంశమువారావింటిని బూజాగృహమునమంచి పూజించుచుండిరి. ఆతని వంశమువాఁడగు జనకునింట నాధనువు పూజలనందుచుండెను. లెక్కకు మించిన పెక్కురు బలవంతులు గాని దానిఁగదలింపలేకుండిరి. అది పూజాగృహమున నెచ్చటఁ బెట్టిన దచ్చటనేయుండెను. దానినిటునటు కదల్చువారేలోరి. ఒకనాఁడు బాలికయగు సీత దేవునింటిని శుభ్రమొనరింపంగోరి తానేతుడుచుచు నెడమ చేత నావింటిం బట్టియెత్తి, దానిక్రిందం దుడిచి శుభ్రమొనర్చి మఱల నాశరాపమును నెప్పటియట్లయుంచెను. అదికన్న తలిదండ్రులకు దెలియకయు పెంగయాయెను. అంతేకాదు, ఆవింటినెక్కిడువాఁడే సీతనిచ్చి పెండ్లిచేయునని యాజనకమహారాజు నిశ్చయమొనర్చెను. సీతామతల్లిక యందచందములు, శీలసంపదలు, విన్నరాజకుమారకు లెందఱెందఱో వచ్చి ధనస్సు నెక్కిడఁబోయి తమవశముకాక సిగ్గున వెడలిపోయిరి. పెక్కురు రాజులు వింటినెక్కిడఁ జాలక జానకినిచ్చి పెండ్లిచేయఁబోదని మగధాధిపతి జనకునితో సమరమువకుఁ దిగిరి. జనకభూపాలుఁ డానరపతుల నెల్లగెలిచి తరిమివైచెను. ఒకప్పుడు సాంకాశ్య దేశాధిపుఁడు సుధన్వుఁడనువాఁడు జనకునితో గదనమొనర్చి యోడిపోయెను. జనకుడు తన సోదరు, కుశకేతు నాసాంకాశ్య దేశమువకుం బ్రభువుగ నొనర్చెను. ఇటుల వా సోదరులిరువురు నిరుదేశములఁ బ్రజారంజకముగాఁ బాలించుచుండిరి. దేశము వీర శూన్యమాయెనే, సీతకుం బెండ్లియెట్లగునాయని రాజు పరిపరివిధముల దుఃఖింపసాగెను.

ఒకప్పుడు జనక భూపాలుడు అహల్యాగౌతమిపుత్రు, తనకులగురు శతానందుఁ గాంచి యిట్లనెను. ఓ మహాభాగా, గురువరా! సర్వతత్వ దర్శనా! కుమరితను సీతమగాంచినఁ దలంచిన నెంతయు విచారమగుచున్నది. నేనెవ్వనిసేవింతు? వాయి పావముంబాపు పావనుండు మహాత్ముండెవ్వండు?ఓ మహాభాగా మహామునివరా! కుమారికిం దగువరుని, సమానోత్తమ వంశోద్భవు నల్లుని కులశీలరూపగుణధను నెట్లు పొందఁగలను? ఎవ్వని, నేదేవు నేపుణ్యచరితు సేవించి కృతార్థుఁడ నుగాగలను? నాయాత్మజయూర్మిళ మఱియొకతెకలదు. మఱియు నాతమ్ముడు కుశధ్వజ కుమరితలు మాండవీ శ్రుతకీర్తులుగలరు. ఎల్లరు రూపగుణశీలలు. వివాహ యోగ్యవయస్కులు, సుమనోహరలు. వీరందఱికిం దగువరుల నెమకి పెండ్లిండ్లు చేయవలయుంగదా. విప్రవరా! ఈ చింత చేతనే నామనంబుత్తలమగుచున్నది. ఓ తపోధనా! యోగివుంగవా! బ్రహ్మపత్తమా! ఆధ్యాత్మవిదులు, లోకముయొక్క పూర్వాపర పరిస్థితులు బాగుగనెఱింగినవారు, మా కులపురోహితులు మీరెల్లవిధముల, వాకిపుడు శరణ్యులు. మీరెల్ల వేదశాస్త్రపురాణజ్ఞులు, మీరు ధర్మవిదులు, దుఃఖితుల దుఃఖమును, సుఖానందదమలయభిమానమున దూరమొనరింపంగల సమర్థులు. పంపార తాపమున బావంగల మీరె వాకిత్తరింగతి.

మఱియు దేశమునఁ బెక్కుఁ రాకుమారులు కలరు; సుందర కన్యలం బరిణయమాడ వత్తురు. వారినెల్లనేవిధమున నేకాదని వెడలింతును ? నేనేకాకిని; వృద్ధుఁడను. కుమారులు వల్వురు, అజుఁడు, వివిక్తుడు, వివలుఁడు, విష్ణు భక్తుఁడుననువారు కలరు. కానివారలు కడుపిన్నలు ; యుద్ధవిద్య యందారితేరినవారుకారు. అట వాతమ్మువికిని విచికిత్సుఁడు, వికర్తనుఁడు ప్రతుర్థనుఁడు నాముప్వురు కుమారులు ; చిఱుతలు, బాలకులు గలరు. నేనింత వఱకు రాజ్యమును సుఖపాలనమొనరించితిని ప్రజాను మోదన మొనరించితిని. ఇప్పుడో కానివంత పాంతచేరినది. మేమా పెద్దల మైతిమి. పుత్రకులా బాలకులు, ఇంట యుక్తవయస్కులు కుమార్తెలు. ఏమిచేయను దోచకున్నది. అన్నిటికిని మీరెగాగిరుబూనఁగల సమర్థులు. ఏదేని యుపాయమును యోచింపుడు ; ఈ సంసారసముద్రము నుత్తరింపంగల యుపాయముంగూడ చెప్పి తరింపంజేయుఁడు. మన్వాది నృపసత్తము లేయుపాయమున నీ సంసార సముద్రము తరించిరో, నాకుంజెప్పి తరింపంచేయుఁడు. మనుజుండెవ్వని ధ్యానించి, భక్తిని, ముక్తిని, బొందఁగలఁడో ఆపదల నుత్తరింపఁగలఁడొ యా పరమాత్మునెఱుంగం జెప్పుడు. అమచున్న జనకనరపాలుంగని శతానందతపోధనుం డిట్టులనియె.

జనకన్నప పరితాపము - శతానందుడు చెప్పిన పురాణేతిహాపము

ఓరాజవరా! మనుజుఁడెవ్వాని శరణముంబొంది భవతాపముల నెల్లందరించి సుఖింపంగలఁడొ, ఆ వరదాయకు, లక్ష్మీమనోనాయకు భగవానుంజెప్పెదనాలింపుము. అద్దేవుంబొందినీవు భవబంధములు పాపి బ్రహ్మానందము నొందితరింపంగలవు.

మున్ననేనొకపటి చంపకారణ్యము నుండి మునిశ్రేష్ఠ వాల్మీకిం దపోధనుం దర్శింపఁ దమపానదీ పవిత్రతటమ్మునకుంబోతిని. ఓరాజవరా ! వారాకకెంతయుం దవి సినవాఁడైయాముని తల్లజుఁడు నాకెదురుగవచ్చెను. ఆశ్రమంబునకుంగొనిపోయి యటనర్ఘ్యపాద్యము లొసంగి యోగ్యంబగు నతిథిపూజలు పొనరించెము. వేవా మునివరునకుఁ బ్రణామంబులొనరించితిని. అచ్చటియామునిశిష్యులు వాకు నమస్కృతు లొనరింపనందికొంటిని. పిమ్మట మాధ్యాహ్నిక క్రియలు సమాప్తినొనరించి వాల్మీకి మునివరుతోడం భుజియించి యట భరద్వాజాది యితర మునితల్లజులతో, వాల్మీకి మునివరులతోఁజేరికూర్చుండి ముదమందితిని. అటుదేశకాలోచితమ్ములు పెక్కులు సల్లాపములు వడిచెను. పెక్కు తెఱంగులగు ప్రాచీనపు కథలు వలుకఁబడెము. అన్యోన్య సహవాసముచే, ప్రేమానుభూతిచే మాకెల్లరకు నెంతయు ముదమాయెను.

అంతలో నటకు స్వర్గముననుండి శుద్ధస్ఫటికమట్టి, యొప్పుతనువుతో నారదుండు మహాత్ముండు చేతమహతీవీణిను బట్టి మీటుచు హరింగీర్తించుచువచ్చెను. వచ్చిన దేవర్షి వర్యుంజూచి నాతో శిష్యవర్గముతో వాల్మీకిముని యట్టె తనయాసనమున నుండిలేచి ప్రత్యుత్థానం బొనరించెను. నమస్కృతు లొనరించి యెంతయుఁ బ్రీతసంహృష్టమూన సుండాయెను. యథోచితమ్ముగ నతిధిపూజలు కొనసాగించెను. ఓముని దేవా! ఇదే పాద్యము. ఇదేయర్ఘ్య మిదోయాసనము. అనుగ్రహింపుఁడు. భగవాన్ ఇవేరుచ్యములు కందమూలములు, ఫలములు. ప్రతిగ్రహించి యారగింపుఁడు. ఓతపోధనా! చాల దినమ్ములకు మీరిటకు వేంచేసితిరి. ఎంతయు సంతసము. మీకిదే స్వాగతము.

ఇట్లెంతయు సత్కృతుండైనారదుండు సంతుష్టుండై మృగాజినమున సుఖాసీనుం డాయెను. ఫలములనారగించి, శ్రమను బాసినవాఁడాయెను. తదుపరి వాల్మీకిని గని యిట్టులు కుశలములడిగెను. ఓ మునిపుంగవా! త్రివిధమగునీతపమిట నిర్విఘ్నముగఁ గొనపాగుచున్నదికదా! ఈ యాశ్రమమందలి తరులతాకుంజములు సకాలమున సమృద్ధిగఁ బుష్పించి ఫలించుచున్నవే. తపఃక్రియార్థములు కుశలు సమిధలు సులభంబులైయున్నవే? అనవిని వాల్మీకి మునిప్రీతుండై నారదున కిట్లుత్తరమిచ్చెను. ఓముని శ్రేష్ఠా! మీయనుగ్రహమున నంతయుఁ గుశలమే. ఓ కాలవిత్తమా! మా తపమ్ములు త్రివిధమ్ములు నెల్లనిర్విఘ్నముగ నిర్విరామముగ సాగుచునేయున్నవి. మా యాశ్రమమందలి తరు లతాదులు వానవు నాజ్ఞచే నెల్లవేళల ఫలపుష్పభరితములై యొప్పుచున్నవి. అనవిని నారదుండెంతయుఁ బ్రముదితుఁడాయెను. అంతలో నారదు వాగమవముచేఁ బ్రవన్నచిత్తులగు వనవాసులందలి వారెల్లరునట కుంజేరి నారదు వలుపైపుల మూగి చేతులు మొగిచి నమస్కరించి కూరుచుండిరి.

అంత నారదుననుమతిచే వాల్మీకి బ్రహ్మర్షియట వేరొక మృగాజినముపైఁ గూర్చుండి చేతులు జోడించి, దేవర్షి నారదుంగాంచి యిట్టులడిగెను. ఓ దేవర్షివరా! వారదా! ముల్లోకముల నందున భూలోకమున సర్వశ్రేష్ఠమగు వైష్ణవ క్షేత్రమెద్ది? బ్రహ్మాది పర్వలోకములవీవు స్వేచ్ఛగఁ దిరుగుచుందువు గదా! ఏ తీర్థమున నెల్ల తీర్థములు పవ్నిధావముంబొందియున్నవి? ఏ క్షేత్రవాసుల పుణ్యమనంతము ? శ్రీ భూసహితుండై పురుషోత్తముఁడు విష్ణుభగవానుఁడెటనుండి వినోదించును? త్రైలోక్యపావనమగు వాక్షేత్రమునోదేవమునితిలకా! మాకుంజెప్పంగదే. అన్న వాల్మీకిని విని నారదుం డిట్టులనియెను. బాగుబాగు, ఓముని బ్రహ్మా! నీవెంతయు మేలుగనడిగితివి? ఇది యెల్లరకు నెంతయు హితము కోరియె వీవిట్టులడిగితివి? అది యెంతయు బాగుగనే వచింతును. సమాహిత చిత్తులరై యాలింపుడు. తొల్లి హిమగిరియందుఁ గుమారుచే నిట్టులెయడుగంబడి మహేశ్వరుండెఱింగించె వెయ్యిదయ్యదియే నేనిపుడు వచింతును.

తొల్లి స్కందుం డాతురతను దండ్రినిజేరి యిట్లనివచించెను. పితృదేవా! శంకరా, భక్తవశంకరా! నేను దేవాసురసమరంబునఁ దారకాసురు సంహరించి విజయుండనైతిని. కానదాన బ్రహ్మహత్యాపాతకమున నెంతయుఁ బరితప్తుఁ డనగుచున్నాను. ఓతండ్రీ! మిపాదములా శ్రయించితిని. ఏ పవిత్ర పుణ్యతీర్థమున స్నానమొనర్చిన నాకా పాపతాపంబులారునో, తద్దోషజనితము బుబుక్ష తీరునో, పాపపంకిలమ్ము తొలంగునో పెలవిండు. పితృదేవా! దయదలంపుఁడు. ఇవేకై మోడ్పులు. అని దైన్యమునఁబలికి నిలిచిన పుత్రుని ప్రేమాదరంబులం జెంతంగూరు చుండంజేసికొని మృదువాక్కుల నిట్టులనియెను. కుమారా! కార్తికేయా కుతిలపడకుము. నిశ్చలమనమ్మున శ్రీనారాయణ నామమంత్రమును జపింపుము. ఎల్ల తీర్థ స్నానఫలంబు సేకూరి యెల్ల పాపములు నశించును. పవిత్రుఁడవు కాఁగలవు. అది విన్నషడాననుఁడు సుస్థిరమనమ్మున శ్రీమన్నారాయణ మంత్రమును జపియించి, పాపమ్ము తొలంగి, పావనస్నానమ్ము నొనరించి మాతాపితల సాపంక్తింగూరుచుండి, భుజించి సంతృప్తుండాయెను. అంతనాతండు తండ్రిని లోకకళ్యాణకరుం గాంచి యిట్లనెను. తాత! మహాదేవ! తమరునాకు సర్వాఘనాశనము నారాయణ మంత్రము నొసంగితిరి. ఆదేవుండు ఎట్టికర్మాచరణంబుల, నెట్టి పూజల మానవులకుం జేపడును? ఆదేవునెక్కడ నెట్టులు పూజించిన ననుగ్రహించి కానంబడును? దరిసెనంబులఁ దనియించును? ఆ దేవునకుం బ్రియంబులెవ్వి?

అన్నకుమారుంగాంచి, శంకరభగవానుఁడ ష్టమూర్తియిట్టులనెను. ఓ పుత్రకా ! జ్యోతిర్మయు నెవ్వని నిరతము తపోధనులు ఋషిముని తల్లజాలు ధ్యానించి తరింతురో, ఆపుణ్యస్వరూపు, నచింత్యరూపు నాదిమధ్యాంతరహితు, నాదిదేవు, నతమాదిత్య మండలమున సదన మొనరించికొని యుండు నేకైకరూపు సర్వమున కాదికారణుండు నగు నా దేవుంగూర్చి చెప్పెద నాలింపుము.

పూర్వకాలమున దక్షప్రజాపతి యజ్ఞమొనరించు తఱి నాతనినే సంహరించితిని. తద్దోషమ్మున నాతనిశిరమ్ము నాహస్తతలమున నంటి కొనిపోయెను. నేనును బ్రహ్మహత్యా పాతకమ్మున నలుమంబడితిని. నేనా కపాలము నట్టె పట్టికొని జితేంద్రియుండవై స్వర్గమున నియతమతి భిక్షనుగొనుచుఁ దిరుగులాడితిని. కాని నాకట నాపాపము మండి యేమియు విముక్తి చేపడదాయెను. దాననే మేరుగిరికింబోయియట బ్రహ్మపరమేశ్వరమ్మున నాబ్రహ్మహత్యాపాపమును బాపికొన నియమనిష్ఠల నుగ్రతపం బాచరింప పాగితిని. అట బ్రహ్మసరమ్మునఁదానమాడ వచ్చిన బ్రహ్మనన్నుంగాంచెను. నేను నాచతురాననుంగాంచి

నమస్కరించి, యాతని యెదుటనట్టె నిలిచితిని. కపాలహస్తునన్నుంగనుగొని యాతండిది యేమని నన్నుంబ్రశ్నించెను. దానికి నేను తొల్తటి నాకత యంతము వాతనికి నివేదించితిని. ఓ పరమేష్ఠీ నేనేమి చెప్పుదును? నేనాదక్షుశిరమును ఖండించితిని కావున బ్రజాపతి దక్షుండు నాకిట్టి శాపంబునొసంగెను. నాకాబ్రహ్మహత్యాదోషంబంటుకొని వెన్నాడు చున్నది. ఎట్టి కర్మల నేనీపాపముంబాయుదు నో యవ్వియేమియు నాకుం గానరాకున్నవి. దైవవశమున నేఁడిట నాకు మిాదర్శన మాయెను. ఓ తాతా! నేనాశాపమునుండి విముక్తుఁడను గాగలయుపాయమును వచింపుడు. ఇట్లు నేవడిిన నాలించి పితామహుం డల్లన ననుం గనుంగొని యిట్లనియెను. ఓమహాదేవా! దానికై మీరేమియుఁ బరితపింపకుఁడు. ఆపాపమునుండి విముక్తినొందంగ యుపాయము నేను మీకు వచింపంగలను. సావధానులై యాలింపుఁడు.

సాంబశివా! తొల్లి గంగాయమునా సంగమస్థానమ్మున మూఁడు వందల ధనువుల విస్తీర్ణముగల "మాధవము" అను పేరుగల పుణ్యస్థలమున నేను రమాధవుని ప్రీతి కొఱకై పెక్కులు జన్నంబులు పొనరించితిని. అంత భక్తవత్సలుఁడు, దామోదరుఁడు, భగవాముడు పుండరీకాక్షుఁడు నలుబుజముల శంఖచక్రగదా పద్మమ్ములఁబూని యురమున శ్రీవత్సమొప్పుచుండ యజ్ఞవేదికను కనువిందుగ దరిసెనంబిచ్చెను. దేవుం గాంచినంతన ప్రణామమొనరించి ప్రస్తుతులు, నుతులు, నతులు నొనరించి, దేవ! ప్రసన్నుండవు కమ్మని యెఱిగితిని. నావినుతులాలించి ప్రసన్నుండై యంబుజాక్షుం డిట్టులనియెను. కమలాసనా! నీ యొనర్చిన యీక్రతువులచే నేనెంతయుఁ బ్రసన్నుఁడ నైతిని. వీ వెంతయు నుత్తమోత్తమంబులగు సవవమ్ములొనర్చితివి. నీయందు నాకెంతయుననుగ్రహమాయెను. వీవిటవొనర్చిన పవిత్రయాగముల కారణమున నీక్షేత్ర మింతటి నుండి ప్రయాగ మవఁబడుము. నేవీ పవిత్ర వేదికయంబ దెల్లవేళలఁ జేరి యుందును. ఇంతటి నుండి యెల్లమానవులు నెవ్వరుగాని పురుషులుగాని యిటకు వచ్చిననున్ను భక్తియుక్తుం దర్శించువారు, తమపూర్వకృత పాపములన్నింటింబాసి పవిత్రులు కాఁగలరు. ఇట్లు శ్రీనివాసుఁడు భగవానుఁడు, నాకభీష్టవరంబులొసంగి, లక్ష్మీసహితుండై యట నివాసము పావరించుచుండెను. మీరా పుణ్యక్షేత్రమునకుంబొండు. అచ్చటకుం బోయినంతవె మీరీ హత్యాదోషముంబాపి పవిత్రులుకాఁగలరు. నాతోనిట్లుపలికి బమ్మదేవర పత్యలోకమునకుంజనియెను. నేనును బితామహుచే వరముంబొంది ప్రసన్నచిత్తమున వావిత్ర ప్రయాగ క్షేత్రమువకుం బోయితిని. దానిం బ్రవేశించినంతనే నాపాపమునమ్ము వీడి దూరమైపోయెను. నేఁ బ్రయాగక్షేత్రమున కింకను నైదుక్రోసుల దూరమున నుండగవే వాపావంబు పాపి పోయెను. చేతినుండి కపాలమట్టె భూమింబడెను.

అత్తటినామనంబెంతయుఁ బ్రసన్నమాయెను. అటు పిమ్మటఁ బ్రయాగ కుంజని స్నానంబులొనరించి, కమలాపతిందర్శించితిని. దేవుంగాంచి, భగవంతుఁడా! నేఁడు నీక్షేత్రమును నాకొసంగుమాయని యర్థించితిని. అంతభగవానుడును నట్లనె యని యాక్షేత్రమును నాకొసఁగి యాదరభావమునఁగనుచు "నీవిచటం దప మొనరింపుము' అనుచు నిందిరాయుతుఁడై భగవానుఁడు తనలోకమునకు వెడలిపోయెను. ఓ పుత్రవరా! కుమారా! అచ్చట నేనెంతయుఁదపమొనర్చి, బ్రహ్మహత్యాదోషము నుండి పరిపూర్తిగ విముక్తి నందియానందమందితిని. అచ్చటనె విహరించుచు నేను పద్మాలయా సహాయు, పర్వాతిశమ సుందరు, పీతాంబరధురు, పద్మహస్తు, పద్మపాదు, పద్మాసను, పద్మనేత్రు. దేవదేవుననంతు, బూజించుచు నివసించుచున్నవాఁడను.

శంకర భగవానుడు కుమారునకుం జెప్పిన వృషశైల గాథ

శ్రీశంకరభగవాను నియాతత్వదర్శీ, పాపహారీ, మంగళకారీ వచనములు వివి స్కందుఁడు మిగుల ప్రసన్నచిత్తుఁడై, తండ్రితో నిట్టులనియెను. ఓపితృదేవా! మీరు వాయందను గ్రహించి నాతపంబొనరించుటకు ననుకూలంబగు స్థానమును, ఎచ్చట నాతపమున కేవిధమగు, విఘ్నబాధయుఁ గలుగఁబోదో యట్టి దావి వచింపుడు. భవదుఃఖ వినాశకా! శీతోష్ణసుఖదుఃఖాది ద్వంద్వముల నెల్లపుడొక రీతిగనుండు నానందస్వరూపా! యోగీంద్రవంద్య చరణా! సర్వలోక దుఃఖాపహా! యను గ్రహించుము. మీయాన నెల్ల విధములఁ బావింతును. నాతపంబునకు నర్వశ్రేష్ఠ వైష్ణవక్షేత్రమును పెలవిండు. అన్నపుత్రునిస్కందుంగనుంగొని శంకరభగవానుఁడు ప్రసన్నమతియటు పర్వత మతనుగాంచి యంతన సుతుంగనుంగొని యిట్టులనియెను. పుత్రకా! దేవతలయు దుఃఖినాశముంపొనరించు నోకార్తికేయా! ఎక్కడ నీతపమునకేవిధమగు విఘ్నములుం గలుగవో యట్టి పవిత్రస్థానమును బలుకుచున్నాఁడను మనసుంచి యాలింపుము. పావధానుఁడవుకమ్మ. తనయా! వృషపర్వత నామంబొండుమహోన్నతము కలదు. అచ్చటఁ దొల్లివృషనాముండు ఘోరతపమ్మొనరించి దేవుంబరితృప్తుంజేసెను. దావనేయది వృషశైలంబనఁబరఁగెను. అటఁ దపమ్మొనరింపఁ బొమ్మ నీతపమున కేవిధవిధమగు వంకట మటఁ గలుగదు. శీఘ్రముగ నటకు నీ మయూర వాహనమునెక్కి పొమ్మ తపమ్మొనరింపుము.

అట్లన్న పితృదేవు నాలించిన కార్తికేయుఁడు పితృదేవుంగాంచి మఱలవిట్లనియెను. మమ్మికన్నయ్మా! మీరానతిచ్చిన యావృషపర్వతమెచ్చట? అదేమేనికుల శైలమా? మహాతపస్వి వృషుండెవ్వండు? అతఁడట నెందులకై యట్టి యుగ్రతపం బొనర్చెను?

వృషరూపునొందిన ధర్మదేవతమా? కాకయట్టి నామంబుననెవ్వండేనిమనువా? ఓ నీలలోహితా పుత్రవత్సలా! ఆతండెవ్వఁడో నాకుఁబాగుగఁ దెలియఁజెప్పుడు. అన్న సురసేనానింగని వృషధ్వజుండు శంకరభగవానుం డిట్లనియెను. నాయనా! కుమారా అద్ది కులాచలముకాదు; మేరునగతనయుండు. ఆవృషశైలము అంజనాద్రియను పేరునముల్లోకముల నెంతయుఁ బ్రసిద్ధమైయుండెను. అద్ది బంగరుగని అందలి శిఖరమ్ములు పలుతెఱంగుల రతనములతో నిండి యున్నవి. వాయువునకుమ ననంతునకుమ వాదవివాదమ్ములు పెంపొందిన తఱి విష్ణు భగవానుఁడు దానిని దేశముల దక్షిణదిశ నుండఁ జేయుటకుం దొలుత నాయానందాద్రి స్వర్గమున నుండెను. అద్దియెల్ల తీర్థములకును స్థానమై పవిత్రము, పావనము, పుణ్యపరిపూర్ణమునై మనుజులకు నత్యంతము దుర్లభమునైయుండెను. భగవంతుఁడు మనుజుల ననుగ్రహించి యాగిరివరమును నటభువిని దక్షిణమునకుంబోయి యుండుమని యాదేశించెను. దేవునాజ్ఞవిని యది వల్లెయనియు. బిత్రదేవుని మేరుగిరివరు ననుమతికై ప్రతీక్షించుచుఁ దండ్రి యందలి ప్రేమకతమున నట్టెవిడువఁజాలక కొన్ని దినమ్ములచటనెయుండి పోయెను. అటుపిమ్మట ప్రపంచమును దద్దరిల్లఁజేయు నాశేషవాయుల, సంవాదమున, బెనుగులాట యందాశైలరాజము తండ్రియగు మేరునగము ననుమతింగొనగా దక్షిణదిశకుంజేర్పంబడెను. బిడ్డా! ఆ శైలము పూర్వాభ్థికింబడమటిదెస నైదుయోజనముల దూరమునను, దక్షిణ సముద్రమునకుత్తరంపు దెనను ముప్పది యోజనముల దూరమువను, సుందర సురమ్య సువర్ణ నదీతీరమునకు రెండున్నర కోసుల దూరమున, నుత్తరపు దిక్కునను, హరిచందనాది వనమండితము, రమ్యతమము, నానాపాదప మండితము, నైయలరారుచుండెను.

అట నిరంతరము సిద్ధులు, మునివరులు, తపము లొనరించుచుందురు. శుకదేవాదిమునివరులు, భృగ్వాది తపోధనులు, ప్రహ్లాద ప్రముఖులు పుణ్యధనులు, వంబరీషాదులు పాలకోత్తములు, నాపర్వతరాజమును, విష్ణుదేవుని మఱియొక రూపముగ నెమ్మువారై దావిం బాదములంద్రొక్కి యెక్కుటకు నిచ్చగించనివారై దానికిం బరిసర ప్రాంతమ్ములనె వసించుచు ఆకొండ నుండి వెలువడుచున్న, వెల్లువల, వాగుల స్నానమ్ము లొనరించి, తర్పణంబులొసంగుచు, దేవునర్చించుచుఁ దపములొనరించుచు దేవదేవు సాక్షాత్కారమునబొంద నభిలషించుచుందురు. ఇట్టిదా పవిత్ర పర్వతరాజము.

ఆ పర్వత శిఖరముంగాంచినంతనె యెల్ల పాపములుతొలంగి, మానవులు పావములగుదురు. అచ్చటనె సనాతనుఁడు భగవానుఁడు వరాహరూపుఁడు నెలవుకొని యున్నవాఁడు. తనచే నుద్ధరింపఁబడిన భూదేవి నొడినుంచికొని లాలించుటకు నెల్లకాలము బుషిమువి తల్లజాలచే శ్రద్ధాభక్తులఁ బూజింపఁబడు చుండును. అదికారణముగ నది

పుణ్యవరాహక్షేత్రమనియుఁ బేరందియున్నది. ఆ పవిత్ర వరాహక్షేత్రమున నాభూవరాహ దేవు సన్నిధిని శాస్త్రోక్తరీతిని, శ్రద్ధా భక్తులతో జితాత్ములు, నియతాత్ములునై, యుత్తమ వరాహ మంత్రమును నిరంతరము లేక నలుబదిరోజులు విడువక జపించు వారెల్లకోర్కులు పొంది సంసిద్ధి నంది ప్రమోదింతురు. నిర్మలమతి భగవంతునాది వరాహుం దలంచుచు నెల్లరందున భగవానుం గాంచుచు షోడశదానంబులొ సంగుచో వారికి భక్తవత్సలుఁడు భగవానుఁడు చిరకాలము భోగములనొసంగి తనియించును. ఏకోర్కులు లేక యెల్ల ఫలములా భగవంతునివిగా నెంచుచు దేవదేవు నాదివరాహుం దలంచుచు నెల్ల కర్తవ్య కర్మలు భగవత్కార్యములుగా నియమ నిష్టల పొనర్చువారికి విహ సుఖములు కలుగుటయేకాక పరమ పదము, మోక్ష సంప్రాప్తి కలుగంగలదు.

ఆదేవాదిదేవు నాదివరాహదేవు నిలయమ్మున కెట్టయెదుటఁ ద్రిలోకములను బవిత్ర మొనరింపంగల స్వామిపుష్కరిణి యుత్తమ సరోవరముకలదు. ముల్లోకములం గల పాపములు హరింపంగల పుణ్యతీర్థములెల్లఁ దమ పాపములంబాపి కొననట కరుదెంచి యాపుణ్యపుష్కరిణిని స్నానమ్మునొనరించి పావనమ్ములగును. అట్టి యా స్వామి పుష్కరిణి మునుకలిడిన యెవ్వారుగాని పావనులైముక్తి నందఁగలరు.

వైవస్వతమనువు రాజ్యపాలన మొనరించు నాకాలమున ధర్ముండను వాతఁడీగిరి వరమ్మున నియమనిష్ఠల ఘోరతపమ్మొనరించెను. ఆతండు వృషుండనియుఁ బిలువఁ బడుచుండు. ఆధర్ముండు తపమ్మొనరించు నాకాలమ్మున లోకమ్మున ధర్మంబెంతయుఁ బెంపొందెను. కారణమాతఁడు కోరికలులేక, స్వార్థము వీడిలోక కళ్యాణమునకై యాతపము కొనసాగించెను. దాననెంతయుఁ బ్రసన్నుండై భగవంతుఁ డాదివరాహమూర్తి భూమాతాయుతుండై ధర్మునియెదుటకు నచ్చి శరదభ్రమట్లు తోచుచు నిట్టులనియెను. ఓయీధర్మా! నీవిటనెంతయు మహోద్భుత తపంబొనరించితివి. దానలోకమువందును ధర్మాభివృద్ధియు నెంతయు నాయెను. కావున వీగనరాజము వృషశైలంబని వీపేరం బిలువంబడును. యమునకుం బిమ్మట నీవులోకపాలకుండవు, ధర్మరక్షకుఁడవు కాఁగలవు. అనుచు నావరాహదేవుం డంతర్ధాన మొందెను. వృషుండును వరముంబొంది తవ స్థానంబునకుంబోయి యోగియై నియతజీవనుడాయెను.

ఓ మహాభాగా! మయూరవాహనా! అత్తటి నాయద్రి రాజమున శ్రీభూసహితు, నీలకమలాభు దేవాదిదేవు, చతుర్భుజు, శార్ఙనందకధరు భగవంతు జగన్నాథుం బ్రత్యక్షుంజేసికొన దివ్య దర్శనముంబొంద, వర్ష ప్రాణాధారుఁడు, సమీరుఁడు, వాయుదేవుఁ డక్షమాలను బూని తారక మంత్రము జపించుచుఁ దపంబొనరించు చుండెను. విధి విధానమ్మున భక్తి యుక్తులై బ్రహ్మాదులును నెవ్వని దర్శింపఁ దపింతురో

యా సర్వాంతర్యామిని, పరమాత్మను, పరందాము దర్శింపంగోరి, పూజించి తనియుచు నాప్రాణుడు వాయుదేవుఁడు తప మ్మొనరించుచుండెను.

తండ్రిగారిచే నిట్టులు చెప్పంబడిన పిమ్మట కార్తికేయుఁడు పితృదేవునింగాంచి మఱియు నిట్టులనియెను. ఓ పితృదేవరా ! వైష్ణవ మంత్రంబుల నుత్తమోత్తమమును, శ్రేష్ఠవరదాయకమును, భగవద్దర్శనము నొసంగుదాని నొసంగి దీక్షితు నొనర్పుఁడు అని తన్నడుగుచున్న పుత్రవరుంగాంచి యీశుండు, శంకరభగవానుఁడు విధి పూర్వకముగ తారకమంత్రము నుపదేశించి కుమారును దీక్షితునొనరించెను.

పితృవరుచే మహాదేవునిచే నట్లు తారకమంత్రమును బొంది కార్తికేయుఁ డెంతయుఁ [illegible]న్నుండాయెను. వినమ్రభావమునఁ దండ్రికిం దల్లికిన్నమస్కరించి ప్రదక్షిణ లొనరించెను. అప్పుడెవారి యనుమతింబొంది శిఖివాహనము నధిష్ఠించి దేవసేనాపతి వేంకటాచలమునకు వెడలెను. అమరనాయకుడు మహాత్ముఁడు స్వామి ఆంబికేయుడు వేంకట నగమ్మునక్కుం బయనమై పోవుచుంట కాంచి యింద్రాది దేవతలును ఆ వెను వెనుకనే పోసాగిరి. తొందర తొందరగఁ బోవు నెమలి వాహనముతో, వెంటవచ్చు, సురగణమ్ములతో బోవుచునాకార్తికేయుఁడు పెక్కులు నదులతో, బ్రుష్కరిణులతోఁగూడి యున్న యాపర్వతరాజమును జేరి కాంచెను. మార్గాయాసమునెల్ల దూరమొనర్చుచున్న యానగవరమున దేవవరులతోఁ గూడ నొకింత విశ్రాంతిగ నువవళించెమ. తలిదండ్రుల విడిచి వచ్చిన యాశరజన్ముఁడు మదినెంతయు విషణ్ణుఁడాయెను. అదిగన్న దేవగురుఁడతనితో నిట్లు చెప్పఁదొడఁగెను.

సుదర్శన చక్రాంశోద్భవ కాలచక్ర చరితము

విల్లమ్ములు ధరించి శక్తిధరుఁడై బంగారు వర్ణమునఁదేజోవంతుఁడై యొప్పు ప్కందుండు తపమొనరింప వృషభాచలమునకు దేవసేనతోఁ గూడిపోయిన పిమ్మట, భక్తి విశ్రమయుఁ బుత్రప్రేమచేఁ బ్రేరితయునై పార్వతి భవానీదేవి చంద్రరేఖా ధరుని శంకరునిగాంచి యిట్టులడిగెను. ఓ ముక్కంటిదేవరా! నాబాలకుఁడు చిఱుత; యక్కడ కుంబోయెఁ గదా! అటనేమిచేయంగలవాఁడు? బమ్మకుంగూడఁ గానరాని యా పరబ్రహ్మను బరమాత్మను నాచిన్నారి కుమరుండెట్టులు కాంచంగలాడు ? ఇట్టులంబిక, మంచుకొండరాచూలి తన్నడిగినంత నాతోలు తాలుపు మిత్తిగొంగ పరిహసించుచు వాయమ్మ కిట్టులనియెమ. ఓదేవీ! ఇదియెంతయు గోప్యమే యైనను నీకునేఁ జెప్పుచున్నాము. ఆ కొండవెత్తమ్మున, పావన స్థానమ్మున నెల్ల బ్రహ్మర్షులును బరబ్రహ్మను గాంచను, బరమవదమునొందను నుత్తమతపమొనరింపను బోయియుందురు.

అంతియకాదు. దేవవరులు, ఋషివరులు, నరులు యక్షరాక్షస గంధర్వ కిన్నరులు సిద్ధసాధ్య గరుడోరగులు నాదిగనెల్లరును సనాతన నఖిలేశు నఖిల బ్రహ్మాండనాయకు బరమాత్మఁ బ్రత్యక్షముగఁ గాంచను బరమ పదమునందను నటకుంబోయి తపమ్ము నాచరింతురు. అందుఁ గొందఱు నన్నర్చింతురు. మఱికొందఱు మహాత్ముని స్కందుని బూజింప నొకకొందఱింద్రు నర్చింతురు. అట్టువారలకెల్లరకును మేమెంత సులభ్యుల మయ్యే యుందుము. ఇదియంతయు నాదివ్య భూధర వృషభాచల మాహాత్మ్యమేయని యెఱుంగుము.

వేంకటాచలమ్మను నాపుణ్యపర్వతమ్మున బ్రహ్మతత్వము శ్రీమన్నారాయణుఁడు ప్రకటితమై యెప్పియుండెను. అట్లా బ్రహ్మతత్వమట నావిర్భవింపంగోరి పెక్కుఱు దేవతలు మహర్షులు, నట్లనె మేమును నటకుంబోయి మించిన నిష్ట నుద్ధరమగు తపము నొనరించితిమి. ఆ కాలముననె నా నియోగమునకుం గడుంగడు దుఃఖించి కాల నామక చక్రము నన్నుంబొంద మహత్తర తపము నొనరించెను.

ఆ చక్రము విష్ణుదేవు నాజ్ఞచేఁబోయి చక్రతీర్థమున వసించెను. అను శంకరు పల్కులాలించినంతనె వింత నొందిన మనమ్మున నీశ్వరి మహేశ్వరుంగనియిట్లనెను. ఓ భూతేశ్వరా! మీరు విష్ణు చక్రముంగూర్చి యెంతయు వింతలగు పలుకులు పలికియున్నారు. ఆ పవిత్ర చక్రమెప్పుడా విష్ణుదేవుకరంబుననె యుండు వదికదా? అద్దిమిమ్ము నెడఁబాయుట యేమి? మిమ్ముంబొందఁ దపమాచరించుటయేమి? అద్దానికిని మీకును, మీయిర్వురంగలుగు గాఢ స్నేహమ్మది యెట్టిది. ఈ వింతలవింత విషయమును నాకు విశదముగఁ దెలియంబలుకుఁడు అనునంబిక నాలించి, లోక శంకరుడు, భక్తవశంకరుఁడు శంభుఁ డాజగదంబిక కిట్లనియెను. ఓమృడానీ, చండికా! నీవన్నపలుకులునిక్కమే. అద్ది సుదర్శనాఖ్యము చక్రమనాదినిధనము, దివ్య మప్రమేయ పరాక్రమము, కోటి సూర్య సమప్రభము, వేవేలుధారలు గలయద్ది విష్ణుదేవునిదే. ఆసుదర్శన చక్రమును ధరింపఁ బుండరీకాక్షుండు పురుషోత్తముండె సమర్థుండు. అద్ది యాతనికే కాక మఱెవ్వరికి నేమియు వశముకాదు. ఓశర్వాణీ ! ఒకప్పుడా దివ్య చక్రము ఆభిచారిక కృత్యను నాశమొనరించుటకొఱకునై, ఆకృత్య తావుచేపికొని యుంట దివ్యపురివి వారణాసిని కాశికానగరమును ఆ యభిచారిక కృత్యతోగూడ దగ్ధమొనరించెమ. తదనంతరము, కొంత కాలము గడచిన పిమ్మటఁ దన్నుందరిసిన నమ్నుంగాంచి, జనార్దనుఁడు పురుషోత్తముండెంతయు ననుగ్రహించి, నీవేమి కోరిక వడుచుంటివి? నీకోరికయేమి? చెప్పుము నేనిప్పుడె నీకోరిన దాన నీ కొనంగెదనవెమ. ఆ దేవుడట్లు పలికినంత నాహృషీకేశుంగని నేనీ యుత్తమవరముం గోరితిని. ఓహరీ, మురహరీ,

అత్యుత్తమ వారణాసీ నగరమందును సుదర్శనచక్రము కాల్చి బుగ్గియెనర్చెను. కావున నో చక్రధరా! వైకుంఠవాసా! శ్రీనివాసా! నాయందనుగ్రహముంబొందిన వాడవైతివి యాచక్రమును నాయధీనమొనర్పుము. వాకు మీరిచ్చు వరమియ్యదియె, అన్యంబులే వరదానమ్ములునే కోరునవిలేవు. అమచుమిట్లు నే కోరినంతమధుసూదనుం డింతగా నవ్వి తనచేత నాచేతి నట్టె పట్టిని మురుచువల్లవ విట్లనియెను. ఓ పశుపతీ! సిరియును, కౌస్తుభంబును, చక్రమును కౌమోదకీశార్ఙాదులివి నన్నువెట్లు వీడియుండఁగలవు? అవి నిత్య సిద్ధములు, ననాద్యంతములు. అవ్వి మఱియేరివద్దను, వీరియాశ్రయమువను మవజాల లేనివి, ఓ ప్రమదాధిపా! యత్యంతము నశక్యమును, వరమును నీవు కోరినాడవు. కాని వాచవమెన్నఁడు నబద్ధము కాఁజాలదు. కావున నీకోరిన వరమది యట్టులె వీకుంబ్రాప్తమగుగావుత. కారణాంతరమున ముందు ముందీచక్రాంశమొండు బ్రహ్మనిర్మితమై యవతరింపంగలదు. అది యట్టులె చేరి నీవద్దనె వేయిదివ్య వర్షములుండఁగలదు. ఆ మీదనది నిన్ను విడిచి వచ్చి తన పూర్ణరూపమునం గలియఁ గలదు. ఇట్టులాదేవుండు నన్నను గ్రహించెను. ఓ దేవీ వేవేలు సూర్యులకాంతుల మొత్తమట్టికాంతులు గల్గిన యాసుదర్శన చక్రాంశము బ్రహ్మచేఁ గైకొనంబడి వినిర్మితమై విష్ణు భగవానుని వరదానకారణమున నన్నుంజేరినది. అద్ది చిరకాలము కాల చక్రమను పేర పొప్పుచునాచే ధరింపంబడినది. ఆ మీఁదట దేవతల రక్షణకొఱకుఁదొల్తటి కాలము వఁద్రిపురాసుర సంహార సమయమున దానిచే నసురనాశన మొనర్పంబడినది. ఓ పార్వతీ! ఆమీఁదటను చాలకాలము వాచేధరింపఁబడిన ధైమంత్రోపదిష్టమయిన దాని విష్ణుభగవానునకొసంగి వేసితిని, కావున నామండి వేరుచేయఁబడిన యాకాలచక్రము నాకై, వన్నెడఁబాయంజాలక యట వేంకటగిరిని హరింగూర్చి చిరకాలము ఘోరమగుతపమ్ము నాచరించెను. భగవానుఁడు శ్రీహరి ప్రసన్నమూర్తి దానింగాంచి యను గ్రహించి చక్రతీర్థంబునంజేరి వసింపుమనియు, భక్తవరుల ననుగ్రహింపుమనియు నాదేశించెను.

చక్రతీర్థచరిత్రము

ఇంతయు విన్నపిమ్మట గౌరీమతల్లి ప్రసన్నమతి శంకరు భక్తవశంకరుంగాంచి యిట్టులనియెను. నాథా! లోకాధినాథా! మీరలిప్పుడే చక్రతీర్థముంగూర్చి పల్కితిరే. ఆద్దియెట్టిది; ఎచ్చటమన్నది? దాని మాహాత్మ్యమెట్టిది? నాకుంగనికరించి విస్తార పూర్వకముగ వివరింపరేయన్న నాయంబం గాంచి పాంబుడిట్టులనియెను.

ఆగునగు నోదేవీ! సావధానమ్మున నాలింపుము. అటవృషపర్వతమ్మున దక్షిణ భాగమ్మున పెక్కు పెలయేళ్లు ప్రవహించుచున్నవి. అందచ్చటచ్చట మహాత్ములిమ్ముగ

వొవర్చికొని తపమ్ము లాచరించుకొనుచున్న నాశ్రమములునున్నవి. ఆయాశ్రమముల వంటియె కొన్ని కొన్ని పవిత్ర పుణ్యతీర్థములున్నవి. అందునఁబవిత్ర వజ్రతీర్థమునకుం గ్రిందుగ బిమ్మటఁగపిలముని వరునిర్గమద్వారబిలంబున నుండి వెలువడిన పవిత్ర చక్రతీర్థము దనరారును. తత్తీరముననే కాలచక్రము తపమ్మొనర్చినది. అందున స్నానమొనర్చిన మానవుల యెల్ల పాపములు మొదలంట నాశమొందంగలవు. అద్దియె పరమ పవిత్ర విష్ణు క్షేత్రము, పుణ్యప్రదము. అన్నపతి దేవుంగాంచి భక్తిశీల పార్వతీమాత మఱల నిట్టులడిగెను. ఓనామనోనాథా! పశుపతీ మీరలు చక్రతీర్థంబున కుంబైన వజ్రతీర్థము వెలయుచున్నదని వచించి యున్నారు. ఆపుణ్యసరోవరమునకు వజ్ర తీర్థంబను నాపేరెట్టులొదవినది? తన్మాహాత్మ్యంబేమి? అన్న నాజగన్మాతకు హైమవతి కుమకు మహేశ్వరుండిట్టులని చెప్పందొడంగెను.

ఇంద్రుండు సహస్రాక్షుండగుట

తొల్లి స్వర్గాధిపుఁ డమరేంద్రుఁడింద్రుఁడు గౌతము నిల్లాలిని, పవిత్రను పుణ్యమతిని నహల్యంగాంచి కామపీడితుఁడై గౌతమ మహర్షి యాశ్రమంబునలేని తరుణమున గౌతము రూపముంబూని యాయమను మోసమ్మొనరించి యుపభోగింపం బోయెను. అదియెఱింగిన గౌతముఁడా దుష్టమతింగాంచి, కోపించి, పాపీ! యోనికై యాశించి ధర్మముంబాపి చరించిన పాపివి కాన నీవొడలెల్లనిండుగ వేయి యోనులు గలవాఁడవు కమ్ము, పొమ్ము, అని శపించెను. మునివరునోట నాపలుకులు వెలువడినంతనె యామహువు నొడలియందంతట యోనులుత్పన్నములై యసహ్యములై తోచెను. అదిగని తనరూపునకుందానే యేవగించుకొని యాయహల్యాజారుఁడు దుఃఖపరితప్తుఁడై యేవెంతయు మహాపాపమొనర్చితిని. దానికిదియ ఫలము. నేనిప్పుడీరూపున వెక్కడికెట్టులు పోఁగలాడను? అనుచు వగచివగచి యప్పుడెయట మండి బ్రహ్మ పరమ్మున కుందొందరగఁ బోయి యటజలములఁ బద్మనాళములకునడుమవక్కి, యణఁగి మణఁగి పడియుండెను.

నామేంద్రముల బాధనానాటికి క్షణక్షణము నెక్కుడగుచునుండఁ దట్టుకొనఁ జాలక, వానింభరింపలేని వాడాయెను. వానిందొలగించు కొన, నాశము పొవరింప, నుపాయము వెదుకసాగెను. ఈలింగబాధనుండి తప్పించుకొనుట కుపాయమేమాయని, వరివరి విధములఁ జింతింపసాగెను. కడకుఁదపమొనరించి యాబాధనుండి ముక్తుఁడఁగాగలవని తలంచి, గురునానుమతింబొంది, యింద్రాణివి శచీదేవిని వెంటంగొని పోయి విష్వక్సేన సరోవరము దరికిఁదపమొనరింపం బోయెను. అట విష్వక్సేన వరస్సునకుందిగువ

వజ్రాయుధముచే నటనాకొండం జీల్చి, స్నానపానములకు, దేవుపూజలకు ననువగునటుల బావనజలంబులఁ బాతాళంబున నుండి కొండపైకి వెలువరించెను. అయ్యదియ వజ్రతీర్థమునాఁబడును.

ఇంద్రుఁడట కేవలము పాలనె యాహారముగఁగొనుచుఁ గామక్రోధముల నణఁచి, జితేంద్రియుఁడై పాదాంగుష్ఠముపై నిలిచి వేదమాతను, గాయత్రిని జపించుచుఁ బెక్కువత్సరములు తపమొనరించుచు నుండెను. అంత భగవానుఁడాదివరాహ రూపుడు పృథ్వీమాతతోఁ గూడ నా పర్వతమున నాతని యెదుటఁదోచెను, ప్రసన్నమతి నింద్రునితో నిట్టులనియెను. ఓయీ దేవేంద్రా! నీకు వరమీయ నేనిటఁదోచినాఁడను. నీకు కావలసినదేమి? కోరికొనుము. నీకోర్కిందీర్పనే సంసిద్ధుఁడను. అనియాది వరాహ దేవుండు పలికినంత ధరణీధరు వరాహదేవునకుంబ్రణమిల్లి పాకశాసనుఁడి ట్టలనియెను. దేవదేవా, దయానిధీ! నాయందు ననుగ్రహముంబొందిన నిన్నేమని కోరునది? నాకీ శరీరమునవివోవేయి శిశినములు పట్టి పెరిగి పీడించుచున్నవి. కరుణానిధావా! నాదేహమునందొక్కదాని మిగిల్చి తక్కిన యాజననేంద్రియములనెల్లఁ దొలగింపుము. అదియనాకుంబది వేలు. నాకు వేరుకోర్కులులేవు. అనినంత నట్టులె యగుగాత యవి యావేలుపుల రేని కావరమొసంగియంతన నావరాహమూర్తి యంతర్ధానుఁడాయెను. ఆదివరాహదేవుండంతర్ధానుఁడై నంత వింద్రుని శరీరము నుండి యన్ని శిశినములు మాడిపడిపోయెను! ఒక్కటి మాత్రము మిగిలియుండెను. కానిపడినవాని స్థానంబులం దెల్లఁ బుండ్లుపడి యొకవిధముగ బాధనొసంగసాగెను. వానిచే దేహమొక వికృత రూపముంబొందితోచెను. అంతనా యెదుటనొక బ్రాహ్మణరూపుండు ప్రత్యక్షంబై, తెఱగంటి దేవరా! నీపాపంబునకుం ఫలంబు ననుభవించితివి. నీయనుతాపమువకు ముదమాయెను. ఇకముందట నట్టిచెడుగు లొనరింపఁ గడంగవను నిశ్చయమువే నీకు నేనొక వరమునొసంగుచున్నాను. అదో నీయెడలున గల యాపుండ్లన్నియు మానిపోయి యాయా యెడల నవియెల్ల నేత్రరూపం బునఁదోపంగలవు. అవి నీతనువున కొకయందము నొసంగంగలవు. నేటి నుండి యునీవు సహస్రాక్షుఁడవునాఁ బేరంది వెలయుదువు. అనిపలికి యావిప్రరూపుండం తర్ధానుండాయెను. మునీశ్వరుండును ప్రమోదము నొందిన వాఁడై సుందర విశాలనేత్రములు కనువారల కనులకు విందొనర్చు చుండ వింద్రాణితోఁ గూడి, పురమెల్ల దివ్యమంగల వాద్యములు నినదించుచుండ, మరగావంబుల వడుమ, వచ్చరలేమలాడుచుండ సమరావతిం, బ్రవేశించి యమరుల కెల్లరకు వెల్లలోకమ్ములకు వమందానందమిచ్చెను. సుందరరూపమ్మున నెల్లరకు నేత్రానందముంగలిగించుచుఁ దనదివ్యమందిరమునఁ బ్రవేశించి సమ్మదమందెను.

విష్వక్సేన వృత్తాంతము

వింతయగునాకథ యంతయు నాలించి మిగుల సంతుష్టమానసయై భవానీ దేవిపతిదేవు శంకరుని గాంచి యిట్టులనియెను. ఓతత్వదర్శనా! ముక్కంటిదేవరా! యీవిష్వక్సేనుండెవ్వరు? ఆతండెందులకై తపమాచరించెను? దాననాతండేమి పొందెను? ఆతండిపుడెట్టు లెందున్నవాఁడు? ఈ విషయములన్నియు వివరముగ నాకుందెలియుఁ జెప్పవే యన్న, దేవిపలుకులాలించి మిత్తిగొంగ మినుసిగదయ్యంబు ప్రసన్నమతినామె కిట్టులనియెను. ఓదేవీ! ప్రియా! తొల్లికృతయుగంబున దూర్వాసుండు తన యాశ్రమంబున విశ్చలమతి నుగ్రతపమొనరించుచు నుండ, స్వార్థాంధుఁడు, నధికారప్రియుండు, నితరుల తపముల యజ్ఞములఁబాడు చేయనే బుద్ధి కలిగిన యాయింద్రుడు వికలమతింబనుప వాతని యానంగొని కుంతలయను నొకయచ్చర మచ్చెకంటి యారమణీ యాశ్రమమున కుంచేరి వినోదమున నట నృత్యగానములు పొనరింపసాగెను. అదియెల్లం గాంచిన మునివరుఁడు కడుంగడు కోపమందినవాఁడై ఓసీ! దుష్టమతీ నీయీచెడుగు చేతకు ఫలముగఁ గిరాత వనితవై పుట్టుము పొమ్మనియామెను శపించెను. అది విన్నయా యంగన యెంతయు, భీతయు, బరితప్తయు నైయానీల కుంతల కుంతల దూర్వాసముని వరునకు వంజలించి ప్రణమిల్లి వినయ వినమితయై మ్రొక్కుచుఁ బాదంబులు పట్టి యిట్టు లనియెను. మునివారా! దయచూడుము. ఇందునా దోషమేమియు లేదు. నేను పరాధీనను, ప్రభునాజ్ఞలఁ బాలింపవలసినదానను. నాతప్పును మన్నింపుము, క్షమింపుము. అనుచు నిలిచినయామెను, భక్తి వినమ్రను, బాదములంబడిన దానినిగాంచి యాతపోధనుఁ డిట్టులనియెను. ఓ బాలా! నాయాడిన మాట యెన్నడును దబ్బరకాఁజాలదు. అయివను నీకాశాపమునుండి విముక్తి నొందుటకు నుపాయమును వచించెదను. ఓ భీరూ! నీవు కిరాతాంగనివై పుట్టియు నాపుట్టువునఁ బుత్రుమోముంగాంచిన దానవై శాపమోక్షమును బొందెదవు. అప్పుడు నీవు స్వర్గమునకుం బోఁగలవు. అనుచున్న ఋషింగని యాయమ మఱల నిట్టులనియెను. ఓ మహాత్మా! తపోనిధానా! నాకొదవునా పుత్రుఁడు. విష్ణుపరాక్రముడు, దీర్ఘాయుష్మంతుఁడు, తపోనిరతుఁడు నగునట్టులుగ వమ్రగహింపుము. అనుచున్న, భక్తి వినయముల, బ్రణమిల్లియున్న యామెం గని యనుకంపనాముఁనివరుండు పట్టెయొగాత మనియెను.

అటుపిమ్మట నాకుంతలయట నాకాంతారమున వీరబాహుఁడను నాతని కాతని భార్యయందునఁ బుత్రియై పుట్టినువర్చలయను పేరునఁదలిదండ్రుల కెంతయు పంతసమును బెంపొందించుచు నందాల బొమ్మయై దినదిన ప్రవర్ధమానయై జవ్వని యాయెను. తలిదుండ్రులామెను సుగుణముల రాశిని ధర్మునికుమరునకు భద్రువకిచ్చి పెండిలిచేసిరి. ఆలుమగలు వారానందమున దివములువుచ్చుచుండిరి. అంత నొక దినమున నర్మదానదిని ఋతుస్నాతయై పవిత్రయై పాల్గున మాసమున, శుక్లపక్షమున

శుభదినమున, శ్యామయైన తమ మధ్య యాసువర్చల ఋక్షపర్వత తటమ్మున, ముదమ్మున వినోద విహారలీలల నుండఁ గాంచిన వరుణుండనురాగ బద్ధుండై యెట్టులెట్టులో యామెనొప్పించి కూడి, సంప్రీతుండై, హేశుభగే! నీవలన నేనెంతయు బ్రసన్నుండనైతిని. నీకభీష్టమగు వరమును గోరికొమ్ము. ఈయఁగల వాడనేను. అంతనాపె - నాయందనుగ్రహంబు కలవాఁడవైతేని యోవరుణదేవా! సర్వశ్రేష్ఠుం బుత్రుం బ్రసాదింపుము అనెను. ఆతండును నీకట్టి యుత్తమోత్తముండు కుమరుండు, దీర్ఘాయురుపేతుఁడు కలుగఁ గలండని పలికి వెడలిపోయెను. వరుణుఁ డొసంగిన యా వరదానంబున సువర్చల యెంతయు బ్రముదిత మానసయాయెను. అటుపిమ్మట నామెగర్భవతియై దినదినాభివృద్ధిగఁ దగుకాలమ్మున బంగరు మేనిచాయవాని, నిండు చందురుందెగడు మోమునొబగువాని, కమలములట్టి కనులువాని బుత్రునిం గనియెను. ఆ పసిపాపండు, శంఖాసి బాణాసనకుంభాది శుభరేఖల సముజ్వలములగు కరచరణంబుల నొప్పుచు నందంబులొలికించుచుండెను. ఆ శుభ ముహూర్తమున, పుష్యమాపమున, మీన వక్షత్రమున, కర్కటలగ్నమున శిశూదయ మయినంత దేవదుందుభులు మొఱసెను. ఆకసమ్మునుండి పూల జల్లులు పడెను. శుక్లపక్షమున, జంద్రునట్టులా పసికందు దినదిన ప్రవర్ధమానుండాయెను. అల్లారు ముద్దుగఁ బెరిగి పదివత్సరముల వయసువాఁడైనే యాబాలుంగాంచి యాతల్లి సువర్చలకు స్వర్గవాసము కలిగెను. పుత్రుంబాసి తల్లి స్వర్గమునకుంబోయిన, వాని తండ్రియు బిడ్డను విడిచిపోయెను. తలిదండ్రులనెడబాసిన యాచిన్నబిడ్డడు కశ్యప మువ్యా శ్రమమునకుం బోయెను. వచ్చినయా బాలుని జూచి మునితల్లజాఁడు వరుణా పత్యముగ వెటింగి, రూపలావణ్య సంయుతు నాతనింబ్రమోద మానమండై శిష్యునిగ గ్రహించి మంత్రాది దీక్షనొసంగెను. అట్లు దీక్షనంది మునివరుచే పాంగవేదంబుల నధ్యయనం బొనర్చి బాగుగ వేర్చి గురు నాజ్ఞనంది తపము నొనర్ప వృషభా చలమునకుం బోయి యటనియమ పూర్వకముగఁదపము నొనర్ప సాగెను. తప మెనరించుచు నొనరించుచు బదునైదు వత్సరముల వయసు వాఁడాయెను. అంత వాశ్వయుజ మాసమునఁ బూర్వాషాఢ నక్షత్రమున శుభసమయమున విష్ణుదేవు పురుషోత్తము దివ్య దర్శనము నొంది, భగవాను విష్ణు సారూప్యమును, తద్దేవుసేనాధి పత్యమును బొందెను. చేతుల శంఖచక్ర గదాయుధములను ధరించి వైకుంఠ వాజ్ఞాపాలకుండై తన యాయాశ్రమమునుండి గంధర్వులతోఁ గూడినవాఁడై నారాయణ పర్వత తటమువకుంబోయి పంచాయు ధాశ్రమములకుం దిగువను నాశ్రమము నొవర్చుకొని యట వసించెను. మిగుల పరాక్రమవంతులు, గంభీరులు, పదునాలుగులో కములగట్టి పట్టు గలవారునగు, భూతముల కధీశ్వరుండై వారిచేఁ గొలువంబడుచుండెను. ఓ పర్వతరాజ తవయా! ఆశ్రమకథా ప్రపంగమున వేను నీకీ విష్వక్సేన జన్మ వృత్తాంతముం జెప్పితిని. వాని జన్మయే కర్మఫలమువమగాదు. దేవతల ప్రార్థనలచే, భగవాను విష్ణుదేవు వాజ్ఞచే విష్ణుసమానపరాక్రమ వంతుఁడా విష్వక్సేనుఁడు దయించెను.

షష్ఠాధ్యాయము

చక్రాది తీర్థముల మాహాత్మ్యము

విష్వక్సేనాశ్రమమునకుం బై భాగమున భగవానుని పంచాయుధములు శంఖచక్ర గదాఖడ్గధనురాయుధములకు స్థానములై వెలయు పంచసరములు దనరారును. అందా పంచాయుధాధినేతలధి వసింతురు. ఓదేవీ నేడును నాగిరి నానరస్సులాయా యుధరూపములనే వెలయుచుఁ గానవచ్చుచున్నవి. ఆసరములకూర్ధ్వమున నొక సరోవరముకలదు. అందగ్ని దేవుండు నిలిచియుగ్రతపమ్మాచరించెను. అద్ది తీర్థంబు లందుత్తమోత్తమము, అగాధమ్ము, దురవగాహంబు, పాపనాశకము. ఆ యాగ్నేయ తీర్థంబునాఁబడును. ఆయాగ్నేయ తీర్థమునకుత్తరమునఁబరమ పవిత్రము, బ్రహ్మ సరోవరమొప్పును. ఆ బ్రహ్మ సరోవరమున కుత్తరమున సప్తమహార్షులను బుణ్య తీర్థములును గలవు. ఈ పదునేడు తీర్థముల నొక్కొక్కడును దర్శన కీర్తనములచే స్నానపానములచే నెల్ల పాపములను మొదలంట నాశమొనర్చునవై యున్నవి. అన్న వాలించిన హైమవతి పతిదేవుంగని భక్తవత్సలా ప్రాణనాథా ! కరుణించి లోకోద్ధరణార్థ మీయెల్ల తీర్థముల మాహాత్మ్యమును, సర్వపాపహరమును పుణ్యవర్ధకమును, సర్వహిత కరమునాది నుండియు విశదముగఁ జెప్పవే! యన శంకరుండు దయానిధి యిట్లు చెప్పందొడగెను.

కపిలతీర్థము - కపిలలింగము - కపిలేశ్వరము

ఓహిమగిరితనయా! సావధానవై నాచెప్పుదాని నాలింపుము. తొల్లిదూర్వాస మహర్షి కోరినమీఁదటఁ జతుర్ముఖుడు బమ్మదేవరవానికి నుత్తమోత్తమము కపిలేశ్వర లింగమును జూపిచెప్పెను. దానింబాతాళమునఁ మునివరుండు కపిలుండు పూజించెను. ఆకపిలలింగ మెకప్పుడు, కామధేనువుచే తక్షీరముల నభిషిక్తమై పాతాళమునమండి యెదిగియెదిగి భూమినంటి దానింజీల్చికొని వచ్చియు నెదుగుచున్నదాని, నాలింగముంగని కామధేమవు మిగులఁ గోపముకలదియై తనకాలిగిట్ట నా లింగముపై నుంచి యదిమి, చాలు చాలు నికనెదుగుట చాలింపుము అనెను. అట్లు వేలుపులగిడ్డివలికినంత నాలింగమెదుగుట మానెను. ఆదిని రజితవర్ణము, మధ్యమున, సువర్ణకాంతులు, నగ్రమున వెట్టివి వెలుగు రంగులు గలిగి యొప్పునైదు మోములు, మూడు కనులు, నైదురంగులు కలిగికడు భయమును గొల్పునదై యెల్లపుడు పాతాళములమండు నాలింగము భూమి దమకువెదిగి యంతతో నాగెను. దాని తలం పుడుకు దొడుకు వెలిమొదవు కాలిడెక్కగురుతట్టివిలిచి యున్నది.

కృతయుగమున దానిఁగపిలమహర్షి పూజించును. దానవది యప్పుడు కపిలేశ్వరుండనఁబడుచు వచ్చెను. మఱిత్రేతాయుగమున నద్ది యగ్ని పూజితమై యాగ్నేయమని కీర్తింపంబడెను. ఆద్యంతములు లేనియామహాలింగము ద్వాపరమున చక్ర సంపూజితమై యొప్పెను. కలియుగమునా లింగమును కపిలగోవు పూజలం దనిసెను. ఆ కపిల లింగమునకు నెదుటగ నుత్తమ సరోవరము కలదు. అది పాతాళమున నుండి భూమికిఁ గపిల మహర్షి వచ్చిపోవుచుండు మార్గమె. ఆ గుప్తబిలము కపిలబిలము నాఁబడునది జలప్రపూర్ణమై యుత్తమ సరోవరమాయెను. కావుననే యదియగాధము.

దర్శన మాత్రముననే యాపవిత్ర తీర్థము స్త్రీపురుషులకెల్లరకుఁ బాపసమూహముల మొదలంట నాశమొనర్చి స్వర్గాది భోగములొసంగును. స్నానపానములొనర్చిన వారికి జరామరణ భయనాశకమై ముక్తిదాయక మగును. అందొక్కమారు తానమాడిన మాత్రముననే పెక్కువాజపేయములు, నశ్వమేధములు, నొనర్చిన పుణ్యఫలము కలుగును. ఐన వాజపేయాశ్వమేధములు పొనర్చిన పుణ్యఫలప్రాప్త్యనంతరమున మఱలఁబుట్టువు కలుగఁగలదు. కానియిందున స్నానమాడిన వారికి మరలపుట్టువే కలుగదు; ముక్తియే సంప్రాప్తము. పరమపదమెచేపడును.

ఈకపిలతీర్థమునకుంబై భాగమునఁగల యావఙ్రతీర్థమున స్నానమొనర్చిన దీనికింబదిరెట్లు పుణ్యఫలము నందఁగలరు. ఇంద్రలోకమున స్వర్గభోగములందఁగలరు. ఆవఙ్రతీర్థములకూర్వము వంగల విష్వక్సేన సరోవరమును తానమాడిన వారికా కపిల తీర్థ స్నానమువకు నూరురెట్లు ఫలము సంప్రాప్తము కాఁగలదు. ఈ తీరుననే యటఁగల పదువేడు తీర్థములయు స్నానఫలమొకదానికి మించి యొకదానికిఁబదిరెట్లగు చుండును.

కాత్యాయనీ! ముల్లోకములంగలుగు పవిత్ర పుణ్యతీర్థములన్నియుఁగార్తిక మాసమునఁ పర్వదినముల మధ్యాహ్నకాలమున వచ్చి కపిలతీర్థమున సాన్నిధ్యముం బొందును. ప్రాణిరక్షణ కొఱకవి యాతీర్థమునఁ జేరి పదిఘడియలట్టె యుండును. ఆనాడందు కపిలతీర్థంబుల మునుకలిడు వారెంత పాపులైనను వారి పాపములెల్లఁ బాపి పావనులై బ్రహ్మలోకమువకుంబోదురు. ఆతీర్థముల సమీపమున దానములొనరించు వారి యీదానము బంగారమో, యన్నమో, మఱేదో కొద్దియైనను మేరుపర్వత సమానమగు ఫలము నొసంగును. అన్నదానమింతయొనర్చినను వారు చంద్రలోకమును బొంది సుఖింతురు. ఆటఁగవ్యాదానమొనర్చు వారు స్వర్గమును, గోదానమొనర్చువారు కైలాసమును, భూదానమొనరించువారు వైకుంఠమును, విద్యాదాతలు, మంత్రోపదేశకులు బ్రహ్మలోకమును బొందుదురు. ప్రతి వత్సరమును కార్తికమాసమున పూర్ణిమదినమున, మహాతిథివి, మధ్యాహ్నమువ తప్పక పర్వతీర్థములు వచ్చి కపిలతీర్థమునఁజేరియుండును.

ఆమయమున నెవ్వరాతీర్థమున -

స్నానంతుదుర్లభం తత్ర !
తద్విష్ణోః పరమంపదమ్ ॥

(అవిష్ణుభగవానుని పరమ పదమును, కపిలతీర్థమున స్నానమును మిగులదుర్లభములు) అను నీమంత్రమును జపించుచు స్నానమొనరింతురో వారెల్లరీ చెప్పిన ఫలమును బొందితరింతురు. ఓదేవీ భవానీ నీకు నేనెల్ల తీర్థములయు మాహాత్మ్యమును బరిపూర్ణముగ వచించినాడను ఇక నీమోద వనమండొనర్చిన యా మహత్తర తపముంగూర్చి వచింతును. మననుంచి యాలింపుము.

శేషశైల వృత్తాంతము

తొల్లియొకప్పుడు వైకుంఠ నగరమున శ్రీమహావిష్ణు వనంతు నాదిశేషుని మందిరద్వారమ్మునకడ నుండనియమించి, శ్రీరమాదేవితో దానభ్యంతరమందిరమున విహరించుచుండెను. భగవంతు నంతరంగం బెఱింగిన భూమితాలుపు చిలువతేడట సావధానుడై నిలిచియుండెను. ఆ సమయమునను యటకు మాతరిశ్వుడు వేగ వచ్చిలోనికింజొఱబడు చుండ గన్నతడవుల నిడుప డడ్డముగవచ్చి తనచేతి బంగరు దండమున నిలువరించెను. దేవుదర్శింపంబోవు తన్నొక డట్టులు నిలువరించుట యా యని యా సదాగతి కలుక పొడమెను. దాననాయిరువురి కాయెడ నప్పుడిట్టులు వాగ్వివాదము కలిగి చినికి చినికి గాలివానయన్నట్లాయెను.

తొలగుము, తొలగుము, నీకేమేని తలలేదా? తొందరగనేను కార్యార్థినై దేవుదర్శింప బోవుచుండనన్నడ్డెదవేమి? యని యనిలుడన జిలువతేడు. అగువగు మెదడులేనివాడా! ఆతొందరపాటు తగ్గించుకొనుము. నేనా నారాయణ దేవునాన నిట నిలిచి యున్నవాడను. నీవిపుడేమియులోనికిం బోరాదు. ఆగుము అన; వాయువుచాలు చాలు విషధరా! నీవెడగు దనమును దగ్గించికొనుము. అనఁజిలువతేడు ప్రభువాజ్ఞ లేక యడుగైన నీకులోనిడుటకుఁగాదు. అన అదివిన్న వాయువు, ఎందులకీ దంభోక్తులు? ఎఱుగవా? మఱచితివా? అహంకారమున ముమల నడ్డగించిన జయవిజయుల; యద్వారపాలకుల గతియేమాయెను? అరావణ కుంభ కర్ణుల క్రవ్యాదుల చరిత్ర తలంచికొనుము. దారినిమ్ము. ద్వారముకడనున్న నీకుఁగొంతయుక్తా యుక్త వివేకము మండవలయును. అది విన్న యావిషధరుడు కోపమినుమడింప బుసలు కొట్టుచు విట్లనెను. ఎందులకిట్లు పెద్ద పెద్దగ మాట్లాడెదవు? బ్రతుకుటకుం గోరికిలేదా?

తలఁచినని న్నొక పీలుపున లోగొనియెదను. అగునగుపోఁగాలము దాపురించివచా విబ్బుడి పెడదారింబట్టునుగదా! నీబ్రతుకును నట్టిదిగనేయున్నది. నిన్నుంబట్టి గట్టిగ దండింపవలపియున్నది. నన్నేమనుకొనుచున్నావో! బలపౌరుషముల జ్ఞానవైరాగ్యముల నన్నుంబోలిన వారు లేరు. విష్ణు దేవుభక్తులందెల్ల నేనమేటిని. ఆమాధవునకు నేవకూర్చువాడను. ఆగొవిందుఁడు నాయందెక్కుడు కూర్మింజూపును. నాయుపికి యెల్లపుడా కేశవునంతిపురముననే. ఆదేవుఁడు నన్నుఁదన తనయువి కంటె మిన్నగఁ బ్రేమించుమ. ఆలక్ష్మీ నారాయణులు పురాణదంపతులు లోకహితంబువక్రై, తమయిచ్ఛాపూర్తికై నన్నిట ద్వారపాలకుఁడుగా నియమించినారు. అనవాయువు; ఆజ్ఞారే! యేమి యీ గర్వోక్తులు. పిల్లి లోపలియింటిలో మండు వదే. అయినను వెలుపలనుండు నేన్గుగున్నకుం దీటుగాదు. ప్రభువు రత్నపర్యంకతలమునఁబరుండియుండ నాయధిప్ప నావతివ యీపాన్పుపైనుండి పదము లొత్తు పేవకుఁడు సేవకుఁడే ఆసేవకుని ఘవత యేమియో! క్రిందవే మపలు నాప్రభు పుత్రువి మ్యానతయేమియో! ఓ శేషనాగూ! కొంచెము నాకెఱుఁగఁజెప్పుము. నమ్ము బీల్చి వేయుదువనుచుంటివి. నేను తొలఁగిన నీకుఁ బ్రాణములే లేవు అదెఱుంగుము.

ఈ రీతిగ మహాత్ములగు నాశేషవాయువులందు వాగ్యుద్ధమత్యధికముగ పాగిపోవుచుండ వారొదనాలించిన లోకమాత మంగళ దేవత ప్రభోధింపదేవుఁడటు మనముత్రిప్పి లేచియావైపునకు నడిచి వారిం దరిసియిట్లనెను.

ఓయనంతా! ఏమియీగడబిడ? ఆవచ్చినయా రెండవ వారెవరు? అనుచున్న గరుడధ్వజావ కాయనంతుఁడిట్లనెను. ఆర్తజనావనా! పుండరీకనయనా! ఆమలయాచల వాసుడు గర్వాంధుఁడు గంధవహుఁడిట కకాలమున వచ్చి యంతఃపురమునఁ బ్రవేశింప నుద్యమించుచున్నవాఁడు. ఇది సమయము కాదన్న నోటికి వచ్చినటులెల్ల బలుకు చున్న వాడు. అనుచు భగవంతు నంతర్భావము నెటింగిన శేమువా దేవునకుం దెలిపెను. వ్యాపీకేశుఁడును మెల్లన వటకు ద్వారముకడకు వచ్చిచేరెను. అప్పుడ యనిలదేవుఁడా వేదవేద్యునకుఁ బురాణపురుమనకు పాష్టాంగ దండవత్ప్రణామం బాచరించి పలు విధములఁ బ్రస్తుతించెను.

అపుడు వారిజాక్షుఁడు వాసుదేవుఁడా జగత్ప్రాణుంగాంచి యిట్లనెను. వాయవా శ్వసనా! ఈ యాదిశేముఁడెంతయు నభిమానవంతుఁడు. ఆతనితో నీకెందులకీ మాటల పోట్లాటలనుచున్న యాదేవుని వాగమృతము కర్ణపుటమ్ములంబట్టి త్రావి యా మహాభక్తుడు వాయువు మటిమాటాడక యట్టే విలిచి యుండెను. అపుడు శేముఁడు ధైర్యారితో

విటులుపలుక సాగెను. దేవాదిదేవా! దివ్య ప్రభావా! నీకిష్టులగు వారి యందెల్ల నే వెక్కుడిష్టుఁడను. బలమున, జ్ఞానమున నా కమర్త్యపాతాలములఁగాని, బ్రహ్మలోకమునఁ గాని నాకు సాటియగు వారు లేరుగదా. అనుచుండ విన్నయాది నారాయణుండు మోమునఁ బిఱునవ్వోలయ బాగుబాగని ప్రశంసించుచు నాదరంబున నిట్లు మెల్లని పలుకుల నవియెను. ఓ సహస్రవదనా లోకభారమంతయు నేనె భరించుచున్నాఁడనని నీగర్వము. నీమోయుభారముతో నిన్నును మోయువాఁడు కూర్మనాథుఁడున్నాడని యెఱుంగుము. ఓ పదాగతీ! మహాబలుఁడ ననియు జగత్ప్రాణుఁడనినియు నీగర్వము నీకును బ్రాణదాత యొకఁడున్నాఁ డెఱుంగుము. అరసి చూచిననెంత వానినేని మించినవాఁ డొకఁడుండును. గర్వమెంత వానికిని దగదు. మాటలఁగాదు; పౌరుష ప్రదర్శనము చేతల నొనర్ప వలయును. మీయిర్వురి బలాబలములు నింద్రాది దేవతలు పరీక్షించి నిరూపింతురు. ఇచ్చటి కుత్తరమున మేరునగ నందనుండు వేంకట గిరివరమొండుగలదు.. దానినోసర్ప రాజమా! నీబలమంతయుంజూపి పూర్ణభోగరజ్జువు నంజుట్టి కదలక పట్టియుంచుము, విష పూత్కారములఁదాని స్థిరమొనర్పుము. చూతము. ఓ మాతరిశ్వా! ఆతఁడు పట్టియుంచిన యాపర్వతము నీబలసామర్థ్యము యెంతకలదో యంతయుంజూపి దూదిపింజయటుల నెగిఱింపుము. చూతము. ఆతఁడు నుస్థిరముగఁ గదలకుండఁ బట్టియుంచునో, నీవు నాతని పట్టిన పట్టు తప్పించియెగురఁగొట్టెదవో ఎవరి బలమెంతయో, యిందుఁగాన నగును. అనెను. అది వినినంతన యాపాపతోఁడు హృష్టపుష్టాంగుఁడై యప్పుడపోయి యా యానందనామక నగరాజమును, మంగళమయము, మనోహరము తప్తకాంచన సంశోభితము, రత్నమయశిఖరోద్భాసితము, పుణ్యమయము, నగు, మేరుతనూజా నద్రివరుంగాంచెను. కాంచి తన దీర్ఘశరీరరజ్జు వునంబాగుగఁ జుట్టి దృఢముగఁ బట్టియుండెను. అంతియకాదు పూత్కారముల వాయువును గయ్యమునకుఁగాలు ద్రువ్వుచు పిలుచుచున్నట్లుండెను. అదికన్న యనిలుఁడును నవిమిమలెల్లరుం గనుచుండ దేవదేవు ననుమతింబొంది, యుర్వీధరము నుద్ధూత మొనరింపం గడంగెను. చక్రహస్తు ననుగ్రహమంతయుఁ దనపైననే కలదని, తానేమహాబలుఁడనని వాయువు మదోన్మత్తుఁడై యిది యెంతపనియని కాలిబొటన వ్రేలు మీటబోయెను. అదికదలనందునఁ గొంతపట్టు పట్టవలెనని, చేతుల మాపులాడించెను. దానము బ్రయోజనము కానరాకపోగా గాలిదేవర గర్వముదిగి యువ్వెత్తుగ వాకొండం బెకలింపంగల బలమంతయు నుపయోగించి యాగిరివెగుర గొట్టంజూచెను. కాని యాభూధర మావంతయుఁ గదలిన జాడలేదాయెను. అంత బిట్టు పట్టుదలంబూని క్రోధావేశంబులు ముమ్మరింప నామరుత్తికను పత్తువ నుపయోగించెను. చిలువ తోడుము వింకను బిగ్గబట్టియుండెను. ఇట్లాశేషవాయువు లందునఁ బట్టుదల యంతకంతకు మిమ్మడి, ముమ్మడి కాగావారి పోట్లాటలలో జగత్తే యుల్లకల్లోలమై క్రిందు మీదుకాసాగెను.

ఆది కాంచిన బ్రహ్మేంద్రాదులు లోకశాంతింగోరిన వారై యాసదాగతిని శాంతింప నెంతయుంగోరిరి. ఎంతగ యాచితుఁడయ్యు నామాతరిశ్వుఁ డిసుమంతయు శాంతింపఁడాయెను. ఇదియంతయుంగనుచున్న యనంతుఁడు పరంధాము, నాదిదేవు భావమునెఱింగిన వాఁడై, వేలుపుల కెల్లరకు సంతోషకరముగా లోకకళ్యాణము నెంచి తనవేయి పడగలం దొకపడగ నించుకపట్టు సడలించెను. ఇఁక నేమికావలెను. సందు దొరికిన యాస్పర్శనుంబట్టఁ బగ్గము లెక్కఁడ? ఆవగింజయంత యవకాశము గల్గిన నాయద్రినే యెగురవైచినాఁడు. చుట్టు పట్టినయనంతుని తోడనే యాయద్రి లక్షలయోజనముల దూరము దూదిపింజయై దక్కినపుదెస కెగిరిపోయినది. అట్టులు గాలికి గొట్టికొని పోవుచున్న కొడుకుంగాంచి మేరుగిరిరాజు మారుతుంగని తన కుమరు గరుణను గనుమని పటిపటి తెఱఁగులఁ బ్రస్తుతులొనరించెను. నిన్నెదిరించివది విరోధించినది శేషుడుగాని నాతనయుడు గాదుగదా. మాయెడదయ చూడుము. ధర్మముంగనుము. నాబిడ్డను రక్షింపుము, రక్షింపుము. రక్షింపుమనుచు వినుతించు నాబంగరు కొండ వలవింపులకు నెడఁదనింత కనికరమంది యావవమాము డాయానందాద్రిని సువర్ణముఖీ నదికిఁ బడమటితీరమునఁ గొంచెముత్తరముగఁ మున్న పవిత్రాచలమునకు మోద బన్నగ రాజాతోఁ గూడ నుంచి సుస్థిరమొనర్చెను. అంతతో జగములకలజడి యుఁడగ్గెను. అంతనటకు నమరాధిపులు పరివారములతోనవిలు సమీపించి పాదరభావమున నిట్లు పలికిరి. ఓసదాగతీ! ఈమేరునగజాతుఁ డానందాద్రి శేషాంశ సంభూతుఁడు సుమా. భగవంతునకునికి గానగుటకేయది యుద్భవించెను. మీ యిర్వురకీ కలహముంబుట్టించి, తన్మిషంబున దీనినిటకు, సువర్ణముఖీ దరికిం దెప్పించియుంచనే యామాయలమారి యయ్యయఖిలేశ్వరునఖిలాష. అదియిట్లుగ నెఱవేరెను. ఆదిశేషుడు దానిబెల్లగింపనీ చేనదియిటనుంపఁబడెను. అంతయు బాగుగవే జరిగినది. కాని విష్ణుమోహితుఁడవగునీవు, దేవునంతరంగుడు, భక్తుఁడునగు ననంతు ధిక్కరించి యవమానించితివి. వానింబ్రార్థించి ప్రసన్నుంజేసికొనుట యెంతయు మేలనియు ద్బోధించిరి. ఇట్టులు తనహితకాంక్షులగు విబుధులచే నుద్బోధింపఁబడిన వాయువు గర్వముడిగి, యా శేషు ననేకవిధముల సంస్తుతులొనరించెను. అనంతా! వన్ను క్షమింపుము. దేవుండెప్పుడు నీయందే నివసించును. నేఁగన్నుగానక నిన్నుందూరితిని. అవి యేమేమో వివఱముఁడై పలుకుచుండ నాయనంతుఁడును నణకువతో మిత్రమా ఇందువీతప్పేమున్నది? నే క్షమింపవలసినదేమి? నేనును నీయెడనెంతయో యపరాధ మొనర్చితివి, అనిష్టములు పల్కితిని. మనల నిర్వుర నాదేవుఁడేయను గ్రహించినాఁడు. ఈ లోకహితకార్యమునకు మనల సాధనములుగా నొనర్చినాడు. మనమిర్వురమా భగవానుదయకుఁ దవియుచుఁ బ్రార్థింతమవెను. వారిర్వురాదేవు ననేకవిధముల సంకీర్తించి ప్రసన్నుంజేసికొనిరి. అటుపిమ్మట నా యాదిశేషుఁడ నేకోత్తమ ఫలపుష్ప

భరితలతావృక్ష మండితమ్మును, పవిత్రానేకతీర్థోద్భా సితంబును, పుణ్యక్షేత్ర యుతంబును, మనోహరోన్నత శిఖరాలంకృతమ్మును నగునాపర్వతరాజమును, స్వామి పుష్కరిణికి వాయువ్యదిశను నుత్తమ శిఖరమున, నాగతీర్థమునఁ బెక్కుదివ్య వత్సరమ్ములా భగవంతుంగూర్చి గాఢ తపం బొనరించెను. అంత నాయనంతుని తపమునకుం బ్రసన్నుండైన యాదేవుఁడు ప్రత్యక్షంబై నాగరాజా! ముదంబయ్యె. నీవేమి కోరి యిట్టి తప్పాచరించుచుంటివి ? కాదనక యిత్తును. కోరికొను మన నెంతయుఁ బ్రమోదమంది యాచిలువతేడు ఇట్లనియెను. ఓదేవా! నీవు నాయెడఁ బ్రసన్నుండవేని నాయీ చిన్ని కోరిక మన్నింపుము. అటవైకుంఠమున మీరెట్టులు నాభోగంబుల నెలవుకొని యుందురో యట్టులనే నాయాకారమేయగు నీశైలతలమున మీరెల్లపుడు నివాసమొనరింతురుగాక. వన్నమ గ్రహింతురుగాత. అట్టులా శేషునిచేఁగోరఁబడిన యా శ్రీహరి యాతడవుల విడుపనింగని యల్లననిట్లనియెను. ఓ నాగరాజా! నీకోరిక యెంతయునుత్తమ మైయున్నది. తొల్లియొకప్పుడేను భూమిని నివసింప విహరింపంగోరి దాని కిందగువట్లుగా నివాసముంజేసి కొనఁదగు వినోద స్థలం బేదియా యనియోచించు చుంటిని, ఆసమయమునను త్రిలోకసంచారి నారదుఁడు నాయెడకువచ్చెను. నేనాతనింగని, వాయెడందంగల కోర్కెను జెప్పితగు స్థానమేదని యడిగితిని. అదియాలించిన యా దేవర్షి సత్తముఁడిట్లనియెను. దేవా! దీనికింత యాలోచనయేల? అన్నివిధముల నందమై యోగ్యమైయానందాద్రి యొప్పును. అద్ది తొంబది యోజనముల విస్తీర్ణముకలిగి యనేకానేక పుణ్యపవిత్ర తీర్థంబుల నొప్పుచు వైకుంఠమున కెందునఁ దీసిపోనిదై, తనరారును. అంతటనటనె నెలవు కొని పృథివీతల విహారమునకుం దలంచితిమి. ఇంతలోనన తలవనితలంపుగ వాయువునకును నీకును, జగడము కల్గుటయుఁ దన్మిషంబున వానగరాజంబటకుం గొనిరాఁబడుటయు సంభవించినది. ఇటనీకోర్కియు, నా యభిలాషయు నొక్కటియ, నీయభిమతము మేరకు నేనిందున నెలవుకొని యుందువనియెను. అదిమొదలుగ నాదేవునకది కోరిన నెలవైయలరారుచున్నది. అద్దివమునతీ స్థితవైకుంఠంబై మానవుల పాలిటిం భాగ్యమై యొప్పుచున్నది. ఈ రీతిగ శేషాంశసంభవమును, శేషభోగి భోగపరివేష్టితమునగు, దేవునకావాసమై వెలసిన యావగరాజము, శేషాచలమనియు, శేషశైలమనియు దేవునమగ్రహమునఁ బిలువంబడుచుండెను.

వాయుదేవుండు తపంబొవర్చుట

అటవాయుదేవుండును నానగోత్తమంబునఁదీక్షను, భక్తి తన్మయతను దేవదేవుంగూర్చి ఘోరముగఁ దపంబొనరింపసాగెను. ఆతండు గ్రీష్మంబునఁ బంచాగ్ని మధ్యంబునను, వర్షకాలమున బయటనేల విలిచియు, హేమంత శిశిరములఁ జల్లని

స్వామి పుష్కరిణీ జలముల కంఠదఘ్నముగ నిలిచియు నియమ నిష్ఠల నిశ్చలమతి దృఢముగ దపమొనరింపసాగెను. పెక్కువత్సరములు గడచెను. ఆతని దీక్షయు, తపోనిరతియుఁ బెంపొందుచునే యుండెను. అంతనాతని తపమునకెంతయు ముదమంది భగవానుఁడు దేవదేవుడు జనార్దనుఁడాతనిం బ్రీతునొనరింప వానికి నెదుటందోచెను. ఆ సనాతన పరమాత్మ శ్రీ భూదేవులతో గరుడారూఢుండై శంఖ చక్రములు కౌమోదకీ శార్ఙములు ధరించిన వాఁడై యనంత పరివేష్టితుండై తోచెను. ఇట్లుతోచిన యాదేవుందర్శించిన వాయువు విస్మితుండై యంతన తనయాసనమున నుండి లేచి నిలిచి యున్మత్తునివలెఁ దిరుగుచు నవ్యక్తా నందమున బడుచులేచుచు నాడుచుఁబాడుచు, దేవుని చుట్టును దిరుగాడ సాగెను. ఆహాహా నేనీ వృషభాచలమున నేఁడెట్టి వింతరూపముం బొడఁగాంచఁగల్గితిని? ఎంతయానందము అనితలఁచుచుఁ బలుకుచుఁ గొంతసేపు దనుక యెడలు మఱచిన వానియట్లుండి యంతలోఁ దెలివంది నిలిచి హరిననంతు నవ్యక్తు సకలాత్మ నెదుటంగాంచెను. ఆతఁడు గన్నపరమైశ్వర్యము నారూపమును వేదాధ్యయనముల చేతను, దానయజ్ఞములచేతను, దపముచేతను, యోగులును, మునులును గాంచఁగా జాలని భగవంతు సనాతను, పరమాత్మ నవ్యక్తు నవ్యయానందరూపు విశ్వాత్మ విశ్వాంగు విశ్వమయు వాయువపుడచటం గాంచెను. ఓ పార్వతీ! ఆ సమీరుఁడాదేవునకు మాటిమాటికి సాష్టాంగ ప్రణామములొనరించుచు లేచుచు నెట్టకేలకు నిలిచి స్థిరమతి నొంది తత్వార్థ యుక్తములగు వాక్కుల నిటులు స్తుతులొనరింపసాగెను.

వాయువు వొనర్చిన విష్ణుస్తవము

ఓదేవదేవా! పురాణ పురుషోత్తమా! శ్రీధరా, అనంతా గోవిందా మీకివే వందనములు, దేవాది దేవా! మీ దర్శనముననే ధన్యుండనైతిని. మీయను గ్రహమున వాభాగ్యమును నిమమడించివది ; కృతార్థుండను. మీకివే వందనములు. సర్వాంతర్యామీ, జయశీలా! జగదీశా విష్ణుదేవా! మీ కివే నమస్కృతులు. ఆదికాలమున మాయా పంయుక్తుఁడవై యున్న యేకైక మూర్తివి, పరమాత్మవుమీకివే నమస్కారములు. జలప్రళయమును గల్పించి, సర్వమును జలమయ మొనర్చియందునఁ బవళించియుండు వాడవు నీవే నీకివే నమస్కృతులు. నీ నాభికమలము నుండి యే తత్వవేత్తలందెల్ల శ్రేష్ఠుండు బ్రహ్మ, పరమేష్ఠి చరాచరముల తోడి యీ జగత్తునెల్ల సృష్టించినవాఁడు సుర శ్రేష్ఠుండు దయించెను. ఓ పరమపురుషా! కైమోడ్పులు. నీవాదిదేవుఁడవు, పురాణ పురుమఁడవు. నీవ యీవిశ్వమువకెల్ల పరమనిదానము. శాశ్వతముగ ధర్మమును రక్షించు వాడవు నీకివే చేమోడ్పులు. ఓ ప్రభూ రజోగుణమును బూనినవాఁడవైన నీచేతనే యీ జగత్సృష్టి

బయగుచున్నది. సత్వగుణముంబూని యీవెయీ సర్వమును బోషించి రక్షించువాఁడవు. మతీతమో గుణమును జేఁబట్టి సర్వనాశము నాచరించు వాడవు నీవ. ఓ దేవా! నీవసృష్టి స్థితిలయ కారణుఁడవు. బ్రహ్మస్వరూపుడవగు నీవలననే తొమ్మండుగురు ప్రజాపతులు కలిగి. నీవ, దేవమానవ రాక్షసులతోఁ గూడిన యీచరాచర జగత్తునంతను సృష్టించితివి. బ్రహ్మనాక్రమించియాపత్తునం బడఁదోసిన మధుకైట భులను రక్కసులఁదున్మియజాని దివినవాడవు నీవ. పిమ్మట మత్స్యరూపుఁడవై సోమాకాసురునిందునుమాడి వాఁడ పహరించిన వేదములంగైకొని బమ్మకిచ్చి రక్షించిన వాఁడవు. ఈ జగత్తునందలి చరాచరములు నిరాలంబము లుకాగా కూర్మరూపుండవై జగత్తునెత్తి పట్టి యుంచిన పురుషోత్తముండవునీవ. వనపర్వతములతో మునిగియున్న యీభూమిని పాతాళమున కుండి యెత్తి పట్టినవాఁడవు, వరాహ రూపుఁడవై హిరణ్యాక్షునిం దునుమాడినవాఁడవు మాతనుఁడవు నీవ. మఱియు, గృతయుగమున భక్తవరుబాలుని బ్రహ్లాదుని రక్షింపంబూని నరసింహుడవై లోహస్తంభంబుం జీల్చికొని యుదయించి హిరాణ్యకసిపు రక్కసిందునిమి, మల్లోకములను బ్రోచిన ప్రోడవు పుండరీకాక్షుఁడవు నరసింహుడవీవ. నీకు నిడుదు దండములనేకములివే. ఓదేవా! కాలాంతరమున మాటకారులందెల్ల మాటకారివగు నీవయింద్రునింబ్రోవ వైరోచనుండు, బలి, యెనర్చు మహాద్యజ్ఞతలమునకు వామనుఁడవుగఁబోయి, పరాక్రమవంతుఁడును, దాతలనెల్ల మేటియునగు నాబలిని మూడడుగుల భూమియాచించి పొంది త్రివిక్రముండవై మల్లోకముల రెండడుగు దమ్ములంగొలిచి కొని యింద్రునకిచ్చి; భక్తవరుండును, దాతయునగు నాబలిని పాతాలమ్మున నిలిపి యేలిన ప్రోడవు ; చంద్రలోకమ్మునఁ జేరి పద్మాసనమున నటనుండి ప్రకాశించువాడవు. అందమృతముగ అన్నమున కధిపుఁడవుగనయి లోకమ్ములేలు వాడవు నీవ. నీకివే వందనములు. ఆపిమ్మట దేశపాలకులు దుష్టులు, రక్కసులు కాగా జామదగ్నివి, పరశురాముఁడవై, ఓ మహాబాహూ! యాదుష్టపాలకులనెల్లంబంపి, కుండముల నిండివ యారక్తమునఁ బితృతర్పణము లొనరించి తనియించి యాసైనశ్వమేధమొనరించి యీ జగత్తునెల్లఁ గశ్యపప్రజాపతికి నొసంగియిందుండి వెడలిపోయి మహోదధిందరిపి రమణీయ పర్వతియె వాసస్థలముగఁదవశ్చర్య పాగించుచున్న భార్గవునకు నీకు నివెదండము లొద్దండతేజ.

త్రేతాయుగమున లోకకంటకుఁడుగ దేవవైరిగఁబుట్టిన రావణ రాక్షసుడు దుండగములు పొనరించుచో నీవ దాశరధివై పిత్రాజ్ఞాపాలకుఁడవుగ భార్యతో, సోదరుతో నడవికింబోయి యటనీసతీమణివి సీతామహాలక్ష్మివి హరించిన వాని వారక్కపి టేడును రావణుని పుత్రపౌత్రమంత్రి బందు మిత్రులతోఁ దున్మివ మహాతేజస్వివి. నీకు నమస్త్రావేక నమస్కారములు. ద్వాపరమున నీవ బలరాముఁడవు పవాతవవాసుదేవుండవు

శ్రీకృష్ణుండవు. నైదుష్ట శిక్షణము, శిష్టరక్షణము నొనర్చిన యవతారమూర్తికి వీకు ప్రణతులు. సత్యాహింసలు, సంయమనియమములు, కలిగి ప్రజలహితమును పొనరించు మహాత్ముండవునీవ నీకివేకై మోడ్పులు.

కలియుగమున నీవె తేజోమూర్తివై కలికిమూర్తివిగ జన్మించి, దుష్టుల, ప్రజావిద్రోహుల, స్వార్థులలైలోకకంటకులగు వారి, ధనమదాంధుల, కండకావరుల, పాపపంకిలుల, నేరియేరి హతమొనరించి లోకముల రక్షింపంగలవాఁడవు ఓవిష్ణుదేవా! జగద్రక్షకా! యివే కైమోడ్పులు. నీయాదిని, ఉద్భవంబును మహర్షులును దేవవరులు నాదిగనేరును నెఱుంగంజాలరు.ఎల్లకాదియైనవాడవునీవ.సర్వమునీ వలననే కలుగు చున్నది. నీవలననే ప్రవర్తిల్లుచున్నది. ఇదియెఱింగి నినునేనిదే కొలిచి సేవించుచున్నాము. ఎల్లభూతముల హృదయాంతస్థిత మహదాత్మవునీవె. వానియాది మధ్యాంతములునీవ.

ఆదిత్యులనీవు విష్ణుండవు, తేజోవంతుల సూర్యుండవు; వసువులనగ్నివి రుద్రుల శంభుఁడవునీవ. యజ్ఞముల జపయజ్ఞము, తాపసులందలి తపస్సు, యక్షులందువ గుబేరుండును సంయములందున, యముఁడు, గంధర్వులందున చైత్రరథుఁడు, పితృదేవతలందు నర్యముఁడు మత్స్యములందున మకరము, జలపతులందువ వరుణుఁడు, వదులందునఁ బవిత్రగంగానది జాహ్నవి, జలయుతంబుల కుండంబుల సంద్రము, వాయువులందున, ప్రాణవాయువునీవ, నీకివే నమోవాకములు. ప్రజాపతు లందునఁ జతుర్ముఖుండు, హిరణ్యగర్భుండు, వర్ణములయందున బ్రాహ్మణులు (ఇట బ్రాహ్మణులన నామమాత్రులు శమదమాది మహద్గుణములు సత్యశాంతములు, పర్వమునంగల భగవంతునెఱిగి భక్తింగల వారెల్లరుం బ్రాహ్మణులే.) అట్టివారలు నీవే దేవా! వీకిదే వందనమ్ములు. ఆశ్రమములందున గృహస్థాశ్రమము, తారలందునఁ జంద్రుండు, వింద్రియములమనస్సు, నెల్ల భూతములఁ జేతనాశక్తియు నీవ వీకివే దండప్రణామములు. మృగముల సింగము, ధేనువులం గామదేనువువయి యెప్పుదేవువకునీకు నమస్కృతులు. మనుజులందున బ్రహ్మజ్ఞానమునొందిన, పర్వసముడు సర్వభూతహితుఁడు నగునాతడు, పక్షులందున గరుడుడు, సర్పములవాఁకి, వాగులందువ వనంతుడు శేషుడు, అమృతోద్భవములగు, నుచ్చై శ్రవమశ్వములను, నైరావతము గజములందున నీవ. కులాచలములమేరు నగము; పర్వతముల హేమాద్రి, వేదముల సామవేదము, ఛందమ్ములఁ బవిత్రగాయత్రీ ఛందస్సు మంత్రముల ప్రణవము, ఓంకారమును, యజ్ఞభోక్తల వగ్నియు స్థావరమ్ముల వింధ్యస్థావరమును వృక్షముల వశ్వత్థము (రావిచెట్టు) పేవాపతులందునఁ గార్తికేయుఁడు నీవ. దేవ యివేదండములు. శూరులందలి శౌర్యము, వీరులందలి విక్రమము, బీజములందలి యంకురము, ప్రాణులందలి ప్రాణము నీవ. బ్రహ్మర్షులందున వసిష్ఠుఁడు, పురోధసులందున బృహస్పతి,

వీచరియించు వానియందున వాయువు మహర్షుల భృగుమహర్షి వేదవిదులందు వ్యాసమహర్షి, కవివరుల వాల్మీకి మునివరుండును, గురువరుల శుక్రుండు, నరులందున పత్వాలకుఁడునునగు నోదేవా యివే నమోవాకములు. దేవా! యింత చెప్పుటయెందులకు వీవప్టియందెల్ల, జగత్తునందంతట తేజోయుతము, బలయుతము, శ్రీయుతమునగు వదెల్ల నీయంశచేఁ గూడిన దేయని బ్రహ్మవిదులుచెప్పుదురు. వరదదేవేశ నీకివే వందనములు.

వేయిశిరములు, వేలుకన్నులు, వేలు పాదములొప్పునీకివే వందనంబులు వేవేలు దేవదేవ వివిధములును దేజోమయములునగు నీ తాల్చినయాయుధము లనేకములు, దశదిశల వెలుగుచు దీప్తులొసంగుచున్నవి. తీవ్ర తీక్షణ తేజోమయములగు బాలసూర్యసమ ప్రభల వెలుగు కుండలములచే నలంకృతములై శ్రవణములు శోభిల్లుచున్నవి. నీపాదపద్మములకివే సాష్టాంగ దండ ప్రణామమ్ములు.

దేవదేవా! నీపాదపద్మములచే నీభూమియెల్లఁబరివ్యాప్తమై విరాజిల్లుచుండ ముఖోద్భాసితార్కమండలముచే నాకాశమునిండి యలరుచున్నది. దిశలెల్ల భుజబాహుల్యముచే వ్యాప్తములై యొప్పుచున్నవి. ఓ మహావిష్ణూ! నీకివే వందనములు. వేదములుచ్ఛ్వాస నిశ్వాసములుగ సూర్య చంద్రులు కనుగవలుగ, నక్షత్రములు, తేజఃకణములుగ నొప్పివిరాజిల్లునో జగద్రూపా, జగద్రక్షకా! యివే ప్రణతులు ; కళ, కాష్ఠ, ముహూర్తము దినము, రాత్రి మొదలగువానితోఁ గూడిన కాలమే శరీరముగఁగల ఓకాలస్వరూపా! చతుర్యుగరూపా! అనంతా! నీకివే నమస్కృతులు. వీవుత్రికాలదర్శివి; కాలస్వరూపుడవు, కాలాత్ముఁడవు, కాలకారణుఁడవు. కాలజ్ఞులకుమ వీవెటుకవడవు. ఓవిశ్వమూర్తీ నీకివే నమస్కారములు. ఓ మధుమాదవా! ఆద్యంతములులేవి పంచమహాభూతములు నీ స్వరూపములె. ఓ భూతభావనా! భూతేశ! నీకివే వా సాష్టాంగ నమస్కారములు. ప్రాణాత్మునకు, ప్రాణములు, పూనివట్టియున్నవానికి, గర్మసాక్షికి, విత్యునకు, సర్వసాక్షికి, సర్వవ్యాపికి, స్థిరునకు, నచలునకు వీకుకైమోడ్పులు.

నీవీయెల్లశరీరములఁ బరివ్యాప్తుండ వయ్యు నీ శరీరములకు, శరీరధారులకుఁ బరుఁడవు. ఈశరీరముల చేనగు కర్మలకుంబరుడవు. విశుద్ధస్వరూపుండవు. వీకువివే వాచేమోడ్పులు. వేదస్వరూపా! వేదవేత్తా! నీవణువునకును వణునైవవాడవు. మహత్తునకును మహత్తయినవాఁడవు. బృహత్తులకు వెల్ల బృహత్తయివవాఁడవు. ఓ విశ్వమూర్తినీకివేనమస్కృతులు. నీవాకాశస్థితుండ, వాకాశగుణుండవయ్యు నాకాశగుణంబులకు, శబ్దంబులకుఁబరుండ, వతీతుండవు ఓయాకాశస్వరూపా! ఆయాకాశమునకుంగతి యైనవాడా! తద్గుణాతీతా! ఖగేశ గరుడు నారూఢుండవైన దేవా! నీకిదే నమస్కరించుచున్నాను.

జ్ఞానికి, జ్ఞానాత్మునకు, జ్ఞానరూపునకు, జ్ఞానగమ్యునకు జ్ఞానద్రష్టకు, జ్ఞానులందెల్ల జ్ఞానికి, జ్ఞానులకును నందనివానికి నీకు నిదే నమస్కరించుచున్నాను. నీవ వేదస్వరూపుఁడవు , వేదవేత్తవు ; వేదవేత్తలందెల్ల మేటివి. ఓ వేదాంత వేద్యా వేద స్వరూపా! బ్రహ్మ స్వరూపా! నీకిదే పాష్టాంగ నమస్కార మొనరించుచున్నాఁడను. ఓ పరమాత్మా! నీవక్షరుఁడ వక్షరులకెల్ల నాదియైన వాఁడ వక్షరాకారుఁడవు. క్షరాక్షరముల రెంటికి నతీతుఁడవు, పరుఁడవు నీకిదే నమస్కరించుచున్నాను.

విరంతరావందమూల కందునకు, జిష్ణునకు, దండములు. అగ్నియంద లియున్నతయు, జలములందలి చల్లందనమును, భూమి యందలి సౌగంధము, వాయువందలి స్పర్శత, యాకసమందలి నైర్మల్యమునీవె. నీకిదెయెల్లవేళల మ్రొక్కు లిడుచున్నవాఁడను. ఓపరంధామా! పరమాత్మా! నీకేశములందున మేఘములు, నవయవవందుల నదులు, నుదరమున నెల్లసంద్రములు, విరాజిల్లుచున్నవి. ఓ బలస్వరూపా! విరాకారా! నీకివే పాష్టాంగ నమస్కారములు పానరించుచున్నాడము. స్తోత్రములు, స్తోత్రములచే స్తుతులొనరించువాడు, స్తోత్రములచేస్తుతింపంబడు నాతఁడు, స్తుతులుము, స్తుతులకు మోదమంది హితమొనరించు నదియు, నాహితమును సర్వము నీవ, ఓస్తుతి స్వరూపా! నీకివే పంస్తుతులు.

అద్భుతాకారునకు, శార్ఙధరునకు, భక్త ప్రియునకు, శాంతునకు, భక్తవత్సలునకు, భక్తజనపాపహరునకు, భక్తజనవశవర్తునకు, నీకిదే భక్తి వినమ్రుడ రక్కసులను, లోకకంటకులను వధియించి కరుణను జగముల రక్షించు దేవునకు నివేకై మొగుపులు. పెన్నురమున శ్రీవత్సమును, దానిదరిని, లక్ష్మిని ధరించినవానికి, శార్ఙధరునకు మదర్మన పాణికి నీకు మురహరునకు వందనములు. పద్మదళములట్టు లొప్పు మృదుహస్తముల బద్మములబట్టి దివ్యాభరణభూషితవై శ్రీదేవియు, భూదేవియు నిరుకెలఁకుల నిలిచి సేవలొనరింప వలరుచున్న నీకునో శ్రీనివాసా; ధరణీధవా! వేవేలు వందనములు.

ఓ దేవదేవా! నీయీ మహదైశ్వర్య రూపముంగాంచిన, చరాచరభూత జాలము కడుంగడు భీతిని చలించుచున్నది. భవదీయమాయామోహితమై సుస్థితినందఁజాలకున్నది. ఓభీమరూపా! నమస్కారములు. ప్రసన్నుడవుకమ్ము. ప్రళయ కాలమందలి, కోట్లకొలఁది గ్నైనయగ్నుల కాంతుల వంటి దేహకాంతుల దెస లలుముచు లోకములనిండించుచున్న యోదేవా! రత్నాంగదభూషిత భుజా ! సహస్రబాహూ! నీకివేవందనములు. ప్రసన్నుడవు కమ్ము. ఓజగన్నివాసా! దేవేశా! పరమాత్మా! ప్రాకృతజనులట్టుల దేవతావరులు లోక పాలురు నెల్లదేవతలును విమానముల నంబరమున నుండి, వెరపుగదురు మనమ్ములి, నమస్కృతులొనరించుచు, నిమతించుచున్నారు. పరమాత్మా, పరంధామా, తమ

ప్రభావమున, దమయనుగ్రహాతిశయమున దమమహిమాతిశయమున, దమ శరీరముననే నేవిట నిప్పుడు చరాచరముల, భూతకోటుల నెల్ల నెల్లలోకముల, దేవతల, దేవవరుల, నెల్లరం గాంచఁగనుచున్నాను. వారెల్లరును వచ్చుచుఁబోవుచు, వినతులు, వినుతులు సేవరించుచున్నారు. ఓదేవ! ప్రసన్నుండవుకమ్ము. అనేకానేక రత్నాలంకారకాంతులచే మెఱుపుల మిఱుమిట్లు పొందు మేఘములట్టి దేహకాంతుల నొప్పునోదేవా! జగన్నివాసా! ప్రపన్నుండవుకమ్ము. ప్రళయకాలమందలి సూర్యాగ్నులట్టి కాంతులజల్లు నీముఖముల కాంతులును భయంకర దంతముల. కటకటలును గాంచుచు వినుచు నీలోకము లెంతయు వెఱపందుచున్నవి. ప్రసన్నుండవుకమ్ము. ఓదేవ దేవా! విశ్వమూర్తి! బ్రహ్మ శంకరుండాది దేవుల గంధర్వయక్ష వసురుద్రాదుల నెల్లర తమదేహమునే నేను గాంచుచున్నాడను. నాకేదిక్కును దోచకున్నది. నాకేమి యుందెలియరాకున్నది. ఓ భగవన్ నేనెంతయు వెఱపును దుఃఖమును బొందుచున్నాను. ప్రసన్నుండవుకమ్ము. ఓవిష్ణుదేవా ! భక్తజన సంత్రాణపరా పరమార్థ రూపా ! ప్రసన్నుండవగుము. భక్తానుకంపితా! కృపానిధానా! మనోహరరూపమున దోచి యనుగ్రహింపుము.

వాయువునకు భగవంతుని వరదానము

అంతశ్రీభూసహితుఁడు, శంఖచక్రగదా ధారి వరదుడు విష్ణు భగవానుడెంతయుఁ బ్రసన్నుండై యెదుటందోచి వాయుదేవుంగని యిట్టులనియెను. ఓసదాగతీ! నీకెంతయు శుభమగుగావుత! నీమనమున గలకోరికేమి? కోరుము. అన్ననాలించిన యనిలుఁడు దేవుంగని మ్రొక్కి యిట్టులనియెను. ఓదేవేశా! పరమేశా! నాకేమియుంగోరికలు లేవు. ఓరమావతీ! నాకున్నదీ యొక్కకోరికయే. నేనెల్లపుడు తమచెంతనేయుంటి యుండఁగోరికిపడు చుంటిని. అన నాలించిన దేవుండు ప్రసన్నమతినిట్టులనియెను. ఓయీ మాతరిశ్వా! నీతపః ఫలము నీకుం గలుగును, నీకోర్కెసిద్ధించును. ప్రాణులకెల్ల నీవెప్రధానాంగమవు, నాకును ప్రధానాంగమవై వర్తిల్లుము. ఇటనాసాన్నిధ్యమున మేలగుచుఁ బ్రీతినొందుము. ఎల్లప్రాణులనెల్లయెడల నేవ్యాపించియున్నాము. ఎల్లెడలవ్యాపించి నా సాన్నిధ్యమును, సేవను పొందితరింపుము. అందిటి వన్నియెడల నమ్మంగాంచి దరిసి సేవించితరించుము. తారకాసుర వధానంతరము వానింజంపిన పాపపరిహారార్థము ధైవత పేనాని షడాననుడిటఁ గుమారతీర్థముననుండి తపమాచరించు చున్నవాఁడు అటుల నెనీవును నుండుము. నేమను నాయద్రిరాజమునవె యీవావ మెవరింతుము. నీవ నగరాజమునవెవపించుచు దివ్యసుగంధిత పుష్పముల మాగు లాడించుచు నాయాదివ్యసు గంధముల మమ్మలరింపుము. తత్తద్దివ్యామోదములం గొని

యా యా యెడలంగల భక్తుల నలరింపుము తరింపుము ; తరింపంజేయుము. ఈ యెడ రాజాలక మమ్మ్మంగను కోరికెంబరితపించు వారింగూడ తరింపంజేయుము, సుగందితామోదితులంజేయుము. ఓయీ జగత్ర్పాణా! నీవిపుడొనరించిన యీప్ప్ర రాజమునిట్లే భక్తియుక్తి, యోగమతి, పఠించుచు, నొనరించుచునుండ వారును మదీయాప్ర గ్రహముంబొంది తరింపంగలరు సుమా యనుచు ననుగ్రహించి యాదేవుండం తర్ధానుండాయెను.

శివుడు వృషశైలమునకుం బోవుటకు ముందు జరిగినగాథ

ఓ పర్వతరాజతనయా! దేవాదిదేవుడు పర్వతశిఖరమున ననేకానేక వృక్షములచే బరివ్యాప్తమై యెల్ల ఋతువుల మహదానంద గుణములచే నొప్పియున్న యావృషశైలమున, స్వామి పుష్కరిణికి సమీపమున, రూపలావణ్యమూర్తియై నిత్య నూతన యౌవన లావణ్య మూర్తులగు శ్రీ భూదేవులతో వినోద విహారములొనరించుచున్నవాడు. అచటనే యో హైమావతీ! మనముద్దులకుమారుఁడు కార్తికేయుఁడును చైత్రమాసమున, శుభదినమ్మున భగవానుని దివ్య దర్శనముంబొంది మువ్వేళల భక్తితన్మయతనా భగవంతు నారాధించుచు దేవగంధర్వ కిన్నరాప్సరసలయాటలు, పాటలు, వాద్యమ్ములు నాలించుచు నాపర్వతోత్తమ భాగమ్మునఁగుహాంతరమ్మునఁ గుమారధారికయను నాపవిత్ర నిర్ఝరిణీతటమ్మున లక్ష్మీ మనోనాయకు భగవాను శ్రీనివాసు జపించుచు, దననెమలి వాహనము తోడంగూడి నియమ నిష్ఠల నానందమున నున్నవాఁడు.

భయంకరమును దుస్సహమునునగు నాఘోర బ్రహ్మహత్యాదోషము, వేంకటనగ శిఖరమును ననన్యభక్తింజూచినంతనే, నారాయణ మంత్రజపము చేతనే పటాపంచలై, తొలఁగినశించిపోయెను. మఱి కుమరుఁడచటనె యుండి నిత్యమును, శ్రీహరింగాంచుచు, సేవలొనరించుకోర్కిని మునింగియున్న వాఁడు, దేవసేవలు వీడి యాతఁడిటకు మఱలిరాఁ గోరిక నందకయున్నవాఁడు.

ఆటుపిమ్మట నోదేవీ! కొంత కాలము కడచిపోయెను. భగవంతుఁడా దివ్యనగ శిఖరమున మండి విడిచి రాకుంటకు గరుడుండు కడుచింతించి యీరత్న మండిత, కాంచనమయ, వృషాచలమును నేపెల్లగించికొని పోయి యట వైకుంఠంబున నుంతునని యోచించెను. ఆతని యాభావన నెఱింగిన దేవుండు చకితుండై చిఱునవ్వొలయు మోమునానాయైనతేయుం గాంచియిట్లనియెను. ఓమహాబలీ, పక్షిరాజా! నేనొక మంచిమాటంజెప్పెదనాలింపుము. మనమందఱమీ పర్వత శిఖరమ్ముననే సతతము వివాసముండుదము. ఈవునువరుదెంచి యీ పర్వత దక్షిణ శిఖరమున స్థిరనివాసము

గొనియుండుము; అంచు నాదిశేషుంగని, ఓయనంతా, ఆదిశేషా! నీవటగరుడుని నివాసమునకుం దిగువ శైలరూపముంబొంది యుండుము. అని తక్కుంగల తనవారలంగని, మీరెల్లరు నీపర్వతము నందంతట నిరవగునెడలం దావులొనరించికొని వెలుపుకొని యుండి నాకుంబ్రమోదముం గూర్చుఁడు. ఈ లోకహితమును గోరి, తద్రక్షణార్థమై, యేనిట నీకల్పాంతము దనుకవాసముండు వాఁడను అనెను.

దేవీ! భవానీ! వింటివిగదా దేవుదివ్యభరితము యుగయుగమ్ములనీ గిరివరము వివిధములగు, నొప్పగు పేరులొంది విలసిల్లుచున్నది. కృతయుగమ్మున నిదివృషాద్రి యనంబడుచుండ ద్రేతను గరుడాచలంబనియును అంజనాద్రియనియు, ద్వాపరమున శేషశైలమనియును బరఁగును. మఱికలియుగమున నిది, వేంకటనగం బన నొప్పును. "వేం "కారమిదియమృత బీజము." కట" మన నైశ్వర్యము. అమృతైశ్వర్యము లొసంగునది, మోక్షభాగ్యము నొసంగునది కావున నిది వేంకటశైలమనఁ బరగుచున్నది. మఱియు యుగ యుగముల మునితల్లజులు, మనుజవరులు నీనారాయణాద్రిని పెక్కులగు దివ్యనామములఁ బలుకుచు వినుతింతురు. ఓదేవీ! యట్లాదేవుండా గరుఁడాదులకుంజెప్పి పుత్తెంచిన రమణీమణి సిరితో కలుములచెలితో విహరించుచు నెల్లపుడువినోదించుచు, దేవమానవానుఁరాదులచేఁ బూజలందుచు నటస్వామి వుష్కరిణీతటమున నివాసమొనరించుచు భక్తులం దనియించుచునున్నవాఁడు. ఓహిమగిరితనయా! సుగుణాలయా! సర్వమంగళా! మనమును మనగుణములతోఁ బరివారముతో నా గిరివరమున కుంబోదము. పదపద మనము నచ్చట దేవసేనాపుళిందులతో వినోదించు చుండు కార్తికేయుని గుమారుని గాంచుచు ముదమున నివసింతము.

వృషభాసుర చరితము - వృషభాచల నామప్రాప్తి

తొల్లి వృషభుండను రక్కసుండు మిక్కిలియుంగ్రూరుడైఁ శేషశైలమున, దత్పరిసరప్రాంతమును నాక్రమించి యందలిమునులఁ దపోధనుల, జములఁ బలు విధముల నిడుమలు పెట్టసాగెను. వాఁడుపెట్టు బాధలు పడఁజాలక తాపసులా హృషీకేశు శ్రీనివాసుందరియం బోయి యా భక్తాభయప్రదాతను శరణుజొచ్చి సర్వంబువ కాదికారణుండగు సృష్టయు, విధాతయునగు వాదేవుఁబరిపరి తెఱఁగులఁ బ్రస్తుతు లొనరించిరి. వారికింబ్రసన్నుండై యాదేవదేవుండెదుట ప్రత్యక్షుండాయెను. ఆదేవుంగాంచి వారిట్లని మొఱలిడిరి. ఓ యక్షర పరబ్రహ్మస్వరూపా! భగవానుఁడా! మాకు వీవదిక్కు. వృషభుండను దుష్టదానవుండొక్కరుఁడు మమ్ములవెంతయు విక్కట్టులఁ బాల్పడుచు చున్నవాఁడు; ఏమియు మాతపములు పాగనీయఁడు, అతఁడు పెట్టవి హింపలేలేవు.

ఆకట్టడి దైత్యుని పాలనుండి మమ్ముల రక్షింపుము. మాకు వానివలన భయముంబాపుము. అవి దండములిడుచు నిలుచున్నవారికి శ్రీహరి యిట్టులనియెను.

ఓమని వరులారా! యాలింపుఁడు. మున్నీ వృషభుఁడు కడుబలవంతుఁడు నుద్దండుడునై, తుంబుర తీర్థంబునఁద్రికాలంబుల స్నానంబు లొనరించుచు, నధోముఖియు, భయంకర ముఖియునైన వృషసింహస్వరూపిణి యగు సాలగ్రామ శిఁ ననేక వత్సరంబులు నియమ భక్తిపూర్వకముగఁ బూజించెను. పూవులకుమారుగ నతడు తనతలనే నరికికొని పూజించెను. మఱల నాతనికాతల యెప్పటి యట్ల మెడపై మొలిచి నిలిచెను. ఇట్లు దినదిన మాతఁడు తనసిరసునే పూలుగఁజేసి యర్పించుచుండ నాతని పూజలకుమెచ్చి ప్రసన్నుండనై వానికెదుటం దోచితిని. వాడును నన్నుంగని ముదంబున దండప్రణామ మొనరించి మేనుమఱచి కొంతతడవునకుఁ దెలివొంది లేచినన్నుంగని యిట్లనెను. యాదిదేవా! కేశవా! జగన్నాదా! నాకేమియు స్వర్గమును వలదు, మోక్షమునువలదు. నేనేబ్రహ్మపదమును నాశించుటలేదు. కాని నేకోరునది యుద్ధభిక్షయ, నీతో రణమొనరించుటయె నాకోరిక. అదియ నాకు నీవొసంగుము. నేను వివిధావతార విభూతియు, వందు నీపరాక్రమమును వినియున్నవాఁడను. ఆతేజో విక్రమముల వేఁడు నాతోడి సమరమున సత్యమొనరింపుము. అనుచున్నవాని యా యుద్ధ దుర్మదమున కెంతయు నాకువవ్వు కలిగెను. అపుడు వానితో నేనిట్లంటిని. రాక్షసవరా! నీవాంఛితము నెఱవేఱఁగలదు. ముందుముందు నీయభీప్సితము సఫలము కాఁగలదు. దానికిందగు కాలము రాఁగలదు; అనియంతర్ధానమందితిని. విచారింపకుఁడు. వానికోరికియుం దీరును, మీకు సుఖమును నబ్బును. అనుచు నాయరిమర్దనుఁడు దామోదరుఁ డప్పుడె యావృషభదైతేయుని మీదికింబోయెను. కదన మొనరింప వైకుంఠుండు తనపైకి నెత్తి వచ్చుచున్న వాఁడవి యెఱింగి వృషనిశాచరుండును సన్నద్ధుఁడై వచ్చి వానినెదిర్చినిలిచెను. వృషాసురవాసుదేవుల కట ఘోరానీకము ప్రవర్తిల్లెను. అందా దనుజవైరి యే మొనర్చిన వది యా దానవుండును పొనరించును. వాని సమరాటోపము, రణకౌశలముం గనుచున్న త్రిదశులకును మిక్కుటమగు నబ్బుర మొదవెను. ఇంతయేల ! భగవంతుఁడె యాతని వ్యయముగ బాగుబాగని ప్రశంసించెను. ఆలమాభీలముకాగా నంబుజనాభుండా యాతుధానుంగనుంగొని, ఓయీ సురద్విషా! ఇదోచూడుము నాసౌరుష శక్తులు అనుచు ఖగేశ్వరుఁడు. వికటోత్కట భయంకర వికృత రూపుండై తోచెను. వానిపై విష్వక్సేనుఁడు, పుండరీకాక్షుండు వేయి బాహువులతో వెలుంగుల యాయుధముంబట్టి భీకరాకారుఁడై యవ్యయవిశ్వరూపమునఁ బ్రత్యక్ష మాయెను. అదిగను గొన్నయా క్రవ్యాదుడును, నావిష్ణు మాయవమకరించుచు, రాక్షసమాయను బ్రదర్శించుచు దానును గరుడారూఢుఁడుమ వేయిచేతుల వాడును నైవికటాట్టహాసమునఁబోరుసాగింపసాగెను. అదిగన్నది వొకసులును

వెవ్వరెవ్వరో యేర్పరింపంజాలక మోహమున మునింగిరి. ఆనక్తంచర మాయల నెల్ల విధముల నతిక్రమింపఁగల వాఁడయ్యు నాపసిడిపుట్టము తాలువు వాని బావురె బావురె యనుచుఁ బొగడెను. పిమ్మట నిట్లనెను. ఓయీ యమరారీ! ఇకనీవు లేవు. ఇదిగో వాచక్రధారల నీతలతాటి పండట్లు నేలరాల్చెదనన నావేయంచులవాలు ప్రభావము వెఱింగిన వాఁడగుట నప్పుడ యూరాత్రించరుఁడు నారాయణ దేవునకెదుట సాష్టాంగదండ ప్రణామంబొనర్చి లేచి పలుతెఱంగుల ప్రస్తుతు లొనరింపసాగెను.

ఓ చక్రపాణీ! చతుర్భుజా! సదయహృదయా నీమహిమ నెఱుంగ నెవరికేమి వశము? దేవదేవ! యదంతయుఁ దెలియునాకు. ఈ నాచేత నిన్నెఱుంగక యేమికాదు. తమచేతి చక్రాయుధమహిమయును నాకు దెలియును. చక్రతప్తులగు వారవశ్యము ముక్తి లాభముంబొందుదురు. తప్తచక్రముద్రల నందినవారు, అన చక్రముద్రాంకితులు మహారాజులై యవిరళకీర్తిలాభము నందుదురు. అట్టిచో సుదర్శన చక్రధారల హతుఁడనైననేను పొందునది మీలోకమే. వైకుంఠ సదన ప్రాప్తికంటెను నాకుం గావలసిన దేమి? ఆనుచునా దేవదేవుదివ్య పదములంటి యానందగద్గదభాషల నిట్లనియెను. ఓ దివ్య ప్రభావా! నాకీ యొక్కవరముం బ్రసాదింపుము. ఈ పర్వత రాజము నాపేరున విరాజిల్లుగాత మనుచుండ నాతనిందన చేతులందీసికొని నీయభిలాష యెట్లట్లు యగుగావుత మనెను. ఇంతలోనన కేశవప్రేరితమగు నా గుడునుకైదు వారక్క సీతల వటికి యునురులు బొపెను. అప్పటి నుండియు నాగిరి వృషభాచలమనియు వృషశైలమనియు నొప్పెను.

త్రేతను అంజనాద్రియను పేరుగల్గుట

అదియాలించిన రాజా శతానంద మునివరుంగాంచి గురువరా! యీ త్రేతా యుగమున నీధరాధరమునకు నంజనాద్రియను నామమెట్లుకలిగె? సెలవీయుండన గరుండిట్లని చెప్పందొడంగెను.

ఈ త్రేతను కేసరియను వానరశ్రేష్ఠుండొకఁడుండెను. ఆతని ధర్మపత్ని యంజనాదేవి. సుశీల సంపన్నయగు నాపతివ్రతాశిరోమణి యందమునకుం బెట్టినది పేరుగనుండెను. చిరకాలమయ్యు నాపుణ్యదంపతులకు సంతానము కలుగదాయెను. దావికైవారెంతయు వగను గుందుచుండిరి. బిడ్డలు లేక వెతనందుచున్న యాయము యొకదినంబున మతంగమున్యాశ్రమమున కుంబోయి, యామునితల్లజా పదముల కెఱఁగి తనదుఃఖమును గద్గదకంఠమున నివేదించెను. కమలవీరు గ్రక్కుచు, ఓ తపోధనా! సంతానవిహీననగు నాగతియేమి? అని విలపించు నంజనయందు మిగులఁ గనికరము కలవాఁడై మునివరుండిట్లనియెను. బిడ్డా! విచారింపకుము. ఈ భూతలమున,

పంపాసరోవరమునకు నేబదియోజనముల దూరమునఁ దూర్పుదెస నరసింహాశ్రమము కలదు. దానికిం దక్షిణపుదెసను నారాయణాచలము నందున స్వామి పుష్కరిణికి నుత్తరమున నొకకోసెడు దూరమునఁ బ్రఖ్యాతమగు నాకాశతీర్థంబుకలదు. ఓకళ్యాణీ యటకానందమున, సుఖముగఁబోయి యట, నాపుణ్యతీర్థంబునఁ బవిత్రజలముం దినదినము మజ్జనమొనరించుచు నియమ తపంబుల దేవునారాధింపుము ఆపుణ్యమున నీకు గుణాధికుఁడుఁ తేజోధికుఁడు, నగుకుమారుఁడు కలుగఁగలఁడు అనెను. ఇట్లు మతంగముని నుండి యనుమతింగొని బయలువెడలి యటనుండి పోయి, పతిదేవుని కడనుండి పెద్దల నుండి యంగీకారముం దీసికొని నారాయణగిరిం జేరెను. అటుస్వామి పుష్కరిణిని స్నానంబులొనరించి, యశ్వత్థ వృక్షరాజమునకుంబ్రదక్షిణ ప్రణామంబు లొనరించెను. పిమ్మట వరాహదేవుందర్శించి నమస్కృతు లొనరించి వరాహ తీర్థమున భావనజలంబులతానమాడి, ముందునకు సాగిపోయి యాకాశగంగను జేరియందున మజ్జనమొనరించి తపశ్చర్యకుంబూనెను. పతిదేవుని మునిచంద్రుల నెమ్మనమునొంచి యా మంత్రించి వ్రతమునకయి, భక్ష్యములువీడి, యుపవాసముంబూని, యాతరుణీమణి, బాహ్యభోగముమాని, శుచియై పవిత్రప్రదేశమునఁదనతనువును గాష్ఠమట్టుల విలిపి తపమునొనరింపంబూనెను. ఇట్లు కఠోరనియమంబులఁ దపశ్చర్యల నొకయేడు కడచెను. ఆకాలమున మహాబలుఁడు వాయుదేవు డామెయందునఁ గనికరమూని దివదివము మువిమాపున, ముని వేషమునంది తీయనిమంచి ఫలములందెచ్చి యామెకువిచ్చి పోవుచుండెను. ఒక దినమున నీశ్వరభగవానుడొక ఫలమునఁ దనతేజము వింపి యావాయువున కిచ్చెను. వాయువాఫలము నంజనాదేవికరముననిడి పుత్రవతివికమ్మని యాశీర్వదించి పోయెను. ఆమెయు నాకలింగొన్న దగుట నప్పుడేయాఫలమును భక్షించెను.పిదపనామె గర్భముందాల్చెను. వాయుదేవు ననుగ్రహమున, నాదేవువరమున నామె గర్భముందాల్చెనని తెలిసిన మునులును వేలుపులును నెంతయు ముదమందిరి. ఆ పిమ్మట నామె దశమ మాసాంతమున, నుత్తముఁడు తేజోవంతుఁడు నగు పుత్రుంగనెను. పవిత్రులగు మునివరులాబిడ్డనికి హనుమంతుండని నామకరణం బొనరించిరి. ఆవర్షతమున నంజనా తరుణీమణీ తపశ్చర్యలు నడిపి లోకోత్తరుఁడు దైవకార్యాచరణ దురంధురుఁడు నగు పుత్రునిం గన్నదగుట నాశైలమంజనాద్రియని లోక విఖ్యాతినందెను.

ఓం శ్రీ త్రివిక్రమాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ అచ్యుతాయ శ్రీ వేంకటేశాయ నమః

అగస్త్య ముని వరురాక - తపమాచరించుట

ఆకాలముననే భగవద్దర్శనమాకాంక్షించి యగస్త్యమునివరుండు మలయాచలమున నుండి తపసు నాచరించుచుండెను. అటకుఁబరమేష్ఠియేగి ఓమునివృషభా! యిటఁగాదు వేంకటగిరికింబోయి తపసునొనరింపుము. త్వరలోసిద్ధింబొందఁగలవు, అని పల్కి యంతర్ధానమందెను. అదివిన్నయామౌనియు వేంకటాద్రికింజేరి ఘోరమగు తపము వాచరింపసాగెను. పెద్దకాలమున కాతని కొకనా డశరీరవాణినుండిట్లు వినవచ్చెను. ఋషివరా! లెమ్ము, లెమ్ము. ఇటనీపావనాచలరాజమ్మున బలుదివ్య తీర్థమ్ములు కలవు. వాయం దెల్ల మునుకలిడుము. వాని పవిత్రతనీచే లోకప్రసిద్ధమగుగాక. ఉత్తమ విద్యాప్రాప్తియు, శాస్త్రాధ్యయనమును, దయా సత్యశౌచమ్ములును, బవిత్రచరితమును, ఎల్లరందున నన్నుంగని, వారిం దగుసేవలఁ దనియించుటయునే, భగవదారాధనము దయయే ధర్మము, అహింసయేయర్చనము. అవ్యాజ నిస్వార్థ పవిత్రసేవయే భక్తి; ఇద్ధియెఱుంగుము. ఇట్టి పవిత్ర నియమా చరణగలవారే బ్రాహ్మణులు. ద్విజోత్తములు. భక్తవరులు. మఱియొక్క విషయము ఎల్లమానవులకు నదియె యట్టిపవిత్రాచరణమె, మానవత. అట్టి మానవుల్లెరు నాకుంబ్రియతములె. వారును ద్విజత్వముంబొందిన వారెయగుదురు. ఈ వ్యర్థమగు శరీరక్లేశమేల? నాచెప్పి నటుల పొనరింపుము. ఆదియె వీకు పిద్దినిచ్చును. ముక్తినిచ్చును. అని వినవచ్చినపల్కులంతలో వాగిపోయెను. అదివిన్న మునితల్లజాఁడగస్త్యుడెంతయుఁ బ్రమోదమంది శిష్యులకెల్ల వాపల్కులు వినిపించి, వివరించి, తెలిపి, సేవాతత్పరులఁ గర్మణ్యుల నొనరించి వారితో గలసి యాయా తీర్థంబులెల్ల సేవించి వేంకటాద్రికిం బ్రదక్షిణంబు లొనరించి, దేవుననుమతి చొప్పున, బ్రజలదనియించుచు, దనియుచుఁదపోసిద్ధి నొందెను. దేవుని పలుకుంగొని, పవిత్రా చరణంబున, సద్భక్తిని నెల్లెడలం గలుగుదేవునింగని పావనులగువారు, గిరితలమునఁ బ్రదక్షిణము లొనరించుచుఁ దన్మధ్యమునఁబితామహుని, నీశానదిశను నీశ్వరుని దూర్పున నింద్రాది దేవతలను, నాగ్నేయమున నగ్నిభట్టారకుని, దక్షిణమున ఋషిమునులతో ధర్మదేవతను, నైరుతిదిశను సవరివారు నిర్ఋతిని, బశ్చిమమున రుద్రాదులను సపరివారులుగ దర్శింపఁగలరు. వాయువ్యోత్తర దిక్కుల ఋషిమువి యోగులయుఁ బావనులగు భగవద్భక్తులయు దర్శనము కాగలదు. అచటి యగస్త్యుని యువికిం దెలిపివ యోగులు, తపోధనులునగు, మునివరులు నటకుచేరివచ్చి యాదేవుం గొల్చి తృప్తినొంది తరించిరి. తరించుచునున్నవారు.

మాధవుఁడు వేంకటాద్రింజేరుట - పాపవిముక్తి

అత్తటి దైవయోగమునఁగొందఱొత్త రాహులగు రాజులు యాత్రార్థము బయలు దేరి వరాహగిరి ప్రాంతముంజేరిరి. అటనటఁ దిరుగుచుఁదిరుగుచు ఒకానొక భ్రష్టుడు అభాగ్యుడు అయిన మాధవుండును వారింగలిసెను. తనగత జీవితమున కెంతయు వగచుచుఁ జేయునదిలేక వారువిడిచిన యుచ్ఛిష్టములుగుడుచుచు వారితోడన పోయి పోయి యేపూర్వ కర్మపుణ్యముననో శేషగిరింజేరెను. ఆక్షత్రియవరులు కపిలతీర్థముంజేరి భక్తి శ్రద్ధల స్నానంబులొనరించి ముండన మొనరించికొని తీర్థస్నానములొనరించిరి. అదిగన్నవాని చేతము, తనపూర్వకర్మలం దలంచి తలంచి యనుతాపమున దగ్ధమగు చుండెను. అట్లు నంతప్త హృదయుఁడగు నామాధవుఁడును నట ముండన స్నానంబులొనరించికొనెను. స్నానపూతుఁడాయెను. ఆరాజులట శ్రద్ధాభక్తులతోఁ బార్వణపిండములనొనర్చి పితృదేవతల కర్పించి యానందించిరి. దీనుఁడు మాధవుఁడును తనగత జీవితమునకు వెతనందుచు, మఱల నట్టి పాపపు భావమునం, బాపపుజీవితమునం బడకుండఁ జేయుమని దేవుంబ్రార్థించుచు నట తానములాడి పితరులకుం బిండ దానములంజేయఁగోరెను. ఏమిచేయును, తనవద్దనేమియున్నది ? ఆయివను మట్టితోడనె పిండము లొనరించి పితృదేవతలకు శ్రద్ధతో నర్పించెను. పశ్చాత్తప్తుఁడగు వాతఁడా కర్మాచరణముచేతనే పాపముక్తుఁడాయెను. ఎవఁడు భక్తి పూర్వకముగ, పవిత్రమానసమున, నీతీర్థావగాహనమొనర్చి కొని, పితృశ్రాద్ధమును, పిండదానము నొవర్చునో వానికి, దప్పక ముక్తి కలుగును. ఈ పవిత్రపురుషోత్తమ పుణ్యక్షేత్రమహిమను నేమనిచెప్పునది తన కడచిన దుష్కృత్యమునకు, పాపపుచేతకు పరితప్తుడై మృత్తికా పిండదానము లొనర్చిన మాత్రముననే యావిప్రునిపితరులెల్లరును వాయాదిదేవు ; దామోదరు, కరుణమ్మక్తి పంపన్నులయిరి. తెలతెల్లవారుచుండఁగనే యాక్షత్రియ పంపము, పుత్రమిత్రులతో, బంధుపరివారముతో నాపవిత్ర పర్వతారోహణ మొవర్చిరి. వారితోడన యా మాధవవిప్రుఁడును పున్నెములమల నాశేషశైలమువెక్కెను. ఆకొండవెత్తమ్ముల వారెక్కడెక్కడికింబోయిన నాతఁడును నచ్చటచ్చటకుంబోయెను. ఎందెందువారు విల్చిన వాతండు వచ్చటచట వెల్లనాగెను. ఆపవిత్ర పుణ్యభూధరము నంటిన మాత్రమువవే, యనుతాపాగ్నితప్తుడైన యాపాపి పాఱునంటి యున్న పాపము లన్నియు గాలివి రావియాకులల్లలాడి నట్లు దడదడలాడిపోవుచున్నట్లాయెను. అగ్గిఁబడిన దూదిపింజమట్టు లమములు, వానినంటియున్నవి భస్మములై తొలఁగిపోయినవి. పాపవిముక్తుఁడగు వానికొక దివ్యతేజమావరించెను. ఆదిగన్న చెంతలవారెల్లరు వింతలంబడి మతిపోఁ వానిమోగిచూడసాగిరి. దేవతలును మహీధరమాహాత్మ్యమును, మహీపురు

వదృష్టమును బలుతెఱఁగులఁగని ప్రశంసించిరి. నిజమునకాతడు చేసిన పాపములు వానిదేహమునుండి వెలువడినంత వానిచే, నాపాపములచే నాకొండయెల్ల కంపుకొట్టిన దవచ్చును. కానియాపావన పర్వతోర్భవపుణ్యాగ్నులచే నవియెల్ల బుగ్గియైపోయినవి. కాకున్నవందుండుటయే యేరికిని వశము కాకుండెడిది. ఆహా! వీమా వవిత్ర ధరాధరమాహాత్మ్యము! ధన్యము, ధన్యము దానింగనఁ బిత్రచిత్ర విమానముల నెక్కి బ్రహ్మరుద్రేంద్రాది దేవతలు వచ్చి గగనతలమున నుండి కని యబ్బురమున ముక్కులపై వ్రేళ్లిడుకొనిరి. ఆజన్మిగట్టు భాగ్యమునకుం దలలూచి వానిపై పూలజల్లులు గురియించిరి.

పరమేష్ఠిరాక - మాధవు భావింజెప్పుట

ఆహా! ఏమీ శ్రీహరీ నీయనుకంప ఆనాఁడు పాపాత్ము నజామిళుఁజేపట్టి పాలించితివి. ఈనాడీయఘాత్ము మాధవునుద్ధరించితివి. అనుకొనుచు నాపరమేష్ఠి వేలకుందిగివచ్చి యక్కటిక మిక్కుటమగు నెడందతోఁ బాపవిముక్తుఁడగు నాబావని దరియన్వచ్చి యాదరమున నాతనితలఁదనచేయిడి యిట్లనియెను. ఓహోహో ధరామరవరా! ధన్యుఁడవు. నీవీపుష్కరిణిందానమాడిన మాత్రాననే పాపములెల్లఁ బాసి పవిత్రుఁడవైతివి. పొమ్ము. నిష్పాపుఁడవగు నీవు దయామయుఁడగు, వరాహదేవుం దర్శించినతులు నుతులు పానరింపుము. ఈకలుషిత దేహముంబాసిన పిమ్మట నీవు మహారాజుగఁ బుట్టి రాజ్యపాలనం బొనర్పంగలవు. తుండీరమండలమును బాలించుచున్న పాండవ వంశోద్భవుఁడగు మిత్రవర్మయను రాజు తన ధర్మపరిపాలనచే సుధర్ముఁడన నొప్పును. వానిపట్ట మహిషి మనోరమ పాండ్యరాజ దుహిత, ధర్మానురక్త, పవిత్ర ఆపుణ్యదంపతుల బిడ్డవై ఆకాశవర్మ (వియద్రాజు) వనునామముల నొప్పుచు వారాయణపురము రాజధానిగ, నిష్కంటకముగ, ధర్మయుక్తముగ రాజ్యపాలనముం జేయుము. జగన్మాతయే నీకుం బుత్రికాగలదు. జగన్నాథుడే నీకల్లుడు కాఁగలఁడు. ఆమోద నీవు వైకుంఠధామముం బొంది తరింతువు. అనుచుఁ జతురుఁడగు వాచతురాననుఁడు ఆయద్రిరాజమును, ఆ మాధవు నట్టివాని మహాపాపములనే వాశమొనరించినదగుట వేంకటాచలమను పేరంబిలిచెను. "వేం" అవ మహాపాపములను, "కట" అనదగ్ధమొనర్చునది యనిభావము. వేంకటాచలమన మహాపాములను దగ్ధమొర్చివేయు పర్వతరాజము అని భావము. అప్పటి నుండియు నిజమగు పరితప్త హృదయులగు వారి మహాపాపములనెల్ల భస్మమొనర్చునదై వేంకటాద్రియను పేర వర్ధిల్లప్రసిద్ధమై యుండెను. ప్రొద్దుప్రొద్దుటనే లేచి పవిత్రమగు మనమున నీ వేంకటాచల వామమును, వేంకటాద్రీశుని స్మరించునాతడు, గంగాది పవిత్ర తీర్థదర్శన స్నానముల,

సేతుదర్శనస్నానముల నొనర్చిన మహాపుణ్యము నందఁగలఁడు. అతఁడాదివ మంతయునేకాదు; భావిజీవితమంతయు నేవిధమగు పాపముల జోలికింబోక పావనముగఁ గడుపునుగాత. పాపములొనరించుచు వేంకటాద్రింజేరి పుష్కరిణిం మున్గుచుండిన పాపము పోవునని మాటిమాటికిం బాపము లాచరించువాడు. మోసగాడు దేవునే మోసగింపనెంచువాడు మహాపాపి వానిపాపములేమియు నశింపవు. ఇంకను ఇనుమడిముమ్మడి గాగలవు. కావున జీవితముం బావనముగ గడుపువావివే గతపాపములు తొలగును వానికి ముక్తి చేపడును. అనుచు పవిత్ర పరమకళ్యాణ దాయకేతిహాసమును దనతండ్రి గౌతమ మహర్షి తనకుం జెప్పెనని శతానందుఁడు జనక నరపాలునకు వివరించెను. అద్భుతము హర్షదాయకమునగు నీకథయంతయు నాలించి జనకమహారాజ వరుండెంతయుఁ బ్రసన్నచిత్తుఁడాయెను. తనగురువరు బురోహితు శతానందుని గనుంగొని మఱియు నిట్టులనియెను. ఓగురుదేవా ! విప్రవరా! మీయీ చెప్పిన యాఖ్యానమెంత విన్నను తనివి తీరుటయేలేదు. కావున నాకుమ వావేంకటాద్రీశునింగూర్చి యింపగుకతలు చెప్పంగోరెదను. అన్న జనకనరపాలువితో శతానందుఁడిట్టులు చెప్పసాగెను. ఓ రాజా నేను విన్నదాని వివరించి నీకుం దెలియఁ జెప్పెదము; మనసుంచి యాలింపుము. ఆనాడు ప్రాచీన కాలమున వామదేవమువి వరుఁడు యజ్ఞకాలమున నిమికుమారుఁడగు మిదికి జనక నరపాలునకుంజెప్పి వినిచివ యాకథవె యిప్పుడు మీకు వివరించి చెప్పెదనాలింపుడని రౌమహర్షనుడు శౌనకాదుల కిట్లనెను.

అగస్త్యాదులు పరదైవమును నారాయణదేవు నన్వేషించుట

ఒకప్పుడు మిధి నరపాలుఁడు విదేహుండని పిలువంబడు నాతడు మీపూర్వజుడు, జనక బిరుదభాసితుఁడు గంగానదీ తీరమున నశ్వమేధ మహాయాగముంబొనరించుచు వ్రత దీక్షితుఁడైయుండెను. వ్రతదీక్షితుఁడగు నారాజవరు కడకు మునివరులే తెంచివ వారింబూజించి, రాజు ప్రేమతన్మయుఁడై ప్రసన్నమతి వారితో నిట్లనియెను. ఓమహామ భావులారా! మీరందఱిటు వాయజ్ఞవాటికకు ననుగ్రహించివచ్చి నిజపాద తలమ్ములం బవిత్రమొవర్చితిరి. వేవెంతయు ధన్యుఁడనైతిని.వాజన్మము సఫలమాయెను. నాతపమ్ము ఫలించివది. ఇట్లను రాజవరు సౌమ్య వచనంబులకెంతయు నలరి మునివరులు ప్రసన్నులై యా రాతిరంతయు వటువె విలిచిపోయిరి. పరస్పర ప్రీతిసంభాషణముల నారేయిగడచెను. తెల్లవారెను. ప్రాతఃకాలీన సంధ్యాదికర్తవ్యముల నెల్లనెఱవేర్చికొని మునితల్లజులు రాజవరు యజ్ఞవాటికకు నేతెంచిరి. అట భూపతి చెంతనె వారువవిష్టులై పరస్పరము

శ్రీమన్నారాయణదేవు దివ్యగాధలంజెప్పికొనుచు నుండిరి. అంతలోనప్పుడె మహాతేజస్వి, ముని శ్రేష్ఠుండు మహర్షి వామదేవుండు భూమండల మెల్ల బరిభ్రమణంబొనరించుచు వచ్చటకు వచ్చి చేరెను. వేదపారగు నాబుషితల్లజు, నభ్యుత్థాన మొనరించి వారెల్లరుంగొనివచ్చి సుఖాసీనుంజేసి యిట్టులడిగిరి. ఓ విభూ! వామదేవా! మీరిప్పుడీ భూమండల మంతయుంజుట్టి వచ్చితిరి. కావున మేము మీనుండి శ్రీమన్నారాయణ భగవానుని శుభమయ గాధల నాలింపఁగోరుచున్నారము. దేవాది దేవుఁడు శ్రీనివాసుఁడు, జగత్పతి భగవానుఁడిప్పుడెచ్చట నివాసమొనరించి యున్నవాఁడు? వారియానివాస స్థావమెచ్చట? మహాత్ముండగు నీజనక భూపాలుని యభిలాషయు నిదియెఱుంగనె ప్రేమంజెప్పరే, యని వారడిగినంత వామదేవ తపోధనుఁడిట్టులు చెప్పందొడంగెను.

ద్విజవరులారా! ముని తల్లజులారా! ఇచటికి దక్షిణమున రెండు వందల యోజనముల దూరమునఁ బర్వతోత్తమ మొండు నారాయణ గిరియనవొప్పియున్నది. అందుననా వెంకటాచలమున దేవకిన్నర గంధర్వ సిద్ధులు తోగూడ మహర్షి వరులు వ్రతులైనివసించుచున్నవారు. నేను నాగిరివరమునకుంబోయి యుంటిమి. అటవే వగస్త్య నారద, పులహ, పులస్త్య, క్రతు, దక్షిణాంగిరస, జాబాల్యాది మహర్షివరుల యోగాభ్యాసానురక్తులగాంచి వారితో నిట్లంటిని. ఓ మహామభావులారా! మీరెల్లరీ కొండనెత్తమున నేలగుమిగూడి యున్న వారు? అన్న నాకు వారెవ్వరునింతయుఁ బ్రతివచనం బీయలేదు. కాని వారలందలి మహాయశస్వి యగస్త్యమునివరుఁడచ్చటి వారలయునికింగూర్చి యిట్టులు వచించెను.

మునులకు నారాయణాద్రిని దివ్యమూర్తి దర్శనము

దేవర్షి వర్యుఁడు శ్రీనారదమునివరుఁడు యోగి జనశ్రేష్ఠుండు గోదావరీనదీ తటమ్మున నుండి చిరకాలము తపంబొనర్చి యొనర్చి భగవంతు శ్రీనాదు దరిపెనముం బొందఁజాలని వాఁడై యటనుండి వైకుంఠమునకే యేగియు బరువచ్చటను గాంచవివాఁడై కడుంగడు నుద్విగ్నమానసుండై దుఃఖ పరితప్తుండై సనాతను బరమేష్ఠిం బ్రహ్మను గనఁ బోయెను. ఓపితామహా! సర్వాంతర్యామి, పరమాత్మ, భగవానుఁడెచ్చటికేగెను ? అన్న నారదు నాలించిన లోకపితామహుఁడు చాలసేవట్టెధ్యాననిమగ్నుఁడై యుండి, పిమ్మట వెదుటఁ జేతులు జోడించి నిలిచియున్న నారదమునివరుంగని యిట్టులనియెను.

ఓమహామునీ ! భూమండలమున నొక్కెడ నారాయణాచలమను పర్వతంబొండు కలదు. పురుషోత్తముండు భగవానుండట నారాయణాద్రివి లక్ష్మీయుతుండై విహరించుచు నున్నవాఁడు. ఆపర్వత శిఖరమ్మువందు భగవంతునకెంతయు నమరాగము. ఓయీ

నారదా! నీకాపర్వాత్మ్కబరమాత్మ్కగాంచఁ గోరికయేని యుచటికెపొమ్ము. ఇట్లు హిరణ్యగర్భుఁడు పరమేష్టి పలికినంత నారదుండచ్చటి నుండి కదలి యీ పర్వతమువకు వచ్చెను. వారిటకు వచ్చునపుడు మార్గమ్మున మేమును వారింగాంచి వారిననుగమించి యిటకు వచ్చితిమి. మాయెల్లరితో నారదమునివరు లీనగమునకుఁజేరికొనిరి. పిమ్మట దేవతలతో గూడిన వాఁడై సురజ్యేష్ఠుండు లోకేశుండు నలువయు నిచటికి వచ్చిచేరెను. తొలుదొల్త నానలుమొగంబుల వేలువు మాయెల్లరి తోడ నీపర్వత రాజమున దేవు నన్వేషించుచు బాగుగఁ దిరిగియునెందున నాపరంధాము నవ్యయుఁ బరముఁ గనుంగొనక పోయెను. అంతనాతఁడు నారదునితో, మాయెల్లరితోనిట్టులనియెను. ఓతపోధనులారా! యోగితల్లజులారా! ఇటువినుఁడు. ఈ యద్రితలమున నెల్లెడఁ దిరిగి తిరిగి, యెన్నెన్ని మునిజన పంసేవితములు, కొండవాగులు, చెరువులు, నదులు, నదములు, సరోవరములు వాపీకూపములు, బావులుజలాశయములు. గలవోవానియన్నింట మునుకలిడుచు, దేవుధ్యానించుచు నర్చింపుడు. పర్వతము నకుఁ బ్రదక్షిణము లొనరించుచుం దిరుగుఁడు భగవంతుని దరిపెనంబగు వంత దనుక మానక యిట నీకొండనే యుండి తిరిగి తిరిగి నెమకుఁడు అనుచు వచించి తమ్మిచూలి విధాత తన యనుగాములగు దేవతలతో నచ్చటవె యంతర్ధానమాయెను. అటు పిమ్మట నెల్లమునులు నాయవ్యక్తజన్మనకు బ్రహ్మకు నమస్కృతులొనరించి వృషభాచలవాసిని, పరబ్రహ్మను, భగవానుని, వాసుదేవుని, ధ్యానించుచు వారి దర్శించుకోర్కి ముమ్మరముకాగా నీకొండ పడమటి భాగమువఁ దిరిగి యట నుండి యుత్తరముదెసకు వచ్చిరి. అటనగస్త్యమని శ్రేష్ఠుండు, దేవాది దేవుని బరమాత్మను ధ్యానించుచు బమ్మపలుకులుతలడపునఁ గొనుచు మునితల్లజులతో, గలిపి తానును నిటు నటు నా కొండఁదిరుగాడసాగెను.

సూర్య సమాన తేజోవంతులు, జటామండలధారులు, జ్ఞాననిష్ఠులునగు నాయెల్ల ములతో నగస్త్యుఁడు కొండను వాయువ్యదిశకుంబోయెను. అటవారికొక యద్భుత దృశ్యము కానవచ్చెను. ఆట నొకయెడ శుద్ధస్ఫటికమణి యట్టుల స్వచ్ఛము శ్వేతమునై చూచుటకెంతయు నందము, మనోహరమునై నునుపై విశాలమగు నొక శిలాఫలక ముండెను. ఆశిలాఫలకముపై నొకయున్నత దీర్ఘకాయుడు తన మహదున్నతకాయమున రెండవ పర్వతమట్టు లొప్పియున్నవాఁడు. దీర్ఘభుజములు విశాల నేత్రములు, మహాదంష్ట్రలు, పానువుకలవాఁడై రక్తమాల్యాంబరములు దాల్చిన, రక్తచందన మలదికొనిన, రత్నములు పొదిగిన, యొట్టిని ప్రకాశవంతములగు కుండలములు దాల్చిన చంద్రువట్టి స్వచ్ఛమై స్నిగ్ధమగు బంగరుమయమగు ననేకానేక రత్నములు కూర్చిన యత్యంత సుందరమగు, కాంతివంతమగు, కిరీటమును దాల్చిన యొకపురుషమూర్తి యుండెను.

విశాలకాయుఁడును, మహాపరాక్రమియునై, ఆజానులంబిత దీర్ఘభుజములుగల యాపురుషుని వద్దకు, జేరి మునులెల్లరు నెంతయుఁ జకితులై మాటిమాటికా పురుషునె కాంచసాగిరి. సూర్యునట్టి తేజోమయు నాతనింగాంచి ప్రణమిల్లి యగస్త్యముని యిట్టులనియెను. ఓ పరాక్రమా! ప్రియదర్శనా! మీరెవరు? ఎవ్వారివారు? ఈయది మాకెల్లరకు నున్నదున్నట్టుగ; నిక్కముగ వచింపుఁడు. వినుటకింపగునిట్టి తీయని వలుకులు పలుకుచున్నమని నాలించియు నాపురుషుఁ డగస్త్యమునికి నించుకయుఁ బ్రత్యుత్తరమీయలేదు. మాటి మాటికి వినతులు, వినుతులు పొనరించుచు నిలిచియున్న యగస్త్య నట్టె యామూర్తికాంచ సాగెను. మఱియు మహాత్ములగు నామునులెల్లరుం దన్నుఁ జూచుచుండగనే యామహాతేజస్వంతుఁడగు నా పురుషుఁడట్టె యంతర్హితు డాయెను. అదియొక వింతయగు విషయముగఁదోచెను. సాక్షాన్నారాయణ పర్వతరాజమే యట్టులు మహదద్భుత దివ్య శరీరమును దాల్చితోచెను. ఆదేవుడు నారాయణు దివ్యమూర్తియే.

ఆంతనామునులెల్లరు నాశ్చర్యోత్ఫుల్ల లోచనులై యిట్లుపలుక సాగిరి. ఆహా! మనమెట్టివింతల వింతయగు దృశ్యముంగాంచఁ గంటిమి. అజ్జారే ! సూర్యునట్టి తేజోవంతమగు, నాశ్చర్యమయమగు, రూపమును జూపించి మనలనెల్లర మాయామోహితులుగ నొనరించి, మనచూచుచుండగనే యింతలో నాతఁడంతర్ధానుఁడై పోయెనే. ఇట్టులనికొనుచు నామునులెల్లరు నద్భుతమూర్తియుఁ దేజస్వియునగుఁ దోచిన భగవానునకుఁ బ్రణామంబులొనరించి యొనరించి మఱల నాయద్రిని చరియింపసాగిరి. ద్విజశ్రేష్ఠుండు మహాత్ముండు నగు నగస్త్యముని తల్లజాతోఁగూడి యాయోగివరులెల్లరు నవినాశిని దేవాదిదేవుని పరమాత్మను జూచునాకాంక్షను ఆతావును విడిచియట నుండి యంతంతలోనా నారాయణాద్రిని విశాలమగు విమలమగు నుత్తర ప్రాంతమునకు సాగిపోయిరి.

మునివరులతో మహాత్ముండగస్త్యుండాపర్వతోత్తర భాగమునఁజరించుచు వింత వింత సుందర దృశ్యములు పెక్కులు గాంచెను. అందంతట పెద్ద పెద్ద విశాలోన్నతములగు నేరేడుచెట్లు నిండి యుండి ముదమును గూర్చుచుండెను. అందాయాయెడల పాపములెల్ల వినాశమొనరించు స్వచ్ఛ పవిత్రజల ప్రపూర్ణంబులు పెక్కులు పుణ్యనదులు కానంబడెను. మునులతోఁ గూడి యగస్త్యముఁవిధ్యు డెల్ల కార్యములు నివర్తించుకొని మనంబున నారాయణు వాసుదేవుభగవాను నాదివురుషు పురుషోత్తము. హరింధ్యానించుచు సుస్థిరమానసమ్మున నావదుల స్నానములొనరించి ముదమందెను. వారెల్లరట్లు తానములొనరించి, భగవంతువేదమంచి పూజించిరి. భగవంతుంగాంచు నుత్కంఠతో నామునితల్లజాలెల్లరు నాపర్వతమువం దంతట బాగుగ

దిరుగుచుఁ బలుతెఱంగులగు పెక్కులు ఫలపుష్పభరితములగు చెట్లుతో, లతలతో మేఘములట్టుల, కొండలట్టుల శోభిల్లుచున్నట్టియు, చూచిన మాత్రన శుభములొనఁగూర్చు నట్టియు వృక్షాదులతో నొప్పు నాపర్వతోత్తర భాగము, నతసుందరమును, సమ్మోదమ్మునఁ గాంచిరి. అందొక యెడమృగపక్షివ్యాళాది ప్రాణులతో నలరుచున్న ప్రదేశమున, సుఖ స్పర్శంబుల, పరిమెళంబులఁ బ్రమోదముంగూర్చు పిల్లతెమ్మెరల నొప్పు నాసుందర తలమ్మున విరిసిన పద్మాది పుష్పములనొప్పి, పూవులతేనెంద్రావుచుఁబాడుచు నీపూవున కాపూవున కెగురు గండుతుమ్మెదలు, నలుదెసలఁజెట్లపైనుండి కూయు తీయతీయని కూకూ, కొకో, నినదమ్ముల పాడు కోయెలలు ముదములగూర్చు చుండెను. అందందు నెమళ్లు పురులువిప్పి మించిన యానందమునఁ గీంకారము లొనరించుచు నాడుచుండెను. మట్టి, జువ్వి, రావి, మారేడు, నేరేడు, మావి, పనస, రేగు, మాదిఫలము, మొదలగు, కొమ్మల రెమ్మల రొదసినలమిన పండ్ల చెట్లు, కుటజ, కోవిదార, కురవకీ, గోరంటమున్నగు పూలచెట్లు, మల్లి మరువకము, జాజి, జాపత్రి, మాలతి మున్నగు పూలమొక్కలు, తీవెలు మొదలగువానిచే నెంతయు నందమై కనుల విందగు నాపర్వతోత్తర భాగముంగాంచి వారెంతయు ముదమందిరి.

అగస్త్యాదులు సనత్కుమారాదులంగాంచుట

మునివరులతో నగస్త్యమహర్షియట నాపర్వతో పరిభాగమున, దేవుంగను గొను కోర్కియతిశయింప నటునిటు,దిరుగుచు సుగంధితనేర్వాది ధాతువులతో, సుందర ప్రకాశిత మణిసంతతులతో నొప్పులుకులుకు నొకయెడ వికసిత సుందర పుష్పములనొప్పు, పద్మలతలతో వివిధానేక పుష్పముల శోభిల్లు, కలువలు మొదలగు తీవెలతో సుగంధితనిర్మల జలముల నిండి, కనువిందొనరించు, సుందరరాజహంసాది జలవిహంగము కుల విహారములతో, కలకూజితములతో ముదమును గూరుచు, నొకతామరకొలకుమ గనుంగొనెను. అద్దానింగన్న యగస్త్యతపోధనుఁడు హర్షాతిరేకమ్మునఁ దోడితాపసులతో నిట్టులనియెను. ఓసోదరమునివరులారా! మనమీసరమ్మున ముదమ్మున మునుకలిడి తూరూపుదెస కొండకుంబోదము. ఈ శుద్ధపావన పద్మాకరము తనయందువ స్నానంబులొనరించు వారి పాపంబులనెల్లఁగడిగివైచి, యెల్లదుఃఖములు దూరమొనర్చును. సకల పుణ్య తీర్థముల స్నానపుణ్య ఫలము నొసంగును. కావుననే యిది పాపనాశనియని పేరంది వెలయుచున్నది. అనినంత నా మునులెల్లరు నందున మునుకలిడి భగవంతు మవంబువం దిరముగ నుంచికొని తలపోయుచు హృషీకేశు, సనాతను, వాసుదేవు, పూజించి తవిపి యందందుఁ జరించుచుఁ దన్మయులు కాసాగిరి. తిరుగుచుఁదిరుగుచు నట వారాపావనాశివీ తామరకొలకున కుత్తరతటమునకేగిరి. అట సిద్ధచితులై

వమోన్నతాసనంబుల నుపవిష్ములై దక్షిణముఖులై కడుంగడు భక్తిని కనులు మూసికొని భగవంతునందు మనస్సును లగ్నమొనరించి తపంబొనరించుచున్న మహాతేజస్వి వవత్క్రమారుని, దేజోవంతులు, తపోధనులు, యోగపారగులునగు మునులతోఁ గాంచి యగస్త్యాదులెంతయు నానందంబంది వారిందరిసిరి. అట్టులు దరిసిన మునులు, వగస్త్యంగని వారెల్లరును ముదమున సత్కరించి పూజించిరి. వారలచే నెల్ల విధముల వత్కృతుండై యగస్త్యుండు వారలతోఁదీయని మృదువచనముల నిట్టులనియెను. మహాత్ములారా! మీరిచ్చటనేమేని వింతలు గంటిరా? ఇచ్చట నెందేని యెవ్వండేని మహాపురుషుండు పురుషోత్తముండు వసించుచున్న వాడే? మీరెల్లరెవ్వరిం గూర్చి, ధ్యానంబొనరించుచున్నవారు? మీరిచ్చటికెందుకే తించియున్నవారలు? మేమీ విషయములెల్ల విని తెలియంగోరుచున్నారము. దయయుంచి మాకుఁదెలియజెప్పుడు. ఆవి శుద్ధాత్ముండగస్త్యుండడిగిన యంత యోగిరాజు సనత్క్రమారుండిట్లు చెప్పందొడఁగెను.

యోగిసత్తములారా! మునివరులారా! యీగిరివరమ్మున సర్వాత్ముండు, వర్వాంతర్యామి, భగవంతుండు శ్రీవిష్ణు పరమాత్ముండు నెలవుకొనియున్నవాఁడు. ఓతపోధనులారా? పురుషోత్తముండా తఁడొక్కండె చింతనీయుఁడు. ఆయచింత్య విధాత, నవినాశిని పరమాత్మనే మేమనన్యమతి మదినిడి ధ్యానించుచున్నవారము. ఆజగన్నాథు, జనార్దను గాకమఱి యెవ్వని మేము తలంపుగొనము. ఓధన్యపురుషులారా! ఆబ్రహ్మభూతు సనాతను పురుషోత్తము పరమాత్ము, ఆసర్వలోకేశ్వరు, సర్వరక్షకు హరిని, విష్ణు, దేవపూజ్యు మీరలును త్వరలోనె దర్శింపంగలరు. భగవంతుని దర్శన మింతకుమున్నొకమారు మేమును బొందఁగలిగితిమి. ఓ మహామునులారా! పుణ్య ప్రదాయిని యగు నీపవిత్ర వేంకటాద్రియందుఁ బురాకాలము నుండియుఁ దూరపు దెవనొక వింతల వింతయగు దృశ్యమొండుకలదు. అద్దాని వింతవరకు వెవ్వరుమ గనఁ గలిగినదిలేదు. ఓమునిపుంగవులారా ! యీదివ్య పర్వతమునందలి యాశ్చర్యకరమగు వాదృశ్యముంజెప్పెద మాలింపుడు. ఈశైలరాజమున దేవాదిదేవు సర్వాంతరాత్మగను కోర్కిని దేవవరులతో నమరనాథుఁడు శచీపతి యింద్రుఁడు నివసించుచున్నవాఁడు. మీరును త్వరలోనె యామఘవుంగాంచఁగలరు. అగస్త్యమునివరా ! యామునితల్లజాలతో మీరాతూరుపు దెసకుంజనుడు. అనియంతలోననే తేజోవంతులగు వాపనత్కుమారాది మునులెల్ల రంతర్హితులైరి. వారలట్టులు కనుమరుగై కవరాక పోవుట వారలకెంతయు వింతకొలిపెను. అట్టులా యోగధనులు మహాత్ములంతర్ధానమైన పిమ్మట, వగస్త్యేశ్వరుఁడును నున్న మునివరులుమ నెల్లరటు తూరుపుదిక్కున కేగి యొక వింతల నిలయ మాననినగాంచి. ఆతూరుపు దెవఁబెద్దపెద్ద విశాలమగు దీర్ఘాన్నతములగు

కొమ్మలతో, రెమ్మలతోఁ బూవులఁ బండ్లనిండి యొకమహావృక్ష మీపర్వతోవరి భాగమంతయు నీడలఁగప్పి వ్యాపించియుండెను. ఆచెట్టుమొదట నాదిత్య సమాధిక తేజోవంతులు మహాత్ములు, సప్తర్షులు భగవంతునందుననె మనంబు లుంచి స్థిరమతిం గూర్చుండి యుండిరి. వారిం గాంచినంత నగస్త్యుండును తోడితాపసులతో వారిచెంగటికిం బోయెను. మునులతోఁగూడి వచ్చిన, నంయముల, మౌనులనెల్ల శ్రేష్టుండగు నగస్త్యుంగాంచి ప్రేమ వివశులైన యాయేడ్వురు తాపసులు లేచి యుచిత సత్కారముల నాదరించి పూజించిరి. పిమ్మట నాతేజస్వి యగస్త్యుండా మునివరులకు నమస్కరించి, నమ్రతతో నర్దవంతములు, మృదువులునగు పలుకుల నిట్టులనియెను. ఓతపోధనులారా! మీరీ దివ్యోత్తమ పర్వతమున కేమి కారణమున నేతెంచినారు?ఓ ముని శ్రేష్ఠులారా! మీకుం ధ్యానమున నున్న యాదేవశ్రేష్ఠుండెవ్వరు? ఎంతయుం గోర్కి నిక్కముం దెలియఁగోరి యడుగుచున్న నాకుం దగురీతి నుత్తరమిండు. ఈ విషయము నెఱుంగ వేనెంతయుం గోరిక పడుచు మిమ్ములనడుగుచున్నాను. ఆగస్త్యుండిట్టులడిగి నంత నాసప్తర్షులతనితో మంచిది; మేమిదే వంచించుచున్నారము. ఆలింపుడు, అనియిట్టు చెప్పసాగిరి.

ఓ బ్రహ్మ ! విశాలనేత్రు, దేవదేవు, జనార్దను, జగద్రక్షకు, లోకేశ్వరు, నారాయణు భగవంతు దర్శింప వచ్చితిమి. ఆ సర్వాంతర్యామి పురుషోత్తముఁడే మాకు ధ్యేయము. ఆజగత్పతి హృషీకేశుఁడు గాక మరెవ్వరు మాకు ధ్యేయులులేరు. చరాచరముల కెల్ల నేలికయగు, వరదాయకు, బూజ్యు నచ్యుతుఁ గృష్ణభగవానునే మేము ధ్యానించుచున్నారము. ఓ మునివరులారా! మీరును నాకమల నేత్రుఁబరమాత్మను దర్శింపఁగలరు. ఈ సింహగిరియందు మీరు తూరువుదెనఁగఁ బొండు అనిమహర్షులు పలికివంత వగస్త్యముఁయు, పహచరులును వారెల్లరియనుమతింబొంది, జగదాదికర్తను, భగవంతుని మవంబున నవన్యభక్తిం దలపోయుచు నటనుండి బయలువెడలిరి. మనంబున నాటి పితామహు పలుకులు స్మరణకుందెచ్చికొనుచు నప్పుడె వారాపర్వతంపు తూరుపుదెసకుం బయనమై పోయిరి. అదృష్టపూర్వంబగు నాపర్వతోత్తర భాగంబును జూచి యట దేవుంగనఁ జూలక వారా దేవుందర్శింప నెంతయునుబలాటపడుచుఁ దూరపు దిక్కునకుంబోయిరి.

అగస్త్యుడు లింద్రుంగాంచుట

సూర్యునట్టులు, వెలుగులు చిమ్మ, తోడిమునివరులతో నగస్త్యుండు నారాయణాద్రిని బూర్వదిశను జేరెను. అందుఁదిరుగుచుఁ బర్వత శిఖరములట్లున్నత విశాలములగు పుష్పవలభరితములగు వృక్షములను, మదమత్తవారణములను,

భయంకరముగ గర్జించుచున్న సింహాది మృగములను, ఇచ్ఛావిహారముల వినోదించుచున్న పెక్కుర గుహ్యక, కిన్నరగం ర్వ యక్షాదులను నొప్పియున్న దానింగనుచు నుత్సాహో దారమతులై యాతపస్యులటం జరింపసాగిరి. అట్టులందందుందిరుగుచు నొకచో బాతాళబిలమట్టులు కనువారికి వెఱపుం బుట్టించు, వింతనుగొలుపు నొక మహా బిలమును వారుగాంచిరి. దానింగన్న వారికే మనమ్ములు విమోహితమ్ములాయెనన్న సామాన్య జనులమాట వేఱెచెప్పుటేల? వారు దానిందరిసిరి. దానింగని యగస్త్యుం డిట్టులనియెను. అయ్యారే! యీగిరిరాజ ముంజూచు కోర్కిని వచ్చిన జనులిటకుంజేరి దీనిం గాంచిరేని విభ్రాంతిం దీనంగూలి పోఁగలరు గదా! మృత్యుముఖమట్టి యీబిలమిట నెంత మాత్రముండరాదు. దీని నిటలేకుండ పొనర్చుటయే మన విధియని యాతపోధనుం డటు నిలిచి కనులు మొగిచి, ధ్యానంబొనర్చినయంత నామునివరు మహాత్మ్యము కతమున నత్యంత మద్భుతముంగొలుపుచు నాబిలమంతర్హిత మాయెను. అట్లాబిలము తొలఁగి పోయిన పిమ్మట నా మునివరుఁ డగస్త్యుఁడు తనవారితో నటన మహాపుణ్యదాయకమగు వెంకటాద్రిని వినోదవిహారమొనరింప సాగెను. అక్కడ నటవారొక మహాపాలవృక్షమును మున్నెన్నఁడెవ్వరుఁ గాననట్టిదాని నత్యంతము నద్భుతము గొలుపు ఫలపుష్పభరితములగు పెక్కులున్నతదీర్ఘ విశాలశాఖల నొప్పుదానింగాంచిరి. అద్దానిం గాంచిన వారికెంతయు వింతయాయెను. వారద్దాని చెంగటకుంబోయిరి. అటఁజేరినవారు పాలవృక్షశాఖలట్టి దీర్ఘభుజముల నొప్పువానిననేకానేక రత్నజటిత సువర్ణకిరీటముం దాల్చినవాని వైడూర్యాది మణులచే, రత్నకుండలములచే కటక కేయూరాదులచే నలంకృతుఁడగువాని, జేతవజ్రాయుధముంబట్టిన వాని, విశాలనేత్రు, రెండవ నారాయణునట్టులు వెలుగుచున్నవాని, దివ్యాంబరధారి నింద్రు, శచీపతిని, సూర్యయమాగ్ని వసుకుమారాశ్వినీ కుబేర,వరుణ, గంధర్వ, కిన్నరాది దేవతలచే సేవితుఁడగు వానింగాంచిరి. కాంచినంత మహాతేజస్వి యగస్త్యమునివరుం డాతని చెంగటకుం జనెను. మువివరులెల్లరితో గూడి యాతేజోనిధి యగస్త్యుఁడు త్రిలోకనాథు దేవాధిపు నింద్రువి యధోచితముగఁ బూజించెను. దేవతలును బురుహూతుండును వచ్చిన మునితల్లజాల కెల్లరకు యధోచితపూజలు, సత్కారములు కావించిరి. మహాత్ముఁడగు నగస్త్యునితోఁగూడ వారెల్లరుమ ముఖోప విష్టులైరి. పిమ్మట విస్మితచేతసుండగు నగస్త్యుఁడు మోమునఁ జిఱునవ్వులొలయ వింద్రాది దేవతలంగాంచియిట్టులనెను. ఓదేవవరులారా! మీరలిచ్చటికెందులకేతెంచి యున్నవారు? ఇటమీరెవ్వనిం ధ్యానించుచున్న వారు ? ఈ పుణ్యమయ శైలరాజమున వేమేవి వింతల, దృశ్యముల మీరుగను గొన్నవారె ? ఓయమరశ్రేష్ఠులారా ! మీరంతయు మున్నదున్నట్టుగ మాకుంజెప్పి వినిపింపంగోరెదము. మాకదియెంతయు వినఁ గుతూహలమగుచున్నది. తపోధనుఁడు యోగివరుఁ డగస్త్యుడిట్టు లడిగినంత విన్నదేవత, లమరారు, లాతనికిట్టులు

పలికిరి. ఓమువివరా ! మేమందఱి మొకటిగఁ గూడి కమలనేత్రు నారాయణు, హృషీకేశు, శంఖచక్రగదాధరు, శార్ఙ్గ పాణివి భక్తజనార్తిహరు, పద్మపత్రనిభేక్షణు, బ్రహ్మతత్వ మిష్ణు దేవు సనాతను గనుగొను కొర్కినిచ్చటికీ యున్నత సింహాశైలమునకు వరుగుదెంచి నారము. ఓబ్రాహ్మణవరా! దానికైయే మేము దేవాధిదేవు భగవాను నజరామరు మహాపరాక్రము, మహౌజసు, సృష్టి స్థితి సంహారకారకు లోకేసు, సుస్థిరమతి స్మరించు చున్నారము, ప్రార్థించుచున్నారము. ఓ యోగివరులారా ! మేమా పనాతను భగవానువే ధ్యానించుచున్నారము. అట్టివాఁడు మరొండులేడు, కనరాఁడు. ఓమహాభాగా ఈ పర్వతమునకు దక్షణ భాగమున వింతల వింతనొక్కటి మేముకాంచివారము.

మునులకు శంకరభగవానుని దర్శనము

సర్వాత్ముఁడు పినాకపాణి, సర్వశక్తి మానుఁడు, మహేశ్వరుఁడు, హరుఁడు, భగవానుఁడీశుఁడు తనప్రమధగణములచే, భూతములచే, కిన్నరోరగరాక్షసాదులచే సంసేవితుండగుచు నీగిరినట దక్షిణతలమున వసించుచున్నవాఁడు. మీరచ్చటకింబోయి భువనేశ్వరుదేవేశు మృత్యుంజయుంగాంచఁ గలారలు. అటమీరు మహర్షిని దూర్వాసుని నందికేశ్వరుని, గనుంగొనంగలరు. ఓమహామునివరులారా! భగవంతు నాదిశంకరు వనుచరులింకను నెందఱెందరు గలరందఱినిమీరటఁ జూడఁగలరు. మహేశ్వరుండు పశుపతి, హరుండు నెలవుకొనియున్న యీపర్వశుభప్రదంబగు వెలవులకు మీరెల్లరిప్పుడె యిటనుండి దయచేయుఁడు ఆలసింపకేగుఁడు.

ఆనిర్జరవరులెల్ల రిట్లు వచించినంత నగస్త్యాదులును, వారెల్లరిమండి, యనుమతింగొని, యాభూధరపూర్వభాగమును పరిక్రమించి దక్షిణపు దిక్కువకు పాగిపోయిరి. దక్షిణంపుదెసను దరియుచున్న వారాగ్నేయమునందుఁ దమకాంతుల దశదిశలు ప్రకాశింపఁ జేయుచున్న యొకేతీరగు వస్త్రభూషణ మాలాదుల ధరించి కూరుచున్న యొకే రూపున నలరుచు, స్వయంప్రకాశులై, చూచుటకతిసుందరులై శంఖచక్రగదా శార్ఙశక్తి హల నందాద్యాయుధములు దాల్చి సంశోభితులగు వారింగట కేయూరాద్యాభరణ సంశోభితులఁగాంచిరి. అట్టులకస్మాత్తుగ వారింగాంచిన యామునులు వింతంబొందిన మనమ్ముల వారిదరికిం బోయి యానందోత్సాహములు ముప్పిరిగొన వారికి నమస్కృతు లొనరించిరి. నమస్కరించి యంజలించి స్తుతు లొనరించి ప్రదక్షిణము లొనరించి విస్మితోత్ఫుల్ల హృదయులయి యాదిదేవు జగన్నాథు మహాదేవు దర్శించు కోరిక నటనుండి ముందునకు సాగిరి. అట్టులు దేవగణ పూజితము పావనమునగు వాగిరితలమున సంచరించుచు మునివరులతో నగస్త్య మహర్షివర్యుండు దక్షిణ దిశకుంజేరెను.

అందు ననేకానేక వృక్షములు పూలతోఁ బండ్లతోఁ బెద్దవగుకొమ్మలతో, రెమ్మలతో వాకుల,జిగుళ్ల నీడలఁ గొండనంతనుగప్పి మనసునకు మోదముంగూర్చుచుండెను. పరిమెళములు చిమ్ము విఱిసిన పూలతోఁ జెంతఁజెట్టుల నెక్కియలమియున్న తీగెలు, వాపూవుల తావులుకొని, బరువెక్కి మెలమెల్లనఁదిరుగాడు పిల్లతెమ్మెరలు మనసునకు వాడలికిముదమును, సుఖమును, గూర్చుచుండెను. సుందరములు, విశాలములునగు, రాతిపలకలు, నందందవ్వానిని సుఖాసనమ్ములుగఁ జేసికొని, శాంతసుస్థిరత మనమ్ముల యోగయుక్తి నొప్పు తాపసులు తపంబులొనరించికొనుచుండిరి. ఆయా యెడలఁదమతమ సహజవైరములుగూడమఱచి విచ్చలవిడిందిరుగాడు జంతు సంతతులు కనువిం దొనరించు చుండెను. కొండయందందుఁ బరిశుభ్ర పావన జలమ్ములం బాఱు సెలయేళ్లు, తామరలు మొదలగు బాగుగవికసించిన పూవుల. హంసాది పక్షుల కలకూజితముల వొప్పులుకులుకు - కొలంకు లెడందలకుఁగడింది ముదంబుం గూర్చుచుండెను. చిలుకలపలుకులతోఁ గోకిలల కుహూకుహులతోఁ బురులు విప్పి యాడు నెమళ్ల కేకారములతో నాయద్రి యానందాల యందాల నిలయముగ నొప్పుచుండెను.

అందందు గంధర్వకిన్నర దంపతులు నాటలపాటల నొడలు మఱచిదేవునతులు నుతులు పొనరించుచుఁ దనివినందక యుండిరి. అటుఁ దిరుగాడుచున్న యా మువివరు లందున నొక యెడ ఁబత్రపల్లవ పుష్పఫలములతో నిండి విశాలోన్నతములగు శాఖోపశాఖల వింతల వింతఁగొలుపు, నింతదనుకనెవ్వరుంగాంచి యుండని యొకమహావృక్షముం గనుంగొనిరి. కాంచినవారెల్లరాచెట్టునంతలో ననే సమీపించియచ్చటి యాదృశ్యముంగని కడుంగడు నబ్బురము నానందమునొంది తన్మయులైరి. వారియాయానందమునకు హద్దులే కనరాక యుండెను. వారలట వావృక్షతలమునఁ బెద్దజడలముడిందాల్చిన తలమ గంగను, గంగ ప్రక్కమ జంద్రరేఖను ధరించిన, వుట్టెదాలువుం, కంఠేకాలు, మాహేశ్వరుంగాంచిరి. ఆ దేవుండాచెట్టు క్రిందనుత్తరమునకు మోముంచి కూరుచుండి యుండెను. సూర్యసమానమగు నాతని తనుకాంతులు దిశలలమి వెలుగు చుండెను. విశాలోన్నతోరస్థలంబున నస్తిమాలలుదాల్చి, సూర్యచంద్రుల నగ్నిని లోఁబట్టి యుంచికొనిన మూఁడు కన్నుల నొప్పు నాసౌమ్య దివ్య మూర్తింగాంచినవారెంతయుందవిసి, దేవునకు మ్రొక్కులందించుచు వినుతులొనరింపసాగిరి. నలువైపుల పరాక్రమ విరాజితులు, నందీశ్వరాదులు, బ్రమధులుం బలిసికొలిచియుండిరి. తిరమగుమతిం దేవుఁడికొని. కన్నులాదేవునందేనిలిపి సర్వంబుననీశు, వీశువం దఖిలంబుం గాంచుచు సర్వంబువఁ దన్మదనయందున సర్వేశునెఱింగియచటవె యున్న దూర్వామంగవి వారెంతయుఁ దన్మయులైరి.

ఆ॥ కాలకంఠయీశ, గౌరీమనోహరా ॥
మూడుకన్నులయ్య మ్రొక్కులివిగొ.
ఈశ, శంకర, హర యేటితాలుప శంభు
వినతులందికొనుము విశ్వనాధ.

ఆ॥ పశుపతి, మృడశూలి ఫాలలోచన శర్వ
ప్రణతులంది కొనుము ప్రమథ నాథ
వేల్పులకును వేల్ప వెలిమల వేలుప
మిత్తిగొంగ ప్రణతులిత్తుమివిగొ.

అనుచు సాష్టాంగ నమస్కారములొనర్చిలేచియంజలించి ప్రసన్నుండవగు మనుచుఁగోరి నిలిచియుండిరి.

ఇంత ప్రార్దించియుఁ బలుకకున్న మహేశ్వరుఁ జంద్రశేఖరు నానారత్న విచిత్రవలయ విభూషితు, స్వర్ణమయ కేయూరాలంకృతు వరదు సర్వాంతర్యామివి, సర్వదేవతాసంసేవితు, దేవవందితు, భగవంతు, నర్ధనారీశ్వరు నుమారమణు గాంచి యగస్త్యముని వరుఁడిట్టులనియెను. ఓ శంకరా, భక్తవ శంకరా మీసన్నిధికి వచ్చి వినుతించు మమ్మలం గనికరింపరేమి? కనుంగొనరేమి? పలుకకున్నారేమి?

ఓదేవ మీరేమేని పరధ్యానంబున నుంటిరా? మీరెవ్వరిందలంచుచున్నవారు? ఈయెడమీతలంపునంగల వారెవ్వరు? ఓదేవదేవా! సెలవీయరేయనెను. ఇట్లనుచున్న మునితల్లజానగస్త్యుంగనుంగొని మహాతేజస్వి మహాదేవుఁడు మేఘగంభీర వాక్కుల విట్టులవియెను.

ఓయగస్త్యమునివరా! మునితల్లజులారా! పరాపరములకుం బ్రభువును, సర్వాంతర్యామిని, దేవదేవుని, సర్వలోక కారణు, జనార్దను, నారాయణునే ధ్యానమొనర్చు చున్నవాఁడను. నాకును, నెల్లరకును నాతఁడే ధ్యానయోగ్యుఁడు; ధ్యేయుఁడు. ఆసర్వాంతర్యామి, పరాత్పరుఁడు వాసుదేవుడుకాక మరెవ్వరు నెందున ధ్యానయోగ్యులు కావరారు. పరాత్పరుఁడా భగవానుడు నారాయణదేవుఁడీ పర్వతమున వసించుచున్నవాఁడు ఆపర్వేశ్వరు, నవాతనువంది నామనంబు పంలగ్నమైయున్నది. కావుననే వచ్చిన మీతో నేనేమియు బలుకఁజాలకపోతిని. మఱివేరుకారణమేమియులేదు. మీరునునా విశాలాక్షు, లోకేశ్వరు, సర్వభూతశరణ్యు వనాదివిధము, హరిని, జ్వలన్మకుట కేయూర కట కాదివిభూషితు, దివ్యవైజయంతీమాలా విరాజితు, వైనతేయారూఢు, రమాధవు మదిమించుఁడు, నిశ్చలమతిందలంపుడు. మీరు నామాధవు, విశ్వరూపుదరిపె

మముంబొందఁగలరు. ఓ నిష్పాపులారా! తొల్లి బ్రహ్మ పరమేష్టి మీతో నిదియెపలికెంగదా. నేను నిదేచెప్పుచుంటుని. మీరాజగన్నాథుఁ దప్పక దర్శింపఁగలరు. ఇందేమిము వందియమందం బనిలేదు. కొద్ది కాలములోనే విశ్వాత్ముఁడు, పురుషోత్తముఁడు భగవానుడు, కేశవుఁడు మీకుందరిసెన మీయఁగలఁడు. మీరును దొంటియట్లనె యీనగమ్మున దేవునన్వేషించుచు సంచరింపుడు. మీరు మీ మనమ్ములాదేవునందె లగ్న మొనరింపుడు. అనియిట్టులు తపోనిష్ఠుఁడు శంకర భగవానుఁడు చెప్పిన పిమ్మట వామునులును శంభునకు నమస్కృతులొనరించియు; మహేశ్వరునందున మనంబు లెంతయుఁదగిలి యుంట నటనుండి వారు కదలఁజాలకపోయిరి. అటులున్న మునులు తోడి యగస్త్యుంగాంచి యీశానుఁడు శంకరభగవానుఁడును వారెల్లరుంగాచుచుండగనె తవపరివారముతో నంతర్ధానుండాయెను. మునులును బరమేశ్వరుస్తుతించుచు వమస్కరించుచు నగస్త్యుతో నటనుండి కదలిపోయిరి. అటు పిమ్మట వగస్త్యుఁడు తోడిమునివరులతో మహేశ్వరునకుఁ బ్రణామమ్ములాచరించుచు నారాయణగిరి యొక్క యాదక్షిణ భాగమ్మును విడిచి నైర్ఋతి దిశకుంబోయెను.

మునులు విష్వక్సేనుం గనుట

వారట్లుపోయి పోయి యొకచో మంథరాచలమట్టి మహోన్నతమై విస్తృతి శతశత శాఖల దెసలలమియున్న యొకపెద్ద మట్టింగాంచిరి. దానిమొదట మిగులఁబెద్దదయి, విశాలమయి, సమోన్నతముగనున్న యెక రాతి పలకను, దానిపై భగవంతు ధ్యానమున లగ్నుఁడై రెండవ మహేంద్రు నట్ల కూర్చుండియున్న వాని, బరాక్రమవంతులగు వమచరులతో, దేవవరులతో, గూడియున్నవాని లోకాతిశాయియగు, తేజోయుతు విష్వక్సేనుం బొడఁగాంచిరి. వందలకొలఁదిగ, వేలకొలఁదిగ, పరాక్రమవంతులగు రక్కసులు గంధర్వపతులు దక్షులు, యక్షులు, దరిఁజేరి, వలువైపులఁగొలిచియుండి వానినుతించుచు, వివిధాయుధములు పూనినవారైయుండిరి. విష్ణుదాసులు వారలిగివ లోకమ్ములెల్లద్రుంగింపం, సముద్రములెల్లంద్రాగివేయం గలవారైయుండిరి. రూపమ్ముల మేరుమంథరములట్టి లుండిరి, అట మధురాతి మధురమ్ముగఁ బాడుచు గంధర్వ కిన్నరాదులు, నాట్యంబులొనర్చుచునచ్చరలు నానందమును బొందుచుండిరి. పెక్కురు మునులు, సిద్ధులు తేజోవంతు లాయెడంజేరి భక్తి నావక్తి దేవుఁదలంచుచుండిరి. వారలగాంచిన యగస్త్యాది మునులెంతయు నబ్బురమందివ మనమ్ములతో బులకలెత్తివ యొడళ్లతో, వారిందరిసి నమస్కృతులొనరించిరి. అగస్త్యుఁడు విష్వక్సేనుం గమంగొని తీయని పలుకుల నిట్టులనియెను. ఓదేవా! ప్రపమ్మండవు కమ్ము. దేవా! ప్రపమ్మండవు కమ్ము. అనుచు నిలిచియున్న మునివరుంగాంచి, శంకచక్రగదాదులు దాల్చిన రెండవ

నారాయణునట్టులున్న పరాక్రమమున విరాజిల్లు విష్వక్సేను డిట్టులనియెను. ఓమువి వరులారా! మీకివేవందనమ్ములు. మీరీ పర్వతవరమ్మున దేవాదిదేవు, విశ్వరూపధరు, నమితామిత తేజోయుతు, భగవంతు నారాయణుం జూడఁగలరు. సందియములేదు. సర్వవేద ప్రతిపాదితుఁడగు నాపరమాత్ముని యనుచరులమే మేము. ఇటమండి భక్తిందలఁచి కొలిచి యాదేవు, శంకచక్రగదాధరు,శార్జ్గపాణని సర్వాధిపాధిపు, సర్వాంత ర్యామిని నారాయణు భగవంతుం దర్శించితిమి. పరాత్పరుఁడు, పురుషోత్తముఁడీ పర్వతరాజమ్మునందే వసియించుచున్నవాఁడు. ఓమహామునులారా! మీరెల్లరిటఁదొంటి యట్టులనె దేవదేవు శ్రీహరినెమకుచు, భక్తిందలంచుచుఁ దిరుగాడుఁడు. మీరలు దేవుంగాంచఁగలరు. మేమిట నాశార్జపాణి భగవంతు ననుగ్రహమున మున్నెన్నడు నెవ్వరుంగాంచని దివ్యాద్భుత దృశ్యములను గాంచితిమి. దేవుం దరిసింప యోగయుక్తివి భక్తివి, శ్రద్దను నెవ్వరిటఁ దపమ్ము నొనర్తురో వారికాదేవుఁడు పురుషోత్తముఁడు దర్శన మిచ్చును. ఓ మునిసత్తములారా! మీరును మాయట్టులనె యీగిరి వరమ్మున విష్ణుని పరబ్రహ్మను గోవిందుని జగద్రక్షకుఁ గేశవు మనమునంజేర్చి భక్తియుక్తులై చరింపుఁడు, అన్వేషింపుడు, మీకుందొరకఁగలఁడు, కన్నులకానందముగఁ గానరాఁగలఁడు. అన్న నా మునివరులాదేవు విష్వక్సేను; దేవానుచరు యునుమతింగొని వారలకుంబ్రణతు లొనరించుచు దేవు మాధవుం దలంచుచు నటనుండి బయలువెడలిరి.

ఆమునివరులు తొంటియట్ల యావేంకటాద్రిని వృక్షసమూహాది విభూషితమ్ముల, కొండకొమ్ముల విహరించుచుండిరి. దేవదానవకిన్నర, కింపురష గంధర్వగుహ్యవిద్యాధ రాదులచే, మహాత్ములచే సంసేవితమగు నాకొండ కొమ్ములఁ, నొకదాని మండియొక దానికి వారుదిరుగుచునుండిరి. అట్లుతిరుగుచు వారొకరమణీయమగు శిఖరమ్మునకుజేరిరి. అట నామునులు, కామరూపులు, నతిబలవంతులు, వేగమ్మున వాయునమానులు, మేరుమందరములట్టి యున్నతాతి బలయుక్తకాయులు, నగువారి గంధర్వయక్ష దక్షకిన్నరాదులంగూర్చుండియున్న వారింగనుంగొనిరి.

వారింగాంచిన యగస్త్యుండు విస్మయ వికసిత నేత్రులం దోడి మునులం గాంచి యిట్లనియెను. ఓ తపోధనులారా! బలవీర్యవంతులగు నీమహాత్ముల సాయమువే తొల్లిమహేంద్రుండు దేవాసురయుద్ధంబుల దైత్యులంగెలువఁగలిగెను. మిగుల బలవంతులును, చిత్రవిచిత్ర వస్త్రధారులునగు వీరు నానాప్రకారాస్త్ర శస్త్రమ్ములు దాల్చియద్భుత రూపమ్ములం దోచుచున్నవారు. వీరింగాంచి పిమ్మట సర్వాంతర్యామి, వ్యయాత్మఁ బరమాత్ము వాసస్థాన మీవేంకట నగమ్మున వృషభాద్రిని దేవుందర్శింపఁ జరింపంబోవుదము. ఇట్లగస్త్యుండు పలికి వారితో గంధర్వాదుల కడకుంజేరెను.

తపోధనులతో నగస్త్యుండు తమ్మునంజేరవచ్చుటంగాంచిన వారెల్లరు నొక్కుమ్మడి బ్రహ్మదేవుండు వచ్చిన నిలుచు దేవతలట్లు లేచి మహాత్మునగస్త్యుచెంతకు వచ్చి ప్రణతులై విచిరి. వారింగాంచిన మహర్షి యగస్త్యుండు వారలకిట్టులనియెను. ఓపరాక్రమ ధులారా! నాపలుకులాలింపుడు. మీరెవ్వరివారు? ఎందులకై మీరీ భూధరమ్మునఁ బరించుచున్నవారు? మీరేమేనివింతల, వింత దృశ్యములంజూచితిరా? లేక ఉన్న ద్దున్నట్లుగ మీచరిత్రము మాకుంజెప్పుఁడు. ఇటనున్నమీనుండియిది యెల్లవిన మేమెంతయుఁ గుతూహలపడుచున్న వారము. అందులకే యిట్టులడుగు చున్నారము. ఆవ వారలామునివరుంగాంచి యల్లన నిట్లనిరి.

ఓబ్రాహ్మణవరులారా! మునితల్లజులారా! ఆలింపుడు. ఎల్లలోకములకుం బ్రభువు, మధుకైటభాంతకుఁడు, భగవంతుఁడు, ఆ శ్రీహరియొక్క భక్తానుచరుడు సర్వసేనావి విష్వక్సేన, ప్రభువు బుద్ధిబలవీర్య సంపన్ను నావిష్వక్సేను నమగాములము మేము. మేమెల్లరమిట సుస్థిరచిత్తులమై యాదేవుందలంచుచుఁ బూజించుచున్నారము. పర్వలోకములెవ్వని యాజ్ఞలఁ బావించుచుండు నా సర్వాంతర్యామి దేవదేవు ననుచరుఁడు విష్వక్సేనుఁడు. అమహాపరాక్రము నాజ్ఞలపాలించు వారలము మేము. ఆ విష్వక్సేనుఁడు తొల్లి నారాయణదేవునాననొంది కడుంగడు పరాక్రమశాలియు, బలాతిబలుఁడు వగు దైత్యరాజును బుషభుని దునుమాడెను. దేవాసుర సమరమున నాదేవుండు విష్వక్సేనుండు వేల దైత్యులంబరిమార్చెను. ఎల్లపుడా దేవునానతిందలఁదాల్చి మసలువాఁడాతండు. అవ్వాని బలపరాక్రమములు, సాహసౌదార్యములు, నెన్ననేరికింగాదు. ఆతఁడే యలిగిన దానవాధిపుల, దేవవరులఁగిన్నర గంధర్వ గుహ్యకనాగాదుల, నెల్లర, నెల్లలోకముల వారి నంతలోనన తునుమాడంగలవాడు, అద్దియంతయు నాదేవు కరుణ పెంపుమేకాదా. మేమాలోకవిఖ్యాతు, భగవంతుననుచరు, విష్వక్సేను ననుచరులము. అనిచెప్పెనంత నాయగస్త్యముని వరుఁడెంతయు ముదమంది విష్వక్సేమనెంతయుం బ్రశంసించి లోకేశ్వరునకు నమస్కృతులొనరించి యాగంధర్వాదులం, దేవానుచరులం బరామర్శించి యనుమతులంగొని, మహాతపోనిధానులగు తనతోడి మునివరులతోఁ గడు ప్రపన్నమతి నారాయణదేవుం దర్శించుకోర్కిని తొంటియట్లనె మఱల వాగిరివరమునఁ దిరుగాడ పాగెను.

ఆరమణీయమగు వృషభాచలశిఖరమున నిటునటుదిరుగాడుచు నామువివరులు, కొండకొమ్మలవలెనున్న పుష్పితానేక వృక్షములు, వృక్షాకీర్ణములగు వాయూతావులు, పెద్దపెద్ద గుహలు కందరములు, శుద్ధ నిర్మలజలమ్ముల వొడ్డులనంటి పాఱువదులు, పెలయేళ్లు, హంససారసకారండవాది పక్షులచే శబ్దాయమానములగు కొలకులు కోళ్లు,

చక్రవాకాది పక్షులు, పారంగమదమత్త మాతంగాదులు మున్నగువానిచే నెంతయు శోభిలుచున్న కనులకు మనములకు ముదముంగూర్చుచున్న యాకొండను నెన్నియో వింతలం, దృశ్యములంగాంచి ముదమందిరి. కుంద, నీపసాలార్జున తిలకకోవిదార చంపకాశోక చూతపనస పున్నాగాసనాది వృక్షములచే నొప్పుగట్టులతోఁ దనరు నాచెఱువుల, కొలకుల, మునుకలిడి దేవదేవుంబూజించుచు, జపమ్ములు సలుపుచు జితేంద్రియులగు నామునివరుల గస్త్యాదులు, పచ్చిక బయళ్లను దిరుగుచు, గడ్డిపోచలఁ గొఱుకుచు మేయుచు గంతులిడు లేళ్లగముల, ఇటు నటు పరుగులిడు కుందేళ్ల నీచెట్టున కాచెట్టునకీ కొండ కాకొండకు దుముకులిడుకోతుల కొండముచ్చుల, మేఘోన్నతముల దంతావళముల గాంచుచు ననవ్యములగు వింత దృశ్యములుగనుచు, బ్రహ్మదేవరపలుకులు మదినెంచి కొనుచు సనాతను నాదిపురుషభగవాను నారాయణు దర్శించు కోర్కిఁ జాలకాల మటఁదిరుగాడుచునే యుండిరి. అట్టులటవారు తిరుగాడుచు దేవునర్చించుచు నుండ నొక దివమున నావర్వత శిఖరముననొక్క యెడఁబైకొమ్మున రాతిబండమండి క్రిందికింబడి పాఱుచున్న, స్వామికార్తికేయ సంసేవితమగు కుమారధారను గాంచిరి. ఎల్లపాపముల నాశమొనరించు, పున్నెములపెంపొందించు, దేవఋషి మునిసిద్ధ సమజాదులచే సంసేవితమగు నాపవిత్రధారను గాంచిన యామునితల్లజాలెంతయు నానందమున నబ్బురమును బొందిరి. అత్యున్నతమగు శిలాశిఖరమ్మున నుండి యాధార పాపహరాఁతి పుణ్యపుష్కరిణి యందునఁబడుచున్నది. ఆపవిత్రజల ధారయందువవె మునుకలిడుచు అచటనె నెలవుకొని మహాప్రతాపిదేవ సేనాపతి సుబ్రహ్మణ్యుఁడు, నసురసంహారమొనరించు స్వామి కార్తికేయుఁడు మధుదైత్యుని సంహరించిన యాపురుషోత్తము నాదిదేవువకుం బ్రీతిగఁగొన తపోవ్రతధారియై మువ్వేళల జగత్పతివి శ్రీవిభుని శ్రీవిష్ణుని బూజించుచు నా దివ్యాద్రిని నివసించుచున్నవాడు, మునులతో వగస్త్య తపోధమఁడును నాయెడ కుమార దారికకుం జేరి స్థిరమతి నాచమనం బొనరించి దేవాదిదేవు నధోక్షజు జగత్పతిని భగవానుని స్మరించుచు స్నానమ్ములొనరించి యధావిధి నాచమనమ్మొనరించి, దేవాదిదేవు భగవాను గోవిందుని దివ్య సుగంధిత పుష్పమ్ములఁ బూజించెను. తోడిమునివరులును స్నానమ్ములొనరించి జగత్పతిని జగద్ధాము సర్వపాపహరు బ్రహ్మణ్య నారాయణు మనసుంచి భక్తిని, యుక్తిని, బూజించిరి.

సర్వలోక నమస్కృతు వరదు, వేంకటాద్రీశు, భక్తజనదుఃఖాపహారు, సర్వేశ్వరు, మాయాతీతు విష్ణు భగవాను నర్చించుచు తొంటియట్టులనే యావర్వతశిఖరమున నాముని తల్లజాలు మహాత్మ నగస్త్యుతో సంచరింపసాగిరి. దేవదానవ గంధర్వ సిద్ధచారణ పన్నగ వాలఖిల్యమున ఋషివరులచే సంసేవితమగు నాదివ్యోన్నత పర్వతమున మునులతో వగస్త్యుండు పాప వినాశకరములగు దివ్య తీర్థముల మునుకలిడుచుగాంచి

ధర్మంబుల, కర్మంబుల నుచ్చ నీచంబుల నెన్నం బనిలేదు. అవ్వి యాచరించు విధమునందె కలదాభేదము. దేవుని కొఱకై దేవుని నియోగయుక్తి నాచరించునవి యెల్లపావనంబులే యగును. ఆయంజనీ పర్వతంబున నింకను దృశ్యములు, నదృశ్యములునగు నెన్నెన్నియో దివ్యతీర్థములు కలవు. వానినన్నింటి నెన్ననెవనివశముం గాదు. పుణ్యములంబొందఁగోరు ఋషిముని, యోగివరులు, దేవసిద్ధ గంధర్వ యక్షరాక్షసులు, గుహ్యావిద్యాధరులు, పన్నగాప్సరసలు కిన్నరులు నాగులు మొదలుగ నెందఱెందఱోయట నిలిచి యాదివ్య తీర్థములను ముక్తింగోరి సేవించుచున్నవారు. ఆయా కొండ శిఖరముల వెలువడి, పావన జలములందోచు నేతీర్థమేని ముక్తిదాయకమే. దేహ సమగ్రహమును బొందించునదియే. కావునఁ గానంబడు నాదివ్యతీర్థములందెల్ల భక్తి శ్రద్ధలఁ బవిత్రమనమ్మిల స్నానంబు లొనరించుచుఁ దిరుగందగును. ఇంత యెందులకు! సర్వపాపహరము స్వయముగ నాభగవత్స్వరూప మాపర్వతమే, వేంకటాద్రియే యొక మహాతీర్థము, అందలి శాలివాహతీర్థము, రొగప్ను తీర్థము, శాంత తీర్థము, సర్వరోగముల దూరమొనర్చు కృష్ణధ్యాన తీర్థము, పాపనాశనము, దేవునకు విహారస్థలమగు స్వామి పుష్కరిణీతీర్థము నిట్టి వెన్నెన్నో దివ్యతీర్థములు, సంసేవ్యము లందుఁగలవు.

ఓం శ్రీ వేంకటగిరీశాయ వాసుదేవాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ చంద్రలావణ్యదాయినే, శ్రీవేంకటేశాయ నమః

సప్తమాధ్యాయము

శంఖనరపాలుని చరిత్ర

తొల్లిహైహయవంశమున బ్రశిద్ధగుణుఁడు బలవంతుఁడు విశ్రుత నాముఁడునగు శ్రుతుండను రాజొకలఁడు అతడు ప్రజలను కన్నబిడ్డలటుల నెంచి హితమును గలిగించుచు పరిపాలించెను. ఆతనికుమారుఁడు శంఖుఁడు మహాతేజస్వి, బలవంతుఁడు, పర్వసద్గుణ ప్రశిద్ధుండు, శత్రువిజయి. ఆతండు వనపర్వతాది సహిత మీభూమండల మెల్ల నేకచ్ఛత్రాధిపత్యముగఁ భావించుచుండెను. శ్రీమంతుండు పరమధార్మికుఁడా ప్రభువీ భూమిని ప్రహ్లాదునట్టులఁగడుంగడు భగవద్భక్తుఁడు. అతఁడహంకార మమకారము లెఱుంగక యోగయుక్తి ననేకాశ్వమేధాది యజ్ఞములతో సర్వస్వామిని, భక్తవత్సలు, ప్రణతార్తిహరు, భగవాను నారాయణునర్చించి భజించెను. ఎల్లజన్నములు నాతఁడు భక్తి పూర్వకముగ హృషీకేశు నారాయణు ప్రీతి కొఱకునే యొనర్చి వేవేలు దక్షిణ లొసగెను. దావధర్ములు పొనర్చెను. అజరామరు బరమాత్ముని దర్శింప నారాజనన్యా వ్యభిచారిభక్తి భావప్రపూర్ణుండై నిండు మనంబున ననేకానేక యజ్ఞము లొనరించి, భజించియు వాదేవుంగనఁ జాలమినెంతయు దుఃఖితుఁడాయెను. మహాత్ము నారాజాను దుఃఖితుని గాంచి పురాణ పురుషోత్తముండు, విభుండు భగవానుఁడు వాసుదేవుఁ డంతర్హితుండుగవే మేఘగంభీర వాక్కుల నిట్టులు పలికెను. " ఓరాజా! నీకు నమ్మంగమ కోరికియేవి యిట నుండి నారాయణాద్రికిం గదలి పొమ్ము. అటనూరు ధనస్సుల పొడవు, వెడల్పుమ గల వైడూర్యమణులట్టులు నిర్మల పవిత్ర జలపూర్ణంబగు, తమ్మంగాంచి స్నాన మొనర్చినవారి పాపమ్ము లెల్లందూర మొనర్చు త్రిలోకవిఖ్యాత పుణ్యప్రద స్వామిపుష్కరిణి వాబడు కొలంకు, గంగాది పావన నదుల కెల్ల సమము కలదు. అందున స్నానమొనర్చిన వారెల్ల బాపములంబాయుదురు. ఆనారాయణ గిరింజేరి నీవాపుణ్య పుష్కరిణీ తటమ్మున వేయుండి, భక్తియుక్తి నిశ్చల ద్భడ తపమ్మునాచరింపుము. పొమ్ము! నారాయణాద్రికిం బొమ్ము. పెక్కులువత్సరమ్ములు కడచిన పిమ్మట నమ్మంబాచు కోరికను పెక్కురు ములతోఁ గూడి తేజోధికుఁడు, బ్రహ్మవిదులందెల్లమేటి యగస్త్యముని తల్లబాడా గిరినెల్లెడం దిరుగుచు నటకు వీయున్న కడకురాఁగలఁడు. ఆమౌని తల్లబాండటకు వచ్చిన పిమ్మటఁ దొందరలోనే నా యనుగ్రహమ్మున నాయోగి వరుతోఁ బాటు వీవును నమ్మం దర్శింపఁగలవు. కావున నోరాజవరా! చింతవిడవాడుము. అటవీకువేవభీష్టంబులు వరంబు లొసంగంగలను అనెను." ఓ రాజా! జనకభూవరా! ఆపాడట్లులు పాక్షాన్నారాయణ దేవుండే స్వామి పుష్కరిణి యెల్లవిధముల గంగాది దివ్య తీర్థంబులకు సమమని వచించెను. బుద్ధిమంతుఁడా శంఖభూపాలుఁడును, వంతర్హితుఁడుగవే యుండి ప్రేమను బలికిన

శార్ఙ్గధరు,నారాయణ భగవాను దివ్య మధుర వాక్కులు విని యప్పుడె రెండవ యింద్రునట్టి, వీరవిక్రమ తేజోవంతుఁడును శాంతుఁడునగు పురుష సింహుఁదనపుత్రు వజ్రారాజ సింహాసనమునం గూర్చుండంబెట్టి, పట్టంబుగట్టి తాను భగవంతుంగాంచు కోరికిని నారాయణుని నివాసమగు, దివ్య తమంబగు నారాయణాద్రికిం బోయెను. ఆశంఖ భూపాలుడు భగవంతు నాదేశాను సారమటకుంబోయి స్వామి పుష్కరిణీ తటమున విషయ వాంఛల నెల్ల తొలఁగించి నిశ్చల మనమ్మును నారాయణ పరబ్రహ్మమందున సంలగ్నమొనరించి విధివిధానమ్మున నర్చించుచుఁ గఠినాతి కఠినమగు తపమును గావింపసాగెను. ఇంద్రియముల నెల్లవశమున నుంచికొని యాభూవరుఁడనేక వత్సరములు ఘోరతపమాచరించెను. వాలఖిల్యాది మహాముని నత్తములును, సిద్ధులును, నిత్యమాపుష్కరిణిని స్నానములొనరించి తపములాచరించుచున్నవారు. ఈపురాతనము పుణ్యప్రదమునగు పుష్కరిణిని సేవించువారు, మనసులు కడిగికొన్నవారు, మున్నెట్టి పాపములొనర్చిన వారైనను విముక్తిని బొంది సుఖానందము లందఁగలరు. పరమభక్తి పుష్కరిణిని సేవించువారు దేవాధిదేవుని, శ్రీకృష్ణపరమాత్ముని కరుణచేఁ బరమగతిం బొందఁగలరు. ఎవ్వఁడేని సకాముఁడై స్వామిపుష్కరిణివి సేవించిన యాతఁడును దనయిచ్ఛితవాంఛలఁ బొందఁగలఁడు.

వేలకొలఁదిగ గంధర్వులా సరస్తటమ్మునం జేరి దేవాధిదేవు భగవంతుఁ బ్రసన్ననొనరించుచు వనవరతము స్తుతులొనరింతురు. కిన్నరులును మధురస్వరములఁ బాడుదురు. అచ్చరమచ్చెగంటులు వివిధానేక పుణ్యకర్మల దేవదేవు రాత్రింబవళ్లు పాడుచు, నాడుచు సంతుష్టినొనరింతురు. దేవతలెల్లరిచే నిటులు వినుతింపబడుచున్న యాదివ్యపుష్కరిణిం గూర్చి పలుమారులు భగవంతుఁడు శ్రీమన్నారాయణదేవుఁడు కూడనియ్యది నాకెంతయుఁ బ్రియమైనది, మనసున కెక్కినదనివచించెను.

అట నగస్త్యుండును తోడి మునివరులతో నాశేషశైలమునఁ జరించుచు నందందుం గల యసంఖ్యాకములగు పుణ్యప్రద తీర్థములమునుకలిడుచు నెంతయుఁ బ్రసన్న హృదయుండాయెను. ఆయా తీర్థంబుల పుణ్యోదకముల మునుకలిడుచుఁ దోడిమునివరులును సుస్థిరమానసమ్ముల సనాతను భగవాను బూజలొనరించుచు నెంతయు ముదితమానసులైరి. త్రికాలాధినాథు జగన్నాథుఁ బురుషోత్తము, సకల లోకానంద కరు శ్రీకృష్ణభగవానుంజూచు నభిలాష ముమ్మరము కాగా దేవుదర్శనమెప్పుడు కాగలదాయను మత్కంఠ, పెంపెక్కనా జితేంద్రియు లగస్త్యాది మునివరులు భక్తియుక్తి వాపర్వత శిఖరమునఁ బరమాత్మునన్వేషించుచు నెంతయుఁ గాలము కడచినను జగద్రక్షవరమాత్మ నారాయణుడు కనరాకపోగా నెంతయు దుఃఖమానసులైరి. ఇదియేమో యని తలపోయుచు నాకొండ వలుకెలంకులం దిరుగుచుఁ దిరుగుచు నొకచోనొక మహాగుహాం గాంచి యందువంజేరి కూరుచుండిరి.

మీరట్ట దప్పక భగవాను దర్శనముం బొందఁ గలరను సురజ్యేష్ఠ బ్రహ్మదేవు వాక్యములు మాటిమాటికిం దలంచుచు నిట్లగుటయేమా? యని, యామునులందునఁ బెదవ్వఁ దలంచుచుఁ దపించుచు నగస్త్యుం జూచి కూరుచుండిరి.

వారటం గూరుచుండి యుండ భగవద్భక్తుఁడు బృహస్పతియు, జ్ఞానివరుఁడు శుక్రుఁడును నటకువచ్చిచేరిరి. ఎల్లపుడు భగవంతు సాన్నిధ్యముంబొంది యున్నట్టియు, మున్న బ్రాహ్మణవరుల శాపమ్మునఁ బాతాళమునకుం బోయియు నాపాతాళకూపమున మండి భక్తప్రియు భగవానుచే నుద్ధరింపం బడిన యుపరిచరవసువును నటకుం జేరెను.

ఉపరిచర వసువు చరిత్రము

అనినంత జనకభూపాలుడు గురువరు శతానందుంగని, ఓగురుదేవా! వసు భూపాలువకు బ్రాహ్మణులచే శాపంబెట్టు లేల కలిగెను? ఆతని పాతాళపతనమెట్లు? అటుమండి యాతని దేవుండెట్టులుద్ధరించెను. ఆకతయెల్ల వివరముగ నాకుంజెప్పరే యమునివరుండిటులు చెప్పందొడఁగెను.

ఒకపుడు మహర్షులును దేవతలును ధర్మసంశయమున మునిగి దానిందేల్చికొన నుపరిచరవసువు కడకుంబోయిరి. వచ్చినదేవవరుల మహర్షి సత్తములఁ గాంచి ప్రభువరుండట్టి లేచి వారికెల్లరకు నుచితాసనములు మణికాంచనమయములు కలిగించి యుపవిష్టుంజేసి, యుచితరీతుల వారినెల్లరిఁ బూజించి సత్కారములఁ దనియించెను. వారలకెల్లరకుఁ బ్రణామమ్ము లాచరించి మిక్కిలి వింతనొందిన మనసుతో వారల కిట్టులనియెను. ఓమహాభాగులారా! మూఁడులోకములందుం బూజ్యులు, వేదవేదాంగ పారగులు, మీయెల్లరిరాకచే నేధన్యుఁడనైతిని. నేనెంతయుఁ గృతకృత్యుఁడనైతివమచు. జేతులుజోడించి మఱియునిట్టులనియెను. ఓమహాభాగులారా! మీయెల్లరి సుభాగమనమిటకేమి కారణమున నాయెను? నావలన మీకుం గావలసిన యాకార్యమేమి? ఓ తపోధనులారా! దేవవరులారా! ఇదియెల్లనాకుననుకంప సంక్షేపమ్మునఁ దెలుపరే అనినంత నాచేది భూపాలు నుపరిచరవసుని వాక్కులు వినివంత దేవతలును మహర్షులును మెతయు ముదిత మానసులయిరి. ధర్మసంశయ సంవన్నులగు తపోధనులు మహర్షులు చేది భూపాలుంగని యిట్టులనిరి.

ఓ వసునరేంద్రా! ధర్మసంబంధమగు సంశయముత్పన్నమగుటం దావిందీర్చికొన మేమెల్లర మివుడు మీసన్నిధికి నేతెంచిన వారము. మీచే నాధర్మతత్త్వంబునెఱుంగుట మాకావలసినది. కావున నోనృపాలా! మాయెల్లరి యీధర్మసంశయమును నిర్మలవిశ్వలమతి, ధర్మబుద్ధిందీర్పుము. సజ్జనులగువారు శక్తిబలియెవర్చి యజ్ఞము వొనర్పవలయునా!

లేక యహింసామతింబూని యోషధులచే నొనర్పనగునా? ఇది ధర్మయుతముగ సమబుద్ధిం జెప్పుడు. మాయీధర్మసంశయమును దొలగింపుడు. మాకెల్ల విధముల మీరె ప్రమాణము అన్నమునుల వాక్యముల విన్న నరపాలుఁడు చేతులుజోడించి యిట్లుపలికెను. ఓ బ్రాహ్మణవరులారా! తొలుతొల్త మీరీ విషయమును వాకు విక్కముగ విశదముగఁ జెప్పుడు. ఇందెవ్వరి మతమేమిగనున్నది? అన్నరాజును వినిమునులిట్లనిరి.

. ఓ ధర్మజ్ఞా! నరవరా! అటుఁనరణ్యమునఁ దాపసులము మేమువిబుధవరప్రీత్యర్థము సవనమునొనరింపఁ దొరకొంటిమి. ఎన్నేని బలిపసువులు యూపస్తంభంబుల బంధితములై యుండెమ. అదియేమి వింతయో వానికన్నుల జలజల నశ్రువులు జాలువారుచుండెను. ఆదికాంచిన మాకును కన్నీరుకాలువలుకట్టెను. దరియగుచున్న మృత్యువున కడలి యవి విలపించుచున్నవని మేమెఱింగితిమి. జన్నములొనరించి త్రిదశులం దృప్తుల నొనరించుట ధర్మమే కానిదేవతలను దృప్తిపరుప నిన్ని జీవుల హింసించుటతగునా? హింసలేకయే వారింబ్రముదితుల జేయుటమేలుకదా! వీనింజంపిన పున్నెమున కన్న పాపమె యెక్కుడుచేకూరంగలదు. ధాన్యముల, నోషధుల, వారిం బూజింప నుభయతారకముగదా? అదియె యెంతయుమేలు. అనిమేమెల్లరము చింతంబడి యోచించితిమి. అట్టిలె యోషధులను బూజాద్రవ్యములుగఁ గూర్చికొని సవనమొనరింపం బూనితిమి. అంతలోనె సురవరులేతెంచి యట్లుకాదని, జంతువులనేక్రతువులఁ దమకర్పింపనగుననియు, దేవతాప్రీతి కొఱకగునది హింసకాదనియుఁ బలుకసాగిరి. అదేమో! మాకు హింసహింసగనే తోచుచున్నది. ఒకవికడుపుకొట్టి వేరొకని కన్నము పెట్టుటయా? అదెంతటి పున్నెము! అహింసయే పరమధర్మము. అట్టులు వేరురీతిని, అహింసాయుతముగజేయు, వర్పించు మా పూజలదేవతలు తృప్తులగుట యెంతయుఁ దగునని మాభావము.

ఇందు మాయుభయుల పథములును వేరువేరైయున్నవి. ధాన్యములచేతనే యజ్ఞము లొవరింపందగునన్నది. మాతాపసులమతము. అటులుకాదు పశువులచేతనే యజ్ఞములు చేయవగునని దేవతలమతము. ఇందేదికార్యము? మాకు వివరించి చెప్పందగు వన్న ముమలనాలించిన, యాత్మజ్ఞానియుఁ, గర్తవ్యవిజ్ఞాతయునగు వసుధరణీశుఁ డద్దానవేమి వచింపవలయునాయని మనమున విచారింపసాగెను. ఇట దేవతలొకపక్షము. ఇదో యీ మునులెల్లరొక పక్షము. వీరలందు దేవతలు ప్రప్రథమ పూజ్యాలు కావునే విట దేవతల పక్షమును గ్రహించెదము అను నిశ్చయమునకు వచ్చి దేవతాపక్షపాతియై యా నరాధిపుఁడు పశువులతోడనె యజ్ఞము నొనరింపందగును. దేవతలు పలికినదెంతయు యుక్తతమము. అందవ్యాయములేదు. ఇట్లనుచున్న వసుభూపాలువచనము లాలించిన మునులు కనులెట్టివడ పంక్పద్దులై రాజుతో నిట్టులనిరి.

ఓరాజా! నీవచించిన యీవాక్కులు ధర్మసంయుతములు కాకున్నవేని వీవిప్పుడె గంభీరపాతాళగహ్వారమ్మునఁ గూలిపోఁగలవు. అట్లుగాక నీవాడుపలుకులు సరియగునవేని, వీతీర్పుతిన్ననగునేని మేమేయెల్లరమును పాతాళమునఁ గూలిపోఁగలము. భగవానుఁడు, విభుత, పరమేశ్వరుడు, సర్వాంతర్యామి, మధుసూదనుఁడు, కమలలోచనుఁడు శ్రీకృష్ణుఁడే యీధర్మతత్వము నెఱిఁగినవాఁడు. ప్రపంచమున మఱెవ్వరు వీధర్మరహస్యము నెఱిఁగినవారు లేరు. సర్వమునకు సృష్టికర్తయగు పితామహుఁడు పరమేష్ఠియు దీనితత్వము నెఱుంగఁజాలడు. పురాంతకుఁడెల్ల ప్రాణిసంహారకుఁడు సాక్షాత్పరమేశుఁడు శంకరుడును దీనిఁదెలియడు.

మునివరులిటులు పలికినంతనె యాచేది భూరాట్టు వసువు మనంబునఁ నెంతయుఁ బరితాపమందెను. అయ్యో! దేవతలు ప్రథమపూజ్యులని యెంచితిని. ఇంద్రుండు మిత్రుండు విమానమొసంగ నన్నుపరిచరుంజేసెనని యెంచితిని. నదియెల్లవమ్మయ్యెనే యని మనంబునఁ దనతప్పు నెఱిఁగి యెంతయు ననుతాపమందెను. తనయిష్టదైవమును రక్షకుమధుభూతిని, క్లేశహారిని శ్రీహరిని కృష్ణదేవుఁ గడుంగడు భక్తిభావమున సంస్మరింపుచు మనమునఁనేమియుఁ గోరికలేనివాఁడయ్యు నాఘోరకంటకమయమగు నగాధ పాతాళమ్మునవెల్లిపడెను. అట్లుకూలిపోవుచున్న యారాజుమఁ బాతాళమునఁ జరించుచున్న వాయువు కాంచి భగవంతు పరమ భక్తుఁడని యెఱిఁగి యట్లెపట్టికొని మెలమెల్లగ దైత్యదానవ సేవితమగు నాపాతాళమునందునఁ జేర్చెను.

పాతాళమునం జేరినరాజు సుఖదుఃఖనముఁడు, క్షమియునై మనమున నేకోరికలులేక, యింద్రియవాసనలు తొలంగి నిగ్రహమున మనమ్మున నవక్రవిక్రముం భగవంతుం జేర్చికొని సృష్టిస్థితి సంహారకారకు సర్వేశ్వరువాసుదేవు శంఖచక్రగదాధారిని, క్లేశహారిని శ్రీహరిని శ్రీకృష్ణుని ధ్యానించుచు సర్వేశ్వరు, సర్వపాలకు, సర్వాంతర్యామిని శ్రీమన్నారాయణ దేవుద్వాదశాక్షర మంత్రరాజమున జపింపసాగెను. సమస్తేంద్రియములు వశమున నుంచికొని పరమభక్తి నాతఁడు మునిగియుండి, పాతాలమ్మునఁ గూలియు నిమమంతయుఁ జింతింపకయుండెను. ప్రసన్నమతి జ్ఞానంపు వెలుగున మెలఁగుచువత్తతి రాజశోకమోహభయాదు లేమియు నంటనివాఁడై భక్తిభావమునవె తన్మయుఁడై యుండెను.

చేదిభూపాలుడు పాతాళమును జేరుట యెఱిఁగి కవిన రక్కసులు వందలువేలుగఁ గడుంగడు బలవీర్యవంతులు, మహౌజసులు, మహాదంష్ట్రలు పూర్వవైరమున దలంచివ వారై చేతుల బలవదాయుధములు వూనివానిం జంపవేగ దరియవచ్చిరి. వారలు శస్త్రాస్త్రములంగొని, యాతేజోధికు మహాత్ముంజంప నలుకెలంకులం జేరి ప్రహారము లొనరింపసాగిరి. కాని యదియేమివింత, యోగిభగవద్భావ తత్పరతవాతని కా

పాతాళవాసులు రక్కసులొనర్చు నాయుద్దండ దుండగము లెఱుకయే లేకయుండెను. ద్వంద్వాతీతుఁడై యాతఁడు శ్రీహరియందె స్థిరమతిం దగిలియుండెను. అటువారి జితనమ్ములన్నియు వ్యర్థమ్ములేయాయెను. వారియేయస్త్రశస్త్రములాతని కింతయు హావింగూర్పఁజాలకపోయెను. అంతనంతనె భగవంతునానతిని భక్తవరు ధీరు నారాజును రక్షింపఁ; జూడభయంకరమగు సుదర్శన చక్రరాజమట పాతాళమునకు రాజు దరికివచ్చెను. ఆ సుదర్శన చక్రాగ్నియందా రక్కసులు ప్రయోగించిన యాశస్త్రాస్త్రములన్నియు నగ్గినిగూలివ మిడతలట్లు నిలువున నీఱయ్యెను. ఇదియంతయుంగన్న యాదైత్యులప్పుడెవేవేగఁ దామే యేయెడలనుండివచ్చి రాయాయెడలకుఁ దమతమ తావులకుఁ బరుగులువారిచేరిరి. ఆమభూపాలుఁడును మధుసూదను భగవాను స్మరించుచు మధురవాణివి భగవంతు నారాయణుఁ బురుషోత్తము స్తుతింపసాగెను. ఇట్లుపశ్చాత్తాపపరితప్తుఁడును. భగవద్భక్తి యుక్తుఁడు నగు నారాజుయొక్కయన్నత పాపదోషపంకిలము పరిమార్జితమగుట, నమకంపఁబూని సర్వస్వామి, సర్వవ్యాపి, సర్వాత్ముఁడు, సనాతమఁడవ్యక్తరూపుడు, వరమాత్ముడు విష్ణువు, భక్తానుకంపి, దేవేశుఁడు, క్షీరసాగరశయ్నుఁడు, జగన్నాథుఁడు గరుడుని దలంచెను. దేవుతలంచినంతన వినతాపుత్రుఁడు గరుడుఁడు భగవంతుచెంగటకు వచ్చినిలిచెను. వచ్చిన ఖగేశ్వరు వైనతేయుంగని భగవంతుఁడు మేఘగంభీర వాక్కుల నిట్టులనియెను. ఓవైనతేయా! నాకు నిత్యప్రియుడు, రాజర్షి ఆమ భూపాలుఁడు బ్రాహ్మణుల శాపముకతమున ఘోరమగు పాతాలమునం గూలిపోయెను. ఆట రసాతలమునం బడియు నాతఁడు తనమనమ్మును నాయందునె లగ్న మొనరించి భక్తియుక్తుఁడై నాభజనమ మానక పొనరించుచునున్నవాఁడు. ఓ ఖగేశ్వరా! వినతాపుత్రా వావచనమ్మున నీవిప్పుడె పోయి యారాజవరునటనుండి కొనిరమ్ము. అటపాతాళమున మండికొనివచ్చి వానియవ్యయ స్థానముంజేర్పుము. వైనతేయా! తొందరగఁ బొమ్ము. ఓ గరుడ! శుద్ధాత్ముఁడాతఁడటఁ బాతాళమునవట్లు పడియుంటయేమియు భావ్యముకాదు. ఇట్లు భగవానుఁడు పలికినంత గరుడుఁడు మంచిదియటులనె" యని రసాతలమునకు వేగముగ బయలువెడలెను. శీఘ్రగామియగు నాతని యావేగమున తెక్కలగాలి తాకున పాతాళమునం గలయెవ్వెన్నియొ పన్నగము లాహతములై పడిపోయెను. పాతాళవాసులెందఱెందఱో దైత్యులుక్షతగాత్రులై గరుడుని గని వెఱపున పఱుగులిడిపోయిరి. పర్వతమ్ములు వణకిపోయెను, వృక్షములు వేళ్లతో మొదలంటఁ బెల్లగిలి నేలంగూలెను. ఖేచరులగు దేవతలును వేవేగ నాకసమువీడి దివికేగిరి.

అట్టులు వినతాసుతుఁడు గరుత్మంతుఁడు రసాతలముం జేరి యట భగవంతు జగన్నాథు పురుషోత్తము నారాయణు నాదిదేవు స్తుతించుచు భక్తితత్పరుఁడై యున

మ్మడైయున్న చేది భూవరు వసుమహీపతిం గాంచెను. తన్నుంజేరిన యాపక్షిరాజుం ర్ఘ్యంగాంచినరాజు చట్టునలేచి నిలిచి చేతులుజోడించి నమస్కరించి సాదరమునఁ బూజించెను. గరుడుండును రాజు నాదరమునంగని సత్కరించి చిఱునవ్వులఁ బ్రసన్నుంజేయుచు నిట్టులనియెను.

ఓ భూపాలవరా! యిటువినుఁడు. సృష్టిస్థితిసంహార ప్రవర్తకుఁడు, అమితతేజస్వి, సుఖదాయకుడు భగవానుఁడు శ్రీవిష్ణుదేవుఁడు నన్నుంగని వైనతేయా! రసాతలమునకుం బొమ్ము. అటనున్న నాభక్తు, నన్ను స్తుతించుచు నాయందుననె మనసు లగ్నమొనరించియున్న వాని వసు నరపాలుని భూమికింగొని రమ్ము అనిపలికెను. ట్టులాదేశించిన దేవునానతిం గొనిమిమ్ముంగొని పోనేనిటకు వచ్చియున్నాఁడను. కావున వోరాజా! యిదిగో యిట నాభుజముపై నధిరోహింపుము. అన్నయాగరుత్మంతుని యాపలుకులాలించి మిగులఁ బ్రేమాదరమగ్నుండైన, భక్తితత్పరుఁడైన, చేదిభూరాట్టు మువుగరుడునితో నిట్టులనియెను. ఓశుభేక్షణా! గరుడదేవా! సాక్షాద్భగవానుఁడు గోవిందుడు, జగన్నాథుఁడు శ్రీహరి యధిరోహించు మాయీపవిత్ర భుజపీఠమ్మున నే వధిరోహింపనిచ్చగింపను. పవిత్రస్థానమది నాకుంబూజనీయము. అటనెక్కి కూరుచుంట వాకుచితముగాదు. ఇట్టులు ధీరుఁడు, ధీమంతుఁడు భక్తవరుఁడు చేదిరాట్టుపలుకనాలించిన గరుత్మానుఁడిట్టులనెను. ఓ వసురాజా! మీపలుకులు మీకుం దగునట్టులయున్నవి. ఇదోనేనె నాచేతుల మిమ్ముంబట్టికొందును. అనితనచేతుల నాభూపాలుంబట్టికొనియెను .రాజును వైనతేయు భుజములఁ దనచేతులంగట్టిగఁ బట్టికొనెను. అంతం గరుత్మంతుడు రాజుం బట్టికొని వేవేగనట పాతాళమున నుండి యెగిరెను. అట్టులెగిరి వచ్చుచున్న యాతనిఱెక్కల వేగముననైన గాలితాకున సర్పములు భయభీతములై నలువైపులకుం బాఱిదాగెను. దైత్యదానవులు రక్కసులు వేవేలు కృష్ణభగవానుఁడే వచ్చుచున్నాడను శంకను, వెఱపున దిక్కులకుంబాఱిరి. ప్రతాపవంతుఁడగు గరుడుండును నారాజాను జేతులంబట్టి యెగిరిభూమికి వచ్చియట శేషగిరిందించి రాజా! మీరిచటనయుండి మీవెలవునకుం జేరునదియని పలికియటనుండి యెగిరి వెడలిపోయెను.

వస్త్యాదులు వగస్త్యాదులు కలియుట

అటంజేరిన రాజా వేంకటనగమునఁ దిరుగుచు గురుశుక్రులుపవిష్టులై యున్నయా యెడకుం జేరెను. అటనుండి యామువ్వురును వింతలందోచు నాకొండకొమ్మున సూర్యులట్టులు వెలుగొందుచున్న యగస్త్యాది మునివరులున్నయెడకు వచ్చిచేరిరి. చేరివారాయగస్త్యాదులు, దుఃఖమానసులయి కూరుచున్నవారింగాంచిరి.

వచ్చిన యామూవురము మార్యాగ్నులట్టుల, విండుచందురు వట్టుల

వెలుగొందుచున్నవారి వసుగురు శుక్రులగాంచి యగస్త్యాదుల మితాదరమ్మునలేచివిలిచిరి. వస్త్యాదులును వారినెంతయు నాదరించిరి. అందఱిటఁ గూరుచుండి శాంతప్రమోద భావమ్ముల నిష్టాగోష్టినాదినమంతయుఁ గడపిరి. వారెల్లరుఁ దమయన్యో న్య సంగతిని, సమావేశమునవారేయి యంతయు, శుభప్రదమై వినోదముగఁ గడచెనని ముదమందిరి.

ఆంత బృహస్పతి శుక్రులగస్త్యాదులంగాంచి మహానుభావులారా! మీరెల్లరీ పవిత్ర పర్వతాగ్రమున కేమికారణముగ నేగుదెంచితిరి? మీరిటులేల దుఃఖభావమున నున్నవారు? మీరిట నెవ్వరింగాంచఁ గోరికపడుచున్నవారు. మీరెల్లరీ విషయమును సమగ్రముగ మాకుందెలియఁ జెప్పుడు. మేమిది యెఱుంగ నెంతయు నాశించుచున్నారము. అనిపలికిరి. అదివిన్న యగస్త్యముని తల్లజుఁడు వారలకిట్టులనియెను. మహాత్ములారా! అదియెల్లమేము వచింతుము సావధానులై యాలింవుడు. ఈశైలరాజమున వశించుచున్న యవ్యయానందమూర్తి నవ్యక్తునప్రమేయు నాదిమధ్యాంతరహితు శంఖచక్రగదాధారిఁ బీతాంబరధారిని సమస్తలోకోత్పాదకు, రక్షకుఁ గళ్యాణదాతను నవ్యయుభగవాను దేవాదిదేవు పురుషోత్తమునచ్యుతు వైకుంఠుంగాంచు కోరికను మేమిచటికీ శిఖరికినేగుదెంచినవారము. ఈ పర్వతోవరి భాగమంతయునెంతయో కాలమున నుండి పరిభ్రమించి వెదకి వెదకి యాదివ్యమూర్తిని పుండరీకాక్షుని గానఁజాలకపోతిమి. కావుననే మేమెల్లరమిటులు వ్యాకులమతులమై యున్నారము. అవ్యక్తు నద్వితీయు బరమాత్మ గోవిందు మహావిష్ణు దర్శనము కామిని మేము వికలచిత్తులము, దుఃఖస్వాంతులమునై యిటనిట్లు కూరుచుండియున్నారము. అనిపలికిన యామునులనాలించిన గురుఁ డిట్టులనియెను.

ఓ మహామునివరులారా! హైహయవంశమున శ్రుతసేనుండను రాజవరు పుత్రరత్నము శంఖభూపాలుండొండు కలఁడు. ఆతఁడు బాల్యమాదిగ సన్మార్గగామియై యవ్యయానన్య భక్తిదేవునెదనిలిపినవాఁడై యుండెను. ఆ రాజర్షి యిట నీపవిత్రాద్రిని, స్వామిపుష్కరిణీ తటమ్మునసె యుండి తపమొనరించుచున్నవాఁడు. ఆరాజవరువి కొఱకు దేవాదిదేవుఁడు భగవానుఁడు నారాయణుఁడీ కొండనవతరించి యున్నాఁడు. ఆవివినియున్నారము. ఆశంఖధరా రమణునకు విష్ణుదేవు విశ్వమూర్తి సందర్శనము కాఁగలసమయ మాసన్నమైనది. ఇదియె సమయము. పదండి పదండి. మనమందరము వచటికి, దేవతలచేతను పంసేవితము, సర్వాభీష్టఫలప్రదాయిని, శుభమయి, పుణ్యమయి స్వామి పుష్కరిణి దరికింబోదము. అటకుంబోయి శంఖనరవరుతోఁ బాటుగ మనమును కోరికలెల్ల నొసంగువర్వేశు సర్వాంతర్యామి పురుషోత్తము, భగవాను దర్శనముం జేసికొందుము. కావున నోమునివరులారా! లెండు లెండు. మీరును మేమును నటకిప్పుడె తొందరగఁబోదము. అవివంత వారెల్లరానంద తన్మయులయిరి. అట్టులె యప్పుడె లేచి

భూమహాభాగులెల్లరు గతమోహులు, గతజ్వరులునై యటనుండి బయలుదేరి దేవమునిగణ సంసేవితమును, స్వామిపుష్కరిణీ తటమును పోయిచేరిరి. మార్గమునఁ బోవుచు వారలు వామహీధరముం గాంచుచుఁ బ్రసన్నచిత్తులై తమలోఁ దాము దాని మాహాత్మ్యమెన్నుచు మాటలాడుకొనసాగిరి. ఇద్ది వివిధానేక మహద్వృక్ష సమలంకృతము, ధరాధరోత్తమము. ఇది వాసుదేవునకు భగవంతునకు జగత్సృష్టకు నెంతయుఁ బ్రియము. ఈ పుణ్యమయగిరి వరమును నెలవుగఁ జేసికొని పురాతనులు మునులు పురాతను భగవాను దర్శించియున్నారు. భగవద్భక్తులు దేవ పురుషోత్తము సంస్తుతించుచు నీయద్రిరాజమధిరోహించి భక్తవరదు దీవజనావను దర్శించి తన్మయులు కాఁగలరు.

ఈ మహద్గిరివరమె జగతీతలమున నెల్లతావులకును మించి పరమాత్మకుఁ బరమేశునకు నమితప్రియమైయున్నది. దేవదేవునుం దీనిమించిన ప్రియమైన తావువేరొండులేదు. ఇట్లువారు భక్తితన్మయులు దేవుని, దేవుని ప్రియతమమగు వాఁహాశైలమును నందలి స్వామి పుష్కరిణిని బొగడుచుఁ బోవుచుండనప్పుడా యుదంతము వెఱుంగంగన్న శ్వేతద్వీప నివాసులు వేలకొలందిగ సిద్ధులు వచ్చటకు వచ్చిచేరిరి. వారు క్షీరపాగరశయను నారాయణు శ్రీహరి శార్ఙ్గధరు కరుణను నాదేవుపారూప్యమునను బొందఁగలిగిరి. ఎల్లపుడా దేవదేవు నాజ్ఞలపాలించు వారై సర్వాంతర్యామి జనార్దను విశ్వకర్తను, విశ్వేశ్వరు ప్రసన్ననొనర్చుచున్నారు. ఆసిద్ధులు శ్వేతద్వీపవాసులటకుం జేరి మహత్తపోయుక్తుల నగస్త్యాది ఋషివరుల పర్వతగాముల ననుగమించిరి. ఆశ్వేత ద్వీపనివాసులు సిద్ధులగస్త్యాది ప్రముఖతపస్వుల మిగుల ప్రేమయుక్తులై పూజించిరి. ఆమునితల్లజులును నెంతయుఁ బరితప్తులై వచ్చిన యాభాస్కర సమతేజుల సిద్ధులవెల్లర నన్నివిధములఁ దగురీతి నధికముగ విధివిధానమునఁ బూజించి తనియించి తనిపిరి. ఇట్టులు మహాత్ములు శ్వేతద్వీపవాసులు సిద్ధులు, మహాతపోధనులు మునులు, దేవగురుఁడు బృహస్పతి, శుక్రభగవానుఁడు, వసుమహీపాలుఁడు నందఱుంగూడి సర్వాంతర్యామి భగవాను శ్రీశుని ప్రియనివాసమగు శ్రీస్వామి పుష్కరిణీతీరమునకుం జేరికొనిరి. అటుజేరిన వారు మేఘప్రతీకాశు పద్మపత్రనిభేక్షణు; భగవాను సందర్శనమును బొందఁజాలకపోయిరి. కాని యటవారు భగవాను నారాధించుచు నుగ్రతపం బొనరించుచున్న జితేంద్రియు శంఖపాలుని గనుంగొనిరి. రాజపుత్రుఁడు శంఖుఁడు వచ్చిన వారివెల్లరం గాంచి రోమాంచితుఁడై కడుంగడు ప్రసన్నుఁడాయెను. అప్పుడెయాతఁడు " అగస్త్యాదులు వచ్చిచేరిన పిమ్మట నేను మీకుం దర్శనమిత్తును " అన్న భగవాను తొల్లిటివలుకులు తలంపునకుం దెచ్చికొని తన్నెంతయుఁ గృతకృత్యునిగా నెంచికొనెను. ఆశ్రీహరి దివ్యవాక్కులు తలంచుచు నాతఁడువ్వెత్తుగ లేచివిలిచెను. వారలకందఱికు

నమస్కృతులొనరించెను. ప్రేమవశమున నత్తరి రాజవరుశంఖుని తనువెల్ల గగుర్పాటంది తన్మయమాయెను. సిద్ధులకు, శ్వేతద్వీపవాసులకు, మహర్షులకు, భార్గవునకు శుక్రువకు, గురువకు బృహస్పతికి, వసువువకు నెల్లరకు భక్తియుక్తిఁ జేతులు జోడించి పాష్టాంగ నమస్కారము లొనరించెను.

పరమాత్మ పందర్శనము - దివ్యమూర్తి వర్ణన

అప్పుడెయగస్త్యాది మహర్షులు, శ్వేతద్వీపవాసులు సిద్ధులు, దేవగురుఁడు బృహస్పతి, మహాముని శుక్రుఁడు, నుపరిచరవసువు, శ్రుతపుత్రుఁడు శంఖుఁడు నెల్లరు పవిత్రజీవులు శ్రీహరిం భగవంతు జనార్దను జూచుకోర్కినట స్వామిపుష్కరిణీ తటమ్మున నేకత్రితులైరి. ఆదిమధ్యాంతరహితు సర్వాంతర్యామి నచ్యుతు, గోవిందు, శ్రీమహావిష్ణు నచటమ వారుగాంచఁ జాలనివారై యేకాగ్రచిత్తులై భగవచ్చింతన మొనరింపసాగిరి. వారట విమల శుభజలముల నొప్పుస్వామి పుష్కరిణిని దినదినము మించిన భక్తితత్పరులై స్నానపావము లొనరించుచు, దివ్యసుగంధిత పుష్పముల భగవంతు హృషీకేశుఁ బూజించుచు నవ్యక్తరూపు ననంతు నాదివిష్ణు దర్శింపఁదపం బొనరింపసాగిరి. ఇటులు మూడు దినములు గడచెను. నాల్గవదినమున శుభనక్షత్రయుక్త పుణ్యదివసమున రవివాసరమున, సర్వాంతర్యామి, పాక్షాన్నారాయణుఁడు పురుషోత్తముఁడు, భగవానుఁడు సర్వలోకేశుఁడెల్ల లోకములఁ దనదివ్యతేజమున వెలిగింపఁజేయుచు సర్వమునఁ దానయై సర్వము దనయందు నొప్పదివ్యరూపమున వారలకుం బ్రత్యక్షమైతోచెను.

ఇట్టులనుకంపం దోచిన దేవు వారెంతయు భక్తితన్మయులై తెప్పవాల్పక తదేకదృష్టివి విస్మయావిష్టులై కాంచపాగిరి. అవ్యక్తరూపు వాసుదేవు శ్రీహరి దివ్యరూపమునేమని వర్ణించునది. నవోదిత సూర్యచంద్రులట్టులు ప్రకాశించు ననేకానేక నయనంబులు నవరత్న జటితసువర్ణకిరీటముల వెలుగొందు పెక్కులు శిరములు ప్రవాళములు కూర్చిన సువర్ణమయ నానావిచిత్రరత్న సంశోభిత కుండలాలంకృతము లనేకానేక శ్రవణంబులతో, కంబుకంఠములతో నొప్పునాదివ్యమూర్తి నెంతనిచూడనగును. లెక్కకురాని విశాలవక్షములు సుదీర్ఘములై పరిపూర్ణములగు నేనుగు తొండంబులట్టుల నందములగు, వివిధా భూషణా లంకృతమ్ములు వివిధానేక శస్త్రాస్త్రసంయుతములు సంవ్యాప్తములునగు పెక్కులు భుజముల, నహస్రావేకములు పాదముల నొప్పియామూర్తి యతితేజోవంతమై చూడనశక్యమై యుండెను. ఆదేవువిశాల కాయమున నదీవనవర్వతాలంకృతము లెల్లలోకములు, నెల్లదేవతలతో, దైత్యదానవులతో యోగిమునిజనములతో మానవులతో విరాజితములై తోచుచుండెను.

సాలవృక్ష శాఖాసదృశములు, సుదృఢములు, పరిపుష్పములు, సుకోమలనఖ వయుతము, సులక్షణ రేఖాన్వితములు కోమలారుణ హస్తములు, ఏన్గతొండములట్టులతి ర్ఘసుందరములనేకములు బాహువులు విరాజిల్లుచుండెను. ఏభుజములచే సాగరములు పర్వతములు వనములతోడి భూమండలము, తలవితల రసాతలాదియెల్లలోకములు నెల్లదేవతలు మనుజులు, రాక్షసులు నింకను గలయెల్ల ప్రాణులతోడి బ్రహ్మాండములును బెక్కుకీటులఁ గాపాడుచుండెనో, ఏభుజములచే వైష్ణవులకు, భక్తజనులకు, దుఃఖమును, విడుమలను గలిగించు దుష్టమానవులు, రక్కసులు చంపఁబడుదురో, నేభుజమల శరణమునొంది, దేవతలు సజ్జనులు నిత్యనిర్భయులై మనఁగలుగుచున్నారో, దేవదేవు వరమేశు నాభుజములు పొడుపుకొండ నుదయించుచున్న యాసూర్యభగవాను కిరణములట్టులు ప్రకాశించుచుండెను.

ఆ పరమాత్మనారాయణదేవు శ్రేష్ఠసుందరరూపము, రత్నసమూహములచే నొప్పుహారముల నలంకృతమై, మెఱపుల వరుసల వెలుగొందు వానకారునందలి సుందరమేఘమునట్టి కాంతులనొప్పు దేహమున నెంతయు నొప్పులు కులుకుచుండెను. మనోహరములగు, చిఱునవ్వులు వెలయించు నెఱ్ఱని పెదవులపై విశాలములగు కనులు, చామలట్టి కనుబొమలు, విశాలోజ్వలమగు లలాటము సుకోమల సుందర కపోలములు, మకరకుండల సంశోభిత కర్ణములు, నెంతయునందమయియుండెను. సుందరకర భోరువులు, పద్మసుందర మృదువదములు, ఝణఝణలాడు రత్నమణిఘటిత సువర్ణనూపురములు, విచిత్రకాంచనమయ బ్రహ్మసూత్రము నొప్పి, కనువిం దొనరించు చుండెను. ఒక్కటిగఁ జేరిన సహస్రాదిత్యుల తేజమ్మునట్టి తేజమున, వచింత్య మహదద్భుతమేరు మందరసంకాశుఁడు, నీలపర్వత వన్నిభుఁడు సముద్భ్రితోర్వ్థల మొప్ప, సౌమ్యసమాయుత విశాలలోచనుఁడై దివ్యపీతాంబరధారియై, దివ్య గంధాను లేపనమున నొప్పుచు దివ్యవైజయంతీమాలను ధరించియుండెను. అందమై, వీనులవిందుగ మెలమెల్లని మృదుధ్వనులిచ్చుచున్న చిఱుమువ్వల గజ్జెల నొప్పుచు మెఱపుల ప్రకాశించు మేనుము పట్టుల వింతశోభ వెలుగొందుమఁ బదిదివల వెలిగించు మణిపమూహాముల వలంకృతుఁడై యుదయించుచున్న చంద్రరేఖలట్టు లెంతయుగాంతులనగు వపుముల నొప్పువంగుళుల, నందములై యంకుశ, ధ్వజ, చక్ర, కమల, శంఖ, వజ్రరేఖల నొప్పుచరణ కమలముల వెలుగొందుచుండెను. తలమున్న కిరీటము వెలువడి కప్పుపముంగురులచే ముఖాంబుజము శశాంకముచేఁ ప్రకాశించు చంద్రమండలమట్లు విరాజిల్లుచుండెను. లోకేశు, పరమాత్మ శుభదృష్టులు, వ్యాలోలములు, సుప్రసన్నములునై తోచుచుండెను. వంచివ విండ్లను వంచించు వాకమబొమ్మల్లు, వాక్రింద పద్మవయవంబుల మండి

వెలువడు చూపుటమ్ములచే భయభీతులై పాపులు, దుష్టులు పాఱుచు మృత్యుసం గతులగుచుండనట నాభక్తుల, సహృదయుల డెందమ్మ లమందానందకందళితము లాయెను. సహృదయులు మానవులు వానింబొంది, దుర్లభదైవత్వము వంది ముక్తిపథగాములగుచుండిరి. దెసలలుముకొనుచున్న తనదివ్యకాంతులచేఁ దూరపుకొండను దోచుచునెల్ల దెసలఁ దనకిరణములు వ్యాపింపఁజేయు నవోదితసూర్యునట్టుల విరాజిల్లుచు నాదేవుఁడు వారలకన్నులకు విందొనరించుచుండెను. చూడఁజూడ నామూర్తినుండి వెడలుకాంతులు కనులు మిఱుమిట్లుకొన దుస్సహములై తోచెను. ఆ వెలుగులకెల్ల వారలెంతయుఁ బరితృప్తులైరి. ఆదివ్యస్వరూపము సువర్ణమయము, ప్రకాశయుక్తము, కాంతియుత సూర్యసమానమునై యద్భుతమై యుండెను. చేతులఁగలట్టి యుగ్రతరాయుధముల నుండి తీక్షణకాంతులు ప్రళయకాల సూర్యకాంతులట్లు దెప లలుముకొనుచు నుజ్వలమొనరించుచుండెను.

తనివి నెఱుంగక యింకయింక కాంచునభిలాష నందుచున్న భక్తులకాచూపులు మోదముంగూర్చుచు సౌమ్యమగుచుండెను. సహస్రానేక బాహుల దివ్యతేజమ్మున, దైత్యదానవుల రక్కసుల యసురుల హృదయమ్ములు ప్రక్కలించి వెఱపుం గొలిపి యుసురులు దీసి మృత్యువు వాతంగూల్చుచున్న, సూర్యాగ్ని తేజమ్ములుగ్ర శస్త్రాస్త్రమ్ములతోడి యాబాహువులు భక్తులకభయానంద దాయకములు శీతలములునై ప్రకాశవంతములు సూర్యచంద్రులట్టులు మనోహరములై వినోదమును గొలుపుచుండెను. ఆయశేషమూర్తి భగవానుఁడిట్టు లబ్బురముం గొలుపు రూపమ్మున శిరములందలి మణిమయ కిరీటకాంతులతోఁ బ్రళయాంతమునఁ దనకిరణమాలలతోఁ బ్రకాశించు సూర్యులట్టులు ప్రకాశించుచు శోభించుచుండెను. ఆప్రసన్న నిర్మలముఖములు మహత్తేజోవంతములైసుందర సురమ్యశరీరము ప్రళయాగ్నియట్టులు కాంతులు చిమ్ముఁ బ్రకాశించుచుండెను.

ఓం శ్రీ కుముదాక్షగణ శ్రేష్ఠసేవాపత్యప్రదాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ నారాయణార్థితాశేషజన దృగ్విషయాయ శ్రీ వేంకటేశాయ నమః

దేవుందర్శింప బ్రహ్మాదులు వచ్చుట

భగవానుఁడు శ్రీహరి కృష్ణదేవుఁడు వారలకెల్లరకుం దనదివ్యరూపమును జూపెను. భగవానటట్టి యాయద్భుతరూపము మున్నింతదనుక దేవతలు మునులు యక్షకిన్నర గంధర్వసిద్ధ చారణులు, యోగిజనులు, విద్యాధరులు తాపసులు, వాలఖిల్యులు వాదిగనెవ్వరుం జూచియెఱుంగరు. అంతనామహర్షివరులు తపోధనులు నేకాగ్రదృష్టులై ప్రేమతన్మయత వివిధానేకరత్న సముజ్వలమగునుజ్వల కిరీటముచే వ్యాలోలసుందర కుండలములచే శోభిలుచున్న ముఖకమలమున నొప్పు భగవాను దివ్యరూపామృతము వంచల నేత్రపాత్రము లంబట్టి త్రాగివేయుచున్నట్టులుండిరి. ప్రేమ విహ్వలులాముని తల్లజులప్పు డొక్కుమ్మడి నేలంబడి సాష్టాంగ నమస్కారము లొనరించిలేచి నతమస్తకులై నిలిచిరి. శుక్రాగస్త్య వసుబృహస్పతులును సువర్ణమయ గిరిశిఖరమున నీలమేఘమట్లు సువర్ణ వైనతేయు భుజస్కంధము నధివసించియున్న భగవానుం గాంచి భక్తినాసక్తి వమస్కృతులొనరించిరి. ఇటులు వారెల్లరు భక్తినేకాగ్రచిత్తులై, ప్రసన్నదృక్కులం దమ్మఁ గనుచున్న భగవానుంగని దేవదేవ ప్రసన్నుండవుకమ్మ, ప్రసన్నుండవుకమ్మ అనుచు వినతింపసాగిరి.

ఆ సమయముననె యాకసమున నొక్కుమ్మడిగఁ బాంచజన్యములట్టి దివ్యశంఖములనేకములు భంభంధ్వనులీనుచు మ్రోగసాగెను. వానితోఁబాటుగ హేమరత్నయుతములు మృదంగాదులు దివ్యవాద్యంబులు ధ్వనింపసాగెను. ఆ శంఖములయు, వాద్యములయుఁ దుముల ధ్వనులచేఁ బ్రహ్మాండమంతయు నిండి ప్రతిధ్వనులీనెను. దాన దానవులు భయభీతులై వంక్షుభిత మానసులైరి. అట నారాయణాద్రింగల వారెల్లరానంద తన్మయులైరి. వేంకట శైలస్థిత సింహాదిమృగ సంతానములు నెంతయు శాంతి ప్రమోదములఁ బ్రసన్నములై తోచెను. ఆ యతులానందమయ ధ్వనులాలించిన పితామహుండు, పరమేష్ఠి, భగవానుఁడు శ్రీహరి యాదినారాయణుఁడు శేషశైలమునఁ బ్రకటమాయెనని యెఱింగి, మునిదేవ బ్రహ్మణ్యాదులం గూడి శ్రీకృష్ణభగవాను కడకు వంజనాద్రికి వేంకటశైలమునకు వచ్చెను. దేదీప్యమాన సూర్యకిరణములట్టులు, వెలుగొందు జటాజూటమున నొప్పు త్రిపురాసురాంతకుఁడు ముక్కంటి భగవంతుఁడు శంకరుఁ డాపద్దునాలించి వేలుపుల వేలుపు వేంకట నగాధినాథు శ్రీనివాసు సాన్నిధ్యమును గ్రహించి యాదేవుంగమం గొనఁదొందరతొందరగ దూర్వాపాది ముములతో నందీశునితో నటకువచ్చివేరెము. ఆయబ్బురంపుటులివు లాలించి యాలించి వేలుపులదొర పురుహూతుఁ డింద్రుఁడు హృషికేశుఁడచ్యుతుఁడు భగవానుఁడు జగన్నాథుఁడు ప్రత్యక్షమగుట యెఱింగి దర్శింప.

సేవింపఁ గుతూహలమంది దేవతల దేవాధినాథుల వెంటనిడికొని, భగవంతు ననామయు నారాయణు సావధానచిత్తుండై పప్తసచివులతో వచ్చిచేరెను.

మఱియు నాయులివులాలించిన సనకసనందనాది యోగిజనులు, సప్తర్షివర్యులుం గూడ వేవేగవచ్చి యట దేవునిదరిసిరి. అటనాశైలమున వాయువ్యదిశను శిలాతలమునన్నున్న మునివరులకుం గానుపించిన యాయద్భుత దర్శనుఁడు దివ్యపురుషుఁడు నామంగళ ధ్వనులాలించి భగవాను దర్శింప దేవదేవుదరికి వచ్చిచేరెను. ఇట్టులెల్లరుం జేరి శార్ఙ్గధరు భగవాను పద్మనాభు సమీపించి కడుంగడు భక్తియుక్తులై ప్రసన్నచిత్తులై బంగరుకొండ నెక్కికూరుచున్న యట్టులు సుపర్ణునైనతేయు నదిరోహించియున్న భగవాను నారాయణు విష్ణునిగాంచి యెల్లరుందలలు వంచి దేవునకు మ్రొక్కులర్పించిరి; నతులొనరించిరి. ఓ దేవదేవ! జయము జయము. ఈశర్వేశ మీకుం జయమగుగాక యనుచు వారెల్లరు దేవునకు మ్రొక్కులిడుచు, ఓదేవాధిదేవా! ప్రసన్నుండవుకమ్ము. అనుచు మాటిమాటికి వేడికొనుచు వాబ్రహ్మాదులు, తపోధనులు, సిద్ధులు, శ్వేతద్వీపవాసులు, నెల్లరుంగూడ నాదేవుదివ్యతేజముచేఁ బరితప్తులై మధురిపుహరియొక్క యాప్రచండ రూపమ్ము ప్రళయకాలమునఁ బ్రచండతేజునాదిత్యుం గాంచఁజాల నియట్టులా దేవు విచిత్రరూపమున , నిజనేత్రములంగాంచను శక్తిచాలనివారైరి. అత్తరి నాదేవుతేజమున సంతప్తదృష్టులు గలవారై బ్రహ్మేంద్రేశ్వరాదు లెల్లరు నట్టెకన్నులు మూసికొనినవారైరి.

బ్రహ్మకృత భగవత్స్తుతి

దేవదేవు శార్ఙ్గధరు శరీరకాంతుల వంతప్తుఁడై కనులు మూసికొనిన పరమేష్ఠియంతలోనవె కన్నులు తెఱచి గరుడారూఢునవ్యయు నవినాశి భగవాను నైకుంఠనట్టె కనుంగొని తలలువంచి నమస్కరించి యిట్టులు స్తుతిసేనరింపసాగెను. వేవేలు తలలు కన్నులు గలదేవరా! వేడికోలిదెకొమ్ము వినతికొనుము. ఉజ్వలమణి కిరీటమ్ములు నొనరఁ దాల్చినదేవ వందవాల్గొమము గనుము. పురుషోత్తమా! దేవ! గరుడాధివాహన! ప్రణతులొవర్తును బరమపురుష పరిధి పమానదివ్యానేక సుందర, భుజముల వెలయు దేవరదండములమ గొనుము.

విశ్వతోముఖ శ్రీహరి విశ్వనాథ, దేవదేవ సనాతన దివ్యమూర్తి; ఆణువులకు వెల్లనణువు మహత్తులకును; కడుమహత్తగు హరిదండమిడుదుగొనుము. వరదసనాతన మదేశప్రణతులు; సురనాయకా పురుషోత్తమనతి పరమ జగన్నాథ భక్తజనావన భక్తిదండములిడువాడనభమ॥ సత్తునకుఁ బరునపత్తునకుంబరు, పుండరీకనయమఁ బోల్చి కొల్తు॥ కారణంబులకును గారణంబగు దేవ, కర్మయంటని శుద్ధగతి మహాత్మ॥

వర్ష మునఁ నీవు నీయందు నర్పమొప్పఁ నలరినర్ఘంబునకుఁ బరుండవగు విష్ణుపరమపురుష భూతేశ్వర భక్తిఁగొల్తు. వందనమ్ములు గైకొనుమోదేవ. ఓ జగత్పతీ! ప్రమున్నుండవుకమ్మ. సర్వభూత ప్రకృతికిని, నీవెసాక్షీభూతుండవు. చంచల విస్తృత పద్మనేత్ర వందనములు. నీవె సర్వేశుండవు; విశుద్ధుండవు. సర్వభూతాత్మలకుండవగు నీకివే వందనవశతములు. ప్రకృతి గుణములకుం బరుండవగునో జగత్పతీ! వందనమ్ములు. తొడుచున్నాడను గైకొనుము. ఓ విష్ణుదేవా! నీవవ్యయుఁడవు, ప్రభువరయ్యుండవు. నీవే బ్రహ్మవిద్యోగి జనులనెల్లయోగివి; ప్రజాపతివి. ఆనిన్నుమునులు, యోగులు దేవతానీకములు మావులు, నేరును నెఱుంగంజాలరు. నేను నెఱుంగఁజాలకున్నాఁడ. నీకట్టి యీపరమపదము విష్ణుపదము నీవ. నిన్నుంగాంచ నెఱుంగఁ గోరికలుగల ప్రభుమహేశ్వరుల విద్రాదులును నవ్యక్తరూపు నిన్ననేమియు నెఱుంగజాలకున్నారు. మితులు. కావ్యస్తవుఁడ నిన్ను వినుతిసేయ నేనుసమర్థుండను గాకున్నాను. ఓయచ్యుత! లోకనాథా! నీగుణగానమ్ముచే నెక్కడనెట్లు చేయంగలాఁడను? నాకట్టి శక్తియేది. ఓదేవాదిపా! ప్రస్తుత్యుండవుకమ్మా. మమ్ములనెల్ల విమల విశుద్ధశాంతిపూర్ణ దృక్కులఁగాంచుము. వల్లనిచూపులఁ జూడుమీశ్వరుఁడ

పర్వజ్ఞుండు శంభుండొనర్చిన భగవంతుని సంస్తుతి

అజుఁడాత్మభువు బ్రహ్మయిట్టులచ్యుతు వినుతులు, వినతులు నొనరించుచుండ నాపశుపతి సర్వజ్ఞుడు శంభుఁడు పురుషోత్తము నచ్యుతు నవ్యక్తరూపు భగవానునిట్లు స్తుతియింపం దొడఁగెను. పరావేశుని, కలిగిన కలుగనున్న యెల్లప్రాణులకు నధినాథుని పురుషోత్తము, దుష్టదైత్యేంద్ర వినాశకు, జగదుత్పత్తికారకు, జగత్ప్రాణికుఁ బ్రజాపతులకెల్లరకుఁ బుట్టువునిచ్చిన యాదికర్తకు, నమలేక్షణునకు, జగదుత్పత్తి కారణమ్మునకు, భక్తార్తిహరునకు, భక్తజనప్రియకామదునకు, వీకు నమస్కరించుచున్నాఁడ. విష్ణువకు, వీకుఁ, బరబ్రహ్మస్వరూపునకు, వందనమ్ము లొనరింతును. నీవె నిత్యుఁడవు, వ్యాకులుఁడవు, ఆదిఁడవు. జగత్కారణుఁడవు. ప్రకృతి పురుషులకుం గారణుఁడవు, ప్రభుఁడవు నీవ. నీవ సర్వభూతకారకుఁడవు. భూతేశుఁడవు నీకివే వందనములు. వేల్పులకు వేలుపువు వేలికలకు నేలికవు. కారణములకుం గారణమవు నగు నీకుముక్తాత్మలకేకమూర్తికిమ్రొక్కెదము.

జ్ఞాన విజ్ఞాన ధనులే శాశ్వత పరమపదమును, బరమధామునకును గాంతురో ఆ వరబ్రహ్మస్వరూపునకు సనాతనునకు బరంధామునకు వేలాదిత్యులట్లు ప్రకాశించు గోవిందునకు నీకు నమస్కరించుచున్నాను. ఓ దేవదేవా! ముహూర్తములు రెప్పలు వత్సరమ్ములు నిన్ననవరతావిరళపూజల నర్చించువీయమగ్రపూజలో

నీయందేలీనమగుదురు. ఓదేవేశ! సర్వోత్తమ! ఇంద్రుండును వందలశ్వమేధములొనరించి, విన్నర్చించి, భజించి దేవేంద్రత్వమును బొందెను. అమరాధినాథుండాయెను. వేవేలశ్వమేధములచే నిన్నుసన్నుతించి, నర్చించి దుఃఖశోకరహితమగు దివ్యపరమ బ్రహ్మపదమును బొందగలిగినవాడు సృష్టి ఇంతయెందులకో దేవదేవ! జగదీశ! నేనును సర్వమేధ మహాక్రతువులన్నిటిని యొల్ల దేవతలకును, దుర్లభమగు నీదేవదేవత్వమును, మహేశ్వరత్వమును బొందగంటిని. హేసర్వేశ! నీవెజగద్ధాతవు. సర్వపోషకుడవు. నీవయీజగత్తున కాగతివి. నీవయీ జగదుత్పత్తి సంహారకారకుడవు. శోకార్తిహరునకు, మోహనాశకునకు నీకే నమస్కరించుచున్నాడను. త్రిగుణాత్మకమగు మాయయిదియంతయుఁ గలిగిన నీవలననే కాని యీమాయకతీతుడవు నీవు ఓ సహస్రవదనా! సహస్రానేకలోచనా! సర్వలోకాధిపా! సర్వలోకపరాయణా! ప్రసన్నుండవ్వు కమ్ము. ఓ విష్ణుదేవ! ఆనేకానేక భుజములు నొప్పుతమాలవృక్ష వర్ణమ్మగు, ననేకవక్త్రనేత్రముల నొప్పు, జాజ్వల్యమానములగు సత్కజటితములగు కిరీటములచేఁ బ్రకాశించు నీదివ్యరూపమునకుం బ్రణామములు. సర్వమున నీవు, నీయందు సర్వమొప్పు. సర్వసాక్షికి, సర్వద్రష్టకు, నీకివేవందనములు.

మహర్షిస్తుత భగవానుని స్తుతి

ఇట్టులు పరమేష్ఠియుం, బ్రహ్మసుతియు, బ్రార్థనలు ప్రణతులు నొనరింపన్వినియుఁ గాంచియు నెంతయుఁ బ్రమోదమానసులు భక్తితత్పరులు మునివరులిట్లు ప్రార్థింపసాగిరి. హరికిఁ బరునకుఁ గృష్ణునకబ్జనాభునకును, విష్ణునకచ్యుతునకును సర్వలోకరక్షకునకు బ్రహ్మరూపునకును, బ్రణతులొనరింతుమేవేళ భక్తిమేము. ప్రాణిలోకమ్ము నెల్లఁగాపాడు ప్రోడకార్తజనరక్షకునకు నవ్యయునకు, కబ్జ నాభునకును హృషీకేశునకును నీకు; భక్తిపక్తినొవర్తుము వందనములు.

భక్తజనాభీష్టములు దీర్చుహృషీకేశ, భక్తజనావన, ప్రణతిపాల, శేషనాగశయన, వాసుదేవా, శ్రీశ, కమలాక్ష, జగదీశ, కమలమాలి, జగదాదికారణ సర్వజ్ఞ సర్వేశ, నారాయణా, శ్రీహరీ, నాగశయన, వేవేల సూర్యుల వెలుగుల వెలుగొందు దేవేశగోవింద దివ్యమూర్తి! వందనశతమ్ములివె నీకు వాసుదేవ. వందములు నీకు సతముకోదండపాణి. భక్తికైమోడ్పులివె దేవప్రణతిపాల హరిముకుంద నమస్కృతులందు మయ్య యోగిజనులును, జ్ఞానధనులును, గూడవెవ్వాని రూపముంగాంచఁ జాలరో, నిజతత్వమెఱుంగం జాలరో యాక్షీరపాగర శయనమనకు నీకు నమస్కరించుచున్నారము. ఓ భగవంతా! యనంతా! మేమార్తులము. సర్వశరణ్యా, సర్వార్తిహరు నీశరణమును బొందియున్నారము. ఓ సర్వశరణ్య సర్వేశ,

ఆబ్రహ్మాయు మొయిట్టి యీదివ్యస్వరూపమును నద్భుతమూర్తిని గాంచి యెఱుంగడు. ధన్యలము ధన్యలము. నీయనుగ్రహమతులితము. దండములు, దేవ వేవేలు దండములివె.

పనకాది పరమయోగులొనర్చిన భగవత్స్తుతి

ఇట్టులు, బ్రహ్మాదులు, మునిజనులు, బ్రార్థనలొనరించినంత సనకాది యోగిజనములిట్టులు పరమాత్మునకు నమస్కృతులొనరించి వినుతులు కావింపసాగిరి.

జయము యజ్ఞపతీ! దేవ, యక్షరపరమాత్మ! నీకు జయము జయమచింత్యా శార్ఙధరునకు చక్రహస్తునకు నీకు సదాజయము జయము. జయవిశాలాక్ష యచ్యుత జయము విభునకు నీకు సర్వేశునకును కమలదళమట్టు భూమండలమును పంటికొన దాల్చిన ప్రతాపమూర్తికి నీకు వరాహరూపున కవ్యయానందమూర్తికి జయము జయము. ఓపర్వదా, సర్వేశా! సర్వాంతర్యామీ! పద్మనాభా! ఓపురుషా, పురుషోత్తమో! మావదా! జయము జయము. జయ జయసర్వేశ! జయపద్మనాభ! జయ జయపద్మాక్ష జయవేంకటేశ!

ఓప్రభూ! నీమోహినీ మాయచే నెల్లదేవతలును, సమ్మోహితులగుచున్నారు. ఆనేకరత్న సంఛన్నము. సువర్ణమయము, సుందరసురమ్య కిరీటముం దాల్చిన యచింత్యరూపునకు, నీకు నిరంతరాభి వందనములు. యోగిజనధ్యేయున కవ్యయావందునకు నత్యంత శుద్ధునకు సర్వజ్ఞునకు నాదివేధసునకు నీకు నివె మా నమోవాకములు. ఓ వరబ్రహ్మస్వరూపా! వరదా! నతులమగుచున్నాము. అవ్యక్తువక ప్రమేయువకు సువర్చునకు నీకు నోశ్రీధరా! దండములిడుచున్నాము. మావినతులు, వినుతులు గైకొనుము. శ్రీకాంతునకు, దాంతునకు నీకు మ్రొక్కులు. భక్తజనులకు ముక్తినొసంగు లోకజనార్తిహరునకు నీకు నేవేళ వందనములొనరించుచున్నారము. ఓ పురుషోత్తమా! శక్రాదిలోకపాలకులకును, రక్షకుడవగు పీతాంబరధరునకు నీకు నిత్యము నమస్కరించుచున్నారము. ఓవిభూ ! హేనాధా! ఎల్లయందున వ్యాపించియున్న విశ్వాత్మవునీవు. వీచేనీయాకాశమెల్ల పరివ్యాప్తమైయున్నది. పద్మనమానములు, కాంతిమయములు, చంచలముల చంచలములు, కనుదమ్ములు కలిగిన, సర్వాంతర్యామివి వీవు నీకు నమస్కరించుచున్నారము. ఓశ్రీహరీ, చిన్మయరూపా! ఈసృష్టియందెందును వీచే బరివ్యాప్తము కానివస్తువెద్దియునులేదు. ఎల్లయందున నీవలరియున్నావు. స్వచ్ఛామల సూర్యునట్టి ప్రభలవెలుగొందు, నుజ్వల కిరీటహారములు దాల్చిన శుభోరువువకు నీకు వోదేవదేవ వందవము లొనరించుచున్నారము. జన్మజరామృత్యు శోకాది దోషములులేవి;

దేవదానవ మానవాదులెవ్వరు నింతదనుకఁ గాంచి యెఱుగని; విద్యుత్తునకును వధికమగు కాంతుల వెలుగొందు మాయీ విమలస్వరూపమునకు నివే వేవేలు దండము లిడుచున్నారము.

ఇంద్రాది దిక్పాలకు లొనరించిన భగవంతుని స్తుతి.

అంతనత్తఱి నింద్రాది లోకపాలకు లెల్లరుం గూడ, సర్వప్రాణి లోకాంతరాత్మ మధుసూదను నమస్కరించుచు, నంజలించుచు విస్మయోత్ఫుల్లలోచనులయి,భక్తి తత్పరులయి భగవంతుఁ బరమాత్మునిట్టులు స్తుతింపం దొడఁగిరి. పీతాంబరధరునకు, దృశ్యరూపునకు, విశ్వరక్షకునకు, విశ్వాంతర్యామికి వేవేలు వందనములు. శార్ఙ్గచాపము, నందకఖడ్గము, కౌమోదకీగదను, పాంచజన్య శంఖమును, సుదర్శనచక్రముం ధరించిన తేజోధికునకు దివ్యమూర్తికి సర్వామర రక్షకునకు నవ్యక్తునకు భక్తిపూర్వక ప్రణామమ్ములు. మధుసూదననకు, కైటభాసురహంతకు, కాలాగ్నినదృశ చక్రమున సురవైరుల నెల్లహతమొనరించిన తేజోమూర్తికి నెల్లవేళల నిర్మలమతి, నిశ్చలమతి నమస్కారములు పొవరించుచున్నారము. దేవదేవునకివె నమస్కృతులు. నుతులు. సర్వకళ్యాణభూతునకు, భక్తులకు నర్థిజనులకు వరదాయకునకు, నదృశ్యరూపునకు మేమిదే నమస్కరించు చున్నారము. పరబ్రహ్మకు, భవ్యునకు యజ్ఞస్వరూపునకు నిత్యునకు నీకునిరతంబు, మ్రొక్కులర్పింతుము. శ్రీవత్సాంకితవక్షునకు, క్రూరదైత్య దానవభయ దాయకునకు, హరికి, నీకు నెల్లవేళల మ్రొక్కులర్పింతుమేము. స్వర్గవాసులకు మాకెల్లవు డడుగని భోగభాగ్యము లొసఁగెఁడు, భగవంతునకు ఏయిడుములు నందకుండ మమ్ముల నమకంప ననవరతము రక్షించి పోషించుచున్న నీకు నేవేళ నమస్కరించుచువ్నాము. నిత్యమచలునకు వరేణ్యునకు నమస్కృతులు. అవ్యయునకు, నశరణ శరణ్యునకు నదావందనములు. క్షీరపాగరశయనా! యోగాత్మా, యోగేశ్వరేశ్వరా దామోదరా నీకు మేము పాష్టాంగ నమస్కృతులొనరించుచున్నారము. ఉత్పత్తిక్షయవృద్ధివిహీనునకు, నిత్యునకు నిర్మలునకు నిర్గుణునకు, మేమెల్లవేళల భక్తియుక్తినిదలలతో దండములిడుచున్నాము.

నీవ పరముఁడ, వనిర్దేశ్యుఁడ, వచింత్యుఁడ వజుఁడ, వక్షరుఁడ వవ్యయుండవు; నిత్యపరంధాముండవు. పరబ్రహ్మవునీవ. నీయట్టివాఁడు మఱొండులేఁడు. నీవవ్యక్తమునకేకైక మూర్తివి. మీయాపురాతన పరబ్రహ్మరూపంబు మేమెవ్వర మెఱుంగఁజాలము. తమచూపిన యీదివ్యరూపము వెఱుంగము. ఓ విశ్వేశ్వర విశ్వతోముఖ! ఈయెల్ల ప్రపంచమును బుట్టించి పోషించి విలయమొనరించు వోపర్వప్రభూ! సర్వేశ వందనములు. నీవవ్యయునకు

స్థానము. నీవ విశ్వమూర్తివి, సర్వవిశ్వకారణుడవు. భగవంతుఁడవు. నీకివే వందనములు. ప్రసన్నుండవుకమ్ము; ప్రణామములంగొనుము. జయ జయ సర్వేశ జయ జగదీశ.

శ్వేతద్వీపవాసులు

పిద్దులుపొనర్చిన దేవదేవుని సంస్తుతి

ఓవిష్ణుదేవా! దేవదేవా! పురాణపురుమనకు, శుభోరుపాదునకు, నాద్యునకు నీకు మేము నమస్కరించుచున్నారము. నీకు సురేశున కజునకు విశ్వకర్తకనాది మూర్తికి ప్రణామములాచరించుచున్నారము. దంష్ట్రాగ్రమున నుండి వెలువరింపఁబడిన, దేవమానవరాక్షసాదులచే నెల్లప్రాణులచేఁ చరాచరములచేఁ బరిపూర్ణమగు నీభూమినెల్లం బట్టి పాలించువానికి, బ్రేమ బోషించువానికి నెల్లపుడును దండములిడుచున్నాము. వరదునకు సత్ప్రైశ్వర్యప్రదాతకు, బరమాత్మకు మేము మ్రొక్కుచున్నాము. దుష్టరాక్షసులఁ దుమమాడు వానికి, సజ్జనావనునకు, సదయునకును, బ్రహ్మాండమందంత వ్యాప్తమై యున్నట్టి సర్వాత్మునకు మహాసత్వునకు నాదికారణునకఖండ శక్తికి నీకుఁ బ్రళయ కాలంబునఁ బట్టి సర్వంబును, సమయఁజేయు నీకు శాశ్వతునకుఁ, బాలకడలిం బండు పరమార్థతత్వమునకు, బాలరూపునకును నీకుఁ బ్రణతులొనర, భక్తిభావానఁ బొనరింతు మబ్జనాభ. కరుణనాదుకొమము. ప్రళయాంతమున సృష్ట్యాదిని నాభికమలమున లీలామాత్రముగ వణచి పట్టియుంచిన బ్రహ్మాండమునెల్ల లీలామాత్రమున వెలువరించి, పొడమించు, సృష్టిపొనరించు నీకు ననంత వినోదునకు నమస్కృతులు. జగత్పీడాకరులగు భయంకర దుష్టదానవులం బట్టి మాటిమాటికి నంతమొనరించి జగత్తును రక్షించు మేలొనరించు నారాయణునకు నిత్యునకు నమోవాచకములు. ఏ పరమపదమును, బ్రహ్మాది దేవతలు, నన్యులేవారును, మేమునుం గూడనెఱుంగమో అట్టిపరమపదమునీవ. వృద్ధివినాశములు లేని యాయక్షయస్థానమొవె. ఓ భగవంతుఁడా! మాయందుననుకంపఁ బూనుము. రక్షింపుము. మీకివే నమస్కృతులు, ప్రణతులు, వేవేలు దండములు, క్రైమొగుపులు. జయజయ పరమేశ! జయజయ పరమేశ జయమవ్యయానంద జయము జయము.

విశ్వరూప దర్శనము

ఈరీతిని బ్రహ్మాది దేవతలు, నిర్మల నిశ్చలమతు లగస్త్యాది మహామునులు, నవర్షులు, శ్వేతద్వీపవాసులు పిద్దులు, వసుభూపాల, శుక్రబృహస్పతులు, దూర్వాసమౌనివరుఁడు, పనకాది యోగివరులు, నింకను దేవుదర్శనముం

బొందవటకుఁజేరిన భక్తవరులాయా పరిసరముల వారెల్లరు నారాయణదేవునకు, సర్వలోక శతువాశకునకు, మాటిమాటికి నమస్కృతులొనరించుచు దేవునింజూచి విలిచి ప్రార్థనలొనరింపసాగిరి.

కమలనయనుఁడు, మహాబాహుఁడు, దేవాధిదేవుఁడు భగవానుఁడు గరుడారూఢుడు దిక్కులలమించు తేజోమూర్తియై యవ్వారి మధ్య వారినెల్లరం గరుణదృక్కులం గాంచుచు విలియుండెను. అమృతాహారముంగొను నచ్చరమచ్చెగంటులు భగవాను దివ్యకర్మలు పాటలుగఁ బాడుచు నాడుచుండిరి. కొందరు గంధర్వులాదేవుండొనర్చిన వీరగాథల గీర్తింపసాగిరి. కొందరా దేవుండొనర్చిన రావణవధను సంకీర్తన మొనరింప మఱికొందఱు కువకేశి జరాసంధ, సాల్వబాణ దుర్యోధనాదుల సంహారములు పాశ్చర్యములు కీర్తించిరి. మఱియుం గొందఱు గంధర్వవరులు హిరణ్యకశిపువధను, ప్రహ్లాదురక్షణను, వారసింహోదయమును నభివర్ణించిపాడిరి. ఈరీతిగవారు వారాదేవునాయా యవతారముల నొనర్చిన దివ్యకార్యములఁ బలుతెఱంగుల భక్తితన్మయులై వినుతించుచు, సంకీర్తనలొనరించుచు, దన్మయులగుచుండిరి. మఱికొందఱు బ్రహ్మమొదలుగఁ బీలికలవరకు నాదేవుఁడొనర్చిన మహద్విచిత్రసృష్టిని బ్రశంసించు గానమొనరించుచుండిరి.

అంతనంతన యాపరమాత్ముండు వారికిందన దివ్యాద్భుత మనోహర మూర్తింబ్రదర్శించెను. అనామయు నారాయణునట్టులు చూచుచుం జూచుచు, బ్రహ్మాది దేవతలు నగస్త్యాదిమునులు వస్వాదులు సిద్ధాదులు నెల్లరునాశ్చర్య చకితులైరి. దేవాధిదేవుని, కమలలోచను, బరమాత్ము దివ్యమహాద్భుత రూపమునన్నెల్ల బ్రహ్మాండము లొక్కయెడ వింతగ నాటబొమ్మలట్టులఁదోచెను. ఎల్లపర్వతములు నదీనద వనగ్రామములు దేవాసుర మానవులతోడి యెల్లద్వీపములు నీరేడులోకములు నెల్లస్థావరజంగమతిర్యగ్వృక్ష శిలామహారణ్య మహోరగములతో, మఱియు నింకను నదృష్టములగు నద్భుత దృశ్యములతో నిండిన బ్రహ్మాండమునంతను నాదేవురూపమున వింతతమవ్వునం గాంచియెంతయు నబ్బురమందిరి; యానందమునఁ దన్మయులైరి. కాంచఁగాంచ వారికన్నులు మిఱుమిట్లుకొనెను; మనసు లుద్విగ్నములాయెను. భయాకులులై వ్యాకులీకృత సర్వాంగులైరి. అట్లున్నవారిం గాంచిన దేవుండు విమల కమలనయనముల, శుభేక్షణములఁ బ్రసన్నుండై చూడసాగెను. అట్టులు భగవంతుచే, శార్ఙధరుచేఁ బ్రసన్న దివ్యాయత నేత్రములం గాంచఁబడిన వారెల్లరునంతలోనన్ తేరికొని మోహభయములు పాసినవారై ప్రసన్నమతులైరి. సర్వలోకేశుఁడు, విశ్వరూపధారి, సనాతనుఁడవ్యక్తుఁడు శ్రీహరిబ్రహ్మాది దేవతలెల్లరు నాలించుచుండఁ బ్రేమపూర్ణమేఘ గంభీరమధురవాక్కుల దిక్కులు ప్రతిధ్వనింపఁ జేయుచు నాయెడనాముని తల్లడాల వెల్లరంగాంచి యిట్లనియెను.

అత్యంతామిత తేజోయుతులారా! మునిబుసివరులారా! మీకు నావలనంగావలసినదేమి? మీయభీష్టములేమి. మీకోరునవేమియో కోరికొనుఁడు ఇందేమియు నిటమీకు వెనుక ముందాడవలసినది లేదు. ఈభూమిని నన్నుంగాంచిన మానవులు కొద్దికాలములోవనే తమకోరిన కోర్కుల నెల్లంబొంది కడపట సుదుర్లభమగు ముక్తినిగూడఁ బొందఁగలరు. నన్నుంగాంచిన యేరుగాని విఫలమనోరథులై పోయినదిలేదు. కావున మీరిపుడె మీమీయెడందలం గల యుత్తమవరములను గోరికొనుడు. అన్నవిన్నమునివరులాదేవునకు మఱియు మఱియు దండములిడుచు నిట్టులనిరి.

ఓవవాతవ దివ్యరూపా! మిమ్ముంగాంచి మేమే కృతార్థులమైతిమి. దేవ నీయనుగ్రహములేక, వీవు ప్రసన్నుండవుకాక నీయీ దివ్యదర్శనమేరికిం గలుగువదికాదు. ఇట్టులేరికివి మిమ్ముంగవ శక్యముకాదు. మిమ్ముందర్శించు కోరికిచేతవే చింతాక్రాంతులమై, ఓ పురుషోత్తమా! యనంతా! మీపదపద్ముముల దివ్యపరిమెళముల నొందిన యీపవిత్ర నారాయణ వగరాజమువఁ దిరుగాడితిమి. ఓవిభూ! గోవిందా! మిమ్ముం దర్శించిన మాకింకను గోరికలేమి? ఇట మిమ్ములం దర్శించి యీ పంపారపాగరము నుండి విముక్తిపొందవె మీచరణకమలమున నాశ్రయించినాము. ఓ దేవేశ! భీతింగలిగించు నీభవబంధములం ద్రెంచి మాకుముక్తి ప్రదాతవుకమ్ము. ఇట్టులు కోరిన వారియభీష్టము నాలించిన పంకజాక్షుఁడు వంకటహరుఁడు, మురహరుఁడు, భూతభవిష్యాధినేత భగవానుఁడు వారికిట్టులనియెను. ఓ భక్తవరులారా! తపోధనులారా! మీరెవ్వరేమి కోరిన నదియెల్ల మీకునొసంగివాఁడనె, ఇందునంతియములేదు. నేను బ్రసన్నుండను కాగా మీకు ముక్తియు సులభ్యమె. అదియేమిభయు దుర్లభముకాదు. ఓ మహానుభావులారా నాయనుగ్రహమున మీరాముక్తివి కల్పాంతమునం బొందఁగలరు. అంతదనుకను మీరలీ ప్రపంచమువఁ దపమెవరింప విశ్చయించికొని నాకథలనాలించుచుఁ జెప్పికొనుచు, దృఢతరాతి దుర్లభ తపోవ్రతమును బూనియుండుడు, మీకదియునేమియుం గష్టముకాదు సుఖులుకండు అనెను.

బ్రహ్మదేవుని విజ్ఞప్తి

అదేసమయమున లోకపితామహుఁడు హిరణ్యగర్భుఁడు బ్రహ్మబద్ధాంజలియై జగత్పతికిఁ బరమాత్మకు నమస్కరించి యమితతేజస్వి నారాయణదేవున కిట్లనియెను.

ఓ సర్వలోకేశ! సర్వయజ్ఞమయ! భగవంతా! యనంతా! యచ్యుతా యాదిదేవా! దైత్యులదుండగములు పెంపొందినవి. వారీయింద్రాది దేవతలనెల్లర నెల్లవిధములఁ బరాభవించి యున్నారు. యజ్ఞభాగములెల్లవారేకైకొని మెక్కుచున్నారు. అందింతయు

సతలకుం జిక్కుటలేదు. ఐన నారక్కసులేమేని యజ్ఞకర్తలకు, లోకమునకు
హాముచేయుచున్నారాయన్న అదియేమియు లేదు. యుద్ధముల నారక్కసుల
న్యదానవులను దునుమాడుటకీ దేవతలకేమియు శక్తిచాలకున్నది. పెంపొందుచున్న
దుష్టదానవుల దౌష్ట్యమునోదేవా! మీరిపుడె వినాశమొనరింపంగలరని కోరుచున్నారము.
రయదలంపుడు. ఇట్టులనుచున్న యజుని, నాభిజన్మునిగని దైత్యారి చిఱునవ్వొలయ
మెల్లనినిట్లనియెను. అగునగు, కడుంగడు పరాక్రమవంతులు మాయావులు;
మాత్కాయులు, తేజోవంతులునగు వారల సమరముల జయింప సమయింప
మెతయుఁ గష్టమగుపనియె. అనుచు సర్వాంతర్యామి భగవానుఁడు హృషీకేశుఁడు
నాశయగు విష్వక్సేనుం గాంచి యిట్టులనియెను. నీవిపుడె పసైన్యుడవయిపోయి
బాంధవముగ వవరివారముగ నాదుష్టరాక్షస సమూహమును వెదకివెదకి సమూలముగఁ
తమాడుము; ఆలసింపంబనిలేదు. ఇట్లని యటువసువుం గాంచి యిట్లుపలికెను.
మవీర! చేదిభూపాలా! నృపశ్రేష్ఠా! నీకు నీకోరినదెల్ల నేనొసఁగినాడను. నీవీసంసార
బంధముల నుండి శీఘ్రముగ విముక్తిని బొందఁగలవు. తొల్లియెల్ల బంధముల నుండి
ద్ధుడని నేఁగాపాడితిని. ఆతండొక్కడే నీకుందుల్యుఁడు, భక్తుండు. మరొండు
నీకుభక్తుండు నీకు సమానుడులేడు.

ఇట్లాచేది మహీపాలునితో, వసువుతో బలికి దామోదరుఁడగస్త్య భక్తితన్మయుఁ
గుమల భాష్పములు నించి తన్నుంగనుచున్న వానింగని యిట్లనియెను. ఓ ద్విజశ్రేష్ఠా!
మేంతయుఁ బ్రసన్నుండనైతిని. నీయభీష్టమేమి? కోరుకొనుము. అర్థియెట్టి దుర్లభమైనను
మే దానినీకుం గాదనక యొసంగంగలవాఁడను. ఇట్లలు భగవానుఁడు పలికినంత
హ్యమహర్షి మహదానందభరితుఁడై తలనుబోతులు చేర్చియంజలించి మ్రొక్కుచువాపంద
తన్మయుఁడై పరమాత్మతో నల్లననిట్లనియెను.

ఓకేశవా! మహాబాహూ! దేవదేవా! ఆదివారాయణా! ఈ పవిత్ర పర్వతరాజమున
మిమ్మిం దర్శింపఁ దిరుగుచు దిరుగుచు మాకు మూయవత్సరములకుం బైగా
గడచిపోయినవి. చిరకాలమిట నట్లులు తిరిగి తిరిగి మిమ్మిందర్శింపఁ బాలకపోతిమి.
కావునెంతయు నుద్విగ్నమతి దుఃఖితులమైతిమి. ఓ పురుషోత్తమా! నేడు ప్రారబ్ధమున,
పదృష్టవశమున, మాయనుగ్రహమున నోజగత్స్వామీ! మిమ్మిందర్శించగంటిమి.
కావున నోదేవదేవ నేవింతకు మున్నెమవమున నిశ్చయించికొనియున్న యాపరదావమును
గోరుచున్నాను. ఓ ప్రభూ భూతభవిష్యద్వర్తమానకాలముల వెల్లనాకాములయు గతికడుంగడు
దుర్భోధము, దుర్జేయము. కావి ఓశ్రీహరీ, అదుర్జేయమగు దుర్భోధమగు గతిని
వేదెలియంగోరుచున్నాను . వేవేలవిధముల వివిధయోగివి విబుధులును దెలియ
సమర్థులు కాకున్నారో అదుర్భోధమగు గతిని మాయనుగ్రహమువేఁ దెలియం
గోరుచున్నాను. అదినాకు సుబోధకమగునట్లనుగ్రహింపుము. మునీంద్రు నోదేవదేవా!

మీయందువ నాకెల్లపుడు నుత్కృష్టభక్తి కలిగియుండునటు లనుగ్రహింపుడు అనుచు విట్టులగస్త్యముని వరుఁడు కోరికొనినవిని లోకరక్షకుడు భగవంతుఁడు నవ్వుచు మేఘగంభీరవాక్కుల నిట్టులనియెను.

ఓ యగస్త్యా! నీవీవర్వతమున నొనర్చిన పూజకెంతయుం బ్రసన్నుండనైతిని. మునితిలకా నీకోరినదెల్ల నట్టులెయగుగాక! కావున నీవుకోరినయీకోర్కి నీకునే నొసంగితిని. అన్ననాలించి యగస్త్యుఁడు ముదమంది భగవంతుంగని మఱియు నిట్టులనియెను. పరమేశా! దయామయా! ఇతరులకు నెల్లప్రాణులకు సద్భక్తియుతులకు, సచ్చరితులకుం దర్శనమొసంగుచుఁ దమరీపర్వతమ్ముననే నివాసము పొనరించికొనియుండ నేమిమ్ములనెంతయుఁ బ్రార్థించుచున్నాడను. అన్న యా యగస్త్యునకు జగదీశుండిట్టులనియెను.

ఓపాపరహితా! పుణ్యజీవీ! అగస్త్యా నీకోరినయటులనే నేను శ్రీభూసహితుండనై యీపర్వతరాజమున భక్తులకు, పావనార్థిజనులకు దర్శన మొసంగుచు వాసముందును. కాని ముక్తిప్రదమును నాకాశగామియు, నచింత్యము, నానారత్నయుక్తమువగు వాయూదివ్యవిమానము గుప్తముగనెయుండును.

ఓ భక్తవరా! ఈనారాయణగిరినెక్కియీ విర్మలపావన స్వామిపుష్కరిణిని గాంచి యందు స్నానమొనరించి యీపవిత్రజలములు త్రావినాయందుననె యనన్యభక్తివి మనస్సుచేర్చి వన్నె యాశ్రయించి నాకుంబ్రీతి నొనర్చువారికి భక్తజనులకుఁ, బుణ్యమయమగు సర్వపాపవినాశకమగు విమానమునంగల వన్నెంచి నాపూజలు పొనరించువారికి నెల్లపవిత్రములు కోర్కులు నెంతదుర్లభములైనను నొసంగంగలవాడను. వందలయోజనముల దూరమున నుండియు నన్ను బవిత్రమనమున నుంచి భక్తియుక్తి వీవర్వతమునకు నమస్కరించువారును నాయనుగ్రహమునొంది, పాపరాశులు, వశించినవారై పుణ్యపదమును బొందుదురు. నిత్యమును నీస్వామి పుష్కరిణిని మనమున ధ్యానించుచు నిత్యసేవన మొనరించువారు, స్నానములొనరించు తటిపవిత్ర పుష్కరిణీ జలస్నానమొనరించుచున్నాడననుకొను వారును, పవిత్రమానసులు, భక్తులు ముక్తింబొంది తరింతురు.

.ఓం శ్రీ నవకాది మహాయోగి పూజితాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ శేషపర్వతరూపత్వ ప్రకాశనపరాయ శ్రీ వేంకటేశాయ నమః

అష్టమాధ్యాయము.

భవిష్యత్తున కలియుగమున వేంకటాద్రిని భగవద్దివ్య విమానము - దానిమహిమ.

అగస్త్య మహాముని వరుండు తనతోడి మునితల్లజులకు నట మహేంద్రగిరిని వీకధ వివరించి చెప్పెను. ఇదియెంతయు నాకర్ణ నీయము, భక్తిముక్తిదాయకము. ఓతపోధనులారా! భావినికలియుగమున నాపవిత్ర వేంకటాచలమున నాదివ్యవిమాన దర్శనము మఱలకాఁజాలదు. ఈదియింతకుమున్నె కనుమఱుగైపోయెఁగదా. మఱియటఁదోచుటయను నదిలేదు. కాని భక్తవరదుఁడు శ్రీనివాసుడు తనబిడ్డల వెట్లేమఱియుండఁగలఁడు! వారిందరింపఁజేయనే యోచించు చుండును. కావున వనన్య భక్తవరులచే భగవత్ప్రేరణ చేతనే యట నాస్వామి పుష్కరిణీ పవిత్ర తటమున దివ్యము మహోన్నతము, సూర్యునట్టి కాంతుల వెలుగొందంగల యనుపమమగు విమానము మానవులచే నిర్మింపంబడును. అద్దానిదియు మాహాత్మ్య మమేయము, మహాద్భుతము. ఆదివ్య విమానము సర్వామరులచే, నమరాధిపులచే, సంపూజితంబగుచు దేవాధి దేవునకు వేంకటనగాధి వాసునకు శ్రీనివాసునకు ననవరత నివాసమై నిశ్చల నిర్మల మతిం దమ్మున్ జేరిన వారికి భక్తియుక్తిపరులకు భక్తిని ముక్తిని నొసఁగునదై యలరారంగలదు. ఇందేమియు సందియములేదు. భక్తజనుల, త్రైలోక్యవాసుల, నెల్లప్రాణుల మద్దరింపఁదరింపఁజేయ ననుకంపంబూని తానుగవచ్చి, భగవంతుఁడు వెలకొనియున్న, లోకత్రయోద్ధారకునకు, లోకకళ్యాణ ప్రదాతకు నప్రమేయునకు, ప్రియతమమైన నివాసమైన యాయాలయమును, ఆదివ్య విమానమాహాత్మ్యమును, దేవతలును పూని వందల సంవత్సరములును, బూర్తిగ వర్ణింపఁజాలరన్న, మానవులంగూర్చి చెప్పుట యెందులకు? శ్రీభూమాతలతోఁగూడిన వాఁడై జగదుద్ధరణాభిలాషను దేవాధిదేవుఁడు వేంకటేశుఁడు, శ్రీ శుఁడు నెలవుకొనియున్న పావనీయగు వాదివ్య విమానమున భక్తి శ్రద్ధల నిర్మలమతిందర్శింపంగల మానవులా విష్ణుదేవుని ప్రసాదమున, సమగ్రహమున నెల్లబంధనములుంబాసిన వారై సనాతన దివ్యధామముంబొంది తరింపంగలరు.

కలియుగమున నక్కాలమునను పిద్దులతో చారణులతో దేవతలు, గంధర్వులతో మహర్షులు, పన్నగులతో యక్షాదిత్యులు, సమరుద్రులు, దిక్పాలురు, మరుత్తులు, చతుర్ముఖుఁడు బ్రహ్మ, శంకరభగవానుఁడు, వింకను సన్యాన్య మహాజ్ఞులటకు వచ్చి దేవాధిదేవుసీశ్వరు వరందాముని దర్శించి నుతించుచు మ్రొక్కులర్పింతురు. మానవులు భక్తి తత్పరులు పావన స్వామి పుష్కరిణీ జలముల స్నానములొనరించి దేవదేవు

నారాయణు ననామయు నమస్కరించి, యాదివ్య విమాన సంస్థితునాదిదేవు గోవిందు పురాణపురుషోత్తము నహర్నిశలు సంస్తుతులొనరింతురు. ఎట్టి పాపులును మనసులు మారి, తమచేనైన పాపములకుంబరితాపమందుచు మఱియెట్టి పాపములకుం బూనుకొనని వారై పావనమతింబోయి యాపుణ్యప్రదమందిరమున దివ్యాలయమును గాంచువారు నిస్సందేహముగ నెల్లపాపములుం బాసిన వారై సుఖులగుదురు. ఏదేశము వారైనను, ఏవారైనను ఆదివ్యవిమానమునకు నాలయమునకు నెదుట నిలిచి నిశ్చల నిర్మలమతి నమస్కరించువారు, వేంకటాచలమునకు మ్రొక్కువారు, పావనమతిం దేవుందలంచి వతులనర్పించువారు, ఎల్లబంధములు బాయుదురు. తరింతురు. భగవంతుఁడట నాలయంబువె యనుట యెందులకు, నాకొండ నెల్లెడఁ దానై స్వయముగ వసించును. ఎల్లగుహల, కందరముల, శిఖరముల, పవిత్ర పావన ప్రవాహముల, పానువుల, గుంటల మెట్టల మిట్టల, భగవంతుఁడు నానావిధముల రూపములువూని తానుగవసించును. ఒక్కొకచో దేవరూపమున, మఱికొన్ని యెడలఁజెట్టులు పుట్టలట్లుల, పక్షులు మృగములవలె, మనుజరూపమున నింకనునేమేమియో వింత రూపముల నెల్లెడఁదావయై విలసిల్లును.

కావునవే అమ్మహాదివ్య పర్వతమున నెచ్చటనేని కూరుచుండి భక్తి తత్పరుఁడై దేవాదిదేవు భగవంతు జనార్దను నర్చించువాఁడు, ఉపాసించువాఁడు భగవంతు సాన్నిధ్యముంబొందును. ఇంతయెందులకు భగవానుఁడు దయామయుడు, అచ్చట కావిత్రశైలమునకు బోజాలనివారు తమయిరవులనెయుండి తన్మయత, నాపావన పుష్కరిణిందల పోయువారి యెడను వాదేవుడు మనసుంచి వారి వినుతుల నాలించి కోర్కుల మన్నించితరింపం జేయువనుటకు సందియములేదు. అటవా కొండను, కొండదరినీ, అజ్ఞానముచేనైనను పాపములాచరించుహీనుని, శ్రీవిష్వక్సేను నాజ్ఞచే గంధర్వులు, సర్వనాశమొవరింతురు అన్న తెలిసి, చేయవలయునని పావకర్మలు చేయువారిపాటులు దుర్గతులు వేరే చెప్పుటెందులకు? కావున ముఖ్యముగనాపావన వేంకటాచలమున శేషాద్రి దరినేరును నేవిధమగు పాపమును పొనరింపరాదు, చేయము దలంపనెరాదు.

అటనాశేషశైలమున, పావన వేంకటనగముననేదియుం బ్రాకృత జీవిలేదు. దేవతలెల్లరు వాయారూపములొందియట దేవునర్చింపఁజేరియున్నారు. అందెల్లరు నాదేవుఁడును బ్రకటితరూపమునమండి సర్వముంగాంచుచుండును. కావున వటకుంబోయి విర్మలమతి, బవిత్రకార్యముల దేవునర్చించి తరించుటయె యెల్లమావవుల కర్తవ్యము.

అటంజేరి దేవద్రవ్యముల నపహరించువారు భక్తుల ధనాదుల నపహరించువారు, పాపులు పొందు హీనస్థితిని వర్ణింపనేరికింగాదు. వారురౌరవాది మహా నరకములంబొంది భూమిని నీచజీవులుగ బుట్టుదురు. కావునఁ జెప్పునదేమన నెవరు నెచ్చట నేవిధమగు పాపకార్యమునకుందొరకొనరాదు. అందునను, దేవ భక్తుల, నమాయకుల గువారల హింసింప మోసగింపఁ బూనరాదు. దుష్టులగువారులోకుల కనుమఱిగి తమ దుండగములు కొనసాగింపంగలరు. కాని సర్వవ్యాపియు, సర్వాంతర్యామియు నెల్లెడఁ దానయై యనంతనేత్రుఁడై సర్వముంగాంచు, వినుచు మనయెల్లరి హృదయములనుండి భావముల దెలియుచు చేతలం కనుచునుండువాని మఱంగ, మోసగింపనే వాని కింగాదు. కావున నెట్టి పాపపు చేతకు, భావమునకు మాటకు, నెప్పుడు నెక్కడఁదొరకొనరాదు.

స్వామి పుష్కరిణి దరిని చేయు దానాదుల మహిమ

ఓమని శ్రేష్ఠా! నారాయణ గిరివరమున నుత్తమదానము లేమేమియెనర్చిన మానవుడే పాపములంబాసి యెట్టివున్నెములంబొందును. అనియడుగుచున్న జనకనృపాలునకు నామునివరుండిట్టులనియెను.

నారాయణ గిరివరమున స్వామి పుష్కరిణీ తటమ్మున నిష్కాముఁడైయున్న దానమొనర్చు నాతఁడుత్తమ, పుష్కల విష్ణుభక్తిని బొంది కొద్దికాలమునవే యోగము నొంది వరమగతిని పొందును. మనసుమారి, పావనమతి పుష్కరిణినిజేరి యందునమునకలిడి, ఎవ్వరుతమ శక్తికొలందిగ వేంకటనగమ్మున స్వామి పుష్కరిణీదరిని, బంగారము, గోవులు, వస్త్రములు, భూములు, తిలలు సుగంధ ద్రవ్యములాదిగ యోగ్యులగు వారింగనిదానము లొనర్తురో వారలారోగ్యవంతులై దీర్ఘాయువునందుదురు. కోరికలెల్లందీరి సుఖింతురు. కడకుంబాపము లెల్లంబాపి, యుత్తమగతి నొందుదురు. తొల్లినామదేవ మహాముని యాపవిత్ర వేంకట నగమ్మునఁబెక్కువత్సరము లాదిదాతం గూర్చి భక్తి నిష్ఠల దపమాచరింపం బ్రసన్నుండై మరజ్యేష్ఠుడు, బ్రహ్మ ప్రత్యక్షంబై ప్రేమగంభీర వాక్కుల నిట్టులనియెను. ఓనామదేవ! భక్తవరా! నీవలనవే నెంతయుఁ బ్రసన్నుండనైతివి నీకోరిన వరమొయనే వేవిటకు వచ్చితివి. నీకోరువదేమియన నాదేవుంగని మునివరుండిట్టులనెను. ఓభగవాఁడా! ఈపర్వతోత్తమమునంగల స్వామి పుష్కరిణీ తీర్థముయొక్క మాహాత్మ్యమును, తద్దర్శన ఫలమును, తత్తీరమున నొనర్చు దానఫలమును నీవలన వెఱుంగఁ గోరుచున్నాడవది యెల్ల నీరువాకుందయయుంచి తెలుపుండన విధాతయతవి కిట్టులనియె.

ఓ మునివరా! క్షీరసముద్రోద్భవుఁడు చందురుడు ఈ స్వామి పుష్కరిణీ తీరమున సువర్ణాభరణమొండు దానంబొనరించి తత్ఫలితముగ సాటిలేని పరమసౌందర్యమునొంది యలరుచున్నాడు. కాముడు దీనితటమునఁగన్యాదాన మొనరించి కామదేవత్వమున బొందఁగనెను. అచ్చట సువర్ణదానము నొనర్చినవాఁడగుటనే కుబేరుఁడు ధనాధ్యక్షుఁ డాయెను. అటనాస్వామి పుష్కరిణీ తటమ్మునఁ బదునారు విధములగు దానము లొవర్చియే యింద్రుఁడును నజేయబలాదులనొంది, దైత్యులందాకి విజయముంబొందఁ గలిగెను. తొల్లి కాలజిత్తు నాఁబడునొక బ్రాహ్మణవరుండు బ్రహ్మజ్ఞానమును బొందుకోరిక నిట నీతీర్థతటమునకు వచ్చి చేరెను. శ్రీ వేంకటాధీశుఁడు శ్రీ శుఁడు తాను స్వయముగ నాతని జేరంజేరి బ్రహ్మజ్ఞానమును సుబోధల నొసంగెను. అట్లు జ్ఞానమును బొందిన యాతఁడే "బృహస్పతి" యాయెను. భూమియందెల్ల నెప్పుడు భగవానుడు ప్రకటముగ నుండనేయుండును. కానియీ వేంకటాచలమున నాతని యునికి యొక ప్రత్యేక విశేషరూపమున నుండును. కావున నటపాలకులు, ధనికులు, శక్తకొలందిగ నెల్లజనులుఁ బాత్రదానంబులొసంగనేవలయును. పవిత్రమున భక్తియుక్తి దేవు నారాధింపనే వలయును. దానిచే వారలుత్తమ లోకము లొందుదురు.

తొల్లి తొలుదొల్తను నేనె భాద్రపాదమాసమున శుక్లపక్షమునఁ బ్రాతానక్షత్రయుక్త శుభతిథిని భగవంతుని శ్రీహరివి బ్రహ్మన్నొనరింప మహోత్సవమును బ్రారంభించి యొనరించితిని. అప్పటిమండియె దేవదేవుఁవకట నుత్సవములు ప్రారంభ మాయెను. ఎల్లయుగముల భగవంతుని విష్ణుదేవుని ప్రసన్నతకునై స్వామి పుష్కరిణీతటమున, ధర్మాత్ములగు మానవు లుత్సవములను పొనరింతురు. పొనరింపంజేయుదురు. భాద్రపదోత్సవమున నింతమాత్ర ము పాసన యొనరించినను భగవంతుడు విష్ణుదేవుఁడ వ్వారికంతట నత్యంత దుర్లభములగు వరములొసంగి తనియించును. నారాయణా చలమున, దేవునుత్సవ కాలమున నాయెడకుం బోయి యుత్సవములంబాల్గొను వారుపొందు నాపత్ఫలముల నాలింపుము. ఎవ్వాడు శ్రీనారాయణాచలమునం జరుగు వాదేవుని యుత్సవమునంబాల్గొన బయలుదేరునో యాతఁడు తనయింటి నుండి బయలువెడలి పాగి వేంకటాద్రిపైపునకు పాగించిన దేవునుత్సవముం జేరు దనుక విడివ యొక్కొక్క యడుగున కొక్కొక్క యజ్ఞమొనరించిన యజ్ఞపుణ్యఫలము నొందును. శ్రీవృషభాచలమునఁ జరుగుదేవునుత్సవములం బాల్గొనవచ్చుపుణ్య యాత్రికులకుఁ దమశక్తి కొలందిగ సేవలర్పించు, సుఖమును గూర్చు వారికి భగవంతుఁ డెంతయుం బ్రసన్నుడై వారికోరిన వరదానములొసంగును. అట్టిభక్త యాత్రికులకుఁ దమశక్తికొలఁదిగ సేవలంజేయక, ఆశలమువిగియుండి యా పవిత్ర భక్త యాత్రికుల హింసించు, మోసగించి,

యిడుమల ముంచు, ధనాదులు దోచుకొను నామహాపాపులు పొందు శిక్ష కంతమే యుండదు. భగవంతుఁడు వారినెంత దనుక శిక్షించునో యెవ్వరికెఱుక ? వారుకల్పాంతము దనుక ఘోరనరకముల మగుదురు. ఆధనముల మెక్కువారి కుటుంబమువారును నరక యాతనలంబడిన వెతనందుదురు. పిమ్మట నీచాతి నీచములగు పుట్టువులంది మడియుదురు. ఆస్వామి పుష్కరిణీతటముల, నావేంకటాద్రిని భగవత్సేవలకై దివ్యోద్యానములు నాటి పెంచువారు కల్పాంతముదనుక నందనో ద్యానమున నానందింపంగలరు. విస్తరించి చెప్పుటయెందులకు ! అట నాపవిత్రస్వామి పుష్కరిణీ తీరమున వేంకట నగమున, జేసిన పుణ్యకార్యఫలము లనంతములు; వానింజెప్పంగొలదు లెంచ నేరికిందరము కాదు. ఇట్టులెంతయుం జెప్పి లోకపూజితుడు బ్రహ్మదేవుడంతర్ధానము నొందెను. అదియ నీకునే జెప్పితినన నంత నదియెల్ల వినివ జనక భూపాలుఁడు ప్రసన్న హృదయుఁడై నారాయణగిరికి దేవుందర్శించి పూజలందింప వరిగెను.

మార్కండేయుడు ముల్లోకములం గల తీర్థముల మునుకలిడిన పుణ్యఫలమందుట

ప్రపంచమునంగల పావన తీర్థములెల్ల నెట్టులెప్పుడు వచ్చియా పావన స్వామి పుష్కరిణీ జలములంగలియును? ఆట్టులెందులకు వచ్చి చేరును? ఆవతీయుండవ మునివరుండిట్టులనెను. తొల్లి మార్కండేయ మహాముని వరుఁడు భాగీరథీ పావనదీ తీరమున నుపవసించి సర్వజగత్ప్రభుని భువనేశ్వరు బ్రహ్మమగూర్చి పరమోగ్ర తప మొనరించెను. చిరకాలమునకు లోకపితామహుండు ప్రజాపతి ప్రసన్నుండై యామువి వరుందరిసి దర్శనమొసంగి, "ఓ మార్కండేయ! నీతపమునకే నెంతయుం ప్రీతుండనైతిని నీకోరునదేమియొ కోరికొనుము. నేనొసంగువాఁడ" ననెను. అట్లుతోచవలికిన దేవునకు, బరమేష్ఠికి నమస్కరించి భక్తి వినమ్రుఁడై ముని వరుఁడిట్లనెను. ఓమరశ్రేష్ఠ! మరశ్రేష్ఠ ముల్లోకములంగల పావన దివ్య తీర్థములన్నింటికి యాత్రగఁబోయి మునుకలిడంగల శక్తి సామర్థ్యములు నాకుం బ్రసాదింపుము. నాకోరువరమిదియె; యనవాలించిన బ్రహ్మచతురాననుఁడు నవ్వుచు నతనికిట్టులనియెను.

ఓ బ్రహ్మవరా! మార్కండేయమునీ! ప్రపంచమునంగల యెల్ల తీర్థముల కుంబోయి స్నానములు, మూరువత్సరములకును నేరను జేయఁడాలరు. నేనుం జేయఁడాల, నాశంకరభగవానుఁడును జేయ సమర్థుండుకాఁడు. అన్న వికఁడెప్పునదేమి? అయినను నీకు దానికై యొక మంచి యుపాయము చెప్పుచున్నాడను. ఇక్కడకుం

దక్షిణ దిగ్భాగమున రెండు వందల యోజనముల దూరమున ద్రవిడ దేశమున వేంకటాచలమన నొక యుత్తమ నగరాజముకలదు. అద్దియమరాధిపుల చేతను పంపేవితమగు పావనధరాధరము. పుణ్య ప్రదమగు నాపర్వత విశాల శిఖరమ్మున నెల్ల కోర్కులొసంగంగల పాపనాశినియగు "స్వామి పుష్కరిణి" యను పేరంబరగు నొక యుత్తమ సరసియొప్పియున్నది. ఓమునివరా! ఆ పుష్కరిణి ప్రపంచమునంగల యెల్ల పుణ్యతీర్థములకును స్వామిని, మార్గశీర్షమాసమున, శుద్ధద్వాదశి తిధిని అరుణోదయ కాలమున లోకమ్మునంగల మూడున్నరకోట్ల పావన తీర్థములు వచ్చి యా స్వామి పుష్కరిణీ పావనజలమ్ములఁజేరివసించును. అవియట్టు లెందులకుం జేరునందువా? అవి తమ్మెంజేరి మునుకలిడినవారి పాపము లెల్లందామకొని వారింబావనులంజేసి పుణ్యము లొసంగి పంపుచున్నవి. ఇఁకఁ దమ్మెంజేరిన యాపాపములం గడిగికొన నే యవ్వి యాపుణ్యకాలమున నాపుణ్యపుష్కరిణీ జలములంజేరుచున్నవి. ఓమార్కండేయ మునివరా! వీవాస్వామి పుష్కరిణికింబోయి తానమాడి యెల్లతీర్థముల స్నానము లొనరించిన పుణ్యఫలము నొందుము.

అది యెల్ల తీర్థములకును స్వామినియగుటనే స్వామిపుష్కరిణి యనంబడు చున్నది. ఓమునివారా! వీకునేమఱొండు ధర్మరహస్యముంజెప్పుచున్నా నాలింపుము. అద్దియెటింగినమటి నీకన్యమెఱుంగవలసినది యెయుండదు. ఈ పృథ్వీ తలంబునంగల గంగాదియెల్లదివ్య తీర్థములందును, మటియు మేరుపర్వత శిఖరమ్మున కైలాసమున, మందరాచలమున, బాతాళమ్మున, సింధునది తటమ్మున, మటియు నితరములగు ద్వీపములంగల తీర్థములందున స్నానములొనరించుటచే, జపతపము లొనరించుటచే, వ్రతములు హెూమము లొనరించుటచే నేదివ్య పుణ్యఫలములు కలుగఁగలవని, వేదములు, పారణములు, స్మృతులు వచించుచున్నవో అవ్వాని నెల్ల నొక్క మారేతాము పొందవలెననియెవ్వాఁడు కోరుచున్నాఁడో ఆమానవుఁడు, మార్గ శీర్షమాసమున శుక్ల పక్షమున ద్వాదశి దినమున, జితేంద్రియుఁడై నిశ్చల నిర్మలమతియై మహాపుణ్యప్రదమగు వేంకటాచలమున, స్వామి పుష్కరిణీ తటమ్మున, వేదపాఠియు విష్ణు భక్తుఁడునగు శాంతధీరునకు, శ్రుతిమాత్రసమునకు బ్రాహ్మణునకు, దీనజనునకు యేమేని శక్తి కొలందిగ దానముంజేయు నాతఁడు సర్వతీర్థముల స్నానమొనరించిన వాడేయగును. అట్టులె యింకను కలిగిన కొలందిగ పత్రాత్రదానమ్ము లొనరించువారును నాపత్సలమందుదురు. కోరిక తీరిన వారగుదురు. మునీశ్వరులు చెప్పిన యాపదునారు దానములలో నేయొక్క దానమేనియు మార్గశీర్షశుద్ధ ద్వాదశి దినమున స్వామి పుష్కరిణీ తీరమున జితేంద్రియుఁడై యొవర్చు వాతడు సర్వతీర్థముల సర్వదానముల నొనర్చిన యాతడే యగును. ఆయా

పుణ్య ఫలంబులనాతఁడు సంపూర్తిగ పొందఁగనును. ఆపదునారు వస్తువుల దానఫల మాతనికొక్కమారుగఁ జేఁజిక్కును. ఇది కడువింతయగు విషయము కదా. మార్గశీర్షమున శుక్ల పక్షమున ద్వాదశిదినమున అరుణోదయకాలమున స్వామి పుష్కరిణీ జలముల వెల్లతీర్థములు వచ్చిచేరును ఆసమయమున॥ మంత్రము:-

ధనుర్మాసే సితే పక్షే ద్వాదశ్యామరుణోదయే ।
ఆయాన్తి సర్వతీర్థాని స్వామి పుష్కరిణీజలే ॥

ధనుర్మాసమున శుక్లపక్షమున, ద్వాదశి దినమున నరుణోదయమున,స్వామి పుష్కరిణి పావనజలముల ,నర్వతీర్థములు, వచ్చియు జేరును,అనుమంత్రము నుచ్చరించుచు స్వామిపుష్కరిణీ జలముల నెవ్వారు స్నానమొనరింతురో వారఁలెల్ల తీర్థముల మునుకలిడిన పుణ్యఫలమును బొందఁగలఁరు. ఈమాహాత్మ్యమును సాక్షాద్విష్ణు భగవానుఁడే తొల్లినాకు వచించియున్నవాఁడు. అనిబమ్మపలికి తానంతర్ధాన మాయెను.

అట్టులు ప్రజాపతి స్రష్టయంతర్ధితుండగుటకు మార్కండేయుండెంతయుం జింతించెను. కానియంతనె ప్రసన్నమాననుండై విధి, విశ్వస్రష్టవచించినట్టుల నారాయణగిరికి వెడలిపోయెను. అక్కడకుఁ జేరిమునివరుఁడు స్వామిపుష్కరిణిని గాంచియద్దాని పవిత్రవిపుల విభవమునెంచి యాపావనజలమ్ముల స్నానమొనరించి యటనాపావనతటమున భగవంతు హృషీకేశుని పూజలు భక్తినొనరించెను. ఆటదేవు వర్చించుచు, స్నానములొనరించుచుఁ బావనమతినట మూడేండ్లేకమతి నాతఁడుండెను. ప్రతిసంవత్సరమాశుభ దినమున నెల్లతీర్థములరాక, యాపావన పుష్కరిణీ జలములఁ జేరిక నెఱింగి యందునఁ దానును మునుకలిడి యామార్కండేయ మునితల్లజుఁడు శార్ఙ్గధరు భగవాను కరుణచే శాశ్వతానందమును బొందెను.

మార్గశీర్షశుద్ధ ద్వాదశి నెవ్వారీ స్వామి పుష్కరిణీ తీర్థమాహాత్మ్యమును భక్తిశ్రద్ధలఁ జదువుదురో, విందురో వినిపింతురో వారియెడ భగవంతుండెంతయుఁ బ్రపన్నుండై పర్వాభీష్టఫలంబుల నొసంగి తనియించును. ఆ వేంకటాచలమున మార్గశీర్షమున శుద్ధ ఏకాదశిని ఉపవశించి ద్వాదశీదినమున నరుణోదయకాలమున స్వామి పుష్కరిణీ జలమ్ముల స్నానమొనరించి యట జగన్నాధు దేవదేవునర్చించి యేవారు పూజలర్పింతురో వారలు భగవదనుగ్రహమునఁ బావరాశి నెల్లంబాసినవారై, పావములై పరమాత్మను సుఖస్వరూపుని పరమధామమును బొందంగలరు.

శాస్త్రముల పారము వేదములు. ఆవేదముల పారమే భగవంతుఁడు శ్రీహరి. అట్లనే సర్వతీర్థముల స్వామి, స్వామిపుష్కరిణి యుత్తమోత్తమము. ఇట్లులు చెప్పి

యామునివరుండు జనకభూవరుతో ఓరాజా! మీరును ఆనారాయణగిరికింబోయి స్వామి పుష్కరిణీజలముల మునుకలిడి, జితేంద్రియులై, తత్తీరమున నున్న, యెల్లప్రాణులకు శరణ్యుడైన భగవాను నారాయణు నారాధింవుఁడు దానమీరెల్లకోర్కులు పొందినవారగుదురు అనెను.

ఆమార్కండేయుడు నారాయణగిరి కేగి దేవుదయనంది తరించెనని శతానందునిచే విన్న జనకభూపాలుఁడును మిగులముదమంది మంత్రులతో గూడి నారాయణాద్రికిం బోయి స్వామిపుష్కరిణీ జలముల స్నానములొనరించి శ్రీభూసహితు శ్రీనివాసు నర్చించి జనకుఁడెల్లకోర్కులుం దీరి మఱలమిథిలకు వచ్చి పృథ్వీపాలన మొనరించి ప్రజలందనియించి తానుతనిసి తరించెను.

శ్రీవేంకటాచల మాహాత్మ్యము మార్కండేయుని తీర్థాభిలాష

శౌనకాదులంగాంచి రౌమహర్షణి మునివరుండిట్టు లనియెను. ఓముని తల్లజులారా! తొల్లిమృకండుతనయుండు,మార్కండేయుఁడు ప్రసన్నమూర్తిం బురుషోత్తము, భగవంతు సేవలొనరించి దేవుననుకంప దీర్ఘాయువునొంది చిరంజీవి యాయెను. అటనుండి బుద్ధిమంతుఁడామార్కండేయుఁడు, భక్తిని, బయలువెడలి వచ్చి తమయాశ్రమమున నెల్లతాపసుల యెదుటనే వంగి, భూమినంటి తలిదండ్రులకు భక్తి యుక్తి పాష్టాంగ నమస్కృతులొనరించి లేచినిలిచెను. ఆనమ్రమూర్తి తత్వజ్ఞుఁడు మార్కండేయుండు పితృదేవతలకుఁ దనకడచిన వృత్తాంతమంతయుం జెప్పి వినిచి బ్రమోద చిత్తులనొనరించెను. పిమ్మట నాతఁడు వారలతో నిట్టులనియెను. ఓ మాతృదేవీ! పితృదేవా! నాకోర్కినాలింవుడు. భగవదను గ్రహమున నాజీవితము పూర్తిగఁ బెంపొందినది. ఓపుణ్యదేవతలారా! తలిదండ్రులారా! నాకుంబుణ్యతీర్థముల, క్షేత్రముల నెల్లందిరుగ దేవునర్చింపఁగొర్కియగుచున్నది. మీరిర్వురు నాయం దనుగ్రహము కలవారై పుత్రకా! సుఖమునఁబోయిరమ్ము "అనిపలికి దీవించి యనుమతించిపంపుడు. లౌకిక కార్యములందేకాని, వైదికకార్యములందేకాని, యన్నిట మాతాపితల యనుమతిం బొందుట ప్రధాన విషయము." పుత్రునాపల్కు లాలించిన పుత్రవత్సలుఁడు మృకండు మహర్షి పుత్రరత్నముం గాంచి యిట్టులనియెను. ఓ కుమారరత్నమా! నీయీ పవిత్ర భావనచే, విట్టి పావనోదారభావన గలిగిననీచేమనవంశము, పితరులము మేముమ ధన్యులము; వవిత్రులమునైతిమి. దివ్య తీర్థములుఁ బుణ్యభూములంబోయి సేవింపవలెనను కోర్కికలుగుటయేమేలు. నీమతి యెల్లవేళల మంచి యందుననే, పవిత్ర భావనల వేలగ్నమైయుంట యెంతయు మేలు. కాని నాయనా! నిన్ను వెడలిరమ్మనుటకు,

విన్నెడ బాసియుండుటకు మాకెట్టులు మనసొప్పును? మేమెట్టులుండఁగలము? ఈ విషయమెల్ల యెడల నెల్లకాలముల నందఱకుం దెలిసినదియ. వారెట్టి వారైనను బిడ్డలతోడి వియోగదుఃఖము తలిదండ్రులకుఁ గడుంగడు దుస్సహము. ఇఁకసత్సంతానముతోడి, సత్పుత్రుని తోడియెడబాటన్న దుస్సహాతి దుస్సహము.

ముద్దులబిడ్డా! యానందకందమా! నీవమాకెంతయుఁ బ్రియంకరుఁడవు; నానందకరుఁడవు. నీవెంతయు బుద్ధి మంతుఁడవు ఆస్తికుఁడవు, కడుంగడు భగవద్భక్తి కలవాఁడవు. నీతోడియెడబాటు బాధను, దుఃఖమును మేమెట్టులు సహింపఁగలము? మమ్మిం బాయక చెంత దమబిడ్డలుండం గాంచఁగలుగుటయె తలిదండ్రుల కుంగలుగు నానందములనెల్ల నుత్తమోత్తమానందము. వారల గొవ్వదగు సత్కర్మవలమే పుత్రరూపమున వారల చెంత నుండి సేవలనానందము నొసంగుచుండును. ఇట్టులుండ నోముద్దుబిడ్డ మమ్మిర్వుర నిటవిడిచి నీవెట్టు లెందుఁబోగలవు ? నీవచెప్పుము. ఇట్టులనుచున్న పితృదేవునింగాంచి తనయుఁడు మార్కండేయుఁడిట్టులనియెను. ఓయమ్మా! ఓనాయనా! నాకైమోరిట్టు లేమియు వగనొందకుఁడు. నేను ప్రతివత్సరము నియమముగ నిశ్చయముగ నిటకు వచ్చి మీయిర్వురిని దర్శించికొందును. పుణ్యక్షేత్రములకేగుటచే, బుణ్యతీర్థములమునుగుటచేఁ మిక్కుటమగు పున్నెము కలుగు ననియు అట్టి పుణ్యము చేతనే వాని సంపూర్ణకులము పవిత్రమగుననియుఁ జెప్పఁబడు చున్నది. ఇందుచే నోతల్లీ, పితృదేవా! మీరు నాకిప్పుడె, తొందరగ నాశీర్వదించి వెడలి రాననుమతియిండు.

ఇట్లు తనయుఁడు నయవినయముల తోడి యీవలుకులు వలికినంత వారిర్వురను బుత్రుం గాఢాలింగనమొనరించి. ఓమాకన్నయ్యా! నీవు చిరంజీవివికమ్ము. ఎల్లపుడానందముతో నుండుము. ఎల్లకాలము మాకానందము నొసంగుము. మిగుల ధర్మపరాయణుఁడవై యుండుము. శీఘ్రముగబోయిరమ్ము. ఇట్టులాశీర్వాదము లొసంగుచు వారందెతన్మయులైయుండిరి.

ఇట్టులు తలిదండ్రులు వలికి యనుమతి నొసంగినంత మృకండ దారమతి తనయుఁడు మార్కండేయుడు తలిదండ్రులకుం బ్రదక్షిణ నమస్కారము లొనరించి తీర్థయాత్రలు పానరింప సదవకాశ మార్గమునఁ బ్రస్థానమొనరించెను. కాశీనగరమున పుణ్యభూమిని జేరి పవిత్ర గంగానదిని స్నానమొనరించి యొడ్డున కెక్కి విశ్వనాథ భగవానునకుం బ్రణామము లొనరించి యచటవే తీరమునఁగొంత సమయము దమక నిటునటు తిరుగ సాగెను. ఇంతలో వాతనికట వాకమున వైష్ణవాగ్రణి వక్షిణేష్ణుఁడు ఖగపతి గరుడుండెగురుచుఁదిరుగుచుఁ గావంబడెను. అంతనాతఁడు తార్క్ష్య నైతేయుం గని యిట్టులనియెను.

ఓవైనతేయా ! విష్ణువాహనా ! మీకివేనమస్కారములు. తమరిప్పుడెచ్చటి కేగుచునున్నవారు ? ఓ మహామతీ ! పుణ్యతీర్థముల, పుణ్యక్షేత్రముల యాత్రపావరింప నెంతయుంగోరికి పొందినేనిచటికి వచ్చితిని. ఓఖగేశ్వరా ! మహత్పుణ్యక్షేత్రములు, పుణ్యతీర్థములునేవి ? దయయుంచి వానినాకు వివరించిచెప్పవే. యన్న వినిగరుడుండాతని కిట్టులనియెను.

మార్కండేయునకు గరుడుండు
వేంకటాచల మాహాత్మ్యమును జెప్పుట

ఓమునిశ్రేష్ఠ మార్కండేయా! వేనిదే తత్వవాక్యమును వచించు చున్నాఁడను. సావధానమతినాలింపుఁడు. తీర్థస్థానంబులఁబరమోత్తమ తీర్థస్థానము, క్షేత్రమ్ముల నుత్తమోత్తమ క్షేత్రముంజెప్పుచున్నాడ. మనసుంచి వినునది. ఇచ్చటికిందక్షిణమ్మున సువర్ణముఖరీ నదియతిపావనము కలదు. తత్తీరమున వేంకటాచలమను మహత్పర్వత మొండుకలదు. అచ్చట వెల్లవారు శాంతి సుఖములు, శుభములు పొందఁగలరు. వరమువప్పువును, వరముమగాంచను, బొందను బ్రార్థనలొనరించుటకు, సంస్తుతు లొనరించుటకుఁ బరమయోగులు, మౌనివరులచటనె వసించుచుందురు. అప్పర్వతమునకుఁ బున్నెంపుకొండకీ ప్రపంచమున నెన్నెన్నియొ పవిత్ర నామములుకలవు. అందువఁగొన్ని పుణ్యమయంబులు నామంబులు నీకుంజెప్పివినిపింతును. శ్రీవేంకటాద్రి శేషశైలము, నారాయణమహీధరము, అంజనాద్రి, సువర్ణాచలము, రత్నగిరి, ఇత్యాదు లింకను నెన్నెన్నియో పెక్కులు నామమ్ములద్దానికిం, భువన ప్రసిద్ధము లుత్తమంబులు పరమ పవిత్రములు, పుణ్య ప్రదములుకలవు. అద్దాని సంకీర్తన మెల్లపాపముల నాశమొవర్చును ; తద్వందన మెల్లవిధముల సౌఖ్యముల నొసంగఁగలదు. దానింగూర్చి చేయు యాత్రయెల్లదేవతలచే సంపూజితమగును. ఇట్టులా వేంకటా చలమన్నివిధముల మహావీయము; దాని మహిమయత్యంతము. సమస్త తీర్థము లందునకు వచ్చి చేరుచుండును. తీర్థంబులందెల్ల పుణ్యతీర్థము, ముఖ్యము, స్వామి పుష్కరిణి అద్ది స్వామి సరోవరమనియనబడును. అదియచ్చటన శైల రాజముననే కలదు. దానిమాహాత్మ్యంబు నేనేమి వచియింపంగలను? అద్దాని పశ్చిమ తీరమున నత్యంత సౌమ్యమూర్తి ప్రపంచమునకుం బరమోపకారి, సాక్షాద్భావరాహ భగవానుఁడు తన ప్రియురాలితో గూడి నివాసమొనరించుచున్నవాఁడు. దానికిం దక్షిణతీరమ్మున శ్రీవైకుంఠపురవాసి వరదాత నర్వేశ్వరుఁడు విష్ణుభగవానుఁడు శ్రీలక్ష్మీదేవతతోఁగూడి చిరకాలమునుండి నివాసమొనరించుచునున్నవాఁడు. వారల సేవలొనరించుచు

దేవతలెల్లరు నచటనెవపించుచున్నవారు. ఓ మార్కండేయమహాముని! మీరును నటకు వేంకటాచలమునకుం బొండు. అటస్వామి పుష్కరిణిని స్నానములొవరించి, శ్రీవేంకటాధీశు భగవాను శ్రీనివాసు దర్శనమొనరించి పరమానంద హృదయులు కాగలరు. నేనునిప్పుడా వేంకటనగమ్మునకే దేవుదర్శించి భగవాను సేవలు చేయుటకే పోవుచునున్న వాడను. అటవిప్వక్సేనుడు, శేషాగుడు పెక్కు దినములనుండి, దేవుని సేవలు చేయుచునున్నవారు. ఈ ప్రపంచమునందెకాదు, ముల్లోకముల శ్రీవేంకటాద్రికి నీడగు పుణ్యప్రదేశమేదియులేదు. అట్టులే స్వామి పుష్కరిణికి సమమగు పుణ్యతీర్థమే దియులేదు. ఇట్టులు వచించియా శ్రీగరుడాల్వార్లు వేంకటాచలమునకు నెడిరి వెడలిపోయిరి. ఇట మునిసత్తముడా వినతాపుత్రు పలుకులాలించి ఎంతయు ముదమందిన వాడై విస్మిత భవమ్మునందే నీవఖగేశ్వరుదయను పరమ పుణ్యక్షేత్రమును, పావన తీర్థమును వినితెలిసితిని. ఇది నాపున్నెమె, యదృష్టమె. నేనిప్పుడెయచ్చటికిం బోయి దేవుసేవించి తరింతు ననియటకుంబోనుత్కంఠుండాయెను. అప్పుడయాతడు ముందునకు సాగిపోయి కతిపయదినములకు సువర్ణముఖరీనది నికటకమునకుం జేరెను.

శుద్ధుడు మార్కండేయుం గలిపి - వేంకటాచలమువ కేగుట.

అప్పుడు జ్ఞానధనుడు గుణాతీతుడు మార్కండేయుడా సువర్ణముఖరీనదికుత్తర భాగమున శేషాచలమునుగాంచి తన్నికటమునకుం బోయెను ; ఆకొండ చటియను గపిలతీర్థముందరిపెను. దైవయోగమునవప్పుడగస్త్యమువివరుశిష్యుడు శుద్ధుండమ వాతడచటికివచ్చెను : వచ్చిన యాతడు మార్కండేయుంగలిపెను. ఆకపిల తీర్థమునకుం బైనబైన గ్రమముగబెక్కులు తీర్థములు, ఇంద్ర తీర్థము, విష్వక్సేన తీర్థము, అగ్ని తీర్థము, బ్రహ్మ తీర్థము, వప్తర్షి తీర్థములు, వంచాయుధ తీర్థములు మున్నగునవి యెన్నేనిగలవు. శుద్ధవామకుడగు వగవ్యమువివరుశిష్యుంగూడి మార్కండేయమహాముని కపిలాది వదునేడు పావన తీర్థముల స్నానములొవరించి పవిత్రుండాయెను. దానికింబశ్చిమమువనా వేంకటనగమ్మున వధిగమించి యందందుం గల బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర తీర్థములం దానములాడి యింకను వారాయణాద్రి పైకెక్కి యట, భక్తప్రహ్లాదు వనుగ్రహించి వరములొసంగిన, యానందనిలయమూర్తివకు లక్ష్మీవృపింహదేవునకు నిలయమగు, ప్రపంచమున, మప్రసిద్ధమగు వారపింహ గుహాస్థానమును దర్శించెను. ఓమధుసూదనా దాసానుదాసులము, కనికరింపుము, రక్షింపుము. అని ప్రార్థించి నమస్కరించి ముందునకు సాగి శుద్ధునితో స్వామి పుష్కరిణిని సమీపించెను. ఆపుణ్యమహాతీర్థమున విధి పూర్వకముగ, సపంకల్పముగ స్నానమొనరించి,

దానిపశ్చిమ తలమ్మునంగల పృథ్వీధరుండగు శ్రీ శ్వేతవరాహమూర్తింగాంచి సాష్టాంగ ప్రణామమాచరించి మఱియుదేవుని స్తుతింపందొరకొనెను. సర్వలోకస్వరూపా! వరాహమూర్తీ నమస్కృతులు. మహాజలముల మునిగియున్న చరాచరముల తోడి మహద్భూమండలమును బట్టి యెత్తి, మహాజలరాసినుండి యుద్ధరించి, తనయొంటి పంటికొమ్మునం బట్టి యుంచిన స్వయంభువు భగవానుఁడు మమ్మనుగ్రహించుంగాక. ఓ పురుషోత్తమా! పోత్రీరూపానీకివే నమస్కారములు. వరదాతా! స్వామిపుష్కరిణీ తీరవాసా! వందనములు. అచ్యుత, అనంతా, ప్రభువరా, శ్రీవేంకటవరాహదేవా! ప్రణామములు, సర్వమంగళ స్వరూపా! మంగళప్రదాతా! భగవంతా, భక్తరక్షకా, అనేక ప్రణతులు. దేవదేవా! కైమొగుపులు. దయామయాతలతోడి దండములు. ఇట్టులాదేవుని స్తుతులొనరించి, చరణోదకములు గ్రహించి, త్రావి, యటనుండి పుష్కరిణీ దక్షిణ తటమునకుంబోయి యట దేవుని మందిరముంగని, ప్రదక్షిణములు, వందనములు పొనరించి లోనికింబ్రవేశించెను. అందునట శంఖచక్రగదా ధారిని, వరదాతను, వారిజేక్షణు, భగవాను, శ్రీవేంకటేశుం దర్శించెను. మఱియు మఱియు నావేంకటనగాధీశునకు శ్రీశునకు మ్రొక్కుచు నిట్టులత్యంతోత్తమ సంస్తుతి నొనరించెను. "పవలురేయిచే యువారల నూర్యచంద్రులం గన్నులందునను, భాగ్య దేవతను రమాదేవిని పెన్నురమునను దాల్చినవాడా! లోకములనెల్లంబుట్టించు బమ్మకుంబుట్టువునిచ్చి బొడ్డుతమ్మిని బొడమచేసినవాఁడా! ఋషిమునిగణముల, తావనుల తలపులనుండి వారిం దన్మయులుగఁ జేయువాఁడా! లోకాధినాథు శంకరు భక్తవశంకరుచే నిరతముం బూజలం బొందువాఁడా! నీకివే వినతులు, వినుతులు పొనరించుచున్నారము. కామదేవు మదమని కన్నయ్యకువంజలి. వేంకటాద్రి వాసనీకిదెవేడికోలు. ఇడుములుడిపి, వగపులెల్లను దొలగించు వరద! వేంకటేశవందనములు కమల నయనదేవకరుణా పయోనిధీ బ్రోవుమయ్య భక్తి ముక్తి నొసఁగి నారాయణ నగవాసా! కారుణ్య పయోధివరద కమల దళాక్షా! క్రూరాసురసంహారా! ధీరనమస్కృతులు గొనుమ దీనశరణ్యా! కరుణింపుము రక్షింపుము! కరివరదాకనుల విందు కావింపుమయా! ధరణీధర! కైమోడ్పులు; మురళీధర వందనముల మ్రొక్కులు గొనుమా; పుండరీకనయన దండమల్వేవేలు, వందనములు మాధవామరారి. అంజనాద్రివాసఁ యంజలింతుము. కృప, నాదుకొనుము మ్రొక్కులబ్జ వాభ.శ్రీవేంకటాద్రినాథుండు కాకవేరొండు నాథుండు లేడు, ప్రభుండులేడు. ఎల్లపుడా వేంకటేశువే స్మరింతుము స్మరింతుము. శ్రీహరీవేంకటేశా! ప్రసన్నుండవుకమ్ము. మంగళప్రదాతా! శుభసంవిదాతా! వందనంబులందికొను మేలు కొనుము. మీదు పాదపద్మములను చేకొనికొల్వ, వచ్చినాము. దూరభూమినుండి, పాదపద్మ మిమ్ము

పాలింపుమీ మమ్ము చేదుకొనుము కరుణ శ్రీనివాస, మేమజ్ఞానులము. మావలన నెన్నేనిదోషములు కలుగవచ్చును. శేషశైలశిరోమణీ ! శ్రీనివాసా ! అవ్వానినెల్ల క్షమింపఁగల వాఁడవునీవ, క్షమింపుము, క్షమింపుమ.., దరిఁజేర్చికొనుము. తరింపంజేయుము. ఇట్టులు శిష్యవరుఁడు శుద్ధునితోఁగూడి మార్కండేయుఁడు భక్తి భావమున నాదరమ్మున స్తుతులొనరించితలను జేతులు జోడించి, చేర్చియంజలించి యద్దేవునెదుట తన్మయతనట్టే నిలిచి యుండెను.

మార్కండేయునకు, శుద్ధునకు దేవుచే వరప్రాప్తి

అప్పుడు వేంకటేశుండు మార్కండేయుంగనియిట్టులనియెను. కడుంగడు బుద్ధిమంతా! పాపరహితా! మార్కండేయా! నీవలననే నెంతయుం బ్రసన్నుండనైతిని. అటనప్పుడాగరుడుని మాటలాలించియప్పుడె యిటకు వృషభాచలమునకుం దరలి వచ్చితివి. నన్నెంతయు యుక్తముగ భక్తియుక్తిని పరిపూర్ణ సంస్తుతు లొనరించితివి. నీకోరిన వరమ్ములీయ, నేనున్నవాడను. కోరికొనుము. అన్నదేవునాలించిన మునివరుం డిట్టులనియెను. ఓదేవా! జనార్దనా! వేంకటేశా! నాకెల్లపుడు, నామనమ్మునఁ ద్రికరణముల మీయందున నిశ్చల నిర్మల నిరంతర భక్తి, స్మృతి వట్టియుండవలయును. ఇదియనాయభీష్టము. కావుననోభక్తవత్సలా! నన్నటులు తీర్చిదిద్ది రక్షింపుము. ప్రభూ నమస్కృతులు; అనిన మార్కండేయునకు నట్టులెయగుంగావుత మని పలికి భగవానుఁడు శ్రీహరి అగస్త్య శిష్యవరు శుద్ధుంగని యిట్టులనియెను.

ఓపవిత్ర శుద్ధమునీ! నీచేనెన్నెన్నియో దుష్కర్మలు, పాపములువైనవి. వీవోపరితప్తుఁడవై నన్ననేవించితివి. మత్సేవాప్రభావమున నవియెల్ల శాంతించివి; వశించిపోయినవి. నీవు శుద్ధుండవై పార్థకనాముఁడవైతివి. ఇటనావిమానమును ప్రదక్షిణించుము. పిమ్మట నిటనుండి గురునాశ్రమమునకుం బోయి గురుసేవల ధర్మాచరణ మొనరింపుము, తరింతువు. అవినంత శుద్ధుండు దేవమందిరమును ముమ్మారు ప్రదక్షిణములొనరించి, దేవునకుంప్రణామము లొనరించి నిలిచెను. అప్పుడా శుద్ధుంగాంచి, మార్కండేయముని తల్లజుండిట్టులనియెను. "ఓశుద్ధమునివరా! మీరెచ్చటినుండి వచ్చినారలు? మీగురువరులెవరు? వారి పవిత్రాశ్రమ మెచ్చటం గలదు? మీచేనైన, భగవంతుని శ్రీహరిసేవలచే వశించిన యామహాపాపములేమి? నాయందున దయ గలిగినదియెల్లఁ దెలియంజెప్పుడు.

మార్కండేయ మునివరునితో శుద్ధమునిచెప్పిన తనచరితము

ఇట్టులడిగిన మార్కండేయ మునివరుంగాంచి శుద్ధుండిట్టు పలికెను. ఓమునివరా! నాచరితమును నిక్కముగ నున్నదానింజెప్పెద నాలింపుడు. కాంచీదేశమున మధ్య రాష్ట్రమునమండు వాడను నేను బహుకుటుంబీకుడను. కుంటుంబపోషణమునకై నేను కాదనక దుర్దానములను బట్టువాడను. కట్టుబట్టయుఁ దినఁదిండియు లేనివాఁడవగుట నూరూరందిరుగువాఁడను. పాపినై యేకోద్దిష్టముషోడశ శ్రాద్ధాన్నములను భుజించు వాఁడను. భ్రాంత చిత్తుఁడనై యెల్లపుడు డబ్బుడబ్బని తిరుగాడుచుండువాఁడను. స్నానసంధ్యలు, జపహోమములు, దేవాతిథిపూజలు, వైశ్వదేవము, జపయజ్ఞములు, బ్రహ్మయజ్ఞము, మున్నగునవేమియునే నొనరించియెఱుంగను. పాపినగునన్నుంగాంచి యాగ్రామ వాసులెల్లరుమ మహాబ్రాహ్మణుడని యనాదరమున హేళనగఁ బేరిడి పిలిచెడివారు.

నాయిల్లాలు రేవతియెంతయు బుద్ధిమంతురాలు. ఒకదినమున నామెనాతో నిట్టులనియెను. ఓబ్రాహ్మణవరా! పతిదేవా! కుటుంబమును బోషింపవలెనను కోర్కిని మీరిటనెన్నేనియుఁ బాపకర్మలాచరించియు, నెందునేమియు ధనమును బొంద జాలకున్నారు. ఓ బ్రాహ్మణా! ప్రేతమునుద్దేశించియీయఁబడిన గోదానములు, వస్త్రదానములు గ్రహించితిరి; భోజనములు మెక్కితిరి. ఇట్టులెప్పుడును నేనెన్ని నింద్యకర్మ లాచరించితిరి. ఇట్టులెడతెగని పాపమ్ములొనరించియు నింటనేమియు గనరాదు. లేమియేలేమి. ఇంటబిడ్డలాకటన్మాడు చున్నారు. మీకును నాకును, గన్నబిడ్డలకును గట్టబట్టలులేవు. మనమెంతయు దరిద్రులమై యున్నవారము. ఇట్టులయ్యు మీమనమున నీచింత యావంతయుఁ గలుగకయున్నది. నిశ్చల నిర్మల మనమున భక్తి యుక్తి నొక్కమారునమస్కరించినను ఆయురారోగ్యైశ్వర్యము లాదిగ సర్వము నొసంగంగల దేవోత్తముండు వేంకటాధీశుండని జ్ఞానిజనులు వచించుచుందురు. కావున నోవిప్రవరా! మీరచ్చటికింబోవసంసిద్ధులుకండు. మనకిచ్చటకు నుత్తరపు దిక్కున సువర్ణముఖరియను పవిత్రనదికలదు. దాని తీరముననే వేంకటాద్రియను శ్రీహరిక్షేత్రమొండుకలదు. ఆకొండ నావేంకటాద్రీశు శ్రీశుసేవింప విప్పుడెయిట నుండి బయలువెడలుఁడు. స్త్రీలెల్లరు లక్ష్మ్యంశా సంభవులుగ నుందురని, విద్వాంసులు జ్ఞానివరులు వచించుచుందురు. కావున వావాక్కులు ప్రమాణముగఁగొని సుఖసంప్రాప్తికై తొందరగ బయలువెడలుడు. ఇట్లను నాప్రియురా లి పలుకులాకర్ణించి యప్పుడెపయనమై యైదుదినములకు నేను సువర్ణముఖరీ నదివి దరిసి యగస్త్యమునివరు నాశ్రమమును జేరితిని. ఆసువర్ణముఖరీతటమున

శంకరునకు, శ్రీశివదేవునకు నెదుటఁ దపమ్ము నాచరించుచున్న యగస్త్యుంగాంచి" ఇదోమునివరా! మీకు నమస్కరించుచున్నాను. అని నమస్కరించి చెంగట నిలిచితిని. వరమదయాళుఁ డగస్త్యముని సత్తముఁడు నన్నుంగని, " నీవెచ్చిటి నుండి వచ్చు యున్నాడవు? ఏమి కారణమున నీవిట్లుదుఃఖితుఁడవుగ నుంటివి? ఇటనేమిపని? అని యడిగెను. అంతనాతపోధనుకుంభ సంభవముని తల్లజుంగని నేనిట్టులంటిని. ఓకరుణాసాగరా! పాపులందెల్ల మహాపాపిని. నన్నుందయను బ్రోవుము. మత్కృతమ్ములవియెల్లమీరు మీతపోబలంబున నెఱుంగంగలరు. కాంచీ ప్రదేశమ్మున నొక గ్రామము నా నివాసము ఆగ్రామవాసులెల్లరునన్ను మహాపాపినిగనెంచి, మహా-బ్రాహ్మణుఁడని హేళనగ పల్కుచుతేలికచేతురు. అందువలన నేనెంతయు దుఖితుఁడనై, శ్రీవేంకటాద్రిం దర్శింపఁ గోరికవడివచ్చితిని. నాయెనర్చిన యేపుణ్యఫలప్రాప్తి గనోమార్గమధ్యముననేయిటఁ దమరునాకుం గన్నులంబడిరి మీదివ్య దర్శనమాయెను. గత జన్మముల పుణ్యఫలముగనే సజ్జనుల దర్శనమగును. మీరు నాయందు ననుకంపంబూని నన్ను శిష్యునిగ స్వీకరింపుఁడు నేనిదే మీశిష్యుడను. నన్నుం బాపకర్ముని కాదనక గ్రహించి ప్రవిత్రునిగ నొనరింపుడు. ఇట్టులనుచున్న నన్నుంగని యా తపోధనుం డిట్టులనియెను. అగునగు తపోబలమున నాకంతయువిదితమాయెను. నీవింతయుఁ బాపమాచరించితివి. కాని శ్రీవేంకటాద్రికింబోవనీకుమతియాయెను. దానిచేనీవిపుడు పరిశుద్ధుఁడవైతివి. ఇట్టులని చెంతనుగల ద్విజవరులంగనుగొని, ఓపాటులారా! "నీవుశుద్ధుండవయితివి" అని మీరెల్లరీతవి బలుకుండని, వారట్టులన్నంబిదుననన్నుంగవి మఱల నిట్టులనియెను. ఓబ్రాహ్మణా! నీవుశీఘ్రమ్ముగ శ్రీవేంకటాద్రికిం బొమ్ము. అట భూవరాహదేవుని, లక్ష్మీశు వేంకటనగేశుని దర్శించి భక్తిని సేవలొనరించియిట కుం దిరిగిరమ్ము. తదువరి పాపములెల్ల నశించిన నీకువే శీఘ్రమ్ముగ మవలమ్ము లొసంగంగలవాఁడను. భగవానుఁడగస్త్య మునివరుడిట్లు వలికి సేవాక్రమముమ బాగుగనుపదేశించిననట్ట నుండి, పయనమొనరించి పంపెను. అచ్చటనుండి వచ్చుచు అదృష్టవశమున మార్గమున, బ్రమోదాతిశయముగ మిమ్మువేఁ గాంచఁగలిగితివి. అదినాభాగ్యము.

శుద్ధుడు మార్కండేయుడు అగస్త్యాశ్రమమునకుం బోవుట

నే నగస్త్యమునివరు శిష్యుఁడను శుద్ధనాముఁడను అని మతీయువిట్టులనియెను. ఓమార్కండేయమునివరా! ఆనువర్ణముఖరీ నదీతీరభూమిని దయావిధి యగస్త్యమునివరు నాశ్రమమునకుంబోవుదమా! వేంకటాచలమాహాత్మ్యమువెఱింగిన వారలందెల్లమేటి, పూజ్యానగస్త్యమునివరుంగాంచ మీరు వత్తురే? మీయభిమతమేమి? వచింపుడు

అన్నశుద్దువకు మార్కండేయుఁడిట్టులనియెను. అమ్మునిపుంగవుందర్శింపనేనునువత్తును. ఆసువర్ణముఖరీతీరమువకు, కుంభ సంభవమున్యాశ్రమమునకు నీతోనన్నుంగొనిపొమ్ము. ఇట్టులన్నంత నాయిర్వురు సుజనవరులు నావేంకటనగమును మెలమెల్లందిగి సువర్ణ ముఖరీనదికి నగస్త్యాశ్రమమునకుంబోయి చేరిరి.

ఆటనగస్త్యమునివరుండనేకులు సజ్జనులనడుమ తజ్జనసేవింతుడై కూర్చుండి యుండి, వారలకెల్లరకును శ్రీవేంకటేశకథా వ్యాఖ్యానమునఁ దత్పరుఁడైయుండెను. శుద్దుండును, మార్కండేయుండును నచ్చటి వారెల్లరకును, విశేషించి, యగస్త్యునకును వినయవినమితులై నమస్కృతులొనరించి, యగస్త్యమునివరుచే నత్యంతము. బహుమానితులు సంపూజితులునై తామును నాసభాజనమధ్యమునఁ గూరుచుండిరి. ప్రసన్నచిత్తుఁడానందమయుఁడు లోపాముద్రాపతి యగస్త్యుఁడు ఓబ్రాహ్మణవరులారా! భక్తవరులారా! శ్రీవేంకటగిరిదేవుల మాహాత్మ్యమును మహచ్చరితమును మనసుంచి యాలింపుడు" అనియిట్టులు చెప్పసాగెను.

అగస్త్య వర్ణిత వేంకటాచలవైభవము

ఓభక్తవరులారా! పావనమతులారా! పాపనాశనమగు శ్రీ వేంకటాచల మాహాత్మ్యం బెంతయు నాలింపందగినదియ. దావివర్ణింపఁజెప్పనేరికిని వశముకాదు. విష్ణుదేవునకు లోకైకారాధ్యున కది ప్రియతమ నివాసము. దేవుండు సర్వవ్యాపి,అవిభక్తుఁడు. ఆతడంతట నున్నవాఁడె. కానియాతని యనురాగమిందెక్కుడు. కావున నాతని ప్రేమభావమిందెక్కుడు కావుననేదీని మాహాత్మ్యంబమితము. ఆతఁడు కరుణామూర్తిజగద్వాసుల మానవులం దరింపఁ జేయనేయాతఁడిందు ప్రేమమూర్తియై నెలవుకొనియున్నవాఁడు. ఒకప్పుడు దేవుని దర్శింపనెల్ల లోకములు తిరిగితిరిగి బ్రహ్మాదులతో, దేవవరులతో, ఋషిమునులతో మేమును దేవునిచటనే కాంచి తన్మయులమైమితి. ఎల్లరమాస్వామిపుష్కరిణివి స్నానంబులొనరించి తన్మయత దేవుందలంచుచుండ నాపుష్కరిణీ తీరమున దేవుని దేవాలయముందోచెను. అందున శ్రీనివాసుడు లక్ష్మీయుతుఁడు దర్శనమిచ్చియెల్లరం దనియించెను. ఆదేవతామూర్తి కరపద్మముల శంఖచక్రములు పట్టియుండెను. తవయెడమ చేతిని వామజంఘనునిచి నాపదపద్మములు శరణందిన వారికీ సంపార పాగరము జామదప్పమెయగుము. కావున నాచరణకమలములె యెల్లరి కాధారము, వద్గతియని యాదివ్యమూర్తి తెలుపుచునున్నవాఁడు. భక్తుల మనంబులకొర్కెల నొసంగ, మనోరథంబులు తీర్పనేమనడుము కట్టియున్నాను, సంసిద్ధుఁడను. అని తెలుపుచు రెండవచేతిని కటిబద్ధముగఁజూపుచుండెను. లచ్చికకిరవగు పెన్నురంబువాని, చిఱువవ్వు

మ్మొలలుగాయు మోముచందురువాని, సర్వభూషణాలంకృతు, శ్రీవేంకటేశు, శ్రీనివాసు, శ్రీహరినెల్లవారును గనులపండువుగఁ గనుంగొనిరి. అప్పుడెల్లరాదేవునకు, బడిపడి నమస్కృతులొనరించి సంస్తుతులొనరింపసాగిరి. జగన్నాథా! దేవదేవా! జయము జయము. సర్వలోకైక వందితా! వేంకటశైలేశ! కరుణాకర! పాహిపాహి! ఓ వేంకటాచల వాయకా, మోదదాయకా! మీకిదేనమస్కరించుచున్నాము. మమ్మెల్లర రక్షింపుము రక్షింపుము. కరుణింపుము. ఇట్టులటంజేరిన యజాభవేంద్రాదులు, మునులు, సిద్ధులు వాదిగనెల్లరు దేవుని బ్రస్తుతులొనరించి మ్రొక్కులర్పింపసాగిరి. అప్పుడు కరుణా సముద్రుడు శ్రీనివాసుఁడు వారలంగని యిట్టులనియెను. ఓవిబుధులారా! మీయెల్లరి ప్రార్థనలచే సద్భావనచేఁ బ్రసన్నుండనైతిని. మీమీమనంబు లందలికోర్కులెల్ల వొసంగితిని. అవియెల్లమీకు సంసిద్ధములు అని వేంకటనాథుఁ డవ్వారల కెల్లరకు వరప్రదానమొసంగెను. మఱియు నీకలికాలమున నిందెయుండి భక్తిశ్రద్ధల, పవిత్ర మానసమ్మున నిటంజేరియోదూరముననుండియో నన్ను నర్చించువారిం బావ రహితులుగ పొనర్చుచు, గోర్కులనిచ్చుచునుందును. ఎల్లరనన్నుంగాంచుచు నెల్లరఁ ప్రేమానురాగముల సేవల దనుపువారె నన్నుసేవించి తనుపువారు. వారలిట కోర్కులొంది సుఖించి యాపై తరించురు. నన్నుంజేరి మహదానందమొందుదురు. అనియెల్లర యభీష్టము లొసంగి యా శ్రీగిరినే స్థిరనివాస మొనర్చికొనియుండెను.

ఓం తత్సత్

ప్రథమ భాగము సమాప్తము

ఓం శ్రీ గోవిందాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ శ్రీనివాసాయ శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ వేంకటాచల మాహాత్మ్యము

రెండవ భాగము

నిత్యపారాయణ గ్రంథము

వద్దిపర్తి రాజారావు "శ్రీవత్స"

ఉభయ భాషాప్రవీణ

రచయిత - సతీమణి



జననము 1903

శ్రీ వేధిపర్తి రాజారావు - సీత్యవతి దేవి

ఉభయ భాషా ప్రవీణ

స్వాతంత్ర్య సమరయోధులు

రెండవ భాగము - విషయసూచిక

		పేజీ సంఖ్య
	ప్రథమాధ్యాయము	
1.	ప్రార్థన	1
2.	వేంకటాద్రిని శ్రీనివాసుని లీలలు	2
3.	భగవన్నియుక్తిని లక్ష్మీసఖి కనవచ్చుట-దేవతలకు దేవదేవునానతింజెప్పుట	3
4.	దేవు తలంపు - ప్రార్థన - విమానదర్శనము	5
5.	శ్రీ పద్మాసరోవర మాహాత్మ్యము	9
6.	ఇంద్రునిచే దేవు తపోభంగము	11
7.	శ్రీదేవతా ప్రాదుర్భావము - పద్మాసరోవర ప్రశస్తి	13
8.	మహర్షాదులు పద్మాసరోవర ప్రభావమును బ్రస్తుతించుట	14
9.	భృగుమహర్షి దేవుం దెలిసికొనుట	15
10.	లక్ష్మి కరవీరపురమునకుం బోవుట	17
11.	స్వామి పుష్కరిణీ మాహాత్మ్యము	18
12.	చోళరాజు చరితము	19
13.	భగవంతుఁడు చోళరాజునకు శాపంబిచ్చుట	22
	ద్వితీయాధ్యాయము	
14.	ఆకాశరాజునకుఁ బద్మావతీ ప్రాప్తి - పుత్రోదమయు	28
15.	పద్మావతీ వనవిహారము - నారదుఁడు శుభలక్షణములు చెప్పుట	32
16.	శ్రీనివాసురాక - పద్మావతిం గనుట	35
17.	శ్రీనివాస పద్మావతుల ప్రథమ సమావేశము	36
18.	వకుళమాలిక రాక - శ్రీనివాసుతో సంభాషణ	38
19.	పద్మావతీ పూర్వజన్మ వృత్తాంతము-వేదవతీ చరిత్ర	40
20.	వకుళమాలికకుం జెప్పిన నారాయణపుర మార్గము	41
21.	పద్మావతీ చెలికత్తెలు వకుళమాలికతో నచటిచరితలు చెప్పుట	43
22.	వేంకటనాథుని లీలావినోదము-ఎఱుకత వేషము	45
23.	వైష్ణవ లక్షణములు	48
24	భక్తవరు లక్షణములు	50
25.	పద్మావతికోర్కి రాణికిం దెలియుట - వకుళమాలికా సందేశము	54

తృతీయాధ్యాయము

26.	దేవునితో కన్యకా వివాహ నిశ్చయము	56
27.	దేవగురుడు బృహస్పతిరాక - శుకమునివరురాక	57
28.	పద్మావతీ వేంకటేశుల కళ్యాణ ముహూర్తము	59
29.	కన్యాదాత వ్రాసిన శుభలగ్న పత్రిక	60
30.	శ్రీనివాస రచిత శుభాంగీకార పత్రిక	63
31.	పద్మావతిం బెండ్లికూతుం జేయుట	66
32.	వేంకటనాథుఁడు బందుగుల బిలువనంపుట	67
33.	హిరణ్యగర్భుని పెండ్లి ప్రయాణము	68
34.	బందుగు లెల్లరు వేంకటాద్రిని జేరుట	72
35.	పెండ్లికి కరవీరపురవాసిని లక్ష్మీరాక	76

చతుర్థాధ్యాయము

36.	వివాహయత్నము - అంకురార్పణము	79
37.	దేవునకు శ్రీశుకుడాతిథ్యమిచ్చుట	88
38.	శ్రీనివాసుని పెండ్లికి ఎదురుసన్నాహము	90
39.	శ్రీనివాస కళ్యాణ మహోత్సవము	95
40.	పెండ్లివారి తిరుగు పయనము	99

పంచమాధ్యాయము

41.	శ్రీనివాసునొద్దకు నారాయణపురము నుండి దూతవచ్చుట	101
42.	రాజమ్మతి - బంధు విలాపము	102
43.	రాజ్యమునకై తొండమాన వసుదానులయందు కలహము	103
44.	తొండమాన వసుదాను లిర్వురును యుద్ధమునకు శ్రీనివాసు సాయమడగఁ బోవుట	104
45.	పద్మావతి నగస్త్యమునితో సలహాపొందుట	106
46.	బంధురణము మాన్పించుట - శాంతిస్థాపనము	108
47.	తొండమాన నృపవరుడు శ్రీనివాసు దర్శించి స్తుతించుట	110
48.	దేవాయతన నిర్మాణయత్నము	113
49.	తొండమాన నరపాలు పూర్వజన్మకథ	114
50.	రంగదాసు చరితము	115
51.	జనకనృప పరితాపము - శతానందుడు చెప్పిన పూరాణేతిహాసము	127

51.	తొండమాను తొలిజీవిత చరిత్ర	119
52.	సమాధిసాధన - అష్టాంగయోగ నిరూపణము	122
53.	ఆత్మసంయమయోగము	125
54.	బ్రహ్మోద్దీపిత దీపారాధన - బ్రహ్మోత్సవములు	126
55.	శ్రీవేంకటేశ్వరుని పరాత్పరభావ నిరూపణము	130

షష్ఠాధ్యాయము

56.	పార్వతీ పరమేశ్వరుల పావన సంభాషణ	132
57.	అష్టాక్షరీ మంత్రరాజోపదేశము	140
58.	శంఖభూపాలుని కథ	141
59.	దైవవిత్తాపహరణ పాపఫలము - శునకగాథ	143
60.	దేవుని భక్త వాత్సల్యము	145
61.	వరాహ తీర్థాదుల వర్ణనము	146
62.	తీర్థయాత్రావైభవము	148
63.	వివశు చరిత	149
64.	వేంకటాద్రికిం గల పలునామములు - దాని మాహాత్మ్యము	151
65.	శేషుని శైలరూపము -శ్రీశైల మాహాత్మ్యము	155

సప్తమాధ్యాయము

66.	నారాయణాద్రియను పేరు కల్గుట	158
67.	భగవంతుని మృగయా విహారము - వృషాసురవధ	161
68.	అంజనాదేవి పుట్టువు	164
69.	హనుమానుని పుట్టువు	167
70.	చక్రవర్తి చరిత్ర	169
71.	చక్రవర్తికి దేవుని దర్శనము	172
72.	చక్రవర్తి చేసిన శ్రీనివాస స్తుతి	176
73.	గజారోహణ - రథోత్సవ విధానము	177
74.	సింహాదుడను రాక్షస వృత్తాంతము	179
75.	మేరు శిఖరము నుండి శుకమహర్షి శ్రీ వేంకటాద్రికి వచ్చుట	185
76.	శ్రీ శుకుడు పవిత్రధారల మునుకలిడుట	187
77.	వ్రతతీవర్తన తీర్థస్నానము -పద్మాసరోవర వర్ణనము	188
78.	పద్మాతీర్థతటస్థ దివ్యవనమున శుకమహర్షి తపము - ప్రార్థన	190

79. శుకునకుఁ బ్రసన్నమూర్తి భగవానుడు ప్రత్యక్షంబగుట 194
80. శుకమునిచే నగ్రహార నిర్మాణము-స్వామిపుష్కరిణీ తీర్థగమనము 196
81. శ్రీ శుకుండు దేవునుతించుట 198

అష్టమాధ్యాయము

82. శ్రీ వేంకటగిరిని వరాహభగవాను నావిర్భావ కథనము 201
83. దూర్వాస శాపమునఁ గిన్నరదంపతులు కిరాతులగుట 203
84. వరాహదేవ కథ - చక్రవర్తి చరిత్ర 204
85. కిరాతదంపతుల శాపవిముక్తి 206
86. శ్రీ నృసింహాచలమున నీలకంఠతపఃక్షేత్ర వర్ణనము 207
87. ఉపలవటము 212
88. పాండవ తీర్థ మాహాత్మ్యము 213
89. విధాతృవాక్ష్యను వశిష్టాదులు వేంకటాచలమున ఘోణతీర్థమునకేగుట 214
90. భగవంతుడు వశిష్టునకుం వర్ణించి చెప్పిన ఘోణతీర్థ మాహాత్మ్యము 215
91. నారదశాపముచే తుంబురుడు ఘోణతీర్థముం జేరుట 218
92. తుంబురు తపంబునకు మెచ్చి భగవంతుని ప్రత్యక్షము 219
93. దేవశర్మకథ 222
94. పద మహాత్మ్యవర్ణన - దేవశర్మ ప్రార్థనాశేషము 237
95. దేవశర్మకు శ్రీనివాసుడు ప్రత్యక్షమగుట 240
96. ఫలశ్రుతి 245.

శ్రీ వేంకటాచల మాహాత్మ్యము

రెండవ భాగము

ప్రార్థన

౧. కం॥ శ్రీ వేంకట గిరి వాసా !
దేవేశా ! శ్రీనివాస దీనార్తిహరా !
సేవించెదఁ గీర్తించెద
భావించెద నెడఁద విడని భక్తిని యుక్తిన్.

౨. పంచ చామరము॥
ధరాధరంబు లేడు దాటి దంటవై వసించుచున్
పరాకు లేక మామొఱల్గుబాలునంజెవింబడన్
బరాబరింబరుంగు వెట్టి వచ్చియాదు కొందువో
వరాల తండ్రి యేడు కొండలయ్య వందనాలివే.

౩. చ॥ ఇడుమలు వాపుకర్తలు మఱెవ్వరు లేరని నమ్మియెవ్వరేన్
ముడుపులు కట్టి భక్తిఁగడు మ్రొక్కులు దీర్పగ, వారికోరికల్
కడవడనీక కూర్తువట కామిత సత్ఫలదాత వేంకటే
శుడ ! కనకాద్రివాస మముఁజూడుమ కన్నులనొప్పు ప్రేమతోన్.

౪. తే॥ వేంకటేశుండె దేవుండు వేరొకండు
లేడులేడెందు వేఁడుల వేడితండు
నమ్మిశేషాద్రి వాసు ననారతంబు
భక్తి మనసారఁ గొల్తును బ్రస్తు తింతు.

౫. తే॥ కలియుగంబునఁ బ్రత్యక్ష గతిని బ్రోచు
దైవమీవెగ మముఁబ్రోవ రావెవేగ
వేంకటేశ పద్మావతీ ప్రియరమేశ॥
లెంకలుగమమ్మునేలుకో వంకలిడక॥

వేంకటాద్రిని శ్రీనివాసు విహారలీలలు

నారాయణాద్రియందు స్వామి పుష్కరిణీతటమ్మున, భృగు స్థానమున విష్ణు భగవాను నారాయణ దేవు శ్రీనివాసు వింత చరిత లింకను నెట్టులన లరారెనో మాకుంజెప్పరే యనిన శౌనకాదులకు సూతమహర్షి వర్ణ్యండిట్టులనియె. నిజగర్భాంతరమున బ్రహ్మాండము లెల్ల నొకమెడ నిమిడ్చికొని యున్న యా సర్వాంతర్యామి కథల నమృత మధురమ్ములన్ నా యోపిన కొలందిగవచించెద నాలింపుడు.

తొల్లి యమరారియను నొక రక్కసుండు శంకరునర్చించి తపమ్ములందనిపి దుర్లభములగు వరములా దేవువలనంబొంది దుర్మతియై, గర్వియై మన్ను మిన్ను గానక తనయట్టి దండగులంబెక్కురం జేర్చికొని ఇందు నందునెల్లెడ మానవుల, దేవతల, ఋషిముని వరుల, తపోధనుల, సాధుజనుల సామాన్య జన సంతతులంబెక్కు తెఱగుల పీలుగులంబాల్పరుచి కడుంగడు కడగండ్లఁ బెట్టి వేచు చుండెను.

మానవుల్లు మానవులు నల్లో లక్ష్మణాయని యటమటించుచుండ, నట దేవతలును మానివేతంగడుంగడు ప్రపీడితులై యారిన నిప్పు వలె నిస్తేజులు, శుష్క శరీరులునై, శోక సంతప్తమానసులు, విప్పాల హృదయులు, కింకర్తవ్య విమూఢులునై బ్రహ్మంజేరి మొఱలిడి, యా పరమేష్ఠిని ముందిడికొని, బయలుదేరి దానవాంతకు, దుష్టశిక్షకు, శిష్టరక్షకు సర్వేశుకేశి నిషూదనమ, కేశవాయిండరీ కాక్షుఁ బురుషోత్తము శరణం బొంద శాంతి సౌఖ్యములందఁగడు జలజమ్మానఁ బాలకడలిందరిసి దైత్య దానవ దమనుదక్షు లక్ష్మీమనోహరుం జక్రపాణిని నిరయవ్యాధియుంబరి పరి విధముల నిట్లు ప్రణతులొనరించుచు గీర్తింపసాగిరి.

మీనమేషనకు, వైత్యారికి, నసురహంతకు నీకివె వందనములు. శ్రీవత్సాంకునకు, లక్ష్మీమనోహరునకు, బరమపురుషునకుఁ బరమాత్మునకునివే ప్రణతులు, వ్యూహరూప స్వరూపాంతర విభూతునకు, విభవునకు, విశ్వాంతర్యామికి నణువునకునణువై, మహత్తునకు మహత్తైనవానికిని నే నమస్కృతులు. పుట్టువులేని వానికి బెక్కు పుట్టువులందు వానికి బుట్టినవిమ్మహిమానికి, నర్చావతారునకు నీకివే యనవరతాంజలులు. ఈ జగత్రయాక్షర సీమవిభాగము చేయువానికి మాయావినోదునకు జగములంబుట్టించి పోషించు పరిదర్శికాక్షునకు నారాయణునకు నీకు నమోవాకములు. జగదానందదాతకు జగన్నాథునకు మంగళదాతకు, మంగళ స్వరూపునకు, గమల పత్రాక్షునకుఁ గమలాక్షికాక్షునకు గమల నాభునకు నీకు వేవేలుకైమోడ్పులు, పావన గంగామతల్లికిం

బ్రభవస్థానంబులు పదపల్లవముల, రేబవళ్లంజేయుకనుదమ్ములనొప్పు విశ్వమూర్తికి దామోదరునకు, ధరణీధవునకు నీకు దండములు. జంగమాజంగమ జగత్తును బుట్టించు స్రష్టకుంబుట్టువు నిచ్చినవాడా! నీకివే జేజేలు.

సాధుసజ్జనులకండయైనవాడా ! సభ్య సాదర రక్షకా ! శ్రియఃపతే ! శ్రీనివాసా ! విష్ణుదేవా, సదావిష్ణూ మాహావిష్ణూ నీకుం బ్రణతులు. ధర్మ రక్షణమునకై, యధర్మము నణంపను, దుష్టులఁదునుమను, యుగయుగమ్ములఁతటినెటింగి యవతరించువాడా ! నలిననాభా, నాగరాజశయనా ! నీకివే నమస్కారములు. విశ్వేశ్వరా ! విశ్వాతీతా, విశ్వమూర్తీ నీకివే వేవేలు కేలుమోడ్పులు. విశ్వరూపా, విశ్వాంతర్యామీ ! విశ్వమును లోగొన్నవాడా! సర్వమునకుంబరమైన వాఁడా పరమేశా ! పరమపురుషా ! నీకివే ప్రణతులు. గరుడవాహనా, గరుడగమనా ! నిత్యనిరవద్య నిర్వికారా ! నీకుననేకానేకనతులు. నిస్సీమా, కళ్యాణగుణా! గుణాతీతా ! సచ్చిదానందా సదానందా ! గోవిందా ! అచ్యుతా ! ఆదిమధ్యాంత రహితా! మహాత్మా ! నీకివే యభివందనములు. నిస్తరంగ నిశ్చలా పారాగాధ కరుణాసముద్రా, లక్ష్మీ విలక్షణా, విచక్షణా ! ఋత సత్వ స్వరూపా ! పరబ్రహ్మా, కృష్ణ పింగల పురుష ఊర్ధ్వరూపా ! నీకివే నమస్కారములు. అనంత మహావిభూతునకు, కారణా కారణునకు, నీకు నమస్కృతులు. శంకర చాపహారునకు, శార్ఙధనుర్ధారికి, నంతర్నివాసికి నాదిత్య రూపునకు, సువర్ణ రూపునకు, రూపవిహీనునకు పురుషోత్తమునకు నీకివే యనేకానేక నమస్కృతులు. నిగమాంతవేద్యా, నిగమాంతరూపా ! మాటి మాటికి నీకివే వందనములు. సంస్తననీయ, పరమానంద ! మాయందుఁ బ్రసన్నుండవగుము. పరమేశ్వరా ! కమలాకాంతా ! కరుణాకరా ! ప్రసన్నుండనగుము. విబుధర్షభ, భక్తార్తిహరా ! పుండరీకాక్షా! పురుషోత్తమా ! బుధజన వినుతా ! ప్రసన్నుండవగుము.

భగవన్నియుక్తిని లక్ష్మీసఖి కనవచ్చుట
దేవతలకు దేవ దేవు నానతిం జెప్పుట

ఇట్టులా దేవత లెల్లరును బలు విధముల నాదేవ దేవు వినుతులొనరించు చుండ నంతలో భగవదుద్బోధితయై పుణ్యస్వరూప క్లేశ వినాశిని సర్వార్థ ప్రదాయిని క్షీరసాగర కన్య కమలాలయ కలుముల చెలి యొక్క ప్రియసఖి యోర్తు పుత్తడి బొమ్మ యా క్షీర సాగరము నుండి బ్రహ్మాది దేవతల ఎదుటందోచి అమృతోక్తుల దేవు పలుకు లిటులు పలికి వినిచెను.

దేవ వరులారా ! స్వాగతము. మీకిదే నమోవాకములు. మీ కార్యము సంసిద్ధి నంది సుసంపన్నము కాగలదు. దైత్య దానవులచే మీకిపుడేమేని యిక్కట్టులు చేపడినవా ? శ్రీ

పత్సాంకుడు శారజ్ఞపాణి భగవానుడు నిత్యప్రసన్నుడు మిమ్ము దేవవరుల రక్షింప నిరంతరము సంసిద్ధుడె ! వెఱపందకుడు. మీ కష్టములు కడముట్టును. మీకు సుఖానందములు సేకురును. అందునే విధమగు నడ్డంకులు మీకుంగలుగ జాలవు. శీఘ్రముగనె స్వర్గవాసి శ్రీనివాసుడు, జగదారాధ్యుడు, లోకనాధుఁడు భగవానుఁడు విష్ణుదేవుడు మీకుంబ్రత్యక్షము కాగలడు. సర్వసిద్ధులు చేకూర్పంగలడు. ఆమోదాది దివ్యలోకమ్ములను వీడి భగవానుఁడు శ్రీహరి, ఆధోక్షజుడు, సర్వాంతర్యామి సహస్రశీర్షుడు సహస్రాక్షుడు, సహస్రపాతు పరమ పురుషుడు భగవంతుడిపుడు భూమిని నారాయణ పర్వత ప్రాంతమ్ముల, స్వామి పుష్కరిణీ తీరమ్మున పాలమున్నీటి కన్నియతో, కలుముల జవరాలితో నివసించుచున్నవారు. ఓ లోకేశులారా ! చతురాననాది దేవతావరులారా ! తమ రెల్లరిపుడు ఇటకు దక్షిణముగ అటకు దయచేయుడు. మీ కార్యములెల్ల నిర్విఘ్నముగ నెరవేరంగలవు. ఇట్లని ఆయబ్ధి రాకుమారిసఖి పలికి యంతర్ధానమాయెను.

ఆ యమ పలుకులు శ్రద్ధా భక్తుల నాలించిన ఆ దేవవరులు ఆమెకు దండ ప్రణామములొనరించి నలుదిక్కుల బ్రదక్షిణలొనరించి, ప్రవన్నచిత్తులై యప్పుడెయటనుండి, దక్షిణ భూభాగమునకు వెడలిరి. అటఁజేరి వారు పవిత్రాతి పవిత్రములు పుణ్య జలాశయంబులయు, సరోవరమ్ములయు, నదీ నదమ్ములయు పావనజలమ్ముల సేవలొనరించుచు, స్నానపానముల సంసిద్ధులయి యచ్చటచ్చటి సిద్ధ జనమ్ములచే, తపస్సులచే స్వాగత సన్మానములందుచు నారాయణాద్రి పాదతలమున, సానువుల నివాసములొనరించు కిన్నర దంపతుల మంద్ర మధ్యమోచ్చ స్వరముల మాధురీ విశేష యుక్త రాగములాలించుచు నటనట శిలాతలమ్ముల సర్వ గణమ్ము లానందమ్మున పడగలు విప్పి యాడుచు నెలవుకొని యుండు. అచ్చటచ్చట నచ్చర మచ్చె కంటులు పాడు సప్తస్వర విభవనా సంమ్మిళిత వేణువీణా మృదంగాదుల, నవనాట్య రసాన్వితముల ఆవిర్భావాత్మకలయతాన మూర్చనాయుక్త గీతమ్ముల నాలించుచు, కాంచుచు, వినోదించుచు, మెలమెల్లగ క్లేశరహితులు, మోహరహితులు, విమలానంద పరిపూర్ణులునై, నారాయణగిరిని స్వామి పుష్కరిణిని దరిసిరి.

తమాలతాలహింతాల, రసాలసాల నారికేళ తిలక నాగ పున్నాగ సురపున్నాగ, పూగ పాటల, తరువరమ్ములచే, కేతకీపుత్ర దీపక, జంబీర, చంపక కుటజ వటభూజాత తతులచే, శ్వేతమందార, మందార, కేసర హరిచందన, చందనములచే కింశుకాశోక సంతాన, నీప, హరీతక, శ్రీవృక్షములచే, మాతులుంగలవంగ బిల్వకదళీ దాడిమములచే, పనసార్జునసలచే, కురవక కురంటక కుందరామల జంబు భూరుహములచే సమస్త తరు సమాకీర్ణ సాంద్రచ్ఛాయా సుసంపన్నములచే పుష్పఫల భరితమ్ములచే హరుద్దమనీ

మాధవీ మాలతీ నవమల్లికా వనజాతీ జాతీ విష్ణువర్ణములు, తులసీ కృష్ణ తులసీ లక్ష తులసులు, కరవీరక నంద్యావర్త శృంగ బేర హరిద్ర కర్పూర జన్యాదులు పలుతెఱగుల తావులు విరజిమ్ము పూలమొక్కలచే లతలచే నిండి నీరంధ్రమై శరీరామోదము, మనఃప్రమోదము గూర్చు దివ్యాద్భుతము, శుకపిక శారికాది పక్షికుల కలకలనినాదానంద వర్ధకము, మయూరనృత్యక్రేంకార వినోద వర్ధితము. అందాలకందమగు వనమును ఆ సుందరవన మధ్యమున శతవర్ణ సహస్ర పర్ణ కమలకల్హార జల పుష్పలతాసంశోభితము క్రౌంచకారండవ హంస సారస సరస్వరములతో కల్హార కమలానీక మధుమత్తమధు వ్రతమ్ములు గీతా నినాదములతో, సర్వామోదమును బ్రహ్మానందమును, గూర్చు స్వామి పుష్కరిణిని, పరంధామునకును పరమ ప్రియంబయిన దానిని మనోఁమోదముగ గాంచిరి.

దేవుతలంపు - ప్రార్థన - విమాన దర్శనము.

పుష్కరిణీ పుణ్యతటమున నాబ్రహ్మాది దేవతలట్లే కొంత తడవు తన్మయులై నిలిచిరి. అంతనంత నాపాల్కడలి పట్టి యొక్క నెయ్యంపు నెచ్చెలి పలుకులు మదిఁదలంపుకొని లక్ష్మీకినిలయమగువాని, శ్రీనివాసు, శ్రీవత్సాంకు, శ్రీ భూసంసేవితు, శ్రీ కంఠసంసేవితు, హితు, నేకైకు యెడందనిడుకొని; ఏకాయన విధుల, ఏకాంత ధ్యాననిష్ఠుల హృదంతర్నివాసు, యజుర్వేద ధ్యాననిష్ఠులకు, సదాచారులకు నాత్మవిభూతిం బరమపదము నిచ్చువాని, మదికిందెచ్చుకొని, ముమ్మూర్తులవాని, త్రిగుణాధీశు, త్రిగుణాతీతు, త్రివిధాత్మకు, త్రికాల స్వరూపు, త్రికాలజ్ఞు శాంతు నాల్గుమూర్తుల, నిరువది నాల్గు మూర్తుల నొప్పువాని, చతుర్వర్గ ఫల ప్రదాతను ధ్యానమ్మున నిడికొని, పంచోపనిషదాత్మ, పంచరాత్ర ప్రవర్తకు, పంచాధర్వ శిరోమణిని, పంచమూర్తిధరు, వరము వరంధాము, భావమున నుంచికొని షడధ్వమయచక్రస్థు షట్కోటి గ్రమేదిని అగ్ని పంజరవాసు, హంసు, పరమహంసు, అష్టాంగయోగవిజ్ఞు సిద్ధజన హృదబ్జ మధుకరు, చరమోపాయ సుగము, చరాచరగురుహరి నాత్మనుంచి, గంగాజన్మగృహాంగుష్ఠ పాదపంకజ వైభవు, ప్రణతార్తిహరు, ప్రణవార్ణ ప్రభావ సంపన్ను, ప్రాజ్ఞు, నవ్యాజ మిత్రు, శత్రుఘ్ను, శరణార్థ శరణ్యు, జ్ఞాన శక్తి బలైశ్వర్య వీర్యతేజోవిజృంభితు, సత్వరజస్తమోగుణత్రయ విమోహిత జగత్రయు, సృష్టిస్థితి సంహారు, నిగ్రహానుగ్రహాత్మకు, పవిత్రమనమ్మునఁ జింతించిన భక్తినాచరించిన మాత్రాన భక్తులకు మోక్షానందము నిచ్చువాని, సర్వమున నాకాశమట్టుల నభివ్యాప్తుడై యున్నవాని, శుద్ధ, సూక్ష్మ నిరంజను, నిరవద్యు నిరాకారు, నిర్బాధు, నిరామయు, నిరాశ్రయు, నిస్తరంగ నీరరాశినిభు, విభు, అతీంద్రియు, పరబ్రహ్మమును, మదినెంచి, తలంచి, యింద్రియముల నెటింగి కనుంగొను నాకాంక్ష కడుంగడు గలిగిన దేవగణములవారు, సముత్సాహులై వ్యూహాత్మక సూక్తము, నుదాత్తోచ్చ ప్లుతస్వరమ్ముల, శాంత స్థిరమతులై యిట్లు కీర్తింపసాగిరి.

పుండరీకనయన దండముల్దండముల్, సారసాక్షజయము సదయహృదయ. విశ్వ భావన హరి విజయంబు విజయంబు. విశ్వనాధ వినతి విశ్వమూర్తి. విశ్వ భావన విశ్వేశ వేడుకోలు. జయము శ్రీవత్స లాంఛన జలజనేత్ర. మ్రొక్కులివె హృషీకేశ ! ప్రమోదహృదయ. జయము విజయమ్ము కేశవ ! సారసాక్ష ! వేంకటేశ ఈశ ! సంకట హరదేవ ! పంకజాక్ష వరద పరమపురుష, మాధవ, యలమేలుమంగా మనోహర దయనుగొనుము. గొనుము దండములివె. స్వామి పుష్కరిణీ తటవాస శ్రీనివాస, కేశవ భక్తహృత్పద్మవాస, పద్మావతీ మనోహరుఁడ, గరుడగమన కరివరదా వందనములుగొనుము.

ఈరీతిని ఆనందోత్పుల్లలోచనముల ప్రమోదహృదయమ్ముల, వికసితముఖ పద్మముల నొప్పుచు నాదేవవరులు దేవదేవుం బలువిధముల ప్రార్ధనలు నొనరించు చుండ వ్యగ్రమానసులగు నవ్వారల యెట్టయెదుట ఆ పుష్కరిణీ పశ్చిమతటమ్మున అన్యంబులగు తేజంబులనెల్ల నిస్తేజంబు నొనరించు మహాతేజంబున నిర్మలోజ్వలకాంతులఁ గన్నులకు హర్షోత్పాదకంబగు దివ్యమూర్తిని మహద్విమానము, ఆలయముతోచెను. నలువైపుల దివ్య దుందుభ్యాది మంగళవాద్య ధ్వనులు చెలంగఁబూలజల్లులు పొలుచును నెల్ల తావులఁ దావులలముచుండెను. జయ జయ నాదమ్ముల దిక్కులు పిక్కటిల్లు చుండెను. దానింగాంచినంత నెల్లరుఁగొంత తడవు దనుక నచ్చెరువున నట్టె నిలిచి యుండిరి. అంతన తెలివంది దేవుని పరిపరివిధముల నిట్టులు కీర్తింపందొడంగిరి.

జయము విశ్వేశ విశ్వాత్మ జయము విష్ణు ! జయము శ్రీకంఠపూజిత జయమనంత సత్య నిత్య నిరంజనా జయము జయము. అచ్చుతా పూజ్య యనిరుద్ధ యప్రమేయ. పర్వలోక జీవనదాత ! జయము దేవ ! జయము భగవంత ఆత్మేశ భయహర హరి. వందన శతంబు లేవేళఁబరమ పురుష, భక్తసంత్రాణ పరయీశ ప్రణతి ప్రణుతి.

వారి యీ సంస్తుతులాలించి ప్రసన్నచిత్తుండై యా విమానోపరివేవేల సూర్యప్రభలతో, చంద్ర సౌమ్యకాంతులతో, నగ్నిప్రదీప్తులతో, ముఖమునఁబ్రేమ ప్రసన్నభావము తొణికిసలాడుచుండఁగనులఁ గారుణ్య రసము కాలువలు గట్ట నవరత్న మణి మాణిక్య రంజిత సువర్ణ కిరీటముతో, శంఖ చక్రగదా శార్ఙ్గములు దాల్చి యభయ వరప్రదాన సూచకములగు నాలుగు భుజములతో నారాయణుడు వైకుంఠుఁడు దైత్యారి దర్శనంబిచ్చెను. ఆ దేవురూపమునేమి చెప్పవలెను? ఉరమున శ్రీవత్సము, నా ప్రక్కను లోకమాత కమలాలయ, ఆటనే రతనాల పేరులతో వైజయంతీమాల యెంతయు సొంపు గూర్చుచుండెను. కరములఁగంకణములు, భుజకీర్తులు, వ్రేళ్లనంగుళీయకములు, చెవుల

మకర కుండలములు, నింకను ఏమేమియో యందాలకెళ్ళనందములై నిగ్గులుదేలు నాభరణములతో, బంగరు పట్టుపీతాంబరము దాల్చి భక్తుల భావాను కూల రీతుల వింతసోయగమునఁదోచుచుండెను. ఈ యాభరణములన్నియు పేరునకె. అందాలమూర్తికా దేవునకిట్టి యాభరణములేల? ఇది భక్తుల కనువేదురు తీర్పనే. అట్టులు తోచి, వెఱఁగునం దన్నుఁగనుచున్న యా బ్రహ్మాదులంగని, చిరునవ్వులు తొలకరించుచు, భక్తజన హృత్పమోద మూర్తి భగవానుఁడల్లన నిట్టులనియె. దేవ వరులారా ! ఇంద్రాది ప్రముఖులారా ! మీకెల్లరకిదే స్వాగతము. పితామహుబమ్మదేవరను ముందిడు కొని యిటకు మీవచ్చిన పనియేమి ? అకారణ శత్రువులచే నిప్పుడు మీకేమియు నిక్కట్టులు చేకూరలేదు కదా ? అనికేశిమర్దనుడు కేశవుడు తమ్మునడిగి నంత విబుధ శ్రేష్ఠుండు చతుర్ముఖుండు దేవాది దేవునకు భగవంతునకు ప్రణమిల్లి అల్లన నిట్టులనియె. ఓ తండ్రీ లోకపితా ! మా క్షేమము నిప్పుడు మీతో నేమని విన్నవించునది ? మీరిటనుండ, నట మాకడగండ్లకు మేరయేలేకపోవుచున్నది. మేమెల్లర మిపుడిదే మీపాలఁబడితిమి. ఓయసురారీ ! మా యుసురులకిప్పుడేమియుఁ గుశలములేదు. ఇదో యీ యింద్రాదులు స్వస్థానంబులు పాసి వివర్ణవదనులై, యస్వస్థహృదయులైయున్నవారలు. వారల ఎడందల ఉత్సాహంబెక్కడ ? ఈ ద్వాదసాదిత్యులు అంధకారమ్మున యణగిన తేజస్సులు కలవారైఅణఁగి మణఁగి రాహు గ్రస్తులట్టులు ప్రభలుడిగి ప్రకాశింపకయున్నవారలు. అదో ఆ అష్టవసువులు నశ్వినీ కుమారులును కాంతులు తొలగి యెండిన వనములట్టుల వాడియున్నవారు. వేయికన్నులవాని నెన్నికంగొనక నిర్జించి ముల్లోకములం గడ్డిపోచలుగ నెన్నుచు మన్నుమిన్ను గానక వర్తించుచున్న యమరారి యననొప్పు దైత్యవల్లభుండు దీనికంతకుఁగారణంబు. దుర్వినీతుండు దుష్టగణనాయకుండు అతఁడు శంకరుం గూర్చి ఘోరాతి ఘోరముగ తపమునొనరించెను. వాని యాదుష్కర తపస్సునకు యంతయుం దనిసిన పినాకపాణి ఫాలలోచనుఁడు శంకరుఁడు అతనికింబ్రత్యక్షంబై అమరులచే నమరాధిపులచే నింకనుగల బలాతిబలులచే జయింపబడకుండను, వధింపబడకుండను వానికోరిన వరంబులొసంగి సంతృప్తు నొనరించెను.

ఆ దుష్టుఁడమరారి నామకుఁడెల్ల దేవతల దేవాధిపుల, సజ్జనుల విశేషించి దీనజనుల, దరిద్ర మానవుల ద్వేషించుచు ముల్లోకమ్ముల వేధించుచు దిరుగుచున్నాడు. వాని కట్టడులు పెక్కురువానికిఁ జేదోడు వాదోడునై యెల్లరను అమితముగఁ బీడించుచున్నవారు. ఓ దేవ ! చక్రధరా ! శార్ఙ్గధనుర్ధారీ ! సజ్జనావనా ! సాధురక్షకా ! సర్వాంతర్యామి ! భగవంతా నీవుకాక మాకిపుడు వేరుపాయము కానరాదు. లేదు. నీవే మాకు శరణ్యము. ఓ కమలాకాంతా ! కమలలోచనా ! నీకివే నమస్కృతులు. కాలస్వరూపా!

కైమోడ్పులు. దుష్ట దానవుచే దేవ విరోధిచే బెక్కు తెఱంగుల వేధింపబడుచున్న మాకు నీవ రక్షకుఁడవు. లేలెమ్ము రక్షింపుము. రక్షింపుము. ఇట్టులు సుఖమును కళ్యాణమును గోరి ప్రార్థించుచున్న అమర వరులఁకారుణ్యామృత వారాశి కల్లోల తరంగితాక్షులఁ తిలకించుచు మందస్మితకాంతుల నింపుచు అల్లన విష్ణు పరమాత్మ భగవానుఁడు వేల్పు పెద్దను దమ్మిచూలి, అమరులగని యిట్టులనియెను. విబుధవరులారా ! విచారింపకుఁడు శాంతింబొందుఁడు. మీయిడుములనెల్లందొలగించందగు ప్రతిక్రియనేనిపుడె యోచించిపొనర్తును. మీ కష్టములెల్లం దొలగిపోగలవు. మీరు మీ మీ పదవులు పొంది సుఖమందుదురు. సందియములేదు. ముల్లోకములకును గంటకమై కష్టములొసంగుచున్న యాదేవవైరి శంకరుచే ఎన్నెన్ని వరములు పొందినను సపరివారముగ వధింపంబడును. నిక్కము. యిట్టులు వచించి దేవదేవుండిందిరా రమణుడు పరమ ప్రసన్నమతి నింగితాకార చేష్టల నెల్ల నెఱుంగంగన్న భగవానుడటు గణాధ్యక్షు కుముదాక్షు వైపునకుం గనుంగొనెను. శ్రీవత్స కౌస్తుభంబులు విడిచి మిగిలిన సకల వైభవములతో నాతనికిం దన సారూప్య సంపద నొసంగి విష్వక్సేనుఁడను బిరుదనామంబొసంగి సేనాధిపతిగనొనర్చెను. దేవగణములతోఁపోయి యిప్పుడేయమరారిని, రాక్షస గణములను సంహరింపుమని నియోగించెను. అటు తమతమ భాగ్యముల వదముల నందఁగోరుచున్న యాయమరవరుల వీక్షించి సల్లాపముల నభయమొసంగి యాశీర్వాదము లొసంగి నవ్వుమొగంబున, ఆలోకానందకురుఁడు దయామయుఁడు కనుమఱుంగెను. అటుపిమ్మట భగవానుని హితవచనమ్ము లాలించిన దేవవరులు ప్రసన్న మానసులై శిరముల నంజలులు ఘటించి భక్తి వినమ్ర భావముల నాయెడఁ బ్రదక్షిణము లొనరించుచునట నుండి యల్లనల్లన వెడలిపోయిరి.

కల్పాదిని కృతయుగమున జంబూద్వీపమున భరత వర్షమున గంగానదికి దక్షిణదిశను రెండువందల యోజనముల దూరమునఁ దూరుపుసంద్రమునకుంబడమటి దెస నైదుయోజనముల దూరమున నారాయణాద్రియందున స్వామి పుష్కరిణీ పశ్చిమతటమ్మునందున భాద్రపదమాసమున శుద్ధపక్షమున ఏకాదశి తిథిని శ్రవణ నక్షత్రయుక్త సిద్ధి యోగమున సోమవారమున దేవగణములచేఁ బ్రార్థితుండై లోకరక్షకుఁడు పరమపురుషఁడు శ్రీనివాస భగవానుఁడారీతి యవతరించి వారలకుంబ్రత్యక్ష మైయనుగ్రహించెను.

విష్వక్సేనుఁడు సపరివారుఁడై పోయి యెల్లెడఁదానయై యసుర సముదయములగు నాదుశ్చరితులతో అమరారిందుదముట్టించి దేశమును, ముల్లోకములను. సుఖసంపన్నము లొనరించెను. దేవవరులు వారి వారి పదముల సుఖముండిరి. సాదు

సజ్జనులు శాంత జీవితములు వెళ్లబుచ్చుచుండ, దీన జనంబుల కానందోదయమాయెను. యెల్లెడ అధర్మ పరులు వినాశమొంద ధర్మ సంస్థాపన మాయెను. యెప్పుడెప్పు డెచ్చడెచ్చట ధర్మవినాశమగు, అధర్మంబు పెచ్చు పెరుగు నచ్చటచ్చట అధర్మమును నాశమొనరించి ధర్మమునుద్ధరింప, దుష్టుల శిక్షించి నాశమొనరింప భగవంతుఁడు తానవతరింతుననెను గదా.

శ్రీ పద్మా సరోవర మాహాత్మ్యము

నాడు భృగు మహర్షి వచ్చి విష్ణువు హృదయమున పదాఘాతమొనరింప నాపాద ధూళి తనపైఁబడుటచేఁ గోపించినదై లోకమాత, భార్గవియట విష్ణునురమును వీడి వైకుంఠమును బాసి పాతాళమున కుంబోయెను. అటఁగపిల మునివరుచేఁ బూజా సత్కారములు పొంది చిరకాలము వసించెను.

అట భగవానుఁడు హృషీకేశుడు భృగుముని వరునర్చించి నమ్మానించి సంతుష్టునొనరించి పంపెను. అటుపిమ్మట భగవానుఁడు నీలాదేవినట వైకుంఠమునఁ యుంచి ధరణీదేవిని వెంట నిడుకొని శంఖచక్రగదాధారియై లీలాపద్మమును జేఁబట్టి వినోదవేసమ్మున భూమికిందిగి వచ్చి వివిధానేక రూపమ్ముల ఆయమ్మను లోకమాతను మంగళదేవతను క్షీరసాగర కన్యను అన్వేషింపసాగెను. ఎల్లదేశమ్ములు ఎల్లప్రాంతములు నెమకుచు నెమకుచు కొల్హాపురమునకు వచ్చి అటనత్యంతోత్తమాలయముగ నగస్త్యమహర్షిచే సంస్థానితయై పూజితయగుచున్న యర్చారూపమునన్న శ్రీమహాలక్ష్మిని గనుంగొనెను. (భృగు మహర్షి భార్య ఖ్యాతి. ఆ పుణ్యదంపతుల పుత్రి లక్ష్మీకావుననే భార్గవియాయెను). అటనాముని తల్లజూనిచే నర్చింపబడుచున్న యా పద్మాలయను మహాలక్ష్మిని గాంచి తానును నటనే యా కలుముల జవరాలి నర్చించుచుఁబది వత్సరములుండెను.

అంత నొక్క దినంబున నశరీర వాణి యాకసమున నుండి యా దేవునకు వినినాయెను. ఓ భగవానుఁడా ! విష్ణుదేవా! అనుగ్రహింపుము. లక్ష్మీదర్శన లాలసా శ్రీనివాసా ప్రసన్నుఁడవగుము. ఓ దేవ దేవా! యిటనుండి దక్షిణ దిశకుం జనుము. అటఁగృష్ణవేణి నదికి దక్షిణంపు దెసను ముప్పదిరెండు యోజనముల దూరమునంగల సువర్ణముఖరీ నదీ తీరముంబొందుము. మునివర సంసేవితమగు దాని యుత్తర తీర సామీప్యమున కుంతమునం (ఈటెతో) ద్రవ్వి నరమునొనరింపుము. దేవలోకమునుండి సువర్ణ కమలములను గొని వచ్చి అందున బాగుగనాటుము. దాని

తటమ్మునఁబలు విధమ్ములగు నుత్తమములగు పూదీవెల, పూలమొక్కలఁగొని వచ్చి యందముగఁపాతుము. పద్మామనోహరా! తత్తీరముననే యది వసించుచుఁదపము నొనరింపందగును. పద్మనాభా! పద్మావతీ! ఏకాక్షర, సహస్రాక్షర మంత్రముల ఇందిరా రమణిని జపింపఁదగును. ఇట్లు దేవి నారాధించుచు నట పండ్రెండువత్సరములు సుఖనివాస మొనరింపనగును. ఓ దేవ దేవా! దానిచే నెంతయు బ్రసన్న యా పద్మాలయ పద్మమునందున బదునైదు వత్సరముల లేఁబడంతిగాఁ దోచి మిమ్మందరిని తనియించి తనియును. ఇటనుండి యిప్పుడే యోలోకపితా! సువర్ణముఖరీ నదీ తటమ్మునకుందయచేయుఁడు.

ఆ సౌమ్యవచనములెల్ల ఆలించిన పుండరీకాక్షుఁడు ప్రపుల్ల హృదయుండై యప్పుడె గరుడారూఢుండై సువర్ణముఖీ నదియొడ్డునకైపోయెను. తెఱువున జనపదమ్ముల, కొండల, నడవుల, వనముల, వింత వింతల, పావనమ్ములంగనుంగొనుచు భూవరాహమునకుం జెంగట గరుడునిం దిగి స్వామి పుష్కరిణిని తానమ్మొలాడి యచటి వైఖానసులచే మునివరులచే నాతిథ్యముంబొంది సంపూజితుండాయెను. రాజరూపమునన్నున్న యాతని వారెవరును గుర్తింప జాలరైరి. ఆ పిమ్మట మఱునాఁడు దుయమున ఆ తపోధనులచే ఉద్బోధితుఁడై యశ్వాకారమున నున్న గరుడు నధిరోహించి పురుషోత్తముఁడు ముందునకుసాగెను. పోయిపోయి యట బంగరు కమలముల నిండి కనులపండు నొనరింప సువర్ణముఖరింగని కడుంగడు నచ్చెరువంది అశ్వరూపు గరుడుందిగి అటనొకయెడ సమతలమున నెంతయుజాతనమ్మున తాఁగొని వచ్చిన కుంతమున బాగుగ త్రవ్వెను. ఆపైనటినొక సుందర సరోవరము కావింపంబడెను. అంత నెమ్మనమునం దలపోసినంత వాయువటకు వచ్చెను. వచ్చిన సమీరుంగని సచ్చిదానందుండిట్టులనియెను. ఓ సదాగతీ ! నీవిపుడె పోయి యింద్రునను మతింగొని సురనదింగల సువర్ణ పద్మాలతలఁగొని రమ్ము. వానిఁగడలి రామాలి పూజలకై యీ సరమున బాగుగనాటి పెంచఁగలను. అది విన్న యాగాలి దేవర, ఇందున్న యియ్యావియు బంగరు పద్మములెకదా. మఱల నాకమ్మునకుండి వానింగొని తేరంబనియేమి? యనెను. దేవుండిట్టులనియెను. ఓ పవనా! నాడట కొల్హాపురమున దేవపురమున నుండి పైడితమ్మి తీవెలందెచ్చి యిటనాటి ఆ పూలతో లచ్చిని పూజింపుమని యశరీరవాణి వాక్రుచ్చియున్నది. కావున ఓ వాయుదేవా! స్వర్గమున నుండి నీవాస్వర్ణాబ్జల తలఁగొనిరమ్ము పొమ్ము అనియెను. అంత ననిలుఁడమర పురికింజని, సహస్రనయను ననుమతింగొని కాంచన సరోజలతలఁగొని వచ్చెను. వానిని దేవుండా సరోవరమున

నొప్పుగ నాటి యట సరస్తటమ్మున సూర్య ప్రతిష్ఠ నొనర్చి యర్చించుచుఁదొలుత శక్తి బీజముతో, లక్ష్మీ బీజమును పిదపఁగామ బీజముంజేర్చి ప్రణవ సంయుతమొనర్చి అక్షర త్రయ సంపుటమును మంత్రమును త్రిసహస్రమును నిత్యమును జపించుచు అందు దశాంశము, తర్పణమ్ములొనరించుచు నగణ్య నాకాబ్జముల నాకమలాలయం బూజించుచుండెను. ఉషఃకాలమ్మున సరోవరజలములతోఁ దర్పణమ్ములొనరించుచుండెను. కేవలము క్షీరములే యాహారములుగఁ గొనుచు లక్ష్మీపూజా తత్పరుఁడై యనన్యమనస్కుఁడై పండ్రెండ్రు వత్సరమ్ము లెడతెగని తపోదీక్షనుండెను.

ఇంద్రునిచే దేవు తపోభంగ యత్నము.

తమ్మియింటి గరితంబ్రసన్నం జేసికొన అట్లు దీక్షను దపంబొనరించుచున్న విష్ణు భగవాను సామాన్య రాజమాత్రునిగ నెంచి మాయామోహితులగు దేవతలెంతయు వ్యాకులులైరి. ఆపార్థివేంద్రు తపమ్మును భంగం బొనరింపందలకొనిరి. ఆ దేవు తపమునకు అమిత పంక్షుబ్ధుండగు, పదవీ వ్యామోహితుఁడా నాకాధిపుఁడు వేయికన్నుల వాఁడు ఇంద్రుడప్పుడు అప్సరసలం బిలిపించి వారలతో నిట్టులనియెను. ఓ యచ్చర మచ్చెకంటులారా! మీరిప్పుడు భూలోకమ్మునకు నంజనాద్రి సమీపమునకుంబొండు. అటమునిజన సంసేవితము సువర్ణముఖరీ నదికి నుత్తరపు ఒడ్డున నగస్త్యమహర్షి యొక్క యాశ్రమమ్ము కలదు. ఆ యాశ్రమమునకుందూరుపు దెసగఁగొండొక రాజు తపస్సు చేయుచునున్నవాడు. నాల్గుభుజములు దాల్చి త్రైలోక్య లక్ష్మినింబొందు నాకాంక్షను పద్మాసరోవర తీరమున సూర్యసన్ముఖుఁడై దుష్కరతపమ్మొనరించుచున్నవాఁడు. మీరటకుంబోయి వాని మీ మధురగాన లయతానంబుల శృంగార చేష్టల సంక్షుభితుంబొనరింపుడు. పొండు.

ఇట్లు దేవాధిపుచేఁ బ్రభోధితులై యచ్చర మచ్చెకంటులప్పుడు బయలువెడలిరి. వారి వెనువెంటనె వసంతుఁడును జనెను. అటవనమున నవవసంత వికాసమాయెను. ఆవనమున వారా విచిత్రరూపు నాల్గుభుజముల వానింగాంచిరి. ఆ తెఱగంటి తలోదరులు మాయలమారి యయ్యను పుండరీకనయను నెఱుంగం జాలక అటవింత చేష్టలు నొనరింపసాగిరి. వీణాదులు మీటుచు వింత స్వరముల రాగాలాపముల ఆటల పాటల సింగారపు చేతల నొయ్యారంపు పులుకులు చూపసాగిరి.

ఇది యెంతయు నోరగంటి చూపులంగనుచున్న యాటక్కరి చక్కనయ్య యెయ్యనఁదనమాయ నా తెఱగంటి తెఱవలపైకిందెఱలించెను. ఆ మాయన్మునిగిన

వారు తమ్ము తామే మఱచిరి. తమవచ్చిన పనియె తలంపుకొనకుండిరి. అటదేవుండు పద్మాసరోవరమున దిగి తమ్మి పూలంగొని వచ్చి యెప్పటియట్ల తనపూజల నిర్వికార నిరంజనుఁడై కొనసాగించుచుంట గాంచి తమచేతగాని తనమునకు సిగ్గిలిరి. మఱేమిచేయును దోచక యణఁగి మణఁగి వారలాకసమునకెగిరి వచ్చిన తెన్నుంబట్టిరి. అది గన్న వెన్నుండు తనచేఁ గలిగిన యామాయా దేవింగనుంగొని యల్లన నిట్లనియెను. మానినీ ! మజ్జాతవు నీవులోక పూజ్యవుకాఁగలవు. శంఖ చక్రగదా చాపములు ధరించుదానవై కమలాది పుష్పములతో నలంకృతవై, పత్రపుష్పములచే, దధిక్షీరములచేఁబూజితురాలవై భక్తులకుఁ జతుర్వర్గ ప్రదమ ధర్మార్థ కామ మోక్షముల నిచ్చుదానవు కాఁగలవు. అనియామెను వీడ్కొలిపి తాను మఱల నెప్పటి యట్టుల లక్ష్మీ పూజ లొనరింపసాగెను. ఇట్లు బండ్రెండ్రు వత్సరములు గడిచెను. పదమూడవ వత్సరమున కార్తిక శుద్ధ పంచమిని శుక్రవారమున మంత్రనామక ముహూర్తమున సుఖదమ్ములు మందమలయా నిలమ్ములంతట వీచుచుండెను. ఎల్ల యెడల జలములు స్వచ్ఛములు పావనములునై యలరారెను. సుఖద సుప్రభల భానుఁడు వెలుగు చుండెను. యెల్లర మనంబులు ప్రసన్నంబులై ప్రమోద భరితమ్ములై యుండెను. అత్తరి నాపద్మా సరోవర మధ్యమున నొక దివ్యతేజము అత్యంత దివ్య కాంతిపుంజముతోచి యలమెను. తన్మధ్యమున బాలభాను సహస్రాభము, సువర్ణ సుందరము, రథమొండు నలువైపుల నాలుగు మదగజములు వూన్చి యుండఁ బద్మహస్తలగు సుందర వనితలతోఁదోచెను. తన్మధ్యమున సహస్రదళ సుందర పద్మము కనువిందాయెను. దాని కర్ణికార మధ్యమునఁ బద్మాననయు, బద్మహస్తయునై పద్మనేత్ర, రక్తపదపద్మద్వయమందస్మితానన మనోజ్ఞాంగి కమల ముఖి తోచెను.

వికసిత పద్మ మకరంద సుగంధమ్ములం జిమ్ము ఉచ్ఛ్వాసములతో చిరునవ్వు వెన్నెలలతోఁబక్వ బింబాధరముతో లక్ష్మీ సంపత్తుల కిరవులగు కనుదమ్ములతో, సర్వ మణి రంజిత సువర్ణ భరణములతో నందములకెల్ల నందమై యొప్పులకువ్వ చెవులఁగమలములట్టి కమలములు ఉదరమున ముత్తెముల పేర్లు చేతుల బంగరు కంకణములు, నుదుట నుఱుకులిడు నలకలు, ననువులగు చెంపస్వరములు, వింతశోభ నిచ్చుచుండెను. మెఱపులట్టి కాంతుల నొప్పు పుట్టంబులంగట్టి కామరూపిణి యా మహాలక్ష్మి యటఁదోచి కపురంపు తావుల నలమిన కల్హారంపు మాలతో సుగంధిత తులసీ దూర్వామధూకముల మాలను చేగొని భగవాను మాధవు సాదరమున నట్టై చూచుచు నిలిచెను.

శ్రీ దేవతా ప్రాదుర్భావము పద్మాసరోవర ప్రశస్తి

అంతనంతన యట లోకమాత యావిర్భావము నెటింగిన యమరులంబర తలము జేరి దివ్య కుశమముల కురియసాగిరి. దేవతలు దివ్య దుందుభులు మొఱయింపసాగిరి. శంఖములు పూరించుచు వీణాది స్వరములు దెసలలమించిరి. గంధర్వులు షడ్జాది స్వరములు సమతాలముల వెలయింప స్వరగీత లాలస లప్సరసలు వానికనుకూలముగ నృత్యంబులు పొనరింపసాగిరి. తూర్యనాదములు ముజ్జగముల నలమి యానంద ప్రపూర్ణమొనర్చెను. అన్నాదమ్మ లాలించి జగదంబ పాల్కడలి పట్టి ప్రభవించుట యెటింగి తల్లిందర్శించు తమినప్పుడె హంసారూఢుండై మునితల్లజులతో బరమేష్టి నలువయునటకుం జేరెను. కైలాసనాధుఁడు పత్ని పర్వత తన్తతో ప్రమధగణములతో నయ్యడకు వచ్చి చేరెను. ఆది యాలించిన సురనాధుఁడను శచీదేవితో లోకపాలురతో పరుగున వచ్చి యటకుంజేరెను. వసిష్టాది మునివరులు, సనకాదియోగి తల్లజులు నంతలోననవచ్చి పద్మా సరోవరమును పద్మనాధాశ్రమమును జేరిరి. పద్మ రధ స్థితను సర్వలోకేశ్వరిని హరిప్రియను గాంచి వింత నందుచు నానందమున నట్టినిలిచి హాసవికసిత వదనులై దేవతలెల్లరు అట్టే యుండిపోయిరి. దైత్య దానవులు నాగలోకవాసులుంగూడ అటజేరి లోకమాతను జగద్ధాత్రిని కనుంగొనుచు నభిలాషలు ముమ్మరముగఁ గామ మోహితులై యెవరికి వారు తమ్మె యామెపొందునని యువ్విళ్లూరు చుంగాంచుచుండిరి. వారట్లెల్లరు దన్మయబావులై తన్నుంగనుచున్న తటినట్టి లేచి యామంగళదేవత రమామాత మోమునఁజిఱునవ్వు వెన్నలలుగాయు చుండఁదొందర తొందరగ విష్ణు భగవాను చంగటకుంజేరి కల్హార పుష్పమాల నట్టెతీసి యెత్తి పుండరీకాక్షు మెడను వైచి యాలింగన మొనర్చి యెల్లరంగనుచు నాదేవుఁడెందమునఁ బొందుకొనెను. హృషీకేశు హృదయస్థిత నాజగన్మాత గాంచి తమస్థితిని, మునికిని గ్రహించిన వారై యెల్లరుంబరిజ్ఞానమునంది నిలిచిపోయిరి. కమలాలయం పొందిన కమలాపతియు నెల్ల విధములఁగృతార్థుండాయెను.

భగవంతుండు శ్రీహరి పద్మా సరోవరమును గాంచి ఇట్లుపలికెను. ఓ సరోవరమా! నీ యీ తటమ్మున సూర్యునెదుట నింతవరకూ నిరతము తపమ్మొనరించి నేను కృతకృత్యుడనైతిని. హృదయ నాయకిని మనోహరిని రమాదేవిని పొందఁగంటిని. కావున ఇంతటి నుండియు నీవు పద్మములచే నిండి అలంకృతవై లక్ష్మికిం పద్మాలయకుం గూర్చు దానవై హృదయంగమవై పద్మసరము, పద్మాసదోవరము అనఁబడుచు త్రిలోకమ్ముల విఖ్యాతినందఁగలవు. అనిపలికి సిరివల్లభుడు గరుడనధిరోహించి శేషాచలమున స్వామి

పుష్కరిణీ తటమ్మునకుంజేరి అట నత్యంతము రమణీయమగు తానములగలుముల జవరాలితో వినోదములంబుచ్చు చుండెను. ఇదియంతయుంగనిన వినినమునులు, ఋషివరులు తపోధనులు పద్మాసరోవరమును అత్యంతము వినుతింపసాగిరి.

మహర్షులు పద్మాసరోవర ప్రభావమును బ్రస్తుతించుట

నిర్మలమతింజేరి యీ పద్మా సరోవరమున స్నానమొనరించు వారలు ఏడేడు జన్మముల పాపములు నాశముకాగా వైకుంఠునట్లు పావనులై యెల్ల యైశ్వర్యములు నొంది సుఖింతురని దేవర్షి నారదుడు పలికెను. అది విన్న వశిష్ఠ మహర్షియును, మరీచ్యత్రి మునులును నాసరోవరమాహాత్మ్యం బిట్లని నుతించిరి. ఈ స్వర్ణముఖరీ నదీ తటమున వెలసిన యీ పద్మా సరోవరమున మునుకలిడు నాతడు ధన్యుఁడు. కడచిన యెల్ల పుట్టువు లందలి పాపములు పాసి లక్ష్మీయుతులై సుఖింతురు. ఇందున సంశయ మావంతయులేదు.

గమలాలయయు మనో నాధునకుం బ్రణతులొనరించి నాధా ! నా తొందర పాటు కంతయు సిగ్గిలుచున్నాను. కొంతకాలము మీ యనుమతిని కరవీరపురమున నుండి ఆ యడంగల భక్తజనులను అనుగ్రహించి తనియించి తొంటియట్ల మిమ్ముంజేరి తరింతును. అని పతిదేవుననుమతింబొంది ఆ జగన్మాత కరవీర పురముంజేరి పావనభక్తజనుల తనియించుచుఁదనియు చుండెను.

ఇంతయు నాలించిన శౌనకాదులు సూతమహర్షింగని యిట్లనిరి. కృపానిధానా ! భృగుమహర్షి విష్ణుదేవు నురమున నేమికారణమునఁ బాదఘాత మొనరించెను ? పిమ్మట లక్ష్మీమాత మఱలనెప్పుడెట్టు పతిదేవుంజేరి తనిసి తనియించెను ? ఆకతయెల్ల సవిస్తరముగంజెప్పి మమ్ము దనియింపరేఅన్న వారికా రౌమహర్షణి యిట్లనెను. తొల్లి కశ్యపాది మహాముని లెల్లరుంగూడి ప్రమోదమ్మునఁబవిత్ర భాగీరథీ తీరమ్మున నొక మహా యజ్ఞమును కొనసాగించుచుండిరి. అత్తరి నారద ముని వరుండు ఒక దినంబున జన్న మొనరించుచున్న యా యడకుంజేరి యా మునివరులంగాంచి యిట్లని ప్రశ్నించెను. ఓ ముని తల్లజులారా ! యీ క్రతురాజమును మీరెందుల కాచరించుచుండిరి? ఎవరింగూర్చి పొనరించుచుండిరి. ఈ యజ్ఞవల మెవ్వరి కర్పింపనున్నారు. ఈ యజ్ఞఫలమును బొంద నర్హుడగు దేవోత్తముఁడెవ్వరు? ఆరాధనార్హుండెవ్వరు ? అనెను. ఇట్లనుచున్న యాకలహాశను వలుకు లాలించి యాతాపసులెల్లరును బెద్దదగు పందియమునంబడి యొండొరుల మోములం జూచి కొనసాగిరి. పిదప నొకయెడ సభ

దీరి సందేహమును నివర్తించి కొనందలంచిరి. ఏకకంఠమున నెల్లరు బ్రహ్మవిదు, నుత్తము భృగుముని సత్తముంగని భక్తి వినమ్రులై యిట్లనిరి. ఓ మునిదేవరా! ఇదో మేము శిరములంజేతు లుంచి క్రొక్కి కోరుచున్నాము. ఇప్పుడ కదలి పొమ్ము. దేవతలకు దేవుడై యజ్ఞ ఫల భోక్తయై పూజల కర్హుండగు వేలుపుల వేలుపుందెలియుము. తెలియంజేయుము. మనమా దేవునే యర్చింతముగాత అనిరి.

భృగుమహర్షి దేవదేవుం దెలసికొనుట

అది విన్నయాతపసితల్లజుడు భృగువప్పుడ పయనమై సత్యలోకముంజేరి శతానందు నిసదనమునఁబ్రవేశించెను, అటఁజతురాననుఁ అష్టభుజు, నుదారాకారు, విరించింగనెను. నలుమొగంబుల వేదనాదములుప్పుతిలుచు నుండ దిక్పాలాదిదేవతలిరు దెసల బలిసి కొలువ, మణిమయకిరీటములు మస్తకముల శోభిల్ల, జెంగట సరస్వతి, ముందట మునులు, మొగిసియుండ ననామయునారాయణు జగన్నాధున్నస్తుతు లొనరించుచున్నా యాయజ్ఞయోనికిం భక్తి భావమునఁబ్రణమిల్లెను. సాష్టాంగనమస్కృతులొనర్చు నాసంయమి నాశతధృతి పలుకరింపనేలేదు సరికదా కన్నెత్తియైనఁగాంచిన వాఁడు కాడాయెను. అది గన్నయామునిపుంగవుఁడీతడున్మదుఁడు నిండు జ్ఞానములేమి కారణమునఁ బూజల కర్హుడు కాడని యెంచిలేచి వచ్చిన పనినెఱవేఱమిందిరుగు మొగమునగ్గిలాసముంగూర్చిపోయెను.

అటనభ్యంతర మందిరమున నభవుఁడద్రిజతోవినోదించుచుండెను. పార్వతీ ప్రణయమున బరవశుఁడైయున్న యా వశువతి మునియాగమనము దెలియకయేయుండెను. మునివరుని గన్న యాహైమవతి లజ్జావనత వదనయై పతిదేవునింగని నాథా ! నాథా ! నన్ను వీడుము. అదిగో మునివరుడు వచ్చియున్నవాడు. అనుచున్న భవానిని విన్న ముక్కంటి బొమలు ముడివడ గనులెఱ్ఱవడ నామునింగొట్టి దండింప ముందున కురికివరువిడెను. మీఁదిమీదికి వచ్చుచున్న యామినుసిగవానింగాంచిన యోగిపుంగవుఁడు నిలువరించి నీవు కోపివి లోకము నంబూజలకుదగవు. కాముకు డవగునీవు లింగపూజల చేతనే తనియింపఁబడుదువు. లింగారాధనమే నీకారాధనమగును. నీనిజమూర్తికి బూజలుండవని పలికి యట నుండి వెడలి వైకుంఠ నగరమునకుంబోయెను.

ఆవైకుంఠము ప్రాకారగోపురభూషితము నలుదిక్కుల నాలుగు సుందర విశాల ద్వారంబుల నొప్పియున్నది. నలువైపుల ద్వారములు ద్వారపాలురచే సురక్షితములు, నవతోరణ మంజులములు. తీర్చి దిద్దిన విశాల వీధులు, పరిమెళజలములచే నెప్పుడుఁ

దడుపఁబడి ధూళిలేక సువాసితములైయున్నవి. అవే యున్నతోన్నత విశాలభవనములు. ఆపత్తనమును జొచ్చినముని యందలి వింతల వినోదములయెడ దృష్టినిడక తిన్నగ మాధవుమందిరముం దరిసి యందున జొరఁబడెను. అట నంబుజనాభుఁడు శేషశయ్యనుబరుండి, సిరి కలుములజవరాలు పాదములొత్తుచుండఁ బార్షదులు గరుడాదులొదిగి నిలిచియుండ నిత్యానందమూర్తియై యుండెను. అప్పుడె యాము నియాతరిగట్టుదారిని తొందర తొందరగఁదరిసి సిరుల కిరవగు నావెన్ను పెన్నురమునఁ గాలాచి తాచెను. తాపువడిన యా గరుడధ్వజుఁడు చటాలునలేచి నిలిచి భక్తి వినమ్రుఁడై మునిపాదముల కెఱఁగిలేచి నిలిచెను. ఆమునినట్టె కౌగలించికొని విడిచి యల్లననిట్లనెను.

అయ్యయో ! ఋషివరా ! ఇదియేమి ? ఈనావక్షము వజ్రమునకంటెను బెక్కుమడుగులు కఠోరమైనది, దేవదానవులకును నభేద్యము. మీపాదతల మో, మిగుల మృదులము. దీనిందాకి మీపదతలమెంత నొప్పి నొందినదోకదా ! మెత్తని యీయడుగు దమ్మినినిటఁదన్నవలసిన పనియేమి కలిగెను ? నా వలన నేమి యపరాధమాయెను ? అనుచు నాభగవంతుఁడు శ్రీనివాసుఁడాముని పాదతలముంబట్టి యొత్తుచుఁగటకటా యెంతకందినదో ? యనుచునుష్ణోదకము లందెప్పించి కడిగి, మహర్షులు, దర్శనమాత్రముననే ముల్లోకములఁ బావనముచేయుదురన, స్పర్శన భాగ్యముంబొందిన నాయదృష్టమేమనవలె ! నమయాపాదోదకములు సభక్తికముగ శిరమునఁ దాల్చెను. అంతనా విప్రవరుఁడును నాదేవునకు వినమ్రుఁడై వందనమాచరించి తన్నుక్షమించి యనుగ్రహింపుమనుచు ననుమతింగొని యటనుండి వెడలిపోయెను. వేవేగభూమికిందిగి వచ్చి మునులు సవనమొనరించుతావుంజేరి సభగూడిన వారందరికిని తనపోయివచ్చిన వృత్తము, హరిహర హిరణ్యగర్భులతోడి సమావేశము నంతయుంబూస గ్రుచ్చినయట్లు వివరించెను. పిమ్మట నాతండిట్లనియెను. దేవదానవమానవులందెల్ల శ్రీహరియ యుత్తమోత్తముఁడు. లక్ష్మీయుతుఁడగు నాతఁడెయందటి పూజలఁదొలుదొల్త నందఁదగినవాఁడు. అతడెశాంత సజ్జనుఁడు, సత్యమూర్తి, ఆ తరువాత నెన్నందగినవారు వాణీ విధాతలు, పిమ్మటి వారు పార్వతీపరమేశులు. ఆతరువాయివారె యితరవేల్పులు. అని చెప్పిన వినియెంతయుముదమంది, యామునులావాసుదేవు నెల్లరశ్రేష్ఠుడుగాఁ బూజ్యుఁడుగా నిర్ణయించి యజ్ఞఫలమాదేవునకెయర్పించి సంతృప్తి నందిరి.

ఆర్యులారా ! యిందొక వింత సందేశమిమిడియున్నది. ఎంతటి ఘనులైనను తమచేసిన తప్పులకుఁ బొరపాటులకుఁ దగుఫల మనుభవింపవలసినవారే. కావుననే దేవాది దేవులై త్రిమూర్త్యాత్మకులే యైనను భవుఁడును నజుఁడును దమకృతులకుఁ దగుఫలమందిరి. ఇంతియకాదు లోకాతీత తపస్సంపన్నుఁడయ్యు భృగుమహర్షి పూజ్యాని

బుండరీకాక్షుందన్ని యవమానించిన దానిఫలితముగనె తనపాదతలమందలి జ్ఞాననేత్రము చితికి చిదుపలుకాగా వెతనందెను. కావున నెల్లరు మెలకువనంది తప్పుదారులంబడక మంచినేనియుం జెడుగున సాధింపంబూనక మంచిని మంచిచేతనే సాధించుచు జీవయాత్ర సాగింపనేర్వవలెను. సన్మార్గమే, సత్కృతియే సద్గతికిం జేర్చును.

లక్ష్మి కరవీరపురమునకుం బోవుట

భృగుమహర్షి వెడలిన పిమ్మట లక్ష్మీనారాయణు లేకాంతమునఁ దమమందిరమున నున్నతటిఁ బాలమున్నీటివట్టి యాపదివేసములసామితోఁ బ్రేమంపుజగడమున నిట్లనిపలికెను. మనోనాయకా! నేనిప్పుడె మిమ్ములవిడిచి పోవుచున్నాను. మీయెద హత్తి యున్నచో నాకాజడదారి బాపనిచేఁ గాలితాపుల దినవలసి వచ్చెడిదేకదా! ఇట్టి యవమానముతో నిటఁబడియుంటకంటెఁ బవిత్రక్షేత్రమగు కరవీరపురంబునకుం బోయి యుంటయే నాకు మేలుగాఁ దోచెడినియని యా జగన్మయు జగన్నాధు గరుడధ్వజు నెడఁబాసి యాహరిప్రియ దివ్యక్షేత్రము, కరవీరపురమును జేరంబోయెను.

పచ్చవిల్తుతల్లి తన్నుంబాసి వెడలినపిదప నాపచ్చబట్టతాల్పు మాయలాడు దివ్యలీలల లోకాలనేలువాఁడు, ద్వాపరాంతమునఁ బదునెన్మిదవ కలియుగమున మనమున నిట్లనితలపోసెను. ఆ పద్మాలయ ప్రణయకోపము దేన నెప్పుడెట్లు శాంతించునో యప్పటికిఁ దగివయాపని నొనర్చియామె మనసుంజల్లపఱచెదఁగాక. అనియా మాయలమారి గోవిందుఁడు తలంచి వరమానందమున వైకుంఠమును వీడి బయలుదేరి పవిత్ర జాహ్నవీ నదికి దక్షిణమున శతత్రయ యోజనదూరమున నదులనెల్ల శ్రేష్ఠమును నగస్త్యముని పూజితమును, శుకునకు వరదాయినియునైన సువర్ణముఖరీ నదికుత్తరపుండెస రెండున్నర కోసులదూరమున, సుందరవనములతోఁ బవిత్రపుష్కరిణులతోఁ గూడిన శేషునితోడి జగడమున వాయువుచే గొనిరాబడి యుంచఁబడిన సాక్షాత్తుశేషావతారమగు వైకుంఠసదృశమగు మూడుయోజనముల వెడల్పును ముప్పదియోజనముల పొడవును గల పవిత్రనగమును దేవుఁడెన్నుకొనెను. అద్దాని పూర్వభాగము వేంకటగిరియనియు, మధ్యభాగము నృసింహాద్రియనియు, వెనుకభాగము శ్రీశైలమనియుఁ బిలువంబడును. సుందరోన్నత ఫలవృక్షములచేతను, తావులంజిమ్మి పుష్పలతావితానముల చేతను, తమ్మిపూకొలకులచేతను, కలువల నెలవులగు సరస్సులచేతను, తియ్యతియ్యని కలకలధ్వనుల వీనుల విందొనర్చు పక్షికులములచేతను, లేళ్లు, కుందేళ్లు కస్తూరి మృగములు ఖడ్గమృగములు మదమత్తగజములాది జంతుసంతతులచేతను నది యెంతయు మనోహరము. దానిపవిత్రతకు నందచందములకు మురిసి దేవగణములే

యటకు వచ్చి వృక్షలతాకృతుల నొంది, జంతుసంతతులట్ల రూపంది నిలిచియున్నారు. మునులందున మృగములయట్ల విహరింతురు. పితృదేవతలు పక్షుల యాకృతులంది యటమసలుచుఁ దనియుదురు. యక్షకిన్నర కింపురుష గంధర్వాదులును నట శిలాఖండములట్ల చేరియుందురు. ఆ పవిత్రగిరినుంటయే తమభాగ్యమని వారెల్లరును తమతమ నెలవులు మాని యట పలురూపములొంది వినోదించుచున్నారు. ఇఁక మనుజుల మాట వేరేచెప్పనేల? అందుఁజేరి పవిత్రజీవితములను నడుపుకొను వారలే ధన్యజీవులు; వారలేపుణ్యమానవులు. ఆ కొండకే వచ్చి దేవుఁడట దననెలవును జేసికొనెను. దాని మాహాత్మ్యముం బ్రహ్మేంద్రాదు లేయెఱుంగలేరన్న నల్పసత్వులు నల్పాయువులు నల్పజ్ఞానులు నగుమానవులమాట పల్కుటేల?

స్వామి పుష్కరిణీ మాహాత్మ్యము

అట్టియాదివ్య పావన పర్వతరాజ శిఖరమున శుభసంవర్ధనము పుణ్యప్రదము స్వామిపుష్కరిణి యలరారును. అందుఁగల హంసాది సుందరపక్షులు, కచ్ఛపాది జలజీవులు కమలోత్పలాది పుష్పములు నొప్పియొప్పులు కులుకుచుండును. తటములఁ జూతామ్లకపిత్థ పనసాది వృక్షరాజము లాకసముతో మంతనములాడుచు, ఫలభారమున భూమిని ముద్దిడుకొమ్మలతో నలరారును. మల్లీమొల్లజాజి, విరజాజి మొదలగు పూలమొక్కలు పూలసౌరభములు నలుదిక్కుల విఱజిమ్ముచు నలమియుండును. అందు మునుకలిడు మనుజులు పుణ్యధనులు, ధన్యజీవులునుగదా. ధనుర్మాసమున ననఁగాఁ బుష్యమాసమున శుక్లపక్షమున ద్వాదశీ తిథిని నరుణోదయకాలమున దేవవరులును నందున స్నానము లొనరింపనాసక్తి పడుచుందురన మానవులందు మునుకలిడఁ గోరికపడుదురని వేరె చెప్పనేల? ఇందెవ్వరు భక్తిశ్రద్ధలతోఁ బితరులకు శ్రార్థము లొనర్చిపిండప్రదానము లొనర్తురో వారిపితరులు సంతృప్తులై విష్ణుమందిరమున వేడుకలనంది యాడితరింతురు. ఇట మానవులెట్టి పుట్టువునందిననేమి యాపవిత్రతీర్థమున భక్తిశ్రద్ధలతో, పావనమతి దానములు, తానములు, పానములు నొనరించువారలెంతయు భాగ్యశీలురు సుఁడీ. ఆతీర్థమాహాత్మ్యమెంతని వర్ణించునది? మునుశంఖుఁడను, నరపాలుడిందలి స్నానమాత్రముననే పోయిన రాజ్యమును దిరిగిపొందెను. అంగిరసుఁడను బ్రాహ్మణుని పుత్రుఁడు నారాయణుఁడను వాఁడిందున మునుకలిడి తన్మాహాత్మ్యమున భగవంతు శ్రీహరి దర్శనముం బొంది వరములంది తుదినివైకుంఠధామముం బడసెను. పూర్వమున శ్రీరామచంద్రుఁడీతీర్థమున స్నానమొనర్చియెడఁబాసిన భార్యారత్నమును, సీతామతల్లిని జేకొన్నవాఁడాయెను. ఎల్లతీర్థములకుం గాణాచియుఁ దొలివెలుదలునగు నాస్వామిపుష్కరిణికిఁ బశ్చిమదిశను నారాయణాంశసంభవుఁడు వరాహమూర్తి యొకరావి

(పిప్పలి) చెట్టునకుం గ్రింద వల్మీకమున నివాసముగనున్నవాఁడు. అట్టి పావనాధికమగు ననేకానేక తీర్థముల కావాసమగు నావేంకటాచలమును జేరి భగవానుఁడు వాసుదేవుఁడు హృషీకేశుఁడు దానివైకుంఠమున కన్నమిన్నయని మనమున మెచ్చుచునటఁ దన యునికికిఁ దగు స్థానమునకై తలపోయసాగెను. తగినతావునకై తడవులాడుచున్న యాదేవునకట స్వామిపుష్కరిణీ దక్షిణతీరమున నొక్కయున్నతోన్నతమగు చింతచెట్టును దానిక్రింది నీడలనెత్తయి నిర్మలమును, బావనమునయి యొప్పునొక వల్మీకమును గాంచెను. ఆపుట్టనె తనకునికి పట్టుగఁ జేసికొన నెంతయుఁ దనరియున్నదని యెంచి యందునఁ బ్రవేశించి యనేకానేక వత్సరములందె యావాసముగ నొదిగియుండెను.

చోళరాజు చరిత్రము

ద్వాపరముకడచెను. కలియుగ మాసన్నమాయెను. ఆకాలముననొక నాగకన్యా గర్భోద్భవుఁడు, నిర్మలచరితుఁడు, చోళమండలమునకు రాజై ప్రజానురంజకముగ ధర్మపాలనమును సాగించుచుండెను. ఆతని ధర్మపాలనమున యుక్తకాలముల ననుకూలవర్షములతోఁ బ్రకృతిమనోరంజకమైయుండెను. భూమి సస్యశ్యామలమై ఫలపుష్పభరిత వృక్షములతో నలరారుచుండెను. గోవులు కుండలవంటి పొదుగులతోఁ గుంచముల కొలఁదిగఁబాలుకుటీయుచుండెను. ప్రజలెల్లనీతినియమముల ధర్మానురక్తులై ప్రవర్తిల్లుచు నిత్యకళ్యాణము పచ్చతోరణముగ సుఖసమృద్ధి నొప్పుచుండిరి. మాతాపితల యెడఁ బ్రేమానురాగములుమించ నయవినయములఁ దనరుసంతానము, బిడ్డల ధర్మవర్తనములఁ దీర్చి దిద్ది వాత్సల్యము మీఱనెసగు తలిదండ్రులు, పతివ్రతలగు వనితలు, సతీవ్రతులగు మగవారు, నన్యోన్యానురాగమున నిల్లుస్వర్గముగ నొనరించు నాలుమగలు, పరస్పరానురాగముల, సహకారసానుభూతుల నొప్పుజనములు, బిడ్డలకన్న మిన్నగ శిష్యులనాదరించి విద్యాబుద్ధులు సెప్పుగురువులు, గురువుల దైవములుగనెంచి భయభక్తులనొప్పు, విద్యామలవర్తనముల మిక్కిలిగ పొంది మించు శిష్యసంఘములు గలిగియాతని రాజ్యము రామరాజ్యముగ వెలయుచుండెను.

తనకై వైకుంఠమును విడిచివచ్చెనని తెలిసి పుండరీకాక్షు నన్వేషింపఁ బద్మాలయ గొల్లయవ్వగ నాయెను. బ్రహ్మయు గోరూపమంద శంకరుఁడు వత్సమాయెను. ఆ గోవత్సములం దోలుకొని యాలోకమాత పతిదేవుని వెదకుచు వెదకుచుఁ జోళరాజ్యమునకు వచ్చి రాజున కాయావుదూడల నమ్మివ్యూల్య ధనమునుగొని తననెలవునకు వెడలిపోయెను. ముద్దులుగుల్కు దూడతో నాయందాల యావుం గాంచి యారాజదంపతులెంతయు ముదమంది తనియుచుండిరి. పుష్టికరములు నారోగ్యవర్ధకములునని యాయావుపాలనే

తమబిడ్డలకుం ద్రావించుచుండిరి. ఆలకాపరియు నాయావును దక్కుంగల గోవులతోఁ జేర్చి మేతలకు వేంకటాచలమునకుం దినదినము తోలికొని పోవుచుండెను. గోరూపధారి యగు బ్రహ్మయటఁ దిరుమల నందందుఁ దిరుగుచు నాపదివేసములసామి యునికిపట్టునకై వెదకులాడుచుండెను. కతిపయ దినములిట్టులే కడచెను. ఒక్కదినమున నాయావు స్వామిపుష్కరిణీ తటమ్మునఁ ద్రిమ్మరుచు భూమిని చూచుచు నటవల్మీకస్థుఁడగు శ్రీహరి నెఱింగెను. దాన నాతనుపొందిన యానందమునకు మేరయే లేకపోయెను. పొదుగునఁ బాలుపెల్లుగఁజేపెను. ఆదొడుకు పాలుకురిసి యాపుట్టనెల్లఁ దడిపెను. లోనున్న శ్రీనాథుని పాలుకురిసి సంతృప్తిని జేసెను. ఇట్లుమందతోఁ బోయి నాడునాడాధేనువు భక్తిపెల్లుమీఱ పాలుకురిసి దేవుని దనియించుచుండెను. అటనిటచేరి యొకబొట్టేని పాలీయకుండెను. ఱట్లుకొన్ని దినములు కడచిన పిమ్మట మొదవుపాలీయకుంట కనిరాజపత్ని మిగులకోపము కలదాయెను. ఆయమ యాలకాపరింబిలిచి ఏమిరా! ఆవుపాలిచ్చుటలేదు? ఏమాయెను? మ్రుచ్చువైనీవేమేని త్రాగివేయుచుంటివా? దూడత్రాగుచుండెనా? అని గద్దించియడిగెను. అదివిన్న యాపశువులకాపరి గడగడవణకుచు గొంతుతొట్రువడ, అమ్మా! నేనేపాపమెఱుఁగను. నేనేమియుం బాలుత్రాగుటలేదు. దూడత్రాగుచుండెనో? ఆయావేతనపాలు తానేకుడుచుచుండెనో, నేనెఱుంగను. నేనిజమాడుచుంటిని. మీరు విచారింపఁదగును. కారణమేమియో యికకనిపెట్టిచూతును అనిభయవిహ్వలుఁడై పలికెను. అదివిన్న రాజ్ఞియాగ్రహమధికము కాగాఁ గొరడాత్రాడున వానిఁజితుకబాదెను. వాఁడును గోడుగోడున నేడ్చియటనుండిపోయెను. మఱునాడు వాఁడాయావుమెడకును గాలికిని ద్రాటిని జేర్చికట్టి మందతోఁ గలిపివిడిచి దానివెన్నాడి తామను నడువసాగెను. ఆయావును బోయిపోయి శ్రీనివాసాలయమై యెప్పునాపుట్టంజేరి పాలుకురిసి తడిపి లోనఁగార్చి మంథరధరు దనియింపఁ జేయుచుండెను. ఆదిగన్న యాగొల్లని కోపమున కంతులేకపోయెను. అప్పుడ తనచేతిగొడ్డలి నెత్తి దాన నామొదవుం గొట్టనుద్యోగించెను.

పుట్టలోపట్టి తన యునికిపట్టుగనున్న యాపచ్చబట్టగలాఁడప్పుడ యదియెఱింగి యిట్లని తలపోసెను. భక్తుఁడు తనకై యిడుమపడుచుండఁ జూచుచునుపేక్షించి యూరకుండు నతఁడు సూర్యచంద్రులు కలంతవరకు నరకమునఁ బడియుండును. ఈ దుష్టగోపాలకుఁడు నాకై యీగోవును బ్రహరింపఁ బోవుచున్నాఁడు. భక్తినిండిన డెందముతో నాకొకతులసిదళమేని పూజగనర్పించిన భక్తునెల్ల విధముల నాదుకొని నేరక్షింతును. ఇదియ నాప్రతిన. ఈగోరత్నమన్ననో ప్రతిదినము భక్తి మీఱ నన్నుఁదనక్షీరధారలఁ దడుపుచుఁ దనియుచున్నది. ఇట్లని యూరమాకాంతుఁడు శ్రీనివాసుఁడు నిర్వికారుడు గోవిందుఁడా పుట్లవెడలి వచ్చియాగొడ్డలి పెట్టునకుఁ దనతలనడ్డము పెట్టెను.

ఆకుఠారాఘాతంబున కాదేవుతల పగులగ రక్తము చిమ్మినక్రోవులఁ జిమ్మినట్లు నలువైపులకుఁ దాళప్రమాణమున నెగసిపడసాగెను. అదిగన్న యూపసులకాపరి కనులకు భైరవము క్రమ్మ మొదలునటికిన చెట్టువలెనేలఁబడి యుసురులవీడెను. అదియంతయుఁ గనుచున్న యావింత తొడుకప్పుడ తొందరతొందరగ నాకొండదిగిపోయెను. పోయినయాగిడ్డి రాజమందిరముం జేరి రాజునెదుట నిలిచి కన్నులనీరు కార్చుచు నంబాయంబాయని బిడ్డను గోలుపోయిన దానివలె దీనముగ నఱచుచు నేలఁబడి పొఱలాడెను. దానింగన్న రాజు హృదయము చెఱువాయెను. మంద ఏమాయెను? మందను వీడియిది యేలవచ్చెను? గొల్లడేమాయెను? దీనికిం గలిగిన కీడేమి? అనిరాజు పరిపరివిధములఁ జింతించి యప్పుడె చారులం బిలిపించి దీనివెనుకం బోయి మందంజేర్చి విషయము తెలిసిరండని యానయిడెను. వారును ఆగోవు వెనువెంటనె నడచిరి. అది వేంకటగిరికిం బోయి వల్మీకముందరిసి నిలిచెను. చారులును జచ్చి పడియున్న గోపాలుని వానిచేతి రక్తసిక్తమగు గొడ్డలిని పుట్టలోనుండి వెలికిం జిమ్ము రక్తధారలు, నలువైపులం గల రక్తపుమడుగులు గాంచిపోయి రాజుతోఁ దాముగన్న దానినెల్లఁ బూసగ్రుచ్చినయట్లు చెప్పివినిపించిరి. అదియంతయు నాలించిన రాజబ్బురపాటున గొబ్బున లేచి తగుయానమునఁ గొద్దిపరివారముతో వారింగొనిపోయి కొండ నాఘటనా ప్రాంతమునకుం జేరియదియెల్లం గాంచి యిట్లుచింతించెను. అయ్యో! యిటనీపసులకాపరి మరణమేమి? పుట్టనుండి యీరక్తధారలేమి? ఇట్టి యీఘోరమున కొడిగట్టినదెవరు? ఎంతకష్టమెంత కష్టము? ఈ విపద్గాధనంతయు నీగోవునాకడకు వచ్చి తెలుపుటయేమి? అనిమిగుల వ్యాకులతతోఁ బలుకుచున్నతేని పలుకులు వినిన శ్రీవేంకటేశుఁడా వల్మీకమునుండి నాల్గుభుజములతో, శంఖచక్రములతో, రక్తపుటోడికలతో బయటకు వచ్చి, యీరక్తనేత్రముల నలమిన యశ్రుబిలములతో, వ్యాకుల పాటొందిన ముఖమండలముతో, గద్గదమగు కంఠమున నాచోలరాజుంగని నిష్ఠురవచనముల నిట్లని పలికెను.

ఓం శ్రీ హరిచందవ గోత్రేంద్రస్వామినే శ్రీ వేంకటేశాయ నమః

ఓం శంఖరాజన్య నేత్రాబ్జవిషయాయ శ్రీ వేంకటేశాయ నమః

భగవంతుఁడు చోళరాజునకు శాపంబిచ్చుట

ఓరీపాపి! దురాచారా! రాజ్యమదమున నొడలుతెలియకున్నావు. నేనోయనాథుఁడను; బంధుజనహీనుఁడను; దరిద్రవనచరుఁడను. నాకు మాతాపితలులేరు; సోదరులులేరు; భార్యచే బంధువులచే విడువఁబడినవాఁడను. అట్టినన్ను నీదుష్టుఁడు నీపశుపాలకుఁడు కడు వాడియగు గొడ్డటఁదలచితుకఁ గొట్టెనుగదా! ఈబాధనాకెంత యసహనీయమై యున్నదో:యెటింగితివా! యజమాని సేవకులచేతల నెప్పటికప్పుడు పరిశీలించి తెలిసికొని వారల సక్రమమున నడుపవలయును. వారి దుష్టములగు చేతలనరయక పడియుండు ప్రభువు వారొనర్చు పాపముల ఫలములనెల్ల ననుభవింపవలసియుండును. బిడ్డల నదుపునఁ బెట్టలేని తలిదండ్రులు వారొనర్చు చెడుగుల ఫలములఁ గుడుతురు. కుటుంబపాలకుఁడు, తన కుటుంబమునంతను స్త్రీలఁ బురుషులఁ బిన్నలఁ బెద్దల ధర్మవర్తననుంచుకొనవలెను. అట్లుంచికొనఁ జాలనివాఁడు వారివారి పాపఫలములఁ దానుంగడుచును. అట్లే గ్రామపాలకుఁడును, రాజ్యపాలకుఁడును. దుష్టప్రజాదోష్య ఫలములఁ దామును ననుభవింతురు. ఓయీ నిర్దయుడా! దుర్బుద్ధీ! యీనీపసుల కాపరినాతల పగులఁగొట్టెను. దానిఫలితముగ నీవు పిశాచమవైయుండుము. అనినంత నాశాపవచనములు విన్న రాజుశోకవికలుఁడై మూర్చిల్లి నేలఁబడి కొంతవడికిఁ దేటికొని లేచి యాభగవానునితో నిట్లనెను. ఓదేవదేవా! జగన్నాథా! వెనుకముందాలోచింపక నిరపరాధుడనగు నన్నిట్లేల నీవు శాపసంతప్తునిగ నొనర్చితివి? నీకు దుఃఖమును, బాధను గలిగించు వనినేనేమి యొనర్చితిని? వీడేమొనర్చెనో నేనేమియు నెఱుఁగనే. అదివిచారింపనే నేనిటకు వచ్చితింగదా. హాప్రభువరా! నీకెంత కష్టమాయెను? ఇదియంతయు నెట్లు సంభవించెను? అనివిచారించుచున్న రాజుంగని జగత్పతి రమాపతి కనికరమున దుఃఖితుఁడై యాశాపవి కలుంగని యల్లనల్లన నిట్లనియెను. అయ్యయో రాజా! నీకన్యాయమే జరిగెను. నేనాలోచనమాని తొందరపడిన వాడనేయైతిని. నిజమే నీవకారణముగ శపింపంబడితివి. కానియేమి చేయునది? నాయన్నవలుకులు తప్పునవికావు; జరిగితీరవలసినదే. అవియసత్యములుకారాదు. కావు. భక్తవాత్సల్యదోషము నన్నుగట్టిగఁ బట్టియున్నది. భక్తుల యార్తింగన్న, విన్న నామనసు మనసుననుండదు. నిజముగ నేనట్టియెడన విచారుఁడనేయగుదును. వారి పరిరక్షణకై నేనేమేని చేయుదును. అందు నేనేమియు వెనుక ముందాడను. వినుము. నీకీశాపావధి నొసంగుచున్నాఁడను. చిరకాలము నీవాపిశాచ రూపమపుననే యుండుము. మున్ముందాకాశరాజను నృపవరుడుద్భవింపఁగలఁడు. అతఁడు తనకుమార్తెను పద్మావతియను నామెను నాకిచ్చి పెండ్లి యొనర్పంగలవాఁడు. వివాహకాలమున మాన్యవరుఁడు నాకు వరదక్షణగ నవరత్నఘటిత సువర్ణ కిరీటము

నొసంగును. దానినానాఁడు శుక్రవారమున సాయాహ్నమున ధరింతును. ఆకిరీటముం దాల్చిన యారుఘడియలు దనుక నాకనుల నానందాశ్రులు నిండియుండును. అత్తఱిఁ గిరీటశోభితమగు నాముఖమును నానందాశ్రుభరిత నేత్రములను గాంచి నంతనె నీకెంతయు సుఖమును మేలునునగును. నీపిశాచతపాయుటయేకాదు? నీవు నాలోకమును బొందితరింతువు. ఇట్లని భగవంతుడు రాజునకు శాపకాలమును, విముక్తిని జెప్పి తనయవతార ప్రయోజనమును, గలియుగమునఁ గన్యాకరగ్రహణ మహోత్సవమును జెప్పి రాజుంబుచ్చెను. పిమ్మట నాదేవుఁడు వైద్యశాస్త్రనిపుణు దేవగురు బృహస్పతిం దలంచెను. అప్పుడ గురుఁడే తెంచి దేవునెదుట వినమ్రుఁడై కైమోడ్పులొనరించుచు నిల్చెను. అంతట దేవుఁడు తనతలగాయము సురగురునకుం జూపి తొందరగ నదిమానుమందుం జెప్పుమనెను. దేవదేవా! నీయెఱుంగనిదేమున్నది? మమ్మిం బెద్దఁజేయుటకె నీయీచేతలు. నీయాజ్ఞనాకు శిరోధార్యముకదా! మేడిపాలు తెచ్చియందున జిల్లేడుదూదిని ముంచి గాయమున కంటింపుము. దానిచే బుండుమాని సుఖమగును. అనిచెప్పి దేవుననుమతింగొని సురగురుఁడు వెడలెను. దేవుఁడును గురువరుడు చెప్పినయట్ల యొనర్చుచు ముదమందెను.

శ్రీవేంకటేశు వినోదలీలలు:-

దేవునిలీలలు పరమాద్భుతములు. ఒకప్పుడా శ్రీహరి, వల్మీకము కౌసల్యగా, తింత్రిణియే దశరథుఁడుగా , శేషశైలమే యయోధ్యగాఁ దానుశ్రీరాముఁడుగా వినోదించును. మఱియొకప్పుడు వల్మీకము దేవకిగాఁ దింత్రిణి వసుదేవుఁడుగా, శేషగిరి బలరాముఁడుగా మహాగిరియే మధురగా, స్వామిపుష్కరిణియే యమునానదిగా దానుగృష్ణుఁడై యాదవులె మృగములుగా బక్షులెగోపికలుగ వినోద క్రీడల వెలయించుచుండును.

దేవుని దనయందిముడ్చుకొనిన వేదమయమగు నావేంకటాచలము వైకుంఠమునకు మిన్నయై పుష్కరిణి విరజానదికుద్దియై యొప్పును. ముక్తజనులు సనత్కుమారాదులుగ నందలి జంతుజాలములొప్పును. మానవజన్మమెత్తినందుల కెవఁడా వేంకటగిరికిం బోవనిచ్చించునో, సంకల్పించునో వాఁడెధన్యుఁడు, పుణ్యజీవి, యెల్లసత్కార్యముల నాచరించినవాఁడు. వానిచే నారమాపతి సర్వదేవవంద్యుఁడెంతయుఁ బ్రసన్నుఁడగును. ఆవేంకటాద్రి మాహాత్మ్యమును బ్రహ్మశివేంద్రాదులే తెలియఁజాలరన్న నావేంకటదేవు, వేంకటేశు నావాస మాశైలరాజముం దెలియ నల్పసత్వులు, నల్పాయువులు నల్పజ్ఞానులు మానవులు తెలియనెంతమాత్రులు. ఆమాగురుదేవు నక్కటిక; నేమేమియో కొంతకొంత చెప్పుచున్నాడను; చెప్పితిని.

శ్రీనివాస వరాహదేవుల కలయిక

ఒకదినమున శ్రీనివాసదేవుఁడు తనగాయమునకు మందునుదేరఁ దన వల్మీకాలయమును వీడివచ్చి వేంకటనగమునఁ దిరుగాడుచుండెను. అప్పుడె వరాహమూర్తియుఁ దనపరివారముతో వెడలి శ్యామాకసస్యముఁ గాఁజేయవచ్చిన వృషభదైత్యుని దునుమాడివచ్చుచు నొకయెడ నావైకుంఠుంగాంచెను. వెంటనున్న పరివారజన మాదేవదేవుంగాంచి యెవ్వడీతడెవ్వడని తొందరగఁ దరియవచ్చిరి. అంతలోనన యాయబ్జనాభుం డంతర్ధానము కాగా నదియంతయుఁగనుచున్న వరాహమూర్తి యాతని బరమపురుషుగా నెఱింగియట్టి చూచుచుండెను. అబ్జనాభుఁడును నాత్మాంశసంభూతు నాదివరాహదేవునిందెలిసి యట మనుజరూపమున నెదుటందోఁచెను. అన్యోన్య సందర్శనముల వారికండ్లనానందాశ్రులు నిండిపాఱెను. ఏకస్వరూపుఁడయ్యును నిర్వురుగఁదోచిన వారట భక్తులకానంద దాయకముగ దుష్టులకు భక్తిహీనులకు శంకావర్ధకముగ లోకానుకరణ మొనర్చుచు వింతసంభాషణ వెలయించిరి. కన్నులపండువుగ, వీనులవిందుగ నదికనుచు వినుచున్న బ్రహ్మాదిదేవతలు వియత్పథమున నుండి వారిర్వురిపైఁ బూలజల్లులు గురియుచుఁ బలువిధముల నోరారఁగ నుతులు సాగించుచు నిలిచిరి.

తే॥ ఆదిమధ్యాంతములు లేకయలరువాని ।
నొక్కడయ్యును నిర్వురై చక్కదోఁచి ॥
మాయలోకాలమించి తన్మాయ కవల ।
నుండుదేవుని గీర్తింతు మొప్పుభక్తి ॥

వరాహమూర్తిః- దేవదేవా! వైకుంఠనాథా మీరా వైకుంఠముం బాసి యిటకేల నరుదెంచితిరి? వినఁదగిన దేని నాకదితెలియఁ జెప్పుడు.

శ్రీనివాసుఁడుః- ఆదివరాహమూర్తీ! నీవినరానిది నీవెఱుఁగనిదేమున్నది? అడిగినాఁడవు కావునఁ జెప్పుచున్నాఁడను. భృగుమహర్షి కార్యార్థమై వచ్చిమదీయ వక్షమునం దన్నిపోవుటంగన్న యున్నమిన్న కలుములపైదలి పద్మాలయ నాపైఁగినిసియటనుండి నన్ను నెడఁబాసి వచ్చి కోల్హాపురమున కాపురమువెట్టినది. ఆకమలాలయ లేనికాపురము కష్టముకాగా నేనును బురమువెడలి వచ్చితిని. వచ్చియట నీనివాసమునకు దక్షిణమున వల్మీకాంతరమున నెలవుచేపికొని యుంటిని. దైవయోగమున నటకువచ్చి యొకగొల్లఁడు, పశులకావరి నాతలపైఁ గఠోర కుఠారాఘాతమొనర్చెను. ఆదెబ్బవలని బాధ నాకోర్వరానిది కాగా మందుమాకుల వెదకుచు నిట నీకొండ దినదినముఁ దిరుగాడుచుంటిని. నేడు

దైవయోగమున నోభూరమణా! వరాహదేవా! నీదర్శనమిటనాయెను. ఏదియైనను మనమేలునకేగదా. ఈకలియుగాంతము దనుక నేనీకొండనేయుండ నభిలషించుచున్నాను. ఈ నాసంకల్పమున కనుకూలముగ నీధరాధరమున నాకుండనింత తావొసంగుమని యీధరాకాంతుని నిన్నునే గోరుచున్నవాఁడను. ఇట్లనుచున్న యాదేవున కావరాహమూర్తి యిట్లనెను.

వరాహమూర్తిః- ఓదేవా! ఇదేమి మహాభాగ్యము? తగుమూల్యమిచ్చి మీకువలయు భూభాగము మీరుండం దీసికొనుఁడు.

అన్న నావరాహదేవునితో నాదినారాయణుండు మధురమధురముగ నిట్లనియెను. శ్రీనివాసుడుః- అగునగునదియుక్తము. ఏవస్తువునుగాని ఏరివద్దనుండి గాని యూరకతీసికొంట భావ్యముకాదుకదా. మీయిచ్చుభూమికి నేవిలువనీయనేవలయును. మీకోరిన యట్లుగఁ దగునర్థమేనిచ్చెదను. దానికి మీరు తప్పకయంగీకరింతురే యనికొందును. ఓ పృథ్వీకాంతా! ప్రప్రథమదర్శనము, క్షీరాభిషేకము, నైవేద్యము. ఈయవియే నేనిచ్చువెల. ఓకృపానిధానా! ఇంతకుమించిన వెలయేముండును?

అనిన యావైకుంఠ దేవునకాతనికోరిన భూమి నాయాదివరాహదేవుఁడొసంగెను. వారపుడొండొరులఁ గడుంగడుగఁ బ్రశంసించికొనుచు నెంతయు వినోదించిరి. అది మొదలుగ నాకొండనున్న యావేంకటేశునకు సేవలంజేయ నావరాహగిరీశుఁడు కోలపతి వకుళమాలికయను కన్యారత్నమును నియోగించెను. ఆయమయునేమరకయ శ్రీనివాసు సేవలఁ బొనరించుచుఁ దనియించుచుఁ దనియుచుండెను. దినదినము నేఁ [illegible] నావరాహదేవుఁ డావకుళమాలికచేతన దేవునకు శ్యామాకాన్నమును, మధుయుక్తముగ భోజనార్థము పంపుచుండెను. ఆయమ్మయు నాదరమున నాపుండరీకాక్షునకు నన్నపానము లిచ్చుచు నౌషధంబిడుచుఁ దగుసేవలఁ జేయుచు సమ్మదమందుచుండెను. అనవిని యామునులు సూతునిట్లనియడిగిరి. ఓమహాభాగా! దేవునిదానుగా దగ్గరనుండి సేవింపంగన్న యావకుళమాలిక భాగ్యమేభాగ్యము. ఆయమయెవరు? తొలిజామున నామెయెనర్చిన పున్నెములేమి? ఏమిపుణ్యమున నామెయట్టి మహద్భాగ్యముం బొందెనో చెప్పి మమ్మనుగ్రహింపవే యనవారికి రౌమహర్షణి యిట్లనియెను.

వకుళమాలికా చరితముఃఁ- నాయనలారా! మునివరులారా! ఆవకుళమాలిక తొలిపుట్టువునఁ గృష్ణదేవువాత్సల్యము మీఱఁబెంచి పెద్దచేసిన యశోదామాతయ. శ్రీకృష్ణుని యనంతరూపుని బాలక్రీడలందనిసియు నాతల్లి తనపుత్రుని గోపాలబాలుని శ్రీకృష్ణుని వైవాహికోత్సవమును గండ్లారఁగాంచి యానందించు భాగ్యముంబొందఁజాలకపోయెను.

ఆయమయొకనాఁడా దేవుంగాంచి యిట్లుపలికెను. నాయనా! శ్రీకృష్ణా నీపెండ్లివైభవమును గండ్లారఁగాంచి ముదమందనేనెంతయుఁ గోరికపడుచుంటిని. ఆభాగ్యమింత దనుక నాకుంగలుగకపోయెంగదా! కొడుకుపెండ్లి మనసారంగాంచు తల్లిభాగ్యమేభాగ్యము. ఆనందవర్ధనా! లక్ష్మీమనోహరా! పవిత్రమును బుణ్యవర్ధనమునునగు నీకళ్యాణ మహోత్సవమును నాకుంగనులారం గాంచుభాగ్యముం గలిగింపవే యననాయమతో నామాయలాడు గోపాలుఁడు మృదుమధురవచనముల నిట్లనియెను. అమ్మా! నీమనోరథమిప్పు డీడేరునదికాదు. కొద్దికాలమునకుం బిమ్మట మఱుజన్మమున శ్రీశైలముననది సఫలము చేయఁగలను. అనెను. ఇట్లునందనందనుఁడు పలికినవెనుకఁ గొంతకాలమున కానందుని ప్రేమంపుటిల్లాలు తనువుంబాసెను. ఆమెయె ఆదేవువరమున నీకలియుగమున వేంకటనగమున వకుళమాలికగా జన్మించెను. తల్లికిచ్చిన వరమును దలఁచి తలఁచి పుట్టువెఱుఁగని దేవుఁడు భక్తవరదుఁడు భూమికిం దిగివచ్చి యానందవర్ధనుఁడై వింతలీలల నాకొండను వెలయఁజేసెను. అబ్బారే! ఆదేవులీలలేమని చెప్పునది? జగత్కళ్యాణకారుఁడు జగదీశ్వరుఁడు యశోదామాత కానందముం గూర్పనెంచి వేంకటగిరిని వెలసెను. దైత్యులవంచింపను, దేవతలకు మోదముంగూర్పను, భక్తులకు హితమొనరింపను, విరక్తులకుముక్తి నొసంగను, సద్వర్తనముల నమ్మినడిచికొను వారికి సుఖములు కలిగింపను నటవెలసి ప్రాకృత మానవునట్లు వింతలీలలు వెలయించెను. భగవంతుని యనుగ్రహమునే పొందఁగలుగుటయేమియది? ఆవకుళమాలికయెంతయు భాగ్యశాలినిగదా! ధన్యురాలుకదా!

భగవంతుని లీలలు,క్రీడలద్భుతముల వాఙ్మానసగోచరములు. జగత్పావనములగు నాభగవల్లీలల నెవఁడు వర్ణింపనోపును? నాడట హనుమంతునిచే నిత్యపూజితుఁడై యవిరళసేవలందిన యాశ్రీహరియే యిటనర్జునునకు సారథియై వింతసేవలనందించెను. ఈనిత్యశుద్ధ తత్వంబునను దేవదేవుని భక్తిశ్రద్ధల నభివాదనలఁ బూజించువారెవ్వరైనను బుణ్యభాజనులై తరింతురు. మహామునులైనను దేవునెడ శ్రద్ధాభక్తులు మానిన దోషసంప్రాప్తినందుదురు. కావుననే సత్యజ్ఞానమునందిన ఋషులు రాజులు పితరులు బ్రాహ్మణాది యెల్లమానవులు, రాక్షసులు నెల్లరును నాశ్రీహరి పూజలంజేయనర్హులె. అందఱిపూజల నాతఁడందుకొనును. హృదయమిచ్చిన వారికెల్లరకాతఁడు హృదయమిచ్చి తరింపజేయును. పవిత్రహృదయమే దేవునకిరవు.

కలియుగమున మానవులల్పసత్వులు నల్పజ్ఞానులు, పాపకర్మాసక్తులునై యుంట వారిందరింపం జేయ నాదేవు డిందిరారమణుఁ డనుకంపఁ బ్రకృతమానవునట్ల చరించుచున్నాఁడు. అధర్మమునణఁచి, ధర్మగ్లానిం దొలఁచి, ధర్మాభ్యుదయమును జేయుచున్నాఁడు. పాపులరాక్షస భావుల మోహమగ్నుల నున్మూలించి సాధుసజ్జనులకు దివ్యభావులకుఁ బ్రమోదమును గూర్చును. బాలకులలో బాలకుఁడై, పెద్దలఁ బెద్దయై

వినోదించును. జగన్మోహన సౌందర్యమున లీలామానుష విగ్రహుఁడై విహరించును. ఆరూపమాతనిదే, ఆతఁడు కల్పించికొన్నదే. ఏ బ్రహ్మయు, నేవిశ్వకర్మయు నాతనికై కల్పించినది కానేకాదు. తనకుఁదానై యాతఁడందినదా దివ్యమోహన మనోహరరూపము.

ఆక్షేత్రమహిమము, నాతీర్థవైభవము, దివ్యము ననంతము. అట సాక్షాద్రమాకాంతుఁడు వినోదవిహారముల నానందించుచుండ నద్దానిపుణ్యము ప్రభావమునేమని చెప్పునది. బహుజన్మార్జిత సుకృతఫలముననే యా క్షేత్రసందర్శనము సంప్రాప్తము కాఁగలదు. ముక్తిప్రదాయినియగు నావేంకటాచల సందర్శన భాగ్యము దేవతలకును దుర్లభమనవలయునుగదా. దానిం దర్శింపంగన్న తద్దర్శన భాగ్యమున నెడఁదలఁగడిగికొని, పాపచింతల మాని, పవిత్రభావులు కాఁగలిగిన మానవులే మానవులు. వారి భాగ్యమే భాగ్యము.

అన్న నామునులు రౌమహర్షణిం గాంచి సూతమునివరా! దయానిధానా! సర్వశాస్త్రసమ్యగ్జ్ఞానా మహాశయా! నీయనుగ్రహమున పాపనాశనకరమగు వేంకటేశ మాహాత్మ్యమును, అవతార ప్రభావమును, చోళరాజచరిత్రమును, దేవుడు వైకుంఠమును వీడి వేంకటాచలమున కరుదెంచుటయునాదిగా దివ్యకథలనెన్నేని యాలించితిమి. ఎంతవిన్నను మనసునకుం దనివియేకాకున్నది. శిష్యవత్సలా! యలౌకికమై తనరు నాదేవుదివ్యగాథల మాకుశ్రవణపేయముగా నింకను వినుపింపవే. దేవుడు తాను పద్మావతిం బెండ్లాడను, తల్లికిం దనపెండ్లివేడుక చూపను నీకొండకుం దిగెనంటిరి. శ్రీనివాసు కాపద్మావతితోడి పెండ్లియెట్లాయెను? ఆరాజవరునకా దేవదేవుఁడెట్లల్లుడాయెను? ఆయాకాశరాజు చరితమేమి? ఆతని యొనర్చిన సుకృతములేమి? అవియన్నియు మాకు వీనులవిందుగ జరిగినది జరిగినట్లుగ విశదముగ వినుపింపవే యనుగ్రహింపవే యననాసూత తపోధన తల్లజుఁడు ఆనందమున వినయభూషణుఁడై, భక్తితన్మయుఁడై యిట్లని పలుకసాగెను. ఓ మునివరులారా! మీరు ధన్యులు, నన్నును ధన్యునొనరించుచున్నారు. శ్రీవేంకట గిరివరనాథుని కథాసాగరమున, మహిమాంబుధిని నిరతము మునిగితేలు ధన్యజీవులు పుణ్యవర్ధనులు. మీరడిగినదానినే నెరింగినంతవట్టును వివరముగ నెఱింగించెద.

ఓం శ్రీ భక్తజనానురక్త హృదయాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ సనకాది మహాయోగిపూజితాయ శ్రీ వేంకటేశాయ నమః

ద్వితీయాధ్యాయము

ఆకాశరాజునకుఁ బద్మావతీప్రాప్తి - పుత్రోదయము

నాలుగు మహాయుగములు కడచెను. కడపటి ద్వాపరాంతమున మహాభారతయుద్ధమును నడచిపోయెను. అటుపిమ్మట విక్రమాదిత్యాది నృపవరులు శకాది మహాపురుషులు, శూద్రకాదిరాజవరులు తమతమ పునీతవర్తనములఁ గొందఱు తమ్మెఱింగియుఁ గొందఱెఱుంగకయుం గూడ స్వర్గముంబొందిరి. అదియొకకాలము. తుండీరమండలమును బాలించుచుఁ జంద్రవంశోద్భవుఁడు సువీరుఁడను రాజవరుఁడు విశ్రుతనాముఁడాయెను. నారీరత్నము నందని యనునామె యాతనిపట్టపురాణి. ఆనృపశ్రేష్ఠుని కుమారరత్నము మిత్రవర్ముఁడను మహాభాగుఁడు. ఆమహారథుఁడు నారాయణపురము రాజధానిగ వసించుచు ప్రజాపాలనమొనరించుచుండెను. ఆపృథ్వీపతి ధర్మమున ధరణీపాలన మొనరించుచుండ నెలనాల్గువానలు వలయునటులఁ గురియుచుండెను. ధరణిసస్యశ్యామలమై యెల్లపంటలఁ గొల్లగనీయసాగెను. గోవులు పాలు కుండలకొలఁదిగఁ గురియుచుండెను. ప్రజలెల్లరును నీతినియమములం దప్పక యన్యోన్యప్రేమలతిశయింప యీతిబాధలు, శారీరక మానసిక బాధలు లేక లేమియనున దెఱుంగక కష్టము లెఱుంగక యీభూమియందుననే స్వర్గసుఖములను భవించుచుండిరి. తనధర్మ పరిపాలనచే నాతండు సుధర్ముండని పొగడందెను. పాండ్యరాజపుత్రి మనోరమ యాతనిధర్మపత్ని యాతని కన్నివిధముల ననుకూలవతి. ఆపుణ్యదంపతులకు నాకాశుఁడు, తొండమానుఁడు ననునిర్వురు కుమారులుదితులైరి. వారుపెరిగి పెద్దవారై విద్యావినయ సంపన్నులు, వంశోద్ధారకులు, కులదీపకులునైరి. అందు జ్యేష్ఠుఁడాకాశరాజు నారాయణదేవ భక్తిపరాయణుఁడు, ధర్మపరుఁడు, వానిధర్మపత్ని శకవంశజ, ధరణియను తరుణీలలామ. ఈశ్వరునకద్రిజాతవలె నామెపతికి నిజముగ నర్ధాంగియేయాయెను. బ్రహ్మకు వాణియట్లయామె పతిపలుకు జాడలనె నడుచుకొనుచుండెను. వారిదాంపత్యమే దాంపత్యమని ప్రజలువేనోళ్లఁ గొనియాడుచుండిరి. వారింగాంచి మురిసికుమరునందు రాజ్యభారమునించి నిశ్చింతుఁడై మిత్రవర్మ పత్నీయుతుఁడై పరమపునీతము వేంకటాద్రిం గలతపోవనమునకుం బోయెను. తొండమానుఁడన్నివిధముల నన్న కనుయాయుఁడై ధర్మనిష్ఠను ధైర్యోత్సాహముల నన్నకుం గుడిభుజమైయుండెను.

ఇపుడాకాశరాజు సార్వభౌముఁడు ప్రజానుకూలముగఁ బాలన కొనసాగించు చుండెను. ధరణీతరుణీపట్టమహిషికాగా నేకపత్నీవ్రతుఁడై ధర్మవ్రతుఁడన నొప్పియుండెను. ఆతఁడు ధర్మపాలనమునఁ దండ్రిని మఱిపించి మించి ప్రజారంజకుఁడై యుండెను.

అటపురుషులెల్లరేక పత్నీవ్రతులు, పడతులు పతివ్రతలు, బిడ్డలు మాతాపితృభక్తులు, విద్యార్థుల విద్యానురక్తి, గురుభక్తి వేనోళ్లంబొగడఁదగు గురువులుం శిష్యులం బుత్రులుగఁ నెంచుచు వారలంగల దేవునెఱింగి విద్యాబుద్ధులం బొధించి తనియుచుండిరి. రక్షణ శిక్షణలలోఁ బ్రజలకెల్లరికిం దండ్రియై వారలతండ్రుల మఱపించుచు నాకాశరాజుపాలన కొనసాగించుచుండెను.

చిరకాలరాజ్య భోగములనుభవించియు సంతానలాభముం బొందఁ జాలని యావియన్నపాలుడు నిజగురునిపాలికిం బోయి వినమ్రుఁడై దుఃఖాతిరేకమున నిట్లనియెను. గురువరా ! ఏమనిమ్రొక్కఁ బలుకంగలను? మీయనుగ్రహముననె ధనకనక వస్తువాహన పరిపూర్ణమగు పాడిపంటలనిండిన ఘనమగు రాజ్యమును బొంది రాజ్యభోగముల ననుభవించుచున్నాడను. దానధర్మములు పొనర్చితిని; తీర్థముల సేవించితిని. పుణ్యక్షేత్రములకేగి దేవునారాధించితిని. కాని నేనేజన్మమున నేమిపాప మొనర్చితినో, పితృదేవులకు ముక్తిని జేకూర్చుపుత్రుని ముఖపద్మమును గండ్లారగఁ గాంచివీనులారగఁ గుమరుముద్దు పల్కులాలించి యానందించు భాగ్యమునొందఁజాలకపోతిని.

పుత్రహీనులకు మాకునెట్టి దుర్గతులు సంప్రాప్తములు కానున్నవో కదా! సుధర్మయుతమును, సుందరపవిత్రము నగు వంశమున నావ్యుట్టువోటికుండ యటులవ్యర్థమాయెను. నేనెంతయు గులపాంసనుఁడనైతిని. కడుంగడు పుణ్యవంతులకే చేకూరంగల సుపుత్రలాభము నావంటి వానికెట్లు చేకూరంగలదు? కడకు ముద్దుల మూటగట్టు నొక కుమరితయైనను గలుగకపోయెనే --

ఆ.వె॥ వరద వాసుదేవ, వైకుంఠపురవాస
రామకృష్ణ కేశవా మురారి
తలను జేతులుంచి దండంబులిడుదును
వేంకటేశ బ్రోవవే రమేశ॥

ఆ॥ నారదాది వినుత నారాయణా! హరీ!
పాలితామరవర! పరమపురుష!
రంగనాథ యీశ! రాజీవలోచన!
మ్రొక్కులిడుదు బ్రేమఁబ్రోవరావె.

తే॥ అభవ! యచ్యుత! రంగేశ! యాదిదేవ!
ఓ జగద్గురు! కరుణానిధీ! జనార్ద
నా! నమస్కృతు లేవేళ నేనొనర్తు
దీర్పఁగదవె శ్రీరంగేశఁ దీనుకోర్కి

కం॥ ఈశుని, సుబ్రహ్మణ్యు,ర
మేశుని, స్వర్ణాధు భక్తినెడఁదఁదలంతున్
దోసంబులు తొలగించియుఁ
జేసికృతార్థునిగ నన్నుఁ జేబట్టంగన్

ఆ॥ మ్రొక్కులంది నీవు మోదమందెదవట
కోరుకోర్కు లెల్లఁ దీరుతువట
వేంకటాద్రివాస సంకటహారదేవ
చేరి మ్రొక్కులిడుదు శ్రీనివాస

ఆ॥ నీవెప్రాపుమాకు నీవెమాదిక్కయ్య
నీరజాక్ష భక్తపారిజాత
సదయహృదయ! మాకు సత్పుత్రుఁగులదీప
కుని, నొసంగి; ముదము కూర్పుమయ్య

ఆ॥ వేంకటాద్రివాస వేవేలుదండముల్
శేషశైలవాస చేమొగుపులు
వాసవాదివినుత వందనశతములు
పద్మనాభ వరద ప్రాంజలింతు

ఓ వరద! అచ్యుత, శ్రీరంగేశ, జగన్నాధా! జగద్గురూ! హేసుబ్రహ్మణ్య, సురాధీశ! శ్రీరామచంద్రా! శ్రీకృష్ణదేవా! ఇవేనమస్కారములు. దేవాదిదేవ! అఖిలదేవస్వరూపా! శ్రీ వేంకటేశా! రమాకాంతా! వరాహముఖా! నారాయణా నమస్కృతులు. ఓదయానిధీ నాయందుఁ గనికరముచూపుము. బిడ్డలులేనివాఁడను; కడుదుఃఖితుఁడను. నేనీభవ సాగరము నెట్టులు తరింతును? ఓకరుణానిధానా! యక్కటికచూపుము. నాప్రార్థన లంగీకరింపుము. నన్నుద్ధరింపుము అనిదేవదేవు పరిపరివిధములఁ బ్రార్థించుచునటు గురునింగాంచి, ఓ గురూత్తమా! అనపత్యుఁడ నాకెట్టిగతులు కలుగనున్నవో? ఎట్టినరకంబు లొదవునో? పుత్రలాభముం బొందనే దేనియుపాయము కలదేని చెప్పిదాన నన్నుద్ధరింపవే. అనుచున్న యారాజు నాలించి గురుండాదరమున నిట్లనెను. ఓరాజా! చింతనెడచేయుము. నృపశ్రేష్ఠా! పుత్రకామేష్టి నొనరింపుము. దాననీకు సుపుత్రలాభ మొదవఁగలదు. అన్న గురువరునాలించి రాజవరుఁడు జన్నము నొనరింపసంకల్పించెను.

పుత్రకామేష్టి నొనరింపం బూనిన రాజొకదినమున శుభముహూర్తమున మంత్రివరులు బ్రాహ్మణశ్రేష్ఠులు తన్నుబలిసియుండ గురునానతిం బోయి యారణీనదీతీరమున నొక సంశోభితానుకూల తలంబున సువర్ణమయ హలముతోఁ

దాన దున్నుచు గుప్పెడుగింజల జల్లెనో లేదో నాలుగుచాళ్లు త్రిప్పెనో లేదో! అదేమివింతయో! ఒక్కెడవృషభరాజము లట్టెయాగిపోయెను. ఇదేమని కనినంత హలాగ్రమున వికసిత కనక కమల మధ్యమున నొకశిశు వందాలబరణి కాలుసేతు లాడించుచుఁ గననాయెను. రాజుడెందమునఁ బలుయోచనలాయెను. జలములనుండు పద్మమీనేల వికసించి యుంటయేమి? అందీయందాల పసికందేమి? ఇదియంతయు నాదేవునిమాయయే. అనుకొనుచుఁ గనులు మిఱుమిట్లుకొనుచుండఁ బోతపోసిన పుత్తడిబొమ్మయన గననయిన యాపసికందును గన్నరాజు డెందమానందకందళిత మాయెను. బిడ్డలు లేని రాజాయాడు బిడ్డనట్టెయెత్తి యొడింజేర్చి సహస్రదళముల నొప్పు నీకమలమునఁ గూర్కుకొని, కమలాసనయై సర్వశుభలక్షణ సంపన్నయై నాయొడిం జేరిన యీబిడ్డ నాబిడ్డయ దేవుఁడేయనుగ్రహించి నాకుం బ్రసాదించెను. అనుకొంచు మాటిమాటికి ముద్దాడసాగెను. అంతలో నాకాశవాణి వానికిట్లని వినినాయెను. అగునగునాపె నీ బిడ్డయె. నిక్కము. ఆ సులోచనను గమలాసనగ నెంచి కడుంగడుగఁ బ్రేమమిగులఁ బెంచి పెద్దచేయుము, నీకెంతయు మేలగును. ఆవాక్కులు విన్నరాజాముదితమానసుఁడై బిడ్డనెత్తికొనిపోయి యంతిపురమున నిల్లాలిని రాణినిధరణీరమణిని గని బిడ్డనామెచేతికిచ్చి, బిడ్డలు లేనిమనకీ బిడ్డ నీశ్వరుఁడు కనికరించి ప్రసాదించెను. పృథ్వీతలమునఁ దమ్మిపూసెజ్జం గూర్కుచు దొరికిన దీముద్దుబిడ్డ కనుమనెను. ఆమెయు నాపసికందు నందుకొని, తనిసెను. పద్మమున నుద్భవించుట దానిఁ బద్మినియనియుఁ బద్మావతియనియుఁ బిలుచుచు వారిద్దరు గారాబమునఁ బరమప్రీతిమానసులైరి. పిమ్మట గురునానతిని జన్నమును సుసంపన్నమాయెను. ఆదంపతులల్లారు ముద్దుగఁ బెంచుచుండ నాబిడ్డయు దినదినప్రవర్థమానయై తలిదండ్రులకెకాదు కన్నవారికెల్లఁ గనువిందై యెడందలకు ముదముంగూర్చుచుండెను.

ఆకాశరాజునకుం బుత్రోదయము

ఆబిడ్డయిలుసేరిన మూరుతమెట్టిదియో, కొలఁదికాలముననే రాజపత్ని గర్భవతియాయెను. గర్భసంశోభిత తరుణింగన్న రాజెంతయోతనిసిన మనమున నిన్నాళ్లకు నాతరుణీలత ఫలించినదని యువ్విళ్లూరెను. రాజాగర్భవతికిఁ బుంసవన సీమంతాది శుభసంస్కారములు యథావిధిగా జరిపించెను. ఇట్లు నెలలు నిండగ నాధరణీ సుందరి సువిశాలలోచన, యత్యంత శుభముహూర్తమున నెల్లగ్రహములు శుభోన్నత స్థానంబుల నుండ సూర్యుఁడు కన్యారాశినుండ రోహిణీ నక్షత్రమున దశమి తిథిని, శుక్లపక్షమున గురువారమునఁ బుత్రరత్నమును బ్రసవించెను. అత్తఱి దేవదుందుభులు మొఱసెను;

భవనము నందంతటఁ బూలజల్లులు పెల్లుపడెను. పిల్లతెమ్మెరలొడల్లకుఁ బెల్లుసుఖమిచ్చుచు వీచెను. ఈ శుభవార్తను జెప్పవచ్చిన వారికెల్లరాజుకాన్కల వారిగఁ గురిసెను. పుత్రోత్సాహమున మునిగిన రాజు ఛత్రచామరములు వెలిగా సర్వస్వమడిగిన వారికి లేదనక యెక్కడుగనిచ్చి తనియించెను. కోట్లకొలఁదిగ గోవ్రాతములు, వృషభరాజములు, గజాశ్వవాహనములు దానములొనర్చెను. పదునొకండవదినమున మోదము ముప్పిరిగొన రాజుశిశువునకు జాతకర్మాదులు నివర్తింపఁజేసి వసుదానుడు అనినామకరణమొనర్చెను. ఆతఁడు వసుదాతయనియుఁ బిలువఁబడుచుండెను. ఆబిడ్డడు శుక్లపక్షమునందలి చందమామయట్టుల, నాకన్నెలమిన్న పాల్కడలి పట్టియట్టుల దినదినము నెదుగుచు విరాజిల్లుచుండిరి. దినదిన ప్రవర్థమానులగు నాబిడ్డల పాలుపుగనుచు నాదంపతులు పొందు నానందంబంతింతన నలవికాకుండెను. వినయాది సద్గుణసంపన్నుఁడా బిడ్డడు వసుదానుడు పవీతుఁడై సద్గురువుల కడనెల్ల విద్దెల నామూలముగ నేరిచెను. తండ్రికడన శస్త్రాస్త్రవిద్యల, గజాశ్వారోహణాది యుద్ధవిద్యల నాటితేరెను. చతుర్వేదములు, వేదాంగములు, నుపాంగములు, శాస్త్రములునేర్చి రాజనీతి తెలిసి, సమరతంత్రము లెఱింగి యన్నిట నంతటివాఁడు మఱిలేఁడనిపించుకొనెను. వేసఁగినాటి వేయిచేతుల వానివలె శత్రువులకు దుర్నిరీక్షుఁడుగనుండెను. అన్ని సద్గుణములఁ దండ్రిని మించియొప్పెను.

పద్మావతీ వనవిహారము - నారదుఁడు శుభలక్షణములు చెప్పుట

ఆ పద్మినియు దినదిన ప్రవర్థమానయగుచు నిండుజవ్వని కాగాఁ జూచి యారాజామెకుం దగువరునికై యన్వేషింపఁదొరకొనెను. ఆతనికెందుం దృష్టిలేకుండెను.

ఆ॥వె॥ వెదకి వెదకి రాజువేసారి వేసారి
తగినపెండ్లికొడుకు తన తనయకు,
నెందుఁగనగ, నగునొ యిపుడంచుఁ గడుచింత
మానకుండెనెపుడు, మానసమున ॥

ఆకన్నియమిన్న యొకనాడు సఖీజనముతో గూడి, శుకపిక శారికాదుల కలకల నినాదముల మనోహరమై, తేనెలొలుకు, విరిసితావులు విరజిమ్మి పూలజాలుల నొప్పిన యుద్యానవనమున విహరింపం బోయెను. అవ్వేళదైవవశమున నటనుండి పోవుచున్న నారదమహర్షి వర్యుఁడు వనలక్ష్మిం బోలినదానిం, బద్మావతిం గాంచి యబ్బురమున మునింగి, ముసలిమునిరూపమున నటఁజేరి యిట్లనెను. బిడ్డా నీవెవ్వతెవు? ఎవ్వరి

బిడ్డవు? ఏదినీయఱచేతి నిటుచూపుము. అననంత నాయమసిబ్బితి యుబ్బున నాహస్తమును జూచి మీరేమిచేతురు?నే నీపురమేలు వియద్రాజసుతను. పద్మావతి యనుదానను. అన నామునివరుఁడును అమ్మా! నేను నీతండ్రిం బోలినవాఁడను నిన్నుంజూచినంతన నీచేయిచూచి శుభలక్షణములు తెలిసి చెప్పవలయునను కోరికిపొడమినది అనెను. అంతనారాచ కన్నెయు బ్రాహ్మణవరా! ఇదో నాచేయి చూచి లక్షణములు దయచేసియున్న వున్నట్లుగ వచింపుడు అనెను. అదివిన్న నారదుఁడామె లక్షణములం గాంచి యిట్లనెను.

ఓ యంగనా! సుందరీ సులోచనా! నీ సులక్షణముల నేనేమని చెప్పవలెను. అయిన నాలింపుము వచించెద. నీవంచబోధలకు నడకలు నేర్పుచున్నావుకదా. నీపదములెఱ్ఱతామర పూరేకులన మృదువులై స్వస్తిక యుక్తములైయున్నవి. పాదాంగుళు లెఱ్ఱనై యున్నతములగు నరుణారుణ నఖములనొప్పుచు నందమిచ్చుచున్నవి. చీలమండలు (గుల్ఫములు) గూఢములై సమంబులైయున్నవి. నడుమున్నదా లేదాయను సందియముం గలిగించుచు సింగపునడుము నందమున జవ్వాడుచున్నది. నాభిలోతైన సుడిగుండమే నీయీ దక్షిణావర్తనాభి నిజముగ గంగానదీ జలావర్తము. ఉదరమతి సూక్ష్మము. అంబుజాననా! నీయరజేతులారక్తములై పద్మరేఖలం గూడి సుందరములు సూక్ష్మములునగు కణుపులు గలిగి చిలుకముక్కును బోలు సునిశిత సుందరారుణ నఖముల నలరారుచున్నవి. ఆరెండుబాహువులు సుకోమలములు, సుదీర్ఘములు నైపూలదండల బోలియున్నవి. కంబుగళము సుందరరేఖలఁ జెలఁగుచుఁ జెన్నయియున్నది. ముఖముసంతత ప్రసన్నమై కళంకములేని నిండుచందురు. బింబమట్టులలరారుచున్నది. బంగరుటద్దములట్లున్నవీ చెక్కిళ్లు అందు కుండల కాంతులు కులుకుచున్నవి. నువుపూవునందమును బుడికి పుచ్చుకొన్నది గదా నీనాసిక. ఓశుభాననా! అష్టమినాటి చందురునట్లతి మనోహరమై యెవ్వుచున్న నీ లలాటభాగము. ఆపైన నీలాలకలూగులాడుచు జాబిల్లిలోని యిట్టిం దలపించుచు సొగసును గూర్చుచున్నవి. అదొకనుబొమలు, ధనుషాకారమున నొప్పెడిని, చెవులు శ్రీకారములు చుట్టినట్లున్నవికదే. నీమస్తకము నందమేమనవలయును. స్నిగ్ధమై తెగబారెడు నల్లనల్లని శిరోజములచే నలంకృతమై నీకు నీవసాటియని చెప్పుచున్నవి. దాడిమగింజలంబోలు నాపండ్లవరుస, చిఱునవ్వుల వెన్నెలలు, బింబఫలములం బోలు పెదవులపై నటించుచుండ నీమోమందముంగన నోయవ్వా ! నీవు నిశ్చయముగ నావిష్ణుదేవునకిల్లాలివి కాదగుదువని తోచుచున్నది. అగునగు నిక్కముగ నీవు క్షీరసాగరమధ్యమున నుద్భవించిన సాక్షాలక్ష్మిని దలపింపఁజేయుచున్నావు. అనిపల్కి యామునివరుఁడా ముగ్దలచే సంపూజితుండై యటనుండి వెడలిపోయెను.

ఇదియెంతయు వినుచున్న చెలికత్తెలు పద్మినిం గాంచియిట్లనిరి. ఔనేయం దాలభరిణీ! ఆముదుసలి ముని మాటలలో ముటిపిపోయి యట్లేయుండిపోతివే. ఆనల్లనయ్య కీనాఁడే పెండ్లికూతువైపోయినట్లుంటివే. పదపద. మనముపచ్చి తడవైనది. అటవారి వింతచేష్టలకు, వినోదములకు, కులుకుపలుకుల మెలకువలకు మేరలేకానరాకుండెను.

.సీ॥ కోమలికాంచితే కోవిదారంబదే
కులుకుచున్నది పూలుగుబురుకొనఁగ
అటుచూడవే యంబు జాననా! యబ్జము
ల్వికసికొలంకున ముటియుచుండె
ఆపొంతఁజూడు కల్హారంపు మొగ్గలు
తమదెయందంబుంచుఁ దనియుచుండె
మొల్లలగంది యా మల్లెలఁ జూడవే
విట్టివీగెడిఁ బూల విరిసిముటిసి

ఆ॥ కుందరదన కంటె సిందువారము సొంపు
విరు లశోకమందు విరిసెఁగనుము
పారిభద్రముఁగను పాటలగంధిరో
రెమ్మ రెమ్మఁబూలు గ్రమ్మికొనియె.

తే॥ కొమ్మ! మోదుగునదె కనుగొమ్మ! కొమ్మ
కొమ్మ కనులెట్టిగాఁ గనుగొనుచునుండె
పాటలంబుల నేరవే పద్మనయన!
పూలముసుగున బిబ్బిగఁ బొలుచుచుండె

ఆ॥ గున్నమావి పొంత గుమిగూడి చూడరే
చిగురుకేలు లూపిచేరఁబిలుచుఁ
దావులొలుకు పూలఁదనువెల్ల కనులుగాఁ
దనిసి చూచుచుండెఁ దరుణులార!

తే॥ వెదకిపట్టుఁడు కేతకి న్వెలదులార!
దాగితావులఁ జిమ్మచుఁదన్ననెవరు
తెలియలేరంచు ఁగనితన్నుఁ దీయరనుచు
ముండ్లయాకుల ముసుగున మురియుచుండె

ఇట్లు కులుకుచు నులుకుచు నొండొరులఁ బిలుచుచు హేళనంబు లొనర్చుకొనుచుఁ జెట్టు చెట్టునకుఁ గొమ్మ కొమ్మకు నేగుచు నానందంపు బొమ్మలోయన రాజపుత్రి పద్మావతితో గూడియాచేడియలెల్లరు వనమున ఁబూలుగోయుచు విరులు విరియఁ జిమ్మికొనుచు నలరుల తావుల కలరుచు వినోదించుచుండిరి.

ఇంతలో నెటనుండియో యొకగజరాజు దీర్ఘమగు తొండమున కిరుప్రక్కలఁ దెల్లని కాంతులీను దంతములొప్పుచుండఁ జెక్కిళ్ల మదజలధారలోడి కల్లుగ జాలువారుచుండ మిగులనెత్తయి యొడలెల్లం బూడిదంజల్లికొని తొండమునఁ బట్టిన నీటినిజల్లుకొనుచు నిరుకెలంకులఁ గరేణుకలు బలిసికొలువ వెనుకముందుల కూగులాడుచు మెల్లని నడకలవచ్చుచు వారికంటఁబడెను. గజయూథముంగన్న యాజవ్వనుల కుల్లములు ఝల్లన బరుగుపరుగునఁ బోయి యాపొంతలనొక మట్టికడంజేరి నిలిచిరి.

శ్రీనివాసురాక - పద్మావతింగనుట

అంతలో నిష్కళంక రాకానిశాకరునట్టుల ధవళమై సువర్ణాభూషణాలంకృతమై మెఱుగుతోడి శారదాభ్రమనఁ దమవైపునకు వచ్చుచున్న తురగోత్తమంబొండు వారికిఁ గాననాయెను. అద్దానిం గాంచిన యాముగుదలు తబ్బిబ్బులై తమలోఁదామిట్లని మాటాడుకొనసాగిరి. అదిగదిగో ఆగుఱ్ఱముంగంటిరే? అదియశ్వరాజమేనా? రూపందిన వాయుదేవుఁడా? దానిజవసత్వములకు సదాగతియు బిడియమంది వెనుకడుగు వేయునేమో! అదే యాయశ్వరాజముపైఁ గంటిరే? యొడలొందిన మదనుఁడేయేమో? కాదుకాదు. ఆ యనంగునకింతయందమా? ఇంతగాంభీర్యమా? ఇంతసౌమ్య సౌభాగ్యములా? ఆనల్లని యొడలికాంతులకదిగో నెమళ్లు మేఘభ్రమను బురులు విప్పికేంకరించుచు నాట్యములు సేయుచున్నవి. కనుచుంటిరే. ఆచెవులు శ్రీకారములేకదా! ఆ వీనులనేదో గుసగుస లాడుచుఁ జెప్పుచున్నట్టున్నవే తమ్మిపూరేకులట్టి యాసువిశాల దీర్ఘనయనములు. నిద్దంపుటద్దంబు నొద్దికనుంచు నాచెక్కిళ్లు వానిపై పద్మరాగాదిమణులు పొదిగిన కనక కుండలముల కాంతులు గంతులిడుచున్నవికదే. శంఖమునకు వంకలుదిద్దు నాకంఠముసొంపు, సువిశాలమై యున్నతమగు నాయురంబునొప్పు, చూడనొప్పునే కానిచెప్పఁదీరదుగదా. విటిచికట్టిన బంగరుచేలము నుండి వెడలివచ్చు నీలాభ శరీరరుచులు వింతసోయగము నిచ్చుచున్నవి. అంచులఁ బూలతల యద్దకమున నొప్పుతెల్లని కండువా వలెవాటువైచినాఁడు. మొలఁజుట్టిన వింతరంగుల నొప్పు నాకాసెకోక యందము జోకలేనిదికదా. ఆజానులంబిత బాహువుల నొక్కట సుదీర్ఘోజ్వల సుదృఢధనస్సును బట్టి

వేరొంట సుతీక్షబాణంబును బూనియున్నవాడుగదే. వెనుక నిరువైపుల నమ్మిల పొదు లమరియున్నవిగదా ? మొలపట్టుదట్టిని వ్రేలు, రతనాలజతనందివ్రేలాడు, బంగరుటొర వజ్రముష్టి నొప్పు ఖడ్గరాజమదే. దానికిం దోడుగ వజ్రంపు పిడిగలబాకును, అటవీపున నాల్గుబారల యాటెయు, గాంతుల నీనుచుఁ జేరియున్నవి. వృషస్కందమున నుండి విశాలోరస్థలంబున వ్రేలాడు నుజ్వలయజ్ఞోపవీతమును, ముఖమునఁ దిరుమణితిరు చూర్ణములఁ దీర్చిదిద్దిన యూర్ధ్వపుండ్రము నొకవింతసోయగము నొడఁగూర్చుచుండెను. రమణీయ రత్నమయాలంకారముల, కనకమయాంగదములఁ జూడనొప్పుచున్నవాఁడే. కండలు మెలికలు తిరిగిన భుజములు, హొసరేఖలు చిమ్మ సుందరాస్యము, కంబుకంఠము నుండి యంబుజోదరము మీదుగ వ్రేలుచు నృత్యములు సలుపు తులసిదళములతోడి పూలమాల పొదుపు, పాదముల బంగరుపాదుకల సొంపు, రూపొంది న శౌర్యోత్సాహములన శృంగారరసమేయన నొప్పుచున్నవాఁడే, యనుకొనుచు వారొండొరులఁ జూడవే చూడవేయనుకొనుచు నుండునంతలో నాతనికెదుట నడకొండయనఁ దోచునొక మదమత్తద్విరదరాజమును గాంచినదాని నావీరవరేణ్యుఁడు బాణముసారించి కొట్టఁ బోయెను. అదియును వెఱచినయదియుంబలె, భక్తితన్మయమట్టుల నంతనప్రణామ మొనరించునదియుంబోలెఁ దొండమునెత్తి ముంగాళ్లు మోకరించి చిన్నగ ఘీంకరించి లేచి మెల్లఁగఁ గరేణుసంఘంబుతో వెనుదిరిగిపోయెను. అదిగనుచున్న యాయంగనల యబ్బురపాటేమనవలయును. అప్పుడె తొందర తొందరగ నావీరవరేణ్యుఁడును వారికడకే వచ్చి, యశ్వమునాపి తొయ్యలులారా! ఇటు నీహామృగమొండు పాటివచ్చినది. ఎటుపోయెనా? మీరేమేని కాంచితిరా? యని ప్రశ్నించెను.

శ్రీనివాస పద్మావతుల ప్రథమసమావేశము

అతని పలుకులు విన్నయాపద్మావతీ సఖులాతని కిట్లనిరి. ఓ వీరవరా ! మీరన్న యామృగమును మేమేమియుం గనినవారముగాము. మీరెవరు? ఎందలివారలు? మీపవిత్రనామధేయమేమి? ఇచటికి మీరేల నరుగుదెంచితిరి? ఇదియాకాశరాజ పరిపాలితవనము, తత్పుత్రీ విహరణోద్యానము. ఇందలి జంతువు లవధ్యములు, ఇందుఁ బురుషులు విహరింపరారాదు. ఇందుండి మీరు దయచేసి శీఘ్రముగ వెడలిపొండు. అనుచున్న వారిపలుకులు విన్న యాయోధవరుఁడప్పుడె హయరాజము నుండి దిగి నిలిచి యిట్లనెను. ఓయంగనారత్నములారా! మీరందఱెవ్వరు ? స్వర్ణకమలమట్ల మనోహరయై, సర్వాంగసుందరియైన యాయున్నత వక్షస్థల చంద్రనిభానన యెవ్వరు? మీవాగమృతముం గ్రోలి యిప్పుడె నానెలవునకు శైలతలమునకుం బోఁగల ననుచుండ నదివిన్న ధరణ్యాత్మజ,

పద్మావతి, ప్రేరేప, నాపె చెలికత్తియ యొకపద్మలోచన యాపార్వత్యవీరుంగని యిట్లనెను. అయ్యావీరవరా! ఈయమయాకాశరాజతనయ. వసుధాతలమున నుద్భవించినది. మాకెల్లరకేలిక. ఈమె పద్మినియనుపేరనొప్పును. అన విన్న యావీరవరుఁడల్లనఁ జిఱునగవు మోమునఁ దొణకిసలాడ నిట్లనెను.

ఓతలిరుబోడులారా! తెలిసిన పెద్దలు నన్ను నేకులమువాఁడనుటకును సందియమందుదురు నాకొకకులమనలేదు. అన్నికులములు నాయవియే. నానామము లనంతములు, పవిత్రములు, వేదవిద్రోహులు, బ్రహ్మవిద్వేషులునగు సురవైరులకు నెవ్వనిచేతి చక్రము భయముం గొలుపునో ఎవనిపాంచ జన్యశంఖధ్వని చెవులఁబడినంత వైరిజనములు గుండెచెదరఁ దబ్బిబ్బగుదురో, యెవ్వాని ధనస్సునకు శార్ఙమునకు మటిసాటిలేదో, యాదేవు, వేంకటాచలవాసు, వీర జననాయకు నన్నుఁ గృష్ణవర్ణుఁ గృష్ణనామంబునఁ దపస్వీజనులు, జ్ఞానివరులునగు విబుధ జనులెల్లరు పిలుతురు. నాశేషశైలము నుండియే యచటి నిషాదవీరులు వెంటనంటిరా వేటకని బయలువెడలి తిరుగుచు నాగాంచిన మృగమొండీదెసకు వాయువేగమునఁ బాఱిరాగా దానివెన్నాడి మీయీ యుద్యానమునకు నరుదెంచినాడను. అదియింతలోనన కనుమఱిగెను. మీరును మీయేలిక రాణి మృగీనయనయుఁ గనులకు విందొనర్చిరి. ఈమెంగాంచిన నామనమదోతీరుగనై పోయినది. మదనుఁడదను జూచికొని యెదఁబడునగు తలిరుములుకులునాటుచున్నాఁడు. ఏమి! నేను మీరాజపుత్రింబొందఁగల్గుదునా? అనినంత నామానవతులెల్లరుం గినుక యినుమడింప నిట్లనిరి. చాలుచాలు! రాజుగారు విన్న నిప్పుడె మిమ్ముఁ బట్టిబంధించి కఠిననిర్బంధమున నుంపఁగలరు. అట్టిపు జిరుగక మున్నెయిటనుండి సగౌరవముగ నెటనుండి వచ్చిరోయటకు వెడలిపొండు; అనుచు జంకించుచుండ నంతయుం గనుచువినుచునున్న పద్మావతి మిగులఁ దలవంచియనెను. అమ్మలారా! యివ్వుడె యీపూజ్యఁ బయటకునేగుమనుఁడమ్మా! కన్నెలుండు చోటంజేరుటయెతప్పు. అందున మనలుట మటియుందగదు. అదిచాలక యిట్టిమాటలాడుట తగవరులకుం దగనిపనియెకదమ్మా. అదివిని యీయాశ్వీక వరుండిట్టులనియెను. అగునగు కన్నియవగుట, నన్నివిధములఁ దగినదానవగుట నీమనసేమో తెలియనేవలయు ననియే నేనిట్లాడితిని. పరాంగనలతో వికటముగఁ బలుకుట కంతకంత నీతితెలియని వాడనుగాను. అన్నఁ బద్మావతియిట్టులనియెను. అమ్మలారా! ఇంతకే సంభాషణ చాలవరకుఁ బెరిగినది. తండ్రిగారు విన్న మనలంగోపింతురు; వారికిని నపాయము; కఠినదండనకుం బాలుపఱతురు. తొందరగ నిటనుండి తొలఁగిపోవుట వారికిని మనకును నెంతయుమేలు. అననాలించిన శ్రీనివాసుఁడిటులనియెను.

ఓయువతీలలామలారా! తప్పును జేయుటకును, ధర్మముందప్పుటకు మేమెంతయు జంకుదుము. కాని ఎవరో ఏదో దండింతురని వెఱచి పాఱుటకు మేమంత పిఱికిపందలముకాము. అనఁబద్మావతియనెను. అగునగు మీరు ధర్మవర్తనులే కావచ్చును. అట్లనియెఱింగియే యింతవరకు మీతో మేముమాటాడినది. ఇప్పుడు మేము చెప్పుచున్నది. మేము తలిదండ్రుల చాటుపిల్లలముకదా. మీరేమేని యడుంగం దలంచినఁ బెద్దలనడుగుటయె తగున్యాయము. అనఁ దానికాతండిట్లనెను. అగునగు నన్నులమిన్నా! నీవన్నదెంతయు నెన్నఁదగినదియె. అదినీమేటి పుట్టువున కభిజాత్యమునకెంతయుం దగినదియ. ఇంతవరకును గడుంగడుగ, జనువు తీసికొని మసలిమాటాడినందులకేమియు మఱియొకరీతి ననుకొనకుందురుగాత. మేమిదే వెడలుచున్నారము. అనిచిఱునవ్వు మోమునం దొంగలింప నాతఁడప్పుడె ద్రుతగామియగు తనయశ్వరాజము నెక్కి మాటిమాటికి వెనుదిరిగి కనుఁగొనుచుఁ బోయి తనవారింగలిసికొని వారితోఁ దనగిరి వివరమునకుం బోయెను.

ఇటఁ బద్మావతియు నేమేమియో తలంపులంబడి తమినొడలు మఱచియున్న తన్నుంబట్టిలేవనెత్తిన చెలిమికత్తెలం గూడి యల్లనల్లన నడుగులిడుచు నావనమునుండి యంతిపురమునకు వెడలిపోయెను.

వకుళమాలికరాక - శ్రీనివాసుతో సంభాషణ

శ్రీనివాసుఁడు వెనుదిరిగి పరివారముతోఁ దన దివ్యావాసముం జేరి తనుఁ గొలిచి యున్న కిరాతరూపధారుల కమరవరులకు వారివారి నెలవులకుంబోయి విశ్రమింప ననుమతి యిచ్చి, వారివెడలిన పిమ్మటఁ దానును వెనుదిరిగిపోయి తనహయరాజముం దిగి దాని గుఱ్ఱాలశాలం జేర్పించి తనభవనముంజేరఁబోయెను. మెలమెల్లన మణిమయ సోపానముల నడుగులిడుచుఁ బోయి ముత్తెముల భవనమున నవరత్నఖచితమగు బంగరుపట్టెల మంచమున హంసతూలికా తల్పమున నట్టేమేను వాల్చెను. అట నాతని కాపద్మావతియే మనసునఁ బట్టియుండెను. అందమగు చిఱునవ్వు వెన్నెలలఁ జిలకరించునామోము, పిడికిట నిమిడిపోవు నానెన్నడుము, నెడఁద నాటికొనిన యాబేడిసచూపులు, నున్నతోన్నతోరస్థలి సొంపు, పిరుదులయందము నచ్చుగుద్దినటులా రూపమే మనసునఁ గనులకెదుటఁ దోచుచుండెను. ఆమెనే, ఆపె యాయందమునే తలపోయుచు నాసెజ్జ నాదేవుఁడట్టె పడియుండెను.

అది మధ్యాహ్నము. దివ్యము నుత్తమమునగు భోజనము సిద్ధమాయెను. సన్నబియ్యపుటన్నము, పాయసములు, పప్పులు, పిండివంటలు, శాకపాకములు గుమగుమ పరిమళించుచుండెను. అప్పములు, పూరీలు, వడలు, ఆవడలు, నింకను నేమేమియో

తీయతీయని పానీయములు, కమ్మకమ్మని పచ్చడులు, చేసి వకుళమాలిక యింతకే దేవుఁడలసి యాకలితో నుండవచ్చునని తొందరతోఁ బిలువవచ్చెను. తోడవచ్చిన యంగనారత్నములఁ బద్మాక్షీ, పద్మమాలా, పద్మాననల నట గుమ్మముకడనిలిపి యుంచి తానులోనికిఁ బ్రభుని దరియంబోయెను. లోనికింబోయిన యామెదేవునకు నమస్కరించి చూచెనుగదా యాతఁడు కనులు మూసికొని యేదియో చింతించుచుండెను. వివశతఁ జింతన్మగ్నియున్న వానింగాంచిన యామె చిఱునవ్వొలయ మెల్లన నిట్లనెను. ఓదేవదేవా! ఇంకను నిదురయేనా? లెండు లెండు. పరమాన్నములు సిద్ధములైయున్నవి. చల్లారిన బాగుండవు. లేచిరండు; భుజింతురుగాని. ఎల్లలోకాల దుఃఖాలఁ దొలగించునో రమాధవా! ఇదియేమి? మీరుచింతను మున్గినట్టున్నారు? వేటలాడఁబోయిన మీరావనమున నేమేని గాంచితిరా? ఎవ్వరేని భక్తులార్తింబ్రుంగిరా? దుష్టులెవరేని సాధులవిపన్నుల నొనర్చిరా? దానికింత వంతయేల? ధర్మహీనుల దుష్టులదండించుటయు, సాధుసజ్జనుల భక్తజనులఁ బాలించుటయు మీ నిరంతర కార్యములేకదా! లెండు, భుజింపుడు. పిదపఁగర్తవ్యమునకుం గడంగుడు. కాని మీయీతీరు గనుగొన్న నేదోప్రేమను జిక్కికొన్నటులు తోచుచున్నది. కాముకవాసనలు కనవచ్చుచున్నవి. మీమనసు నిటుల నాహరించిన యాకన్నియ దేవమానవ నాగకన్నెలం దెవ్వరైయుండును? ఓ జగన్నాటక సూత్రధారీ! లోకంబులనెల్ల నాడించు నిన్నే యిట్లాడించుచున్న యావన్నెలాడియెవరో? ఆమెచరితను నాకుం గొంత తెలుపుడు. అనియామె యనుచుండ శ్రీనివాసుఁడు తల్లీ వకుళమాలికామ తల్లీ! నీవన్నదంతయు నిజమ. కాని యామెనాగకన్నెయుంగాదు, రాక్షసాంగనయుంగాదు. ఏ సుర కిన్నర గంధర్వకామినియుంగాదు వినుము. నేను వేటతమకంబునం బోయిపోయి యాపాంతల నాకాశ రాజపాలిత నారాయణపుర ప్రాంత కాంతారంబులం జేరంబోయితిని. అటనొక యుద్యానమున నారాజతనయ పద్మావతి తనచెలికత్తియలతో వినోద విహారంబులం జరియించుచు నాకండ్లంబడినది. ఆమెను గన్నదాదిగ నామనసున ననురాగవేదన యతిశయించి యలయించుచున్నయది. ఆమెలేక నేనొక్కనిమిషమేని గడపంజాలను అనెను. అదివిన్న యావకుళమాలిక యిట్లనెను. ఓ రమాధవా! ఎంతటి మాయలాడవయా? ఈ మాయామానవ నటన లేలనయా? ఆమెయెంతటి సుందరాంగియైనను నీవేకోరినఁ జేరినివ్వరింపకుండునా? ఆరాజడుగకయె నీకుం గూతునిచ్చి కూర్మిచూపకుండునా ఈనటనలన్నియు మమ్మొద్దరింపనే యనుకొందును. నాయనా! నన్నేమి చేయుమందువు? నీవేమిచెప్పినఁదలతో జేయసంసిద్ధురాలను. నాయనా ఇంతకు నీమనసునుగూడ నాకర్షించి నీచేనిన్నియాటలాడించుచున్న యాయెయ్యారి యెట్టిదోగదా? ఆపె పూర్వజన్మ సుకృత మేమియోకదా! అననామెతోఁ బురుషోత్తముఁడు మెల్లననిట్లనెను. అమ్మా వకుళమాలికా! నేచెప్పుదాని మనసుంచి యాలింపుము.

పద్మావతీ పూర్వజన్మ వృత్తాంతము - వేదవతీ చరిత్ర

పూర్వమొకప్పుడు త్రేతాయుగమున వేదవతియను నొక రాకన్నియ కలదు. ఆమె శ్రీహరింబతిగఁ గోరి ఘోరతపస్సు గావించుచుండెను. అత్తరి లంకాపతి రావణుఁడు, లోకవిద్రావణుఁడు సర్వలోక విజేతకావలెనని యెంచి తిరుగుచు నాయమ తప మాచరించు చున్న యెడకు వచ్చి యామెంగాంచి మోహావివశుఁడై పట్టఁబోయెను. ఆమెయు వానియపవిత్ర హస్తముల తాకుడున మైలవడిన యాతనువు దేవునకుం దగదని యెంతయు నొచ్చి, పాపీ! ననుదాకి మైలపఱచిన నిన్ను నీవంశము మొదలంట నాశమొనరింపంగలను. చూడుమని పలుకుచు యొగాగ్నిని దనయాశరీరము నాహుతి యొనర్చికొని దివ్యదేహము నొందెను. పిదప లక్ష్మి సీతారూపమున జనకపుత్రియై నను జెట్టపట్టెను. మేమానాడడవుల నుండ నేను మారీచుమాయామృగరూపు వెంటాడిపోతిని. ఆవెనువెంటనే సీతాప్రేరితుఁడై లక్ష్మణుఁడును నన్నువెన్నాడెను. రావణోద్యోగ మెఱిఁగిన వహ్నిపంచవటికిం బోయి సీతను గొనిపోయి స్వాహాదేవి రక్షణమునఁ బాతాళమున నుంచెను. ఇట వేదవతిని సీతా రూపమునఁ బంచవటిని బర్ణశాలనుంచెను. ఈరీతి నావేదవతి రావణుచే బట్టువడి లంకను బలుపాట్లుపడి సీతారూపునంది లక్ష్మికిం గడుసాయపడినది. రావణ వధానంతరమున నామె యగ్నిందూకినది. అగ్నియు నంతసీతను స్వాహాదేవి కడనున్న దానినిగొని వచ్చి నాకిచ్చెను. అటుపిమ్మట నావైశ్వానరుఁడు నన్నుంగాంచి వేదవతిం జూపుచు, ఓదేవా! పురాణపురుషా! ఈ వేదవతి నిన్నేపతిగాఁ బడయుం గోరి తపమొనర్చుచు రావణకర స్పర్శచే మైలవడిన శరీరమున నినుబొంద నిష్టములేనిదై యోగాగ్ని నా తనువుంగాల్చి వైచికొని ననుంజేరెను. నేనీపెనుస్వాహ కడనుంచితిని. పిదప నానాడు రావణోద్యమమెఱింగిన నేను సీతను గొనివచ్చి స్వాహకర్పించి యీవేదవతి నట బర్ణశాలను సీతారూపమున నుంచితిని. ఈ లచ్చికై యీమెయట రావణులంకను బడరానిపాట్లుపడి యెంతయు నుపక్రతి యొనర్చినది. ఈమెయందనుగ్రహముంచి నిజపత్నిగా గ్రహింపుమనెను. ధరణిజాత సీత యాకమలోద్భవయు, దనకామె యొనర్చిన మేలునకు నవ్యాజప్రేమను, తనకై యామెపడిన పాట్లకు, నెంతయు, బ్రసన్నయై, యీమెం బెండ్లాడుమనెను. అప్పుడు నేనువారి మూవురికోరికలను మన్నించి, నేనిపు డేకపత్నీవ్రతమున నున్నవాడను. కావున నిపుడీమెం బెండ్లాడఁదీరదు. కలియుగమున మీకోర్కులు దీర్తును. అంతవరకీమె బ్రహ్మలోకమున నిర్జరవరులచేఁ బూజలనందుచు నుండును. పిమ్మటఁ గలియుగమురాగా నీమె ధరణీతనయయై యాకాశరాజునకుం బుత్రి కాఁగలదు. అప్పుడు నేనీమెం బరిణయ మాడఁగలవాఁడనంటిని. ఇందిరయు నామెకట్టులె యనుగ్రహించెను. ఆమెకొఱకె యిప్పటి నాయిచ్చటి యీ నివాసమని యెఱుంగుము. నాటి మా పలుకుల

చొప్పున నిపుడు నారాయణపురమున వేదవతి పద్మావతి యన నుద్భవించెను. ఆమె యట నుద్యానవనమున, సదృశరూపవతుల సంగడి కత్తెలంగూడి విహరించుచుఁ బుష్పాపచయ మొనరించుచుండెను. మృగయాసక్తుఁడనై పోయిన నేనట నామెంగాంచి ముగ్ధుఁడనైతిని. ఆమె సౌందర్యాభివర్ణన మొనరింప నూరునూరువత్సరములును నాకుంజాలవు. రమాకాంత యట్టుల నామెనాకు లభ్యమైన నే యీప్రాణములు స్వస్థములు కాఁగలవు. ఇది ముమ్మాటికినిజము. దీనిని నీవె యెఱుంగుము. ఇప్పుడె నీవాపత్తనమునకుం బోమ్ము. ఆకన్యకారత్నముం బొడకాంచుము. అప్పుడు రూపలావణ్యమున నామె నాకుందగిన దేయని నీకుం దెలిసిరాఁగలదు. అనుచున్న మోహమగ్న మానసు,నంబుజాక్షుం గనుంగొని యామె యిట్లనెను. ఓ దేవా! నేనిపుడె యటకుం బోవుచున్నాను. అనుచు నాయనా! ఇప్పటికె చాలగనలసి యాకలికొనియుంటివి. ముందీతెచ్చిన భోజనమొనరించి స్థిమితపడుము. పిదప నోయిందిరా రమణా! నాకడకుం బోవ సరియగు తెన్నుం దెలియఁ జెప్పుము. అన్న నాదేవుఁడంత సంతృప్తిగ భుజియించి హాయిగఁ గూరుచుండి మెల్లగ నామెతోనిట్లనియెను.

వకుళమాలికకుం జెప్పిన నారాయణపుర మార్గము

ఓ మహాభాగ్యవతీ! ఇటనుండి నీవుతిన్నగ నృసింహగిరి గుహకుంబొమ్ము. అట మనోహరమగు నాపర్వతరాజము నుండి దిగుచుంబోయి యగస్త్యమునివరు పవిత్రాశ్రమముం జేరుము. అటఁబవిత్ర సువర్ణముఖరీనదీ తీరమున నామునివరుచేఁ బూజింపఁబడుచు నగస్త్యేశ్వరుఁడన నొప్పు శివదేవుని పవిత్రలింగము నర్చించి నమస్కరింపుము. ఆనదీతటమున నుండియే పోయినఁగొలఁది దూరమున బ్రహ్మర్షి వర్యుండగు శుకదేవుని వనమొప్పును. అందా నదిం దర్శించుచునే ముందునకు సాగిన నటఁ దమ్మిపూకొలను పద్మసరమను నదతి పవిత్రమొప్పుచుండును. ఆతటాకమున మునుకలిడి యటఁదప మొనరించికొనుచున్న మునిసత్తము చాయాశుకు దర్శించి నమస్కరింపుము. అట నామునివరుచేఁ బూజింపఁబడు బలభద్రయుతునింద్ర నీలమణి శ్యాముని సుందర పీతాంబరధరుని శ్రీకృష్ణుని, తీర్థయాత్రాపరుఁడై తెల్లని యొడలికాంతులతో నీలాంబరధారియై మంత్రోపాసన నొనరించుచు నాణిముత్తెముల సరములట్టి కరకమలములతోఁ బదములనెత్తగు పావలఁదొడిగియున్న బలభద్రుం గాంచుము. ఆయిర్వురు సోదరులకు సిరమువంచి నమస్కరింపుము. ఆ తామరకొలకునంగల తమ్మిపూల పూజలఁదనియింపుము. అటనుండి నదులు, నుపనదులు, వనములు దాటిపోయి యారణీనదీతీరముం బొందుము. అటఁగొంత

తడవు విశ్రమించి ముందునకుం బోయిన నారాయణ పురముం గాంచఁగలవు. దానింగాంచిన నీకెంతయో యబ్బుర పాటొదనవున్న వింతగాదు. అందలివనములు, నుపవనములు,ఁగిసలయ పుష్పఫల సంభరితములై యెల్లవేళల నొకేతీరున మనోహరములై కనుల విందొనరించు వృక్షలతాకుంజముల నొప్పారుచుండును. ఋతువులన్నియు వచటనే కాపురముండెనా యనిపించుచు మెండుగ సుఖముం గూర్చును. ఆపురమున లేనివృక్షరాజములు మఱెందును లేవేమోయనవచ్చును. యచట దొరకనిపూలు మఱెచటలేవు. నెమళ్లయాటలచే, జిలుకలవలుకులుచే, గోకిలలకూతలచే, శారికారావములచే, హంసలనడకల బెడంగులచే నాపురవనములు పొల్చుచుండును. వనములు ద్యానములు గాంచుచు నాయరణీనదీ తీరమ్మున నమందానందమ్మునబొమ్మ. పురవీధులు వూలజల్లులఁ దావుతావుల మెత్తనైతావులు చిమ్మచుండును. గజయూధములచే, హయరాజములచే గోవృషభములచే నాపత్తనపు టెత్తునకెత్తులేదు. అందరి వారెల్లరాత్మీయులట్ల యన్నదమ్ములట్ల యక్కసెల్లెండ్రవలె భేదమెఱుంగక యుందురు. వారి జాతులు వృత్తిబోధకములే కాని హెచ్చుతగ్గుల భావములకందున తావేలేదు. ఈర్ష్యాద్వేషములు వారి నిఘంటువుననేలేవు. రాజునట్లెల్లరును సుఖులు. అందున దినఁ దిండియుఁ బండ మంచమును నుండ నిల్లును లేనివారులేరు. అందెవ్వరికి వేడుకలకు వినోదములకు వెలితిలేదు. అందున నిజముగ లేమికిలేమి పట్టినది. పాలకులు ధర్మపరులైనఁ బ్రజలందునను ధర్మము పాదుకొనును. ప్రజలు ధర్మస్థితులైన భూమియే స్వర్గమగుమ. ఆమరతరంగిణిచే సురపురియట్టు లారణీనదీమతల్లిచేఁ జుట్టఁబడిన యాయాకాశరాజ నగరికిం బోయి యటనీకుందగునని తోచిన తెఱంగునఁ జేయుము. పోయిరమ్మ. ఇటుల నా సురాధీశుఁడు శ్రీనివాసుఁడు వకులమాలిక కానతిచ్చి సాగనంపి తాను వల్లనవరిగి తలిదులసెజ్జ నొరిగెను.

ఆవకుళమాలికయు దేవాదిదేవునకు వేంకటగిరివాసున కట్టివందన మొనరించి పోయి గురువిందమట్లు కడుంగడు నెట్టినై యందమగు బాబాసైనెక్కి పయనమై తిన్నని తెమ్మన నడకసాగించెను. నెమ్మదిగ నాకొండదిగి యాపాదునఁ గల కపిలతీర్థమున మునిగి కపిలేశ్వరుఁ బూజించి ముందునకు సాగెను. అరుగునపుడా తెన్నున నెన్నేని వింతదృశ్యములంజూచుచుఁ బ్రమోదింపసాగెను. పలువిధములగు మృగములు, వింతవింత చెయిదములఁ జిత్తమలరించుచుండెను. నల్లనినడకొండలట్టుండి మదధారల సెలయేళ్లు జాలువారఁ దెల్లని దంతముల మిసమిసలు దెసలలుముకొనుచుండ నాడయేనికలంటి నడువఁజమనేమగు గున్నలఁగనువిందుగఁ గనుఁగొనుచు, ఁబిల్లల తోడియాడు సింగము వెంటరా గంభీరముగ నడుచుచు మెడ నుజ్వలమగుజూలు వాలుగ ముందునకుం

బోవుచున్న మృగరాజు దర్పమెడందకుఁ గడిందిగ నెంచుచుఁ బులులబొబ్బల కులుకక శరభములకు, గవయములకు మఱుఁగక, కుందేళ్లకుప్పి గంతులకుఁ గృష్ణసారముల కేరింతలకు, సంతసించుచు, వనమయూరముల యొయ్యారంపు నటనలకు, శుకపికశారికల కులుకుపలుకులకు నలరుచుఁ బలుజాతుల ఫలపుష్పముల, సుమలతికల, యింపు సొంపునకు సొంపిలుచునటఁ, బద్మసరోవరముం జేరి యందున స్నానమొనరించి తత్సరోజాతముల బలరామకృష్ణుల నర్చించి యటనుండిపోయి సువర్ణముఖరీనదిని మున్గితరించి యటదేవునారాధించి పోయిపోయి యరణీనదీ పశ్చిమతీరమునకుం జేరెను. అటనామె తనయశ్వరాజమట్టెదిగి యగస్త్యేశ్వర క్షేత్రమునం జేరి యరణీ నదీజలముల స్నానమొనరించి యగస్త్యారాధితమగు నగస్త్యేశ్వర లింగముం దర్శించి పూజలొనరించి దండమునిడి యటనొకయెడ విశ్రమించియుండెను. ఇంతలోనటకు వచ్చిన యువతీమండలిం గాంచి లేచిమెలమెల్లన నటకు వారికడకుం బోయి వారిచరితలు దెలియనిటులడిగెను. వింతవింతలరంగు బెళుకుల వస్త్రాభరణ భూషితలగునో యొయ్యారి తొయ్యలులారా ! మీరందఱెవ్వరు? ఎక్కడివారు? ఓ సుముఖులారా! మీరెల్లరిటకేమి పనికై వచ్చియున్నారట? అనుచున్న యామెను వినివారలు మోమునవ్వు లొలయుచుండ నందొకఁ డిట్లనెను.

పద్మావతీ చెలికత్తెలు వకుళమాలికతో నచటిచరితలు చెప్పుట

ఓ దేవీ! మాచెప్పునది చెవియొగ్గి యాలింపుము. మేమాకాశ రాజేంద్రు నంతిపుర వాసినులము. వారిముద్దులబిడ్డ పద్మావతి యనుగు చెలికత్తెలము. ఇంతకుమున్నొక దినమున మేమారాకుమారి వెంటనిడికొని యొకవనమునకు విహరింపఁబోతిమి. అటఁబిల్ల తెమ్మెరల మలయుచు నలరులు గోయుచునలసిసొలసి యొక తరువరచ్ఛాయ వసించి విశ్రమించియున్న రాకుమారింజేరి మేముంటిమి. అటఁదలపులన్మునిగి యున్న మా కడ కెటనుండియో యింద్రనీలమణి శ్యామల శరీరుఁడు శ్రీవిలసిత విశాలోన్నతోరస్థలుఁడు, నాజానులంబిత సుందరసుకుమార భుజుఁడు, చిఱునవ్వు వెన్నెలలఁ జిలకరించు నిండుచందురు మోమువాఁడు పచ్చనిబంగరుచేలము మొలనలరుచుండఁ, దలమణిమయ కిరీటమొప్ప, ధనుర్బాణములు తనరఁబట్టి, హారకేయూరాది పలువిధాభరణ భూషితుఁడగు యువకవీరావతంసుం డొకండు చనుదెంచి యందఱికుం గనువిందొనరించెను. వచ్చిన యాతఁడు మమ్ములం బలుకరించి యంతలోనన వెడలిపోయెను. మాచెలి పద్మాలయ వానినింతలు కనులుగాఁ గాంచి యాతని పోయినంతనెవివశయై పడిపోయెను. ఆమెనెట్లెట్లో తెలివికిం దెచ్చి మేము గృహముం జేర్చితిమి. నిజతనయ యవస్థంగన్న రాజుదైవజ్ఞు

వప్పుడ పిలిపించి తనబిడ్డ గ్రహబలముంజెప్పుమ యనికోరెను. బృహస్పతియట్టి యూహింపవరుఁడప్పుడె గ్రహములు గుణించి యిట్లుపలికెను. ఓ రాజచంద్రమా! గ్రహము లన్నియు నమకూలస్థితినున్నయవి. కానియెల్లపుడేదో కొంతభ్రాంతి కారకమయ్యే యుండును. అని మటియుఁ బ్రశ్నకాలముం జింతించి, లగ్నము గుణించి, ఛాయల లెక్కించిమాచి యిట్లనెను. నరవరా! లగ్నాధిపతి చంద్రుఁడు లగ్నముననున్నవాఁడు. బృహస్పతి గురుఁడు కేంద్రమున నలరుచుండెను. దినపక్షియున్ననో నిద్రయందున్నది. ననప్రశ్న కాలమందలి పక్షిరాజ్యకారకమైయున్నది. ఇవియన్నియు గుణించిచూచిన నోదరావళీ! యెంతయు మేలుకలిమియేతోఁచుచున్నది. ఓనరలోకనాథా! వినుము. ఇంతకు మున్నొక మహాపురుషుఁడు నీపుత్రికయున్నెడకు వచ్చెను. అతనింగన్న యామెప్రేమ వివశురాలాయెను. ఆతఁడే నీతనయకుం బతి కాఁగలఁడు. సత్యము సత్యము. ఇందేమియు సందియములేదు. కొద్దికాలములోననె యూధన్యునిచేఁ బంపఁబడిన యొకకన్నియు మీకడకురానైయున్నది. ఆమె చెప్పునదెల్ల మీమేలునకేయగును. నేఁజెప్పుదీని మనముంచి వివి యాచరింపుము. నేడే భూసురశ్రేష్ఠులం బంపి యగస్త్య లింగమున కభిషేక పూజాదికముల నొనరింపంజేయుము. దాననెల్ల యర్థములు సమకూరఁగలవు. ఎల్ల విఘ్నవ్యాదులుం దొలఁగును. నేఁజెప్పునిది నీపుత్రికెంతయు సుఖోత్పాదకము. ఇదియెఱుంగుమవి యాతఁడానరవరుకడ సెలవునొంది తననివాసమునకుం జనియెను. అప్పుడావృపాలుడు వేదవిదులఁ బావనచరితుల ధరామరుల రప్పించి యర్హవిధులఁ బూజించి సమ్మానించి పలికెను. ఓ బ్రాహ్మణవరులారా! ఇపుడె మీరుపోయి, యగస్త్య క్షేత్రమున దేవాలయమున దేవు మహాలింగు మంత్రపూర్వకముగ మహాభిషేకము పూజాదికము నొనరింపుడు. పొండు. అనివారింబంపి పిమ్మట మమ్ములరావించి యావృద్ధవరుండు ఓకన్యకలారా! మహాభిషేకాదికములకుం గావలయు సంబారముల నెల్ల సమకూర్చికొని యాలయమునకుం గొనిపొండని యాజ్ఞాపించెను. ఆరాజవరు వాక్యాలమేరకు మేమెల్లర మిటకీ దేవాలయమున కరుదెంచితిమి. మాకత యెల్లం జెప్పితిమికదా. ఇక నోసుందరీ! నీవెవ్వరు? వీమిపనికై వచ్చితివి? ఎచటికిం బోవుచున్నావు? వీచరితము నెల్ల మాకెఱింగింపుము.ఈ దివ్యాశ్రమ మధిరోహించి నీవు నిజముగ దేవలోకమునమండి యేవచ్చితివా యనిపించుచున్నది. అనుచున్న వారి పలుకులకు నెంతయు ముదితమానసురాలైన వకుళమాలిక వారితోఁ దీయతీయని పలుకుల నిట్లని చెప్పసాగెను.

ఓ బాలామణులారా! నన్ను వకుళమాలిక యందురు. నే వేంకటాద్రినుండు వాఁడ. ధరణీదేవిని దర్శింపవలయునను కోరికతో నేనటనుండి యిటువచ్చితిని. నైవయోగమున మీతో నాకిట సమావేశమాయెను. ఓ ముద్దియలారా! ఆరాజభవనమున నాచేపిం దర్శింపమాకూడ నాకు వీలగునా! అన్న నాపె పలుకుల కాయువతులు

సంతసమున నోతలోదరీ! మావెంట వచ్చిన నీకాదేవిం గాంచి మాటాడనగును. అనినంతఁ బూజలకు నాలయమునకు బయలు వెడలిన వారితో నామెయును జని యగస్త్యేశ మందిరముం జేరెను.

వేంకట నాథుని లీలా వినోదము - ఎఱుకత వేషము

తనయాజ్ఞను వఁకుళమాలిక వెడలిపోయిన పిమ్మట వేంకటనాథుడిట్లు తలపోసెను. ఒకేయొక పుత్రుఁడు కలవాఁడపుత్రుకుఁడె. ఒకకన్నున్నను లేనియట్ల, మగువల మంత్రా లోచనలచే కార్యము నెఱవేరుటయు దుర్లభమె. అనియెంచి లీలగఁ దానొక యెఱుకత రూపముంబూనెను. నారదాది మునివరుల వందనములందుకొను నారాయణుడెఱుకల సానియై చినిగిన త్రైకందొడిఁగి, యందందుఁ దూట్లుపడిన ప్రాతచీరను గట్టెను; బొడ్డ తమ్మిని పొడమినయయ్యను జంటిబిడ్డగఁజేఁగొని వలెవాటు నయ్యెలంబండఁ బెట్టికొనెను. శంకరు, భక్తవశంకరు నెఱుకదండము సేసి చేతంబట్టుకొని బ్రహ్మాండమె బుట్టగఁ జంకనిటికించెను. జుట్టువీపున విరియఁ జిమ్మియుండ సంకుపూసల దండలు మెడను నఱమున నొప్పుచుండ నారాయణపుర వీధుల నెఱుక చెప్పెదనని వెడలెను. పొట్టవ్రేలాడుచుండెను. పండ్లుకొన్ని కొన్ని యూడి బోసి నోరుననొప్పి ముడుతలుపడిన ముఖముతో ధర్మదేవతయన నడుచుచుండెను. చిక్కియాకట నకనకలాడుచున్న బిడ్డయేడ్చుచుండఁ బయ్యెదకొంగునఁ బట్టికొని యాడుచుఁ బాడుచు నా మాయల మారియవ్వ వినోదించుచుండెను. "అవ్వోయవ్వ! యెఱుకచెపుతా నవ్వ! చెదిరిపోయిన యాలుమగలఁ జేరిదను. బిడ్డలవెతలన్ని తొలగించెదను. చుట్టాలనొక పట్టుననె చేర్చెదను.' అంచునేమేమియో బిగ్గరగ నఱచి పలుకుచుండెను. పురవనితలా యవ్వం జేరి తమవెతలెల్లం జెప్పికొని యాకెయెఱుకకు నొడలెఱుఁగక తనివిమిగులఁ గొందఱు రాఁదరింజేరి అమ్మా! నరనారాయణాశ్రమము నుండి వచ్చెనట. పేరు ధర్మదేవతయట, ఎవ్వరేమడిగిన నున్నదున్నట్లే చెప్పుచున్నది. కలిగిన దుఃఖములకుం గారణములం జెప్పి తొలగించుకొను నుపాయముం జెప్పుచున్నది. మితభాషిణియగు నాముదసలి యెఱుకలసానిని ధర్మదేవిని పిలిపించి బిడ్డదుఃఖముం జెప్పి నివారణోపాయము నెఱుంగఁ దగునని చెప్పసాగిరి. వారిపలుకులు విన్న రాజ్ఞీమణి ధరణీదేవియు నదియుఁ దనభాగ్యమేయని, వీధింబడి తొమ్మికుడుచు చంటిబిడ్డను వలెవాటున నఱమున నదిమికట్టికొని పెద్దయెఱుకలబుట్టను మోచేతితోఁ జంక నదిమికొని భూతభవిష్యద్వర్త మానములఁ నిక్కముగఁ జెప్పెదనని యఱచుచుం బోవుచున్న యాకోయపడుచుం జూచి పిలిపింపనాపెయటకుం జేరెను. రాణీయపుడ తానమాడి యాభరణముల నొప్పుగఁ దాల్చి వచ్చి యా యెఱుకత యెదుట బంగరుచేటను మూడుమూడుమానికల మంచిముత్తెములు రాసులుగఁ బోసి మందస్మిత

మాననమందునఁ దొలకాడ నో కోయసానీ! ఏదీ, చూతము చెప్పుము భూతమో భవిష్యతో, వర్తమానమో! అనెను. దానికా యెఱుకుసాని యిట్లని పలుకసాగెను.

యెఱుక:- ఎఱుకసెపుతానవ్వ యెఱకసెపుతాను. నిజము సెపుతానవ్వ నిజముసెపు తాను. నీమనసులో పెద్దకోరికుం దవ్వ - ఉన్నదున్నట్టులే నేసెపుతనవ్వ - దిగులు నీమనసులో బుగులుకొన్నాది.

అడ్డాలనాబిడ్డ సూడుమోయవ్వ - ఒక్కకబళము బువ్వయింత పెట్టవ్వ - నా బిడ్డకడుపింతగా సల్లనైతె - అవ్వ నీయిల్లంత సల్లనౌతాది - అనియామె యన్నంత యాపట్టమహిషి హేమపాత్రమున నింతయన్నమును, బరమాన్నముతోఁ బిండివంటలతోఁ దెప్పించి యిచ్చెను. అదియా పుళిందాంగన బిడ్డకుం దినం బెట్టిమఱల నిట్లనసాగెను. అవ్వోయవ్వ! కూతురి కోసమే కుమిలిపోయేవు - మగగాలి తగిలింది మగువ కోయవ్వ చింతలో బడియవ్వ సిక్కుతుండాది - ఏమంటవోయవ్వ యెఱుఁగసెప్పవ్వ.

అదివిన్న రాణి యౌనన్నట్టు తలనూపెను. అవ్వోయవ్వ - ఏమౌతదోయన్న దిగులు నీకవ్వ - దిగులు నీకెందుకో యవ్వ యీయేళ మాయందమైనోడు మాయలాడవ్వ- బమ్మాదులకుఁ గూడఁ బట్టరాడవ్వ - ఏల్పులందటి కాతఁడే యేలుపవ్వ - పాదాలకడచేరి పట్టుతారవ్వ - అవ్వోయవ్వ - నీకూతు బాగ్గేమే బాగ్గేమోయవ్వ - అతడల్లుడేయైన అదెబాగ్గేమవ్వ - అవ్వోయవ్వ - అనుచుండగనే కొందఱు జవ్వనులాయెడకుం జేరి రాణిన్మ్రొక్కి యొక్కయెడనిలిచిరి. ఆకోయవెలుదుక పలుకులు వినియందొక గడుసరి కలికి, ఆయిననాతఁడెవరు? ఎట్లు మారాకుమారిం బెండ్లాడఁగలఁడు? కులగోత్రములేమి? అనియడిగెను. అదివిన్న యాటవికాంగన యిట్లని పలుకసాగెను. అవ్వోయవ్వ - యెఱుకసెపుతానవ్వ యెఱుకసెపుతాను - ఔనౌనెయోయవ్వ ఔనె ఓయవ్వ - తోటలో మీరంత కూటువైచేరి - కేరింతలను పూవులేరుచునుండ - అవ్వోయవ్వ - గుట్టంబుపై నాడు కులుకుతొచ్చేడె - సొగసుగానిని మీరు సూసినార్గాదె - అవ్వోయవ్వ - కనువేదురయ్యె నాకన్నెకు సాల- ప్రేమబాదనుసాల వేగుతున్నాది - సీపురుపుల్లయ్యె సింతలోమున్గి - అవ్వోయవ్వ - ఆయెంకటాద్రిని యాతఁడుండవ్వ - కొండకేలికనంచు కులుకుతాడవ్వ- లచ్చియాతని సేరియిడవబోదవ్వ - అవ్వోయవ్వ - కులమేమో, జాతేము, గుణమేము కాని - అన్నికులాల వారతని సేవింత్రు - అందమంతంతయు నతనిదేయవ్వ - ఆతడే ఆనందమానందమవ్వ - అవ్వోయవ్వ - ఓయవ్వ నీకూతురేం తక్కువవ్వ - తనకె కావాలంట దాయందమంత - తనదే యానందమంతయు నంట దవ్వ - అవ్వో యవ్వ- ఆయడవాయడ వట్టట్టె తిరిగి ఏటాడుటాడుచు వెనుబడి యొక్కమెకమునె యెదకుచు మీబిడ్డయొక్క - మెకమునె యెదకుచు మీబిడ్డయున్న - ఆయెడ కాయయ్య యరుదెంచి

వింత - నీబిడ్డనిలువెల్ల నెగదిగ సూసి - లచ్చియట్టున్నదం చెచ్చుగనెంచి - పేమలోమున్గి నీబిడ్డకోసమ్మె - అంతవాడింతౌచు, నెటిగిసింతించి - అపుడె మీసెంతకు నతివనొక్కతెను- పంపెఁ పెండ్లికి రాయబారాలు నడప - నేసెప్పినది యంతనిక్కమేయవ్వ-బాగ్గేలు బోగ్గేలు బాగౌనేయవ్వ - అవ్వోయవ్వ - ఎటుకసెపుతానవ్వ యెటుకసెపుతాను.

అని యూరకున్నంత మహారాజ్ఞి యా యవ్వకుఁ దృప్తిగ భోజనము పెట్టిపెక్కులు సూడిదలిచ్చి తనియించిపంపెను.

తానందున్న తనవారితోఁ దనకూతురున్నెడకుం బోయి బిడ్డను బ్రేమాతురను వివశనుగాంచి, యమ్మా! పద్మా! నీకై నేనేమి చేయుదును? నీకేమికావలెను? నీకిష్టమగునదేమి? ఎందులకు నీకీచింత? నీమనసునంగల పంతయేమి? నీకోరికయేమియో నాకుంజెప్పుము. కూతునకుం గన్నతల్లికంటెఁ జుట్టమెవరు? నావద్ద దాచవలసిన దేమియులేదు తల్లీ! మంచియెూచెడ్డయెూ! నంకోచింపక నాతోవచింపుము. నీమనోవాంఛితము నేను నెఱవేర్తును. ఇట్లెందులకుఁ గ్రుంగి కృశించుచున్నావమ్మా ఇదియంతయు నాయభాగ్యముగదమ్మా! అనుచుఁ గన్నుల నీరుగ్రుక్కుచు రాణియట్టె నిలిచెను. కన్నుల నీరుకార్చు కన్నతల్లింగన్న పద్మావతి యల్లనల్లనఁ దనకన్న తల్లితో - అమ్మా ! నీతోనేనేమని చెప్పుదును? అనియట్టె యూరకుండెను. అపుడొక నెచ్చెలియల్లన నిట్లనెను.

ఓరాజ్ఞీమణీ! ఆనాఁడు మీరాయనుమతింగొని పోయిన మేముద్యానమునఁ బూలం గోయుచుఁ దిరుగుచుంటిమి. ఇంతలో నెటనుండియో యొకవృద్ధ తాపసియటకు వచ్చి యీయమచేతినంది పుచ్చికొని, సాక్షాల్లక్ష్మీయేయని, శ్రీకృష్ణునే చెట్టఁబట్టంగలదని యేమేమియో చెప్పివెడలిపోయెను. అదేమో! అప్పుడే యొకవైపున నుండి యొకసొగసులాడు సుందరాశ్వము నెక్కి వేటలాడుచునటకుం జేరెను. అతనింగన్న గజరాజ మొండువానికి వందన మాచరించి ఘీంకరించుచు వెడలిపోయెను. అతండు మమ్ములఁగనియేమేమో పలికి మనపద్మావతిని బెండ్లాడెదననెను. అదివిని పెద్దలున్నారు. వారింగలిసి యడుగుడు, వారి యిష్టమమాయిష్టము. మేము పెద్దలచాటువారము. అనియీయము చెప్పినది. అదివిన్న యాతఁడును బాగుబాగని పలుకుచు వెడలిపోయెను. ఆతఁడు కుడిచేతఁ జక్రము నెడమచేతశంఖమును బట్టియుండెను. పచ్చని బట్టకట్టిన యాయయ్య వెడలిపోయినదాదిగ నీయమ తనలోఁ దానులేదు; వేదురెత్తిన యట్లయినది. అటనుండి యిటకీమెం గొనివచ్చుటయే మాకుంబెద్దకష్టమాయెను.అనెను. అదివిన్న తల్లి బిడ్డయవస్థకు నేమియుం దోచక యట్టెనిలిచియుండెను. తల్లినింగన్న తనయమెల్లన నిట్లనెను. అమ్మా నన్నువినుము.

సీ॥ ఎల్లలోకాలను నెవ్వండుకనువిందు
నెదవిందునై ప్రోచునెసగు ప్రేమ
సాధుసజ్జన కోటిసతతంబు నెవ్వాని
ప్రేమించి యెనలేని ప్రేమనందు
బ్రహ్మాదిసురలు సర్వాత్ముని నెవ్వని
నఖిలేశు దర్శింప నభిలషింత్రు
తేజోధికుల నెల్లఁదేజోధికుండెవం
డెవ్వాఁడు దేవుండు నెల్లరకును

తే॥ భక్తవరులకు నెవ్వండు ప్రాప్తుండగునొ
భక్తిహీనులకెవ్వండు పట్టువడడొ
యాపరాత్పరునెడ, మదిహత్తుకొనియె
వరదునాతని దేలియఁగా వలయుఁ దల్లి.

అనుచున్న కూతునాలించి యాధరణీదేవి బిడ్డా ! దేవుఁడు భక్తవరదుఁడు, భక్తులకుం దొరుకునంటివి. ఆ భక్తులెట్టివారు? వారి లక్షణములెట్టివియెవ్వి? ఎట్టిభక్తులకాతండు పట్టువడును చెప్పుమ యనెను. అదివిన్న పద్మావతి తల్లికి నల్లన భక్తవరుల లక్షణముల నిట్లని చెప్పం దొడంగెను.

వైష్ణవ లక్షణములు.

అమ్మా! భక్తులు దేవునాకారమే పొందఁగోరుదురు. కావుననే వారలు భుజముల శంఖచక్రాంకితములం బొందుదురు. ఆ భుజముల రెంటను నూర్ధ్వపుండ్రముల నొప్పుగఁదాల్తురు. ఇట్లువారు భక్తిశ్రద్ధల పావనమతి భగవంతుని కేశవాది నామంబుల స్మరియించుచు ద్వాదశోర్ధ్వపుండ్రములం దాల్తురు.

లలాటమున, నుదరమున, హృదయమున, గంఠమున నెదుట వెనుక, పొట్టి కిరువైపుల, బార్శ్వముల, రెండు భుజముల, వీపున, నిఱుపాదముల సీలమండల వారూర్ధ్వ పుండ్రములు దాల్తురు. తాల్చుతఱి ఓమ్‌కేశావాయ నమః, ఓమ్ నారాయణాయనమః, ఇట్లుగా ప్రణవముతో నమః శబ్దముతోడి భగవన్నామముల మనసుంచి ధ్యానింతురు. ఇవియెల్ల బాహ్యచిహ్నములు మాత్రమే. ఇవ్వి మనసున సుస్థిరభక్తి నెలవుకొనుటకు సాధనములు. అట్టిసుస్థిర అనన్యభక్తినందుకొనలేక కేవలమిట్టి చిహ్నములచే నేమియు, గర్వంతయు లాభములేదు. పవిత్రమగు నెడఁదను దేవుని

దివ్యచరితను బాగుగ హత్తించికొని, అంతరంగిక శుద్ధిని బొందుచు దేవునాజ్ఞలఁ బాలింపంగన్న వాఁడేభక్తుడు. మఱికొందఱీ బాహ్యచిహ్నాముల జోలికింబోనైనఁ బోరు. హృదయమే యాహారికిల్లుగ నిచ్చి తదాజ్ఞలు పాలించి తనియుదురు. ఆజ్ఞాపాలకులే దేవు నిజమగు భక్తులు.

అమ్మా! నిజమగు తరింపఁగల నాపవిత్రహృదయుల భక్తవరుల లక్షణములం జెప్పెదవినుము. గురుడు, నాప్తుఁడునగు తండ్రిచేఁగాని శిష్టజనుడగు ననన్యాచార్యునిచేఁగాని, స్వకీయమగు గుహ్యసూత్రవిధిచే విద్వాంసుఁడగు వాడగ్నింగొని వచ్చి చక్రాద్యాయుధ మంత్రములచేఁ బదునారు పదునారాహుతులు వ్రేల్చవలయును. తరువాత మూల మంత్రము చేతను, ఆపై, బురుషసూక్తకముచేతను, దరువాత నగ్నిమంత్రముచేతను నూటయెన్మిది. నూటయెన్మిది మాఱులుగ వ్యాహృతులచే వైశ్వానరు నర్చింపవలయును. అట నాపవిత్రవహ్నిని చక్రాదుల సహింపనగునటులుగ వేడిచేయవలెను. ఆపైగురుఁడు మంత్రోచ్చారణ మొనరించుచుండ విబుధుఁడగు వాఁడు చక్రాదిముద్రల నాయూతావుల ధరింపవలెను. ఇరుభుజముల శంఖచక్రములయు, మూర్ధమున శరశార్ఙచాపములయు, లలాటమున, గౌమోదకీగదయఁ హృదయమున నందకఖడ్గము యొక్కయు ముద్రలనై దాటిని మోక్షముంబడయఁ గోరు విష్ణుభక్తుఁడు తాల్పవలయును. కనీసము భుజముల శంఖచక్రములనేని ధరింపవలయును. ఇట్టి సర్వలక్షణలక్షితుఁడగు భక్తవరునే విష్ణుభక్తుడు వైష్ణవుఁడన నొప్పును. ఈ బాహ్యచిహ్నధారణము భక్తునకొక విధమగు హృదయానందము తన్మయముం గూర్చును. అందులకే వానినాతఁడు తాల్చునది.

ఒడలెల్లం గాల్చికొనినంత మాత్రమునఁ గాడు వైష్ణవుఁడు భక్తుడు, హృదయ మాదేవునకు సర్వార్పిత మొనర్చినవాడు కావలెను. వానికి జాతి,మత,కుల భేదములు లేవు. ఎల్లరందనయందును, నెల్లరందునఁ దన్నుంగాంచుచు, సర్వమున విష్ణుంగాంచుచు నంతయు విష్ణుమయమని యెఱింగి వర్తింపవలయును. అట్టివానికే యీచక్రాద్యంకితము లెంతయు మేలుగూర్చును. ఆంతరంగిక భక్తిని, పవిత్రతను పెంపొందించుటకే యీచిహ్నాములు; అప్పుడే వానికలిమికి సార్థకత. ఇద్దియే భక్తునిరూపము. రూపమెట్టిదిగ నున్నను పవిత్రమగు భక్తిభావముం గల్గువాని, ఇట్టియీ వేషభాషలచే బొందఁదగు భక్తవరు భావముల, లక్షణముల, వర్తనులఁ జెప్పెద నాలింపుము.

ఓం శ్రీ శేషపర్వతరూపత్వ ప్రకాశనపరాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ శంఖచక్రవరావగ్రమలపత్కరతలాయ శ్రీ వేంకటేశాయ నమః

భక్తవరు లక్షణములు

భక్తుఁడాతఁడు సర్వసముఁడు. ఆతనిచే లోకము వ్యాకులమందదు, లోకముచే నాతఁడు వ్యాకులమందఁడు, భయసంక్షోభము లొందఁడు. లాభాలాభములు, కష్టసుఖములు, జయాపజయములు, కలిమిలేములు మొదలగు ద్వంద్వముల కాతఁడతీతుఁడు. కష్టము కలిగెనని వెతనందడు, సుఖమయ్యెనని యుబ్బి తబ్బిబ్బుకాడు. ఆతడు సమభావుడు. నిర్మముడు, నిరహంకారుడు, నిత్యతృప్తుడు. ఆతఁడు కర్తవ్యకర్మల నెల్లవిడువక యాదేవుని కార్యములుగా, దేవునికొఱకే చేయును. కావున వానిఫలితమున కాతఁడాశింపడు. అదియా దేవునకే దేవదేవునకే విడుచును. కావుననే యాతని కార్యసంకల్పమునఁ గాని, యాచరణమునం గాని కలుషితమంటదు. ఆతని యాకర్మ సమ్యగా చరితమగును, కొఱతగలుగదు. అట్టి యాభక్తుఁడు కర్మబంధితుఁడు గాడు. ఆతఁడు కర్మంజేసియుఁ జేయనివాఁడే. దానిచే నేమికలిగిన నాఫలమును కష్టమైనను సుఖమైనను, లాభమైనను నష్టమైనను, ఏమైనను దైవార్పితమని ముదమునఁ బొందియనుభవించును. సుఖమైన, లాభమైన ఉబ్బితబ్బిబ్బుగాడు. కష్టమని కలతపడడు, ఏమియుంజేపడకున్న చింతింపడు. దైవభక్తున కేవారియందున నిర్వ్యాద్వేషములుండవు. అతని హృదయము స్నేహమయము, ప్రేమమయము. ఎల్లర భగవదంశల నొప్పువారనియే యెంచి సమాదరించి ప్రేమించును. అతని ప్రేమకు హెచ్చుతగ్గులులేవు. సత్యమాతని కారాధ్యదైవము. ఎట్టివేళలంగాని యాతఁడు సత్యమును వీడడు. అన్యతమాడుట యాతనికెఱుకయే యుండదు. సత్యమే యాతని కారాధ్యదైవము. నారాయణుడు భక్తుఁడెవ్వరియెడ నేకాలమున నసూయను బొందఁడు, ఇతరుల వస్తువులఁ జిన్నవైనను బెద్దనైనను, ధనధాన్యాదులను గోరఁడు. హరింపడు. తనకుంగల దానితోఁ దనియుచుఁ గలిగినయంతలో నితరుల కింత తనియనిచ్చును. తనియును. ఆతఁడు పరనారుల, గన్నెత్తియైన జూడడు, వనితలయినచో పరపురుషుందలంపనేని తలంపరు. తండ్రిగ సోదరులుగనెంచి యాదరింతురు. భక్తులేవారిం గూర్చియు మది జెడ్డగఁ దలంపనై నందలంపరు. భక్తులు పరనిందం జేయరు. ఆత్మస్తుతియొనర్చికొనరు. నిజమగు దైవభక్తుడి తరుల యిక్కట్టుల నెఱింగి తనవిగానెంచి వారికి సానుభూతితో సాయపడును. వారికి సుఖానందములు కలుగునంత దనుక నాతఁడు శాంతింబొందఁడు. బొందంజాలరు. వారి సుఖానందములె యాతని సుఖానందములు. ఆతడితరుల కేరికిని మానసికముగ గాని, శారీరికముగ గాని, యేవిధమగు హింసను నపకృతిని గలిగింపడు. మానవసేవయే మాధవసేవగఁ దలంచి యెల్లమానవుల ముఖ్యముగ దీనజనముల సేవలం దనియించి ముదముం గూర్చును. ఆతఁడు సర్వభూతహితుఁడు సర్వభూత దయాపరుఁడునై

పరమేశ్వరుం బాడుచుఁదన్నుఁదామఱచి యుండును. ఆతడు స్వదారారతుఁడై వీతరాగభయక్రోదుఁడై శాంతిగనుండును. ఆతనికి స్వార్థమనునదిలేదు. కోర్కులచే నిండిన మనసున దేవునకుం దావులేదు. దేవుడుండు మనమునఁ జింతలుండవు. భక్తురాంద్ర వనితలు నిట్టుల వర్తించువారే. కావుననే భక్తులు నిశ్చింతులు. జ్ఞానముత్కృష్టము. జ్ఞానమునకంటె ధ్యానముమేలు. ధ్యానమున కంటెను కర్మఫలత్యాగము శ్రేష్ఠము. ఆత్యాగము భగవదర్థమైన మఱియుమేలు. ఆత్యాగమువలన సంసారబంధములు తెగి మోక్షముసిద్ధించును. అమ్మా! భక్తవనితలు, పవిత్రభక్తురాంద్రునిట్టులే యుందురు సుమా ! పవిత్ర భక్తిని స్త్రీపురుషబేధము, జాతి మత కుల భేదములేదు సుమా. స్త్రీపురుష బేధము లేని వాడు భగవంతుడు, అట్టి భగవంతునర్చించు భక్తుల నాభేదమెట్లుండ గలదు? భగవంతుడు చూచునది పవిత్ర భక్తి హృదయమే; తక్కినవాతని దృష్టికి రావురావు. ఎండల కెండక, వానలకు నదులకలయికకుంబొంగక యొకే రీతినుండు సముద్రమట్టుల భక్తుఁలు కడుంగడు గంభీరుఁలు. కలిగెనని యుబ్బితబ్బిబ్బుకారు. లేదని పలవింపరు. కష్టములు, దుఃఖములు ప్రాప్తించినను జింతింపరు, భగవదత్తములని శాంతచిత్తమున స్వీకరింతురు. వారికి శత్రుమిత్రభావములేదు. వారికి నందఱు సమానులు, నాదరణీయులును. నిందాస్తుతులువారికి సమములు. సువ్యవస్థగల చిత్తమున నిశ్చలముగ నుందురు. అట్టివారే యాపరాత్పరునకు బ్రియతములు. వారి నా శ్రీహరితానే చేయూత నిచ్చి తరింపజేయును. కూర్మము తన యవయవములు లోనికి ముడిచికొని యుండు నట్టింద్రియముల, నింద్రియార్థముల వశమున నుంచికొని విషయములందగులు కొనక పరమాత్మయందే, తదాజ్ఞాపాలన మందే మగ్నుడగు నాతడే భక్తవరుఁడు. సత్వరజస్తమోగుణముల కతీతులైవానికించిక్కక మనసుచే నింద్రియముల నదుపున, నియమమున నుంచి వశము చేసికొన్నవాఁరే యుక్తులగువారే భక్తులు; కర్మయోగులు అట్టి యామెయే భక్తురాలు, కర్మయోగిని. అట్టివాడే భక్తుడు, కర్మయోగి. యంతఃకరణమును స్వాధీనమున నుంచికొనినవాఁడు, మనసును జిక్కబట్టినవాడు, రాగద్వేషములుమానిన, స్వాధీనములైన యింద్రియములచేఁ సహజప్రాప్తముల విషయములఁ జరించుచుండియుఁ బ్రసన్నచిత్తుఁడగును. చిత్తము ప్రసన్నమైన దుఃఖములెల్ల నశించును, బుద్ధి సుస్థిరమగును. సుస్థిర బుద్ధికలవానికే శాంతియును సుఖమును. యోగముక్తుఁడు కానివానికి సుస్థిరబుద్ధియు భావనయులేదు. అట్టి దృఢబుద్ధియు నిష్ఠయు లేనివానికి శాంతియును లేదు సుఖమును లేదు. భగవంతు నందేచిత్తముంచి సేవించుచుఁబూజించు భక్తుఁడా దేవదేవునేపొందును. ఎల్లధర్మములా భగవంతుఁడేయని నమ్మిచరించుచు నాదేవునేచేరును. వాని నాదేవుడు తరింపంజేయును.

కామక్రోధములనువీడి భగవంతునాశ్రయించి తన్మయులై జ్ఞానతపస్సునఁ బవిత్రులగు వారు బ్రహ్మభావమును మోక్షమును బొందఁగలరు. భక్తులు వివేకబుద్ధి నెల్ల కర్మలఫలము భగవంతునకే యర్పించి యెట్టికోర్కియులేక మమకారాహంకారములు మాని దుఃఖమునంటక కర్మల నాచరింతురు. భగవంతుని మతమును భక్తిశ్రద్ధలతో అసూయలేనివారై యవలంబించువారు మోక్షమునందుదురు. ఇందునమ్మకములేక, కార్యాచరణలేక, నిందించు మూఢులుపూర్తిగఁజెడుదురు. ఆత్మజ్ఞానములేనివారు, గురునివాక్యములందును, శాస్త్రములందును నమ్మకములేనివారు భగవంతునెడ భక్తియు శ్రద్ధయు విశ్వాసమును లేనివారు నశింతురు. సంశయాత్ములకీ లోకమునఁగాని పరలోకమునంగాని సుఖశాంతులులేవు. కావున జ్ఞానవాసనచే, నజ్ఞానోద్భవములగు నవిశ్వాసమును,సంశయమును ఖండించి, తొలఁగించికొని యోగస్థులై కర్మలఁజేయవలెను. బ్రహ్మమునందున మనసుంచిన భక్తులు భ్రాంతిని బాసి స్థిరబుద్ధులై మంచికలిగినదని యుబ్బిపోరు, హాని, చెడుగు కలిగెనని దుఃఖింపరు. కర్తవ్యములను గర్తవ్యములుగా మానకపొనరింతురు.

బాహ్యములగు సుఖములనాశింపక యంతఃకరణమునందే సుఖము ననుభవించుచు తనలోదానే యామోదమునొందు, నంతఃప్రకాశమునొందిన కర్మయోగి, భక్తుడు బ్రహ్మస్వరూపుడగును. అతనికే బ్రహ్మ నిర్వాణము, బ్రహ్మము నంగలియుట, యనమోక్షము సంప్రాప్తమగును. ఎవరు బాహ్యవిషయముల వదలి భ్రూమధ్యమునందు దృష్టినిలిపి ప్రాణవాయువును, నపానవాయువును నాసికాభ్యంతరమునందు సంచరించు లాగున సమముచేసి, యింద్రియములను, మనసును, బుద్ధిని నియమించికొని ఆదుపున నుంచికొని మననశీలుర్వై మెక్షమునందాసక్తికలవారై, కోరికలు, భయము, క్రోధము విడిచిన వారైయుందురో వారు సదాముక్తులేయగుదురు. భగవంతునే యజ్ఞములను, దపములను, ననుభవించువానిగను, సమస్తలోకములకును బ్రభువుగను, సర్వభూతములకును స్నేహితునిగను దెలిసికొని భక్తుఁడు శాంతిని బొందును. కర్మఫలమున పేక్షింపక భగవదర్పితముగఁ జేయవలసిన కర్మలను, జేయునతఁడే భక్తుఁడు; అతఁడే సన్యాసియును, యోగియును. కాని కర్తవ్యములను జేయక కాలుసేతులుముడిచికొని యుండున కర్మణ్యుడు, ఇతరుల కష్టసముపార్జితముంగుడిచి మరియు నాతఁడు సన్యాసియుంగాడు, యోగియును గాఁడు, ఆతఁడు భక్తుఁడునుగాఁడు.

తన్నుఁదనయాత్మను దానేయుద్ధరించికొనవలెను. ఆత్మనాశమొనరించికొనరాదు. స్వాధీనమున నుంచికొనిన మనసే, యాత్మయే బంధువు. స్వాధీనమునలేనిచో నదియేతన శత్రువు. యోగయుక్తిని మనో నిగ్రహముంబొందినవాఁడు, భగవంతునందులగ్నమై మోక్షమే పరమావధిగాఁ గల శాంతిని బొందును. చిత్తవృత్తిని నిరోధించి పరమాత్మునందెల్ల

భూతములను, ఎల్లభూతములందునఁ బరమాత్మను, తనయందెల్ల భూతములఁను బరమాత్మను, వాని యందెల్లం దున్నను గాంచిసమదృష్టినొందిన వానికి భగవంతుడును, భగవంతునకాతఁడును దగ్గరయై యొండొరులంగాంచుచునే యుందురు. భగవంతు నందే మనసుంచి, భగవంతునే పూజించుచు, భగవంతునే నమస్కరించుచు, నాప్రభునియందేయాసక్తుఁడగు భక్తుఁడు, భక్తురాలు పరమానందస్వరూపుఁడను భక్తుఁడు, భక్తురాలు, పరమానంద స్వరూపుఁడగు భగవంతునే పొందుదురు.

భగవంతుఁడవ్యయుఁడు, నిరాకారుఁడు, నిర్వికారుడు నిత్యుడును నిర్వి కల్పుఁడును. అవ్యక్తుఁడును నప్రేమేయుఁడు నగు నావాసుదేవుఁడు నామరహితుఁడు జ్ఞానులగు కొందఱా నిర్గుణునే నిరాకారునే నిశ్చల భక్తినెంచి సేవింతురు. వారేనిర్గుణోపాసకులు. మఱికొందరు రామకృష్ణాది నామముల, సుందరరూపమును మదినూహించి యుంచికొని భజింతురు. వారుసగుణోపాసకులు. భక్తులు సగుణోపాసకులైనను నిర్గుణోపాసకులై నను భజియించి సేవించున దొక్కనినే; పొందునదియు నాపరంధామునే, పరమా నందమునే. మార్గములువేరైన వారిని వేరుగా హెచ్చుతగ్గులుగా నెన్నంబనిలేదు. భగవదారాధన మేరీతిగఁజేసినను హృదయపవిత్రత, సత్యనిష్ఠ, సర్వసమభావము, సేవాభావము కావలయును అవియే భక్తికిదేవునారాధనకు జిహ్నాములు. అట్టిపరమపూజ్య పవిత్రలక్షణములుగల భక్తవరులు భగవంతునకే ప్రియమైన వారగుచుండ మానవులకెల్లరకు సమాదరణీయులు, ప్రేమపాత్రులు ననివేరె చెప్పనేల?

ఈర్ష్యాద్వేషములు మొదలగు వాని విడిచి యెవ్వఁడచలుడైయుండునో యట్టి శాంత చిత్తుఁడే భక్తవరుఁడే భగవంతునకుం గూర్చు నిష్టుఁడగు భక్తవరుఁడు. భక్తుఁడు నిస్పృహుఁడును. బాహ్యాభ్యంతరముల శుచియును, సర్వసమర్థుండును, సముడును, పక్షపాతములేనివాఁడును, సమదర్శియును, దుఃఖాతీతుఁడును, త్రికరణములనగు కర్మలయందుఁ గర్తృతాహంకారమును బాసియుండు వాఁడును, వానిశక్తి వంచనలేక పవిత్రముగఁజేయువాఁడునునై భగవంతుని మనసును చూరఁగొని వానికిష్టుఁడగును.

అమానిత్వము, దంభాహంకారములు లేకుండుట, అక్షోభము, అహింస, ఎవ్వరియెడను ద్రోహముతలంపమి, చేయమి; ఓరిమి, ఆర్జవము (ఋజువర్తనము) ఆచార్యోపాసనము, శౌచము, స్థైర్యము, ఆత్మనిగ్రహము, విషయములందున వైరాగ్యము, చావుపుట్టువుల, వ్యాధులగల దుఃఖదోషములెఱింగి యవి యంటక యుండుట, అనవానిచే వెతనందకుండుట, అనాసక్తి, సత్యము, పుత్రదారగృహాదుల మమత్వము లేకుండుట. అనవారియెడలం జేయవలసిన కర్తవ్యముల మానుట కాదు నిర్వకారముగ పవిత్రముగ భగవత్సేవఁ జేయుటయె. నిష్టానిష్ట ప్రాప్తుల సమచిత్తమునను౦డుట,

పరమేశ్వరునందు సర్వాత్మ దృష్టిచే నేకాంత భక్తిని గలిగియుండుట, శాంతిమయమును నీరవమును నగునే కాంతస్థానమునను నికియు బ్రాకృత జనులయెడల బ్రేమయు, మోక్షాసక్తియును నీగుణ సముదాయమే జ్ఞానము. భక్తుడీ దైవగుణములం గలిగియుండును. ఆతనికంటె జ్ఞాని వేరొకడులేడు. ఆతడు దైవాంశసంభూతుడు. అతడు సర్వభూతములందున సమానమున వ్యాపించిన సర్వేశ్వరుని గ్రహించును. సర్వభూతములునశించినను సర్వాత్ముడఖిలేశుడు నశింపడని యెఱింగియా ప్రభుని బొందును. సత్వరజస్తమముల నతిక్రమించి జ్ఞానియగు భక్తుడు ప్రళయకాలమునను నశింపడు. సృష్టి కాలమున జననమందడు. అనగా జావుపుట్టువులు లేనివాడై మోక్షసంప్రాప్తి నొంది బ్రహ్మానందరూపుడై యుండును.

బ్రహ్మముపరుడు, నపరుడునని ద్వివిధంబులగు. అందున, నపరుడు క్షరుడు,నక్షరుడునని మఱియు రెండుతెఱంగులగును. లోకములబ్రకృతింగల, నశ్వరములగు నెల్లభూతములును క్షరుడనంబడును. కూటస్థుడు అనగా నాభూతము లన్నిట సమముగ వ్యాపించియవ్యక్తుడై యనశ్వరుడగు నాతడే, యాత్మస్వరూపుడగు నాతడే యక్షరుడు. వీరిద్దరికంటెను బరుడెయుత్తముడై యొప్పు నాతడు పరుడు, పరాత్పరుడు, ఆతడవ్యయుడు. ఆపరుడే, పరమాత్మయే, ఈశ్వరుడేయెల్ల లోకముల వ్యాపించి పోషించుచున్నాడు, అన్నింట నుండి శాసించుచున్నాడు.

మోహదూరుడై యాపురుషోత్తము పరమాత్ము నెఱింగి భజించువాడే సర్వజ్ఞుడు ఆతడే భక్తుడు; కృతకృత్యుడై తరించువాడు. సమాధి యోగంబున నాతడే శ్రీవేంకటాధీశుని భగవానుని భజించి సాయుజ్య మందగలవాడు. అట్టిసదాచార సంయుతులగు భక్తులకే యాబ్రహ్ము వైకుంఠధాముడు సుగమ్యుడు.

పద్మావతికోర్కిరాణికిందెలియుట - వకుళమాలికా సందేశము

అమ్మా! ఆపరంధామునందే నామనసులగ్నమై యున్నది. ఆశ్రీహరింబొందనే నామనసిచ్చించుచున్నది. ఆయంబుజాక్షునందే నాప్రేమ. ఆవిష్ణునింగాక నాచిత్తము మఱియన్యుంజేరబోదు. ఆగోవిందు శ్రీనివాసునే నేనేవేళ స్మరించుచుందును. ఆశ్యామలాంగునచ్యుతు భగవంతుననవరతము పాడుదును భజింతును. ఓతల్లీ ఆతడనాజీవము, నాబ్రతుకు, నన్నేరీతినేని వానింజేర్పనేయుపాయము, జతనము నొనరింపుడు. అని జననికి దీనముగబలికి యాపద్మానన పద్మాసన మఱిపలుకక మౌనమూనియుండెను. అదివిన్న కన్నతల్లి ధరణీదేవి. యాదేవుడెట్టుల బ్రసన్నుడగునా? తనముద్దుల పట్టినెట్టుల జేపట్టునా? యనిచింతింప సాగెను.

ఇంతలోనన యావద్మావతీ ప్రాణసఖులు నగస్త్యేశ్వరంబూజింపనేగినవారు, వకుళమాలికను వెంటనిడికొని బ్రాహ్మణవరులతో నగరునకుఁ జనుదెంచిరి. అటుకువచ్చిన విప్రవరులెల్లరు బాగుగ నాదర సన్మానముల గంధపుష్పాక్షతల నర్చనల, పరితృప్తిగ భోజనాదికముల, వివిధ వస్త్రాభూషణముల నమూల్య దక్షిణలఁ దనివి నందింపఁబడిరి. వారును రాకుమారికిఁ దన్మాతకు నభీష్టములెల్ల నేకొఅంతయు లేక నెఅవేర నాశీర్వదించి ఘనమగు వీడ్కోలు నంది తమతమ నెలవులకుంబోయిరి. పూజలు సేసియాలయము నుండి వచ్చిన తనకుమరితయనుంగు సంగడికత్తెలంగాంచి వారివెంటనున్న వకుళ మాలికంగూర్చి రాణియిట్లనియడిగెను.

ఓ బిడ్డలారా! మీవెంటవచ్చిన యీయమయెవరు? ఎక్కడ నుండియెందులకై వచ్చియున్నది? ఈ పూజ్యారాలింగూర్చి యెఱుంగంగోరుచున్నాను. అనియడిగినంత ఆ యువతు లిట్లనిరి. ఓదేవీ! ఈదివ్యాంగన, మహాభాగ మీకొఱకునై యేవచ్చి యున్నది. ఈయమ మమ్మట నాలయమున శివదేవు సమక్షమునఁగలిసినది మాయడిగి నంత ధరిత్రీ దేవింజూడఁ బోవుచున్నాననియు, నంతఃపురమున నాదేవినిగలిసి మాటాడనగునా? యనియునడిగెను. మేమును నీయమతో మేమంతఃపురమునకు పోవువారము. మీవెంటనేరమ్మ్మ. మేమందలివారలమే. అంటిమి, కాననంతట నీపై దలిమీవెంటనిటకు వచ్చినది. ఆమెవచ్చిన పనియేమో, ఆమెయెవ్వరో మీరే యామె నడుగఁదగునని యూరకొనిరి. అదివిన్నయాదేవి వకుళమాలికంగని యోదేవీ! మీరెవ్వరు? నాకడనేమి పనికై యరుగుదెంచితిరి? సెలవిండు తలతో నొనరింపంగలను. అనెను.

నేనువేంకటాద్రినుండి వచ్చిన దానను. నాపేరు వకుళమాలిక. మాస్వామి నారాయణదేవుఁ డా తిరుమలనెయుండును. ఒకదినమున మాప్రభువు మనోజవంబగు నంచయట్లు తెల్లనగు హయరాజమునెక్కివేటకై పరిసరారణ్య భూములకుందరలిపోయెను. ఈవసంతాగమనమున ఫలపుష్ప కిసలయభరితములైన వృక్షలతాకుంజములచే మనోహరములగు వనముల, సింహశరభ శార్దూలములను గవయఋక్షములను, రురుమృగముల, లేళ్లగుంపుల, నింకను బలుతెఅంగుల మృగంబులంగనుచు శుకపికశారికాదుల పలుకులకులుకుచుఁ బోవుచోనొక యెడఁగరేణుకా సమితిచే నావృతయై మదజలధారల నొప్పునొకమదగజ రాజముంగని యానందించెను.

ఓం శ్రీ చంద్రలావణ్యదాయినే శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ నారాయణవగేశాయ శ్రీ వేంకటేశాయ నమః

తృతీయాధ్యాయము

దేవునితో కన్యకా వివాహ నిశ్చయము

ఆవనము నావనముం దిరిగి యావేలుపులవేలుపారణీ నదీతీరముంజేరెను. అటనశ్వరాజముందిగి చల్లనిపిల్ల తెమ్మెరెల నలసటన పనయించి కొనుచు విహరించుచో నదీతరంగ సీకరబిందువుల బరువై పూలతావులనొప్పి పిల్ల తెమ్మెరలు వచ్చితన్ను సేవింపఁబూలరాల్చి తరువరములు తన్నారాధింప నందందు దిరుగుచు నారమావల్లభుఁడు గజరాజారాధితుఁడై కనికరించి యట నొక తరువరచ్ఛాయను మేఘమాలిక యందలి శతహ్రదల యట్ల సుందర సువేషోల్లసితలఁ గన్నియల వారినడుమ నతిమనోహర నిందిరారమణి యట్టిదాని, బుత్తడి బొమ్మయన నొప్పు నొక యెుప్పులకుప్పం గాంచెను. కాంచిన యాతఁడా బిత్తరియందహత్తిన చిత్తముకలవాఁడాయెను.

ఆజేజేయాయలరు బోడిం బెండిలియాడు నభిలాషను దోడనున్నవారి నీమె యెవ్వరితనయ యనియడిగి పవిత్రచరిత్రుఁ డాకాశరాజ తనయ యని యెటింగెను. అప్పుడెయాతఁడు తనహయరాజమధిరోహించి తన పవిత్రాలయమునకు దయచేసెను. అటస్వామి పుష్కరిణీతటమునఁ దన దివ్యాలయముంజేరి నన్నుంబిలువనంపి యిట్లని యాదేశించెను. ఓవకుళమాలికా! ఇప్పుడే వియద్రాజపురమునకుంబొమ్మ. రాజాంతఃపురము సొచ్చిధరణీ దేవితోడి మహారాజుందర్శించి కుశలమునడుగుము. నాకై వారి తనయను రుచిరాంగిని కమలాలయను బద్మావతిని యాచింపుము. రాజదంపతుల యభిమతమునెటింగిరమ్మ. సుందరీ! తొందరగఁ బోయిరమ్మ. నా యీశ్వరేశ్వరు ననుమతిని మిగృహమునకేగుదెంచిన దానను. ఓదేవీ! మంత్రివరుల తోడిరాజచంద్రుని యెుక్కయు, గన్యకామణి యెుక్కయు నభిమతముల నెఱుంగుడు మీయిచ్చంజెప్పి వేగమున నన్నంపుడు అనెను.

వకుళమాలిక యొక్క యాపలుకు లెల్ల నాలించిన రాణి ధరణీదేవి మోదసంభరితురాలాయెను. అప్పుడే మంత్రివరులతోనున్న రాజాను బిలువనంపి వచ్చిన వారితో నాయుదంతమంతయు వినిపించెను. అదివిన్న రాజాను బ్రమోదభరితుఁడై మంత్రులకుఁ బరోహితులకు నిట్లని చెప్పసాగెను. పూజ్యులారా! నాబిడ్డపరమ పావన; కమలాలయ, అయోనిజ, దివ్యసుందరి పద్మావతిని పృద్వీసంభవను దేవదేవుడు భగవంతుఁడు వేంకటాద్రీశుఁడు పెండ్లాడఁ గోరియున్నాఁడు. నేడునామనోరథము నిక్కముగ సఫలమాయెను. ఇందు మీయందటి యభిప్రాయమేమియో చెప్పఁగోరెదను. అన్న

యూరాజుపలుకులు విన్న వారానందకందళిత హృదయులైయిట్లనిరి. ఓరాజవరా! ఈపెండ్లిచే నీవును నీ వంశమునె కాదు మేమును మావంశములును దరించును సర్వోన్నతములగును. ఎనలేనినీ సుందరి సుకుమారినీకుమారి క్షీరసాగర కన్యతో సిరిచెలువతోఁగలసి మెలసి వర్తింపంగలదు. శార్ఙధనుర్ధారికి బరమాత్మున కాదేవదేవున కు। గుమారినిచ్చుటయే మాయభిమతము. ఇది వసంతము. కార్యానుకూలము. శుభస్యశీఘ్రము కదా. దేవగురునిప్పుడె పిలిపించి వివాహముహూర్తము నిర్ణయించునది. అనవారి విన్నరాజునపుడే దేవదేవునకు శ్రీనివాసునకుఁ దనపుత్రి బద్మావతినిచ్చి పెండ్లిచేయ సంకల్పించి తదర్థమై పరామర్శింప దేవలోకముననుండి ధిషణుని సాదరమునఁ బిలిపించి వధూవరులకు వివాహయోగ్యమగు శుభలగ్నమును నిర్ణయింపంగోరెను.

దేవగురుడు బృహస్పతిరాక - శుకమునివరురాక

రాజవరుఁడపుడె తనకుమారరత్నమును వసుదాతను నమరావతికింబంపెను. చంద్రాంశ సంభూతుండగు నాతండును వాయు వేగమనోవేగములఁ దొందర తొందరగఁ బోయి గురునిసందర్శించి వందనములాచరించి యట ధిషణుచేనాదర సత్కారములంది సుఖాసనోపవిష్టుండై, తనరాకకుంగారణమును, దనపితృదేవుని కోర్కియుంజెప్పి పురమునకురాగోరెను. గురుఁడును నెంతయు హర్షపులకితుఁడై మఘవునకుంజెప్పి తక్షణమె యూరాకుమారునితో బయల్వెడలి భూమికిందిగివచ్చి యూకాశరాజ నగరముం జేరెను. వచ్చిన వాచస్పతికి రాజవరుడు ప్రత్యుత్థానాది సత్కారముల స్వాగత మొనర్చివందన మొనర్చి యర్ఘ్యపాద్యములిచ్చి పూజించి యున్నతాసనమున నుపవిష్టుం జేసెను. పిదపరాజు గురువరులతో నిట్లనెను.

ఓగురువరా! నాచేసినపూర్వ పుణ్యఫలముననే పద్మావతి నాకుంగుమార్తెయైనది. మీ శుభానుమతమున నాతనయను వేంకటాధీశునకుం, గృష్ణునకు నిచ్చి వివాహమొనర్ప నభిలషించుచున్నాను. ఆశ్రీనివాసదేవునుండి సందేశముంగొని యొక పవిత్రాంగనవచ్చి యున్నది.అనవిని సురాచార్యుఁడిట్లనియెను. ఓరాజా! సుఫలసంభరితమగు మహావృక్షము నాశ్రయించి పలుజీవరాసులు జీవించుచున్నవి. అట్లే పుణ్యభాగుడవగు నిన్నాశ్రయించి, దీనికైయే మేమున్నారము. కాని నేనప్పుడప్పుడె దివినుండి యీభువికిందిగి వచ్చుచున్నవాఁడను. కావున నాకావేంకటనగాధి నాధు పరిచయమంతగాలేదు. శుకమునివరుఁడన్ననో, యెల్లపుడా దేవునాశ్రయమున నివసించుచున్నవాఁడు ఆతఁడే యూశార్ఙధరు శ్రీనివానదేవుంగూర్చి బాగుగనెఱింగినవాఁడు. వృత్తాంతమెల్ల

వ్యాసపుత్రునకు శుకదేవునకుం దెలియఁజెప్పుము. ఆతని నిపుడె యిటకు రప్పింపుము. ఆమునివరుం డిటకు నుత్తరపుదెసను నేబదికోసులరూరమున నిజాశ్రమమున నివసించును. అనినంత నృపవరుఁడు తనసోదరు తొండమాను నామునివరు దేవ నుద్బోధించి పంపెను. ఆతఁడును వాయువేగములగు నశ్వరాజములంబూన్చిన యరదమునెక్కిపోయి ధ్యానయోగము నుండి యప్పుడె లేచిన యాతాపసివరునకు మ్రొక్కియిట్లనెను. ఓ ఋషివరా! మాయన్నయాకాశ రాజవరుడు తమతోఁజెప్పుమని నన్నంపిన విషయమాలింపుఁడు. కుమారీరత్నము పద్మావతీ వివాహము శ్రీగిరివాసు శ్రీనివాసునితో నొనర్ప సంకల్పింపంబడెను. దానికై సువిచారమునుసల్ప దేవగురులు రప్పింపబడిరి. అందులకైయే మిమ్ములం గొనిరమ్మని నన్నుంబంపిరి. మీయనుమతిన యావివాహము, సుసంపన్నముకాఁగలదు. అన విన్న యాతపోధన తల్లజుఁడు కొంతదనుక యానందమునఁదన్నుందామఱచెను. కొంతవడికి దనలోనికిఁదావచ్చిన యాతఁడల్లన నిట్లనెను.

లోకపవిత్రకరునకు, లోకోద్ధరునకు, దేవదేవునకు శ్రీనివాసునకే కన్యాదానముం జేయనున్న మీయన్న యాకాశభూవరునకు నాదేవుననుగ్రహమున దినదినము నభ్యుదయ మగుంగావుతమని పల్కుచులేచిపోయి పద్మతీర్థమున స్నానమొనర్చి మధ్యాహ్న సంధ్య, నెఱవెర్చెను. మడుగులంగట్టి కుశనిర్మితము శిరస్త్రాణముందాల్చి తులసి పూసల మాలమెడను, జేతులఁబూని మృగచర్మమున నొడలు కప్పుకొనెను. పుడమిపతియనుగుం దోబుట్టువు తొండమానుఁడు కొనివచ్చిన యరదమునెక్కి బయలుదేరెను. వచ్చుచున్న మునిసత్తమునకు శుకదేవునకు గురునితో బలములతోఁ గుశపుష్పాక్షతలు తోడి పూజాద్రవ్యములతో రాజస్వాగతమొనరింప వచ్చెను. వచ్చిన రాజు మునివరునకు సాష్టాంగదండ ప్రణామమొనరించి యర్ఘ్యపాద్యముల నర్చించి యేన్గుపైనెక్కించి పురమేగుచు రాజభవనమునకుంగొని వచ్చి యుచితోన్నతాసనో పవిష్టంగాఁ బొనర్చి యిట్లనిపలికెను. ఓ మునిదేవా! మీయొక్కయుగురువరుల యొక్కయు ననుమోదముం గొని నాకుమరితను బద్మావతిని వేంకటగిరివాసునకు శ్రీనివాసునకు సాలంకృత కన్యాదాన మొసంగి కళ్యాణమొనరింపనిశ్చయించితిని. మీయుభయులకివే నా నమోవాకములు. కర్తవ్యముంబోధించి నన్నుంగృతార్థుంజేయుఁడని యూరకుండెను. అదియాలించిన శుకముని సత్తముం డిట్టులనియెను.

ఓనృపశిరోమణీ, ధన్యులము, ధన్యులము. ఓయుదారవిచారా! ఎంతయు యుక్తములగు పలుకులు పలికితివి. పురుషార్థసాధనమైనవాఁడు, ఫలదుడు, నెల్లలోకపాలన కర్తయునగు శ్రీనివానునకు వేంకటేశునకుఁ గన్యాదానమొనర్ప నంకల్పించితివి. నీయీసంకల్పమున నీకులము పవిత్రమైనది. పితరులెల్లందరించిరి.వెనుకముందాడకుము.

ఈపవిత్రోదారకార్యమున సందియమెందులకు? తొలిజామున నీవేదియో మహత్పుణ్య మొనర్చితివి. సాధుసజ్జనులకు సద్గతియైనవాఁడు, లోకారాధ్యుడు, లోకాధారుడు శ్రీహరి కమలనాభుఁడు నీకల్లుడు కానున్నాడు. ఇంత కంటెనుగావలసినదేమి? నిన్నుమించిన యదృష్టవంతుడేడునులేడు. "శుభస్యశీఘ్రం" ఆలసింపకుము. నీసావాసమున మేమును ధన్యులమైతిమి. ఆశలవీడి భోగములంబాసి కందమూల ఫలాదులే యశనముగఁ దరుమూల స్థితులమై యాదేవునకై తపించు మేమును నాదేవుదర్శింపఁజాలకున్నాము. నీసత్సంగతిచే మేమిక లక్ష్మీయుతు నాదేవదేవుఁ బరమేశుం గండ్లారంగాంచఁగలము. ఎల్లవేళల జన్మజన్మల నీశుభసంగతి మాకుంజేకురును గాత! మనుచు నామునితల్లజుఁడు తన్మయత నట్టే యూరకుండెను.

పద్మావతీ వేంకటేశుల కళ్యాణ ముహూర్తము

ఓగురువరా! మునివరా! వందనశతమ్ములు నేనెంతయుధన్యుఁడను. అత్రి గోత్రోద్భవయగు నీకన్యాజన్మనక్షత్రము మృగశీర్షయని యెఱుక. దేవదేవుని నక్షత్రము శ్రవణమని యోగిపుంగవుల యోచన. ఆదేవదేవు వసిష్ట గోత్రోద్భవుఁడందురు. అంతయు నెఱింగినమీకిది నేవేరె చెప్పవలయునే? తారాబలచంద్ర బలములు బాగుగ శోధించి శుభముహూర్తమునుంపఁగోరెదనని యాకాశరాజు పలుక దేవగురుండాలించి, చింతించి యిట్లనెను. రాజా! వీరల వివాహమునకెంతయు నుత్తరఫల్గునీయుక్త శుభలగ్నము తగియున్నది. అయ్యదిసుఖసమృద్ధికరము. నాడీకూట సూత్రకూటము లత్యంత యుక్తములైయున్నది. యోనికూటము ననుకూలమైయొప్పుచున్నది. గ్రహములెల్లను శుభదృష్టి నలరారుచున్నవి. ఇయ్యదిభగవచ్చింతనా పరులగు దైవజ్ఞుల నిర్ణయము. కావున వచ్చువైశాఖమాసమున నుత్తరఫల్గునీ నక్షత్రమున వీరి వివాహము విధి పూర్వకముగ సుసంపన్నముగావలెను. ఇట్లని గురువరుడు సుముహూర్తము నుంచెను. అటు పిమ్మట గురునానతి మంత్రి పురోహితుల, బంధుమిత్రుల సామంతులఁబరిజనుల నెల్లరరావించి కొలువుదీరి వారల నిండుననుమోదమున శ్రీవేంకటేశ దేవునకుఁదన కూతునిచ్చి పెండ్లి చేయ సంకల్పించి విప్రవరులచేఁ బుణ్యాహవాచనముచేయించి విఘ్ననాథు పూజలం జరిపించి సదక్షిణ తాంబూలదానముల, సత్కారముల నెల్లర సంతృప్తులంజేసిపంపెను. పిమ్మటఁ దదనంతర కర్తవ్యముందెలుపుండన గురుదేవుండు దేవుని పేరశుభలగ్న పత్రికం బంపవలెనని చెప్ప రాజు గురు ననుమతమున లగ్నపత్రిక నిట్లుగ వ్రాసెను.

ఓం శ్రీ వామదేవప్రియాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ నీలమేఘనిభాయ శ్రీ వేంకటేశాయ నమః

కన్యాదాత వ్రాసిన శుభలగ్నపత్రిక

ఓం తత్సత్

శుభమస్తు

స్వస్తిశ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండును, నిత్యుండును, నిరవద్యుండును, అప్రాకృతుండును, అద్వితీయుండును, సచ్చిదానంద స్వరూపుండును, స్వతంత్రుండును, భక్తిప్రియుండును, భక్త్యైకవేద్యుండును, శార్ఙ్గకోదండధరుండును, వేదాంతవేద్యుండును, అనంతగుణ గణుండును, వగు శ్రీవేంకటనగనివాసునకు శ్రీనివాసునకు, శ్రీకృష్ణునకు, విష్ణుదేవునకుమీకును వాకును గల్గిన బంధుత్వ కారణమున, మీపాదపద్మ సందర్శన కుతూహలుండను ఆకాశరాజను నేజేయు నాశీర్వాదములతో వ్రాయు శుభలేఖార్థములు.

ఓ యుమాధవ సంసేవిత పాదపద్మా! రమాధవా! భవదీయకరుణారస వృష్టి సంసేచనమున నిటువారాయణపురమున బంధుమిత్రులతో(బరివారముతో మేమెల్లరము నెంతయు సుఖమున్నవారము. అటమీయెల్లరికుశలముందలంచి ముదమందుచు మన్నారము.

మదీయపుత్రికారత్నమును బద్మావతీ కన్యను మీకు ధర్మపత్నిగా నర్థాంగిగా నర్పింపవలసించి సంకల్పించి మేమిచైత్ర శుద్ధత్రయోదశిని నీశుభలేఖను వ్రాయు చున్నారము.

ఓగోవిందా,ముకుందా! విద్యుక్తమగు నీవివాహమును మీరంగీకరింతురుగాక. గరువరులును, శుకదేవులును వాహృదయమునెల్ల నామూలాగ్రమెఱుంగుదురు. ఓనర్వాంతర్యామీ హృదయాంతర్వానీ! నాడెందము మీరెఱుంగనిదికాదు.

వ్యక్తిశ్రీ వీతత్సుభవంవత్సర వైశాఖశుద్ధ దశమీ శుభవాసరమున నుత్తరఫల్గునీ శుభనక్షత్రయుక్త శుభలగ్నమున మీకళ్యాణముంజరుపఁ బూజ్యులగు దైవజ్ఞులును బెద్దలును నిర్ణయించివారు. కావున వీతత్సుభముహూర్తమునకు మీరును, బంధుమిత్రపరివారముతో వేతెంచి హృదయపూర్వకముగ మేమిచ్చు కన్యాదానమును గ్రహించి, మదీయ కన్యాపాణిగ్రహణంబొనర్చి కళ్యాణమహోత్సవమును మహోత్సాహమున సుసంపన్న మొనర్చి సబంధుమిత్ర పరివారముగ మమ్ముల నెల్లరం గృతార్థులంజేసి యుద్ధరింపం గోరుచున్నారము.

పుండరీకనయన! పురుషోత్తమా! హరే!
కేశవా! మురారి! వాసుదేవ
భవ్యగుణ సముద్ర పాలింపు మబ్జాక్ష!
దీవనలొసంగి యుండి దేవదేవ!

ఇదియ మా వ్రాయుశుభలేఖ

భవదీయ
ఆకాశరాజు

ఇట్లీశుభపత్రికను లిఖించి యాన్నపాలుడు పద్మావతీకుమారికి నెంతయు నిష్టుఁడును, బూజ్యుఁడు నగుశుకయోగివర్యుని జగదీశుసన్నిధికిఁ దగు మర్యాదలతో, ప్రభునాహ్వానింపఁదగు పెద్దలందోడుగ నిచ్చిపంపెను. తానును బుత్రుఁడును, బంధుమిత్రులతో నామునివెంటనంటి యొక కోశముదూరము సాగనంపఁ బోయివెంటనున్నవారి నటనిలిపి తాను శుకమునివరుఁతోఁ యిట్లనెను.

మునివరా!యెట్లేని యాదేవునొప్పించి నాకన్యతో వివాహమునకు సమ్మతింపం జేయుము. ఎంతేని కోరిన దానికిన్మించి వరకట్నమును, కానుకలను, నీయగలను. నేనేమియు వెనుదీయను. అనిపలికి వారిని సాగనంపి తానును వెను దిరిగి వచ్చి తనవారిం జేరి వారితో బురముంబ్రవేశించెను.

అప్పుడ నృపాలుఁడంతిపురమునకుంబోయి వకుళమాలికామ తల్లింగాంచి యిట్లనెను. ఓ సువ్రతీ! నీవిపుడె, దేవునాలయమునకుం దయచేయుము. దేవుని కళ్యాణము వైశాఖమాసమున సుసంపన్నము కాఁగలదు. వైవాహికయోగ్యములగు సాధన సంపత్తులనెల్ల సమకూర్చికొని పరివారముతో నాటికిందరలిరావలసినదిగా నాకోర్కియని దేవునితో వచింపుమని ముహూర్త పత్రిక నిచ్చిపంపెను. రాజదంపతులయుఁ బద్మావతి యొక్కయు సాదరసత్కారములతోవీడ్కొలునంది వకుళమాలికయు వేంకటాచలమున కుం దన హయరాజమునెక్కి వెడలి పోయెను. పోయినయామె మునివరునితోఁ జేరి పయనించెను.

వారు వెడలిన పిమ్మట నాధిషణుని రాజపూజించి యాదర సత్కారములొనరించి వీడ్కొలిపెను. ఆ గురుని వెంటఁ దనకుమారునప్పుడ దేవేంద్రాదులను పెండ్లికి నాహ్వానించికొని తీరఁబంపెను. అటుపిమ్మట విశ్వకర్మయు నటకు రావింపఁబడెను. కళ్యాణ మంటపమును తరలి పెండ్లివారికి బంధుమిత్రులకుఁదగు వసతులుతో గృహములతోడి కళ్యాణ నగరమును ద్వరలో నిర్మింపఁజేయ గోరబడెను. రాజా కోరిక మేరకుఁదగు కాలముననే సర్వాంగ సుందర ములునగు గృహములతో సుందరవీధి కలతో నుపవనోద్యానములతో గళ్యాణ నగరము నిర్మితమాయెను. ఇంద్రుడు పూలజల్లుల నగరమంతయుఁదావులనిండించి రాజమార్గములు సుమృదులము లొనరించి యైశ్వర్యవంతము లొనర్చెను. పురమున గంధర్వుల పాటలు నచ్చరలేమల యాటలు వేడుకలు కూర్చుండెను. కుబేరుననుమతంబున గృహములన్నియు నవనిధులతోనిండి విరాజిల్లెను. యముఁడాపురముననే కాదు భూమి నంతట జనముల రోగాది భాదలులేని వారినిగా జేసెను. వరుణుండు నాణి ముత్తెముల జాలరులతోఁబురమెల్ల నలంకరించెను.

ఇట్టెల్ల దేవతలాకళ్యాణ నగరమును సర్వసమృద్ధమును, సౌఖ్యవంతము నొనర్చి వృషాచలమునకు నేగిరి.

ఇకనటఁగలుగఁబోవు దేవు సందర్శనమునకుఁదమియు నానందము క్షణక్షణము నుప్పొంగుచుండ నడచిన దారియు, ఁగడచిన కాలమును నెఱుంగకయే దినకరుఁడు గగనతల మధ్యముంజేరుసరికి మునితల్లజుడును, దోడివారును, వకుళ మాలికయు వేంకటాచలమును జేరి, దేవుమందిరాంతర్భాగమునకుంబోయిరి.

ఈలోఁ దడవగుటయు మాతృమూర్తి వకుళమాలికయింతదనుక రాకుంటయుం దలంచి శ్రీనివాసదేవుఁడు విచారించుచుండెను. అంతలోననే పరాశరాత్మజుం డెదురఁ దోచెను, తలఁజేతులు చేర్చి మొగిడ్చి వందనమొనర్చుచు నిలిచెను. వచ్చిన మునివరు నుత్సాహ వదనుంగాంచి పుండరీక దళాక్షుఁడు ప్రమోద పులకిత తనుడై యాసనమున నుండి లేచి నాలుగడుగులెదుఱు వైచి రాజు కడనుండియే వచ్చెనని తెలిసి యాదరాభిమానముల నిట్లనియెను. ఓ విప్రవరా! ఋషివరా! నాదగుకార్యము పండా, కాయా ? యన్న నది యాలించినతాపసియు, నోదయాసముద్రుఁడా మీకార్యమెల్లవిధముల నెంతయుఁబండేయగును. అందున సందియమేముండును? అని దండప్రణామం బాచరించినంతన యాశుభవాక్కులనాలించిన ప్రభుండు శుకదేవునట్టి గ్రుచ్చి యెత్తి కౌగలించికొని హర్షపులకిత గాత్రు భక్తి వివశుఁదాపసి ప్రతాండుంగాంచి ప్రసన్నుండై యిట్లనియెను. ఆనాడు మదర్థ మై సామీరి యాంజనేయుఁడు సముద్రముందాటి జనకజా శుభవార్తంగొని వచ్చి నాకెంతయు ముదమ్మొంగూర్చెను. నేడు నీవాతని యట్ల శుభవార్తంగొని వచ్చినాకుంబ్రమోదముంగూర్చుచున్నావు. మీరిద్దరు నాకెంతయుఁ గూర్చువారు. మీకు మించి నాకుం బ్రియులు లేరన నతిశయోక్తికాదు. అనియూరకున్న మునివరుఁడు సమ్మోదమతిశయింప దానుకొని వచ్చిన రాజవరుఁడిచ్చిన లగ్నపత్రికను నమస్కృతులతో ప్రభుని కరములనిడి "దేవదేవా! యిది యాకాశరాజు వ్రాసియిచ్చిన శుభలేఖ, దీనింగొనదగును" అనినంత నాపరంధాముడద్దాని సాదరమున నందికొని, కనులకద్దికొని, సిరమున నిడికొని, చేఁబట్టి, యాపత్రికం జదివి ప్రసన్నచిత్తముననిలిచి "మునివరా ! రాజవరుఁడు భార్యా పుత్రులతోఁబరివారముతో గుశలమే కదా? రాజ్యమున బ్రజలును నేయీతి బాధలు లేక సుఖమున్నారుగదా ? అనినంతనాశుకమువి వరుండు ఓ సర్వాత్మా మీకునేఁజెప్పవలసిన దేమున్నది? మీయనుగ్రహమున నంతయుం గుశలమే. ఆకాశరాజ ప్రియతనూజ పద్మావతి, ప్రభూ ఆ కన్నియమిమ్మే పెండ్లియాడం గోరుచున్నది. నృపచంద్రుడును మిమ్మునట్లని గోరియున్నాడు మీరుకోరిన వరకట్నములు, లాంచనములు నేమేని మీకర్పింప సంసిద్ధుఁడనని పలికి యున్నాడు.

అననది విన్న శ్రీనివాస ప్రభువరుఁడు మునివరుంగాంచి యల్లన నిట్లనెను.

ఓ మునివరా! కన్నియ వరుంగోరుటయుఁబెద్దలయనుమతి. బెండ్లియగుటయు సహజము. తండ్రి కూతునకుం దగు వరుంజూచి వివాహమొనర్పంబూనుటయు సాజమ. కాని వరుడు కాని, వరునకుం గావలసిన పెద్దలు కాని మాకీ కట్నములు, కానుకలు కావలయును నీలాంఛనములు కావలయును, విత్తంబులు మొత్తంబులు కావలయును అని కోరుట ధర్మవిరుద్ధము.

యథాశక్తిగ సాలంకృతమగు కన్యాదానమొనర్పబడుటయు, నట్టి కన్యాపాణి గ్రహణమునే ధర్మము, శాస్త్రసమ్మతము, మానవతా లక్షణము ననదగును. కావున నోమునివరా! నేనా రాజచంద్రుని గోరునదేమియులేదు. మేమా కన్యాపాణి గ్రహణము నంగీకరించితిమి. కావున సాదర సన్మానములఁ గన్యాదానమొనర్చుటయె తగునని యా పృథ్వీవల్లభునకు నివేదింపుడు. అదియవారికిని మాకును గౌరవమును బ్రతిష్టయును నగును అనుచు ఇదో మేమును వియన్నృపాలుపేరవారి హర్షాభివృది కరముగఁ బ్రత్యుత్తరము వ్రాసి యిచ్చుచున్నారము. దానింగొనిపోయి యాప్రభువరున కందఁజేయుదురుగాత యని తానుస్వయముగ నా పురుహూతమిత్రుఁడాకాశరాజు పేర నంగీకారపత్రమును వ్రాసియిచ్చెను. మునియును దానినందికొని యమందానందముం బొందెను.

శ్రీనివాసరచిత శుభాంగీకార పత్రిక

శుభమస్తు

శ్రీమాన్ రాజాధిరాజ పూజ్యులును, మహారాజమకుటులును, మణిరంజిత పాదపద్మములును, గుణగణగరిష్ములును, పరిపాలనా దక్షులును, సుధర్మ తనయులునునగు నాకాశమహీపాలురకు భక్తియుక్త నమోవాకములతో వేంకటాద్రీశుఁడ శ్రీనివాసాఖ్యుఁడ నేఁజేయు శుభవిజ్ఞప్తి.

ఓపూజ్యపాదా! బంధువరా! మీవ్రాసిన యట్లనే వచ్చివైశాఖశుద్ధ దశమీ భృగువాసరమున శుభమహోత్సవమున నేను తమకన్యకారత్నము పద్మావతీదేవి పాణిగ్రహణమొనర్పఁగలవాఁడను. తొల్లి సుధాసాగరుఁడు పుండరీకాక్షునకుం గన్యాదానమొనర్చి మహోజ్వల కీర్తిసంపన్నుఁడైనట్లే నాకొనర్చు నీకన్యాదానమున మీరు మహోన్నత యశోలాభమునంది యానందింతురుగాక. నాడు జనకభూపాలుఁడు

శ్రీరామభద్రునకు భూమిజను సీతాకాంతను సాలంకృత కన్యాదానమొనర్చినటుల, దానినారాఘవులు గ్రహించినటుల మీచేయు సాలంకృత కన్యాదానమును నేఁ బ్రమోద భరిత మానసమున గ్రహింపనున్నాను. దీన నుభయవంశములు పూర్వపూర్వులతోఁ దరింతురుగాత. విశేషించి వ్రాయనేల? మీయనుమతియెట్లట్లయన్నియు సుపంపన్నము కాఁగలవని దానికినేనన్నివిధముల పంసిద్ధుఁడనిని వ్రాయుటకెంతయు సంతపించు చున్నాఁడను.

ఇట్లు

భవదీయ శ్రీనివాసుఁడు

ఇట్లు పరంధాముడు శ్రీనివాసుడు తన శుభాంగీకారమును వ్రాసి యాపత్రిక శుకమునివరునకు నారాయణపురమున కాకాశరాజచంద్రునికడకుఁగొనిపోనిచ్చి యిట్లనెను, ఓమునిచంద్రమా! నాకొకయిల్లు వాకిలిలేదు. నాకుల గోత్రములేమోనాకే తెలియవు. అట్టి నాకారాజవరుఁడు కన్నియనీయ నెట్లునంకల్పించెనో నాకే వింతకొల్పుచున్నది. అదివిన్న శుకయోగీంద్రుడు మోమునఁజిఱునవ్వుదోప నిట్లనియెను. ఓదేవా! యెందులకీ విడంబనలు, మాయానటనలు? ఈవులకెల్లఁదానైనదీ బ్రహ్మాండము. ఇట్టి బ్రహ్మాండములకెల్ల నిల్లయిన యీయనంతమే నీటెంకి. ఈయనంతమునకే యీవనంతము. ఈవులకెల్లనీవతావు, ఈకులగోత్రములన్నియు నెటనుండి వచ్చినవి? ఈ సర్వమునకీవమూలముకదా. ఏకులగోత్రములు లేనివాడవీవ. అన్నియునీవయన్నఁ గాదనఁగలవారెవరు? ఓదేవదేవా! యనంతా! చావువుట్టువులు, వృద్ధిక్షయములు, నాదిమధ్యాంతములు లేనివాఁడవు. అంతకు నాశ్రయమీవ. నీకాశ్రయమేమి? పరమపురుషా! ఈమాయామానుష లీలలుమాని మమ్మనుగ్రహించి తిన్నని తెన్ను నమమ్మం జేర్చికొనుము. అనియేమేమో ప్రార్థనలు పొనరించి దేవు దర్శనలాభంబునె మదిఁదలంచికొనుచు దనియుచుండెను.

అంతటనటు శ్రీనివాసుఁడు అటకుంజేరిన మాతృమూర్తినివకుళమాలికను గని నమస్కరించి, తల్లీ నీరాకయింత తడవగుటకుంగారణమేమి ? యనివినయ వినమిత మస్తకుండై ప్రశ్నించెను. అంత వకుళమాలికయు వినయవినమితయై యిట్లనియెను. ఓయచ్యుతా! ఆదిదేవా! మీయానమేరకు నేనాకాశరాజపురమునకుంబోయి వచ్చితిని. అటనెల్ల కార్యములు మంగళయుతముగ సఫలమాయెను. దేవుని పెండ్లికందటుం బెద్దలెయందురుకదా. అటకునరనారాయణ వనమునుండి యొకయెఱుకత వచ్చి మీ పెండ్లికెంతయు మేలువునాదులువైచెను. పద్మావతీ కన్యయుదాను నీకైయే యుంటిననియు, నీవ తనకుం దగిన వరుఁడ వనియు నొక్కి పలికినది. ఆమెమీయుండె

మనసుంచినది. ఆమెయుఁదనమనోభీష్టము మునివరునకుంజెప్పి పంపెను. అనియెను. శుకముని సురగురుల పల్కులువిని రాణికోర్కియు మన్నించి రాజుపేరోలగమున మీకెకన్నియ నీయ దీక్షాబంధురుఁడాయెను. అచ్చటి కళ్యాణ వార్తలు చెప్పనేయీ పూజ్యుఁడు శుకయోగిపుంగవుఁడున్నాడన, నదియాలించిన యాతొలిజేజే శుకముని పుంగవుం గాంచి, యాదరమున, ఓఋషివరా! ఇంకను మీచెప్పునదేమేనియున్న యానతిండన నాయోగిపుంగవుఁడా దేవునకు వందనమొనర్చియిట్లని చెప్పసాగెను.

దేవదేవా! దివ్య ప్రభావా! దీనరక్షకా! నాచెప్పునదేమున్నది? ఆపృథ్వీతనయ పద్మావతీ కన్యక వినయవినమితోత్త మాంగయైయిట్లని మనవిచేయుచున్నది. రమాధవా! భక్తవరదా! ఆర్తజనావనా! యాకర్ణింపుమయని యామెపలుకుల నిట్లనివచియించెను.

మాధవా! నాప్రార్ధన మంగీకరించి నన్నుంజేపట్టుము. దినదినము మీ నామస్మరణమె యెనర్చుకొనుచున్నదానను. మీదివ్యసుందర విగ్రహమునే మనము ననుంచికొని యర్చించికొనుచున్నదానను. ఓ సిరివల్లభా! మీశుభచిహ్నాముల శంఖచక్రాదుల నాతనువునందెల్లఁదాల్చితనియుచున్నదానను, పంచ సంస్కారధారుల బవిత్రహృదయులఁదమ భక్తజనుల నెల్లపుడు నారాధించియలరుచున్నదానను. ఓమధుసూదనా! శ్రీనివాసా నేచేయు కర్మలన్నియు, మీకొఱకె మీప్రీతికొఱకె. నాపూజలనంగీకరింపుము. నన్ననుగ్రహింపుడు. మాజనకులయనుమతంబుననే యోదేవదేవేశా! నన్నుంగనికరించిగైకొనుడు. ఎల్లవిధముల మీరనాకేడుగడలు నాసర్వస్వము మీరె మిమ్ముకాక యేనన్యమెఱుఁగను. దేవా! ఇయ్యదియ యాకన్నియ మిన్నవినతి. ఆమె మీకై యొసంగినదికొనుడు. అని తమ్మిపూమాల దేవుకరమునందిడి మునివరుఁడూరకుండెను.

దేవుఁడామాల నాదరమునందిపుచ్చికొని మెడనిడికొని శుకయోగి కిట్లనెను. ఓమునివరా! నీవిప్పుడెపోయి యాకన్నెమిన్నతో నాపలుకులుగనిట్లువచింపుము. ఆమెపలుకులు నాకెంతయు ననుమోదములు. దేవవరులతో మునిగణములతో వచ్చియామె పాణిగ్రహణమొనర్తుననుము. అనుచు నొకతులసిమాల నామెకిమ్మని దేవుఁడు మునిదేవునకొసంగెను. అదిగైకొని మునివరుఁడు దామోదరు కడ ననుమతింగొని యప్పుడే యాకాశరాజపురమునకుం బోయి, రాజునకు దేవునను మతింజెప్పి దేవుననుమతి పత్రమునిచ్చి దేవదత్తమగు కస్తూరి కాకలమోదయుత తులసి మాలిక పద్మావతి కొసంగెను. ఆయమ ప్రభునంగీకారమునకుఁ బ్రమోదంబంది యాతులసిమాలిక కైకొని సిరమున నిడికొని కనులకద్దికొని హృదయమునఁదాల్చి తన్మయతనందెను. ఎప్పుడు మూరుతము

వచ్చునా? దేవుఁడెప్పుడు వచ్చునా! యని యెడలెల్లఁగనులుగా నామె ప్రభునిరాకకైదారి తెన్నులుచూచుచుండెను. తనువెల్లడెందముగా నువ్విళ్ళూరుచుండెను. ఆకాశ న్నవవరుండును ప్రభుదేవునంగీకారము వినియెంతయు హర్షాన్వితుఁడాయెను. రాణియానందమునకు మేరలేలేవు.

ఆప్పటినుండియు రాజువివాహ కార్యములఁ గొనసాగింపసాగెను. తొలుత జాబిల్లిని బిలిచి యానందమున సన్మానించి చందమామా! మాయందనుగ్రహింపుము. దేవుపెండ్లికి నీవును చేయివేయుము. షడ్రసోమేతముగ నన్నముల పిండివంటల శాకపాకముల, పంచవిధ భక్ష్యభోజ్యముల నొనర్పంగోరెదను. విష్ణుదేవున కభీష్టములగు పరమాన్నముల నొనర్పుము. మునివరులకు, దేవమానవులకు వారి వారి యిష్టములకు రుచులకు దగునట్లుగ వంటకములెల్ల రుచివంతములుగ సమకూర్చుము. ఎల్లపదార్థముల నమృతతుల్యములై, సుగంధితములై, పలుతెఱంగులగు వానిరసపూర్ణముల నొనరింపుము. అని నియోగించి యింకను వలయు నాయాపరికరములెల్ల సమకూర్పయోగ్యుల నప్పుడె నియోగించి పురమెల్ల నలంకరించి దేవితో మంత్రివరులతో దేవుని రాకకై యెదురుతెన్నులు మాచుచుండెను.

పద్మావతిం బెండ్లి కూతుంజేయుట

రాణితోడి పుణ్యస్త్రీల వెంటనిడికొని, మంగళవాద్యములతోఁ బురమునఁ బుణ్యాంగనలఁ బేరంటమునకుఁ బిలిచికొనివచ్చెను. వచ్చిన పుణ్యస్త్రీ లెల్లరుంగూడి, మంచి సమయముంజూచి పద్మావతిని బెండ్లికూతుంజేయఁబూని కొనివచ్చి పెండ్లిపీటమీద క్రూర్చుండఁబెట్టిరి. ఆమె ప్రక్కనే తోడిపెండ్లికూతుంగూర్చుండఁ బెట్టిరి. కన్నెకు ముందటఁ బసుపుపూతలఁ బావనమైన మంగళ మయమగు బంగరురోటిందెచ్చి డుంచిరి. రోటఁబసుపుకొమ్ములుంచి పైఁడి రోకళ్ళఁబట్టి పేరటాండ్రొయ్యారమున పాటలుపాడుచు దంపసాగిరి. ముగుదనెత్తిమీద ముసలిమతైదువ మంచినూనె పెట్టి యక్షతలు వేసిదీవించినది. పిమ్మటఁ బేరటాండ్రందఱునక్షతలా పద్మావతి సిరమునఁ జిలకరించి యాశీర్వాదములగిలుకరించిరి. మంగళగీతములు పాడుచు బంగరు పళ్ళెరమున వీరాజనంబెత్తి హారతులిచ్చిరి. డోలుసన్నాయులాది మంగళవాద్యములు మిన్నులుము చుండబోరుకలంగెను. పసుపు, చందనము, కస్తురి కలపములనాపె కోడలెల్లవలుగులు పెట్టి పన్నీటి జలకమార్చిరి. ఒడలెల్లఁ దడియార్చి బంగరుజలతారు పలిపెమును గట్టఁబెట్టిరి. దివ్యాభరణముల రత్నజటితముల నలంకరించిరి, వారామె

మోమునఁ గళ్యాణతిలకము దిద్ది బుగ్గను గాటుకబొట్టు నుంచిరి. వసుపు పారాణిపాదాలనలదిరి. తల్లియుందండ్రియు వచ్చిపెండ్లికూతు హాయలుసూచి పెద్దయుముతియుచు మూర్ధమున నక్షతలుంచి దీవనలుంచిరి రాజ్ఞీమణి యావచ్చిన పేరటాండ్ర నెల్లర నుచిత రీతుల నాదరించి పూజించి తాంబూలములుపండ్లు పూవులు నొసంగియమూల్యాభరణములు కానుకలు దక్షిణలు నొసఁగి వీడుకొలిపెను. వారునుదేవునెయల్లు నిగఁబొందనున్నరాజు,రాణుల భాగ్యమునకుం బొంగుచు బద్మావతిని సాక్షాలక్ష్మియే యనినుతించుచుఁ దమ యదృష్టమునకు, లక్ష్మీనారాయణులఁ గాంచంగలుగు బాగ్యమునకుందనియుచు ముదమున నొండొరులహెచ్చరించి కొనుచుఁ దమతమ నెలవులకుం జనిరి.

వేంకటనాథుఁడు బందుగుల బిలువనంపుట

అటదేవునికతయెట్టిదొ యెటిగింపఁగోరెదమన శౌనకాదులకు రౌమహర్షణి యిట్లనియెను.ఆనందమయుఁడు,నిర్వికారుఁడు,నిర్వికల్పుఁడు, నయ్య, నాయాది దేవుఁడు మానవుల ననుగ్రహింప సామాన్య మానవునట్టుల నటనలొనర్ప సాగెను. వకుళమాలికా శుకదేవులు చెప్పినదంతయు నాలించిన శ్రీనివాసుడు తల్లివకుళమాలికతో నిట్లనెను. అమ్మా యీపెండ్లి యెట్టులు సుసంపన్నముకాఁగలదోకదా? కయ్యమైనను నెయ్యమైనను వియ్యమైనను సమానులందరాణించును. నేనొక్కరుఁడను. నావారనువారెవ్వరునులేరు. ఇట్టి యీ యేకైకునితో నాబహుబంధు వర్గుఁడగు మిత్ర సామంత పరివారుండగు రాజవర్యునకు నెట్టులు చుట్టరికమందగించును. నేనొక్కరుఁడనై తరలిపోయిన నానరపాలుని మనసెంత యొరియునోకదా ? అనునదియనావంత. అనుచుండ నాతని కా యంబ యిట్లనియెను. ఓయచ్యుతా! ఎందులకయ్యా యీ మాయా నటనలు? అటదేవగురుఁడు, నామోద తపోధన తల్లఁజుఁడు శుకయోగియు నిన్నేయెన్ని పలికిరన్నవారి మాటలు కల్లయెనర్తువా? నీవోవసుధైక కుటుంబుఁడవు, ఒంటరిగాడవెట్లు గుదువు. ఇదియంతయు నీమాయాలీల. తనయనుంగు కూతునకు నిన్నేతగిన వరునిగా వరించిన యారాజు నాశలు నిరాశలు సేతువా? ఇంతకు సత్యస్వరూపుడవునీవు. కావున యెల్లరును సత్యమే ధర్మముల కెల్ల మూలమని వచింతురు. ఇంతకుమున్నేకదా పెండ్లికివత్తు ననిపలికి పంపితివి. నీపలికిన పలుకులు వితథములెట్లగును. నీవారలెవ్వరును లేరనుచుంటివే నీకుంబెరవారలెవ్వరోముందుగఁజెప్పుము. ఆపైనీవారెవ్వరో చూడవచ్చును. ఏకైకుండవానీవు? నిక్కమె. ఈయనేకులలోనీవెవ్వరియందు లేవోయానతీయుము. నీబొడ్డు తమ్మిం బుట్టిన పుత్రరత్నమును బమ్మను రమ్మనుము. నీవేయాతఁడుగా

నాతఁడే యీవుగానున్నభక్తవ శంకరుని శంకరుని బిలువ నంపుము భక్తవరునిజ సోదరుపురందరుని, లోకపాలురను సపరివారులుగఁజేరఁ బిలువుము. తపోనిరతుల ఋషిముని ప్రకాండుల నాహ్వానింపుము. నీవేమిటనెందుఁ దక్కువయా? కొడుకులు, కోడండ్రు మనుమలు, మనుమరాండ్రు, సోదరులు తత్పుత్రులు, మిత్రులు భక్తులు గంపెడు బలగము గలవాడవు. నీకుంగల వారేమితక్కువయా? అనుచుండగా నాశేషశైలాధీశు నెమ్మోమునఁజిఱునవ్వు వెన్నెలలు చిందులాడ సాగెను.

అప్పుడే యాదేవుఁడు దీనజనావనుఁడు సాధుజనపరిత్రాత శ్రీనివాసుఁడ నంతు నాదిశేషుని, ఖగకులేశ్వరు గరుఁడుని నెమ్మనమునందలపోసినంత నాయిర్వురును వచ్చి సమ్ముఖముగఁ గరయుగములుమోడ్చి భక్తి వినమ్రులై యాజ్ఞలకై నిలిచియుండిరి. ఎదుట నిలిచినవారింగాంచి పురాణపురుముఁడిట్లని పలికెను. వైనతేయా! ఇప్పుడె సత్య లోకమ్మునకుం బమ్మ పాలికింబొమ్మ. వాణీ సమేతు సపరివారముగాఁ గొనిరమ్మ. ఓ సహస్రఫణా! యహికుల భూషణా! వెండికొండ కుంబోయి యుమాసహితు నాయహిభూషణ భూషితు శంకరుని గొనిరమ్మ. అనుచుఁ బెండ్లిపిలుపు పత్రికల నిర్వురకును వ్రాయించియిచ్చెను. వారును నామంగళ పత్రికలంగై కొనిరమానాధునకుం బ్రణామములొనరించి యనుమతింగొని యప్పుడ కదలి పోయిరి.

హిరణ్యగర్భుని పెండ్లి ప్రయాణము

అట్టులుపోయిన యావైనతేయుడు సత్యలోకముంజేరి బమ్మదేవరంజేరి నమస్కరించి నిలిచెను. అట్లుతనయెదుట నిలిచిన తార్క్ష్యంగాంచి పరమేష్ఠి మోదమ్మున సమ్మానమ్మ లొనరించి కూరుచుండ నుచితాసనముం జూప సుపర్ణుండాదేవు చేతఁ దాఁగొనివచ్చిన తమ్మికంటి పెండ్లిపిలుపు కమ్మను బత్తితో నిడి తాకూరుచుండెను. ధాతయు నదియందికొని యిట్లనియెను. ఓకశ్యపాత్మజా, గరుత్మంతా! చాలకాలమున కాయెంగదానీరాక. అందఱును గుశలమేకదా? మాపూజ్యులగు తండ్రిగారు శ్రీనివాసులు వాసుదేవులెందుననెట్లున్నవారు? అనిపలుకరించెను. అదివిన్నయాగరుడుండిట్లనియెను. ఓనలుమొగంబుల సామి! ఆవెన్నుఁడు వేలుపులవేలుపిపుడు భూమండలమున వేంకటనగరాజము కొప్పున నివసించియున్నవాఁడు. ఆదేవుడిపుడు పెండ్లికొడుకైనాడు. ఆదేవుని పెండ్లికింబిలువనే యిపుడునేనిటకు వచ్చియున్నవాఁడను. ఆనారాయణదేవుఁ డిచ్చిన యా శుభలేఖయే నేమీకరమ్మున నిడితిని దానింజదివికొనుఁడు. అంతయు మీకె విశదము కాఁగలదు. అని నంతన చతుర్ముఖుండా పత్రికను విప్పియెంతయు నుత్సాహమున నిట్లని చదివెను.

సీ ॥ శ్రీరస్తు శుభమస్తు శేషసంపద్భోభ
వోస్తంచు దీవించియబ్జజునకు
చిరజీవికజునకు శేషశైలేశుఁడు
వ్రాసెడి శుభలేక ఫణితియిద్ది
ఆకాశరాజు నారాయణ పురపతి
తనపుత్రిపద్మావతిని నొసంగి
శుభవత్సరంబున శుద్ధవైశాఖాన
దశమిని శుభలగ్న తరుణమందు।

తే॥ బెద్దవారలయనుమతి నొద్దికఁగొని
పెండ్లినాకు నొనర్పగా వేడ్కనుండె
బంధుమిత్రులతో బరివారయుతము
గాగఁజనుదెంచి మోదంబుగాంచఁగనుమ

వేంకటాధి నాధుని శ్రీనివాసుని పెండ్లిపిలుపునందికొన్న యాచదువులవేలుపు ముదముప్పిరిగై, యెదను గ్రందుకొనఁగఁ గొంతతడవుదనుకనట్లే మాటాడకయఱ మోడ్పుకన్నుల నుండిపోయెను. పిదపనల్లంతసేపు నకుందేఱుకొని, కమల దళనయను కళ్యాణదర్శన కౌతుకము కడలుకొనఁ జెంతనుగల దండధరులంగనుంగొని పెండ్లి పయనమునకు సంసిద్ధులై వచ్చుటకుఁగా నప్పుడె పయనంపుభేరిని వాయింపంజెప్పి పంపెను. అపుడె సత్యలోకమునల్గడలఁ బ్రతిధ్వనులతో భేరీదుందుభులు నౌబతు నగారాలు మంగళధ్వనులీనుచుఁ బెల్లుగమ్రోగెను. అప్పుడె యదివిన్న పౌరులు సహచరులతో ననుచరులతో నాలుబిడ్డలతో బంధుమిత్రులతోఁ బరివారములతో, దండనాధులు హుటాహుటినడకల నరుగుదెంచిరి. మునులు, తపసులు, ఋషివరులు సజ్జనులును గుములుగట్టి యరుదెంచిరి. వచ్చిన పెద్దలు కొందఱీపయనంపు సన్నాహ మెక్కడికనియడుగ నిలువనగు మొగమున నిట్లనియెను. అయ్యలారా! భూమండలమున జంబూద్వీపంబున భరతవర్షంబున వేంకటాఖ్యనగంబున జగత్పాలకుడు విశ్వపితయేకైక దేవుఁడు శ్రీనివాసుఁడేగి నెలవుకొనియున్నవాఁడు. వారికట నాకాశరాజు తన పుత్రిని పద్మావతినిచ్చి పెండిలిసేయనుండెను. ఆవివాహమునకిపుడు మనమందఱము పోవలసియున్నది. దానికే మిమ్ములనెల్లర నిటుల రావింపవలసివచ్చినది. అనియపుడె తగువేగరులం దేవపతిని బాకశాసనుని, దిక్పాలురను, దేవగణములతోఁ బిలిచికొనిరాఁ బంపెను. వారును సమ్మదంబధికమ్ముగఁ దరలివచ్చిరి. మణికిరీటములవారు, పట్టుకుచ్చుల తలపాగలవారు, వివిధాభరణములందాలిచి వేడుకలు మీఱనొండొరులం బిలిచికొనుచు, హెచ్చరికలు చేసికొనుచు, హాస్యంపుఁబలుకులు నులికించుకొనుచు

తండోపతండంబులుగవచ్చి సత్యలోకనగరమునంజేరిరి. ఏడుకొండల దేవుపెండ్లికి నేగుతమి గమికొన, గుములుకట్టి పురముననెల్లెడ దావెయ్యి తిరుగుచు మబ్బి తబ్బిబ్బగుచునుండిరి.

పరమేష్టియు నొకతలను నవరత్నజటిత సువర్ణమయ కిరీటమును, నొకట రతనాల మెఱయు కలికిపట్టు తురాయితోడి యుష్ణీషమును, మఱియొకట వింతరంగుల తలపాగయు, వేరొకట గనువిందగునందల శిరోవేష్టనమును దాల్చెను. నీలమౌక్తిక మణిరంజిత మకరకుండల విభూషితములయి కర్ణములు కరము మనోహరములై యుండెను.

స్త్రీలనక పురుషులనక, చిన్నలనక పెద్దలనక, యెల్లవారలు నవరత్న జటిత సువర్ణాభరణమ్ములు నొడలికిమ్మగ ధరించి తళుకుబెళుకుల పలువర్ణముల వలిపములు, పట్టుపుట్టములు ధరించి చదువులవేలుపు ననుసరించి పురము వెడలిరి. నలువయు బలుకువెలదితో, బుత్రపౌత్రులతో, బరివారములతో నెల్లరంగదలించి మంగళధ్వనులు మొయింపజేయుచు ముందునకు సాగెను. వేల్పుదొరలెల్ల దమతమ పరివారములు బలిసికొలువ దమతమ వాహనంబుల నధిరోహించి పైబైబతాకల నెగురవేయుచు ముందునకుసాగిరి. ఆత్రిదశతలోదరీమణులు దివ్య విమానములనెక్కి కదలిరి. వారి నడుమన నిండుచందురు పండువెన్నెలంబలుకరించు వెలికాంతుల రాయంచనెక్కి చతురాననుడు, మణిముక్తారంజితమగు నొడ్డాణముతో, నొఱపగుహారములు దాల్చి యెప్పుభారతీరమణివామ పార్శ్వముననలరారుచుండ దెల్లని జెండాపై తొపతొపలాడుచు నాకసంబునకును నొకవింత పోయగమును గలిగించుచుండ గదలిపోవుచుండెను. ఆదేవతలపై బంగరు దండముగల్గి పైరత్నకుంభమొప్పు శ్వేత చ్ఛత్రమొఱపైయుండెను. ఆదుష్టయోనియట నాకసంబునందారకా గణమధ్యమున రాకాని శాకరునట్లు విరాజిల్లు చుండెను.

ఒకవంకనసేకానేకములు భేరీదుందుభులు, మృదంగఘణవానక గోముఖములు, డక్కాడమరుపిస్పాణములు, మురజాడ్డవీణారుర్ఝరములు, నాదిగవాద్యములు శ్రవణపేయములుగ మ్రోయుచు రోదసికుహరమెల్లనిండి యుండెను. స్వరలయతాల యుక్తములగు రాగములు దశదిశలలుము కొనంబాములును దలలెత్తి పడగలాడించుచు సైమఱిచుచుండెను. వీణాదుల సుఖధ్వనులు సారించుచు వాయించుచు గంధర్వులును, కంఠములెత్తియింపుగ బాడుచుగిన్నరులును, వాద్యగీతములకు ననుకూలముగ తమవాహనంబుల నృత్యములు పానరించునచ్చర లేములును, నటగాయకోత్తములు హాహా, హూహూ, తుంబురాదులు, వందిమాగధులు బలిసి కొలువ నలువ బృందారక

బృందములతో ముందునకుసాగి పోవుచునుండెను. ఆదేవుఁడు సత్యలోకమునననుండి, కదిలి, వరుసగఁదపోలోకము, జనలోకము, మహర్లోకము, సువర్లాకము, స్వర్గలోకముల మీదుగ మహీతలమునకు వచ్చుచో నాయాలోకములవారు తపోధనులు, పుణ్యవర్ధనులు, సపరివారుఁడగు నాహిరణ్య గర్భుని సురజ్యేష్ఠ నగ్నితేజుంగాంచిరి. వారుతొందరగవచ్చి, తొందరగ బోవువారి, దేవువారిం దరిసి, యయ్యలారా! పితామహుండు, హిరణ్యగర్భుండేమి పనిమీఁద నెచ్చటి కిందఱితోఁ గూడిపోవుచున్నవాఁడని యడిగిన వారికి నవ్వుమోములనా విబుధవరులిట్లనిరి. అయ్యలారా! భూమండలమున శ్రీనివాసదేవు కళ్యాణముకానున్నది. దానికై యాహ్వానింపఁబడినమేమెల్లరమేగు చున్నవారము. అదివిన్నవారెల్లరును దేవుని పెండ్లికెల్లరుంబెద్దలేయని తామును జూడవెంటఁబడిరి. మునులు, ఋషులు, విప్రవరులాదిగ గల వారును దమతమ యగ్నుల సతీసుతుల శిష్యజనుల వెంటఁగొని వచ్చి యాపోవువారింజేరి నడిచిరి. ఇట్లుమహావైభవంబునఁజని చనియాప్రజాపతి దుందుభినిస్వనములు కొండలనీరైదుకడల నిండఁగా శ్రీవేంకటాచలమును దరిసెను యొకచారుండు వేంకటేశుకడ కేతెంచి దేవునెదుటఁ గరములు మొగిచినిలిచెను. వానిం జూచినంతనవురుషోత్తముండునుమిగులనానందంబంది.ఓయీ! మాకుమారుఁ డెందున్నవాఁడు? నిన్నిటకుంబంపినదెవరు? అనియడుగ నాతండిట్లనియెను. ఓగోవిందా! అరవిందనయనా! మీసుతుఁడు విధాత్రుఁడు వచ్చుచునేయున్నవాడు. వారిపంపుననే నిటకు వచ్చినవాఁడను, ఇంతకువారు గంగనుదాటియుందురు. అనుచున్నంతలో మఱియొకదూతవచ్చి వేల్పు వేల్పున కొఱఁగిసామీ! జేజేలపెద్దపరివారముతో గోదావరీనదీమతల్లిని దాటివచ్చిరి. తమరాకను బిత్రుదేవులకు మీకుఁదెలుపుమనియె నన్నంపిరి. అనవిని, యాపసిడిపుట్టముదాలుపు బిట్టుముదంబంది యుండునంతఁ దనపంపిన గరుడుండు నటకువచ్చిచేరి, తలంజేతులు చేర్చి మ్రొక్కియిట్లనెను.

రమాకాంతా, వైకుంఠాధి నాథా! తమతనుజుఁడు పితామహుఁడు కృష్ణవేణిని దరియించి, శ్రీశైలముందరిసి, యటనుండి యహోబిలముంజేరెను. అటనాదేవుఁ డనుమతింప నేనిటకు హుటాహుటినేగు దెంచితిని. అనుచున్నంత విష్వక్సేనుండును నటకు వచ్చిచేరెను. ఆతండు దామోదరునకుంబ్రణమిల్లి భక్తివినమితోత్తమాంగుడై యిట్లనెను. మహాప్రభూ! నారాయణా! హృషీకేశా! మీయాత్మజుండబ్జ భవుఁడిదే వచ్చున్నాఁడు. బ్రహ్మయు నప్పుడ తనయెక్కినయంచల రాయని నుండి దిగికాలినడకన పితృదేవునకెదురుగ వచ్చిభక్తిని సాష్టాంగదండ ప్రణామంబొనరించిన నాచతుర్ముఖునప్పుడ యాచతుర్భుజుండు గరుడునిదిగి నాల్గుభుజములంబట్టి యెత్తియెదఁ జేర్చియెంతయు నొడలు గగుర్పొడువ నానందమున మైమఱచినవాఁడాయెను. పిదపనెదుట కరములు

మొగిచినిలిచిన తనయుంగాంచి తాతలకుందాత తరిగట్టుదారియల్లన నిట్లనియెను. నాయనా! రమ్ము! ఇటురమ్ము! నీకుమేలగుఁగాక. నీకైనిన్నుఁజూచుటకై నేనెంతయా తురతనందుచుంటి నోతేలియకున్నావుకదా? ఇటుచూడుము తడవులనుండియు నిన్నెప్పుడు చూతునా? యెప్పుడుచూతునా? యనినామనసువిళ్ళూరుచున్నది సుమా! నిన్నుంజూడ నాకన్నులుకాయలుకాయు చున్నవికదా. అయ్యో! నన్నుంగాంచ నీమనసేలఁగోరుట లేదాయని నాకువింతయగుచున్నది. మాకెల్లరకు నీవప్రాణము, జీవితము, ఆనినంత నాయిర్వురుంగొత తడవట్లే మౌనముందాల్చియుండిరి. ఇరువురికండ్లానందాశ్రుజలముల నిండిమోముదమ్మిలానందోత్పుల్ల ములాయెను. ఆతండ్రి కొడుకు లొండొరులట్లె చూచుకొనుచుండిరి. అప్పుడు వారుపొందిన యానందమమందము. వారిర్వురి యాప్రేమమయ చరిత్రను గన్నయాసభనున్న వారెల్లరెంతయుఁ దన్మయులైరి. అవ్యక్తానందమున వారిట్లనిపలుకసాగిరి. ఈలోకమున, నేలోకమున నీతండ్రిని బోలుతండ్రి లేడు. ఈతఁడేకొడుకు, వీనింబోలు కొడుకొండుండఁ బోడు.

బందుగులెల్లరు వేంకటాద్రిని జేరుట

పిమ్మట హరియుఁ బుత్రుని జతురానను ననునయించి తననాల్గుచేతుల నతనికన్నీరును దుడిచి, నాతనిచేతింబట్టి కొనితనయిరవునకుం గొనివచ్చి తనచెంతనె కూరుచుండంబెట్టుకొని యిట్లనెను. నాయనా! నీకుంగుశలమా? కోడలును బుత్రపౌత్రులును నెల్లవారును సుఖమున్నవారె? అనవిని నలువయిట్లనియెను. పితృదేవా! కేశవా! మీయనుగ్రహమున మాకెల్లరకును గుశలమే. తమయనుగ్రహము కలుగమాకే కొఱఁతయు నెట్లుకలుగును? అయిన నోపురుషోత్తమా! పురాణపురుషా! తమ కుశలమెట్లున్నదో సెలవీయఁగోరెదను.

నాయనా! చతురాననా! నాక్షేమమునీకేమని తెలుపుదును ?అలనాఁడు మేము వైకుంఠమున నుండ నాభృగుమహర్షివర్యుండు తావచ్చినావక్షంబునం దన్నెను. అదిచూచిన మీయమ్మ పద్మాలయ నాపైఁ గోపించి ననువిడిచిపోయి యిటభూమిని కరవీర పురమునఁ గాపురముపెట్టినది. ఆమెతోడి వియోగమునాకొక దుర్యోగముకాగా నాకునాపురమున నుంటయే దుర్భరమై యిటకు వచ్చియుంటిని. నిలువననుకూలమగు నిలయమొండు కానమి నిలువనీడయు లేక యీపుట్టపట్టే యునికిపట్టుంజేసికొని యున్నవాఁడను. అదియేమి దుర్ఘటనయో తనయావు పాలీయలేదని చోళరాజమహిషి తన్నుం గోపించి దండింప నాయాలకాపరి యిటవచ్చినన్నుఁ గ్రూరకుఠారాఘాతమునఁ దలఁబగులఁగొట్టెను.

ఆబృహస్పతి దయఁదలఁచి చూచియిచ్చిన యౌషధమున నాబాధనివారితమైనది. అనియటనున్న వకుళమాలికంజూపి యాదేవుండిట్లనెను. అప్పటి యాకష్టకాలమున నన్నాదుకొనియీయాయమ్మయ నాకెంతయు వాత్సల్యమున మందుమాకిచ్చి యనుపానముల సమకూర్చి సాకినది. కష్టకాలమున నాదుకొన్నవారె తలిదండ్రులు, గురువులు, వారెంతయుఁ బూజనీయులు. అనవిన్న యాహిరణ్యగర్భుఁడా వకులాంబకు నంజలించి భక్తిని నమస్కరించెను. మఱల నాశ్రీహరి యిట్లనియెను. తొలిబామున, నాయనా! ఆయమనాయమ్మ యశోదయ, ఇప్పుడిట వేంకటాచలమున నిట్లుగవచ్చి నన్ను సాకుచున్నది. అటులుండి యుండి యొకనాఁడు నేను వేటాడుకోరికతోఁ బద్మతీర్థము పరిసరముల కుంబోతిని. అటనొకప్రమదోద్యానమున విహరింపవచ్చిన కన్యకామణు లందున నాకాశరాజతనయను బద్మావతిని గాంచినామనసెంతయుఁదబ్బిబ్బైనది. ఆమెను బెండ్లాడనే మనసువ్విళ్లూరసాగెను. ఆయమపిత్రదేవుఁడును దానికంగీకరించెను. దానికైయేమిమీరెల్లరుంబిలువఁబడితిరి. నీవునా పెద్దకొమరుఁడవు. ఈపెండ్లి కార్యము నవలమొనర్పఁగడంగుము. నుదుటి వ్రాతలఁ బదిలవఅచువాఁడవు నీవకదా! అనుచున్నంతన మంగళతరవాద్యనాదములు వారికి వినవచ్చెను. ఎవరు వచ్చిరా? అని వారనుకొనుచుండ శంకరుఁడర్ధాంగి నర్వమంగళ పార్వతితోఁగుమారులుగ జాననషడాననులతో నిజపరిజనులు ప్రమథులతో నటకు వచ్చెను. చంద్రశేఖరుడు సకుటుంబముగ లోనికివచ్చి హృషీకేశునకుఁ బ్రేమయ భక్తియు, నొప్ప నమస్కరించెను. పశుపతిగీష్పతులన్యోన్యము నభివాదములతో నామహేశుంగొగలించికొని తనచెంతనే యాతనింగూర్చుండబెట్టికొని యంబికంగాంచి, అమ్మా! అమ్మలగన్నమ్మా! మాముద్దుల చెల్లెమ్మా! నీకైమాశంకరుడు సగమైనాఁడు గదమ్మా! మంచిగ మఱపించిమనుచుంటివా? రమ్మా! ఇటమావానిచెంతనే కూర్చుండుము అనినవ్వుచు, ఓ బొజ్జయ్యా! తమ్మునితో నీవీపజ్ఞనయుపవసింపుము. నీతిన్ననిచూపుల మాపనులు సుసంపన్నము చేయుము. అనిచూడునంతలో ధనదుడు సతీసుతులతో మిత్రులతో యక్షకిన్నరాది పరివారముతో నటకువచ్చిచేరెను. లోనికి వచ్చిన మ్రొక్కినిల్చిన కుబేరునిగాంచి గోవిందుఁడు దినదినము ధనరాశులఁ బెనుపందుము. మాబోంట్ల కప్పిచ్చి వృద్ధి పొందుము అన నాత్ర్యంబక సఖుడునవ్వుచు లక్ష్మీపతికి మీకు నేనిచ్చుటయేమిసామీ! అనుచు నాప్రభువుచూపిన యాసనమున మెల్లనఁగూరుచుండెను. అంతలోననే సపరివారుడై స్వాహాస్వధలతో మేషవాహనారూఢుఁడై వైశ్వానరుండును, నిజసతీ సుతపరివారముతో నిజవాహనారూఢుఁడు ప్రేతపతి, ధర్మదేవతయముఁడును నటకువచ్చిరి. వారితోఁ జిత్రగుప్తుఁడును నటకు వచ్చిచేరెను. వచ్చిన భక్తివినమ్రులైన వారినెల్లనాజిగన్నాథుఁడు రమానాథుఁడు స్వాగతమిచ్చి యాలింగనముల నాదరించెను. వచ్చితిరా? నాయనలారా! రండురండు అనుచునిటనిటయని ప్రేమాతిరేకమునఁ వారలనెల్లరఁ గూర్చుండంజేసెను. అదేసమయమున భక్తిమయుఁడు వరుణదేవుఁడు సపత్నీ సపరివారుఁడు ననేకానేక

రత్నరాసులు కొనివచ్చియు, నింద్రాణీయుతుఁడమరేంద్రుఁడు విబుధయుతుఁడునైయు నారాయణాద్రి నటకుంజేరిరి. వచ్చిన వారినెల్లరనాదేవుఁడుందగురీతుల నాదర సన్మానమ్ములఁ బరితృప్తులంజేసెను. అట్లే గంధవహుఁడు నెత్తావులంజిమ్ముచు నాకొండం గుభాళించుచు వచ్చెను. కోణపుడు నిర్ఋతియు, భక్తిసంభరితుఁడై వచ్చెను. ఇట్టులొక్కరొక్కరెయాహ్వానితులెల్లరు వచ్చి యానగ రాజమున నాదేవుచేఁ దనిసి, యందెవిడిసి, యుండిరి. అదే కాలముననటకు దినకరహిమకరులు గ్రహతారకలతోడను, రతీసతీయుక్తుఁడై వసంతాది మిత్రులతో బరివారముతో రూపందిన రూపదర్పితుఁడు కందర్పుఁడును. నాగిరిరాజమునకు వచ్చిచేరిరి ఆ వెనుకనె కశ్యపాత్రి భరద్వాజులు వామదేవ గింతములు, వసిష్ట విశ్వామిత్రులు, పులహపులస్త్యులు, దధీచిజమదగ్నులు, వ్యాసవాల్మీకులు, గార్గ్యగాలవులు, శునశ్శేపజామదగ్నులు, నాదిగాగల మహామునులు నటకు వచ్చిచేరిరి. దేవాది దేవుడు దేవతలు నెల్లరు వారల సాదరమున సముపస్థితులుఁ జేసిరి. సిద్ధ సాధ్యగరుఁడోరగ గంధర్వాప్సరసలు నాదిగ నెల్లరయ్యెడకు గిరిరాజమునకు వచ్చిచేరిరి. అట్లు మహర్షులు, దేవతలు, రాజులు ప్రజలు దేవుని పెండ్లి కన్నుల విందుగఁ గనువేడుక సందడింపదొందర తొందరగ నటకు వచ్చి చేరిరి. గోవిందుఁడును వచ్చిన వారి నెల్ల దగురీతుల నాదరించి తనియించి యందంద విడియించెను.

అంతనొక్క సమయమున శేషాద్రివాసుడు శేషశయనుఁడు కళ్యాణ సందర్శనార్థమువచ్చిన తనవారినెల్లంజేర్చి సుఖసంభాషణముల నుండెను. పిమ్మట నాపరమాత్ముని, దృష్టియందున్న విశ్వకర్మమోదకుం బోయెను. అప్పుడె వానింబలుకరించి దరికింబిలిచి యిట్లనెను. అయ్యో! నీ విచటనె యుంటివె. నీవుండియు నీవచ్చిన వారెల్లరు నుండ నెలవు లేక యింతదనుక నెంతెంతగఁ గష్టమునందిరో కదా? ఇప్పుడేని తొందరపడుము. లెమ్ము లెమ్ము. ఈ వచ్చిన వారి కెల్ల వారి వారికిం దగునట్లుగ నెల్లవసతుల సమృద్ధమగునట్లుగ నివాసముల సుఖావాసములఁ గల్పించి యందు విడియించుమా అనెను. అది విన్న యాదేవశిల్పి యెంతయు సిగ్గునంది భయవిహ్వలుఁడై చేతులు జోడించి వందనం బాచరించి దేవదేవా నన్ను క్షమింపుడు. మీరు చెప్పకయమున్న మీయను మోద మెఱింగి నేనేకార్యమెల్ల నెఱవేర్చియుండవలసినది. కాని మీదర్శనానందమువలన తన్మయుడనై యొడలు మరచియుంటిని. కావున మందబుద్ధినై మీ చెప్పునంత దనుక నాయీ కర్తవ్యమును దలంపునకే తెచ్చికొన జాలకపోతిని. నాయీ యజ్ఞానమునకు మన్నింపఁగోరెదను. కరుణానిధీ! ఇప్పుడపోయి యెల్లకార్యము నెఱవేర్తును. అతఁడట నొక నూతన మహానగరమునే నిర్మించి కనువారి కనులకు విందు, డెందముల కానందము కలిగించెను. ఎల్లభవనములు, నర్వాలంకారశోభితములు, నర్వవస్తునంభరితములు, వలసిన వస్తువులెల్లనందున్న వారికిఁ గోరకయే లభించునవైయుండెను. వానింగన్న వారెల్లరు నద్దిరా! యని పెదవులపై వ్రేలిడికొననివారు లేరు. ఎవ్వరా యీ వింతశిల్పి? యనుకొని యబ్బురమందు వారేయైరి వీమని చెప్పునది.

మిట్టవల్లములు నమముచేయబడి, నూతనోద్యానములు నిర్మితములాయెను. దివ్యసౌధములు దేదీప్యమానములయ్యెను. అందములెల్ల నటగ్రందుకొనియుండెను. మణిరంజిత ద్వారబంధములు, కనకకవాటములు, ముక్తామణి మాణిక్యశోభిత స్తంభంబులు, నంతకునుమించి సంయమిత శీతోష్ణములు, గలవై యెవరికి గావలసినటుల వారికి నటులె సుఖమునిచ్చునవియై యుండెను. ఆయా చోటుల బటకుటీరములు, మేలుకట్టుల పందిళ్లు నిర్మితములాయెను. ఆవత్తనమంతయు మణి మంజుల మంగళతోరణములతో రత్నదీపములతో నమలంకృతమైయుండెను. బాపురే! యావివాహమండపము నందలి యా పెండ్లి యరుగు దానియందమేయందము. ఆయాతావుల హయరధగజశాలలు సుమనోహరములై యుండెను. ఎక్కడికక్కడనే వలయు సుఖములు కోరకయే లభ్యములైయుండెను. ఆప్రోలున నంతట రంగురంగుల దీపముల మాలలు శోభనిచ్చుచుండెను. కొన్ని యెడల దీపికలు వరుసగనడుచుచుండెను. రంగులు మారుచు వలయురూపములు పెక్కులుగ నందుచుఁగనువారికి వింతగొలుపు చుండెను.

అట దేవశిల్పితో దేవపతి వెడలిన పిమ్మట నొకదినమున పేరోలగమున ద్రివిక్రముంగని పరమేష్ఠియిట్లనియెను. ఓదయాసాగరా! మీయెఱుంగని దేమియులేదు, సర్వజ్ఞులు, సత్యసంకల్పులు. అయినను నావిధినినేను నెఱవేర్వనేవలయును గదా! వివాహ శుభసంకల్పమునకుందొలుదొల్త పుణ్యాహవాచనముంబొనర్పవలెను. దానికనుమతి యిండు; అనెను. శ్రీహరినప్పుడవసిష్టముని వరుం బిలిచి మాన్యవరా! మీరెల్ల యజ్ఞవిధినిర్ణేతలు,కావునయజుర్వేదమహామంత్రములతో స్వస్తివాచకము నెఱవేర్ప వలయును. ఇక్కార్యమున మీరు పురోహితులు గనుండి సర్వము సుసంపన్న మొనర్పుం డనెను. పిమ్మట వచ్చిన సురమునివరులాదిగనెల్లర నర్హవిధుల సన్మానింప నీశ్వరుని, వారినెల్ల నాహ్వానింప గార్తికేయుని, వచ్చిన వారికి స్వాగతంబిచ్చి కొనిరా సూనశరుని, నియోగించెను. అటు పిమ్మట నగ్నిహోత్రునింజేరం బిలిచి యిట్లనెను. హవ్యవహా! నన్ను వినుము. నీవొనర్చిన పాకములెల్ల ఋషిముని వరులకు దేవమానవులకు నెల్లరకు నభిరుచియగు. కావున స్వాహాస్వధలతో గూడి మేటివంటకముల ననుకూలముగ నొనరింపుము. అన్న వైశ్వానరుఁడు వల్లెయని నతమస్తకుఁడాయెను. ఆవెనుక జలగ్రహణాదులకు వరుణుని, శిష్టజనరక్షణ, దుష్టజన శిక్షణలకుయముని, నెల్లతావులఁ దావు లంజిమ్మిసుగంధితములొనరింప గంధవహుని, వెలుగులు గుటీయింప శీతకరుని నియోగించెను. ఆ వెనుక నష్టవసువులు, గ్రహములు, మొదలగు తక్కింగలవారలు నాయావనులకు ననుకూలముగ నియుక్తులై ముదమున దత్సేవాకార్యములు దక్షతనెఱవేర్పంగడంగిరి. అంతట ప్రవృత్తయిట్లనియెను. నారాయణ దేవా! మంగళస్నానములంబొనరింపుడు పుణ్యాహవాచన పూర్వకముగఁగులదేవతా ప్రతిష్టాపనయు నిష్టదేవతా పూజయుఁదక్కింగల శుభకర్మలు విధి పూర్వకముగ నాచరింపుడు లెండు. అనెను.

పెండ్లికి కరవీర పురవాసిని లక్ష్మి రాక

చతుర్ముఖుని పలుకులాలించిన చతుర్భుజుండల్లన దలవంచికనుల నీరునించి యేమియో చింతించుచున్నటులుండెను. అది గన్న నలువకు మననది యొక తీరుగనయ్యెను. ఇదియేమి ప్రాకృత జనునట్లు లోకారాధ్యుడు లోకేశుఁడు కనుల నీరునింపుచున్నాడు ? దేవుని లీలలద్భుతములు, అస్మదాదులకు మననవగాహ్యములన్న నితరులంగూర్చి చెప్పవలసివదేమున్నది? అనుకొనుచునప్పుడె తరిగట్టు దారింగనుంగొని, రమారమణా! రాజీవలోచనా! నన్నుంగన్న తండ్రీ! ఇదియేమి ? మిమ్ములంగన్న నాకును గడుపుచుమ్మలు చుట్టుచున్నది. మీరిట్లుంటకుంగతమేమి; మీమనసున నేదియో పెనువగదగిలి యున్నటులఁ దోఁచుచున్నది. నాయెడ గనికరముంచి చెప్పదగునేని చెప్పుడు. శక్తి కొలదిగ నేసేవచేసికొందుననెను. అదివిన్న యా పక్కిడాల్వేలు పల్లన నిట్లనియెను. ఓయీ! బొడ్డు తమ్మి చూలీ! నీకేమని చెప్పుదును? మీయమ్మ యబ్జనిలయు నాపైఁగోపించి ననువిడచి కరవీరపురమునకుం బోయి కాపురము పెట్టినది. ఆమెతోడి యెడబాటునకెడఁ దఁగుందియే నేవైకుంఠపురము వీడి వచ్చియిటనెలవుకొంటిని. కాని యామెలేక యీ వేడుకవేడుకగలేదు. ఇంటికందమిల్లాలె. ఇల్లాలెసుఖము. ఇల్లాలు లేని యిల్లిల్లె కాదు. ఆలుమగల యన్యోన్య ప్రేమయే యానందము. అదియే సౌఖ్యము. ఆనాడేదో యావేశమున దొందరపడిపోయినదే కాని యామెకు మాత్రమట సుఖమా, సంతోషమా? అటనామెయు నావియోగమునకు నటమట చెందుచునేయుండును. వారి వారి దేవేరులంగూడి దేవవరులెల్లరు నిటకు వచ్చి యమందానందమ్మున నున్నవారే కాని, యదేమియో నాస్వాంతమున కింతయుఁబరి తృప్తికానరాకున్నది. ఆకమలాసన లేక యీతరలిపోక నాకేమియు భవ్యముగఁదోచుట లేదు. అన్ననది యంతయు వినుచున్న యుమాపతి రమాపతింగని యల్లన నిట్లనియెను. ఓ యక్రూర వరదా! యార్త జనావనా! యవ్యయానందరూపా! యప్రమేయ! యెందులకీ వ్యర్థమగు వంత? అన్న, విన్న వెన్నుఁడు నుదుటి కన్నువాని కిట్లనియెను. ఓయుగ్రవిరాగీ! నీ కేమి తెలియును. అనుకూలవతి యగు నర్ధాంగితోడి యానందము? కల్పాంతమునను నెల్లరుననుఁ బాసిపోయిన తటినామెయేకదా పాలమున్నీట శేషతల్పమున నాదరినుండి కంటకమగు నొంటరి పాటుందోపనీక మనసున కూఱటయు నుల్లాసమును గలిగించినది. అట్టియర్ధాంగి, సదానుచరి దరిలేక నెమ్మది నెమ్మది నెట్టుకుదురుకొనును. అది విన్నశివుఁడు, చిఱునగవున, ఔరా! నాకేమి తెలియునా? అది యెటిఁగియే యర్ధాంగి నర్ధాంగమునసే యమర్చుకొన్నాను. అనియెను. శివకేశవులయా వింత సంభాషణ నాలించుచున్నయా హిరణ్య గర్భుఁడు కమల గర్భుంగనుంగొని వినమితోత్తమాంగుండైయిట్లనియెను.

ఓలోకబంధూ! పుండరీక నయనా! తొల్లగ మీరు నాకీ విషయమేల చెప్పియుండలేదు. నేనును మందమతినై యమ్మయేదనియాలోచింపనైతిని. ఇప్పుడేపోయి లోకమాతను మాతను గొనివత్తునన నాగుమాగుము. నీవుపోనక్కరలేదు. అనియప్పుడె సూర్యునటకు రావించెను. ఆదిత్యుఁడును నటకు వచ్చి భక్తిని నయవినమితోత్తమాంగుండై యెదుటఁ గరకమలములు మకుళించి నిలిచెను. ఆకమల బంధుంగనుంగొని కమలాక్షుం డిట్లనియెను. ఓయీ విభాకరా! సుగుణాకరా! నీవిప్పుడ కరవీరపుర మ్మునకుంబొమ్ము. అట జగన్మాతపాల్కడలి పట్టియున్నది. నామాటగఁజెప్పి యాయమనిపుడే నీవెంట నిటకు నాయంతికమ్మునకుం గొనిరమ్ము పొమ్ము క్షణమేని యాలసింపకుము. యట్లయని యబ్జనాభుంగని మ్రొక్కి భాస్కరుఁడు "దేవదేవ! ఆ తల్లిని నేనేమని చెప్పి తీసికొని రాఁగలను? ఆయమ్మ నన్నెట్లు విశ్వసించును? అన ఆగోవిందుడు మార్తాండున కిట్లనియెను. కోపము ఆవేశమును, తొందరపాటును గలిగించును. తొందరపాటువారలకే కాక తోడివారలకును వెతలవంతల గలిగించును పాపమానాఁడా సిరిచెలువ దురుసుగ విరస మంది యరిగినదేకాని వెడలుటాదిగ నటగుందుచునే యుండును. పిలువక తిరిగివెళ్ళుట యెట్లని యభిమానమున నటనిలిచియుండును. నీవేగినఁ దప్పక యాదరించును. నీతోనిటకు వచ్చును. సందియమందంబనిలేదు.

దివాకరుఁడు దేవుని కడ సెలవుగైకొని యేడు గుఱ్ఱాల తేరెక్కి బయల్వెడలి యప్పుడ కరవీరపురమునకుంబోయెను. అటనాతల్లి మందిరముంజేరి యా శ్రీహరి చెప్పినటులనే క్రమముగ నాచరించి పలికెను. ఆకరివేల్పు నిల్లాలును జిత్తమున మిగులఁ బరితపించి యప్పుడ బయలుదేరి దేవుముదల నౌదల నిడికొని మనోనాథుజాచుకొరిక సందడింప నహస్కరు వెంట బయలుదేరి వాయువేగమనో వేగముల పుండరీకాక్షుడున్న యెడకు వచ్చి చేరెను. ఆ మంగళ దేవతరాకను విన్న విష్టరశ్రవు డాకమలాలయంగను కాంక్ష చూపుచు నాజగన్నాటక సూత్రధారి లేచి బిక్కచిక్కిన వాఁడట్లు తడఁబడునటుగులఁ దనదేవి కెదురుగ భుజగభూషణుభుజమున నొక చేయియు వేల్పు పెద్దభుజముల వేరొక చేయియు నిడికొని యూతగఁగొని మెలమెల్లన నడచివచ్చెను. వచ్చుచున్న యా వాసుదేవునావింత వేషము. మాయనటనలుగని సురగరుడోరగాది దేవతలును దైత్యదానవులును, తపోధనులును, ఋషిమునిమోగులును నెంతయు నబ్బురమున దన్మయులైరి.

అవ్విధమునఁదనకెదురుగ వచ్చుచున్న జగన్నాథు, నిజమనోనాథు గాంచి, లేఁజిరు నగవుపెదవుల మొలకలెత్తుచుండ నరదము నండి గొబ్బున దిగి మంద గమనమున గమలాలయ పతిదేవునకెదురుగఁబోయి తత్పాదసరోరుహములు చంపకములచేఁబూజించి

కరపల్లవముల నాపదపద్మములంబట్టి హృదయమునకు హత్తికొంచునట్టె కొంత తడవుండు నంత నా హృషీకేశుఁడా పద్మాలయను భుజములంబట్టి లేవనెత్తి యెదకు హత్తికొనెను. ఆ జగదంబయుఁదన్నుం గొగలించికొన నా తన్మయత కాత్మకార్య్యమంతయు బోగా జగత్పతి నిండునుత్సాహమున నిలిచెను. వారొండారులగుశల ప్రశ్నలఁ దీయతీయని ప్రత్యుత్తరములఁదనిసి తనియించిరి. జగత్పితల, యా పురాణ దంపతుల లక్ష్మీ నారాయణుల పెంపొంది యాయుత్సాహముంగాంచిన యచ్చటి యెల్లవారును నిండు మోదము నంది స్వస్థ హృదయులై వారికి నౌదల గరతలములం జేర్చి వందనంబులు గావించిరి. కలుముల జవరాలు నలువయయ్యతో నిట్లనెను. నాథా! యవ్యయానంద రూపా!నాయందనుగ్రహించి నాతప్పు మన్నింపుడు. ఆ నాడేదో మునివరుండు నానెలవగునెడందందన్నెనని యదియెనాకవమానమని యెంచి యాగ్రహించిపోయితిని. కాని మీకు దూషణ భూషణ తిరస్కారములు లేవని, హృదయమే పట్టి చూతురని యిటుంగం జాలనే పోతిని. నాయజ్ఞానమునకు నన్ను మన్నింతురుగాక. తొల్లిటి యట్లు. నాకుల్లమున దావిత్తురుగాత! మననా నల్లనయ్య మందమందస్మితవదనారవిందుండయి, కమలాలయా! అట్లనకుము. నాహృదయకమలమున నిన్నెయెప్పుడు దిరముగ నుంచి కొనియున్నాడను, నుంచికొందును. రమారమామణీ అలనాడు రామావతారమున సీతగ నీ పలికిన మాట స్మరణయున్నదేయను కొందును. వేదవతి జ్ఞాపకమున్నదా? ఆ వేదవతిం బెట్టుడఁదగు కాలమాసన్నమైనది. ఆమెను పెండ్లియాడికొని వచ్చి నీతొడనేయుంప నభిలషించుచున్నాఁడను. అనునంత దొల్లిటి విషయములెల్ల దలంపునకు రాగా బద్మాలయ పద్మాక్షున కిట్లనియెను. సత్యస్వరూపా! జగదంతరాత్మా భక్తజనావనా హృషీకేశా!మీకు నే జెప్పిపిపాటిదానవా! ఆ నాటిమాటను నిజమొనర్పుడు. అని భక్తియు నాసక్తియు మీఱ నావకివేనములసామికి మ్రొక్కినిలిచెను. అదివిని దామోదరుఁడును బ్రహన్ముఁడై యాయమతోఁబద్మావతీ వివాహోదంతమునంతవరకుం జరిగినదాని వచించెను. అది విన్న లచ్చియుఁగడుంగడుగ బ్రమోదాన్వితమాయెను.

ఓం శ్రీ మహతే శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీహృషీకేశాయ శ్రీ వేంకటేశాయ నమః

చతుర్థాధ్యాయము

వివాహాయత్నము - అంకురార్పణము

ప్రసన్నచిత్తుఁడగు శ్రీనివాసుఁడు హిరణ్య గర్భుంగని తనయా! చేయఁదగు కార్యముల నెల్లం దొందరగ జరిపింపుము. అనినంత నాచదువుల వేలుపు ప్రముదిత మానసుండయి గరుడాది దేవవరుల మంగళ కలశల దేనియోగింప వారును నప్పుడ పోయి వలయు సువర్ణ భాండములందెచ్చిరి. ఆ పాత్రలందన్నిట సుగంధిత పవిత్ర జలములంగొనివచ్చి వరుణ వాయువులు నింపిరి. మంగళ వస్త్రాభూషణాలంకృతమగు శచీ పార్వతీ సరస్వత్యాది పుణ్యవనిత లరుంధతీ యోషామతల్లినెదుట నిడికొని దేవవైఖానస పుణ్యభామినులతో మంగళకలశలు, దివ్యదీపికలు, చేతులనిడికొని మంగళాశీర్వాదము లొనరించుచు నలుదెసల మంగళారోపణమొనర్చిరి. మంగళగీతములాలపించిరి. శ్రీ కృష్ణలీలలు వినోదముగఁబాడిరి. ఇట్లా వేంకటేశ్వర దేవు కళ్యాణమునకు.నంకురార్పణము కావింపఁబడెను. నలువైపుల జలపూర్ణకలశ లారోపించి సూత్రవేష్టనముంగావించి వానినడుమ నొక పీటనుంచి యావేల్పువెలందుకలిట్లనిరి. ఓ పురుషోత్తమా లెండు, రండు. సూత్రమధ్యమున నీపిఠికనలంకరింపుడు.

కమలాదేవి కమలనయనుంగనుగొని యిట్లనియెను. ప్రాణప్రియా వేంకటా చలనాథా! మీహృదయమును నేనెఱింగితిని. పురుషవరా! మన్మనోహరా! మీ కుందైలాభిషేకమునేన చేయుదును, అభ్యంగనము చేయింతును. లేలెండు. రండిదో మంగళ పీఠమునఁగూర్చుండుఁడు; విచారమును విడువుడు. ఇట్లను చున్న రమామణిని విన్న కట్టినెచ్చెలి కరము ప్రసన్నుఁడై కన్నుల నానందాశ్రులు నించుచు గశ్యపాత్రి భరద్వాజ విశ్వామిత్రాదిమునుల కెల్ల బ్రమోదముంగలిగించుచు లోకసమ్మోహనంబుగ వసిష్టముని వరునకుం బ్రణామమొనర్చియిట్లనియెను. బ్రహ్మవరా! తపోధనా మంగళస్నానము నొనర్పనాకనుమతి నిండు. అన్నవినియరుంధతీ మనోనాథుఁడు, పురోహితుఁడు "అట్లే యగుగాత" మనియెను. శ్రీహరియుఁబత్నీయుతులను యతులను, వెలదులతోడి వేల్పులనుగనుంగొని వల్లెయనిపించికొని లేచి సింహగమనమున ముందునకుసాగెను. అప్పుడె యబ్ధిరాజతనయ లోకమాతయు దనచెలిమి కత్తెల వైపున కింతమోము త్రిప్పి కనుంగొనెను. వారును నాజగజ్జనని తలంపెఱింగి, వలయువస్తువుల సేకరించికొని వచ్చి కార్యాచరణమునకుంబూనికొనిరి. ప్రీతికన్నియ సుగంధతైలముంగొని వచ్చెను. శ్రుతి మృదుదుకూలముంబట్టికొని వచ్చి ప్రభుని జెంగట నిలిచెను. ప్రమోదమున స్మృతి సుందరాభరణములంగొని వచ్చెను. ధృతియద్దమును, కాంతి కస్తూరియు, లజ్జ యగరు కర్పూరాదియుంగొని వచ్చి యాహరి జెంగట నిలిచియుండిరి. కీరిటియు, దానుబంగరు పట్టుపుట్టమును, నవరత్నజటిత నవ్యజాంబూనదమయకిరీటమును దెచ్చి పుండరీకాక్షు

నండనిలిచెను. ఇంద్రాణి ఛత్రముంబట్ట గౌరీ సరస్వతులిరువైపుల జామరములఁబట్టి నిలిచిరి. జయవిజయలు వ్యజనంబులు విసరసాగిరి. తోడి తొయ్యలు లెల్లరుం దోతెంచుటంగన్న యాహరిప్రియయునందఱఁ దగురీతుల నాదరసన్మానములఁ బరితృప్తులం బొనర్చెను. పుణ్యవనితలును లక్ష్మీయుతులై యాదేవుం బూర్వాభిముఖముగ నారత్నపీఠమున గూర్చుండజేసిరి. సింధురాజ తనయయిందిరయు నా హృషీకేశు కేశములు, సిగవిప్పి విరియించి బంగరు గిన్నెలో సుగంధిత తైలముంగొని వచ్చి జగత్కళ్యాణాభిలాషను వెలిబుచ్చుచు ముమ్మారా దేవుమూర్ధమునం బోసిత్రిప్పి మృదుకరములనలమెను. లోకకళ్యాణకరులకు మీకు నిత్యకళ్యాణము. జగత్కుటుంబికి మీకుఁబుత్రపౌత్రాభివృద్ధియు నిజకుటుంబాభివృద్ధియు నమితముగ నగుగాత. పర్వేశునకు సర్వాధినాయకునకు మీకు జతుర్దశభువనంబుల నేకఛత్రాధి పత్యంబయగుత; మనుచు బలికెను. ఆవెనుకఁబుష్యాంగనలొక్కరొక్కరే తైలాభిషేకముం బొనరించుచు నాశీర్వాదములు పలికిరి. దివ్యాంగనలప్పుడు దేవునొడలున సుగంధిత తైలములు జందనాగరు కస్తూర్యాది సుగంధద్రవ్యములంజేర్చి వసువున నలుగులిడిరి. గజరాజగమనలు తమకరంబులం గొని తెచ్చి యిచ్చిన కుందనపుంగుండిగల నాకాశగంగను, చతుస్సముద్ర జలముల బుణ్యతీర్థమ్ములంగొని యాకలుముల చెలియాదేవునకు జలకమార్చెను. పన్నీట నోలలాడించెను. నునుమెత్తని వస్త్రమునం దడియొత్తెను. దేవుని తనువల్లికి, శిరోజములకు నగరు సాంబ్రాణులు ధూపము లిడి చెమ్మఁబోజేసిరి. తల్లి వకుళమాలిక నలిననాభుని నీలాంగకముల నపరంజి రజమ్మునఁ బొదివిన సురభిళసుగంధములలమెను. నలువరాణి గీర్వాణి మంగళ గీతములు పాడెను. పద్మమంగళమంగళ హారతి నొసంగెను. మొదలి ముత్తైదువ యరుంధతియాశీర్వదించెను. పాల్కడలిపట్టి కైదండనొనగి పీట నుండిదించెను. దివ్యమంగళ వాద్యములు తూర్యారావములు చెలంగుచుండ వేల్పులజేజే బంగరు మొలనూలుననొప్పు కటిని బంగరు పట్టుపీతాంబరమును నందముగగట్టికొనెను. ఆపైమొలను సువర్ణంబగు పట్టి యొప్ప, నంచుల నందమగు వలెవాటు నమరించుకొనెను. మూర్ధమున ముకుటముంపఁబడెను. పద్మాలయు యాదామోదరునొడలున నందాలతొడవులనిడియెను. ఉరమున శ్రీవత్సము, దానికిఁబ్రక్కగ జింతామణి, కంఠమున వనమాలిక యెప్పుచుండ, నొక యంగనామణి మొదట పిలువుటద్దముంబట్టి చూపవేరొక తోయజాక్షి దర్పణస్ఫుటమగు తోయజాక్షు నొడలున మూర్ధపుండ్రములను దీర్చిదిద్దెను. రతియుశచియు జామరములు వీచిరి. ఊర్ధసిక్థేతచ్ఛత్రముంబట్టెను. ముద్దులకూతురు గంగామతల్లి మందాకిని పితృదేవుని మారవుని పాదములకుం బాదుకలుతొడిగెను. భక్త జనుల శరణాగతుల దుఃఖములు దూరముగ జేయు, రాతినాతిగఁజేసిన పావన పదపద్మములను ధరణి నిడికొనుచు మెల్లని నడకలనాచల్లని దేవుడు వరాసనముకడకుం జేరెను.

బ్రహ్మాది దేవవరులు, నింద్రాది లోకపాలురు, గశ్యపాది మునిశ్రేష్ఠులు, వసిష్టాది తపోధనులు, సనక సనందనాది యోగివరులు, భృగ్వాది ఋషీశ్వరులు, నర్యమాది పితరులు, దుంబురాది గాయకోత్తములు, రంభాది నర్తకీమతల్లులు, సూతమాగధ వందీజనంబులును డెందమున నమందానందంబు కందలింపఁ గన్నుల విందుగఁ గనుఁగొనుచుఁ బరివేష్టించియుండ నటస్వామి పుష్కరిణీ దక్షిణతీరమున వరాసనమున నాపురుషోత్తముఁడు సుఖావిష్టుండాయెను. అప్పుడు దేవుని మాతృదేవత వకుళమాలిక తనకోడలిని లోకమాతను గలుముల జవరాలిని గని ఓ కళ్యాణీ మాయయ్య లలాట పట్టిం గుంకుమరేఖం దిద్దుమా ! యుననప్పుడె యామంగళదేవత పతిదేవుకడకుం బోయి నిద్దంపుటద్దంబు బట్టి యాదేవునుదుటఁ గుంకుమమున నందముగఁ గళ్యాణపుం బొట్టుతీర్చిదిద్దెను.

దైవజ్ఞులు గుణించిగణించి చెప్పిన, నప్పుడమంచి మూరుతమని యాలోకనుతుఁడు, లోకేశుఁడు, లోకకర్తలోకవిడంబనముగ గంభీర సింహగమనమున కశ్యపాత్రి భరద్వాజ వసిష్టాది మహామునులకుం బెద్దలకుం దరిసి పేరు పేరుగ వందనములాచరించెను. విద్యుక్తములగు సంధ్యోపాసనాదికములు నిర్వర్తించెను. సమయాను కూలములగు కర్మలెల్ల నెఱవేర్చి, ముమ్మరమ్మగు సమ్మదమ్మున బ్రహ్మవరు వసిష్ట భగవానుం బిలిచి యిట్లనెను.

మునిశ్రేష్ఠా! వసిష్టా! ముందు జరుగఁదగు కార్యముల నాచరింపుఁడు. అన్నవాసుదేవుని విని మంత్రవేది కార్యవేత్త యావసిష్టమునివరుఁడట నప్పుడె చతురస్రముగ,ముక్తాఫలాలంకృతముగ నవరత్న వేదికను రచించి యందు శ్రీనివాసు నుపవిష్ణునొనరించెను. విధి పూర్వకముగ సంకల్పమొనరించి ద్విజవరులకు వరణమిచ్చి పుణ్యాహవాచముం గొనసాగించెను. తదనంతరమున సృష్టికర్తయగు పితామహుఁడష్టవర్గము సుసంపన్న మొనర్చెను. పిమ్మట విధియుతముగ వేదవిదులగు బ్రాహ్మణుల సత్కరించి మంగళవాద్యకారులఁ బెద్దగ నాదరించి సదక్షిణలతోఁ దాంబూలము లొసంగెను. అనంతరమువం దిక్కుంగల దేవునిష్టులు, నింకను గల భక్తవరులు వస్త్రాదికముల నెంతయు సత్కృతులైరి. ఇట్లు విధి విధానమునఁ గర్మలనెల్ల నిర్వర్తించి వసిష్టముని వరుఁడు శ్రీనివాసుతో "నోస్వయంభూ! మీకులదైవతమేమి? తత్ప్రతిష్ఠాపన మొనరింపవలయు వివరింపవే" యనిన విని పక్కిడాల్వేల్పు అరుంధతీ పతింగని యిట్లనియెను. ఓమునికుంజరా! మాకులదేవత కళ్యాణియగు శమి యని యెఱుంగుఁడు. మాకేకాదు పాండవులకును నాకళ్యాణియే కులదేవత. ఇందాలోచింపవలసినదేమియు లేదు. అనినంత నావృక్ష శ్రేష్ఠమెటనున్నదా? యనుకొనుచున్నంత వినిన కుంభసంభవుఁడగస్త్యముని వృషభుండల్లన నిట్లనియెను. పూజ్యాలారా! ఇచ్చటి కుత్తర దిగ్భాగమునఁ గుమారతీర్థంబున నావృక్షరాజంబొండు కలదు: అటకుంబోయి దానింగొనిరాఁ దగును: అనునంతన వినియప్పుడ తనవారితోఁగదలిపోయి యాదేవదేవుఁడు కులదేవతయని యాశమీవృక్షమునకు ముమ్మారు ప్రదక్షిణ మొనరించి యిట్లని నమస్కరించెను.

ద్విపద :-

శమిమాదు పాపాల శమియింపుమమ్మ
శమి! శత్రునాశిని! శమిసౌఖ్యధాత్రి ॥
శ్రీరాము మెచ్చు, కిరీటివిల్దారి
కోరి మ్రొక్కెద భక్తి కూర్చుమా శుభము॥
అమరుల కిష్టమై యమరెడితల్లి
యమలమౌ మైత్రి మాకలరించు మిచట ॥
మాకు నారాజేంద్రు మధ్యనోతల్లి
ఏకలహములేమి లేకయుండుతను॥
తల్లి కళ్యాణంబు తగఁ గూర్పుమమ్మ
యెల్లరమదిఁదమి యెసఁగ మోదమ్ము॥

ఓ శమీమాపాపాల శమింపఁజేయుము. హేశమీ! శత్రునాశమొనరించు నోతల్లీ, అర్జును ధనుర్ధారిణీ! శ్రీరామునకుం బ్రియమగు నోశమీమాతా! ఏష్నములేమియుఁ గలుగకుండఁ గమాకు ఁగళ్యాణమును గలిగింపుము. ఓ సురప్రియా! మాకు దేవతలకును, ఆరాజవరునకును నడుమనే విధములగు కలహములును గలుగకుండునుగాక!

ఇట్లు కులదేవతను, దేవార్చితను విధివిధానమున నర్చించి యాతరురాజము నుండి చిన్నఱెమ్మనొకటి త్రుంచితీసి తలనిడికొని మంగళవాద్య ధ్వనులు రోదసి నిండుచుండఁ దనవారితో దంతిగమనమున మఱలి స్వసానమునకు వచ్చిచేరెను. అట్లు మఱలి వచ్చి, యాజేజేవసిష్ఠగుల బ్రాహ్మణుంగనుంగొని వినయమున "నో గురుదేవా! యీకులదైవతము నెచ్చటనుంచునది?" అనుచుండ వినియచ్చటనె యున్ననారదుఁడు తరిగట్టు దాని దరికింజని యిట్లనియెను. "తండ్రీ! ధైర్యారీ! మనకుల దేవతనిట, మీరెవ్వరినెలవుననెలవుకొని యున్నవారో యావరాహదేవునింటనే యుంచి పూజించునది. పూర్వము నుండియు విద్వజ్జనుల మతమిదియ తొలుత నాతొలివేలుపు నలువయు నట్లన నియమించెను. అను నారదుపలుకు లాలించి మధుసూదనుఁడు వసిష్ఠునితోఁగూడి యావరాహదేవు నింటికింజని యాదేవేశుతో నిట్లనియెను. గోవిందా! భూరమణా! మీయనుగ్రహముననే వివాహము చేసికొనుచున్నవాడను. మీరును ధరణీకాంతయు బయలుదేరి నాపెండ్లికి నారాయణపురమునకుం దయచేసి నన్నుంగృతార్థుం జేయుదురుగాత. అన్న శ్రీనివాసుని వినియచ్యుత దేవా!మీపెండ్లి వినియెంతయు నానందమాయెను. కాని యిటనాచేను పంటముఖమునకు వచ్చినది. అదివీడి వచ్చుట కవకాశమేమియు లేదు. నాకుమారుగ వసుధాంగనయు మాయింటిపెద్ద వకుళమాతయు రాఁగలరు. నావచ్చినట్లుగనె తలంచునది. అను నావరాహదేవు నాలించి వేంకటేశుం డిట్లనియెను. మంచిది మీయభీష్టమెట్లట్ల కానిండు. అయిన మీయెడ మాకులదేవతనుంప వచ్చితిని. దానికి మీరంగీకరింతురనియే యూహించుచున్నారమని వల్క నా వరాహదేవుఁడును వల్లె యనియెను. ఒక్కరయ్యు నిర్వురుగఁ దోచి పొనరించువారి యీవినోద లీలకందలి పెద్దలే ముగ్గులై మురిసిరి. అంత రత్నాలంకృతమగు బంగరు

కలశయం దా కులదేవత నుంచి పట్టు పుట్టంబు చుట్టి విధియుతముగఁ బూజించి యటవరాహ భగవాను నింటనుంచి, తిరిగి తననెలవు పట్టుం జేరికొని యిట్లని చింతించెను. ఇప్పుడెపయనమయి నారాయణపురమునకుం బోవలయును. ఆలసింపనేమియుం దగదు. ఇట్లని యపుడ చతురానను లోకేశుంబిలిచి, తాత! ముహూర్తమా దరియుచున్నది. పోవలసిన దూరమా, చాలకలదు. తొందరగ మనవారినందఱి సంసిద్ధమొనర్పుము, పయనింపుము, వేవేగ నారాయణపురముం జేరవలయును. ఇటనేమియు నాలసింపఁదగదు. నా సురజ్యేష్ఠుఁడు పరమేష్ఠి మాధవుంగనుంగొని యిట్లనియెను. పితృదేవా! మనము తొందరగఁ బోవలయునంట నిక్కమే. అయినను బుణ్యాహవాచనమునకుం బిదప, గులదేవతా పూజానంతరమున నుపవాసముంటఁదగదు. అదియుం గాక యెల్లవారును నాకళ్లతోనున్నవారు. వెంటనే భోజనములకుం దగునేర్పాటులు చేయింపవలయును. భోజనానంతరముననే మనము కదలిపోవలయును. అనునంత నాదేవుండును అట్లనే కానిమ్మ. నీపలుకులెంతయు నొప్పియున్నవి. కావలసిన కార్యమంతయుఁ దగురీతిం దొందరగ నెఱవేర్చి పయనమున కెల్లర నాయత్తముచేయుము." అనగనప్పుడ భోజనములకు వలయునేర్పాటులన్నియు నతిత్వరితగతిం జరిగెను. ఎల్లరును దృప్తులైన పిమ్మట నెల్లవారును తరలిపోకకు సంసిద్ధులగుచుండిరి. అటవారటు పయనంబులగుచుండ నిట శ్రీనివాసుఁడు హరవిరించులతో నిట్లనెను. మనము పోవునది మహారాజుకడకు, వియ్యమునకు, వట్టిచేతులతోఁ బోయిన నదియెంతరాణించును? ఏమిబాగు? ఏ విషయమునను మనచేయి క్రిందుకాకుండ వారితో సరితూగినపుడే కదా! మనప్రతిష్ఠ.

అంత నాదేవుడప్పుడు గుహ్యకేశ్వరుం బిలిపించి యాతనితో వ్యోమపాదుం డిట్టులనియెను. యక్షరాజా! ఇప్పుడు నీతో మాకుంబని కలిగినది. ఈ పెండ్లికిం గావలసిన విత్తమును, వస్తుసామాగ్రిని సమకూర్చిపెట్టుము. దానికగునాధనం బంతయుఁ ద్వరలోనే నీకుం చెల్లించికొందును. కాదనకుము. ఇప్పుడు మా మర్యాదయంతయు నీచేతులనున్నది. అననది వినుచున్న యాధనదున కేమనవలయునో తెలియరాదయ్యెను. మనసునకెంతయు దబ్బిబ్బు కాగా మెల్లననిట్లనియెను. దేవా! దేవాధిదేవ! ఎందులకీ విచిత్రసంభాషణలు? మేమెల్ల మీవారలము. మాదనునదియు మీయదియ. మేముమీరెట్లన్న నటులనే చేయువారలము. మాయనుకొను నీయంతయు మీరిచ్చినదియే. మాది మాకిచ్చుట మడిమాన్యములిచ్చుట, యన్నట్టుగ నున్నది. మీరిచ్చినది మీకిచ్చుటయు నప్పా? ఈ చరాచర జగత్తంతయు మీయధీనము. ఈ యందఱిలో, నేనొకఁడను. నేనేమాత్రము వాఁడను. మీయానచే నేనీధనమునకు రక్షకుఁడను మాత్రము. దానినిచ్చుటకుం గాని పుచ్చికొనుటకుంగాని నాకేమియధికారముకలదు? ఇచ్చునది మీరె, పుచ్చుకొనునది మీరలే. సర్వమునకు మీరలే యధికారులు. మీదిమీకప్పా? మఱలనది తీర్చుటయా? ఇట్లనుట యెల్లమాయెడ మీచిన్న చూపేమో? యని వెఱవగుచున్నది. అనవిని యాయేడుకొండల వాఁడిట్లనియెను. ఏమి? ఈ యంతయునేనిచ్చినదా? అబ్బురముగ నున్నదే. పోనీ యట్లేయనుకొందుము. నీమాట నెందులకుఁ గాదనవలెను.కాని యొకపరి నీకిచ్చినది నీదేయగును; ఇక మాదెట్లగును? అదీగాక నామాట నాలింపుము. నేను కాలానుసరణముగ నీభూమినవతరించితిని.

వచ్చునపుడు మద్దామము నుండియిటకు నొకకాసేనియు వెంటఁగొని రాలేదు; మఱిలఁబోవునప్పుడొక్కకానియుం కొనిపోవువాడనుగాను. ఇట నిర్లిప్తుడుగ నుండి నిర్లిప్తుడుగాఁ బోవుటయే నాధర్మము. కావుననేమైన నీకార్యమును నీకార్యముగ గౌరవముగ గట్టెక్కించుము. అదియె మాకుంబదివేలు. ఇందేమియు వెనుకాడకుము; కొంకకుము, ఏమఱకుము. ఇదియమాకోరిక. నీవు తప్పక మాకీమాత్రము చేయుదువని యెంతయు నాసించుచున్నాము. అనవిని నరవాహనుఁ డిట్లనియెను. మాధవా! మీరేమేనియనుఁడు. ఇదియంతయు, మానవధర్మములు, మాకర్తవ్యములు, పొనరింప మాటలఁజెప్పక చేతలంజెప్పుటయె. మీయాన యెట్టులట్టులె చరించుట మావిధి. ఇప్పుడె పోయి నాశక్తికొలఁదిగ నాకర్తవ్యము పొనరింతును. ఎల్లవస్తువుల సమకూర్చికొని వత్తును. ఆపై నన్నింటికిని మీరేకలరు. అనుచునాదేవువద్ద సెలవుతీసికొని యాతఁడు వెడలిపోయెను. పోయియప్పుడ యాధనపతి వలయుధనమును, పరికరములు సేవకులచేఁ బట్టించికొని వచ్చి శ్రీనివాసునెదుట నుంచి లక్ష్మీపతి! మీరు సత్యస్వరూపులు, సత్యము లేనిచో నారాయణుఁడును లేడందురు. సత్యనారాయణ దేవా! ఇదిగో మీయడిగిన ధనమంతయు, వస్తువులన్నియు గొనిరాబడెను. వీనిగ్రహింపుడు. మమ్మనుగ్రహింపుడు అనెను.

ఆదియాలించి చూచిన సిరివల్లభుఁడు మందమందస్మితం బొనరించుచు నాయనా! వలయుసంభారములన్నియు నీవ యీధనముతో సమకూర్పవలయును. అన్నిట నీకుఁదగు చేదోడు వాదోడుగా నీ హిరణ్యగర్భుఁడు నాహైమవతీ నాథుఁడు నండగనుండఁగలరనుచు వారింగని మీమువ్వురిప్పుడెకదలి తొందరగఁబోయి, భోజ్యపదార్థములు, మంగళద్రవ్యములు, వస్త్రాదికములు, దివ్యాభరణములు మొదలగునవి వలయునవెల్ల యోచించి, తీసికొనిరండు దయచేయుడు. ఎందును ఏకొఱంతయు రానీయకుఁడు. ఇదియ మీకర్తవ్యము. ఇదియంతయు మీద, మీద భాద్యత అనవారు మువ్వురును అట్లకావుతమని యుపేంద్రుకడ సెలవుకైకొని వెడలిపోయిరి.

అప్పుడె కుమారానీతుఁడైవచ్చిన వైశ్వానరుంగాంచి, స్వాహాదేవితోఁ గూడి యోవీతి హోత్రా! యిట నెల్లవారికిం గావలయు నిష్టపుష్ట భోజనములనిడవలయును. జాతవేదా! నీవును బత్నీయుతుండవై వేవేగవంటలఁ గావింపుము. తొందరపడుము. ఆలసింపకుము. ఇంతకేచాల సమయమైనది. అందఱుంగడుంగడుగ నాకలితోనున్నవారలని యా సర్వేశ్వరుండు పలికెను. అంతనావహ్ని దేవుండును నప్పుడ నిజదేవితోఁ గదలిపోయి పంచభక్ష్యపరమాన్నంబుల వందటి కన్నివిధంబుల సుయోగ్యంబులుగాఁ బచరించెను. అటఁ బదార్థంబు లేడేడు కొండలట్ల రాసులుగా విస్తరిల్లియు, సరోవరములట్ల వ్యాపించియునుండెను. భక్ష్య, భోజ్య, బోష్య, లేహ్య, పానీయము లెంతెంతయో యింపుగ, సొంపుగ, రుచ్యంబులుగ సమకూర్పంబడెను. దేవునివెండ్లికేమి లోటగును. సన్నబియ్యపు టన్నము, మిరియన్నము, తియ్యన్నము, సెక్కరపొంగలి, పులిహోర, దధ్యోదనము, క్షీరాన్నము నాదిగవింత వింతయన్నములొకయెడ మండెను. వేరొకవంక చపాతీలు, పూరీలు, పుల్కాలు, అట్లు, బొబ్బట్లు, పాలకోవాలు, బజ్జీలు, కజ్జికాయలు, జిలేబులు, చంద్రాపురులు, లడ్డులు, మిఠాయిలు, మినపసున్నులు, పెనగసున్నులు, అమృతగుటకులు,

కొబ్బరిగుల్లలు, హల్వాలు, బిస్కట్లు, పూరీలును, మఱియొకదఱి వడలు, ఆవడలు, గారెలు, చిట్టిగారెలు, బూరెలు, అప్పములు, చేగోడీలు, పకోడీలు, ఇడ్లీలు, దోసెలు, మున్నగునవియును, ఇంకొకచోకూరలు, పచ్చడులు, పులుసులు, పప్పులు, మొదలగునవియు నివియవియేమియింకను నేమేమియో పేర్కొనవశముగాని, విన్నను, గన్నను నోరూరు, తినినంత ప్రాణములు లేచివచ్చుచవులుప్పతిల్లు వంటకము లమితముగ ననువుగ నమర్పబడియుండెను. వంటకములన్నియు సంసిద్ధము లయినంతనాధనంజయుండు సర్వము సంసిద్ధమని తరిగట్టు దారికిం జెప్పెను. అంత నాతొలివేల్పును దగువారింబంపి యందఱిం భోజనములకు నాహ్వానింపఁజేసెను. సగౌరవముగఁ బిలుపులందిన కస్యపాదిమునులు, నింద్రాదిదేవతలు, నెల్లజనులు నందఱును దమకమున వచ్చి తమతమ కనుకూలములగు నాయాతావుల నాశనశుద్ధిగ, బంతులు తీరికూరుచుండిరి. పాత్రాభికారమాయెను. అగుటయే తడవుగ నెందుండి వచ్చిరోకదా! యావడ్డనకాంద్రు కనుమూసి తెఱచునంతలో విస్తళ్లన్నియు వడ్డనలై వంటకములతో నిండియుండెను. వింతయేమన నెవరికిఁగావలసినవి వలసినంతగ వారియెదుటం బాగుగ నమరియుండెను.

అంత వేంకటేశుఁడు సురజ్యేష్ఠుంగనుంగొని ఓయీ హిరణ్యగర్భా! తొలుదొల్త దివ్యార్చనము నొనరింపందగును. అంతఁదనుక నేరికి నివేదింపందగదు. అనిన కట్టినెచ్చెలితో జన్నిగట్టిట్లనియె. దేవా! నిన్నే దేవాదిదేవునిగా సర్వజ్ఞునిగా, సర్వభోక్తగా సర్వలోకేశునిగా నెఱుంగుదుము. నిన్నుంగాక యన్యులెఱుంగము. అట్టిచో మునుమున్ను నెవ్వని నర్చించి నివేదించునది? అనునజునకుఁ గమలాపతి, నీకునేఁ జెప్పవలసినదేమున్నది? అయిన నాచెప్పునదివినుము. సదాచారమును గొనసాగింపనే వలయును. దానివమ్మ చేయుట మనకుందగదు. అహోబిల నృసింహదేవునిం దొలిపూజలఁ దనియించుటెంతయు మనకు నొప్పును. ఆ దేవునర్చించి నివేదన లర్పింతము అనియెను. అబ్జయోనియు మునివరుల యార్యులయనుమతింగొని నృసింహునర్చించెను. శ్రీనివాసుఁడును భక్తిశ్రద్ధలతో

శ్లో॥ ఏకోవిష్ణుర్మహద్భూతం ॥ పృథగ్భూతాన్యనేకశః ॥
త్రిలోకాన్ వ్యాప్యభూతాత్మా ॥ భుంక్తేవిశ్వభుగవ్యయః॥

తే॥ సర్వభూతాంతరాత్ముండు సర్వమయుఁడు
నొక్కఁడై పెక్కురూపాల నొప్పుదేవుఁ
డెల్లలోకాలు దనయందు, నెల్లఁదాను
నవ్యయుం డనన్యుండు నేకైకమూర్తి

గీ॥ విష్ణుఁడు విరాట్స్వ రూపుండు విశ్వభోక్త
యైన దేవునకును భక్తినప్పనంబు
ఒక్కఁడై తానెయన్నింటఁ బెక్కుగతుల
నలమియంతయుఁ గొను దేవు నభినుతింతు

నర్వభూతాంతరాత్ముండును, నవ్యయుండును విశ్వభోక్తయునగు విరాట్స్వరూపుడు నన్యుండు, తానొక్కడె యెల్లలోకముల ననేకరూపముల ననేక విధముల వ్యాపించి యంతయు ననుభవించుచున్నాడు. అట్టియేకైక దేవునర్చించుచున్నాము. అనితలంచుచు నంతయు శ్రీకృష్ణార్పణమనుచు నర్చనవిధానమును జరిపెను. ఆమోద గ్రహములను, నారాధ్యదేవతలను, నావాహనమొనర్చి పుష్పాక్షతలతోఁ, బవిత్రజలములతో, సుగంధిత ధూపదీపములతో, గంధాద్యనులేపనములతో, బూజించి పరితృప్తుల నొనరించెను. ఆపై భూదేవులను విధివిహితముగఁ బూజించి తనియించెను. అంతగోవిందుండు కస్యపాదుల నెల్లర భోజనములకుపక్రమింప నర్చించెను. జ్ఞాన ప్రపూర్ణులు, సర్వజ్ఞులునగు మీయారాధనము నాచేనేమగును? కొండంత దేవునకుఁ గొండంత పత్రియా? ఎక్కడసాధ్యము నాచేయు నీకొద్దిపూజనే ఘనముగనెంచి, యిటనావలనఁ గలుగుకొరంతలు పరిగణింపక కొండంతలం గోరంతలుగఁ ద్రోసిపుచ్చి మన్నింతురుగాత. మనసుంచి భక్తితో నాయిచ్చు నీస్వల్పము నేమేరువుగ నెంచి పరితృప్తిగ భుజియించి తనియుదురుగాక. నన్నుందనియింతురుగాక! మీతనియుటయె నాకుం బదివేలు. మిమ్మెల్లరం సంతృప్తినొందించుట కంటెను నాకిఁకఁ గావలసినదేమున్నది? అనుచు లోకమర్యాదను మర్యాదగఁబలుకుచున్న నాయలొకికు దేవుదేవుంగని యాభూదేవులాత్మాభిజ్ఞులిట్లనిరి. ఓదేవదేవా! ఇదియంతయు మీవిడంబనంబు. ఇదియొక మాయానటన ఇయ్యది మీచేతల మానడతలుదిద్దు జతనమొక మటియెండుకాదు. ఇదియెటింగి నడుచుకొనంగలిగిన మేముధన్యులము. మాయావాగురులం జిక్కికొనకుండ మమ్మింగాపాడుభారము మీయదియ మేమెవ్వరము? ఎక్కడివారము? మేమెంతవారము? మాగమ్యమేమి? అంతకుత్తర మొక్కటియ. మీర సర్వము. మీరె చాలు మీరిచ్చునీయన్న మనల్పము, అమృతము. ఇదియె ముక్తిసాధనము. ఈ కలికాలమున దీనిం బొందంగన్న మేము ధన్యులము. కలిమలములంటక యుండఁగల్గుదుముగాత. ఇదియంతయు మీయనుగ్రహము కాకమఱేమి? అనుచు నాదేవుని, దేవునికుడుపును బరిపరి విధములనుతించుచు నాభక్తజనులెల్లరును తృప్తిగ భుజించి త్రేన్చి లేచిరి. భోజనానంతరమున నాశ్రీహరి యెల్లవారలకు యథార్హముగ దాంబూలములిచ్చి సత్కరించి యర్చించెను. బ్రాహ్మణార్చనమైన పిమ్మట నాగరుడ ధ్వజుఁడు భార్యాపుత్ర పౌత్రబంధు మిత్ర పరివారముతోఁ గూడితానును సంతుష్టిగ వినోదవచనము లాడికొనుచు భుజించిలేచెను. బోజనానంతరమున నెల్లరును బరిమెళతాంబూల సేవనమొనరించిరి. ఆ పిమ్మట రాత్రికాగా నాయెడవారెల్లరు నర్హభవనముల హాయిగఁ బరుండి యాదేవువింతలీలలు, విచిత్రములు పలుకులు, తలంచికొనుచు మైమఱచినిదురించిరి. పయనంపు తొందర వేగిరింప నాయందఱు వేకువనె లేచి స్నానాదులందరి వస్త్రాభూషణాదుల నలంకృతులయి, చేరిబమ్మనుగూడి యామొదలివేలుపు మొదలుగ నాయాదినారాయణుదరిఁ జేరిరి. వైకుంఠుండును నప్పటికేయాలస్యమైనదని

పయనమునకుం దొందరించెను. అందందు రాకతడసిన వారింగరుడుండు పోయి వేగిరించి పయనములు గావించి తీసికొని వచ్చెను. ఎల్లవారును బెండ్లికొమరుని నడుమనుంచికొని త్వరితగతిని బయలుదేరిరి.

రథగజతురాది పలువిధ వాహనముల మీఁద వివిధాతిచిత్రవిమానముల మీఁద, నాపెండ్లి పరివారము మంగళ తూర్యరావములతో, వాద్యధ్వనులుతో బయలుదేరెను. హృషీకేశుఁడు గరుడు నారోహించి నడుచుచుండ నాకళ్యాణమూర్తికి ముందుగ హంసవాహనముపైనబ్జజుడు, నిఱుకెలంకుల నందివాహనుఁడును, నైరావతారూఢుఁడును నడచుచుండిరి. మదన వసంత జయంతాదులును, వరుణకుబేరాది దిక్పాలురును, పిరుందన నందమగు సంభాషణముల వేడుక నడకలు సాగించుచుండిరి. వసిష్టాది మునివరులు నత్రిభృగుకశ్యపాది తపోధనులు, సనకాదియోగి పుంగవులు, భక్తులు, భాగవతులు, నాదేవుం బలిసికొని వచ్చుచుండిరి. ఇరుకెలంకుల గంధర్వపతులు రాగము లాలపించుచుండిరి. ఎదుట నప్సరోగణములు తమవాహనములపైననే నృత్యములు చేయుచుండెను. దేవదుందుభులు పెల్లుగమ్రోగసాగెను. ఋషిమునులు వేదవాక్కుల స్వస్తివాచకముల వల్లించుచు దేవువెన్నాడి నడుచుచుండిరి. విష్వక్సేనాది పార్షదులు నలువైపులఁ జేరియుండిరి. మయూరవాహనుఁడు నిజానుచరులతో నెచ్చటఁజూచినఁదనయై యెల్లర హెచ్చరించుచు జాగ్రతగమనముల సాగించుచుండెను. శచీవాణీ రుద్రాణీ కమలాలయాది కాంతామతల్లులు దివ్యములగు రథముల నలంకరించి వకుళాంబను బరివేష్టించి గమనములు సాగించుచుండిరి. ఇట్లా తరలిపెండ్లివా రాకాశ రాజపురంబు నారాయణ నగరమునకుఁ దరలిపోవుచుండ నాదేవుతలపై శేషుఁడు శశిప్రభమగు ఛత్రమునుబట్టెను. వాయువును గబేరుండును జామరములం బట్టివీచుచుండిరి. రత్నఖచిత సువర్ణదండముం గొనివరుణుఁడు వీవనవిసరుచుండెను. ఎందుచూచిన వాద్యగానములు, నావాద్యగానముల కనుకూలములగు నాటపాటలు నొప్పియుండెను. ఎల్లలోకానంద మిందేయిరవొంది నట్లుండెను ఇరవొందినట్లేమి? ఇరవొందియే యుండెను. జగదానందకరుని నారాయణుని పెండ్లిపరివారమున నానందమిరవుకొన్నదన్న వింతయేమి?

ఇందిరారమణుని పెండ్లిపరివారమిట్లు వేంకటనగరాజము నుండి కదలివింతనడకల సాగిపోవుచుండ నాతెరువున కిరుకెలంకులం గల గ్రామములవారిదేమా యని తెలిసియు, దెలియకయుఁ దెలియవలెనని కోరియుఁ జిన్నలుపెద్దలు స్త్రీలు, పురుషులు నాబాలగోపాల మాతెన్నునకుం బొంతలఁజేరి వెన్నుని, వెన్నుని పరివారముంగాంచి, ముదమంది తనిసితటిసి తనియుచుండిరి. మటికొందఱు తాము నాపరివారమునం జేరి పెండ్లినడకలు సాగించిరి.

దేవునకు శ్రీశుకుడాతిథ్య మిచ్చుట

ఇట్లా పెండ్లివారు స్త్రీలు పురుషులు, పిన్నలు పెద్దలు నేభావమున కాభావము వారు గుంపులై కూడియింపగు భాషణముల నానందమున ముందునకు సాగుచుండిరి. ఇసుకపోసిన రాలనట్లున్నదా సంఘము. నడుమ తిలమాత్రావకాశమును జిక్కనటు లుండెను. అటులు వారు పోయిపోయి పద్మతీర్థముం జేరిరి. ఋగ్యజుస్సా మాధర్వణ వేదములచే నెల్లవేళలఁ గీర్తింపంబడు జగత్కారణుడు, జగదభినుతుఁడు, జగత్కళ్యాణకరుఁడు జగదాది, జగద్గురుఁడు, సచ్చిదానంద స్వరూపుడు ఆసిరివల్లభుఁడు, సురాసుర సిద్ధసాధ్యగంధర్వ కిన్నరాప్సరోజనములతో మరుద్గణంబులతోఁ, దపోధనులగు ఋషిమునియోగిపుంగవులతోఁ గూడి గరుడారూఢుఁడై వచ్చుచోనాత్రిలోకాధి నాథువేంకటాధీశునకెదురేగి కాంచి శ్రీశుకదేవుడు మునితిలకుఁడు సాష్టాంగవందనము లాచరించి లేచి కరములు మొగిచి యిట్లని పలికెను.

దేవదేవా! పురుషోత్తమా! వేదాంతగోచరా! బ్రహ్మరుద్రేందాది దేవతలకును నగమ్యుఁడవు నగోచరుఁడవు. నజ్ఞేయుఁడవు నగు లక్ష్మీయుతుని నిన్నుఁబుత్రపౌత్ర మిత్రాదులతో, లోకపాలురతో, మహత్పరివారముతోఁ గండ్లారంగాంచఁ గలుగుచున్నాఁడను. నాయెనర్చిన తపమెల్ల సఫలమాయెను. నా భాగ్యమేభాగ్యము. దయామయా! దైవతముఖ్యా! నాప్రార్థన మాలింపుము. నాయెసంగెడు నాకందమూల ఫలముల సమ్మోదమ్మున నారగించి నాయిచ్చునీయాతిథ్య మంగీకరించి నాకున్మోదంబుం గూర్పుము. అనిన యాతనినాలించి శేషాద్రి వాసుఁడిట్లనెను. ఓ మునికులతిలకా! సరసజనసమ్మతములగు నాయీపలుకులాలింపుము. వేరొక తీరుగ నెంచకుము. నీవావిరాగివి, యేకాకివి, దుర్బలశరీరుఁడవు, బ్రహ్మచారివి, దృఢవ్రతుఁడవు. మేమన్ననోపలువురము, సంసారులము. ఇందుపెక్కురు భూసురోత్తములుంగలరు. అదియుంగాక మేమే నేడే యామహాత్ముని యాకాశరాజవరుని పురముం జేరియచటనే భోజనము చేయవలెనను నిశ్చయమున బయలువెడలితిమి. ఏమిచేయుమందువు? అనుచుండ నాదేవుంగాంచి మునిపుంగవుం డిట్లనియెను. ఓ యిందిరారమణా ! నేనొకయకించనుఁడను. నీవన్ననోదీన దరిద్రజనముల యెడఁ బ్రేమానురక్తులం జూపువాడవు. తమరుభుజించి తనిసిన లోకములెల్ల నాకలి తీరితనియును. ఇందున శంకింపవలసినదేమియు లేదు. అనుచుండ వారి సంభాషణమెల్ల నాలించిన వకుళాదేవి యిట్లు పలికెను. నాయనా! శ్రీనివాసా! ఈమునివరుని మాట మన్నింపుము., కాదనకుము. ఆనాఁడాకాశరాజానకు బాగుగ బోధించి నీవివాహ నిర్ణయమున వీరెంతయు జతనముసలిపిరి. వీరిని సంతోషపెట్టుటయే మనకెంతయు నొప్పును. అనునామెను విని శ్రీనివాసుండు మోమునఁ జిఱునగవెలయ మునితల్లజూనితో నల్లననిట్లనియెను.

ఓ తపోధనా! మీయాదర రసపానమునను వాగమృత భోజనముననే నాకెంతయుం దృప్తియైనది. ఇఁక నీప్రాకృతికములగు పిండివంటలతోఁ బండ్లతో నన్నపానములతో నేమగును? అయినను మీపలుకులఁ దలనిడికొని భోజనమొనరింతుననుచు నప్పుడె గరుడుని మూపుననుండి దిగి సాంత్వనవచనములఁ బత్నితోఁ బుత్రులతో మునికుటీరమునం జేరెను. సుందరకుశాస్తరణంబుల వారెల్లరునుపస్థితులైరి. మునివల్లభుఁడును వదర్మతీర్థంబున సుస్నాతుఁడయి వచ్చిభక్తి పూర్వకముగ నొనర్చినవంటకముల నివ్వరి బియ్యపుటన్నముతో రసవంతములగు పచ్చడులు నింపులగు చారు పులుసులు గూరలు పాయసాన్నములతోఁ బండ్లు దుంపలు నింకను నేమేమియో తొందరగ సమకూర్చికొని భక్తివినమ్రుఁడై తామరాకులు విస్తళ్లుగా బఱచినాయిచ్చి నీకొద్దిపాటి పూజంగ్రహించి నన్నుందనియింపం గోరుచున్నాడనని మనసంతయు అందుంచి వడ్డనసాగించెను. దేవుపదపద్మములు కడిగితుడిచి కూర్చుండఁబెట్టెను. మోమాటము పడక కుడువుండనుచు నడిగియడిగి వడ్డించెను. దేవుఁడును మౌనివరుప్రేమకు ముగ్ధుఁడై యెట్లు తినుచుండెనో, యేమితినుచుండెనో కూడతెలియకయె యా మునిజనోచిత భోజనమ్ము పొనరించి తన్మయుఁడాయెను. ప్రభుననుమతిని లక్ష్మీయువకుళయు, నున్నవారును పరితృప్తిగ నారగించిలేచిరి. ఇట్టులు దైవారాధనమగుచుండ నటవెలుపల నెల్లరందగురీతుల నుపవిష్టులంజేసి మునిసత్కరింపం దలకొనెను. అందుఁగొందఱు తొందరపాటున వారికట మనకిటనా? యని యలిగి మునిని జంకించుచుఁ గడపటనగు మాకీసత్కారమువలదు. ఇదేపోవుదు మనియువ్వెత్తుగ లేచినిలిచిరి. అదికన్న తాపసవరుడించుకఁ తలకెను. అదియంతయు నెఱింగిన యాసర్వాంతర్యామి వాసుదేవుఁడు మనమున నవ్వుకొనుచు వారియజ్ఞానమునకుం గటకటంపడుచు, మెల్లగఁ గుటీరము వెలుపలికి వచ్చి ద్వారబంధముల నిరుచేతులఁబట్టి నిలిచి యటునిటు నెల్లరివైపునకుం బ్రేవని త్రేన్చుచుఁదలత్రిప్పిచూచెను. ఆచూపులోనన యెల్లరియుల్లములు వెల్లుగఁదనిసెను. ఉల్లములతో నుదరములును నిండినట్లాయెను. త్రేన్పులు వచ్చెను. దానితోఁ గొంతజ్ఞానోదయమునాయెను. అంతటఁదమ తప్పునెఱింగి యెడందంగుంది క్రుంగి దేవుంగీర్తించిరి. మునిజనతిలకు మఱిమఱి పొగడ్తల ముంచియెత్తిరి. ఇదియంతయు దేవుననుగ్రహామని యాశుకదేవుఁడాదేవదేవుంగనుచు, నెదనెంచుచు నుప్పొంగెను. అగునగు-

తే ॥ మెచ్చినను గిన్కనెవ్వరు మెచ్చకున్నఁ
గడఁగియిడుమలఁ ద్రోయఁగాఁ గ్రందుకొన్న
నీశుఁడిటు ప్రేమదృక్కుల నిడియెనేని
సౌఖ్యసమ్మోదముల నిండు జనునిబ్రతుకు

తే॥ ఎవ్వఁడేమేని యనికొన్న, నేమిచేయఁ
బూనికొన్నను జింతింపఁ బోలదేమి?
ఉన్నదున్నట్లు కనివిని యొకటనెడఁద
నెటిగి తీర్పిచ్చుదేవుని దెలియఁగన్న

ఇట్లష్టమీ సౌమ్యవాసరమున నటనెయుండి మఱునాఁడు నవమిగురువారమున వేకువనె లేచి గరుడారూఢుఁడై సపరివారముగ హుటాహుటిం బయనమై దేవుడట నుండి కదలిపోయెను.

శ్రీనివాసుని బెండ్లికి - యెదురు సన్నాహము

ఇట్లాదేవుఁడు వియద్రాజపురమ్మును సమలంకృతమ్మును దరిసెను. ఆనాడు సూర్యాస్తమయానంతరమున నట నారాయణపురమున నాకాశరాజు పుత్రికా కళ్యాణోత్సవోత్సాహ మెక్కుడు కాఁగా దాను నష్టవర్గ మొనరించి కూతుపద్మావతికి సుగంధాను లేపనముల మంగళతైలాభ్యంగన మొనరింపంజేసి, దివ్యమాల్యాభరణాలంకృతం గావించెను. తరలిపెండ్లివారు పురముందరియ వచ్చుచుంట వినిరాజుకూతును దివ్యగజరాజాధిరోహణంగావించి, పుత్రమిత్ర పురోహితులు సోదరుఁడు తొండమానుఁడు పరివారము వెంటరాఁ జతురంగములతోఁ బ్రదక్షిణముగఁ బురమున నూరేగుచుఁ బెండ్లివారిని జూడనెదురుసన్నాహముగ వచ్చెను. అట్లు రథగజతురగ పదాతులతో భేరీమృదంగ తూర్యాది మంగళ వాద్యములు చెలంగ, నటగాయక జనుల సందడి దందడిలో, వందిమాగధస్తుతులు, మినుమిట్ట సుందరపతాకలు వియత్తలమున నెగురుచుండ వచ్చు నారాజునాకాశమునఁ జుక్కలనడుమఁ జందురునట్లు విరాజిల్లుచుండెను. అట్లుచనిచని హితమిత సపరివారుఁడు రాజునగరగోపుర ద్వారముకడకుం జేరెను. అంతలో నటకు వచ్చిచేరిన పెండ్లివారికి ఘనముగ స్వాగతమిచ్చెను. సపరివారుఁడగు శ్రీనివాసుంగని ప్రమోదమందెను.

చ॥ అటఁజనికాంచెరాజు వికచాంబుజ దివ్యదళాయతాక్షును
త్కటరుచిజాలనీలతను గాంచన వస్త్రవిభాసితాంగు వేం
కటనగవాసుభక్తజనకల్ప తరున్నరి దీనబంధును
ద్భట సురవైరి దారకుని దైవత, దైవతు శ్రీనివాసునిన్ .

కం॥ గరుడస్కంధారూఢుని
పరిపాలిత విబుధఁ బాణిభాసిత చక్రున్
గరుణారస భరితుని సుం
దరునిం గోవిందు నద్రిధరునిం బరునిన్.

తే॥ కాంచె శ్రీరమ్యవక్షు లోకైక దక్షు
సచ్చిదానందుఁ గనువిందు సర్వలోక
బంధు, శక్రాది పాలక పరిజనవృతు
బుండరీకాక్షు, వైకుంఠు, బుధజనాక్షు.

ఉ॥ చల్లనిచూపువాఁడు, వెదచల్లెడు ప్రేమరసంబువాడు, పెం
పిల్లెడు తేజనం జగము లెల్లను నేలెడివాఁడు, నవ్వురా
జిల్లెడు మోమువాఁడు, విలసిల్లెడు నల్లని దేహయష్టిసొం
పిల్లెడివాఁడు, వేంకట గిరీశుడు దోచెను మోదమిచ్చుచున్.

దేవుని గనినంత రాజు రథావతరణం బట్టి యెనరించి బంధుమిత్రులతోఁ బరివారముతో నెదురేగి స్వాగతమ్ములొనరించెను. కేశవుం దర్శించుచు బలగమ్ముతోఁ దన్మయత నట్టేనిలిచెను. అప్పుడె శ్రీనివాస భగవానుఁడు యా కలుముల జవరాలును దమయెక్కిన వాహనములం దిగి ముందున కడుగులిడిరి. దేవునిం గాంచిన రాజు నేనుధన్యుడను, గృతకృత్యుఁడను, నాపుట్టువు పావనమైనది. అని నెమ్మనమునం దలంచుచు గజారూఢయై యున్న దనబిడ్డను బద్మావతిని మెల్లగఁ జేయూతయిచ్చి దింపి ముందుంచుకొని పురోహితునితో నెదురనడిచెను. శ్రీనివాసుడును దరినున్న నారదుతో దేవమునీ! ఈ యాకాశరాజుతో బాంధవ్యమును నెఱపుట నాజన్మధన్యమైనది. ఇంతకు మున్నే పున్నెముచేసితినో, నాకీరాజవరుతో సంబంధమాయెను. అనుచుండగనే వియన్నృపుడు తోరణద్వారము దాటివచ్చి, వరుఁడని, యల్లుడని, దేవునిగౌరవపురస్సరముగ నటనిడిన యాసనమునం గూర్చుండం జేసి గంధమాల్యాను లేపనంబులం బూజించెను. వస్త్రాభూషణములిచ్చి సత్కరించెను. తక్కుంగలవారును నాదరసత్కారములఁ దమతమకిడిన యాసనములం గూర్చుండిరి. అటనెదురు సన్నాహమునఁ దరలివారికిందగు మర్యాదల నెల్లరకును ఫలహారములతోఁ బానకములీయఁబడెను. పతిదేవుం జూచుకోర్కి మనసుకడుసందడి వెట్టుచుండ, సిబ్బితి నిబ్బరముం ద్రోసి మనమును వెనుకకు లాగుచుండ, నావరారోహపద్మావతీ కన్యమోము నెత్తియు నెత్తకయు వారచూపులఁబరపుచు వరునింజూచుచుండెను పతిదేవుఁడిటుతలఁ ద్రిప్పఁబోగ నావెవంచినతన మోమటుత్రిప్పుచుండెను. అంతలోనన యిటు విశాలాక్షులం ద్రిప్పి మఱల్చి చూచుచుండెను. శ్రీనివాసుఁడును నాకమలనయనను గనులారఁ జూచుచుఁ జూపులు మఱలించుచునుండెను. ఇట్లా పద్మావతీ శ్రీనివాసులు పెద్దలనడుమనుండి దాగుడుమూత లాడుచున్నటులన్యోన్యముం గాంచుచు మురియుచునుండిరి. అందుఁ జేరిన యిరుపరివారముల వారును, నన్యోన్యాలింగనముల, గౌరవవాక్యములఁ బరిచయవాక్కుల

నెంతయుం దనిసిరి. అటనుండి వారెల్లరును దుర్గద్వారముకడనున్న దుర్గామందిరమునకుం జనిరి. పద్మావతి మునుముందుగ మందగమనమునఁ జనుచుండ, మాయలాడానల్లనయ్య యావెనువెన్కనె యడుగుల నడుగులిడుచుఁ జనుచండెను. ఎల్లరును భక్తియుక్తులై గుడిని జేరిరి. ఆలయమునఁ బ్రవేశించిన శ్రీనివాసుఁడు కృత్తివాసురాణివాసము నాదుర్గాదేవింగని నమస్కరించి బత్తిహత్తినమదిని మాహేశ్వరీ జగన్మాతా! ఈ సుందరాంగిని బద్మసంభవను నాకునిల్లాలినిగా, ననుకూలవతిగాఁ జేయుము. అమ్మాయిదేవరమిమ్మా! యనెను.

కం॥ కైమోడ్పులు శర్వాణీ !
కైమోడ్పులు శంభురాణి! కనుగొనుమమ్మా!
యీమానిని బద్మజ నా
భూమిని ననుకూలవతిగ పాలింపుమమా

కు॥ భర్గుని యిల్లాలిని నిను
దుర్గను నిరతంబు భక్తితోఁ దలఁతుమదిన్॥
మార్గంబులు తిన్నగ, జన
వర్గంబుల నడిపిజగతి భద్రత నిడుమా ।

అని నుతించెను. అంత నాసావిత్రీసమ పద్మపత్ర విశాలాక్షి పద్మావతియు నాదేవికి మ్రొక్కి "శంకరు రాణీ, కళ్యాణీ, సర్వమంగళా! ఈ శ్రీనివాసు, రమానాథు, జగన్మయు నాకుంబతిగ, ననుకూలునిగ, నేడుగడగ ననుగ్రహింపుమతల్లీ! భక్తజనకల్పవల్లీ, నిన్నేయేవేళ మదినమ్మియుంటినమ్మా అంబాజగదంబా!" యని ప్రార్థనలు సలిపెను. శంకరు రాణీ కళ్యాణీ! సర్వమంగళా యుమాసతీ! పంకజనయనా! హైమవతీ! పాయనిభక్తి నుతింతునినున్ పంకజనాభుని జగన్మయిన్! బతిగ గతిగనొనరింపుము, నిశ్శంకను, దేవీ కాత్యాయనీ! భక్తజనకల్పకవల్లీ తల్లీ॥ అని కడుంగడుగ నుతించెను. అమోఁద వారాదేవినెద నిలిపికొనియె బయటకు వచ్చి వాహనముల నెక్కి లివిడుదులకు నడిచిరి. శ్రీనివాసుఁడా నారాయణపురవీధుల నూరేగుచుఁ పెండ్లినడకలు సాగించెను. వీధివీధుల సుందరదీపికలు వేనవేలలంకరింపఁబడెను. పూలతో, పత్రితో, నవరత్నములతో, మామిడాకులతోరణములు కూర్పఁబడెను. అందందు నందముగ గెలలతో నరంటిచెట్లను, నాకులతోఁజెఱుకుగడలు, నందంపు పోకమ్రాకులు నాటి నిలుపఁబడెను.

వందిగణములు స్తుతిగీతము లాలపించు చుండ విప్రవరులు మునితిలకులు వేదమంత్రా శీర్వాదములు వల్లెవేచుచుం వేణువీణాతూర్యాదికములు మృదంగఘణవాణకాదికములు మ్రోగుచుండ, గంధర్వులపాటలతో, నప్సరోగణముల

యాటలతో నాయూరేగింపుచూపఱ కనులకింపు గలిగించునదయ్యెను. రాజట్లా తరలివారి నూరేగింపునం గొనిపోయి యొకసుందర భవనమున వరుని నతనివారలవిడియించెను. వెంటఁగల తక్కుంగల యెల్లవారిని వారివారికిం దగు నందంబులగు మందిరంబుల విడియించెను. ఎల్లరకెల్ల సౌకర్యములు నందంద సమకూర్పంబడియుండెను. ఎవ్వరు నెందును గోరంతయుఁగొఱంతగనలేదు. ఎల్లర విడిదెల విడియించి యెల్లరకడ ననుమతింగొని రాజు నిజభవనంబునకుం జనెను. వారెల్లరును దమతమ నెలవుల నిరవుకొనియుండి, వినోదసంభాషణముల సుఖోపవిష్టులై యుండిరి. ఇంతలోనన తొండమాననృపవర్యుఁడు కొద్దిమంది పరివారముతో వచ్చి యెల్లయెడలకుం జనియెల్లర సమాదరంబున వంటలయినవి, వడ్డనలు సాగుచున్నవి. మీరాయలసివచ్చిరి. దూరంపుపయనము. రాత్రియు జాలగడిచినది. తొందరగ భోజనమునకు రాదగునని గంధాక్షతలతోఁ బిలుపులందించెను. మంత్రకరులు, మహర్షులు, వేదవిదుషులు, విప్రవరులు, సురసిద్ధచారణాదులు, తక్కుంగలవారలు, కాంతారత్నములతో, రాజభవనమునకుం బోయిరి. ఎల్లరికాదరసన్మానములతో ననుకూలభోజనములు షడ్రసోపేతముగ వడ్డింపంబడెను. అందఱుం దానఁదనిసి యావిందునందలి పొందిక నన్యోన్యము పొగడుచుఁ జెప్పుకొనుచుఁ దమతమ విడుదులకుం దాంబూలాదులతోఁ జేరిరి. ఇటరాజకుమారుడు వంటకములు, రుచికరములు, నలభీమపాకములు, పట్టించికొని వరుని విడిదెకుం జేరెను. అటనిందిరా శ్రీనివాసులు మాతవకుళమాలికతో శేషునితో, గరుడుతో విందారగించిరి.

సుఖభోజనంబులు తాంబూలసేవనంబులు నయినపిమ్మట నిష్టసంభాషణము లొనరిచుచునే యెల్లవారును మృదుశయ్యల మేనువాల్చిరి. అంతలోననే వారికిం దెలియకయ వచ్చి నిద్రాదేవి వారలం జోకెట్టికన్నులు మొగిపించెను. వారలకు నిదుర పోయినటులనే లేదు. ఇంతలోనవేగయ్యెను. నాఁడు దశమీ శుక్రవారము దేవుఁడును లేచి కాలకృత్యములం దీరి మంగళస్నానమొనరించి గురుదేవుడు వసిష్ఠునితో నిట్లనెను. పూజ్యగురువరా! నేఁడిటనేనును బాల్కడలి పట్టియును మాతయు, బురోహితులు మీరును నుపవాసము లుండవలయుంగదా! అటఁగన్యయుఁ గన్యాదాత రాజును, పతివ్రతామతల్లి రాజపత్నియు, రాజసోదరుఁడును, బురోహితుఁడును నువవసించువారలు. ఇయ్యదియే శుభవివాహక్రమనియమము. ఇఁక, జెప్పునదేమన నేఁడు రాతిరి మూరుతము పది గడియలకు. బ్రాహ్మణులకు, మునులకు నాపైభోజనముతగదు. కావున భోజనాది కార్యములెల్ల నింతకుమున్నె పరిపూర్తికావలయును. అనిగురుననుమతిని గుబేరుం బిలిచి రాజునకుం జెప్పఁబంపెను. గుహ్యకేశ్వరుఁడును నప్పుడపోయి యాకాశనృపతితో శ్రీనివాసుని పలుకులు వినిపించి మఱలివచ్చెను. అఁట రాజవరుఁడును వల్లెయని శ్రీనివాసుడు చెప్పినయటులనె యెల్లరకును ఘనముగ భోజనాదికముల నమర్చి

సదక్షిణతాంబూలాది సత్కారములతో సంతృప్తులం జేసెను. అటు పిమ్మటఁ జతురంగ బలములతోఁ గుమారుఁడు వసుదానుడు, సోదరుడు తొండమానుఁడు వెంటరాగా రత్నజాలరుల నందమగు నంబారితో, జిటిగంటల మ్రోతలతో శరన్మేఘవర్ణమగు నైరావత గజరాజమును వెంట నిడికొని పెండ్లికొమరుని వివాహమంటపమునకు నాహ్వానించి కొనిపో బంధుమిత్రపరివారముతోఁ గేశవు విడిది భవనమునకు మంగళవాద్యములతో రాజవరుడు మందగమనముల వచ్చెను. వచ్చిన సపరివారు, రాజవరుఁ నటఁబెద్దలు సరససమంజసాదరమున నాహ్వానించి సభా మంటపమునకుం గొనిపోయిరి. అట మండపమును నవరత్నజటితములు, సువర్ణమయములునగు అనే స్తంభములతో సమ్యగ్రచితమై సహజకాంతుల మనోహరమై యలరారుచుండెను. దానినడుమ దివ్యవేదికకుఁ బురోహితప్రవరులతో వరుఁడు చేర్పంబడెను. ఆవేదిక చుట్టును బ్రహ్మేంద్రాది దేవతలు, విశ్వామిత్ర, భరద్వాజ, వసిష్టగౌతమ, భృగ్వత్రిపులస్త్య, వాల్మీకి, వైఖానస, దూర్వాసమార్కండేయ గాలవదధీచి, చ్యవనసనక సనందనాది మునులు భక్తవరులు, జటాముకుటధారులు, మృగచర్మాంబరులు తేజోమయులుఁ గశ్యపమహర్షి నెదుట నిడికొని పరివేష్టించియుండిరి. తన్మధ్యంబున శ్రీనివాసుఁడు కనకాంబర సంశోభితుఁడై యలరుచుండఁ దత్సమక్షంబున నంజలిబద్ధుఁడై లోకపితామహుఁడు పితామహుఁడు చతుర్ముఖుఁడు కూర్చుండియుండెను. రాజును మండపద్వారముం దరిసెను. దగ్గరించిన రాజుంగని శ్రీనివాసుఁడు లేచి యెదురుగ వచ్చి కౌగిలించికొని ఓరాజశ్రేష్ఠా! మీరు పెద్దలు వచ్చినపనేమి? అన రాజును వివాహశుభలగ్నము సమీపించుచున్నయది. మిమ్మలనాహ్వానింప వచ్చినవాఁడనన విని శ్రీనివాసుఁడు మీరుపూజ్యులు వయోవృద్ధులు, గుణవృద్ధులు మమ్మల నాహ్వానింప, నాదరములు జరుపమిరె రానక్కరలేదు. యువకుని వసుదాను నియోగింపుడు. అను శ్రీనివాసుని విని రాజానందమంది యట్లనే కానిత్తముగాత" మనియింకను విలంబనమేలను? మూరుతము సమీపించుచున్నది కదా! కార్యక్రమమునకుం దొందరపడుట మేలుకదా యనెను. ఆదివిన్న మునివరుడరుంధతీ వరుఁడు రాజ్ఞీమణి ధరణీరమణీమణితో నిట్లనెను. అంబఁ యరుంధతితోఁ బుణ్యాంగనలతోఁ గూడివరునారాధింపుము. శ్రీనివాసు రమాపతిం బూజింపుము. అన నారాణి యానందాశ్రులు కనులునిండ నప్పుడయటు మోముత్రిప్పి పెండ్లికొమరుని యాననముం గనుంగొనుచు హర్షాతిరేకమునఁ దన్నుందన్యురాలినిగాఁ దలంచుచు భక్తిభావమెద మొదలుకొన దేవునిమూర్తి హృదంబుజమున నుంచికొని పూజించెను. ఆనందమునఁ దబ్బిబ్బగుచున్న యామెంగని యచటి యంగనలెల్ల రబ్బురపాటున సమ్మదమందుచు నిట్లనిరి. తల్లీ ధరణీమతల్లీ! తొలుజాముననే చేసిన పున్నెములేమియోగదా! సచ్చిదానందరూపు పాక్షాన్నరాయణుపూజను. బ్రత్యక్షముగఁ

జేయుచుంటివి. ఇట్టి యీదేవార్చనకే యీవుపుట్టితివేమో. నీజన్మ సార్థకమాయెంజుమా! అనునంతతోయూరకొనక, తల్లీ! మాభాగ్యముం భాగ్యమే. ఇట్లేదేవుంగండ్లారంగాంచు నదృష్టము మాకబ్బినది. అనుచు వారెల్లరిట్లు ప్రశంసలు పొనరించుచుండ నారాణియుఁ గర్పూరగంధకిత తైలములతో, సుగంధిత చందనముతో, నానావిధరత్నాభరణములతో వస్త్రములతో నావికుంఠేశు, శ్రీవేంకటేశుఁ బూజించెను తదుపరిఁ బురోహితుపనుపునఁ బుణ్యపురుషుఁ బురుషోత్తములేపి రాజగజరాజము నారోహింపం జేసెను. గౌరవముగ నాహ్వానితులై శివపరమేష్ఠులు, నింద్రాగ్ని వరుణాది దిక్పాలురు, దేవతలు వసిష్ఠాది మునులు, వనితా రత్నములు బందుమిత్రులు పరివేష్టించి వెంటరా వైకుంఠుండు కదలి బహువిధసుందర జనాకీర్ణము వివిధాలంకార శోభితము, వివిధానేక దీపసందోపితమునగు రాజభవనమును శ్రవణానందములు మంగళవాద్యముల నడుమఁజేరెను. రాజు, జామాతతో నగరునభ్యంతరమునకుంబో నుద్యమించుచుండ నింతలో, రాజమరదలు, తొండమానుభార్య కళ్యాణి, కుంకుమమును జలపాత్రను గొనియెదురుగ వచ్చి వరుని బూజించెను. దిష్టులుదీసెను. ఆవెనుకనె పుండరీకాక్షుఁడు మందిరాభ్యంతరమునఁ బ్రవేశించెను. కళ్యాణమండపమున, రాజుచూపిన సుందర సువర్ణరత్నాసనమునఁ గూర్చుండెను. ఆదేవునిం జుట్టుయొకవైపున నయనానందకరుదామోదరుం గాంచుచు దేవవరులును, నొకతెన్నునఁ బరమపావనులు తపోధనులు మునిగణములును, నొకకెలన లలనాజనంబులును, వేరొకప్రక్కఁ బురజనులును గూరుచుండిరి. రాజభవనమది జనాకీర్ణమై యిసుకపోసిన రాలనట్లుండెను.

శ్రీనివాస కల్యాణ మహోత్సవము

రాజదంపతులును సుగంధతైలములఁ బన్నీట మంగళస్నానము లొనరించి సమలంకృతులై యచటికరుదెంచిరి. సుస్నాతులైన పవిత్రబ్రాహ్మణులు స్వామిపుష్కరిణీ పావనజలంబుల హేమకుంభమునం గొనివచ్చిరి. పిల్లసన్నాయులు, డోలుమద్దెలలాదిగ మంగళవాద్యఘోషములొప్పుచుండ దేవదుందుభులు మ్రోయుచుండ వధూవరులకు మంగళస్నానములు చేయించఁబడెను. వరుఁడు వివాహమంటపమునకుం గొనిరాఁబడెను. బమ్మయు వశిష్టుడు బ్రహ్మలుగా నంకురార్పణతో వివాహకార్యక్రమము ప్రారంభ మాయెను. పసుపులందిన బంగారుతట్టను గూరుచుండం బెట్టిమేనమామ వధువుంగొనివచ్చి పెండ్లిపీటను గూర్చుండంబెట్టెను. విధిపూర్వకముగ సాదరమునఁ గన్యాదానమునకు సంకల్పము చేయఁబడెను. మధుపర్కము లొసంగంబడెను. పురోహితులు సెప్పిన మంత్ర రాజమును దానుచ్చరించుచు రాజవరుఁడు దివ్యజలములు రాజ్ఞీమణి మెల్లననొంచి పోయవరుని శ్రీనివాసుని కాళ్లుకడిగెను. ఆ పవిత్రపాదజలముల భక్తవరుఁడా రాజవరుఁడు

దనశిరమునం దాల్చి భార్యపుత్రసోదరుల శిరములను, భవనమునఁ గోశమున, గజాశ్వరథశాలల, నెల్లెడలఁ జిలకరింపంజేసెను. నేడు నాజన్మ సఫలమాయెను. నాపుట్టువే యెప్పులపుట్టువు. శ్రీనివాసదేవుని యీచరణోదకములచే నాపితరులును బ్రసన్నులై తరించిరనుచుఁ దన్మయతంబలుకుచు నానరపాలుడు శుభలగ్నమున సర్వాలంకార సంశోభితయగు నాకన్యారత్నముం గూతును దైవజ్ఞులు మంగళాష్టములు పలుకుచుండఁ గన్యాదానమొనర్చెను. కన్యాదానసమయమున నానృపతి పెండ్లికొమరుం బూజించి సమాదరమున వేవేలు హేమనిష్కములు, నమూల్య వస్తువాహనములు కట్నములు చదివించియిచ్చెను. వానింగన్న వేంకటేశుఁడు ఏమిదిభూపా! ఇవియన్నియు మీరీయవలయునా? నేను మీబిడ్డడను. బిడ్డనికి మీరీయవలెనే. వీనితోనేమిపని? మీపవిత్రప్రేమయే మాకు మూల్యమగుకానుక. ఆదరకట్నమె మాకుంజాలును. వానితోడనే మనమనసులొకటయి సుఖానందముల మనగలము. ధనకనక వస్తువాహనములు కాదు. వరుడుకోరదగినది, పొందదగినది, పెద్దల యాదరాభిమానములు మాత్రమే. అనుచున్న దేవుని వినుచు రాజాదరమున నెన్నిన్నియో యాభరణములిచ్చి, యలంకరింపఁజేసెను. దివ్యామూల్య బహురత్నఘటిత కిరీటము, కంఠాభరణములు, భుజకీర్తులు, నంగదములు, దండకడియములు, కంకణములు, ముత్తెములకంఠ మాలలు, రత్నహారములు, మణిరంజితాంగుళీయకములు, కర్ణభూషలు, పాదుకలు, తొడిగియలంకరించెను. సర్వాంగభూషణభూషితుఁడగు నాదేవునకు రాజసాలంకృత కన్యాదాన మొసంగుచో బృహస్పతి గురుడు, తానుగాఁ గన్యాగోత్రప్రవరుల జెప్పుచుండెను. అత్రిగోత్రోద్భవయు, సువీరప్రపౌత్రియు, సుధర్మపౌత్రియు, నాకాశ రాజోద్భవయునగు కన్యారత్నమును పద్మావతీ నామను కమలనయనను గమలాక్షా! ధర్మపత్నిగా గ్రహింపుమా! అనినంత వసిష్ఠముని వరుండును. ఓ రాజవరా! వియన్నృపా! యయాతి ప్రభుప్రపౌత్రుండును, నద్భుతతేజోధికుండగు శూరసేనపౌత్రుండును, వసుదేవభూపతి కుమారుండునునగు వేంకటేశనామకునకు వసిష్ఠగోత్రోద్భవునకుగాను నత్రిగోత్రోద్భవయగు నీకన్యారత్నమును సర్వాభరణ భూషితను పద్మావతిని మేము గ్రహించుచున్నాము. వధూవరుల గోత్రప్రవరల నీరీతిని జెప్పినపిమ్మట ధర్మపత్ని ధరణీకాంతతోఁగూడ రాజా కన్యాదానతత్పరుఁడు, ప్రసన్నచిత్తుఁడు నగుచు శ్రీనివాసుతో నిట్లనెను.

పురుషోత్తమా! పుణ్యపురుషా! మదీయకన్యను బద్మావతిని నీకు నర్థాంగిగా ధర్మపత్నిగా, ధర్మార్థకామముల సహచరిగా, ననుచరిగా నొసంగుచున్నాడను గ్రహింపుము. అనుచు ధరణీదేవి బంగరుకలశను బట్టి తనకుడిచేత విడిచిన పవిత్రమంత్రపూత స్వామిపుష్కరిణీ తీర్థజలధారను పొంగారుప్రేమధారతో శ్రీనివాసు దక్షిణహస్తమునం బోయుచుఁగన్యకా దక్షిణహస్తమునుంచి యర్పించి యర్పించెను. అటుపిమ్మట

రాజపురోహిత నిర్దేశమున, క్రమమున, వైవాహిక క్రియలన్నియు నెఱవేర్చెను. ఆ వెనుక వస్త్రగంధానులేపనముల శ్రీనివాసుని వరునిపూజగావించి యాదేవుని కరమున గంకణముం గట్టెను. ఆ పిమ్మట బద్మావతీ కరమునఁ గంకణము కట్టఁబడెను. రాజును బ్రాహ్మణులును బవిత్రకరస్పర్శల నొనర్చియందియిచ్చిన పవిత్రమంగళసూత్రమును బుణ్యవనితలెల్లఁ దమతమ కరపల్లవములఁ దాకి సావిత్రింబలె నీవును నవిరళదీర్ఘసుమంగళివికమ్మ. బహుపుత్రవతివై లోకకళ్యాణము నొనర్పుము. అంచుదీవించుచు నొండొరుల చేతుల కందించిరి. శ్రీనివాసుండు గైకొని యామంగళసూత్రమును బద్మావతీ గళమునఁగట్టెను. ఇట్లు వైవాహిక బంధనమాయెను విడనిమూఁడు ముళ్లు ముచ్చటగఁబడెను. ఆమోఁద మునివరులును బండితవరులును, బురోహితప్రకాండుండు వసిష్టముని తల్లజుఁడును, పద్మావతీవధూరత్నము కరాంజలులనుండి గ్రహించిన, లాజలు యజుర్వేద మంత్ర పూతములుగ నగ్నిని యధావిధిగ హోమములొనరించిరి. వైవాహిక విధులన్నియుఁ జరిపింపఁబడెను. అయిదు దినములు పెండ్లి యధాక్రమముగ నానందముగ జరిగిపోయెను. ఇట్లు క్రమముగ వైవాహిక విధులు సుసంపన్నములు కాగా రాజపురోహితుఁడు స్వస్తి వాచకములతో మునిజనాంజలుల రత్నాక్షతలుంచెను. వారును వేదమంత్రములతో నాశీర్వాదములతోనవి, రాజదంపతుల శిరములపై వధూవరుల శిరములపై జల్లిరి. ఇట్లా పురవాసుల కెల్లరకు నాపెండ్లి యమితామితముదముగఁ గనుల విందుగ, వీనుల విందుగ హృదయామోదముం గలిగించెను. రాజును నానందకందళిత హృదయారవిందుఁడై సదక్షిణ తాంబూలముల బ్రహ్మవిధుల విప్రవరుల నెల్ల జనుల సన్మానించెను. లక్షలాదిగ సవత్సలగో రత్నములను, గజాశ్వములను వస్త్రాభరణముల వలయువారల కెల్ల నిచ్చి పరితృప్తుల నొనరించెను. ఇట్లట నాదశమి దినమున దేవు కళ్యాణోత్సవము పరిపూర్తి కాగా నెల్లరకు, బప్పన్నములు, తీయతీయని పాయసములు మిఠాయులు, హలువాలు, లడ్డులు ఫేణీలు నేమేమియో నవరసభరితములగు పిండివంటలతో భోజ్యములు వడ్డింపంబడెను.

వనితల మధ్యమున నూతన దంపతులకునేక పాత్రమున భోజనము వడ్డింపఁబడెను. దేవునకు నెడమ వైపునఁబెండ్లి కూతురుపవసింపఁ జేయఁబడెను. దేవునకటుప్రక్కగలక్ష్మియుఁదల్లివకుళ మాలికయు నింకను వలయువారును గూరుచుండిరి. అట్లేయట వధువునకుంజెంగట మాతృదేవిధరణీరమణీయు, చెలికత్తెలుంగా వలసినవారుం గూరుచుండిరి.

భోజనములయిన పిమ్మట వేడుకగ వధూవరులచే, బంతులాడించిరి. జూదములాడించిరి. దేవునిచేఁబద్మావతీదేవికి బూలుముడిపించిరి. తాంబూలముల న్యోన్యమునందింపఁజేసిరి. మఱునాఁడుదయమున దేవిచే దేవునకు, నలుగులు పెట్టించి తలంటి నీరు పోయించివలిపంబున నొత్తించిరి. దేవునిచే దేవికి నీరందింపఁజేసిరి. ఇట్టులు

బుణ్యాంగనలు. నూతన దంపతులకు సిబ్బితుల నడుమనుబ్బునఁదబ్బిబ్బులు కూర్చుచు, నానందింపఁజేయుచు నానందించుచుండిరి. ఇట్లుగా నావివాహకార్యక్రమము అయిదు దినములు వేడుకలతో జరిగెను. మూడవదినమున సదస్యమున బూజ్యులగు నెల్లరకు సాదరమునఁబూజలతో గట్నములు కానుకలు నొసంగఁబడెను. పెద్దలయాశీస్సులు శుభాకాంక్షలు మిన్నుముట్టెను. ఆదేవు పెండ్లితో ముల్లోకములకుఁబెండ్లి వేడుకల మునిగి మురిసి నట్లాయెను. అగునగు దేవుడందటివాఁడు గదా. అందటి నానందస్వరూపమున వెలుగొందుచున్నవాఁడు. అందటి కానందము కాకమటేమి? చతుర్దశ భువనములు నానందరసమునఁబొంగిపొరలి వెల్లివిరిసెను. అయిదవదినమున నాకబలి సుసంపన్న మాయెను. దీపజ్వాలావిరాజితములగు నాలుగు కలశలు నాలుగు వైపుల నుంచఁబడెను. ఎదుట వధూవరులు రత్నాసనమున నుపవిష్టులు గావింపఁబడిరి. అనఘుడాకాశరాజు క్షీరపాత్రముంగొని యల్లు నర్చించి పూజించెను. ఆమోఁద నప్పగింతల తంతు మొదలాయెను. వేద బ్రాహ్మణులు వేదమంత్రములు పఠించుచుండిరి. ఒకప్రక్క నెదకరగించు సన్నాయిపాటలుప్ప తిలుచుండెను. ఆనడుమ కురరి యట్టుల విలపించుచు రాజపత్నియుఁగనుల నీరు గ్రుక్కుచు ననఘుఁడు రాజవరుఁడును బ్రాణమునకుం బ్రాణమయిన కూతు హస్తమును నమంత్రకముగఁబాలనేతుల ముంచి యెత్తి దేవుకయి దమ్మినుంచి యర్పించిరి. పిమ్మట శ్రీనివాసు మాతను వకుళమాలికను వస్త్రా భూషణములతో విద్యుక్తరీతుల బూజించి బిడ్డ కుడి చేయి పాలముంచి యామెచే దమ్మినిడి యప్పగించిరి. అట్లేవారు తమ కూతుచేయి లక్ష్మికిఁజేతనిడిగద్గద కంఠమున నర్పణమొనరించిరి. ఆప్పగింతల పాటల నడుమఁగన్నకూతువారు వలయు వారికెల్లనప్పగింతలు వెట్టిరి. ఇట్టులానాడెల్లకార్యములును సుసంపన్నములు కాగా నామోదనిజనివాసమున కుంబోవు నల్లునితోగూతుఁబద్మావతీ సతిం బయన మొనరించి తగుపరివారముతోఁబంపుచు నారాణీదుఃఖము పెల్లున నోటమాటరాక యెట్లోగద్గదిక నిట్లనిపలికెను. నాయనా! శ్రీనివాసా! పెద్దకాలము లాలనపాలనల బెంచిపెద్దచేసిన ముద్దులకూనను నీచేతులనిడుచున్నాము. మేము తలిదండ్రులము దరిలేనిలోటు కనరాకయుండ నాదరించి యామెను బ్రేమనేలుట నీవిధి యని బావురనియెను. అంతటు నదికనివిన్న యారాజాను కనులనీరు కాల్వలుకట్ట నిజనందనను దీనవదనుఁడై బిట్టుకౌగిలించికొని వాపోయెను. వారియిద్దరి నడుమనోటమాటరాక యట్టె నిర్విణ్ణయై నిలిచియున్న, దుఃఖము పొంగిపొరలి వచ్చుచున్న పద్మావతి కనులనుండి నేలకేకధారగఁ గన్నీరుకారుచుండెను. వారియాస్థితులం జూచియెల్లవారును, ఎంతప్రేమను బెంచిపెద్దచేసినను గూతునెప్పటికేని యిట్టులొకయయ్యచేతఁ బెట్టిపంపి యెడబాటు దుఃఖమొందుట యెంతవారికైనఁదప్పదుగదా, యనుకొనుచుఁ గంటఁదడివెట్టిరి.

కన్నకూతుంగని రాజిట్లు విలపించెను. అయ్యో! పుత్రీ! యిన్నిదినములు నిన్నుకంటికి రెప్పగఁబెంచి యెడఁబాయుచున్న నేనెంతమందభాగ్యుఁడను. నాజీవిత మంతయు దుఃఖమయము. కానక కన్నసంతానమును నినునేఁడు కనకుండనే పంపివేయుచున్నాడను. తల్లీ! మఱలనెప్పుడు కనులఁబడుదువో? నేనెంతకఠిన హృదయుఁడను? నిన్ను విడిచిక్షణమేని యుండజాలని నీతమ్ముఁడు నీవులేకయా క్రీడామందిరమున నెట్టులేమియాడును? నీవులేని యెడనాతని నోటికెట్టులు ముద్దపోవును. నీవులేని వానియాదుఃఖము నేనెట్టులు మఱపింతును? అనిపలవించుచున్న యన్నంగని తొండమాననృపుండిట్టులనియెను. అన్నా శ్రీనివాసుఁడు మనయింటి యల్లుఁడాయెను. మనమెంతయు భాగ్యవంతులము. ఇదియంతయు మనయీబిడ్డభాగ్యమే కదా? ఈమె నెడబాయుట యన్ననెంతయో కష్టము. నిజమె. ఇంతకాలము ప్రాణమునకుం బ్రాణముగ బెంచి పెద్దచేసి యిపుడు విడుచుటయన్న నెంతయుం గష్టమే. కాని కన్నకూతు నెన్నటికేని నొకయయ్యచేతనిడి పంపవలసినదేకదా? కాని శ్రీనివాసునట్టి యల్లుడు దొరకుట మనయదృష్టము. దుఃఖింపకుము. మనబిడ్డ భాగ్యమేభాగ్యము. అనుచుండఁగనే యాతని కనులనుండియుఁ గన్నీరు జలజలరాలెను. గొంతు గద్గదికమాయెను.

ఆయ్యయో! మీరలిటు లేమియుఁ జింతింపకుఁడు. మేము మీకేమియు దూరమగుటలేదు. మీరెప్పుడు కోరిననప్పుడె వచ్చిపోవుచుందుము. మనసున ధైర్యముంబూనుఁడు. అనివారికిం ధృతికొలిపెను. ఇట్లు పైవాహిక విధులెల్లఁ బరిసమాప్తములు కాగా మంగళవాద్యముల, తూర్యారావముల నడుమ, వధూవరు లలంకృతైరావతగజము నెక్కి పరివారము వెంటరాగాఁ బురమునఁ బ్రదక్షిణముగ నేగుచుఁ దమతమ విడుదులకుం జేరిరి. ఆమీదట బ్రహ్మాదులును వారివారి విడుదులకుం జేరిరి.

పెండ్లి వారి తిరుగుపయనము.

ఆపై నెల్లరకాదర సత్కారములు వీడ్కోలులు జరిగెను. తన్నుందరిసిన యత్తమామలకా శ్రీనివాసుఁడు పద్మావతీ సతీరత్నముతోఁ బాదముల కెఱఁగి తననివాసమునకు న్మఱలపోననుమతిం గోరెను. లోకరక్షకుడు నాయుర్వ్యర్థకుఁడు నగు నాదేవుని నారాయణుని దీర్ఘాయువుం గమ్మని మఱిమఱి దీవించుచు రాజెల్లర నొకనెలయటనె యుండిపోవుఁడని ప్రేమానురక్తులం గోరెను. హరియును దనకటఁ జాలతొందరలగు, చేయఁదగు కార్యములు కలవనియు నిటఁ బ్రస్తుతము తనకు నిలువఁదీరదనియుఁ బలికి యెట్లెట్లో వారిని దనపయనమునకు నొప్పించెను.

"ఈ దేవుచెట్టపట్టి ప్రక్కనుజేరి ప్రేమచూపులం గనుచునేగుచున్న యీరాకుమారి మనపద్మావతియెంతయు ధన్యురాలు.ఈ జేజేకు గన్యాదానమొనర్చిన మన రాజదంపతులు కృతార్థులు. ఈ పట్టణమున నుండి యీవేడుకల నెల్లఁ బాల్గొనుచుఁ గనులారంగాంచఁ గలిగిన మనమెల్లరమును జరితార్థులము. ధన్యులము పుట్టువు ఫలముంబొందఁ గన్నవారము." అని పలికికొనుచుఁ దనిసిరి. వారత్తరి దేవదేవుం జూచుచు నని మిషులేయైరస వింతలేదు.

నలువపలుకుల, నాకాశరాజు నమతిని, దరలిపెండ్లివారు తిరుగు మొగముపట్టిరి. అటుఁగూతున కాకాశమహీపాలుఁడు తొలిసారిగా పరిపూర్ణములగు వేలకొలదిగ దధిఘృత క్షీరసంయుత మవర్ణభాండములు, బండ్లకొలదిగ వన్నెబియ్యము, గోధుమలు, పప్పుదినుసులు, వేలకొలదిగ దాసదాసీ జనంబులు, నృత్యగీతవాద్యములఁ దేరిన నరనారీరత్నములు, సమలంకృతములగు వేలకొలఁదిగ రథగజాశ్వములు గోరత్నములు నీయబడెను. లెక్కకు మిక్కుటమగు పెట్టెల కొలఁదిగ పట్టువలిపములు, బంగరువందిరి పట్టెమంచములు, గద్దెలు, రత్నాభరణములు, కొలది చెప్పనేరానట్లుగా నీయఁబడి వారివెంటం బంపంబడుచుండెను. రాజకూతుం గౌగిలించికొని యిట్లనెను. అమ్మా! జగన్నాధునమంగు రాణివిగదమ్మా! అతని తలలోనినాలుకపై మనసులొకటిగా మనగదవమ్మా. అతనిసుఖమె నీసుఖముగ నెంచి యెల్లవిధముల నాతని సుఖముం గలవానిగఁ జేయుమమ్మా. అన్నియుందెలిసిన దానవు; కోరివరించి దేవునేపొందఁగలిగిన దానవు. నీకు మేము చెప్పునదేమున్నది? పుట్టునింటికి మెట్టినింటికిఁ బేరుతెమ్ము. సౌఖ్యానందములఁ బెంపొందుము అనుచు, తల్లీ మేముపోయివత్తుము. మాకనుమతి యిమ్మనుచు గద్గదకంఠమున నోటమాటరాకయే యెట్లో బిడ్డననునయించి, యారాజు పోదమ్మత్రులతోఁ దనపరిమిత పరిజనముతో మఱలిపురమునకుం బోయెను. అటుపిమ్మట పద్మావతీ తరుణీ మణియుమెల్లన విభుని శ్రీనివాసుని దరియవచ్చెను. పద్మావతీ పతుఁడై, పద్మాలయాపంయుతుఁడై యాజేజే బ్రహ్మరుద్రేంద్రాదులతో సువర్ణముఖరీ తటముం జేరియటవిడిసెను. అటు పిమ్మట నొక్కరొక్కరింగా దేవతల నెల్లర వస్త్రా భరణాదికముల నాదరసన్మానంబులఁ దనియించి వారివారి నివాసములకుం బంపెను. వారుమ దేవునమతిని ముదమున నాదేవుని పెండ్లిమాటలనె చెప్పికొనుచు వెడలిపోయి తమతమనెలవులు చేరిరి. తపోధనుల యోగిసత్తములఁ దగురీతి సన్మానించి పెద్దగ నాదరించి వంపవారును దేవుని ప్రేమకు ముగ్ధులగుచు వారివారి తపోవనముల కాశ్రమములకు, దేవుగుణగణములు, మాహాత్మ్యముం గనుచుఁ బ్రశంసించుచు నొండొరులకుం జెప్పికొనుచు దేవునిపెండ్లింగనిన తమభాగ్యమునకుప్పొంగుచుఁ బోయిసుఖముండిరి.

ఇటదేవుడు దేవేర్లతోఁ బద్మాలయాపద్మావతులతో నావృషశైలరాజమున, స్వామిపుష్కరిణీ తటమున, దొంటియట్లయానంద విహారములు జరుపుచు భక్తజనములచేఁ బూజితుండగుచుఁ దనియుచుండెను. లచ్చి, లిబ్బిపడతి, కలుముల జవరాలు పతిదేవు ననుమతిఁ గరవీరపురమునకుం బోవుచు వచ్చుచునుండెను.

ఈ యదిపద్మావతీ కళ్యాణమహోత్సవకథాఫలము

దేవుని యీపెండ్లిగాథను భక్తిశ్రద్ధలతో వినువారికి వినిపించువారికిం గలుగు ఫలమెట్టిదని యెట్టులు వచించునది. అట్టియీ పవిత్రహృదయులకు, భక్తవరులకుఁ గోట్లకొలఁదిగఁ గన్యాదానములు చేసినపున్నెము, నీభూమినెల్ల దానముగనిచ్చిన పున్నెము, నెల్లసత్కార్యములు నాచరించిన పుణ్యఫలమునబ్బును. ఎల్లమనోరథములు నెఱవేరి యేకొరంతయులేనివారగుదురు. నిర్మిష్టుడై త్రికరణముల భక్తిని పవిత్రుఁడై యీవేంకటేశ్వర దేవు కళ్యాణోత్సవముం జరిపించు నీపుణ్యుని పున్నెమే పున్నెము. ఆతఁడా దేవుని సాయుజ్యమునే పొందును. అట్టివారల కిటనటనెటను బ్రమోదమేయగును.

పంచమాధ్యాయము

శ్రీనివాసునొద్దకు నారాయణపురము నుండి దూతవచ్చుట

ఇట్టిలొక యీరుమానములు గడచిపోయెను అంతనొకనాఁడు పద్మావతి లోపాముద్ర నహితయై స్వామివుష్కరిణికి స్నానమునకేగెను. అటనాపె నారాయణపురమునుండి వచ్చిన యొకదూతంగని యాతురతతో నిట్లనియెను. వార్తాహరా! నీవెవరు పంపవచ్చితివి? నీవచ్చినపనియేమి? మాతలిదండ్రులు క్షేమమేకదా? మాసోదరుడు వసుదానుఁడెట్లున్నవాఁడు? పినతండ్రిగారు తొడమానుల, కుటుంబము క్షేమమెట్టిది? ప్రజలెల్లరుం గుశలమేకదా? యనుచుఁ బ్రశ్నలపైఁ బ్రశ్నలు వర్షముగఁ గురియించుచుండ నాదూతయు నారాకుమారితోఁ అమ్మా! యటనెల్లరు క్షేమమే. కాని రాజేంద్రులు ---- అని మాటలు తడబడఁ బలుకకయుండెను అదియేమి? ఊరకుంటివేమి? చెప్పుము చెప్పుము. ఊరకుంటివేమి? మాటాడవేమి? నాయనగారికేమాయెను? అనుచున్న పద్మావతితో నాతండ్రిట్లనియెను.

ఆమ్మా! యేమిచెప్పుదును? ప్రభువు వారు మంచముపట్టినారు. దినములు లెక్కించుచున్నారు. మిమ్ములను, అల్లునిగారిని, ఉన్నబందువులను జూచుటకోయన నుసురులు వట్టియున్నవారు. ఇదితెలిపి మిమ్ముంగొనిపోవనే నేను హుటాహుటి నుఱుకు

పరుగుల నిటకు వచ్చియున్నాను ఓసౌభాగ్యవతీ! తొందరపడుదు; దేవునిం బయనింపఁ జేసి తండ్రిగారిపురముం జేరఁజనుదెండు. అనునంతనే యామె హాతండ్రీ! యనియట్టేమొదలు నటికిన చెట్టువలె నేలఁగూలెను. చెంతనున్న మునిపత్ని యామెనెట్లో పడకుండఁ బట్టినడిపించికొని యాశ్రమమునకుం దెచ్చెను. విషయమంతయు నెఱింగి దేవుఁడు నిర్వికారుఁడు శ్రీనివాసుఁడును సామాన్యనటుల బావురుమని వాపోయెను. అయ్యో దేవీ! ఎంతకష్టమాయెను. ఏమి చేయుదము? ఎక్కడికేగుదుము? అనుచు నటనున్న మునివరుంగాంచి యిట్లనియెను. ఓ మునివరా! ఇకమాటాడుటకుం గాలములేదు ఇప్పుడెరాజుం జూడఁ బోవుదము. తల్లీ వకుళమాలికా! నీవును బయనముకమ్ము. అన నెల్లరు నప్పటికప్పుడె తొందర తొందరగఁ బయనమైనడచిరి. భక్తవత్సలుఁ డాశ్రీహరి యిట్టులాయగస్త్యమునివరుతో దేవిపద్మావతితో, మాతృకవకుళమాలికతో నారాయణ పుర మటుసూర్యుడస్తమించు సరికింజేరెను. ద్వారపాలకు రాజాక్షేమంబడిగి తెలిసికొనియుఁ బురవీధులనెట్లుపోవుచున్నదియుం దెలియకయే రాజాంతఃపురాంతర మందిరముం జేరెను. ఎగయూపిరితోఁ దమకొఱకేయున్నవాని యట్లసెజ్జనంటిపెట్టికొని పరుండి యున్న రాజుంగని యావేలుపు హా రాజవరా! ఎట్లయితిరి? అనుచునాతని చెంతంగూరుచుండిరి. శిరమాతనిపై నిడి దుఃఖింపసాగెను. పద్మావతి, కదలనేకాలురాక, యట్లేనిలిచిపోయి కనులనీరు గ్రుక్కుచుండెను.

రాజుమృతి - బంధువిలాపము

వచ్చిన యల్లుని గూతుంగన్న రాజు నాననమొక్కమారుగ వెలుగొందెను. కన్నులింతలాయెను. తన్నుం జేరికూర్చున్న యాదేవుని కరస్పర్శ మాత్రముననే యాతని యాతనలెల్ల నదృశ్యములాయెను. ప్రభునిమోమున మోమునిల్పిరాజట్లే చూపులఁ జూపు చేర్చెను. హాతండ్రీ! యనికూతురు తండ్రిదెహముపైఁ బడెను. భార్యాపుత్రులు, బంధుమిత్రులు నారాజుచేతల నెన్నియెన్ని విలపింపసాగిరి. అప్పుడే లోకబాంధవుఁడు క్రుంకినట్లు వారికి లోకమే యంధకారబంధురమాయెను. లీలామానుష విగ్రహుఁడు, జగన్నాటక సూత్రధారి యాశ్రీహరి శ్వశురుపైఁ బడి సామాన్య మానవునట్ల యెల్లలోకముల జ్ఞానులం గూడ మోహమున ముంచుచు విలపింపఁదొడంగెను. అంతట భూవరుఁడల్ల నల్లనఁ దెలివంది కదలిదేవునికరములు తనకరములఁ గొని తనిసెను. కూతును గొడుకునుఁ జేరదీసి వారిచేతుల నాదేవుచేతులనిడి వీరిభారము నీదేనాయనా యనెను. సోదరుం బిలిచి వీరునీబిడ్డలే సుమా యనెను. మునికి మ్రొక్కి ధర్మపత్నిని ధరణీరమణింగనుచు శ్రీ వేంకటేశా! శ్రీనివాసా!యనుచు నుసురులు శాంతముగఁ

బాసెను. అప్పుడె యొకవింత తేజస్సానృపతి యొడలినుండి వెడలి వచ్చి దేవునిలోఁ గలిసెను. అదిగన్నయచటి వారెల్లరు నట్లేవింతను వంతను మునిగిరి. అచ్చటనదేమి వింతయో! యప్పుడె ధరణీకాంతయుఁ దనజీవములారాజుం జేర్చి తనువుంబాసెను. అప్పుడె తమకై దివినుండి దిగివచ్చిన దివ్యవిమానములందెక్కి యాదంపతులు దివ్యదేహములతో సత్యలోకమునకుం బోయిరి. అటు పిమ్మట రాజదంపతుల దేహముల కౌర్ధ్వదైహిక క్రియలకు సన్నాహములు జరిగెను. ఆరాజ శార్దూలుని శ్రీనివాస ప్రియుని సపత్నికముగ మునివరశ్రేష్ఠులు వసిష్ఠ గౌతములు, భరద్వాజాత్రి మౌనులు నలుకొమ్మ్లలు పట్టికొని పోయి చితిపైనుంచిరి. బ్రహ్మమేధ మంత్రముల విధి విధానపూర్వకముగ దహనాదిక్రియలు జరిపించిరి. ప్రేతకార్యములన్నియుఁ బూర్తికావింపఁబడెను. శ్రార్థకార్యములు సమాచరితములాయెను. దినములు కడచినంతఁ బుత్రునిచే మాసికపిండదానము లొనర్పఁబడెను. వేదజ్ఞులగు పవిత్ర సద్బ్రాహ్మణులుని మంత్రితులై వచ్చిరి. వసుదాను నాహ్వానము నగస్త్యకస్యపాత్రి భరద్వాజులు, విశ్వామిత్రవసిష్ఠ వామదేవులు, భృగువాల్మీకి గౌతమ పులస్త్యులు, సనక, సనందన, జమదగ్ని పరాశరులు యాజ్ఞవల్క్య జాబాలి సునశ్శేపులు నాదిగనెందఱెందఱో తపోధనులు, మౌనివరులు వచ్చిరి. అంతట సన్మానితులై రాజదంపతుల పారలౌకిక క్రియలన్నియు, బరిపూర్తి గావింపఁజేసిరి. పురాణపురుషోత్తముఁ డెల్లకార్యములు నెఱవేర్పఁజేసి పద్మావతీదేవితో నటనెల్లరినుండి యనుమతింగొని యగస్త్యాశ్రమముం జేరి యటసుఖముండెను.

రాజ్యమునకై తొండమాన వసుదానుల యందుకలహము

ధనైశ్వర్యము లెంతచెడ్డవి, అందునను రాజ్యకాంక్ష పదవీవ్యామోహము నెంతయు ననర్థకరములు. శ్రీనివాస దంపతులు వెడలిపోయిన పిమ్మట నారాజ్యమునకై తొండమానవసుదానులకు నడుమ జగడము లుత్పన్నములాయెను. నేనును నాయన్నయు నొకటిగనుంటిమి. పరస్పరార్జిత మభివర్ధిత మీరాజ్యము. ఈరాజ్యము నావలననే సుఖసమృద్ధమాయెను. కాన నీరాజ్యమున కేనపాలకుఁడఁ గావలయును. అని తొండమానుఁడన అదియెట్టు? ఎవరిచే రాజ్యము పెంపొందుఁగాక, పాలనమున నెవ్వరు రాజునకు సాయపడుదురుగాక, ఆరాజునకుఁ బిమ్మట నారాజుకుమారుఁడే రాజ్యాధికారముంబొందనర్హుఁడు. ఇదియేధర్మము. యుగయుగముల నుండి వచ్చుచున్న యాచారము. అనివసుదానుఁడనెను. నేనరాజును, నేనరాజును అని వారుకలహించి సమరమునకు సంసిద్ధులైరి. పరాక్రమజీవులు క్షత్రియులు. పరాక్రమోపార్జితము రాజ్యము, వీరభోజ్యము. కావునరణమున నెవరు గెలిచిన వారిదె యీరాజ్యమని వారు నిశ్చయించిరి.

దుష్ట ప్రవృత్తులఁ బెంచ పెద్దచేసి కలహములఁ బెంపొందించు వారెపలువురు సద్ప్రవృత్తుల స్నేహప్రవృత్తులఁ గలిగించి పెఱచువారరుదు. దుర్మదాంధులు కలహప్రియులునగు పెక్కురు రాజుల, వీరులఁ గిరాతుల నాహ్వానింపఁ దొండమాననృపున కండగ నెందఱెందఱో ససైన్యముగ వచ్చిచేరిరి. అట రెండక్షౌహిణుల పేనసంసిద్ధమాయెను. ఇట వసుదాను పక్షమునను, నానాదేశముల రాజులు వీరులు వచ్చిచేరిరి. ఎవరును నెవరికిని దీసిపోవువారు కాకుండిరి. నారాయణపురమునకు వెలుపల దక్షిణదిశను సువిశాలప్రదేశము సమరాంగణముగ నాయెను. ఇరువాగుల నున్మదోత్సాహము మిన్నుముట్టుచుండెను

తొండమాన వసుదానులిర్వురును యుద్ధమున
శ్రీనివాసుసాయమడుగఁ బోవుట

అత్తరి శ్రీనివాసుఁ దోడుగ నర్థింపనొక వంకనుండి తొండమానుఁడును, వేరొకవంకనుండి వసుదానుఁడును బయనమై పోయి దేవదేవు నెలవును జేరిరి. తలవని తలంపుగ వచ్చిన వారిరాక కెంతయు ముదమంది శ్రీనివాసుఁడు వారికి సాదరమున నెదుర్కొలొనరించి కౌగిలించికొని లోనికిం గొనివచ్చి యుచితాసనములఁ గూర్చుండం జేసెను. అర్ఘ్య పాద్యాదుల సంపూజితుల నొనర్చెను. పిమ్మట వారలంగని, మీరువచ్చిన పనియేమి? సెలవిండు అనిదేవుఁడన్నంత వసుదానుఁడు జరిగినయుదంత మంతయుం జెప్పి, బావా! శ్రీనివాసా! రాజ్యమునకై నేనును, బినతండ్రిగారును రణమొనరింపక తప్పదాయెను. అందునఁ జిన్నవాఁడను, దలిదండ్రులు లేనివాఁడను. అసహాయుడను, న్యాయముగ రాజ్యమునకర్హుడనగు నాపక్షమున నిల్చి రాజ్యప్రాప్తికి సాయమొనరింపరా మిమ్ములనర్థింపవచ్చితిని అనెను. అటుమీఁద దొండమానుఁడును శ్రీనివాసా! పలుపలుకులేల? నేను నీసాయమర్థించి వచ్చితిని. మాయన్నదమ్ముల యునికి నీకుం దెలియనిదికాదు అన్నగారికిం బిమ్మట రాజ్యమన్ని విధములఁ దమ్మునకు నాకుం జెందవలసియున్నది. ఇయ్యదియే న్యాయము. కావున నాలోచించి కార్యముం జేయుము. నీవు న్యాయముగ నాసాయమునకై వత్తువని యాసించుచున్నాను. అనెను.

అదివిన్న వెంకటాధీశుఁడు మోమునఁ జిఱునవ్వు మొలకెత్త నేనొక్కఁడ మీయిర్వురకెట్లు తోడ్పడంగలను? ఇర్వురును న్యాయార్థులమనియు, ధర్మపక్షులమనియు నేజెప్పుచున్నారు. అనుచువారి నచటనే యునిచి తాను లోనికింబోయి, వీరిరాకయుఁ గోర్కులు నెల్లవిషయములు పద్మావతికిం జెప్పివినిపించెను. వరారోహా! ఒకవైపున నీసోదరుఁడును, మఱియొకవైపున నీపినతండ్రియును రాజ్యమునకై పోట్లాటకుం దిగి నాసాయముం గోరివచ్చినవారు. నిజముగ నాకుఁ బచ్చివెలగగొంతునఁ బడినట్లున్నది.

నీవయాలోచించి యిపుడు నేనెవరికి నెట్లుతోడ్పడఁ దగునో దాపరికముంపక విశదముగఁ బలికి నన్నొకతెన్నున నడుపుమనియెను అదివిన్న ప్రభావతి మనమునఁనెంతయు వంతంగుంది యిట్లనెను. నాథా మీరెఱుంగనిదేమున్నది? మిమ్మునేనాతిన్నని తెన్నున నడుపుదానను? మానవధర్మము లెప్పుడును నొకతెన్ననే నడుచుచుండును. బ్రహ్మవాదులెప్పుడును ధర్మమునె మెచ్చిపెంపొందించుచుందురు. మీరె యాధర్మమున కెల్ల మొదలు దానికింగాపాడుడు. పురాణపురుషోత్తమా! చిన్నవాఁడు, నిరాధారుఁడు, రాజ్యముం బొందన్యాయముగ నర్హుఁడు, నగు వసుదానుని రక్షించుటయ మీకు న్యాయము, పున్నెమునని తలంతును మాపినతండ్రిగారు బలవంతులు, ధనవంతులు, మాతండ్రిగారి రాజ్యముం గోరుచున్నవారు. వారును నెల్లధర్మముల నెఱింగినవారు, రాజశ్రేష్ఠులు, ఇపుడేల నిటులధర్మమునకుఁ దలపడుచున్నవారో తెలియరాకున్నది. అనియెను అదివిన్న శ్రీనివాసుఁడామె భావ మనుజునకు సాయమొనరింపనే యని యెఱింగి మెల్లన నటనుండి వెడలిపోయి యాబంధుగులఁ జేరెను. తనయలౌకిక శంఖచక్రముల నిచ్చి తొండమాను నామోదితుం జేసి పంపెను. తాను నున్నతము వాయుజవోపేతమునగు నశ్వరాజము నెక్కి వసుదానువెంటఁ దోడుగ యుద్ధభూమికి వచ్చెను. అట నిరువాగుల వారికిని చైత్రశుద్ధత్రయోదశిని భీకరయుద్ధముల కురు పాండవసమర మట్టుల నారంభమాయెను.

ఇరుబలముల గలసైనికులును, వీరులును యూపస్తంభంబులంగల పశువులట్ల చంపఁబడుచుండిరి. సింహగర్జనలు, భీకర శంఖధ్వనులు, దుందుభినిస్వాణాది రణభేరీ నినాదములు, రథనేమిఘర్ఘరధ్వనులు, గుఱ్ఱముల సకిలింపులు మదగజముల ఘీంకృతులు, వీరుల వీరాలాపములు, భీకరములయి కడలుకొనుచు మిన్నుముట్టెను తెగిపడెడు తలలు, తునియలగు తొడలు, ఖండితములగు కరములు, గాయములం గ్రిందికిం జారిపడు కాయముల, నాయుధము లంగంబులం గాఢముగ నాటుకొన వెడలు హాహానాదములు కడలుకొన నాతుముల రణరంగము మృత్యుదేవతపాచన గృహమట్లు భీభత్సమైయుండెను. గృధ్ర, సూచీ, పద్మాది విచిత్రవ్యూహములు రచింపఁబడుచుండెను. సంగరమా యతిభీకరమైయుండెను వీరులు వీరాధివీరులు, రథులు, నతిరథులు, మహారథులు నగు సమరకోవిదులతో నొప్పునాసమరాంగణ మధ్యమున శ్రీనివాసుఁడు గ్రహముల నడుమ దినకరునట్లు విరాజిల్లుచుండెను. అందువసుదాన తొండమానులు తలపడిరి. తొండమానపుత్రుఁడు బాలకుడు శ్రీనివాసు నెదుర్కొనెను ఏమివింత? ఏమి మానవ సమాజము? తొలుతనుండియు నీమానవ జాతి, పొడముటాదిగ స్వార్థము నీర్ష్యా ద్వేషములతోడనె పెరుగుచు వచ్చుచున్నది. హృదయములందు ప్రేమ, సహనము,

మైత్రియించుకయు గానరాదు. ధర్మసత్యములు హృదయముల నాచరణనరుదు. తోచునదంతయు, బైపూతలోకమునకనుగప్పు. అందునను వింతలవింత, నెయ్యుర యందునను బంధులందున నీకయ్యము, ఈసుపొంగి పొరలుచు క్రూరమై భీకరమై కొనలుసాగుచున్నది. పరులతోడి వైరము పోట్లాటయంత తీవ్రముగ దయావిహీనముగ నుండదేమోయని తోచుచున్నది.

వసుదానుఁడు వాడియైన పదియర్ధచంద్ర బాణములఁ దొండమానుం గొట్టెను. తొండమానుడును నన్నియశరముల నాతనినురమునం గొట్టెను. ఇట్టులు వారలన్యోన్యముఁ గొట్టికొనుచు నన్యోన్యప్రేషిత సాయకముల నడుమనడుమనె పడఁగొట్టుచు నొకరికొకరు తీసిపోక పోరుచుండిరి. ఇటఁ దొండమానపుత్రుడు తీవ్రనారాచముల నారాయణు నురమున గాఢముగా గాడనేసెను. చిఱుతవాఁడయ్యుం జెప్పఁదగు నుత్సాహము, నేర్పుఁజూపుచుఁ బుంఖానుపుంఖములుగ నలుగులు గుప్పించి శ్రీనివాసునొప్పించెను. అతనిధీరతను, వీరతనుగన్న దివిదేవతలును నబ్బురమున ముక్కున వ్రేలిడికొనిరి. ఎంతయు నొచ్చినవాఁడై దామోదరుఁడు కోపము రెట్టింప నిర్వదిబాణములం బాలకు నెడందనాటనేసెను. అంతలో నాగక నాలుగునాలుగు సాయకముల నశ్వములను, నిషుద్వయమున సారధింగొట్టెను. అయిదు బాణముల రథముం గొట్టిటెక్కెముం బడఁగొట్టెను. అంతనాబాలకుండును తోకత్రొక్కిన కోడెత్రాచై యొక్కయుదుటున నరదమునుండి యుటికి వాసవువజ్రము నట్టి సునిశిత చక్రముం బట్టి వచ్చిదరిసి హరిని, హరులను బిట్టుకొట్టెను. చక్రాంకితహస్తుండుఁ చక్రధరుఁడా రణాంగణమున బాలునిచక్రధారావిద్దుఁడై సాధారణ మానవునట్ల చూచువారినెల్ల మోహమున ముంచుచు, సురాసురమౌనివరులను భ్రాంతి విభ్రాంతులం జేయుచు మూర్ఛను మునింగి నిజహయరాజము నుండి నేలకొఱఁగెను.

పద్మావతి నగస్త్యమునితో సలహాపొందుట

అటుఁ బ్రాకార భవనోన్నత శిఖరమున నుండి యాలముంగనుం గొనుచున్న రాకుమారి పద్మావతీదేవి యనితలమున మూర్ఛమునింగి పడిన ప్రాణవిభుఁ బద్మాక్షుం గనుంగొని గుండె గుభిల్లు మననెంతయుఁ బరితపించి వేగమునఁ బోయి యాకెలకుల నున్నయగస్త్యముని తల్లజాంగని వందనమొనరించి యిట్లనెను. అగస్త్యమునివరా! ఇటురండు అట సమరతలమునఁ జేష్టలుడిగిపడియున్న మన్నాథు జగన్నాథుంగనుంగొనుఁడు వారియవస్థంగనుగొన్న నాగుండియ కలగుండు వడుచున్నయది. ఇప్పుడేమి చేయునది? తొందరపడుడు. ఆలస్యమొనరింపనగునదిలేదు. అనియాతురత నందుచున్న దేవు

దేవేరింగాంచి కుంభసంభ డాదేవునెదసంస్మరించి, సమయోచితముగఁ బద్మావతితో ననుభవైక వేద్యములగు పలుకులఁ బ్రశంసా పాత్రముగ నిట్టులనియెను .

కళ్యాణీ! కలఁతనందకుము. దేశకాలపాత్రములు గణింపక ప్రవర్తించు వారలాకర్మఫలమును, సుఖమును బొందఁజాలరు; చెడుగేయగును. ఎవ్వరుగాని దేశకాలపాత్రము లెఱింగి కార్యము సమాచరితము గావింపవలెను. అట్టివారేకార్యకుశలురు. మనుజుని శరీరమున శక్తికలంతదనుక, యెవరికైన తమకు వానితో పనియున్నంత దనుక నాదరింతురు. లోకము తీరేయిట్టిది. ప్రభువులు వీరులునగు వారి రణాదుల నియోగించి యుత్సాహపఱచి కార్యముంగొందురు. ప్రతాపోత్సాహములు చూపునంత దనుకఁ బ్రశంసలఁ గురియింతురు. పనిగొందురు. తమయవసరము తీరినపిమ్మటఁగాని, వారిదేహముల శక్తియుడిగిన పిమ్మటఁ గాని వారిమోమునైనం జూడరు. ఇదియ యీస్వార్థపరుల, నేటికుటిల మానవుల తీరు, ఎట్టి వీరులైనను, తమకెంత కూర్చువారైనను రణాంగణమునఁ గూలిన వారినడుగువారే యుండరు. ఎల్లవారును స్వకార్యనిపుణులే. పరార్థము మాత్రము వారికిం బట్టదు. రణమునఁ బడిన నీపతిని గననివారెవరు? కాని వారిం దరిఁజేరి యాదరించిన వారేరి? కార్యశూరులుత్సాహమునఁ గార్యరంగమున నురుకుచు ముందునకుం బోవుచు సజ్జనులచేఁ దలమానికములట్టు లాదరముం గాంతురు. జీవించియున్నంత దనుక యెవ్వరి కార్యదీక్షగాని కౌశలముగాని కానఁబడును. ఆపై మఱపునంబడిపోవును. అది యెఱింగియోభద్రురాలా! నీవతొందరపడుము నీపతికై యటఁ జింతించువారులేరు. ఈ రణోద్యమమునుండి నీపతిని మఱలింపుము. ఓ పతిప్రియా! పతిభక్తియు స్త్రీలకుఁ బరమధర్మము అటుఁగనుము. ఒకవంక సోదరుడు, మఱియొకవంక పూజ్యులగు పినతండ్రి. ఇందెవరికిని హానికలుగకుండునట్లు జూడుము. పతిని మేలుకొలుపుము. ఎంతయు నీకు మేలగును. పతిదేవుని కాపాడుకొనుము పతిహితము నాచరింపుము. లేలెమ్ము. రాజ్యమునకై పోరువారిద్దఱుఁ దండ్రికొడుకులు. వారినడుమ సంధి యాచరణీయము. అదియే ప్రశంసనీయము. బందుగులకు భద్రము నాచరింపుము. సంధికార్యము నీకెంతయు ముదముగూర్చును దానినే నేను నాసించు చున్నాను. అను మునివచనములాలించి యారాకుమారి పద్మావతియప్పుడ సుందర సువర్ణమయాందోళిక నారోహించి ప్రాకారములు దాటి రణరంగాంతరమునకుం బోయెను. మునివరుఁడగస్త్యుఁడును నారణాంగణమునకామెతోఁ బోయిచేరెను.

ఓం శ్రీ వరాహాచలనాథాయ శ్రీ వేంకటేశాయ వమఃః

ఓం శ్రీ నీలాద్రినిలయాయ శ్రీ వేంకటేశాయ వమఃః

బంధురణము మాన్పించుట - శాంతిస్థాపనము

పతిపరాయణ యాయన్ను మిన్న భూపతితుఁడైయున్న గరుడధ్వజుం గమలలోచనుంగాంచి సమీపించి, యా శ్రీనివాసుని భూతలశాయిని సురేశ్వరు నట్టిబిగ్గఁ బట్టి లేవనెత్తి తాఁదెచ్చి పఱచిన నునుసెజ్జఁ బరుండఁబెట్టి శీతలసుగంధ జలముల మోముకడిగి తుడిచి మెల్లన వీవనం బట్టి విసిరి కొంత సేదతీర్చెను. పిమ్మట విచారమున మునింగి క్రుంగిన యెడందతో నాయమ యిట్లనియెను. ఓ చక్రధరా! చతుర్భుజా! మూర్ఛనుండి తేరుము లెమ్ము! అనునామెను విని యాజగన్నాటక సూత్రధారి, యెంతయు నలసినవానియట్ల యప్పుడెమూర్ఛదేరిన వానివలెఁ గనులు విప్పి యిటునటుచూచి కురంగటం గూర్చుండియున్న పద్మావతీ దేవింగాంచి బొమలు ముడివడ, గోపించిన యట్లవేడగ నిట్లనెను. ఇదేమి? నీవా! ఈ ఘోరదుర్మరణాంగణమునకా! నీవు వచ్చుటయా! మునివరా! ఇప్పుడీమె యిటకువచ్చిన పనియేమి? ఈపె నిప్పుడ యిటనుండి తరలించికొనిపొండు. అనునాదేవుతో నగస్త్యుఁ డిట్లనియెను. అనురక్తయగు సతి పతిపడి యుంటంగని శాంతినుండఁగలదా? పతిని రక్షించుకొనుటకు, సేవలాచరించుటకు దేశకాల పరిస్థితులడ్డురావుకదా. ఓ సుజనశరణ్యా శ్రీనివాసా! ఇదియావేశమున కదనుకాదు లెమ్ము. ఇప్పుడు సంధికార్యము సమాచరణీయము. అడుగోనీశ్యాలకుఁడు బాలకుఁడా ప్రక్కను. ఈప్రక్కనిదే సుజనస్తుత్యుడు నీకనురక్తుఁడు తొండమాన మహీపాలుడు. ఇందెవ్వరు వీకుంగాని వారు? వీఁడుగో తొండమాననృపకుమారుఁడు పసిబాలుఁడు. ఈతఁడా నీకోపమునకుం బాత్రుడు. నిన్నుం గొట్టెనందువా? ఇటజేరినది కొట్లాటలకే కదా! కొట్టుకొనుటలో వింతయేమి? ఇట్టిచో శాంతింబూనుటయ కడుంగడు ప్రశంసాపాత్రము. లెమ్ము. ఉచితమాచరింపుము. బంధులనెల్లఁ దగురీతి నాదరించి, కరుణాదృష్టిం బాలించుము లెమ్ము. దేవా! మీదేవిపై నేలనాగ్రహింతువు? మూర్ఛము పాగిననినుంగని దుఃఖమున మునింగియుఁ బితాపుత్రులవైరము వారినాశము నూహించి కలంగియు నీమెయిట నీకడకు వచ్చినది. ఆమెకోరినది వైరముల మాపికుటుంబమునకు, దేశమునకుఁ గళ్యాణముం గూర్చుటయ. అదియె మాయెల్లరి వాంఛితమును. ఆ యగస్త్యుని వచనములు వినిన శ్రీనివాసుడించుక కోపము మోమునఁగదుర నాపద్మ నయనను బద్మావతిం గూర్చి మునితో నిట్లనిరి. మునివరా! ఏమైన నగుగాక యింతుల కిట్టి ఘోర సమరస్థల మధ్యమునకు వచ్చుటయేమియుం దగియుండదు. ఇప్పుడే నేనా తొండమాన నృపు తలను తనువు నుండి వేరుచేయుదును. బలవంతుఁడు నావేశయుతుఁడు నగు నాతని పుత్రుని శ్రీనివాసనామకు నుసురులం గొనియెదను. బుద్ధిమంతుఁడగు వసుదానున కీరాజ్యరమ నొసంగెదను.

అనుచుండ పతిదేవుని వినిన పద్మావతి శ్రీనివాసునకుఁ బ్రాణనాథునకుఁ గరములు మొగిచి నమస్కరించుచు నిట్లు పలికెను. ప్రాణనాయకా పద్మనయనా! దయచూడుము. ఓ కృపానిధానా! ఈ కోపమెవరిపై? ఇందున మీకుంగాని వారెవరు? భక్తజనావనా! భక్తులకభయ మొసంగుము. ఓ జగన్నాయకా! ఈ క్రోధముచేనగునదేమి? ఇట వీరిర్వురును శ్రేష్ఠులగు రాజ్యపాలకులు. ఓ లక్ష్మీమనోహరా! ఈ రాజ్యము, రాజ్యకోశమునన్నియు నీ యిర్వురకును దయఁబూని పంచియిండు. దానిచేనెల్లరకును మేలగును. తండ్రిగారును దనియుదురు. శ్రీనివాసా! యుద్ధోద్యమము నుండి మఱలుము, బందుల మఱల్చుము, అనుచున్న ప్రియురాలింగాంచి యాలిబ్బిపడతియేడుగడ యిట్లనియెను. ఓ సుదతీ! క్షత్రధర్మము నీకేమి తెలియును? నీవిందేమియుఁ గలుగఁజేసికొనకుము. ఇప్పుడ నేను సపుత్రుని తొండమానుని దునుమాడి రాజ్యమను వసుదానునకుం గూర్తును. ఇందు నీసోదరుని కొఱకై మృతినందినను మంచిదే. దానికై నేనేమియు విచారింపను. ఏరికిని విచారింప నక్కరలేదు. అనుచున్న ప్రాణవిభుకట్టెదుట గడగడ వణకుచు నణకువ మిగుల నాతన్వంగి మునివైపునకుం దిరిగి యిట్లనియెను. ఓ దయానిధీ! మునిజనపావనా! మీరేని యీవైపున మనసుంచి దయఁగనుడు. ఈ వేంకటేశునెట్లేని నీసమరావేశము నుండిమఱల్పుడు. అనునామెను నాలించిన మునివరుఁడటు మధురిపువైపునకు మోముద్రిప్పి యిట్లనియెను. ఓపుండరీకాక్షా! మధుసూదనా! శాంతింపుము, శాంతింపుము. బాలకుల శ్రీనివాస, వసుదానుల నడుమఁ జెలిమిని గూర్పుము. తొండమాను నుద్బోధించుము. పొలతులు పోరుమధ్యమునకు రారాదని యీయమ్మను గినియకుము. నాఁడు నీవ సత్యభామా మతల్లిని తొయ్యలిని కయ్యమునకుం గొనిపోలేదా ? నీమాయా వినోదములు చాలింపుము. ఇటు కనికరంపుం జూపులు నెఱపుము. ఎల్లరశాంతి పఱచుము. రాజ్యకోశముల నిర్వురకుం బంచియిమ్ము. నీవుతలఁచినఁ గానిదేమియులేదు.

అనవిని యపుడ వైకుంఠుండు మందమందస్మిత మాననపద్మమున విరియనప్పుడ తండ్రికొడుకులఁ దొండమానవసుదానులం బిలిపించి వచ్చిన రాజవరుందొండమానుం గాంచి దృఢవచనముల నిట్లనియెను.రాజా నీమనోవాంఛిత మేమి? మానక వచింపుమన్న తొండమాన నృపుఁడప్పుడేమియు వెనుకముందాడక యిట్లనియెను. ఓ శ్రీనివాసా! చిదానందా! చిన్మయరూపా! నీవేమాగతి. నామనసెప్పుడు నీయందతగిలియున్నది. నీవెట్లొనర్చిన నదియేమా కానందము, నంగీకారము అనవిని నంతన పుండరీకనయనుఁడు వసుదానువైపునకుం దిరిగి యిట్లనియెను. బావా! ఇదిగోనీయక్క బందుగలగు మీయందు శాంతిసౌహార్దములను, సంధిని గోరుచున్నది. అనుదాని కారాజ పుత్రుడిట్లనియెను. బావా, శ్రీనివాసా, వేంకటగిరివాసా! దండములు నేనెప్పుడును మీయాజ్ఞలనుండువాడనే.

మాయిచ్చయెట్లట్లచేయుదును. మాయడుగుజాడ లనుసరింతును అనెను. ఇటుల వారిరువురియనుమతిం దెలిసికొని శ్రీనివాసుడు వారలకు సంధిగావించెను. రాజ్యకోశములు, రథగజాశ్వములు, ఇంకనుగల ధనకనకవస్తు వాహనములు, దుర్గగ్రామనగరములు సర్వము నిర్వారకును సమముగఁ బంచియిచ్చెను. అదియైనంత వారు తండ్రిబిడ్డలన్యోన్యాలింగనముల నాదరసత్కారముల మనములు కడిగికొని నిండుప్రీతి నెదల నింపికొనిరి. పిదప వారాదేవునిగాంచి, శ్రీనివాసా మమ్ముల మారణోద్యమము నుండి తప్పించితివి; ప్రజానాశము కాకుండఁ జేసితివి. ఈ లోకోపకృతికి, మాకుమధ్యవర్తివై, మాయెడదలు కడిగి ప్రీతి మొలకలెత్తించి పెంచినదానికి ఫలితముగ మారాజ్యమునఁ బదునాఱవ భాగముమేమంగీకార పూర్వకముగ మీకిచ్చుచున్నారము. కాదనక గ్రహించి మమ్మనుగ్రహింపుమని యొకయిర్వది సుశ్యామలముల, ఫలవంతముల గ్రామముల నాపద్మావతీ శ్రీనివాసులకర్పించిరి. తొండమానుఁడు తొండరాజ్యమునకు తొండమానపురము రాజధానిగఁ బరిపాలకుఁ డాయెను. అట్లే వసుదానుడు నారాయణపురము రాజధానిగఁ దనరాజ్య భాగమునకుఁ బరిపాలకుఁడాయెను. ఆపై నాదేవుఁడు వారిద్దఱిచే నాదరమంది వారివారి యిండ్లఁ బత్నీసహితుఁడై విందులారగించి యామోఁదట వారింబిలిచి విందులు గుడిపించి తదనంతరమునఁ బద్మావతితో బయలుదేరి యగస్త్యమని వరునాశ్రమముం జేరెను. అట సజ్జనారాధితుడు, సజ్జనసద్గతి, సిరివల్లభుడు పద్మావతీయుతుడై వినోదవిహారముల దినములు హాయిగవెళ్ళఁబుచ్చుచుండెననుచు నాకథకవరుఁడు మునివరుండిట్లనియెను. ఈ పవిత్రాఖ్యానమును భక్తిశ్రద్ధలతో జదివినఁ జెప్పిన, వినిన వారు శ్రీనివాసునను కంపనెల్ల మంగళములం బొంది సుఖింతురు.

తొండమాన నృపవరుడు శ్రీనివాసు దర్శించి స్తుతించుట

అంతయువినిన శౌనకాది మునివరులు రోమహర్షణిం గనుంగొని, పూజ్య మునివరా! పిమ్మట నాతొండమానవసుదానులేమైరి? శ్రీనివాసుని వింతచెయిదము లెట్టివి? వీనుల విందుగ వినిపింపవే యన నక్కథకుండిట్లని చెప్పందొడగెను. అయ్యలారా! దేవుని దివ్యగాథామృతమెంత శ్రావినను దనివియుండదుకద. ఆదేవుని కథలు చెప్పుటయు నాభాగ్యమ. అదియెంతయు మీయనుగ్రహమే. శ్రద్ధనాలింపుడు.

ఒకనాఁడున్నట్టుండి తొండమాననృపవరుఁడిలు వెడలి దేవుని దర్శింపఁ దన్నిలయమునకు వచ్చి తత్పాదపద్మముల కెఱఁగి మఱిమఱి దండములిడి నిలిచెను. ఎదుటి రాజుంగని మునిజనవందితుఁడు ముకుందుఁడు. "రాజవరా! మీవచ్చిన కార్యమేమి? సెలవిండు" అనిన విని భూపతి యిట్లనియెను. దేవా! మీదర్శనభాగ్యమునకు

మించి నాకన్యమగు కోరికయేమున్నది? వచ్చినమునులు, యోగులు, భూదేవతలు, దేవతలు నెల్లరును మిమ్మ దేవాధిదేవుఁలని, వేదవేద్యులని పురాణపురుషులని వేనోళ్లఁ బ్రశంసించుచుండ విని మీదర్శనముం జేసికొననే ముప్పిరింగొను కోరికినిటకు వచ్చితిని, ధన్యుఁడనయితిని. ఓస్వామీ! అచ్యుత! గోవింద! పురాణపురుషోత్తమ! లీలామానుష విగ్రహా! అప్రాకృత శరీరుఁడవు యీసర్వమును సృష్టించుటకుం, బెంచుటకు, హరించుటకుం గర్తవని జ్ఞానిజనులు వచింతురు. ఈ ప్రకృతికిం బ్రభవకారణులును నుత్పత్తిస్థానమును మీరే. జగత్తునెల్ల జలమగ్న మొనర్చియంద నన్యుండవై వినోదించుచు నలరారుచుందువు. ఈ జీవరాసులెల్లఁ జరాచర ప్రకృతి యెల్ల మీయుదరమున నొకయెడన నిండియుండును. అంతయుమీర మీర పురుషోత్తములు, సుందరరమ్య శరీరులునై, రమాయుతులై యలరారు మనోహరాకారులు. విద్యావినయ విజ్ఞానఖనియగు బ్రాహ్మణజాతి మీమోముననుద్భవించెను. బాహుబల ప్రబలమగు జనత్రాణ పరాయణ మగు క్షత్రియజాతి మీబాహులం బొడమెను. పాడిపంటలం బెంపొందించి యెల్లరకుం గూర్చి సుఖమునొసంగు మూడవజాతి మీయూరులనుదయించెను. ప్రాణిని బట్టియుంచు పాదములట్టుల జాతికెల్ల నాధారమయి పట్టినిలుపు నాలవజాతి మీపాదములం బ్రభవించెను. ఎల్లప్రాణులు మీశరీరమునందుననె జన్మించెను. వాయువు మీయుచ్ఛ్వాస నిశ్వాస సంజనితము. తేజఃప్రభవమగ్ని. ప్రకృతి ప్రభవకారణులు మీరే. ఈ చరాచర ప్రకృతియంతయు మీయందయుద్భవించి యలరును. ఈ దేవతలకు మునులకు, యోగులకు నెల్లరకు మీరె యేలికలు. వారెల్లరు మీయానపాలింతురు. వేంకటేశ్వరా! పితామహపితా! వందనములు. రమామనోనాయకా! రాజీవలోచనా! వందనమ్ములు. పుణ్యమూర్తీ! పురుషోత్తమా పురాణపురుషా నమోవాకములు! శాంతాకారునకు, సత్యస్వరూపునకు, బ్రేమమూర్తికి మీకు వేవేలు దండములు. శ్రీనివాసా! చిన్మయరూపా యనంతమూర్తీ! యభివందనములు. శేషశైలవాసా! శేషగిరీశా! శ్రీశా చేమోడ్పులు. పరబ్రహ్మకు బరమాత్మకు మీకుఁబ్రణామములు. ఓదేవా! లీలామానుష విగ్రహా! మీరిట మాలోనొకఁడవుగ వినోదించుచున్నారలు నీవనంతుఁడవు నవ్యయుఁడవు. సహస్రనేక శిరములు, నయనములు. ననేకానేక కరచరణములు కలిగి, యనేకానేక దివ్యాయుధములు దాల్చి దివ్యమాల్యాంబరముల ధరించి, దివ్యగంధాను లేపనములనొప్పునో యనంతా! విశ్వతోముఖా వందనములు, వేనవేలు సూర్యులొక్కమారు దివిఁబొడమినఁ గలుగు తేజమును మించుతేజము నీదందురు. నానాజంగమ స్థావరజగత్తంతయు మీరె. సర్వము మీయందయిమిడియున్నది. నీవనేకమయ్యునేకము. ఏకైకునకు నీకు నమస్కృతులు. నీవాది మధ్యాంతరహితుఁడవు, ననంతుఁడవు. బ్రహ్మాదిదేవతల కెల్లకారణ మీవ

వారునీయీదేహమందుననె యిమిడియున్నవారు. నీవయెల్ల భువనంబులను, భవనంబులం గల వారినిలోగందువు. వెలినిడుదువు. అనంతశక్తికి, ననంతరూపునకు నీకివె కైమోడ్పులు. నీవమిక్కిలి తెలియదగినవాఁడవు, నక్షరుఁడవు, ఈవిశ్వమున కెల్లనాధారభూతుఁడవు, శాశ్వతుడవు, ధర్మరక్షకుఁడవు, ధర్మమూర్తివి, సనాతనపురుషుండ, వఖండుండవు. నీకివే దండంబులు. అవ్యయానంతా! సూర్యచంద్రులు నీనేత్రము, లగ్నియేముఖము. నీతేజస్సున నీయనంత విశ్వముసందీప్తమగుచున్నది. రుద్రాదిత్యులు వసువులు, సిద్దసాధ్యులు. నశ్వినులు, మరుత్తులు పితరులు, గంధర్వులు, యక్షరాక్షసులు, నెల్లమునులు యోగులు జ్ఞానులు నిన్నెయెన్నుచునున్నవారు, సన్నుతించుచు నున్నవారు, సర్వవంద్యుడవు,నేరికిన గమ్యుఁడవు, సర్వాంతర్యామివి నీకివే వందనములు.

చరాచరప్రాణులకెల్ల వారివారి కర్మానుయోగ్యముగఁ గష్టసుఖములు, కలిమి లేములు చావుబ్రతుకులు, సంయోగవియోగములు, భోగానుభవములు నొసంగు వాఁడవునీవ. నీయనుమతిన యంతయునడుచుచున్నది. ఓ జగదాధారా! జగన్నాటక సూత్రధారీ! మీకిదేయంజలింతును. ఆదిదేవా! నీవసత్తు, వసత్తువు, ఆరెండిటికి నతీతుఁడవగు నక్షరుఁడవు; ఈ జగత్తునకంతకునేకాధారుఁడవు. జ్ఞాతవును జ్ఞేయమునునీవ. కర్తవును కారణకార్యములును నీవ. నీవు విశ్వస్వరూపుడవు. నీవ శ్రేష్ఠతమమగు స్థానము. ఈ వాయువు, నగ్నియు, యముఁడు, వరుణుఁడు సూర్యచంద్రులు, ప్రజాపతియుఁ బ్రపితామహుఁడును నీవ. నీవుకానిదేమున్నది? నీకివే, వేవేలు, నమస్కారములు. నీవసర్వసంపూర్ణుఁడవు, నమేయుఁడవు, సర్వాంతర్యామివి. ఎవ్వరెట నేరికేరీతి నమస్కరించినను నన్నియు నీకెచెందును. కైకొనుమివే నాయిడు కైమోడ్పులు. స్తుత్యుఁడవు, సమర్థుఁడవునగ నీవునాయెడఁ బ్రసన్నుఁడవుకమ్మ. నీవకాకనాకు మఱెవ్వరు. అనుగ్రహింపుము. అనుచుఁదన్నుఁదామఱిచి ప్రస్తుతించుచు నెదుటనున్న యారూపమె యెడందంజేరి నిండఁదన్మయత నట్టే నిలిచియుండెను. అదియంతయు వినిన, హృదయజ్ఞుఁడు, భక్తజనానురక్తుఁడు, వాసుదేవుఁడెంతయుఁ బ్రసన్నుఁడై రాజవరునితో నిట్లనియెను. రాజా! నీచేఁజేయఁబడిన యీస్తోత్రంబెంతయుఁ బావనము, నుత్తమోత్తమము. భక్తియుక్తుఁడై, పావనమతి నీస్తవరాజముచే నన్నుస్తుతించుచు నలరించువారు నాసాలోక్యముం బొందుదురు; తరింతురు. ఇందేమియు సందియము లేదు. ఇదియాలింపుము. నేను కేవలతపదానములచేతను, జ్ఞానవాక్కులచేతను బ్రసన్నుండనుగాను. నేను బుద్ధిగమ్యుఁడఁగాను, హృదయగమ్యుఁడను. కేవలవాక్కులచే నగునదేమియులేదు. పవిత్రమగు డెందముతో నదియెల్లపవిత్రాచరణమున నుంపవలెను. నేను జూచునది పవిత్రహృదయము, పవిత్రాచరణము. నన్నెడందనుంచినవారు

నాయెడందనుందురు; ఎల్లకర్మలు పరమాత్మవే యని పరమేశ్వర సంబంధములే యని, మత్పరాయణులై మదర్థమే, సంగరహితులై యహంకారమమకారములంటని వారై యెల్లభూతముల, నెటనువైరములేనివారై యొప్పువారు నన్నుంబొందుదురు. ఎల్లప్రాణుల నెల్లమానవుల నన్నుంగాంచుచు నేరికినవమానము, బాధ కలిగింపక ప్రేమానురాగముల సర్వసమభావముం బొంది యొప్పువారె నన్నుం బొందుదురు. అనుచు మఱియు నిట్లనియెను.

దేవాయతన నిర్మాణయత్నము

ఓ రాజా! ధర్మాత్ముడాకాశరాజు ధన్యజీవి. ఆతడు నాప్రాణస్వరూపుడు. మోక్ష సంప్రాప్తినొందెను. ఆ మహాత్ముని వలననే నాకీలోకమున నెంతయుఁ బ్రసిద్ధికలిగినది. పేరును బ్రతిష్టయునందితిని. ఆబంధువులేమి, నాకిప్పుడెంతయుఁ దీరనికొఱతయై వెతకూర్చుచున్నది. ఆపుణ్యుఁడు నన్నొకయింటి వానినొనర్చెను. దానిచే నేనొందిన యానంద మింతంతనరానిది. నాయదృష్టమే యదృష్టమని యెంతయు మురిసితిని. అతఁడు నాపాలిటి దైవమేయని తనిసితిని. ఆతండు లేని యిట నాకుంగతియేమని వగనొందుచున్నాఁడను. అనుదేవుని విని తొండమానుఁడును గనులనీరుగ్రుక్కుచుఁ గొంతవడికి ధృతిఁబూని యిట్లనియెను. దేవా! ప్రాకృతజనునట్టులేలఁ బోయినవానికై వగగుందెదవు? పుట్టువుంగన్న వారెల్లరు నెన్నటికేని మృతినొందువారే. అట్టిమృతికి వెతనందనేల, వెఱపందనేల? ఎల్లజీవులకుం గతియీవ. ప్రారబ్ధకర్మానుభోగులు ప్రాణులు. ఉత్తమోత్తమగతి నొందిన యాయుత్తమజనునకై యుత్తలపాటేల? ఇటనున్న నన్ను, వసుదాను, నింకనుగలవారిఁ గమలనయనా! కరుణంగనుంగొనుము. అనుసాంత్వన వచనములు విని సుజనపాలకుఁడు పుండరీకనయనుఁడు శ్రీనివాసు డిట్లనియెను.

నృపవరా! నిజమే నీసోదరుఁడు ననునొక కుటుంబీకు నొనర్చెను. వియన్నృపాలు నల్లుండవై యిల్లు వాకిలిలేక పరులపంచలఁ దలదాచుకొనుచున్నాఁడను, ఓరాజకులోద్భవా! రాజవరా! మీరలిప్పుడె నాకైయొక గృహమును నిర్మింపంజేయుఁడు. దీనికి మీరు కాకొరులు సమర్థులేరును లేరు. అనుచున్న వెన్నుని పలుకులు వినిరాజును వల్లె యని యాశుభకార్యమునకుం గడంగెను. అప్పుడె శుభముహూర్తమని తారాబలచంద్ర బలములను, సుగ్రహస్థితి నెంచి రాజును వెంటంగొని గరుఁడు నధిరోహించి శ్రీహరి వరాహదేవు పాలికిం బోయి శేషశైలమున స్వామిపుష్కరిణీ తీర్థదక్షిణతటమునఁ దన కనుకూలమగు తావుం జూపియటఁదనకై మందిర నిర్మాణమునకు ననుమతింగొనెను. ఆదేవుఁడు రాజుంగాంచి యిట్లనెను.

ఓరాజా! ఇచటన మదర్థమై దివ్యమందిరమును బూర్వాభిముఖముగ సుందర గోపురద్వయముతో, సింహద్వార రంజితమ్ముగఁ బ్రాకార త్రయమున నిర్మింపుము. సప్తద్వారములందందు నందగింపఁ జేయునది. సర్వసల్లక్షణలక్షితంబగు ధ్వజస్తంభము, నందమై విశాలమగు నాస్థానమండపము, నబ్బురంబగు యాగమండపమున మరఁ జేయుఁడు. ధాన్యాగారములు, ధనాగారములు, మాలాగృహవస్త్రాగారములు, పాకశాల, భోజనశాలలు, వానివానికిం దగుతావులఁదనర నిర్మితములు కావలెను. ప్రత్యేకముగ గోగజాశ్వశాలలు, వాహన, యానశాలలు, సునిర్మితములుగ నుండవలయును. అదిగోయాకనంబడు భూతీర్థము పవిత్రము శ్రీతీర్థమె. ఒకప్పుడది నీచేతన వినిర్మితము. దానిని బాగుగ శిలావినిర్మితము సుబద్ధము శోభాయుతము నొనర్పుము. అనుచో వింతపడుచు రాజిట్లనెను. ఏమిదేవా! నీపల్కు వింతగనున్నది. అదినాచే నిర్మింపఁబడెనా? ఏ జన్మమున? అప్పుడు నేనెవ్వడను? ఆకూపము నాచేనెట్లు నిర్మింపంబడెను? ఇదియంతయు నాకెంతయు వెఱఁగుగొల్పుచున్నది. వివరముగఁ దెలియఁజెప్పుంగోరెదను. అనుచున్నరాజున కాశ్రీహరి శ్రీనివాసుఁడు జగన్నివాసుడిట్లని చెప్పందొడంగెను.

తొండమాన నరపాలు పూర్వజన్మ కథ

శ్రీ వేంకటనగాధీశుఁడు తొండమాననరవరున కాతని పూర్వజన్మచరిత మిట్లని చెప్పందొడంగెను. ఓరాజా! తొల్లినెంతయుఁ బవిత్రభావుఁడు వైఖానసుఁడు గోపీనాథుఁడను ఋషివరుఁడుండెను. ఆతండతి ప్రాచీనంబగు శ్రీకృష్ణావతారగాథనంతయు నాకర్ణించి, ఈమానవుల శరీరములు, కర్మలు, జీవితములు స్థిరములు కావుగదా ! అనిచింతించి, దక్షిణమునఁ చోళదేశమున నొకచోఁబవిత్రకుశాస్తరణంబున నుపవిష్ముండై, జితేంద్రియుఁడై నిరాహారుఁడై, నేనాకృష్ణదేవుం దర్శింతునను దృఢసంకల్పమునఁ గఠినమగు తపస్సు నొనరింపం దొడంగెను. దానికిం బ్రసన్నుండై భక్తవత్సలుఁడు భగవానుఁడు గోపాలక రూపమ్మున నెదుటందోచెను. మునియువానిం బ్రత్యక్షుండగు శ్రీహరియె యని యెంచి యిట్లని స్తుతియింపం దొడంగెను.

దేవదేవ పురుషోత్తమ! దీనావన దివ్యమూర్తి కరుణాకర కామితార్థదాయక శ్రీగోపబాల! మదినెంతును బూజింతును నిన్నెకాక యెరులనెఱుఁగ గనికరమునఁ గాపాడుము. మాధవామురారి కృష్ణ అనుచుఁ దన్మయత నున్న యాతనింగని యాగోపాల బాలుఁడిట్లనియెను. ఓ మునివరా! నీతలంపులకు ధ్యానమునకుం దగినవాఁడు. శ్రీనివాసుఁడు. శేషశైలమునకుం బొమ్ము. అట నాదేవుఁడొక వల్మీకమున నున్నవాఁడు. అటఁ జేరియాదేవు దివ్యప్రతిమ నొకటించేసికొని ప్రతిష్టించికొని భక్తిశ్రద్దలు విడక నిరతము

మానకపూజింపుము. అచట నీకు శ్రీరంగదాసను భక్తవరుఁడు శూద్రకులోత్తముఁడు కలియును. ఆతఁడు నీపూజాదులకెంతయుఁ దోడుపడును. అనియెను. అదివిన్న యాతఁడా గోపాలార్చకునకు మ్రొక్కి యటనుండి కదలిపోయెను. ఆమునివరుఁడటు నడచివచ్చి యీ శ్రీ వేంకటాచలముంజేరి, పైకింబోయి స్వామిపుష్కరిణిందరిసి ఆయెడ వల్మీకమున వెలసియున్న దేవుం దర్శించికైమోడ్చి పూజించెను. ఆయెడనె తానొక దేవునిదివ్యమంగళ విగ్రహము నొకటినెలకొల్పుకొని ప్రతిదినము నర్చింపసాగెను. అంతనొక దినమున నటనె రంగదాసును వచ్చి యాతనికలసెను. అది భక్తులకలయిక. రంగదాసుతా దినదినము దివ్యకుసుమములం గొనితేఱ గొని వానిచే నావైఖానసుఁడు దేవునిబూజలఁదనియించుచుండెను.

రంగదాసు చరితము

ఆ రంగదాసు చరితము నాలింపుము. అది పాండ్యదేశము. అందొక గ్రామమున శూద్రదంపతులకుం బవిత్రులకుం గలిగిన బిడ్డడు రంగదాసు. ఆతఁడు చిఱుతప్రాయము నుండియు ధర్మానురక్తియు దైవభక్తియుఁ గలిగియుండి యిలువెడలియెందేని దేవాలయము కలదని దేవుఁడున్నాఁడని యెవ్వరేని యననంతనె యటకుంబోయి దేవుంగాంచఁ గోరుచుండెను. కోరిపోయి దర్శించుచుండెను. అట్లాతఁడు తిరిగుచుఁ దిరుగుచు నారాయణపురమును జేరెను. అట వరాహదేవుని దర్శించి యారాధించి నమస్కరించెను. శ్రీవేంకటాద్రిని శ్రీనివాసదేవుఁడు కలఁడనియు బ్రహ్మేంద్రాదులచేత నిరతంబును బూజలనందుచుండుననియు నటనాతఁడు వినెను. వినుటయేమి యప్పుడయాదేవు దర్శించిసేవించి, తరింతునని బయలువెడలెను. అటనుండి యాతఁడు సువర్ణముఖరీనదికిం జేరి యందు మునుకలిడి, యాయెడనెకల పున్నెముల నొసఁగు, కమలాతటాకంబను కోనేట, తానంబు లొనరించి దానియొడ్డునం గల బలరామసహితు శ్రీకృష్ణదేవు మనసారఁగని, దండప్రణామంబులాచరించెను. మాటిమాటికాదేవునకుం బడిపడి మ్రొక్కులిడుచు బయలువెడలి వేదండ తండంబులు దండిగఁగల యడవింబడి పోయిపోయి శేషశైలమును నటనొకసెలయేరును, గపిలతీర్థంబును గాంచెను. ఆయెడన కపిలేశ్వరునీశ్వరుఁగాంచెను. కపిలతీర్థంబున స్నానంబాచరించి కపిలారాధిత లింగదేవునకు మ్రొక్కులిడెను. అగాధంబును, బాపవినాశంబునునగు చక్రతీర్థంబున స్నానంబొనరించిన పిదప నతఁడు మెలమెల్లన వేంకటాద్రి నధిరోహింపసాగెను. దేవుంగాంచి పూజలు సలుపఁబోవు వానికిఁ గొందఱువైఖానసులు తోడయిరి. వారింగూడి యారంగదాసు ముందునకుసాగెను. స్వామిపుష్కరిణిని గాంచి శ్రద్ధాభక్తులతో నందునస్నానము

లొనరించెను. ఆ పుష్కరిణితటమున నొకవృక్షమూలమున వైఖానసుఁడగు గోపీనాథ మునిచేఁ బూజింపబడుచు, బంగరుమేనిచాయల శ్రీదేవితో, ఁజిత్రవిచిత్రములగు రంగులతో నొప్పు భూదేవితోఁ గూడియున్న నీలసుందరదేహు శ్రీహరింగన్నారంగాంచెను. కెలకుల శంఖచక్రములును, కౌమోదకీగదయును, నందక ఖడ్గంబును, శార్ఙకోదండమును నొప్పియుండెను. దేవునకుఁ దలకుఁబైనవితానమట్లు వినతాసుతుఁడు తెక్కలు విప్పిపట్టియుండెను. అట్లటదేవుని దరిసెనముం గావించిన రంగదాసు మనంబెంతగ నుబ్బిపోయెనో? ఆతనియబ్బురము నానందము నింతంతగాదు. మనమున నెన్నెన్నియో కోర్కులు కొనలెత్తెను. అప్పుడె యాతఁడట దేవునకు సుందరోద్యానమును నిర్మింపదృఢమతి సంకల్పించెను. దేవాయతనమునకును స్వామిపుష్కరిణికిని నడుమఁగల ప్రదేశమున మనోహరముగఁ బూలమొక్కలఁ బండ్లచెట్టుల నాటిపెంచి మనోహరో ద్యానముం జేసెను. ఆదేవుంగాంచిన యాచెట్టు మొదటన యాతఁడు తనయునికిం జేసికొని యాయెడంగల పాదలఁ దొలగించి దేవుని యునికిని నందమగు నెలవుంగీలు కొలిపెను. ఆవిశాల భూమికిఁ జుట్టును ఆలతోనందముగఁ బ్రాకారమును వినిర్మించెను. లోన మల్లిమొల్ల మరువకములు, జాజిసన్నజాజి విరజాజులు, కరవీర, కురవక, కుంద, మందారములు, చామంతులు, మాలతీ మాధవీపారు జాతములాదిగ నెన్నెన్నో విధములగు పూలమొక్కల వేర్వేరగు మడులందుఁ దీర్చిపాతిప్రోదిచేసి పెంవసాగెను. ఆ యుద్యానమునకు నడుమ నందమగు కోనేటినొకదానిం ద్రవ్వి తనరఁజేసెను. ఆకొలఁకునఁ దామరలు కలువలు వేసిపెంచెను; తులసివనంబులు తోరంబుగ నలవరించెను. దినదినమాతఁడా యుద్యానమునఁ బూలనేటి కోసి మాలలుకట్టి యర్పించుచుండ వైఖానసుఁడర్చకుఁడా గోపీనాథముని యాదండలు భక్తింగొని దేవుమెడ నలంకరించును, శిరములనుంచును. బాదములఁ బూజించును. వారిర్వురును బూవుల, బూలమాలల నాదేవునర్చించి పూజించుచుండిరి. వారిభక్తిని బూజనుగాంచ దేవతలును గుములుగట్టి వచ్చిచూచి వెఱగందుచుందురు. వారును వారింగాంచి ప్రమోదాశ్చర్యములందుచు నారాధించుచుందురు. ఈ రీతిగ దేవదేవులకుం గైంకర్యములు చేయుచుఁదనియుచు నేవారికి వత్సరములు దినములుగ, దినములు ఘడియలుగ నానందమునఁ గడచి పోసాగెను.

ఒకనాటి వేకువన కుండలుఁడను నొక గంధర్వ యువకుఁడు తనకామినీ మణులతో విమానమున నాకాశతలమునఁ బోవుచు నేకాంతమున మనుజులు లేని యాయెడ నాయుద్యానమును నందలి తామరకొలకునుగని వానియందమునకు నెంతయు ముటీసి విమానమునట నాకసంబుననె యుంచి పడతులతోఁ దాను క్రిందికిం దిగివచ్చి యావనంతమున నాస్వామిపుష్కరిణిని మునుకలిడి, దేవునర్చించి యాబిబ్బోక

వతులతో నాపరిసరముల వినోదవిహారము లొనరించి యొనరించి యాపూఁదోట నాకొలఁకున జలక్రీడల నలవరించుచు ముదమునఁ దేలుచుండెను. అంతలో నారంగదాసు విటిసి, తావులుచిమ్మి, కుసుమమ్ములు కోసికోసి కోనేటిదటికి వచ్చెను. వచ్చినయాతఁడు క్రీడలందేలుచున్న యాతరుణుని, తరుణులను గాంచి మనసేమియోకాగా దన్మయత నట్టే మైమఱచి తనవచ్చిన కార్యమును మఱచియాదరినొక పొదరింట గూరుచుండి వారివినోదములు విలాసములు చూచుచు నొడలు మఱచియుండెను. విధి బలీయమైనది కదా. ఇంతఁదనుక దేవునారాధనమెకాక మఱివేరెఱుంగని సంయమ, నియమముల జీవితము వెళ్లఁబుచ్చినవానికీ చంచలతయేమి గంధర్వుఁడు క్రీడలందేలి యువతులంగొని, కొలనివెడలి వచ్చి వియత్పద మునకుంబోయి విమానమునం దనదారింబడి వెడలెను. దివ్యవస్త్రములం దాల్చి గంధర్వుఁడటు వెడలిపోయిన పిమ్మట విమోహితుఁడగు రంగదాసు తేరికొని పూర్వస్థితికి వచ్చెను. తనయామనశ్చంచలత కెంతయులజ్జించి, పరితపించి, యపవిత్రుఁడనైతినని యనుతప్తుఁడై తనతెచ్చినపూల మాలలనటనెవిడిచి పవిత్ర పుష్కరిణిని మునిఁగి కలుషముడిగి లేచి మఱలఁ దొందరతొందరగ పూవులంగోసి తెచ్చి దండలు గ్రుచ్చి వానింగొని దేవాలయమునకుంజని సిబ్బితి తోడన దేవునిపూజల కీయఁ బరుగుపరుగున నర్చకునికడకు వచ్చెను. దానింగాంచిన వైఖానసవానప్రస్తుఁడు కాల మతిక్రమించి వచ్చిన యాతనితో నిదియేమి మిత్రమా! యింత యాలసించితివి? నీకేమాయెను? ఎన్నడునులేదే, నేడింతయేలతడసితివి? మాలలును నింతయస్తవ్యస్తములై యున్నవేమి? ఇంతవఱకు నాపూలతోట నేమిచేయుచుంటివి? అనియడిగెను. ఇట్లని యడుగుచున్న యావానప్రస్థుంగాంచి రంగదాసు కడుంగడు లజ్జితుఁడై తలవంచి యేమియుం బలుకకయ నిలిచి యుండెను. అత్తరి నాపూజలనందు దేవుని వెనుకనుండి యశరీర వాక్యమొండు వినినాయెను.

నాయనా! రంగదాసా! సిగ్గిలకుము. అంతయు దైవయత్నము. సురాసురులతో మునులతో మనుజవరులతో నీజగత్తంతయు మాయామోహితము. నిన్ననవలసిన దేమున్నది? మోహితుఁడవైతివి; భ్రమనుబడితివి. ఇంతవయసువాఁడవయ్యు నీవుకామమును జయింపజాలకపోతివి. కామము నణపక కార్యములేదు. కామ వ్యాకులునకు స్వాస్థ్యముచేకూరదు. ఆస్వస్థచిత్తునకు నెన్నటికిని సిద్ధియెనగూడదు. ఇదినిక్కము. అయినను వెఱువకుము. నీకుమేలగును. నీమనసెంతయు పశ్చాత్తాపను తప్తమైనది. అదియె భవ్యము. రాగలకాలమున నీవాగంధర్వరాజుంబలెనే భూమిని రాజువుకాఁగలవు. మహారాజవై యుత్తమపాలకుఁడవై రాజభోగములనుభవించి తనిసికర్మయోగివై యవ్యయానందమును బొందఁగలవు. నీజేసిన సత్కర్మకు, బొందిన

పశ్చాత్తాపమునకు నిదియఫలము. అప్పుడె నీయందునఁ బ్రసన్నుఁడనైన నేను నీకు మోక్షమును బరమపదమును బ్రసాదింపఁగలను. ఓబుద్ధిమంతుఁడా! నీవు మరణపర్యంతమిచటనె యుండి నాసేవలంజేయుచుఁ దనియుము. సకాములైనను నాయందు పవిత్రమగు భక్తిగల వారికిట్టి తెఱంగుననే ముక్తిసంప్రాప్తికాఁగలదు అని పలికెను. పిమ్మట మఱియేమియు వినరాలేదు. అదివిన్న రంగదాసును ఎప్పటియట్ల యారామముం బెంచుచుఁ బూల మాలలతో దేవునర్చించుచు నపాదశత (125) వత్సరములు పూర్తికాగానిరంతర ధ్యానంబున దేవుని దివ్యరూపము నెడందనిలిపి యట నేచింతలఁ జేరనీక తనువును జాలించెను. స్వర్గధామముం జేరెను. ఆవాటి రంగదాసుఁడె యీనాటి యీతొండమానుఁడు గనై పుట్టువందెను. ఇదియనీతొలిపుట్టువు నందలిగాథ.

ఆనాటి పూలవనముందడుప నీవుత్రవ్వి యొనర్చినదియ యీకొలకు. దీని మద్దరించి యలంకరింపుము. ఇటనాకై దివ్యమగు నాలయంబును, జుట్టుప్రకారంబును, గట్టింపుము. గుళ్లను గోపురములను మండపములను, ప్రాకారముల నరదంబుల బాగుగ నిర్మింపుము.

మున్నుగాని యిప్పుడు గాని మఱెప్పుడుగాని నాటికొనిన బీజములు మంచివో చెడ్డవో మొలకెత్తి ఫలించును. కావుననే సద్బీజముల నాటికొని సత్ఫలముల నందందగును. ముషిణిపిత్తు మొలకెత్తి మామిడిపండు పండఁబోదుకదా. గోవిందు వచనములు వినిన తొండమానుఁడు తనపూర్వ నిర్మితకొలకును బునరుద్ధరించి సుశోభితమొనర్చెను. నవరత్నమటిత మహోన్నత దివ్యవిమానము సువర్ణాలంకృతము చిత్రాతి చిత్రము నిర్మింపఁజేసెను. వలుదెసల నాలుగు సుందర శ్రేష్ఠమూర్తుల నెలకొల్పి సువర్ణకలశా శోభితముగ, నైనతేయోద్భాసితముగ నొనర్చెను. మున్ముందువచ్చిపోవు భక్తయాత్రిక జనము రాకపోకల కనుకూలముగ సువిశాలములుగ మార్గములను, నందమగు సోపానముల తో మనిర్మితములొనర్చెను. నడుమనడుమ విశ్రాంతి మందిరములు, పలు బావులు, వినిర్మితములాయెను. అంతయునైన పిమ్మట నారాజవరుఁడు దేవవరునికడకుం బోయి, దేవ! మీనిర్దేశమెట్లట్ల సర్వమును సుసంపన్నమాయెను. ఓజగన్నాధా! జనార్దనా! వయజేసిరండు సర్వముం దర్శించి గృహప్రవేశ మొనరించునదిగా మిమ్ముల నర్థించు చున్నాఁడను. అనియెను. రాజపిలుపున కెంతయు ముదమందిన మదనగురుఁ డిట్లనియెను. నృపవరా! మీభక్తికెంతయుఁ బ్రమోదమాయెను. నేనుతప్పక మీవెనుక వత్తును. నడుపుడు. అనివెంట నింద్రాదిదేవతలు బలిసికొలువ, ఋషిశ్రేష్ఠులు, సిద్ధాసములు, ప్రహ్లాదాదులగు బ్రాహ్మణవరులు ఋగ్యజుస్సామ వేదమంత్రమ్ముల పఠియుతమ్ముగ గానమొనర్పుచుండనెల్ల దిక్కుల మంగళవాద్యములు ధ్వనించుచుండ,

హరుడును, హిరణ్యగర్భుఁడును గెలగుల నడువవచ్చిన పద్మావతీ సహితునా శ్రీనివాసదేవు నానూతనమందిరమ్మున వైభవమ్మునఁ బ్రవేశపెట్టి యారాజుసంతసము నొందెను. జయజయధ్వానములతో నలుకెలకుల నుండియు వ్యోమపథమున నుండియు దివ్యప్రసూనము లాపుణ్యదంపతులపైఁ గురిసెను. అప్పుడాదేవు నెల్లరుందాముగాఁ బూజించి హర్షోత్ఫుల్లగాత్రులైరి. రాజనిర్మితమగు నాదివ్యాలయమున మహోన్నత దివ్యవిమానమునకెదుట నాభగవంతుఁడు శ్రీహరినిలిచి యెల్లరకును గనువిందును నాత్మామోదమును గలిగించెను. ఎల్లరికానందము నొసంగునదగుటనదియానంద నిలయమునఁ బ్రసిద్ధమాయెను. అటనాదేవుఁడు చెంతను గమలాసనమునఁ గమలాలయనుంచి, పద్మావతి నెదకు హత్తికొని, శంఖచక్రముల నొకవంకననుంచి నడుమునఁ జేర్చిన కుడిచేతితో దేవమని జనారాధితము, నెల్లజనులకు నుత్తమోత్తమ గతియునగు తనపదపద్మములం జూపుచు మచ్చరణసేవకుల కీభవసాగరము మొలబంటియ యని సూచించుచు తనవేరొక చేతనభయముద్ర నెల్లవారింగనికరించుచుఁ దోచెను. ఆమూర్తినెద నిలిపికొనికాంచుచు నిశ్చలమనమున నుతించు వారికి నిటనటనెల్ల సుఖములు, నానందములు, కరతలాముకములు! మోఁద సాయుజ్యము సుఖప్రాప్యము, ఆవేంకట నగాధినాథు మాహాత్మ్యమిట్టి దట్టిదని వర్ణింప నింతయంతయని కొలవెట్ట నెవ్వరికగును? అద్దిపవిత్రాతి పవిత్రంబు, పరమపుణ్యప్రదంబు, మంగళంబుల కెల్లను మంగళంబు.

తొండమాను తొలిజీవితచరిత్ర

ఇంతకుమున్ను మీకుంజెప్పంబడెఁగదా. సువీరరాజవరుని కుమారరత్నము మిత్రవర్ముండు. ఆతనిజ్యేష్ఠ కుమారుఁడాకాశరాజు కాగా నాతనియనుజుఁడై పుట్టువందెను తొండమానుఁడు. ఆతొండమానుడె తొలిబామున రంగదాసని యెఱుంగునది. పూర్వజన్మ సుకృతమున నాతఁడు చిఱుతప్రాయమునుండియు విష్ణుదేవునందు హత్తినచిత్తమున, బత్తిని ప్రవర్తిల్లుచుండెను. వయసుతో వానిభక్తియుఁ బెరుగుచుండెను. ఆతఁడు నద్గుణ సంపన్నుఁడై ధైర్యసాహసములతో సాటిలేని నూరుఁడు వీరుఁడునై సుశీలుఁడై యొప్పుచుండెను. భక్తిని, ధర్మానురక్తిని, భోగవిరక్తిని, యోగులకును నాతఁడు వింతగొలుపుచుండువాడు.

పాండ్యదేశపురాకుమారి శీలవతిపద్మయను నామెతో నాతనికిం బెండిలియాయెను. పిదప నెందఱెందఱినో దేశదేశాల రాకుమారితల, స్వయంవరమును వివరింపఁబడి వివాహమాడి దేవేంద్రునకు మించిన వైభవమున భోగమునననుభవించుచు సౌఖ్యానందముల

నోలలాడుచు నన్న కన్నివిధములఁ దలలోనినాలుకయై తండ్రికి నండదండయై తోడివారికిం
దోడునీడగ మేటియై యొప్పెను. ఒకనాఁడా తొండమానుఁడు తండ్రిగారి యనుమతింగొని
వేటకు బయలువెడలి వేంకటాద్రి పరిసరారణ్యముల నా సింహపరాక్రముఁడు సపరి
వారుఁడై చరించుచు నడకొండయాయననుత్కట మదధారలఁ గార్చుచు నడయాడునొక
గజరాజముంగని విస్మయోత్ఫుల్లనేత్రుఁడై దానింబట్ట నుత్కంటవెన్నాడిపోయెను. అట్లరిగి
యాతఁడు సువర్ణముఖరీ నదిని దాటిపోయి యద్దరిననున్న బ్రహ్మర్షివర్య్య శుకమునిం
గనుంగొని, సాష్టాంగ నమస్కారములొనరించి, వారియనుమతిని ముందునకు
సాగిపోయెను. అట్లు వెడలిన యాతఁడొకవనముననుండి యొక వనమునకుం దిరుగుచు
నొకయెడ దివ్యమగు వనమధ్యమున వల్మీకాకార స్థానంబున నున్నదానిఁబెక్కురు
భక్తజనులచే సేవితయగుచున్న దాని భక్తుల కోర్కులెల్లం గడముట్ట నొసంగు దావి
దేవవరులచేతను బూజితయగు దాని రేణుకా దేవింగాంచి వినమ్రుఁడై వినతులొనరించి
యటనుండి పశ్చిమముఖుఁడై వెడలెను.

అట్లువెడలిన యాతఁడొక యెడఁబంచరంగులశుకము నొండొకదానిం గాంచెను.
దానింబట్టికొన గుతూహలియై తహతహయినుమడింప నాతండాచిలుక వెంటంబడెను.
అదియు మాటిమాటికి శ్రీనివాస శ్రీనివాస యనుచునే యాకొమ్మనుండి యాకొమ్మకు
నాచెట్టునుండి యాచెట్టునకు నెగురుచుఁబోయి పోయికొండమీది కెగిరి యాతనికిం
గానరాకపోయెను. అదియెందుఁబోయెనో గదాయని యందందు దానికై నెమకుచు
నాతఁడును నావేంకటగిరివరముపైకి నెక్కియటనట నీచెట్టునాచెట్టు నన్వేషించుచుఁ
బడుకులనెక్కుచు వానిసందులం గనుచుఁబోయి పోయి యొకచో శ్యామాకవనముం
జేరెను. తత్కాలకుఁడును వచ్చినరాకుమారుం గాంచి వెంటనేలేచి నమస్కరించి నిలిచెను.
వానింగని రాకుమారుఁడు తొండమానుఁడభినందించి యిట్లనెను. ఓమయా! మీరేమేని
యిటకు వచ్చిన యైదురంగుల చిలుకంగాంచితిరా? ఓ గిరిజనవరా! అదిమాటిమాటికి
శ్రీనివాస శ్రీనివాస యనుచుఁదరువు తరువున కెగురుచునట్టే మాయమాయెను. అనెను.
అదివిన్న వసువునాఁబడు నాయాటవికుడు రాజవరుంగాంచి, ప్రభూ! చిత్తగింపుఁడు. అది
శ్రీనివాసదేవునిచేతను శ్రీభూదేవులచేతను గారాబమునఁ బెంచఁబడుచున్న కీరరాజము.
మాతలిర్వ్వరుం దానిఁ దమ చేఁదమ్ముల నిడికొని మేతలిడి పలుకులు పలికించి
లాలింతురు. పవలెల్లనది యీకొండ నడవుల స్వేచ్ఛగ విహరించుచు సాయంవేళల స్వామి
పుష్కరిణీ తటమ్మునకు దేవీదేవుల కడకుంజేరును. దానింబట్టి కొననేరికినింగాదు. అని
మఱియు నిట్టులనియె. నేనిప్పుడపోయి యాదేవునకు, దేవేరులకుం దెనెయన్నము
నారగింపం జేసివత్తును. అంతదనుక మీరిటనాపుత్రునితో నుండి వినోదించుచుండుడు.

అనుచున్న వాని విన్నరాకుమారుఁడు అయ్యానేనును మీవెంటనే వత్తును. ఈగిరివరవాసు శ్రీనివాసు దేవదేవు జనార్థను దర్శనము నాకుంజేయింపందగు. అనినంత నావనచరుఁడు చామయన్నమును, మామిడాకుల విస్తరింబెట్టి చుట్టి పట్టికొని రాజును వెంటంగొని శ్రీహరి వేంకటేశుకడకుం బయలుదేరెను.

నడచినడచి యిరుకెలకులఁ గొండపడుకులం గనుంగొనుచు గొంతతడవునకు వారునందచందముల శోభిల్లు స్వామిపుష్కరిణినిజేరిరి. అటఁ బుష్కరిణియందు నిషాదుఁడును రాజును విధి విధానమున స్నానములొనరించి దేవుదర్శింపంబోయిరి. పుష్కరిణీ తటమ్మున నొకసుందరంబగు బిల్వవృక్షతలమున వారికిం దేవుండు గననయ్యెను. విరిసిన తమ్మిపూరేకులట్ల యందములై, యతసీపుష్పములట్ల విశాలములైన నేత్రయుగమును సుదీర్ఘములగు నాల్గుజేతులును, భుజమున శార్ఙమును, చేతుల శంఖచక్రగదాఖడ్గములును, నీలాభసుందర దేహమును గల్గియొప్పువానిని, తలను మణిరంజిత సువర్ణకిరీటమును నడుమునఁ బట్టుపీతాంబరమ్మును నొప్పువానిని, మోమున, జిఱునవ్వు వెన్నెలలు గురియించుచున్న వానిం, గెలకుల జాలిచూపుల బత్తులనలరించుచు సుందరశోభన రూపములనొప్పులోకమాతలచే సేవింపఁబడువాని, గంఠమున వనమాలయు నురమున శ్రీవత్సలాంఛనమును, నొప్పువానిని, నీశ్వర కుమారుఁడు స్కందుచే మువ్వేళలఁ బూజింపఁబడువాని బాదములు వల్మీకమున దాగికానరాకయున్న వాని నాజానుబాహు జగన్మోహనాకారు జగద్రక్షకు జగన్నాదుం బురుషోత్తముం జూచిరి. రాజాను దేవువింగాంచి యానందమున మైమఱపుకాగా నజ్ఞానట్లచేతులు మొగిచి నిలిచి నమస్కరించుచు నుండిపోయెను. నిషాదుఁడును దేవునకుం బడిపడి దండములిడి తాను గొనివచ్చిన మధుమిశ్రిత శ్యామాకాన్నమును నివేదించి తదర్థమును రాజానకిడి శేషాన్నమును దానుభుజించెను. పుష్కరిణీ జలములు దృప్తిగఁ ద్రావి వారు తిరిగితిరిగి దేవుంగాంచుచు, దండంబులిడుచు మఱలివచ్చి శ్యామాకవనముం జేరిరి. అట నిషాదుని పవిత్రపర్ణకుటిని రాజారాత్రియెంతయు సుఖనిద్రం గడిపెను. వేకువనలేచిరాజు, నిషాదుఁడు ప్రేమను వీడ్కోలీయ నటనుండి వెడలి సమీపమునం గల తనపరివారముం గలిసి ముదమున వారితో దనపురమునకుం బయనమాయెను. పయనించిపోయిన యారాకుమారుఁడు పరివారముతోఁ బోయి మఱల దేవీవనమును జేరెను. ఆనాఁడు చైత్రశుద్ధనవమి. రాకుమారుఁడప్పుడ తానెక్కిని హయరాజముం దిగి పాదచారియైపోయి రేణుకాదేవిం దర్శించి యర్చించెను. పాలునేయి నివేదించెను. రకరకముల పిండివంటలు జాజికాయ జాపత్రి యేలకులు కుంకుమ పూవు పచ్చకప్పురము, మొదలగు పరిమెళద్రవ్యములు వైచిద్రాక్ష కిస్‌మిస్ జీడిపప్పు, మొదలగునవి

వేసిన పరమాన్నము భాండములకొలఁదిగ వండించి దేవికి నివేదించెను. భక్తి తన్మయతఁ బ్రార్థనలు చేసెను. హృదయముతోడి వానిపూజలకుం, బ్రార్థనలకుం దేవిప్రసన్నచిత్తయై యనేక వరంబులొసంగెను. ఆదేవి పవిత్రుఁడును రాజునకిష్టుఁడును నగునొక పురుషునావేశించి రాజునకిట్లని వచించెను. ఓ రాజా! దత్తచిత్తుఁడవై యాలింపుము. భావిని నీవును మహారాజవుకాగలవు నీరాజ్యమకంటకమై భాసిల్లఁగలదు. నీపేరున వెలసిన పురమె నీకురాజధానియై విరాజిల్లును. ఈ నాసమీపముననే నీరాజ్యము విస్తరిల్లంగలదు. నీవును జిరకాలము ప్రజారంజకుఁడవుగ రాజ్యపాలనముం బొనరింపఁగలవు. ఓయనఘా! నీయెడ దేవదేవునకుఁ బరమాత్మునకు శ్రీనివాసునకును బరిపూర్ణానుగ్రహము కలుగును. అనుచువరదానము లొసంగి యాదేవియామనుజుని వీడెను. వాఁడును బ్రకృతస్థుడై సచైతన్యుఁడాయెను.

కతిపయ దినములు కడచనిన పిమ్మట రాజుమిత్ర వర్ముండు నిజకుమారు నాకాశరాజును నాతనిగురు విప్రపూజాసక్తి ప్రజానురక్తి, దేవునందలి భక్తి, ధర్మాభినక్తిం గాంచి, శౌర్యసాహస పరాక్రమవంతునిగ, వీర్యవంతునిగ, సకలసద్గుణసౌశీలునిగఁ దలంచి, మంత్రుల నాలోచించి, ప్రజానుమతిం గ్రహించి, రాజుగ విధివిధానమునఁ బట్టాభిషేక మొనరించి తాను వానప్రస్థుఁడై నిజకాంతతోఁ గాంతారమునకుం బోయెను. తొండ మానుఁడును నన్నకన్నివిధములఁ జేదోడువాదోడై మెలగుచుండెను. వారితనువులు వేరైనను మనసులోకటిగ ప్రజాపాలనము సాగించుచుండఁ బ్రజలన్ని విధముల సౌఖ్యానందముల నోలలాడుచుండిరి. ఆపై వియన్మహారాజునకుఁ బద్మావతి కుమార్తెగప్రాప్తంబయి శ్రీనివానునకు బత్నియై విరాజిల్లుట, కుమారుడు వసుదానుడు సకలసంపన్నుం గల్గియుంట, ఆమోదరాజు శ్రీనివాసుంగాంచుచు, బరమాత్మం గలియుట మీరువిన్నదే కదా. ఆమోద శ్రీనివాసుననుగ్రహముననె వసుదాన, తొండమానులా రాజ్యమును విభజించుకొని యెవరిరాజ్యమును వారు ప్రజానురంజకముగఁ బరిపాలించి తనియుచుఁ ప్రజలఁదనియించుచుండిరి. స్వనిర్మిత స్వనామరంజిత తొండమానురాజ్యమునకు రాజధానియై విరాజిల్లెను.

సమాధిసాధన - అష్టాంగయోగ నిరూపణము

ఒక పరితొండమాన నృపాలుడు శుకమునివరుం జేరి యాసక్తిమీఱ గురువరా! సమాధిసాధనయు, అష్టాంగ నిరూపణమును, ఆత్మసంయమయోగమును విశదముగ నాకు ననుగ్రహించి వచింపరేయనెను. అంతనామునివరుండిట్లని చెప్పందొడంగెను. వేద ధర్మజ్ఞుల శ్రేష్ఠుఁడును, బుద్ధిమంతుఁడును వగు నెవ్వఁడు యోగారంభము నొనర్చి

యమనియమములు పూని పలువిధములగు నాసనంబులయుక్తాసనంబున నుపవిష్ఠుడై దృఢమతిఁ బ్రాణాయామ, ప్రత్యాహారములను ధారణమును సాధించునో మనసము పానర్చునో యాతఁడే సమాధిసాధన నొనరించి పొందఁగలఁడు. యమనియమములు మొదలుగ ధ్యానధారణముల వరకుఁగలుగు, నవియన్నియు నమాధిసిద్ధికిఁ గారణంబులగును. సాంగమగు సమాధియే యష్టాంగయోగమనంబడును. ప్రతిదిన మీయష్టాంగయోగమును నింతింతగ నియమపూర్వకముగ నభ్యసించి సాధించి నిశ్చయనియమమునఁ గొనసాగింపవలెను.

నిషిద్ధాచారములకు దూరుఁడై, నిషిద్ధకర్మలను వీడుటయె యమమనంబడును. సత్యము, దయ క్షమ ధృతి, మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అస్తేయము, అహింస, శౌచమునను నీదశవిధ సాధనాంగములతో శరీరమును నదుపున నుంచుచు హింసాదులకు దూరమగు యోగమెయమము. స్వాధ్యాయము, నియమము తోడితపము, సంతోషము, ఆస్తికత్వము, దానము, భగవదర్చన వేదాంత శ్రవణము, లజ్జామతి, జపము, వ్రతము నను దశవిధాంగములతోడి యోగమే నియమము. యోగాభ్యాసమున, జపతపములఁ గూర్చుండువిధి, స్వస్తికాది భేదముల నొప్పునది యాసనము పూరకకుంభక రేచకములను మూఁడు భాగముల నొప్పు, ప్రాణోపాన వ్యానోదాన సమానములను పంచప్రాణముల నదుపుననుంచు యోగాంగము ప్రాణాయామము. ఇందు పూరకమన నియమమున శ్వాసను నెమ్మదిగ లోనికిం దీసికొనుటయ. కుంభకమనలోనికిం దీసికొనిన ప్రాణవాయువునట్టె హృదయమునఁ బట్టియుంచుటయె. రేచకమన కుంభకమున నున్నయూపిరిని నియమమున నెమ్మదిగ వెలికి విడుచుటయ. దీనిచేఁ బ్రాణములను స్వాధీనమున నుంచికొనుటయగును. ప్రాణాయామముచే మనసు సుస్థిరమై యేకాగ్రత నందఁగలదు. విషయముల నుండి యింద్రియములను మనసును నుపసంహరించుటయె ప్రత్యాహారమునాబడును. మనసును సుస్థిరముగ నాత్మయందుఁ బరమాత్మయందు నిలిపియుంచుటయఁ ధారణయననొప్పును. తైలధారయట్లు అవిచ్ఛిన్నముగ జ్ఞానధారను భావనయందుంచుటయె, యవిచ్ఛిన్న భగవద్భావనయె ధ్యానమనంబరగును. భగవంతునేవేళఁ జింతనచేయుటయ మననము అనబడును. ఈయోగాభ్యాసకాలమందు జ్ఞాతయు, జ్ఞేయమును, జ్ఞానము ననునవి విభిన్నముగఁ దోచుచుండును. పరిపక్వదశను నెప్పుడీ జ్ఞాతజ్ఞేయ జ్ఞానముల భేదమే తొలఁగిపోవునో పరమానంద జనకము, పరానందము, చైతన్యస్వరూపమునగు పరమాత్మయందు మనసుపూర్తిగ సంద్రమున జలబిందువట్లు లీనమైపోవునో యప్పుడ అదియె మహాయోగ సమాధియన నొప్పును. ఇట్లు బుద్ధిమంతుఁడు పంచకాల పరాయణుడై యభ్యాసముం జేయుచు నాయాకాలానుకూల కర్తవ్యకార్యముల యోగబుద్ధిఫలాపేక్షను మాని దైవార్పణముగ సమాచరింపవలెను. బుద్ధిమంతుఁడగు వాఁడు

ప్రతిదినము సాయంకాలమునఁ కంటకకీటాదిబాధ లేమియులేని యేకాంతస్థలమున మృదులాసనమున మిగులనెత్తును. బల్లమును గాని తలమున చేలాజిన కుశోత్తరంబగు మృదులాసనమున సుఖాసీనుఁడై తలయు యెడయు శరీరమును దిన్నగ, సమముగ నుంచి నాసికాగ్రమును స్థిరముగఁజూచుచు ఏకాగ్రచిత్తమున, స్వస్తికాద్యాసనముల, తనకనుకూలమగు నాసనమున, గూర్చుండి ఇడానాడిచే మెలమెల్లన వాయువును శ్వాసను లోనికిం దీసికొని లోనమృదువుగఁ గుంభించి సుషుమ్నానాడియందు నిదురించి గుప్తముగనున్న కుండలిని నుద్బోధింపవలయును. ఇట్లు ప్రతిదినమాచరించు యోగిశరీరమును వీడవలయునను కోర్కియుదయించినపుడు నేకైకదేవు శ్రీ వేంకటాద్రీశు శ్రీనివాసు నెడందందలంచుచు ఓమ్ అను ప్రణవమునుచ్చరింపవలెను. ఓంకార నాదమొనర్చుచు బ్రహ్మరంధ్రమునుండి బయల్వెడలి యాత్మస్వరూపుఁడక్షరుఁడు అర్చిరాదిక మార్గమునఁ బరమపదమును బొంది పరాత్పరు శ్రీవేంకటేశదేవుని సాయుజ్యలాభమొంది చిరకాలమనుపమానంద భోగియై సుఖించును. శ్రీవేంకట శైలాధీశు కైంకర్యమున బుద్ధిదృఢముగ గలిగియున్న యెడఁద నద్గురు నుపదేశమునఁ బూర్వోక్తవిధమున సుస్థిరమగు యోగమును బొందవలెను. ఇడానాడిచే వాయువు నాకర్షించి సుషుమ్నానాడియందుఁ బ్రవేశపెట్టవలెను. పిదప నావాయువును జఠరాగ్ని జ్వాలతోఁజేర్చి రెంటిని హృదయాబ్జమునఁ జేర్పవలెను. అట హృదయాబ్జమున నున్న శంఖచక్రగదాధరు కేశవునిదెలియవలెను. ఆపై నాజ్ఞాస్థానమును బరిక్రమింపఁజేసి యాయోగితెలివితో భూమధ్యమున, ప్రవేశపెట్టవలెను. అట సహస్రదళ పద్మమధ్యమున నలరారు చంద్ర మండలమున నీవారధాన్యాగ్రమట్లు సూక్ష్మాకారయుక్తి దేవాదిదేవుని నమృత స్వరూపుని భగవంతుని లక్ష్మీపతిని దర్శింపఁదగును.

ఆవరుని సంకల్పముచే నాచంద్రమండలమునుండి స్రవించుచున్న యమృతబిందువుచే దేహములోన, బయటను నంతట వ్యాప్తమై యున్నదని తలంచి సుషుమ్నామార్గము నుండి ప్రాణవాయువులను నెమ్మది నెమ్మదిగా దిగువకు దింపుచుఁ గొనివచ్చి వానివాని స్థానములఁ బూర్వమట్ల సుస్థిరముగ నుంపవలెను.

ఇట్లు ప్రతిదినము సంధ్యలను నర్ధరాత్రమునను నాచరింపవలెను. శరీరమునకుఁ బైనద్వాదశాంగుళ ప్రమాణమున వ్యాప్తమై యుండువాయువును జేతిపాయములేకయే యాత్మయందున సమముగనో కొద్దితక్కువగనో వట్టియుంపవలెను. అట్టి యోగాభ్యాసముచే మానవుఁడు వజ్రకాయుఁడగును. మఱియుం గాలమృత్యువుం గూడనిర్జించి యాచంద్రతారకముగ జీవించియుండును. దీనిచే నింద్రియములను వశమున నుంచికొని మనసు నేకాగ్రముగ నొనర్పవీలగును.

ఆత్మసంయమయోగము

కర్మయోగ జ్ఞానయోగములు రెండును అవినాభావసంబంధము కలవి. యోగయుక్తత కర్మలు బాగుగ నాచరించిననే జ్ఞానమొదవును. జ్ఞానము సాయముననే కర్మయోగము సఫలమగును. కావుననే యారెంటికిని సహాయభూతముగ నీయాత్మ సంయమయోగము ధ్యానయోగము భగవంతునిచే నొసంగఁబడినది. కర్తవ్యకర్మలు వీడికాషాయములు కట్టి సోమరియై దేశదిమ్మరియగు వాడుకాడు సన్యాసి. తాను కర్మలను వీడియితరుల కర్మఫలితముం గుడుచువాడు యోగియుంగాడు సన్యాసియుంగాడు. చేయఁదగిన కర్తవ్యకర్మల ఫలాపేక్షమాని చేయువాడే, ఫలాపేక్షను విడుచువాఁడే సన్యాసి. సంకల్పాహంకారమును, ఫలమమకారమును మాని దైవార్పితముగ కర్తవ్యము సక్రమముగ నొనరించువాడేయోగి. కావుననే యోగియే సన్యాసియగును, సన్యాసియే యోగియగును. సన్యాసిని యోగిని మాటలచే గాదు ఆచరణచేఁ దెలియఁదగును. శుద్ధసంకల్పము పూని మలినసంకల్పములం దరిచేరనీయక నాశమొనర్చి క్రమమున నిస్సంకల్పుఁడైనపుడె యోగారూఢుడు కాఁగలఁడు. ఇంద్రియములను,నింద్రియార్థములను వశమున నుంచికొన్ననే మనసు సుస్థిరమగును. సుస్థిరమనసు కలిగిననే, ఆత్మసంస్థ మొనర్చికొన్ననే ధ్యానయోగమున, జ్ఞానమున సుస్థిరతగలుగును. అట్టివాఁడే యోగారూఢుండన నొప్పును. గురువులైనను, మఱేపెద్దలైనను దారిచూపుదురే కానితన్ను తానే యుద్ధరించికొనవలెను. అధోగతిని పొందకుండవలెను. విషయములందరిమి, యింద్రియముల వశమున నుంచికొన్న మనసే తనకు మిత్రమై యుద్ధరించును. విషయేంద్రియములకు వశమగు చంచలమనస్సే తనకు శత్రువు, తన్మునధోగతికిం దోయును. శీతోష్ణములు, సుఖదుఃఖములు, మానావమానము లాదిగ ద్వంద్వముల కతీతుఁడై, ప్రశాంతుఁడై, పరమాత్మయందు నేకాగ్రముగ మనసును జేర్చిననాడే, వాఁడేశాంతిని బొందఁగలుగును. నిర్మలాంతఃకరణముననే, శుద్ధప్రశాంత హృదయముననే భగవంతుఁడు, పరమాత్మ నెలకొని సాక్షాత్కరించును. తాను బ్రహ్మచారియైనను, గృహస్థినను, వానప్రస్థుఁడైనను, ఏజాతివాఁడైన నేకులమువాఁడైన పురుషుఁడైనను, స్త్రీయైనను బ్రహ్మచర్యమును జక్కఁగ గాపాడుకొనవలెను. బ్రహ్మచర్యము వలన సాధకునకు శారీరకముగ, మానసికముగ నపరిమితమగు శక్తిసామర్థ్యములొదవును. మోక్షసిద్ధిని పరమాత్మను బొందఁగోరువాఁడాత్మ సంయమమున మనోనిగ్రహమున నిరంతరాభ్యాసము నొందియుండవలయును. అప్పుడే యాతనికి విజయమై పరమాత్మ సన్నిధానముచేకూరును. యోగిమితాహార విహారములు కలిగియుండవలెను. మితిమీరిన తిండియు, నిద్రయు నేమియుం దినక, నిద్రింపక యుంటయుందగదు. అన్నికార్యముల సముచిత మిత వర్తనమె మేలిచ్చును. దుఃఖముం

దొలఁగించును. అట్లన్నికార్యములను మితవర్తనుఁడై భగవంతు నెదఁజేర్చినవాఁడే దైవచింతన నొందును. దైవచింతనచే నెల్లదుఃఖములు తొలఁగును. పరమయోగి పరమాత్మానుభవమందిన, ఆత్మసందర్శనమందిన, ఆత్మైక్యమందిన పరమశాంతి నందును, ఆత్మానందమునన్నవాఁడై యింద్రియాగోచరము, నవ్యయానంతమునగు సుఖమునొందును. ఎట్టిదుఃఖమును నాతని చలింపఁజేయఁజాలదు. ఆత్మ, పరమాత్మ తనయందే కలఁదు. వానికై యెక్కడికో పోనక్కరలేదు. కాని అది పరమాత్మ పరిశుద్ధాత్మచేతనే, పరిశుద్ధమగు మనసుచేతనే ప్రాప్తమగును.

బ్రహ్మోద్దీపిత దీపారాధనలు - బ్రహ్మోత్సవములు

ఆ వెనుక పితామహుండు లోకాభ్యుదయము, మంగళమ్ము మదినెంచి జగద్ధిత కారియై యప్పుడరెండు దివ్యజ్యోతుల వెలిగించెను. జగదానందు గోవిందుం గనుంగొని యంజలించి యిట్లనియెను. తండ్రీ నాప్రార్థన మంగీకరింపుము. నాకీవరము నొసంగుము. కలియుగాంతము దనుక నీదీపద్వయము వెలుఁగునిచ్చుచుండుగాత. అంతదనుక నీదివ్య విమానమున్నతమై నిలిచియుండుంగాక. అంతవరకు నిట నీయవతారంబు విరాజిల్లు గావుత. ప్రజాహితమునకై నాకీవరముం దయచేయుండనెను. దానికాజగత్పతియు నట్లనెయగుగాతమని యావిధాతంగని యిట్లనియెను. ఓ పితామహా! నీజనహితైషితకు మనమునానెంతయు ముదమాయెను. అదియటుండ నిత్యోత్సవముల జనములు పాల్గొని పవిత్రులై పావనజీవితములకుం గడంగుటకు నుచితవిధానము నొనర్పుము. అనవిని విధాతజనకుని కడ ననుమతింగొని పోయి హర్షోత్ఫుల్లమానసుఁడై ధ్వజారోహణమాదిగ రథారోహణముతో నూరేగింపు టుత్సవముంజరిపింపను వేదవేదాంతపారగులచే సమంత్రకముగ విధ్యుక్త విధానమున నైవేద్యాదికముల మువ్వేళల భయభక్తులతో, శ్రద్ధాభక్తులతో నివేదనలు జరిపింపవనెంచెను. అప్పుడె తొండమానురావించి యానరపాలునితో నిట్లనియెను. ఓరాజవరా ! రమాపతికినై యూరేగింపు టుత్సవములకు విచిత్రవాహనములను దారునిర్మితములను పొనరింపంజేయుము. ఇందునీకు విశ్వకర్మయుఁ దోడుపడును. అనుచున్నంతన విశ్వకర్మయటకు వచ్చెను. వాని నారాజునకుం జూపి ప్రవ్వీనిచేఁ బనిగొనుమని యప్పగించెను. ఆవిశ్వకర్మయు నుత్సాహమున శ్రద్ధాసక్తులతో రాజానియోగించినటులనె చిత్రవిచిత్రములగు రథాదిక వాహనములను, ఛత్రచామరాదికములను, పలువిధములగు వానినిర్మించి యిచ్చెను. వానింగాంచి రాజెంతయుఁ బ్రసన్నుండై బమ్మకు వానినెల్లంజూపి తనివింగూర్చెను.

ఉత్సవోచిత కార్యంబులన్నియుఁ దొందర తొందరగనే బాగుగ నెఱవేర్పంబడెను. అంతటేఁడు నలువయనుమతిం గొని;యపుడె దేవునుత్సవమునం బాల్గొనరండని వేగరులగు దూతలనెల్లయెడలకు దేశాధీశులకు, నంగవంగ కళింగ కాశ్మీరకుకుర కేరళ కాశీ కాంభోజాది దేశాధీశులకు పాండ్యపాగండ సింధుబర్బర చేదిజాంగల విరాటాధీశులకు, మత్స్యమాగధాదిదేశాధిపులకు సకుటుంబులుగ, సపరివారులుగ రానాహ్వానములంపెను. వారును దేవునుత్సవమునం బాల్గొనికనులారం గాంచఁగలుగుదుమను నుత్సాహమున రథగజాశ్వములపై శిబికాందోళికలపైఁ గాల్నడకల దూరభారములు తలంపక, వెఱపందక, వెనుదీయక యుత్సాహమున హుటాహుటినుఱుకు పరుగుల వచ్చుచుండిరి. ఎల్లెడలనుండియుఁ బ్రజలను బిన్నలు పెద్దలు స్త్రీలు పురుషులు నెల్లరాయుత్సవములం బాల్గొనవచ్చుచుండిరి. మార్గమునఁ దోడిప్రయాణీకులకు నన్నపానములిచ్చువారు, గొడుగునీడలు కూర్చువారు, వ్యజనంబులు వీచువారు, తమచెంతన వాహనములపై నెక్కించుకొనువారు, బడలికలు వాయ సేవలు సేయువారు, పటకుటీరములు నిల్పిచల్లని నీడలనిచ్చువారునై యాప్రజలందుననే పరమేశుంగాంచుచు మానవసేవనే మాధవసేవగ నెఱుంగుచుఁదనియుచుండిరి. భక్తితన్మయులై, వస్త్రాభరణంబులు శారీరికసేవలు, సర్వము శ్రీవేంకటేశ్వర చరణారవిందార్పణంబుగ నర్థిజనుల కర్థినొసంగితనివిం జెందుచుండిరి. ఇట్లు కతిపయదినముల కెల్లవారునట వేంకటగిరిం జేరి దేవాయతనముం దరిసిరి. ఉత్సవములును మొదలాయెను. మేముమేమని వారెల్లరందుత్సాహమునఁ జేరుచుఁ దమభాగ్యమునకెంతయు నానందించుచుండిరి. ఆతరినెయెల్ల యెడల నుండియు ఋషులు, మునులు, యోగిజనమ్ములు, నెల్లతాపసులు నటకువచ్చిచేరిరి. సూర్యుఁడు కన్యారాశిం జేరినతటి, కన్యామాసమున, ద్వితీయదివసమున జగత్పతి శ్రీనివాసుని ధ్వజారోహణ మొనర్పంబడెను. పిదప నంకురార్పణము కావింపంబడెను. వైఖానసాది మునితల్లజాలెల్లరిచే సమంత్రకముగ విధ్యుక్త విధానంబున దేవుని పూజలు బాగుగ జరిపింపఁబడెను.

అంతసుందరాందోళిక నందముగను,
బట్టితెచ్చి దేవునెదుటం బెట్టియట్టి ,
కొందరొదిగి ప్రక్కను నుండఁ గూర్మినజాఁడు
పలికెదేవుని గని యిదె పరమపురుష
యెక్కిపల్లకి కృపను నూరేగరమ్ము,
రమ్మురమ్మన్న వెన్నుండు బమ్మనుగని,
పలికెనట్టులె కానిమ్ము బమ్మఁ యనుచు,
అపుడు మినుముట్టెనుత్సవ మమందమగుచు.

మంగళవాద్యములు భూనభోంతరములన్నిండి బోరుకలంగెను. దేవదేవు దివ్యమంగళ విగ్రహముం గన్న ప్రజల యుత్సాహరవములు మిన్నుముట్టెను. అటనానాడందఱూ దేవునంద తన్మయతలీనమై పోయిరి. అటనద్భుత మొక్కటియతోచెను. అపుడాచదువుల వేలుపు నాల్గు మోములనాలుగు వేదములు వల్లనవేయుచు నాదేవు ప్రస్తుతులు సాగించెను. ఆ నాలుగువేదమంత్రముల సారమోయనఁగ నపుడు శ్రీనివాసమూర్తులు నాలుగు స్వయంభువులై తోచెను. ఆమంగళమూర్తులందు దొల్తటిది యుత్సవ శ్రీనివాసుఁడు, రెండవది యుగ్రశ్రీనివాసుఁడు, మూఁడవది సర్వాధిక శ్రీనివాసుఁడనం బరఁగు, నాల్గవది లేఖకశ్రీనివాసుఁడు. ఈనాలుగు మూర్తులకును మూలమూర్తి శ్రీనివాసుఁడు. ఇవియన్నియు నాదేవుని సంకల్ప సంజనితములు. భక్తులగు నాయాదేవతల, మానవుల మనోభావముల కనుకూలములుగ నామూర్తులొదవి, యుద్భాసితములాయెను. వానింగన్న తెలిదమ్మిగద్దియ వేలుపు నాల్గుమూర్తులఁదన నాలుగుమోముల నెంచియుంచి నుతించుచుండును. తొలిమూర్తినిడెందాననుంచి కనుంగొనుచు నామహోత్సవ సమయమున దృఢమతి ధ్యానింపసాగెను. ఇట్లాయుత్సవ కార్యమన్ని విధముల సర్వమంగళోత్సవ సంపన్నముగ సంసిద్ధినంది యలరారెను. అప్పుడా బ్రహ్మోత్సవ సమయమున నాప్రోడజన్నిగట్టు పర్యవేక్షణమున నింపగు వంటకములు పలువిధములు దేవునినైవేద్యమునకు సంసిద్ధమాయెను. గుడోదనము, తిలాన్నము, పరమాన్నము, ముద్గాన్నము, మాషాన్నము, దధ్యోదనము, చిత్రాన్నము, పప్పులతో, బూరెలు, గారెలు, నప్పములతో, జిలేబులు, రసగుల్లలు నప్పడములతో, వడియములు గుమగుమతావుల తోడి కూరలతో రసములతో దప్పళములతో, పులుసుచారులతో నోరూరించు వంటకములు సిద్ధముకాగా దేవునకు నివేదింపఁబడెను. ఆమీఁదట నెల్లరకుఁ దనివితీరఁగఁ దినిపింపఁబడెను. ఇట్లాయుత్సవములు పలుదినము లవిరళములుగ నవిచ్ఛిన్నముగ సాగెను.

శ్రీనివాసుని యాయుత్సవము ధ్వజారోహణ మాదిగఁ బరమోత్కృష్టముగఁ గొనసాగెను. ధ్వజారోహణమునకుం దొలిదినమున సాయంకాలమున ననంతుఁడు, గరుడుఁడు, బ్రహ్మాదిదేవతలు, వసుదానాది మహీపాలురు మహర్షులు నూరేగింపుగఁ బోయి, వల్మీకాదులుం బవిత్రమృత్తికంద్రవ్వి తీసికొని మత్తగజ మస్తకమున నునిచికొని మంగళవాద్యములతోఁ బ్రదక్షిణ మొనర్చుఁ గొనివచ్చి, హర్షపులకిత గాత్రులై యంకుర్పార్పణ మొనరించిరి. ఆ మరునాడుషఃకాలమున ధ్వజారోహణోత్సవమాయెను. ఉత్సవమాదిమండి యవభృతాంతము దనుక, పుష్పయాగాంతము దనుక, విధిచే విధ్యుక్త విధానమున, నవిరళోత్సాహమున నెఱవేర్పంబడెను. ఆ శ్రీనివాస దేవుని మహోత్సవము

నందు, ధ్వజారోహణ సమయమునఁ బ్రప్రథమమున మనుష్యాందోళిక యాదేవు వాహనమాయెను. రాత్రి రెండవయానముగా శేషవాహన మొనర్పంబడెను. అట్లే మఱునాఁడు తొలుదొల్తగా నాశేషాద్రివాసునకు శేషశయనునకుఁ దొలి వాహనము నాగ రాజాది శేషువుకాగా రాత్రివేళ రెండవదిగా హంస వహనమమరింపంబడెను. మూఁడవ దినముదయమునఁ దొలుతసింహవాహనమును, రాత్రిముత్తెముల మండప వాహనముఁ జేకూర్పఁబడెను. చతుర్థదివసమునఁ బ్రథమవాహనముగాఁ గల్పవృక్షమును, నారేయి రెండవదిగా సర్వభూపాల వాహనము సుసంపన్న మొనర్పంబడెను. ఐదవదినమునఁ బ్రొద్దుట నామోహన వేషధారికి నమృతదాతకు శ్రీహరికాందోళికయును సాయం సమయమున వేదవేద్యునకు ఖగేశ్వరవాహనము (గరుడవాహనము) సమకూర్పంబడెను. ఆమీద నారవదినమున నాసర్వారాధ్యునకు వరుసగా నంజనీపుత్రుఁడు హనుమంతుఁడును, మంగళగిరియును, యానములుకాగా మహిషీయుతునకు, నావసంతోత్సవ ప్రియునకు మూడవ వాహనముగా నారాత్రిని నైరావత గజమొప్పెను. వీడవదిన ముదయమునఁ దొలియానముగ భాస్కరమండలమును, రెండవదిగ సాయం సమయమున మంగళగిరియును నారాత్రి మూడవయానముగఁ జంద్రమండలమును నాయెను. పుష్పోద్యానవిహారి, పవిత్రవనితా మండలమధ్యవినోది, భక్తజనారాధితుఁడు, లక్ష్మీయుతుఁడు, పద్మావతీ మనోహరుఁడు శ్రీహరియై యెనిమిదవ దినమున వివిధాలంకార సంశోభితము నానావిధమాలాలంకృతమునగు నున్నత రథారూఢుఁడుగాఁ జేయఁబడెను. ఆనాటిరాతిరిని ధైత్యారాతి సుందరోన్నతోచ్చైశ్రవాశ్వమునధిరోహించెను. కడపటిఁ దొమ్మిదవ దినమున నామంగళమూర్తికి మంగళకరునకుఁ దొలివాహనము, తొలిప్రొద్దున నాందోళిక కాగా నాటిరేయి మంగళహారిద్ర పింగళచూర్ణములతో మంగళాభిషిక్తుండును నవభృతస్నాతుఁడునగు నాసర్వానందప్రదునకు సర్వాత్మునకు వేంకటనగాధినాథునకు మంగళగిరియె యుత్తుంగవాహనమై యధిరోహితమాయెను. హారిద్రమంగళ చూర్ణాభి షిక్తుఁడైన యాదేవుఁడు మంగళగిరి వాహనారూఢుఁడై మహాజ్ఞనములు తన్నుజేరికొలిచి రాగా వైదికమంత్రములు గానముపానర్చ ద్విజసత్తములు తన్నుచుట్టి స్తుతు లొనరించుచుండ నాచైత్యప్రదక్షిణం బొనరించిపోయి యాదేవదేవుఁడు పురుషోత్తముఁడు. శ్రవణానక్షత్రమున స్వామిపుష్కరిణిని దిగి పవిత్రావభృత స్నానమొనరించి, వాహనా రూఢుఁడై పురమేగెను. ఆమీద ధ్వజారోహణోత్సవ మతివైభవముగ సుసంపన్నమాయెను. మఱునాడు పుష్పయాగము మహోత్సవము మహావైభవముగ సమాచరితమాయెను.

తదనంతరమున దేశాంతరముల నుండి యరుదెంచిన యెల్లజనులకును, దగురీతి సపర్యలు చేయఁబడెను. వారు సంతుష్టులుగ నొనరింపంబడిరి. పిమ్మట

నామహోత్సవమును గనులవిందుగ డెందముల కానందముగఁ గనుంగొని యందుం బాల్గొనిన దేవతలెల్లరును దమతమతావులకుం బోయిరి. జనమ్ములును, జనపతులును, మనములును, తనువులును నుత్సాహోత్ఫుల్లములు కాగా నానినోదములె చెప్పికొనుచుఁ దమతమ నెలవులకుం జనిరి. వేంకట నగాధిపునకుం, తండ్రికిన్నెఱగి దృహిణుఁడును దనసత్యలోకమునకుం జనెను. ఉత్సవమంతయు నెఱవేర్చి తొండమాన భూపాలుఁడును సతీపుత్రాదులతో, సోదరపుత్రుడు వసుదానునితోఁబోయి వైకుంఠుందర్శించి నమస్కృతు లొనరించి యనుమతులంగొని స్వపురమునకుం జేరెను. అటఁ దననగరమున నాదేవుని సంస్థాపించి దినదినము భక్తియుక్తిని బూజలఁదనియించుచు సత్యమార్గానువర్తియై, ధర్మమే యవలంబముగ,ఁ బ్రజానురంజకముగ, గోబ్రాహ్మణహితమ్ముగ, నతిథ్యభ్యాగత జనానుమోదమ్ముగ, నింద్రియముల వశమందుంచికొని, క్రోధముం జంపి శాంతమూర్తియై పరిపాలనం బొనరించుచుండెను. అప్పుడప్పుడు తానుగవచ్చి యాశ్రీనివాసదేవుని దర్శించి యర్చించి తనియించి తనిసిపోవుచుండెను. సత్యప్రభువన ప్రజారంజకుండన నావిభుడు పేరంది వెలసెను.

శ్రీ వేంకటేశ్వరుని పరాత్పర భావనిరూపణము

సూతమునివరుండు శౌనకాదులతో నిట్లనియెను. ఓ దపోధనులారా! విష్ణుస్వరూపు శ్రీ వేంకటేశ్వర దేవుని మాహాత్మ్యరహస్యమును నేఁజెప్పుదానిని మనసుంచి యాలింపుడు. ఈ భూమండలమునంగల ఎల్ల పవిత్రతీర్థములయు, పావనక్షేత్రములయు, పుణ్యవనపర్వతములయు, చరితలనెల్ల బాగుగఁ దొలుతనుండియు నెన్నియో వినియున్నారు. ఎల్లపురాణముల సారమును, దివ్యమును, వైకుంఠపదమును సాయుజ్యము నొసంగుదానిని, దయామయుఁడగు, ప్రసన్నుండగు నావ్యాసమహర్షిఁ బరిప్రశ్నముల విన్నవాఁడను. అయ్యది పార్వతీపరమేశ్వరుల, సముచిత సంభాషణముల; బ్రీతుండగు శంకరభగవానుఁడు, ఉమారమణికిం జెప్పినది. ప్రత్యక్షముక్తిదాయకము, వేదాంతసార సంగ్రహము పరమానంద ప్రాప్తికరము. అద్ది సిద్ధముని సురవరులకును, యోగిజనులకును, దుర్లభమును దుర్గాప్యమును, మంత్రముల నెల్ల నుత్తమ మాదివ్యక్షేత్ర మాహాత్మ్యము. ఎల్లపర్వతముల పవిత్రతయుం బుడికిపుచ్చుకొని, తనలోనిమిడ్చికొన్న శ్రీవేంకట పర్వతము యొక్కయు, అందలి తీర్థరాజములయు, శ్రీ వేంకటేశ్వర దేవునియు మాహాత్మ్య ము నింతయంతయనియు నిట్టిదట్టిదనియుఁ జెప్పనేరికివశము? గురునను గ్రహమున విన్నదాని నాతెలిసినంత చెప్పెద. నాలింపుఁడు. ఎట్టి చికిత్సకులకును గుదర నిరోగముల గుందురోగులు గ్రహబాధలు పొందువారును, వికలాంగులును,

దుష్కర్మఫలప్రాప్త దుఃఖార్తులగువారును, బధిరాంధమూఢమతులు నగువారును, ప్రాయశ్చిత్తములకుం గూడదూరులగు పాపులును, మానసిక దుఃఖార్తులగువారు నాదిగ గలవారలా వేంకటనగపమున కరిగి యాతీర్థరాజముల మున్గియాదేవునర్చించి తనువులు మనసులు పవిత్రములు కాగా దుఃఖములు బాధలుపాయుదురు. ఆదేవు సుదర్శనచక్రమున నసురగణములట్ల పాపదుఃఖభారములు నశింప సుఖానంద భరితు లగుదురు. ప్రత్యేకించి యీ కలియుగమునఁ బాపరోగ పీడితుల కాదక్షిణాపథస్థిత వేంకటనగంబునకుం బోయి కలికష్టనివారకుఁ, గరుణారస విస్తారకుభక్తజనార్తి విదూరకు, సమస్తాఘవినాశకు, శ్రీవేంకటనాయకుం బవిత్ర సుస్థిర భక్తింగొల్చి తరింపందగును. ఈ జనములనెల్లం గరుణ రక్షింప నావేంకటనగాధి నాథుఁడు శ్రీమన్నారయణుఁడాది విష్ణువు, శ్రీనివాసుఁడు కాకవేరొండు దైవంబులేడు. ఆదివ్యక్షేత్రముం గాంచిన మటియొక క్షేత్రము చూడవలసినదిలేదు. ఆ వేంకటాద్రిని దర్శింప మటివేరునగముఁ జూడనేల? అందలి తీర్థముల మునిగిన వేరొండు తీర్థములకుం బోవఁబనియెలేదు. అటఁజేరి తపమొనరింప మటివేరు నెడలకుం జనఁబనియెలేదు. ఆదేవుమంత్రమె మంత్రము. దానింబొందిన మటిపొందవలసిన మంత్రములేదు. ఆదేవునెడ భక్తియనుపమావ్యయభక్తి భుక్తి ముక్తి ప్రదాయిని. గతియాతఁడే వేరుగతియెలేదు. ఆదేవుం దెల్పునదియే జ్ఞానము. ఎఱుకమన్యంబులేదు. అదే దేవునెఱుకయే, భక్తియే యానందదాయకము. అద్దికన మటియన్యమింకనుఁ బనియెలేదు. అనుపమానంతావ్యయ లాభంబదియు. అద్ది బ్రహ్మానందమవ్యక్తము. అద్దెప్రియధామ మద్దియేముక్తిధామము. అద్దియు సమాధి, దానఫలము. సర్వసిద్ధిదంబు సచ్చిదానందంబు. యోగమదియెయన్యమొందలేదు. సాక్షాదానంద రసప్లావితము, సర్వేంద్రియ మనోహారము, కాలభయాపహంబు, సంపూర్ణము నావేంకటేశ్వర దర్శనము, సర్వకామదము. ఆతఁడె విష్ణువు, నారాయణుఁడు, రమేశుఁడు, త్రిమూర్త్యాత్మకుడు. తద్దర్శన లాభమెసర్వమును. అంతకుమించి మటికోరదగినది, పొందఁదగినదిలేదు. వేదాంతములకు మించి శాస్త్రములేదు. వేంకటేశుఁడు కాకదేవుఁడులేడు. వైకుంఠమున కంటెధామము లేదు. వేంకటగిరి కంటె మటిగిరిలేదు, సంకటహారము లేదు. ఇద్దియే నిజము నిజము. ఈ బ్రహ్మాండములందెల్ల వేంకటేశుండు దేవుండు. మటియొక్కరుఁడు లేఁడు. కలుగఁబోడు. ఈయాదియె వేదాంత నిర్ణయము. ఓమునివరులారా! ఇట్టి యీదివ్య జ్ఞానముం గూర్చిన మాహాత్మ్యముం దెలిపిన, గౌరీకాలకంధరుల యెడందలం బుట్టి వెడలిన యాసంవాదమును దాని సిద్ధాంతమును జెప్పుచున్నాఁడను మీరు మనసుంచి యాలింపుఁడు.

షష్ఠాధ్యాయము

పార్వతీ పరమేశుల పావనసంభాషణ

తొల్లి యొకప్పుడవ్యయానంత శిఖరముల నొప్పి నిర్మలోజ్వల కాంతులఁ బ్రకాశించుకైలాసశిఖరిని జ్ఞాన రసప్లావిత నిర్మల చిత్తుఁడు, యోగిజనసంసేవితుఁడు నగు యొగేశ్వరేశ్వరుఁడు మహేశ్వరుఁడు రత్నరంజిత సువర్ణ సింహాసనమున నుపవిష్టుఁడై యుండెను. ఆదేవుని దరిసి కాత్యాయని యిట్టులడిగెను. ఓదేవదేవా! త్రినయనా! ముల్లోకావృతాంధకారమును నాశమొనరించు నో సర్వజ్ఞా! నీయంతఃకరుణము పరమానంద రహస్యానుభవము మాయెడందను నాయెడఁ బరిపూర్ణానంద కృపాదృష్టి యొప్పియున్నది. నాయడిగెడి దీనిం జెప్పంగోరెదను. ఓశంకరా! భక్తవశంకరా! ముక్తిక్షేత్రమునఁ గర్మబంధముల నుండి విముక్తులైన సిద్ధులకు నెచ్చట నిత్యానందరస ప్రపూర్ణాబ్ధి సంలబ్ధియో, ఎచ్చట మాధ్యానవైభవానందము నిల్చియున్నదో, ఈదివ్యరహస్య మెందు నిక్షిప్తమో, యాగుప్తధామమును దెలియంజెప్పుదురే? అన విని చంద్రశేఖరుఁడా సర్వమంగళం గాంచి యిట్లనియెను.కాత్యాయనీ సర్వమంగళా! బాగుబాగు భక్తజనముల మేలుకోరి నీవెంతయు నొప్పుగఁ బలికితివి. నాకెంతయుం బ్రియమైన యీరహస్యమును నీకుంజెప్పెదను వినుము. ఈ భూమండలమున భారత భూమిని దక్షిణాపథమున తెలుగునాటను వేంకటాచలమొప్పును. అందున సర్వలోకపావనము, పరమాద్భుతము, స్వామి పుష్కరిణీతీర్థము, ప్రాణులకు నెల్ల దర్శనమాత్రమున భక్తిజ్ఞాన సుఖప్రదమై యొప్పుచుండును. పుట్టువులందెల్ల మూటకట్టికొనిన పాపమ్ము లెల్ల దానిందర్శించినంతనె పటాపంచలైపోవును. మఱియా పాపముల పొంతకుం బోవకుండుట వారిముఖ్య విధి. అప్పుడె జ్ఞానముం బొంది సంసార బంధనముల నుండి విముక్తిం బొంది తరింతురు. ఓ యీశ్వరీ! ఆవేంకటనగ దర్శనము యొక్కయు, ఆ తీర్థముల స్నానపాన స్పర్శనముల యొక్కయు మాహాత్మ్యమునేమని చెప్పునది. ఆ తీర్థమాహాత్మ్యమును వర్ణింపఁగల్గిన వారెవ్వరు? అద్దిలోక దుర్లభము. నాచేతను బ్రహ్మాదుల చేతను నదికాఁజాలదన, సిద్ధముని యోగులును దాని వర్ణింపఁజాలరన సామాన్యమానవుల వేరెచెప్పనేల? ఎల్లజగములఁ గల్గు పుణ్యతీర్థముల పవిత్రత యంతయుఁ దమలో నిమిడ్చికొనిన పెక్కులు దివ్యతీర్థముల నొప్పి, చిత్రాతి చిత్ర విచిత్రానందము నొసంగునదై ముక్తిదాయకమై శ్రీ వేంకటేశ్వర పవిత్ర నిలయమునకు నలువైపుల మూడు మూడుయోజనముల దనుక విస్తరించి యున్నదా. పవిత్రభూమిధరము ఆపవిత్ర భూమిని వసించు ప్రాణులు మానవులుధన్యులు, ధన్యజీవులు. వారిదే భాగ్యము. ఆసచ్చిదానందుని దర్శనమానందదాయకము, దినదినము

వారికె యది సంప్రాప్తము. ఎంతభాగ్యము? ఆ వేంకటేశ్వర మండలమునందురించుటయు నొకతపస్సే యగుమ. అందుండు వారిజన్మము సఫలము. ఓభవానీ! మేమును నెల్లకాలము నచటనెయుండ వాంఛింతుము; ప్రార్థింతుము. అగునగు భక్తితో మనసును బ్రసన్నము నొనర్చికొనవలెను. తరువాత నాస్వామికిం భీతికారకములగు వ్రతాదులు నియమములు సమాచరింపవలెను. అన్నదానము, మహాపూజ, వైభవాచరితోత్సవములు మున్నగు స్వామి కైంకర్యములు ననంతపుణ్యము నొసంగునవియ. ఇచట సమాచరితస్వర్ణాన్నాది దానములు, పిత్ర్యశ్రార్థములు నాదిగ నిచట జేయఁబడిన యేసత్కర్మలుగాని యనంత పుణ్యఫలము నొసంగును. అట్లేయచట నాచరించిన దుష్కర్మలకును, నవ్యయానంత పాపములు దుష్పలితములు దవులును ఆపాపులకు నిష్కృతియే లేదు. ఘోరనరకయాతనలే యిహమునఁ బరమున వారికిఫలము. ఇచటనెవ్వడు నెవ్వఁడు నేపాపము పొంతకుం బోరాదు. అట్టిపాపచింతయు మనమునం జేర్పరాదు. జ్ఞానులు, నజ్ఞానులు నెవ్వరుగాని భక్తియుక్తులై యిటఁగర్మలు పవిత్రమనంబునఁ జేయవలసినదని నేప్రోత్సహించుచున్నాను. ఇటభక్తిశ్రద్ధల సమాచరించినఁ గర్మబంధముండదు. ముక్తిప్రద క్షేత్రములందెల్ల నిది తొలుతొల్తనెన్నఁదగినది. ఇట నీ శ్రీశైలాగ్రమున సాయుజ్యముక్తి సమ్మోదప్రాప్తియగును. అన్యములగు నెడల నట్టి మాహద్భాగ్య మొదవుటరిది. ఇట నాదేవునితోఁ జేరి యుత్తమానంద పదవీ భోగసంపల్లాభమగును. ఓ ప్రాణప్రియా హైమవతీ, సతీ! ఈ లోకమున ముక్తులగు యోగులం దేకొద్దిమందియో పరమయోగులు మాత్రమే యెల్లవేదాంతముల యీసారమును ననుభవరూపమున, నీయుత్తమ రహస్యమును దెలియఁగల్గుదురు; అన్యులకుం గాదు బ్రహ్మానందపదము నిచ్చు, ప్రియమగు, నీరహస్యము నీకుం జెప్పితిని. ఇద్ది శ్రీవేంకటేశు నందు నిర్మలభక్తినుంచు, శాంతకృతులగు స్త్రీపురుషులకే యెఱుంగనగును. అన్యులకిది చెప్పినను దలకెక్కునది కాదు. ఓ పర్వత రాజతనయా! భగవంతుండగు శ్రీహరి, వేంకటేశ్వరు ధ్యానవైభవము నాకర్ణింపుము. కల్పకల్పములనుండియుఁ జేరుకొనియున్న పాపముల నెల్లనది బూడిదచేయును. వాఙ్మన శ్రవణ ధ్యానంబుల నానందమకరందమ్ము నానించు నాబ్రహ్మానంద మహత్తు నాలింపుము. తద్ధ్యాన మాహాత్మ్యఫలమును నేనచెప్పఁజాలనన నన్యులనెన్ననేల? అద్దికడు విచిత్రము; మనోవాక్కులకందనిది. ఈ రహస్యపూర్ణమగు నుత్తమధ్యానమునూహించి పొందుము.

జ్ఞానమయము పవిత్రమునగు నాయాదివరాహ క్షేత్రమున సుద్దాంతఃకరణ జన సంస్తుతంబును, తీర్థరాజ సమావృతంబుననై సుందర సుగంధిత పుష్పఫల సంభరిత లతానికుంజములచేఁ, బారిజాతాది వృక్షరాజములచే శోభితవనరాజములతో మరకత మాణిక్యనీల ప్రవాళాది రత్న సంపదలతోఁ, గలకలనినాద వినోదిత శుకపిక శారికాది

శకుంత సంతానములతో, నజగజ హరిణగోవృషభాది జంతుసంతతులతో సంకులమై, దేవసిద్ధముని యోగిజన సంసేవితమై, బాధలకు నెల్లదూరమై సమస్తానందమునకు సదనమై, వైకుంఠస్వరూపమై, విరజానదీతీరంబు నందువలె నవరత్నప్రభా సంశోభితములు, సువర్ణమయములు, నగునాలుగిండ్ల భవంతులచే శ్రీవేంకటేశ్వర పురము స్వామిపుష్కరిణీ తటమున విరాజిల్లుచు నగణిత సూర్యచంద్ర విద్యుల్లతా కాంతులం గూడ మందము లనిపించు తేజఃపుంజముల శోభిల్లును. ఆదివ్య భవనములు సభామండపములు పవిత్ర హృదయుల జ్ఞాననేత్రములకే సుగోచరము కాఁగలవు. అన్యులకదృశ్యము లగోచరములు నచింత్యములు నయితనరారఁగలవు. అన్నియెడల విష్ణుతేజస్సమావృతములగు వాని బవిత్రహృదయులుగని తనిసి తరింతురు. అదియా వేంకట నగాధినాథుని యనుగ్రహమును బొందిననే సాధ్యము. తన్మధ్యముననే చతుర్థ బ్రహ్మమునొకదివ్య తేజమొప్పును. స్వయంప్రకాశమగు నాసత్పదార్థమే తనశక్తిచే, నద్భుతగుణములచే, బ్రహ్మాండముల సృష్టించునది, సమస్తమునకు నాదికారణము.

సాలెపుర్వనలువైపుల గూడునల్లినట్టులది తనమాయాతంతు జాలమున నెల్లనావృత మొనర్చియున్నది. మూలప్రకృతిం గూడి కార్యప్రవృత్తినంది యదియామాయా తంతుజాలమునుండియే వెలికిందోచుచుండును. ఆయాకర్మల ననుసరించి యది మూఁడు తెఱంగుల స్థూలము, మహత్తు, సూక్ష్మమునై తోచును. విషయగ్రహణమునకుఁ బూర్వమున నానత్తేయుద్యోతకమగును, జ్ఞానప్రకాశితులగు విజ్ఞులు చెప్పునహా మయ్యదియ. ఘటమున నుంచఁబడిన దీపకాంతి యాఘటమునకుం గల చిల్లులనుండి వానిరూప పరిమాణ భేదములచే హెచ్చుతగ్గులతోఁ బలుతెఱఁగులఁ బయటకుఁ దోచునట్లుగ స్వయంప్రకాశితమగు నాయహము, సత్తు బ్రహ్మతేజ ముపాధి భేదములచే స్థూలసూక్ష్మ మహద్రూపములం దోచుచుండును. కాని యనన్య భక్తియుక్తులగు మానవులకా నచ్చిదానంద మిమూఁడుపాధుల ననావృతమై, త్రిగుణాతీతమై, శూన్యమటులనై యద్వితీయమై యేకాత్మతనుద్యోతకమగును. ప్రకృతి భావములకుం దూరమై యాసద్బ్రహ్మము మేఘములకుం బైన సూర్యునట్టుల విచ్చిన్నాచ్ఛన్న మహత్తేజంబునఁ బ్రకాశించును. మేఘముల ఛిద్రముల నుండి సందుల నుండి వెలికిఁ బలురీతులఁ దోచునా యినతేజమట్టులె "యేకమేవాద్వితీయ" మననొప్పునది నానాత్వమునఁ గల్పనలచే ననేకత్వమునఁ బ్రకటితమగును. ఆ పరమపదమిది యదియని చెప్పరాక వేదములచేతను, "నేతి, నేతి" పదముల, ఇది కాదు, ఇదికాదు అని చెప్పబడినది. అదే స్వయంప్రకాశము, సత్పదార్థము. ఆ సద్రూప పరబ్రహ్మము, సత్యస్వరూపము, నానందము, నమృతకారణము, నాద్యంతశూన్యము. అది నిత్యశుద్ధము, నిర్వికారము, నిర్మల జ్ఞానరూప, మాత్మరూప, మాత్మస్వరూపము, వాగగమ్యము, సర్వవ్యాప్తము. అది

శూన్యమునుగాదు, నశూన్యమునుగాదు, ధ్వైతమును నద్వైతమును గాదు, భావాభావశూన్యము, సూక్ష్మాతి సూక్ష్మము, మహత్తునకంటెను మహత్తయినది, సచ్చిదానంద మహోపయఃపారావారము, అద్ది నిర్భయమగు కైవల్యమును, సాయుజ్య పరమానంద పదమును నొసంగునది, యింద్రి యాతీతము, నిర్గుణ నిరంజనాకారము. ఆతేజోరూపమే శ్రీనివాసుఁడు. ఆద్యంతరహితుడు, సర్వాంతర్యామియునగు నా దివ్యతేజస్వరూపుఁడు, ఆనిర్వికారనిరంజనుఁడు కరుణామయుఁడయి తనభక్తులకు దర్శనమీయ, లోకరక్షణ మొనరింప, సురసిద్ధ ఋషిముని యోగిజనముల హిత మొనరింప, నిర్వ్యాజ భక్తి నెడందల నిల్పి నింపికొనిన, కోరికలం బాసి నిత్యతృప్తులయి భజియించు, శ్రద్ధాళులగు జనులను గాలప్రవాహ గంభీరమై మాయావర్తకలోల భీకరమగు భవాంబుధిని దరింపఁజేయ; నిర్మల భక్తి జ్ఞానములఁ గొల్చువారల యాయురారోగ్య సంపదల బెంపొంది, కోర్కులం దీర్చుకొఱకు, నాయారూపముల, నాయాకాలముల నాత్రికాలస్వరూపుడు త్రికాలజ్ఞుఁడు, త్రికాలాతీతుఁడు, నగు నాయనశ్వరుఁడు, త్రిగుణాతీతుఁడు, త్రిగుణములంగొని యణిమాద్యష్ట సిద్ధులను, యోగసిద్ధులను, అష్టాంగయుత బ్రహ్మవిద్యను నొసంగువాఁడై, మంత్రయంత్ర, మహాతంత్ర, ఫలప్రదాతయై తనయంశావతారముల నిరాకారుఁడయ్యు నాకారములం గాంచుచున్న యా యనంత బ్రహ్మ మా యనంత తేజమై వైకుంఠమున వైకుంఠుఁడన నొప్పువాఁడు, సర్వలోక సృష్టిస్థితి లయకారకుఁడు, భూమిని తొలుత నుండియు జ్ఞానవరాహ మూర్తికి స్థానమై పావనమై యొప్పు వేంకటాచలమున లక్ష్మీయుతుఁడై పరిపూర్ణ తేజోరూపుఁడై శుద్ధతేజంబున కళ్యాణరూపుఁడై వెలసియున్నవాడు.

ఓ పార్వతీ! సర్వాధ్యక్షుని మహావిష్ణు నత్యంతానందమును, ననంత దయయును గలిగి యెల్లరకును వింతగొలుపు వానిని, సర్వవ్యాపకు, నచింత్యానందైశ్వర్య విభాసితు, రత్న తోరణ విద్యోతమాన ద్వారప్రభాన్విత దివ్యవిమానారూఢు, తటిత్కోటి సమప్రభా విభాసమానదేవతా మూర్తిని, తేజోమండల మండితు, సుందరస్థితు, సర్వప్రసిద్ధ దివ్యశ్రేష్ఠ పంచాయిదోద్భాసితు, చండ, ప్రచండాది ద్వారపాలక సంసేవితు నందసునందాది పారిషద సమన్వితు, గోవిందు, పూర్ణస్వరూపు, రామకృష్ణా ద్యవతారములు దాల్చిన వాననంత విగ్రహు, నఖలోపనిషత్సార సంవేద్యు శ్రీ భూసహితు, శ్యామసుందరు శ్రీ వేంకటేశ్వరు నమస్కరించుచున్నాను. అనేకకోటి కందర్పలావణ్య మధనోద్దత సుకుమార సుందర శరీరుఁడు, జగన్మోహన లీలావైచిత్ర్య కారణుఁడు, నాగమ రసాభిజ్ఞులగు వైఖానసాది మహర్షులచే, బ్రహ్మగస్త్య భరద్వాజ సనక సనందన వాల్మీకి వ్యాసాది యోగివరులచే, వామదేవ శతానంద భృగ్వాది తాపసులచే బూజితుడు, జనకాది నృపశ్రేష్ఠులచే నర్చితుఁడు నగు పురుషోత్తమునకిదే మ్రొక్కులిడుచున్నాను.

సీ॥ సర్వలోకాధీశు సర్వేశ్వరేశ్వరు
నానందమయుని నాద్యంతరహితు
బాలార్కకోటి ప్రభావిభాసిత తేజు
కోటీందు సమసౌమ్య కోమలాంగు
నీలజీమూత వినీల సుందరదేహు
భవ్యతటిత్పీత వస్త్రధారు
రత్నజాంబూనద రమ్యభూషణ భూషి
తాంగు నచ్యుతుని నవ్యక్తు నభవు

తే॥ విబుధవిభు, నుత్తమోత్తము వేదవేద్యు
నాదిమధ్యాంత రహితు బ్రహ్మస్వరూపు
సచ్చిదానందు వేంకటేశ్వరుని బరుని
కొలుతు దండంబు లిడుదును గూర్మిమిగుల

ఉ॥ దండము, దానవారికిని, దామరసాక్షున, కద్రిధారి, కా
ఖండలముఖ్య దేవవిభు గాఢభయాపహ చక్రధారికిన్
దండము దీనబంధునకు, దర్పితవైరి వినాశకారికిన్
దండము శ్రీనివాసున కుదారునకవ్యయ దివ్యమూర్తికిన్

కం॥ కమలను హృత్కమలంబున
గమలోద్భవు నాత్మనాభి కమలమునందున్
గమలహితాబ్జజాల నయన
కమలములుగ దాల్చు హరిని గరము నుతింతున్

సీ॥ అద్వితీయము, నేకమై, పెక్కురూపుల
నన్నియు, దానయై యలరువాని
నన్నియుఁ దనయందు నన్నిటఁదానుగా
బయట లోపల నౌచుఁబరఁగువాని
గుణములు గల్గించి గుణములు లోఁగొని
వానికతీతుఁడై వరలు వాని
నదియిది యట్టిట్టులని చెప్పఁగా రాక
నేతినేతని యెంచనెసఁగు వానిఁ

తే॥ ప్రజ్ఞ శక్తియుక్తులఁ బట్టరాని వాని
భక్తిభావంబునను బట్టువడెడివాని
హరిని విష్ణుని నేవేళ నంజలింతుఁ
గోర్కులడఁగించి డెందానఁ గూర్మినెంతు॥

ఉత్సాహ॥
వేదవేద్యుఁ బరమపురుషు విశ్వవినుతు మాధవున్
మోదితామరు న్హరిం దపోధనార్చితాంఘ్రువి
శ్వాది నాదిదేవు దీనబాంధవు న్హలారి దా
మోదరుం భజింతు నెంతు మోదమునను గేశవున్

ఓ దేవీ! ఆదేవుని వేంకటాద్రినాథుని శ్రీనివాసుని జిరకాల మాస్వామి పుష్కరిణీ తీరమున నేనును నంగిరసుఁడను లోకపాలురును నర్చించితిమి. మనకుమరుఁడు కార్తికేయుఁడును, దపోధ్యాన సమాధుల నానావిధ కుసుమంబుల నర్చించి ధన్యుఁడాయెను. నాదుహృదయానందానుభవ రసమునకు మూలమైన వాని, శంఖచక్రముల నొప్పియభయ హస్తుఁడైన వాని, జతుర్భుజుని లోకములందెల్ల దర్శనీయమగు ప్రసన్నవదనాంబుజమున నొప్పువాని నాకర్ణాంత విశాలాక్షి కటాక్షాబ్ధితరంగితుని, జిరునవ్వు వెన్నెలలు గాయు మోమును, నువ్వు పువ్వు నవ్వు నాసికయును, వంగిన విండ్లఁగాదను గనుబొమలును, అష్టమి చందురుం గ్రిందుపఱచు నెన్నుదురు కలుగువాని, సువర్ణేందుమణి కస్తూరీ కుంకుమాది సువిరచితోర్ధ్వపుండ్రముల భాసిల్లు వానిఁ బాదపల్లవములాదిఁ గిరీటము వరకుఁ బూజింపబడువాని, వజ్రాంకుశ ధ్వజాబ్జాదిరేఖల శోభిల్లు పదతలంబులవాని, నఖచంద్ర చంద్రికల మాయాంధకారమును మటుమాయమొనర్చువాని, లక్ష్మీ వక్షోజ కస్తూరీ కుంకుమోల్లసితవక్షము వానిఁదనుగొల్చువారికిఁ దనివి నానందమిచ్చు వాని వేదాంత వాక్కులు ఘోషించు కరకంకణ ఝణఝుణత్కారంబుల వాని వక్షోవిరాజిత మాలామణి మధ్యంబున, నిజహృదయ స్థిత లక్ష్మిచే దాగుడు మూతలాడించువాని, నాజానులంబిత బాహులవాని నేవేళ నతమస్తకమున మ్రొక్కుకొందు.

సీ॥ కరుణామృతం బొల్కుచిఱునవ్వువెన్నెల
ల్చిందుమోమునఁజంద్రుఁజిన్నపఱచి
జాలిచూపుల తావి, మేలగు కనుదోయిఁ
బుండరీకమ్ముల గండడంచి
నీల మణి ద్యుతు ల్నిగిడించు తనవున
గగనకాంతులను జీకాకు పఱచి
కౌస్తుభమణి దరిఁగలుముల జవరాలి
వెడఁదగు నెడఁదను గడక నుంచి

తే॥ సాధుసజ్జనులను బ్రేమసాకు దేవు
భక్తజనములకును జిక్కుపడెడిదేవు
వేడ్కగోవిందుఁ గనువిందు వేంకటేశు
శ్రీనివాసుని మ్రొక్కెద జేతులెత్తి ॥

తొడవులకును దామ తొడవైన పాదార, విందమ్ములను బాగైన వాని, చారు జానూరు లావణ్య ప్రభావిభాసితాభరణముల వాని, ననర్ఘరత్నఖచిత జాంబూనద భూషణోద్భాసి తోరస్థలంబువాని, గంభీర నాభీ సరోజసంభవముఖ ముఖరిత వేదాంత వేద్యుఁడై వెలయు వాని గంబుగ్రీవుల సన్మాణి క్యోజ్వల కంఠ మాలాలంకృతుని, నగలఁదగిలిన యింద్రనీలంపు మణుల యెఱపు మణగించి మఱపించు నొడలి బెడఁగగు కాంతుల నొప్పువాని, శంఖచక్రగదాఖడ్గధారియై తనరువాని, నభయహస్తాన ఢ్గర్తులఁదనుపు వాని, నొప్పు చిబుకంబు, బగడాల దీవికి దీటైన పెదవులు, దాడిమ బీజంబులట్టి పండ్ల వరుసలుం గలవాని, చెక్కిళ్లయందంపు సంద్రాన నీదులాడెడి మకర కుండల ప్రభల వాని, జిరునవ్వు వెన్నెలల్జిందు మోమందున జాలితరగల చూడ్కులనొప్పు వాని, జెవులతో మంతనములాడు కనుల వాని, నీలాలకోద్భాసితోజ్వల ఫాలభాగంబువాని, దివ్యమణి దీపితోజ్వల కిరీట భాసిత మూర్ధంబువాని, భూమి కాంతను భుజములఁ, గలిమి చెలిని నుఱమున నుంచి లాలించి మించువాని, గుదరమున నుండి కుధరంబు నెత్తు వాని, భూషణోజ్వల దేహసౌందర్యమునను మూఁడు లోకాల మోహోద్ధిముంచువాని గాంచినంతన ముదము తన్మయత గూర్చి యొడలు మఱపించి మనసును దనుపు వాని, వెన్న దొంగను, వెన్నుని వేవిధాల నెంచితనియుదు, భజియింతు భక్తిమీఱ. సూర్య చంద్రాగ్నులకు, దేజోమూర్తులకుం దేజంబొసంగు వాని, సతతానంతావ్యక్తా నందుని, చందనాగరు కస్తూరీ కుంకుమాది సుగంధితద్రవ్యానులిప్త తనుభాసితుని, నానావర్ణసురభిళీ సుందరసుకుమార సుమన మాలాలంకృత ప్రణవస్వరూపు నావేంకటేశుని హృదయాంభోజ మధ్యంబున సతతము నుంచి పూజించి మురియుచుండు. మనకుమారుఁడు స్కందుఁడనన్య చిత్తమునఁ బవిత్ర భావమున నాదేవుసుధారసభరిత పాయసములతో, రుచులమీఱు వంటకములతో బిండివంటలతో, మధు శర్కరలతో, సూపాన్నంబులతో, దధిక్షీర ఘృతంబులతో దివ్య సౌరభన్నైవేద్యంబులతో విందుల నొసంగి పూజించి తనియించి తనియును. చెదరని భక్తిని షోడశోపచారముల సేవించును లక్ష్మీయుతుండగు నాదేవునకు దివ్య కర్పూరవీటికల నొసంగి, ధూపదీపనీరాజనంబులొసంగి యన్నిటఁ ప్రసన్ననొనరించి ముతియించి ముతియును. వ్యజన చామరములు వీచుచు నృత్త గీతవాదిత్రములతో, వీణా వేణు మృదంగాది రవంబులతో, తూర్య దివ్యశంఖ ఘోషలతో దేవునెడందకు

విందొనర్చుచు సురసిద్ధ సాధ్యకిన్నర కింపురష గంధర్వాదులు గుములుగుములుగ వచ్చి యర్చించి హర్షమందుదురు. గరుడోరగయక్షవిద్యాధరాదులచే సమభ్యర్చితుండై సంతుష్టుండైన వాని, షడానన సమభ్యర్చనా స్తోత్రములఁబ్రముదిత హృదయుడైన వాని, హా, హా హూహూతుంబుర నారదారి భక్త సంకీర్తనా సంతోషితు, శుద్ధ సత్వమయాకారు, స్వామి పుష్కరిణీతట ప్రదేశముల రమాసహిత వినోద విహారముల నానందోద్భాసితు, నవ్యయానందు, సురముని వందితు, సృష్టికాలముల, సృష్టించుచు, స్థితికాలమునఁబోషించి రక్షించువాని లయకాలమునఁ బ్రళయమందించువాని, సృష్టిలయములంటని వాని, రాజులకు రాజును, దేవతలకు దేవతయును, సర్వమునకును నియంతయునగు వాని చరాచరముల నెల్లెదల వ్యాపించియున్నవాని గరుణాతరంగిత హృదయుండై సర్వమును రక్షించువాని, శాత్రవ దమనంబొనరించుచు, దివ్యాంఘ్రులంజూపుచు విశుద్ధ సత్వ విజ్ఞానమును, నుత్తమ బుద్ధియు నొసంగుచు నభయముం బ్రసాదించు వాని, సత్వ స్వరూపు గరుణానిలయు, గరుణామూర్తి నాదేవదేవు హృదయమున నష్టదళపద్మకర్ణికారమున నుంచి మేమును నర్చించుచుందుము. ఆనందస్వరూపు, అష్టాక్షరీ మంత్రస్వరూపు, తానేసత్యమును, సత్యమే తాను నైనవాని నిట్లనిస్తుతించి ధ్యానింతుము. వేదాంతగంభీర సముద్రమున వేదాంత సారోపనిషత్తరంగములనె మునుకలిడి పొందందగు రత్నమగు నామంబుకలవాని, మాదు నజ్ఞానాంధకారమును నాశమొనరించు దివ్య కౌస్తుభమణి ప్రభల నొప్పు వాని మాకు మాసంతతుల కమృతమై జీవము నిచ్చు వాని, విశ్వాభీష్ట వరప్రదానఫల మొసంగువాని, భోగీశ్వరశయను, భోగీశ్వరాభరణు, సమస్తైశ్వర్య నిదాను, నాత్మవరప్రదాను, శ్రీనివాసు, వేంకటేశు నేభజింతును. ఇట నా వేంకటేశ్వర స్వామి సమీపమున, దివ్యాంగనా స్వరూపయై స్వర్గాపవర్గంబు లొసంగునదై యొప్పు శ్రీ సువర్ణముఖీనదీతటమున నాకు నివాస మొప్పినది. ఇది యెంతయుముదయాయెను. బ్రహ్మాగస్త్యులచే వినుతింపఁబడిన కైలాసమైన శ్రీకాళహస్తి యందు, నుత్తమ యోగిజనుల మధ్యయందు నివాసమెట్టి వారికిని దుర్లభముకదా.

ఓం శ్రీ శంకరప్రియమిత్రాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ వైకుంఠాచలవాసినే శ్రీ వేంకటేశాయ నమః

అష్టాక్షరీ మంత్రరాజోపదేశము

ఓగిరిరాజ కన్యా! మొదట ఓమ్, ప్రణవమునుంచి పిదప "నమః" చేర్చి శ్రీ సహిత వేంకటేశశబ్దము, ధ్యానింపందగును.

ఓమ్ నమః శ్రీ వేంకటేశాయ. నీమంత్రరాజమును సర్వగోవ్యమును హృదయముననుంచి కొనుము. ఈ మంత్రమనన్యమనస్కత హృదయముననే స్మరింపఁదగినది. ఉత్తమానంద ప్రదాయిని యగు నీమంత్రరాజమును నీయందలి ప్రేమచేతనే నీ హృదయ పవిత్రత నెఱింగియే నీకుందెలిపితిని గ్రహింపుము. తొలుదొల్త నిట్లుగా నీమంత్రధ్యానమొనర్పవలెను. **వాసుదేవాయ శాంతాయ శ్రీనివాసాయ మంగళమ్.** ఇట్లు మంత్రధ్యానమొనర్చి పిదప నీమంత్రమును **ఓమ్ నమః శ్రీ వేంకటేశాయ** అని గాని **ఓం శ్రీ వేంకటేశాయనమః** అని గాని స్మరణ మొనరింపవలయును నమః పదమును మొదట గాని, కడపట గాని యుంపవచ్చును. ప్రణవముతోడి నీయష్టాక్షరీ మంత్రము ప్రశిద్ధము భుక్తి ముక్తులొసంగునది. ఎల్లమంత్రసార రహస్యమిమిడ్చికొన్నది యత్న పూర్వకముగ దీని గోప్యముగనుంపదగును. **స్వామి పుష్కరిణీ స్నానము, శ్రీ వేంకటేశ్వర** దేవుని పందర్శనము, ఆ దేవుని మహాప్రసాదముంబొందుట యను నీ మూఁడును ముల్లోకములయందును గడుంగడు దుర్లభములు. వానింబొందవలయునన దొల్త హృదయమును గడిగి కొనిపవిత్రము చేసి కొనవలయును. మనసున నుండి పాపపూ దలవుల నిలువ నీయక తరిమివేయవలయును. బుద్ధిమంతుఁడు పవిత్ర హృదయుఁడునగు వాఁడుత్తమోత్తమమగు స్వామి పుష్కరిణిని, దివ్యమగు సువర్ణముఖరీ నదిని భవపాదోధిసేతువు నవ్యయానందుని శ్రీ వేంకటేశుని సర్వత్ర సర్వవేళల గీర్తింపవలయును. ఇద్ధికడు సూక్ష్మమైనది కడుపవిత్రము. యోగిజనులకును గడు దుర్లభము. అజ్ఞానాంధకారముంబాపు పాపపంకిల మింకించు సూర్యుఁడననగు నిది పాపులకు మనమున కెక్కదు.

స్వామి పుష్కరిణీ తీర్థంబులు రాసాయనికదివ్యౌషధము. మృత్యురోగము నివారింపంగల మహావైద్యుఁడు వేంకటేశుఁడు. సామాన్య మానవులం గూర్చి పలుకనేల? మహాయోగులకును నావేంకటనగశిఖరమున కేగి స్వామి పుష్కరిణని మునిగి దేవుని దర్శించు భాగ్యమెంత దనుకఁగలుగదోయంత దనుక జన్మజరారోగాది దుఃఖములు నీపాంపారికకలతలు వట్టియే యుండును. వానిచే వారికి ముక్తి లేదు. ఈ బ్రహ్మాండాంతర్వర్తియగు పుణ్యామచంద్రికయందలి సత్సంగా మృతముంగొనఁగల్గినదే భాగ్యము. ఆసత్సంగామృత సేవనముననే శ్రీ వేంకటేశ్వర ప్రీతి కలుగును. సమస్త

లోకకరుని, లోకానందకరుని హృదయంబుననిలుపుకొన నంతఁదనుక మానవులేమి, దేవలోకవాసులేమి నిర్మల యోగి జనులేమి, యనే కానేక యోనుల మలమూత్రముల జిక్కువడుచు గర్భనరకయాతనలనుభవించుచు బుట్టుచు జచ్చుచు వెతలందు చుందురు. ఓ హైమవతీ ! నాకు నానంద మిచ్చు మనఃపూర్వకముగ గ్రహింపందగు నీ పరమ పవిత్రా ఖ్యానమును నీకునేఁజెప్పితిని. దీని నెఱింగి తరించు వారు ధన్యులు.

శంఖభూపాలుని కథ

తొల్లి సూర్యవంశోద్భవుఁడు, కడుంగడు ప్రాజ్ఞుఁడు శంఖుఁడను భూపాలుఁడు గలఁడు. ఆతఁడు విష్ణుంబ్రసన్నుంజేసికొని, సూర్యచంద్రులు, భూమియుఁ గలుగునంత దనుక విష్ణునకుందనచేసిన సేవలు నిలిచి యుండవలయునని కోరికొను మనస్సైన వాఁడాయెను. అప్పుడె యా భూపాలుఁడు రాజ్యమునఁదనకుమరుని నియమించి, తాను తనగురుఁడగు వసిష్ఠభగవాను నొద్దకుం బోయి, వినయవినమ్రుడై నమస్కరించి యిట్లనియెను. ఓ గురువరా! ఏయెడకుంబోయి యేమి యెనర్చిన నావిష్ణుదేవుండు ప్రసన్నుండై దర్శనమిచ్చి కోరిన కోర్కులం దీర్చును? అది నాకుంజెప్పరే. అనెను అట్లడుగఁ బడినమని తల్లజుఁడిట్లని చెప్పెను. ఓ రాజా! నీయభీష్టమెంతయుమేలు. నీవిప్పుడ సువర్ణముఖరీ నదిమధ్యంబున నొక శిలాఫలకమొప్పను. అటనగస్త్యముని వరుండొకప్పుడు తపంబొనర్చి దేవుని బరితృప్తుంజేసి దర్శించెను. అదిపరమపావనము; గయాదికప్రభావము గలది. అటనాశిలాతలమున శివకేశవాది దేవుల పదచిహ్నాములు కలవు. అట బ్రహ్మకుల్యతో స్వర్ణముఖరి సంగమించుచున్నయది. అటనాసంగమంబున నేమానవుడు గాని సంకల్పపూర్వకంబుగ విధి విధానమున స్నానమొనర్చి ఋషి ముని దేవతల నర్చించి పరితృప్తుల నొనరించి భక్తితో నా బ్రహ్మ శిలాతలమున దనపితరులకు శ్రద్ధను శ్రార్ధార్పణ పిండదానముల నొనరించునో వాని పితరులేడేరు తరములు వరకు నటగంగను గయ యందలి పిండదానములచే దనిసినటుల దనిసితరింతురు. ఇయ్యదినిక్కము. ఇందేమియు సందియము లేదు. అట నా యెడను భోజనతాంబూల వస్త్రాదికములతో గోభూమి తిలా దానంబులు, ధనధాన్యాది దానంబులు యథాశక్తిఁజేయబడిన యింతలంతలుగా రేణుతుల్యంబులును మేరుసమములుగా ఫలించును. ఓ రాజేంద్ర! నీవును నటకుం బొమ్ము. ఆ మహానదీ సంగమంబున స్నానదానాది కమ్ములు, శ్రాద్ధపిండ దానాదికములు, జలతర్పణమ్ములు శ్రద్ధనొనరింపుము. ధ్యానయోగమున విలీనుడవు కమ్ము. ఆవాసుదేవ భగవంతునందు మనసులగ్నమొనరించి యట నుండి యా వృషభాచలమున కేగి దపంబొనరింపుము. అట్లు నీవొనరించుతరి శిష్యులతో నీకట నాయగస్యముని వరు

దర్శన భాగ్యముం గలుగును, ఆతపోధనునితో నాతని చెప్పు నామహాత్మ్య కథల నాలించుచు గిరి ప్రదక్షిణంబులొనరించి, సమాధిస్థుఁడవై యాభగవంతు సాక్షాత్కారముం బొందఁగలవు. నీప్రార్థనల, వినతులఁ బ్రసన్నుఁడై భగవంతుఁడు నీయభీష్టముల నొసంగగలడు. అన్నగురుని విని వృషభాద్రికింబోయి యాతని చెప్పినట్టు లన్నియు యథాక్రమమున నొనర్చికుంభసంభవు దర్శన భాగ్యముంబొంది యా మీద దేవదేవు దర్శన బాగ్యముం గాంచి తనమనసునంగల కొర్కిందీర్పవేడెను. ఆ కల్పమునటఁదన సేవల్లా దేవునికి నిలిచి యుండంగోరెను. అంతట దేవుండును రాజాంగని యిట్లనియెను. ఓరాజా! నీకోర్కి యెంతయు నొప్పియున్నది. నేను సచ్చిదానందస్వరూపుడను. నిర్వికార నిరంజనుడను, నిరాకారుడను. నేను స్వయముగ ప్రకటమగుటకుం దగు నెలవులనె బ్రహ్మాదులకు, యోగులకుం గాననగుదును. అట్టి యర్చావతారమగు నామూర్తిని గాంచునదృష్టమెవ్వరికో? అట్టిమూర్తిని మదినుంచుటయు నేకొందరో? అది వారి పుణ్యఫలము. కలియుగమున వారికి నాసచ్చిదానంద రూపముంగను నంతఁదనుక నారూపమును మాహాజనితమును విగ్రహాకారమున నొనంగం దలంచితిని. తన్మూలముననే జిజ్ఞాసులు నా యవ్యయానంద రూపముం గాంచఁగలరు. కావున నోరాజా! నామంగళ స్వరూపమును, విగ్రహామును సహజమును గనుము. దానికి నావరణముగ నాలయమును దివ్యవిమానమును నిర్మింపుము. దానఁబాపులు, పుణ్యులు, నెల్లరును నామూర్తిందర్శింతురు. పాపనులు పుణ్యలు నామూర్తింగల దివ్యజ్యోతిని నమ్మంగని తనియుదురు, తరింతురు. ఇప్పుడు నన్నునీవేరూపున గాంచుచుంటివో యట్టి రూపమున నన్నుంచుము. ఆ రూపమే పూజకాధారము. మఱియు ధ్యానగమ్యము. నీవు కన్నయీ నాదివ్య రూపమునకుం బ్రతిరూపమును విగ్రహమును నిర్మింపంజేసి యాదేవునకు, దివ్యవిమానమును నిర్మింపం జేయుము. అద్దియే భావిజనులకుం దరణోపాయమనుచు నాదేవుండంతర్ధానుండాయెను. దేవునాతని నా శంభూపాలుఁడును. దివ్యమంగళ విగ్రహమును, అప్రతిమాన పవిత్ర విమానమును నిర్మింపంజేసి దేవునకుంగైంకర్యముగఁజేసి దేవుని యనుగ్రహమునఁ బరమ పదమును బొందిన వాఁడాయెను.

ఓం శ్రీ మత్స్యరూపాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ క్షత్రియాంతకరామాయ శ్రీ వేంకటేశాయ నమః

దైవవిత్తాపహరణ పాపఫలము - శునక గాథ

ఓమునివరులారా! దైవవిత్తాపహరణము కడుంగడు పాపమునిచ్చును. దాని దెలుపు తొల్లింటి గాధనొండు వినుండు. ఆనాఁడు హస్తిపురమ్మున నుండి జనమే జయనరవరుండు రాజ్యమును ధర్మమునూతగఁ బరిపాలించుచుండెను. ఆతండొక దినంబున నిండు కొలువు దీరి యుండనాసభామధ్యమున కొక వేపి ద్వారపాలకుల కనుగప్పి, తక్కుంగల వారెన్ని తెఱంగుల నడ్డినను నాగక వచ్చి రాజున కెదుట వందన మొనరించి తనముంగాళ్లువంచి తలనేల కానించి లేచినిలిచెను. అంతను బోక మనుజభూషణంబుల నద్ది యిట్లు మొఱలిడెను. ఓదేవా! నేను నా బిడ్డలతోఁ దెరువునకుం బ్రక్కగ నొదిగియేరికి నేబాధయుఁగలుగకుండఁ బరుండి యుండనొక దుష్టుండ కారణంబుగ మాపైఱాలరువ్వియు మమ్మొందండమున మోదియుఁగడునిడుమ పఱిచెను. అప్పుడు నాకూనలు కుయ్యోమొఱ్ఱోయన నాతండు వెకవెక నవ్వ నాగుండె నీరాయెను. మాపాలి ధర్మప్రభువవు నీవుంటనిటకు మొఱలెట్టుకొన వచ్చితిని, అనియట్టినిలిచి యుండెను. అది విన్నరాజా కుక్కుంగని యక్కటికం బూని యప్పుడ సేవ కులంబంపి యది చెప్పిన జాడలంబట్టి దానింగొట్టిన వానింబట్టి తెప్పించెను. ఆతండును దన తప్పిదముంగప్పి పుచ్చికొన నేమేమియో నంగినంగి పలుకులంబలికెను. ప్రభూ! అద్ది కూనలతోఁదెన్నుక కడ్డుగ, బాటపారులకు బాధాకరముగ మంటఁగని చిఱుతలకు దానిచేనేమేని హానియగుననియు నెంచి ఱాలరువ్వితిని. దానికిని దాని బిడ్డలకును దానిచేనేమేని హానియగుననియు నెంచి ఱాలురువ్వితిని. దానికిని దాని బిడ్డలకును దరువాతనగు నిడుమలుతొలగింపనే నేను ఱాలురువ్వికొట్టితిని. అది నిక్కమె యనియెను. అది విన్న యా జనపాలుఁడు జనమేజయుడు నవ్వుదొలకాడ, దానిమేలు నకుందానింగొట్టితివే? యెంత బుద్ధిమంతుఁడవు? అని తనయేలు బడిని మనుజాలకే కాదే ప్రాణికి నన్యాయము జరుగరాదని యెంచి ధర్మాధికృతులచే విచారింపం జేసి యాతని నేరమునెఱింగి యెట్టు శిక్షింపవలయునా యనివిచారించుచుండెను. ఆతని తలంపునెఱింగి దాయనకా శునకమట్టులనియెను. ఓధరాధిపా! దీనికైయింతగఁ జింతింపంబనిలేదు. వీనినేదేని భాగ్యవంతమగు నొక దేవాలయమునకో, యేదేవి ప్రజాహితసంస్థకో ధర్మకర్తగా నొనరింపుడు. అది యవాని కిందగినదండన. అనునంత నది విని రాజే కాదా. కొలువునఁగల వారెల్లరచ్చెరువున మునిగిరి. తేడును వాశ్వానముం గని, యిదేమిదండన? పాడిదప్పి విన్నుంగొట్టిన వానికి ధనాధికారమునొనంగుమని చెప్పుచుంటివేమి? అనెను. అప్పుడాశుని పుడమియొడయనికి మ్రొక్కియిట్లనియెను. దేవా! మీరన్నియుందెలిసిన వారు. మీతో నేమేమనఁగలను. కాని వానికి ధనాధికారము, అర్థియు

దేవాయతనమున నొసంగుటయే తగినదండన యని యెల్లవిధముల నామనమున కుంగట్టిగఁదట్టుచున్నది. ఎట్లందురా? దయయుంచి యీ దీనురాలి పలుకాలింపుడు. క్రిందటి పుట్టువున నేనొక మేటి ప్రజానాయకుఁడను. ఆనాడు మాయూర నాయట్టి తెలివి తేటలు కలవాఁడు లేడనవచ్చును. కావుననే యాయూరి వారెల్లనామటల కగ్గమై యాయూ రంగల మేటి దేవాయతనమునకు ధర్మకర్తగ నన్ను నియమించిరి. ఇఁకనేమికావలె? నా జీవితము మూడు వూవులారుకాయలాయెను. దేవుని కోవెలను గోడల, మేడల, మేడల మరమ్మతులు, వెల్లలు, రంగులు, సేవలు, నుత్సవములు, నివియవియన నేల దేవాలయమున నాయూర నిత్యకళ్యాణము పచ్చతోరణమునై కన్నులపండువాయెను. ఎల్లవారును నన్నుంబొగడువారె; ఎదుటంగనిముటీసెడి వారే, కాని నావెనుకంగనగలిగిన వారేలేరైరి. కనినవారు కొందఱేని యున్న నెదుట నొరెత్త దమ్ములు లేక యణగి యుండిరి.

అదియంతయు నాతెల్వియనుకొంటిని. అందఱి కన్నులఁగారము కొట్టితినని యుబ్బితిని. కాని కానకయె సర్వముంగను వాఁడొకఁడున్నాడని వాని కనుఁగప్పనాదని తలంపంజాలకపోతిని. ఒక్కరూకవెచ్చపెట్టి నేపదిరూకలని లెక్కంజూపితిని, మిగిలిన యాతొమ్మిదియు నాజేబున నిడితిని. భూములు కొంటిని, మేడలు కట్టితిని, గ్రామమున కాదు, దేశమునను బెద్దలందెల్లఁబెద్దనయితిని. కడకుఁగాలమాసన్నమైన నాకొఱకేడ్చువారే లేరైరి. నాకూర్చినధనము లెవరికి వారె తక్కించికొను పెనగులాటలో వ్యస్తులైరి. తుదకు నావెంట నొకకాసునేని కొని పోలేక పోతిని సరికదా, దేవవిత్తాపహరణ దోషపాపము మాత్రము నానెత్తిని బరువుగ తోడునీడగ నన్నంటివచ్చినది. అటయమునిపురమున బడివ యిడుములు, నరకయాతనలు నిన్నియన్ని యని చెప్పరానన్ని అవి చాలకనేనిట వీపుట్టు వందితిని. అయ్యా! తమకురావలసినవి, వచ్చినవి చాలక దొంగలై దొరికిన వెల్లఁ జేజిక్కించి కొన్న దొంగయర్చకులే యీ నాకూనలు. ఇటనెల్లరిచే ఛీత్కారములం బొందుచుఁ గాని తిండికింగలియఁబడుచు హీన జీవితముందొరలించుచుంటిమి. కావుననే పాడిదొరగి మమ్ముంబాధించిన యీచెనటి దేవసదనమున దర్మాధికారియై పాపియై. విత్తమున పహరించియిట్టికుక్కయో వందియోయై యందఱిచేఁగట్టిమోదులు ఛీత్కారములు ననుభవించును, మలాదిహీనభక్షణముల తనువును బుచ్చును. ఆనాడీతఁడు దొంగిలింపఁడేమో యందురేమో! నక్కయొక్కచోనీలవైచి యొక్కచో గౌరి కళ్యాణ ముంబాడునా? ఏపాపమెఱుంగక యొకమూల నొదిగి పడియున్న, కడచినదానికే కటకటంబడుచున్న మమ్ముంగొట్టనుంకించిన, యీ కట్టడి ధర్మముందప్పక విధినెఱవేర్పం గలఁడనుటయెక్కడి మాట? అట్టియొప్పిదమె సంభవించిన మన మెల్లర మానందింప

వలసినదే కదా. అని మిన్న కుండెను. రాజును సభ్యులును నదియెఱింగి ప్రజాధనాపహరణ పాపమున కెంతయు వెఱపందిరి. అదియంతయు వినుచున్న యానిందితుఁడును దనదుశ్చేష్టితమునకుఁ గరమను తాపమంది రాజును ధర్మాధికారులను బరిపరితెఱఁగుల విన్నపములొనరించి యాసారమేయముంగని, తనయవిచారతకు విలపించి క్షమింపవేడి యెల్లరియనుగ్రహమంది పోయి దుష్టతవీడిశాంత జీవితమును బుచ్చెను.

దేవుని భక్త వాత్సల్యము

శౌనకాదులు సూతులంగాంచి మునివరా! దేవునర్చావతారమున విగ్రహారూపమున శంఖచక్రాదులు లేమి కింగారణమేమి? అదిమాకుంగడు వింతగఁ దోచుచున్నదన రౌమహర్షణి హర్షోత్పుల్ల మనంబుననిట్లని చెప్పసాగెను. ఓమునివరులారా! మీయడిగిన దెంతయు సమంజసము. శంఖభూపాలుడారీతినాలయనిర్మాణమొనర్చి దేవుని ప్రతిష్టించి యాతడు బిలద్వారమున ప్రతిదినంబును వేంకటగిరికింబోయి దేవుని దర్శించి పూజించి తనియుచుండెను. ఆతఁడుభక్త్యుల్లసిత హృదయుండై యాదేవునకుఁబెక్కుగ్రామముల నర్పించెను, సర్వాంగసుందరముగ దేవళంబులను మంటపగోపురాదులను సుదృఢములుగ నిర్మింపఁజేసెను. దేవుని భూతిమయరత్నజటిత దివ్యాభరణ భూషితుంజేసెను.

అట్లుండ నొక్కతరి నారాజు దేవుని నికటమున సేవలఁ దనియుచు నుండనటఁ గొందఱు శత్రురాజులు బలములతో వచ్చి పురమునాక్రమించిరి. సేవలు పూజలు నైన పిమ్మట రాజుపురమ్మునకుంబోయి శత్రు సమాక్రాంతంబగుట గాంచి సర్వశక్తులం బోరియుఁబరాజితుండై యత్యంతదుఃఖమున బిలద్వారమున దేవు సన్నిధికింజేరి వరివరివిధముల బ్రార్థింపసాగెను. పాదములంబడియవమానంబునంగ్రుంగి విలపింపసాగెను.

తే॥ పాహి వేంకట గిరివాస పాహిపాహి
త్రాహిమాం దేవదేవేశ త్రాహిత్రాహి
రమ్మ రక్షింపరమ్మువేగమ్మ రమ్మ
నీవుగాకెందు లేరు నన్బ్రోవ నేరు ॥

మొఱల్విన్నదేవుఁడు నుండబట్టలేకపోయెనేమొ. ఆయర్చామూర్తి మోమునుండియె యిట్లుపలుకులు వెలువడియెను. బిడ్డా వెఱపందకుము. నీకు భద్రంబగును. ఇదుగో నా శంఖచక్రముల నీకొసంగు చున్నాను. గైకొనుము. వానితో నీవు పురంబునకుంబొమ్ము. ఆపైనంతయునదియ చక్కబడంగలదు.

అనుచుండనే శంఖచక్రములారాజు దగ్గరకుంజేరెను. వానితో భూపుడును నగరిం జేరెను. చేరినోలేదో వానిచేనట శత్రువులెల్లరు నిర్మూలింపఁబడిరి. దేశమంతయు నిష్కంటకమాయెను. ఆపిమ్మట నాయాయుధములు సర్వేశుంజేరెను. తోడన భూపాలుడును కేశవుంజేరి సర్వేశు సర్వాత్మఁబరిపరితెఅంగులఁగీర్తించి సాష్టాంగ పడినంబులాచరించెను. అంత దేవుండు ప్రసన్నుండై, నీకేమి కావలయును కోరికొనుము నీమనోరథంబెడ నవెను. దాని కానరపాలుండిట్టులనియెను. "ప్రభూ! ధన్యుడను, మీ పాదపద్మమున శంఖచక్రప్రభావమున నారాజ్యము నిష్కంటకమాయెను. మీ యీ భక్తవాత్సల్యమిచ్చామున జగమున సుయశము సుస్థిరముగఁదోపను నాకోరికందీర్పుడు. ఈదుర్భావతారమగు శిలామూర్తిని. శంఖచక్రములం బూనకుండు నట్లనుగ్రహింపుడు. అనెను. దేవుండును నట్లయగుకాక యని యంతర్హితుండాయెను. అప్పుడెదేవుతోడన మానవమువిడును గుడుసుకైదువును గనుమటుగాయెను అటనావిగ్రహమునం గల నరమును, జిట్టివాలును మాయమాయెను. అది కారణముగనప్పటినుండియు వేంకటాద్రి మీఁదనిదివ్యవిగ్రహమున జేతుల శంఖచక్రములు కానరాకుండెను. విష్ణురూపుండగు శ్రీ వేంకటనాము విగ్రహరూపమున శంఖచక్రములు కానరామి కియ్యదియ కారణము. మనకేపని శ్రీనివాసుని భక్తవాత్సల్య మసమానము గదా!

వరాహతీర్థాదుల వర్ణనము

అంతట శౌనకాదులానూతవరుంగని, మునిపుంగవా! స్వామి పుష్కరిణీ పవిత్రములు నాకమ గల ద్వి తీర్థము లేమి? వాని కధిదేవత లెవ్వరు? వానిప్రభావమేమి? వానిగొనితెచ్చిన వెవ్వరు? వివరముగ జెప్పవే, తరింపఁజేయవే యన వారికి నమ్ముని పల్కెనిట్లని వెప్పం దొడంగెను.

శిష్యులారా! పెక్కుమారులు మీకుంజెప్పఁబడినయట్లు స్వామిపుష్కరిణి తీర్థములకెల్లఁబావనము, పుణ్యప్రదము, గంగయట్ల పావహారము, దానికి నాయకుఁడైన భగవంతుండగు కశ్యపమహర్షిచే గొనిరాబడిన వరాహతీర్థంబొప్పును బ్రహ్మాదుల భూమ్యుద్ధారణార్థము ప్రార్థితుండైన మహావిష్ణువు యొక్క మహదంశమున నీలోహితాక్షి, బిడుంకర దంష్ట్రాధారి వరాహమూర్తి జనించెను. ఆద్దేవుఁడు వరాహమూర్తి రూపతనమునకుంటోయి మహాబలు హిరణ్యాక్షుం దునుమాడి తన ముంగోరన్ భూమినెత్తి పట్టెను. ఆదేవ వా పవిత్రమూర్తి లోకరక్షార్థము వేంకటాచలమునఁబరమేష్ఠిచే ప్రతిష్ఠింపబడెను. వరాహదేవువివానము, వరాహధైవాధిధైవతము, నైయొప్పున దా నావాసార్థము, అల్కాపుష్ప, ప్రజావతి, జగత్ప్రసిద్ధ వరాహమూర్తి ప్రతిష్ఠ, తీర్థ ప్రతిష్ఠ

క్షేత్రప్రతిష్ట యొనర్చిన పిమ్మట దేవతలతో మునులతో గూడి తీర్థమాడియిట్లనియెను. ఇచ్చటకు వచ్చిన యెవ్వరు గాని తొలుదొల్త నీ వరాహతీర్థమున స్నానమాడి పవిత్రుఁడై వరాహమూర్తిని దర్శించి మ్రొక్కి శ్రీనివాసదర్శనమునఁదరింపగలరు. ఈ వరాహతీర్థమున మునుంగక, యీ వరాహదేవునర్చింపక వేంకటాద్రినాథుసేవింపఁబోయినను నాదేవుండు తనియఁడు, ప్రసన్నుండు కాబోడు, ఇదియ భగవన్నియమమని యొక పవిత్రమగు కట్టడ నుంచెను. ఆవెనుక సురజ్యేష్ఠుఁడు విధాత శ్రీనివాసుఁజూచి పెక్కుతెఱంగులం గీతంబులఁ గీర్తించి దేవుపదపద్మమ్ములు పట్టికొని నాచే బ్రతిష్ఠితమైన యీ వరాహదేవుని పూజతొలుదొల్తఁ గావలయును, దాని ననుగ్రహింపుమన నాయవ్యయానందమూర్తి వేకంటేశుండును, అద్దేవు పూజయు నాపూజయేకద. అట్లనే యగుగాత మని యనుగ్రహించెను. ఆనాటినుండియు వరాహ శ్రీనివాసదేవుల పూజక్రమమున జరుగు చుండెను. 2.ఉత్తరమున గుబేర తీర్థము కలదు. అందునస్నానమొనర్పనెల్లపాపములు నశించును. ధననంపదలును జేకూరును. అద్దిధనదునిచే బ్రతిష్ఠితమాయెను. దానికీశానదిశగ గాలవమహర్షిచే నిర్మితమైన 3.గాలవ తీర్థముకలదు. అందుమును కలిడిన, జలములు మనసారంగ్రోలిన వారికి, భుక్తి ముక్తులు రెండును నలవడును. పూర్వభాగమునఁ చిరజీవియగు మార్కండేయునిచే నెలకొల్పఁబడిన 4.మార్కండేయ తీర్థమున్నది. దానందానమాడిన వా రతనియట్లు చిరజీవులు కాగలరు. ఆగ్నేయదిక్కున బాపమోచనమును, నగ్నిస్థాపితమునగు 5.నగ్ని తీర్థమొప్పును, దక్షిణమున నరకయాతనలు తెరలింపంగలయట్టి, యమనిర్మితమగు 6. యమతీర్థము తనరారును. ఆదాపుననె నైర్ఋతి దెసను వసిష్టమున్యానీతమగు ఋణబాధల నెల్లఁదొలఁగించు, 7. రాక్షస తీర్థమువెలయును. పశ్చిమమున సద్యఃకైవల్యము నొసంగంగల 8. వాయుతీర్థమొప్పారును. వానికి నడుమన మహాపాపములయు నాశనమొనరించు 9. సరస్వతీ తీర్థము చెన్నారుచుండెను. ఈ చెప్పిన తొమ్మిది తీర్థముల నేనరుఁడు ఒక్కదినంబున స్నానంబులొనరించి శ్రీనివాసదేవుని దర్శనంబునొనరించునో వానికింబునర్జన్మంబులేక ముక్తి చేకూరును. 1. స్వామి పుష్కరిణీ స్నానము, 2. శ్రీనివాసదేవునివేంకటేశుని దర్శనము, 3. సహస్రనామపఠనార్చనంబు తప్పకనాచరింపవలసిన కర్మలు. వీనికిందోడుగ నవ (తొమ్మిది) తీర్థముల స్నానం బొనర్పనెంతయుమేలు. ఆ పుణ్యఫలమున కవధులే లేవనవచ్చును. శ్రీ వరాహదేవుని దర్శింపక యీ చెప్పిన నవతీర్థంబుల స్నానం బులొనర్పక పోవువాని జతనంబులంతగ వలింవవు, భగవంతుని పలుకులందు భక్తి శ్రద్ధలును, విశ్వాసానక్తులునుంచి యాదేవుచెప్పినటుల నడచికొనుచు నెల్లధర్మముల నొనరించుచుంబోవు మానవుఁడు ధన్యుడు, సుకృతి, భగవంతు ననుకంపనుఁ బొందఁగలవాడు కైవల్యానందముం బొందంగలండు.

తీర్థయాత్ర వైభవము

తీర్థయాత్రయందలి విధియేమి? దానికిందగు కాలము, ఫలితమునేమి? సర్వమును మాయందక్కటికంబూని చెప్పవే! యన నామునియిట్లనియెను. తీర్థయాత్రల కేగుట, దివ్యతీర్థంబులం మునుగుట యెంతయు మేలు. కానియెట్టి పవిత్ర కార్యముననేని భావముప్రధానము. పవిత్రభావమున దాని పవిత్రత యినుమడించును. భావముచెడుగైన ఫలితము శూన్యమగుటయే కాక బెడిసికొట్టనుగలదు. యాత్రలభావమును, నాచరణక్రమమును, నెఱింగి యాత్రల నొనరించువాఁడు ధన్యుఁడు. యాత్రలకుం దొరకొనువాఁడు మఱిపాపకార్యములచేతకును, వాని తలంపులకును బాసియుండ దృఢమగు పూన్కిపూని జీవితమును. బవిత్రపథమునం బెట్టవలయును. అట్టి వానినే దేవుఁడనుగ్రహించి, గతమును క్షమించి భావిని నిహపరముల నొసంగి ముక్తింజేకూర్చును. భగవంతునందు భక్తి విశ్వాసములుకలవాఁడు పాపముల పాంతకుంబోనొల్లడు పోడుపోడు. పాపంబననేమందురా? ఇద్దియెఱుంగుట యెంతయు సులభము. ఇతరులు తనకేమిచేయఁగోరునో, తాను నన్యులకదియె చేయందగును. అన్యులేది చేసినఁ దనకుంబాధయగునో దానిన న్యులకుందానును జేయరాదు. అట్టుకాదని చేయుటయ మహాపాపము. త్రికరణముల నేకరీతింబవిత్రత నలవరచుకొనవలెను. అదియ పుణ్యమునకు, ధర్మమునకుఁ గొలబద్ద ధర్మములకెల్ల నాధారము సత్యము. సత్యమె దైవము. అహింసయె పరమధర్మము. భావమునఁగాని మాటలంగాని, చేతలంగాని, యన్యుల మనమునకుంగాని, తనువునకుంగాని బాధకలిగింప కుండుటయె యహింస. అదియె మొదటి ధర్మము. అట్టిసత్యాహింసలనారాధించువాఁడె, యాచరించువాఁడె భక్తుఁడు, భగవదారాధకుఁడు. అట్టివాఁడెల్లపున్నెములంజేసినవాఁడు. ఎఱుకగల్గి గతముందలంచి, భావినూహించి, ప్రస్తుతముందిద్దికొని, యాత్రలు గావింపవలయును. బాల్యమాదిగనియత జీవితమున, ననురక్తిని విద్యనర్జించి, పడసినవాఁడై గురుజనుల భక్తిశ్రద్ధల సేవించి శాస్త్రవిధి విధానంబుల యాత్రలు గావించుటలోనె సుఖముకలదు. సద్గురువుల సేవలనైన, యాత్రలనైన సన్మతి నొనరింపం దగును. నిత్య, నైమిత్తిక, కామ్యములని కర్మలు మూఁడు విధములు. అందీతీర్థయాత్రలఁ బెద్దలు నైమిత్తికములని కొనియాడిరి. కావున నెఱిఁగి చేసిన యాత్రలుత్తమోత్తమము లగును. తీర్థజలముల మునుకలిడుచు నందిన ప్రాణులనెల్లఁ బట్టి రక్తముంబీల్చు జెలగముక్తికించనునె? తెలిసిపావనమతి యాత్రలొనరించునతఁడే, నత్యాహింసలను, సే వానక్తిని బొందిజీవించునతడే యిమ్మడి, ముమ్మడి సత్ఫలమంది, యిహవరములొంది, ముక్తిగామికాఁగలడు.

సజ్జన సంగతుఁడై, సత్కథలాలకించుచు, సత్కర్మాచరణంబుల సన్మతి యాత్రలంగావించు నతఁడె పాపములెల్లఁ దొలంగి బ్రహ్మనిర్వాణమందఁగలడు. మనుజుఁడు సత్కర్మంబుల, విద్యుక్తంబుల, మానకచేయందగును. ఆచేయు కర్మల, ఫలాసక్తిని వీడి, కేవల కర్తవ్యములుగ నెఱింగి, భగవదర్పణబుద్ధి నొనరింపఁదగును. ఫలాసక్తిలేని కర్మాచరణము చేతనే పరమపదము చేకూరును. కర్మాచరణమున, ఫలాపేక్షయే జనన,మరణములకుఁ గష్టసుఖముల కారకము. సద్విద్యా సంప్రాప్తిని విజ్ఞానమునొంది, కర్మణ్యుఁ విద్యుక్తము వీడక, యాపేక్షనొందక, కర్తవ్యకర్మ లొనరించు వాడు ఐహికాముష్మికములందియు నీటందామరాకుంబలె వానినంటక పరమపద మందును. విద్యాప్రాప్తిచే మననశీలుఁడగును. మననశ్రవణంబులచే, శ్రద్ధాసక్తులొదవును. శ్రద్ధాసక్తులచే భక్తికలుగును. భక్తిచే భగవానుఁడు శ్రీహరిప్రసన్నుండగును. యాత్రలు, శాస్త్రాలాపంబులు, శ్రవణమననంబులు నొనరించుచు, దేవునెఱింగి, ప్రసన్నుంజేసికొని, తరింపందగును. తొల్లిదేవతలు, వసిష్టాది ఋషులు, నెల్లరు మహాత్ములును, శాస్త్రంబులలీనులై, తీర్థంబుల నధివసించి, భగవాను నధోక్షజానర్చించి, యాదేవుంబడసి తరించిరి. పవిత్ర భావముతో దృఢ విశ్వాసముతో నొనర్చిననే యాత్రాఫలము, తీర్థస్నానఫలము, కోటిగుణితమై ఫలించును. అవిలేనినాడంతయు వ్యర్థము. విద్యా వినయసంపన్నుండై సత్సంగమున సత్కథలాలకించుచు, సదాచరణ తత్పరుండై మనసును మార్చికొని జీవితమును సత్పథమునకు మరల్చి తీర్థయాత్రావైభవముల నెఱింగి, భక్తి శ్రద్ధలతో విశ్వాసముతో, నాచరించు నాతఁడు పాపవిదూరుఁడై యిటనటు సుఖములంది కడపటఁ బరమపదముంబొందఁగలఁడు. ఎందెందు నెవరెవరు తీర్థయాత్రలంజేయఁ బోయినను తన్నియమములెఱింగి, భగవదర్పణమ్ముగ తూచతప్పక యాచరణమున నుంచి సత్ప్రవర్తనులు, సదాచరణులునై తరింతురుగాక. ధనధాన్యాదికములు, గలకలుములు వేంకటాద్రిదేవున కర్పణంబుగఁ జేసిజీవితము దేవునకై కడవనేర్చి యలసటలేని యవిరళోత్సాహమున సాగింతురుగాక.

వివశు చరిత

మున్నొకపత్తనంబున నొకయువకుండు వివశుండనువాఁడుండెను. వాఁడు విద్దెలంబడయ గురువులకడంజేరియు నావిద్దెలయందాసక్తి లేనివాఁడై యిచ్ఛవచ్చినరీతిం జరించుచుండును. ఎందేనియువతులు రూపవతులు కండ్లఁబడిన నోటికి వచ్చినటులం బ్రేలుచుండును. పరులెవ్వరును గనకుండఁ గొంగులులాగియు, జడలూచియు మొదలుగ నవమానములకుంబాలువఱచుచుండును. అటగురువుల కడంజేరి వారియానతిం

దలఁదాల్పక యుంటయకాక వారేమేని దుండగమును మానుమన్నఁ గష్టించిచదివి విద్యనభ్యసించుమని యన్నవారింగొట్టఁజూచును. ఇటులుండ నొకనాడు వానినొకగురువు దౌష్ట్యమునకుంగినిసి యిట్టిచేతలు నీకుందగవని గట్టిగ మందలింపఁ గినిసి తెఱువునం బడిపోవు నాగురుని వాఁడు రాతంగొట్టి పడఁగొట్టి గిట్టించెను. తలిదండ్రుల మాటలెందును సరకుచేయువాఁడుకాఁడు. ఇట్టివిట్టివె యెన్నెన్నో పాపముల వాని జీవితము నడచెను. వానిపాపములెల్లంబండెనోయన వానికి శ్వేతకుష్ఠరోగ మావహించెను. వానిపాపంబులిన్ని యన్నియని యేమియెన్ననగును. ఒకవంక గురుద్రోహము, మఱియొకవంక పరవనితలకు నవమానాచరణము, తలిదండ్రుల నిరాదరణము, ఇట్టివెన్నెన్నియో పాపకార్యముల భయంకర పరిణామమే వాని యారోగము. అంతియకాదు. వానియారోగ మానాట కానాఁడు వింత వికృత రూపమునఁబెంపుకన, వానిపడు పాటులకు వెతలకు మేఱకాన రాకుండెను. దేహము ముక్కముక్కలుగాన్గె, యవయవముల రూపులేక పుండ్లతోఁ జీములు కట్టి క్రిమికీటకములు మీఁదఁబడి తొలుచుచుండ వానిందోలుకొను శక్తి యుంజాలక వానిపొందు యాతనయమయాతన యెయనవలెను. లోకనిందయు మితిమీఱనెవ్వరును వాని మోముంగూడఁజూడ నేవగించి తొలంగిపోసాగిరి. ఒకనాఁడాకస్మికముగ వానియింటి కగ్గియంటికొని యున్నదంతయు దగ్ధముకాగా నయ్యోయను వారేలేకపోయిరి. బందుగులుంబాసిచనిరి. వాఁడూరుననుండఁ జాలక రేయికి రేయి గుంటుచు దొర్లుచు దొర్లుచు నెట్టులెట్టులో బయటకుంబోయెను. అటవానినక్కలు కండకండగఁబట్టి లాగికొనిపోయిరి. ఆభయంకర నరకలోకమున నాతఁడనుభవింపని యాతనలులేవు. అందెన్నెన్ని విధముల నరకయాతనలు కలవన్నియు నాతనికి ననుభావ్యము లేయయ్యెను. అటవాడు పొందుదుఃఖమెంతెంతయో. వానికి విముక్తియే లేనటులుకాగాఁదనగత జీవితమునకెంతదురపిల్లెనో. ఎంతవంతనందిన నేమగును? అదియంతయు గతజలసేతుబంధనమేయయ్యెను.

ఇట్లెన్నెన్నియో వత్సరములు గడచిపోగా వానివంశాపత్యమొకండు పావనుండను వాఁడు వానిపాపజీవితమునెఱింగి తలంచివగచి వేంకటాద్రికింజేరి పవిత్రహృదయమున గాఢమగు దైవభక్తితో విశ్వాసమతిశయింప నొకదినమంతయు, రేయియుంబవలును నాదేవుని కటమున దీపము వెలిగించి యారాధనముంగావించెను. ఆపుణ్యఫలమున నావివశునియు ఘోరపాపములన్నియు సూర్యునికటమున విరిసిచనిన చీకటులటులఁ దొలఁగిపోగా విధ్వస్తపాపుండై యమదూతల ధిక్కరించి విష్ణులోకమునకుంబోయెను. అజ్ఞారే! వేంకటాద్రిని విశ్చల భక్తిని వెలిగించిన దీపారాధనఫలంబు వెలిగించిన వానినే కాదు వానివారిం దరింపఁజేసెడిదగునుగదా!

దేవు నికటమున నిర్మలచిత్తంబున భక్తిశ్రద్ధలతో దీపారాధనమొనరించునతఁడు మఱి దుఃఖమెఱుంగకయుండును. నిత్యసుఖానందములందేలియాడును. అంతయకాదు. అటశేషశైలమున దేవదేవునికటమునఁబవిత్రహృదయముతో నేచిన్ననత్క్రియ యొనర్చినను, నింతదానమొనర్చినను నదియెంతెంత యోకాగాఁ గల్పాంతమ్ము దనుక నవిచ్ఛిన్నముగఁ బుణ్యఫలంబునొసంగుచునే యుండును.

దివిని దేవజన్మముకంటెను భువిని మానవజన్మము శ్రేష్ఠము. ఇటభూమిని వారొనరించిన పున్నెముల ఫలమనుభవించుటకేనట స్వర్గమునవారిపుట్టువు. అటమోక్షము నొందఁదగు కర్మలు పొనరింవవారికధికారములేదు. చేయనుజాలరు. ఆపుణ్యఫలానుభవము పూర్తికాగావారు మఱల భూమిని బుట్టవలసినదే; కర్మాను సారముగఁ బ్రవర్తించి ఫలములననుభవింపవలసినదే. ఇకమానవులకన్ననో,వారి ప్రారబ్ధములనుభవించుచున్నను ముక్తింబొంద సత్కర్మల సన్మతి నొనరింపఁ దరింప నధికారము కలదు. కావుననే సద్గతికి, మోక్షమునకుంబోఁదగు సత్కర్మల సన్మతి నొనరింపం బెద్దలు ప్రేరేపించుట, దేవునుద్బోధ. అట్టి సర్వోత్కృష్ట మగు మానవజన్మ మెత్తియు దుర్మతిని తమమానవతనే వమ్ముచేసికొని దుర్గతులకుం బోవునాయధమజీవినే మనవలెను. కావున మానవులము మనము, కాలమునేమియు వ్యర్థము చేయక సన్మతిని సత్కృతులఁ దరింపఁదగు మార్గమున చరింతముగాక.

వేంకటాద్రికింగల పలునామములు - దాని మహాత్మ్యము

పూర్వమున నొకపుడు ముల్లోకములందిరుగుచు మహతీవీణను గొని మీటుకొనుచు శ్రీహరింబాడికొనుచు నారదమని నత్తముఁడు మహాత్ముఁడగు భృగుమహర్షి యాశ్రమమునకుంజనెను. వచ్చిన దేవర్షిఁగాంచి నయంతన యా తపోధనుఁడు శిష్యులతో గూడి లేచి యెదురు వచ్చి యర్ఘ్య పాద్యాదులిచ్చి యర్హ పూజలనర్చించి కుశల ప్రశ్నలైన పిమ్మట నిట్లనియెను. ఓ నారదభగవానుఁడా! మీరెందుండి యెందేగుచు నిటకరుదెంచిరి? తెలియ జెప్పవేయన, దేవర్షివర్యుం డిట్లనియెను. ఉత్తమోత్తమ తీర్థంబుల నొప్పు, నవ్య యానందస్వరూపుడు. శ్రీమహావిష్ణువు లక్ష్మీ సహితుఁడై దివ్యవిహారముల విహరించుచు నెందు భక్తజనులకుం బ్రత్యక్షముగఁదోచి వరదానము లొసంగునో, యెచటఁదపమాచరించినఁ దాపసులకుందొందరగ సిద్ధిచేకూరునో అట్టి పవిత్రశేషశైలము నుండి నేవచ్చుచున్నవాఁడను భగవన్నివాసమగు నాశైలరాజమునకుం గల నామము లెన్నియో మహాత్మా! ధన్యతపోధనాయాలింపుము.

ఉత్తమక్షేత్రము, ఉత్తమ తీర్థస్థానము భూమండలమున వేంకటనగనామకంబు. అద్దియెల్లపాపముల వినాశమొనరించునద్దెపున్నెముల నెంతయుఁబెంపొందించునద్దె యెప్పు పవిత్రక్షేత్రము. అద్దాని వర్ణించి చెప్ప వాణీధవునకును గాదు నెల్లదేవతల కారాధ్యదైవతంబు, భక్తవత్సలుఁడు, కమలాకాంతుఁడు వైకుంఠముంబాసివచ్చి కలుముల చెలితో గరమనురక్తి వినోదవిహారముల నానందించుచుండును. దానికి నంజనాద్రి, శేషశైలము, గరుడాచలము, తీర్థాగము, శ్రీనివాసనగము, చింతామణిగిరి, వృషభాద్రి, వారాహమని భృత్తు, జ్ఞానక్ష్మాధరము, కనకకుధరము, నానందాహార్యము, నీలశిఖరి, సుమేరు శిఖరాచలము, వైకుంఠ గ్రావము, నారాయణధరాధరము, పుష్కర పర్వతము, మొదలుగా గలపలునామముల నొప్పుచుండును. బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులుగాని మఱేజాతి వారుగాని స్త్రీలుగాని పురుషులు గాని పవిత్ర భావమున నీ నామముల మననము సేయు వారును, ఎల్లపాపబంధనములుందెగి నశింప ముక్తిగాములగుదురు. ఈ బ్రహ్మాండ మందెందును నావేంకటాద్రికిం దుల్యమగు దివ్యక్షేత్రము లేదు. అందలి తీర్థములకవ్వియే సాటికాగా వేంకటాద్రీశుఁడే దేవుఁడు వేరొండు దేవుండు లేడు; లేడు. ముందును గలుగఁబోడు.

ఇంతయు విన్న భృగుముని తిలకుఁడు నారదుంగని, యాదేవుండుత్తమమగు వైకుంఠమునుగాఁదని వీడి తానై వచ్చి యావేంకటగిరి నేలనివాసమొనర్పవలసి వచ్చెను? చెప్పవే యన నారదుండిట్లనియెను. ఒకప్పుడు నేను నారాయణ దేవుం దర్శింపఁ బాల్కడలికింబోయితిని. అక్కడఁ గాంతివంతము, ప్రతిభాన్వితము శ్వేత ద్వీపముం గనుంగొంటిని. అందుఁగల్పద్రుమ వన మధ్యమున ననేకామితోజ్వల రత్నజడితములు, సువర్ణమయములు నగు స్తంభముల శోభిల్లుచుఁ బెక్కు దినకరు లొక్కుమ్మడి నుదయించినట్టుల ప్రకాశంబున నొప్పు నొక్కదివ్యభవనంబును, దేవ శ్రేష్ఠులకుం బ్రాప్యంబు కాని దాని, భక్త జన సుగమ్యంబగుదాని గనుగొంటిని. అందుదేవుని శ్రీవిష్ణుని వైనతేయ, సహస్రఫణాదిపార్షద సంసేవితుఁడై పేరోలగమునం గొలువు దీరియున్న వాని గాంచితిని.

ఆహాయేమి యాదివ్యతేజము! వెడదలగునాకన్నుదమ్ముల నుండి కురియు జాలివెన్నెల, నామోమందమును జెప్పనెవరికగును. అదో! జీవుల కెల్ల నేకైక కారణ మాదికారణ మాప్రభువు. తెల్లని కాంతులంజిమ్ము నాయనంత శయ్యను వేవేల మెఱుపుల వెలుగులఁ జిమ్ము బంగరు బట్టతో నీలమణి కాంతులం జిమ్ము దేహముతో, విపుల శ్వేతనగమున విద్యుత్కాంతుల వెలయు కాలాభ్రమునట్టి యాదేవుంజూడనేవలయును. అజ్ఞారే! యిరువైపుల నాలోకమాతలు భూదేవీ శ్రీదేవులు కూరుచుండి పదము

లొత్తుచునున్నారు. దుష్టులశిక్షింప శిష్టుల రక్షింప నొడయలు శంకచక్రము లిరుపజ్జల నాశ్రీదేవునాజ్ఞలకై వేచియున్నటులున్నవి. చెక్కులపైఁగాంతులఁ జెలగాటలాండించు చెవులకుండలము లొప్పుచుండ శ్రీవత్సలాంచన విరాజిత విశాల వక్షము నొప్పువైజయంతి మాలావిభూషితు, కోటిసూర్యప్రభాభాసిత కిరీటోజ్వలోత్తమాంగు, సౌందర్య రజోదధి సకల పాపహరుఁ గౌస్తుభమణి మండితు, మణి మౌక్తికహార విరాజితోరస్థలు, చందన కర్పూరాది సుగంధ విలేపన విరాజితు, శుకభరద్వాజ మార్కండేయాంబరీష యాజ్ఞ వల్క్య పుండరీ కాదిమహర్షులు చుట్టియుండఁదనయట్ల శంఖచక్రాది చిహ్నాములం బూని యున్న ప్రహ్లాదాది భక్తవరులు పరివేష్టించియుండ సనకసనందాది యోగి వరులు ప్రస్తుతు లొనరించుచుండ వినోదించుచున్న వాని యోగ్యజనులకు భోగములు, సుఖానందములు, భుక్తి ముక్తులు నొసంగువాని, వెఱపుగదుర, వినయ వినమ్రులై, బ్రహ్మాదులు నికటమున నిలిచి సేవింప సాదరమ్మునఁదనుపువాని, జగన్మోహనుని శ్రీనివాసునినేఁ జూడగంటిని, అవ్వడాదేవుఁబలుతెఱంగులఁ బ్రస్తుతులొనరించి, తలవంచి, నమస్కరించి, భక్తి తన్మయత నట్లే నిలిచియుంటిని. నన్నుంగని వంతన యాదేవుండును ముద్దుల మనుమడా రమ్మురమ్ము. ఇటఁగూరుచుండుము యనుచు మిక్కిలియుఁ బ్రేమ సంభరిత నయనమ్ములం జూచుచు నరుణాధరమ్మునఁజిఱునవ్వు చిందులాడ నిట్టులనియెను.

నాయనా! నారదా! నీవెల్లలోకంబులందిరుగు చుందువు. నీవు కానని తావులుండవు కదా! నాయుండుటకు, విహరించుటకు, హాయిగ విశ్రమించుటకుఁదగిన మంచివసతుల నొప్పుతావెందుఁగలదు. అట్టి దెందేనియున్న వచియింపవే యన్న నేనిట్లంటిని. ప్రభూ! ముల్లోకముల మీయెఱుంగని తావెందుఁగలదు. నాయందున్న ప్రేమాధిక్యముననే మీరునన్నడుగుచున్నారు. అంతియకాదు మీరు కావలయుననుకొన్ననెక్కడనేని యట్టియనుకూల మగుతావును సృష్టింపంగలరుకదా! అగునగు మీకు విహార యోగ్యమగు రమణీయప్రదేశమొండు నేగాంచితిని. వింతయు వినోదమునుంగొల్పు నాతావున కుద్దియగు నెడనెందుంగానను. ఆ మనోహరస్థానము మీపాదపద్మోద్భవమగు పావనగంగానదికి దక్షిణముగ రెండువందల యోజనముల దూరమున దండకారణ్యమునఁ బూర్వసముద్రమునకుఁ బడమటి దెసనేబదిమైళ్ల దూరమున నొప్పుచున్నది. అయ్యో! దేవ! అందలి ప్రకృతి యెంతయునందమైయొప్పి నటనుండు మనుజులు హృదయ వికారులైయున్నవారు. వారు కలిమల సంకలితులు. వేషములకుం దపసులు వేదా ధ్యయనమును ధర్మచింతయు లేనివారు. ఇక సామాన్యుల మాటఁజెప్పనేల? మానసిక చింతల రోగముల సంగ్రస్తులై యున్నవారు. వారు పట్టి పోవున దెల్ల చెడ్డమార్గములనె. నీపాదచింతనయె వారెఱుంగరు. వారలనను గ్రహింపనైన నీవచట నెలకొనందగును. అచట నీయునికి చేనైన వారు తమ కలుషిత భావములు వీడి, పట్టిపోవుచున్న పాడువందలు విడిచి పవిత్రులై పూతభావులై తరణోపాయముంగాంచగలరు. అనవిన్నయా దేవుడు

నాతో నిట్లనియెను. అట్లయగుఁగాక. భావినిఁగొంతకాలమునకుఁజోళరాజునకుఁ జక్రవర్తియనునొక కొమరుఁడు కలుగఁగలఁడు. అతఁడు మద్భక్తుడైయనన్య శ్రద్ధ ననర్చింపంగలఁడు. అతనిననుగ్రహింప నాఁడటనే నెలవుకొనఁగలను. అదియనాకు వినోద విహారస్థానము కాఁగలదు. అనుచునటనున్నయాది శేషుంగని చిరజీవీ విన్నాఁడవు గదా! నారదుపలుకులు. నా యిష్టులందెల్ల నీ విష్టుఁడవు. కావున నోయనంతా! నాకైయొక యిష్టకార్యంబొనరింపుము. నారదుఁడు చెప్పిన యాతావునకు రయమ్మునఁ బొమ్మ. అటనాక్రీడలకుందగుమంచి చోటుంగని యయ్యెడ నీవు నొకసురమ్య పర్వతంబవె నెలవుకొని యుండుము. ఇయ్యదియ నాకోరిక. తగుసమయం బుననేవచ్చియట రమారమణితో నివసింతును, విహరింతును. అనుచున్న దేవునుత్సాహోత్పుల్ల వచననంబుల నాలించి యాతడవుల నిడుపడు తనిసి తబ్బిబ్బయి జేజేల జేజేఁగని యిట్లనియెను. దేవా! ధన్యుడను. అనుగ్రహింపఁబడితిని. నేబోయియటఁగొండగ నుందును. మీరటనాపై వసియించి సానువులఁ గందరములఁ దటముల విహరింపుడు; లీలావినోదము లొనరింపుడు. మీ యాజ్ఞనట నాపైఁబలు నదులు తీర్థములు సరసులు వెలసివిలసిల్లుం గావుత. అటఁజేరిన వారితపసులు తొందరగ ఫలించుగావుత. చరాచరులగు జీవులటఁజేరి కొల్చిన వారికోర్కులు ఫలించి సుఖించి తరింతురుగాకయని ప్రార్థించెను.

దేవుఁడాతనివినతులెల్ల మన్నించి యిట్లనియెను. ఓయీసహస్రఫణా! నీయడిగిన వెల్లనగుఁగాక. ఇందునీకైకోరిన దేమియులేదు గదా. నీపరోపకార చింతయు నౌదార్యమును నెంతయు మెచ్చుఁదగినవి. అచ్చట భక్తి శ్రద్ధల నొనరించు, తపంబులకు, దానధర్మములకుఁ గొంచెమునకె కొండంతగ సంతసింతును, ఎంతెంతయొ ఫలసిద్ధిం గూర్తును. మనసున నన్బట్టిన ప్రాణుల కెల్ల నే దర్శనంబిత్తును, గోర్కులు దీర్తును. శ్రీభూనీళాసహితుఁడనై నేనటనెయుండి తనిసి యెల్లరఁదనియింతును. అనియచటన చెంతల నున్న ప్రసన్న ముఖులఁ బద్మదళాక్షుల ఇందిరా నీలలంగని భగవంతుండిట్లనియెను. శోభనవతులారా! మీరు మీచెలికత్తెలతోఁబోయియట నిలువుఁడు. నారదుతలఁవు ననునరించి మేమాతావును క్రీడాస్థలముగ నొనరించికొనఁబోవుచున్నారము. అనెను. వారును వల్లె యన నా దేవుఁడట నిజసేనానింగని విష్వక్సేనా నీవును నిపుడె నీపరివారముతోఁ బార్షదులతో, బ్రహ్మరుద్రేంద్రాది దేవతలతో, యక్షరాక్షస సిద్ధ సాధ్య విద్యాధర, కిన్నరులతో, నాగులతో, ఋషిముని యోగులతో శేషాద్రికింబొమ్ము; ఆలసింపకుము. మేమునట లచ్చితో, పుడమివడతితో, నీలాసుందరితో నివాసముంజేయఁ బోవుచున్నారము. ఆటనుండియె సాధు సంయములనను గ్రహింపంబూనితిమి, అనియెను. ఆమోద నెల్లరితో దేవుఁడును దేవేరులతో గరుఁడారూఢుఁడై శేషాద్రికిం బోయెను. అనిచెప్పిన నారదు నాలించిన భృగుమహర్షికలహాశనుంగనియిట్లనియెను.

శేషుని శైలరూపము - శ్రీశైల మహాత్మ్యము

ఓ మునివరా! శేషుఁడే శైలంబాయెనంటిరిగదా. ఆతని శిరః ప్రదేశంబెట? పుచ్ఛమెచ్చట? అనానారదుండిట్లనియెను. ఓభృగువరా! అదక్షిణ కైలాసమను, ప్రసిద్ధినందిన కాళహస్తి నెఱుంగుదురు కదా! శుభములంగూర్చు శంకరునకు నిలయమగు నదియ యాయనంతుని తలకడం గలదు. అట కుత్తరమున దూరమునంగల శ్రీశైలమను పేరున విఖ్యాతమగునది యాతనితో. కగఁజెప్పఁబడుచున్నది. ఆశ్రీశైలనగరాజమున భవ్యమగు నీలకంఠాశ్రమ మొప్పును. అందుండి వ్యాఘ్రపాదుడను మునివరుఁడు, జితేంద్రియుఁడై నియమమున నీలకంఠుంగూర్చి చిరకాలము తపమొనర్చి యాతని సంతృప్తునిజేసెను. దేహార్ధ భాగంబున లోకమాతభవాని యెప్పియుండ గైలాస మట్టులఁదెల్లనికాంతులనొప్పు వృషభరాజము నధిరోహించి ప్రసన్నచిత్తుఁడై చుట్టును భ్రమదులు సురసిద్ధ గంధర్వాదులుం గొల్చిరాగ గరుణామృత రనవృష్టిం గురియించుచుఁ గోరిన కొర్కెలెల్లందీర్చి భక్తులం బరితృప్తుం జేయు కోరికను వచ్చియట చంద్ర శేఖరుఁడు ప్రత్యక్షమై మునికెదుట నిలిచెను. దేవునింగన్న యాతఁడు మోదము ముప్పిరిగొననిట్లని ప్రార్థించెను.

శా॥ శ్రీకంఠా గిరిజామనోహర నినుం జిత్తంబునం దెప్పుడున్
బాకారి ప్రముఖాది పూజితపదుం బ్రార్థింతు, నీదీను న
స్తోకంబైన కృపారసంబునఁగడుం దోగాడుచు న్వచ్చి వే
సాక న్బానిన మీదు ప్రేమ నహహా శక్యంబెయూహింపఁగన్

.ఆ.వె॥ భక్తి నెడఁద మిమ్మ్ము భావించినంతన
దోసమెన్న కపుడె తోతువోమ
నుబ్బులింగఁడనఁగ నొప్పెడు కారుణ్య
మూర్తి భక్త వరద మొగుతుకైలు

కం॥ పుట్టింతువు పోషింతువు
గిట్టింతువు లోకములను గ్రీడగసతమీ
వెట్టిడివో నీయాటల
బెట్టెదు మము సిలుగుల నివి వేడుక లేమో

కం॥ కన్నుల పండువుగా నా
పన్నశరణ్యుండ! కానఁబడివాడవయా
యెన్నగనిదెపదివేలుగ
పన్నగ భూషణ గిరీశ పశుపతి యభవా!

కం॥ చిక్కువు జపములఁ దపముల
జిక్కువు దానముల, భజన చేతల; నెడఁదన్
జిక్కని భక్తిని గొలిచినఁ
జిక్కిన క్రియ; నెటిఁగి కొలుతు శితికంఠహరా !

కవిరాజ విరాజితము

ఒడలిసగంబున నుర్వి ధరాత్మజ
యొప్పుగ నౌదల గంగమయున్
జడలను జాబిలి, రేఖయు మేనునఁ
జక్కనలందిన బూది పొడల్
తొడవులు గాగ భుజంగమ సంతతి
తోరము ప్రేమరసంబెడఁదన్
గడుకడు నొప్పుఁగఁ దోఁచిన దేవర
కావుమ యోగిజనాభరణా!

తే॥గీ॥ గుండెనిండుగఁ బ్రేమ; మైనిండబూది.
ఔదలను గంగ జాబిలి; యగ్గినుదుట
రమణి సామేన, మిగుల విరక్తి మదిని
పొంతనంబెందు? దేవ! నిన్బాని కొల్తు

ఆ॥వె॥ మునులు, సురలు, పలుకుపొలతి, యనంతుండు
నిన్ను నెన్నఁ జాల కున్న యెడల
నెంతవాడ నిన్ను నెన్నిక వినుతింపఁ
గామితార్థ దాత! కామదహన.

వ॥ దేవ నీవొక వింతసమస్య నిన్నుఁదెలియఁ జెప్పనుగా దేరి కైన గాని నిర్గుణుడవీవు నిర్వికారుడవు నీవు. రూపమేలేని నీసృష్టి రూపమయము॥ అద్ది త్రిగుణాత్మకము శుద్ధవికారము. నీవు విషమనేత్రుఁడవు కాని సమదృష్టి నీది॥ ఐశ్వర్యవంతుఁడ వాది భిక్షుడవు. అణువునకణువగు నీవంతట నిండియుంటివి. మహత్తునకు మహత్తునీవు అణువునను నిమిడియుంటివి. నిన్నుఁదెలియుదు మనువారును దెలిసితి మనువారును దెలియని వారలె. నిన్ను నీవయెఱుంగుదువు; ఒరులకుంగాదు తెలియ నీవిట నాకన్నులకుందోచితి వన్ననది నీ యపార కరుణయ.

అనుచు మఱి మాటరాక యతఁడట్ల నా దేవునెదుట నిర్నిమేషుడై కనుచు నుండి పోయెను. వానింగనుచున్న శంకరుఁడు నిట్టులనియెను.

వత్స! నీతపంబున కెంతయు మెచ్చయ్యెను. నీకోరిక నీయ నేనిటకు వచ్చితిని. కోరుమా! యిచ్చెదనన విని మునియిట్లనియెను.

కరుణాసాగరా! సర్వలోకైక కారణా! విశ్వాకారా! భగవంతుఁడా! వృషధ్వజా! ప్రసన్నుండవగుము. ప్రసన్ననయనా! సూర్యచంద్రులె చక్రములుగ గలిగిన భూమియె రథముగ, వేదములె యశ్వములుగ, వేదకర్త బ్రహ్మయ సారథిగ, ముక్కోటి దేవతలకిరవగు మేరువె సుదృఢ కార్ముకముగ, దానికి వాసుకియ మౌర్విగ, దానవాంతకుఁడు దామోదరుఁడె బాణముగఁ జేసికొని త్రిపురములు బూదియొనర్చిన యో త్రినయనా! చంద్రమౌళీ! వందనములివే గ్రహింపుము. నీదర్శనమే మహాభాగ్యము. ఇఁకనే కోరవలసినదేమున్నది? అయిన నిట్లగుఁగాక. మీరలిట నీయాశ్రమమున దర్శనం బిచ్చి నన్నుగ్రహించితిరి. ఈమోదను. మీరెల్లపుడీ యాశ్రమమునె నెలవుగాఁగొని వసింపుడు. ఈయాశ్రమము మీపేరుననే ప్రసిద్ధంబగుగాక. ఏమానవుఁడీ పుణ్యతీర్థమున నొక్కమారును మునుగునో యాతఁడా పున్నెమునఁ బరిశుద్ధ చిత్తుఁడై పురుషార్థ సిద్ధి నంది పరమార్థ సిద్ధియు నొంది తరించును గావుత; అనియట్టి నిలిచిన యాతనింగని మహేశుండును. భక్తవరా! నీకోరిన కోర్కలన్నియు నట్టులెయగుఁగాక. అని యానాటినుండియుఁ బార్వతీ సహితుఁడై యాపరమేశుఁడుతానందుననే వసింపసాగెను. నాటినుండియునది నీలకంఠా శ్రమమను పేరునకెక్కెను.

పర్వతరూపుఁడగు నాశేషుని వక్షభాగమున బ్రసిద్ధమగు నహోబిలాఖ్య పర్వత రాజమున్నది. అద్ది శ్రీ నృసింహదేవునకుత్తమ పుణ్యనిలయము, సర్వసిద్ధిదము. హిరణ్యకశిపు శిక్షించి, భక్తవరు ప్రహ్లాదునను గ్రహింపంగోరి, లోకావనదక్షుఁడానరహరియట బ్రహ్మేంద్రాది దేవతలతో ఁదోచి తిరముకొనెను. దానికిందీటగు తీర్థస్థానమొండీలోకమున నెందునలేదు. దీనినొక్కపరిదర్శించి నంతన జీవులు ముక్తులగుదురు. అందొక్కదినమున వసించిన వాడెల్ల పాపములనుండియు ముక్తుడై విష్ణులోకమునకుంబోవును. ఇఁకనటఫణాఫణి ప్రదేశమున శ్రీ వేంకటాద్రి యలరారును. ఆదియ శేషాద్రి, వృషభాద్రి, నారాయణాద్రి మొదలుగ నామముల విరాజిల్లుచున్నది. బ్రహ్మాది దేవతలును వందలు వేలు వత్సరములు శతశతముఖమ్ముల దాని మహిమను వల్లింపంజాలరు. అందలి నదులమును కలిడి, తపసులొనరించి తరింప నగస్త్యాది మహర్షులును సురసిద్ధ సాధ్యాదులును నెదురుతెన్నులం జూచిచూచియటఁజేరి పుణ్యపవిత్ర పుష్కరిణుల మున్గిదేవుంగొల్చుచుందురు. అమర వరులు వలురూపంబుల ఫలవృక్షములుగాఁ బక్షులుగా లతలుగా నటరూపందిరా యనునట్లుండు నందలి ఫలవృక్షలతాదులు పశుపక్ష్యాదులు.

సప్తమాధ్యాయము

నారాయణాద్రియనుపేరు కల్గుట

భృగుమహర్షి నారదమునివరుంగని, దేవర్షి పురుషోత్తముఁడా వేంకటగిరింజేరి నివాసముండి, పిమ్మట నేమేమి వినోదమ్ములొనరించెను. ఆదేవుని దివ్యలీలలేమి? ఎల్లవిషయములు వివరించి చెప్పుము. అన నారదుండిట్లనియెను. భృగుమునివరా! మహదానందము. ఆదేవుని లీల లెంతయు వివరముగ నీకుంజెప్పెద. అవి యెల్లవిన నీవ తగినవాఁడవు. ఆలింపుము.

వివిధ ధాతు విరాజితమ్మును, సెలయేళ్లకలకల ధ్వనులచే వీనుల విందొనర్చు నదియు పనస, పంపర పనసమామిడి జీడిమామిడి జామ,రేగు,సీతాఫలంబు రామాఫలంబు నేరేడు వెలగ, ద్రాక్ష, నారింజ, బత్తాయి కమలాఫలంబులాది ఫలవృక్షముల చేతను, జాజి, విరజాచి, మల్లిక మొల్లపొగడ మొగలి చామంతి గలిగొట్టు కడిమి, గురిజ మోదుగు నందివర్ధనము మొదలగు పూలచెట్లచేతను, లతల చేతను మంచి గంధము, మద్ది కంకేళి వెదురు గోరంట, చీకటి మ్రాను, తుందు, గవిసె, యాదిగ పలుతెఱంగుల చెట్లచేతను నందమై కనువిందొనర్చునద్దై, ఏన్గు బెబ్బులి, జెడల మొగము, గురుపోతు, నెనుపోతు లావులాలపోతులాదిగ జంతుసంతతుల చేతను, నెమలి కోకిల, గోరువంక, చిలుక లాది పక్షులచేతను, నింపుగలిగించునద్దై, వివనింపగు కలకూజితముల నొప్పు నానారత్నరంజిత మగు నాకొండనెత్తమ్మునకా యవ్యయానందు డనాదినిధనుఁడు, భగవానుఁడు కమలాలయతో నవతరించి వినోదించుచుండెను. అప్పుడ నారాయణుడను విప్రుడు తరింప నాసగొని భగవంతుంగూర్చి యొకయెడఁ గడునిష్ఠఁ దపంబాచరించుచుండెను. అదిగన్న నలుమొగంబులవేలుపా పాఱునెడఁ బ్రసన్నుండై కనికరమూని యాతనికిం దోచి యిట్లనియెను. నాయనా! ఇటఁగాదు నీతపము. నీవిపుడపోయి యావేంకటాద్రిని స్వామిపుష్కరిణీ తటంబున నుండి లోకారాధ్యభక్తవత్సలు శ్రీహరింగూర్చి తపం బొనర్పుము. అట దేవుండు నీకు ప్రసన్నుండగును. కోర్కులు ఫలించును. అనఁగా నాజన్నిగట్టప్పుడ పోయి, భగవంతుందర్శించుకోర్కెను శేషాద్రిని చేరి స్వామి పుష్కరిణికి నుత్తరతీరంబున నాశ్రమంబును బొనర్చికొని, యింద్రియములను మనసువశమున నుంచి, యామనసును జీవాత్మను జేర్చి, జీవాత్మను బరమాత్మకధీనమొనర్చి సమాధి నిష్ఠితుడై యోగారూఢుండై, దృష్టినాసికాగ్రంబున నిలిపి, చాలకాలముదనుక తాపసులకును వెక్కసముగఁదోచునట్టి. దుష్కరమగు నట్టి తపస్సునొనరించెను. ఆతఁడట్టి తప మొనరించుచుండ నచటి వృక్షలతాదులు ఋతువుల మఱచినోయన నెల్లవేళలఁ జిగుళ్లతో

మొగ్గలతో బూలతో ఫలములతో విరాజిల్లుచుండెను. జంతువులును దమసహజవైరములు మఱచి, యన్యోన్యమైత్రిని నొండొంటి సేవలమసలసాగెను. తపఃప్రభూతమగు నామలను బ్రేమ శాంతులలుముకొనెను. అత్తరినాతని తపస్సున కెంతయు నలరి వాసుదేవుఁడు వేంకటాద్రీశుఁడు శ్రీ భూనీళాసహితుండై, సుమేరు శిఖరమునట్టులు వైనతేయు నధిరోహించి, నారాయణ విప్రునకెదుటఁ దోచెను. సుప్రకాశిత సువర్ణ రత్నమాల యురమున వ్రేలుచుండఁబెక్కు మెఱుపులొక్కుమ్మడిదోచినట్లున్న దేహ కాంతులతోఁ బుండరీకాక్షుండు, తానెపుడెట నవతరించిన నాతనతోడన తానును నవతరించి తోడునిడని, భక్తుల యెడలఁగరుణా దృక్కులఁబఱపి ప్రోచి రక్షించు కమలా సనఁ గమలనయన దోడుచేసికొని, సర్వంసహాను, కుమారినీలను పజ్జనిడుకొని, పచ్చని బట్టుంగట్టి, వనమాలాలంకృతుఁడై శ్రీవత్సలాంచనముతో, దులసిమాలతో గౌస్తుభమణి భూషణముతోఁ, గమలదళనేత్రుఁడు సింహమధ్యముఁడు, నీలాంబుదశ్యాముఁడు నారాయణుండ తనికెదుట దోచెను. అంత నారాయణ విప్రుండు, హర్షపర్యాకులేక్షణుండై, కనులంబొంగి పొరలు నానందాశ్రు సందోహుండై, హర్షాంబునిధి తరంగముల మునిగి తేలుచు నోలలాడుచున్నవాఁడై, యాసమ్మదమునఁ దన్నుఁదానెఱుంగకయ యా దయాంబురాశికి వాసుదేవునకుం బ్రదక్షిణంబులు పొనర్చి యేమి చేయుచున్నదియు, నేమిచేయవలసి నదియు నెఱుంగని వాఁడై ముహూర్తకాలం బట్టే నిలిచియుండి యంతలోఁగొంత తెలివంది యిట్లని స్తుతియించెను.

దేవదేవా జగన్నాధా! దీనరక్షక కావవే, భక్తవత్సల పాలితామర ప్రోవవే! కరుణాలయా! కరివరదా, కరుణాలయ, శరణాగత జనరక్షక దయగని నను భయముడుపుము! పాలింపుము భక్తవరద నీవేత్రాతవు ధాతవు. లోకములకునేడుగడవు. ఆదియునంతమునీవే. ఆద్యంతము లేనివాఁడ వోదేవేశా ॥ నీవ ప్రకృతివి పురుషుండవీవ. నీచూపుమాత్రముననే యీ సృష్టియంతయు జరుగుచున్నది; నీతలంపున నీయందణగుచున్నది. నీకుసాటియగు వారెందునను నీలోకమునను నేరును లేరు. సములె లేరన నధికులెందుందురు. నీవు సర్వోత్తముఁడవు; నసదృశుఁడవు. తెలియువాఁడవు నీవు. కార్యకారణ ఫలములు నీవ. నీవకాకెందులేదొండు! ఓ జగత్పతీ! ఈ జగత్తునకంతకు నీవ తండ్రివి. అనపాయినియగు నీపద్మసంభవ లక్ష్మియే యీ సర్వజగత్తునకుందల్లి. ఓయవ్యయానంతరూపా! బ్రహ్మాది దేవతలును ననకాది యోగులును మునులును ఘనమగు తపసుచేతను బ్రహ్మచర్యాది వ్రతముచేతను, ఆత్మసంయమము చేతము భక్తి సంభరితులై నిన్నుందెలియ బొంద సమర్థులు. భక్తియుతముగాని, భక్తి కొఱవడిన కేవలయజ్ఞములచేతను, వేదాధ్యయనములచేతను, దపోదానముల చేతను నీవు దొరకవు,

కానఁబడవు. ఓత్రివిక్రమా! రమాధవా! నాభాగ్యవశముననె కరుణామతివై నీవునాకుంగండ్లఁబడితివి. ఓదయానిధీ! నాయందక్కటికపూని నీనిజరూపమును నాకుంజూపి తరింపం జేసితివి. మాయీ దర్శనంబుననేను ధన్యుండనైతిని; నాకుంగండ్లు గల ఫలమొదవినది; పుట్టువు సఫలమాయెను. మిమ్ముంగన. జాలని వానిజన్మమే వ్యర్థము. మమ్మాటికి నిదియ నాతలంపు. మిమ్ముంజూచి నంతన నామనసున్మత్తమయి నట్లున్న యది. అనియింకను నేమేమియో వినుతులు పొనరించుచుండ నాభూసురుంగని ప్రసన్నచిత్తుండై దేవుఁడు మేఘ గంభీర వాక్కుల నిట్లనియెను.

జితేంద్రియుఁడవైన యోధరామరోత్తమా! నీవెందులకు నేమికోరి యిటనిటుత్తమ నియతిందపం బొనరించుచున్నాఁడవు? చెప్పుము నీకోరిన కోర్కినే నెఱవేర్తును. అననా జన్నిగట్టునారాయణుఁడు నారాయణ దేవునకిట్లనియెను. ఓదేవేశా! కరుణానిధీ! శ్రీపతీ! నీవు నాకోరికిం దీర్చు వాఁడవేయైన నేకోరుకొందు నాలింపుము. నేను నారాయణాఖ్యుఁడ పాఱుండను. మిమ్ముందర్శించుకోర్కిని భూమండలం బెల్ల నంభ్రమించితిని. కానియెందును మిమ్ముంగనఁ జాలకపోతిని. అంతం బ్రహ్మను గూర్చి తపమొనర్చితిని. ఆదేవుండు ప్రసన్నుండై ననుంగనియిచ్చిన యాజ్ఞననుసరించియె యిట నీపుష్కరిణిం జేరి నియమమునఁ దపమొనర్చి మిమ్మారాధించితిని. దేవా! యనుగ్రహింపుము. దయామయా! నేకోరుటకేమున్నది? నన్నుంగూర్చి చెప్పుకొనుట కాదు. ఇటనేనెంతయో నియమ నిష్టలఁగష్టించి జితేంద్రియుండనై చిరకాలముగఁ దపమొనరించుచున్నాఁడను. మాయీ భూమి వాసుల కెల్లర కింతగఁ దపమొనరింపఁ దేలికగ నగుపనికాదు. వారల బ్రతుకేమి కావలయును? దయామయా! మాయీదీనమానవుల యెడఁగని కరమూనుము. వీరికిం దరుణోపాయముం ఘటింప నెల్లరకు సులభ గోచరుఁడవై వారి వారి యభిలషితములం దీర్చుచు శేషగరుడ విష్వక్సేనాది పరివారపరివృతుఁడవై, మాతల్లి లక్ష్మితో విహరించుచు నిందుననే వసింపుము. మఱియు నీనగము మన్నామమునం బ్రసిద్ధమగు వటులం జేయుము. నామనంబెన్నఁడును నీయందుననెలగ్నమై యుండును, మన్మతి చంచలత నుండకుండ ననుగ్రహింపుము. ఇట్లని వేడిన యాపుడమివేలుపుంగని వేలుపుల వేలుపు వేంకటనగాధీశుఁడనుగ్రహ దృక్కులంగనుచు నిట్లనియెను. ఓయీ నారాయణా! నీకోరికియెట్లట్ల యగుంగావుత. బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు గాని మఱియెవ్వరుగాని, పాపులుగాని, పాపరహితులుగాని, యీ స్వామిపుష్కరిణీ జలముల మునుగుచు విటమండి పశ్చాత్తప్తులై గతపాపమార్గములనెల్ల వీడి, మఱిముం దేవిధమగు పాపమార్గముంద్రోక్కక నన్ను సేవించు వారు పాపములెల్లంబాసి పవిత్రులగుదురు. వారికి నేను స్వర్గాది సౌఖ్యముల నొసంగుదును. కల్పాంతము దనుక వారుసుఖంబుందురు.

ఈ పుష్కరిణినిమునుగువారు నరక భావములెల్ల నశింప బ్రహ్మభావముంబొందుదురు. ఈ స్థానము, ఈసరోవరము, భోగమోక్షముల నొనంగునవియు. ఇవి యెల్ల సిద్ధులంగూర్చును. ఇందసందియ పడవలసినదేమియు లేదు. నేటి నుండియు నీగిరివరము నారాయణాద్రియనియుం బిలువఁబడును. అనుచునారాయణ దేవుఁడా విప్రునకుంబలికి సాయుజ్యమోక్షము నొసఁగి యనుగ్రహించెను. ఆపిమ్మటఁ దనసంకల్పము చేతనెయటకు వచ్చిన తనయెల్ల వరివారముతో నాస్వామి వుష్కరిణీతటముననే యాదేవుఁడు నెలవుకొనియెను. కలుముల జవరాలితో, భూకాంతతో, నీలాతలోదరితో నటవినోదముల నుండి మనసిచ్చిన భక్తులనెల్లపుడును దనియించి తరియింపం జేయుచుండెను.

భగవంతుని మృగయావిహారము
వృషాసుర వధ

భగవంతుండా కొండనెలవుగఁజేసికొని యుండికొన్ని దినములకుంబిమ్మట నొకనాడు వేటలాడబోవ మనసుకలిగి తన సేనానిం బిలిచి ప్రసన్నచిత్తమునఁ జిలు నవ్వొలయు మోమునవానింజూచి, యోయీ! సింహవ్యాఘ్రగజాది మృగానేక సంకులం బీయడవి. ఇందు వేటాడఁబోవమనసగుచున్నది. బలముల నాయత్తము చేయుమా యనెను. ఆతఁడును వల్లెయని యట్ల సర్వనమాయత్తముకావించెను. ఆదేవుండును శబరినాయకునట్ల రూపముంగొని, పరివారమును శబరులుగాఁజేసి, వారిని వెంటగొని శేషశైలమున కుత్తరమునంగల కొండకుంబోయి యటనడవుల మృగయాసక్తిందిరుగుచు నాధైర్యాంతకుఁడు వినోదించుచుండెను. అందందునఁగలభిల్లనాయకులును దేవురాకందెలిసి, తేనెలు పండ్లు పూవులాదిగ వింత వింత కానుకలగొని వచ్చి యఖిలేశున కర్పించి భక్తి వినమ్రులై మ్రొక్కులొనరించి నిలిచి దేవునను గ్రహమును బొందిరి. అటువారు చూపిన పరిచితస్థానములకుంబోయి విభుఁడు మృగయా విహారముంబరుపుచుండెను.

ఆ కాలమున శ్రీశైలమునకుం దక్షిణమునంగల ప్రదేశమున వృషభుండను నొకయనురుడు సంచరించుచుండెను. ఆతఁడు కడుంగడు శంకరభక్తుండు. ఆనాడాకస్మికముగ నాకొండనెత్తమ్ములంగలిగిన యా కలకలముందెలిసియిదేమి ? ఇది యెవ్వని కార్యము;వానింవెదకి వట్టెదంగాకయని తనవరివారముతోఁబోయి యందందుఁదిరుగుచు నాయెడ వేటతమి దిరుగుచు శబరనాయక వేషమున నవరివారుఁడు హయారూఢుఁడు నగు శార్ఙ్గ కోదండపాణిని శ్రీహరిని గాంచి యెంతయుఁగృద్ధుండై యీతడు పెద్దయు మాయల మాటియట్లున్నాడు. చూచెదను గాక యీతని తెగువ. అని ఎవ్వఁడవునీవు? ఆగుమాగుము. అనుచుగర్జించుచు నాతఁడు

తొందరగ నాధైర్యారిం డాయంబోయెను. అప్పుడట నాయిర్వురకును వారివారి బలములకును వెఱపు గొలుపు పెద్దపోరాయెను. రక్కసుండా భిల్లనాయకుఁ బేరెత్తి యెత్తి పెక్కుతెఱంగులఁ దూలనాడసాగెను. అవ్విపినంబుననట వారికిని వీరికిని బెద్దగఁ బోట్లాటాయెను. అట ఖడ్గపరసుపట్టిసములఁ, దీవ్రభల్లనారాచముల, గదా ముసలముద్గర భిండివాలముల జావు తెలియక తగులు దెబ్బలు దలంపకమ్మురముగ సంకుల సమరము సాగించుచుండిరి. కాళ్ళుసేతులు తెగిపడువారు, తలలు తెగిపడువారు, ప్రక్కలు డొక్కలు తెగినవారు, తీవ్రములగు గాయముల ద్రెళ్లువారు కాగా నడవియంతయు రణరంగమై రక్తము కాల్వలుగట్టనందు నెమ్ములు, తలలు, నవయవశకలములు తేలికొట్టికొని పోవుచుండెను. అద్దిమ్మృత్యుదేవతకైన వంట యిల్లాయన భీభత్సమై భయంకరమై యుండెను. కొమ్మలు విఱిచి కొట్టువారు మొక్కలు పెఱికి తెచ్చి మోదువారునైరి. ఎదిరి కొట్టు దెబ్బల నాగికొని, తిరిగికొట్టువారునైరి. అంతనెదుటంబడ్డ శబరుల నెల్లనంతంతం జక్కాడుచు నెదుటికిం జొచ్చికొనివచ్చు రక్కసుంగని రక్కసులగొంగవిష్వక్సేనునకు నాతని నొక చూపుచూడు మాయన్నట్లు సన్నచేసెను. ఆతండును దోడిపరివారమును పోత్సహించి, యుత్సాహ పఱచి తీవ్రరణమునకు సాగెను. అప్పుడు రోమాంచకారియగు ఘోర సమరము ప్రవర్తిల్లెను. విష్వక్సేనుఁడును శస్త్రా స్త్రంబుల నతిభయంకరముగ శత్రుహాననముంగావింపసాగెను. అదిగన్నయామాయావి దానవు. డిప్పగిదిం జయము దొరకుటకష్టమని యపుడెమాయకుం దొరకొని పెక్కురు రక్కసి సైనికుల వందలు వేలుగఁబుట్టించెను. నారాయణదేవుం దుదముట్టించుకోరిక నావృషభ నాధుఁడనేకానేక శస్త్రాస్త్రముల విసరికొట్టెను. ఆ యసుర ప్రయోగించిన వానినన్నిటి నాయసురాంతకుఁడు నడుమనే తునియలొనరించి దుమ్మొనర్చి తన ప్రతిభం బ్రదర్శించెను. అది చూచి మాయలమారి యసురుఁడు తనప్రతిద్వందియు సామాన్యుడు కాడనియు దుర్జయుండనియు నెఱింగి తనయాసురీమాయం బూని తానంతర్ధానుండై మేమంబునుండింబలె సైనుండియస్త్ర శస్త్రములాదిగఁ గురిసి దేవునిబలగమును జిందరవందర చేయసాగెను. దానిం బొడఁగన్న సర్వేన్వరుఁడు, జనార్దనుండా గ్రహారాదగ్రుఁడై సర్వదుష్ట నంహారకమ్మును, సకల సురాధివవందితమును నగు చక్రరాజమును బంపెను. ఆ సుదర్శనంబును నగ్నులంగురియుచు తేజాను విరజిమ్ముచు బోయెను. దానిచే వారాక్షస సేనలు నీఱుకాఁజొచ్చెను. వారలచేఁ బ్రయుక్తములగు వాయుధానేకమ్ములక్కడి కక్కడనే బుగ్గియై రాలిపడెను. ఆ కొండపై నెచ్చటను గన్నను రాక్షసుఁడొక్కరుఁడును గానరాకపోయెను. తనమాయలన్నియును వమ్ముగుటంగని విస్మయాకులమానసుండై వృషభుండీతని కతనఁదన చావునిక్కమనియుఁ నీతడసురారి విష్ణువనియు నదియసురాంతకమగు చక్రరాజము సుదర్శనమనియు గ్రహించియిట్లని తలంచెను.

ఇకనిట నామరణము నిక్కంబు, నందియమందంబనిలేదు. ఈతడు సృష్టిస్థితిలయకారుఁడు సురమునివందితుఁడు. ఈదేవునిచేతనే మృతినందితినేని యదియ మహాభాగ్యము. ఆపున్నెమున నాపాపము లెల్లనశించి ముక్తిబొందంగలను. నిశ్చయముగ నీసంసారవారాసిం దరించి మోక్షగామిం గాగలను. ఇంతకంటె నాకుం గావలసినదేమున్నది? పుట్టినవారికిం గిట్టులుయనునదెప్పటికైనం గలదు. అని తలంచి, మరణమునకు వెఱపందక యుత్సాహముగొని నిండుమనమున భక్తియిరవుకొన నాదేవునిట్లనిస్తుతియించి ప్రార్థించెను.

దేవదేవ జగన్నాథా, దీనరక్ష దయానిధే, లోకకారణలోక రక్షకఁ లోకవినుత రమాధవా! ప్రణతపాలక శరణుబొందితి. బట్టిప్రోవవెదీనుఁడన్. అన్నిటను నీవిమిడి యుందువు నన్నినీయందిముడగా

బ్రహ్మరుద్రేంద్రాది దేవతలెల్లరును నీయాననడుతురు సూర్యుడొదవుట యస్తమించుట, గాలివీచుట, యగ్నిమండుట, యింద్రుఁడేలిక యౌటయును జముడరసి ధర్మము నిలుపుటల్ ॥ నీపనుపున నెయని పలుకుచుండెను. వేదవితతులు, విస్తృతంబుగ లేరురక్షకులన్యులెవ్వరు. నేరినేజేరంగబోనిక ॥ పాహి పాహి దయానిధే। ప్రణతపాలకృపానిధే ॥ నిర్వకార నిరంజనా। నిత్యనిర్గుణపావనా ॥ ఆర్తిహర ప్రేమార్ద్రహృదయా యక్కటికనను నేలవే ॥

మోక్షప్రాప్తికినై సిద్ధమునియోగివర్యులెవ్వాని పదపద్మముల వెదకుచుఁ దపింతు రా దివ్యమూర్తివి నీవ నాకన్నులకెదుటఁ దోచితివి. దేవా! నాపాపమ్ముల, నపరాధమ్ముల క్షమింపుము. నన్నుంగృతార్థుం జేయుము. తరింపం జేయుము. పాపముల కాకరమగు నీపాడు జీవితమునింకను గావలెనని నేఁ గోరను. దాసునియప రాధములు దండముతోడన చెల్లు. నీకివె శ్రద్ధాసక్తుల భక్తివినతులు. నీపవిత్ర చక్రమున నన్ను నిహాతునొనర్చి మోక్షమును గూర్చుము. నీయందున నన్ను విలీన మొనర్చికొనుము. ప్రభూ! మీరు కాకన్యులు రక్షకులు లేరు. నాదిమటియొక కోరిక నాతరువాత మీయాన వీశైలము నాపేరున వృషభాచల మనఁబ్రఖ్యాతమగుం గావుత; మనుచు శోకనంతప్తుడై యశ్రుపూర్ణనయనుఁడై వ్యాకుల చిత్తుఁడై యున్న వానింగని గరుడధ్వజుఁడావన్న శరణ్యుండు చిఱునవ్వులొలికించుచు నిట్లనియెను.

ఓ యీ వృషభాసురా! నా భక్తిని మునిగిన నీవవశ్యము మోక్షమొందెదవు. ఈ నగరాజమునీ పేరునఁ బిలువంబడును. అనుచుండఁ దనకుమ్రోతియు నాదేవుననుగ్రహామే యనియాతఁడానందమునననుండెను. అప్పుడ సుదర్శన చక్రము మంటలు చిమ్ముచు వచ్చి వానిగొంతుఁదునిమి తమువ్రవ మండి తలను వేరుచేసెను. అప్పుడె వాని దేహమువ మండి పెద్దవెలుఁగు, దివ్యతేజమొండు వెలువడి వచ్చి యాదేవునంద విలీనమాయెను.

అటనాకసమున నుండి వేలుపులు పూలవానలు కురియించిరి. దేవదుందుభులు మ్రోగెను. అచ్చరలాడిదేవుం బాడిరి. దిక్కులు ప్రసన్నములాయెను. అసురునదృష్టమును వారెంతయుం గొనియాడిరి. నిర్మలమందానిలములు, పరిమెళముల బరువుంగొని వీచుచుండెను. దయామయుండు భగవంతుడును నసురునకుం గోరిన వరంబులొసంగి యటనుండి కదలి మఱలి శేషశైలముం జేరి యెప్పటియట్ల నివసించుచుండెను.

అంజనాదేవి పుట్టువు

ఓ భృగువరా! మునిజన సంకీర్తితంబగు దేవదేవు మహాత్మ్యంబు నేకాగ్రచిత్తుండవై యాలింపుము. తొల్లిత్రేతాయుగంబున సుప్రతుండను నొక దానవుండుండెను. వాఁడు పుత్రార్థియై యీశ్వరుం గూర్చి నిరాహారుండై యింద్రియముల వశమున నుంచికొని భక్తినిష్టల గడ్డుతపంబాచరించెను. పంచాక్షరిని జపించిదేవుని బ్రసన్నుంజేసికొనెను. లోకకళ్యాణకరుఁడు, భక్తవశంకరుఁడు శంకరుఁడు భగవంతుఁడు వానికిం బ్రత్యక్షంబై తనయెదుట దండవత్ప్రణామం బొనర్చి నిలిచియున్న యసురుంగని యిట్లనియెను. సుప్రతా! నీకు మేలగుగాక. నీయొనర్చిన యీమేటి తపమున నాకెంతయు ముదమాయెను. నీకోరిక యేమి? యడుఁగుము. ఇత్తును నీకోరినవరమ్ము. అనిన నాదనుజుండు కరములు మొగిడ్చి, దేవదేవా! నాయందనుగ్రహము కలిగినవాఁడనైతేని, నాకొక మహావీరు నెట్టి రణమ్ములను విముఖుఁడు కాని సాహసోత్సాహ గుణాధికుఁ బ్రాజ్ఞుఁ బుత్రుఁ దయచేయుము. అను నాదైతేయు విని దేవుండిట్లనియెను. నీతపమునకు నేనెంతయుఁ బ్రసన్నుండనైతిని. కాని నీకుంగుమారునీయంగాదు. నీకుఁ బుత్రయోగములేదు. అదిదైవేచ్ఛ. ఐనను నాయనుగ్రహమున సుగణముల ప్రోవు, సుందరియగు నొక కుమరిత కలుగఁగలదు. ఆబిడ్డను బ్రేమను లాలించి పాలించి తగినవరుని జూచి పెండ్లి సేయుము. వీకుం గొడుకు కాడుగాని దౌహిత్రుడు నీకోరినయట్టి మహాబలశాలి, గుణశాలి యగువాడు దయించగలవాడు. అని యనుగ్రహించి భూతేశుం డంతర్హితుం డాయెను. అసురవరుండును వరంబును బొంది యెంతయు సంతుష్టుండాయెను. తరువాత నాతనికిం దగుకాలమున ధర్మపత్నియందున లోకోత్తరసుందరి, లోకవిస్మయ కారిణి తనయకలిగెను. దైత్యరాజా తనతనూజకు అంజన యను నామకరణం బొనరించెను. మంజుమిత భాషిణియగునాబిడ్డ శుక్లపక్ష చంద్రరేఖయుం బోలెన యనానందకరముగ దినదినాభివృద్ధి బొందినిండు యౌవనవతియాయెను. ఆమె గుణములు చేతలు రూపముం గనినవారెల్లరామె యందెంతయు వాత్సల్యమున నొప్పెడివారు. తండ్రి యనురాగమునకుం బరిమితియె లేకుండెను. చెలిమికత్తెలతో నామెకూడా, బెండ్లాడుచో, బొమ్మల పెండ్లిండ్లు చేయుచు గుజ్జనగూడులు వండుచో వింతవేడుకల బాలక్రీడల నొనరించుచో గాంచి యాతఁడు పొందునానందమున కవధులే లేకయుండెను.

అంతం గేసరియను ప్రసిద్ధుండగు నొకవానర వల్లభుండాపె గుణగణముల నెఱింగి, పెండ్లాడఁ గోరియడిగిన నాయమతండ్రి యాతనికిం గూతునిచ్చి యనురాగమ్మున సాలంకృత కన్యాదానమ్మునఁ బెండ్లి మొనరించెను. రూపయౌవన గుణవంతులగు నాదంపతులా నందవిహారముల నెంతయు సుఖముగ దినములు వెళ్లఁబుచ్చుచుండిరి. ఇట్లు చాలకాలము గడచెను. అనుకూలుఁడు ననురూపుఁడునగు పుత్రకుండు కలుగమి కాదంపతులెంతయుం గుందిరి. ఆసాధ్వీమతల్లి మునమునెంతయు వెతనందెను. నాతండ్రి నన్నేపుత్రస్నేహమున లాలించి పాలించెను. దౌహిత్రుంగందునని ముటియుచుండెను. ఇంతదనుక నాకు సంతతియే లేకపోయెను. తండ్రి కోరిక యెట్లుతీరును? నేనా పితృఋణము నెట్లువీగుదును. మందభాగ్యురాలను. పుత్రహీనులగు స్త్రీలకుఁ బారలౌకిక సుఖమేమియుఁగలుగఁ బోదుగదా. పుత్రునొడి నిడికొని లాలించుచుఁ జిఱునగవులతోడి చిఱుతమోమునంగని తనియుతల్లిదే భాగ్యము. తల్లికాఁగలుగు తరుణిదే తనువు. అనుచు నిట్లన్నెన్నియో యోచనల, దినములు వెళ్లఁబుచ్చుచు సుసంతానమును బొందుకొఱకై వ్రతములు దానములు నెన్నెన్నియో పొనరించుచుఁ దీర్థయాత్రలకేగియు భూసురారాధన మొనరించి వారి యాశీర్వాదములొంది వారినభీష్టదానములఁ దనియించు చుండెను. ఆయంజనాదేవి యొకనాఁడు శకునజ్ఞుల దైవజ్ఞులం బిలిచియడిగి వారుచెప్పిన వ్రతములు మిగులనియమనిష్ఠల స్వయముగ నెఱవేర్చెను. గోష్ఠంబులు తుడిచి శుభ్రముచేసెడిది. సేదదీర్చి సేవలుచేసి గోమాతల పూజించెడిది. ఆయమ యొనర్పని వ్రతములు, పూజింపని దేవతలు, చేయనిదానములు లేవు. కాని యాయమకోరిక ఫలింపలేదు. ఆమె వెతలు తీరలేదు. ఇట్లు చాలకాలము కడచిపోయెను. ఒకదినమున ధర్మదేవత యామెయందున దయపూని యాటవికవనితా రూపముం బూని, యెఱుకలబుట్టయు నొకదండమును గొని యొకయాడుబిడ్డను నొడినిగట్టుకొని వచ్చి వీధింబడిపోవుచు మాటిమాటికి నిట్లఱచి యఱచి పలుకుచుండెను.

ఓయవ్వ యవ్వ యెరుక చెపుతానవ్వయెరుక చెపుతా! ఓ యమ్మ యెవరేని గానిరండమ్మ. మదిగల్గి కోర్కెలనడుగు డోయమ్మ. ఉన్నదున్నట్లుగాఁ జెప్పెదనమ్మ. కోర్కెదీరునుపాయములు చెప్పెదమ్మ ఇట్లను నాపెపలుకు లాలించి యెవ్వరేని వచ్చి యడిగినవారియడిగిన యర్థంబులెల్ల వింతగ నరిగఁజెప్పుచుండెను. ఆట్లు పోవుచుంబోవుచు నంజనాదేవియున్న నెలవుందటీసెను. ఆయమంగాంచిన యంజనాదేవి యాయెఱుకతను దనచెంతకుం బిలిచి యున్నతాసనమునం గూరుచుండం బెట్టి బంగరుచేటను ముత్యాలయక్షతలు నింపి యెదుటం బెట్టి యెన్నియో కాన్కలిచ్చి ప్రసన్నవదనార్చియడిగెను. అవ్వా! నాభాగ్యమునఁ బుత్రుఁడు కలుగునా! నాకు సంతానయోగమున్నదా? నిజముం జెప్పుము. సందియమందకుము. నాకుంగొమరుండు కలిగిన నీకేమి కావలయునన్న నవియెల్ల నొసంగి తనియింపఁగలను. అనునంజనను విని యాయవ్వ యిట్లనియెను.

ఓ కళ్యాణీ నీవు కోరిన పుత్రుఁడు నీకుం గలుగును. చింతింపం బనిలేదు. సందియము మానుము. నేను నాధర్మము పైనొట్టు పెట్టుకొని చెప్పుచున్నాను. కాని నాదొక్కమాట. శోభనాంగీ నీవిప్పుడే వేంకటాద్రికిం బొమ్ము. వేంకటగిరీశు శ్రీనివాసుం గూర్చి, భక్తి శ్రద్ధల నిష్ఠను దపముచేయుము. కాలము కడచిపోవుచున్నదని చింతింపకుము. సహనము సత్ఫలము నిచ్చును. దేవుఁడు నిన్ననుగ్రహించును. బలవంతుఁడు గుణవంతుఁడు నగు, భగవదనురక్తుండగు కుమరుండు కలుగును. సందియములేదు. వంతను వీడుము. అనుచు నట ననుమతింగొని యాయమ యెటనుండి వచ్చెనటకుం బోయెను. అంజనయు నాపెమాటలు మాటిమాటికి మదిం జింతించి పతిదేవుని యనుమతితో సిద్ధమునిసంసేవితంబగు శ్రీ వేంకటాచలమునకుం బోయి యాకాశగంగకు సమీపమున, నాశ్రమ మొండొనరించికొని వాయుమాత్రభక్షణంబున నిశ్చలమగుమతిదీక్షను దపం బొనరింపసాగెను.

ఆమె తపమ్మునకుం బ్రసన్నుండై వాయుదేవుండును నాయెడకు మునిరూపమున వచ్చి యాయమంగాంచి ప్రసన్నతం గని దినదినమొక ఫలమిచ్చిపోవువాఁడు. ఆమెయు నిర్మల నిశ్చలమనమునఁ దనతపమును సాగించుచుండెను. దినములు నెలలు, వత్సరమ్ములు గడచిపోయెను. ఆ తరుణమున నొకదినమున నాది దంపతులుపార్వతీ పరమేశు లాయాశ్రమ ప్రాంతమ్ములకు విలాస విహారములకై వచ్చిరి. ఆయెడవారు విహరించుచుండ నటకు రెండు వానరములు వచ్చి విహారములు సలుపుచుండెను. వానింగాంచిన లోకమాతాపితలకును వినోదమై వానరములట్ల రూపముం దాల్చి యిచ్చావిహారము లొనరించుచు నాయెడఁ దపమొనరించుచున్న యంజనం గాంచి ప్రసన్నులైరి. అప్పుడ శివుఁడు వాయువుంబిలిచి, నిజవీర్యము నొకఫలమున నిడి యాతనికిచ్చెను. భగవన్నిర్ణయము ఇంతకు మున్నాతఁడు దినదినము కొనితెచ్చి యిచ్చెడి ఫలమునట్లె యదియుందన తినుటకే యనియెంచి భక్షించెను.

మఱికొన్ని దినములకామెకు గర్భలక్షణములు తోచెను. ఒడలుబరువాయెను. చూచుకములు నలుపెక్కఁదుమ్మొదలు తోడి పద్మకోశములట్ల యొప్పి కుచములు మెలమెల్ల బలియసాగెను. దీన నిర్జితేంద్రియ యగు, నవ్వనితకు నబ్బురపాటును భయమును నయ్యెను. ఇట్లని చింతింపసాగెను. అయ్యో దైవమా! ఏపాపమెఱుఁగని నాకిదేమిగతి? విధాతయు నాయెడ విరోధి యాయెనా? నేనెంత మందభాగ్యురాలను? నాకిట్టి రూపలక్షణములే దోషమునఁ దోచుచున్నవి? అని యిట్లేమేమో విచారమున గ్రుంగి, లజ్జావనతయై, యాశ్రమమున నణఁగియున్న యామెకప్పుడొక యశరీరవాణి వినవాయెను. పుత్రీ! విచారించకుము. నీభవితవ్యముత్తమము జ్వాలము. ఈశ్వరతేజమున, విశ్వరాంశయుతుఁడు నీకుం బుత్రుఁడు కాఁగలఁడు. వాయువు నీకుంగొనితెచ్చి యిచ్చినది

యీశ్వర ప్రసాదము. రావణుఁడను క్రూరరాక్షసుడు, లోకకంటకుఁడై ముల్లోకముల ముప్పు తిప్పలు పెట్టుచున్నాఁడు. సాధ్వీమతల్లులం జెఱఁబెట్టి బాధించుచుండెను. దేవతలును వాఁడు పెట్టు నిక్కట్టుల కోర్వంజాలక పలుతెఱంగులఁ బ్రార్థింప దేవదేవుఁడాది విష్ణువు భూమిని రఘువంశంబున రాముండన నుద్భవించెడిని. ఆదేవుడ రావణుని దుదముట్టింపం గలఁడు. తత్కార్యంబున నీకుమారుం డెంతయు నాతని కండదండయై యాసత్కార్యమును సఫలం బొనర్పంగలండు. నీతనయుఁడు బలపరాక్రమముల శౌర్యసాహసముల మేటియై, సాటిలేనివాఁడై ధీరుఁడు గుణవంతుఁడు, జితేంద్రియుఁడునై యటదేవునకుం బ్రేమపాత్రుఁడగును. ఇట భూమిజనులకు నారాధ్యదైవంబగును. పుత్రీ విచారించకుము. ఇందు నీదోషమేమియులేదు. పావనురాలవు; పవిత్రురాలవు నీవు. దేవుని చేత కసాధ్యము లేదుకదా ? అది విన్న యాయంజనాదేవి మనమున ధైర్యమంది యూరటనందెను. మిగుల సంతుష్టురాలాయెను. అప్పుడె గృహంబునకుం బోయి పితృదేవునకును, బతిదేవునకును జరిగిన యుదంత మంతయుఁ జెప్పివినిచెను. అదివిన్న యాపెతండ్రియిన్నాళ్ళకుఁ దనకోర్కెనెఱవేరెంగదాయని మిగులనానందము పొంది యెప్పుడు మనుమనిమోము గాంతునాయని యువ్విళ్ళూరుచుండెను. ఆమె దేహావల్లరినాటికి నాడుతెల్లని కాంతినొప్పుచుఁ గళంకవిహీనమగు చంద్రకళయట్లు శోభిల్లసాగెను. గర్భభారమున నామె నడకలలసములాయెను.

హనుమానుని పుట్టువు

అటు పిమ్మటఁ గ్రమముగ నెలలు నిండఁబదవ మాసమున నాపద్మనయన శ్రావణమాసమున శుద్ధవీకాదశిని శ్రవణా నక్షత్రమున నటుపూర్వదిశను సూర్యుఁ డుదయించుచున్న తఱిఁ నిటఁ బలవంతు సూర్యసమతేజుఁ బుత్రుంగనెను. చెవులఁ గుండలముల కాంతులు చెక్కిళ్లనైఁ బిందులాడ, భుజమున నుజ్వలయజ్ఞోపవీతముతోఁ గటిఁ గౌపీనముతో నాశిశువద్భుతమగు బంగరు దేహకాంతులతోఁ బుట్టువందెను. అంతకును మించిన వింత! ఇట భూమింబడుటతోడన నమితమగు నాకట నాతఁడు నకనకలాడెను. ఆకలిముందును దరువాత నాతఁడును మెట్టినాయను నట్లాయెను. పుట్టువుతోనే యానిసువు తూర్పున నుదయించుచున్న యెట్టని రవిబింబముం గాంచి, మిక్కిలి యెట్టినగు నద్దానిందన తినుటకుం దగిన పండని భ్రమనందెనేమో. దానిం దినవలయునను నుత్కంఠతో నప్పుడ నిచట వేంకటాద్రి నెగిరియటను దయాద్రింజేరి నిలిచెను. ఒక్కపట్టున నామార్తాండుం బట్టి కబళింపనెంచు నాబాలకుం గాంచి భూతంబులు దెసల హాహాకారంబు లొనరించెను. అప్పుడె పర్వదినంబని పట్టవచ్చిన రాహువాకందుంగని తన్నెక్కడ మ్రింగునోయని వెనుదిరిగి పరుగిడి యింద్రుపాలంబడెను. వృత్తమంతయు విన్న యింద్రుఁడు క్రుద్ధుండై యా పట్టవచ్చిన వాఁడెట్టివాఁడోయని యప్పుడె ఐరావతారూఢుండై వచ్చి బాలకుంగని వజ్రమునం గొట్టెను. వజ్రమును

దోకతోఁ జిమ్మియదియుఁ బండేయని తన్ను నైరావతముం, బట్టవచ్చు కూనంగన్న యింద్రునకే కాదు వేల్పులెల్లరకు వెఱపును వింతయును దోచెను. ఇంతలోననేయటకు వచ్చిన బమ్మయుఁ దొందర నంది, వెనుకముందు లాలోచింపక యాబొట్టినుదనయస్త్రమునం గొట్టెను. ఆశిశువావచ్చు నాబ్రహ్మాస్త్రముం దోకతోన చెదరంగొట్టెను. అజ్జారే! ఈతఁడా, చంటిబిడ్డఁడా! ఈతఁడేమిటి పసికందు? ఈతనిచే బ్రహ్మాస్త్రమును వజ్రాయుధమును గూడ విఫలమగుటమేమి? యనియటఁ జేరిదే వాసురాదులెల్ల రాశ్చర్యంబునఁ బలుతెఱంగులఁ బలుకసాగిరి. ఇంతలో నాబ్రహ్మాస్త్రము తాకున నాయర్భకుఁడవని మూర్ఛనందిపడెను. పడినతనయుంగన్న యాతల్లి యంజనయెంతగనో విలపించెను. పలవించి పలవించి యాతల్లి యిట్లు పలికెను.

ద్విపద ॥ ఇలనిప్పుడే పడ్డ యీచిన్ని కుఱ్ఱి
జెలఁగి చంపగ మీకుఁజేయెట్లు వచ్చె
కసుకందువని మది కనికరంబడక
పసిపాప నిలగూల్చి పగ్గలేలయ్య
సిగ్గెగ్గు లేదయ్యె చెప్పెడి దేమి
సిగ్గులచేటగు నిట్టిహోరంబు
నసురులేనియుఁ జేయఁదలకొన ఁబోరు.

అనుచు నేమేమియో పరుషంబులాడు నంజనం గాంచినయా సురలప్పుడాతఁడు పరమేశ్వరాంశోద్భవుఁడగుటయు నాతనిచే భావిని గావలసిన దేవకార్యమును గ్రహించి యూహించి సాంత్వనవాక్యముల నాయమనోదార్చుచు నిట్టులనిరి. ఓ యంజనా! దుఃఖింపకుము. నీతనయుడు మృతినొందలేదు; మూర్ఛంబడెను. ఇప్పుడే మేల్కొనును. మేల్కనుటయకాదు. నీయాముద్దులబిడ్డ భావిని లోకాతీతమగు శక్తినిగలిగియుండును. ఆశక్తిని మించుశక్తి యెయరుదు. దేవమానవ యక్షరాక్షస పిశాచాదులందేవారిచేతను నీతడు మృతినందఁడు, పరాజయమందఁడు, అస్త్రశస్త్రములచే నేయాయుధములచే మరణమందఁడు. ఇతఁడు చిరజీవియగును. బుద్ధిబలముల నెల్లరమించి యుండును. ఈతఁడు శత్రువులకజేయుఁడు. అనిపల్కి దేవతలూరకున్నంత నామెంగనియజాం డిట్టులనియెను. బిడ్డా! యంజనా! నీవీగిరివరమున సుదారుణమగు తపంబొనరించి యజేయుండగు దేవకార్య ధురంధరుండును, లోకకళ్యాణకరుఁడును నగు పుత్రుం బడసితివి. నీతపఃపరిపూతయగు నీశైలరాజమంజనాద్రియను పేర నిప్పటినుండియుఁ బిలువంబడును. అనుచుండ నాయర్భకుఁడు నిద్రనుండి లేచినవానివలె తొంటికంటెను మత్సాహతేజస్సులతో లేచెను. బ్రహ్మాది దేవతలును నాయర్భకున కాశీర్వాదము లొసంగి తమతమ తావులకు మఱలిపోయిరి. ఆ పిమ్మట నంజనా కేసరులాకందుం గొనివచ్చి యట నాయంజనాద్రినే యాశ్రమము పానర్చికొని సుఖంబుండిరి.

చక్రవర్తి చరిత్ర

నారదమునితో భృగుమహర్షి యిట్లనెను. ఓ మునివరా! తొల్లి మీరుచోళరాజును చక్రవర్తియను వాని ననుగ్రహించి దేవుఁడు చక్రాదుల వీడెనని యంటిరి. ఆ గాధ వివరముగఁ జెప్పరే. ఆరాజవరుఁడెవ్వడు, ఎట్టిఁవాడు? దేవుండాతని నెట్టులేల ననుగ్రహించెను? ఏలఁ దనయాయుధంబులను వీడెను? అనవానికి నారదుం డిట్టులనియెను.

కలియుగమునఁ దొల్లిచోళుండను నొకరాజవరుఁడుండెను ఆతఁడు వీరవరుండై, శౌర్యోద్భాసితుండై, ప్రజల బిడ్డలట్ల కనుచు సుఖముగ ధర్మపాలన మొనరించుచుండెను. ఆతండు నీతిజ్ఞుండు, నీతిమంతుండు, పరమధార్మికుఁడు ననఁబరగెను. ఒకప్పుడాతనికి వేటకుంబోవ మనసుకాగాఁ దనపరివారమునకు ననుజ్ఞనిచ్చెను. వేటతమకంబున వీరులు రథగజాశ్వములతోఁ దగు శస్త్రసాధనములతో నెల్లరుఁ బెద్దసందడితోఁ బురము బయలువెడలి శేషశైల వనప్రదేశంబులకుం గదలిపోయిరి. రాజును నుత్తమాశ్వారూఢుఁడై సాగిపోయెను. భటుల యుత్సాహాలాపములతో, గజఘీంకృతులతో, హయహేషలతో, వాద్యఘోషలతో నాయడవి పిక్కటిల్లెను. అందలి జంతువులును నాయులివునకుం గరము వెరచి తమయునికి పట్టులఁ బొదల గుహల బొరియల వీడి చెల్లా చెదరుగఁ బరుగులిడసాగెను. వానింగన్న వీరులును వాని వెన్నాడి తరిమి తరిమి పరిమార్పం దొడంగిరి. అందందుఁ బౌరుషంబునం దిరుగఁబడిన మ్రుక్కడి మృగముల నెక్కుడుతేకువం జక్కాడుచుండిరి. ఆనాడాయడవి యస్తవ్యస్తము నల్లకల్లోలము నాయెను. ఆవనమృగముల పాలిటి మృత్యుదేవతయే యట స్వేచ్ఛావిహారము జరుపుచుండెనా యనునట్లుండెను. పరుగువారు బెబ్బులిని వెన్నాడి కొట్టువీరుఁడు, నిలిచి గర్జించు పంచాననమును నెదిరించి కూల్చుసాహసుడు, నావేశమున మీఁదికి నడరివచ్చు వరాహము నదల్చివిదలించి చంపుధీర వరుఁడుగా నారాజచమూసమూహ ముత్సాహశౌర్యములు రూపందివటులా యడవిని వేటను వినోదించుచుఁ దిరుగుచుండెను ఆభూమిపుఁడును ఘీంకరించుచుఁ బైబైవచ్చు వనగజమును ఖడ్గమునఁ దొండము తుండె మొనరించి కూల్చియుఁ, దావరంబున హుంకరించుచు మీఁదనుటికి వడఁబోవు వ్యాఘ్రంబు నాస్యంబున నడిదంబుఁ జొనిపి చంపియు, గర్జించి యాగ్రహంబున మీదికిందుముకు కేసరిని గాసిలం గొట్టి గిట్టించియు, లేళ్లందరిమియు, వరాహనంఘంబుల శరముల నమయించియు, గండంబుల గండడంచియ, గవయముల యవయవములు దునిమియు వేటయాట వేడుకను మునిగి తన్నుఁదామఱచియుండెను ఆమై మఱపున నాభూపాలక తల్లజాఁడెట నెటనొ తిరిగి తిరిగి యొకయెడకుం జేరెను. అప్పుడయాతని కెదుట రూపందిన యొవ్వన రూపసంబున

నొకయువతి కానంబడెను. ఆమెను గనుగొన్నంతన యాతని వేట తమకమ్మును దిగిపోయెను. అతని మనమున నేమేమియో యూహలు తీగెలువారెను. మెడకుఁ ద్రాడువైచి లాగినయటులాతని మనసాయమ వైపునకే యాకర్షితమాయెను. దెబ్బతిన్న లేడి యట్లొక్కయడుగైన వెనుకకు వేయఁజాలకపోయెను. తోడి వారినందంద నిలువరించి యాతఁడు నల్లనల్లన నాబిత్తరిం జేరనరిగెను. విల్లమ్ములతో తనువందిన ననవిల్తు నట్టులఁ వలవని తలంపుగఁ దరిచేరిన ధరణిపుంగవుని యాపూవుంబోడియుఁ గొన్నిక్షణంబులట్లే నివ్వెఅవడి నిలిచియంతం దెలివందెను. అతనినే తెప్పవాల్పక చూడసాగెను. మనమున నేమేమియో వింత తలపులు పరుగులు తీయుచున్నట్లాయెను. పూవ్వలు కోయుటయుడిగి, నిలిచినది, నిలిచినట్లే చిత్తరవున బొమ్మయట్ల యుండిపోయెను. ఖంతలోనన రాజాక్రాల్గంటిం జేరనరిగి యిట్లనియెను. కాంతామణీ! నీవెవ్వరిదానవు? నీపేరేమి? ఈకాంతారము కడుంగడు భయంకర జంతుసంకులము. ఇచ్చటికేల నొంటిగ వచ్చితివి ? క్రూరమృగాకీర్ణమాయడవిని నీఈ విహారము లెట్టులు? నీతలిదండ్రులెవరు? ఎందలిదానవు ? నేనా, చోళుండనువాడ, నీదేశంబునకేలికను; మృగయా వినోదోత్సుకుండనై పరివారముతో నిటకువచ్చితిని అన్న నృపతిని విన్న యాయన్నువకుఁ దట్టి మేలుకొలిపి నట్టులాయెను. అంతఁ గొంత తమాయించికొని యానృపతికా దెలతుక యిట్లనియెను. ఓమృద్వీపతీ! ధనంజయుండను నాగరాజుకుమరితను. మాపురియీచెంగటనె కలదు. కావునఁటకప్పుడప్పుడు విహరింపవత్తును. నేనుకన్నియను నన్నుంగుముద్వతి యందురు. తలిదండ్రుల లాలన పాలనల దివ్యములగు భోగమ్ముల ననుభవించుచు నేనేకొఅంతయు లేకయున్న దానను. అనియాతని మోమునె కనుచున్న యాపాలతుకంగని యాచోళుండు, తన్వీయిటువినుము. నీవుకన్నియవుకదా; నెలజవ్వనివి పెండ్లియీడున నున్నదానవు. నీయందున నామనము లగ్నమై యున్నయది. నన్నుంబతిగ నంగీకరించి యోవరాంగీ నన్నుఁగ్రహింపుము. నాజీవితము సఫలమొనర్పుము. అన్నయాతని విన్నయాయన్నుల మిన్నయు ననవిల్తుపూములు క్కి లెదనాటికొనఁగ మనసు తబ్బిబ్బు కాగా నేమి చెప్పుటకును రాక యొకింత తడవు కొట్టుమిట్టాడి యల్లన నిట్లనెను. ఆర్యా! యెంతయుమేలు. నాతలిదండ్రులును దగినవరుం జూచిపెండ్లి చేయఁగోరుచునన్వేషించుచున్నారు. నేను తలిదండ్రుల చాటుదానను. నన్నీయందగు పెద్దలువారు. నాయందున దయయుంచి వారికి మీభావముం జెప్పుడు. వారును గాదనబోరు. అనునాపె పల్కులు తమకము పెచ్చినరాజానకుఁ జెవులఁబడలేదు. ఆతడిట్టులనియెను అంగనా! క్షత్రియులకు గాంధర్వ వివాహముత్తమము. అందుఁగన్నియ తాన తన్నర్పించుకొన నర్హారాలు యువతీయువకుల మనసులు కలియవలయును, అదియకావలసినది.

అగునగు మీరన్నదినేఁగాదనను. కాని ఇది నాప్రార్థన దీనిచే నాశీలము గౌరవము, రక్షితమగును, గురువులును బందుగులును మెత్తురు. చంద్రోదయమున సంద్రమెంత పొంగియుఁ జెలియలికట్టదాటని యట్టుమనమును మనమర్యాదల నుంటయ మేలు. అనుచున్న యాకుందరదన పలుకులా చోళుఁడు గాఁదనఁ జూలక తనవారిని బురికిని బోవఁగట్టడనేసి తానావెలందితో నాగపురమునకుం బోయెను. ఆతని, నాతనికోర్కెను నెఱింగిన నాగరాజు ధనంజయుండును మిగుల నానందించి వారిప్రేమ వివాహమున కంగీకరించెను. విధివిధానమునఁ బెండ్లియుఁ బూర్తియాయెను. రాజును నటఁగొన్ని నాళ్లుండి వినోదక్రీడలందేలి మామగారి నుండి మఱలవత్తునని యనుమతిం గొని, తనయెడబాటున కెంతయుం గలతనంది వెతనందు ప్రేమంపుటాలి నిప్పుడవత్తునని యెట్టులో యొప్పించి నిజపురంబునకుం బోయెను. పోయిన యారాజు రాచకార్యముల మున్గి తనప్రేమను పొలఁతిని మఱిదలంపనేలేదు. కామికుల డెందములు కపట కలుషితములు. అల్లుఁడింక వచ్చు, నింక వచ్చును బత్నిం దీసికొని వెళ్లునని, ధనంజయుం డెంచి యూరకుండెను. పావనచరితయగు నాయిల్లాలు పతినింటికి బోవనాతురత నొందసాగెను. కాని యిట నెలఁతకు నెలతప్పుటఁ దండ్రియు నామెనింటనె యుండి లాలించెను. నెలలు నిండిన యాయమ ముద్దులకందుం గనియెను. అచ్చటివారికి నిండుచందురుడు బిడ్డమోమునంగని సిగ్గున వెలవెలఁబోవుచున్నటులుగఁ దోచెను. మనుమనియామోమందము. వెడఁద కనులబెడఁగు, మొలకనవ్వుల కులుకు, కనికని యాతాత తనివియె యందఁజాలకుండెను. దినదినము శుక్లపక్ష శశికళ యట్లు పెరుగుచున్న యాపసికందును బాయఁజాలకయె యానాగరాజు తల్లిబిడ్డల నల్లునింటికి బంపనే యూహింపలేదు. ఇట్లు రోజులు, నెలలు వత్సరములు గడచిపోయినవి. కాలమెవరి కొఱకును గట్టువడియుండదుగదా. నాగరాజు నానందముతోఁ బాటు బాలకుఁడును బెరిగిపెద్దయై కొంతప్రాజ్ఞుండాయెను తనతోడి బాలుర,ఁదలిదండ్రుల నామరూపములనఁ బెరుగు వారింగని యా బాలకుఁడు తల్లివద్దకువచ్చి యమ్మా! నానాయనగారేరి? ఎందును, ఎప్పుడును గానరారేమి? ఎందున్న వారోచూపుము, కాదేని చెప్పుమనిడిగెను. అదివిన్న యామానవతి డెందమెంతయువగం గుందిపోయెను. గతమును దలంచి వెతపొందెను. పిమ్మటఁ దనకడచిన వృత్తమంతయు నతనికి వివరముగఁ జెప్పెను. అదివిన్న యాబాలకుఁడు తల్లితో నిట్లనియెను. తల్లీ ఈ పృథ్వీతలమునవెక్కడనున్నదో మీ తండ్రిగారినినేఁ జూచితీరెదను. జనకుల పురమునకుంబోవు మార్గమును నాకు వివరముగఁ జెప్పుము. ఇప్పుడ నాకుంబోయిరానమజ్ఞయిమ్ము. కాదనకుము. ఇప్పటివలెనే యప్పయెడిం గూరుచుందును. అప్పుడు నాకెంతసంతసముగ నుండునోదా? అన్నయా తనయుంగన్న యాజనని యానందమెంతయో. ఆమెమొకవి ంతదు

నత్యంతమాయెను. తనయుఁడు తండ్రింజూడఁ బోవుచుండెనను నానందము, చెంతనున్న సుతుఁడును దూరమగుచుండెనే యనుచింత. ఈతనూభవుచేతనే తమదంపతులకుం బునస్సమావేశమగునేమో యనునాశ యింతంతయై ముప్పిరిగొనుచుండ నామెమన సేమాయెనో యామెకే తెలియక పోయెను. తనూజునకుం జెప్పవలసిన దంతయును జెప్పిపంపెను. ఆతండును తాతంజేరి జరిగిన కతయెల్లం జెప్పి మాతామహుననుమతిం బొంది యిలువెడలివారు చెప్పిన మార్గమున నశ్వారూఢుండై వెడలిపోయెను. పోయి పోయి చోళరాజు నగరింజేరి రాజుందర్శించి తండ్రీ!యని పాదములంబడి నమస్కరించి యాపదములు పట్టి విడువక యున్న నాతనిబట్టిలేవఁ దీసి నీచరితమేమని రాజాదరమున నడిగెను. దానికాబాలకుండు తనతల్లి చెప్పిన యుదంతంబంతయుఁ జెప్పివినిపించెను. అదియంతయు విన్నరాజునకా చరిత్రమంతయు నొక్కమారుగ స్వాంతమున మెఱపుమెఱసినట్లయి యెవ్వరో వీపునఁ జఱచికొట్టినట్లు కాగాఁదనమఱపునకు, నక్రమవర్తనకు మిక్కిలిగఁ బరితపించెను. పుత్రుం గౌగలించికొని కన్నుల జలజలనీరు కార్చెను. అప్పుడ పరివారమును, దగువారిం బంపి తనభార్యను గూడ పురమునకుం బిలిపించి యంతఃపురమున నాదరమ్మున నుంచెను. జ్యోతిశాస్త్రజ్ఞులచేఁ దనపుత్రుఁడు దైవభక్తుడు ప్రతాపవంతుడు నగు చక్రవర్తికాఁగలఁడని తెలిసి యాతని ప్రమోదంబమే యుంబాయెను. అంతియకాదు తనకును, దనభార్య కుముద్వతికిని నెచటఁ బ్రభమ సమావేశమాయె నచటనె పెద్దపురమును నిర్మింపఁజేసి ధానికతనినె రాజాగనభిషిక్తునిగఁ నొనర్చెను. పిదప నాతఁడు చతుస్సముద్ర ముద్రితంబగు ధరణీతలం బెల్లనేక ఛత్రముగఁ బరిపాలించి రారాజై చక్రవర్తి నామమును సార్థకమొనర్చికొనెను. అంతటి పాలకుండయ్యును నేవేళను నెమ్మది శ్రీహరిని మఱువక యెడందం బట్టియుంచి మేటిభక్తుండై యుండెను.

చక్రవర్తికి దేవుని దర్శనము

భక్తవరుఁడు చోళ చక్రవర్తి ప్రజారంజకముగఁ బరిపాలనము సాగించుచుండెను. ఒకదినమున నాతని గోపాలురు కొందఱా రాజవరునంతికమునకు వచ్చి యిట్లని మనవిచేసికొనిరి. ప్రభువరా! మేము దేవర వారియానమేరకుఁ బ్రతిదినమును నాశేష శైలమునఁ బశువుల మేపుకొనుచుఁ దిరుగుచుందుము. ఉదయాస్తమయముల నటఁ బాలుపితికి భాండములం బట్టి రాజమందిరమునకుం గొనితెచ్చుచుందుము. ఇట్లుండ వీమధ్య నట మధ్యేమార్గమునం గల వల్మీకము కడకు వచ్చుసరికేమి వింతయో గాని యాపాలకుండలబ్బురముగఁ బగిలిపోయి పాలాపుట్టలోనికిం బాఱిపోవుచుండెను. అట మాఱాగ్రత యేమియుఁ బనికివచ్చుటలేదు. అట్లు పగిలిపోవుటకేమియుఁ గారణమును దోచకుండెను. అదేమియో తెలియవలెనని యత్నించిచూచితిమి కాని యెంతగట్టివేయైనను

దినదినమట్లా యటికలటఁ బగులుచునేయుండెను. పాలుపుట్టకే పాఱుచుండెను. కారణము మాత్రము మాకావంతయుఁ దెలియరాలేదు. ఈ వింత విషయము మీకుం దెలుప వలయునని వచ్చితిమి. అదియేమియో మీరే యోచింపవలయును. అని తెలిపి తేని యనుమతినంది వెడలిపోయిరి. అదివిన్న రాజును మిగుల విస్మితుఁడై యదిదైవికమని యెంచుచు నాసాయం సమయమున నెప్పటియట్ల దేవుని పూజాదికములం జేసికొనిరాతిరి దేవదేవుని శ్రీహరిని దలపోయుచునె శయనించి నిదురించెను. ఆ రేయినాతఁడొక యద్భుతమగు స్వప్నముం గాంచి యుదయమునన లేచి, కాలోచితములం దీరి దేవు మాధవునర్చించి సభకు నేతెంచి తనకలయంతయు మంత్రులతో స్వప్నఫలజ్ఞాతలతో నిట్లని తెలియఁజేసెను. ఓ సదస్యులారా ! మీరెప్పుడును గాంచియుండరు. నేనీరాతిరొక వింతకల గాంచితిని. అదో కడువింతల వింత దానిమీకుం జెప్పెద నాలింపుడు.

ఒక యద్భుతమహాపురుషుఁడు నీలమేఘశ్యాముఁడు, కమల దళములట్టి విశాలనేత్రముల వాఁడు దయామూర్తి నాకు నెదుటఁ దోచెను. అపుడు నేనాపురుషోత్తము నడిగితిని మీరెవ్వరు? ఎక్కడివారు? మీరిపుడిచటికేల దయచేసితిరి? మేము మీకై చేయఁగలుగునదేమి కలదు? ఇట్లు నేనడిగిన నాపుణ్యపురుషుఁడు కరుణామూర్తి యిట్లని పలికెను. ఓ రాజవరా! నేను దేవదేవుడు శ్రీనివాసునిచేఁ బంపఁబడితిని. నేనీ శేషాద్రి నాశేషగిరి వాసుని కటముననె యెల్లపుడుఁ బ్రమోదమున నివసించుచుందును. అబ్బురమగు నీ వేంకటాద్రి మాహాత్మ్యమును జిత్రాతి చిత్రమును నీకుం దెలుప నాదేవాది దేవుఁడు నన్నుంబంపెను.

కేశవుఁడు శంఖచక్ర గదాధారి శ్రీభూదేవులతో నీపర్వతోన్నత శిఖరముల సదా వినోద విహారములం జరుపుచుండును. ఆ నగరాజమున దక్షిణమున దేవుని రాజధాని గజాశ్వరథసంకుల మత్యద్భుత వస్తు సమృద్ధము విరాజిల్లుచుండును. ఆ గిరివరమున ముప్పది మూఁడుకోట్ల దేవతలు మునివరులు యోగిసిద్ధవరులు బలురూపముల నివసించుచున్నారు. ఎల్ల తీర్థములటఁ జేరియలరారుచున్నవి. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశత్వము నను నెనిమిది విభూతులు నందాకొండను నలరారుచుండును. అవ్వియా దేవుంబొందం గోరియటఁ దపంబొనరించు చుండెను. ఆ పుణ్యములకుం దూర్పున గాళహస్తి యన విశ్రుత పవిత్రక్షేత్ర మొప్పును. అందున మహేశ్వరుండాదరాసక్తుల వసించుచుండును. ఆ దివ్యక్షేత్రమున కుత్తరమునఁ బవిత్ర సువర్ణముఖరీ నది సర్వపాపహరంబై మునిజన సంసేవితమై యొప్పును. దానితీర భూములనుండి జితేంద్రియుఁడు శుకయోగీంద్రునితో యోగులు, మునులు, శేషశైలేశుం గూర్చి తదనుగ్రహముం బొంద దారుణతపంబులఁ బొనరించుచుందురు. ఆ నగ

రాజమునకుం జుట్టును నేడుయోజనముల దూరము వరకును గల పుణ్యదేశముననుండి పవిత్రమనముల భక్తినుంచి పవిత్రములగు నడతల మానవులుసులభముగ విష్ణులోకముం బొంది తరింపంగలరు. అష్టాక్షరమంత్రమును బవిత్ర హృదయమున జపమొనరించిన నికలోటనునదేమి! అలబ్యమేది! యెచ్చట ! ఇంతయెందులకు లెమ్ము లెమ్ము! ఆదేవ దేవేశుని ఆ భగవానుని శ్రీవేంకట గిరీశుని దివ్యమందిరమును శేషశైలమును దర్శింప నిప్పుడలేచిరమ్ము.

అనుచుండనప్పుడ నేనును లేచి యాదివ్యపురుషు వెనువెంటనె పోయి శేషాచలమును జేరితిని. ఏమి చెప్పవలయు నాయద్రిరాజముం గూర్చి? పెక్కు శిఖరములచే నలంకృతమై యద్దియాకాశముతో మంతనములాడుచుండెను. అటకుం గొనిపోయి యామహాపురుషుఁడు నాకుఁ బదియారువన్నె బంగరుచే నిర్మితమైన నవరత్నజటితమై యందమై విశాలమగు దివ్యవిమానమును జూపెను. నేనాదివ్య దేవాయతనమును జూచుచునే యుంటిని. ఇంతలో నాపురుషుండంతర్ధానుండాయెను. అంతలోనన యా యాలయమును గనుమఱుగాయెను. నేఁజూచిన పరమాద్భుతమగు తనువెల్ల గగుర్పాటొనరింపఁజేయు స్వప్నమిదియ. ఇట్టిది మున్నెవ్వరైన నెన్నఁడైన నెటనైనఁ గాంచిన వారుకలరే! ఇది యదృష్ట పూర్వము. మీరెల్లరు యోచింపుడు.

అది విన్న యందలి బుద్ధిమంతు లిట్లనిరి. ఓ రాజవరా ! దేవుఁడే మీయందునఁ గరుణపూని తానుగ నిదియంతయు మీకుంజూపెను. తొల్లి గొల్లలు సెప్పిన యావల్మీకము యాదేవుని నివాసమై యుండనోపును ఇదినిక్కము. అక్కడ క్షీరాభిషేకమొనరించిన నాదేవుండు దయామయుండు తానుగ దర్శనం బీయంగలండు.

ఇట్లు వారు యోచనలనుండ నాసభకొక శబరుఁడేతెంచెను. ఆతఁడు కాలాభ్ర సన్నిభ నీలతనయుఁడు, విల్లమ్ములు, ఖడ్గముం దాల్చి యుండెను. తలను పల్లవయుత లతలతోఁ జుట్టి కట్టిన సిగను నెమలిపించెము. గ్రుచ్చియుండెను. మాటలాడక యెవచ్చి యాతఁడు రాజునకు వినమ్రుఁడై నమస్కరించి యంజలించి నిలిచి యిట్లని విన్నవించెను.

హే స్వామీ! నేను వృషశైలంబున నుందును. అటఁ బ్రియంగు సస్యములం బండించి వండి దేవునకు నివేదింతును. దానితోడననేను నాకుటుంబమును బంధుగులును జీవించుచున్నారము. అటకెక్కడినుండియో యొక శ్వేతవరాహము వచ్చి మమ్ముల వెఱపించి చూచుచుండగనే మాకొట్టచేనుం దినిపోవుచుండెను. అందువల్ల నొకనాఁడు నాపుత్రునటఁ గట్టిగఁ గాపుండనియమించి దేవుని నివేదనమునకుం దేనియం దేవనంబునకుంబోతిని. నావచ్చుటకుం జాలసేపాయెను. ఇంతలో నాకొట్టలకాశపడిన

నాబిడ్డడు వానింబేల్చి చేతులనలిపి తీసికొని తినివైచెను. నేనును దిరిగివచ్చి చూచితినిగదా. ఏమున్నది దేవునికి నివేదించుటకు దేవునికి నివేదింపక నామనసునకుం దనివియుండదు. దాననేను మిక్కిలియుం గోపించి యేడ్చుచున్న కొడుకుంబట్టి కొట్టి చంపఁబూనితిని. అప్పుడు నాకాశమున నుండి యొక గంభీరవాక్కు ఇట్లు వినినాయెను. ఓయీ దేవునకు నివేదింపలేదని బిడ్డని జంపఁబోకుము. నీభక్తి కార్యంబునకు దేవుండు ప్రసన్నుండై యిట స్వీకారమందియున్నాడు. చక్రవర్తి భూపాలుని కడకుంబొమ్ము. వానింజూచి వానికన్న స్వప్నవిషయమును దెలియఁజెప్పి యిటకుం దీసికొనిరమ్ము. అని తన వినిన గగనవాక్కును జెప్పవిని రాజు సభ్యులతో విజ్ఞులతో విచారించి గోపకుల పలుకులు, తనస్వప్న వృత్తాంతము, శబరవచనములు నన్నింటి సమన్వయముగ యోచించి యాశబరునితోఁ గూడ బయలుదేరిపోయెను. పోవుచుఁ గలిగిన గోవుల పాలెల్లఁ బిండించి భాండంబుల నిండించి కొండకుం బట్టించికొని రండని మంత్రివరుల కాజ్ఞాపించెను.

చక్రవర్తి యటకు దివ్య విమానమును జూడంగలనను నాశను నాశబరుని వెంటంబడిపోయెను. అదృష్టవంతుండు రాజు. ఆట కొఱ్ఱిచేనునఁ బడి భయంకరముగ ఘర్ఘరధ్వని చేయుఁజేనుందినివేయుచు నిటునటు దిరుగు నావరాహమును, దాని వెనుకన పోయిపోయి యాతఁడు కలనుగన్న యాసువర్ణమయము, రత్నసమాలంకృతము నదృష్టపూర్వమునగు దివ్యవిమానము వేవేల సూర్యులకాంతుల వెలుగొందు దానినిగాంచెను. ఆతరువాత నావరాహము వారుచూచుచుండగనె యాపెద్దపుట్టయందుననె చొచ్చి కానరాక పోయెను. ఆదివ్య విమానమును నదృశ్యమాయెను. అదికాంచి మిగులవింతనంది, యిదియేమి? దీనియర్థమేమి? ఇందలి రహస్యమేమి? అనుకొనుచు నీకేమేని దెలిసినఁ జెప్పుమని రాజాశబరుని నడిగెను. ఆ శబరుండిట్లనియెను. ఓ యేలికా! యీవరాహముకే వల వరాహముకాదు; సాక్షాద్విష్ణుదేవుడ ; భూమినెత్తిన యాదివరాహమిద్ది. మీరుచూచిన యా దివ్యవిమాన మాదేవదేవు నిలయమే. ఆ పెద్దపుట్టయే యాదేవుని యాలయమున్న తావుకానోపును. కావుననే యాదేవుండందున నుండియే వచ్చును. మఱల నందునకే పోవుచుండును. కావుననోదేవరా! ఇప్పుడే యాపుట్టంద్రవ్వించి దేవాయతనమును, దేవుని జూడవచ్చును. నిక్కముగ దేవుండిందుననే వసియించుచున్నాడని నానమ్మకమున రాజాను నట్టులనే తోచుచున్న ది. అందువలననే గోపాలుర పాలయటికలిట పగిలి క్షీరములు వల్మీకములోనికిం బ్రవహించుచున్న వనియనుకొనెను. ఇంతయెంచియు రాజా పుట్టవట్టుం ద్రవ్వింప వెనుకాడుచుండెను. అంతలోనన గోపకులు పాలంగొని రాగా వారు తెచ్చిన లెక్కకు మిక్కిలగు దుగ్ధభాండంబులంగొని తానభక్తిపురస్సరంబుగ క్షీరంబులు దానిపై నొలికించెను. ఆ క్షీరాభిషేకమున నావల్మీకము కరిగిపోగా నాలోపల మాహాలకందని,

పలుకులకురాని, యమితతేజోమయము దివ్యముత్తమము విమానము కాననాయెను. తోడద్ది దర్శించి తలవంచి భక్తిని మాటిమాటికి వందనము లొనరించెను. తన్మధ్యమున నీలమణికాంతి శోభిత దివ్యతనుడు కమలాపతి, సృష్టిస్థితి లయకారుడు జగద్రక్షకుడు, శ్రీవత్సాంకుడు,కమలనేత్రుడు, కమలనాభుడు పీతాంబరధరుడు చేతులం శంఖచక్రములం బట్టియభయహస్తము నెత్తిపట్టి వివిధానేక రత్నాభరణ సంశోభితుండును, దేవాధి దేవతలచే సంసేవితుండునునై యున్న వానింగనువిందుగ గాంచెను. భగవంతుని నాదిదేవుని శ్రీమన్నారాయణు వేంకట నగాధీశుని శ్రీనివాసు నెదుటంగని యాభక్త వత్సలునకుం బ్రణమిల్లి చక్రవర్తి ధరావరుడు వినయ వినమిత గాత్రుడై యిట్లని సంస్తుతించి కీర్తించెను.

చక్రవర్తి చేసిన శ్రీనివాస స్తుతి

దేవయేకైక పాలకుండవు. బ్రహ్మరుద్రులు, పాకశాసనాద్యష్ట దిక్పాలురు, సిద్ధసాధ్య విశ్వేదేవతలు, మరుత్తులు మొదలుగా గల దేవతలెల్లరును స్వర్గమున నుండి మీయాజ్ఞల కెదురుచూచుచు బాలించుచునుందురు. మీరూపమత్యంతాద్భుతమ్ము. దాని బుపిముని యోగిసత్తములును గాంచఁజాలరు. అట్టియెడ నాయందవ్యాజ కరుణనూనియనుగ్రహించి యిట్ల ప్రత్యక్షముగ దోచితిరి. ఇది మీదివ్యా నురాగము నాదగుమహద్భాగ్యము. ఓ భగవానుడా! యజ్ఞమీవ, యజ్ఞార్థవస్తువులును, యజ్ఞకర్తయును నీవ. అగ్నివీవ, స్వాహావీవ. యజ్ఞోద్దేశ్యము. యజ్ఞఫలము సర్వమునీవ. నీవకాకన్యమొండులేదు. నీవదేవుడవు, వేరుదైవంబు లేదు. అంతకాదినున్నయద్వితీయ పరబ్రహ్మవు. అంతయు లయమందిన నుండువాడవు నీవ. నీసంకల్పముననే యీప్రకృతి యంతయుఁ గలుగుచున్నది. పెంపునందుచున్నది. నీ వలనఁ గలిగిన యీప్రకృతి యంతయు నీరూపము, నీకన్యములేదు. అంతయు నీయందిమిడియున్నది. అంతట నీవు నిండియుండి దీనిం బాలించుచున్నావు. దేవా! నీవు కాలస్వరూపుండవు తొలుతొల్తటికాలంబున బ్రహ్మరుద్రేంద్రాదు లెవ్వరును లేరు. అంతకాదినున్నవాడవీ వొక్కరుడవ. అంతకాది స్రష్టవీవ, కారణమీవ, సంహర్తవీవ, అంతకు రక్షకుడ వీవ. నీసంకల్పముననె యాకాశవాయువులొ దవినవి, తేజంబుకలిగినది. అనంతజలంబుల నొనర్చి, యందనంత శయనమున ననంతుడవై జాగృతిని శయనించి యున్నాడవు. నిన్నెఱింగిన వారెవ్వరునులేరు. ఈ లోకమునిన్నెఱుంగదు. అంతయు నీవెరుంగుదువు. నీవాది మధ్యాంతములు లేనివాడవు. వేదములు నిన్ను సత్యస్వరూపుడ వనుచున్నవి. సత్యము నీవ. నీవె సత్యమవు. జ్ఞాన స్వరూపుండవు. జ్ఞానగమ్యుడవు నగు నీకిదే నమస్కరించుచున్నాను. కర్తవీవ, కర్మవీవ, కర్మఫలమీవ కర్మకారణ మీవ యో దేవదేవ! అంతటనీవు వ్యాపించియున్నాడవు. నీవెనుకనంటి లక్ష్మీమాతయు వ్యాపించి

యున్నది. లక్ష్మీసఖునకు, లక్ష్మీవిభునకు, నతభక్త జనరక్షకునకు, ప్రణతార్తిహరునకు, మంగళమూలునకు, మంగళకరునకు నీకు వందనము. నిర్వికారునకు, నీరజాక్షునకు నిత్యునకివె భక్తిప్రణతులు, నుతులు.

ఇట్లారాజవరుడు ప్రార్థనం బొనరించుచు మాటిమాటికి భూమిని బడిలేచి సాష్టాంగ నమస్కృతులొనరింపసాగెను. ఇతని భక్తితాత్పర్యములం గన్న దేవుండెంతయో ప్రసన్నుండాయెను. గుహల ప్రతిధ్వనించు సముద్రనినదముం గూడఁగ్రిందుచేయు గంభీరస్వరంబున నాదేవుండా భక్తుంగని యిట్లనియెను. ఓ రాజేంద్రా! నీయీ దుర్లభానన్యభక్తికే నెంతయుఁ బ్రసన్నుండనైతిని. మనసార నీకుంగల కోర్కెను జెప్పుము. నేను నేఁడు దాని సుసంపన్న మొనర్చెదను. విచార మందంబనిలేదు; మానుము. అనదేవుని విని రాజిట్లనెను. దేవదేవ! యిదేవందనమ్ము. నిన్నుంగండ్లారంగన్న నాకువేరు కోరికెక్కడిది ? కోరికలకెల్లఁ బెద్దకోర్కి నీదర్శన ప్రాప్తియ యోగిజనులకును దుర్లబంబగునది నాకు నీయవ్యాజ కరుణను సంభవించెను. ఇంకేమి కావలయును చాలుచాలు. కాని నాకోతిమనసు ప్రేరణమున నేనొక్కటి కోరుకొనుచున్నాను. ఈ భూమింగల వారెందఱెందఱో వారెల్లరు గాఢతపోదానంబుల నిన్నుందనియింపం జేయఁజాలరు. వారిం గరుణించి యీ దివ్యరూపమున నిచ్చట నుండి వారి కీయర్చారూపంబున దర్శనంబు లిచ్చి ముక్తి ప్రమోదము లొసంగుము. నాకోరునది యొక్కటియె. అననాతని పరార్థచింతకుఁజిత్తంబు రంజిల్లదేవుండు వల్లెయని మఱియునిట్లనియెను. నీవు నాకనన్య భక్తుండవు. నీవంటివాడు నా కన్యుండులేడు .నిన్ను నాసఖుని గానెంచుచున్నాను. భక్తవశుఁడనగు నన్ను నీసఖునిగానెఱుంగుము. నిచ్చలును నీవు నిండు సౌహార్దమున మూఁడువేళల నిటకువచ్చి నన్ను నర్చించి సేవించి కంటబడిపొమ్ము. అని చిఱునవ్వు వెన్నెలలంగుఱియుచుఁ బల్కి దేవుండం తర్ధితుండాయెను. అది మొదలుగ నారాజు తనపురమున నుండి మువ్వేళల వచ్చి దేవుదర్శించి నియమార్చనంబులఁ గొనసాగించుచుఁ దనియించుచుండెను. భగవంతుండును నర్చావతారమునఁ గాక ప్రత్యక్షరూపముననె యారాజు సేవలంగొనుచుండెను. వానికిం దగువేళల నర్థోపదేశముల నొసంగుచుండెను.

ధ్వజారోహణ - రథోత్సవ విధానము

ఇట్లు క్రమంబునఁ బూజలొనరించుచు శ్రీగరుడాధిష్ఠితమగు మంగళమంఁజాల మనోహర ధ్వజస్తంభంబు నారాజు నిర్మింపంజేసెను. దాని నాదేవుకర్పించెను. భక్తవరుఁడాచక్రవర్తి సూర్యుడు కన్యారాశిం జేరిన తఱి నిరాలసుఁడై దేవునకుత్సాహంబున విధిదృష్ట విధానమున ధ్వజారోహణోత్సవమును సుసంపన్న మొనర్పనెంచెను. దానికై పరమేష్ఠి పరమేశులను, నింద్రాది దిక్పాలురను, ఋషిముని యోగి గణములను, వేద బ్రాహ్మణులను రాజవరులను బరివారయుతముగ రానాహ్వానించెను.

ఆహ్వానమందిన యబ్జభవుఁడప్పుడె హంసవాహనారూఢుఁడై యబ్జనాభు సేవలు చేయనుత్సవంబున కుత్సాహమున యోగిమునిజనులతో బయలు వెడలి వచ్చెను. గిరీశుఁడును గిరిజాసహితుండై, వృషభారూఢుఁడై ప్రమదాది పారిషదపరివృతుఁడై ప్రమోదమున రమాధవు దర్శింపవచ్చెను. ఇంద్రుండును నైరావతారూఢుండై, దిక్పాలురతో సురసంఘంబులతో హుటాహుటి దేవుని సేవలకు నరుగుదెంచెను . నారద మౌనీంద్రుండును, తోడిమునులతోఁ దాపసులతో, శ్రీహరినామము మాటిమాటికి బిగ్గరగ నుగ్గడించుచు మహతీవీణెను మీటుకొనుచుఁ దదానందమునఁ దన్మయుఁడై యటకువచ్చెను. దేశదేశముల నుండి రాజులును బ్రజలును దేవునుత్సవంబును దర్శింపఁ బలుతెఱంగుల వారు పలుభావముల వారు వచ్చిరి. పుత్రపౌత్రుల, ధనధాన్యముల, వస్తువాహనముల, గృహముల నర్పించి, ముదమందఁ గోరువారును, అవ్యాజభక్తిని నిరాశాహృదయముల, దేవుని సేవామాత్రాభిలాషులైన వారును వచ్చిరి. వచ్చిన వారు దేవదేవుని దివ్యయశమును, గానము చేయువారును భగవంతుని దివ్యలీలలం జెప్పుకొనువారును, హరికథలం బాడుకొనువారునునై తన్మయులగుచుండిరి. ఈరీతిగా నాదివ్యోత్సవ మెల్లరకును నభిమతములు దీర్చునదియును, మంగళప్రదమును, మహోల్లాసకరమునై యెల్లర నబ్బురమున నానందమున ముంచితేల్చెను.

ఆశ్చర్యమాశ్చర్యము. అందువచ్చి పాల్గొనిన వారలందుఁ గుంటివారికిఁ గాళ్లువచ్చి గునగున నడువసాగిరి. మొండివారికిం జేతులు కలిగెను. చెవిటివారు దూరశ్రవణోల్లాసము నుంబొందిరి. గ్రుడ్డివారికిం గన్నులు జ్వాలములై చూపుకలిగెను. మూగవారు వాచాలులైరి. ఇదికన్న వారివారికే యెంతయో వింతయాయెను. అది మొదలుగఁ బ్రతివత్సరమును నెందరెందఱో భక్తులు. విశ్వాసహృదయులు, దేవునుత్సవంబునకు వచ్చి యానందించుచు నిర్మలహృదయులై మిక్కుటముగ మేలును బొందుచుండిరి. పెంపొందుచుండిరి.

అత్తరి నింద్రునాజ్ఞను జలదములు వచ్చి వీధులనీరు చిలకరించి, ధూళినణచి, సుమనోహర మొనర్చెను. కల్పకమ్ములు పూలజల్లులఁ నెల్లెడఁ దావులు నిండించెను ఎనిమిది దినములు వరుసగ నాయుత్సవయజ్ఞము జరిగెను. ఎనిమిదవ దినమున రత్నాలంకృతమగు, సువర్ణమయమగు దివ్యరథమున దేవుండధి వసించెను. రథోత్సవ మందముగ వీధివీధులనూరేగింపునఁ దిరిగెను. ఆనాఁడు శ్రవణ నక్షత్రమున రథారూఢుఁడై దేవుఁడు స్వామి పుష్కరిణీతీరమును జేరెను. అందుదేవుఁడు యజ్ఞావభృత స్నానము నొనర్చెను. దేవునితో నెల్లరునందుఁ బవిత్ర స్నానమాచరించిరి. మఱల నానాటిరాత్రి యధావిధిగ ధ్వజారోహణము కావింపఁబడెను. విప్రవరులు దేవునకు మహానైవేద్యము లర్పించిరి. మఱునాడు మఱల దేవుపూజలు దివ్యకుసుమములం జరిగెను. అంతయునైన పిమ్మట నతమస్తకులై నిలిచిన బ్రహ్మాదులకు దేవుండాదరమ్మున వీడ్కొలిచ్చెను.

బ్రహ్మాదులెల్లరు దేవుననుమతింగొని తమతమ తావులకుం బోయిరి. ప్రజలును బ్రమోదానందంబులొంది తమతమ యెడలకుం దరిలిరి. నిత్యోత్సవముల నొప్పునావెంకట నగంబాదినంబుల మర్త్యామర్త్యులతో, మునిజనములతో నానంద కోలాహలములతో దిక్కులు పిక్కటిల్లనందమై యొప్పెను. ఇట్లా యుత్సవమునుబరిపూర్తి మొనరించి రాజవర్యుఁడు ప్రసన్నచిత్తుఁడై కృతార్థుండై ధన్యుండననుకొనుచు నిజ నివాసమును జేరెను.

సింహాదుడను రాక్షస వృత్తాంతము

ఓ ఋషివరా! మీకివే వందనములు. మీవలన మేము శ్రీవేంకటాచల మాహాత్మ్య వృత్తాంతము, భూతభవిష్యద్వర్త మానములు నెంతయు సవిస్తరముగ వింటిమి. ఆట భగవంతుడు కల్పపర్యంత మెట్టులేరూపున విహరించును? ఏమేమి యొనర్చును, ఒనర్చెను? అదియెల్లందెలియం జెప్పుడు. భగవంతుని చరితలకంటెను వినవలసినదేమి కలదు? అని వారలడిగిన నామునివరుండిట్లని చెప్పందొడంగెను మునివరులారా! వినుండు. తొలియగస్త్యముని తల్లజుండిది ప్రసంగవశంబునఁ జెప్పెను. దానినె మీకుం జెప్పుచున్నాడను.

చక్రవర్తియె పృథ్వీనాయకుండై పరిపాలన సాగించుచుండెను. ఆ కాలమున సింహాదుఁడను మహాబలవంతుఁడు దైత్యుండొకఁడుద్భవించెను. ఆ దురాత్ముండు పాపనాశని కుత్తరమున నొకటిన్నర యోజనముల దూరముగ నాశ్రమము నొనర్చికొని దినదినము ముప్పేళలఁ బాపనాశనిని మున్కలిడుచుఁ బరమేష్ఠిం బద్మభవుం గూర్చి యాదేవుని కంటెను మటియొండు వేలుపు విశ్వంబున లేడనుచు అదేవు సేవించినవాడ శేషభాగ్యశాలియగును, నెల్లమనోరథములు తీరిన వాడగునని తలంచుచు దృఢమతిని తపం బొనరింపసాగెను. ఒక్కవర్షం బట్లుఁ బూన్కి నారాధన మొనరించి నంతఁ బితామహుండు పరమేష్ఠి యంచనెక్కివచ్చి సింగముల పెక్కురక్కసి యెదుటందోచెను. లెమ్ము లెమ్మో యిసింహాదలెమ్ము లెమ్ము. మేలు మేలు శుభంబగు మెచ్చువచ్చె; వీవొనర్చిన తపమిది నెమ్మనమున కోరుకొనుమేమి వరమైనఁ గూర్మినిత్తు. అనుదేవునిం గాంచి సింహాదుఁడిట్లని ప్రార్థనము లొనరించెను.

అఖిల కారణకారణునకు నజునకు, నాత్మభవునకుఁ బరమేష్ఠి కబ్జజునకు, విశ్వసృజునకు స్రష్టకు విధికి నీకు, వందనము ధాతకజునకు వందనమ్ము వేల్పుపెద్దా! నాయందక్కటికయె కల్గినచో నీవరమొసంగుము. దేవదానవ గంధర్వ యక్షరాక్షస నాగులందందఱు నావశంబున నుండవలయును. నాయధీనులగు వారెవ్వరిచేతము నాకేవిధమగు భయమును గలుగకుండుంగావుత యిదియ నాకోరిక అనవిని

నలుమొగంబుల వేలుపట్టులెయగుంగావు తమని యంతర్థానంబాయెను. అది మొదలుగ నాదురితాత్ముఁడున్మదవృత్తిని దనయట్టి కట్టడులం బెక్కురం జేర్చికొని నాకెదురేమని దేవతలం బాధింపసాగెను. మునులఁ దపసుల నిడుములం బెట్టెను. భూమి ప్రజలం బాములం బెట్టఁదొడంగెను. తపములు చెఱచి ధర్మములందందడి పెట్టి యజ్ఞము లస్తవ్యస్తము లొనరించి తొంటి యసురుల మేలనిపించెను.

ఆక్రవ్యాదుండు పెట్టు బాధలంబడఁజాలక మునులు, తాపసులు, ఋషులు, జేజేలు నొక్కుమ్మడి నశరణ శరణ్యు వేంకటరమణు నంతికమునకు శేషగిరి తటమునకుం బోయి యిట్లని మొరలు పెట్టుకొనిరి. దానవాంతకా! ఆర్తజనరక్షకా! ధర్మపరిత్రాతా! శరణు శరణు. శరణాగతవత్సలా! పుండరీకాక్షా! త్రాహి త్రాహి. సింహాదుండను క్రూరరక్కసుచే ముల్లోకములల్లకల్లోలములగు చుండెను. వాడు చేయని దుండగములేదు. వాడు మమ్మొబెట్టని యిక్కట్టులు లేవు. వాని యత్యాచారముల కంతుకానరాదు. పడతుల పాతివ్రత్యముం బాపి యవమానించి, యుసురులందీయును, మానవతుల నవమానించును. కూళలు ధనమానప్రాణములకుం బాసినశింతురని పెద్దలందురు; ధర్మశాస్త్రములుం జెప్పుచున్నవి. ఈ మహాపాపి బమ్మచేఁ బొందిన వరదానమదమున మన్ను మిన్ను గానకయున్నవాఁడు. మాపాలిటికీవుగా కొరులులేరు. కాపాడుము. నీపాలం బడితిమి. పాలముంతువో నీలముంతువో నీదేభారము. మాకు వేరొక గతియెందును లేదు, లేదు. అని యొదలఁ జేతులు చేర్చి నిలిచియున్న వారింగని భూతభావనుడు భగవానుఁడు నక్కటిక మిక్కుటముగ నాదేవాదులంగని మేఘగంభీరధ్వని నిట్లుపలికెను.

ఓ దేవమునివరులారా! మీరెఱుంగనిదేమున్నది? ఆసురద్విషుఁడు నలువచేఁ బొందిన వరంబున దైత్యదానవాసురులచే, దేవతలచే, దేవయోనులచేఁ జచ్చువాడు కాఁడు. మనమాటను మనమెవమ్మో చేసికొనరాదు కదా! ఆవరమునకుం బెరవారగు మానవులందు వానినెదిర్చి చంపంజాలు బలపరాక్రమవంతులు కానరారు. అగ్నికి వాయువుతోడైనట్లా ఖలునకింకను మొఱకులు పలలాశనులు పెక్కురు తోడై వర్తించు చున్నవారు. షడ్భాణాసుర పుత్రులు, కులటోత్పన్నులు, దైత్యాంశోద్భవులత్యంత ఖలులు, ఖరుడు, కడారుడు, పింగాక్షుఁడు, కనకుఁడు కద్రుకుఁడు, కపి యను వారార్వురు ఋక్కడులు తమతమ బలగములతో నాదుష్టునకండగ నిలిచియున్నవారు. ఆగుఁగాక, యాదుష్టుల నెల్లనాశమొనరింప నొకయుపాయముం జెప్పెదను. సావధానులయి యాలించి తదనుసారముగ బాగుగ నాచరించి మేలందుడు. ఈయెడఁ గాళహస్తికి సామీప్యమునఁ బాపనాశని, పుణ్యప్రదాయినియగు సువర్ణముఖరీ నదీమతల్లికిఁ బశ్చిమతీరమునం గల పుణ్యధామనగరమున మహాపరాక్రమవంతుఁడు చక్రవర్తియను రాజవరుండు

వసించుచున్నవాఁడు. మీరెల్లరు మీమీదేవాంశములఁ గొంతకొంత యాతనియందుం జేర్చుఁడు. ఆతండు మదీయభక్తవరుండు. తనభక్తిచేతవె యాతండు మదీయతేజంబును బొందియున్నవాఁడు. అలనాఁడా రామచంద్రుండా రావణు సంహరించి నటుల నామహాబలుడాక్రూరుల బలవంతుల సింహాదులరాత్రించరుల దునుమాడును. ఓ దేవతలారా, తాపసులారా! మీకు మేలగును. శాంతసౌఖ్యము లొదవును. ఇట్లనుచు నా పరంధాముఁడు వారలనెల్ల వీడుకొలిపెను. తాను దనవిమానమును జేరెను. ఆ పిమ్మట వారెల్లరును జక్రవర్తి కడకుంబోనుద్యుక్తులైరి.

ఆ దేవగంధర్వాదులును, తాపసులుమ, విప్రవేషంబులు దాల్చి శుభాశీర్వాద పూర్వకముగ నారాజవరుం జేరిరి. దరికివచ్చిన యాపాటులంగాంచి రాజన్యుండు లేచి ప్రత్యుత్థానం బొనరించి వందనాదుల సత్కరించి యుపవిష్టులం జేసి యథావిధి పూజలఁ బరితృప్తులం జేసి కుశలప్రశ్నలువేసెను. వారును వినయభావమునవేక కంఠమున నిట్లనిరి. ఓ రాజవరా! నీవు పాలించుచుండ వీభూమిని మాకెల్లరకును కుశలమే. సూర్యుఁడు వెలుంగుచుండ నంధకారమటకుఁ జేరఁగలదె? కాని యీమధ్యసింహాదుఁడను నొకదానవుఁడు పెచ్చుపెరిగి తనయట్టివారిం దుండగులఁ బెక్కురందోడు జేసికొని దుండగములొనరించుచున్నవాఁడు. ముఖ్యముగ నాతఁడు భూమి సురులనెక్కుడు వెతలఁ బెట్టుచున్నాడు. వాని కారణమున నెచ్చటను యజ్ఞయాగములు హోమములు జరుగుటలేదు. ఏ సత్క్రియలు, ధర్మకార్యములు జరుగుట కే యవకాశమును జిక్కుటయేలేదు. వేదాధ్యయనములు వినవచ్చుటయే లేదు. ఆ దుష్టుఁడు, భూమిసురహింసకుండట పావనాశన తీర్థమున కుత్తరమున పార్థయోజన దూరంబున దురాచారము లొనరించుచు నివసించుచున్నవాడు. లోకకంటకుఁడగు నాతని దొలగించి దేశమును నిష్కంటక మొనరింపుడు. ఇదియ మాప్రార్థన. మీవలన ననుగ్రహీతులమై మేము కృతకృత్యులము కాగలమనిరి. అది విన్న రాజిట్లనియెను. ఓ మహాత్ములారా! మీయనుగ్రహమున నేనాపాపి వవశ్యము నాశమొనర్పంగలను. కాని యిదిచెప్పుడు. వాఁడెట్టివాఁడు? వాని ప్రవర్తన మెట్టిది? వాని బలమెట్టిది? అన్నధరణి మరులిట్లనిరి. రాజా! వాఁడు బమ్మచేఁ బొందిన వరముల గర్వమునఁ గన్నులు నెత్తికెక్కి మన్నుమిన్నుగానక, కడుక్రూరుండై మత్తునఁ బ్రవర్తించు చున్నవాఁడు. ఆతఁడెల్ల దేవతల చేతను గడకు దైత్యాంతకుఁడగు చక్రధారి మురారిచేతమ నవధ్యుండు. ఆతనిం జంపంగలవాఁడ వీకొక్కండవె. ఇందింతయు నందియములేదు. ఓ ప్రభూ! దేవతలెల్లరును నీకార్యమున నండగనుండఁగలరు అనుచు జయజయ కారములతో నాశీర్వాదము లొనర్చి యొక్కఁడొక్కడుగ నంతర్ధానమైపోయిరి. అదికాంచిన రాజాను మిగులవింతలగూరి యాలోచనాన్వితుఁడాయెను. అటు పిమ్మట పరమధార్మికుఁడా మహారాజా మంత్రులరావించి

వారితో దుష్టరాక్షస వధోపాయ మునుయోచించెను. కార్యజ్ఞులగు మంత్రివరుల సలహానంది యారాజవరుడు వేంకటాద్రికి దేవునన్నిధికిం బోయెను. సువర్ణపత్రంబులఁ, గనకకమలములఁ, దులసీదళంబులఁ దావులంజల్లు పూవులనాదేవు యధావిధిం బూజించి, కరుణించి కన్నులంబడిన యాగోవిందుతోఁ గనువిందుతో నారాజిట్లనియెను.

ఓ ప్రభూ! భూమింగల పజలు పుడమివేల్పులు సింహాదుండను నాదైత్యునిచేఁ గడుంగడు పీడితులగుచున్నవారు. వారెల్లరునే తెంచి వానింజంపుమని నన్నాదేశించిచనిరి. ఓ దేవదేవా! జగన్నియంతా! నీయాజ్ఞ యేమి? నన్నేమి చేయుమందువు? అననాతనికి శ్రీ వేంకటాద్రీశుండిట్టులనియెను

ఓ భక్తవరా! ఆ దుష్టదానవుం జంపనీవ వలతివి. దానికై నీకు నాయాయుధంబులై దింటి నొసంగెదను. అవ్విపావులనే కాదు పాపంబులను మొదలంట నశింపఁ జేయునవి, ముక్తిసూచకమ్ములు. వానిం దాల్చిపోయి యాదానవుని వాని మంత్రుల, బంధుమిత్రులఁ బరివారమును నిశ్శేషముగ సంహరింపుము. పొమ్ము. అనియాదేవుండు రాజునకుభక్తవరునికి పాంచజన్యశంఖమును, సుదర్శనచక్రమును, శార్ఙ్గకోదండమును, కౌమోదకీగదను, నందక ఖడ్గమును బ్రసన్నచిత్తమున నొసంగెను. చక్రవర్తియు దేవునకు వినమ్రభావంబునఁ బ్రణమిల్లి యాయాయుధరాజముల నంజలించి కైకొనియటనుండి దేవు నా నిజపురంబునకు వచ్చి చేరి తనసైన్యంబుల సమరసన్నద్ధములం జేసెను. దైవానుకూల్యము నొందిన రాజు తాను గిరాతనాయకుఁడుగ వేషమూని, తనసైన్యంబుల గిరాతులుగ నొనర్చి శేషగిరికి వేటలాడఁ బోవునటుల యాత్రను సాగించెను. ససైన్యుండును సపరివారుండును నైనరాజు కొండంజేరి యడవిని నుత్సాహమున వేటలు సాగింపసాగెను. పులుల వెంటఁదరిమి చంపువారుఁనెలుగు గొడ్డులం బిలుకుమార్చువారు, తోడేళ్లం ద్రుంచువారు, సింగంబులం ద్రుంగించువారు, నడవిపందుల, నేదులఁగడతేర్చువారునై యుత్సాహమున నడవి యెల్లందామెయ్యై తిరుగుచుఁ దిరుగుచు వారలమెలమెల్లన నాసింహాదుఁడుండు వనంబునకుం జేరిరి.

విపినాంతమునం జరుగుచున్న యాకలకలమునువిని సింహదుఁడు, యాతుధాన పతి, వనదుర్గము నుండి బయటకు వచ్చి వేటతమకమున నున్నవారిం జూచి చిఱునవ్వు మోమున నొలయమనమున నిట్లని తలపోసెను. వీరలెవరు? దేవతలును గారు, దైత్యులునుగారు, యక్షగంధర్వాదులయు సైన్యములుగావు. అలచక్రవర్తి బలగమందమా యదియుఁ గానట్టులెయున్నది. అయిననింత నిర్భయులయి నాయావిపినమున వీరెవరిట్టులు చరించుచున్నవారు? వీరలంగని మనమేల వెనుకముందాడ వలయును. అనుకొనుచు నాతఁడు తనబలగంబులం గొని దుర్గమును వెడలివచ్చెను. సింహదుఁడు

సింహారూఢుండై చూపఱకు వెఱపుంగొలుపుచుఁ దనయసంఖ్యానీకంబుతోవచ్చునంత, నటనెన్మిది దిక్కులనుండియు లక్షలు కోట్లు రాక్షసవీరుల వెంటనిడికొని షడ్బాణాసుర తనయులు కర్కశకాయులు, ఖరకడారాదులు ద్రేకాననులయి వచ్చిచేరిరి. వారందఱు కూడివచ్చి చక్రవర్తి యనీకంబులఁ గిరాతరూపులఁ గొట్టనారంభించిరి. అటు చక్రవర్తి సైన్యములును మోహరించి మ్రుక్కడి రక్కసిమూకల మార్కొనిరి. వారికి వీరికిఁ బెద్దపోరాయెను. రథికులు రథికుల, నాశ్వికులాశ్వికుల హస్తిసైన్యంబులు హస్తిసైన్యంబులఁ బదాతులు పదాతులఁ దాకి భీకర సమరంబును బొనరించుచుండిరి.

హరిభక్తులు, హరివిరోధులు,నొండొరులందాకి పోరొనరించుచో నదికాంచ నారదుండుకుంచె వీచుచు, మహతిమీటుచు, గగనతలమునఁ బాడుచునాడుచుండెను. అట సురవీధిని విమానములనెక్కి యక్షకిన్నెర గంధర్వాప్సరసలు గుములుగవచ్చి వినోదంబుగఁ జూచుచుండిరి. ఇంద్రాది దేవనాయకులు నాసంకుల సమరమునుత్కంఠం గాంచుచుండిరి. యుద్ధము నందసువులం బాసిన వీరులం బొందనేను నేనని యచ్చర మచ్చెగంటులు తమలోఁ దాము పోటీల వచ్చికొనిపోవుచుండిరి. తనయోధవరులందుఁ జనిపోయిన వీరులంగని రాజాగ్రరూపుఁడై శార్ఙచాపమును జేపట్ట తీవ్రనారాచములం గుదులుగుదులుగ సంధించి గుప్పించుచు దానవ వీరుల బాణబాణమునఁ బదులు వందలుగఁ దునుమాడుచుండెను. తనయసురవీరులట్టులనిఁ గూలుటంగని కృద్ధుఁడై సింహోదుండు భయంకర గదనుబట్టి గిరగిరం ద్రిప్పుచుం బోయి రాజారధాశ్వములం గొట్టి కూల్చెను. తురంగంబులు తునిసిన గినిసి రాజైరావతముం బోని గజరాజమును నింద్రునట్లధిరోహించి కౌమోదకీగదను కైఁగొని రాక్షసాధిపు వాహనమును గూల్చి రక్కసిమూకల మోకుమ్మడిం జక్కాడెను. కౌమోదకియులక్షలాదిగ రక్కసుల హతమార్చి మఱలరాజుకడకుం జేరెను. అంతనాక్రవ్యాదాధిపుడు రక్కసిమాయలం బూనికొంత తడవట్టి యాలమునాగించి యంతలోనన నలువైపులందేటి చూచినంతఁ జచ్చిన దనుజాలెల్లరుం బ్రతికి నిదురనుండి లేచినయట్లే లేచి కదనమునకుం దొరకొనిరి. అదిగన్న దేవతలు మునులు నెంతయు వెఱపును వెఱఁగును బొందిరి. అంతరాజ శార్ఙమున నర్ధచంద్రభల్లముం దొడిగియాసింహోదుతలం దునుమాడెను. అట మఱల నట్టులే వేరొండు తలమొలిచి నిలిచెను. అటులు రాజానరుకుట, తలమొలుచుట వందలాదిగ మారులాయెను. అదిగన్న త్రిదశులు కడుంగడు చింతాకులులైరి. మఱియొక వంక మ్రుక్కడి రక్కసి బలగములును జచ్చుచుం బుట్టుచు రాజసైన్యంబుల బలుసిలుగులం బెట్టి చెండాడుచుండెను. అంతరాజా గాంధర్వాస్త్రము నామ్రుక్కడి మూకలపైఁ బ్రయోగించెను. దాని ప్రభావమున నాద్వైతేయులుమతులు చలించినవారై శత్రుమిత్రభేదము నెఱుంగక యుచితాను చితములు మఱచి తమలోఁ దామె చంపికొనుచుఁ

గొఱికికొనుచు భూతగ్రస్తులట్టుల వెక్కసముగ వర్తించుచు నశించుచుండిరి. ఇట సురజ్యేష్ఠుని యోగమున వాయువు విప్రునట్టుల రాజుదరికి వచ్చి చెవినట్లు చెప్పెను. రాజా! షడక్షరంబగు సౌదర్శనమంత్రమును భక్తిని జపించి విష్ణుచక్రమును బ్రయోగించి గోబ్రాహ్మణహితమ్మును నెల్లప్రజాసంరక్షణమ్మును జేయుమని తన్మంత్రమునుపదేశించి యంతర్ధానుండాయెను. రాజాను బ్రాహ్మణోపదేశముం బొంది మంత్రమును బఠించుచు వేయంచులకైదువును చేపట్టి నిలిచినంత విష్ణువే వచ్చెనాయని యాపిశితాశనులు నివ్వెఱపడి చూచుచుండ నారక్కసి యేనిశిరము నాచక్రము నటికివైచెను. మఱి వేరుతలయట మొలువలేదు. రేద్రిమ్మరీడులును నుసురులం బాసి మొదలునఱికిన మహావృక్షమటులనేలం గూలసాగిరి. అమరవైరులును గాంధర్వాస్త్రప్రభావమునఁ దమలో దాము చంపికొనియు, రాజసైన్యములు కసిమసంగగను బూర్తిగనశించిరి. రాజు సైనప్పుడ కల్పకపుష్పవర్షము జల్లుగఁ గుఱిసెను. దేవతల విజయ దుందుభులు నలువైపుల మ్రోగెను. అప్పుడు కలిగిన నశరీరవాణిని విన్న రాజాగంధర్వాస్త్రము నుపసంహరింపలేదు. కావునఁనె యిపుడును నజ్ఞానులు నసురాంశసంభవులు, మానవోద్భవులు, నాత్మఘాతంబులగుపనులనె మునిగి చెడుచున్నారు.

బుద్ధిమంతులు దైవానురక్తులా యాసురభావములకు లోనుగాకయ యుందురు. సత్యానురక్తిని, పావనప్రేమమార్గమున దేవుందరిసి భుక్తిముక్తులంగందురు. సింహోదుని, తదనుచరుల యాసురాంశలు, అగోచరరూపములందిరుగుచుఁ గలియుగంబున మానవులను భ్రమలమ బెట్టుచుండును. ఆయాసుర భావములకుఁ బ్రలోభములకు, దుర్వృత్తులకులోనుగాక దైవపంపదలనందు వారెధన్యులు.

ఆ పిమ్మట, జక్రవర్తి మహీపాలుఁడు వేంకటాధీశు పాలికింబోయి సమరవృత్తాంతం బంతయు దేవునకు విన్నవించి తనకొన్న యాశంఖ, చక్ర శార్ఙగదా ఖడ్గముల నాదేవునకర్పించెను. అప్పుడు దేవదేవుండా రాజుంగని పలికెను. నరేంద్రా! భావికాలమునను నీవెప్పుడెప్పుడజేయులగువైరులం దార్కొందు వప్పుడీ యాయుధములు నీకుం దోడైనీశత్రులందువిమి నీకు విజయంబు సేకూర్పంగలవు. అనిప్రేమార్ద్రవచనంబులం బలికి యాయాయుధములతో నిట్లనియెను. ఓ శంఖచక్ర గదాఖడ్గశరాసనములారా! ఇంతనుండి మీరీరాజానకుం గోర్కులు దీర్చువారయి యీగిరిని మీమితీర్థముల నుండుడు. అవ్వి మీనామంబులఁ బ్రసిద్ధములయి యుండును. మనసులు మార్చుకొని పవిత్రభావముల వచ్చి మీపంచతీర్థముల మున్గువారికిని సాయుజ్యము నొసంగి తరింపఁజేయుఁడు. నన్నెతలంచుచు మీరును సాయుజ్యమోదంబును బొందుడు. ఇటనుంటయన నీమర్త్యభావమున నీమర్త్యలోకమున వాసమని వెనుకాడవలదు. ఇట నాపనికై నాయాజ్ఞాపాలనమునకై యుండు మీరు నాసాయుజ్యమునె పొందుదురు.

రాజా నీవును బోయి రాజ్యమును ధర్మముగఁ బ్రజానురంజకముగఁ బాలింపుము. నీకు సాయుజ్యంబగును. నీచేయుకార్యంబు లెల్లమదర్థంబుగ నొనర్పుము. ఇదియె నీకు ముక్తిమార్గము అనెను. ఆ పంచాయుధములు దేవునానంగొని యప్పుడపోయి పంచాయుధతీర్థముల నెలవుకొలిపికొని యటనె యిరవుకొనెను. రాజును శ్రీనివాసుని యనుమతింగొని యింద్రునమరావతిం బోలుతన నగరికింబోయి సుఖంబుండెను.ఇట్లా నారదమునిచే భృగుమహర్షి, దేవుని దివ్యమహిమలనాలించి, తద్భక్తిని, ప్రేమను విలీనుం డాయెను. రమాపతిని వేంకటేశునిం జూచునభిలాషను దానును నాశైలరాజమునకుం బోయెను.

భారతభూమిని నమృతవర్థకంబై లక్ష్మీప్రదంబగుట నదివేంకటాద్రియనం బరగెను. భగవంతునకు నదిస్థానమై దోషరహితమై వెలయుట దానికి నారాయణాద్రియను నామంబాయెను. ఇంద్రునకు, నట్టులేభక్తవరులకు రక్షణాభివృద్ధుల గలిగించునదగుట వృషశైలంబాయెను జగదుత్తముండును. భగవద్భక్త వరుఁడును నగు నాంజనేయునిట నంజనాదేవి కనుటనీయది యంజనాద్రి నామమునొందెను. శేషభగవానునితో నిదియిటకుం గొని రాఁబడుట శేషశైలమాయెను.

మేరుశిఖరము నుండి శుకమహర్షి శ్రీ వేంకటాద్రికి వచ్చుట

మహీసురుడు దేవలుడు శౌనకాదులకు రౌమహర్షణుండిట్లనియె. దేవర్షిం దేవదర్శనుం గనుంగొని, కర్మబంధముల నుండి విముక్తియుఁ బరబ్రహ్మభావమును భగవంతుముకుందునితోడి ద్వైక్యానందమును నొసంగు పరమార్థమును జెప్పుండని కోరినంత నాదేవదర్శన యోగివరుండిట్టులనియెను. ఓ భూమిసురవరా! దేవలా! మీరడిగిన దెంతయు నొప్పును. అద్దినే విశేషించి చెప్పువాడను, మీరలుదాత్తచిత్తులై యాలింపుడు. ఈయితిహాసమెంతయుఁ బుణ్యప్రదమును, జతుర్విధపురుషార్థముల నొసంగునదియును. ఇద్ధియానందదాయకము, యశోవర్థకము, ఆయురారోగ్య ఐశ్వర్యములు సమకూర్చంగలదు.

ప్రాచీనకాలమునఁ జిత్రవిచిత్ర రత్నరంజితమును, మాణిక్యమణిమండితమును, నుద్దీప్తరత్న ప్రభాపుంజమున గాఢాంధకారమును దరుముచున్నట్టియు నిరంతర పరిప్లావిత గంగాజలములఁ గమనీయార్థమును నగు సుమేరు శిఖరమ్మున, దట్టమగు నీడల నొసంగుచున్న, మకరందముం జిమ్ము పుష్పమాలాలంకృతములగు కల్పతరువన మధ్యమున, మాణిక్యమయ స్తంభములతో, మకరాకృతి తోరణములతో, నొప్పుచు, విచిత్రరత్న రంజితంబయి సువర్ణమయమగు మంటప మధ్యమున లోకపితామహుండు నవరత్నరంజిత సింహాసనమున విరాజిల్లుచుండెను. సహస్రాక్షాది లోకనాయకులు పరివేష్టించియుండిరి. దేవుని దివ్యవైభవములఁ బరస్పరముఁ జెప్పికొనుచు వసిష్ఠాది

మహర్షివరులు తన్నుసేవించుచుండ సాంగోపాంగములతోడి యుపనిషద్వాక్యములచేఁ గీర్తింపంబడుచు, గంధర్వులు గానములు చేయుచుండఁ గిన్నరులు కీర్తించుచుండ, హాహా హూహూ తుంబురాదులు స్తుతిగీతంబు లాలపించుచుండ, సావిత్రీ సరస్వతులిరువలకుల నుపవసించియుండ నాస్వయంభువు పరమేష్ఠియుపవిష్టుండై ప్రసంగవశంబున మహనీయంబగు, నారాయణగిరి మాహాత్మ్యంబును, దదుత్పత్తి కథయు బాగుగవించెను. ఆ సభయందుననె యుపవసించియున్న యాకథనంతను నాలించిన శుకమహర్షి వర్యుండాగిరిరాజము నేనెపుడుచూతునుయనునుత్కంఠ మిక్కుటముకాగాఁ దన మనోవాంఛితమును బితామహునితోఁ జెప్పియనుమతింగొని తోడివారలకుం దెలిపియందఱికి వినతులొనరించుచు నటనుండి దక్షిణమునకుఁ బయనము సాగించెను

తమ్మిచూలి మోముదమ్ముల నుండి వెలువడిన యాపలుకుతేనెలానియాని యెడంద నాపురాణపురుషు శ్రీనివాసదేవునందలి భక్తినిండి పొంగిపొరలుచుండఁ బోయిపోయి శుకుండా నారాయణాద్రిం దరిసెను. అందందు శిఖరములం దగిలినిలిచియున్న కాదంబినీకదంబంబులంగని, పురులు విప్పియాడు నెమళ్లు, తరుశాఖలవిశ్రాంతిం దపము లొనరించుచున్న వాలఖిల్యతపోధనులు, సూర్యరథాశ్వములకును మేతలయందాశ పుట్టించు శాద్వలములు, చంద్రకిరణముల జెమర్చుచంద్రకాంత శిలలు కలిగి మోదమొదలించు, వితర్దికలు, శిఖరోద్భాసిత నిజకులాయముల నుండి, చంద్రకాంతములు చమర్చిన తీయని చల్లని జలములంద్రావు చకోరములు స్ఫటికశిలామండిత, గుహలనుండియు, శిఖరముల నుండియు గునగున ధ్వనులందిగు సెలయేళ్ళు, సింగములాయను భ్రమను గలిగించు చరియలయందలి పుష్పించిన లోధ్రవృక్షములు, తియ్యమామిళ్ల పూదేనెలఁ జెమ్మగిల్లి చల్లనగు నెలవులు, మదగజముల రాకపోకల రాపిళ్లనొప్పు శిలాతలములు, శరభమ్ములీడు గంతుల, నుఱుకుపరుగుల నున్న నగుపడుకులయెదలు, మహోన్నత ఋషభములు, వ్యాఘ్రాదిఘాతుక మృగములు, జలప్రపాతముల కెలకులఁ దుంగముస్తెల మోరలఁ ద్రవ్వితిను సూకరములు, యమరాజు వాహనముపై కాలుదువ్వి హుంకరించు కారెనుములు, బలిసి మదమెక్కిన భల్లుక, వృకశృగాలములు, చెట్లకొమ్మల నిటునటు దుముకులాడు వానరములుం గలిగిచూడ వింతమోదముం బుట్టించునద్దె, చెవులు గింగురువోవ నరచుచు నడవుల నటునిటుఁ దిరుగు భిల్లి భిల్లనమూహములతోఁ జెట్లకొమ్మలఁ గూరుచుండి,వివనింపుగఁ బాడుపక్షికులముల కలకలములతోఁ గృష్ణసారమృగీమృగ చమరీకస్తూరీ మృగ సంకులమగు తావులతో నందందు నీటివాగులకడఁ జెట్లనీడలఁ దపములొనరించుచుండు మునిజన నివహములతో, బ్రహ్మధ్యాన పరాయణులయునికికి ననువగు తావుల నొప్పునాశ్రిత జనదుఃఖనాశన మొనరించు విశాల ఛాయాయుత వృక్షరాజముల నొప్పుభగవన్నివాసమగు నా నారాయణగిరిం దరిసి యామని దర్శించి ప్రమోదప్రపుల్లిత మానసుఁడాయెను.

శ్రీశుకుఁడు పవిత్రధారల మునుకలిడుట

శ్రీ శుకయోగీంద్రుడు తొందర తొందరగ నావేంకటాద్రి పాదతలముం జేరెను. అట నట నతఁడు కనవచ్చిన సెలయేళ్లను, పవిత్ర జలపూర్ణతటాకములను, జలపాతముల, స్రవంతుల నదులఁ బావనతీర్థంబుల నెల్లవానియందునగాయత్రీ మహామంత్రమును మననముం జేయుచు మునుకలిడసాగెను. ఒక్కొక్కయెడ నొక్కొక్క దినముండి యజ్ఞానాంధకారముం దొలగించి భవసాగరముం దరింపఁ జేయఁగల బ్రహ్మవిద్యా నాశ్రయించి యాయాతావుల స్నానంబులందపంబులం బుచ్చుచు నాతఁడు మెలమెల్లన భక్తజనావాసము, బ్రాహ్మణావాసము నంజనాద్రి నట నందందుఁ దిరుగుచు గుహల శిలాతలములఁ జెట్లనీడల నధివసించి తపములు సాగించుచు భక్తి రక్తిం బరవశించు భక్తవరుల, ఋషిముని తల్లజులఁ దపోధనుల యోగిపుంగవుల సిద్ధులవైఖానసులఁ గాంచి వారల పూజల నాతిథ్యముల నందుచు నందందు విశాలములగు పలకల నిలుమునుఁ బోయిపోయి వ్యాసపుత్రుండు కడకొకనాడు నిర్మల జలపూర్ణ పవిత్ర కుమారధారను సమీపించి యందుం దనివిని మునకలిడియెను.

ఆ కుమారధారికా మాహాత్మ్యము నభివర్ణింప నేరికగును? దానికదియే సాటి. శరణార్థులకద్ది శరణ్యము. తొల్లి తారకానురుచే నిడుములం బడఁజాలక విబుధులెల్లగములుగ వచ్చి వేడిన మహేశ్వరుడను కంపఁబూని పుత్రుకార్తికేయు సేనావతిగ నభిషేకించి నిజకార్యమును నిర్వర్తింపుమని నియోగించెను. దానిం బూని నిర్వహింపమెట్లొ నాయని చింతించి చింతించి యుపాయరహితుఁడై యపాయసహితంబగు నాకార్యమును సాధింప గుహుఁడు దైత్యాది నార్తార్తి హరిన్మదినెంచి వేంకటగిరికిం జనుదెంచి యాపవిత్రతీర్థము దరి న్నెలవుకొని యందున మువ్వేళల మునుకలిడుచు గాయత్రిం జపించుచు దివ్యకుసుమంబుల వేంకటగిరీశు శ్రీనివానుఁ బూజింపసాగెను. కుమారుని తపసునకు సంతుష్టుండై విష్ణుభగవానుఁడట నాతనికిఁ బ్రత్యక్షంబై మహాశక్త్యాయుధంబుం బ్రసాదించెను. దానింగొని షణ్ముఖుఁడు దేవదేవునకుఁ బ్రణతులొనరించి మరి లొనరించెను. దేవుండువాని న్విజయుండవగు మమచునంతర్ధానుండాయెను. ఉమా సుతుండును శక్తిధరుండై స్వర్గమునకుం బోయి దేవసేనల వడిపికొనిపోయి తారకుం జంపి జగద్ధితము నొనరించిమించెను. కావున ననంతానేకఫలంబుల నొసఁగు వడిపిత్రజల సంపన్నమగు నయ్యది కుమారధారయనం బ్రశిద్ధమాయెను. పిమ్మట నాతడు మఱియు యాకుమారధారికా తటతీరమునందే వెలయొనర్చుకొని తానములు తమంబులొనర్చి తానొనర్చిన హత్యాదోషమునుండి విముక్తినొందెను.

ఆ పిమ్మట నాశుకయోగీంద్రుఁడు పాపనాశనం జేరి యటస్నానంబులొనరించి సంతృప్తినొందెను తత్తీర సమీపంబున నాజితేంద్రియుడు మూడు దివసంబులుపవసించి త్రిసంధ్యల స్నానములొనరించుచు భగవదారాధనము నొనరించెను.

తొల్లి వృత్రుండను ఘోరరక్కసుఁడు లోకంబుల నెల్లవికలంబు లొనరించుచు ధర్మవిధ్వంసనం బొనరించుచుండ వానిని మహేంద్రుడు దధీచియెమ్మెలె వజ్రాయుధమ్మగఁ బొనర్చికొని చంపెను. తత్కారణంబున బ్రహ్మహత్యాపాతకమ్ము వానినంటి స్వర్గాధిపత్యమున కనర్హుఁడై వెతనందెను. అతఁడు పరితప్తుఁడై యటశేషశైలముం జేరి యీ పవిత్రధారను స్నానంబు లొనరించుచు నారాయణుం గూర్చి తపంబొనరించెను. దానఁబాపంబు లెల్లందొలంగ నాతఁడు పవిత్రుండై స్వర్గమునకుం బోయిసుఖపాలన మొనరించెను. కావున మహాఘనాశనం బొనరించిన యీపుణ్యధార పాపనాశన ధారయనం బరఁగెను. అందు నిర్మల భక్తిని మనసులు మార్చికొని స్నానంబాచరించు వారి పాపంబు లెల్లందొలంగుననుట నిక్కము.

అటనుండి శుకయోగీంద్రుడు చనియాకాశ గంగాతటనికటమున నుపవసించెను. అచటను త్రిదివంబు లుపవాసంబు పొనరించి త్రికాలముల నాతీర్థంబున నభ్యంగన మొనరించుచు నిశ్చలమతి భక్తిసక్తిందపం బాచరించెను. అందు స్నానంబొనరించిన స్వర్గవాసులయు మానవులయుఁ బాపంబులెల్లఁ బటాపంచలై పోవును. అదియెల్ల సత్ఫలములం జేకూర్చును అటకుం జేరి పవిత్రమానసంబుల సంసార సాగరంబునుత్తరింప నాసక్తులై దేవమానవులు నాగగంధర్వులు సిద్ధసాధ్యులు వైఖానసులు స్త్రీలు పురుషులు నెవ్వరుగాని దినదినము నెల్లవేళల వచ్చి వచ్చి స్నానంబు లొనరించుచుఁ బవిత్రులై చనుచుందురు.

వ్రతతీవర్తన తీర్థస్నానము - పద్మాసరోవర వర్ణనము

శుకతపోధనుఁడట నుండిపోయి నారాయణ పర్వతవిహారి విష్ణుభగవానుని ప్రభావమును మనమున బాగుగఁ దలపోయుచు హర్షోత్ఫుల్లవదనుఁడై యఘనాశన వైష్ణవ సూక్తులు వల్లించుచుఁ బరము శ్రీహరిని స్మరించుచుఁ జనిచని "వ్రతతీవర్తనీ" తీర్థముందరిసి శ్రద్ధాభక్తుల నాతీర్థజలంబులం బ్రవేసించి మునిఁగిలేచెను. అంతలో నాతీర్థఅమృత జలతరంగముల మోఁదినుండి మహిమోత్ఫుల్లమగు నొకయశరీరవాణి యిట్లనియెను. భగవానుఁడు, పరంధాముఁడు, శ్రీవత్సలాంఛనుడు, లక్ష్మీసంయుతుఁడు, భక్తవరకల్పకము, మలినహృదయులకుం గనరానివాఁడు. ఆనంతు ననంతఫణతలంబున నుండు ననంతుఁడనంత ఫలంబు నొసంగువాఁడు; అవ్యాజకరుణామయుఁడు. ఇది యెఱుంగుము. ఇచ్చటికి నాగ్నేయ దిగ్భాగంబున సార్థయోజన దూరంబున మహాదృక్ష సంకీర్ణమహాపర్వతమూల దేశంబున నంతంతనె పాపవినాశ మొనరించు స్వర్ణముఖరీనది యలరారుచున్నది. దాని రమ్యతటంబున నుత్తరంపు దెసపద్మసరంబనం బరఁగు ప్రసిద్ధ పరమపవిత్ర సరోవరంబొండు కలదు. శీఘ్రముగ నటకుంబోయి తత్తీరంబుననె యుండి

తపం బొనరింపుము. ఆమోద నీమతి సుస్థితి నందియభివృద్ధినొందును. మఱియుం బరముఁడు ప్రభులప్రభువు సర్వసాక్షి భగవానుఁడు శ్రీమహావిష్ణువు నీకుం బ్రత్యక్షంబుకాఁగలఁడు. ఇట్టులు సాదరవాక్యంబు లాతనికి వినిచి, యాతని మనోభావంబులు సుదృఢంబులు, పావనంబులు, నొనరించుచు నాయశరీరవాణి యంతర్ధానంబాయెను. ఆయశరీర వాక్కుల నాలించిన మునిద్వైపాయన సుతుఁడు, శుకుఁడాతీర్థజలంబుల నుండి లేచి బయల్వెడలి భక్తిప్రేమ సంభరితుడు నాశ్చర్యాన్వితుఁడునై యాదివ్యవాక్కులు దలపోయుచు నతివేగమున నాపద్మాసరోవరంబున్న యెడకుం బోయిచేరెను.

ఆ సరోవరము సజ్జనమనం బట్టులు ప్రసన్నంబై, వైడూర్య రత్నము పగిది విమల జలపూర్ణంబయి హృదయానందకరంబై యుండెను. అందువికసితములు పుండరీకములు కల్హారములు, స్వర్ణకమలములు, నీలకమలములు, కువలయములు, రక్తకమలములు, నిండి హృదయంగమమై, కన్నులపండు వొనరించుచుండెను. అందునట నటమకరందపాన మదోన్మత్త భ్రమరరవంబులు, కారండవముల కలకలరవములు, జలపక్షుల కలకలములు, శ్రవణ పేయంబులగుచుండెను. అందుఁ బూవుపూవున భ్రమించు భ్రమరములు, పరమదుర్గ్రహములగు నక్రములు, ఇటునటు వలయములు తిరుగు మత్స్యంబులు తీరంబుల మస్తలు త్రవ్వియెత్తు వరాహంబులు, మృణాళనాళంబులు తొండంబులఁ బట్టలాగి మెక్కునేనుఁగు గున్నలు, కూనలతో నందందు గంతులిడు హరిణంబులు, చిలిపి చేష్టలగంతులిడు వానరంబులు, నలువలకుల పలుతెఱఁగుల వినోదములం గూర్చు చుండెను. దాపుదాపుల నందందు నిశ్చలంబుగఁ దపంబులొనరించు తాపసులు, వారితను తాపములు హరించుపిల్లతెమ్మెరలు, హృదయశాంతిం గూర్చు పవిత్ర వాతావరణము నేమిచెప్పవలె. భగవంతుని విహారస్థానము నాపద్మాతీర్థమును శ్రీశుకదేవుండు కనుంగొనెను. అందు స్నానపానము లొనరించి, సేవలఁగష్టంబులు తొలంగనానందోత్పుల్ల మనంబున నిశ్చలభక్తి భావంబున నారాయణు విష్ణుభగవాను స్మరించుచు నాతండటనెయుండెను. ఆటనట్లు కొంతతడవు విశ్రమించి పిమ్మట తన నిత్యతపశ్చర్యకుం గడంగెను. నియమబద్ధుఁడై, సంయమియై యుండి వనమందలికాయలు, పక్వఫలంబులు, నేరితెచ్చి దినమున, బంచమ ముహూర్తమున నారగించెను. ఆహ్నిక క్రియలు సమాప్త మొనరించికొని, కుశాస్తరణముం బటిచికొని పరుండెను. మఱునాడు ప్రాతఃకాలమున బ్రాహ్మీముహూర్తమ్మునమేల్కొని, జితేంద్రియుండగు నామహాముని ప్రవరుండు శయ్యనుండి లేచి పుండరీకనయను, శంఖచక్రగదాధారిని, బద్మహస్తుఁ గరుణారస కల్లోల తరంగిత కటాక్షుశరత్పూర్ణేందు వక్త్రాభు, పీతకౌశేయవసను, మహోరస్కు, నుదారాంగు శ్రీనివాసు భగవాను స్మరించుచుం బోయి తొలుత స్నానము పొనరించి పిదప విధిపూర్వకమ్ముగ సంధ్యోపాసన నెఱవేర్చి, పోయి పద్మాసరోవర తీరమున సుందరము, నత్యంతనవీనమునగు నొక వనమునుగాంచెను.

పద్మాతీర్థతటస్థ దివ్యవనమున శుకమహర్షితపము-ప్రార్థన

మనమున కుల్లాసమును గలిగించు, నెల్లవస్తువుల సునంపన్నమగు చైత్రరథమునునెక సక్కెములాడుచు నందనవనమునకుఁ గన్నెట్టి కలిగించునదై యొప్పు పద్మాసరోవరతటమునం గల యాదివ్యవనమున నామునితల్లజుఁడు శుకుఁ డాశ్రమముం జేసికొని మనముంచి జన్నములు పొనరించుచు నశరీరవాణిం దలపోయుచు, దృఢమతిని యమమునఁ దపమాచరింపసాగెను. మనమునం గలుగు కోర్కులనెల్ల నణచి, యాత్మా నందమున నుండును. కష్టములు కలుగుతఱిఁ గలతనందఁడు. సౌఖ్యమొదవినంత నుబ్బితబ్బిబ్బుకాడు. ఆతడు వీతరాగుడు, ద్వేష రహితుఁడునై భయక్రోధములంటని సుస్థిరమనమున ద్వంద్వాతీతుఁడై శుభాశుభములకు మోదభేదములకునందక, నిశ్చలనిర్మల మనంబున, నింద్రియముల వశమున నిడికొని, విషయవాసనలంటనీయక తలంపునన్నైనఁ జేర్పక కూర్మ, మంగకములు ముడుచుకొను నటులు కామ్యములనుండి యింద్రియములఁ దొలఁగించి, కర్తవ్యములు కొదనక, ఫలవాంఛనొందక చేయుచుండును. ఆతఁడందహంకార మమకారము లంటనీయడు. ఎన్నినదీనదములు జలములు తెచ్చిపోసినను సముద్రమచలమై యుండునటుల నిశ్చలమతి నాతఁడే వేళను గోర్కులకుం గలతనందఁడు. చేయుకర్మలెల్ల నాపరాత్పరునవే, ఫలమును నాతనిదేయనుదృఢమతి నుండునాతఁడు. తపసును పరంధాముఁడే, యజ్ఞము, యజ్ఞఫలము హోమము, హోమద్రవ్యము, వహ్నులు, హోమకార్యములు సర్వము నాబ్రహ్మమే యనునదే యాతనితలంపు. తనసమారంభములు, కృతములు నన్నియుఁ గామసంకల్పములు లేకజ్ఞానాగ్ని దగ్ధములు కాగా నాతడు నిత్యతృప్తుఁడు నిరాశ్రయుఁడునై యుండును. ఏ విధమగు సంగమము లేనివాఁడై, మనోబుద్ధులచే, దేహేంద్రియములచేఁ, బరమేశ్వరునందే, బ్రహ్మమందే యర్పించి కర్మలు చేయుచుండును. విషయేంద్రియ సంవర్కముచేనైన యీ సుఖభోగములన్నియు, క్షణికములని, దుఃఖకారణములని దుఃఖాంతములనియెఱింగి, యాతఁడు వానియందాసక్తుఁడుకాఁడు. ఆతఁడు పత్రాహారియు హితాచారియునై నియమిత మితాహార విహారముల, మితభాషియై, నియమజీవితముం గడుపుచు శాంతుఁడు, దాంతుఁడు, సత్వసంపన్నుఁడునై, సచ్చిదానందునెదనిశ్చల నిర్మలభక్తినుంచినవాఁడాయెను. శ్రీనివాస భగవాను పూజచేయకయే వేళను నాతఁడేమియు భుజింపడు. ఎంతయాకలిం గొట్టు మిట్టాడుచున్నను దేవునకు నివేదించియె యాతఁడా ప్రసాదమును భుజించును, భగవంతుని పాదోదకములు సేవించియె దగదీర్చికొనును. విష్ణుచరణోదకములు కాకమఱేమియు నాతఁడు త్రావఁడు. అతఁడు నిర్ద్వంద్వుడు, నిరహంకారుఁడు, మత్సరశూన్యుఁడునై కుశాస్తరణమును సుస్థిరముగ సమతలమునఁ బఱచి మీఁదఁ గృష్ణాజినమును నెలవుపఱచి, యందేకాగ్రమనంబున, యతచిత్తేంద్రియుఁడై కూరుచుండి,

ధ్యాననిమగ్నుఁడగును. అగ్నిశిఖలంబోలు, జటలు తలను వెలుగొందుచుండఁ గుశాగ్ర బుద్ధియగు నాతఁడెల్లపుడుఁ గుశలు చేఁబట్టి కృష్ణమృగచర్మముం దాల్చి, రుద్రాక్షల మాలంబట్టి, క్షమాసంపన్నుండై, తలమెడయొడలుఁ దిరముగఁ దిన్నగ నిలిపియుంచి నాసికాగ్రముం గనుచు, దెసలకుం దృష్టినిపోనీక పట్టియుంచి ప్రశాంతుడ్డై, బ్రహ్మచారి వ్రతుండై, భగవంతు, వైకుంఠు, వేంకటనగాధీశు, సంస్మరణము పొనరింపసాగెను. ధ్యానధారణా సంపన్నుండై, ప్రాణాయామమున వైష్ణవీగాయిత్రిని జపింపసాగెను. ఆశుకమౌనివేసఁగి నుగ్ర సూర్యాతపమునకులుకడు, వానకారున జడివానలకుం జంకడు, సేతునఁ జలికిం జలింపడు, అచంచలుఁడ్డై నిశ్చలమతిం దపమాచరించుచునే యుండును.

అదియాలించి శౌనకాది మునివరులు సూతముని తల్లజాంగని యిట్లని యడుగసాగిరి. ఓ తపోధనా దేవకాంతల, అప్సరసల లక్షింపకయు నాత్మరక్షణ మొనరింప నాశుకముని దేవదేవు నవ్యాజకరుణామూర్తిని భక్తార్తహరుం బ్రార్థించి వేంకటేశు కృపకు యెట్లు పాత్రుడాయెను. అనిన ఆ సూతముని వరుండు వారికిట్లనియెను.

శుకుడాత్మ రక్షణ మొనరింప భగవాను శరణంది యిట్లు ప్రార్థింప దొడంగెను. శ్రీలలనామణికిని శ్రీసమృద్ధి నొసంగు శ్రీపతిఁ జిన్మయు, షడ్గుణవిభాసితు, శ్రీవత్సలాంఛను నజహర మహేంద్రాది దేవవందితుఁ బరమపురుషు శరణముం బొందుచున్నాఁడను. అఖిల లోకస్థ లోకేశుఁ బూజ్యు నిరాశ్రయు సర్వాశ్రయు సదయు సదమల చిత్తంబుల సంస్తవనీయు నపరిమేయుఁ బరాత్పరు నపారు నుపేంద్రు భగవంతు శరణముం బొందుచున్నాఁడను. వికసితాతసీ కుసుమ సమానకాంతివంతు, వికసితారుణ కమలాభకరపాదపల్లవు సుందర ప్రపుల్లిత పద్మనయను దీనదయాళు నచ్యుతు శరణందుచున్నాడను. దినకర సమాన ప్రకాశిత దివ్య మణిరంజిత కిరీటోద్భాసితు శంఖచక్రగదాహస్తు శార్ఙపాణి నిదేశరణు జొచ్చుచున్నవాడను. హృదయ సంస్థితు, హృదయేశు హృదయహరుని బరుని శరణంబు వేడెద. హరిమురహరు, దినకరేందు నేత్రునాశ్రయింతు.

రజోగుణోద్ధతుల మధుకైటభుల మొరరక్కసులందున్మి యజాప్రజాపతి భయముడిపిన యాదిమూర్తి కవ్యక్తునకివే నమస్కృతులు. విధాత్రకను మొఱగి తొలిపలుకులం దొంగిలిపోయి దాగిన సోమకుం దున్మికొని వచ్చి వేదమ్ములు వరమేష్టి కొసంగిన యాది మత్స్యమూర్తినిదే నేశరణంబుసొచ్చెద, సురలసురులొక్కటై క్షీరోదధి నమృతంబుం బడయ మధించునెడ మంథర కుథరము నీరధిన్మునుగక యుండం బట్టిన కూర్మమూర్తి, దేవతల కమృతముం బంచి పెట్టిన మోహనమూర్తి, నారాయణదేవుండు నాకు శరణంబగు గావుత. రసాతలాంతర్వివరాభిష్టను, దుర్భరహిరణ్యాక్షాసురపీడితను వసుంధర నాదైత్యుందునిమి యుద్ధరించిన యాదివరాహమూర్తి చతుర్భుజుఁడు నన్నేముత.

సుతీక్షనఖాగ్రంబుల హిరణ్యకశిపు దానవు నుదరోరస్సులం జీల్చిచెండాడి లోకోపద్రవముడిపిన భక్తరక్షకుఁడు నరసింహమూర్తి నాకుశరణంబై ప్రోచునుగావుత. యజ్ఞవాటికను జేరిమూఁడడుగుల నేలయాచించి పొంది బలిని రసాతలమునకుం బంపి, యాపై నవ్యయ పరమపదమిచ్చి ప్రోచిన వామనమూర్తిని నేనెల్ల విధముల శరణముం బొందుచున్నాఁడను. ఆయుపేంద్రుడు, కరుణామయుఁడు నన్ను రక్షించి ప్రోచుఁగావుత. కరుణ వెదజల్లు కనుల నక్కటిక నిండి పారలెడి యెడఁద నెప్పొద్దుంజగములోము లోకేశుమహోజ్వలాంగు శరణమందెద నేవేళ నెడదనుంచి ముయ్యేడు మారులు ముష్కరులైన భూమిపాలకులను పాలియించి నల్ల పితృదేవతకుం దర్పణలిచ్చి భూమి నిష్కంటకముగ పానరించి తనిసిన పరశుధరు భార్గవరాము శరణంబు పొందెదను. లోకకంటకు దశాననుసపరివారముగఁ దున్మిడి లంకారాజ్యము విభీషణున కిచ్చి నిష్కంటకముగ సర్వభద్రంబుగ భూమిం బాలించిన శ్రీరామభద్రుని పదపద్ములె నాకుశరణమ్ములు.

యదువంశదీపకు ప్రలంబ పూర్వాపరవైరి హంతకు వదాన్య బలభద్రురాము శరణంబు పొందుచున్నాడను. వృష్ణ్యన్వవాయ ప్రభువు. ధరిత్రీభారాపహరు ప్రధిత ప్రభావు పాండవ భాగధేయు యోగీంద్రవంద్యు బరముఁగృష్ణు శరణమందెదను. కలియుగమ్మునన్నైన మహాపాప సంఘమ్ముల నాశమొనరించి దుష్టసంహార మొనరింపఁ గరాళ కలికిరూపమొందెడు ముకుంద భగవానుఁడు నాకు శరణమ్మగుత. జగతి సత్య శాంత్యహింసల నెలకొల్ప సత్యశాంత మూర్తియై జగదుద్ధారక మూర్తియై యెసగు నామహాత్ముఁడు నాకు న్మరణంబగుత. ఎచ్చటెచట నధర్మంబు పొడమి పెరుగు నచ్చటచ్చటఁ దాఁబుట్టి దాని నణచి ధర్మంబును బ్రోచునాపరాత్పరుఁడు వాసుదేవుఁడు జగదుద్ధారకుడు నాకు శరణంబగుగావుత.

ఆహంతత్వము, మహత్తత్వము, దశేంద్రియములు పంచభూతములు, తన్మాత్రలు, నిత్యాదిప్రకృతి కార్యమ్ము లెవ్వానిచేనగుచుండు, నెవ్వాడు సర్వాత్మ స్వరూపుండు, తొలుత నీసర్వంబెవ్వానిచే నుత్పన్నంబయ్యె, నెవ్వానియందు విలీనంబగు, నెవ్వాడు నిగ్రహానుగ్రహ సమర్థుండై శాసనము పానర్చు నాశ్రీనివాసు నాత్మనాథు భగవాను శరణంబువేడెద. నిత్యుఁడు నిరామయుఁడు, నిరాకారుఁడు, నిర్వికారుడు, నిశ్చలుఁడు, నియామకుఁడు, నిరాత్మ, నిద్రామయుఁడు, సముద్రమట్లు వికానపూర్ణుడు, సద్రూపమయుఁడు, సర్వంబునకుం గర్తయు, భర్తయు, హర్తయునగు తేజోరూపుఁడు భగవానుఁడు నాకుశరణంబగుత. బ్రహ్మాండంబుల, జంగమ స్థావరంబుల నెల్లనొక్కటిగ,

నుదరతలంబున నిమిడ్చికొని మహాంబురాశి మధ్యవటపత్ర తల్పశాయియగు ననంతుఁడు దుఃఖదూరుఁడు నతీంద్రియుఁడు, కారణరహితుఁడు, సర్వంబునకుం గారణమైనవాఁడు, నప్రమేయుఁడు, నణుపరమాణు స్వరూపుడు, ననంతాకారుఁడు అంతరాత్మానుభావుడు, నగు నాసర్వాంతరాత్ముఁడె నాకుశరణమ్ము. సప్తాంబుధీరంబిక రాజహంసుఁడు నవ్తమహాసాగరాంతర్విహార కర్ణధారుఁడు సప్తాశ్వబింబస్థిత హిరణ్మయుఁడు, సప్తార్చిశరీరుఁడు, నిర్దోషుఁడు, నిష్కళంకుఁడు, పూర్ణచంద్రోపమానుఁడునగు నాది దేవుడే నాకు శరణమ్ము. నీతి నియమమ్ముల కెల్లనిధి, నిర్మాత, ఉపనిషత్ప్రతిపాద్యుడు, నిత్యసుఖసర్వరూపుడు, నద్వితీయుఁడు నసీమ కళ్యాణగుణుఁడు, నిధులకెల్లనిధి, యాత్మ స్వరూపుడునగు నాపరమేశ్వరు పదపద్మమ్ము లె నాకు శరణమ్ములు.

ఓ దేవదేవా! యశరణ శరణ్యా! త్వక్చర్మములు, రక్తమాంసములు, నెముకలు, ప్రేవులు, మలమూత్రములు నశ్రులు శ్లేష్మము వీర్యము మున్నగువాని సంపుటిచే నయినవీదేహములు. వీనియందు నాకేమియు నాసక్తిలేదు. ఇది నిక్కము. ఓ భగవానుఁడా నాయందుఁ బ్రసన్నుండవు కమ్ము. దేవాదిదేవా! స్వర్గాది సమస్తలోకనాథా! అనాథనాథా! కరుణాసాగర తరంగమాలోపరిస్థితరమ్య శైవాలరూపకజ్జలయుక్త; వికసితాధిక సుందర కమలదళాపాంగా! శేషశయనా! యనాథనాథా! యీయనాథు ననుగ్రహింపుము. ముదమొనరింపుము. మీచరణకమల మధురసము పెంపొనరించిక్రోలించు మహిమాన్వితా వ్యాజానన్య భక్తియెక్కడ! ఇంద్రియ రూపీచంచల తురంగముల నెక్కి దిక్కులకుంబారు నాబుద్ధియెక్కడ? దేవా! నాయీ మనమ్మును నదిమిపట్టుము. ప్రభూ! ప్రకాశాంధకారమ్ము లెప్పుడు నొక్కడ నుండఁజాలవు. మీచరణకమలముల మనసుంచు మనుజున కెన్నడునేమియు నశుభమనర్థ మొదవఁజాలదు. ఓయనాథనాథా! ఉండెనామానసం, బనవరతము నీపదాబ్జములనె. దేవయెల్లవేళఁ దిరముగానట్టులే, యచటెయుండఁ జేయుమబ్జనాభ. నీవెనన్నుం బ్రోచునేలికశరణంబుఁ వరమపురుషవరద పాహిపాహి ॥ చేతువందనమ్మ శ్రీవత్సలాంచన, ప్రణతులందుకొనుము భక్తవరద, కావుమయ్య కరుణకమలామనోహర, కైమొగుడ్తు భక్తిఁ గైకొనుమిదె.

పారాశరాత్మజుఁడు. ఆనంతరం శరీరయష్టిం దిన్నగనిలిపి యేకపాదమూర్ధ్వస్థితుండై భవార్తిభంజను భక్తరంజను హృదయాంబుజవాసు వాసుదేవునచ్యుతు నెంచి మదిమించి నిశ్చల మోరతపంబొనరింపసాగెను.

శుకునకుఁ బ్రపన్నమూర్తి భగవానుడు ప్రత్యక్షంబగుట

పదునాల్గులోకాల స్థితిలయకారకుండు నవ్యాజకరుణామూర్తి సర్వాంతర్యామి, నిగ్రహానుగ్రహ శాంతోదారమూర్తి, శంఖచక్రగదాంబుజధారి, చతుర్భుజుండు, సహస్రప్రమాణుననంతు వేయిపడగలు తనకు ముత్తైంబుల గొడుగుగ నొనర్చికొని నిత్యనూతన సువర్ణోజ్వల దివ్యపీతాంబురమ్ము గట్టి, రంగురంగుల యుత్తరీయమ్మును వలెవాటు వైచికొని దివ్యసుగంధ ప్రసూనవనమాలాధారియై ప్రమోదామల గంధాదులనై పూతలతో చిఱునవ్వుల తోడి ముఖకమలము కలవాఁడై కరుణా మధువుం గడలఁ జిమ్ము కమలాక్షుడు. మహిమాయుక్తుఁడు మహాత్ముకున్మహత్తయిన వాడు, కమలాపతి, చెంతను శ్రీభూనీళలతో సేవా విచారదులగు కుముదాది గణాములతో, హేతివిభూషిత హస్తుఁడు విష్వక్సేనుచే సంసేవితుండయి మూర్తిమంతములఁగు పంచాయుధములు నాజ్ఞాపాలనకయి ప్రతీక్షించి దరిచేరియుండ మరీచ్యత్రి భృగ్వాది మహాత్ములు మహర్షులు పార్శ్వంబుల నప్సై వాచకములు పలుకుచుండ నింద్రాది లోకపాలురు సపరివారులు చేతులు కట్టిచేరి ప్రార్థన లొనరించుచుండఁ పంచోప నిషద్రూపుడుపనిషద్ర్వ కీర్తితుడు బుగ్వాది వేదస్వరూపుఁడు నాగాభరణ భూషితుఁడు నప్రమేయ ప్రభావయుతుఁడునగు నాపరాత్పరుడు సుపర్ణుపైనతేయు స్కంధపీఠమ్మున నధివసించి విరాజిల్లువాఁడు, అనేకానేక వైష్ణవీశక్తులచే, మేము ముందు మేము ముందు, సేవింతుమనియుబలాట పడువారిచే సంసేవితుండగు పరమపురుషుఁడు దేవదేవుఁడచ్యుతుఁ డాపద్మాసరస్తటమున నాకృష్ణద్వైపాయన సుతునకు శుకునకాతని తపోనిష్ఠలకుందనిసిన వాఁడు వచ్చిదరినిల్చి దరిశనంబిచ్చెను.

కరుణా కటాక్షవీక్షణంబుల నాశ్రితజన దుఃఖ సమూహమ్ము దొలగించి దూరమొనరించు పుండరీకనయనుఁడు, పురాణపురుషుఁడు విష్ణుభగవానుఁడు ప్రసన్నముఖంబున సువర్ణ స్కంధోపరి సువర్ణాసనోపస్థితుండై తోచినంతఁ గాంచిన దుర్భరతపమున దుర్బల క్షీణకాయుఁడగు ముక్తుడు పరమ పవిత్రుఁడునగు నాబ్రుషికుమారుఁడు శుకదేవుడువ్వెత్తుగ హర్షోత్ఫుల్ల నయనుండై తనకుశాసనము నుండి లేచియట్టే నిలిచెను.

పొంగిపొరలి వచ్చు నానందమున నేమేమి చేసెనోయాతనికేమియుందెలియదు. నివృత్తి ధర్మనిష్ఠాతుఁడగు నాతఁడు నవ్వుచు నవ్వుచుఁ బైనుత్తరీయముగ నున్నకృష్ణా జినముచించి మెడలోని యక్షమాలంద్రెంచి విసరివైచెను. కమండలువెత్తి పడవైచెను. ఆనందాశ్రుపూర్ణనయనంబులతో గద్గదకంఠముతో దేవుంబలుకుచుఁ బాడుచు మదమత్తగజంబు భాతి మందమంద గమనంబున నడుగులిడుచుఁ దనలోఁ దాను

దిరుగుచు నిర్వాతస్థానమందలి దీపకలిక యట్టులు నిశ్చలచిత్తుండగు నాతడు చేతులాడించుచుఁ జిటికెలు వేయుచు దిక్కులు ధ్వనింపఁజేయుచు సుధాభిలాషామరశరణ్యు పరాక్రమాతిశయు నాభగవానుని చుట్టు తిరుగుచు నర్తనము లొనరించుచుఁ బ్రసన్ను జేయుచుండెను.

కొంతవడి కుడివైపునకుం దిరిగి యంతలోనె డమకుం దిరుగును. ఇట్లు ప్రదక్షిణా ప్రదక్షిణంబు లొనరించుచు నెమ్మనమున శ్రీహరించిన్మయునెయుంచి పుండరీకనయను నామంబులె స్మరించుచు దృష్టులెల్ల విశ్వంభరు విష్ణుభగవాను నందెయుంచును. వేరుభావనయు వేరుదృష్టియు నాతనికి లేనెలేదు. మెల మెల్లగ నడచును. అంతలోనె తొందరగ నడకసాగించును. కరతలంబుల తాళంబులవేయుచు తోటకవృత్త ఛందంబుల హరికీర్తనంబులు పాడుచునాడును చేతదండముం బట్టి నిలుచును; నేలఁ దాళంబుగఁ దాటించును, పాదంబులంటఁ దలవంచును. పాదములు తలదనుకనెత్తును. ఇట్లి భగవన్నామ సంకీర్తనంబుల సంతోషోన్మదమునఁ బులకితగాత్రుడు నుత్పుల్లనేత్రుఁడు నానందపూర్ణుఁడు నై యాతడు భవ్యభావమున నృత్యగీతములు సలుపసాగెను. అతఁడటు లచంచలమనమున నిటునటు పాదంబులూచుచు నాడించుచుఁ బ్రేమమయ గీతంబుల హరినామ సంకీర్తనం బొనర్చుచు నుల్లాసంబునఁ గమలా మనోహరు, భవ్యనటనంబుల నుత్పుల్ల హృదబ్జు వినతులుఁ పొనరించుచుండెను. ఆతండు కమలాయతాక్షు, సుదర్శన చక్రహస్తు నాలసీపుష్ప సమానకాంతియుక్తు భగవంతు హరిని మురారిని మాటిమాటికిఁ బ్రదక్షిణములొనరించుచు వేదాంతములె విలాసహారభూములగు నావ్యోమపాదు హృషీకేశుంగాంచుచు లయతాళంబులతో నెదుట నలువైపుల నాట్యంబులు సలుపుచుండెను. వ్రేలు జటలచుట్టి భుజముల బెట్టి యంజలించి యంతలోన నిలుచును. మృగరాజు నట్టుల వెనుకకుం దిరిగి చూచును. సర్పరాజమట్టులు మెలికలు తిరిగి తిరిగియొరగును. అంతలోనాతఁడు నిజయూథమునకై వెదకులాడు గజరాజు మట్లి విభునకై కమలావిభునకై వెదకుచుఁ జూపులు త్రిప్పును. సంధ్యాకాలీన త్రిపురాంతకు మహాదేవుతాండవ లీలలరీతుల ననుకరించును. ఇటుల నిత్యనిరంతర కళ్యాణదాత శ్రీనివాస భగవానునందు నిశ్చలదృఢభక్తి నుంచి, పాపరహితుఁడు, నింద్రియవానవాయుత శారీరిక కర్మబంధనలు తెంపికొనినవాడై, యాత్మవిభూతిపూర్ణుఁడు నిర్మలపూర్ణుఁడు నై సంయమివ్యాసతనయుఁడు, శుకదేవుడు రమావతిని తనహృదయ కమలవాసిని, నిత్యునిరంజను భక్తసేవక సేవాయోగ్యవేషభూషణుఁ గమలనయను భగవాను బయటఁ గన్నుల కెదుటంగాంచుచు సఫల మనోరథుండాయెను.

ఈ విధముగ భక్తివిహ్వాలచిత్తుఁడగు నామునికుమారుని, దయామితాం బోధితుంగలోల కల్లోల దృక్కులఁ బాగుగఁ గాంచి యాభక్తార్తిభంజనకరుడు భగవంతుఁడు తార్క్ష్యవాహనుడు వానింభాగవత ధర్మంబున నింకను సంస్కరింపం గోరినవాఁడై ప్రేమమయ వాక్కులఁ బ్రమోదితుంజేయుచు నిట్లనెను.

ఓ మునిశార్దూలమా! తపోనిధానా! నీవు దుష్కరమగు నానందకంద ముక్తి ప్రదమగు మహోద్ధత తపంబు నొనరించితివి. ఎంతయు ముదమాయెను. నీకు నేనిదే ముక్తి నొసంగితిని. ఇప్పటినుండియు నీవు మదాకారమగు, వినశ్వరమగు దివ్య శరీరముం బొంది కల్పపర్యంతముండఁ గలవు. కల్పాంతమున మదీయానుగ్రహోద్భవమగు సాయుజ్యముం బొందఁగలవు. అనియెను. ముక్తుండును ముకుందగతచేతసుఁడు నగు మునియుఁ బ్రకృతిచే మాయనుత్తరించి దివ్యదేహయుక్తుండై మఱల మఱల సాష్టాంగదండ ప్రణామంబు లొనరించుచుఁ దన్మయతనందెను. భగవానుండును కరుణాపాంగవీక్షణముల నాతనిం గనుచునే యంతర్ధానుండాయెను. ఎడందంగల కోరికిం బొందితనిసినవాఁడై సుఖానందముల శుకము నిసత్తముఁడచ్చటనె పద్మాసరోవర తటస్థవనములనె యాశ్రమమున నివసించి తపశ్చర్యలఁ దనియుచుండెను.

శుకమునిచే నగ్రహార నిర్మాణము పిదప
స్వామిపుష్కరిణీ తీర్థగమనము

అట శ్రీవద్మతీర్థంబుననె జీవన్ముక్తుఁడు ధ్యానయోగవరుఁడాధ్యాత్మ బ్రహ్మవిద్యావిశుద్ధాత్ముఁడే కాయనవిదశ్రేష్ఠుఁడు, పరమయోగిశ్రీశుకు, డేకాంతభావమతియై నివాస మొనర్చుచుండెను. సాంఖ్యయోగపరుండాతఁడు నిత్యసద్ధ్యానాధ్యయనసంపన్నుండై ద్వాదశాక్షర మంత్ర ధ్యానతత్పరమతి నేకైకాక్షర నిరీక్షణ తత్పరుఁడై చిరకాలము శ్రీనివాస భగవాను పేవలఁ దత్పరుఁడై వెళ్లఁబుచ్చెను. పిమ్మట నాతని కటనుండి శేషశైలమునకు శ్రీ స్వామిపుష్కరిణీ తీర్థమునకుం బోవబుద్ధియాయెను.

అంతనట పద్మ సరస్తటమున నొక పవిత్రాగ్రహారమును నూటయెన్మిది సువసతి గృహాములు కలదాని నిర్మింపంజేసెను. అందు నిత్యవేదానుష్ఠానపరుల ముఖ్యయజ్ఞక్రియల బాగుగ నొనర్చిన వారిఁ బవిత్రచిత్తుల విరక్తులవైదికక్రియా నిపుణుల ననేకానేక గోత్రంబుల వారి, జిరనియమనిష్ఠుల నాయగ్రహార గృహాముల సుఖనివాసులంజేసెను. అట నాయగ్ర హారమున దేవకీ వసుదేవుల, నందయశోదల, గోపగోపీజనంబుల, హృదయోల్లాసోద్దీపనకరు, కుహనాగోవ తనుభాసితు భువనానందకరు, భూభారహారు మేఘశ్యాముఁ బురాణపురుషు, బరమ మాయావి, శ్రీకృష్ణదేవుని బలభద్ర మాయాదేవులతో గూడఁ బ్రతిష్ఠించెను. అట్లు ప్రతిష్ఠించి పరాశరపౌత్రుఁడు వ్యాసమని పుత్రుఁడు శ్రీశుకుఁడు బ్రహ్మనిష్ఠుఁడిట్టులు పలికెను.

ఓ కమలేక్షణా! విభో! ఆవైకుంఠమ్మున, క్షీరసాగరమ్మున సూర్యమండలమున యోగిజన హృదయముల భక్తజనాంతరంగమ్ముల, నెటులనివసించి యున్నారో యటులనే యిచ్చటను మీరెప్పుడును నివసింతురుగాత యని నేకోరుచున్నాఁడను. ఇటులు పెక్కుతెఱంగుల భగవంతుం బ్రార్థించుచు సాష్టాంగము లొనరించుచు మనమ్మున ధ్యానమ్మొనర్చుచు, బ్రేమమయ దృక్కుల నటుచూచుచుఁ బ్రసన్నచిత్తంబున స్వామి పుష్కరిణీ తీర్థంబునకు, బయనమయి వేంకటగిరి తటముం జేరెను.

ఉక్షశైలోపాంతముం జేరి యటనిర్మల నిర్ఝరిని త్రిషవణ స్నానంబొనర్చి వ్యాసాపత్యము తదుపత్యకనున్నయు దయా నిత్య సమోద్భాసితు, నుపాంసమానసిక జపు నుదారు, దారసంయుతు మహోత్సల దళములంబోలు మూడు కన్నులుగలవాని మహోపనిషద్రూపాంగకు నగ్ని జ్వాలాభజటాజాలంబున గంగను జాబిల్లిరేఖను, తనువల్లిని నాగాభరణము లందాల్చిన వాని, వ్యాఘ్రచర్మముం గట్టి, గజచర్మముం గప్పికొనిన వాని కృత్తివాస యుతుని గాలకూట విషోద్భాసిత కాలకంఠుఁ గమలవదను మహాదేవుఁ బ్రముదిత చిత్తంబునం గాంచి నమస్కరించి పరిపూర్ణ చిత్తంబున నుపాసనంబు జరుపుచు నటమూడుదివసంబులుండి మఱియు నటంగల యెల్లవింతలఁ గనుకోర్కిముందునకు సాగికందర స్థిత సిద్ధులతో విద్యాధరులతో యోగిజనులతో నొప్పునంజనా చలమున మెలమెల్లఁ జరించుచు, నందందు విహరించుచు సెలయేళ్ల మునుకలిడుచు, నాటి బ్రహ్మసభయందు విన్న వృత్తాంతమును స్మరింపుచు మంగళభూమిని శ్రీ స్వామిపుష్కరిణీ తీరముం జేరెను. తత్తీరభూమి యందంబునే మనవలె. అందెందును బరిమితాతి పరిమెళములంజిమ్మ్ము పూలలతలు పెరిగి చుట్టియుండెను. ఆనందకంద, ముకుంద భగవానునం దెడంద నుంచిన భక్తవరుఁడు నిరాశుఁడు నిర్లిప్తుఁడు విచిత్ర చిత్తుడు వ్యాసపుత్రుఁడు శ్రీశుకుఁడట నావనమునఁదిరుగుచు నానందోత్పుల్లహృదయుఁడాయెను.

అట్లుల్లసిత చిత్తంబుతో నామునివరుఁడు ముందుముందు సాగిపోయి విమలోదకమును, కాంచనాంబుజ కల్హారకముల శ్వేతరక్తనీల వంకజములతో నీలోత్పలములతో నుత్పలములతోఁ గువలయ కైరవములతో వంకీర్ణంబై పుణ్యసుగంధముం జిమ్ముచున్న తరంగాంతరంబుల నీదులాడు కారండవములతో నితరేతరజల పక్షి వితతులతో, నీదులాడు కలహంసల కలకలములతో శ్రవణానందము, నేత్రానందము పొనరించుచు హృదయంగమముగ శ్రీస్వామి పుష్కరిణి నామునివరుండు దరిపెను. తత్తీరముం జేరినంతనె యాతనికిం గోరికలెల్లఁ దీరెనన్నట్లాయెను.

పుష్కరిణీ జలంబులు స్పృశించి శ్రీ లక్ష్మీయుతు శ్రీనారాయణ భగవాను సంస్మరించుచుఁ బ్రసన్నచిత్తుండై మునివరుండం దఘమర్షణ స్నానంబొనరించి మునుకలిడిలేచెను. ఆతండచ్చటనె యొడ్డునఁ బద్మాసనస్థితుండై యోగంబున జపం బొనరింపసాగెను. వేదజ్ఞుండును బ్రహ్మాదర్శియునగు నామునివరుండు పరమభక్తులగు మహర్షులతో శిష్యవరులతో బ్రసంగము లొనరించుచుఁ జాలకాలమచ్చటనె సుఖనివాస మొనరించెను. అంతటఁ గరుణామయుఁడు శ్రీవిష్ణుభగవానుఁడు తాననుగాఁదన్నుం దనయందెల్ల లోకమ్ములం బ్రకటమొనర్చుచు నాతనికిం దర్శనమిచ్చి ప్రమోదితు నొనర్చెను. పరమానంద స్వరూపుడు, గరుడుడు శేషుఁడు మున్నగు నిండు పరివారముతోఁ, బంచాయుధములతో, భూషణంబులతో మఱియు శస్త్రాస్త్రములందాల్చిన కుముదాది భృత్యగణములచే బ్రహ్మశక్తులచే శాంకరీ శక్తులచే సేవితుండై పరమానందితుఁడు నపూర్వకల్పితైశ్వర్యయుతుఁడునై శ్రీభూనీలాది పరమానంద మొసంగఁగల మహారాణులతో దేవేరులతోఁ గ్రీడారసోత్పుల్ల హృదయుఁడై సర్వాత్ముఁడా భగవానుఁడామోద ప్రమోదంబున నుండెను.

శ్రీశుకుండు దేవు నుతించుట

దేవుంగన్న శ్రీశుకుండిట్లునుతింపసాగెను. వివిధానేక లీలావినోద వేషునకు, నానందకందునకు, నీలనీరద సమానసుందర శరీరునకు, పీతాంబరధరునకు, వేవేలు వందనములు. ఉంగరముల జుత్తుచే నొప్పుతలను మణిమయ కిరీటం బొప్పువానికి, బక్వబింబాఫలోష్ఠనకుఁ గంబుకంఠునకుఁ బుండరీకాక్షునకు, హరికి, మురారికివే కైమొగుపులు. అష్టమిచందురుం గ్రిందుపఱచు, ముంగురుల మురిపెంబున నొప్పు, నెన్నుదుటను నూర్ధ్వపుండ్రములొప్ప, నువు పువ్వును నవ్వు నాసనొప్పు, మొలకనవ్వుల వెన్నెలలు గాయు మోముచందురు వానికిఁ దరిగట్టు ధారికి ననవరతమునంజలింతును. పద్మాక్షుఁ బద్మనాభుఁ బద్మముఖుఁ బద్మహస్తుఁ బద్మమనోహరు, పదపద్మమ్ములు హృదయపద్మమునంజేర్చి కొని ప్రణతులు, ప్రణుతులు పొనరింతును. శంఖ చక్రహస్తు కౌమోదకీధరు శార్ఙనందకసముద్భాసితు భక్తజనార్తిహరు దుర్జనసంహరు దామోదరు చతుర్భుజు శ్రీవత్సలాంఛను జిన్మయు నెదనెంతు. వినుతింతు. సంస్తుతులొనరింతు ననవరతము.

కం॥ డెందంబున నిడికొందును
మందరధరు మాధవు వనమాలాధరుగో
విందుని గనువిందును గడు
సుందరు వేణుంధరు హరిసురముని వినుతున్

కౌస్తుభమణిభూషితు, వనమాలాశోభిత సువక్షు, నానందకందు నారాయణాఖ్యు, విష్ణురోచిష్ణుఁ గృష్ణు నేకొలుతు నేవేళ భక్తి నానందమతిని. భక్తార్తి జనపాలికల్పకంబును నానందమతిని. నానందకరుని మునిజనవందితు, నారదాది వినుతు నగధరు నమ్యాతు నాదిదేవు నిదె నమస్కరింతు. మాధవునకు నమస్కారములు వాసుదేవునకును వందనములు.

సీ॥ శ్రీనివాసునకును జేమోడ్పులందింతు,
కేశవునకుభక్తిఁ గేలుమోడ్తు,
వందనశతములు వైకుంఠునకు, వేద
వేద్యునకంజలి, విశ్వపతికి
పాలితామరునకుఁ బద్మనాభునకును
బార్థసారధికిని బ్రణతులివియ,
విశ్వనాధునకును విశ్వంభరునకును
విష్టరశ్రవునకు వేలునతులు

ఆ॥ నిర్వికారునకును నీరదతనునకు
నంబుజాక్షునకును నచ్యుతునకు
భక్తవరదునకును పాలితలోకున
కంజలింతు భక్తినవరతము

ఎల్లభూతముల దానైతనయందెల్ల భూతముల నిమిడ్చికొన్నవానిఁ గమలజాండ్ర దినకరహిమకరులమోమున వీతిమోత్రుని దాల్చినవాని వ్యోమపాదు దివ్యాతిరాత్రి నెదనుంచి వినుతింతును. అనేక దివ్యాభరణు ననేకోద్యతాయుధు విశ్వరూపాంగు ననంతు విశ్వతోముఖు నభినుతింతును. మటిమటి యంజలింతును. శాశ్వత ధర్మగోప్తృ సనాతను పురుషోత్తముఁ బ్రణుతిచేతును. ఆపిలంపోక్షపు దేవాది నమరేశ్వరేశ్వరు నుతింతును. ఆప్రమేయు నవ్యక్తు వక్త్రిలోచను నాదిమధ్యాంతరహితు ననంతు నాత్మాభిరాము ననవరతము నుతింతును. ఆణువు నణువు, మహత్తునకు మహత్తునై యందు నిందునెండ్ల నేత్రుని బాహూదర వక్త్రనేత్రు నిదే ప్రణుతిపేతును. అవాఙ్మానస గోచరు నిరాకారు నిర్వికారు రూపాంది తోచువాని సర్వమున కాభరణమై వర్ణాభరణాములఁ బొసఁగుచున్న దుఃఖనాశకు, నానంద స్వరూపుహృషీకేశుఁ బ్రస్తుతింతు నమోనమో

యాదేవాది దేవుంగని వినుతించుచు జీవన్ముక్తుఁడు వ్యాసతనయుఁడు శుకుడు భూమిని సాష్టాంగ దండ ప్రణామం బాచరించి లేచి ఓకమలనయనా! రాగాదిదోష నిర్ముక్తా! సమగ్రగుణమూర్తి నీకుం జయమగుగాక. తేజోమయా ! విశ్వభావనా , విశ్వాత్మా, సర్వజ్ఞా సర్వేశా, నీకుం బ్రణామము. దామోదరా కేశవా! పుండరీకనయనా! నీకిదేవందనము. నీకుం జయము జయము. ఓ దయాసాగరా! నిన్నుంగని నేఁ గృతార్థుండనైతిని. ఇచటియెల్లప్రాణులు ధన్యములు, తరించినవి. ఓ విష్ణుభగవానుఁడ ! ప్రసన్నుండవగుము. పురుషోత్తమ ప్రసన్నుండవై నన్ను నీలోనికిం జేకొనుము.

అంచునిట్టి లింకనింకవినతు లొనరించుచు నానంద తన్మయుఁడై యాముని కుమారుడు నిలిచియుండ భగవానుడు కరుణామతిం దరిఁ జేరి యభయహస్తము నెత్తి శుకుని తలనుంచి యంతర్థానుండాయెను.

శ్రీశుకముని వరుఁడును భగవానునకు మాటిమాటికిఁ బ్రణామంబు లాచరించుచు నటనేకాంత వాసులగు యోగుల నార్యులఁగూడి భగవాను నర్చావతార మూర్తిని, విభవావతారమూర్తిని దలంచుచు నర్చించుచు నుండి పిమ్మట మేరుపర్వత శిఖరమునకుం దరలిపోయెను.

ఓం శ్రీ నీలాద్రినిలయాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ క్షీరాబ్ధినాథాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ వైకుంఠాచలవాసినే శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ ముకుందాయ శ్రీ వేంకటేశాయ నమః

అష్టమాధ్యాయము

శ్రీ వేంకటగిరిని వరాహ భగవాను నావిర్భావ కథనము

తొల్లి దేవర్షనమునితల్లజుంగని దేవలమునివరుండిట్లనియెను. ఓ మహాత్మా! అట శేషశైలమున స్వామి పుష్కరిణీ తటమున నాశ్వేత వరాహదేవు దివ్యవర్తనయేమి? లీలలేమి? వచింపవే! యన దేవదర్శనుండిట్లని చెప్పందొడఁగెను.

తొల్లి దుష్టులు విజృంభించి ప్రజాపీడాకరులై భూమినిండి రక్కసులై దైత్యదానవులం దలపించు వారై ధర్మనాశనముం గావింపసాగిరి. వారలు మదోన్మత్తులై స్వేచ్ఛాచారులు నుద్దండదుష్టచరితులునై పాలకుల యాజ్ఞలం బాటింపక నిరంకుశులై పాపులై నీచాతినీచులై తమనీడలఁ దాము భక్షింపఁ గోరువారై యసురభావమున నరిష్టకరులు ధూమకేతువులునై నీతినియమములకు దయాధర్మములకుం దూరమై ప్రజలందు రాత్రింబవళ్ళు ఘోరాతి ఘోరోపద్రవముల నొనరింపసాగిరి. తమ విద్యుక్త ధర్మముల కర్తవ్యకర్మల సక్రమముగ నాచరింపక దుండగులై ప్రజలనిడుమలం బెట్టుచుండిరి. త్రాగుబోతులు దబ్బరకాండ్రునై ఒడలు విఱుచుక తిరుగుచుండిరి. వారి యారక్కసిచే తలకు విసిగివేసారి మఱిసహింపనోపక భూదేవియుఁ బాతాలమునకుం దరలిపోయెను.

ఎల్లజీవులకేకైక మాతభూధాత్రియట్లు పాతాలమునకుం బోయి యణఁగి యుండఁబరమదయాళుఁడు పాలితామరుఁడధోక్షజుఁడు సర్వరక్షకుఁడు సర్వసాక్షి పరమపురుషుఁడు భగవానుఁడాదివిష్ణు వధోలోకమ్మున నుండి భూమాతనుద్ధరింపం దలంపుంగొని మహావరాహ రూపమున బయలు వెడలెను. ఆదేవు దివ్యముకుటమ్మునఁ బ్రకాశించు వేదరత్నముల, యుపనిషన్ముక్తాఫలమ్ముల కాంతులంగనుగొన్న సిద్ధులు, సత్యలోకవాసులు నాదిగాగలారలీయకాలోదితోద్దీప్తి ప్రకాశిత సూర్యమండలమిదేమా? ఆశ్రవణ కుహరంబుల శబ్దంబున కెల్ల నధిష్ఠానంబగు నాకాశం బిమిడియున్నదే. అవి కన్నులా? తద్గహ్వారంబులఁ దేజఃపుంజమంతయు నింతగ నణఁగియున్నదే. అదో వనదేవుఁడా ముక్కుపుటంబుల తొలివాకిలినేనిలిచియున్నాడు. ఈ సమస్త జలార్ణవమా దేవుపాద పద్మముల బురదగ నంటికననయ్యెడి అల్లవే కులపర్వతమ్ములు, మేరునగమ్ము లోకాలోకము మున్నగునగమ్ములవి యెల్ల నావరాహ ఖురాగ్రమ్ముల ధూళికణమ్ములట్టులు పట్టియున్నవి. అజ్జారే! మాయామయాంగకమ్ముల నొప్పియున్నవాఁడే యనియేమేమియో వింతను దలపోయసాగిరి.

సంద్రతలమునకుం బోయి వరాహరూపుఁడు లోకవిభుఁడు వెన్నుఁడు, తమ్మియింటి గరితలచ్చికి సవతిని, సకల ప్రాణిలోక నివాసస్థానమైనదాని, వసుంధరను వెదుకసాగెను.

అట్టట్టె దరిఁజేరిన మాయా వరాహరూపధారిని సత్యస్వరూపు వైకుంఠుంగని నూతన వధువగు నవవధూమణియట్ల చెంతల సిగ్గులొలకఁబోయుచున్న, ఇంతగవణకుచున్న ధరారమణిని పరమపావనిని గని యాస్వయంభువుఁడాయమకరముల బాహువల్లరులంబెన వైచి మూర్ధంబు మూర్కొనెను. ఇర్వురు నానందోల్లాసమున నుయ్యెలలూగిరి. లోకనాథు నాత్మనాథుంగని జగన్మాత ధాత్రీమతల్లి శరత్కాలోత్పల్ల నవనీరజములట్లు నయనయుగము ప్రేమ వికసితముకాగా, నమృత పవిత్రభావోల్లసిత మానసాబ్జమున వినమ్రయైయున్నం గని యుదారభావనాయుత మధుర వచనమ్ముల నాదేవదేవుఁడు కమలనయనుఁ డిట్లు పలికెను.

భద్రే! వసుధాదేవీ! నీకున్మంగళమేకదా? భద్రముం బొందియుంటివా? ఇటనుండ నేల రమ్ము నీసుస్థానంబునకుం బోయి నెలకొని యెల్లజీవుల సుస్థిరులం జేయుము. ఎల్లవిధముల నీకు మేలగు అనియిట్లు వరాహరూపధరుఁడు, పరమపురుషుడు భగవానుఁడెంతయు నొప్పుగఁ బలుకనపుడు సిబ్బితియుబ్బునఁ దబ్బిబ్బగు శ్రీ గంటిచూపుల నాధరణీబిబ్బోకవతి యటువరాహదేవు ముఖముంగని ప్రేమరసపూర్ణములు మధురములునగు పలుకుల నాధుముఖమున ధర్మములు విని తెలియుఁగోరికి నాపురాణపురుషుంగని యిట్లనియెను.

ఓ దయానిధీ దేవదేవేశా భగవంతా! దైత్యాంతకా దైత్యదానవదుర్ధర్షా! సర్వభారసహన సమర్థగరుడగమనా, దుర్భరభారకారణమున రసాతలమునకు నసమర్థురాలనై క్రుంగియున్న నన్నుంబట్టియెత్తుము. ధరణింబ్రబలియున్న యాపాపభారమునే భరింపజాలకుంటిని. ఉద్ధరింపుము, రక్షింపుము. సమస్త శక్తుల కాధారుడవు నీవ. నీకివే వందనములు. అనంతశిరునకు, ననంతనయనునకు ననంత శక్తునకు ననంత శయునునకు ననంతునకు నీకివే నమస్కృతులు. నిశ్చలునకు, సుహృదునకు ననంత విభూతునకు నీకివే వేవేలు ప్రణతులు. అనియిట్లు కంపితగాత్రంబునఁ బల్కుధరా రమణి వినమ్రవచనముల నాలించిన సర్వలోక సంరక్షణ దీక్షితుఁడగు భగవానుఁడు ధరణీ తరుణీమణితో నిట్టులనియెను.

బాగు బాగుదేవీ! మటి మటిబాగు. నీవెంతయు మేలుగ బలికియున్నదానవు. భూమింగల దుష్టులకంతకాల మాసన్నమాయెను. వారెల్లవిధములఁ దగురీతిం దండితులు కాగలరు. వారివారి పాపములకుం దగు ఫలితముల, తీవ్రదండనలు వారికందంజేతును. పాపనాశము, దుష్టవినాశము నొనరింపనే నాదీక్ష నాపని. ఓవసుంధరా! నాపలుకు లాలింపుము. ఓప్రియా! సర్వంసహా! నీవిపుడు యదార్థసార్థక నామధేయురాలవుకమ్మ. ఇదియ నాపల్కునది. ఇట్లా దేవదేవుడు వరాహమూర్తి పలికి యాసర్వంసహకుఁదనకగు భారమునెల్ల నశ్రమంబున నోర్వంగల సుశిక్షణ నొసంగెను. దాననామహనీయ భూదేవియు

మిక్కిలియు స్వభార భరణక్షమయై భాసిల్లెను. అప్పటినుండియు నాయుగ్రవరాహదేవుఁడా పాతాలంబున నుండి భూదేవితో నిటకు భూమికిఁ గతూహలమున వచ్చి శ్రీస్వామిపుష్కరిణీ పశ్చిమ తటమ్మున నొకపుట్ట పట్టున నునికిపట్టుగ నుండి యటకునిటకు బోవుచు వచ్చుచునుండును. శ్వేతవరాహమూర్తియై విహరించుచునుండును. పాపవాసనలేని పవిత్రజనంబులచే సేవింపఁబడుచుండును. యుక్తపరిచర పరివృతుఁడై, సోజ్వలమణి భూషణాలంకృతుఁడై, సర్వాయుధధారియై దేవర్షిదివ్యాత్మలకు భక్తజనహృదయంబులకు నవ్యయానందం బొసంగుచు విహరించుచునుండును.

దూర్వాసుశాపమునఁ గిన్నరదంపతులు కిరాతులగుట

సర్వభూతాంతర్యామియుఁ బరుని కంటెను బరుండును. బవిత్రుండుననగు భగవానుఁడు శార్ఙ్గపాణి విచిత్రరూపమున నట వసించుచుండెను. ఆలోనతి కోపస్వభావుడు దూర్వాసుఁడొక సమయమునఁ దనయాశ్రమ పరిసరములఁ గామమోహితులై విహరించు కిన్నరదంపతులం గాంచి కుపితుఁడై మీరిర్వురును సింహాచలంబను కొండను నొకపవిత్రమగు సెలయేటిదరి వన్యామహారులగు కిరాతదంపతులై తిరుగాడుడు పొండు అని శపించెను.

అప్పుడాకిన్నర దంపతులెంతయు దుఃఖితులై వినమ్రులు కాగా నామునియుఁ గనికరముం బొందినవాఁడై వారలకాశాపము నుండి విముక్తి బొందుటకు నుపాయమును వచించెను. అట నాస్వామి సరస్తీరంబున సంచారమును పొనరించు శ్వేతవరాహమూర్తిచే, మీకుం గ్రోధోద్దీపితుఁడనై యిచ్చిన నాయీశాపము నుండి విముక్తిచేకూరంగలదు. ఆది విన్న వారును అట్లనేయగుగాత మని దుఃఖితులగుచు నటనుండిపోయి కిరాతులయి జన్మించి యటపుష్కరిణీ తటమ్మున దంపతులైయుండిరి. దుష్టజంతుల సంహరించుచు కందమూలఫలాది శాఖాహారంబులు కొనుచు నాదంపతులా సింహాచలమునఁ జాలదినములుగ నివసించియుండిరి. అటవారు సింహశార్దూల శరభ గజభల్లుకాది జంతులచే నతిభయంకరంబును నతిదుర్గమంబునునగు నాయడవి నాపవిత్ర సరస్తీరమునఁ జిరకాలము గవసించుచుఁ బూలతేనెలు త్రావుచు వినోదించుచునుండఁ జిరకాలంబునకు వారలకుఁ బుత్రశరీరుండగు నొకపుత్రరత్నముదయించెను. అసుందర సుకుమారకుమారుం గన్న యాశబర దంపతుల యానందమునకు మేరలేలేవు. వారి మనోరథములన్నియుఁ దీరినట్లాయెను. తీయనిపూఁదేనియలతోఁ గమ్మని గుమ్మపాలతో వారాముద్దులపావని నతిగారాబమ్మునఁ బెంచిరి. వాఁడైదేండ్ల వాఁడాయెను. మత్తగజముల మదధారలతో స్వామి సరోవరమందలి పవిత్రమగు మృత్తికతో వానికి నలుగులిడి సరోవర జలంబుల

జలకమార్చుచుండిరి. సింహనశములట్లవాడియై తీక్షణమగు నాయుధంబుల గజమస్తకంబులు చీల్చితీసిన మంచిముత్తెములతో నెమలిపించెమట్ల చిత్రవర్ణముల నందమగు సన్నబట్టలతో నింకను నందములగు పక్షులతెక్కలతో నాయాలుమగలా ముద్దుల గారాబు బిడ్డనలంకరించుచుండిరి.

ఒక దినమున నాయడవిం దిరుగాడుచుండ నాకిరాతున కొకమట్టిచెట్టు తొరటయందు మిగుల రమణీయమగు కుందనపు చాయన్మించి బాగుగపండిన కొట్టివెన్నులు కాననాయెను. వానింగొని వచ్చియాకిరాతుఁడు తనప్రియురాలికి నొసంగెను. ఆమెయు నాకొట్టి ధాన్యమును బాగుగనెండించియుండెను. ఆ తరువాత వారాధాన్యములతోఁ గొట్టిచేనుంబెంచిరి. వారిర్వురును జాలజతనంబున నాచేనును నలువైపులం దిరిగి కాపాడుచుండిరి. ఆచేను పంటకు వచ్చునని వారెంతయు నాసించి యుత్సాహమున నుండిరి. దాని రక్షణకొఱకొక్కొక దినమున వారు తమపుత్రుం బంపుచుండిరి: ఆ బిడ్డడును పండిన యాప్రియంగు సస్యమును జూచి యెంతయు మోదంబందుచుండెను. ఆచేను పంటకు వచ్చెను. బంగరు వన్నెవెన్నులతోఁ బాగుగఁ బండి బరువెక్కి వంగియుండెను. చుట్టును గట్టిగఁ గంచెపెట్టి యావరణయందు నడుమను నాలుగురాడులు పాతిమంచెను నిర్మించి యందుననె యుండి కిరాతుఁడాచేనుం జూచుచు రాత్రింబవళ్లు కాచుచుండెను.

వరాహదేవు కథ - చక్రవర్తి చరిత్ర

ఇట్లుండ నొకదినమున భగవానుఁడు శ్వేతవరాహరూపుడు ఆకలిగొన్నవాఁడై తనయున్న యాపుట్టపట్టున నుండి వెలువడి యావరణను దాటిచేను నడుమను జేరెను. అట్లు వచ్చిన దానింగాంచి యాకిరాతుడు కడునచ్చెరువందెను. అంతంబోకయది మటియు మటియు వచ్చిపోవుచుంటంగని యాతడు తొందరగఁ బోయి చక్రవర్తి యనుపేరున నొప్పునాదేశాధిపునకు నివేదించెను. ఇయ్యది యాలించిన సార్వభౌముడును గడుంగడు వింతనంది యుత్సుకత మీఱ నప్పుడవేట పానరింప లోకహితకాంక్షం బయలుదేరి కిరాతువెన్నాడెను. మజ్జన మొనరించి భగవత్ప్రణిదాన మొనరించి యలసటమానిన వాడాయెను. అన్యమృగముల వేటాడు నభిలాషమానియాతఁడు కిరాతు వింతపలుకుల నెదఁ దలపోయుచునె యాప్రియంగు క్షేత్రమునకుం బోయి నడుమ నాకిరాతుతోఁ బాటుగ నామంచె నధిరోహించెను. ఎత్తయిమెత్తనగు నాకులుపఱిచి మృదువగు లేడిచర్మము పఱిచియున్న దాననెక్కిడిన విల్లును జేతఁబట్టి యారాజవరుఁడు కూరుచుండియుండెను. వారటఁబరాకుమాని మెలకువ నలుగడలం గనుచుండిరి.

అంతలోననె యావల్మీకము నుండి వెలికివచ్చి విచిత్రమూర్తి వరాహదేవుండా యావరణముందాటి చేనుంజేరి యిటునటు గంతులిడుచుఁ జామలఁ దినుచు నుత్సాహమునఁ దన్మయమున నుండెను. దంతముల ధవళకాంతులాయెడ వింతకాంతులు వెదజల్లుచుండ నుజ్వలతనుకాంతులతో నపురూపపుటందమున నొప్పు నావరాహముం గన్న రాజు మిక్కిలి యచ్చెరువు నందినవాఁడై యంతలోనె విక్రమ విరాజితుఁడగు నాతఁడెక్కిడిన వింటినారిని బాణముసంధించి, బలముగఁ జెవులవరకా గుణమును లాగిపట్టెను. ఇంతలో దానింబట్టవలయునను నుత్కంఠ మిగులనట్టులనే మంచెనుండి దిగి దానిపైపునకుం బోయెను. చేతవిల్లుం బట్టిపరుగున వచ్చురాజుంగని యావరాహ మాచేనునుండి గెంతి కంచెను దాటి వల్మీకముం జేరియందునఁ బ్రవేశించెను. విఖ్యాతవీరుఁడారాజు భగ్నప్రతిజ్ఞుడు విఫలప్రయత్నుఁడునై చింతించి తానెటులైన నాబలమున నావరాహముంగన వలయునను గోర్కిపొంది పోయి యటనామంచెను మృదులాస్తరణమున నట్టిపరుండి నిద్రించెను. ఏకలయులేకయె వేకువనె మెలకువ నందిలేచెను. తనువును బావన మొనరించికొన నాస్వామి పుష్కరిణీజలముల మునిగిలేచి వింతలవింతయగు నావరాహమును బట్టెదననుచుఁ గోర్కిమిగులఁ దపసివేసమున నటనే కూరుచుండి ధ్యానమొనరింపసాగెను. ఏమైన నగుగాత యావరాహదేవుం దర్శింతునని కడునిష్టనుండియు నేమియునుపయోగింపమి నేమిచేయను దోపక కడకుం బ్రాణములనె విడువనుద్యుక్తుఁడాయెను. కిరాత దంపతులొనరించు సపర్యలు గొనుచు నచటనె నిరాహారుఁడై తపమొనరింపనుద్యుక్తుఁడగుచుండ నారాజునకాకాశమున నుండియిట్లు తీయనియమృతములట్టి పలుకులు వినసాయెను.

ఓ సాధుచరితా! రాజవరా! నీకావరాహదేవు దర్శింపఁ గోరికయే యున్నఁ దపమొనరించి కాంచఁగలుగుదునను నీయహంకారమును వీడుము. ఓ సువ్రతఁ బాగుగవిని నాచెప్పినటులఁచేయుము. సవత్సకముల యావులపాలుగొనివచ్చి యాక్షీరధారల వల్మీకస్థిత వరాహదేవునకభిషేకింపుము. అట్టులభిషిక్తుఁడై యావరాహ భగవానుఁడు పుట్టపట్టున నుండి యట్టివెలికి రాఁగలఁడు, దర్శనంబీయఁగలఁడు. ఇంతవినిచిన పలుకులు మటివినరాలేదు. ఇంతయు విన్నరాజు గర్వముడిగినవాఁడై మించిన యచ్చెరువున నట్టులెచేయనుద్యుక్తుఁడాయెను. ఆ లక్ష్మీనారాయణాలయమునకు నారాయణగిరికి దక్షిణమున రెండు యోజనముల దూరమున స్వర్ణముఖరికి దక్షిణమున నెల్లయుపకరణముల నొప్పు గ్రామములంగల లేగలతోడి యావులచటికి రప్పింపఁబడెను. పవిత్రస్నానంబుల వస్త్రాభరణాలంకారముల, నిర్మలభక్తియుక్తచిత్తంబున నుభయపవిత్రుడై యారాజు భగవానుని పూజలనిర్మగ్నుఁడాయెను. మంత్రిపురోహితులు నెల్లప్రజలు

పవిత్రహృదయంబుల రాజు ననుమతంబున నటకువచ్చి చేరినవారు పూజలఁ బ్రార్థనములఁ భక్తిం బాల్గొనుచుండరాజు భక్తిభావభరితుండప్పుడప్పుడ యెడలేక పితుకంబడుచున్న యాలపాలం గడవలకొలదిగఁ గొనుచు నిర్మల సమభావంబున నాకాశవాణి చెప్పినచొప్పున నావల్మీక బిలంబున నవిచ్ఛిన్నధారల నభిషేకం బొనరింపసాగెను.

అట్టులభిషేకం బొనరించిన పిమ్మట నావల్మీకంబున నుండి యొక్కపరి నుదయించిన వేవురుసూర్యుల కాంతితో, వెలుంగుమణులతో నలంకృతుఁడై చంద్రకిరణంబులట్టి చల్లనికాంతుల నొప్పుదంతమరీచుల, నున్నతముఖమండలమున లలాటంబున వెదురాకులట్టిరేఖలఁ దీర్చి దిద్దిన నూర్ధ్వ పుండ్రములలరుచుండ శంఖముం దలపించు కంఠముతోఁ బలిసిన, యుప్పొంగియున్నస్కంధములతో, సుదీర్ఘసుందర చతుర్బాహుల శంఖచక్రముల ధరించి యభయముద్రాంకిత, కరపల్లవములతో, నొడినెడమతొడ నంగకంబుల లజ్జాసంగోపితంబు లొనరించికొనుచున్న దరిచేరు భక్తజనముల దయాపాంగమ్ములంగను నపారహర్షప్రదాయిని భూమాత యుపవిష్టయై యుండ నపారానందము వెలిజిమ్మ మోముదమ్మితో శ్రీవత్సమున, గౌస్తుభముతో సుశోభితమగు విశాలవక్షముతో, యజ్ఞోపవీతోత్తరీయములు హారకేయూర కటకరమ్య హేమాంగుళీయకములుం దాల్చి చూపులఁ బ్రేమతరంగిణి వెల్లువలువేయుచుండఁ గనువారికి భక్తజనముల కానందమునొసంగు నవ్యక్తాప్రమేయ స్వరూపుడు శ్వేతవరాహమూర్తి యెదుటం దోచెను. తోచినదేవున కాపాలధారమోకాళ్లవరకు వచ్చి మడుగు కట్టి నిలిచిపోయెను. దానఁబాలను మునిగిన యాదేవు శరీరమున కూర్ధ్వభాగమె సులక్షితము సుశోభితము నాయెను. జానుమగ్నమేగునా క్రింది భాగము కనులకుంగానరాకపోయెను. రాజనేకోపాయంబులొనరించియు మోకాలికి, గ్రింది భాగమును గాంచఁజాలకపోయెను. ఇఁక నుపాయములచే నుపయోగములేదని యెటింగి రాజాశాయుత నేత్రంబుల నట్టికాంచుచునుండిపోయెను. చూచుకోరిక లీరికలెత్తఁదమిమీఱి నాలుక తడియారెను, కంఠముపెదవులు దవడలు నెండిపోయెను. దీర్ఘనిశ్వాసములు విడుచుచు మనసు చుమ్మలుచుట్టవిహ్వల చిత్తమున రాజట్టెయండిపోయెను.

కిరాత దంపతుల శాపవిముక్తి

అట్లుద్రిక్త పరిస్థితినున్న రాజుంగని భూతభావనుఁడు శ్వేతవరాహరూపధారి యపారకరుణానిధి భగవానుడు పురాణపురుషోత్తముఁడిట్లనియెను. ఓరాజా! వ్యర్థములగు నీయీ పెద్ద పెద్ద జతనంబులేల? కట్టిపెట్టుము. ఓనృపవరా! నీకునే నింతవరకెతోచితిని. ఆ క్రిందనీకుంగనరాని విషయము. ఓధరాధిపా! నీకు నేను వచియించుపలుకులాలింపుము,

భక్తి శ్రద్ధలనటులొనరింపుము. పవిత్రశుద్ధ శిలల నీకుంగననగుచున్నంత దనుకనె యర్చావతారమూర్తింజేయించి ప్రతిష్టించుము. దాని కన్నివిధముల పూర్ణభోగంబుల నొసంగుము. ఇద్దియప్రాకృతమగు దివ్యరూపము, రాజసాదిగుణరహితము. ఇట్టి భావము మదినుంచి వైఖానసాది నుద్ధ సాత్విక భావులచే మహర్షులచే దానిపూజల నొనరింపఁజేయుము. ఆ పిమ్మట నీవుననున్నుం బొందఁగలవు. కావున నాయానఁదలనూని పొమ్ము. పోయి ప్రజానుకూలంబుగ ధరాపాలనంబొనరింపుము. ప్రజలందున నన్నుం గాంచుము. ధర్మమునెల్ల విధములఁ గాపాడుము.

ఆవరాహమూర్తి విష్ణుభగవానుఁడు రాజునకిట్లు కాలము గడుపు నుపాయముంజెప్పి, కిన్నరదంపతులఁగిరాతరూపులంగాంచి వారిం దుర్వాసముని శాపవిముక్తులనొనరించి వారికిందొల్లిటి స్వపదవి నోసంగెను. ఆపైనాదేవదేవుండంతర్ధానము నొందెను. కరుణామయుదేవునక్కటికం దలపోయుచు నాకిన్నరదంపతులును రాజునకు ధన్యవాదములొసంగుచు వెడలిపోయిరి.

అటుపిమ్మట రాజవరుఁడు ప్రసన్న మతియై వేలుపుల కర్మచారియగు విశ్వకర్మం బిలిపించి యాతనిమతిననుసరించి వానిచే భగవదాజ్ఞానుసారంబుగ భగవానుని మూర్తిని నిర్మింపఁజేసి వేదోక్తరీతుల బ్రతిష్ఠింపంజేసెను. ఆపిమ్మట నిర్మల మతుల భక్తియుక్తుల ద్రికరణ పరిశుద్ధుల వైఖానసుల రావించి పూజల నియమించెను. ఆయర్చావతారమూర్తి దేవుండు భక్తుల కెల్లరకు నారాధ్యదైవంబయి పూజలనందుచుండెను. అటు పిమ్మట జితేంద్రియుఁడు కామక్రోధవిరహితుఁడు నిర్జిత సాంసారికమాయావిమోహుఁడు వినిర్జిత శత్రుఁడు సర్వసముఁడు రాజర్షియునైన యాచక్రవర్తి దేవాదిదేవు శౌరి. బూర్ణచిత సర్వాత్మ భూవరాహు భగవాను శిరమున నంజలించి మ్రొక్కి సాష్టాంగ ప్రణామంబు లాచరించి యాయా వింతలు మాటిమాటికి నెడందఁదలపోయుచు, దననగరంబునకుం జనెను. ఆనాటినుండియు వరాహరూపధారి దేవదేవుఁడాది దేవుఁడు భగవానుఁడు సర్వాత్ముఁడు సర్వభూతాశయ స్థితుఁడు వేంకటాచల శిఖరమ్మున ధరణీదేవీ ద్వితీయుఁడై స్వామిపుష్కరిణీ తటమున నేకాంతవాసియై యానందమ్మున నివాసంబుండెను.

శ్రీ నృసింహాచలమున నీలకంఠ తపః క్షేత్ర వర్ణనము

ఓ దేవదర్శనమహాశయా! ఇట నీపర్వతమున నీలకంఠుఁడు మహాదేవుఁడు శ్రీనృసింహభగవానుని పూజనెచ్చట నెటులు పొనరించెనొప్పుగ జెప్పవే! యని దేవలుండడిగిన దేవదర్శనుండిట్టులనియెను. భక్త సత్తమా విప్రవరా! ఆలింపుము. పురారాతి శంకరుని యొక్క దివ్యచరితమును, చరితార్థులగు యోగిపుంగవుల కుత్తమ భోగసాధనమును, రమ్యాభీష్టఫలప్రదంబును, సఫల చతుర్వర్గ సమ్యగానందదంబును వచించెదను.

పరబ్రహ్మస్వరూపుఁడు విష్ణుభగవానుఁడు, నరకేసరి యొక్క ప్రసాద భక్తి హేతువును, భక్త జనకల్పకమునగు, నిచటి కుత్తరభాగమునంగల యాపవిత్రస్థానముంగూర్చి చెప్పెదనాలింపుము. ఇటకు సుమారు ముప్పది యోజనముల దూరమున నుత్తరమునంగల దొకయుత్తుంగ భూధరము నృసింహాచలము. అందుఁదావుతావులఁదనువులకింపజేయు, మనములు తలకింపఁజేయు, జంతుసంతతుల కిరవులు, దేవర్షి మునిజననిలయంబులగు సుందరకందరంబులు, వానివాని పరిసరమ్ముల ఁబుట్టిపెరిగి పుష్పఫల పల్లవ సంభరితంబులై కనులకింపొనరించు, ముదమ్మును పొనరించు వృక్షలతాగుల్మంబులు నెంతయు వింతంగొలుపుచుండును. పలుతెఱఁగుల పిట్టల గూండ్లకిండ్లి కలకలారావముల దెసలలమి వీనుల విందొనరించునవై మట్టిజువ్విరావి మాలి పనస రేగు నేరేడు మొదలగు చెట్లు దిక్కులలమినిండునీడ లొసంగుచుండు. అందందుఁ జరియలనుండి వెడలి గలగలపాఱు తీయతీయని తేటనీటిసెలయేళ్ల మొత్తంబులు, నేటి దరుల మొత్తంబుగ నెదిగి కొమ్మల నాకసమంటుచు దెసలతో మంతనములాడు తరువర శోభిత సుందర వనవాటికలు. అందలిగుహలు, లతాగుల్మములు నెలవులుగ, జపతపంబులు ధ్యానంబులు పొనరించుచు క్షేత్ర క్షేత్రజ్ఞ విజ్ఞాన వికాస చరిత్రులు నైఖానసులు యోగితల్లజులు, తపోధనులు తలచూపుచుందురు. బంగరు తెఱఁగున మెఱయు గైరికాది ధాతులవ్యాప్తిచే మిత్రకిరణ ప్రాప్తిచే చిత్రవిచిత్ర కాంతులు చిమ్ము సూర్యకాంతమణుల మొత్తములచే హిమకిరణు కరముల తాకుడున నమృతధారలు కురియు చంద్రకాంత శిలాతలములచే నొప్పులు గుల్కుచు మెండుగ మోదముం గూర్చునాకొండనెత్త మెంతయుఁదనరారును. మఱిమఱి చెప్పనేల ? సింహానఖవిదారిత కుంభికుంభస్థల విగళిత గజముక్తాఫలము లందందలమి తోచుచుండు. పలువిధములగు మణుల సమూహములనుండి వెలువడు కాంతుల వెలుగులీను తలముల, ఇందు నందునెందును నందంబున నమరియొప్పుపగడాల డాలున జాలువాలు తలాల, నమరు నాకొండం జంద్రకాంతముల గచ్చున మణులు మాణిక్యములుంబొదిగిన తలముల నొప్పుకుటీరములు, అందందుఁ గనఁ గన్నులకు వినవీనులకు విందొనరించుచు నాడు నప్సరసలు, మంద్రమధ్యమ పంచమ స్వరమ్ముల పాడుగంధర్వులు, వేడుకల వినోదములు కొల్పుచు నిందందు నరహరి దేవు దివ్యావిర్భావో దంత గాధల లయతాళంబుల గానాలాపంబులొనర్చు కిన్నరయుగళమ్ములు గలిగి కమ్మల వండువొనరించుచుండు కొండవెత్తమ్ములు. అందలిగుహాతలమ్ముల, పటకుటీరమ్ముల, లతాకుంజమ్ములఁదపస్తే జమ్మున సూర్యకాంతుల గ్రిందుచేయుచు గనుదమ్ముల ప్రేమవెన్నెలలు గురియుచుఁదమ్మునెల్లరందును, నెల్లరందమయందును, దమయందున, నెల్లరందున నాపర్వాత్మునెఱుకంగాంచుచు సర్వసమభావులై బుషిమునితల్లజులు తపోధనులు నిజతేజంబుల నా పర్వత తటులవెలుగొందఁజేయుచు నుందురు.

అందాకొండనెత్తమ్మున నటనట భైరవీ భైరవులు యోగినీయోగులు, సిద్ధులు, భూతమ్ములు, యక్షకిన్నెరులు, నసురులు మాతరులు మటీయు మటీయు నన్యాన్యదేవయోనులు శంకరసేవలు నృసింహు పూజలు పొనర్చుచు, పరబ్రహ్మమును ధ్యానంబున నుంచి, యోగనిష్ఠల నిత్యావాసంబుల నుండి ప్రమోదంబున దినములు పుచ్చుచుందురు. అటమృగపక్ష్యాదులును సహజవైరములు మఱచి ప్రేమానురాగంబుల నన్యోన్యము సమాదరముల నుండెనన నికవేరె చెప్పవలసినదేమున్నది.

ఆ పర్వతరాజమున నొక్కెడ సుందర వనంబొండు విరాజిల్లు. అందుసుకోమల పల్లవ సుశోభితములై యాకసముతో మంతనములాడుచు దెసల కొసల పసలెఱుంగు కొమ్మలతో నొప్పు నేరేడులు, మారేడులు, రావులు, మావులు, రుద్రాక్షలు, ప్లక్షమ్ములు పనసలు నాది నీడలకు నీడమ్ములగు నింకను నెన్నెన్నియొ వృక్షమ్ములు, యజ్ఞకార్యముల కనుకూలములు, పుష్పలతావృతమంజులములు నగువానిచే జగదుత్సాహకరము, మనోహరము నైయావనవాటికయొప్పును. అవ్వనవాటిక యందునపవిత్ర వైడూర్యములట్ల చెన్నొందు విమలోదకముల నిండి కాంచనాంబుజ కల్హార కమలేందీవరాది పుష్పసంభరితమై పరిమళంబుల గుబాళించుచుఁ బూదేనెలు త్రావిమత్తెక్కి వూవువూవున నెగురుచు పాడు గండుతుమ్మెద పిండులన్మండితంబై యాదులాడుచుఁ దేలుచుఁగనులవిందొనరించు మీన కమఠాదులచే హంస బకాదిజలపక్షులచే నలంకృతంబై పుణ్యపుష్కరిణి యొండు విరాజిల్లుచునుండు, అత్తామరకొలకునకు నలువైపుల నొడ్డుల నాశ్రయములొనరించికొని తపమ్ములొనరించు దేవర్షి రాజర్షులు తపోధనులు తన్మయానందములఁ దేలియాడు చుందురు. తొంబదారు విధములగు నారసింహక మంత్రమ్మును జపించుచు నాముని తల్లజాలతీరభూమి నాశ్రయించి యుందురు. నిష్కలము, సకలము, మిశ్రమము నాశ్రితావన విశ్రుతమునై శ్రీవత్సాంకయుతము, జ్ఞానానందరూపము, జ్ఞానగమ్యము, వైరాగ్యభోగ భూమియగు నతీంద్రియ పరబ్రహ్మమును ధ్యానమొనరించుచు బ్రహ్మభావమును బొందిన బ్రహ్మర్షివర్యులచేనది సంసేవితమ్ము. అద్ది యనారతమా యంబికాపతి శ్రీశంకరుని పాదతల స్పర్శచేఁబవిత్రమైదరిఁజేరిన జీవుల నెల్లం దరింపంజేయు పురాణపుణ్యస్థానము అద్దిపురాణపురుషప్రాప్తింజేకూర్చున దైవుణ్యజనసంసేవితమ్ము, ప్రశంసితమ్మునై దర్శన స్పర్శన పానంబులచే నెల్లరకు నెల్లకొర్కులం దీర్చు పుణ్యప్రదము పవిత్ర శక్తివంతమునగు నాపుణ్యపుష్కరిణి. తత్తీరమున నొకయెడఁబెనుబండంబగిల్చి మహావటవృక్షమొండు వెలువడినది. ఆమట్టికల్పకంబులకు ప్రతినిధియై యాశ్రితజనముల యఘాంధకారంబును దరిమి దివ్యజ్ఞానతేజంబుల విరియించుచున్నది. ఊడల బోడిమి మాఱిన యామట్టియ మొదటనె భక్తవ శంకరునకు శంకరునకు నాశ్రమమొప్పెను.

ఆ యాశ్రమము నలుదిక్కుల పరిసరములు నరసింహదేవర వివర్ధితములగు లేళ్లచే గోవృషభాది జంతులచే నావృతములై శాంతమూర్తులైన సింహశార్దూలాదులచే శాంతమండల మైనది. వైశ్వామిత్ర, ముంజ, కుశ, కాశాది తృణవిశేషములచే బరివ్యాప్తమై పచ్చని తివాసులు పఱచి నయట్టులందమిచ్చుచున్నది. మందార కుందమాకంద, హరిచందనాది వృక్షములతో, పాటలాశోకతిలక, కృతమాల, నక్తమాల తాల తమాల కములతో, నారికేళ పనస రసన ధవములతో బున్నాగపూగ రుద్రాక్ష వకులాక్ష హరీతకములతో, నింకను, నితరములగు నందములగు నాటవికములగు పలుతెఱుగులగు తరువులతో నంద్యావర్తక, జాతియూథీకరవీరాతి వీరకములతో, శతపత్రదమనక మాధవీమాలతీందుగులతో, తులసి చంపక పారుజాతాదులతో నుగంధిత పుష్పలతాదులతోఁబరివృతమై యాయాశ్రమము సుఖానందప్రదమై యద్వితీయమై యుండెను. ఆపవిత్ర పుణ్యక్షేత్రమున నారసింహదేవుపూజలు పొనరించు నాసక్తిని జగన్మయుండు శంకరుండు వచ్చియట నుండెను. ఆదేవుండు శంకరుడు శివుండు పుణ్యపుష్కరిణిం దానమిడి పవిత్ర వ్యాఘ్రచర్మముం ధరియించి హరిచందన మొడలున నలందికొని యెల్లపుడు విరిసియుండు, వాడుట యెఱుంగని, పూలమాలల మెడవైచికొని యందందుఁజేపడిన దివ్యమణులు రత్నములు నేర్చి కూర్చి తనువునలంకరించికొని శుభమంగళ వేషధారియై, నందీశ్వరాది రుద్రగణములచే, సేవారసవిశారదులగు భూతగణములచే, నుజ్వల నీలకాంతుల వస్త్రములం గట్టి యెప్పారు ప్రమధ గణములచేఁ బూజాది శుభకార్యములను విఘ్నములు కలుగకుండ దొలగించి సుసంపన్నములొనరించు క్షేత్రపాలునిచే సేవితుండై ప్రసన్న చిత్తుండగు మహేశ్వరుండు, పరాపరభూతంబుల సృష్టికర్త, నాపరమేశ్వరు రమేశు, పాపహరు, సర్వశాసనకరు, భక్తపాలనకరు, కృపాకరు సర్వేశు నచ్యుతు నవ్యయుఁదన తపఃఫల స్వరూపు పరాత్పరుఁ బరము లక్ష్మీనృసింహులు అసుర సంహారనృసింహు, దివ్యనృసింహు, నశేషదుఃఖహరు, నుగ్రనరసింహు, వీరనృసింహు ప్రత్యగ్ర విగ్రహు, శబ్ద బ్రహ్మమయు, శబ్దాతీతు హృషీకేశు, శబ్ద విజృంభణు, నవ్యయానందు, గోవిందు పూతు పూతాత్మఁ బుణ్యఁబురాణపురుషు, నవ్యాజమిత్రు శత్రుఘ్ను, సర్వశరణ్యు, శరణా గతవత్సలు, భక్త జనార్తి భంజను, సచ్చిదానంద సందోహు, నవక్రవిక్రము, త్రివిక్రము, శ్రీవత్సలాంఛను, సర్వలక్షణ లక్షితు, సచ్చిదానందరూపు, నవినాశు నిర్వికారు, సర్వవ్యాపి, విశ్వేశు, విశ్వంభరు పరబ్రహ్మ నేకాగ్రచిత్తమ్మున ధ్యానంబొనరించుచు పాంచరాత్ర విధానమ్మున, పంచకాలపరాయణుండై యా మహోపలవట వృక్షంబుక్రిందను సర్వలోకహితమును గాంక్షించినవాఁడై, సర్వజనసంక్షేమంబునకై యాశంభుండు విశ్వంభరుండు సర్వాశ్రయు శార్ఙధరు భగవంతు నృసింహు సంవిధానార్చనలు కావింపసాగెను.

ప్రసన్నాత్ముడు పార్వతీపతి, సర్వలోకహితాకాంక్షి, సర్వేశుఁడు సదయహృదయుడు వ్యాఘ్రచర్మాంబరధారి, శాంతమూర్తి, శ్రీశంకర భగవానుఁడు, ఆపాషాణ తలోత్పన్నవట వృక్షతలమునకు శాస్తరణముం గావించికొని పద్మాసనంబున సుఖోపవిష్టుండై సంయమియు సమదర్శియునై వైకుంఠ నారసింహు నెమ్మనంబునఁ దలపోయుచుఁ గరుణాసముద్రోల్లోల భావతరంగ భాసితలోచనుఁడు త్రిలోచనుఁడు, తరుణసూర్యసమారుణ కపర్దజటాజూటుడు శ్రీకంఠుడు కంఠేకాలుఁడు భక్తప్లహ్లాద సంత్రాణు నరసింహమూర్తిని మనసుననుంచికొని యట న్యగ్రోధతలమ్మున నెలకొల్పి వామనపదత్రయ పవిత్రత ముల్లోకమ్ముల ముదమ్మున సమను కంపావలోకనమ్ముల, సర్వత్రాకాంక్షంగనుగొనసాగెను. పశుపతి, పరమేశుఁడు, హిమకర, దినకర, వైశ్వానరనేత్రుఁడు పెద్దపులి చర్మంబుం బెంపొందఁగట్టి, పైనేన్గుతోలును వలెవాటుగఁ గప్పుకొన్నాతఁడు, ముల్లోకముల నేలుముక్కంటిదేవర, ప్రళయకాలోజ్వల వీరవిక్రమతేజఁ డహిర్బుధ్న్యుడు మహాకాలుఁడు సర్వలోక రక్షాకాంక్షి దక్షిణామూర్తి మహానటుఁడు భస్మాంగధారి నృసింహభగవానుని సగుణమూర్తిం బొనర్చి నిత్యపూజ నొనర్పనుద్యోగించెను. మృడుఁడు చండికేశ్వరుఁడు సమస్తలోకచరాచర మిత్రుడు, భువనేశ్వరుఁడు, శంభుఁడీశుఁడు భూతేశుఁడు వైజయంతీమాలాధరు శ్రీవత్సలాంఛను నృసింహదేవు నానందకందు ననన్యమనస్కుఁడై సంస్మరణం బొనరింపసాగెను.

అస్తిహారుఁడు నాగకంకణుఁడు కాత్యాయనీ మనోనాథుఁడు శూలి మృత్యుంజయుండు సుప్రతిష్ఠితమొనర్చిన యానరసింహమూర్తినేమని వచింపనది? నరుఁడును సింగంబుగనైన సగుణమూర్తి శత్రుసంహారకుండగ్ని శిఖలట్టు వెలుగొందు మెడజూలున నొప్పుచున్నవాఁడు. కటకటలాడించు దంతకోణంబుల నుండి యగ్గికణమ్ములు వెలిజిమ్ముచున్నవాడు. తనపెందొడలపై హిరణ్యకశిపు వికరాళ శరీరముం బట్టియుంచి గోళ్లకొనల దైత్యేశువిశాల వక్షస్థలముం బట్టి చీల్చుచు నయ్యెడ నుండి వికటముగఁ బాఱురక్తపు టోడికల నెట్టినైన యనేకానేక భుజంబుల ననేకాస్త్రశస్త్రంబులు పట్టియొప్పుచున్నవాఁడు. వికటాట్టహాసోద్భాసిత ముఖమండలమునఁ బరమభవ్యస్వరూపుఁడై భక్తవత్సలుఁడు, దుష్టుల కత్యంతభీతిప్రదుఁడు, సజ్జనానందకరుఁడు, విబుధజన విభవానందదాయకుఁడు, దేవతలకుం బూర్వదేవతలకును సమానాధిదేవుఁడునైనవాఁడు. ఆదేవుశిరమున నవరత్నరంజితము నందాలయపరంజి కిరీటము ప్రకాశించుచుండెను. మకరకుండలములు మాణిక్యరత్నరంజితములు, వెలుగులీనుచుండెను. రతనాల, ముత్తెముల యలరారునేడేడు పేటలపేరులు భుజములనడుమ నిరవుకొని సొంపువెంపుఁ జూపుచుండెను. కటకకేయూరాంగుళ్యాది భూషణములు కరముల నిరవుకొని మెఱయుచుండెను. భుజమున జన్నిదము నాపై వన్నెలహొంబట్టు కండువా వలెవాటెంతయు వింతహొయలు సూపును. చిఱుగంటలమ్రోతలఁ జిన్నపుచ్చుకాలిగజ్జెలు

తనరుచుండ బంగరుపొంబట్టు బట్టంగట్టినవాఁడు మాయలమారియయ్య, ఆయయ్య కరకమలములు, పదపద్మములు నవనవోత్పుల్ల వనజాతమ్ముల సిగ్గునంబెట్టు. ఒకవంకదుష్టుల గుండెలవియించు, వెఱపుగొల్పు వెక్కసమగువేసము, మఱియొకవంక భక్తులకు సాధుసజ్జనులకుఁ బ్రమోదధైర్యమ్ములుం గూర్చునింపగు నక్కటికల వెలుగులు చిమ్మశాంతస్వరూపము. ఆతనిదర్శనంబట వింతల వింతయై యొప్పెను. ఇంద్రాదిదేవతలు దరినిజేరి సంసేవలొనరించుచుండిరి. మందారాదిపూలమాలల నలంకరించి యర్చించుచుండిరి.సనకసనందాదులు వినయ వినమితాంగులై యంజలిఘటించి వినుతులు వినతులు పొనరించుచుండిరి. తుంబురాది గంధర్వులనన్యభక్తి భరితమానసులై సప్తతంత్రీనాదంబుల వీణలు మీటుచు, దేవుచరితలంబాడుచు, నుతించుచుండిరి. వైనతేయ విష్వక్సేన కుముదాది పరివారము పరివేష్టించి సేవలు పొనరించుచుండెను. శ్వేతచ్ఛత్రాది రాజలాంచనము లెంతయు నొప్పంబట్టి వివిధాయుధంబులం బూనినవైష్ణవీశక్తులచే రౌద్రశక్తులచే బ్రాహ్మీశక్తులచే నాదేవుడు పరివేష్టితుఁడైయుండెను.

ఏడేడు లోకంబులంగల నెల్లసిద్ధులచే నభిసేవితుండగు నాపరబ్రహ్మను నరసింహమూర్తిని నీభూతలంబున నటసుప్రతిష్ఠిత మొనర్చిచెంతలనుండి యెల్లవేళల నాశంకర భగవానుఁడుపచారంబుల సమభ్యర్చన లొనరించుచుండెను. పరాపరప్రాణి మాత్రంబుల కెల్లనీశుండు, సర్వాత్ముండు, విష్ణుహృదయుండు శంకరభగవానుఁడాత్మ స్వరూపునుపచారంబుల సమభ్యర్చనల నొనరించుచుండెను. అచ్చటనె యున్న భగవతితోఁ గూడనాపురారి పురాణపురుషుఁడు శంకర భగవానుఁడాత్మయుందునని తనచూపులు నిలిపి, భాగవతధర్మములను సమాచరించుచు సుఖపూర్వకముగనుండెను. ప్రాణధారులందెల్లఁ బ్రాణస్వరూపుఁడు, జంగమాత్మలనెల్ల జంగమస్వరూపుఁడానీల కంఠభగవానుఁడెల్లరకు న్మహాత్ముఁడు ప్రసిద్ధుఁడునై యొప్పెను.

ఉపలవటము

అటనదే పుణ్యపుష్కరిణి, పున్నెంబుల పున్నెంపువలముల నొసంగునది: భక్తిభరితులకుఁ బవిత్రహృదయులకు నెల్లరకుం బురుషార్థములనెల్ల నొసంగునది. భగవంతుని ప్రేమను పూర్ణమొనరించి యొసంగునది ఈపుణ్యపుష్కరిణి.

అద్రిశంకర భగవాను నహోర్బుధ్న్య నాశ్రమము, తపఃక్షేత్రము, పవిత్రాతిపవిత్రము. ఇటనొనర్చినతపము కోటిగుణితమై ఫలించును. అచ్చటియా,యుపలవటము, రాతిబండ పైమట్టి భగవన్నివాసము, ఒక్కపరిదర్శనమాత్రమున కడుంగడు పాపవినాశమొనర్చును. సర్వాభీష్టములు నొసంగంగలదు.

శితికంఠుని మహాదేవుని శంకరభగవానుని పూజలఁ బరితృప్తుండైన యావైకుంఠవాసికి, నృసింహదేవునకు నిందిరారమణునకు త్రివిక్రమునకు మహాత్మునకు సింహాచలము, పాపహారము, కృతశౌచము నీలకంఠాశ్రమము, అహోబిలమునను నైదుమహత్పుణ్యక్షేత్రమ్ము లొప్పియున్నవి. పవిత్రక్షేత్రంబులందెల్లఁ బవిత్ర క్షేత్రములీయైదును. వీనియందునను నీలకంఠక్షేత్రము పావనాతిపావనము, సర్వపాపహరము ననివిబుధులు, జ్ఞానవిజ్ఞానఖనులు యోగులు వేనోళ్ల వినుతింతురు.

పాండవ తీర్థమాహాత్మ్యము

శ్రీనివాసనగరాజమునఁ దూరుపుదెస స్వామిపుష్కరిణికిందగ్గరలో నెల్లదోషములం దొలగించు, మనమున కత్యంతానందము నొసంగు ప్రాచీనాబర్హినాబడునొక నదీమతల్లి యొప్పియున్నది. ఆనాడు పరమునానందమయు శ్రీకృష్ణునాశ్రయముం బొంది తదాజ్ఞలం బాటించి పరాక్రమతాధికులు పాండవులు మహారణమొనరించి ధర్మాను బంధితులయ్యు జ్ఞాతులం బంధులం జంపి సామ్రాజ్యసంప్రాప్తులయ్యు గడుంగడు దుఃఖవిదగ్ధచేతసులై పరితపించిరి, దీనమానసులై యాపాపవాగురుల నుండి విడివడుటకై కడుంగడు చింతించి కాలీయమర్దనుఁడు వాసుదేవుడు శ్రీకృష్ణభగవానుఁడు ప్రేరేప నిశ్చింతులై యిటకువచ్చి ఈ ప్రాచీన బర్హియందెంతయు ముదితమానసులై మునుకలిడిరి.

అట వారతిమలాపహారిణిపాపవినాశిని మహిషాసురమర్దిని, మహామాయను భక్తియుక్తులై యర్చించి ప్రస్తుతులొనరించితనిసిరి. అట నాపుష్కరిణీతటమున నధోక్షజు శ్రీనివాసభగవాను నెంతయునొప్పుగఁ వారుపూజించి వినతులొనరించిరి. పాపములు వాసిపావనతనులు శుద్ధమతులునై యటనుండి వారెటనుండి వచ్చిరాయెడకుం మరలిబోయిరి. పాండవుల పాపములనెల్ల కడిగితుడిచి వైచిన యాపావననదినిగాంచిన విన్నజ్ఞాన విజ్ఞానులు నిర్మలమానసులు దానిపాండవ తీర్థంబని పలుతెఱఁగుల వినుతించిరి. ఆపుష్కరిణికి వెనుకనె నారాయణగిరితనరియున్నది. దానింగాంచినంతనె జీవధారులు ముక్తింబొందఁగలరు. అటదేవదేవుఁడు భగవానుఁడు నిజమనోహర దివ్యకాంతులు నలుదెసలం జిమ్ముచు శ్రీభూనీళలతో లోకమాతలతో నిచ్ఛావిహారంబులు పొనరించు చుండెను.

ఓం శ్రీ నారాయణనగేశాయ శ్రీ వేంకటేశాయ నమః

ఓం శ్రీ బ్రహ్మక్లుప్తోత్సవాయ శ్రీ వేంకటేశాయ నమః

విధాత్రనాజ్ఞను వసిష్ఠాదులు వేంకటాచలమున ఘోణతీర్థమునకేగుట

ఓవసిష్ఠమునిమహాభాగా! కాశీక్షేత్రమునకు దక్షిణ భాగమున వేంకటాద్రియని ప్రసిద్ధమగు విశ్వలోక సమ్మతమగు నొకేయొక పవిత్ర పర్వతరాజము కలదు. వేంకట నామస్మరణంబున నదిమానవుల చేతనేకాదు దేవతలచే, ముల్లోకవాసులచే నమస్కరింపం బడుచున్నది. అదియట్టి ప్రభావముకలది. ఆ శ్రీ వేంకటశైలమున నెల్లపాపములు హరింపఁ జేయుపెక్కులు దివ్యతీర్థములుకలవు. అందలి యాసర్వతీర్థములందున నుత్తమొత్తమము స్వామి తీర్థము సర్వప్రసిద్ధము. దాని దక్షిణ తీరమున సాక్షాద్భగవంతుఁడు విష్ణుదేవుఁడు అక్ష్మీ దేవితో గూడి యానందమున వసించుచున్నవాఁడు. అగస్త్యుడు శంఖణుఁడాది భక్తవరుల కభీష్టవరప్రదాయకు శ్రీ వేంకటేశుని మ్రొక్కియర్చించి భక్తజనులు దృష్టాదృష్ట ఫలంబులెన్నెన్నియుం బొందుదురు. ఆ వేంకటనగమధ్యమున ఘోణ మను ప్రసిద్ధమగు నొక పవిత్ర తీర్థము కలదు. ఆఘోణతీర్థమునందు స్నానమొనరించిన మానవులేరుగాని దప్పక పావనులగుదురు, పాపములెల్లంబాసియిందున నందున సుఖింతురు. సూర్యుఁడు మీనరాసింగలపుడు, అనమీనమాసమున పౌర్ణమి మహాతిథిని ఘోణ తీర్థస్నానమొనరించిన వాని యెల్లపాపములు సమూలముగ నశేషముగ నశించును కావున నీవును నీభక్తుడును శ్రీ వేంకటాచలమునకుంబొండు; మీనమాసమున పున్నమి దినమున నటయాఘోణ తీర్థస్నానమొనరించి పావనులు కండు, దేవదేవునర్చించి తరించుడు. ఇట్టులన్న బమ్మనువిని మునిసత్తముఁడు లోకేశునకు నాత్మభవునకు నమస్కరించి ప్రసన్న చిత్తుండై బ్రహ్మలోకమ్మున నుండి వెడలి వచ్చి శీఘ్రముగ సర్వాబద్ధుని వద్దకుంజేరి యాతనితో నిట్టులనియెను. ఓయీ బ్రాహ్మణా! ఎల్లపుడు నానామమె స్మరించుచు నన్నె శరణంది యాశ్రయించియున్నాడవు. నీపాపములెల్లను దొలంగిపోవ నొకయుపాయము వచించు చున్నాఁడను. నీవును నాతోనచటికి నరుగుదెమ్ము. అనినంతనాఁతడప్పుడ వసిష్ఠముని వరుని వెంటంబోయెను.

బ్రాహ్మణువెంటనిడికొని వసిష్ఠమునితల్లజుఁడు పయనమై వచ్చి పాపముల నెల్లంబాపు సువర్ణముఖరీనదింజేరి యందున స్నానమొనరించి, శుకమునివరునను గ్రహించి వరంబులొసంగిన శ్రీకృష్ణదేవు దర్శించి వందనంబొనర్చి, ముందునకు సాగిపోయెను. అటువారు వేంకటనగమూలమున సర్వాఘహారిం గపిలతీర్థమున మునుకలిడి కపిలేశు దర్శించి మ్రొక్కులిడి పైకింబోయి స్వామి పుష్కరిణిని దరిసిరి. అచ్చటనందున స్నానములొనరించిన పిమ్మట భూవరాహదేవుని దర్శించి ప్రణామము లొనరించిరి.

తమతమ పాపముల నాశమొనరింపంబ్రార్థించిరి. పిమ్మట దక్షిణ తీర్మమ్మునకుం జేరి లక్ష్మీపతిని దర్శించి నమస్కృతు లొనరించి బాగుగఁ బ్రార్థన లొనరించిరి. బమ్మదేవరయను మతింబొంది వచ్చిన మమ్ము ననుగ్రహించి దరిసెనం బొసంగిన యోదేవా! శ్రీనివాసా! జయము జయము. లోకావనదక్షా శంఖణపూజితా! జయము జయము. ఓకేశవా! మమ్ములను రక్షింపుము. ఇటనన్ను నీబ్రాహ్మణుంబవిత్రులుగ నొనర్చికాపాడుము. ఓదేవా! మీయీ పవిత్రవేంకటాచలమున నత్యంత శోభాయుతము పరమపావనమునగు పొణతీర్థమున స్నానములొనరింప మిమ్ముసేవింపవచ్చితిమి. ఓభగవంతుఁడా! అద్దానిఫలంబును మాకొసంగుము. ఇట్టులు ప్రార్థించి విప్రునితో నామునివరుండట నుండి యుత్తరమునకుంబోయి పాపనాశని తీర్థంబున నాబాపనయ్యతోఁ గలిసి మునుకలిడి పొణతీర్థమునకుంబోయి దరిసెను. ఏకాదశి నటకుంజేరినవారట పంచరాత్రము లువవసించిరి. ఫాల్గునమాసమున పౌర్ణమాసిని మధ్యాహ్నమున నటనందున స్నానములొనరింప వచ్చిన ఋషిమునుల, దేవతల, దపోధనుల యక్షగంధర్వులఁ గిన్నరాదుల జూచి వారలెంతయు నబ్బురమందినవారైరి. వారటనియమ పూర్వకముగ స్నానము లొనరించి ఋషులకుం, దేవతలకుం దర్పణము లర్పించి కూర్చుండి వారిద్దరును విధిపూర్వకముగ జపమొనరింపసాగిరి. శ్రీహరిధ్యాన మొనరించుచు మునివరుఁడు సమాధి సంస్థితుఁడాయెను.

భగవంతుఁడు వసిష్టునకుం వర్ణించి చెప్పిన
పొణతీర్థ మాహాత్మ్యము

అట్టులట పొణతీర్థమున స్నానములొనరించి కూర్చుండి యున్న యామున్యాదులందటియెదుట శ్రీవేంకటేశభగవానుఁడు జగత్పితగరుడ వాహనారూఢుఁడు పీతాంబరధరుడు ప్రసన్నవదనాంభోజుఁడు కారుణ్యమూర్తి, శ్రీహరి లక్ష్మీ సమేతుఁడై యాతీర్థసేవ కటకు వచ్చిన వారినెల్లరం గరుణ దృక్కులంగనుగొనుచుఁ సనకసనంద నాదులచే, సేవ్యమానుండగుచు వచ్చిన యాదేవుఁడు వసిష్టునక్కటికమ్మునంగనుచు నిట్టులనియెను. ఓవసిష్టా! నేనెంతయుఁ బ్రసన్నుండనైతిని. నీవువైభవమ్మునఁ బెంపొందుము. నాయీ తీర్థమాహాత్మ్యమును బమ్మదేవరవచియింప నాలించి, భక్తియుక్తుండవై యిటకువచ్చితివి. దానిచేత నేనెంతయు సంతుష్టుండనైతిని. ఓబ్రాహ్మణశ్రేష్ఠమునివరా! నీమనంబునంగల యాకోరికయేమి? కోరికొనుము. నీకోర్కి నేతీర్తును. ఇట్టులన్న భగవంతునితో భక్త్యాదరమ్ముల వసిష్టుండిట్టులనియెను. విశ్వరక్షామణీ! హరీ వేంకటపతే వందనమ్ములు గైకొమ్ము వరద ప్రణతపాల! నాపల్కు లనుకంప నాలకింపుము. అంబుజాక్ష దయామతే, యమరవినుత అనుచునింక నిట్టు

లనియెను. దేవా! యీవిప్రుఁడు నామిత్రుఁడు. ఘోరములగు పాపము లొనరించినవాడు. నాయందున నక్కటికపూని వీనియా యఘములెల్ల సహించి యీతీర్థ ప్రభావమున వీని నీపాఱుని బవిత్రు నొనరింపుడు, సర్వపాప విముక్తుంజేయుఁడు. ఇదియ నా ప్రార్థనయనుచుఁ బ్రార్థింప భగవంతుండిట్టులనియెను. ఓమహామునీ! వసిష్ఠా! నీయాశ్రితుఁడని యెఱింగి యీతనియందు నీవెంతయు దయామతివైతివి కనికరముంజూపితివి. దీనిచేనాకెంతయు ముదమాయెను. ఆశ్రితులందున వాత్సల్యముం బూను నాతఁడిందున నందున నెందున నుత్తమోత్తముఁడు. అట్టివారియందున నాకెంతయుంబ్రీతి. అయ్యదియ నీమహద్గుణము. ఈతండును నీయందెంతయు విశ్వాసముంచి మిక్కిలి భక్తింగలిగియున్నవాఁడు. పెద్దలయందున భక్తిశ్రద్ధలుంచుచు, నాదరసన్మానములు పొనర్చు నాతఁడెంతయు శ్రేష్ఠమానవుఁడు. అట్టివాని హృదయమున నేను అక్ష్మీయుతుండనై వసింతును. ఇకనీతఁడో లోకమున గడునింద్యబ్రాహ్మణుఁడై యనేకమ్ములు పాపమ్ములు చేసినవాఁడు. వీనియందున సద్గుణ మొక్కటేనియుఁ లేదు. ఈతండు సర్వాబద్ధుండన సార్థకనామధేయుఁడై యున్నవాఁడు. అయినను గతమునకు వెతనంది నీ పాయమున నీతఁడీ దివ్యతీర్థమునకే తెంచి భక్తియుక్తుఁడై యీమానమాసమునఁ బూర్ణమా యోగమున నిందుమునుకలిడినాడు. దాననీతనిపాపము సర్వ నాశనమాయెను. ఓమునివరా! నీదగుసత్సహ వాసమున నీతని దుర్గుణములన్నియుం దొలఁగిపోయినవి సద్గుణములు బాగుగఁ బట్టి యున్నవి. కావున నింతటినుండియు నీతఁడు సర్వసిద్ధుడను పేరును బొందిప్రసిద్ధుఁడగును. నేవీనియెడందను నిలిచి సత్కార్యములందునఁ బ్రవర్తిల్లంజేతును. వీనినే ధనికునిగ, ధార్మికునిగ నొనర్చి సుఖిగఁ బొనర్తును. ఓ వసిష్ఠ! ఈ నాపలుకులాలింపుము. . స్త్రీయగుగాత! పురుషుండగుగాత, బ్రాహ్మణుఁడో, క్షత్రియుఁడో, వైశ్యుఁడో, శూద్రుడోయగుఁగాక, మరేయితరుండగుఁ గాక, యెవ్వరేని పవిత్రమానసమున నన్నుద్దేసించి తపంబొనరించు వారు, పవిత్రవర్తనులగు వారు పాపములను బాసి యిచ్చితఫలములను బొందఁగలరు. ఇందావంతయు సందియములేదు. పాపచింతను విడనాడినవాడె పావనుడు, నాభక్తుఁడు. తొల్లితుంబురుండీ దివ్యతీర్థమునం దవం బొనరించి ననుంబరితృప్తునింజేసియీదివ్యతీర్థము తనపేరునఁ బ్రఖ్యాతి నందవలయునని కోరివరమును బొందెను. కావున నోవసిష్టమునీ! ఈ దివ్యతీర్థము తుంబురుతీర్థమనుపేరుననుఁ బిలువంబడుచుండును.

ప్రతినంవత్సరమునను మీనమానమున పూర్ణిమతిథిని పుణ్యదినమున నీతుంబురు తీర్థమునఁ బావనమతిస్నానమొనరించువారు ముల్లోకములందు నమధన్యతములు కన్నియయైనచో సర్వగుణోత్తరుఁడగు భర్తనుబొంది సుఖించును; పుణ్యవతియు చిరసౌభాగ్యమును, కులోద్ధారకు సుపుత్రుని పడసిసౌభాగ్య, సంతతి భాగ్యముల వర్ధిల్లును, వృద్ధ స్త్రీపాపమ్ములుపాసి, పుత్రపౌత్రాదులలో, ధనవతియు

బంధువతియు నై భర్తజీవించియుండఁ జిరకాలము సౌభాగ్యవతిగ జీవించి ముదమందును. ఇందున స్నానమాడిన గొడ్రాలును సత్సంతానవతికాఁగలదు. ధనమునాసించువారు ధనవంతులగుదురు. వుత్రులంగోరువారు వుత్రులఁ, బౌత్రులంగోరువారు పౌత్రులఁబడయుదురు. సద్గౌరవముం బడయఁగోరువారు జగతిని మంచిసన్మానమును, విద్యలంగోరువారమితమగు విద్యనుబొంది సుఖమునఁ జీవింతురు. సజ్జనులు లౌకిక వైదికకార్యములఁ గడుసమర్థులగుదురు. ఇందునస్నాన మొనరించి, పాపంబులెల్లఁ దొలఁగ ధనధాన్యాభివృద్ధి వుత్రపౌత్రాభివృద్ధికలుగ సౌఖ్యసంవర్ధనముగ, బంధువులమధ్య పెంపొంది చిరజీవులగుచు మానవులు విష్ణుసాయుజ్యమంది తరింపఁగలరు.

భక్తియుక్తులగు మానవులకు, వైష్ణవులకు, బ్రాహ్మణులకు భక్తియుక్తి నాదరమున భోజనంబులిడు వారింగాంచిన నాకును లక్ష్మీదేవతకును నత్యంతానందంబుఁ కలియుగమున నీశైలము, నీతీర్థము నత్యంతము ప్రసిద్ధమై యుండును. ఇందున స్నానములు దానములు నొనరించు నెల్లవారల పాపములనెల్ల నిది నాశమొనరించును. ఈయెడలోకుల తాపములు, దాహములు, తొలగింప చలువపందిళ్లు, చలివేంద్రములు నిర్మింప నొనరించువారిని మదంశ సంభూతులనియె తాపసులు, ఋషిమునివరులు, తలంచి యాదరింతురు. అదియెంతయు నిజమె, సందియములేదు. ఇందొనరించు దానంబులెల్లఁ కోటిగుణితములై ఫలించును. కావున నెల్లమానవులిట నాశక్తిని దానధర్మము లొనరింపుడు. వుణ్యదినంబుననే నిటఁ బ్రత్యక్షంబుగనుందును. ఇందున స్నానదానాదులొనరించు వారలకు వారియభీష్టఫలంబు లొసంగుదును.

అట తీర్థంబునకు నేతెంచిన యెల్లవారల పిలిచి సంబోధించి సావధానులై యాలకింపుఁడని శ్రీవేంకటేశ భగవానుఁడు సార్థకవచనంబు లిట్లుపలికెను. మీయందఱి పాపములు సర్వనాశమైనవి. మీయందఱికిని మీమీ మనంబులంగల వాంఛితముల నొసంగితిని. మీరవి పొందఁగలరు. మీయెల్లరకు, జీవితాంతమున ఈ తనువులు తొలంగిన పిదప యోగిజనులకుం గూడ దుర్లభమగు నామహాల్లోకములభ్యము కాగలదు. కలియుగమున భరతవర్షమున మానవుఁడై పుట్టుట దుర్లభము, ఎంతయో వుణ్యమొనర్చినం గాని వేంకటాచలమునకుం బోవఁగల్గుట యంతకంటెను దుర్లభము. అందునను నీవుణ్యదివసమున నీతుంబురుతీర్థమున స్నానంబొనర్పంగన్నవారు, దానంబులు పొనర్పంగన్నవారు నెంతయుం గృతార్థులు. ఇందున నినుమంతయు సందియములేదు. ఇట్లులువచించి గరుడవాహనుఁడు శ్రీవేంకటేశుఁడు రమాసహితుఁడై వేంకటాచలమున విహరింపపాఁగెను. అట తుంబురు తీర్థమున స్నానమొనరించి దేవతలు ఋషులు మానవులు మొదలగు వెల్లరు శ్రీహరికి భగవానునకు నమస్కరించి ఆదేవు ముఖకమల దర్శన భాగ్యమున కానందించి యాతీర్థము నెంతయుఁ బ్రశంసించుచు మోదంబునఁ దమతమ తావులకుంబోయిరి.

నారదశాపముచే తుంబురుడు ఘోణతీర్థముం జేరుట

శౌనకాది మహర్షులు సూతమహర్షింగాంచి యిట్టులనిరి. ఓ రౌమహర్షణీ, సర్వార్థవిజ్ఞాన విచక్షణా! మహామతే! మేమొక్కవిషయముం దెలియమిమ్మడుగుచున్నాము. అద్దిమాకు వివరించి చెప్పుమిారె తగుదురు. పూజ్యుడు తుంబురుడు నావేంకటాచలమున నాపుణ్యతీర్థమున నెట్టియుద్దేశముతో నెందులకై తపమొనరించెను? దాననాతండేమి ఫలమును బొందెను? ఆతండెందులకై ఘోణతీర్థమును దనపేరునఁ బ్రసిద్ధమొనరింప వలెనని దేవుం బ్రార్థించెను.?

ఇట్టులు తన్నడిగిన వారలకు సూతుండు శ్రీవేంకటేశునకు భక్తిని వందనమొనరించి యిట్టులనియెను. ఓ బ్రాహ్మణవరులారా, మునివతంసులారా! సర్వపాపముల సమయింపం జేయు పుణ్యగాధను నేను మీకుం జెప్పుచున్నాడను. సావధానచిత్తులై యానందమున నాలింపుడు.

నిర్మల నిశ్చలమనంబుల భగవంతుని శ్రీహరిని నెమ్మనంబులం దలంచుచుఁ దన్మయత వీణలవాయించుచు నొకప్పుడు నారదతుంబురు లాకాశమార్గంబునం బోవుచుండిరి. అట్టులాకాశమార్గంబునంబోవుచు దేవర్షినారదుఁడు రత్నమణిఖుటితమగు, సుందర సురమ్యమగు వీణంబట్టియున్న తుంబురుంగాంచి నెమ్మనంబున నెంతయు నబ్బురమంది యిట్టులడిగెను. ఓయీ! తుంబురా! నీయీవీణ నావీణకంటెనెంతయు నమితముగ శోభిల్లుచున్నది. ఏమికారణమున నిదియిట్టివింత శోభనందినది? ఇంతకుమున్నిది యింతగ శోభనందినదికాదే. అద్దినాకు నిజముగ వివరించి చెప్పవే. అనయాతనికి, దుంబురుండిట్టులనియెను. ఓనారదమునివరా! దేవర్షివర్యా! ఒకప్పుడు నేను ప్రాచీనబర్హిరాజవరుని వద్దకుం బోయి యాతనినెంతయు స్తుతించిపలికితిని. ఆరాజవరుండెంతయు ప్రసన్నుండై యీవిధముగ నీవీణను సంబద్ధముగ నొనరింపంజేసి నాకొనంగెను. అన్నయాపలుకు లాలకించినంతనె నారదుండెంతయుఁ గోపమంది మండిపడుచు నిట్లుపలికెను. ఓరీ అసాదూ! సజ్జననింద్యతా! నీవుమానవు సంస్తుతించి పాడితివే! కావుననీచుడా యికనీకు నాతోనుండ, చరింపనేమియు యోగ్యతలేదు. ఆట్టియర్హత నీయందు నాకేమియుఁ గనరాదు. ఎల్లలోకములకుం బ్రభువును గేశవును గాక నేనెందు నెప్పుడు నేమానవుని స్తుతింపంబోను. ఎల్లవిధముల నాశ్రీహరియె మనకత్యంత ప్రియతముఁడు. సంస్తవనీయుడు. మానవుని సంస్తుతించు నీకు నెన్నటికిని నాతో మైత్రిచేకూరదు. ఓరీనీచా! తలక్రిందుగఁ గ్రిందికింబడిపొమ్ము. ఇట్టులిక నీచేనేమియు నాకాశయానంబు సాధ్యమగునదికాదు. ఇట్టులానారదుండు పలికినంత నాతుంబురుండట్లె తలక్రిందుగఁ గ్రిందికిం బడుచుఁబడుచు శ్రీవేంకటాచల మధ్యమున నిర్మానుష్యమగు

సింహశార్దూలాది జంతుసంకులము, భీరుజనభయదాయిని యగు నొకభయంకర స్థానమునఁ బడిపోయెను. అట్టులతడటఁ బడియు నమ్రుఁడై యానందదాతను భగవాను శ్రీహరిని ధ్యానించుచు నేమియు వ్యధంబొందక, పరితాపముం దోపనీయక మెల్లఁగఁబోయి ఘోణతీర్థమును జేరెను. అచట నతఁడా ఘోణతీర్థముంగాంచి దెసలవలోకించి భగవంతునందు శ్రీహరియందు మనంబుజేర్చి ధీరమతియై యిట్టులు చింతించెను.

ఈ వేంకటాచలమునందు భగవంతుఁడు శ్రీహరి శ్రీవేంకటేశుఁడు కాకమఱొండు సమర్థుండుండజాలడు, ఉండబోడు, లేడు. కావుననన్నెల్ల విధముల నాభగవంతుఁడు వేంకటాధినాథుడె రక్షింపఁగలడు. నాకెల్ల విధముల శ్రీవేంకటనాథుండె గతి మఱొండులేఁడు. ఇట్టులు తలంచి యాతండు శంఖచక్రగదాధారిని శ్రీశుని శ్రీహరిని ధ్యానింపసాగెను. ఆతీర్థమున భక్తిపూర్వకముగ స్నానమొనరించి పూర్వాభిముఖముగఁ గూరుచుండి ప్రాణాయామశతం బొనరించి తుంబురుమహర్షి దేవుని ధ్యానంబున మునిగియుండెను.

పీతాంబరు, పీనభుజచతుష్కభుజాంతరాళస్థిత లక్ష్మీయుక్తు, ప్రసన్నవక్త్రు, పరమపురుషు, దయాప్రపూర్ణనేత్రు, కరుణాసముద్రు, శేషగరుడ విష్వక్సేనాది భక్తవరులచే ఋషివరులచే సంసేవితుఁడగువాని, దేవాధిదేవు, దైత్యాంతకు, చక్రహస్తు, సేవాపరులకు సులభ్యుండగు వాని శ్రీవేంకటశైలనాథుని హృదంబుజమున మనోహర మూర్తిగనుంచికొని బాగుగ ధ్యానించుచు సార్థంబగు గోవిందయను త్రయక్షర మంత్రమును జపించుచు వాయురహిత స్థానమందలి దీపమట్టులు చలనము లేక సుస్థిరముగ నుండెను.

తుంబురు తపంబునకు మెచ్చిభగవంతుని ప్రత్యక్షము

ఇట్టులు తుంబురుఁ డొక్కసంవత్సరము నియమమూర్తియై తపమాచరించి నంతనట ఫాల్గునమాసమునఁ పౌర్ణమితిథియందునఁ బీతాంబరధారియు దివ్యసుగంధ మాల్యాలంకృతుండును, వివిధానేక రత్నమణిభూషణ భూషితుండునునై పున్నమినాటి నిండుచందురునట్టు శోభిలుచున్న ముఖముతో రాజీవసమనయనములతో సర్వలోకమాత లచ్చిని కలుముల జవరాలిని పెన్నురమునం ధరించినవాఁడై శ్రీవేంకటగిరినాథుఁడు దివ్యమంగళవాద్యముల గిరికందరము లెల్లఁ బ్రతిధ్వనించుచుండ నాతనియెదుటఁ బ్రత్యక్షమైతోచెను. తోచి, యాతనింగాంచి ప్రేమవాక్కుల నిట్టులనియెను. వత్సాతుంబురా! ఇట నన్నుంజూడుము. నీకేమికావలయును? ఇట్టులనుచున్న యాదేవుని తుంబురు మహర్షి తన్మయతఁ గన్నులు మూతలువడుచుండ సాష్టాంగ నమస్కారము లొనర్చిలేచి నిలిచి కోర్కిని తన్మయతను దేవదేవుని దర్శించెను.

అద్దేవు నలుకెలకులఁ బరివేష్టించి సేవించుచున్న వారిని నవ్యయుననంతుని, గిరివరసదృశుగరుడుని, మహాప్రభావు విష్వక్సేనుని, దేవుపాదములందె చూపులిడిన ఋషిముఖ్యునగస్త్యుని, అంజలిబద్దులై కనుచున్న ద్వైపాయనాది ఋషితల్లజాలను, సనకాదియోగిజనులను, వైఖానసముని ముఖ్యులను, శుకుని, దేవగంధర్వ సిద్ధులను, విశ్వావసుఁడాదియక్షులను గింపురుముల, గిన్నరుల, సర్పనాయకులను గాంచెను. మఱియు హేదేవ, జగన్నాథ! జయము జయము. హేసావధానమానసా, భక్తజనావనా జయము జయము. ఇట్టులు మేఘగంభీరధ్వనులఁబలుకుచున్న యాబ్రహ్మభువనమున నుండి యేనేతెంచియున్న వేత్రధారులను రక్షకగణములను, గన్నులనిండుగ, గనువిందుగఁ దుంబురుడు గాంచెను. అంతలో నందున్నవారలనెల్ల సంబోధించి దేవదేవుండు వేంకటేశుం డిట్టులనియెను. సర్వపాపమ్ముల నాశమొనరించు నెల్లశుభములు సమకూర్చు నీపావనతీర్థమున నిందున్న మీరెల్లరు శీఘ్రముగ స్నానమ్ములొనరింపుడు. ఇట్టులన్న దేవునాలించిన వారెల్లరు నప్పుడె భక్తిసంభరితులఁలై సంకల్పయుక్తులై గోవింద, గోవిందయను త్ర్యక్షరిం బలుకుచు స్నానములొనరించి యొడ్డులెక్కిరి. శుద్ధహృదయుండు తుంబురుండును వారలతోఁ బాటుగ స్నానమొనరించి భగవంతుని సన్నిధికివచ్చెను. అచ్చటనున్న వారెల్లరు నెవరికి వారు వేరువేరుగ భగవంతుసంస్తుతు లొనరించిరి. ఓ దేవదేవా! సర్వజనహృదయవాసీ! సర్వలోకరక్షకా! శ్రీహరీ! మీకు జయమగుంగాత. భక్తజనపాలకా! ఆర్తజనరక్షకా! రణాగత జనుల దుఃఖములను దూరంబొనర్చునో ప్రభూ! లక్ష్మీమనోనాయకా! యనంతా! సాధుల, విజ్ఞానుల, బ్రాహ్మణుల, నెల్లజనుల రక్షించునో దేవా! మీకు జయము జయము. ఓ కృపాళూ! దయాసింధూ! లోకమునెల్లఁ బావనమొనర్పం బాలింపన్ వచ్చినదేవా! మీకుం జయముజయము. అనుచుండనప్పుడ దేవుగామితార్థప్రదు, సర్వేశు, శ్రీవేంకటేశుంగని తుంబురుండు.

వందనము వేంకటాద్రీశ వందనమ్ము
ప్రణతులేవేళ మాధవా! ప్రణతపాల
కైమొగిడ్చెదఁ గైకొమ్ము కమలనేత్ర
సర్వపాపహరా నతుల నాదయ హృదయ.

ఓదేవదేవా! రమాధవా! యుమాధవనుతా! నాయందు నక్కటికపూనుము.

నాకీదివ్యతీర్థముయొక్క మాహాత్మ్యమాలింపఁ గోరికయగుచున్నది. వందనము, నీకు, జయమౌతవాసుదేవ అనుచున్న వాని వాలించిన భగవానుడు శ్రీశుఁడు కుంభసంభవు నగస్త్యుంగాంచి ఓ మహామతీ! నేడీయెల్లరకును శ్రీవేంకటాచలవైభవమును నీతీర్థ మాహాత్మ్యమును గొంతకొంత యెటింగింపుము. అన్నదేవు నాలించిన యగస్త్యుండు వారలనెల్లరంగాంచి యిట్టులు పలికెను.

పూజ్యవరులారా! అలింపుడు. ఈ వేంకటాచలము పవిత్ర పుణ్యక్షేత్రంబులం దెల్లఁ బరమపవిత్రము, పుణ్యప్రదము. ఎల్ల పవిత్రతీర్థమ్ములు నిటకువచ్చియుండును. మనసులు మారిన పవిత్రహృదయులగు భక్తజనముల యపరాధములెల్ల నోర్చి దయామయుఁడు శ్రీవేంకటేశదేవుఁడు వారల రక్షించుచుండును. కావుననే యిదియెల్లరి సేవలనంద నెంతయుం దగియున్నది. ఇందునీదివ్యనగమ్మునఁ బావనక్షేత్రమ్మున నీతీర్థమున స్నానమొనర్చిన వారిపాపములెల్ల నిర్విశేషముగ హరించును, వారికిం గళ్యాణ సంసిద్ధియగును. ఇందునేమియు వేరుఁగఁదలంప వలసినదిలేదు. ఇట బంగారము వెండియన్నము తాంబూలము సుగంధములు సీతలజలములు నాదిగ దానములొనరించు మానవులు పవిత్రులై యెల్లకోర్కులుం బడయుదురు. పవిత్రమతులారా! దేవుంగొలువుడు. తరింపుడు.

ఇంతయును విన్నతుంబురుఁడు భగవానుంగమంగొని భక్తిని నమస్కరించి, ఓ దేవదేవా! పరమపురుషా! పవిత్రపాదా! భగవంతాదయఁగనుము. నాయెడంద యెల్లపుడు నీయందె లగ్నమై నిన్నె నుతించుండునట్లుగ నన్ను అనుగ్రహింపుము. మఱియు ఈతీర్థము నాపేరుననే ప్రసిద్ధమై వెలయునట్టు లనుగ్రహింపుము. అన్నవిన్న దేవుఁడును చిఱునవ్వు లొలయ నట్టులెయగుంగావుత మని తుంబురుంగాంచి మఱియు నిట్టులనియెను. ఓతుంబురా! నీవుపావనుండవైతివి. పవిత్రుండవగు నీవు నారదుతోడం గూడియుండి మత్కీర్తన లొనరించుచుండుము పొమ్ము. మరియు నెల్లరిదివినుడు. పాల్గునమాసమ్మున పున్నమిదినమున నిందు నీతీర్థమ్మున స్నానమ్ము లొనరించువారికి, దానాదులొసంగువారికి నేనీలోకమ్మునఁబరలోకమ్మున నెల్లయభీష్టములు నొసంగుదును. అనుచు దేవుడు మఱికానరాలేదు. ఇట్టులన్న భగవంతునాలించిన తుంబురుడాదిగ నెల్లవారును నెంతయుఁ బ్రసన్నచిత్తులై దేవునకు భక్తినమస్కరించుచు నెడందలం దలంచుచుఁ దమతమ తావులకుం బోయి సుఖంబుండిరి.

లక్ష్మీమనోనాధునకు మంగళము, సర్వమంగళనిధికి, మంగళకరునకు మంగళము. ఆర్థిజనమంగళకరునకు, వేంకటగిరివాసునకు మంగళము. శ్రీనివాసునకు మంగళము:

శ్రీశునకు మంగళము వేంకటేశునకును
నిధికి కళ్యాణనిధికిని నిత్యజయము
ఆర్దిజనకల్పకమునకనంతునకును
ప్రేమమూర్తికి నంజలుల్ ల్రియతమునకు.

దేవశర్మకథ :

శౌనకాది మహర్షులు సూతమహర్షిం గాంచి యిట్టులనిరి. శ్రీనివాసదేవు ననుగ్రహమున, సర్వదామంగళైశ్వర్యము లొసంగు శ్రీవేంకటేశ మాహాత్మ్యమును మిారెంతయు ననుకంపమాకుం జెప్పివినిచితిరి. ఆదేవుని దివ్యగాథలింకను వినమాకుఁ గతూహలముగనెయున్నది. లక్ష్మీపతి శ్రీనివాసుఁడెవ్విధమునఁ బ్రసన్నుండై సర్వదా సర్వవిధముల మాకువాంఛితఫలంబు లొసంగుచునుండంగలడు, దయామతిన్మాకుం దర్శనసుఖంబులొసంగి తనియింపం గలండు? ఓదయామతీ! శ్రీ వేంకటేశదేవుని ప్రేమకథ యమృతాధిక మధురమగు దానివిధము మాకు వినిపింపవే. సర్వతత్వజ్ఞా! భగవన్ రౌమహర్షణీ! మేమెంతయు మీయనుగ్రహమునకుం బాత్రులము. అన్నవారలంగని సూతుండిట్లనియె.

ఓమునివరులారా! సావధానమతులై యాలింపుడు. మీరడిగిన యర్థంబును, దివ్యమంగళగాథను మీకున్వినుతును. ఈ బ్రహ్మాండమందెచ్చటను శ్రీవేంకటచలమునకు నీడగు పుణ్యక్షేత్రము పావనస్థానంబు మఱొండులేదు. శ్రీనివాసునకు, వేంకటేశునకు సముఁడగు దేవుండులేడు, కలుగఁబోడు. దేవుఁడొక్కండె శ్రీహరికేశవుండు. అద్దేవుని యద్భుతమ్ములు చరిత్ర లెవ్వండు వర్ణించిచెప్పంగలండు? అయినను, తరింపంజేయుఁ బాపంబులెల్ల హరింపంజేయు, పున్నెమును బెంపొందించు, చిత్రాతిచిత్రమగు, దేవర్షాదులచే నాదరింపంబడు, సంకీర్తితంబగు, లోకోత్తరము, సర్వాశ్చర్యమయము, సర్వసిద్ధిదమగు దేవుని దివ్యగాథ నాకుంజేతనైనంతగ మీకు వివరించిచెప్పెదను. శేషాచలమున గలిగిన యట్టి యామాహాత్మ్యమింతయు మఱొండు క్షేత్రమునం గానరాదు. అందున్నదేవు శ్రీనివాసుని మహిమయు ననుపమము, మంగళమయము. మనోహరము, సుశ్రావ్యమునగు నిహమున, పరమున సర్వాభీష్టదాయకమగు, విశేషజ్ఞానప్రదము, మహదైశ్వర్యకారణమునగును. శ్రీవేంకటేశుని యమృతగాథ వేదములందునఁ బురాణములందున, నితిహాసములందున, భారతాదులనెంతయు నింపుగ వర్ణితమై యున్నది. అద్దిభక్తివైరాగ్యాది సత్వగుణముల నొసంగును; ఇంద్రియముల వశమొనరించి కొనం దోడుపడును. ఆపవిత్రక్షేత్రమున, నపవిత్ర దోషమునకుం దావులేదు కావున శ్రీవేంకటేశదేవుని పవిత్రోత్తమ నైవేద్యమును, ప్రసాదమును గ్రహింపందగును. దానవారలకు, వారిపరివారములకు నెంతయు క్షేమమగును. దానింగ్రహింపకుండుట యెంతయు నమంగళము.

అద్దేవవరేణ్యుండు, సృష్టిస్థితి సంహారకారకుండు సత్వరజస్తమసాది గుణములనొందియు నంటనివాడు, అనుపముడాద్యంత రహితుఁడు, ననిర్వాచ్యుఁడు, సజ్జనులకేకమాత్రాశయుఁడు, దేవవరేణ్యుఁడు. లక్ష్మీసమేతు నావేంకటేశ దేవునిత్యము. హిరణ్యగర్భాహిభూషణులు, శేషగరుడేంద్రాదులు మౌనివరులు భక్తితత్పరులై పూజింతురు. చరాచరగురుఁడు, సర్వసాక్షి, మహేశ్వరుఁడు, దేవాదిదేవుఁడు శ్రీహరి యెల్లరికి జపించి తపించుటకు స్మరించుటకు యోగ్యుఁడు. అద్దేవునందె మనసులగ్నమొనరించి వానియందె ప్రాణంబులర్పించి, భక్తితత్పరులై తన్నామస్మరణం బొనరింపుఁడు. అనేకానేకగోదానములు, అశ్వమేధాదియజ్ఞములు, అసంఖ్యములు కన్యాదానములు, పెక్కులు మేరుతుల్య సువర్ణదానములు మఱియు మఱియుం బెక్కు లితరములు పవిత్రదానంబులన్నియుం గలిసియు నాదేవు నామస్మరణ పుణ్యమునకుం దుల్యములు కాఁజాలవు. మీరడిగిన దానికిందగునది, వినినంతన భగవంతుని పాదపద్మముల నవిరళనిశ్చల నిర్మలభక్తియొదవి యుప్పొంగునట్టి దివ్యయితిహాసంబొండు. మీకిప్పుడు వినుతును మనసుంచి యాలింపుడు.

వాయువునకుం బ్రియశిష్యుండు జితేంద్రియుండు విష్ణుదేవున కనన్యభక్తుండు దేవశర్మయనునాతండొకరుండుండెను. ఆతఁడెల్లపుడు శ్రీనివాసదేవునె చింతించుచు గడునిష్ఠను దపోనిరతుఁడై యుండెను. ఆతఁడు విషయములందున విరాగియై, మమతాహంకార శూన్యుఁడును, షట్చక్రవిజయియు, శాంతచిత్తుఁడునై యుండెను. దారిద్ర్యముచేఁ కడుంగడు పీడితుఁడయ్యుఁ గామక్రోధాదుల వేగమునణంచి, కుటుంబమున మనసును జిక్కువడనీక విరాగియై దైవచింతనమున ధన్యుండైన యాతని యర్థాంగి నిత్యదారిద్ర్య ప్రపీడిత వానిగాంచి యిట్లనియెను.

పతిదేవా! ప్రాణనాథా! కరుణామయా! స్వామీ! యనుగ్రహింపుడు. తమయీబిడ్డలు చిఱుతపాపలాకలి మంటలఁ గడుంగడు పీడితులై వెతనందుచున్నవారు. ఈయడవులం దిరిగి కందమూలములం గొనితెచ్చి వీరిక్షుద్బాధనణంప నేనేమియు సమర్థురాలను కాకున్నాను. ఈచిన్నిబిడ్డల పాలనపోషణ నొనరింప నాకువేరురక్షకులేరునగానరాకున్నవారు. ఓదేవ! కరుణామయా! నాయందున, నీ పసికందులందున నింత కనికరముం జూపుడు. నాయీప్రార్థన మాలింపుము.మనకులస్వామి, యిష్టదైవము, జగద్రక్షణ దీక్షితుఁడు, శరణాగత సంత్రాణుఁడు, శ్రీనివాసదేవుఁడు, సజ్జనులకుం గతి, భక్తవత్సలు డెందఱెందఱో భక్తులం గాపాడిపాలించినవాఁడు. ఆ లక్ష్మీమనోనాయకు పాదపద్ముల శరణమంది ప్రార్థింపుడు. దాననాదేవుండెంతయుం బ్రసన్నుండగును, మనయెల్లరి జీవితయాత్రయు సుగమమగును. ఓ దయానిధీ! ప్రసన్నులగుడు, కనికరముం జూపుడు. కరుణాసింధూ! కనికరింపుడు, కరుణింపుడు. ఇట్టులత్యంత దీనురాలగు నిజపతీమణిచే నిల్లాలిచే రాత్రింబవళ్లు సతముఁ బ్రార్థితుండయ్యు నాతఁడు తనతపమునందెక్కడ విమ్ముము

బాధవాటిల్లునోయను వెఱపున నావిషయమేమియు మనమునఁ బట్టింపకుండెను. పతిసేవాపరాయణురాలగు నాపతివ్రతయందునను, దీనులగు నాబిడ్డలందునను గడుంగడు జాలిగొని ప్రసన్నమతి నాతని గురుఁడు దయామతి వాయుదేవుఁడు వారిభాగ్య వశమున నయ్యెడకు నరుగుదెంచెను. తనతపోవసానమున వచ్చిన గురువరుంగాంచి దేవశర్మయానందమున లేచి సాష్టాంగనమస్కారము లొనరించి లేచి గురునెదుటఁజేతులు జోడించి నిలిచియుండెను. అప్పుడు గురుఁడు వాయువుశిష్యవరుంగని మధురవాక్కుల నిట్లనియెను. ఓయీ దేవశర్మా! శ్రీమద్వేంకటేశ దేవుందర్శింప యాత్రకుఁ దొందరగ బయలువెడలుము ఆలసింపకుము. ఆదేవుకరుణను మీయభిలాష లెల్ల నిహపరములఁ బరిపూర్ణముగ సిద్ధించును. వేరొక్కతెఱంగునం గాఁబోదు. ఇందిరానాథుఁడు దయాసముద్రుఁడు. బ్రహ్మాదిదేవులకును వరంబులొసంగంగల యాదేవుయాత్రోత్సవమున నేమియు శంకలిడకుము. భక్తియుక్తి, తత్పరమతివై, వేగముగ బయల్వెడలుము. ఇట్టులు గురుదేవుడు వాయువుచేఁ బ్రేరితుఁడై మాటిమాటికిం జెప్పఁబడిన యాతడు గురుదేవుని పలుకుల నత్యంతము భక్తిశ్రద్ధల నాశక్తిగలయాతఁడు విష్ణుదేవు యాత్రయందమితమగు నాదరాసక్తులు గలవాఁడాయెను. గురుబోధను దలందాల్చి యాతఁడు "గురూపదేశ మెంతయు బలవంతము, గురునానతినేమియు నుల్లంఘింపరాదు అనుచుఁ బరిపరి విధముల మనమున నూహించుచుఁ బయనమై శేషాచలమునకుం బోయి చేరెను. శ్రీవేంకటేశదేవుని దర్శనమునం దెంతయు నాదరముకలిగియున్న యాతఁడట నానందనిలయమున నానందజ్ఞానము లొసంగు నానందమయనామకు శ్రీహరిని శ్రీమహావిష్ణువును నానందపూర్వకముగ దర్శించెను. పెక్కువిధముల నిచ్చావిహారములు సలుపుచు లీలావినోదములు, విలాసములు నొనర్చుచు దర్శించిన మాత్రన భక్తజనుల యందునఁ బ్రసన్నుండగు నాదేవుమందమందస్మితాననుఁ శ్రీవేంకటేశుం గాంచి ప్రణామమొనరించి యిట్లునంస్తుతులొనరింపసాగెను.

ఓదయానిధి! వేంకటేశ! వందనంబులివె. ప్రేమమూర్తీ శ్రీనివాసా ప్రణతు లందుమయా. ఇవి నమస్కృతులబ్జనాభా! యబ్జనేత్ర పరాత్పరా!! పాలితామరపద్మ జేశేంద్రవందిత పద్మామనోహరాప్రణతులు, వందనాల్పద్మచరణ. సర్వాంతర్యామి, సర్వహృత్పద్మ సంస్థితా! పద్మమాలీ, పద్మహస్తా! పద్మాభయదాతా! వందనశతమ్ము నతులు, నమస్కృతుల్వినతులు, సుందరత్వత్పద పద్మయుగళమునకు దేవదేవ! త్రివిక్రమా! నీపదపద్మ మాహాత్మ్యమతులమనంతము. త్వత్పదకనిష్ఠాంగులినఖాగ్ర మాహాత్మ్యమేనియు వర్ణనకందదు; అనిర్వచనీయము. లక్ష్మీకలుముల జవరాలా యనంతగుణములు గాంచుచు సంస్తుతులొనరింపం గోరికపడి క్షణము లోననె హర్షానంద గంభీర మహాసముద్రమ్మున మున్గితన్మయమై పోవుచున్నది. పుత్రప్రేమను నీచేఁ బ్రబోధితుడైన ప్రష్టప్రజావతి త్వద్ఋణములనెన్నంబూని యత్యంతానందము

నొందుచున్నాడు. కాని యింతదనుక నాతడొనర్చు నావర్ణన మసంపూర్ణమే. ఇంతయుఁ గాలేదన్నఁ బూర్తియెన్నడో? ఎల్లవేదార్థములనెఱింగిన యనంతుఁడు వేయిముఖములవాఁడు శేషుఁడుగూడ దేవునఖాగ్ర మాహాత్మ్యమును మహద్గుణములను, వైభవమును, నేనింతయుఁ గాంచి గ్రహించివచింపఁజాలకున్నానే యనితలచుచున్నాడు.

అనంతములగు వేదములు తమలోఁ దామెంతయు విచారించియునిట్లు చెప్పుచున్నవి. శ్రీశుభగవంతు, విష్ణుదేవుననుమతి, నద్దేవునధికారమునకు లోనైబ్రహ్మాదులు వారివారి యాయాపదవుల నధికారముల నియుక్తులై యున్నవారు. క్రమమున సత్యాదిలోకములఁ దమతమ యధికారముల నిమగ్నులై యుండి యాదేవతలెల్లరు తమతమ యభీష్టముల నుపభోగించుచు నత్యంతాదరమున శేషాచల నివాసిని శ్రీశు భగవాను భజించుచు నున్నవారు. అనంత వేదములము మేము శేషాచలాధీశు లక్ష్మీమనోహరు శ్రీహరియొక్క గుణానుభావమును స్తుతించుటకే నియోగింపఁబడితిమి. పరమాత్మ గుణములాయనంతములు. ఎల్లవేదములము మేమెంతయుం గలసియు నాదేవు చరణాంగుళినఖాగ్రవర్ణనముననుఁ మాహాత్మ్యమును, గుణగణములను వర్ణించుటలో నించుక సమర్థులమైతిమేమో? కావుననే వేదములము మేమనంతములమని కొనియాడఁ బడుచుంటిమి. అనంతములుగ నొనరింపఁబడితిమి. ఇవి వేదవాక్కులు. ఇట్లుగ నావేదములు దేవుమాహాత్మ్యమును సమగ్రముగ నెఱుంగకుండియు, నాగుణముల; నేకాంశమునె గ్రహించి స్తుతియింపందొడఁగినవి. ఆయేక గుణాంశస్తుతియే పెరిగి పెరిగి యనంతముకాగానది గాంచియవి తమలో దామిట్టులనుకొనినవి. మనమేకగుణమునె గ్రహింతము, స్తుతింతము, మిగిలిన వానిజోలి మనకేల? వానివీడుదము. ఇట్టులు నిశ్చయించుకొని యవి వానిమహాదేవ గుణముంగొని గుణానువాదమొనర్ప నదియు ననంతమాయెను. ఇట్టులొక్కొక్క గుణానువాదమొనరించుచునే వేదమనంతములాయెను. సూర్యుని కిరణములట్టుల దేవుగుణములనంతములు, తేజోవంతములు, నెల్లదిక్కుల నగణనీయములై ననంతములునై యున్నంగని యావేదము లిట్టులూహించినవి. ఇవ్వియనంతము, లనంతశుభప్రదములు. మనకంటె నెంతెంతయో మించి పెఱిగియున్న యీగుణగణములఁ గాంచను, వినను కీర్తింపను, గ్రహింపగూడ మనమసమర్థులము. ఇంకవీని, నీదేవుగుణముల వర్ణనమొనరించుట యననేమి? మనమల్పతత్వజ్ఞులము. మనమీయనంతతత్వము నేమి వర్ణింతుము? అధికముగా నాత్మప్రశంసకుందొరకొనుట వ్యర్థము. అనియిట్టులను కొనుచునావేదములు తమ తమ మనసుననుపరించి శక్త్యను సారము భగవద్గుణ వర్ణనమొనరింపసాగెను. ఎట్టులెంత యొనరించియు నొకయింతయె యనంతగుణముల యేకదైశిక గుణాంశవర్ణనమె చేయఁబడిన దాయెను. అంతియకాని

బహుదంశముల వర్ణన మనునది పరిపూర్ణ వర్ణనమనునది కలలోని వార్తయ. ఇట్టులనే ఓదేవదేవా! లక్ష్మీ, బ్రహ్మ, శేషుఁడు, వేదవిదులాదిగ నెల్లరనేరును దమగుణముల బూర్తిననుభవముంబొందఁజాలక యెయున్నారు. ఓదేవదేవ తమయనంత గుణముల మాహాత్మ్య మనంతము నత్యద్భుతము. - ఓం తత్సత్

దేవశర్మ దేవదేవునకభిముఖుడై యిట్టులనియెను. ఓయనంతదివ్యమూర్తీ! మీ దివ్యమూర్తి యవ్యక్తము నభివ్యక్తము సౌందర్యవంతము నయ్యు మీచరణకమలముల యద్భుత సౌందర్యమును వర్ణింప సంప్రేరితుండనై నేను నాయీ బుద్ధి ననుసరించియే యభివర్ణించుచున్నాడను. తమహృదయ పద్మమున నెలవుకొనియున్నదయ్యను లోకమాత సౌందర్యమూర్తి లక్ష్మీదేవి మీపదపద్మముల సౌందర్యముంగాంచి సమ్మోహింతురాలై, యాశ్చర్యచకితయై, మఱియు మఱియుంగాంచ నభిలషించి తనయారెండు కండ్లతోఁ గాంచ శక్యమగునది కాదని మూడు రూపంబులం బూనినదాయెను. మీకుంగుడివైపున లక్ష్మీదేవిగను, నెడమవైపున ధరణీ తరుణీమణిగను, పెన్నురమున నీలగను రూపంది చేరిసేవించుచు నిరుమూఁడు కన్నుల నేకాగ్రతమనసుంచి కాంచుచు రేబవళ్లు త్వత్సౌందర్యామృత రసమును గ్రోలుచున్నదయ్యనింత దనుక నామెయా సౌందర్యపిపాసా నివృత్తురాలుకాలేక పోయెను, కాలేకపోవుచున్నది.

ఓదేవాదిదేవా! దివ్యప్రభావా! సుందరా! శ్రీనివాసా! తమనాభికమలమునం గూర్చుండియున్న నలువ తమ చరణాంబుజమ్ముల యందంబునందుననే మనసుంచి తనయెన్మిదినేత్రముల రాత్రిందివములు గాంచుచుఁ దనివి నందఁజాలక, తనయాయెన్మిది నయనములేమియుం జేయఁజాలవని యెంచి, తమకంఠమునఁ గౌస్తుభముగను, నాభిని గమలాసనుఁడుగను, సత్యలోకమునమేరుగిరిగి వైకుంఠాదిముల్లోకముల నెల్లయెడల ననేకానేకముల నంతములు రూపములు దాల్చియున్నవాడై యమృతరసమాధుర్యమును గూడఁగ్రిందుచేయుతమ చరణకమల సౌందర్యమధువును గ్రోలుచున్నాఁడు. రాత్రింబవళ్లు యుగయుగములారస మాధుర్యపానమున సుఖభోగము నందుచున్న యాతమ్మిచూలికి మీయీ సౌందర్యపిపాస తీరలేదు. ఇంతదనుక శాంతుఁడు కాకున్నవాఁడు. ఇట్టిదోదేవా! మీపదకమలముల యందము.

తానెమీకు శయ్యగా, ఛత్రంబుగా, నాసనమ్ముగానై యోదేవ మీసేవలొనరించు వేయికన్దోయులు గల, యేవేళ మీయంతిపురముననే మీసన్నిధినె వసించి సేవలొనరించు శేషుండు తనమనంబున నిట్టులు తలఁబోయుచున్నవాడు. నాసామియొక్క యీసౌందర్యము కడునబ్బురము, కడుమనోహరము, మున్నెన్నడుం గాంచినదికాదు ఇదియత్యంత విలక్షణము. ఆహాహా రూపమిదియెంతయుఁ జూడనొప్పినదై యెల్లలోకముల

మోహమున ముంచుచు నామోహమునను ముగ్ధముగనొనర్చునదిగనున్నది. భగవ దనుగ్రహమున నాకెన్నియో నేత్రములబ్బినవి. నానివాసము కూడ నీభగవంతు చెంగటనే. ఇదియంతయు నాభాగ్యమే. ఇట్టులెంతయునుత్సుకతం గూడియుండి శ్రీనివాసదేవున కెంతయు ప్రియతముడైన శేషుండు రెండువేల నాల్కలవాడు తలంచుచుఁ దన సహస్ర నేత్రయుగంబుల లక్ష్మీపతి యొక్కచరణాబ్జముల యత్యంతాద్భుత సౌందర్యము మటిమటి కాంచుచు నానందసాగరమునమునుకలిడుచు మటియు మనమ్మున నిట్టులు తలపోయసాగెను. నాప్రభువు యొక్క యీచరణాంబుజమ్ముల నంటిపెట్టికొనియే యేనెల్లపుడు వసింతును. విష్ణుదేవుని యడుగుదమ్ములను విడిచి నేను వైకుంఠమున కేనిపోజాలను. నాదేవుని యీచరణ సరోజమ్ములం జూచుచుండ నాకుందొరుకుచున్నట్టి యీమహదానందము వైకుంఠమునను గైవల్యమునను మఱెందున జేపడునదికాదు. దేవుని చరణమూలంబు లెందున్ననందుననే నావాసము. అద్ది పాతాళమేయౌగాక, వైకుంఠమేయగుత. ఇట్టులె నిశ్చయించికొనినవాఁడై నాగేంద్రుఁడు పరముపాద సౌందర్యమోహితుఁడిందిరా రమణుపాదమూలము లెందెందుఁ బ్రవర్తిల్లు నందంద తానుండి యాసౌందర్యామృతమును బానముచేయువాఁడాయెను.

లోకకళ్యాణకరుఁడు మంగళమూర్తి శంకరుఁడు సాంబశివుఁడు తనమనమ్మున నిట్లని తలపోసెను. శ్రీవేంకటేశునను కంపనందిన యాదిశేషుని యదృష్టమె యదృష్టము. ఆదేవుచరణ సౌందర్యముంగాంచి సేవింపఁదనియ నాతనికి నెన్నెన్నియొ నేత్రములు కలవు. అయ్యయ్యో మటినాకోమూఁడే మూఁడు కన్నులు. కావుననే నాకాదేవు సంపూర్ణసౌందర్యముం గాంచి యానందింపగాకున్నది. ఇది నాకెంతయు దుఃఖభాజన మగుచున్నది. ముందు జన్మమున శేషుఁడనై పుట్టనేతపమ్మొనరింతును. మహత్తపం బొనరింతును. అనుచు నెంతయు విరాగియై శివుడు మహేశుఁడు కైలాసమునకుం బోయి తాపసియై వసించుచుండెను.

ఓ వేంకటేశ శ్రీశ సంకట హరహరి వేయికన్నులవాఁ డింద్రుండు మీముఖ కమలమున నుండియె యుద్భవించి మీచరణకమలముల యబ్బురంపుటందమ్మును దన కనుదమ్ములంగాంచుచు నిట్టులు చింతించెను. అజ్జారే! యేమి, దేవుని యీసౌందర్యరసము తొల్లియమృతముం ద్రావినపుడును నాకిట్టి యతులనీయమగు సుఖము సంప్రాప్తము కాలేదు. ఈ సౌందర్యమింకను నమితము. చెంతలనుంటచే బాగుగ నాకుంగానవచ్చుట లేదు. ఇంతకుం గొంతదూరమ్మున నేనుండఁగన్న నింతకన్నను మిక్కుటమగు నానందమును నేబొందఁగల్గుదును. కావున, నేనిప్పుడ స్వర్గమునకుం బోయి నిర్నిమేషనయనుండనై రాత్రిందివములు దేవుందర్శించుచు మండఁగలవాఁడను.

తనివిదీరువరకు నటనుండి దర్శింతును. దేవుననుచు నటనుండి తనస్వర్గధామమునకుం బోయెను. అటకుం బోయి తనవేయి కన్నులతో నోదేవ మీపాద సౌందర్యామృతముం గ్రోలుచునింత దనుక సంతృప్తిని, దనివిని పొందలేనివాఁడాయెను. కావుననే వానియునికి యటస్వర్గమునందే యుండిపోయెను.

ఓ శ్రీనివాసా! లక్ష్మీ మనోహరా! మీపాదపద్మ సౌందర్యమును వర్ణింపదేవులం దెల్లఁ బెద్దలగు వారికిని నిట్టులు కడుకష్టము కాగా నిక నన్యుల విషయమును జెప్ప పనెందులకు? ఓవిష్ణుదేవా! మీపాదరేఖ యొక్కటియె తనమాహాత్మ్యమున లోకమ్ముల నెల్లంబావన మొనరింపంగలదు. ఓదేవనేనిదె మిమ్ము మఱిమఱి ప్రార్థించుచున్నవాఁడను. నాయపరాధములను క్షమింపుడు. ఓ భక్తవత్సలా! మీచరణాంబుజంబుల మాహాత్మ్యము నాలించు భక్తజనుల యజ్ఞానాంధకారమును నాశమొనరించి జ్ఞానకాంతుల వ్యాపింపఁజేసి వారికిందిన్నని తెన్నును జూపనే మీరు మీచరణములఁ జక్రరేఖను ధరించియున్నారు. పాదమాహాత్మ్యము నాదరించి, సమ్మోదమందు వారికి సాంగచతుర్వేదముల నితిహాసముల నుపనిషదాత్మక మంత్రములఁ బురాణముల నెల్లసద్విద్యల నొసంగనెంచి యదితెలుపనె మీరు శంఖరేఖను జరణమ్ముల ధరించియున్నవారు. తమపదపద్మమ్ముమాహాత్మ్యమును సతతము ధ్యానించువారలకు నెప్పు డుపద్రవము లొనరించు దుష్టులను, దైత్యులను రాక్షసులను పిశాచములను కూష్మాండులను బ్రహ్మరాక్షసులనిత్యాదుల నెల్లర మర్థింపఁ దలంచియె యదిసూచించుచు మీరు మీపదపద్మముల గదారేఖను ధరించియున్నారు. మత్పాదమాహాత్మ్యము నెంచి తలంచి చెప్పువారల సన్మందిరముల నిల్లాలు పద్మతో, పద్మజుడు పుత్రునితో సకుటుంబుఁడనై పద్మనాభుఁడనే వసింతునని సూచించుచు నోదేవా! పద్మేశా! పదపద్మముల పద్మరేఖను ధరించియున్న వారుగదె, హే పరమాత్మా! పరమపురుషా! పరంధామా! మీపదసరోజముల విరజా, మానససరోవరము, దనుష్కోటి, మహాగయా గంగా, మున్నగు సర్వప్రసిద్ధ పవిత్రతీర్థంబు లెన్నేని విరాజిల్లుచున్నవి. అందున సహస్రపత్ర సరోజములాదిగ పలుపుష్పములు నిత్యము నుత్పన్నములగు చుండును. అద్దిసూచించుచునె యడుగుదమ్ములనంబుజ రేఖను దమరుధరించి యున్నవారు. మాధవా! తమయెడందం దమ్మినినివసించుచున్నదయ్యు పద్మాదేవిలోకమాత తమపాద పద్మమ్ముల యపూర్వాద్భుతాలౌకిక సౌందర్యమునుఁ దనకనుదమ్ములఁ గాంచికాంచి ముగ్ధురాలగుచున్నది, యెంతకుం దనివినందఁ జాలకయున్నది. వేదములందెల్లం జెప్పఁబడినవాని యామాహాత్మ్యమును దనహృత్పద్మమ్మునఁ దలఁచి తలఁచి వాని దనకరకమలమ్ములం బట్టి యెత్తి తనయెడందతమ్మిని హత్తుకొనియున్నది. అదియె సూచించుచున్నదో దేవ, నీపదపద్మముల పద్మరేఖ మీరు మీచరణకమలముల

మాహత్మ్యమును దమచేతుల స్వయముగ లిఖించి చదివి తనియుమద్భక్తుల మహాపాపములన్నియు సమూలముగ నాశమొనరించి తరింపఁజేతునని చెప్పుటకే! తమరు తమయరికాళ్లను వజ్రరేఖనొప్పుగఁ బూనియున్నవారు. మాహాత్మ్యము నెఱింగి చరణకమలములం బూజించి భక్తవరులయొక్క కామాది శత్రురూపీదుర్దమ మత్తేభములను బాగుగ మర్దించి యణంతునని సూచించుచున్నది. తమచరణమందలి యంకుశరేఖ దేవదేవ! మహాదేవ, దివ్యమూర్తి, కృపానిధే, ఆదరమ్మున నాకథలాలకించి తనియు నాభక్తులనెల్ల నీధ్వజమ్ములట్టులనె సర్వోన్నతుల నొనర్చియుంతునని సూచించుటకే మీరు మీపదతలమున ధ్వజరేఖను బూనియున్నవారు. భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము అహంకారము, మహత్తత్వము, సత్వము రజస్సు, తమము నను నీదశవిధ గుణములచేఁ గ్రమముగ నావృతమైయున్న యీయఖండ బ్రహ్మాండములు దేవునియే చరణనఖాగ్రమున నుండి యుద్భవించెనో యాదివ్యాద్భుత పాదముల మాహాత్మ్యము నెవ్వరు వర్ణింపంగలరు? శేషుఁడు మహత్తపంబు నొనరించి, లోకేశ్వరు మిమ్ముభక్తి నారాధించి మీయనుగ్రహమున దుర్లభమగు మహాభాగ్యమును బొందఁగలిగెను. మీకు శయ్యగ, నాసనముగ, పాదుకగ, నాతపత్రముగనై యద్భుతానందమును బొందుచున్న వాఁడు.

ఆదిశేషుఁడనంతుఁడు తాఁబొందుచున్న యాసౌఖ్యానందములంగాంచి రమాదేవినై కుంఠచతుర్భుజ హృదయాబ్జవాసయై యానందించుచున్న దయ్యును మనమున నిట్టులు తలపోసెను. మత్పతిదేవు నంగసంగతిచే నొదవుసౌఖ్యమును బ్రమోదభాగ్యమును నేనెపొందుదును. పాదపీఠంబుగా, నాతపత్రంబుగానై, దర్శన స్పర్శనంబుల నానంద సౌఖ్యములనేనేఁ బొందుదును. దానినేనేలవిడనాడుకొనవలయును? నైకుంఠాది పదునాల్గు భువనముల, నెల్లబ్రహ్మాండములనేకైక మూర్తియై లోనబయటఁ దానయై యెల్లరి హృత్కమలముల నాదగునెడందఁ దమ్మి నెల్లవేళల నెల్లయెడలవసించి వినోదించుచునె యున్నవాఁడు. అద్దేవునిసేవలనేనెంతయుం దనియంగలనని యెంచినదాలోకమాత. అట్లెంచి, మంచిపరిమెళముల మందముగఁజరించు పిల్లతెమ్మెరల కలిమిని నొప్పియున్న, విరిసినపూలనూగులాడు మల్లికాకేతకీజాతి, చంపక పారిజాతములచే నొప్పు నుద్యానములుగ, ఫలభరితములగు ఖర్జూర, వనస, ద్రాక్షకదళీనారికేళములచే బదరీ మాతులుంగకపిత్థచూత దాడిమలచే, జంబూజంబీరక్రముకాది వృక్షములచే, శ్రీచందనేక్షుమందారములచే నిత్యపుష్పవలభరిత కల్పకములచే మనోహారములై యొప్పుచున్న సుందరోద్యానములుగ, మహాధ్వనములుగ, నందందుఁ దనరారుచున్న, స్వచ్ఛమధురజలముల నొప్పి, సుందరసోపానమండితములై నవరత్నాభ కమలములచే, సువర్ణాభములు కుశేశయములచే, రంగురంగులవందాల కలువలచే నొప్పుచు,

మధుమత్తమధుకరముల ఝంకారసంకులములగు సరోవరముల సుందరాలంకృత రత్నమయ క్రీడామండపముల నంతయుఁ దనయై సౌందర్యలక్ష్మి యలరారుచున్నది. లీలావినోద విహారములు సలుపు విభునడుగుదమ్ములంటి యానందించుచున్నదై, తలనిడలోనంగుచుఁ దనియుచున్నది. ఇచటలోకమాతయిందిర పరమపురుష, పరమమిమ్మి నర్చింపంబూని, షోడశోపచారములఁ బూజింపసాగినది. పాయసములు, చన్నములు, కూరలాదిగఁ బంచభక్ష్యములు, అమృతతుల్యంబులు, సూతనములు, పరిపక్వములుఁ, బలువిధముల రుచికరములు నగు ఫలములు, అర్ధకాదులు, సుచికరములు మూలములు, స్వర్ణపాత్రముల నుంచి నిత్యతృప్తులకుఁ బూర్ణకాములకు నీవునను మీకు నాదరమున నర్పించి పూజించుచున్నది. అంతటితోఁ దృప్తినందఁ జాలక నీముంబ తానే బంగారు గొలుసులనూగుచు నందమై సువిశాలమై సులక్షణమై నీడాలకోళ్లసువర్ణమయ వజ్రంబులపట్టెయలు, మాణిక్యముల ముత్తియముల జాలరులు కట్టిగ చనోహారమగు సుడ్యాలగా, ధరణీరూపము నొంది పొనుపుగా, శ్రీమూర్తిని తలగడగ నీలాకాశమున సేవికగనై భోగసాధనము తాంబూలము, బంగరుచేనైన నీనికట్టు, విద్యుత్కాంతుల వెలుగొందు చామరము, వైడూర్య రూపులరుల నొప్పుఛత్రము, రత్నమయపాదుకలు, నిత్యాది రాజోపయుక్తములు, రాజార్హములు, పరానందప్రదములు, తేజోవంతులు, నగునెల్లవస్తువులు తానయ్యెలోకేశుని దేవదేవుని, పతిదేవుని మిమ్ముపర్వవిధముల నన్నిరూపులునంది సేవించుచు ననుపమానందమును, వ్యక్తానిర్వాచ్య సుఖమునందుచు, నాయంబయానందించుచు, దానె ధన్యురాలనని తలంచి తనియుచున్నది. ఎల్లభోగ్య వస్తువుల రూపమున మిమ్మునేవింపం గోరిక, నందియున్న, యామంగళదేవత రమారమణి మహానందసాగరమున మునుగుచు, పేలుచు నోలలాడుచు మిమ్మింగూడి వినోదించుచున్నది. వైకుంఠాది పరమధామముల నిజాసనమున నుండి బ్రహ్మాది దేవతలచే దశదిక్పాలురచే నన్యామరాధిపులచే, ఋషిమునితాపసులచే నెల్ల విధముల సేవింపఁబడుచు మీరు లక్ష్మీమాతతోఁ గూడి వినోదించుచున్నారు. ఓ శ్రీనివాసా! లక్ష్మీమనోహరా! మీనాభికమలమున బ్రహ్మయునంతఃకరణమున శంకరుండును, నవయవమ్ముల నింద్రాదిదేవతలు ఋషిమునిగణములాదిగ నాలుగు విధములగు జీవుల దగురీతి నుంచికొని వానియందున, బయటనుండియు నిర్లిప్తులరై సమస్తమును బాలించుచుండిరి. ఓదేవా! మీకివే నమస్కృతులు, భక్తివినతులు, జోహారులు.

ఓ దేవదేవా!యనంతా!వేంకటేశా!శ్రీనివాసా!మీకెంతయు వేరైన యీజీవరాసు లన్నియుం గడుజడాత్మకములు. మీయందుఁ బారతంత్ర్యాది దోషగుణములేమియు లేవు. సర్వదోషరహితులు, స్వాతంత్ర్యాది మహద్గుణముల నొప్పియున్నవారు మీరు. ఓదేవ, నిరపేక్ష, నిత్యతృప్త పూర్ణకామ, దుఃఖనాశక సుఖానందప్రదాతా! మీకివేవందనములు,

సత్యకామా! సత్యసంకల్పా! సత్యస్వరూపా! నిత్యనమస్కృతులు, రమాపూజితా! హరిహిరణ్యగర్భేంద్రాది దేవవందిత పాదపద్మా! యివే ప్రణతులు సర్వమునకీవే ప్రేరకుడవు. మోక్షబంధంబు లొనరించువాఁడవీవే. అఘట్య ఘటనాసమర్థుండవు, ననంతాగణ్యగుణ శోభితుండవు నచ్యుతుండవునగు నీకుఁగై మొగుపులు. అచ్చెరువులందెల్ల నచ్చెరువులు పొనర్చు వింతల వింతరూపునకు, నెల్లబ్రహ్మాండములకు లోనబైటఁదానయై సర్వమునెఱుంగు సర్వేశునకు సచ్చిదానందునకు మీకు నమస్కారములు. అణువునకు అణువును మహత్తునకు మహత్తునగు సర్వవ్యాపకుడవును సర్వాధారుఁడవునగు నీగోవిందా! యివే దండములు. సర్వసాక్షికి, సర్వోత్తమునకు సర్వసుందరునకు సర్వసమునకు సర్వజ్ఞునకు మీకు సాష్టాంగములు. దేవ! దివ్యస్వరూప! సర్వశక్తుని, సర్వప్రదాతను, సచ్చిదానందుని, వ్యక్తు,నవ్యక్తు, శేము, నశేము, సనాతను, నిత్యు, నిర్మలు, నిర్గిప్తు, నిర్వికారు, మిమ్మునే వేంకటాద్రీశ యెంతని వినుతింతేను? అధోక్షజా! అప్రాకృతుఁడవు నీవనంత మహిమాన్వితుఁడవు. ధర్మరక్షకుడవు. పురుషార్థప్రదాతవు, మూలపురుషుఁడవు, ప్రసిద్ధావతారుండ వనంతుండవీవు. నీవనంతనాముండవనంత గుణుండవు. శ్రుతుఁడవు, చతుర్థర్మప్రవర్తకుఁడవు, చతుఃపురుషార్థప్రదాతవు, చతుర్మోక్షప్రదుండవీవ. ఓదేవదేవ! నీవప్రసిద్ధావతారుండవు, బ్రహ్మణ్యుండ, వనంత! వేదవేద్యుండవు. వేదములకగమ్యుండవు. మైక్కులవియెల్ల నీవెయా మూలమూర్తి ప్రేమఁదడిసినడెందాన నొప్పుదేవ! ఇందిరా మనోనాయకా! అహోభాగ్య మహోభాగ్యము! మీచరణకమలములు డెందమునఁ జేర్చిన యదృష్టవంతులకు మానవులకు నిలోకమునఁ బరలోకమున ననంత సుఖానందములు పెంపొందిసేకూరును. హేప్రభూ! మీయనుగ్రహాల వలేశములవలేశమేమి, యందున లవవేశము పొందఁగలిగినను వానికి మఱిపొందవలసి నదియెయుండదు. ఓ పరంధామా! పరమపురుషా! మీరు, మీవగు, ననేకానేక, యవతారమ్ముల మీభక్తులకు మీవిచిత్రాతి విచిత్రమగు మహచ్చరిత్రను జూపితనియించితిరి. ఒక్కండు కిటుకమేయయ్యో మీప్రసన్నతచే సామ్రాజ్యానుభవమును బొందెను. మహారాజాయెను. నజీయు మీచరణకమలమున నింతసంపర్కము నందియు గట్టిపాషాణముగూడ దివ్యసుందరలల నామణియై జగమునఁ బేరందినది. మనుజాలంగూర్చి వేరెపలుకునదేమి? కావునే మీరు నరునకు రథసారథిగ, బలిదైత్యునకు ద్వారపాలకుఁడు గాఁ యనుగ్రహించిరి. ఇంద్రునందెంతయు ననుగ్రహముంగలిగిన మీరుబలికడఁ జేచాచి యాచించిరి. గజేంద్రుని రక్షింపం బూని పరివారమునందేరికి నేమియుం జెప్పక స్వయముగ మీరె పరులెత్తిపోతిరి. వైకుంఠమేని, నేవిడువంగలను గాని భక్తులనెన్నడు నేమియు నేవిడువం జాలను. నాభక్తులెనాకత్యంత ప్రియులు, సన్నిహితులు ననుచున్నారు. ఇద్దియ మీసంకల్పము దృఢప్రతిజ్ఞ.

ఓవేంకటేశా! కామధేనువు, కల్పవృక్షమును, జింతామణియు మీస్వరూపములె. భక్తజనులకెల్ల కోర్కులు నొసంగుచు మీరు వేంకటాచలమున గల్పకము, కామధేనువు చింతామణియునై యున్నారు. కాని యామూఁడును భోగవస్తువులనె యొసంగం గలవు. ముక్తియు స్వర్గసౌఖ్యము నొసంగంజాలవు. వానిసామర్థ్యమంతటిద. కాని మటిమీరు ప్రసన్నులైన సర్వము నొసంగంగలరు. మీరొసంగఁజాలనిదెలేదు - ఓం తత్సత్

అనంత వేదవేద్యా! శ్రీవేంకటేశా! లక్ష్మీ మనోహరా! జ్ఞానానందైశ్వర్య ప్రపూర్ణా! కరుణాకరా! మీకివే నమస్కృతులు. భూమిని మట్టికణముల, నక్షత్రములనేని నెన్నవచ్చుంగాని యనంతామేయావ్యక్తానంత వీరపరాక్రమ కార్యములు, కరుణాకృతములు, నాబ్రహ్మయు, ననంతుడు, వాణీమాతయు లక్ష్మీమాతయునేని లెక్కింపఁజాలరన్న మాబోంట్లనెన్నుటేల? ఐన నేను మీభక్తదాసానుదాసుడనాయోపిన కొలందిగ మిమ్ము మీఘనమగు చేతల వర్ణించి నుతింతును. మీచేతను మీభక్తిచేతను ప్రేరితుడను, భక్తుండను, నాపామీ, శ్రీవేంకటేశా! దయానిధీ, జ్ఞానానందపయోధీ! భక్తవత్సల! విశ్వకుటుంబీ, మాధవా! నన్నుంగృపగనుము రక్షింపుము, రక్షింపుము.

సత్యు సత్యస్వరూపు సత్యేశు, సత్యసంకల్పు సత్యవ్రతుని, సత్యనారాయణు శ్రీహరిని, సత్యయోనిని, సత్యచర్యు సత్యశీర్షుని విష్ణునినే భజింతును. వినినయంతన యెల్లపాపములు నాశమొనరించు, మననమొనరింపఁ బుణ్యము నొసంగిపెంపొందించు, ధ్యానము నొనరింప సిద్ధినొసంగు, దర్శనము చేసికొన్న మోక్షమునొసంగు పరాత్పరు శ్రీమన్నారాయణ భజనమేను పానర్తును. శ్రీవేంకటేశు, లక్ష్మీశుననిష్టమ్ను, నభీష్టదు, శ్రీనివాసుని, నలువను గన్నయ్య ననిశము భక్తిభజింతును. కరుణాపంగ వీక్షణంబుల నింతఁగాంచి యంతనె బ్రహ్మాదులఁ దమతమ మహాపదవులంది పెంపొందంజేసిన మహారాజాధిరాజు మిమ్ము శ్రీనివాసుననిశము భక్తినిభజింతును. అనంతు, ననంతవేద పంవేద్యు, నతీంద్రియు మిమ్మునిశంబునభినుతింతు. నిత్యు, నిర్దోషగుణవార్ధినిత్యముక్తు శ్రీనివాసు, రమాధవు చింతపేతు, పాపములఁ దొల్చి కోరికల్దీర్చి ప్రేమ భక్తజనములఁ బాలించు ప్రభునిగొల్తును. సర్వమునఁ దానుదనయందున సర్వముండ శేషశయనుఁడైన శేషశైలవాసు శ్రీనివాసు నిరతంబు భజింతుఁ దలఁతు, గొలుతు, భక్తానుగ్రాహకు, సుశాంతు గరుడధ్వజు, ప్రసన్నవక్త్రనయను, శ్రీనివాసు విష్ణుదేవు, మిమ్ముసతతమ్మనన్య భక్తి భజించెదను. భక్తుల భక్తిపాశమునం, బంధింపఁబడిన పాదపద్ములు గలిగిన, సనకాదుల ధ్యానగమ్యుని శ్రీనివాసుని మిమ్ముశేషశైల వాసుని నిరతంబునే భజింతును. సత్యాహింసలె సాధనములుగఁ బ్రజలపాలకుల హృదంతరాళములందలి దౌష్ట్యమును నధర్మమును దొలఁగించి దేశముల శాంతిసౌఖ్యముల నెలకొల్పు మహాత్ము భగవంతుని, నిరతంబు మదినెంతును, వినతులు వినుతులు, నేపానర్తును.

తురంగారూఢు, కలికల్మషనాశనకరు, కళ్యాణప్రదు, అవిఘ్ను, కలిక్యవతారు శ్రీశు సతతంబు భజియింతు, జేమొగుడ్తు. హరిని హంసుని, కృష్ణునరసింహు, ననంతు, మధురిపు, హృషీకేశు, యజ్ఞస్వరూపు, కపిలుని, ఋషభుని, హయగ్రీవుని, నరుని, నారాయణు, వ్యాసు,ననఘు, నాత్మారాము, నమృతు, దత్తాత్రేయు, ధన్వంతర రూపు మిమ్ము నోదేవదేవ ! నిరతంబు భక్తినినే భజింతును. అనంతరూపు, ననంతచరితు, ననంతవీర్యు, ననంతవేదములచేతను వర్ణనీయు, మిమ్మునంతనామునినిశము భజించెదను. అనంతదేవు, ననంతకళ్యాణ గుణసుందరు, నభిరాము, ననంతశక్త్యంశు, ననంతవిక్రము, ననంతశయను, ననంతునాదిశేషు శరీరమునె పాన్పుగఁ జేసికొని పవళించినవాని, హరిని, నిరంతరము భజింతును. అనంత సౌభాగ్యు ననంతనేత్రు, ననంతపాదపద్ము, ననంతసౌఖ్యు, ననంతసౌఖ్యదు, నసురసమూహముల నాశమొనరింప జక్రము ధరించిన వానిని, పాపసమూహ పర్వతమ్ములఁ జీల్చిచెండాడు వాని కారుణ్యమూర్తిని ప్రేమమధుపూర్ణ హృదయపద్ముని, కనకాద్రి సుందరశంఖమును ధరించిన వాని మిమ్మునేన నవరతమును భజింతును. శ్రీవేంకట నగాధినాథా, శ్రీనివాసా! మీరనేకానేకానంత పురుషార్థ ప్రదాన నిపుణులు. కానిచో నీమహద్దివ్యోన్నత పర్వతమున నిటులు గుహ్తరూపమున నేలవసింతురు? అపారదివ్యగుణౌఘరత్నహార సంశోభితుని మిమ్ము స్మరియించు నట్టి నిజభక్త జనముల దోషములెల్ల హరించు హరిని భక్తాభీష్టప్రదుని, శేషశైలవాసు శ్రీనివాసు, సదామందహాసు, లక్ష్మీసహితు, లీలావిలాసు, శ్రీవేంకటేశు, మిమ్మునేభక్తిఁ గొలుతును. నర్వతీర్థ శరణంబులు, నాకుశరణంబులు నగు మీపాదపద్మములకిదే యొఱఁగుచునున్నవాఁడను. ఓదేవదేవ! లక్ష్మీ సరస్వతి శివుడు, శేషుడు నజుఁడు, సూర్యచంద్రులు నగ్ని మొదలగు నెల్లరచే నమస్కరింపంబడుచున్న మీపదపద్ములకిదే నేమ్రొక్కుదును. సుకుంకుమ వర్ణములు, లోకపావనములు నగు మీశ్రీపదములకు, బ్రణామములు. నిగమాగమ వేదాంత వేద్యునకు వినతులు.

నిజకరుణా కటాక్షవీక్షణంబుల భక్తులకు సుఖానందములు కూర్చునట్టి పరాత్పరుఁజతుర్భుజు, శంఖచక్రగదాబ్జధరు, నదోక్షజు, ఁబ్రహ్మసంభవాభవాది పూజితు, వరదానములుపొంది దుష్టులై లోకకంటకులైన ఖలుల నంతంతనఁదునుమాడు నప్రతిహతవీరు, నజ్ఞానాంబుధిందరింపఁజేయుటలో, జ్ఞానసేతువు నిర్మించుటలోఁ గడుంగడు చతురు, నద్వితీయ విష్టరశ్రవునేవేళ వేడికొలుతు, జ్ఞానివిద్వజ్జన సంపూజితు, లక్ష్మీమనోహరు, నమరాధిపసంసేవితు, దారిద్ర్యదుఃఖమును పాపతాపమును మొదలంట నాశమొనర్చి యార్తుల, భక్తులఁ గరుణనేలువాని, గమలనయను, హారకేయూరాది భూషణ సంశోభితుని, సర్వవ్యాపిని నఖిలాంతరాత్మునినిశంబుఁ జేరిభజింతు.

బహుగుణభరు, దోషదూరు, దయాసముద్రు, భక్తజనులతాపత్రయములఁ జల్గార్చువాని, నజు, నిర్విశేషు, విశేషు, నశేష సంసారాతీతు, లోకాతీతు, ననుపము, పురుషోత్తము నాయిష్టదైవము ననవరతము భక్తిఁ దలపోతు, భజింతు, ప్రణుతిసేతు. ఓదేవ, శ్రీశైలవాస, శేషాద్రినాథ! మీపాదపద్మములనుద్భవించి గంగజగత్పావని. మీకరుణాకటాక్ష వీక్షణంబు నలువ, శివుఁడు, మఘవుఁడు, సూర్యుఁడాదిగ నెల్లరకు నిష్టఫలంబు లొసంగునదైయున్నది. మీనామస్మరణమున మహాపాపములును నశించిపోవును, సర్వమోక్షములును జేకూరును. మీపాదకమలము లర్చించు భక్తులు బ్రహ్మేంద్రాదులకును బూజనీయులగుచున్నారు. అట్టియోదేవ వేంకటగిరివాసా! ఇంద్రియాగోచరులు మీరు నిగమాగమనిచయ సంవేద్యులు, నాత్మమాహాత్మ్య సంపూర్ణులు. మీరెల్లవారికి నాదిమిత్రులు. మిమ్మునేనేవేళ భజియింతు, భక్తిఁగొలుతు. రవిశశినయను, బూర్ణకారుణ్యదేహు, నిర్వాణు, నిష్ప్రపంచు, ననంతవేద సమూహములచే నసంగులచే గీర్వాణులచే నిరంతరము భక్తిపూర్వకమగు స్తుతులచేఁ బ్రణామములచే బూజింపఁబడువాని, మిమ్మునే నియతిని నిరతంబు భక్తిభజింతును గొలుతును. ఓదేవ! నీవశంకరుఁడవు బ్రహ్మవు. ఈలోకముల నెల్ల మీచే పరివ్యాప్తములు. మీప్రేమయపారము. మీయనంత ప్రేమగాధల నెల్లభువనాల శేషుఁడు. శుకుఁడు, పైలుఁడు, నారదుడు నాదిగ భక్తులు ముక్తకంఠములఁ బాడివినుతురు. ఓవేంకటేశదేవ, మిమ్మనుసరించియుండు వారల సౌభాగ్యము దశదిశలఁ గడువ్యాపించి పెంపొందియుండును. వారల కైహికపారలౌకికాతుల సౌఖ్యంబులు సంప్రాప్తంబులు, పిదప వారికిన్ముక్తియుం జేకూరు. దేవకారుణ్యమూర్తి నిన్భక్తి, దలతుఁ గొలుతు సతము.

ఓయనంతా! దేవేశా!భక్తిభావంబున స్మరియించినంత, నెంతయు సామాన్య చరితులకుంగూడ మీరిహపరంబుల, మహావిభవంబుల ననంతసుఖముల నొసంగంగలరు, ఉద్ధరింపంగలరన్ననిక ఘనులంగూర్చి వేరెచెప్పుటయెందులకు. పుండరీకనయను బురుషోత్తమీశుని, గరుణభక్తజనులఁగాంచువాని, సర్వలోకవినుతు సర్వేశుజగదీశు వేంకటేశు వరదువినుతిసేతు. ప్రభునిపరునిబూతభావను పుండరీకాక్షుని భగవంతునవ్యయుహరి ; విశ్వవంద్యుజిష్ణువిష్ణు లోకావను సర్వవంద్యుసతము సంస్తుతింతు.

లోకోత్తరుని, బరాత్పరుని, పరాత్పరతరుని, దయామతి నెల్లర దరిఁజేర్చువాని, నెల్లరందరిఁజేర్చుకొనువాని, కాలస్వరూపు, భూతభవిష్యద్వర్తమానంబుల నొదవించి సాగించువాని, భూతజాలంబునెల్లనొదవించి పోషించువాని, ప్రళయమ్మున నవ్వానినెల్లఁ దనయందుననె విలీనంబొనరించుకొనువాని మిమ్ముజగత్ప్రవర్తకు మదీయహృదయాధీశు, హృదంతరవాసు నిరతంబు భజియింతుఁ నీయందెజీవింతు నిర్వికార.

దేవశర్మ మఱియు మఱియు దేవునిట్టులు వినుతింపసాగెను. ఓ శ్రీవేంకటేశ! మదీయస్వామీ! ప్రణతార్తి ప్రణాశనా! జ్ఞానానందదయాప్రపూర్ణా! నావిన్నపమిది యాలింపుము. ఓంతత్సత్.

ప్రార్థన పద్దెములు

సుగంధిః-

కొన్నవడ్డికాసులెల్ల కోటిరెట్లు లెక్కగా
నెన్ని, మించికామితార్థమిత్తు భక్తకోటి కా
పన్నరక్షకుండ వీవ; పాలితామరాధిపా!
నిన్నువడ్డికాసులయ్య నిచ్చలున్ భజించెదన్

తే॥ సతులమోమున నెడదందుసగమ్ముమేన
దాల్చిజగములఁ బుట్టించి, దయను బెంచి
కాలముంబొందఁ జేసెడి ఘనులు మువురు
మూర్తులకు, మూలమూర్తికి మ్రొక్కుదెపుడు.

సీ॥ తారలేమణులుగాఁదగఁ గూర్చి తీర్చిన
యపరంజి బొమిడికయలరఁదలను.
రేబవళ్లను జేయురేరాజు దినరాజు
కనుదమ్ములను; మొగమునలము
భుజముల వేల్పులు పొలుపొందుచుండంగఁ
పెన్నురంబునలచ్చి చెన్నుమీఱ
బొడ్డుతమ్మిని బమ్మ బొజ్జనులోకాలు
జడముల జడములు తొడలనొప్ప

గీ॥ పాదపద్మంబె వ్యోమమై పరిఢవిల్ల
రోదసెల్లను నిండినీరూపమొప్ప
నీవకాకొండు లేదంట నిజముకాదె
దేవదేవ నమస్కృతుల్దీనశరణ.

శా॥ శ్రీశుస్వేంకట శూలవాసుఁగరుణా సింధున్ను రజ్యేష్ఠ దే
వేశాది త్రిదశావళీ ప్రవినుతు స్వేదాంత వేద్యున్హరిం
దోసంబుల్దొసగుల్దొలంగనిడు చున్దోరంపు భక్త్యుక్తినెం
తేసంతృప్తిని జీవితంబుగడుపంజేయంగ నేఁగొల్చెదన్

ఆ॥ అంత కాదినుంటి వలరెద వంతతో
నంతచెడిన పిదప నలరఁగలవు ॥
అప్రమేయు నిన్ను నాది మధ్యాంతము
ల్లేని వాని దలఁతుఁబూని కొలుతు॥

తే॥ దీనజనముల మొఱలెందు వీను దోయిఁ
బడునొయని కొండకొమ్మెక్కికడపనెంచి
తేమొ యదినీకు సాగదు దేవదేవ
బొబ్బలిడుచును నిన్నుట్టి ముట్టఁగలము.

తే॥ మూలసౌధాన వైకుంఠ పురమునందు
నింతతో గుల్కునిను ద్విరదేంద్రుమొఱలు
పరుగులెత్తింపవే నేఁడు పర్వతాల
దాగసాగదుమముబ్రోవఁదరలిరమ్ము

తే॥ హరిని బద్మావతీమనోహరుని బరుని
వేంకటాద్రి నివాసుని సంకటహరు
శ్రీనివాసు దయామయుఁ జిత్తమునను
హత్తుబత్తిని గీర్తింతు ననవరతము

కం॥ గిరివరనివాసు గిరిధరు
కరివరదు మురాసురహరుఁ గరుణాకరునిన్
బరమాత్ముని దీనవన
పరు, భక్తజనార్తీహరుని భావింతునెదన్

చ॥ కడిమిని దుష్ట భావముల గాఢతమిందొలగంగఁద్రోయ, నా
యెడదను గోరినన్బరుగులెత్తుచు వచ్చివసింతువీవని
న్బడయఁగనేలనో యిటటుఁబర్వులు వేంకట శైలవాసని
న్నుడుగని భక్తిడెందమున నుంచి తలంచియు గొల్తునిచ్చలున్

ఉత్సాహ॥ వేంకటేశ సంకటహర వేడికొందు నిచ్చలున్
పంకజాక్షపరమపురుషపాలితమని సురవరా
పంకమేల బింకముడిగి వచ్చి వేగబ్రోవనా
వంక; భక్తపాలకుండ వనెడి బిరుదునిలుపుకో

పదమహాత్మ్య వర్ణన - దేవశర్మ ప్రార్థనాశేషము

శ్రీ వేంకటేశ్వరా! శ్రీనివాసా! శేషశైలవాసా! భక్తి ప్రణామము లొనరించు చున్నవాఁడను. స్వర్ణాభరణశోభిత! విశాలరమ్య వక్షస్థల దక్షిణభాగమున శ్రీవత్స చిహ్నమొప్పు దాని దరిని కడలికూతురొప్పియుండు నోదివ్య స్వరూపా వేంకటాద్రివాసు నిన్ను నే శరణుఁ జొచ్చి యున్నాడను. సర్వప్రాణి హృదంతర్వాసా! వాసుదేవా! సర్వలోకహితకరా! సర్వశరణ్య శ్రేష్ఠ పురుషోత్తము మిమ్మునే భక్తి నేవేళ అట్టి భక్తి నా యొడందను బట్టి యుండనిమ్ము. భజియింతును. మనోవ్యక్తు, సూక్ష్మ, పరుకంటెను బరు, శ్రేష్ఠ, జగదుత్పత్తి కారకు సాక్షిని, నవ్యక్త మూర్తిని మిమ్ము నమస్కరించుచున్నాను. వానుదేవునకు సంకర్షణునకుఁబ్రద్యుమ్నున కనిరుద్ధనకు మీకు బ్రణతులు. యోగి హృత్పద్మవాసికి, సూక్ష్మునకుఁ బంచభూతాత్మునకు, జ్ఞానేంద్రియ కర్మేంద్రియాధీశునకు, హృషీకేశునకు, వైష్ణవేశునకు, జిష్ణునకు, విజయప్రదాతకు, నిష్ణునకు గృష్ణున కుత్తమ కర్మాచరణునకు, క్షరాక్షరాతీతునకు, క్షరాధిపునకు నక్షరునకు, భవునకు, భావునకు, బరమేష్ఠి ధీరునకు, వీరునకు, ఋషికి, ఋషివరపూజితునకు, బరమాత్మునకు సాష్టాంగ నమస్కృతు లొనరఁజేతును.

నారాయణాభిధేయు భక్తానుద్ధరించిన శ్రీమన్నారాయణునకుఁ, బరమ పూజ్యునకు నాది భూవరాహరూపధారికిఁబూజ్యాలకును బూజ్యుఁడగు వానికి,వంద్యులకును వందనీయ చరణారవిందునకు, నీకు హిరణ్య గర్భగర్భునకు శంకరునకు, భక్తవశంకరునకు, సచ్చిదానందునకు, స్కందునకు, శిపివిష్టునకు, కర్మజ్ఞాన ద్విరూపునకు శ్రుతిస్మృత్యా లయునకు, మీకు భక్తినమస్కరించుచున్నాను. యమనియమునకు, దానవ్రతకరునకు, దపస్వికిఁ దపస్యుల దపస్తును బొందనర్హునకు. దాపత్రయ హరునకుఁ, దగిలి భక్తిరక్తి దండంబులిడుదును. యజ్ఞస్వరూపునకు విశ్వరూపునకు, విశ్వమంగళకరునకు, సుందరునకు, సుతీర్థ స్వరూపపాదునకు, దరింపం జేయు వానికి, దారకునకుఁ, బ్రసన్నాత్మ్యల ననుసరించు దేవునకు, శంభునకు, శుద్ధునకు, శాశ్వతునకు, నవినాశికి, గుణస్వరూపునకు మీకు ననన్య భక్తి సాష్టాంగ నమస్కృతులు పోనరించుచున్నవాడను, అవ్యయాత్మ! ఈశ! అప్రమేయ కర్మస్వరూపునకు, జ్ఞానికి, జ్ఞానదాతకు, నిత్యముక్తునకు, హరికి, నిత్యముక్తి ప్రదాతకు మీకు ప్రణతి. భక్తిరక్తి భజించు వారికి శుద్ధ శరీరమును, బరమయోగము, నతుల సౌభాగ్యమును, నిహమును,బరమును తత్వజ్ఞానమును భక్తిని రక్తిని వైరాగ్యమును మఱియు నితరేతర సుగుణములు నొసంగునట్టి శ్రీశుని దయోదధిని సతతంబు శరణంబునొందుచున్నాఁడను. సులభు,దుర్లభు, భగవంతు, ననాతను, సదసత్క్షత్రనంవాను విష్ణురూపు రూపరహితు, శుభాశుభు, శుభాశుభస్వరూపు,

సర్వస్వరూపుఁ గోవిందు గోగణాతీతు, నింద్రియగణముల నెల్ల వశముననుంచి కొన్న వాని, పాప వినాశకు, పాపరహితు, పావను, కల్పకల్పాల ననల్పావ్యయాఖిలార్థంబులొసంగు ననల్పకల్పతరు మిమ్ముబత్తిమ్రొక్కి సేవింతును.

శ్రీనివాస నామసంకీర్తన మద్దియే సమస్త మనోరథంబుల నొసంగునది. పరమమోక్షము నొసంగునది. విష్ణునామానువర్తులదే భాగ్యము, అహోభాగ్యము యమలోకము వారికిందూరముగ బోయినిలుచును, స్వర్గమోక్షమ్ములు వారి పదపద్మము లంటినిలుచును. విష్ణునామ మాహాత్మ్యమును వర్ణింపంగల వారెవ్వరు? మహాపాపి యజామిళు నట్టివాఁడు, తన్నామస్మరణ మాత్రమునందరించి యమపాశములు త్రెంచికొని వైకుంఠమునకుం దరలిపోయెను. శ్రీ విష్ణునామస్మరణము మనమ్మునంజేర్చి భక్తియోగమున నుంటయే తరించుటకుఁబట్టుకొమ్మ. మహద్ధర్మము. ఆదేవునామ స్మరణమునఁ గేవలమజామిళుఁడొక్కండెకాడు, ప్రహ్లాదుఁడు, గజేంద్రుఁడు, పృధ్వీ మొదలగు నెందరో దుఃఖ సముద్రముదరియించి, తరించి సుఖమునొందిరి. ఆదేవునామస్మరణామృత జలధిని నేటి దనుక నిరతము శివపరమాత్మ మునుకలిడుచు తన్మయుఁడై యున్నవాఁడు. దేవు ధ్యానమున సంలగ్నులై బ్రహ్మాదులు మహద్వైభవమును బొందియున్నవారు. శ్రీ భగవన్నామ మిూప్రపంచమునందెల్ల శ్రేష్ఠగురుండు. అద్దిపాపభారంబు హరించి లోకంబునుద్ధరించును. భగవంతుం డాదినారాయణుండు విశ్వరూపుడు, సర్వశక్తిమంతుఁడు. ఓయనంతప్రభావా! శక్తిసంపన్నా నాయందునఁ బ్రసన్నుండవు కమ్మ. దేవదేవా! మీకిదేవందనమ్మ. ఓయనంతరూపా! యవ్యయాత్మా మీరు నామపరహితులు. గుణరహితులు, జన్మరహితులయ్యు, మీపదపద్మానురక్తుల భక్తుల ననుగ్రహింపవారియందున నక్కటిక మూని నామరూపమ్ముల, జన్మకర్మంబుల, గుణమ్ములం బూనుచున్నవారు. అట్టి భక్త జనానురక్తులగు మీకు నమస్కృతులు. ప్రసన్నులు కండు. దేవ! మీరీ మానవులందు యథాయోగ్యమ్ముగ, జన్మమోహమ్ముల, రాగవిరాగమ్ముల ఁ గలిగించుచున్న వారు. ఎల్లరననుగ్రహముంబూని చూచుచున్నవారు. ఓదేవ! యిప్పుడు నాయందున నింతయనుగ్రహముంజూపుఁడు. మీ కృపాదృష్టి యింతమాత్రమే యయ్యుమాకు నిహమునఁబరమున నెల్లయభీష్టములనొసంగి తరియింపంజేయంగలదు. ఇందున నింతయు సందియము లేదు. ఇదియ నామనో నిశ్చయము.

ఓం నమో వేంకటేశాయ. మహాత్ముఁడు, పురుషోత్తముఁడు, మహానుభావుఁడు, నమేయ కర్ముడునగు ప్రణవయుతుండగు శ్రీ వేంకటేశదేవునకు నమస్కారములు. ఓవరమేశా! పరంధామా! మహామాయా కరుండవును, విశ్వ

కుటుంబివియు నైన మీనామస్మరణ యేస్థలముల జలముల దుర్గముల నాకాశ స్థలంబుల గర్భంబుల నరణ్యంబుల, కైతవంబుల నన్నియెడల నెల్లక్షేమంబులు సేకూర్పంగలదు. మహావిపత్తుల మీనామస్మరణముచే నావిపత్తులు నమూలముగ నశించును. మఱియు సంపత్తుల మీనామంబును మఱపంది న నాసంపదలు నశించిపోవును. కావుననే యేనెల్ల విదంబుల మీచేతనే ప్రేరితుండనై. మీయనుగ్రహముచేతనే నేనెల్లవుడు మీ నామస్మరణమున ననురక్తుడనై భక్తింజపించుచున్నవాడను. నాయదృష్టము, నాపుణ్యము సర్వము నది మీదయవలననె కాగలదు. ఓపరంధామా! నాకిందున నింతయు నెపుడును భయమును శంకయేలేదు. నేనెల్లపుడును మీయ లౌకిక నామమునందె యనురక్తుడనై యున్నవాడను. కాని శ్రీనివాస! నాయందున మీదయలేశాతి లేశమాత్రమె చేరియున్నది. ఎంతవింత? లక్ష్మీమనోనాయకా! మీయద్భుతమగు చరిత్రమును గడుంగడు పాపినగు నేనేమియెఱుంగలను? సర్వజ్ఞులకు మీకు నే జెప్పున దేమున్నది? ఆర్తావనా! దీనజనరక్షకా! నాయందున దయచూపుము, కనికరమ్మున ననుంగాపాడుము. ఓ గోవిందా! మీనామస్మరణముచే మహాపాపసమూహములును నశించిపోగా మనశ్శరీరములు పవిత్రములగును, అట్టి పవిత్రులంగాంచి మీరెంతయు, బ్రసన్నులగుదురు. అటు పిమ్మట పుణ్యకర్మలొనగూడును. మహత్పుణ్య మొదవును. అట్టి యాపుణ్యకర్మలచే సత్కర్మలచే జ్ఞానసాధన విజ్ఞాన సంసిద్ధి కాగలదు. దానిచే దేవ! శ్రీ విష్ణు! మీకు నెంతయు నబ్బురంబగు ప్రీతియనుకంప వారలయందొదవు. ఆపైనానందమును బెంపొందించు ముక్తి మోక్షము వారికి ప్రత్యక్షంబైదరిసి సంప్రాప్తమగుచున్నది. అనేకానేక గోదానములు, కన్యాదానమ్ములు, పొనరించుట, కరువుల కాటకముల దినదినము గంగాతీరమున లక్షలాదిగ దీనజనముల కన్నదానంబులు సేయుట మొదలగు పుణ్యకార్యములును భక్తియుక్తి నిర్మలమతింజేయు మీనామస్మరణమునకు సమములు కాజాలవు. కావుననె యవియెల్ల కర్తృభావము, ఫలభావము, మీయందుననెయుంచి, మమకారాహం కారములుమాని మీనామస్మరణ మొనరింపవలయును. అదియ కోటిగుణిత సత్ఫలద మగును. మీనామ మహాత్మ్యమిట్టిదియ. మీనామస్మరణము సిద్ధులను, పురుషార్థములన, సులభముగ సిద్ధింపంజేయును. ప్రజల కీకార్యము, మీచూపినయీ మార్గవనిర్భయమైనది, లోకోత్తరమైనది. ఎల్లపుడన్నివిధముల నామస్మరణమున, నమస్కృతులొనరించుట యందు మనసులు లగ్నములుకాగాఁబవిత్రులగువారిం గూర్చి చెప్పుట యెందులకు? అంతకుమున్నెట్టి పాపపంకిలులైనను మనసులు మాఱిపావనమతులై దేవునారాయణు నామస్మరణ భక్తినొనర్చి నమస్కరించు వారిదరికి యమరాజాను రాజాలఁడు. చేతుల మృత్యుపాశములంగొనిన యమదూతలుందరిని జేరంజాలరు, కన్నెత్తివారిందేరిచూడనైనం జాలరు.

ఓమ్

ఆ॥ వేంకటాద్రివాస సంకట హార శ్రీశ
పంకజాక్షవరద పరమపురుష
భావమాయ మోక్ష పదవినేయొసఁగెడి
యవ్యయాత్మ భక్తి నంజలింతు.

ఓం శ్రీ వేంకటేశాయ నమః ॥ ఓం నమోభగవతే వేంకటేశాయ. ఓం నమోనమః

దేవశర్మకు శ్రీనివాసుడు ప్రత్యక్షమగుట

అంత తనయొనర్చినయీ ప్రార్ధనలకు, భక్తికి మెచ్చి లక్ష్మీసమేతుండై యెదుంటం దోచిన శ్రీనివాసదేవుంగాంచి దేవశర్మయిట్లు ప్రార్ధింపసాగెను. శ్రీశ శ్రీనివాస శ్రీమనోనాథ! సర్వలోకజనని రమాదేవి, ఆకమలాలయ మీయర్ధాంగి. ఆమె యత్యంత మృదులాంగి, సుకుమారి, అతసికుసుమ మట్టి శరీరకాంతి నొప్పు సుందరి యాకమలాలయ యెల్లపుడును మీ హృత్పద్మమున,నొడిఁదొడలందునఁగూరు చుండి ప్రేమఁగులుకు చుండు. ఆయమ్మ హరిహిరణ్య గర్భులకును బరువులిచ్చి పెంపుగూర్ప దక్షురాలు. ఈతల్లి కడుంగడు కరుణామతియై యెల్లలోకములకును శుభములొడఁ గూర్చుచుండును. తమతమ పదవుల నుండియు నాబ్రహ్మాశాను లెల్లపుడాయమ్మ రమాదేవి కటాక్ష వీక్షణంబులం గోరుచుంద్రు. సుందరీరమణులగు వాణియింద్రాణి మున్నగువారలంగూడ నందంబునంగ్రిందు పఱచు చున్న యాయమ్మ యందాలబరిణి మందస్మితానన పద్మ మీసరసము జేరి మిమ్మను రక్తులనొనర్చియనురక్తి నందుచున్నది. నిత్యముక్త, దోషదూర, సర్వవద్గుణ గరిష్ట యాయమ్మయెల్లపుడు మీచరణ సరోరుహముల సేవలొనరించి తనియందలంపూని పూజలొనరించి తనియుచున్నది. తనభక్తుల నభీష్టము నొసంగి తనియించు కరుణాసాగర. ఆతల్లిభక్తులపాలి కల్పవృక్షము, చింతామణి, మఱియుం గామదేమవు, ఆమాతల్లికి లోకమాతకు మీయర్ధాంగికిని మీకు నో వేంకటేశ సతతము భక్తివందనములు. ఇందిరామాత! పద్మాలయ, దశదిశల నెల్లయెడల వ్యాపించియున్నయీ జగత్తులెల్లఁ బ్రేమఁబాలించుచున్నది. ప్రశస్తగుణవిఖ్యాత, గుణవ్యాప్త, యామంగళదేవత బుద్ధి ప్రచోదితయెల్ల విధముల ధ్యేయురాలు, పూజ్య తేజోమూర్తి లోకమాత. తమ్ము గీర్తించువారి దుష్టములగు పాతకముల, నుత్పాతకముల నాశమొనరించి రక్షించు గాయత్రీ మాతయే రమామాత. వేయి కిరణముల వానికిని వెలుగులిచ్చుచు భక్తజనముల కిష్టదానమ్ము లొసంగుచు చరాచరోత్పత్తి నొనర్చుచుఁదనరు కలుముల జవరాలు లక్ష్మీయ పావిత్రియవం బడుచున్నది. వాణికి వధీశ్వరియై వాణీ ప్రదానమునొనర్చు చున్నదగుట

ఓమ్

ఆ॥ వేంకటాద్రివాస సంకట హర శ్రీశ
పంకజాక్షవరద పరమపురుష
భావమీయ మోక్ష పదవినేయొసఁగెడి
యవ్యయాత్మ భక్తి నంజలింతు.

ఓం శ్రీ వేంకటేశాయ నమః ॥ ఓం నమోభగవతే వేంకటేశాయ. ఓం నమోనమః

దేవశర్మకు శ్రీనివాసుడు ప్రత్యక్షమగుట

అంత తనయొనర్చినయీ ప్రార్ధనలకు, భక్తికి మెచ్చి లక్ష్మీసమేతుండై యెదుంటం దోచిన శ్రీనివాసదేవుంగాంచి దేవశర్మయిట్లు ప్రార్ధింపసాగెను. శ్రీశ శ్రీనివాస శ్రీమనోనాథ! సర్వలోకజనని రమాదేవి, ఆకమలాలయ మీయర్ధాంగి. ఆమె యత్యంత మృదులాంగి, సుకుమారి, అతసికుసుమ మట్టి శరీరకాంతి నొప్పు సుందరి యాకమలాలయ యెల్లపుడును మీ హృత్పద్మమున,నొడిఁదొడలందునఁగూరు చుండి ప్రేమఁగులుకు చుండు. ఆయమ్మ హరహిరణ్య గర్భులకును బరువులిచ్చి పెంపుగూర్ప దక్షురాలు. ఈతల్లి కడుంగడు కరుణామతియై యెల్లలోకములకును శుభములొడఁ గూర్చుచుండును. తమతమ పదవుల నుండియు నాబ్రహ్మేశాను లెల్లపుడాయమ్మ రమాదేవి కటాక్ష వీక్షణంబులం గోరుచుంద్రు. సుందరీరమణులగు వాణియింద్రాణి మున్నగువారలంగూడ నందంబునంగ్రిందు పఱచు చున్న యాయమ్మ యందాలబరిణి మందస్మితానన పద్మ మీసరసను జేరి మిమ్మను రక్తులనొనర్చియనురక్తి నందుచున్నది. నిత్యముక్త, దోషదూర, సర్వవద్గుణ గరిష్ట యాయమ్మయెల్లపుడు మీచరణ సరోరుహముల సేవలొనరించి తనియందలంపూని పూజలొనరించి తనియుచున్నది. తనభక్తుల నభీష్టము నొసంగి తనియించు కరుణాసాగర. ఆతల్లిభక్తులపాలి కల్పవృక్షము, చింతామణి, మఱియుం గామధేమవు. ఆమాతల్లికి లోకమాతకు మీయర్ధాంగికిని మీకు నో వేంకటేశ సతతము భక్తివందనములు. ఇందిరామాత! పద్మాలయ, దశదిశల నెల్లయెడల వ్యాపించియున్నయీ జగత్తులెల్లఁ బ్రేమఁబాలించుచున్నది. ప్రశస్తగుణవిఖ్యాత, గుణవ్యాప్త, యామంగళదేవత బుద్ధి ప్రచోదితయెల్ల విధముల ధ్యేయురాలు, పూజ్య తేజోమూర్తి లోకమాత. తన్నుం గీర్తించువారి దుష్టములగు పాతకముల, నుత్పాతకముల నాశమొనరించి రక్షించు గాయత్రీ మాతయే రమామాత. వేయి కిరణముల వానికిని వెలుగులిచ్చుచు భక్తజనముల కిష్టదానమ్ము లొసంగుచు చరాచరోత్పత్తి నొనర్చుఁదనరు కలుముల జవరాలు లక్ష్మీయ సావిత్రియనం బడుచున్నది. వాణికి వధీశ్వరియై వాణీ ప్రదానమునొనర్చు చున్నదగుట

శ్రీయెవాణి యనియు సరస్వతియనియుం బిలువం బడుచున్నది. కాంత్యాదుల నొనంగుచు లోకమాత లోకేశ్వరియైనది. మంగళ దేవత రమాదేవి సంపూర్ణ గుణయోగయుక్తయై బ్రహ్మమున వశమైయున్నది బ్రహ్మాండమునందంతట బయటలోన స్థూల సూక్ష్మ మధ్యమరూపమున వ్యాపించియున్నది. ఆలోకమాత మహద్రూపంబులగు నెల్లకర్మలు బ్రవర్తిల్ల జేయుచున్నది. ఈ యిందిరాదేవి కటాక్షవేశముననే యీలోకమునన్నెల్ల సంపదలు, స్వర్గము వైరాగ్యము, భగవద్భక్తి, జ్ఞానము, ముక్తియు గలుగుచున్నవి. భార్గవిలోకమునకుం బరురాలు, జగత్పూజ్య, ఓదేవా! త్రివిక్రమా! మీకునత్యంతము ప్రియురాలు, ఈ తల్లి సర్వశక్తుల సర్వసుఖముల, సర్వసల్లక్షణముల సంపూర్ణురాలు, సదాపూర్ణకామ, ఆయమజ్ఞేయ, యజ్ఞేయ, యఖిలపురుషార్థ ప్రదాయిని, మహైశ్వర్యమతి, సౌభాగ్యయుత యయ్యును మీవశవర్తినియయ్యే మెలగుచున్నది. ఆలక్ష్మి క్షీరసాగర కన్యకమిమ్మునె స్మరించుచు, ధ్యానించుచు, స్తుతించి, నమస్కరించుచున్నది. మీకై తపంబులొనరించుచు, బూజించుచు, దర్శించి, సేవలొనరించుచున్నది. మిమ్మె జపించుచు బ్రతీక్షించుచున్నది. నిత్యానిత్యానపాయిని యాయమ వినమ్రయై సర్వదా మిమ్మంబ్రార్థించుచున్నది. అట్టిచో నావంటి వృత్తి వర్జితులు, దరిద్రులు, బంధురహితులు, జీవనాకాంక్షులు ననాథులు నగువారలోమహాదేవ! యశరణ శరణ్యా! మిమ్మబ్రార్థింపగోరుట, కీర్తింపంబూనుట యీముల్లోకముల నేమియు వింతకాదు గదా.

ఓమ్ శ్రీ వేంకటేశా! మదీయప్రభూ! జ్ఞా నానందదయానిధీ! శరణాగత సంత్రాణకారణా! భక్తుల కభీష్ట వర్షములు కురియుకరుణామూర్తీ! లక్ష్మీమనోనాథా! మీయద్భుతరూపమును, గర్మలును, శివబ్రహ్మేంద్రాదులును వేయివడగలవాడును బలుకుదేవతయును గణింపజాలరన్న, నెఱుగరు, జింతింపంజాలరన నట్టి మీరూపమ్మును, మాహాత్మ్యంబును వర్ణించి చెప్పనాకు సామర్థ్య మెక్కడిది? నేవేపాటి వాడను? నాశక్తి సామర్థ్యము లేపాటివి? మందబుద్ధినినేను మిమ్మేమి స్తుతియింపం గలను?నేనలసుడ నహంకారి, నజ్ఞుడ, మూర్ఖుడ, శఠుడ. నేను జ్ఞానము భక్తి మొదలగు గుణములు కొఱవడినవాడను; కామక్రోధాదులచేనిండిన వాడను, మనసును జయింప, వశముననుంప శక్తిచాలనివాడను. ఇట్టులెల్ల విధముల నేనెల్లపుడు విషయముల లంపటు డనైయున్నవాడ. భూమినిమట్టికణములు, వాననీటి బిందువులు, నాకసమున నక్షత్రములు, వాననీటిబిందువులు, నాకసమున నక్షత్రములు, వలెనే నాదోషములు లెక్కించుటయుఁ గానిపనియేకదా! ఆపై నోదేవ! యంతయు మీదయ. దేవదేవ! దయానిధీ దివ్యమూర్తి! మీయందున గుణములెట్లు సంపూర్ణములై యున్నవో యట్లే నాయందున దుర్గణములు నిండియున్నవి. ప్రభూ! పరంధామా! అలనతాహం

కారములచే, ప్రమాదాజ్ఞానములచే, దంభలోభములచే, దాక్షిణ్యముచే, స్వభావముచే, సహవాసముచే నేనెన్నెన్ని యపరాధములు పొనరించితినో! వాని నోకరుణామయా! ఏమియులెక్కింపకనన్ను ననుగ్రహింపుము. క్షమింపుము. నన్నునెల్లపుడు సద్బుద్ధిని నన్మార్గముననుంపుము. ఎల్లవిధముల గురువులు, మాతాపితలు సోదరులు బంధుమిత్రులు చదువుసంధ్యలు, పున్నెములు, ధనధాన్యములు, నన్నియునాకు, మీరె. మీకన్న నాకుమఱిలేరు. ముందు వెనుకల,పైనఁక్రింద బ్రక్కలఁదలను, హృదయమున, బయటను లోనను, అనేకానేక జన్మల తండ్రి తాతలాదిగ, పెక్కు తరములుగ మాకెల్లరకును గోరివరియించిన యిష్టదైవము కులస్వామి మీరలె. ఓలక్ష్మీ మనోనాథ నాకు సర్వస్వము మీరె. మిమ్ముకాక నేనితరుల నేమియునెఱుంగ. ఓదేవ దుష్టకామనను, జెడ్డ సంస్మరణను, దూరమునుండియె, నన్నుజేరకుండగనె హరింపుము. మిమ్ముమఱచు నాదుర్గుణమును దూరమొనరింపుడు, నామనమెల్లపుడును మీయందె తగిలియుండం జేయుఁడు. మీసంస్మరణ నొసంగుడు. మీవంటి ప్రేమ పాత్రులు ప్రియులు నాకు మఱొండులేరు. మీయందుననె మనసుచేర్చి, లగ్నమొనర్చిన ప్రాణములర్పించిన, మీపాదపద్మముల నాశ్రయించిన మీభక్తుండ నేను, శిష్యుండనేను, సర్వవిధముల మీకు సేవకుఁడను. దాసానుదానుఁడను, రేబవళ్లు మివెన్మనర్మింతును.

ఓశ్రీహరీ! మీరమదీయ హృత్పద్మకర్ణికారస్థితు లతిసుందరులింద్రనీల తనుద్యుతి నొప్పికమలాసీనులై కుంకుమార్ద్రములు, కంజకోమలములు నగుపదముల నొప్పు, పదతలముల వజ్రాంకుశ, ధ్వజాబ్జరేఖలు దనరుచుండ, నఖరత్న శోభితపదపద్ములై యతసీపుష్పకాంతి శోభిత సుందరకాయులైయొప్పునో వేంకటగిరివాసా! నింతదనుక మమ్ము కరుణాదృక్కుల బరవుచు నోమితివి, నోముచుంటిరి, యప్పుడు నన్నోముడోవడని వేడుట యేమియిది నావెఱ్ఱియేకదా.

కింకిణీకంకణల సద్వలయాంగద భూషితుఁడు, కంబుగ్రీవుఁడు, సుబింబోష్ఠుఁడవు, మల్లిమొగ్గలట్టి పండ్లవరుసల నొప్పువాఁడవు, కమలనాభుఁడవు, కరుణాలయుండవు, అద్దములట్టులందమై వెలుగొందు చెక్కిళ్లచెన్ను వాఁడవు, నువ్వు పువ్వు నవ్వు నాసికయు, వంచిన విలుబద్దవంటికను బొమలు నొప్పు, దామోదరుండవు, జాలిచూపులం భక్తులంగనియేలువాఁడవు, వేడిచాయల నొప్పుపూర్ణశరదిందు బింబమట్టు లొప్పుముంగురులతోడి ముద్దుల మోమువాడవు, కరుణాపూర్ణ లోచనుడవు, కంజాత నయనుఁడవు ననుపమసుందరతిలక సంశోభితుఁడవు, రత్నకుండలా లంకృతుడవు తలను గాంతులీను రత్నఖుటిత సువర్ణకిరీటమొప్పువాఁడవు, సర్వసులక్షణ సంయుతుఁడవు, జగద్విలక్షణుఁడవు, నిత్య సచ్చిదానందుఁడవు, పెంపెక్కిన, సాటిలేని కాంతులఁ బ్రకాశించు

వాడవు, హృదయాంగ వల్లులకావందంబిచ్చు చల్లదనంబుల సౌఖ్యసంపదల నొసంగువాడవు మన్మనోనాథుఁడు వేంకటాద్రివాసుడ వనంతవేదములకును, నలువకు విధాతకును దెలియరానివాఁడవు నప్రాకృతుఁడు, శ్రీభూనీలాసమాదరలాలితుడవు, బ్రహ్మరుద్రేందాది సంసేవితుఁడవు, పూర్ణానంద జ్ఞాన దయామూర్తివి, పరమమంగళుఁడవు మంగళాంగుఁడవు, భక్తజనులకు నిత్య మంగళము లొసంగువాఁడవు, నారాయణుఁడవు, శేషశైలవాసుఁడువు, శ్రీనివాసుఁడవు, కరుణామృత రసపూర్ణనేత్రాబ్జముల నన్నుంగాంచుచున్నవాఁడవు.

ఇఁక నాకుంచింతయేమి? ఈప్రభువు నీలోకమునఁ బరలోకమున నాకగుకష్టముల నరిష్టముల మొదలంట నాశమొనరింపంగలడు. ఇద్దేవు చరణ కమలములనే నాకెంతయు విశ్వాసముకలదు. ఓదేవా! మీరనాకోర్కులెల్లం దీర్చు వారని, అభయదాతలని, శరణమని రాత్రింబవళ్లు మిమ్ముందలంచి స్మరియించుచున్నవాఁడను. ఇదే మీ శరణంబునొంది యున్నవాఁడను. దేవా! మీరుపూర్ణ కాములు, సంపూర్ణైశ్వర్య యుతులు. మీకేమియు గోర్కియుఁ బ్రయోజనములేకయున్నను. యోగమాయంబూని, పలురూపంబు, లవతారంబులు దాల్చుచున్నవారు. ఇదియంతయులోకోపకారార్థమై, పరులెవ్వరిచేనేమియుం గావి యపాధ్యంబులు, కార్యంబులుపూనినెఱవేర్చి లోకరక్షణ మొనరించుచున్నవారు. వింతయగునాయనంత బ్రహ్మాండమును మీరలెంతయు, నుపాయమున మీదగు సూక్ష్మ మృదూదరమ్మునఁ బట్టిపెట్టి తాలిచియున్నవారు.

ఇట్టులు మహాబ్రహ్మాండ భారమును వహించియున్న, విశ్వకుటుంబికి, పరిపూర్ణదయా సముద్రునకు మీకునావంటి యత్యంతానల్పు నుద్ధరించుటయేమంత ఘనకార్యము? ఓ శ్రీవేంకటేశ శ్రీనివాసా! మదీయప్రభూ! స్వామిజ్ఞానానందస్వరూపా! దయానిధీ! దుఃఖసముద్రమున మున్గియున్న మీభక్తునన్నుమీరేల నుద్ధరింపక యున్నవారు? హేశ్రీనివాస కృపాప్రపూర్ణ! భక్తపాలన తత్పరా! ఈపంసారారణ్యమునం బడియున్ననన్ను మీరేలఁగనకయున్నవారు? ఓ భక్తబంధూ! దయాసింధూ! మీపద పద్మములకు నేనిదేవందనంబు లొనరించుచున్నవాఁడను. మంచివాఁడనో చెడ్డవాఁడనో యెట్టివాడినైనను నాయెనర్చినయపరాధములెల్ల క్షమియింపుడు. మఱి మీచరణ కమలమ్ముల విడువని భక్తియు, నిరతంబు మీసంస్మరణము, నెల్లపుడు నిహమున, బరమున సుఖము నొసంగుననేక వవిత్రార్థ విజ్ఞానము నాకుంబ్రసాదింపుడు. ఈశ్రేష్ఠవరంబునె మిమ్మునేఁగోరుచున్నవాడను. ఇదియ మీరునాకొసంగుఁడు. శ్రీస్వామి పుష్కరిణీ రూపమునన్న క్షీరసాగరమున, మందరరూపమగు శ్వేతద్వీపమున శ్రీభూదేవులంగూడి, విహారములు పొనరించు నోవిష్ణుదేవా! రామకృష్ణా! భక్తునకునాకుఁ గరుణను మోక్షం బొసంగుఁడు.

ఇందిరారమణు ధరణీశు వేంకటేశునిట్లు స్తుతించి భక్త శ్రేష్ఠుఁడు దేవశర్మయట్టి మౌనమూని యూరకుండెను. మఱియుభక్తాభీష్టార్థమ్ములఁ బూర్తిచేయుఁగరుణా వారివాహునకుఁ దనయిష్ట దైవమునకు శ్రీనివాసునకు నాతఁడు సాష్టాంగనమస్కృతులొనరించెను. అవ్వానినిత్తుతుల కుంబ్రనన్నుండైన, సజ్జనులకుంగతియైన శ్రీనివాసదేవుఁడు మేఘగంభీర వచనంబుల వరదానము లొసంగుచు నిట్లుపలికెను.

నీయుపాసనలచే నేనెంతయుఁ బ్రసన్నుండనైతిని. నీవుమహైశ్వర్య సంసిద్ధి కారణంబున నుత్తమస్తుతి నొనరించినాఁడవు. కావున నీవిటనీలోకమున నటుఁబరలోకముననేమియుం భయమందం బనిలేదు. నీవో మద్భక్తుఁడు వాయువునకు శిష్యుండవు. గురుచరణాశ్రయుఁడవు, గురుభక్తుండవు, నీవిపత్తులు నశించిపోఁగలవు. నీకు సంపత్తి ప్రాప్తికాఁగలదు. నాభక్తుఁడవగు నీయింటఁ బ్రతిదినము సువర్ణవృష్టి కాఁగలదు. నేను నీకుం బెక్కులు వత్సరమ్ముల యాయువు నంతియ వయసుగల పుత్రపౌత్రుల నొసంగుచున్నాఁడను. నూరుతరముల వరకనేక భోగంబు లనుభవించినీవు నీసంతతుల వారు మత్పదమును, పరమపదమును, బొందఁగలరు. ఇట్టులు వచించి భగవానుఁడ దృశ్యుఁడాయెను.

రౌమహర్షణ మహర్షి సూతమునివరుండు శౌనకాది తపోధనుల కిట్లనెను. శ్రీవేంకటేశ దేవుని యీ కథామృతము, మాహాత్మ్య సారము శ్రేష్ఠ తపస్సులకును వెదకిపొందఁ దగినది. శ్రీవేంకటగిరీశుడు శ్రీశుడు భక్తానురక్తుఁడు ఆదేవశర్మ దేవున కెంతయుం బ్రియుఁడు, జగతినెంతయు నుత్తమోత్తముఁడు. దేవతలకును ఋషులకును బ్రియుండు. శ్రీవేంకటేశదేవుని పదారవిందముల అతడొనర్చిన యీ సంస్తుతి స్మరణము లొనర్చువారి సమస్త పాప సమూహముల నాశమొనరించును.పుణ్యసమూహముం బెంపొందించును.

శ్రీ వేంకటేశ్వరమాహాత్మ్యమును భక్తిశ్రద్ధలఁ జెప్పినుచువారల నాలకించువారల వఠించువారలయెడ, మాహాత్మ్య మెఱింగి భక్తిశ్రద్ధల దన్మయులగు వారియెడ శ్రీవేంకటేశుఁడు పరాత్పరుఁడెంతయు, బ్రసన్నుఁడగును. మఱియు నీస్తోత్రంబుచే సంతుష్టుండై రమాపతి శ్రీవేంకటేశుఁడు భక్తమానవుని మనోరథముల నెల్లనొసంగి, మఱియు ముక్తినొసంగంగలఁడు. భక్తమానవుడు కోరుకోర్కులెల్లఁ దీరముక్తి నొందును.

ఫలశ్రుతి

శ్రీ వేంకటాచలమునకు సమానమగు పవిత్రదివ్యస్థానము బ్రహ్మాండమున నెందును మరొండులేదు. కలుగబోదు. శ్రీ వేంకటేశునకు సమానుఁడు దేవుండెందును లేడు, కలుగఁబోడు. స్వామిపుష్కరిణికి సమానమగు పుణ్యతీర్థము మరెందునులేదు. కలుగదు. శ్రీ వరాహాచలవాసిని శ్రీహరిని శ్రీనివాసుని దర్శించువారు వేలకొలదిగ నశ్వమేధములయు, వందలకొలదిగ రాజసూయములయు నింకను సమస్త యజ్ఞములయు. సత్కృతములయు సమస్తదానములయు ఫలముబొంది యిందున నందున సుఖింతురు. ఓ భారతా! నరవరా! నేను నీకు శ్రీ వేంకటాచలమును సంక్షేపముగ జెప్పితిని. పవిత్ర హృదయమున దీనిపారాయణము, మానసిక శాంతిని దేశశాంతిని యింతయేల విశ్వశాంతిని చేకూర్చగలదు.

కం దండములు వేంకటనాయక
దండములొకపదియు నూరుధరణీనాధా॥
దండంబులు వేవేలయ
దండంబులు కొనుచుమాకు దండవుకమ్మా

ఆ॥ వరదావాసుదేవ వైకుంఠపురవాస
వేంకటాద్రివాస సంకటహర
భక్తసుజనపాల ప్రణతులు ప్రణతులు
ఆదుకొనుము వచ్చియాదరమునఁ॥

మంగళము శ్రీనివాస॥ రమాధవా వేంకటేశ
మంగళము కామితార్థ॥ ప్రదాతకారుణ్యమూర్తి॥
మంగళమ్మార్తసంత్రాత॥ అచ్యుతమహితమూర్తి॥
మంగళము దేవదేవేశ॥ కేశవాదివ్యమూర్తి॥

కాళ్యాణాద్భుత గాత్రాయ కామితార్థప్రదాయినే॥
శ్రీమద్వేంకటనాధాయ శ్రీనివాసాయ మంగళం॥

అమ్మహా దివ్యపర్వతము తిరువులను నెచ్చటనేని కూరుచుండి భక్తితత్పరులై దేవాది దేవు, జనార్థను శ్రీ వేంకటేశ్వరు నర్చించువారు, ఉపాసించువారు, భగవానుని సాన్నిధ్యముం బొందుదురు.

భగవానుడు దయామయుడు. ఆ పవిత్రశైలమున యుండి ఉపాసించ జాలకపోయినను, తమ యిరువులనే యుండి తన్మయత, భక్తితత్పరులై కొంతకాలవ్యవధిలో శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును పారాయణ చేసి దేవునికి దూపదీప నైవేద్యములర్పించువారు ఇష్టకామ్యాభివృద్ధిని పొందుదురు.

శ్రీ వేంకటాచల మాహాత్మ్యము నందలి ఏ అధ్యాయమును గాని, కథనుగాని స్తుతినిగాని భక్తితత్పరత చదివిన వినిన వినిపించిన సత్ఫలవర్తనులై, ఇహసౌఖ్యములను పొంది, దేవు కృపాపాత్రలయి కైవల్యమును పొందుదురు.

ఓం నమః శ్రీ వేంకటేశాయ.